
అఖిల
ల భారత పత్రిక
జనవరి 2019
మానవాతీతుని ఆగమనం

సంపాదకీయం:

పరిణామంలో మానవజాతి అధిరోహించవలసిన తదుపరి మెట్టు అతి మనస్సు అని శ్రీఅరవిందులు, మదర్ చెప్పారు. ఇప్పటి జాంతవిక మానవ జాతికి, దివ్యమానవ జాతికి మధ్య వున్న దూరం ఒకే ఒక దూకుతో దాటడం సాధ్యం కానంతగా వుంది. అందుచేత మనిషికి అతిమానసికజీవికి మధ్య వారధిగా మధ్యంతర జాతిగా మానవాతీతుని ఆగమనాన్ని వారు దర్శించారు. అతిమానసిక జీవి అనేది అనివార్యమైనప్పటికీ, అది సుదూర భవిష్యత్తుకు సంబంధించినది. కాని ఒక శుభకామనగల సలహాదారుగా, మార్గదర్శిలా, మానవ దేహంద్వారా మూర్తిత్వాలద్వారా ఇచట యిప్పటికే మానవాతీతుడు కృషిచేస్తూనే వున్నాడు. 1969 జనవరిలో మానవాతీతుని అవతరణను మదర్ ధృవీకరించారు. పరిణామంలో అదొక చారిత్రక సంఘటన అని చెప్పవచ్చు. అది మనిషికి అ అతిమానసిక సృష్టికి మధ్య యింతవరకు లేనటువంటి ఒక అనుసంధాన ఘటకం. అతి మానసిక యోగసాఫల్యతకు ప్రధాన, ప్రాముఖ్యతగల, జనబాహుళ్యానికి పెద్దగా తెలియని ఘటన 50వ వార్షికోత్సవం సందర్భంగా యీ సంచికను, మానవాతీతుని ఆగమనానికి అంకితం చేస్తున్నాం.

అనువాదం: కె.వి. రావు (9849929254)



మానవాతీతుడు ప్రకృతి రేడుగా పుట్టినప్పుడు
అతడి సన్నిధి పదార్థ ప్రపంచాన్ని మార్చుతుంది.
అతడు ప్రకృతి రాత్రిలో సత్యాగ్నిని వెలిగిస్తాడు
అతడు పృథ్వీతలంపై మహత్వ సత్యశాసనాన్ని విధిస్తాడు
ఈ మనిషి కూడా సృష్ట్యాత్మ పిలుపువైపు మరలుతాడు
అతడిలో దాగిన సాధ్యత వైపు మేల్కొంటాడు
అతడి హృదయంలోని సమస్తాన్ని మేల్కొల్పుతాడు
పృథ్విరూపు తీసుకున్నప్పుడు ప్రకృతి తలంచిన దానినంతా....
సృష్ట్యాత్మ ఈ అజ్ఞ ప్రపంచాన్ని అతని నివాసంగా మార్చింది.
అతడు సత్యాన్ని, దైవాన్ని ఆనందాన్ని ఆకాంక్షిస్తాడు
అతడు దైవ శాసనానికి వ్యాస్యత
మహోన్నత వ్యూహంలో ఉపకరణం
ఉన్నత జాతి మనిషిని ఉద్ధరించేందుకు మొగ్గు చూపుతుంది.

CWSA : 34, 708-09 అనువాదం: సి. హెచ్. హర్షవర్ధన్ (9441519210)

మానవాతీతుడు అన్న భావన

యోగం ప్రధాన లక్ష్యం

మన అస్తిత్వానికి చెందిన దివ్యసత్వతతో సంయోగమే అత్యంత ముఖ్యమైన యోగలక్ష్యం. దీనిని దృష్టిలో ఉంచుకోవడం అత్యావశ్యకం. ముఖ్యంగా మన యోగం అతిమానసాన్ని పొందటానికి పూనుకోవడానికే కాదని భగవంతుని కోసమన్నది మనం గుర్తుంచుకోవాలి. మనం అతిమానసాన్ని పొందటం దాని ఆనందం, దాని గొప్పతనం కోసం కాదు. భగవదైక్యస్థితిని పరిపూర్ణం, సుస్థిరం చేసుకోవడానికి, ఆ ఐక్యతను అనుభూతి చెందటానికి దానిని మన స్వంతం చేసుకోవడానికి, దానిని మన స్వస్వరూపానికి సంబంధించిన అన్ని త్రోవల్లోనూ సక్రియాత్మకం చేయడంకోసం, దాని సర్వోచ్ఛ స్థాయీతీవ్రతల్లో, బృహత్ విశాలతల్లో మన స్వభావంలో దాగిన ప్రతి మలుపులో, ప్రతి అరలోనూ, ఆ ఐక్యతను అనుభవించడానికై మనం అతి మానసాన్ని సాధించాలి. అతిమానస యోగలక్ష్యం, ఒక మహాశక్తివంతమైన, బ్రహ్మాండమైన అతి మానుషత్వంలోకి ప్రవేశించడమని, ఒక దైవశక్తిని, ఒక మహత్వాన్ని ఆర్జించడమని, ఒక వైభవోపేత వైయక్తిక వ్యక్తిత్వానికి చెందిన ఆత్మోపలబ్ధి కల్పించుకోవడమని అనేకులు ఆలోచించినట్లుఆలోచించడం తప్పు. ఇది చాలా విధ్వంసకరమైన అబద్ధ తలంపు. ఇది విధ్వంసకరమైనది ఎందుకంటే ఇది అహంకారాన్ని, దర్పాన్ని, మనలోని రాజసిక, ప్రాణిక, మనస్సులో కాంక్షను ప్రేరేపించేది అవుతుంది. దీనిని కనుక అధిగమించి, దాటలేకపోతే, ఖచ్చితంగా ఆధ్యాత్మిక పతనానికి, దుష్టత్వానికి నడిపి తీరుతుంది. ఎందుచేతనంటే ఇది ఒక ఆహంకారిక తలంపు. అతి మానస పరివర్తనకు తొలినియమం అహంకారం నుండి విముక్తి చెందడం.

CWSA 23: 280

మానవాతీతుని విషయం:

అతడు సచేతన జీవనుడు. మనస్సు పరిమితుల కావలి సీమలకి ఉద్గమించడం ద్వారా అతడి దాస్యవిముక్తి పూర్తి అవుతుంది. అతడు పూర్తి సుముఖతతో అతడిలో, అతడికిపైన అతడి చుట్టూతా, పనిచేస్తున్న అన్ని శక్తులపట్ల యెరుక, వాటిని ఉపయోగిం

చుకోగల చేవతో, తన కార్యాచరణను నిశ్చయించుకోగల్గుతాడు. నిశ్చయించు కొంటాడు.

CWSA 28:514

పృథ్వీకోసం సమాయత్తం

పృథ్వీకార్యానికి సంబంధంలేని ఏకాకి రూపాంతరీకరణ కూడా (వ్యక్తిగత రూపాంతరీకరణానికి మించినది అని అర్థం) సాధ్యం కాదు, ఉపయోగపడదు. (ఏ మానవుడూ తన స్వశక్తితో ఈ రూపాంతరీకరణ కార్యాన్ని సిద్ధింపజేసుకోలేడు. అట్లాగే ఒక వైయక్తిక మానవాతీతుడిని సృష్టించడం ఇక్కడ ఈ యోగలక్ష్యం కాదు) ఈ యోగలక్ష్యం అతిమానసచేతనను ఈ భూమిమీదకి దింపి, ఇక్కడ సుస్థిర పరిచి తద్వారా ఆంతరిక, బాహ్య వైయక్తిక, సమిష్టి జీవనాన్ని పరిపాలించే అతి మానస సూత్రంతో పనిచేసే నవ్యజాతిని సృష్టించడం. ఈ ఆశ్రమ అస్తిత్వం మనందరికీ లేదా విడిగా ఒక్కొక్కరికీ ఎలాంటి కష్టాలను కల్పించివున్నా అది అపశక్యం కానిదే. ఆశ్రమ సభ్యులు, అన్యులు ప్రతినిధులుగా మానవునిలో పృథ్వీచేతనను సంసిద్ధ పరిచే విధానమిది. (సాధారణ పృథ్వీచేతనలోనూ నిర్దిష్టంగా పనిచేస్తూ కూడా)తద్వారా అతిమానస శక్తి ఆవిర్భావం సాధ్యమవ్వగలదు.

CWSA 28: 296

మానవాతీతతత్వానికి చెందిన రెండు క్రమాలు

నిగూఢజ్ఞానంగల జీవనుల జీవితం జీవపరిణామాన్ని దివ్యజీవనంగా మూర్తీభ వింపజేసే ఒక ఉచ్ఛతర అతి మానస స్థాయికి గొనిపోతుంది. అది దైవంలో వసించు జీవనం కాగలదు. పదార్థమయ ప్రకృతిలో ఆధ్యాత్మిక దివ్య కాంతి, శక్తి ఆనంద ప్రారంభాలతో కూడిన జీవనం. అది మానసిక మానవుని స్థాయిని అణచివేస్తూ, ముందుకు సాగుతున్నప్పుడు దానిని ఆధ్యాత్మిక, అతిమానస మానవాతీతజాతిగా అభివర్ణించవచ్చు. కానీ గతంలో లేదా ప్రస్తుతం ప్రచారంలో వున్న అతిమానుషత్వం అన్న మానసిక భావన సాధారణ మానవుని స్థాయిని దాటిపోయేదిగా వుంటుంది. ఇది వేరే తరహాజాతికి చెందినది కాదు. ఉన్న జాతిలోనే వేరేస్థాయికి చెందినది. బాగా పెద్దది చేయబడిన ఆకారం, కొండంతగా అతిశయించిన, అహంతో బాగా

పెరిగిపోయిన, మనో బలంతో, తీవ్రప్రాణిక శక్తితో, శుద్ధీకరించిన లేదా సాంద్రమైన మానవ అజ్ఞానశక్తుల ఘనీభూత అతిశయ సృష్టి. ఇది సహజం గానే మానవాతీతుని ద్వారా ప్రబల ఆధిక్యతను మానవ జాతిపై కనబరచే భావనను తనతో మోసుకొస్తుంది. ఒకవిధంగా ఇది తత్త్వవేత్త 'నీషే' అభిప్రాయ తరహాలో ఉన్న అతిమానుషత్వం. దీని అధమ స్థాయిలో ఇది పైకి అందంగా నిగనిగలాడే ఘోరమైన పశువు లేక ఒక నల్లటి మృగం లేదా ఇంకేదయినా రకపు జీవి కావచ్చు. అలా ఆ ప్రతి పశువూ బలం కర్కశత్వం ఆటవిక దేహబలంలోనికి తిరిగి మళ్ళడం అవుతుంది. అప్పుడది పరిణామమే కాదు. ఇది ప్రాత కఠోర ఆటవికతలోకి తిరోగమనం కాగలదు. లేదా తనను తాను అధిగమించే మానవజాతి చేసే దృఢప్రయత్నంలో నుండి తేలివచ్చే, అసురుడు లేదా రాక్షసుడికి సూచన కాగలదు, అదీ తప్పు మార్గంలోనే. ఒక హింసాత్మక సంక్షోభితమైన, మితిమీరిన ప్రాణిక అహంకారం, స్వార్థ పూరిత పరమ ఉపద్రవ, ఉన్మాదక శక్తితో తనను సంతోష పెట్టుకొనే ఒక రాక్షస అతిమానుషత్వమే కాగలదు. ఒక పెద్ద దయ్యం, ఒక మహాభూతం లేదా లోక భక్షకుడు, రాక్షసుడు. అతడు ఇప్పుడు జీవిస్తున్నా గతానికి చెందిన వాడే అవుతాడు. ఈ రకమైన భారీ వికృత ఆవిర్భావం జరిగినా అది తిరోగమన పరిణామమే అవుతుంది. ఉప్పొంగే శక్తి ప్రదర్శనం, స్వార్థ భరితమైన, స్వార్థవశమైన లేదా విరాగ స్వయం నియంత్రితమైన మానసిక సామర్థ్యం, ప్రాణశక్తి దృఢత్వం, నిశ్చలమైన, శాంతమైన లేదా సమీకృత నిర్నిరోధ ఊర్జం, సూక్ష్మత, ఆధిక్యత, మానసిక, ప్రాణిక అహంకారంలో ఒక్కసారిగా వ్యక్తమయ్యే ఉదాత్తత అయినా అసురప్రవృత్తికే చెందుతుంది.

CWSA 22: 1104- 05

నిజమైన మానవాతీతత్వ ప్రబోధం

మానవాతీతుని ఆదర్శం ఇటీవలే ఎక్కువగా మన దృష్టికి తేబడింది. దీనిపై అంతగా ఫలవంతమైన చర్చ జరుగలేదు. దీనిపై అంతగా మనం మొగ్గుచూపలేదు. సగటు మానవాళి దీనిని అనుమానంతో లేదా ఆగ్రహంతో చూడటం సహజమే. ఎందుకంటే అధికులు అధిరోహించలేని ఎత్తులను, ఏదో కొద్దిమంది అందుకొని, నైతిక, ఆధ్యాత్మిక స్వేచ్ఛోపలబ్ధిని పొంది, అధికారాన్ని వినోదిస్తూ, మానవజాతికి సంబంధించిన స్వేచ్ఛ, విస్తారిత గౌరవానికి భంగం కల్గించే విశేషాధికారం కొద్దిమందికే

వుంటుందని ప్రజానీకంలో వ్యాప్తి చేశారు. లేదా దానినట్లాగే గ్రహించే చేతన జనబాహుళ్యంలో నక్కి వుంటుంది. మన సామాన్య మానవ గుణాల్లోనే శక్తివంతమైన, ఇతరులను అధిగమించగల ఏకమాత్ర అహంకారాన్ని దైవీకరించడం కంటే ఈ మానవాతీతత్వం ఏమంత ముఖ్యం కాదని తలంచడం జరిగింది. కానీ ఈ అభిప్రాయ ప్రకటన బహు సంకుచితమైనది, ఇదొక వికట కల్పన. ఈ అసలు అతిమానుషత్వం ప్రబోధం ఉదారమైన ఆదర్శాన్ని వికాసోన్ముఖ మానవ జాతికి అందిస్తుంది. దీనిని అహంకారికమైన హక్కుగా ఒక శ్రేణికో లేదా ప్రత్యేక వ్యక్తికి ఆపాదించకూడదు. ఇంతవరకు ఏ జాతీ చేబూనని, అవని చరిత్రలో ఎవ్వరూ కాంక్షించివుండని దానిని చేయమని మనిషికి వచ్చిన పిలుపు. దానంతటదిగా యెఱుకతో తదుపరి ఉన్నత జాతిగా ప్రకృతిలోని ఫలవంతమైన గహనశక్తుల్లో నిరంతరాయంగా జరిగే ప్రపంచ భావనా వికాసం ద్వారా దాని నిప్పటికే అర్థభాగం దర్శించడం జరిగింది. ఎప్పుడైతే దానిని మనమూ దర్శించగలమో అప్పుడు ఆ భావన తప్పకుండా ఉన్నతినొంది శక్తివంతమైన బీజాల్లోని ఒక ఆలోచనాబీజంగా మానవాభివృద్ధికి చెందిన నేలలో విత్తబడాలి.

CWSA 13: 151 *అనువాదం: సి. హెచ్. హర్షవర్ధన్ (9441519210)*

మానవ పరిణామ పరంపర - దేవతలు, దానవులు

దైవం, దానవులు దేవత, అసురుడు, నిజానికి వారిమధ్య వ్యత్యాసాలున్నప్పటికీ చాలా దగ్గర బంధుత్వముంది. వారిలో ఎవరూకూడా పరిణామక్రమం తప్పించుకోలేరు. అయినప్పటికీ వారు ఒకే అస్తిత్వపు, ఒకే ప్రకృతి, రెండు ధ్రువాలలో నివసిస్తూంటారు. ఒకరు వెలుగునుంచి, అనంతత్వం నుంచి అవతరిస్తారు. పోషించవలసిన పాత్రకు సంతృప్తులై ఉంటారు. మరొకరు అంధకారంనుండి అస్పష్టతనుండి పైకి ఆరోహిస్తారు. సంఘర్షణ యెడల కినుక వహించి వుంటారు. భగవంతుడి కార్యక్రమాలన్నీ సృష్టినుండి గ్రహించబడి తిరిగి సృష్టిలో చేరడానికి మొగ్గుచూపుతాయి.దైవం ఒక విజయవంతమైన సామరస్యతనుండి ఆవిర్భవించాడు. అతని లక్షణాలు, స్వచ్ఛమైన అనుగ్రహప్రదమైన అతని కృపామయ కరకమలాలతో సహజంగా పెనవేసుకొని ఆనందంతో బృందావన రాసలీలలో, కృష్ణుడు తక్కినవారిని అతిశయిస్తూ సాగించే పరిపూర్ణ వృత్తాలలో నర్తిస్తాయి. భగవంతుడి ధ్యాసలో పరిణామం చెందడం అంటే అంతర్ స్ఫూర్తిలో వెలుగులో, ఆనందంలో, ప్రేమలో, అధికసుఖంతో ఎదగడం,

నియమానుసారంగా సేవించడం, సేవించడం ద్వారా నియమపాలన చేయడం, ధైర్యంగా చురుకుగా తీవ్రతరంగా ఉన్నప్పటికీ ఎవరినీ నొప్పించకుండా క్రూరత్వం లేకుండా, సౌమ్యంగా దయతో చివరికి ఆత్మ తృప్తితో, నిర్లక్ష్యం, దోషం బలహీనతలేని తనలో తాను ఒక కాంతివంతమైన, సంతోషకరమైన పరిపూర్ణతను ఆపాదించుకొని మానవ జాతి లోను, అన్ని ప్రాణులలో సానుభూతిగా చరిస్తూ, చివరిగా విశ్వమంత టిలో నిరంతర ఏకత్వ అనుభవం కలిగేటట్లుగా నిస్వార్థ వ్యక్తిత్వంలో సానుభూతిని పెంచుకొన్నవారే దేవుళ్ళు. వాళ్ళు విశ్వవ్యాప్తచేతనతోను, తద్వారా దైవత్వంతోనూ వుంటారు.

CWSA 13: 152

దివ్యమానవుడు

దివ్యమానవునిలో శక్తి తప్పకుండా జతకలసి వుంటుంది. దివ్యమానవుడిగా వుండడానికి మనిషి స్వరాట్టుగా వుండాలి, విరాట్టు అవ్వాలి. అయితే బాహ్య అర్థంలో కన్న భిన్న మైన రీతిలో ఈ పాలన ఒక రహస్యానుభూతి, ఏకత్వము, ఇంకొక జీవి ధర్మంపై అవగాహన కలిగివుంటుంది. అది సహాయం చేయగలదు లేదా అవసరమైతే స్వయంగా దానికున్న అతిగొప్ప సంభావ్యతలను అవే స్వయంగా తమను తాము నిజంచేసుకొనేటట్లు బలవంతం చేస్తుంది. అయితే, దానిని దైవికమైన ముఖ్యంగా అంతర్గతమగు వత్తిడితో సాధిస్తుంది. అది మన చుట్టూ వున్న ప్రపంచంలోని లక్షణాలు, శక్తులు,ఆనందాలు, దుఃఖాలు, ఆలోచనలు, జ్ఞానము, ఆశలు, ధ్యేయాలు అన్నింటిని మనలోనికి తీసుకొని వాటిని సుసంపన్నం చేసి, సంస్కరించి సర్వోత్కృష్ట వ్యాపార శైలిలో తిరిగి ఇచ్చి వేస్తుంది. అలాంటి సామ్రాజ్యం అసభ్యమైన డాబుసరులకు లేదా బంగారు ఉచ్చులకు లోబడదు. దేవుళ్ళు తరచుగా కాంతి లేదా తుఫాను లాంటి ముసుగులోపనచేస్తారు. వారు మనుషులమధ్యలో ఒక పశువులకాపరి లేదా ఒక వృత్తి నిపుణిడి వేషంలో వుండడానికి వెనుకాడరు. వారు అంతర్గత పరిణామంలోను, లేదా బాహ్య అదృష్టాలలోను శిలువ మరియు ముళ్ళకిరీటంనుండి వెనుకాడరు. ఎందుకంటే అహం అనేది తప్పనిసరిగా శిలువ వేయబడాలి. భగవంతుడు, దేవుళ్ళు వారికామార్గం చూపకపోతే మనుషులెలా దీనికి ఒప్పుకుంటారు? మనిషిలో వున్న సారతత్త్వాన్నంతా తీసుకొని ఇక అంతకన్న మరొక ఉన్నతి వుండదన్నంతగా

తాను ఇతరుల సైతం ఒక కాంతి, ఆనందం, శక్తిలా ఉత్తేజితమైనపుడది దైవత్వం అవుతుంది. ఇది కూడా తప్పనిసరిగా అతి మానసస్థితినుండే జాలువారాలి.
CWSA 13: 152-53

దైవం యొక్క పరిపూర్ణ కలశం

ఇదే నీ పని, నీ అస్తిత్వంయొక్క లక్ష్యం కూడా, అసలు అందుకోసమే నువ్విక్కడ ఉన్నావు. దివ్యమైన అతిమానవుడిగా,దైవం యొక్క పరిపూర్ణ కలశంగా నీవిక చేయవలసింది అంతా నిన్ను నీవు సంసిద్ధుడిగా చేసుకోవడమే, మార్గానుసరణలో ప్రయోజనం సాధించంలో ఆనందం పొందడానికి లేదా పతనమవడానికి కానీ లక్ష్యం మాత్రం ఇదే. ప్రయోజనం ఇదే. మార్గానుసరణలో అధిపత్యంలో నుండటం కాదు. ఆనందం పొందడం కాదు లక్ష్యం. లక్ష్యసాధనలో ఆనందం పొందాలి. అందులోనే వుంది గొప్పతనం, నీ అస్తిత్వ సంతోషం. మార్గానుసరణలోనే వుంది గొప్పతనం, నీ అస్తిత్వ సంతోషం. మార్గానుసరణలో ఆనందం పొందడం ఎందుకనగా ఏది నిన్ను ఆకర్షిస్తున్నదో అది నీతోపాటే నీ దారిలో వెంట వస్తున్నది. అధిరోహించడానికి శక్తి నీకివ్వబడుతుంది. నీవు నీ స్వంత శిఖరాగ్రాన్ని అధిరోహించడానికి.

నీకు విద్యుక్త ధర్మం అంటూవుంటే ఇదే నీ విద్యుక్తధర్మం. నీ లక్ష్యమేదని నిన్ను నీవు ప్రశ్నించుకొని ఇదే నీ లక్ష్యం అని చెప్పుకో. నీవు ఆనందాన్ని కోరుకుంటే ఇంతకన్నా గొప్ప ఆనందమే లేదు. ఎందుకనగా మిగతా ఆనందాలన్నీ చిత్రమైనవి. లేదా పరిమితమైనవి. కలలు కనడంలో ఆనందం, నిద్రపోవడంలో ఆనందం, నిన్ను నీవు మరచిపోవడంలోని ఆనందం, కానీ ఇవి నీ అస్తిత్వం మొత్తం యొక్క ఆనందం.

జంతువు ఒక ప్రయోగశాల అందులోంచి ప్రకృతి మానవుడని సృజించింది. మనిషికూడా బహుశా ఒక ప్రయోగశాల కావచ్చు. అందులోనుంచి ఆమె అతిమానవుడిని సృజించాలని అంతరాత్మను ఒక దివ్య అస్తిత్వంగా ప్రకటించాలని ఒక దివ్య స్వభావాన్ని పరిణమింపజేయాలని సంకల్పిస్తోంది.
CWSA 13: 502

నీవు నీ అస్తిత్వం ఏమిటి అనుకొంటే, ఇదే నీ అస్తిత్వం, దైవం, ఇక మిగతావన్నీ దీనియొక్క ముక్కలు లేదా వికృతీకరించబడ్డ రూపాలు మాత్రమే. నీవు పరమ సత్యాన్ని అన్వేషిస్తే, ఇదే అసత్యం. ఆ సత్యాన్ని నీ ముందు వుంచుకో, అన్ని విషయాలలో దానికి విధేయుడిగా వుండు.

CWSA 12: 150 అనువాదం: తుమ్మల లక్ష్మి (9014239277)

మానవాతీతుని ఆవిర్భావం

మనిషి మార్పుచెందే ఒక జీవి. అతడు చివరివాడు కాదు. ఆతనిలో, అతనికావలగా యెంతో యెత్తుగా, ఒక దివ్యమానవాతీత స్థితిలోనికి యెగబ్రాకే ప్రకాశమయ శ్రేణులున్నాయి.

పృథ్వి పరిణామంలో మనిషి నుండి మానవాతీతుని వైపు వేయవలసిన అడుగులలో మానవుడు వేయవలసిన తరువాతి అడుగు అది. బాధామయ పరిమిత మానవ మనుగడ ఆకాంక్షకు, విముక్తి కలిగించే కీలకం, భవిష్యత్తు అందులో వున్నాయి. అది అనివార్యం, ఎందుకనంటే యేకకాలంలో అది ఆంతరిక అధ్యాత్మ, అపరా ప్రకృతి ప్రక్రియల తార్కిక ఉద్దేశ్యం కూడా.

పదార్థ, జంతు ప్రపంచంలో, మానవ సంభావ్యతగా వ్యక్తమయ్యే దివ్యవెలుగు ప్రప్రథమ తళుకు. అంటే పదార్థంనుండి ఒక భగవత్తత్వం జన్మించబోతున్నదని చాలా చాలా ముందుగా వచ్చిన మొదటి కబురు. ఆ సుదూర ప్రకాశమయ వాగ్దాన సాఫల్యతే మానవ ప్రపంచంలో మానవాతీతుని అవతరణ.

మొక్క, జంతు చేతనకు ఆవలగా వున్న చింతన మనస్సుకు యెంత భేదం వున్నదో అంత అధికంగా మనస్సుకు, ఆవలగా వున్న ఆ ఒక చేతనకు మధ్య భేదం వుంది. మనిషిలో అలా భేదం కలిగించే అసలైనది మనస్సు, మానవాతీతునిలో అలా భేదం కలిగించే అసలైనది అతిమనస్సు లేక విజ్ఞానం.

ప్రమాదభరితమైన, అపరిపూర్ణ జీవనం చేత ఆవరించబడివున్న, అపరిపూర్ణ చేతస్సుగల దేహంలో బంధించబడిన, స్పష్టత లేకుండా చేయబడిన ఒక మనస్సు మానవుడు. ఆధ్యాత్మిక క్రియాశక్తులకు నమ్యంగా వుండే ఒక చేతనావంతమైన

దేహాన్ని ఆవరించి, స్వేచ్ఛగా ఉపయోగించే ఒక అతిమానసిక ఆధ్యాత్మ మానవా తీతుడు. అధ్యాత్మ దివ్యక్రీడకు చాలినంత ప్రకాశమయ ఉపకరణమై విశ్వ పదార్థంలో పనిచేసేటటువంటి అతని భౌతిక చట్రం, ఒక సుస్థిర ఆధారం.

CWSA 12: 157

మనం కోరిన వరం

మనం పరాత్పరుని నుండి కోరుకొన్నవరం, పరమోన్నతమైన దానినుండి భువి కోరగల మహనీయమైనది, సాకారం చేసుకొనడాని కత్యంత క్లిష్టమైనది, దాని పరిస్థితులకు యెంతో బాగా తగినది యైనటువంటిదే, ఆ కోరిక. విశ్వపదార్థంలోనికి పరమసత్యం, పరమశక్తి అవతరణ పదార్థ భూమిక, చేతనలో పదార్థ ప్రపంచంలో అతి మనస్సు ప్రతిష్ఠితం గావడం, విశ్వ పదార్థపు అసలు సూత్రందాకా ఒక సమగ్ర రూపాంతరీకరణ కన్న తక్కువ దెంతమాత్రం గానటువంటిది ఆ వరం. ఈ పరమా ద్భుతం జరిగేటట్లు చేయగలిగింది ఒక్క పరముని దివ్య కృప మాత్రమే.

పరమదివ్యశక్తి అత్యంత పదార్థ చేతనలోనికి దిగివచ్చింది. కాని అది తన అభి వ్యక్తికి ముందు, దాని బహిరంగకార్యం మొదలయ్యేముందు, పరమోన్నత దైవకృప నిజమై, ప్రభావవంతమైవుండే పరిస్థితులకోసం పట్టుబడ్తూ, దట్టమైన తెరవెనుక నిలిచి వుంది. పదార్థ అస్తిత్వంలోను మానవస్వభావంలోనూ ఎట్టి మినహాయింపులూ లేకుండా నీలో పూర్తిగా పరమసత్యం అంగీకరించబడాలనేది మొదటి షరతు.

మానవజాతికి బానిసగావడమంటే, మానవజాతి సేవకు సంసిద్ధంగావడం. సౌభాగ్యాన్నిచ్చే గోవుగా అవ్వాలంటే అజ్ఞానంనుండి, అశక్తతనుండి మానవ జాతి వెలువడడానికి అవసరమయ్యే క్రియాశక్తిని, వెలుగును, శక్తిని అంతా పుష్కలంగా గ్రుమ్మరించగలిగేటట్లు తనను తాను తయారుచేసుకోవడం. ఇదిలా జరుగకపోతే, మానవాతీత జీవి, భూమికి ఒక సహాయంగాకుండా విశేషించి ఒక భారం అవుతాడు.

CWM 10: 247

ఒక సంపూర్ణ సమర్పణ, కేవలం దైవ ప్రభావానికే తనను తాను ఉన్మీలనం చేసుకోవడం, పరమసత్యాన్నే నిరంతరం సమగ్రంగా కోరుకొనడం, అసత్యాన్ని తిరస్కరించడం, అనేది అది పెట్టిన షరతులు. కాని యివి యెట్టి మినహాయింపులు లేకుండా పూర్తిగా యే విధమైన యెగవేత లేకుండా, మిష లేకుండా, అత్యంత భౌతికచేతన, దాని కార్యవిధానాల వరకూ అనాయాసంగా, నిజాయితీగా నెరవేర్చ బడాలి.

CWSA 12:372-73

నూతనజాతి ఆవిర్భావం

నూతనజాతి ఆవిర్భావం అనేది యెల్లప్పుడు భువిపై ఒక నూతన సూత్రం, ఒక నూతన చేతనాభూమిక, ఒక నూతన క్రియాశక్తి లేక శక్తి అభివ్యక్తిని ప్రకటిస్తుందని మనం యిది వరకే చూశాం. కాని అదే సమయంలో అంతకు ముందున్న యీ అనభివ్యక్త శక్తి లేక చేతనను నూతన జాతి సముపార్జించుకొనే సమయంలో, తాను యే జాతినుండి బయటపడి యిప్పటిలా తయారైనాడో, ఆ జాతి సహజశీలాలైన పరిపూర్ణతలలో ఒకదాన్ని లేక అనేకమైన వాటిని కోల్పోవలసిరావచ్చు. ఉదాహరణకు ప్రకృతి అభివృద్ధిలో చివరిమెట్టును గురించి చూద్దాం. మనిషికి అతనికి దగ్గరగావున్న అతని గతజీవి, అంటే కోతికి మధ్యగల గొప్ప భేదాలు యేమిటి? నూతనజాతి బహిష్కరించవలసిన ఒక పరిపూర్ణత, ఒక కోతిలో అత్యున్నత పరిపూర్ణతకు చేరిన ప్రాణికతత్త్వం, భౌతికసామర్థ్యం. అద్భుతంగా చెట్లెక్కడం, అగాధాలపై పల్టీలు కొట్టడం ఒక శిఖరంనుండి మరోశిఖరానికి దూకడం అనేవి మనిషికి వుండవు. అలా యిచ్చి పుచ్చుకోవడంలో అతడు వివేకాన్ని హేతుబుద్ధిని కలుపడం, నిర్మాణం చేయడం, నేర్చుకొన్నాడు. నిజానికి అతనిది భువి మీద ప్రత్యక్షమైన మనస్సు జీవితం, బుద్ధి జీవితం. తత్త్వతః మనిషి ఒక మానిసిక జీవి. అతనిలోని సంభావ్యత అక్కడితో ఆగిపోక, అతడు తనలో యితర లోకాలను, యితర సామర్థ్యతలను, ఆతని మానసిక జీవితాని కావలి యితర చేతనా భూమికలను అతను సంవేదిస్తూంటే అవి భవిష్యత్తును గూర్చిన వాగ్దానాలు. అదే విధంగా కోతిలో మానసిక సంభావ్యతలు అంతర్నిహితంగా వున్నాయి.

CWSA 2:162-63

అతిమానసచేతన, యీ మానవచేతనలో ప్రవేశించి అభివ్యక్తమయ్యేందుకు అవసరమైనస్థితికి మానవ చేతన సమర్థవంతమయ్యే సమయం వస్తుంది.

ఈ నూతన జాతి, మానవజాతిలాగా సహజమయ్యేందుకు చాలా చాలా కాలం పట్టవచ్చు. అది క్రమ పురోగమనం ద్వారా జరుగుతుంది. కాని నేను యిక్కడో విషయం చెప్తాను. అది జరిగినప్పుడు జరుగుతుంది. ఒక రబ్బరు ముక్క సాగినట్లు అది జరుగదు. సాగదు. అది జరగడానికో సమయమంటూ వుంది, అది అవతరించడానికో సమయముంది, కలయిక జరుగుతుంది. అభిన్నత ప్రాప్తిస్తుంది. అదోక్షణంలో జరుగవచ్చు. అది జరిగే క్షణం ఒకటుంది. ఆ తర్వాత అది చాలా చాలా కాలం తీసుకోవచ్చు. రాత్రికి రాత్రి మానవాతీతుడు యిక్కడికీ అక్కడికీ గంతులేస్తూ వుండాలని యెవ్వరూ ఆశించగూడదు. లేదు, అదలా వుండదు, నేను చెప్పినట్లు చేసినవాళ్ళు మాత్రమే, తనను తాను పూర్తిగా యిచ్చి వేసుకొన్నవాళ్ళు, సర్వం, సర్వం కోసం అని సాహసం చేసే వాళ్ళు మాత్రమే ,దానిని తెలుసుకొంటారు.అసలు తెలుసుకొనేది వాళ్ళు మాత్రమే, అది జరిగినది. అది జరిగేటప్పుడు వాళ్ళు తెలుసుకొంటారు.

మానవాతీతుడంటే దివ్యజీవనాన్ని జీవించడం. దేవతగా అవ్వడం. ఎందుకనంటే దేవతలు అంటే భగవంతుని శక్తులు. మానవ జాతిలో భగవంతునిగా జీవించు. దివ్య అస్తిత్వంలో జీవించాలి, పరమ ఆధ్యాత్మ చేతన, ఆనందం, సంకల్పం, జ్ఞానం, నిన్ను ఆవహించ, నీతో, నీ క్రీడ ద్వారా క్రీడించనివ్వు, ఇది దానర్థం.

పర్వతాగ్రం మీద నీ రూపు మారిపోవడం యిది. నీలో భగవంతుని బహిర్గతం చెయ్యి, సమస్త వస్తువులందలి ఆతనిని నీకు బహిర్గతం చేసుకో. అతని అస్తిత్వంలో జీవించు, ఆతని వెలుగుతో ప్రకాశించు, ఆతని ఆనందంతో సంతోషించు. ఆ మహాగ్నిగా, ఆ మహామార్తాండునిగా, ఆ మహాసంద్రంగా అయివుండు. ఆ సంతోషంగా ఆ మహనీయతగా, ఆ సౌందర్యంగా అయి వుండు.

CWSA 12: 152 అనువాదం: కె.వి.రావు (9849929254)

యితరులకది చూడటానికైనా కన్పించదా?

ఇతరులకా? వాళ్ళు అది ఉన్నదనే విషయాన్ని కూడా గ్రహించలేరు. వారి మతిలేని జీవితాన్ని వాళ్ళు, యేం జరిగిందో తెలుసుకోకుండానే గడుపుతూంటారు.

CWSA 7: 328-29

నవ్యతరం

ఎవరు మానవాతీతుడు?

మానవాతీతుడెవరు? ఈ పృథ్వీతత్వాన్ని అధిగమించి ఈ విచ్ఛిన్నమయిన మానవ అంశాన్ని దివ్యప్రేమ, దివ్యశక్తి, ఆనందము, జ్ఞానాలతో విశ్వాత్మికంగా విస్తరింప చేయగల ఆరాధ్యనీయుడు.

ఈ పరిమితమయిన మానవ అహంకారాన్ని విడువకుండా నిన్ను నీవు మానవాతీతుడనని అనుకుంటే నీ గర్వంతో నీవే ఒక మూర్ఖుడివౌతావు. నీ భ్రమలకు నీవే ఒక పరికరానివి., నీ శక్తికి నీవే ఒక ఆటబొమ్మవి అవుతావు.

నీషే మానవాతీతుడిని ఒక ఒంటెతనంనుండి బయటపడ్తున్న సింహ అంతరాత్మగా చూచాడు. కానీ నిజానికి అది ఒక మానవాతీతుని రాకను ప్రకటించే చిహ్నం. సంపదలీనే కామధేనువుపై నిలబడిన ఒంటెపై ఆసీనమయిన సింహంలాంటి వాడు మానవాతీతుడు. నీవు సమస్త మానవ జాతికి బానిసవు కాలేకపోతే దానికి ప్రభువు కావడానికి అనర్హుడివి. తన పొదుగునుండి యావన్మానవాళి కోర్కెలను తీర్చగల వసిష్టుని కామధేనువు వంటి స్వభావం కలిగి ఉండకపోతే మీ సింహ సదృశమయిన మానవాతీత్వానికి అర్థం ఏమిటి?

CWSA 12: 439- 40

మానవాతీతుని జన్మ

మనం యింతవరకు విన్న లేదా తెలిసిన అతి గొప్పవ్యక్తులు లేదా అంతకన్నా ఉన్నతమైన, విజయవంతమైన ప్రతిభావంతమైన, వ్యక్తుల రూపంకన్న గొప్ప రూపం యిస్తే చాలదు. నిరంతరమైన ఆకాంక్ష సంకల్పంతో మానసికంగా ఒక ఉన్నతోన్నతమైన సాధ్యతకు ఏదైతే అన్ని మానవ కొలమానాలకు, లక్షణాలకు అతీతమయిన

ఒక మానవాతీతుడైనవానికి జన్మ నివ్వగలదో దానిని స్పృశించటానికి ప్రయత్నించాలి. పూర్తిగా నూతనమైన, అనూహ్యమైన దేనినో సృజించటానికి తన మహోన్నత ప్రేరణలలో ఒకదానిని అపరాప్రకృతి మరోసారి సంవేదిస్తున్నది. ఇదిగో యీ ప్రేరణకు మనం సమాధానమివ్వాలి, దీనికే మనం విధేయులం కావాలి.

తదనంతర పరిణామ మలుపు. హేతువునుండి అంతఃస్ఫురిత జ్ఞానం వైపు

ప్రస్తుతం మనిషి జీవితం హేతువుతో పాలించబడుతుంది. మనసు కార్యాలన్నీ అతని సామాన్య ఉపయోగానికే. పరిశీలన, నిగమనం, జ్ఞానానికి మార్గాలు. హేతు బుద్ధితో హేతుబుద్ధి ద్వారా అతను నిర్ణయాలను తీసుకోవటం, మార్గాన్ని ఎన్నుకోవటం జరుగుతుంది. లేదా జీవితంలో అలా చేయాలని నమ్మతాడు.

కొత్త జాతి అంతఃస్ఫురితజ్ఞానంతో పాలించబడాలి. దైవిక ధర్మాన్ని సూటిగా గ్రహించగలగాలి. కొంతమంది మానవులు ఈ అంతర దృష్టి అంటే ఏమిటో తెలిసి దాని అనుభవం పొంది ఉంటారు. పెద్దఅరణ్యాలలో గోరిల్లాలకు ఆలోచనశక్తి ఉన్నట్లే.

మానవాళిలో ఆంతరాత్మ అభివృద్ధి చెందిన అతికొద్దిమందిలో ఎవరైతే తమ శక్తులను తమ అస్తిత్వపు సత్యమైన ధర్మంపై ఏకాగ్రం చేసి ఉన్నారో వారు ఎంతో కొంత ఈ అంతఃదృష్టిని కలిగి ఉంటారు. మనస్సు పరిపూర్ణంగా నిశ్చల నీరవమైనప్పుడు చక్కగా మెరుగు పెట్టబడిన దర్పణంలా నిర్మలంగా అయినపుడు, వాయు వీచికలు లేని నాటి నిశ్చల సరోవరంలా ఉంటుందో, పైనుండి నక్షత్రకాంతి ఆ నిస్తరంగ జలాలపై పడినపుడులాగానే అతిమనస్సు కాంతి, మన లోపలి సత్యం కాంతి ఆ నిశ్చల మనస్సులో భాసిస్తుంది. అపుడే అంతఃస్ఫురిత జ్ఞానం జనిస్తుంది. ఎవరైతే ఈ స్వరాన్ని నిశ్చలనీరవతలో వినటానికి అలవాటు పడ్డారో, దానిని వారి చేతనలను ప్రేరేపించే స్ఫూర్తిగా మరింతకింతగా స్వీకరిస్తారు. ఇతరులు సామాన్య మానవులు సంక్లిష్టమయిన హేతుమార్గాలలో సంచరించేటపుడు వీరు ఉన్నతమైన సహజ జ్ఞానమయిన ఒక విఫలంకాని శక్తివంతమయిన హస్తంచే నడిపించబడి జీవితపు మలుపులలో సూటిగా ముందుకు సాగిపోతారు.

ప్రస్తుతం చాలా అసంభవమూ, అసామాన్యమూ, అయిన ఈ ప్రతిభ రాబోయే కొత్త జాతికి సర్వ సామాన్యము, సహజమూ అవుతుంది. కానీ నిరంతరమూ ఈ అంతః జ్ఞానాన్ని ఉపయోగించటం వలన ఆలోచనాశక్తి సన్నగిల్లుతుంది. వానరజాతిలో

ఉండే శారీరక శక్తులు మానవుడిలో అంతరించి పోయినట్లుగా. అతీత మానవుడిలో తమను తాము లేదా ఇతరులను మోసగించే మానసిక శక్తులు అంతరించిపోతాయి.

ఇంతవరకు తాను సాధించిన వన్నీ ముఖ్యంగా తాను ఎంతో సమంజసంగా గర్వపడే మేధాశక్తి తనకు యిక ముందు మానవాతీత్వాన్ని చేరే మార్గాన్ని తెరవటానికి ఏమాత్రం ఉపయోగపడదు. తనలోని ఈ ఉన్నత శక్తిని కనుగొని బయటకు తీసుకురావడమే ముందు ముందు అతని ప్రముఖ కార్యం కావాలి. అప్పుడే అతని తాత్త్వికత కళలు, విజ్ఞానం, నైతికత, సాంఘిక జీవనం, జీవన అన్వేషణలు ఒక వృత్తంలో తమకోసం చేసే ఒక మానసికమయిన ప్రాణికమయిన కసరత్తులా కాక, మనసు జీవనం వెనుక ఉన్న ఒక ఉన్నత సత్యాన్ని కనుగొని, ఆ శక్తిని మానవాళి మనుగడలోనికి తీసుకొని రావాలి. అది నిజమైన ఉన్నతోన్నతమైన ఆత్మ. దాని స్వభావాల అన్వేషణ అవుతుంది.

CWM 2:163-64

భవిష్యత్తుకు అత్యున్నతంగా సహకరించే వ్యక్తులు

క్రొత్తయుగంలో యే వ్యక్తులైతే, మానవాళి భవిష్యత్తు ఆధ్యాత్మిక పరిణామానికి సంబంధినదనీ, అది దైవ నిర్దేశమనీ, మానవుల కత్యవసరమైనదనీ, ప్రస్తుత మానవత, ఒక ఆధ్యాత్మిక మానవతగా పరిణమించడం లేక రూపాంతరం చెందడం అనీ భావించి, జాంతివిక మానవుడు సైతం, చాలా వరకు మానసీకృత మానవులుగా పరిణమిస్తారో వారు భవిష్యత్తు మానవజాతికి వుపయోగపడే వ్యక్తులవుతారు. ఒక నిర్దిష్టమైన నమ్మకం లేదా మతానికి ఉదాసీనంగా ఉంటూ జనులను వారి సహజమైన నమ్మకాలకు రూపాలకు వారిని విడిచిపెడతారు. కేవలం ఆధ్యాత్మిక పరిణామమే అవసరమనే విశ్వాసాన్ని కలిగి ఉంటారు. యంత్రాల వలన బాహ్యమయిన సంస్థల వలన ఈ మార్పు సంభవిస్తుందనే దోష పూరితమైన భావనను వీరు కలిగి ఉండరు. ప్రతివ్యక్తీ దానిని అంతరంగికంగా జీవించాలనీ లేకపోతే అదెన్నడూ వాస్తవ రూపం దాల్చలేదనే విషయాన్ని వాళ్ళు తెలుసుకొని ఉంటారు. ఎన్నడూ మరచిపోరు.

CWSA 2: 165- 66 అనువాదం: సరోజాప్రసాద్ *(9704198298)*

మతపరమైన విశ్వాసాలు, భక్తిశ్రద్ధలు ఏ విధంగానైతే అప్రధానమౌతాయో, అదే విధంగా నైతిక కట్టుబాట్లు లేక సాంప్రదాయాలు ప్రవర్తన నియమావళులు కూడా వాటి ప్రాధాన్యతను కోల్పోతాయి.

వాస్తవానికి మానవ జీవితంలో నైతిక నడవడికకు సంబంధించిన సమస్య పూర్తిగా ప్రాణికపరమైన ప్రేరేపణలు, మానసిక శక్తి శ్రేణుల మధ్య ఏర్పడే వైరుధ్యాలయందు కేంద్రీకృతమై వుంటుంది. ప్రాణిక సంకల్పమెప్పుడైతే మానసిక శక్తికి లోబడుతుందో అప్పుడు వ్యక్తి లేక సమాజం జీవన శైలి నైతికమయినదిగా మారుతుంది. కానీ ప్రాణిక సంకల్పం, మానసికశక్తి, రెండూ ఒక ఉన్నతతరమైన దానికి, అతి మానసానికి సమానంగా లొంగిపోయినట్లయినపుడు మాత్రమే మానవ జీవితగమనం అతిశయిస్తుంది. నిజమైన ఆధ్యాత్మిక జీవితం, అతిమానవ జీవితం ప్రారంభమౌతుంది. ఎందుకనగా అతని ధర్మం అంతరంగంనుండి ఆవిర్భవిస్తుంది గనుక. అది ప్రతి జీవి కేంద్రస్థానంలో ప్రకాశించే ధర్మబద్ధమైన అనుశాసనం, జీవిత గమనాన్ని అంతర్భూతమైన అదేశానుసారం నడిపిస్తుంది. అది బహుముఖంగా ప్రకటితమయ్యే దైవశాశనం. కానీ మూలంలో మాత్రం ఏకైక ం. దాని ఏకత కారణంగా ఈ శాసనం దైవికమైన శ్రేణికి సామరస్యతకు చెందినది అవుతుంది.

ఆ విధంగా స్వార్థపూరిత ఉద్దేశాలు, ఆచారవ్యవహారాలు అనుసరణను ఆపివేసిన వ్యక్తి స్వప్రయోజనాపేక్షకు, స్వస్తి పలుకుతాడు. మొక్కవోని నిష్పాక్షికతను నియమంగా పాటిస్తాడు. ఇహలోకమందుకాని పరలోకమందుకాని, స్వలాభాపేక్షతో వ్యవహరించడమనేది ఆలోచింపనలవి కాని అసాధ్యత అవుతుంది. ఎందుకనగా ప్రతిచర్య మూలమైన దైవికమైన ధర్మానందోత్సాహభరితమైన అణకువతో ప్రతిఫలాపేక్ష లేకుండా ఆచరించబడుతుంది కాబట్టి సర్వోత్కృష్ట మైన ప్రతిఫలం దైవికమైన ప్రేరణతో ఆచరించడంలోను చేతనలోను, సంకల్పంలోను తనలోని దైవికమైన సిద్ధాంతంలో లేదా తాదాత్మ్యం చెందడంలోను లభిస్తుంది.

తాదాత్మ్యస్థితిలో అతిమానవుడు తన సామాజికస్థాయిని కనుగొంటాడు. ఎందుకనగా స్వయంగా తనలో దైవికమైన ధర్మాన్ని కనుగొనటంలో ఆ దైవికమైన ధర్మాన్నే ప్రతిజీవిలోను గుర్తిసాడు. తనలో తాను దానితో ఏకమవడం మూలంగా అందరిలోను

ఉన్న దానితోనే తాదాత్మ్యంచెందుతాడు. తద్వారా అంతా ఒకటే అనే విషయాన్ని తెలుసుకొంటాడు. కేవలం దాని సారాంశం కొన్ని వాస్తవికతలను తెలుసుకోవడమే గాక, జీవితం జీవాకృతి బాహ్యస్తరాలలో సైతం దాని ఉనికిని కనుగొంటాడు. అతడు కేవలం ఒక మనస్సు మాత్రమే కాదు, ఒక ప్రాణం గాని దేహంగాని కాదు కాని వాటిని తనవశం గావించుకున్న వాస్తవికతను ప్రకటించి, దానిని నిలుపుకోగలిగే నిశ్శబ్ద, నిశ్చల, నిత్యమగు పరమాత్మ లేక సృష్ట్యాంతరాత్మ. ఈ పరమాత్మ సృష్టాంతరాత్మలను సమస్త జీవితాలను, మనసులను దేహాలను, వశపరచుకొని వాస్తవికతను ప్రకటించి, నిలుపుకోగలినట్లుగా గ్రహిస్తాడు. ఈ పరమాత్మను దివ్యసృష్టి కర్తగా సకల కార్య నిర్వాహకుడిగా అన్ని అస్తిత్వాలలో ఒకడుగా వున్నాడనే ఎరుక అతని కుంటుంది. ఎందుకనగా విశ్వవ్యాప్తంగా గోచరించే సృష్టిలోని అనేకమైన ఆత్మలు కేవలం ఒక్కటైన ఆ భగవంతుని అనేక ముఖవైఖరులు. అతడు ప్రతి జీవి ని విశ్వగతమైన దివ్యత్వం ప్రదర్శించే అనేక కోణాలుగా పరిగణిస్తాడు. తనను తాను 'తత్' లో లయం చేసుకుంటాడు. తన స్వీయమనస్సును ప్రాణాన్ని, శరీ రాన్ని కేవలం స్వయంవ్యక్తమగు పరమాత్మగా గమనిస్తాడు. ఎవరినైతే మనం ప్రస్తుతం ఇతరులుగా పరిగణిస్తున్నామో వారంతా అతని చేతనకు వారి మనస్సుల్లో జీవితాల్లో, శీర్షాల్లో తన ఆత్మయే ఉన్నట్టి అనుభూతి కలుగుతుంది. తన శరీరాన్ని ఇతరుల శరీరాలతో ఒకటిగా అయినట్లు అనుభూతి చెందుతాడు. ఎందుకనగా పదార్థమంతా ఒక్కటిగానే ఉంటుందనే ఎరుక అతనిలో నిరంతరం కొనసాగుతుంది. తనను తాను మానసికం గాను, హృదయాంతర్గతం గాను సృష్టిలోని ఉనికి లన్నింటితో ఏకం చేసుకుంటాడు. సంక్షిప్తంగా చెప్పడానికి ఇతరులందరిలోను తానే స్వయంగా వున్నట్లుగా ఇతరులంతా స్వయంగా తనలో వున్నట్లుగా గమనించి, అనుభూతి చెందుతాడు. ఆ విధంగా ఏకత్వంయొక్క పరాకాష్ట స్థితిలోని నిజమైన ఐక్యతాభావాన్ని గ్రహిస్తాడు.

CWSA 2: 166- 68

మానవాతీత స్థాయిని ఆశించే అభ్యర్థి

నీవు మానవాతీత స్థాయిని ఆశించే అభ్య ర్థివి గనక అయితే నీ అహం నుండి తప్పించుకొనడానికి దానిని అధిగమించడానికి నీవు తప్పక తీర్మానించుకోవాలి.

ఎందుకనగా దానిని వదలకుండా నీతో ఉంచుకున్నంత కాలం అతిమానసమంటే ఏమిటో నీవు తెసలుసుకోలేవు. అది నీకు ఆకాశమందున్న అందని చందమామ అవుతుంది.

కాని ప్రయత్నం ద్వారానో, క్రమశిక్షణద్వారానో క్రమానుసారంగా అబ్బే నేర్పు ద్వారానో నీ అస్తిత్వంలో అణుమాత్రమైనా నీ అహాన్ని జయించగలిగితే అది నీలో ఎక్కడో ఒక చిన్న గవాక్షం తెరచుకునేటట్లు చేస్తుంది. దాని ద్వారా జాగ్రత్తగా పరిశీలించి చూచినట్లయితే నీవు అతిమనస్సు క్షణమాత్ర దర్శనం పొంద గలుగుతావు. అలాగని హామీ నివ్వగలను. క్షణమాత్రమైనా దానిని దర్శించగలిగితే అది నీకు ఎంత అందమైనదిగా కనిపిస్తుందంటే మిగతా దానినంతటినీ అహానికి సంబంధించిన దానంతటినీ నీవు తక్షణం త్యజించాలనుకుంటావు.

అయితే గమనించాల్సిన విషయమేమిటంటే అతిమనసు క్షణిక దర్శనం కోసం మీరు అహంనుండి పూర్తిగా విడివడాలని నేనటంలేదు. ఎందుకనగా అది ఇంచుమిం చుగా అసాధ్యం గనుక. అది కాదు కావలసింది. అహంనుండి విడివడటం ఎంతో కొంత ఎక్కడో ఒకచోట జరగాలి. నీ అస్తిత్వంలో ఏదో ఒక మూల పిసరంత నీ మనస్సులో ఏదో ఒక చిన్నమూల కావచ్చు, అది మనస్సులో గాని, ప్రాణికంలోగాని, జరిగితే మంచిదే. కానీ అది యాదృచ్ఛికంగా జరిగితే — ఓహ్ అలా కాకూడదు — ఒకవేళ ప్రయత్నాలను ముమ్మరం చేయడం ద్వారా నీవు నీ చైత్యపురుష సత్తాతో సంపర్కంలోకి వచ్చినట్లయితే, అప్పుడు ద్వారం పూర్తిగా తెరచుకుంటుంది. మానసికశక్తి ద్వారా అతిమానసమంటే యేమిటి? అనేది నీకు అతి స్పష్టంగా, అందంగా, దర్శనమౌతుంది. అయితే అది కేవలం దర్శనం మాత్రమే. అనుభవం కాదు. అది ఒక గొప్ప అవకాశం. అయితే అంతటి అందమైన అనుభూతి అంతటి మానసికాను భూతి, సిద్ధించేటంత దూరం పోకుండానే నీవు నీ మనస్సులో లేక ప్రాణికంలో కొంత భాగానికి విముక్తి కలిగించితే ద్వారంలో ఒక విధమైన రంధ్రం చేసినట్లు అవు తుంది. ఈ రంధ్రం ద్వారా నీ కొక క్షణికమైన దర్శనం లభించవచ్చు. కేవలం క్షణమాత్రమే. అప్పటికే అది అత్యాకర్షకమైనదిగా అత్యాసక్తిదాయకమైనదిగా నుంటుంది.
CWSA 3: 242

అనేకమైన మధ్యంతర దశలు

పరిపూర్ణతచెందిన జాతి తనంతటతాను తానుగా అప్రయత్నంగా ఏర్పడదనేది నిర్వివాదాంశం. బహుశా ఏర్పడదు. కానీ ఆ పాటికే ప్రాథమిక ప్రయత్నాలలో సైతం... నేటి మానవ జీవితో పోలిస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. వ్యత్యాసం ఎంత గొప్పగా నుంటుందంటే అది ఒక అత్యద్భుతమైన అనుభూతిని కలిగిస్తుంది.

మొదట్లో సంభవించిన అతిమానస ఆవిష్కరణలు అసంపూర్ణంగా నుండవచ్చు. కానీ వాటికి సైతం మానవుని ప్రస్తుత స్థితి పూర్తిగా మోటైనదిగా తోస్తుంది. సార్వత్రికంగా సాగే అభివృద్ధిలో ఆగిపోవడమంటూ ఉండదు. ఒక సమయంలో మొత్తం పరిపూర్ణమైనదిగా, పరిసమాప్త స్థితికి చేరినదిగా కనిపించినప్పటికీ అది భవిష్య ఆవిష్కరణకు కేవలం ఒక దశ మాత్రమే అవుతుంది. కానీ మనుషులు హాయిగా కూర్చుని "ఇప్పుడు నేను చేయాల్సిందేదో చేసేశాను." అనాలని అనుకుంటారు.

దివ్యప్రేమమయమైన నిండు హృదయం జ్ఞానదీప్తితో నిశ్చల పారవశ్యతలోకి శమించి బలంపుంజుకొని ప్రతి స్పందించినప్పుడు:

దైవశక్తి యొక్క బలమైన చేతులు తేజోమయమగు పరిపూర్ణ ఆనందాతిరేకాలలో లోకం కోసం పాటుపడినప్పుడు:

జ్ఞాన జ్యోతితో చైతన్యవంతమైన మేధ, హృదయంలో నిద్రాణమైవున్న ఉత్తేజ పూరిత ప్రేరేపణలకు ఆమోదం తెలిపి తనకు తానుగా సర్వోన్నత స్థాయికి చెందిన దైవసంకల్పానుసారంగా సాగే కార్యక్రమాలకు తోడ్పడినప్పుడు:

ఈ దేవతలందరూ ఒకటిగా కూడి, విశ్వమంతటా ఏకమై జీవిస్తూ, సర్వ విషయాలను సవ్యమైన రీతిగా సంస్కరించడానికి సమ్మతించిన త్యాగ నిరతిగల ఆత్మను తమ ఉనికికి ఆధారం చేసుకొన్నప్పుడు:

అప్పుడు అది మనిషికి సమగ్ర ఆత్మాతీత స్థితి అవుతుంది. మానవజాతి అతి మానవ స్థాయిని అందుకొనుటకు ఇదే దివ్యమైన మార్గం అవుతుందిగాని గర్వాహంకార పూరితమైన పటాటోప ప్రదర్శనతో మదించిన ఆత్మ సంస్కృతిని బానిస బ్రతుకులు గడిపే మానవజాతిపై గద్దెనెక్కి శాసించే విధానం అవ్వదు.

CWSA 13:157

కానీ సృష్టి అలా ఉండదు. అది విశ్రమించదు, నిరంతరం పురోగమిస్తుంది. ఎవరైనా ఎప్పటికీ అనలేరు, "ఇప్పుడు ఇక అయిపోయింది, నేను ద్వారం మూసేస్తాను. అంతే" అని. అతను ద్వారం మూసివేయవచ్చు కానీ అప్పుడు అతను సార్వత్రికంగా సాగే క్రియాకలాపం నుండి తెగతెంపులు చేసుకున్నట్లవుతుంది. బాహ్యప్రకటన వైఖరులు ఎల్లప్పుడు పరస్పరసామ్యం కలిగి వుంటాయి. మొదట జీవి ఏదైతే ఇప్పుడు మానవమృగంగా లేదో అది ఇప్పుడు ఒక దివ్యమానవుడిగా దివ్యపురుషుడిగా నుండటం ప్రారంభమౌతుంది. అది ఒక అత్యద్భుతమైనదిగా తోస్తుంది. కొత్త జాతిలో పరిపూర్ణమైన ఆకృతి ఏర్పడనప్పటికీ కలకాలం కొనసాగుతుండే పరిణామక్రమంలో జీవించడానికి ఒకరు అలవాటు పడాలి. చాలా ప్రీతికరమైనది ఒకటుంది. బహుశా ఆచరణకు ఉపక్రమించడానికి అది అవసరమేమో. ఒక గమ్యాన్ని నిర్దేశించుకొని "అమ్మయ్య, నిజంగా ఇది పరిసమాప్తి", అనడం. కానీ ఏ మాత్రం కాదు. "ఇది పరిపూర్ణత" అసలు పరిపూర్ణమైన పరిపూర్ణత అనేది లేదు. విషయాలన్నీ ఎల్లప్పుడూ పరస్పర సంబంధం కలిగి వుంటాయి. అవి నిరంతరం మార్పు చెందుతుంటాయి.

CWSA 6 :417- 18 *అనువాదం: అందుగులపాటి కైలాసపతి*

మానవుడు: మానవాతీతుడు

ఇతర జాతులపట్ల మన దృక్పథం

వాస్తవానికి అతి మనస్సు చేతనకు మానవుడు బుద్ధిహీనుడు, సత్యంగా తను సాధించిన పరిపక్వతలు, అనుభవాలు, పొందిన సాక్షాత్కారాలు నిజానికి అన్నీ భయంకరంగా అవివేకమైనవే. కానీ ఆ ఒక్కకారణంగా అతన్ని తప్పుగా పరిగణించనక్కరలేదు. బయటకు కనిపించేవాటికి వెనుకకు వెళ్ళగల సామర్థ్యం ఉన్నంతమాత్రాన మానవాతీతుడు ఎవరినీ చెడ్డగా పరిగణించడని నా భావన. మనందరం ఆయన దయామయుడని ఆశిద్దాం.

CWSA 7:329

పవిత్ర: మానవాతీతుని పట్ల మానవ వైఖరి?

ఆహా (చిరునవ్వు) దేవతలపట్ల మనిషి వైఖరి లాగా ఉండదని ఆశిద్దాం, ఎందుకంటే మనిషి దేవతలందరి పట్ల చాలా చెడ్డగా వ్యవహరించాడు. తన ప్రవక్తలను కాల్చివేసాడు. వాస్తవానికి తనకు మంచి కొత్త జీవితం గురించి చెప్పడానికి వచ్చిన అందరితోను, మానవుడు చాలా చెడ్డగా వ్యవహరించాడు. మనిషి కొంచెం వివేకవంతుడని మనం ఆశిద్దాం.... ఇప్పుడు వాళ్ళందరినీ అతను చెరసాలలో బంధిస్తాడు.

CWSA 7:330

మనిషిలో సచేతన పరిణామం సాధించగల సంభావ్యత

భూమి మీదకి దిగివచ్చి, భూవాతావరణంలో మనసు వ్యక్తంగావడానికి, మొట్ట మొదటి మానవుడు కనపించడానికి మధ్య కొన్ని లక్షల సంవత్సరాలు గడిచిపోయాయి. మనిషి కోరుకుంటున్నాడు. కాబట్టి ఇప్పుడు అది వేగవంతంగా జరుగుతుంది. మనిషికి అస్పష్టమైన భావన, అతని జ్ఞానం మానవాతీతుని అవతరణను ఆశిస్తుంది. అయితే, కచ్చితంగా మానవుడు జన్మిస్తాడని వానరులు ఊహించలేదు. అసలు వాటికి ఆ ఆలోచనే లేదు. అవి అంత ఎక్కువ ఆలోచన చేయకపోవడం మంచికేనేమో. కానీ మనిషి ఆలోచించి దానికోసం ఎదురు చూస్తున్నాడు. అందువలన అది వేగవం తంగా జరుగుతుంది. కాని వేగం అంటే కొన్ని వేల సంవత్సరాలు పట్టవచ్చు. మనం ఈ విషయమై కొన్ని సంవత్సరాల తర్వాత మాట్లాడుకుందాం.

(నిశ్శబ్దం)

మనుష్యులు అంతరికంగా సిద్ధంగా ఉన్నారు. దానికి ఉన్ముఖులై వున్నారు. అతీంద్రియ శక్తులతో సంబంధం కలిగి ఉన్నారు. అతిమానస తేజంతో మరియు చేతనతో వ్యక్తిగతంగా ప్రత్యక్షసంబంధం కలిగిన వ్యక్తులుభూమి వాతావరణంలో కలిగిన మార్పులను తెలుసుకో గలుగుతున్నారు.

ఇది సాధించడానికి — వ్యక్తులకు సారూప్యత ఉండాలి అప్పుడే ఒకరి నొకరు గుర్తించుకో గలుగుతారు, వ్యక్తిలోని అతిమానసచేతన భూమి వాతావణంలో పని చేస్తున్న అతిమనస్సును గ్రహించగలదు. ఏదో ఒక విధంగా ఈ గ్రాహకశక్తిని అభివృద్ధి చేసుకున్నవాళ్లు దానిని చూడగలరు.

కాని, ఎవరైతే తమ అంతర్గత అస్తిత్వ ఉనికి యెరిగి ఉండరో — ఏ కొంచెం అంతర్గతంగానైనా — అటువంటివాళ్లు తప్పనిసరిగా వాళ్ళ అంతరాత్మను గురించి

ఏమీ తెలియనివాళ్లే కచ్చితంగా భూపర్యావరణంలో ఉన్న తేడాలను వారు గుర్తించ సంసిద్ధులు కానివాళ్లు. ఆ స్థితికి చేరుకోవడానికి వాళ్లు చాలా ముందుకు వెళ్లవలసి ఉంటుంది. ఎందువలనంటే వారి చేతన తన బాహ్య ఉనికి — మానసిక, ప్రాణిక, భౌతికాల వైపు కేంద్రీకృతమైంది. వీటిని గుర్తించాలంటే, హఠాత్తుగా, అసంగతంగా పనులు జరగాలి. వాటిని వాళ్లు దైవఘటనలుగా (మహిమలుగా) పిలుస్తారు.

కాని, అలౌకిక శక్తుల జోక్యం నిరంతర మహిమలు పరిస్థితులను, లక్షణాలను మార్చివేస్తాయి. దాని ఫలితం విస్తృతంగా ఉంటుంది, దానిని వాళ్లు మహిమ అనరు. కేవలం దాన్ని దర్శించటం జరిగిందని, అది సామాన్యమైన విషయంగా చెప్తారు. కాని, నిజం చెప్పాలంటే, నువ్వు ఏ చిన్న విషయం జరిగినా దాన్ని ఒప్పుకోవాలంటే వాటిని మహిమలుగా అంగీకరించాలి.

మనిషి సహకారి కావచ్చు

దివ్యమాతా! మనస్సు భూమి వాతావరణంలోకి దిగి వచ్చినపుడు, వానరం మనిషిగా మారడానికి ఏ విధమైన ప్రయత్నమూ చేయలేదు, అది చేసి ఉంటే?

అది ప్రకృతియొక్క ప్రయత్నం, ఏర్పాటు, కాని ఇక్కడ...

అయితే, ఇక్కడ మానవుడు కాదు, తనని తాను మానవాతీతుడనిగా మార్చుకొనేది!

కాదు?

కొద్దిగా ప్రయత్నించు (నవ్వు)

అదే, ఇది; చూడు, ఇంకేదో శక్తి ప ని చెయ్యబోతోంది. అవును ఇక్కడ నేను అంత క్రూరంగా మాత్రం — మాత్రంగానే — ఉండను: ఇప్పుడు మనిషి సహకారి కావచ్చు. చెప్పేదేమిటంటే మనిషి తనని తాను ఈ ప్రక్రియ కోసం ఇచ్చుకోవచ్చు, సద్భావంతో, ఆకాంక్షతో తన వంతుగా చేతనయిన సాయం చేయవచ్చు. అందుకే నేను చెప్పాను అది తొందరగా జరగగలదు అని. నేను ఆశించినదాని కన్నా త్వరి తంగా అది జరుగుతుందని ఆశిస్తున్నాను.

అయినా కూడా ఎంత త్వరితగతిన జరిగినా కొంచెం సమయం పట్టవచ్చు.

CWM 8:130

మానవజాతి మూడు స్థాయిలు

నిమ్నమానవజాతి మనస్సునుండి, క్రిందగా వున్న శరీరం జీవితం వైపు మొగ్గు తుంది. సగటు మానవజాతి మనస్సు స్థిరంగా నివసిస్తూ పరిమితమై జీవితంలోకి దేహం వైపు చూస్తుంటుంది; అత్యుత్తమ మానవజాతి ఊర్ధ్వముఖంగా తేలియాడుతూ మనఃప్రవృత్తిని యెంచుకొనడానికి లేదా, భావాలను పవిత్రపరచుకోవడానికి, స్వచ్ఛ మైన జ్ఞానాన్ని మరియు సద్యోజనిత (స్వతస్సిద్ధ) సత్యం; సర్వోత్కృష్ట మానవాళి దివ్యపరమానందస్థాయికి ఎదుగుతుంది. అక్కడ నుంచి ఊర్ధ్వాభిముఖంగా పవిత్ర సత్ మరియు పరబ్రహ్మస్థితికి లేదా నిమ్నమానవజాతికి పరమానందం కలిగించడానికి అక్కడే నిలిచి ఉంటుంది. తనలోని దైవత్వాన్ని పెంచుకోవడానికి మరియు తనలోని యితరులలోని దైవత్వం ఎదగడానికి ప్రయత్నిస్తుంటుంది. ఉన్నతస్థాయి లేక దైవంలో, యిప్పుడు చేతన దాగివున్న అర్ధగోళంలో, తెరను తొలగించి జీవిస్తున్న మనిషి, యధార్థమైన మానవాతీతుడు. ప్రపంచంలో పురోగమనాత్మకంగా అభివ్యక్తమౌతున్న భగవంతుని చివరి ఉత్పాదక వస్తువు, మన మిపుడు పరిణామమని పిలుస్తున్న సూత్రం, పదార్థం నుండి వెలువడుతున్న సృష్ట్యాత్మ అతడు.

దివ్య అస్తిత్వం లోనికి క్రియాశక్తి వెలుగు మరియు పరమానందంలోనికి యెదిగి, సమస్త ఐహిక అస్తిత్వాన్ని ఆ మూసలో పోసి కొత్త రూపాన్ని ఇవ్వడమే మతం అత్యుత్తమ ఆకాంక్ష మరియు యోగం సంపూర్ణ లక్ష్యం. ఆ లక్ష్యం ఏమిటంటే విశ్వం భగవంతుని సాక్షాత్కారింప జేసుకోవడం. కాని అది విశ్వాతీత భగవంతుని సాక్షాత్కారం పొందకుండా సాధ్యపడదు.

CWSA 12:102 *డా. టి. యస్. రాజకుమారి (9849412227)*

ఒక ఉన్నత మావజాతి

అక్కడ శ్రీఅరవిందులుఉదయంనుంచి సాయంత్రంవరకు ఉన్నారు. అవును, ఒక గంటకంటె ఎక్కువగానే ఆయన ఒక నిర్దుష్టమైన, సజీవమైన దర్శనంలో మానవజాతి స్థితిని, నవ్యమైన లేదా అతిమానస సృష్టికి సంబంధించిన భిన్నవర్గాలతో కూడిన మానవజాతిని చూపిస్తూ నన్ను అచట నివసించేటట్లు చేసారు. అది ఎంతో అద్భుతమైన దర్శనం.. అక్కడ మొత్తం మానవజాతి ఉంది. అది ఇక ఎంతమాత్రమూ మానసిక

అభివృద్ధి ద్వారా లాభం పొందితన జీవితంలో ఒకవిధమైన సామరస్యతను సృజించుకొన్న పశుసంబంధం కల జాతికాదు. తన జీవితంలో ఒకవిధమైన సామరస్యతను ప్రాణిక, కళాత్మక, సాహిత్య సంబంధమైన సామర్యత సృజించుకొన్న పశుసంబంధజాతి యెంతమాత్రం కాదు. విస్తారంగా అందులో మానవజాతి అధికభాగానికి జీవితంలో సంతృప్తి ఉంది. వారు ఒక విధమైన సామరస్యతను అందిపుచ్చుకున్నవారు. దానిలో వారు నాగరిక సమాజపు పరిసరాలలోని జీవితం ఏ విధంగా ఉంటుందో అలా జీవిస్తుంటారు. అనగా, సున్నితమైన అభిరుచులతో, సున్నితమైన అలవాట్లతో కొంత మటుకు సంస్కృతీ వికసనం పొంది జీవిస్తుంటారు. ఈ జీవితం సమస్తం రమణీయం, వారంతా అక్కడ హాయిగా ఉన్నారు. ఆకస్మికంగా వారికి ఏదైనా దుర్ఘటన జరిగితే తప్ప, వారు సంతోషంగా, సంతృప్తితో జీవిస్తుంటారు. వారు జీవితంతో సంతృప్తి పొందినవారు. వారిని ఆకర్షించవచ్చు. (కారణం, వారికి ఒక అభిరుచి ఉంది, వారు మేధోపరంగా అభివృద్ధి చెందినవారు). నూతన శక్తులతోను, నూతన విషయాలతోనూ భవిష్య జీవితంతోను వారిని ఆకర్షించవచ్చు. ఉదాహరణకు, వారు శ్రీఅరవిందులకు మానసికంగాను, మేధోపరంగాను శిష్యులు కాగలరు. కాని వారు భౌతికంగా ఎంతమాత్రం మారవలసిన ఆవశ్యకతానుభూతిని పొందరు. ఒకవేళ వారిని ఆ విధంగా చేయడానికి బలవంతం చేస్తే, మొట్టమొదటగా, అది తొందరపాటు చర్య, న్యాయ విరుద్ధం. అది కేవలం వారి జీవితాన్ని వ్యర్థంగా, పూర్తిగా గొప్ప అస్తవ్యస్తతకు, కలవరానికి గురి చేస్తుంది.

ఇది పూర్తిగా సుస్పష్టమే.

అంతట, అక్కడ కొంతమంది అరుదైన వ్యక్తులు ఉన్నారు. అవసరమైనంత ప్రయత్నంతో పరివర్తనకు సంసిద్ధతతో, శక్తులను తమవైపు ఆకర్షించటానికి మహాపదార్థానికి అనుగుణంగా తాము మారడానికి వ్యక్తీకరణకు సాధనాలను అన్వేషించటానికి తయారుగా ఉన్నవారున్నారు. వీరు శ్రీఅరవిందుల యోగానికి తయారుగా ఉన్నారు. వారి సంఖ్యచాలా తక్కువ. ఇంకా అక్కడ త్యాగబుద్ధి కలిగి, కఠినమైన బాధాకరజీవితానికి, అది ఈ భవిష్య రూపాంతరీకరణవైపుకు దారి తీయగలిగినదైనట్లైతే లేదా ఉపయోగపడగలిగిన దైనట్లైతే దానికి తయారుగా ఉన్నవారు సైతం ఉన్నారు. కాని అది వారు చేయకూడదు. వారు ఏ విధంగాను ఇతరులను ప్రభావితం చేసే ప్రయత్నం చేయకూడదు. తమ సొంతప్రయత్నంలో ఇతరులు భాగం పంచుకొనేటట్లు

యేవిధంగాను ప్రయత్నం చేయకూడదు. అది పూర్తిగా అనుచితం కేవలం అనుచితం మాత్రమే కాకుండా, అమితమొరటైన చేష్ట; కారణం అది విశ్వజనీనలయను, గతిని, లేదా సహాయం చేయడానికి బదులుగా ఘర్షణలను సృష్టించి, చివరకు గందరగోళంలో ముగిసిపోతుంది.

CWSA 11:24-26

ఒకసంధి కాలం

స్పష్టంగా, ఇప్పటికింకా ఇది ఒక సంధికాలం, అది కొంత సుదీర్ఘమైనదే కావచ్చు. అది కొంతవరకు బాధాకరమైనది. కేవలం, ప్రయత్నం మాత్రమే, అప్పుడప్పుడు బాధాకరం (తరచు బాధాకరమే) సాధించవలసిన లక్ష్యంయొక్క స్పష్టమైన దృష్టితో, లక్ష్యం తప్పకుండా సాధించబడి తీరుతుందనే దానితో అది పరిహారమవుతుంది. ఒక హామీ అవును. ఒక కచ్చితతత్వం. కాని అది ఒకవిధమైనది, దానికి మానసిక జీవితంలోని దోషమంతటిని, వికారమంతటినీ అసహ్యకరమైన దానినంతటిని తొలగించ గలిగిన ఆధిపత్యశక్తి కలిగి ఉన్నటువంటిది. అప్పుడు ఒక మానవ జాతి, మానవుడుగా, ఉన్నందుకు చాలా సంతృప్తితో, మానవుడుగా ఉన్నదానికంటే వేరేవిధంగా ఉండాలనే ఆవశ్యకతను ఏ మాత్రమూ అనుభూతినొందకుండా, ఒక మానవ సౌందర్యంతో, ఒక మానవ సామరస్యతతో ఉంటుంది.

CWM 11:26

మధ్యలో వచ్చే జాతి

కచ్చితతత్వంతో గట్టిగా చెప్పతగ్గవిషయం, మధ్యలోవచ్చే ఒక నమూనా జాతి మానసికానికీ, అతిమానస అస్తిత్వానికీ మధ్య ఉంటుంది. ఒకరకమైన మానవాతీతుడు ఇంకా మనిషి లక్షణాలను కొంత పాక్షికంగా మనిషి ప్రకృతినీ కలిగి ఉంటాడు. అనగా, ఆ మనిషి ఎటువంటి వాడంటే మనిషి అస్తిత్వాన్ని బాహ్యరూపంలో కలిగి, జంతువులమాదిరిగానే పుట్టుకను కలిగినవాడు. కాని అతడు తన చైతన్యాన్ని తన సాక్షాత్కారానికీ, నూతన జాతి కార్యక్రమాలకూ చెందేటట్లుగా నూతనజాతికి, ఒక మానవాతీత జాతికి తగినంతగా మార్పు చేసుకొని వుంటాడు.

ఈ జాతిని మధ్యలో వచ్చే జాతిగా పరిగణించవచ్చు. కారణం ఒకరు ముందుగా

తెలుసుకోగలిగే విషయం అది, పాత జంతుపద్ధతిలో కాకుండా కొత్తజీవుల ఉత్పత్తికి సాధనాలను కనుగొంటుంది. ఈ జీవులు నిజంగానే ఆధ్యాత్మికజన్మ కలిగినవారు నూతనజాతికి, అతిమానస జాతిగా మూలకాలను సంఘటితం చేస్తారు.

కాబట్టి మనం మానవాతీతులని ఎవరిని పిలువగలమంటే, వారి పుట్టుకలో, ఇంకా పాతపద్ధతిలోనే సంతానోత్పత్తి చేసే ప్రక్రియకు చెందినవారిని. కాని వారు వారి కార్యసిద్ధిలో ఎరుక కలిగి, అతిమానస సాక్షాత్కారానుభవంయొక్క నూతన ప్రప్రపంచంతో క్రియాశీలసంబంధాన్ని కలిగినవారు.

ఏమనిపిస్తుందంటే — అది ఇంకా కచ్చితం. — అప్పటికే నిర్మించబడి నటువంటి మధ్యలో వచ్చే ప్రపంచాన్ని నిర్మాణం చేసే ఆ ద్రవ్యమే ఎక్కువ సమృద్ధం, ఎక్కువ శక్తివంతమై ఎక్కువ ప్రకాశాన్ని కలిగి, ఎక్కువ నిరోధకశక్తిని కలిగి, కొంత సూక్ష్మతతో, ఎక్కువ చొచ్చుకొనిపోయే నవ్యమైన లక్షణాలతో ఉంటుంది. అది ఒక రకమైన అంతర్గత విశ్వజనీన సామర్థ్యంతో, క్రమ పరిణామదశలోని దాని సూక్ష్మ భేదమూ, నాజూకు తనాలతో ఎక్కువ విస్తృతమైన పరిధిలో ప్రకంపనలను గ్రహించడానికి అనుమతించింది. చాలా మటుకు సంపూర్ణ పద్ధతిలోనే కాకపోయినా. అది ఒకరికి పాతద్రవ్యంతో ఉన్న విభజించే సంవేదనను తొలగిస్తుంది. సర్వసాధారణమైన మానసిక ద్రవ్యం. అక్కడ ప్రకంపనయొక్క సూక్ష్మభేదం ఉంది. అది ప్రపంచవ్యాప్తమగు, విశ్వజనీన గ్రాహ్యతను అప్రయత్నంగా దానంతటదే జరిగే దానిగా, సహజంగా ప్రకృతి సిద్ధమైన దానినిగా చేస్తుంది.

CWM 9:313-14

శిక్షణలో ఉన్న మానవాతీతుడు

మానవుడా, మానవాతీతుడా? నీవు నూతనమైన అతిమానస జాతిని గురించి మాట్లాడటం లేదుకదా? మేము మానవాతీతుడు అని పిలిచే దానిని గురించేనా వాస్తవంలో నీవు మాట్లాడుతున్నది? అనగా, మానవపుట్టుక ద్వారా, తాను పొందిన భౌతిక అస్తిత్వాన్ని పరివర్తన చేయాలని ప్రయత్నిస్తూన్న మానవుడుని గురించేనా? అందులో దశలేమైనా వున్నాయాఅనేగా? అక్కడ కచ్చితంగా లెక్కలేనన్ని పాక్షిక సాక్షాత్కారానుభవా లుంటాయి. ప్రతి ఒక్కవ్యక్తి సామర్థ్యాన్ని బట్టి, పరివర్తన అవస్థలలో తేడాలుంటాయి. కచ్చితమైన విషయం ఏమిటంటే, అక్కడ చెప్పుకోతగిన

ప్రయత్నాలుంటాయి. హెచ్చుతగ్గులతో కూడి అవి సఫలములేక నిష్ఫలమూనై, మనం ఒకవిధమైన మానవాతీతుడు లాంటి దానికి రావటానికి ముందువరకు ఉంటాయి. హెచ్చుతగ్గులతో అవికూడా జయప్రదమైన ప్రయత్నాలే.

సర్వసామాన్యప్రకృతిని అధిగమించాలని ప్రయాసపడే వారందరూ, ఏదైతే వారిని దివ్యమహాసత్యం సంపర్కం లోనికి తీసుకువచ్చిందో అటువంటి దాని పదార్థ పరమైన ప్రగాఢమైన (లోతైన) అనుభవాన్ని పొందాలని ప్రయత్నించాలనుకొనే వారందరూ మహావిశ్వాసానికి అతీతానికీ లేదా అత్యంత ఉన్నతానికి మరలటానికి బదులుగా, భౌతికంగా బాహ్యంలో సాక్షాత్కారానుభవాన్ని పొందటానికి ప్రయత్నిస్తారో, వారి అంతరంగంలో తమకుతాముగా తమ చైతన్యంలో మార్పును అనుభవ సిద్ధం చేసుకున్నారో, వారందరూ శిక్షణలో ఉన్న మానవాతీతులు (అప్రంటిస్, మానవాతీతులు) ఇంకా అక్కడ వారి ప్రయత్నాల సఫలతలో లెక్కలేనన్ని తేడా లుంటాయి. మనం సాధారణ మానవుడుగా ఉండకుండా ఉండడానికి ప్రయత్నించిన ప్రతిసారి సర్వసాధారణ జీవితాన్ని జీవించకూడదన్నప్పుడు మన చేతలనూ, మన ప్రక్రియలను దివ్యసత్యంగా మన కదలికల్లో మనం వ్యక్తపరచాలనుకున్నప్పుడు, సర్వసాధారణ అజ్ఞానంతో పరిపాలించబడకుండా మనం ఆ మహాసత్వంతో పరిపాలించ బడినప్పుడు, మనం శిక్షణలో ఉన్న మానవాతీతులం (అప్రంటిస్ మానవాతీతులు) మన ప్రయత్నాల సఫలతనుబట్టి మనం తెలియబడతాం. కొంత హెచ్చుతగ్గులతో మనం సమర్థత కలిగి శిక్షణలో ఉన్నవాళ్ళం (అప్రంటిస్సులం) హెచ్చుతగ్గులతో సాధారణపథంలో పురోగాములం

CWSA 9:410

> మనిషి అంతిమం కాదు, అతడు మార్పు నొందుతున్న మధ్యాంతర జీవి. అతడికి ఆవలగా మరింత దివ్యమైన జాతి, మానవాతీతుల రూపనిర్మాణం నిరీక్షిస్తున్నది.

అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ (8639106913)

ప్రప్రధమ అతిమానస జాతి

అతిమానవుడు మరొక మిలియను సంవత్సరాలకు ముందు రాబోడని నేను ప్రకటిస్తున్నట్లు కొందరు అనుకుంటున్నట్లు కనిపిస్తున్నది. ఆ భావాన్ని సరిదిద్దాలనుకుంటున్నాను.

శ్రీఅరవిందులు చైతన్యశ్రేణిలో అభివృద్ధి పెరిగిన కొలది గమనం యింకాయింకా వేగవంతమవుతుందని, ఆధ్యాత్మ లేదా అతిమానసం జోక్యం చేసుకొన్నప్పుడు మరెంతో వేగంగా జరుగగలదన్నారు. కాబట్టి కొన్ని వందల సంవత్సరాలలో ప్రప్రధమ అతి మానసజాతి రూపొందుతుందని మన మాశింపవచ్చు.

అయితే అది గూడా అతిమానస రూపాంతరీకరణ సుసాధ్యమయ్యే సమయమాసన్నమయిందన్న శ్రీఅరవిందుల వాగ్దానానికి వ్యతిరేకంగా ఉందన్న ఆలోచనతో ఉన్న కొందరికి కొంత భంగపాటుగా ఉంటుంది.... కాని మనం అతిమానస రూపాంతరీకరణను ఒకనూతన జాతి రూపొందటంగా గందరగోళ పడగూడదు.

శ్రీఅరవిందులు వాగ్దానం చేసిన దేమంటే, సహజంగా మన కాసక్తికరమైనదేమంటే ఇప్పుడిక్కడున్న మనలో మానవాళిలో శ్రేష్టులయిన కొందరు ఆధ్యాత్మీకరణ కవసరమయిన షరతులను నెరవేర్చగలిగినవారు అతిమానస క్రియాశక్తి చైతన్యం, వెలుగుల సహాయంతో వారి దేహాలను రూపాంతరీకరించుకోగలిగి, దానితో పాశవిక మానవులవలె గాక మానవాతీతుల వలె ఉండగల్గిన ఆ సమయమాసన్న మైందని.

శ్రీఅరవిందులు ఈ వాగ్దానం చేశారు. భూతలాన అతి మానస బలం వ్యక్తమయ్యే ప్రత్యేకస్థితి ఉన్నదన్న తమ జ్ఞానంమీద ఆధారపడి ఆ వాగ్దానం చేశారు. వాస్తవానికి ఎంతో కాలం క్రితమే వారిలోనికి దాని అవరోహణ జరిగింది, వారికది తెలుసు. దాని ఫలితాలేమిటో తెలుసు.

ఇప్పుడది విశ్వవ్యాప్తంగా అభివ్యక్తమైనట్లు చెప్పగలను. కచ్చితంగా రూపాంతరీకరణ సాధ్యమవడం సాధారణంగా యింకెంతో ఉత్తమమనుకోండి. ఆ షరతులను నెరవేర్చేవారు, యిప్పుడు ఫలప్రదం చేస్తున్నవారు, ఈ రూపాంతరీకరణ మార్గంలో ఉన్నారనడంలో ఏ సందేహం ఎంతమాత్రం లేదు.

CWSA 8:322

అతిమానసవిధానంలో సృజింపబడిన అతిమానసజీవి.

వారు మననుండి కచ్చితంగా ఆశించింది ఇప్పుడున్న మానవాళికి అతిమానస విధానంలో సృజింపబడిన అతిమానస జీవికి మధ్యంతర జీవిగా ఉండు మానవాతీతుడః అని చేసిన భావన. అంటే ఎంత మాత్రం పశుత్వానికి చెందక, పశు అవసరాలన్నింటి నుండి విడుదలయిన జీవులను ఆశించారు.

మనం సాధారణ పశువిధానంలో సృజింపబడి ఉన్నాము. గనుక మనలను మనం రూపాంతరీకరించుకున్నప్పటికీ ఈ పశుమూలాలున్నదేదో ఉండిపోతుంది. వారు భావించిన అతిమానస జీవి సాధారణ పశువిధానంలో ఎంతమాత్రమూ రూపొందక సూటిగా, మన కిప్పటికీ నిగూఢంగానే ఉన్నట్లు కన్పిస్తున్న ప్రక్రియద్వారా సాధారణ పశుసూత్రం ప్రకారం రూపొందకుండా, శక్తులను పదార్థాన్ని ఆ విధంగా సూటిగా చేపట్టడంతో దేహంగా ద్రవ్యీకరణ చెందుతుంది.

మధ్యంతర జీవులు అవసరమవడం ఎంతగానో తప్పనిసరి అంటే ఈ మధ్యంతర జీవులు అతి మానస జీవులను సృజించుకోగల మార్గాంతరాలను కనుగొనవలసిన వారు. నిస్సందేహంగా మనం చేయవలసినదది అని శ్రీఅరవిందులు వ్రాసినప్పుడు అతడు నమ్మాడు.

వారు మన నుండి ఆశించిన దేనిని తప్పక యెప్పుడు నెరవేర్చాలో మన మిప్పుడు గ్రహించామని అనుకుంటున్నాను. ఇది యింకెంతమాత్రమూ ఓ ఆశగాదు. ఒకానొక నిశ్చితతత్వం. మన వ్యక్తిగత ప్రయత్నం మన ఏకాగ్రత, మన సుసంకల్పం, ఈ వాస్తవానికి మన మెంత ప్రాధాన్యత నిస్తున్నామనే దానిని బట్టి దీనిని నెరవేర్చడానికి పట్టే సమయం ఎక్కువో తక్కువో ఉంటుంది. సావధానంగా లేని పరిశీలకునికి విష యాలింతకు ముందు ఎలా ఉన్నాయో అలాగే ఉన్నట్లు కన్పించవచ్చు, కాని ఎలా చూడాలో తెలిసిన వానికి, కనబడుతున్నట్లువున్న వాటితో మోసగింపబడనివానికి విషయాలు సజావుగా నడుస్తున్నాయి.

ప్రతి ఒక్కరిని వారికి చేతనయినంత బాగా చేయనీయాలి. ప్రథమదృశ్యమాన ఫలితాలు కన్పించడానికి ముందు బహుశా ఎన్నో సంవత్సరాలు గడచిపోనక్కరలేదు.

CWSA 9:191-192 *అనువాదం: జి. అరుణామోహన్ (9866117137)*

మానవాతీత చైతన్య అవతరణ

సువర్ణ ఉషస్సు: 1 జనవరి 1969

తదుపరి కాలంలో ఏ అవతరణతో శ్రీమాత మానవాతీత చైతన్యంగా తాదాత్మ్యత చెందారో దాని గురించి:

రాత్రి సమయంలో అది మెల్లగా వచ్చింది, ఈ ఉదయం మేలుకొన్నప్పుడు అక్కడ ఉషస్సు ఉన్నట్లుగా వాతావరణం చాలా తేలికయ్యింది. "ఇది నిజంగా నిజంగా నూతనమైనది"అని శరీరం అనుభూతి చెందింది. ఒక పసిడి కాంతి పారదర్శకంగా ... ఔదార్యంగా వుంది. అది ఒక నిశ్చయతా భావంలో 'ఉదారత' – ఒక సామరస్యపూరిత నిశ్చయత. అది నూతనమైనది.

అదీ విషయం.

నేను ఎప్పుడైతే మనుష్యులతో "నూతన సంవత్సర శుభాకాంక్షలు" అంటానో అపుడు దీనిని వారికి అందచేస్తాను. ఈ ఉదయం ఎంతో సహజంగా "నూతన సంవత్సర శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు" అనుకుంటూ నా సమయాన్ని గడిపాను. కనుక.........

CWSA11:148

మొదటితేదీ నాడు నిజంగానే కొంత నూతనమైనది సంభవించింది....

అది ఏదో చాలా భౌతికమైనది. నా ఉద్దేశ్యము అది చాలా బాహ్యామైనది. ఒక స్వర్ణకాంతితో ప్రకాశమయంగా వున్నది. అది చాలా బలమైనది.చాలా శక్తివంతమైనది. అయినా దాని గుణం మాత్రం ఒక దరహాసించే ఔదార్యం. ఒక ప్రశాంత ఆనందం, ఆనందంలోకి, కాంతిలోకి, ఒక ఉన్మీలనం. అది ఒక పలకరింపులాంటి ది. 'శుభాకాంక్షలు', అన్నది. అది నన్ను ఆశ్చర్యపరచింది. అది కొనసాగింది. కనీసం మూడుగంటల పాటు దానిని అనుభూతి చెందాను. ఆ తర్వాత నేను దానిలో కొంతసమయం కూడ నిమగ్నం కాలేదు. ఏమైందో నాకు తెలియదు. కాని దాని గురించి ఒకటి, రెండు మాటలు నీతో చెప్పాను. ఇద్దరు ముగ్గురు వ్యక్తులతో కూడా దాన్ని గురించి మాట్లాడాను. వాళ్ళంతా దానిని ఒక రకమైన సంతోషంగా అనుభూతి చెందారు.

కానీ అది స్నేహభావంతో, శక్తివంతమైన సంతోషం... ఓ! ఎంతో కోమలంగా, నవ్వుతూ, ఎంతో ఔదార్యంతో....

CWSA 11:419

ఒక అపారమైన ఉదార వ్యక్తిత్వము


... అది ఒక అపారమైన వ్యక్తిత్వమని నా స్వంత మనోగత అభిప్రాయము-అపారం అంటే దానికి భూమి ఇలా... (తన అరచేతిలో ఒక చిన్న బంతిని పట్టుకున్న సంజ్ఞతో), ఒక చిన్న బంతిలాగవుంటుంది. ఒక అమితమయిన వ్యక్తిత్వము, ఎంతో ఉదారత (శ్రీమాత ఈ చిన్న బంతిని తన రెండు రిక్త హస్తాలలోకి కోమలంగా ఎత్తి చూపిస్తూ) దీనికోసం వచ్చినట్లుగా.... అది ఒక వ్యక్తిగత దివ్యత్వమనే అభిప్రాయమును కలుగజేసింది (కానీ అది ... నాకు తెలియదు) చాలా బలంగా, ఎంతో బలంగా, అదే సమయంలో ఎంతో కోమలంగా, అంతటినీ ఆలింగనం చేసుకుంటూ సహాయం చేయటానికి వచ్చేవారిలా ఉంది.

అది చాలా బాహ్యమైనది: శరీరం అన్నిచోట్లా దానిని అనుభూతి చెందింది, అన్ని చోట్లా శ్రీమాత తన ముఖాన్ని, హస్తాలను స్పర్శిస్తారు.) అన్ని చోట్లా.....

అది సంవత్సర ప్రారంభం. ఎవరో దైవం పరిమాణంలో వున్నవారు (అంటే ఎవరో ఒక వ్యక్తి) సమస్త శక్తితో దానిని శుభ సంవత్సరంగా చేయటానికి, "నూతన సంవత్సర శుభాకాంక్షలు" అని చెప్పటానికి వచ్చారు. అది ఇలా వుంది.....

అది ప్రకాశవంతంగా, చిరునవ్వు నవ్వుతూ, శక్తివంతంగా, ఎంతో ఔదార్యంతో వుంది. అంటే సాధారణంగా మానవుడిలో ఔదార్యమనేది కొంచెం బలహీనం. ఈ అర్థంలో ఘర్షణ లాంటిది కాదు, అది కలహం కూడా కాదు, అది అటువంటిది కాదు. తనను తాను బలవంతంగా రుద్దే ఉదారత. (శ్రీమాత తన కుర్చీ చేయి పైకి బలంగా దించారు.)

మొత్తానికి ఇది నూతనం కనుక నాకు ఆసక్తిని కలుగజేసింది. ఎంతో ఘనిష్టమైనది. దీనిలాగ యథార్థమైనది (శ్రీమాత తన కుర్చీ చేతులను స్పర్శిస్తారు), సాధారణంగా భౌతిక చైతన్యం 'ఇతరులది'గా దేనిని పరిగణిస్తుందో, అంత యథార్థమైనది.



అంటే అది ఒక ఆంతరిక అస్తిత్వం ద్వారా చైత్యపురుష ద్వారా జరగలేదు. అది సరాసరి శరీరం పైకి వచ్చింది.....

CWM 11:149 - 50 అనువాదం: సునీత శేఖర్ (9395327337)

దైవత్వంలో మానవుడు

నాకు ఒక అనుభూతి కల్గింది. ఒక రూపు నాలో ప్రవేశించింది. శరీరంలో వ్యక్తమవాలనుకునే ఒక రూపం. అతిమానస శరీరాల్లో వ్యక్తమయ్యే ఒక రూపం.

బహుశా అది మానవాతీతుడు, అతిమానసజీవికి మధ్యది కావచ్చు. మానవాతీతుడే కాని, దైవత్వం గల మానవుడు. బలహీనతలు, నీడ లేని మానవుడు. అది కాంతి చిరునవ్వు, తీయదనం. అవును, బహుశా అది మానవాతీతుడు.

CWM: 11:151

అది మానవాతీత చైతన్యం - అవతరణ

అది అదే ననే వాగ్దానం తర్వాత లభించింది. అది జనవరి మొదటితేదీ అర్థ

రాత్రి. ఉదయం రెండుగంటలకు లేచా. ఒక కొత్త చైతన్యం నా చుట్టూ ఆవరించి ఉంది. అంతకు ముందెన్నడు నేను అనుభూతి పొందని చైతన్యం — స్పష్టమైన చైతన్యం — అది అలానే ఉన్నది, రెండు, మూడు గంటలు. తర్వాత వెళ్లిపోయింది. తనని గ్రహించగల మానవుని అన్వేషించేందుకు. అది మానవాతీత చైతన్యం. మానవునికి అతి మానసజీవికి మధ్యగల చైతన్యం.

CWM: 11:153

ఒక వాస్తవ గురువు — మార్గదర్శి

దాని లోపల ఉన్నది ఒక విలువైన, అమూల్యమైన చైతన్యం. అది బోధిస్తుంది పాఠాలు, శరీరానికి అది ఏమి చేయాలో తప్పనిసరిగా, దాని దృక్పథం ఎలా ఉండాలో, దాని ప్రతిచర్య ఎలా ఉండాలో. నేను చెప్పా చాలా సార్లు. పరివర్తన విధానం చాలా క్లిష్టమైనదని ముఖ్యంగా సూచనలిచ్చేందుకు ఎవరూ, నీకు లేనపుడు. దీనికి జవాబుగా, బహుశా, అది వచ్చింది. ఈ దృక్పథం తీసుకో, ఇది ఇలా చెయ్యి, అది అలా చెయ్యి, అని శరీరానికి చెప్పేందుకు. శరీరం సంతృప్తి చెందుతుంది. దానికి భరోసా ఇవ్వ బడ్తుంది. దానిని ఇక తప్పు పట్టలేము, అది తప్పు చేయదు. అది వచ్చింది. ఒక ప్రథమ గురువుగా చాల ఆచరణాత్మక గురువుగా. దీనిని విడ్చిపెట్టు, దానిని అనుమతించు, ఇది చేయి సాధారణంగా అని చెప్తుంది. దానికి భరోసాఇవ్వబడ్తుంది. దానిని ఇక తప్పు పట్టలేము. అది తప్పు చేయదు.

అది వచ్చింది. ఒక ప్రథమగురువుగా. చాలా ఆచరణాత్మక గురువుగా. "దీనిని విడ్చిపెట్టు. దానిని అనుమతించు. ఇది చెయ్యి సాధారణంగా" అని చెప్తుంది. భౌతికవిషయాలలో కూడా. ఈ కంపనాలు ప్రోత్సహించు, వాటిని దారిలో పెట్టు. దీనిని తప్పక తొలగించు. ఇటువంటి చిన్నచిన్న సూచనలు చేస్తుంది.

*

ప్రశ్న: ఈ చైతన్యం వ్యక్తిగతంగా, నీకావల, ఎలాపని చేస్తుందని, నేను ఆశ్చర్యపోతున్నా.

జ: అదే మార్గంలో తమని తాము ఒక వస్తువుగా పరిశీలించుకోలేని వాళ్ళు, దీనిని తక్కువ గమనిస్తారు. అంతే. దూదిలోంచి పోయేటట్లు అది పోతుంది. ఎప్పుడూ అలాగే చేస్తుంది.

మనిషి ఏదై ఉన్నాడో అతని గొప్పతనం అందులో లేదు. అతడు దేనిని సంభావ్యం చేయగలడు అనే దానిలో ఉన్నది అతని గొప్పతనం. అతడొక తలుపులు మూయబడిన ప్రదేశం, ఒక సజీవ శ్రామికుని రహస్య కర్మాగారం. ఇక్కడే సిద్ధం చేయబడి ఉన్నది, మానవాతీతతత్వం ఒక దివ్య నిపుణునిచే.

దిగువసృష్టి విధానానికి విరుద్ధంగా, అతడింకా ఎక్కువ మహనీయత లోనికి ప్రవేశపెట్టబడ్డాడు. దివ్యమార్పుకు అతడనుమతించబడ్డాడు. పాక్షిక చైతన్యంగల చేతి పనివానిగా, అతనిలో అతనిని ఆస్థానం నుండి తొలగించగల వైభవం అవతరించుటకు అతని స్వచ్ఛంద అనుమతి, అంకిత ఇచ్ఛతోడ్పాటు అవసరం అయ్యాయి. అతని ఆకాంక్షయే భూమి పిలుపు, అతిమానస సృష్టికర్తకు.

భూమి పిలిస్తే, పురుషోత్తముడు జవాబిస్తే, అ దివ్యఘడియ ఇప్పుడే కావచ్చు. ఒక ప్రగాఢ, వైభవోపేత, పరిణామానికి.

CWSA 12:160

శ్రీఅరవిందులు

ప్రశ్న: దానర్థం అది శరీరంపై పని చేసినంత బాగా బుద్ధిపై పనిచేయదా?

జ: అది బుద్ధిని సరిగా పని చేయిస్తుందని నేను ఆశిస్తున్నా.

ప్రశ్న: మౌలికంగా, అది ఒక మార్గదర్శి.

జ: అవును. అది ఒక మార్గదర్శి. జనవరి ఒకటవ తేదీన, దానిచే స్పృశించబడినవారిలో, స్పష్టమైన మార్పు వచ్చింది. వారి ఆలోచనా విధానంలో కచ్చితత్వం, నిశ్చితత్వం, ప్రవేశించాయి. అది అక్కడే ఉన్నది. (శ్రీమాత తన హృదయంవైపు చూస్తారు) అది నాకొక బాధ్యత అప్పచెప్పినట్లుంది. నాదగ్గరకు వచ్చిన వారితో దానికి సంబంధ మేర్పరచమని.

CWM: 11:154- 156

మార్పు జరుపబడింది

అది బుద్ధిచే చేయబడ్డ పాత విభజన. పైన, అన్నీ బావున్నాయి. అన్నిఅనుభవాలు కల్గుతాయి. అంతా కాంతివంతంగా అద్భుతంగా ఉన్నది. కాని ఇక్కడ ఏదీ బాగోలేదు. పుట్టినవాడు మళ్ళీ పుడ్తున్నాడు. “ఆశ ఏమీ లేని ప్రపంచం” లోకి...

(నిశ్శబ్దం)

సహజంగానే, విషయాలు సత్యంలో వ్యవస్థీకృతం కావడానికి, సమయం పడుతుంది. యుద్ధం జరుగుతూ ఉంటుంది. అన్ని వైపుల నుండి, ప్రతీతలం పైన బాహ్యంగా విషయాలన్నీ చెప్పబల్కుతాయి. “ ఏదీ మారలేదు”. అని. అది సత్యం కాదు. శరీ రానికి తెల్సు. అది సత్యం కాదని. ఇప్పుడు నేను చూస్తున్నా అతని ప్రస్థానం. అతని పని. యెలా విషయాలను సంసిద్ధం చేయడానికి తోడ్పడ్డాయో... భౌతికం నిర్మాణాన్ని ఎలా మార్చాయో.

ఊర్ధ్వలోకాల సంపర్కంలో అనుభవం పొందిన వారందరూ ఇక్కడి భౌతికాన్ని అలానే వదలి వేశారు. సృష్టి మొదలు నుండి శ్రీఅరవిందుల ప్రస్థానం వరకూ, నేను జీవించా. ఒక ఎరుకతో. ఒకరు ఎదగగలరు. తెల్సుకోగలరు. అనుభవించగలరు. (ఊర్ధ్వలోకాల విషయంలో) కాని వారు వెనుదిరిగి శరీరంలోకి వచ్చినప్పుడు వారి బుద్ధియొక్క భయంకర న్యాయం అంతటినీ పరిపాలించింది. గడచిన సంవత్స రాలన్నీ సంసిద్ధమవడానికి, ఆత్మ స్వేచ్ఛ పొందడానికి ఖర్చు చేయబడ్డాయి. గడచిన ఈ కొద్ది రోజులనుండి శరీరం భౌతికంగా గుర్తించింది. విషయాలు మారాయని.

కాని, వారు చెప్పినట్లు ఇంకా పనిచేయాల్సి ఉంది. వివరాల్లో సాధించాల్సిఉంది.

పదార్థ పరిస్థితులు బుద్ధిచే వివరించబడ్డ, స్థిరీకరించబడిన పరిస్థితులు ఎంత తప్పించుకోలేనివిగా కనబడ్డాయంటే, ఊర్ధ్వలోకాలలో జీవించిన అనుభవంగల వారందరు పారిపోవాలనుకున్నారు — ఈ పదార్థ ప్రపంచం నుండి సత్యంలో జీవించేందుకు.

కాని ఇప్పుడు పరిస్థితులు అలా లేవు. భౌతికం గ్రహించగలదు. ఊర్ధ్వకాంతిని, సత్యాన్ని నిజచైతన్యాన్ని వ్యక్తపరచగలదు.

కాని అది సులభం కాదు. ఇంకా సహనం, ఇచ్ఛ కావాలి. అది సహజంగా ఉండేరోజు వస్తుంది. తలుపులు తెరిచి ఉన్నాయి. అంతే. మనం ముందుకు సాగాలి.

మార్చి,14, 1970 అంతేవాసితో శ్రీమాత సంభాషణ

*

మనిషి తన ఆకాశపు అంచులవరకు ఎగబ్రాకితేనో, లేదా అత్యధిక స్థాయి గొప్పదనం, విజ్ఞానం, శక్తి, తెలివి, ఇచ్ఛ శీలము, క్రియాశీలత, బలము, సాధుత్వము, ప్రేమ, స్వచ్ఛత, పరిపక్వత, కలిగి ఉంటేనో మానవాతీతుడు కాడు. మానసిక మానవుని, హద్దు లకు అధిమానసము అతీతమైనది. మానవనైజానికి చెందిన అత్యున్నత స్థాయి, చైతన్యంకన్నా అతీతమైనది అధిమానస చైతన్యం.

CWSA: 12:158 *అనువాదం: ఎస్. వై. సోమయాజులు (6281730339)*

అఖిల భారత పత్రిక

ఫిబ్రవరి 2019

అగ్ని-పుత్ర



సంపాదకీయం: మదర్ 141 వ జన్మదిన వార్షికోత్సవ సందర్భంలో ధ్యానించడానికి, ఆమెకు సంబంధించిన కొన్ని భావనలను మీ ముందుంచుతున్నాం. రక్షించే ఆమె కృపామయ హస్తం మన చేయి పట్టుకొని మనకు సహాయ మందిస్తుండగా మార్గంపై నడవడానికి మనలను ఉత్తేజపరచేందుకు మేము ఆమె జీవితపు కొన్ని ప్రకాశమయ క్షణాలను కూడా మీ ముందుంచుతున్నాం. ఆమె విశాల, విశ్వజనీన దివ్యమూర్తిత్వం, ఆమె అనుభవాలు బహుముఖీనమైనవి, యేకకాలంలో ఆధ్యాత్మిక, భౌతికాల రెండింటినీ అవి స్పృశిస్తాయి. ఆమె అనంతత్వపు సకల పార్శ్వాలను ఒకే ఒక సంకలనం లేక గ్రంథరూపంలో యిరికించడం సాధ్యం కాదు. అయినప్పటికీ మనం చేసేది యెంత కొంచెమైనా, ఆమె వైశాల్యతను క్షణమాత్రం దర్శించి ఆనందంతో ప్రకటించ సరిపోతుంది.

"ప్రపంచం విన్నది ఈమె గురించే అయితే
ఎటువంటి సంతసపరివర్తన జరిగినా ఆశ్చర్యం కలుగదు.
ఉత్పరిణమింపజేసే ఆమె హృదయ పరుసవేదియే
అవుతుంది ప్రతి సంతస మహిమమైన."

సావిత్రి, 731

ఆమె సంభాషణ సమయంలో వచ్చిన సందర్భాన్ని బట్టి ఆమె చెప్పినదాన్లో యే కొంచెమైనా సత్యం వుంటుందనే మాట నిజమే. స్థలాభావంచేత సంభాషణలను పూర్తిగా తెలియచేయలేం. బహుశా ఇంతకంటే యెంతో ముఖ్యమైన విషయమైనా, బహిర్గతం చేయబడకుండా వున్నది యెంతో వుండి వుండవచ్చుననేదీ యధార్థమే. ఇటువంటి సంకలనంలో దేనిలోనైనా అనేక పరిమితు లుంటాయనేదంగీకరిస్తూనే, ఆమె స్వీయసంభాషణల ద్వారా ఆమె జీవిత మొదటి క్షణాలను మీ ముందుంచ సాహసిస్తున్నాం.

అనువాదం: కె.వి. రావు (9849929254)



పృథివి ఆరంభం నుండీ ఎక్కడైనా, ఎప్పుడైనా ఒక చైతన్య కాంతిరేఖ ఆవిర్భవింగల అవకాశం ఉన్నప్పుడల్లా నేనక్కడ ఉన్నాను.

CWM 13:37 శ్రీమాత

చింతనలు

నేను నా జాతి

నేను దైవానికి తప్ప ఏ దేశానికీ, ఏ సంస్కృతికీ, ఏ సమాజానికీ ఏ జాతికీ చెందను.

దైవానికి తప్ప ఏ గురువుకూ, ఏ ప్రభువుకూ, ఏ శాసనానికీ, ఏ సాంఘిక సాంప్రదాయానికీ విధేయురాలను కాను.

నా జీవనాన్ని, సంకల్పాలను, ...సర్వస్వాన్ని ఆయనకు సమర్పించాను. అది ఆయన సంకల్పమయినట్లయితే సంతోషంగా ఆయన కొరకు నా రక్తాన్ని బొట్టు బొట్టుగా ధారపోయటానికి సిద్ధంగా ఉన్నాను. ఆయన సేవలో ఏదీ త్యాగం అన్పించుకోదు. సమస్తం పరిపూర్ణమయిన ఆనందమే.

CWM 13;38 — శ్రీమాత



నేనెపుడూ ఊర్ధ్వానికే చూస్తాను. సౌందర్యం, శాంతి, వెలుగు అక్కడ ఉన్నాయి. అవి క్రిందకి రావటానికి సిద్ధంగా ఉన్నాయి. వాటిని భూమిపై ఆవిష్కరించాలని ఎల్లప్పుడూ ఆకాంక్షించండి, పైకి చూడండి.

ప్రపంచంలో క్రింద ఉన్న వికృతమైనవాటిని చూడకండి. మీకు విచారంగా అనిపించినప్పుడల్లా నాతో కలిసి ఎప్పుడూ పైకి చూడండి.

CWM 13:68

శ్రీమాత

నేను భూమిపైకి ఈ భౌతిక ప్రపంచంలోకి తీసుకుని రావాలనుకొనేవి

1. పరిపూర్ణ చైతన్యం
2. సమగ్ర జ్ఞానం, సర్వజ్ఞత్వం
3. అజేయమైన, దుర్నిగ్రహమైన. తప్పించుకోలేని సర్వశక్తిమంతత, సర్వవ్యాపకత.
4. నిత్యమైన సంపూర్ణమయిన, చలించని ఆరోగ్యం; నిరంతరాయంగా నూతనీకరింబడే శక్తి
5. శాశ్వతమయిన యౌవ్వనం, నిరంతర అభ్యుదయం, అవరోధంలేని ప్రగతి.
6. పరిపూర్ణ సౌందర్యం, సంపూర్ణము, సంకీర్ణమయిన సామరస్యత.
7. తరిగిపోని, అధిగమించలేని ఐశ్వర్యం, విశ్వంలోని సంపద అంతటిపై నియంత్రణ.
8. ఆనందాన్ని పంచగల, నయంచేయగల శక్తి బహుమానం
9. ప్రమాదాలకు నిరోధకతను కలిగి ఉండటం, దుష్ప్రభావాలకు లోను కాకుండా ఉండగలగటం.
10. అన్ని క్షేత్రాలలో, అన్ని రంగాలలో పరిపూర్ణమైన అభివ్యక్తిచేయగల శక్తి.
11. బహుభాషా కోవిదత్వం. తన భావాలను అందరూ అర్థం చేసుకొనేటట్లు చేయగల సామర్థ్యం.
12. నీ కార్యాన్ని సిద్ధింపచేయటానికి అవసరమైనవన్నీ,

నా అభిలాష

1. వ్యక్తిగతంగా నేను శాశ్వతంగా పరమాత్మయొక్క పరిపూర్ణ ప్రకటన కావాలని,

2. అతిమానస విజయం, ఆవిర్భావం, పరివర్తన వెంటనే సంభవించాలనీ,

3. ప్రస్తుత, భవిష్య ప్రపంచాల నుండి దుఃఖం పూర్తిగా తొలగిపోవాలని.

CWM 13:41-42 శ్రీమాత

శ్రీమాతా! మీ కార్యం మానవులపై ఆధారపడదని విశ్వసిస్తున్నా, ఆశిస్తున్నా. ఏ మాత్రం మనుషులపై ఆధారపడదు. జరగవలసినది ఎంత ప్రతిఘటన ఎదురైనా జరిగి తీరుతుంది.

CWM 13:47 శ్రీమాత

పరమేశ్వరుడు ఈ ప్రపంచాన్ని సృష్టించమని చెప్పినపుడు ఏమి చేయాలో మీకెలా తెలిసింది?

నేను అందుకు నేర్చుకోవలసిందేమీ లేదు. ఎందుకంటే పరమేశ్వరుడిలో అన్నీ అంతర్భూతంగా ఉన్నాయి. ఈ విశ్వం మొత్తం, ప్రపంచ జ్ఞానం సమస్తం దానిని సృజించటానికి కావలసిన శక్తి అన్నీ కూడా. ఒక విశ్వం ఉండాలని ఆయన సంకల్పించి నిర్ణయించినపుడు ఆయన ముందుగా విశ్వంయొక్క జ్ఞానాన్నీ, దానిని సృష్టించటానికి కావలసిన శక్తినీ తీసుకువచ్చాడు. ఆ శక్తి నేనే. అపుడు ఆయన విశ్వాన్ని నిర్మించమని నాకు అనుజ్ఞ యిచ్చాడు.

*

మీరు మాలా ఎందుకు వచ్చారు? మీరు మీ నిజరూపంలో వచ్చి ఉండవచ్చు కదా?

నేను మీలా వచ్చి ఉండకపోతే ఎప్పటికీ మీకు సన్నిహితం కాలేను. 'నాలా ఉండండి' అని మీకు చెప్పటం సాధ్యం కాదు.

CWM 13:32 శ్రీమాత

మీరు మీ మాటలలోని సత్యాన్ని మేము గ్రహించేటట్లు చేయటానికి అవి వ్యక్తం చేయలేనిదేదో వాటిలో ఉంచుతారు. మీ మాటల ననుసరించి ఉండేదేమిటి?

చైతన్యం.

CWM 13:53 శ్రీమాత



నేను పూజింపబడాలని అనుకోను. నేను కార్యనిర్వహణకై వచ్చాను. ఆరాధింపబడటానికి కాదు. జనులు తమ హృదయాలు తృప్తిపొందే వరకు మిమ్మల్ని పూజించుకోవచ్చు. నిశ్శబ్దంగా, అజ్ఞాతంగా నా పనిని నిర్విఘ్నంగా కొనసాగించుకోవటానికి నన్ను వదిలిపెట్టమనండి. అన్ని ముసుగులకన్నా శరీరమే ఉత్తమమైనది.

CWM 13:46

శ్రీమాత

అనువాదం: డా. సరోజా ప్రసాదు (9704198298)

స్మృతులు

చైతన్యవంతంగా తయారుచేసిన దేహం

నేను చైతన్యవంతంగా తయారుచేసిన దేహంతో జన్మించాను — శ్రీఅరవిందులకు తెలుసు, వారు నన్ను మొట్టమొదట చూసిన వెంటనే స్వేచ్ఛాజీవిగా జన్మించినట్లు చెప్పారు. అంటే ఆధ్యాత్మిక దృక్పథాన్నుండి ఎటువంటి కోరికా లేకుండానని. ఎటువంటి కోరిక, బంధమూ లేకుండా. అల్ప కోరిక ఉన్నా, ఏ కొంత బంధమున్నా ఈ పని చేయడం అసాధ్యం.

యోధుని వలె ప్రాణికం, పరిపూర్ణమైన స్వీయనియంత్రణతో (ఈ ప్రస్తుత అవతారపు ప్రాణికానికి లింగం లేదు — ఓ యోద్ధ) పూర్తిగా నిశ్చలమైన, అచంచలమైన యోద్ధ — కోరికలు లేవు, బంధాలు లేవు.

మనుషులు నీ పట్ల అసభ్యంగా ప్రవర్తించినప్పటికీ, లేక మనుషులు మరణించినప్పటికీ లేక వెళ్ళిపోయినప్పటికీ నన్నది పూర్తి నిశ్చలంగా వదిలేది.

ఒక తల్లి ఆకాంక్ష, ఓ బలీయమైన సంకల్పం

ఇదెంత అసాధరణం.... అసాధారణ మనడ మెందుకంటే ఆమెవలన ఈ దేహంలో జన్మ పొందాను. ఆమె యవ్వనంలో ఉన్నప్పుడు ఆమెకో గొప్ప ఆకాంక్ష ఉండేది. ఆమె నాకంటే కచ్చితంగా యిరువది సంవత్సరాలు పెద్దది. నేను పుట్టినప్పుడామెకు యిరువదో సంవత్సరం, నేనామె మూడవ బిడ్డను.... మొదట ఓ కుమారుడు, రెండుమాసాల వయసులో టర్కీలో మరణించాడు.... ఆ తరువాత సోదరుడు ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో జన్మించాడు. ఆ తరువాత నేను, కచ్చితంగా ఆమె యిరువదియవ సంవత్సరంలో పారిస్‌లో జన్మించాను. ఆ సమయాన (ప్రత్యేకించి ఆమె మొదటి బిడ్డ మరణించి నప్పటినుంచి) ఆమె పిల్లలు ప్రపంచంలోనే ఉత్తమంగా ఉండాలన్న ఓ గొప్ప ఆకాంక్ష వంటిది కలిగిందామెలో. ఇదొక గాఢవాంఛ గాదు, ఆదేమిటో నాకు తెలియదు. ఆమెకున్న సంకల్పం ఎటువంటిది! మా అమ్మకు బాహ్యప్రభావాల కన్నింటికి ఎంతమాత్రం చలింపని ఓ బలీయమయిన సంకల్పమున్నది, ఓ యినుప కడ్డీ వంటిది. ఒక్కసారి తాను నిర్ణయించుకున్నదంటే, తన

కళ్ళ ముందే ఎవరైనా మరణిస్తున్నా సరే తాను ఆ నిర్ణయాన్నుండి తొలగడ ముండదు. 'నా బిడ్డలు ప్రపంచంలోనే ఉత్తమోత్తమంగా ఉండాలి' అని ఆమె నిర్ణ యించారు.

అభివృద్ధి చెందాలన్న భావమొకటున్న దామెకు; ప్రపంచం అభివృద్ధి చెందుతున్నదని భావించారామె. ఇంతకు ముందు వచ్చిన వారందరి కంటె మేము బాగా ఉండాలి — అది చాలు.

ఇది అసాధరణం, కాని అది చాలు

అమ్మ: ఓ శిష్యునితో సంభాషణ, ఆగష్టు 15, 1961

నియమనిష్టలు గల, స్థిరచిత్తంగలవారిచేత పెంచబడ్డాను. మా అమ్మ ఓ ఇనుపకడ్డీ వంటిదని తెలుసా. మా చిన్నప్పుడు మేము భూమ్మీద ఉన్నది వేడుకకోసం గాదని, అదొక నిరంతర నరకమనీ(?)కాని మేము దాన్ని భరిస్తూ జీవించాలని మా కర్తవ్యాన్ని నిర్వర్తించడంలోనే మాకు సంతృప్తి సాధ్యమవుతుందని పదే పదే చెప్పడంలోనే సమయాన్ని గడిపేది.

ఓ దివ్యమయిన బోధ, బంగారుకొండా! (ప్రియమైన బిడ్డా!) దివ్యం. నా కామెపట్ల ఉన్న కృతజ్ఞత కంతు లేదు. సరదానో, సుఖాన్నో, మరి దేనినైనా కావాలని నా దేహమడుగ లేదెప్పుడూ. 'అదే జీవితం', 'ఉన్నదాని నున్నట్లుగా నీవు చేపట్టాలి' అని చెప్పింది.

అమ్మ: ఓ శిష్యునితో సంభాషణ, మే 29,, 1962

ఓ బలమయిన, సమతుల్యమయిన భౌతిక దేహం

మా నాన్న అత్యద్భుతమయిన ఆరోగ్యంతో బలంగా — ఎంతో సమతూకంతో ఉండేవారు. ఆయనెంతో పొడవు గాదు కాని దృఢంగా ఉండేవారు. ఆయన చదువంతా ఆస్ట్రియాలో జరిగింది (ఆ సమయంలో ఆస్ట్రియాలో ఎక్కువగా ఫ్రెంచి మాట్లాడేవారు, కాని తనకు జర్మను భాషా తెలుసు.) ఆయనక్కడ అసాధారణ రీతిలో గుర్రపుస్వారీ చేసేవారు. మోకాళ్ళతో నొక్కుతూ సరళంగా గుర్రాన్ని నేలకు వంచేటంత బలాఢ్యు లాయన. పిడికిలితో ఒక్క దెబ్బతో దేని నయినా, ఆ రోజుల్లో ఉన్న ఐదు ఫ్రాంకుల వెండినాణాన్ని గూడా పగులగొట్టేవారు. ఒక్క దెబ్బతో రెండు ముక్క లయ్యేది.

ఆయన కథలూ చెప్పేవారు! లభించిన ప్రతి నవల చదివేవారనుకుంటాను. ఆయనకు దొరికే కథలన్నీ అసాధరణ సాహసోపేతమయిన కథలు, ఆయనకు సాహసాలంటే ప్రీతి. మేము చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు ఉదయానే చాలా ప్రాతః కాలాన తన గదికి రమ్మనేవారు, మంచం మీద కూర్చుని ఉన్నప్పుడే ఆయన చదివిన పుస్తకాలనుండి కథలు చెప్పేవారు. కాని వాటిని తనవే అన్నట్లు నియమాలు పాటించనివారితో, క్రూరజంతువులతో తాను చేసిన అసాధారణ సాహసా లన్నట్లు చెప్పేవారు.... ఏ కథ తీసుకున్నా అది తనదన్నట్లు చెప్పేవారు. అది అమితంగా ఆనందించేవాళ్ళము!

కాని ఆయన మాట విననందువలన ఓ రోజు (మాటియో వయస్సు 10 లేక 11 ఉండవచ్చు), నేను భోజనశాలో కొచ్చాను. నాన్న సోఫాలో కూర్చుని, మోకాళ్ళ మధ్య అతనిని బంధించి, చొక్కా విప్పి కొడుతుండడం చూశాను; ఎందుకనేది నాకు తెలియదు. మరీ తీవ్రంగా కొట్టడమూ గాదది, అయినప్పటికీ.... లోపలికొచ్చి, నిటారుగా నిలిచి "పప్పా, మరొకసారిలా చేస్తే ఈ యిల్లు వదిలిపెట్టి పోతాను!" అన్నాను ఎంతో అధికారంతో. బాబూ! ఆపేశఆరాయన, మరొకసారెప్పుడూ అలా చేయలేదు.

అమ్మ: ఓ శిష్యునితో సంభాషణ, ఆగష్టు 5, 1961

తనకు తానే గురువుగా ఉండడం

...మిమ్మల్ని మీరు చైతన్యంతో వ్యవస్థీకరించుకొంటే, దానితో నియంత్రించ బడుతూ, దిశానిర్దేశం చేయబడుతూ ఉంటే మీ విధికి మీరు గురుత్వం వహిస్తారు. ఆ విలువ దక్కేది కష్టపడి ప్రయత్నిస్తున్నప్పుడు.... ఏ విషయంలోనయినా — బానిసగా ఉండడం కంటే గురువుగా ఉండడం అభిలషించదగిన దనిపిస్తుంది. కళ్ళేలు పట్టుకుని లాగబడుతూ, నీ కిష్టమున్నా లేకున్నా చేయడం సంతోషదాయకం కాదు. యేదో కళ్ళేలు పట్టుకొని లాగుతున్నందువల్ల, లాగేదాన్ని నీవు చూడనైనా చూడకుండా బలవంతంగా అది చేయడం చీకాకు కల్గిస్తుంది.

ఏదేమయినప్పటికీ నాకు తెలియదు. కాని నా చిన్నతనంలోనే అదెంతో చీకాకు కలిగించేది. ఐదేళ్ళకు భరింప శక్యం గానట్లు నా కన్పించడం ఆరంభమయింది. మరే విధంగా నయినా నన్నితరు లెవరూ తిట్టే అవకాశం రాకుండా ఉండే మార్గం

కోసం చూశాను. ఎందుకంటే సహాయపడగల్గిన వారెవరూ నాకు తెలియదు, మీకున్నట్లు నాకా అవకాశం లేదు, 'మీరు చేయవలసినదిది!' అని చెప్పేవారెవరూ లేరు. అది చెప్పేవారు లేరు. నాకు నేను తెలుసుకోవలసిందే. తెలుసుకున్నాను. దానిని ఐదేళ్ళ వయసులో ఆరంభించాను నాకు నేనుగా.

అమ్మ: ఆమె అద్భుత స్పర్శ, పుట 7

ప్రపంచ దైన్యత

ఒకసారి నాకు గుర్తు.... నన్నామె ఎంతో ఎక్కువగా తిట్టింది. (కాని అదెంతో మంచిదయింది, ఎంతో మంచి పాఠం) నేనసలు చేయని విషయాలకు చాలా చాలా సార్లు తిట్టేది. నేను చేసినది ఆమెకు అర్థంకానప్పుడు కూడా దానిని గురించి నా మీద విరుచుకు పడింది. (అదెంతో మంచి ఉద్దేశంతో చేశాను) ఆమె అనుమతి లేకుండా ఎవరికో ఏదో యిచ్చాను. అదెంతో నేరమన్నట్లు నిందించింది! మొట్టమొదట బెట్టుగా 'నేనది చేయలే' దన్నాను. అబద్ధమాడుతున్నా వన్నది. అప్పుడొకసారి నిశ్శబ్దంగా ఆమె వంక చూసి నాలో నేను ఈ మానవదైన్యత నంతటినీ, ఈ మానవ అసత్యతంతటినీ. అనుభూతి చెందాను, నిశ్శబ్దంగా కన్నీళ్ళు కారడ మారంభమయింది. "ఏం! ఇప్పుడేడుస్తున్నావా!" అన్నది. దానితో విసుగొచ్చింది. "ఓహ్, నా గురించి ఏడవడం లేదు, ప్రపంచ దైన్యత గురించి" అన్నానామెతో.

అమ్మ: ఓ శిష్యునితో సంభాషణ, ఆగష్టు 5, 1961

గాయానికి చికిత్స

బాల్యంలో నా చిన్నప్పుడు ఆటల నేస్తాలతో విభేదించినప్పుడు ఉపయోగించిన చికిత్సనే మీకు చెప్తున్నాను. ఆ సమయంలో మీలాగే ఎంతో సన్నిహితులు దూషించినప్పుడు, కేవలం నే నెవరి పట్ల సానుభూతితో దయగా ఉండేదానినో ప్రత్యేకించి వారలా అంటే నాకు బాధ కలిగేది. నాకునేనే "తప్పు చేసినట్లు బాధపడుతూ దీనంగా ఉండడ మెందుకు?" అని చెప్పుకునేదానిని. వారు చెప్పిందే సరైనదైతే సంతోషంగా నన్ను నేను సరిదిద్దుకోవాలి, వారిది తప్పయితే దాని గురించి నేనెందుకు బాధపడటం — వారి తప్పుకు వారే బాధపడాలి. ఈ రెండింటిలో ఉత్తమంగా ఎంతో గౌరవప్రదంగా చేయగలిగేదేమంటే గట్టిగా ఉండడం, శాంతంగా అచంచలంగా ఉండడం.

ఎనిమిదేళ్ళ వయసులో నాకు నేను చెప్పుకున్న ఈ పాఠం దాని ననుసరించడానికి ప్రయత్నించడం యిప్పటికీ అటువంటి విషయా లన్నింటిలో సబబుగా ఉంటున్నది.

అమ్మ: అద్భుతమయిన స్పర్శ, పుట 11

అనువాదం: అరుణా మోహన్ (9866117137)

పరిహాసాస్పద జీవితం

కొంతకాలం నేను ఒక ప్రభుత్వేతర పాఠశాలకి వెళ్ళాను: నేను ప్రభుత్వ పాఠశాలకి వెళ్ళలేదు, కారణం నా తల్లి ఒక ఆడపిల్ల ప్రభుత్వ పాఠశాలలో ఉండటం సరికాదని అనుకుంది! నేను ఆ సమయంలో అత్యంత పేరు గాంచిన ఒక ప్రభుత్వేతర పాఠశాలలోనే ఉన్నాను, అక్కడ ఉపాధ్యాయు లందరూ నిజంగా చాలా సమర్థవం తులు. బాగా పేరు పొందిన భూగోళశాస్త్రి ఉపాధ్యాయుడు వ్రాసిన పుస్తకాలు భూగోళశాస్త్రం విషయంలో చాలా ప్రసిద్ధి పొందాయి. అతను చాలా ఉత్తముడు. కనుక మేము భూగోళశాస్త్రం చదివేటప్పుడు నాకు పటములంటే చాలా ఇష్టం వుండేది. కారణం వాటన్నిటినీ కేవలం చిత్రీకరించడమే. ఒక రోజు ఉపాధ్యాయుడు నన్ను చూచి (అతను చాలా చెలివైన వ్యక్తి) ఇలా అడిగాడు — "పట్టణాలు, పెద్ద నగరాలు నదులన్నచోట నిర్మించబడతాయి, ఎందువలన?" అని. "ఈ ప్రశ్న నన్ను అడగకపోవడం నా అదృష్టం" అని తమలో తాము అనుకుంటున్నట్లుగా ఉన్న విద్యార్థులందరి ఆశ్చర్యకరమైన చూపులను నేను గమనించాను. "కాని, ఇది అతి సాధారణమైన విషయం, ఎందువలనంటే నదులు సహజసిద్ధమైన ప్రయాణ మార్గాలు" అని నేను బదులు చెప్పాను. (శ్రీమాత నవ్వారు) అతను కూడా కొంచెం ఆశ్చర్య పోయాడు. అది ఆలా జరిగింది, నా చదువంతా అలాగే జరిగింది. సమయమంతా నేను చాలా ఆనందంగా గడిపాను — చాలా... చాలా... ఆనందించాను, అది అంతా గొప్ప నవ్వులాట!

సాహిత్య విషయాల అధ్యాపకుడు, సమస్త ఆచారవ్యవహారాల అవగాహన సంపూర్ణంగా కలిగి ఉన్న వృద్ధుడు. అబ్బ, అతడు ఎంత విసుగు కలిగించేవాడని, ఓహ్! కాబట్టి, అందరు విద్యార్థులు వారి ముక్కులు నేలకి రాసుకునేలా తలవంచుకుని కూర్చుని ఉండేవారు. అతడు వ్యాసరచన కొరకు విషయాలు ఇచ్చేవాడు — 'వాయిదా వేసే పద్ధతి, రేపటి పథము'. గురించి తెలుసా? నాకు 12 సంవత్సరాల


వయసప్పుడు నేను దానిని వ్రాసాను. అతని ప్రశ్నకి బదులుగా నేను రాసిన కాగితమది! అతడు ఒక లోకోక్తి ఇచ్చి (పదాలు ఇప్పుడు నేను మరిచిపోయాను) దానికి సంబంధించిన అన్ని అర్థవంతమైన విషయాలు చెప్పించాలని అనుకునేవాడు! నేను నా కథ వినిపించాను, ఆ చిన్న కథ, 12 సంవత్సరాల వయసప్పుడు రాసినది — అటు తరువాత అతడు నన్ను సందేహాస్పదమైన చూపులు చూసేవాడు — నేను దానికి ఒక దుమారం లేపుతానని అతననుకున్నాడు... ఓహ్! కాని, నేను ఒక మంచి అమ్మాయిని కదా!

కాని అది ఎప్పుడూ అంతే: జీవితం కేవలం వట్టి పరిహాసం. ఏదో ఒకదాన్ని తీసుకొని దాని వంక గంభీరంగా చూస్తూ వుంటుంది.

శ్రీమాత: ఓ శిష్యునితో సంభాషణ, జూలై 26, 1967

భాషలు అభ్యసించడం

కనుక, అదీ చేతన — తరువాత సాధారణ మానసికస్థాయిలో నేర్చుకొన్న, అభివృద్ధి చెందిన కాలం — బడి రోజులు. (శ్రీమాత దానినిలా విశదీకరించారు: "నిజానికి, చదువుకున్న సంవత్సరా లన్నింటిలోను చేతన వృద్ధి పొందుతూనే వుంది. నేను వల్లె వేస్తూ లేక చిలుక పలుకులు వలె విషయాలు నేర్చుకోలేదు. నాకు వాటిని అర్థం చేసుకోవలసిన అవసరం కన్పించేది. నేను ఎప్పుడయితే కొంత అర్థం చేసుకున్నానో, ఆ వెంటనే అది నాకు పూర్తిగా గ్రహింపుకొచ్చేది. ఇంకొకలా చెప్పాలంటే అభ్యసించే ఆ సమయం ఇంకా బౌద్ధికమైనది కాలేదు.అందువలన, దానిని చేతన వికాససమయంలోని ఒక భాగంగా అనుకోవచ్చు.") నా లోని ఉత్సుకత నన్ను చదవడం నేర్చుకునేలా చేసింది — అది ఎలా జరిగిందో నేను మీకు చెప్పనా? నాకు సుమారు 7 సంవత్సరాలప్పుడు, ఏడు సంవత్సరాల లోపే, నా కంటె 18 నెలలు పెద్దవాడయిన నా సోదరుడు స్కూలునుండి వచ్చినప్పుడు పెద్ద పెద్ద చిత్రాలు ఇంటికి తీసుకుని వచ్చేవాడు (మీకు తెలుసు కదా, పిల్లలకోసం పెద్ద పెద్ద చిత్రాలు — వాటిని గూర్చి క్రింద శీర్షికలతో, ఈ రోజులలో కూడా వాటిని ఉపయోగిస్తున్నారు) అందులో ఒకటి అతను నాకు ఇచ్చాడు — "అక్కడ ఏమి వ్రాసి ఉంది?" అని నేను అడిగాను, "చదువుకో" అని అతనన్నాడు. ఎలా చదవాలో నాకు తెలియదని నేను జవాబు చెప్పాను. "అయితే నేర్చుకో" అన్నాడు. "సరే"



— నేను అతనితో అన్నాను — "నాకు అక్షరాలు చూపించు". అతను నాకు ఎ-బి-సి వంటి అక్షరాలున్న పుస్తకం తెచ్చి ఇచ్చాడు. రెండు రోజులలో నేను నేర్చుకుని మూడవ రోజు చదవడం మొదలుపెట్టాను. అలా నేర్చుకున్నాను. "ఓహ్, ఓహ్! ఈ అమ్మాయి బాగా వెనబకబడింది. 7 సంవత్సరాల వయస్సు, అయినా ఆమెకి చదవడం రాదు — అవమానకరమైన విషయం!" అనేవాళ్ళు. కుటుంబమంతా దాని గురించి చికాకు పడేవారు. అప్పుడు వారందరూ ఆశ్చర్యపోయేటట్లు చేసేలా ఒక వారం రోజులలోనే సంవత్సరాల తరబడి చదవ వలసినదంతా నేను తెలుసు కున్నాను. ఇది వారిని తిరిగి ఆలోచించుకునేలా చేసింది.

అమ్మ: ఓ శిష్యునితో సంభాషణ, జూలై 25, 1962

శిరస్సుపై ప్రకాశవంతము, శక్తివంతమైన చేతన

నిజానికి నా స్వంత యోగానికి సంబంధించిన తీరు చూస్తే... నాకు 5 సంవత్సరాల వయస్సప్పుడు (నేను ఇంకా ముందే ప్రారంభించి ఉండి ఉండవచ్చు, కాని సరిగా జ్ఞాపకము లేదు)... మంచిది, నేను చేతనతో ప్రారంభించాను. నిజమే అదేమిటనేది నాకు ఏమీ తెలీదు. కాని నా మొదటి చేతన అనుభవం 'ఇక్కడ' (శిరస్సు పైన ఆమె సూచించారు). నాకు అది ఒక కాంతిలా, శక్తిలా అనిపించింది. నేను దానిని 'అక్కడ' 5 సంవత్సరాల వయస్సప్పుడు సంవేదించాను. (అదే విధమైన సూచన) అది చాలా ఉల్లాసభరితమైన అనుభూతి — నేను ప్రత్యేకంగా నా కొరకే తయారుచేయబడ్డ చేతులున్న చిన్న కుర్చీలో కూర్చునేదాన్ని, నా గదిలో ఒంటరిగా, నేను... (అదేమిటో నాకు తెలియదు, చూడండి, ఒక విషయం కాదు, ఏమీ కాదు — మానసికమైన శూన్యత) చాలా శక్తివంతమైన, చాలా ప్రకాశ వంతమైన, చాలా ఉల్లాసభరితమైన ఏదో అనుభూతి, ఇదిగో, ఇక్కడ (శిరస్సు పైన) చెందేదాన్ని. అది చేతన అని నాకు అనిపించింది, "దానికై నేను జీవించాలి, అలా నేను అవ్వాలి". సహజంగా ఆ మాట లన్నిటితో కాదు, కాని... (శ్రీమాత ఊర్ధ్వముఖంగా ఆకాంక్షని సూచిస్తారు) అప్పుడు నేను దానిని క్రిందకు లాగేదాన్ని. ఎందుకంటే – అది— అదే నా నిజమైన మనుగడకు కారణం కనుక.

శ్రీమాత: ఒక శిష్యునితో సంభాషణ, జూలై 25, 1962

అనువాదం: డా. విజయలక్ష్మి (98940 20952)

బడి రోజులు

నేను చాలా చురుకైన విద్యార్థినిని. ఎందుచేతనంటే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకోవాలనుకుంటాను. నేను విషయాలు నేర్చుకోడానికి ఇష్టపడతాను. ఇతరుల్లా బట్టీ పట్టను. నేను ప్రతిదాన్ని అర్థం చేసుకోవాలనుకుంటాను. నా జ్ఞాపకశక్తి అద్భుత మైనది. ధ్వనులను, దృశ్యాలను జ్ఞాపకం పెట్టుకోవడంలో నాకు నేనే సాటి. నేను ఒక్కసారి గట్టిగా చదివానంటే, మరునాడు ఉదయానికి నాకు పూర్తిగా తెలిసే వుండేది. నేను అధ్యయనము చేసిన లేక చదివిన పుస్తకాల్లో ఏదైనా భాగాన్ని నాతో ప్రస్తావించినట్లయితే అది ఫలానా పుటలో వుందని చెప్పడమే గాక, ఆ పుటలో గుర్తించ గలిగేదాన్ని. అదెప్పుడు మసకబారేది కాదు, ఇదంతా తాజాగా మనసులో మెదులుతుండేది. కాని ఇదంతా సాధారణ అభివృద్ధి జరిగే సమయంలోని విషయం.

అప్పుడు చాలా చిన్న వయసులో (ఎనిమిది లేక పదేళ్ళుండవచ్చు) నేను చదువుతో బాటు చిత్రకళను కూడా ప్రారంభించాను. పన్నెండేళ్ళ వయసులోనే ప్రతిరూపాల్ని చిత్రించేదాన్ని. కళలు, సౌందర్యానికి సంబంధించిన అన్ని పార్శ్వాలను ప్రత్యేకముగా సంగీతము, చిత్రకళ నన్ను మంత్రముగ్ధం చేశాయి. ఆ సమయంలో చాలా తీవ్రమైన ప్రాణిక అభివృద్ధి జరిగింది. అంతర్ముఖముగా ఒక రకమైన మార్గదర్శి ప్రత్యక్ష పర్యవేక్షణతో నా విద్యాభ్యాసము కేంద్రీకృతమైనది. ఇంద్రియజ్ఞానము, అనుభవాల అధ్యయనము, వాటికి సంబంధించిన పరిశీలనలు, నైపుణ్యాల తులనాత్మక అధ్యయనాలు, రుచి-వాసన-వినికిడికి సంబంధించిన సంపూర్ణ పరిధి పరిశీలన, అనేక రకాల అనుభవాలుగా వర్గీకరణ అది. బహుపార్శ్వాల జీవన వైవిధ్యాలు జీవితములో అనేక అనుభవాల వడబోత — కష్టాలు, సంతోషాలు, ప్రమాదాలు, బాధలు, సమస్తము ఒక సంపూర్ణ అధ్యయనము! తీర్పు వెలువరిస్తూ, నిర్ణయాలు చేస్తూ, వర్గీకరిస్తూ, యేర్పాటుచేస్తూ, వ్యవస్థీకరిస్తూ, అంతరంగంలో యెప్పుడూ యీ సన్నిధి ఉండేది.

శ్రీమాత సంభాషణ జూలై 25, 1962

అనేక విభిన్న విషయాలు

నేను అనేక విషయాల్లో కృషి చేసాను. కాని ఎందులోను మంచిస్థాయిలో నున్నానని చెప్పేవారు కాదు. చదువులోను, చిత్రకళలోను, సంగీతంలోనే కాక

అనేక రంగాల్లో తీరిక లేకుండా పనిచేస్తున్నా, నా సంగీతప్రావీణ్యము చెప్పుకోతగ్గ రీతిలో లేదు, నా చిత్రకళ కూడా ప్రశంసనీయము కాదు, నా చదువు కూడా అసంపూర్ణమని చెప్పవలసిందే. బహుశా ఇది సత్యము కూడా. అయినప్పటికీ వాటి ప్రయోజనం వాటి కుంది. మనసు విశాలమవడానికి, మనస్సు, బుద్ధి కోమలం గావడానికి సహాయపడింది.

నాకు ఎనిమిదేళ్ళ వయసులో టెన్నిస్ నేర్చుకున్నట్లు గుర్తుంది. అపుడు అది నా మనోభీష్టము. నేను ఎప్పుడూ నా కంటే చిన్నవయసు సహచరులతో ఆడాలని కోరుకోలేదు. ఎందుచేతనంటే దానివలన నేనేమీ నేర్చుకోలేను. (సాధారణంగా నేనే వారిని ఓడించేదాన్ని) నేను ఎల్లవేళలా నా కంటే ఉత్తమమైన ఆటగాళ్ళతో ఆడేదాన్ని. ఒక్కోసారి వాళ్ళు ఆశ్చర్యచకితులయ్యేవారు. కాని చివరకు నాతోనే ఆడేవారు. నేను ఎప్పుడూ గెలవకపోయినా చాలా నేర్చుకున్నాను. నేను కత్తిసామును కూడా ప్రోత్సహించేదాన్ని. అది చాలా గొప్పగా చెప్పుకోతగ్గ సంగతి, ఎందుచేతనంటే అది ఒక నైపుణ్యము నివ్వడమే కాకుండా, దౌర్జన్యము నెదుర్కొనే సమయాన ఒక క్రమశిక్షణతో కూడిన వేగవంతమైన కదలికల నియంత్రణ నిస్తుంది. నేను 'గురి' చూడటము కూడా నేర్చుకున్నాను. నేను పిస్టలుతో బాటు తుపాకీని కూడా కాల్చడము నేర్చుకోవడమువలన విశిష్టమైన స్థిరత్వము. నైపుణ్యము, కచ్చితమైన దృష్టి అలవడింది. అది ప్రమాదాల నడుమ కూడా నిలకడగా, ప్రశాంతముగా వుండడానికి దోహదపడింది

శ్రీమాత: *ఆమె అద్భుత స్పర్శ*, పుటలు 16-19

పరిపూర్ణత వైపు పురోభివృద్ధి

ఇచట ఒక సంగతి వుంది (ఇపుడు నాకు అర్థమైనది. కాని నాకు ఆ సమయములో ఎందుకనలా జరిగిందో తెలియదు) నేను ఏదైతే చేయాలనుకుంటానో దాన్ని చేయగలిగేదాన్ని. అది జీవితాంతము శ్రద్ధాసక్తులతో చేయవలసిన ముఖ్యమైనది కాదది అని కొంతకాలమైన తరువాత అనుభవానికొచ్చేది. కాబట్టి నేను మరో పని చేయడానికి ఉపక్రమించేదాన్ని. చిత్రకళ, సంగీతము, శాస్త్రజ్ఞానము, సాహిత్యము... ప్రతిదీ తీసుకునేదాన్ని. వ్యావహారిక విషయాలు కూడా తీసుకునేదాన్ని. ఎల్లవేళలా ఏ పనైనా ఒక అసాధారణ సౌలభ్యంతో చేసేదాన్ని. అలా కొంతకాలం చేసి, ఆ

తర్వాత నేను దాన్ని వదిలేసేదాన్ని. మా అమ్మ (ఆమె చాలా దృఢమైన వ్యక్తి) అనేది: "నా కుమార్తెకు ఏ పనైనా చివర వరకు దృష్టిపెట్టి నిర్వహించే సమర్థత లేదు". అదలా వుండేది. దేని మీద చివరి వరకు దృష్టిపెట్టలేని అసమర్థత, ఎప్పుడూ ఏదో పని చేపట్టడం, అదివరకు చేస్తున్నదాన్ని వవలివేయడము. కొంతకాలమయిన తర్వాత మరొకదాన్ని ప్రారంభించడము. "నిలకడ లేదు, నిలకడ లేదు అమె ఎప్పుడూ ఏదీ జీవితంలో సాధించలేదు" అనేది (శ్రీమాత నవ్వుతారు)

ఇంకా అధికంగా యేదో చేయాలని, యింకా బాగా, యింకా యెక్కువగా, యింకా బాగా చేయాలని పసివాని అనంత ప్రయత్నంలా వుండేది. అభివృద్ధి చెందాలనే తపన, పరిపూర్ణత వైపు కొనసాగాలనే లక్ష్యము. నేను అనుకునే పరిపూర్ణత, జనసామాన్యము ఆలోచించేదాని కన్నా అతీతమైనది. "ఏదో" అదొక అనిర్వచనీయ మైనది. దాన్ని నేను ప్రతిదానినుండి అపేక్షించాను.

శ్రీమాత: ఓ శిష్యునితో సంభాషణ, జూలై 26, 1967

అనువాదం: జి. వి. యస్. ప్రసాదు (9848532224)

అతి మృదువైన స్వభావం, అతి విశాలమైన ఆలోచనా పరిధి

ఓసారి, చాలా కాలం క్రిందట, శ్రీఅరవిందులు నాతో తమ బాల్యం గురించి, తమ పెంపకం గురించిన విషయాలను ప్రస్తావిస్తున్నప్పుడు నేనడిగాను, "ఎందుకని ఒక వ్యక్తిగా నేను ఏ విశిష్టతా లేని అతిసామాన్య జీవిగా ఉన్నాను? నాకు ఏదైనా చేయగల సత్తా వుంది, ఏది చేయాలని ప్రయత్నించానో దానినంతా చేసాను. కానీ ఎప్పుడూ, శ్రేష్టమైన రీతిగా చేయలేదు: ఎప్పుడూ ఈ విధంగానే (సాధారణ స్థాయిని సూచించే సంజ్ఞ)". అప్పుడు వారిచ్చిన సమాధానం, "ఎందుకనగా అది అతి మృదువైన స్వభావాన్ని అలవరుస్తుంది — అతి మృదువైన స్వభావాన్ని, ఒక విశాలమైన ఆలోచనా పరిధిని: ఎందుకనగా ఒక రంగంలో పరిపూర్ణ ప్రావీణ్యత సాధించిన వ్యక్తులు ఆ ఒక్కదానిపైనే ఏకాగ్రత వహించి వుంటారు, దానిపైనే విశేషమైన ప్రత్యేకతను ప్రదర్శిస్తారు". ఆ సమయంలో, ఆ సమాధానాన్ని ఒక చంటిపిల్లను బుజ్జగించడానికి చేసే లాలింపుగా తీసుకున్నాను. కానీ, ఇప్పుడు నాకు అర్థమయింది, ఉండవలసిన ముఖ్యమైన లక్షణం, ఒక శాశ్వతమైన అభిప్రాయం గాని ఒక నిర్దిష్టమైన భావనగాని ఎర్పరచుకో కూడదని, ఒక నిశ్చితమైన తీర్పుకు

రాకూడదని, ఒక పరిపూర్ణమైన సిద్ధిని పొందానన్నటువంటి భావన లాంటిది — అట్టి అభిప్రాయం గనక కలిగిందంటే ప్రగతిపథంలో అడుగేయటం ఆగిపోయిందన్న మాట. అశక్తతా భావన (నేనలా సగటుకు మించిన స్థాయిలో ఏ పని నెరవేర్చలేనని, ఏ విధంగానూ అసాధారణ మనతగ్గది చేయలేననే భావన) నిన్నీ నిరీక్షణా స్థితిలో నిలిపేస్తుంది, (ఉన్నతంగా ఎదగాలనే ఆకాంక్షను సూచించే సంజ్ఞ), ఏదో శ్రేష్టతరమైనది చేయాలనే తపనను కలిగిస్తుంది. కాబట్టి ఉండవలసిన అతి ముఖ్యమైన లక్షణం మృదువైన స్వభావం, మృదువైన స్వభావంతో పాటు విశాలమైన ఆలోచనా పరిధి: దేనినైనా పనికిరాదని లేక చెడ్డదని లేక అధమస్థాయికి చెందినదని తిరస్కరించ కూడదు — దేనినైనాగాని; దేనినీ నిజంగా శ్రేష్టమైనదని, సుందరమైనదనే నిర్ణయానికి రాకూడదు — దేనికైనా గానీ, ఎల్లప్పుడు వివృతమై ఉండాలి, ఎల్లప్పుడూ తెరుచుకొని ఉండాలి.

ఆదర్శవంతమైన స్థితి ఏమిటనగా మృదుమధుర స్వభావం, శీఘ్ర గ్రహణశక్తి. అనగా దైవ ప్రభావంపై ఎంత సంపూర్ణమైన విశ్వాసం కలిగి వుండాలంటే, ఏది సంభవించినా, సహజంగా గాని, అనాలోచితంగాగాని, అప్రయత్నంగాగాని, ఈ జీవి అనబడు పరికరం తప్పకుండా తక్షణం తనకు తానుగా అందుకు అనుగుణంగా మలుచుకుంటుందని, తప్పనిసరిగా తనకున్న సంగీతసాహిత్యం లాంటి కళాత్మక కౌశల్యతలతో పాటుగా.

The Mother: Corespeondence with a Disciple, Feb 18, 1967

చరిత్రలో అపభ్రంశాలు

బాల్యంలో, పది పన్నెండేళ్ళ వయసున్నప్పుడు, నాకు కొన్ని ఆసక్తికరమన తగిన అనుభవాలు కలిగాయి. అవి ఏమాత్రం అర్థమయ్యేవి కావు. నా వద్ద కొన్ని చరిత్రకు సంబంధించిన గ్రంథాలుండేవి — మీకు తెలుసు, అవి చరిత్రను నేర్చుకోవడానికి నిర్దేశించిన పాఠ్యపుస్తకాలు. వాటిని చదువుతున్నప్పుడు ఉన్నట్టుండి ఆ పుస్తకం స్పష్టంగా కనిపించినట్లుండేది లేక అచ్చువేయబడ్డ దృశ్యాలుగా అక్షరాలు సుస్పష్టంగా కనిపించేవి, తదితర పదాలను, చిత్రాలను సైతం చూడగలిగేదాన్ని. నాకేమి జరుగుతున్నదో ఏమాత్రం స్పృహ ఉండేది కాదు! నా కది ఎంత సహజంగా ఉండేదంటే ప్రతివారికి ఆ విధంగానే ఉంటుందనుకొనేదాన్ని. అయితే, నేను నా

సోదరుడు అతిసన్నిహితంగా ఉండేవాళ్ళం. (నాకన్నా సంపత్సరంన్నర పెద్దవాడు). నేనతనికి చెప్పేదాన్ని, "చరిత్రలో అసమంజస సంఘటనలు, అభూత కల్పనలు నమోదయ్యాయి, తెలుసా — అవి ఈ విధంగా వుండాలి, ఆ విధంగా కాదు: ఈ విధంగా వుండాలి:!". ఇక ఎన్ని మార్లో ఎవరో ఒకర్ని గురించి నేను సరిదిద్ది చెప్పినవి తరువాత యదార్థాలని తేలేవి. ఒక వ్యక్తిలో సంస్కరించతగ్గ లక్షణాలు వాస్తవంగా, క్షుణ్ణంగా తెలిసిపోయేవి (నేనిప్పుడు గమనించినది — చాలా కాలం తరువాత అవగాహనయ్యేది). అవి అతి కచ్చితమైన జ్ఞాపకాలు. గ్రంధాలలోని కొన్ని భాగాల గురించి ఇలా చెప్పేదాన్ని కూడా, "ఎంత మూర్ఖత్వం! ఎప్పుడూ అలా చెప్పబడ లేదు, చెప్పబడింది ఇది. ఆ విధంగా ఎన్నడు జరుగలేదు, ఈ విధంగా జరిగింది" అని. పుస్తకం నా ముందు తెరిచి వుండేది; ఇతర పిల్లల మాదిరిగానే చదువుతుండే దాన్ని..... హఠాత్తుగా ఏదో స్ఫురించేది. అది ఏదో నాలోన జరిగేదే కాని పుస్తకంలో అలా ఉందని అనుకునేదాన్ని!

The Mother: Corespeondence with a Disciple,June 30, 1962

సామాజిక జీవితపు సాలెగూడు

తాము చేరవలసిన గమ్యం దిశగా కాకుండా వేరొక దిశగా పయనిస్తున్నామని, ఆ గమ్యం అన్యమైనదని తెలియనివారిని చక్కగా అర్థం చేసుకోగలను. అది ఎంతటి నిష్ప్రయోజక, నిరుత్సాహ, నిరుపయోగ భావనను కలిగిస్తుందంటే, ఎలాంటి ఉత్సాహంగాని, ఎలాంటి వాస్తవికతగాని, ఎలాంటి ఉత్సుకతగాని, ఎలాంటి భావావేశం గాని, ఎలాంటి ప్రతిభాపాటవంగాని సుంతైన లేనటువంటి అనుభూతికి దారితీస్తుంది — అబ్బ! అసహ్యాకరం.

ఇదంతా మనస్సులో రేకెత్తుతున్నప్పుడు, ఇది ఎలా సంభవం అని విస్తుపోయే దాన్ని. ఎందుకనగా నా ఆ జీవితకాలంలో (ఇప్పుడు విషయలంపటాలకు దూరంగా వున్నాను. పనులు చేస్తున్నానుకానీ ఏమాత్రం నాకవి అంటకుండా) అప్పటికే నాలో చైతన్యం ఏర్పడింది. అయినప్పటికీ నేను ఏ పనిచేస్తున్నానో దానిలో కొంత మేరకు మునిగిపోయేదాన్ని. అలా ఈ సామాజిక సాలెగూడుగా వుండిపోయాను. అటు చూడండి, జీవితం ఇప్పుడు కూడా ఉంది.... అయితే అంత సంకుచితంగా లేదు, కొంత సడలి వుంది. దానిలో చిక్కుకున్నప్పటికీ అడపా దడపా బయటకి

జేరుకోవచ్చు, కొంత గాలి పీల్చుకోవడానికి. కానీ ఇక్కడ శ్రీఅరవిందులు, ఇతరులు చెప్పినదాని నుండి నేను గ్రహించేదేమంటే ఆ సొలెగూడు ఏమాత్రం కూడా సహింప జాలనిదని. (జపానులో సైతం ఆ విధంగానే వుండేది, ఏమాత్రం సహించలేనిదిగా). మరో విధంగా చెప్పాలంటే ఆ అణచివేత ఎంత భరించలేనిదిగా వుండిందంటే, అడ్డంగావున్న వాటి నన్నింటిని బ్రద్దలుకొట్టకుండా నన్ను నేను నిగ్రహించుకోలేనంతగా. అప్పుడప్పుడు గాలి పీల్చుకోవడానికి అవకాశం కలగినా అది పరిమితమే. ఈ ఉదయం నాకు ఆశ్చర్యమేసింది (చూడండి, ఏండ్ల తరబడి నేనా విధమైన జీవితం గడిపాను... ఏండ్ల తరబడి). "నేనా విధంగా ఎలా జీవించగలిగాను, అన్నీ తన్ని పారేయకుండా?" అలా అనుకుంటూ పైకి చూసాను, దీనికిపైగా... అమాంతం మిరుమిట్లు గొలిపే ఒక ఇంపైన కాంతి కనిపించింది. అది ఎంత ఉల్లాసకరంగా, ఎంత నిజమైన ప్రేమమయమైన, ఎంత ఆదరణీయమైన కారుణ్యం కురిపిస్తూ, ఉపశమనం కలిగిస్తూ, అనంతమైన మృదు మధురానుభూతితో కూడిన, రమణీయమైన, తేజోమయమైన, అజరామరమైన ఓదార్పు. ఏదైతే గతాన్నిగాని, బుద్ధిమాంద్యాన్ని గాని, మానసిక దౌర్బల్యాన్నిగాని పట్టించుకోదో అట్టి ఉపశమనం — ఎంత అద్భుతంగా వుండింది. అట్టి అనుభూతిని అది కలిగించింది. ఇక నేను స్వగతంలో అనుకున్నాను, "నాకు జీవం పోసింది ఇదే, అది లేకుండా జీవించగలిగేదాన్ని కాదు," అని. ఓహ్, అసలు సాధ్యపడేది కాదు — కనీసం మూన్నాళ్ళైనా బ్రతికుండేదాన్ని కాదు! అది అక్కడ ఉంది, ఎల్లప్పుడూ ఉంటుంది, దాని అవసరం కలిగే సమయానికై నిరీక్షిస్తూ; అయితే దానిని సాదరంగా మనలోనికి ఆహ్వానించాలి.

ఇప్పటికీ పరిస్థితి అలాగే ఉంది; అయితే, నేను మాత్రం ఇప్పుడు ఈ స్థాయికి ఎదిగి ఉన్నాను. (*శ్రీమాత తలపైగా అని సూచించే సంజ్ఞ చేసారు*). నేను ఈ స్థాయిలో ఉన్నాను కాబట్టి విషయం వేరుగా నుంది.

The Mother: Corespeondence with a Disciple, November 15, 1960

అనువాదం: అందుగులపాటి కైలాసపతి (95736 05734)

జన్మతః వచ్చిననైపుణ్యాలు

నా చిన్నతనంలో నాకు ఏ విషయం అర్థమయ్యేది కాదు. రెండు మూడు సార్లు స్పృహ తప్పి పడిపోయాను: ఆ స్పృహ కోల్పోవడం అనేది యెరుకలేని

స్థితిలో జరగలేదు — యెరుక వుండేది. ఆ తర్వాత గుప్తవిద్యల అభ్యాసం వుండేది. (అంటే స్పృహ కోల్పోవడమనే అభ్యాసం కాదు). నేను స్పృహ కోల్పోయినపుడు నన్ను నేను చూసుకొనేదాన్ని. అంతకు మునుపు కూడా నన్ను నేను చూసుకొనేదాన్ని, కానీ అదేమిటో తెలియకుండా చూసేదాన్ని. తలా తోక అర్థమయ్యేది కాదు. అటు తర్వాత ఎపుడెపుడు నేను స్పృహ కోల్పోయినా మొదట చేసేది నా శరీరం ఒక విచిత్రావస్థలో క్రిందపడి వుండటం చూడటం. కాబట్టి తిరిగి అందులోకి బలంగా, శీఘ్రంగా జొరపడేదాన్ని. అంతటితో అది ముగిసిపోయేది.

బహుశా నేను కొన్ని సామర్థ్యాలతోనే జన్మించానేమో!

The Mother: Corespeondence with a Disciple, April 20, 1963

శోకించడం కాదు, సరిచేయడం

నేనుపైకి మిగతా అందరి పిల్లల్లాగే వుండేదాన్ని. ఒకటి ఏమంటే నన్ను అదుపులో వుంచడం చాలా కష్టమయ్యేది. కష్టమంటే నాకు ఆహారం అంటే ఆసక్తి వుండేది కాదు. మామూలుగా పిల్లలు ఆడుకొనే ఆటలంటే ఆసక్తి వుండేది కాదు, స్నేహితుల ఇళ్ళకు చిరుతిండి కోసం వెళ్ళడం ఇష్టం వుండేది కాదు. ఎందుకంటే 'కేక్' అంటే నాకేమాత్రం ఆసక్తి వుండేది కాదు. ఇంకోటి ఏమిటంటే నన్ను శిక్షించడం అసాధ్యం. కారణం దానిని పెద్దగా ఎప్పుడూ లెక్కచేసేదానిని కాదు; భోజనానంతరం వడ్డించే తీపిపదార్థాలు ఈయకపోతే గొప్ప ఊరటగా వుండేది! గిట్టేది గాదు, నేర్చుకోవడాన్ని నిరాకరించేదాన్ని. ఇక నాకు స్నానం చేయించడం బోలెడంత కష్టంతో కూడిన పని. ఎందుకంటే నన్ను ఒక ఇంగ్లీషు ఆయా దగ్గరుంచారు. అందుమూలంగా చన్నీళ్ళ స్నానం — మా అన్నయ్య ఏమో మామూలుగా చేసేసేవాడు, కానీ నేను గట్టిగా అరుస్తుండేదాన్ని! ఆ తర్వాత నాకు చన్నీటి స్నానం పడదని తెలిసింది (డాక్టరుగారు చెప్పారలా) కానీ అది చాలా కాలం తర్వాత. ఇపుడు నీకు విషయం స్పష్టమైనదనుకొంటాను.

కానీ ఎప్పుడైనా బంధువులు, నాతో ఆడుకొనే పిల్లలు, స్నేహితులతో అసంతృప్తి కరమైన స్థితి ఏర్పడితే రోత పుట్టేది, చెడుతలంపులు కలిగేవి — అన్ని విధాలైన వికారపు తలంపులు కలిగేవి (నాది అతి సున్నితమైన మనస్తత్వం, సహజంగానే నేను అందమైన, సామరస్యపూర్వకమయిన ఒక ఆదర్శాన్ని, పరిస్థితులన్నీ దానిని

కాదన్నా, నాలో పెంచుకొన్నాను. అందుకని నా కెపుడయినా విచారం కలిగితే అమ్మకుగాని, నాన్నకుగాని చెప్పకుండా జాగ్రత్తపడేదాన్ని. ఎందుకంటే నాన్న అసలు పట్టించుకొనేవాడు కాదు. అమ్మ నాకు చివాట్లు పెడుతూనే వుండేది — అవిడ చేసే మొట్టమొదట పనే అది. అందువల్ల నేను వెంటనే నా గదికి వెళ్లి నా చిన్న కుర్చీలో కూర్చొనేదాన్ని. అక్కడ నేను నా సహజధోరణిలో కేంద్రీకరించి, విషయం అర్థం చేసుకోవడానికి ప్రయత్నించేదాన్ని. నాకు బాగా జ్ఞాపకం: అలాంటి కొన్ని వ్యర్థ ప్రయత్నాల తర్వాత వాటికి స్వస్తి పలికి నాకు నేను ఇలా చెప్పుకొనేదాన్ని, “నీవు విచారపడటానికి కారణం ఎవరో, ఒకరు, నీకు ఏవగింపు కలిగించే మాట అని వుంటే, అది నిన్ను ఎందుకు ఏడిపించాలి? నీ వెందుకు విచారపడాలి? చెడు చేసింది అతడు, అందుకని ఏడవాల్సింది అతడు, నీ వతన్ని దూషించలేదు, అతనితో కాని, ఆమెతో కాని పోట్లాడలేదు, నువ్వే చెడ్డపనులు చేయలేదు కదా, అలాంటప్పుడు నువ్వు విచారించవలసిన అవసరం లేదు. నీ వెప్పుడు విచారపడాలి అంటే నీ వేద యినా చెడు చేసినపుడు”. ఆ విధంగా పరిష్కారం లభించేది. నేను ఎప్పుడూ దుఃఖపడేదాన్ని కాదు. కొంచెం అంతరంగంలోకి వెళ్తే నాలో ‘ఏదో’ పలికేది. “నీ వేమి తప్పు చేయలేదు” — ఇక విచారం వుండేది కాదు. కానీ ఆ ‘మరొకరి’ వెనుక వేరొక కారణం వుండింది. అది నన్ను అతితీవ్రంగా పరీక్షగా చూస్తూ వుండేది. ఒక్క మాట ఎక్కువగా మాట్లాడినా, నా ఆవేదన ప్రదర్శించడానికి చేతులు ఆడించినా, ఒక చిన్న చెడు ఆలోచన నాలో కలిగినా లేదా నా సోదరుణ్ణి పరిహసించినా, ఆలాంటి ఏ చిన్న పని చేసినా అది అమ్మ ఎలా అయితే ఘాటుగా మందలించేదో అదే విధంగా అనేది “ఇదిగో చూడు, జాగ్రత్తగా వుండు”. మొదట్లో దాని గురించి వేదనచెందేదాన్ని కాని పోను, పోను అదే నాకు నేర్పింది; “విచారించకు, సరిచెయ్యి, చక్కబెట్టు”. ఇక విషయాలు చక్కబడినప్పుడు — అనేక మార్లుచక్కబడేవి నేను అలా చేసేదాన్ని. ఇదంత ఐదు ఏడేండ్ల మధ్య వయస్సు ఉన్న పిల్లకుండే మేధాస్థాయిలో.

The Mother: Conversation with a Disciple, July 25, 1962

విశ్వవ్యాప్తమగు ఒక దివ్య నాదం

ఒక నాదం వుంది, నాకు సంబంధించినంత వరకు, అదొక అసాధారణ శక్తి —

అసాధారణమే కాదు, విశ్వవ్యాప్తమయినది కూడా (అది ముఖ్యమైన అంశం: ఆ నాదం నీవు మాట్లాడే భాష మీద ఆధారపడదు, నీవు నేర్చుకొన్న విద్య మీద ఆధార పడదు. వాతావరణంలో నీవు పీల్చుకొన్న గాలి మీద ఆధారపడదు. చిన్నపిల్లగా వున్నప్పుడు ఏమీ తెలియకుండానే, ఆ నాదాన్ని పలికేదాన్ని (మేము ఫ్రెంచ్ భాషలో 'ఓహ్' అని పలుకుతాం, సరే నేను మాత్రం ఏమీ తెలియకుండానే 'ఓమ్' అంటూ వుండేదాన్ని). నిజానికి ఆ నాదంతో నేను అనేక విధాలయిన ప్రయోగాలు చేసాను. అది అద్భుతం, అత్యద్భుతం! నమ్మశక్యం కానిది.

అలాంటప్పుడు నువ్వు దీని చుట్టూ నీ ఆకాంక్షకు అనుగుణమైన ఏదో ఒక దానిని నిలుపుకో గల్గితే — కొన్ని ధ్వనులు లేక పదాలు నీలో ఆ ... స్థితిని మేల్కొలప గలిగినప్పుడు చాలా మంచి జరుగుతుంది.

ఏది సాంప్రదాయబద్ధమైనదో అది సాంప్రదాయానికి గల శక్తి నుండి ప్రయోజనం పొందుతుంది, అది వేరే చెప్పనవసరం లేదు. కానీ అది తప్పనిసరిగా చాలా పరిమితం అయి వుంటుంది. వ్యక్తిగతంగా అది నా కెలాంటి భావనని కలుగజేస్తుంది అంటే, ఏదో వాడిపోయి ఎండిపోయినట్లు, దానిలోని రసాన్నంతా పిండివేసిన భావన! ఒకవేళ ఆ నాదాలు స్వచ్ఛందంగా నీలో ఆత్మైకస్థైర్యస్థితికి పోలినవి అయితే ఆ విధమైన భావన ఏర్పడదు.

The Mother: Conversation with a Disciple, September 23, 1964

*

ఇటు చూడు, నేను ఫ్రాన్స్‌లో వున్నప్పుడు బహుశా 60 సం.ల క్రితం అనుకొంటా:

హిమాలయాల్లో కొద్దికాల ముండి తిరిగివచ్చిన ఒక ఫ్రెంచ్ వ్యక్తి వుండేవాడు. ఆయ.న ఒక ఉపన్యాసం ఇచ్చారు. నేను అది విన్నాను. ఉపన్యాసంలో ఆయనిలా చెప్పారు. ఆయన హిమాలయాల్లో చాలా దూరం వెళ్ళినప్పుడు ఎవరో తెలియని ఒక సన్యాసి ఆయనని చూడటానికి వచ్చి 'ఓ...మ్' అని మాత్రమే చెప్పారట. అది అతన్ని పూర్తిగా మార్చేసింది అని చెప్పాడు.

అపుడు అతను 'ఓ...మ్' అని చెప్పినప్పుడు నాలో అటువంటి మార్పును అనుభూతి చెందాను.... దైవమే ఆ 'ఓ...మ్'తో విచ్చేస్తున్నట్లు.

The Mother: Her Miraculous touch, p. 24

అనువాదం: తుమ్మల లక్ష్మి (9014239277

పరిసరాల పట్ల సున్నితత్వం

నా బాల్యం నుండే నేను గాలులలో కలిసివుండేవాటి యెడల చాలా సున్నితంగా వుండేదాన్ని. 'గాలులు' అని నేను అనటం ఎందుకంటే ప్రతి గాలి తన స్వంత రుచిని,, తన స్వంత రంగును, గుణాన్ని కలిగి వుంటుంది. దాన్ని నేను ఎంతవరకు గుర్తించేదానినంటే కొన్నిసార్లు నేను అనేదాన్ని, ("అప్పుడు నేను బాలికను అనుకో) ఈ దేశానికి చెందిన గాలి, ఆ ప్రదేశపు గాలి ఇక్కడకు వచ్చింది" అని. అది అలా వుండేది. స్వచ్ఛమైన గాలి గుణానికి నేను అత్యంత సున్నితంగా వుండేదాన్ని, అంటే క్రుళ్ళిపోయినవాటికి సంబంధించిన వాసన లేకుండా వచ్చే గాలికి ముఖ్యంగా జనం క్కిక్కిరిసిన చోటులకు సంబంధించిన గాలి లేకుండా వచ్చే పరిశుద్ధమైన గాలికి నేను బాగా సున్నితంగా వుండేదాన్ని. చాలా సూక్ష్మ స్థాయికి చెందినదా సున్నితత్వం. ఉదాహరణకు, నేను ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశానికి కదిలినపుడు గాలి మార్పుతో హఠాత్తుగా నేను ఒక అనారోగ్యం నుండి స్వస్థతను పొందేదాన్ని. నేను థియోన్‌ను కలిసినపుడు అది ఇంకా చైతన్యవంతమయ్యింది, అదొక అధ్యయన విషయంగా మారింది... అది ఇంకా కొనసాగుతూనే వుంది. బహుశా కొద్ది దినాల క్రితం (కాలానికి అర్థం లేదు, నేను చెప్పలేను), కానీ ఎంతో దీర్ఘకాలం ముందు కాదు, నేను అన్నాను, "గాలిలో ఏదో కొంత కొత్తదనం వున్నది". కొంత ఆహ్లాదకర మైనది, అత్యంత హానికరమైనది; నేను దానిని కొంత అనుభూతి చెందాను (సహజం గానే, నేను ఎవరితో ఏమీ చెప్పలేదు) ప్రత్యేకమైన, అత్యంత సూక్ష్మవాసన, భౌతికమైనది కాదు, దానికి భౌతికస్పందనలనుండి ప్రాణికస్పందనలను వేరుచేసే శక్తి వుంది — అంటే ఒక అత్యంత నష్టదాయక మూలకం.

వెంటనే నేను పనిచేయటం మొదలుపెట్టాను (అది కొన్ని గంటలు సాగింది), దానిని విఫలం చేయటంతో గడిచిపోయింది: వాతావరణాన్ని శుభ్రం చేయడంలో విజయవంతం అయ్యేవరకూ ఏ ఉన్నత స్పందన దానిని విఫలం చేస్తుందా అని కనుక్కోవడానికి ప్రయత్నించాను, కాని ఆ స్మృతి చాలా స్పష్టంగా నిలిచివుంది.

Blessings of the Grace, p. 73

నిశ్చేతన లోతులలో దివ్యచైతన్యం వున్నదని మనందరికి సహజంగానే తెలుసు. అయినప్పటికీ నిద్ర ఒక పతనంగా కనిపిస్తుంది. కొంతమంది పూర్తిగా వెనుకకు అచేతనలోకి పడిపోయి వారు నిద్రలోకి ప్రవేశించినప్పటికన్నా ఇంకా మందకొడిగా తయారై బయటకు వస్తారు. కానీ ఏదో కారణంగా, పని ఆవశ్యకతలను బట్టి నాకు తెలిసినంతవరకు నాకు యెప్పుడూ పూర్తి అచైతన్య నిద్ర సంభవింలేదు.

The Mother: Conversation with a Disciple, August 5, 1961

ఇది రాత్రులు గడపటంలో అత్యంత ఆహ్లాదకరమైన మార్గము. నువ్వు ఒక కథ ప్రారంభిస్తావు. మేలుకొనే సమయమైనప్పుడు చివరి వాక్యానికి ఒక విరామచిహ్నం పెట్టి వెనుకకు, నీ శరీరంలోకి తిరిగి వస్తావు. ఆ తరువాత రాత్రి తిరిగి ప్రారంభిస్తావు, పుటను తిరిగి తెరిచి, నువ్వు బయట వున్న సమయం మొత్తం నీ కథను తిరిగి ప్రారంభిస్తావు; అప్పుడు విషయాలను చక్కగా అమరుస్తావు, అది ఎంతో అందమైన అమరిక — అవును, అది చాలా అందంగా వుంటుంది. వెనక్కి తిరిగివచ్చే సమయ మొచ్చినప్పుడు, మళ్ళీ ఒకసారి ఒక విరామచిహ్నంను పెట్టి ఆ విషయాలతో అంటావు, “నేను తిరిగి వచ్చేవరకు నిశ్శబ్దంగా వుండు”, అని నీ శరీరంలోకి తిరిగి వస్తావు. ప్రతి సాయంత్రం దీనిని కొనసాగిస్తూ, మెలకువగా వున్నప్పుడు గుర్తుపెట్టుకొని వుంటే అద్భుతమైన కల్పిత కథలతో ఒక పుస్తకం వ్రాస్తావు.

దీనిని నేను “తనకు తాను కథ చెప్పుకోవడం” గా పిలుచుకునేదాన్ని. ఇది తలలో పదాలతో చెప్పడం కానేకాదు: ఇది ఒక స్వచ్ఛమైన, క్రొత్త ప్రదేశంలోకి వెళ్ళి, అక్కడ ఒక అద్భుతమైన కథను అల్లటం. ఒకవేళ ఈ విధంగా నీకు నువ్వు కథను చెప్పుకోవడం నీకు తెలిసినట్లైతే, అది నిజంగా, అందంగా, నిజంగా సామ రస్యంగా, నిజంగా శక్తివంతంగా వుండి చక్కగా సమన్వయించబడి వుంటే ఈ కథ నీ జీవితంలో నిజమవుతుంది — సరిగ్గా నువ్వు సృష్టించిన రూపంలో కాకపోవచ్చు, కానీ నీవు తయారుచేసిన దాని భౌతిక ప్రకటన కొంచెం ఎక్కువ తక్కువగా మారి నిజమవుతుంది.

బహుశ అది సంవత్సరాలు తీసుకోవచ్చు, కానీ నీ కథ జీవితాన్ని వ్యవస్థీకరించ మొగ్గు చూపుతుంది.

The Mother: Her Miraculous Touch:10

యథేచ్ఛ సమాధిస్థితి

అక్కడ ఇంకో విషయమున్నది (నవ్వుతూ): బాలికగా వున్నప్పుడు కూడ హటాత్తుగా ఒక చర్యకు లేదా ఒక వాక్యానికి లేదా ఏదైనాకానీ, సరిగ్గా మధ్యలో, సమాధిలోకి వెళ్ళేదాన్ని — అది ఏమిటో ఎవ్వరికీ తెలియదు! నేను నిద్రలోకి వెళ్ళానని వాళ్ళంతా భావించేవాళ్ళు! కానీ నేను చైతన్యంగా వున్నాను, ఒక చేయి పైకి లేచి లేదా ఒక పదం మధ్యలో అలా ఉండిపోయేది. అక్కడ ఎవరూ లేరు (శ్రీమాత నవ్వుతూ). అక్కడ బాహ్యంగా ఎవరూ లేరు, కానీ అంతరంలో ఒక తీవ్రత, ఆసక్తికరమైన అనుభవం. నేను చిన్నగా వున్నప్పుడు కూడా అది జరుగుతూ వుండేది.

నాకు ఒకసారి గుర్తుకు వచ్చింది (ఆ సమయంలో నేను పది, పన్నెండు సంవత్సరాల వయసులో వున్నాను), అక్కడ మా తల్లిదండ్రుల ఇంట్లో ఒక పన్నెండుమంది లేదా కొంతమంది వ్యక్తులకు ఒక విందుభోజనం వుంది, అంతా మంచి ఆదివారం ముస్తాబులో వున్నారు — వాళ్ళు ఒకే కుటుంబంకానీ అదే సమయంలో అది ఒక భోజనవేళ, అక్కడ నిర్దిష్ట మర్యాదల క్రమం వుంటుంది. క్లుప్తంగా, ఎవరైనా సరే సరిగ్గా ప్రవర్తించాలి. నేను బల్లకు ఒక అంచున, నా బంధువు తర్వాత వున్నాను. ఇతడు తర్వాతి కాలంలో కొంతకాలం లావోరెకు నిర్వాహకుడుగా వున్నాడు (అతడికి కళాత్మక మేధ వుంది, ఎక్కువ సమర్థతగల యువకుడు). అదిగో అక్కడ మేము ఉన్నాము, నాకు గుర్తు వుంది. అతడి వాతావరణంలో ఆసక్తికరంగా వున్నదానిని ఎక్కువగా నేను గమనిస్తూ వున్నాను (మీకు గుర్తుచేస్తున్నాను, అక్కడ శక్తులు వున్నప్పటికీ, నాకు అతీంద్రియ విషయాల గురించి ఏమీ తెలియదు; ఒకవేళ ఎవరైనా ఆవృతతేజం గురించి మాట్లాడినా అది... ఏదీ నాకు తెలియదు). అతడి వాతావరణంలో ఒక విధమైన సంవేదనను అనుభూతిచెందాను . అప్పుడు ఫోర్క్ నా నోటిలో పెట్టుకుంటూ క్రింద పడేశాను! ఎటువంటి చివాట్లు తిన్నాను! ఎలా ప్రవర్తించాలో తెలియనపుడు నేను ఆ భోజనాల బల్ల దగ్గరకు రాకూడదని చెప్పటం

జరిగింది! (శ్రీమాత పకపకా నవ్వుతూనే వుంది).

The Mother: Conversation with a Disciple, August 5, 1961

అనువాదం: సునీత శేఖర్ (9395327337)

శరీరానికి అతీతంగా విస్తరించుట

... కొంతకాలం క్రితం, సుదీర్ఘకాలం పాటు, చాలాకాలంపాటు, కొన్ని నెలలపాటు, నేను మంచానికి పరిమితం అయ్యాను. అది నాకు చాలా విసుగ్గా అనిపించింది — చూడాలనిపించింది. నేను ఒక చిన్న గదిలో వున్నాను. గదికి అటుచివర ఇంకొక చిన్నగది ఉంది. ఆ చిన్నగదిని ఆనుకుని ఒక వంతెన; ఆ వంతెన ఉద్యానవనం మధ్యలో మెట్లుగా మారి ఒక పెద్ద, సుందరమైన చిత్రశాలకు దారితీసింది, ఉద్యానవనం మధ్యలో నిలబడి ఉన్నాను.

ఆ చిత్రశాలలోకి ప్రవేశించి అక్కడ ఏమి జరుగుతోందో చూడాలని అనిపించింది నాకు, ఎందుకంటే ఒకే గదిలో ఉండి ఉండి చాలా విసుకు కలిగింది. అప్పుడు నేను నిశ్శబ్దంగా, ప్రశాంతంగా కళ్లు మూసుకునినా ఈ అంతఃచేతనను కొంచెం కొంచెం, కొంచెంకొంచెంగా బయటకు పంపుతున్నాను — ఒక నిర్ణీత సమయం ఎంచుకొని ప్రతిదినం నా సాధనను కొనసాగిస్తున్నాను.

మొట్టమొదట నువ్వు నీ ఊహలను వాడతావు కొంతకాలం తరువాత అది వాస్తవం అవుతుంది. అలాగే కొంత కాలం గడిచాక నా దృష్టి కదులుతున్నట్లుగా భౌతిక సంవేదన కలిగింది. నేను దాన్ని అనుసరించి క్రింద అంతస్తుకు చేరుకున్నాను. అక్కడ నేను నాకు తెలియని విషయాలను చూడగలిగాను. ఆ విషయాన్ని తరువాత పరిశీలిస్తాను. సాయంత్రం అయ్యాక నన్ను నేనే ప్రశ్నించుకున్నాను, ఇది ఇలాగే ఉండేదా? అది అలాగే ఉండేదా? అని. కానీ ఈ ప్రతి ఒక్క విషయానికి నెలల తరబడి, మొండిపట్టుదల, సహనంతో కూడిన సాధన అవసరం! నువ్వు ఇంద్రియాలను ఒకదాని తరువాత ఒకటి అధీనంలోకి తీసుకోవాలి. అప్పుడు నువ్వు సూక్ష్మవాస్తవాలను అంటే వాటి రుచి, వాసన మరియు స్పర్శలను గ్రహించగలుగుతావు.

శ్రీమాత: ఆమె అలౌకిక/అద్భుత స్పర్శ: 15

నేను 9 లేదా 10 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు నా స్నేహితులతో కలిసి 'ఫౌంటెన్ బ్లూ'అడవులలో పరుగెడుతున్నాను (ఈ కథను ఎక్కడో చెప్పాను) అడవి చాలా దట్టంగా ఉన్న కారణంచేత ఎక్కువ దూరంలో ఉన్నవాటిని చూడలేక పోతున్నాము. మేము పరిగెడుతున్నాం, వేగం పెంచుకుంటూ, ఆ చోటు అంచుకు చేరిన సంగతిని నేను గమనించలేదు. ఆ మార్గం అంచు/కింది బాటకి పది అడుగుల ఎత్తున ఉంది (అంటే ఒక అంతస్తు కన్నా ఎక్కువ ఎత్తులో), మరియు ఆ దారి రాళ్ళతో వేసారు — క్రొత్తగా రాళ్ళతో తయారుచేసారు. నేను ముందు పరిగెడు తున్నాను, నేను అందరితో పోటీ పడుతున్నాను. మిగతా వారంతా నా వెనుక ఉన్నారు. నేను ఆగలేనంత వేగంగా కదులుతున్నా! గాలిలో తేలిపోతున్నట్లున్నాను. ఇది గుర్తించండి. నాకు అప్పుడు 10 లేదా 11 సంవత్సరాల వయసు ఉంటుంది. అలౌకిక విషయాలను గురించిన భావన లేని వయసు — అలా గాలిలో తేలుతున్నాను. ఏదో శక్తి నాకు సహాయపడుతోందని అనిపించింది. నన్ను ఆ రాళ్ళ మీద భూమి పైన యథాతథంగా నిలబెట్టింది. (అది సంపూర్ణంగా సహజంగా, పూర్తిగా స్వాభావికంగా అనిపించింది, అర్థమయిందా!) ఒక గాయంకానీ, దుమ్ము మరకలుగానీ లేవు. పూర్తిగా చెక్కుచెదరకుండా మెల్లిమెల్లిగా క్రిందకు పడ్డాను. అందరూ పరుగిడుతూ నన్ను చూడటానికి వచ్చారు. "అయ్యో ఏమీ లేదు, నేను బాగానే ఉన్నాను", అని చెప్పాను. నేను అక్కడ పొందిన అనుభూతులు నన్ను వదిలివెళ్ళడం లేదు. ఏదో అతీతశక్తి నన్ను మోసుకువెళ్తున్న అనుభూతి (మెల్లిగా క్రిందకి జారుతున్న భావ సూచన, ఒక ఆకు ఆగి ఆగి క్రిందకి పడుతున్నట్లు) ఇంకా దానికి భౌతిక నిదర్శనం కూడా ఉంది. అది భ్రాంతి మాత్రం కాదు. ఎందుకంటే నేను చాలా సురక్షితంగా ఉన్నాను — ఆ మార్గము రాళ్లతో వేయబడింది (అవి నీకు తెలుసా? ఫ్రాన్సులోని సూదిమొన లుండే రాళ్ళు): ఒక గాయంకానీ దుమ్ముతో కూడిన మరకకానీ లేదు.

అంతరాత్మ ఆ సమయంలో ఎంతో సజీవంగా ఉంది, తన శక్తినంతా కూడదీసుకుని భౌతికప్రపంచంలోని తర్కం తనలో ప్రవేశించకుండా నిరోధించింది — అందుచేత అది నాకు సంపూర్ణంగా స్వాభావికంగా అనిపించింది. నిష్కపటమైన నా భావన

"నాకు ఏ విధమైన ప్రమాదాలు జరగవు" అని తెలిపింది.

కానీ అలా విసరి వేసినట్టుగా! చాలా సమయం వరకు నా మదిలో ఆ స్పృహ నిలిచిపోయింది: ఏదో క్రిందకి జారుతున్నట్టు (ఒక ఆకు జారుతున్నటువంటి సంజ్ఞ) మరి నన్ను సులభంగా ఆ దారి మీద దించింది.

శ్రీమాత: ఒక అనుయాయునితో సంభాషణ, మార్చి 9, 1963

రెక్కల మీద మోసుకొని వెళ్ళటం

ఇంకొక సంఘటన (తక్కువ ఆశ్చర్యకరమైనది) మేముండే యింట్లో ఇంతే పొడవు, వెడల్పు ఉన్న గదిలో కొంతమంది స్నేహితులు వస్తే మేమంతా ఆడు కొంటున్నాం. వాళ్లకి "నృత్యం ఎలా చెయ్యాలో చూపిస్తాను" అని చెప్పా. నేను ఆ గదిలో చాలా దూరంగా ఉండే ఒక మూలకి వెళ్లి వాళ్లతో చెప్పా "ఒక్క అడుగు మధ్యలోకి" వేసి దూకి అలాగే కదలకుండా ఉండిపోయాను (గెంతు వేస్తున్న అనుభూతి కూడా నాకు కలగలేదు, నృత్యం చేస్తున్న అనుభూతి మాత్రమే, మీకు తెలుసా, ఒక బిందువు దగ్గర నృత్యం చేస్తున్నట్టు, నా పాదాల మునివేళ్లమీద నిలబడి అవతల చివరకు చేరుకున్నా — ఇది ఎవ్వరూ ఒంటరిగా చెయ్యేలేరు, ఎంతో నిష్ణాతులు కూడా సాధించలేరు. నేను దుమికిన దూరం అంతవరకు ఉన్న అధికారిక నమోదును అధిగమించింది, ఎందుకంటే ఆ తరువాత ఆశ్రమంలో మేము భౌతిక వ్యాయామం చెయ్యడం మొదలుపెట్టినప్పుడు వారిని అడిగాను అక్కడ అతిదూరంగా ఎవరు గెంతుతారు అని — నాదే అతిపెద్ద దూరం అని చెప్పారు! అదేకాక వాళ్లు ముందుగా పరుగెత్తుకుని వచ్చి దుముకుతారు. నేను పరుగెత్త లేదు. ఒక మూలకు నిలబడి 'హప్' అని దుమికాను, (హప్ అని శబ్దం బయటపడకుండా నాలో నేనే అనుకొన్నాను.). అప్పుడు స్వరున! నా పాదాల మునివేళ్లచివర నిలబడ్డ నేను ఎగిరి అవతలి ప్రక్కకు దిగాను — కచ్చితంగా ఎవరో నన్ను ఎత్తి తీసుకువెళ్లిన భావన. ఇదంతా నాకు 12, 14 సంవత్సరాల వయసులోపే జరిగింది (8 నుంచి 13, 14 సంవత్సరాల వయసులోపు) ఇటువంటి ఎన్నో సంఘటనలు అవి అన్ని కూడా చాలా సహజంగా అనిపించాయి — ఏవో అలౌకిక విషయాలను సాధించినట్లుగా కాక, సంపూర్ణంగా ఇవన్నీ సహజం అన్న భావన కలిగింది నాకు.

నాకు జ్ఞాపకం ఉంది, ఒకసారి బ్వా ది బులాంజన్‌లో పచ్చిక బయళ్లకు ఇనుపకట్లతో

కంచె వేసారు — నేను వాటి మీద నడిచేదానను! నా సోదరునికి ఒక సవాలు విసిరాను (తను నా కన్నా 18 నెలలు పెద్ద. అంతేకాక ఎంతో చక్కని ప్రవర్తన కలిగిన వాడు) "నువ్వు నాలాగ కంచె మీద నడవగలవా" అని అడిగాను. "నన్ను వంటరిగా వదిలేయి" అని సమాధానం చెప్పాడు. అదేమంత ఆసక్తికరమైనది కాదు అని. తనని చూస్తూ ఉండమని చెప్పి నేను సునాయాసంగా వాటిమీద నడవసాగాను. నా జీవితంలో ఎప్పటి నుంచో అలాగే నడుస్తున్న భావన. ఇక్కడా అదే విధమైన వ్యవహారం: నా శరీరం తేలికగా ఉంది.

ఎవరో నడిపిస్తున్నట్లు; ఏదో శక్తి నన్ను పట్టి తీసుకువెళ్తున్నట్లు. ఇప్పుడు ఈ భావన లేదా కదలికను సరిచూస్తే — రెక్కలపై తేలినటువంటి భావన — అదే విధమైన ప్రకంపన.

శ్రీమాత: *తన శిష్యునితో సంభాషణ, మార్చి 9, 1963*

అనువాదం: టి. యస్. రాజకుమారి (9849412227

పదార్థప్రకృతి వాగ్దానం

నేను చిన్నపిల్లగా, (సుమారు 12 సం.ల వయస్సులో) ఉన్నప్పుడు — ఆధ్యాత్మిక విషయాలేవీ నాకు తెలియవు. నా కుటుంబం అంతా, పూర్తిగా, ఐహిక వాతావరణంలో ఉండేవారు. ఒకనాడు కలలో నేను చూశా ఒక స్త్రీని. ఆమె నా వద్దకు వచ్చి చెప్పింది, "ఏది నీకు అవసరమో, అది నీకు లభిస్తుంది, సమృద్ధిగా". అది ప్రకృతి — పదార్థప్రకృతి. దానిని చాలాసార్లు చూశా, తరువాత. అది సత్యం — పరిపూర్ణ సత్యం. (శ్రీమాత నవ్వుతారు, చుట్టూ చూపుతూ) తరువాత థియోన్‌ను కలిశా. అంతా అతడు వివరించాడు. కాని ఆ సమయంలో నాకేమీ తెలియదు. "ఏది నీకు అవసరమో అది నీకు లభిస్తుంది సమృద్ధిగా", అది నిజం! (శ్రీమాత నవ్వుతారు)

అంతేవాసితో శ్రీమాత సంభాషణలు: 3 జూన్, 1970

నేను యవ్వనంలో ఉన్నప్పుడు చాలా పేదగా ఉండేదానిని. ఒక కళాకారిణిగా జనంలో తిరగవలసి వచ్చేది. (కళాకారులకు అలా చేయవలసి వచ్చేది) నాకు బీటలుబారిన లక్కరంగు బూట్లు ఉండేవి. వాటికి రంగు వేసేదానిని, అవి అలా కనపడకుండా. అంత పేదగా ఉండేదానిని. ఒకనాడు చూశా షాపు కిటికీ గుండా —

ఒక ముచ్చటైన పెట్టీకోట్‌ను. దానికి లేసు, రిబ్బన్లు ఉన్నాయి. అది ఫాషన్ ఆ రోజుల్లో. పొడవుగా నేలపై ఈడ్చుకుంటూ వ్రేలాడే స్కర్టుపై పెట్టీకోట్ వేయడం ఫాషన్ ఆ రోజుల్లో. కాని నాకు పెట్టీకోట్ లేదు — అయినా నాకు లెక్క లేదు. ఏమ మాత్రం లక్ష్యం లేదు. కాని ప్రకృతి చెప్పిన మాటను పరీక్షిద్దామనుకున్నా. నేను అనుకున్నా — 'ఆ స్కర్టుకు సరిపడే పెట్టీకోట్ నాకు ఉంటే బాగుండును', అని. నాకు లభించాయి ఐదు, అటువంటివి వచ్చాయి, అవి అన్ని వైపుల నుండి.

నా కెప్పుడూ అలానే జరిగేది. దేనినీ అడిగేదానిని కాదు, కాని, 'ఇది ఉంటే బాగుండును' అని నేననుకుంటే, అవి వచ్చిపడేవి, గుట్టలు గుట్టలుగా.

శ్రీమాత సంభాషణలు, అంతేవాసితో, 22 జూన్ 1958

ఏదీ కాదు అసంభవం

నా జీవితంలో, అనేకానేక అనుభవాలు కల్గాయి – 'అంతా సంభవమే' అని ఋజువు చేసేందుకు. ఉదాహరణకు, నా వయస్సు 22 ఉన్నప్పుడు, ఒక రాత్రి — ఒక స్త్రీ, నేలనుతాకే దుస్తులు ధరించి ఉన్నది. కాని అవి నేలపై నిలిచి లేవు — అప్పటి అనుభవ వివరాలు నాకు గుర్తు లేవు — కాని నేను ఎదిగా పొడవుగా. తెల్లవారాక నా దుస్తులకు నేలకు మధ్య ఒక అంగుళం దూరమున్నది. ఇటువంటి అనేక అనుభవాలు, అనేక మార్లు సరిచూచుకున్నా. వీటిని పునః పునః చేయనవసరం లేకుండా, శరీరానికి నచ్చచెప్పవచ్చు — ఏదీ లేదు అసంభవం, అని దానికి తెల్సు, 'అసంభవం' అనేదాని కేదీ అర్థం లేదని

శ్రీమాత అంతేవాసితో సంభాషణలు, 3 ఫిబ్రవరి, 1968

గుప్తవిద్య — మూలాలు

నా వయస్సు 12 సంవత్సరాలు ఉన్నప్పుడు గుప్తవిద్య అభ్యసించానని, నేను తప్పనిసరిగా చెప్పాలి. అప్పట్లో నాకు భయం లేదు. దేనికీ భయపడేదానిని కాను. మనిషి బయటకుపోతాడు శరీరంనుండి, కాని బంధింపబడి ఉంటాడు శరీరంతో, ఒక సన్నని దారం వంటిదానితో, అది స్పర్శకు తెలియదు. అది తెగితే, అంతా అయిపోతుంది. జీవితం ముగుస్తుంది. అతడు చూస్తాడు, తను ప్రవేశించిన కొత్త ప్రపంచాన్ని. మొదట చూచినపుడు భయంకరంగా ఉంటుంది, గాలిలో యేమీ

ఉండదు, ఏమీ ఉండదు. ఏదో నీలంగా, తెల్లగా కన్పిస్తుంది. ఇంకో వైపు అందంగా, మబ్బులు, సూర్యకిరణాలు కన్పిస్తాయి. అనేక రూపాలు, చిన్న చిన్న రూపాలు, కోర్కెల అవశిష్టాలు గుంపులు గుంపులుగా వుండి లుకలుక లాడతూ ఉంటాయి — అవి ఎప్పుడూ అందంగానే ఉండవు. ఒక్కొక్కప్పుడు చాల అసహ్యంగా ఉంటాయి. నీ పైకి వస్తాయి. భయంకర రూపాలు ధరిస్తాయి. భయపడితే అవి నీ పైకి వస్తాయి — ధైర్యంగా, ఎంతగా వాటిని చూస్తే, అంత తక్కువ భయంకరంగా తయారవుతాయి.

శ్రీమాత, ఆమె అద్భుత స్పర్శ, 13

అద్భుత బంగారు అంగీ (వస్త్రము)

ఈ కాలంలో ప్రతిరోజు రాత్రి ఒకే సమయంలో నేను శరీరం బయటకు వెళ్ళి పనిచేసేదాన్ని. 'ప్రార్థనలు — ధ్యానములు' లో నేను చెప్పినట్లు. రాత్రి ఇల్లంతా సద్దుమణిగి, ప్రశాంతంగా ఉన్నప్పుడు, శరీరం బయటకు వెళ్ళి, అన్ని రకాల అనుభవాలు పొందేదానిని. క్రమంగా నా శరీరం నిద్రలో నడిచేదైంది (అంటే రూపం యొక్క ఎరుక ఎక్కువై, శరీరంతో బంధం దృఢంగా ఉంది). ఇది అలవాటైపోయింది నాకు — నిద్రలో లేవడం, డెస్కు తెరవడం, ఒక పేపరు తీసుకుని పద్యాలు వ్రాయడం అలవాటైంది. అవును —పద్యాలే, కాని నాలో అప్పుడు ఎటువంటి కవి లేడు. (ఆ నిద్ర సాధారణమైనది కాదు) కాని అలా వ్రాసేదాన్ని. ఎరుకతో అన్నీ సొరుగులో పెట్టి, తాళం వేసి, పడకపైకి పోయేదాన్ని.

అంతేవాసితో శ్రీమాత సంభాషణలు, 15 ఆగస్టు, 1961

అనువాదం: యస్. వై. సోమయాజులు (6281730339)

నాకు అప్పుడు పదమూడు సంవత్సరాలు ఉంటాయో, లేదో, ఒక వింత అనుభవం కలుగుతూ ఉండేది. అట్లా సుమారుగా ఒక సంవత్సరం పాటు కొనసాగింది! నిద్రలో నేను నా దేహంనుండి విడిపోయి పైపైకి పోతున్నట్లు అనిపించేది.! ఆ సమయంలో నేను బంగారు (రంగుగల) వస్త్రం ధరించి ఉన్నాను. ఆ వస్త్రం నా కంటే ఎన్నో రెట్లు పెద్దది. నేను ఎంత పైకి పోతే అది అంత పెద్దది అవుతూ వుండేది! పట్టణాన్ని కప్పేటంత విస్తృతం అవు తున్నట్లు అనిపించేది. అప్పుడు ఊళ్ళోని పిల్లా పాపా, బీదా,బిక్కా ఆ వస్త్ర ఛాయలో తలదాచుకోటానికి వచ్చేవారు. వాళ్ళ కష్టాలనూ, నష్టాలనూ నాతో చెప్పుకొని ఉపశమనం పొందేవారు. ఆ వస్త్రం వారందరినీ కప్పివేసేది. దాన్ని తాకగానే వారికి స్వస్థత లభించేది. వారు తిరిగి వెళుతున్నప్పుడు, ఇతోధిక శక్తితో, ఆనందంగా వెళ్ళేవారు.

నాకు కూడా దైనందిక కార్యక్రమాలలోకంటే, రాత్రులందు కలిగే ఈ అనుభూతే గొప్పగా అనిపించేది. ఇంతకంటె ఎక్కువ ఆనందాన్ని ఇచ్చే అనుభూతి, నాకు తెలియదు. మిగతావన్నీ పేలవంగా, నిర్జీవంగా అనిపించేవి. రాత్రులలో కలిగే ఈ అనుభవమే అసలైన జీవితానుభవం అనిపించేది. అప్పు డప్పుడూ నాకు ఒక వయసుమీరిన వ్యక్తి కూడా కనిపించేవాడు. నాకు ఎడమ పక్కన మౌనంగా నిలుచొని ఉండేవాడు. కారుణ్యపు చూపులతో నన్ను చూస్తూ ఉండేవాడు. చిక్కని ఊదారంగు దుస్తుల్లో వుండి పరిపూర్ణత్వానికి ప్రతీకగా కనిపించేవాడు. ఆయనే "ఏసుక్రీస్తు" అని నేను క్రమంగా గ్రహించాను.

CWM 1:81

తత్వమసి (అంతా నీవే)

నాకు పదకొండు, పన్నెండు సంవత్సరాల వయసులోమా అమ్మగారు ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నారు. అది ఒక అడవికి సరిహద్దుల్లో ఉండేది. అందువలన మేము తరచు పట్టణానికి వెళ్ళవలసిన అవసరం అంతగా వచ్చేది కాదు. నేను మాత్రం సమయం దొరికినప్పుడల్లా అడవికి వెళ్ళి ఒక చోట ఏకాంతంగా కూర్చునేదాన్ని. అంతా పగటి కలలా అనిపించేది. అప్పుడప్పుడు కొన్ని ఉడుతలు, పక్షులు, లేళ్ళు నాకేసి తేరి చూస్తూ వుండేవి. (శ్రీమాత కన్నులు పెద్దవి చేసి చూపిస్తారు.) ఆ అనుభవం ఎంత బాగా వుండేదో! నేను కళ్ళు తెరచి చూచేసరికి అవి అక్కడనించి పారిపోయేవి!

ఈ మధుర స్మృతులే నాకు తరువాత కూడా జ్ఞప్తికి వచ్చేవి. నాకు ఇరవై సంవత్సరాలు వచ్చిన తరువాత థియోను మహాశయుని కలసుకొని (అంటే దాదాపు 10 సంవత్సరాలు తరువాత) వీటిని గురించి తెలుసుకున్నాను. అప్పుడు నాకు అర్థమైంది. శ్రీమతి థియోన్ కూడా చెప్పారు. "నీవు 'తత్'వి అని నాకు తెలుసు. 'తత్' ముద్ర నీపై కచ్చితంగా ఉంది."

ఈ విషయమై నేను తీవ్రంగా ఆలోచించి ఒక నిర్ధారణకు వచ్చాను. నా ఈ అనుభవాలన్నీ సూచించేది ఒక్కటే: చుట్టూ కంటికి కనుపించని వారెందరో నా కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. (శ్రీమాత చిరునవ్వుతో చెప్తారు).

తమాషా ఏమిటంటే, ఆ అనుభవం మానసికమైనది కాదు. అది నాకు అసలే తెలియదు. అప్పటికి నాకు ధ్యానం అంటే కూడా తెలియదు. నాకు ఆ విషయాలపై ఏ అనుభవమూ లేదు. అసలు ఆ విషయాలను మా తల్లిగారు నా దగ్గరకు కూడా రానిచ్చేవారు కాదు. వాటి వలన నాకు పిచ్చికూడా ఎక్కుతుందని హెచ్చరించేవారు కూడా!

శ్రీమాత శిష్యునితో సంభాషణలు, 9 మార్చి, 1963

అనువాదం: కె. ఆర్.యల్. నరసింహారావు (9848848291)

ప్రతి విషయంలో గొప్ప కళ వుంది

శ్రీమాత స్వభావం ఒకింత సంకోచించే స్వభావం. వాస్తవానికి ఆమెకు వ్యక్తిగత సామర్థ్యంపై అంత నమ్మకం లేదు. (అవసరమొస్తే దేనినైనా సాధించే సామర్థ్య మున్నప్పటికి) 20 లేక 21 సంవత్సరాల వరకు నేను అతి తక్కువగా మాట్లాడె 'దానను. ఉపన్యాసంలా వుండేది కాదు. సంభాషణల్లో పాల్గొనేదానను కాను. చెప్పింది విని అతి తక్కువగా మాట్లాడేదానని. అప్పుడు పారిస్‌లో వుండే అబ్దుల్ బాహాతో పరిచయ మేర్పడింది. ఒక విధమైన సన్నిహితత్వం మా మధ్య పెరిగింది. నాకు అతని ఉపన్యాసాలపై ఆసక్తి కాబట్టి అతని సమావేశాలకు వెళుతుండేదానను. ఒక రోజు అతని గదిలో వున్నప్పుడు అతడు నాతో "నాకు సుస్తీగా వుంది. నేను మాట్లాడలేను. నా కోసం నీవు వెళ్ళి మాట్లాడు" అని అన్నాడు. "నేనా! నేను మాట్లాడలేను," అని చెప్పాను. "నీవు చెప్పదలచుకున్నది దానంతటదే వస్తుంది," అని బదులిచ్చాడు. అతడు చెప్పినట్లే చేశాను. అక్కడ 30 మంది లేక 40 మంది వున్నారు. నేను వెళ్ళి వారి మధ్యన కూర్చున్నా. అకస్మాత్తుగా మాట్లాడటం ఆరంభించాను. వారితో అర్థగంట సేపు మాట్లాడాను. (వారికి ఏమి చెప్పింది తెలియదు) మాట్లాడిన తర్వాత ప్రతి ఒకరు సంతృప్తిచెందారు. అబ్దుల్ బాహాను చూడటానికి వెళ్ళినపుడు అతడు నాతో "అద్భుతంగా మాట్లాడావు," అని అన్నాడు. "నేను మాట్లాడలేదు," అని అన్నా. ఈ రోజు మండి (అతని చమత్కారం నాకు వచ్చిందని మీకు తెలుసు). ప్రశాంతంగా కూర్చునేదానను. ప్రతిదీ దానంతటదే వచ్చేది — ముఖ్యంగా అహంకారం లేకుండా చేసుకోవాలి. అలా చేసుకుంటే సర్వం గొప్ప కళామయంగా భాసిస్తుంది. మీరు చేసేదాంట్లో అది ద్యోతకమవుతుంది. చిత్రకళగాని (చిత్రకళ, శిల్పకళ, వాస్తువిద్య, సంగీతం) మరేదైనాగాని నీవు నీ అహంకారాన్ని వదలి నీ యంత నీవు అజ్ఞానంనుండి బయటపడగలిగితే ఆ జ్ఞానం నీకు అవగతమవుతుంది. ఇతరులు చెప్పవలసిన పని లేదు. ఆ వస్త్వాత్మయే నిన్ను ఉపయోగించుకుంటుంది.

శ్రీమాత: శిష్యునితో సంభాషణ, ఫిబ్రవరి 18, 1987

అనువాదం: శ్రీ అకుల కృష్ణ



దైవం మానవత అవతారం ఎత్తి మానవ స్వభావం పొంది దైవమార్గంలో మానవులకు మార్గాన్ని చూపుతుంది. దివ్యాత్మ వ్యక్తీకరణ జరుగుతుంది. దివ్యచైతన్యాభివృద్ధి చెందుతుంది. మానవుడు దైవంగా మారటం కాదది.

*

అమ్మా! నీవు చిన్నతనంలో వున్నప్పుడు నీవు దివ్యాత్మ సంభూతురాలవని తెలుసునా?

నాకు ఆ ఎరుక వుండేది. శ్రీమాత

అనువాదం: శ్రీ అకుల కృష్ణ (9989251895)

మతసంబంధమైన భావన లేదు

నాకు మతసంబంధమైన భావన ఎన్నడూ, ఎన్నడూ లేదు — నీకు తెలుసా, జనులు ఈ విధంగా పిలిచేటటువంటింది... ప్రత్యేకించి ఐరోపాలో వాళ్ళకి మతం అంటే ఉన్న భావనలాంటిది. దానిని నేను భక్తిపూర్వక భయం, ఒక రకమైన భయభ్రాంతి అంటాను. ఇది నా కెప్పుడూ నవ్వు తెప్పిస్తుంది! కాని నేనెల్లప్పుడూ వాటి వెనకనున్న వాటి అనుభూతి పొందుతూ ఉండేదానిని, వాటి వెనుక హాజరై ఉండేవాటిని.

ఒకసారి నేను ఒక చర్చిలోకి వెళ్ళడం నాకు గుర్తుకు వస్తున్నది, నా కది చాలా అందంగా కనపడింది. అది ఏ ఉత్సవం లేక వేడుక రోజూ కాదు, కనుక అదంతా ఖాళీగా ఉంది. అక్కడ ప్రార్థన చేస్తూ కేవలం ఒకరిద్దరు మాత్రమే ఉన్నారు. నేను లోపలికి వెళ్ళి మంటపానికి కొద్దిగా పక్కగా కూర్చున్నాను. ఒక రెవరో ప్రార్థన చేస్తున్నారు, వారెవరోకాని చాలా దుస్థితిలో ఉండి ఉంటారు — ఆమె ఏడుస్తూ ప్రార్థిస్తున్నది. అక్కడ ఒక విగ్రహం ఉంది, నా కది ఎవరిదో కూడా తెలియదు: క్రీస్తు లేక మేరీమాత లేక ఒక మహాత్ముడు (సెయింట్) — నాకేమాత్రమూ తెలియదు. అప్పుడు ఓహ్, హఠాత్తుగా, ఆ విగ్రహం ఉన్నచోట, ఒక బ్రహ్మాండమైన సాలీడును చూశాను.... పులికోచ సాలీడు లాంటిది (ఐరోపాలో కనపడే విషపు సాలీడు), తెలుస్తున్నదా, చాలా పెద్దది (సంజ్ఞ)! అది మంటపం గోడ మొత్తాన్ని ఆక్రమించుకుని, అక్కడికి వచ్చిన జనులందరి ప్రాణశక్తి నంతటిని మింగేయడానికి నిరీక్షిస్తున్నది. అది హృదయవిదారకం... నాలో నేను అనుకున్నాను, 'అయ్యో, ఈ జనులు...' అక్కడ ఈ దీనస్థితిలో ఉన్న స్త్రీ, తాను స్వాంతన కోసం వచ్చింది; అక్కడ ప్రార్థిస్తూ, రోదిస్తూ, స్వాంతన దొరుకుతుందనే ఆశతో ఉంది; కనీసం కనికరం కలిగిన ఒక చైతన్యాన్ని చేరడానికి బదులుగా, ఆమె వేడుకోలు ఈ క్రూరరాక్షసికి ఆహారాన్నిస్తున్నాయి!

The Mother: Conversation with a Disciple, April 29, 1961

దేవుడంటే ఏమిటి?

...నన్ను ఒకానొకరు అడిగారు, "దేవుడంటే ఏమిటి?" దానికి నేను సమాధాన మిచ్చాను'

"మనిషిని మించివుండి మనిషిని శాసించే సమస్తమునకూ, అతడు తెలుసుకోలేని సమస్తమునకూ, కాని తాను దానిమీదే ఆధారపడి ఉన్నదానికి పెట్టుకున్న పేరు." "అతడిని అధిగమించే సమస్తమునకూ" అని అనటానికి బదులుగా మనం ఇలా చెప్పవచ్చు, "అతడిని అధిగమించేది ఏదైతే ఉందో అది", కారణం మేధోపరంగా "సమస్తమునకూ" అనేది వివాదాస్పదం. నా ఉద్దేశంలో "అదేదో" అనేది అనిర్వచనీయమైనది, వివరించడానికి అతీతమైనదేదో అది — మనిషి ఎల్లప్పుడూ ఆ యేదోతోనే శాసించబడుతున్న అనుభూతి కలిగి ఉంటున్నాడు. అది అతడు అర్థం చేసుకోవడానికి సాధ్యమైనదాని కంతటికీ అత్యుత్తమమైనది, అతడిని శాసించేది. అప్పుడు మతాలు దానికొక పేరుపెట్టాయి; మనిషి దానిని 'దేవుడు' అని అన్నాడు. ఫ్రెంచిభాషలో 'దియు' అంటారు, ఆంగ్లంలో 'గాడ్', మరొక భాషలో మరొక విధంగా అనటం జరుగుతుంది, కాని ఏ విధంగానైనా అంతా ఒకటే.

నేను కావాలనే ఏ నిర్వచనాన్ని ఇవ్వడం లేదు. కారణం, నా జీవితకాలంలో అనుభవం ప్రకారం అది కేవలం ఒక పదం మాత్రమే, ఆ పదం వెనుక ప్రజలు చాలా అవాంఛనీయమైన విషయాలను పెట్టూ ఉంటారు.... దేవుని గురించి వారి భావన, తాను "ఒక్కడే, కేవలం ఒక్కడు మాత్రమే" అని ప్రకటించేవాడు. వారు అంటున్నట్లుగా: "దేవుడు ఒక్కడే, కేవలం ఒక్కడే". కాని వారు, అనటోల్ ఫ్రాన్స్ (ఫ్రెంచి గ్రంథకర్త) వ్రాసినట్లుగా (బహుశా అది 'ది రివోల్ట్ ఆఫ్ ఏంజెల్స్' లో అనుకుంటా, ఈ విధంగా అంటారు: ఆ దేవుడు తాను ఒక్కడుగా, కేవలం తాను ఒక్కడుగానే, పూర్తిగా ఏకాంతంగా మాత్రమే ఉండాలనుకునేవాడు. ఆ భావనే, చెప్పాలంటే, నా చిన్నతనంలో, నన్ను పూర్తిగా నాస్తికురాలిగా చేసింది; నేను ఒక అస్తిత్వం ఉన్నదనేదానిని ఆమోదించటాన్ని వ్యతిరేకించేదానిని, అతడెవరైనాగాని, ఎవరైతే తనను తాను ఒక్కడుగా, కేవలం ఒక్కడుగా, సర్వశక్తిమంతుడైనవాడుగా ప్రకటించుకొంటాడో అతడిని. వాస్తవంలో అతడు ఒక్కటే, కేవలం ఒక్కటే, సర్వశక్తిమంతుడే అయినా కూడా (నవ్వు), అతడికి ఆ విధంగా ప్రకటించే హక్కు లేదు! నా మనస్సులో అప్పుడు ఆ విధంగా ఉండేది. ప్రతి ఒక్క మతంలోను, ఏ విధంగా ఈ సమస్యతో వ్యవహారం నడిపారనే విషయం మీద నేను ఒక గంటసేపు మాట్లాడగలను.

ఏదైనాగాని, నేను అత్యంత నిష్పక్షపాతమైన నిర్వచనంగా అనిపించినదానిని ఇచ్చాను. "దైవం అంటే ఏమిటి?" అనేదానికి ఇతర రోజులలో ఇచ్చిన విధంగానే,

నేను ఆ 'తత్' ను గురించిన అనుభూతిని ఇవ్వాలని ప్రయత్నించాను. ఇక్కడ నేను ఆ పదాన్ని వినియోగించడానికి వ్యతిరేకంగా పోరాడాలనుకున్నాను, నా ఉద్దేశంలో అది, నిస్సారమైనదే కాకుండా, ప్రమాదకరమైనది కూడాను.

The Mother: Conversation with a Disciple, June 7, 1967

సంగీతం ద్వారా జనించిన ఆకాంక్ష

పారిస్‌లోని యూదుల దేవాలయాలలో ఎంత మధురమైన సంగీతం ఉంటుందో; ఓహ్, అద్భుతం ఆ మధురమైన సంగీతం! నాకు కలిగిన అనుభవాలలో మొట్టమొదటిది ఒక దేవాలయంలో కలిగింది. అది ఒక వివాహ సందర్భం, సంగీతం అద్భుతంగా ఉంది — సెయింట్-శాన్స్‌ది; తరువాత నాకు తెలిసింది; ఆర్గాన్ సంగీతం, పారిస్‌లో ఉన్న అత్యుత్తమ ఆర్గాన్‌లలో రెండవది – అద్భుతం!, అప్పుడు నాకు 14 ఏళ్ళుంటాయి. నేను మా అమ్మతో గాలరీల్లో పైన కూర్చున్నాను, అప్పుడు ఈ ఆర్గాన్ సంగీతం వాయించబడింది. అక్కడ కొన్ని సీసపు-గాజు కిటికీ లున్నాయి — తెల్లగా, ఎటువంటి నమూనాలు లేనివి. నేను వాటిలోని ఒక కిటికీలోనుంచి దృష్టి సారిస్తున్నాను, సంగీతంలో ఎంతో ఎత్తుకు కొనిపోబడిన అనుభూతి, అప్పుడు హఠాత్తుగా ఆ కిటికీలోనుంచి ఒక కాంతి మెరుపులాగా వచ్చింది, సరిగ్గా మెరుపులాగ ప్రవేశించింది. నేను కళ్ళు తెరుచుకునే ఉన్నాను — అది ఆ విధంగా ప్రవేశించింది (సంజ్ఞ), అప్పుడు నేను — నాకు నేను ఎంతో విశాలంగా, సమస్తమూ — శక్తిమంతమయిన అనుభూతి పొందాను.... ఆ అనుభూతి చాలా రోజులుంది.

సహజంగానే, మా అమ్మ పూర్తి భౌతికవాది, నా అదృష్టం, ఆమెతో అదృశ్య విషయాల గురించి మాట్లాడటం అసాధ్యం — వాటిని ఆమె మతిభ్రమించినదానికి నిదర్శనంగా తీసుకునేది. స్పృశించి, దర్శించితేనే తప్ప తక్కినవి ఆమెకు లెక్కలోకి రావు. కాని అది ఒక దివ్యానుగ్రహం — నాకు చెప్పటానికి ఏ అవకాశమూ లేదు. నా అనుభవాన్ని నేను నాలోనే ఉంచుకున్నాను. కాని అది నా మొట్టమొదటి సంపర్కం.... తరువాత నాకు తెలిసిన విషయం అది గతకాలంనాటి అస్తిత్వం, సంగీతం ద్వారా ఉద్భవించిన ఆకాంక్షతో అది తిరిగి నాలోకి వచ్చి చేరింది.

కాని నేను చర్చిలలో అరుదుగా అనుభవం పొందేదానిని. పైగా దానికి వ్యతిరేకంగా: స్వాంతన, దివ్యకారుణ్యం పొందటానికి చేసే మానవప్రయత్నం....

అత్యంతదుష్ట చేతులలో పడుతున్నందుకు నాకు తరచుగా బాధానుభవమే కలిగేది.

నేను పొందిన అనుభవాలలో ఒక అత్యంత భయంకరమైన అనుభవం నాకు వెనిస్‌లో కలిగింది. (అక్కడి ప్రార్థానాలయాలు ఎంతో సుందరమైనవి – వైభవోపేతం!) నాకు గుర్తుంది, నేను చిత్రలేఖనం చేస్తున్నాను – వారు నన్ను ఒక మూల కూర్చుని చిత్రలేఖనంచేయడానికి అనుమతి నిచ్చారు – దానికి దగ్గరలోనే – పాపాలను ఒప్పుకొనే స్థలం. అక్కడ దుస్థితిలో ఉన్న ఒక అభాగ్యస్త్రీ మోకాళ్ళ మీద వంగి ఉంది – ఎంతో భయంకరమైన పాపభావనతో! ఎంత దయనీయస్థితి! ఆమె గుండెలు పగిలేలా ఏడ్చింది. అప్పుడే మతగురువు రావడాన్ని నేను చూశాను, ఓహ్, ఒక భయంకర స్వరూపం, జాతిలోని భయంకర స్వరూపం! అతడు లోనికి వెళ్ళాడు; అతడు ఒక ఇనుపకడ్డీలాగ ఉన్నాడు. అక్కడేమో ఈ అభాగ్యస్త్రీ వెక్కివెక్కి ఏడుస్తున్నది; అవతలి వైపున గొంతుక, కఠినంగా, కరకుగా వుంది.... నన్ను నేను ఏమాత్రం నిగ్రహించుకోలేకపోయాను.

The Mother: Conversation with a Disciple, April 29, 1961

అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ (9441813100)

నిరంతర దైవసాన్నిధ్యం

చాలా పరస్పర విరుద్ధమైన అనుభవాలున్నాయి నాకు: నా చిన్నతనం నుండి ఒక్కటి నిరవధికంగా కొనసాగుతూనే వచ్చింది. (నేను దానిని పరికిస్తున్నకొద్దీ అది మరింతగా అవిచ్ఛన్న మైనదిగా కన్పిస్తున్నది),అదే దైవసన్నిధి. తన బాహ్యజీవితంలో ఎవరో 'భగవంతుడు' అన్నారు, దాన్ని? ఏమిటీ మతిలేని మాట భగవంతుడు ఉని కిలో లేడు! అనేదాన్ని. అర్థమైందా, పరిస్థితి అలాంటిది.

అంత అవిచ్ఛన్నంగా, అంత శక్తిమంతంగా, ఎటువంటి గడ్డు పరిస్థితినైనా యెదిరించి, ప్రతిదానినీ యెదిరించి, యీ దివ్యసన్నిధి అనుభవాన్ని నిలుపుకొని వుండడం యెంత అద్భుతం, యెంత అద్భుతం. నా బాహ్యచేతనలో, దాన్నంతా వ్యతిరేకించే వ్యతిరేకత వుంది. తరువాత కూడా "సరే, భగవంతుడనే వాడుంటే నిజంగా ఆతడొక దుష్టుడై వుంటాడు! మన యీ సృష్టికర్తతో నాకేం పని లేదు, ఆతడొక హృదయం లేనివాడు.... ప్రసన్న వదనంతో స్వర్గంలో కూచొని సృష్టి చేస్తూ తనలో తాను మురిసిపోతూ, దానిని గమనిస్తూ "చూసావా యెంత బాగా

చేసానో" అనే భావనకు "అలాగా, అయితే ఆ బృహదాకారం గల జంతువుతో నాకేం పని లేదు" అని చెప్తాను.

మదర్: శిష్యునితో సంభాషణలు, ఏప్రిల్ 29, 1961

దైవంతో అవిచ్ఛిన్న, సచేతన యేకత్వం

దీన్ని మీకీ రోజు చెప్తున్నాను. తనకు 18 సంవత్సరాల వయస్సు అని చెప్పిన ఒకరికి చెప్పిన విషయం. 18, 20 సంవత్సరాల వయస్సు మధ్య, యెవరి సహాయమూ లేకుండా పుస్తకాల సహాయం కూడా లేకుండా నా ఒక్కదానినే దైవంతో సదా, సచేతన యేకత్వాన్ని పొందాను. తరువాత కొద్దికాలానికి వివేకానందుని 'రాజయోగం' చదవడం తటస్థించినపుడు, యెవరో ఒకరు నాకు జరిగినదానిని కొంత వివరించగలిగిన వారున్నారనేదే యెంతో అద్భుత మనిపించింది! నేను సాక్షాత్కారింప జేసుకొనడానికి సంవత్సరాలు పట్టేదాన్ని కొద్ది నెలల్లోనే సాధ్యపడేందుకది సహాయం చేసింది.

యూరపు వచ్చిన భారతీయుడి నొకనిని నేను (బహుశా, నాకు 20 లేక 21 సంవత్సరా లుంటాయప్పుడు) కలుసుకొన్నాను, అతడు నాకు 'గీత' ను గురించి చెప్పాడు. 'గీత' కు సంబంధించిన ఫ్రెంచి అనువాద గ్రంథం (ఆ అనువాద మేమంత బాగా లేదు అని చెప్పక తప్పదు) యిచ్చి చదువమన్నాడు. దాని కీలకం ఒకటి చెప్పాడు (అది అతనిది, అతడు చెప్పిన కీలకం). "అంతర్యామి భగవంతుని ప్రతీకగా కృష్ణుని యెరుగుతూ గీతను చదువండి" అని చెప్పాడు! "ఆ జ్ఞానంతో దానిని చదవండి. — కృష్ణుడు అంతర్యామియైన భగవంతుని ప్రతినిధి అనే జ్ఞానంతో గీతను చదవండి" అన్నాడు. అంతే, ఒక్క నెలలోనే సమస్తం చక్కబడింది!

నేనది కనుగొని వెంటనే — ఎవరూ నాకు చెప్పలేదు, ఒక అనుభవం ద్వారా కనుగొన్నాను — నాలో నేను ఆవిష్కరించుకొనవలసినదేదో వున్నదని కనుగొనిన వెంటనే, అదే నాకు ప్రపంచంలో అత్యంత ప్రధాన విషయంగా అయ్యింది. ప్రతి యితరమైనదానికన్న అదే ముందు సాధించుకోవలసినదైంది!

అదీ గాక "ఫలానా విధంగా నీవు చేసినట్లైతే, నీ మార్గాన్ని కనుగొంటావు" అని

ఆధారం చూపించగల ఒక పుస్తకంగాని, ఒక వ్యక్తిగాని తటస్థపడితే, దానిలోనికి తుఫానులా విరుచుకుపడేదాన్ని... నన్నేదీ ఆపలేకపోయేది.

మదర్: ఒక శిష్యునితో సంభాషణలు, ఆగస్టు 25, 1954

పరిపూర్ణ వినమ్రత

వినమ్రత, ఒక పరిపూర్ణ వినమ్రత, సమస్త సాక్షాత్కారానికీ కావలసిన పరిస్థితి. మనస్సుకు దానిమీద దానికెంతో నమ్మకం. తనకంతా తెలుసునని, అంతా అర్థమైపోయిందనీ అనుకొంటుంది. దానికి ఉదాత్తమమైనదిగా కన్పించే దానిపై అది ఆదర్శపరంగా అసలెప్పుడైనా పనిచేసేటప్పుడు అది మరింత పొగరుబోతుగా, మరింత మొండిగా తయారవుతుంది. దాని ఉదాత్త భావం, దాని గొప్ప నిస్వార్థ లేక యితర ఆదర్శాల కావల యింకా ఉన్నతమైనదేదో వుండి వుండవచ్చునని చూచేందుకు దానిని ఒప్పించడం దాదాపు అసాధ్యం. దానికి తగిన యేకైక చికిత్స వినమ్రత. తాను సృజించిన జీవులను కించపరచే, తన ముందు మోకాళ్ళపై వంగి వుండగా చూడాలని, కొన్ని మతాలు భావించే వినమ్రతను గురించి కాదు నేను చెప్తున్నది.

నా చిన్నతనంలో యిటువంటి వినమ్రతపై తిరగబడ్డాను. తన జీవులను కించపరచాలనుకొనే భగవంతుడిని నమ్మడానికి నేను తిరస్కరించాను. నా అర్థం అటువంటి వినమ్రత కాదు. తనకేం తెలియదని, తాను తెలవియనివాడనని, మన కిప్పుడు అత్యంత సత్యమైనదని, అత్యంత ఉదాత్తమైనదని లేక అనాసక్తికరమైనదేదో వుండి వుండవచ్చుననేదాన్ని గుర్తించే వినమ్రత. తనను నిరంతరం సర్వేశ్వరునికి నివేదించుకొనడంలో, ఆతని ముందు సమస్తాన్నీ ఉంచడంలో యధార్థమైన వినమ్రత ఉంది. నా మీదేదైనా దెబ్బ పడినప్పుడు (సాధనలో అలా కొన్ని దెబ్బలు పడ్డాయి) నన్ను నేను ఆయన ముందు పడవేసుకొని, "సర్వేశ్వరా! నీ వున్నావు" అని చెప్పడం అప్రయత్నంగా తక్షణం జరిగే ప్రతిచర్య. ఇటువంటి వినమ్రత లేకుండా, నేనెప్పుడూ యేదీ సాధించుకో గలిగేదాన్ని కాదు. నేను 'నేను' అని చెప్పడం నన్ను నేను బాగా అర్థం అయ్యేటట్లు చేసుకొనడానికే, కాని వాస్తవంగా 'నేను' అంటే అర్థం, యీ దేహం ద్వారా, అతని ఉపకరణం అయిన ఆ సర్వేశ్వరుడే. ఈ విధమైన విన

ప్రమతలో నివసించడ మారంభించినపుడు, దానర్థం నీవు సిద్ధికి దగ్గరౌతున్నావన్న మాట. అది షరతు, ఆరంభ బిందువు.

మదర్: ఒక శిష్యునితో సంభాషణ, డిశెంబరు 21, 1957

అనువాదం: కె. వి. రావు (9849929254)

మనిషిలో దైవజ్వాల

ఆకాంక్ష ఎప్పుడూ చైత్యపురుషునికి చెందిన ఒక ప్రకటనం. ఈ భాగం మన లోపలి దివ్య కేంద్రం చుట్టూ వ్యవస్థీకృతమయ్యే మనలోని ఒక అంతర్భాగం! మన అంతరంగ లోతుల్లో వెలిగే ఒక చిన్నజ్వాల. చూడు! ఈ దైవజ్వాల ప్రతి మనిషి లోపలా నెలకొని వుండి కొంచెం కొంచెంగా అన్ని జన్మల్లో కర్మల వగైరా ఫలితంగా ప్రయాణిస్తూ ఉండగా దాని చుట్టూతా ఒక దైవిక వ్యక్తిత్వం రూపుదిద్దుకొంటుంది. దానిని థియోన్ 'అంతరాత్మిక అస్తిత్వం' అని పిలిచారు. ఈ అంతరాత్మిక అస్తిత్వం పూర్తి స్థాయిలో ఎదిగిన తరువాత అది ఒక రకంగా దైహిక లేదా ఒక వైయక్తికస్థాయి నందుకొన్న అంతరాత్మకు ఒక పొరగా అవుతుంది. ఈ అంతరాత్మ పరమేశ్వరుని లోని ఒక అంశం, వ్యక్తిగతరూపంగా వున్న పరమాత్మ ఈ జీవుడు ఒకే ఒక పరమాత్మ వున్నాడు గనుక వేలాది వైయక్తిక రూపాలుగా వ్యక్తమయ్యే ఒకే ఒక జీవుడున్నాడు. ఒక చిన్న నిప్పురవ్వగా (విస్ఫులింగం) మొదలవుతాడు. ఇతడు నిర్వికారుడు, నిత్యుడు, అనంతుడు కూడా. (ఒక పార్శ్వంలో కాకుండా సంభావ్యతల్లో అనంతమైన వాడు) జన్మలలో ఏదైతే గ్రహించబడిందో ఏదైతే దివ్యప్రభావానికి లోనయ్యిందో అదంతా వికాసోన్ముఖంగా జీవాత్మ చుట్టూతా వ్యవస్థీకృతమౌతుంది, ఘనీభవిస్తుంది. తద్వారా అది ఇంకా యింకా సచేతనమై మరింత సమర్థవంతమౌతుంది. ఆఖరికి పూర్తిగా సచేతన ప్రత్యేక వ్యక్తిత్వం కలిగిన జీవిగా మారి తనకు తానపధితిగా కేవలం పరాత్పరుని సంకల్పానుసారం మాత్రమే పనిచేస్తుంది. అంటే అతడు, వ్యక్తిరూపుడైన పరమేశ్వరునిగా చెప్పవచ్చు. దీనినే మనం 'చైత్యపురుషుడు' అని పిలుస్తాము.

చెప్పాలంటే సాధారణంగా యోగసాధన చేసేవారు పూర్తిగా వికసించి దైవకార్యం చేయడానికి మరల జన్మ తీసుకొన్న స్వతంత్ర చైత్యపురుషునిగా గాని లేదా తన

కడపటి జన్మలో తన అభివృద్ధిని పరిపూర్ణం చేసుకోవడానికి ఆత్మోపలబ్ధిని పొందడానికి అవతరిస్తుంది.

మనిషిలో ఆకాంక్షించేది యిదే, ఈ అంతరాత్మిక జీవికే పరమాత్మతో సంబంధ ముండేది. కాబట్టి "నీ లోని చైత్యపురుషుని ఎరుకను కల్గి వుండు" అని నీకు చెప్పేది బాహ్యప్రకృతిచే రూపుదిద్దబడిన అస్తిత్వం దివ్యసన్నిధితో చైత్యపురుషుని ద్వారా సంపర్కం యేర్పరచుకోవడానికే. అప్పుడు ఆ అంతరాత్మిక జీవి మొత్తం అస్తిత్వాన్నంతా స్వాధీనం చేసుకొంటుంది. నిజానికి ఇదే మనిషికి ఆంతరిక మార్గ దర్శి... నా చిన్నతనంలో ఈ 'వ్యక్తి' (నిజానికి ఒక వ్యక్తిగా కాదు, ఒక నిర్దిష్టచేతన, సంకల్పాల వ్యక్తీకరణ) వాస్తవానికి అంతరాత్మిక సన్నిధి. అక్కడ ఏదో మొత్తానికి వెనుకగా వుండి వున్నది. అది ప్రత్యేకమైన వ్యవహారం. నాలో ఏది జరిగిందో అదే ఎవరిలో అయితే అంతరాత్మిక జీవి ఉద్దేశ్యపూర్వకంగా దిగివచ్చిందో వారందరిలోనూ జరుగుతుంది. ఈ అంతరాత్మిక జీవి నీ జీవితానికి దిశానిర్దేశం చేయగలదు. దీనిని స్వేచ్ఛగా పనిచేయనిస్తే నీకు కావలసిన అన్ని పరిస్థితుల్ని సమకూర్చి పెట్ట గలదు. నిజంగా ఇది అద్భుతం. నా విషయంలో మాత్రమే కాదు, వాళ్ళలోని చైత్యపురుషుని ఎరిగిన వారందరి విషయంలోనూ నేనిది చూచాను. ఆ సమకూర్చబడేది నీ వ్యక్తిగత అహంకారిక సంతృప్తి కోసం కాక, నీ చరమ వికాసం సత్యసాక్షాత్కారం కోసమనే దృష్టితో జరుగుతుంది. జీవితంలో అన్ని పరిస్థితులు, ఆఖరికి ఎంతో దురదృష్టకరమైన వని నీవు పిలిచే పరిస్థితులన్నీ కూడా ఎంత వేగంగా నీ వెక్కడికి చేరుకోవలసి వుందో, అక్కడికి సాధ్యమైనంత వేగంగా నిన్ను నడుపుకు పోగలవు.

శ్రీమాత ఒక శిష్యునితో జరిపిన సంభాషణ, జూలై 25, 1962

జన్మతః స్వేచ్ఛ గలది

పదార్థ అతిమానసీకరణం అన్నది ఇక్కడ ప్రశ్న. చేతన అన్నది అసలు విషయం కాదు. ఆ రకమైన అనుభవాన్ని పొందినవారంతా వారి మానసికస్థాయిలోనే పొందారు. అది చాలా సులభం. మానసికంగా అహంకారకల్పిత హద్దుల్ని చెరిపేసుకొంటూ లయాత్మిక సంభూతిని అనిర్దిష్టమైన విస్తృతిలో అనుసరంచడం చాలా తేలిక. ప్రాణికంగా... నా గదిలోకి నేను మళ్ళీ ఉపసంహరించుకొన్న కొద్ది నెలల తరువాత ప్రాణికస్తరంలో నేనొక అనుభవాన్ని పొందాను. అది నిజంగా అద్భుతం, అమోఘం.

కానీ అక్కడ ఆ అనుభవాన్ని పొందాలంటే మనస్సు ఒక మార్పును ఎదుర్కొని తీరాలి. మనం ఆ సమయంలో పూర్తి తాదాత్మ్యస్థితిలో వుండితీరాలి. ఎట్టి మినహాయింపు లేకుండా, తగినంత పటిష్టమైన మానసికపునాదిని సంసిద్ధపర్చకపోతే ఎలాంటి వైయక్తిక ప్రాణిక పురుషుడైనా మిక్కిలి భయంకరమైన దాడిని ఎదుర్కోవలసి వస్తుంది. ఒక మంచి చిన్న అనుభవాన్ని పొందిన అమాయకులంతా ఒక సుస్థిరమైన ఆధారంలేని ఈ పనికి పూనుకోకపోవడమే మంచిది. అలా కాకుంటే ఆ అనుభవం సంభవించినప్పుడు అకారణంగా భయాందోళనలకు గురి అవుతారు. కాని అది భగవదనుగ్రహంతో జరిగినా ప్రస్తుత జన్మలో ప్రాణికపురుషుడి ఆవిర్భావం స్వతంత్రమైనది, అజేయమైనది, ప్రాణికలోకంలో ఇది ఎప్పుడూ దేనికీ భయపడి వుండలేదు అని నీ వనవచ్చు. చాలా అద్భుతమైన అనుభవాలన్నీ ఆచరణాత్మకంగా చూస్తే చిన్నపిల్లల ఆటలు. ఈ రకమైన ప్రాణికస్థాయీ అనుభవాన్ని నేను పొందినప్పుడు అది చాలా ఉత్సాహజనితంగా ఉండి కొన్ని వారాలవరకు దానిలోనే నిలిచిపోయేలా నన్ను పురికొల్పింది. నేనొకసారి నీతో ఈ అనుభవాన్ని గూర్చి చెప్పాను (అది రెండేళ్ళ క్రిందట అనుకొంటాను) పగటివేళ కూడా ఈ భూగోళానికి పైన కూర్చొన్నట్లుగా నాకు నేను కనిపించేదానిని. అది ప్రాణికలోకంలో జరిగిన అనుభవం. అది నాకెంత వింతరాత్రుల్ని ప్రసాదించిందో, ఆ రాత్రులగూర్చి ఎవరికీ వర్ణించి చెప్పలేను. ఎవరి దగ్గరా ప్రస్తావించనూ లేదు కూడా. కానీ నేను ఆ రాత్రుల గుండా అద్వితీయ సాహసకృత్యంగా ముందుకు సాగాలి. కాని స్వయంగానే యింకా ముందుకుపోయే నేపథ్యంలో దాన్ని మొత్తం వదిలివేశాను. ఎప్పుడైతే ఇదంతా చేశానో ఇక్కడ ఈ భారతదేశ వాసులు ఏమి భావిస్తారో దానిని కొంచెం అర్థం చేసుకొన్నాను. "అతడు తన అనుభవాన్ని సమర్పించేవాడు" అని వాళ్ళంటారు. దాని అంతరార్థం నేనప్పలు గ్రహించలేదు. ఎప్పుడైతే దీనిని వదిలిపెట్టి చూచానో వాళ్ళనే దానిని పూర్తిగా అర్థం చేసుకోగల్గాను. అప్పుడు నేను పలికాను "కాదు, నేనక్కడ ఆగిపోవాలని అనుకోవడం లేదు. చిట్టచివరివరకు సాగిపోయేందుకై దానినంతా మీ కందిస్తున్నాను." అప్పుడు నా కర్థమైంది దాని భావమేమిటో. దీనిని వదిలివేయకుండా ఉంచిపెట్టుకొంటే అబ్బో! నేనూ విశ్వవిఖ్యాత దృశ్యమాన అద్భుతాల్లో ఒకటి కాగలను. పృథ్వి చరిత్రగతిని తలక్రిందులు చేసే బ్రహ్మాండమైన శక్తి, ఎక్కడా కనీవినీ ఎరుగని

మహాశక్తి., కాని అక్కడ నిలిచిపోవడం అవుతుంది కానీ నేనింకా ముందుకు సాగాను.
శ్రీమాత: ఒక శిష్యునితో జరిపిన సంభాషణ, జనవరి 12, 1962

దేవతల ఉన్నత సంకేతాత్మక క్షణంలో
పృథ్వి ఆకాంక్షకు, పరమానందం కోసం
ఆమె చేసిన అభ్యర్థనకు బదులిస్తూ
మన పరసీమల నుండి
ఒక మహనీయత అరుదెంచెను.
ఈ పార్థివ వస్తుజాల కోలాహలంలో ఒక నీరవత.
దృఢంగా వెలువరించెను ఒక రహస్య వాక్కును
సశక్త అంతరోన్ముఖ స్రవంతి
పూరించెను సున్నిత విస్మృత మృత్తికను
వెలిగించబడెను ఒక దీపం
ఒక పవిత్రమూర్తి రూపొందె
ఒక మధ్యవర్తిత్వం వహించే కిరణం భూమిని తాకెను.
మనిషి మనసు, భగవంతుని మనసుకు నడుమ
అగాధాన్ని పూడ్చుతూ
తన విశుభ్ర ప్రకాశంతో
మన క్షణభంగురతను
అజేయానికి ముడిపెట్టెను
ఒక శక్తి తన స్వర్గీయమూలం తెలిసి
మానవాకృతిలోకి స్వర్గాన్ని మారుస్తూ
దిగివచ్చెను ఈ అసంపూర్ణ పుడమి మూసలోకి
మర్త్యత్వంలోకి పడినందుకు చింతించక
అంతటిని కలయజూచెను
విశాల వినిర్మల నయనాలతో —
శ్రీఅరవిందుల 'సావిత్రి' నుండి

అనువాదం: సి. హెచ్. హర్షవర్ధన్ (441519210)

నేను దైవానికి తప్ప ఏ దేశానికీ, ఏ సంస్కృతికీ, ఏ సమాజానికీ ఏ జాతికీ చెందను.

దైవానికి తప్ప ఏ గురువుకూ, ఏ ప్రభువుకూ, ఏ శాసనానికీ, ఏ సాంఘిక సాంప్రదాయానికీ విధేయురాలను కాను.


CWM 13;38 శ్రీమాత


ఖిల భారత పత్రిక
మార్చి 2019
ఆధ్యాత్మిక పథానికై సన్నద్ధత

సంపాదకీయం:

యోగప్రయనం సుదీర్ఘం, కష్టభూయిష్టం. కాలక్రమంలో మార్గంపై మనకు సహాయపడగల కొన్ని లక్షణాలను, వైఖరులను అభివృద్ధి చేసుకొనేందుకు ఒక విధమైన సన్నద్ధతా కార్యక్రమాన్ని చేపట్టడం ప్రయోజనం కలిగిస్తుంది. మార్గంకోసం మనం సన్నద్ధం అవ్వగల కొన్ని దారులను తెలిపి, మనల నుత్తేజపరచగలదనే భావంతో ప్రప్రథమంలోని కొన్ని ది మదర్ రచనలపై మన దృష్టి సారిద్దాం.

అనువాదం: కె.వి. రావు (9849929254)



మనము మధ్యవర్తుల వంటివాళ్ళము: ఒకవేళ మనం స్వేచ్ఛగా బయటకు గ్రుమ్మరిల్ల జేయడానికి, స్వీకరించేవాళ్ళు దానిని అనుమతించకపోతే, అవి కేవలం నిరోధించ బడటమే కాకుండా ఎప్పటికీ అవి స్వీకరించబడకుండా వుండిపోతాయి. కానీ వాళ్ళలో వున్నది కూడా చెడిపోతుంది.. ఒకవేళ దీనికి విరుద్ధంగా మనము యీ ప్రాణిక, మేధాపరమైన, ఆధ్యాత్మిక శక్తులను సమృద్ధంగా ప్రవహించనిస్తే, మనల్ను మనం నిర్వ్యక్తికం చేసుకోవడం ద్వారా మన అల్పవ్యక్తిత్వాన్ని గొప్ప విశ్వప్రవాహానికి ఎలా అనుబంధించాలో తెలుసుకుని వుంటే, మనం ఇచ్చేదానికి వందరెట్లు తిరిగి మనకు చేరుతుంది.

CWM 2:102 — శ్రీమాత

మార్గంపై అంతర్విచారణలు

విధేయమైన ఒక సేవకపాత్ర

మన కోరికలకు, ప్రచోదనలకు ఏమి విలువ వుంది, మన తాపానికిగానీ, మన ఉగ్రతకుగానీ, మన దుఖాఃలకు, సంఘర్షణలకు, — ఆ అన్ని ఆంతరిక పరిణామాలు మన అనియంత్రిత ఊహ చేత అయుక్తముగా నాటకీయం చేయబడినవే — మన అస్తిత్వంలోని అత్యంత లోతుల నుండి మనపైన వాలే ఈ స్వచ్ఛమైన, దివ్యప్రేమ ముందు వీటికి ఏమి విలువ వుంటుంది. మన బలహీనతలను సహిస్తూ, మన తప్పులను సరిదిద్దుతూ, మన గాయాలను స్వస్థపరుస్తూ, మన మొత్తం అస్తిత్వాన్ని పునరుజ్జీవింపచేసే ఊటలలో స్నానంచేయించే ప్రేమ ముందు యేమి విలువ ఉంటుంది? అంతరదేవత ఎప్పటికీ తనను తాను దేనిపైనా విధించుకోదు, ఆమె ఏదీ కోరుకోదు, లేదా భయపెట్టదు: ఆమె తనను తాను అర్పించుకుంటుంది, సకల జీవుల, వస్తువుల హృదయాలలో దాగివుంటూ తనను తాను మరచిపోతుంది; ఆమె ఎప్పటికీ ఫిర్యాదు చేయదు, ఆమె తీర్పు నివ్వదు, శపించదు లేదా గర్హించదు, కానీ నిరోధం లేకుండా పరిపూర్ణం చేయటానికి ఎడతెగకుండా పనిచేస్తుంది, దూషణలేకుండా చక్కదిద్దడానికి, అసహనంలేకుండా ప్రోత్సహించడానికి, ప్రతి ఒక్కరినీ ఆతడు స్వీకరించగలిగినంత సంపదతో సుసంపన్నం చేయడానికి; ఎవరి ప్రేమ ఫలించ పోషిస్తూ, కాపాడుతూ, సంరక్షిస్తూ, సలహా యిస్తూ, ఓదారుస్తూ వుంటుందో ఆ మాత ఆమె; ఎందుకంటె ఆమె ప్రతిదానిని అర్థం చేసుకుంటుంది, అంతనూ తనలో కలిగివున్నా, అందరికీ చెందని దేనినీ తనది అనదు, తాను అన్నింటినీ పరిపాలిస్తుంది గనుక, ఆమె అంతటికీ సేవకురాలు; అందువలననే, గొప్పవి, అల్పమైనవి ఆమెతో రాజులుగా వుండాలనుకునేవాళ్లు, ఆమెలోని దేవతలు ఆమెలాగే అవుతారు, కానీ తమ సహోదరులకు నిరంకుశులుగాగాక సేవకులుగా వుంటారు.

విధేయమైన ఈ సేవకపాత్ర ఎంత అందమైనది, అందరిలో వున్న భగవంతుడికి, అన్ని విషయాలను సజీవంచేసే దివ్యప్రేమకు ప్రకటకులుగా, దూతలుగా వున్నవాళ్ళ పాత్ర....

CWM 2:42-43

ఉదయించే సూర్యుడు బోధించే పాఠము

ధైర్యం! ఉదయించే సూర్యుడు ప్రతి ఉదయమూ తన మొదటి కిరణాలతో తీసుకువచ్చే పాఠాన్ని వినండి. అది ఆశ కలిగించే పాఠం, స్వాంతన నిచ్చే ఒక సందేశం.

ఎవరైతే ఏడుస్తూ, బాధపడుతూ, వణుకుతూ వుంటారో, తమ కీడుల అంతాన్ని కోరుకోవటానికి కూడా సాహసించరో, నీ బాధలకు ఒక సమస్యగా వుంటారో, వాళ్ళను చూడు: ఉషస్సు లేకుండా నిశీధి వుండదు. అంధకారం చిక్కగా వున్నపుడు పగలు చొరబడటానికి సిద్ధంగా వుంటుంది. సూర్యుడు విక్షేపించని పొగమంచు లేదు, తొలగిపోని మేఘం లేదు, ఏదో ఒక రోజున ఆరని కన్నీరు లేదు, తన మెరిసే జయించిన ఇంద్రధనుస్సు ననుసరించని ఏ తుఫాను లేదు; కరగని మంచు లేదు, ప్రకాశించే వసంత ఋతువుగా మారని శిశిరం లేదు.

కనుక నీకు కూడా తన వైభవ పరిమాణాన్ని తీసుకురాని క్షేత్రము లేదు, దుఃఖము సంతోషంలోకి, ఓటమి విజయంలోకి, పతనం ఉన్నత అధిరోహణంలోకి, ఒంటరితనం ప్రకాశించే జీవన కేంద్రంలోకి, పరివర్తన చెందకపోవడం వుండదు — కొన్నిసార్లు ఇది పరస్పర సంబంధానికి తెరుచుకోవడానికి రెండు హృదయాలను వత్తిడి చేసే రెండు మనసుల మధ్యన వున్న అపార్థము — తుదకు, బలములోకి పరివర్తన చెందని అనంతబలహీనత అంటూ లేదు. అలాగే సర్వశక్తిమంతుడు తనను తాను ప్రకటించుకోవటానికి సర్వోన్నత బలహీనతను ఎంపిక చేసుకుంటాడు కూడా!

CWM 2:44

కృతజ్ఞత మీద ఒక ప్రాతఃకాల ఏకాగ్రత

ప్రతిరోజూ నీవు నిద్ర లేవగనే, నీ రోజును ప్రారంభించడానికి ముందు, ప్రేమతో, ప్రశంసతో, కృతజ్ఞతతో ఈ గొప్ప కుటుంబాన్ని ప్రశంసించు, ఈ మానవజాతి రక్షకులు, ఎప్పటికీ ఒకేగా వుండేవారు, వచ్చారు, వస్తారు, చివరి సమయానికి వస్తారు, మార్గదర్శకులుగా, నేర్పించేవాళ్ళలా, వాళ్ల సోదరులకు విధేయమైన అద్భుత సేవకులుగా పరిపూర్ణతయొక్క నిట్టనిలువు లక్ష్యానికి సహాయం చేయటానికి వస్తారు. కనుక నువ్వు మేలుకొన్నపుడు, పూర్తి విశ్వాసంతో, కృతజ్ఞతతో నీ ఆలోచనను

వారి మీద ఏకాగ్రం చెయ్యి, ఈ ఏకాగ్రత లాభదాయక ఫలాలను శీఘ్రముగా అనుభూతిస్తావు. నీ పిలుపుకు ప్రతిస్పందించేవారి ఉనికిని నీవు అనుభూతి చెందుతావు. వారితో చుట్టుకోబడి, వారి ప్రేమ, కాంతులతో ఉత్తేజిత మవుతావు. అప్పుడు ఇంకొంచెం ఎక్కువగా అర్థం చేసుకోవడానికి ప్రతిరోజూ చేసే ప్రయత్నం, అదే సమయంలో ఇంకా ఎక్కువగా ప్రేమించడం, ఇంకా ఎక్కువగా సేవచేయడం ఇంకా ఎక్కువ ఫలవంతం అవుతుంది. ఇతరులకు నీవు చేసే సహాయం ఇంకా ఫలవంతమై, నీ హృదయం ఒక స్థిరమైన ఆనందంతో నిండిపోతుంది.

CWM 2;115-16

జయం, అపజయం

తన ఆదర్శాన్ని సాక్షాత్కరించుకోవడానికి క్షణిక తృప్తిని త్యజించడం ఎలాగో తెలుసుకోవడం అన్నది తమ క్షణికమైన అస్తిత్వాన్ని అత్యంత ఫలవంతం చేసుకోవాలనుకునేవారికి చెందిన గొప్ప కళ. ఇలా 'విజయవంతమైన' ప్రజావర్గాలు అసంఖ్యాకంగా వున్నాయి; ఈ వర్గాలు కొంచెం యెక్కువ తక్కువగా, వాటి ఆదర్శ వైశాల్యతచే, ఉదాత్తత, సంక్లిష్టత, పరిశుద్ధత తేజస్సుచే నిర్దేశించబడతాయి. ఒకరు పీలికలు ఏరుకునేవాడుగా జయప్రదం కావచ్చు, ఇంకొకరు ప్రపంచానికి అధిపతిగా లేక ఒక పరిపూర్ణ సన్యాసిగా జయప్రదం కావచ్చు; ఈ మూడు సందర్భాలలో, విభిన్న స్థాయిలలో వున్నప్పటికీ, విజయాన్ని సాధ్యం చేసినది కొంచెం ఎక్కువ తక్కువగా సమగ్రమైన, విస్తార స్వీయ-ఆధిపత్యమే.

ఇంకోవిధంగా చూస్తే 'విఫలుడు' అవ్వడానికి ఒకే ఒక మార్గం వుంది. అది అతి గొప్పవారు, సర్వోత్కృష్ట మేధావంతులు, అలాగే అల్పులు, అత్యంత పరిమితులుగలవారి విషయంలోనూ జరుగుతుంది. అంతేగాక, ఆ ఘనకార్యాన్ని సాధించడానికి దారితీసే మార్గాన్ని స్వీకరించడానికి బలంలేనివాళ్లు — విస్తారత, సంకీర్ణతలలో గాకుండా స్వభావంలో ఒకలాంటివారే అయినా — ప్రస్తుత క్షణ సంవేదనను వాళ్ళు సాధించాలనుకొన్న ఆదర్శానికి లోబడజేయలేని వారందరూ 'విఫలు' లవుతారు.

తాను భావించినదాని నంతా సాక్షాత్కరించుకున్న వ్యక్తికి, దేనినీ సాక్షాత్కరించుకునే సామర్థ్యంలేని వ్యక్తి అశక్తతకు మధ్యన అక్కడ అపరిమిత శ్రేణిలో

మాధ్యమిక స్థితులు వుంటాయి; ఈ శ్రేణి గమనార్హమైన సంకీర్ణతగలది, ఎందుకంటే అక్కడ కేవలం ఆదర్శాన్ని సాక్షాత్కరింపజేసుకునే శ్రేణిలో బేధం మాత్రమే కాదు, ఆదర్శంయొక్క భిన్నగుణాల మధ్యన బేధం కూడ వున్నది. అక్కడ వ్యక్తిగత ఆసక్తుల వెంటబడే, భౌతికమైనవి, భావపూరిత లేదా మేధోసంబంధ వ్యక్తిగత ఆసక్తుల వెంటబడే అభిలాషలు వున్నాయి, ఇంకా ఇతరమైనవీ చాలా సాధారణమైనవి, ఇంకా సామూహిక లేదా ఉన్నత అతిమానవతకు చెందినవి, చెప్పాలంటే ఇవన్నీ కూడా శాశ్వత సత్యము, శాశ్వత చైతన్యము, శాశ్వత శాంతిలకు చెందిన వైభవాల మీద తెరుచుకునే శిఖరాగ్రాలను అధిరోహించడానికి గట్టి ప్రయత్నం చేస్తాయి. వ్యక్తి ప్రయత్నించే పరిత్యజించే శక్తిని ఎంపిక చేసుకున్న లక్ష్యం వైశాల్యతతో, ఎత్తుతో సమానం చేయాలి అన్నది అర్థం చేసుకోవడం సులభం.

ఏ స్థాయిలోనైనా అతి అణుకువ నుంచి అత్యంత సర్వాతిశయం వరకు, ఎవరైనా స్వీయ-నియంత్రణ మొత్తానికి, ఒక లక్ష్యం ఎంపిక చేసుకున్న వ్యక్తికి అందుబాటులో వున్న త్యాగశక్తికి, లక్ష్యానికి అవసరమైన అన్ని రకాల స్వభావాన్ని త్యాగంచేసే మొత్తాలకు, మధ్యన ఒక పరిపూర్ణ సమతుల్యత కనుక్కోవడం చాలా అరుదు.

ఎప్పుడైతే వ్యక్తి శరీరతత్త్వం ఈ పరిపూర్ణ సమతుల్యతను అనుమతిస్తుందో, అప్పుడు అతడి భూ అస్తిత్వము అత్యంత సంభావ్య ఫలితాన్ని ఉత్పాదన చేస్తుంది.

CWM 2:121-22


ప్రతిదీ అందరిదీ. “ఇది నాది” అని చెప్పడంగాని, లేక ఆలోచిండంగాని ఒక వేర్పాటును. యధార్థంలో లేని ఒక విభజనను సృష్టిస్తుంది.

ప్రతిదీ అందరికి చెందుతుంది, మనం తయారయిన పదార్థంతో సహా, తనలో స్థిరంగా వుండకుండా ప్రతిక్షణమూ మన కణాన్ని నిర్మించే నిరంతర చలనంలోని అణువుల నేటి ఒక సుడి రేపు ఇంకొకదాన్ని రూపొందిస్తుంది....

“ఈ భావం నాది” అని చెప్పేవాళ్లంతా, ఇతరులకు లాభం జరగాలనే దాతృత్వ గుణం తమకున్నదని భావించేవాళ్లంతా వివేకము లేనివారు.

భావాల ప్రపంచం అందరికీ చెందినది; మేధోశక్తి ఒక విశ్వశక్తి.

CWM 2:102-03 *అనువాదం: సునీత శేఖర్ (9395327337)*



జ్ఞాపకాలపై అందరికీ మక్కువ ఎక్కువే. వాటిని 'అనంతశక్తి' కి సారంగా కూడా భావించవచ్చు. అవి విశ్వజనీనమైనవి కూడా!

దైనందిన జీవితంలోని అనుభవాలను జ్ఞానేంద్రియాలు గ్రహిస్తాయి. అవి 'అహం' కు సంబంధించినవి అయినా, హద్దులలోనే ఒదిగి వుంటాయి. సుఖదుఃఖాలను కల్గించే ఈ స్పందనలు ఆఘమేఘాలలా ముంచుకు వచ్చినట్లు భ్రమ కల్గించినా, అవి మబ్బుల లాగానే విడిపోతాయి.

ఈ అజ్ఞానపు ఇంద్రియాల సంవేదనల వెనుక — తరచుగా వాటితో మరుగు చేయబడి — నిజమైన అంతరాత్మ వుంది. ఇది సమస్తమైనవాటి ద్వారా విశ్వాంత రాత్మతో సంబంధం కలిగి వుండి, దాని పరిపూర్ణ ఆనందాన్ని భోగిస్తుంటుంది.

ఇంద్రియ సంవేదనలు మన అస్తిత్వపు లోతులలో జ్ఞాపకాలుగా నిక్షిప్తం అయి వుంటాయి. ఎప్పుడైనా అందులోనుండి ఒకటి జ్ఞాపకం రూపంలో బహిర్గతం అయితే అది దివ్యానందపు బంగరు వసనం ధరించి వస్తుంది.

అజ్ఞానంలో పడి మనం దేన్నయితే బాధాకరమని మొదట భావిస్తామో, అది జ్ఞాపకాల రూపంలో మదిలోనికి వస్తే, ఆ అనుభవం దివ్యాంబరాలు ధరించి వచ్చి నట్లుగా ఆకర్షణీయంగా ప్రకాశిస్తూ ఉంటుంది. అందుకే జ్ఞాపకాలు మధురంగా వుంటాయి. జరుగుతున్న అనుభవాలకంటె, పాత జ్ఞాపకాలే మరింత ఎక్కువ తీవ్రం, విశాలం అయి వుంటాయి. అవి మనకిచ్చే ఆనందం చాలా చాలా ఉన్నతమై నది, పరిశుద్ధమైనది.

ఆ విధంగా క్రమక్రమంగా వస్తుసత్యతకు, మన అంధ అనుభవాలలోని ఆనం దాలకూ తేడా ఏమిటో తెలుస్తుంది. అందుచేత యింద్రియాల తప్పుడు అన్వయాల మధ్య భేదాన్ని గుర్తించ గలుగుతాం. జ్ఞాపకాలే చక్కని అధ్యాపకులు, అందుచేత మనం జ్ఞాపకాలంటే యెంతో యిష్టపడతాం, వాటి ద్వారా మనం శాశ్వతత్వంతో సంపర్కంలో కొస్తాం.

CWM 2:169

తీవ్రమైన ఆవేదన, దుఃఖం, బాధ, ఉన్నప్పుడు అవి నిన్ను అతలా కుతలం చేస్తాయి. అది అశాంతికి కారణం. కాని శాంతి, ప్రశాంతతలను తిరిగి పొందే నిర్దుష్ట మార్గం కూడా ఒకటి వుంటుంది!

ప్రతివారి అంతరాళంలో పరిశుద్ధమైన వెలుగు ప్రసరిస్తూనే వుంటుంది. పదార్థంలో పరమాత్మను దర్శింపజేసే వెలుగు అదే. అనుసరించేవారికి అది చక్కని మార్గదర్శి; ఒక ప్రేమపూర్వకమైన ఊరట; ఒక సహాయకారి కూడా. అట్టివారి ఆకాంక్ష వమ్ము కాదు. వారి అచంచల విశ్వాసం నిరుత్సాహానికి గురి కాదు. వారిని ఆశలు మోసగించవు.

బాధలను ఎవరూ కోరరు. కాని అవి అనివార్యాలూ కావు, అతిక్రమించలేనివి కావు. బాధల వలన మనకు అపకారం జరగదు; మేలే జరుగుతుంది!

హృదయం బ్రద్ధలైనపుడల్లా అందులోని మరో ద్వారం తెరుచుకుంటుంది. ఆ ద్వారం నుండి నూతన అనుభవాలు దర్శనమిస్తాయి. ఇప్పటి వరకు మరుగున పడిన 'పెన్నిధి' ఆనాడు వెలుగులోనికి వస్తుంది. దాని సువర్ణకాంతులలో జీవితం వినాశపు అంచులదాకా వెళ్ళకుండా ఆగిపోతుంది. ఆ విధంగా జీవితం అర్థవంతం అవుతుంది.

తరచు సంభవించే అధఃపతనాల ద్వారా మనసును మూసియుంచే ముసుగు క్రమంగా తొలగిపోయి దివ్యతేజస్సు గోచరం అవుతుంది. దాని ప్రకాశం వర్ణనాతీతం. జీవితాన్ని ఉదాత్తం చేసి రూపాంతరం చెందించగల దివ్యప్రేమ అదే!

CWM 2:20-21

కష్టాలలోను, పొరపాట్లలోనూ ఊరట:

ఏదైనా అగ్ని పరీక్ష లాంటిదిగాని, తప్పిదంగాని నిన్ను కృంగదీసినా, నీవు అగాధంలో పడ్డట్టు భావించవద్దు. విచారించకు. అలాంటి సమయాల్లో భగవంతుని ఆశీర్వచనం కూడా నీ వెన్నంటి ఉంటుంది. దుఃఖ సాగరం మానవుని పునీతుని చేసే ఒక అగ్ని పరీక్ష. పరీక్షలన్నీ విజయానికి దారి తీస్తాయికదా! కాబట్టి ఉండేది పురోగమనమే!

అరణ్యరోదనలో నీవు నిశ్శబ్దాన్ని వెతుక్కోవాలి. పొగడ్తల గలగలలుగాని, మెర మెచ్చులుగాని చెవులకు ఇంపుగా ఉండవచ్చు. కాని నిశ్శబ్దంలో ఉండే ప్రశాంతతే ఆత్మను తట్టి లేపుతుంది. అప్పుడే దివ్యమధురిమలు వినిపిస్తాయి.

గాఢ నిశీధిలో పయనిస్తున్నప్పుడు చీకటిలో దాగియున్న సంపదను గమనించు. దాని వెలుగులో పరిపూర్ణత్వానికి దారితీసే మార్గాన్ని అన్వేషించు. ఇదే ఆధ్యాత్మికత అనబడే రహస్య నిధి.

ఉన్నదంతా పోవటంలో, అనుకోని లాభం కూడా దాగి వుంటుంది. సూర్యకిరణాలు మేధస్సును ప్రకాశింపజేసినట్లు, చీకటిలో ఆధ్యాత్మికానికి మార్గం ద్యోతకం అవుతుంది. ఆ విధంగా పోగొట్టుకున్నదంతా మళ్ళీ వచ్చి చేరుతుంది. నిజాయితీతోనూ, విశ్వాసంతోనూ ఉన్నవారికి ఆపదలే ఆనందానికి మార్గాలవుతాయి.

నేలలో నాటిన ప్రతివిత్తనం వేయి గింజలను పంపిస్తుంది. అల్లల్లాడే రెక్క విహాయసంలో విహరించగలుగుతుంది. నిర్దాక్షిణ్యంగా వెంబడిస్తున్న దురదృష్టాన్ని ప్రతిఘటించే ప్రతి ప్రయత్నము ఔన్నత్యానికే దారితీస్తుంది.

CWM 2:44- 45

మార్గమధ్యంలో తారసపడేవారు

అనుకోని విధంగా జీవితపథంలో కొందరికి చేరువ అవుతాము. కాని వారంతా వారి వారి వ్యక్తిత్వాల పరిధిలోనే ఉంటారు. ఎవరి ప్రవృత్తి వారిదే. అదే మన తపన కూడా అయితే మార్గమధ్యంలో మనకు తారసపడిన వారంతా మన వలన మంచి ప్రయోజనాన్నే పొందగలుగుతారు.

ఆధ్యాత్మిక చేతనలో నిరంతరం నివశించే వారెవరైనా, వారి అనుభవాలన్నీ, ప్రత్యేకమైనవే! వాటి విలువలు పరిణామంలో మన పురోగతికి తోడ్పడతాయి. మనకు ఎదురైన అనుభవాలను బాగా పరిశీలించి, లోతుపాతులను సరిగా అంచనా వేసి, పరహితార్థ దృక్పథంతో అవగాహన చేసుకోగలిగితే ప్రతిదీ మంచికే దోహద పడగలదని అర్థం చేసుకోవచ్చు. ప్రతివ్యక్తీ తన ఆధ్యాత్మికస్థాయిని బట్టి, తన చర్యలద్వారా ఇతరుల ఆధ్యాత్మికతను కూడా, కొద్దో, గొప్పో ప్రభావితం చేయ వచ్చు.

CWM 2:44- 45 *అనుసృజన: కె.ఆర్. ఎల్. నరసింహారావు (9848848291)*

బంధుత్వాల వెనుక ఉన్న సత్యం

ఇద్దరు మనుషులు తమ జీవితంలో సన్నిహితంగా ఉండే సమయాన్ని వాళ్ళు ఇష్టంగా ఎన్నిసార్లు ఎంత లోతుగా కలిసి గడిపారో ఆ స్థితి నిర్ణయిస్తుందని మనం ఎప్పటికీ మరచిపోగూడదు.

ఎవరు తమలోని సమస్తంలోని శాశ్వతతత్త్వంతో సమాచార సంబంధం పెట్టు కున్నారో వారు ఈ భూమి మీదకాని వేరే లోకంలోనైనా దగ్గర లేదా దూరపు స్నేహి తులుగా ఎల్లకాలమూ వుంటారు.

మనలోని అంతుతెలియని లోతుల్లో అటువంటి స్నేహితులను కలిసిన అనుభూతి ముందుగా మనకు కలగటం మీద వారిని ఇక్కడ కలిసామా లేదా అన్న విషయం ఆధారపడి వుంటుంది.

పైపెచ్చు ఆ కలయిక తరువాత మనవైఖరి సంపూర్ణంగా రూపాంతరం చెందుతుంది.

మనం మనలో దాగిఉన్న ఈశ్వరత్వముతో కలిసిపోయినపుడు, అంతే లోతుగా అందరితోనూ కలిసిపోగలం, ఇంకా ఆశక్తి ద్వారా ఆశక్తివల్ల మనం ఇతరజీవుల ఎరుకను పొందాలి. అప్పుడు అన్ని ఆకర్షణలు, వికర్షణలు ఇష్టాయిష్టాలనుండి స్వేచ్ఛ పొందుతాం. అమ్మకి దగ్గరగా ఉన్న దానికి దగ్గరగాను, దూరంగా ఉన్న దానికి దూరంగాను ఉంటాం.

సహాయములోని రకములు మరియు బహుమతులు

మన కుటుంబసభ్యులకుకానీ, మార్గంలో, రైలు, బస్సు, పడవలో ప్రయాణంలో కలిసే వ్యక్తులకు ఇతరులకు కానీ, కొన్ని మినహాయింపులతో భౌతికంగా అందించే సహాయం అన్నింటికన్నా అతి ఉత్తమమైనది. ఎవరైనా ఆపదలో, అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆర్థిక సహాయాన్ని అందించటం అస్వస్థతకు, ప్రమాదానికి లోనైనవారికి తోడ్పాటు నందించటం మనపట్ల ఆకర్షితులైన వారికి మనలాంటి అభిరుచులు — అవి కళాత్మకమైనవి అయినా కాకపోయినా సరే — వారి ఇంద్రియ శక్తులను సరి దిద్దుతూ సమతూకం వేస్తూలేదా దారిమళ్ళిస్తూ సున్నితంగా స్పందించే వారి లక్ష ణానికి దోహదం చేయాలి.

ప్రగతి సాధించాలన్న ఒకేలాంటి అభిలాష ఉండి మనతో సంబంధం పెట్టుకున్న అందరికీ మన ఉదాహరణ ద్వారా మార్గం చూపిస్తూ, మన వాత్సల్యంతో మార్గాన్ని సుగమం చేస్తూ వాళ్ళకి సహాయపడాలి.

చివరిగా, మానసిక ఆకర్షణమూలంగా మనకు దగ్గరయిన వారికోసం మనలోని జ్ఞానం వారి ఆలోచనా పరిధిని విస్తృతపరిచి వారి ఆదర్శాలను వివేకవంతం చేయ అంగీకరిద్దాం.

CWM 2:72

దాతృత్వంలోని రకములు

దాతృత్వంయొక్క నిజమైన అర్థం, తక్కువ తెలిసినవారికి తెలియచేయడం, చెడుపనులు చేసేవారిని వారి తప్పులు తెలుసుకొని బయటపడడానికి దోహదపడటం, బాధలలో ఉన్నవారిని ఓదార్చడం వంటివి. ప్రతిఒక్కరూ వారి దగ్గర ఉన్న దానికి తగినట్లుగా ఇతరుల అవసరాలను గుర్తించి అవి తీర్చడం అనేది దాతృత్వ అర్థం అని ప్రతి ఒక్కరూ సాధారణంగా చెప్పుకొనే అర్థం.

ఇది మనలను రెండు పరిశీలనల దగ్గరకు తీసుకువస్తుంది.

మొదటిది ఎవరూకూడా తమ ఆధీనంలో లేని దానిని ఇతరులకు ఇవ్వలేరు.

మనం నొక్కి చెప్పవలసిన అవసరం లేకుండానే ఇది విశదమవుతుంది. అలాగే మేధా సంబంధిత ఆధ్యాత్మిక విషయాలకు కూడా ఈ నిబంధన యధార్థంగా వర్తిస్తుంది.

నిజంగా చెప్పాలంటే తమకు తెలియని విషయాన్ని ఎవరైనా ఇతరులకు ఎలా చెప్పగలరు? తామెలా జ్ఞానమార్గంలో నడవ గలరు? వాళ్ళలో ప్రేమ అనేది లేకుండా ప్రేమని ఎలా వ్యాపింప చేయగలరు?

సర్వోత్తమ దాతృత్వం ఈ భూమిమీద పునరుద్దీపనానికి సంపూర్ణ ఆత్మ సమర్పణ. మొట్టమొదట దాని అర్థం యేమిటంటే, వారు దేన్ని సమర్పించాలో దానిపై వారికి పూర్తి అధికారం వుండాలి. అంటే ఎవరికి వారే గురువు అవ్వాలి.

CWM 2:100

నిజమైన దాతృత్వం

నిజమైన దాతృత్వం ఏమిచెప్తోందంటే, "మొదట సంపదను కూడబెట్టు. జ్ఞానం,

ఆరోగ్యం, ప్రేమ లాంటి అన్ని శక్తులను కూడబెట్టి అప్పుడు వాటిని పంచిపెట్టడం మొదలుపెట్టు" అన్న మూలసూత్రాన్ని తప్పుగా అన్వయించడం జరిగింది. ఎందు కంటే వస్తుపరమైన దృక్పథంతోచూస్తే ఈ కూడబెట్టడమనేది ఎప్పుడు ఆగుతుంది? ఎవరికైతే కూడబెట్టడం అనే అలవాటు ఉందో, వాళ్ళకి ఎప్పటికీ ఆ కూడబెట్టినది తక్కువే అనిపిస్తుంది.

దీనిగురించి నేను ఒక పరిశీలన చేసాను కూడా. చాలామంది మనుష్యులలో ఔదార్యత వారి దగ్గర ఉన్న ఆర్థికవనరులకు విలోమ ప్రమాణంలో ఉంటుంది.

నా పరిశీలనలో కార్మికులు అవసరం వున్నవాళ్ళు, స్త్రీలు, నిరుపేదలు సమస్త దురదృష్టవంతులు చెప్పేది ఏమిటంటే బీదవాళ్ళు ఎక్కువ ఔదార్యత కలిగి ఉంటారు అని. తోటి దురదృష్టవంతులకు సహకరించడానికి ధనవంతుల కంటే వీరే ముందు సంసిద్ధులౌతారు. ఇప్పుడు నేను చూసిన అన్నిటి లోతులలోకి వెళ్ళటానికి సమయం లేదు. కానీ నేను రూఢిగా చెప్పగలను అది మనకు జ్ఞానం కలుగజేస్తుంది. కానీ నేను ఎలాగైనా ఖచ్చితంగా చెప్తాను ధనసహాయం అందించటంలో బీదవారితో ధనవంతులు సరితూగలేరు. వారివద్ద ఉన్న ధనానికి సరైన నిష్పత్తిలో వారు దానంచేస్తే ఏ ఒక్కరూ ఆకలితో ఉండరు.

అయితే బంగారం బంగారాన్ని ఆకర్షిస్తుంది. పంచిపెట్టకుండా డబ్బు దాచుకొని కూడబెట్టడం కన్నా ప్రమాదకరమైనది వేరే లేదు.

వివేచన లేకుండా చేసే దుబారా ఖర్చు కన్నా ప్రాణాంతకమైనది ఏదీ లేదు. ఏ ఒక్కరికీ ఉపయోగంలేకుండా ఖర్చుచేయడంగా అవుతుంది.

అనాసక్తత అనేది యధార్థ దాతృత్వానికి ఉండవలసిన ఒక స్థితి. దీనిని నిరుపయోగ అనాలోచిత్వం నుండి మొలకెత్తే నిరాదరణగా మనం తికమక పడగూడదెప్పుడూ.

CWM 2:101 - 102

అనాసక్తత అనేది యధార్థ దాతృత్వానికి ఉండవలసిన ఒక స్థితి. దీనిని నిరుపయోగ అనాలోచితత్వం నుండి మొలకెత్తే నిరాదరణగా మనం తికమక పడగూడదెప్పుడూ.

అనువాదం: టి.యస్. రాజకుమారి (989412237)

భౌతిక సంపదలను దోషభూయిష్టంగా పంచిపెట్టడంద్వారా కొంతమంది వ్యక్తులను కార్యశీలురు కావించడానికి ప్రోత్సహించి వారి ప్రగతికి సహాయపడడానికి బదులు వారిని సోమరిపోతులుగా తయారవడానికి ప్రోత్సహించిన వారమవుతాము.

ఇదే విషయం బుద్ధిశీలత, ప్రేమ విషయంలో కూడా నిజం. ఎవరికైనా వారు భరించలేనంత జ్ఞానాన్ని వారు జీర్ణించుకోలేనన్ని ఆలోచనల్ని ఇవ్వడంద్వారా అది ఎల్లప్పటికీ కాకపోయినా, కనీసం వారికై వారు ఆలోచించుకునే అవకాశం వారికి లేకుండా చేసినవారమవుతాం.

అదేవిధంగా కొంతమంది ఆప్యాయతానురాగాలు అవసరంలేదనుకునే వారిపై అభిమానం కురిపించడంద్వారా తరచుగా వారు తమ భుజాలపై మోయలేనంత భారాన్ని వారు మోసేలా చేసిన వారమౌతాం.

ఈ పొరపాటుకి రెండు ముఖ్యకారణాలు: వాటికే మిగతావాటన్నింటినీ కలుపుకోవచ్చు. అవి అజ్ఞానము, అంహంకారము.

ఒక పని ప్రయోజనకారియా కాదా అనునది నిజంగా తెలుసుకోవడానికి ఎవరికైనా తదుపరి వెంటనే లేదా కొంతకాలము తరువాత సంభవించే దాని పరిణామాల ద్వారా తెలుస్తుంది. దాతృత్వము అనేది ఈ నియమానికి ఆవలిది కాదు.

సరిగ్గా చెయ్యాలనుకోవడం సరిపోదు, ఆ చెయ్యడమెలాగో వారికి తెలిసి ఉండాలి.

ఈ ప్రపంచంలో దాతృత్వము పేరు మీద దాని వాస్తవిక ప్రయోజనం నుండి విడివడి పూర్తిగా దాని ఫలితాలు చెడిపోయి ఎంత అనర్థం జరగలేదు!

నేను మీకు అత్యంత దుర్భర, దుష్కర ఫలితాలకు దారితీసిన దాతృత్వ కార్యాల అనేక ఉదాహరణలు ఇవ్వగలను. కారణం ఆలోచన, విచక్షణ, అవగాహన, ముందు చూపులేకుండాచెయ్యబడినవే అవన్నీ.

అన్ని విషయాలలాగే దాతృత్వము కూడ మనలోని చేతన, హేతుబద్ధమైన ఇచ్ఛాశక్తి ఫలితంగా సంభవించాలి. కారణం తొందరపాటు, తప్పులకు పొరపాట్లకి మారుపేరు కావడమేకాక అన్నిటిని మించి అది అహంకారముతో కూడినది.

దురదృష్టవశాత్తు చాలా అరుదుగా దానము పూర్తి నిరపేక్ష భావంతో చేయబడు తుందన్నది ఒప్పుకోవలసిన విషయం.

CWM 2:101- 02

ప్రేమ, అత్యంత దానశీలతల సద్గుణాలు

ప్రతి విషయాన్ని మనకు సంబంధించిన దానిగా చెప్పుకునే అలవాటునుండి మనము ఎంతగా బయటపడతామో అంత నిజంగా మనం ప్రభావాత్మకమైన ప్రేమతో కూడిన దాతృత్వాన్ని చూపగలుగుతాము.

అంతేకాక ఒకానొక ఉచ్ఛ స్థితిలో ప్రేమ, మంచితనము, దయ, క్షమ, దాతృత్వము అనబడే సద్గుణాలన్నీ అన్యోన్యాశ్రితమై ఉంటాయి. వాటి సారమంతా ఒక్కటే.

ఈ దృష్ట్యా ప్రేమకు సంబంధించిన సద్గుణాలను స్పష్టంగా చూడగల ఆచరణలో పెట్టడానికి నిర్దేశించిన కర్మగా దాతృత్వాన్ని పరిగణించవచ్చు. కారణం అత్యంత అవైయక్తిక రూపంలో అందరికీ ఎల్లప్పుడూ పంచగలిగిన ఒక క్రియాశక్తి ఉంది. అదే ప్రేమ. ఆ ప్రేమ తనలో కాంతిని, జీవాన్ని కలిగి ఉంది, అంటే బుద్ధి కుశలత, ఆరోగ్యం వికాసాలకు సంబంధించిన సమస్త సంభావ్యతలు కలిగి వున్నది అన్నమాట.

అవును, మహత్తర దాతృత్వము అనేది ఒకటుంది. అది ఒక సంతోష ప్రదమైన హృదయం నుండి, పవిత్రమైన ఆత్మనుండి ఉదయిస్తుంది.

తన ఆంతరిక శాంతిని జయించినవాడు ఎక్కడికి వెళ్ళినా విముక్తి సంరక్షణల దూత, ఆశ - ఆనందాల వాహకుడు అవుతాడు.అన్నిటికంటే హెచ్చుగా నిరుపేద బాధిత ప్రజానీకానికి కావలసినది ఇది కాదా?

అవును, ప్రేమమయ ఆలోచనలు కలిగి, ప్రేమని వ్యాపింపచేసే కొంతమంది వ్యక్తులున్నారు. మిగతా వాటికన్నా ఇటువంటి వ్యక్తుల కేవల ఉనికి ఎక్కువ క్రియాశీలత కలిగినది. ఎక్కువ నిజమైనది.

వారు ఒక్కమాట మాట్లాడకపోయినా, ఒక్క చేష్ట కనబరచకపోయినా రోగులు రోగముక్తులవుతారు, దుర్భర వ్యధననుభవించే హృదయాలు సేద తీరుతాయి. అజ్ఞానులు జ్ఞానాన్ని పొందుతారు. దుష్టులు పరివర్తన పొందుతారు. బాధాతప్త హృదయులు ఓదార్చబడతారు. అందరూ ఈ గహనపరిణామాన్ని పొందడమేగాక

అది వారికి నూతన దిశానిర్దేశం చేసి అనంత ప్రగతి పథంపై వారిని నిశ్చయంగా ఒక అడుగు ముందుకు వేసేలా చేస్తుంది అనడంలో సందేహంలేదు.

ఎవరైతే తమని తాము అందరికీ ప్రేమతో సమర్పించుకుంటారో, ప్రేమతో అందరికీ సేవకులవుతారో అటువంటివారు సర్వశ్రేష్టదాతృత్వము యొక్క సజీవ సంకేతాలు.

CWM 2:104- 06 *భావానువాదం: డా. విజయలక్ష్మి (9894020952)*

నిరంతర కరుణ

ఇతరులతో కలిసి జీవించే తరుణంలో వారు దివ్యజీవనాన్ని అర్థం చేసుకొని ఆ పథంలో సాగేటట్లు చేయడంలో మీరు వారికి ఒక మార్గదర్శిగా నిలవాలి. అంతేకాని వారిని ప్రగతిబాటలో నడపాలనే కోరిక సైతం మీకుండకూడదు. అది ఒక నిరంకుశ ధోరణి అవుతుంది.

అంతరంగంలోని దైవంతో తాదాత్మ్యత ఉత్తమం- బాహ్యంతో మీ సంబంధాలలో మీరు తాదాత్మ్యం పొందేవరకు తదైక్యతలో అనుభవజ్ఞులైన వారి ఏకమాత్ర సూచనలను అనుసరించడమే మీరు పాటించవలసిన సరైన వైఖరి.

సాధ్యమైనంతవరకు మీరు ఇబ్బందులకు గురికాకుండా, ఇతరులను ఇబ్బంది పరచకుండా, వారిని వీలైనంతవరకు బాధలకు సైతం గురిచేయకుండావుండాలనే దాన్ని ఒక నియమంగా పాటిస్తే, నిరంతరం దయాళురై ఉండే స్థితి ప్రాప్తిస్తుంది.

CWM 2: 107

మానసిక సహవాదం:

ఒకరిగురించి మనం ఆలోచిస్తున్నామంటే వారి చెంతనే మనం ఉన్నట్లు. ఎక్కడైనా ఇద్దరు వ్యక్తులు భౌతికంగా వేల కిలోమీటర్లు దూరంగా వున్నా సరే, ఒకరి గురించి ఒకరు తలచుకున్నప్పుడు నిజానికి వారు ఒక విధంగా కలిసివున్నట్లే అవుతుంది.

చాలినంతగా మన ఆలోచనలను కేంద్రీకరించి వాటిపై ఏకాగ్రత నిలిపినప్పుడు

మన తలపులలో చాలినంతగా కేంద్రీకరించినపుడు సచేతనంగా, సంపూర్ణంగా మనం దేనిని గురించి ఆలోచిస్తున్నామో అదే మనమై నిలుస్తాము.

అయితే కొన్ని వేళల అతనిని చూడడం కూడా జరుగుతుంది. చూచినా, విన్నా అతని ఆలోచనను తెలుసుకుంటాం. కనుక ఎడబాటు వుండజాలదు. అది ఒక భ్రమ మాత్రమే.

ఫ్రాన్స్ లోవున్నా, అమెరికాలోవున్నా, పర్షియాలో లేదా చైనాలో మరెక్కడైనా సరే మనం ప్రేమించే లేక సదా తలుచుకునే వారి చెంతనే మనం ఉండగలం.

సమస్త భువిని ప్రేమ పూర్వక పితృవాత్సల్యంతో ఆవహించేందుకు తమను తాము అర్పించుకొన్న వారికి తోడ్పడేందుకు మహదానందంగా ముందుకొచ్చే ఒక భావం, అనంతప్రేమను పూని అభివ్యక్తం చేసే ఒక భావం, ప్రత్యేకించి క్రియా శీలమైన సచేతన భావంతో సంపర్కం లోనికి రావాలని కోరుకొనే యిక్కడి మన లాంటివారి విషయంలో యీ వాస్తవాంశం మరింత నిజం.

ఇలాంటి మానసిక సహవాసాన్ని అనుభవించ గలిగినపుడు మన జీవితాలలో విషాదానికి స్థానం ఉండదని తెలుసుకుంటావు.

దైవానుగ్రహమందు మనకు విశ్వాసం లేదు

నా ఉద్దేశం ప్రకారం మన లోపాలు ఒక్కోసారి చాలా గొప్పగా అనిపించి మనలను ఆకట్టుకుంటాయి. మన బలహీనతలను సైతం న్యాయమని భావిస్తాము. అయితే నిజం చెప్పాలంటే ఇదంతా మనమీద మనకు ఆత్మ విశ్వాసం లేకపోవుట చేతనే జరుగుతుంటుంది.

మనకు విశ్వాసంలేదని నేను మరల మరల చెబుతున్నాను. ప్రస్తుత క్షణంలో మనమేమైవున్నామో దానిలో కాదు, క్షణభంగురమై సదా మార్పు చెందే బాహ్య సత్తాలో కాదు. ఇది మన కనులలో సదా యిష్టతనే చూస్తుంది.

అపరిమేయంగా ప్రకాశమానమై అత్యంత దూరదృష్టితో సాగే దైవమార్గ దర్శకతకు పసివాళ్ళలా సమర్పితులమైనపుడు, సమస్త జీవులందలి మన యథార్థ ఆత్మ, శాశ్వతుని, దైవంయొక్క కార్యమయ్యేటటువంటి అపార సమగ్ర రూపాంతరీకరణ యందు మనకు విశ్వాసం లేదు.

అనువాదం: భాషా

స్వీయ ప్రభుత

స్వయం సంయమన రచన

మీరు ఒక పద్ధతిలో మరల మరల ప్రయత్నం చేయటంద్వారా మీపై దాడిచేసే అసంగత ఆలోచనా స్రవంతిని విషయపరంగా భావించి కొంతదూరంలో ఉంచ గలిగినపుడు మీరొక క్రొత్త సంవిధానాన్ని గమనిస్తారు.

మీలో కొన్ని ఆలోచనలు మిగిలిన వాటికన్నా బలంగా, దృఢంగా ఉండటాన్ని గమనిస్తారు. సాంఘిక ఆచారాలకి, సంప్రదాయాలకి నైతికమయిన నియమాలకి, మనిషిని భూమిని నియంత్రించే సాధారణ ధర్మాలకీ సంబంధించినవి అవి. ఆ విష యాలపై అవి మీ అభిప్రాయాలు అయి ఉండవచ్చు. లేదా కనీసం, సూటిగా నీవు ప్రకటించుకొని వాటి ప్రకారం పనిచేయ ప్రయత్నిస్తున్నవి గావచ్చు. అందులో మీకు చాలా పరిచితమయిన ఒక ఆలోచనని చూడండి. దానిని చాలా జాగ్రత్తగా ఏకాగ్రతతో చూడండి. నిజాయితీగా దానిని గురించి దానిపై కేంద్రీకరించి ఆలో చించండి. వీలైతే మీకు అంతకుముందున్న అభిప్రాయాన్ని వదిలివేసి మరోవిధంగా ఎందుకు లేరో మీకు ఆ విషయంపై అదే అభిప్రాయం ఎందుకు ఏర్పడిందో అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.

సమాధానం సుమారుగా ఏ మార్పు లేకుండా యిదే అవుతుంది. లేదా దగ్గర దగ్గరగా యిదే అవుతుంది. ఎందుకంటే ఆ అభిప్రాయం మీరున్న వాతావరణంలో అందరికీ ఉన్న అభిప్రాయం కాబట్టి, అలా అనుకోవడం మంచిది అనిపిస్తుంది. దాని వలన మీరు ఎన్నో స్పర్ధలు, తగవులు, విమర్శలనుండి కాపాడబడతారు. అవి మీ బాల్యాన్ని తీర్చిదిద్దిన తల్లితండ్రుల అభిప్రాయం అయి ఉండవచ్చు లేదా ఆ ఆలోచన మీ విద్యా విధానం వలననో లేదా యౌవనదశలో మీకు కలిగిన మతపరమైన నమ్మకం కావచ్చు. అది మీ స్వంత అభిప్రాయం కాదు. ఎందుకనంటే అది మీ స్వంత ఆలోచనగా అవ్వాలంటే పరిశీలన, అనుభవం, నిగమనం ద్వారాగానిలేక లోతైన, అమూర్త ధ్యానం, జపాల ద్వారా గాని, నీ మనుగడకాలంలో నీవు నిర్మించు కున్న ఒక తార్కిక సమన్వయంలో ఒక భాగంగా అది రూపు దిద్దుకోవాలి.

CWM 2: 24- 25

దీనికి మార్గం ఒక్కటే. ఆలోచించటం, ఆలోచించటం, ఆలోచించటం. ఈ ఆలోచనలను ఒకదాని తర్వాత మరొకటి మన ఇంగిత జ్ఞానానికి హేతుబుద్ధికి మన ఉన్నతమైన న్యాయబుద్ధికి విన్నవించి వాటిని విశ్లేషించాలి. మనం సంపాదించిన జ్ఞానంతో మనం పోగుచేసుకున్న అనుభవాలతో వాటిని సరితూచి, వాటిని ఒక దానితో ఒకటి అంగీకరించేటట్లు చేయడానికి ప్రయత్నించి వాటి మధ్య సామరస్యతను ప్రతిష్టించాలి. అలా చేయడం చాలా కష్టతరమనిపించవచ్చు. ఎందుకంటే తరచుగా మన మనసులలో విరుద్ధమయిన భావాలు ప్రక్క ప్రక్కనే వసించే విచారకరమైన ధోరణి మనలో ఉంది.

అన్నిటినీ ఒక చోట ఉంచి, మన అంతరంగంలో ఒక క్రమబద్ధతను తీసుకొని రావాలి. మనం నివసించే యింటిలోని గదిని శుభ్రం చేసుకున్నట్లుగా రోజూ ఈ పని చెయ్యాలి.

ఈ పని మన స్వంతం కావటానికి నిజంగా ప్రభావవంతం కావటానికి మనం మన మానసిక స్థితిని అత్యంత ఉన్నతంగా, నిశ్చలంగా, నిజాయితీగా నిలుపుకోవాలి.

మనం పారదర్శకంగా ఉండగలిగితే మనలోని వెలుగు మనం గమనించాలనుకునే విశ్లేషించి, వర్గీకరించుకోవాలనుకొనే ఆలోచనలను ఉద్దీపింపచేస్తుంది. మన చిన్న చిన్న యిష్టాయిష్టాలు స్వల్పమయిన వ్యక్తిగతమైన సౌలభ్యాల నుండి పైకెదిగి నిష్పక్షపాతంగా ధైర్యంగా ఉండాలి. ఆలోచనలను ఆలోచనలుగానే చూద్దాం. ఏ విధమైన పక్షపాతం లేకుండా.

వర్గీకరించడం అనే మన కార్యంలో కొంచెం పట్టుదలతో వ్యవహరిస్తే మన మనసులో ఒక క్రమబద్ధత, కాంతి నివాసము ఉండటాన్ని మనం చూస్తాం. కానీ మనమిపుడు చూసే క్రమబద్ధత మనం సాక్షాత్కరించుకోబోయే క్రమబద్ధతతో పోల్చుకున్నప్పుడు ఒక అయోమయ స్థితిలాంటిది. అలాగే మనమిపుడు చూసే వెలుగు కొంతకాలం తర్వాత మనం దర్శించబోయే తేజస్సుతో పోల్చుకుంటే అంధకారం లాంటిది, అని మనం మరచిపోకూడదు.

జీవితం ఒక నిరంతర పరిణామంలో సాగుతుంది. మనమొక సజీవమైన మనస్తత్వాన్ని కలిగి ఉండాలంటే మనం నిరవధికంగా ప్రగతి చెందుతూ ఉండాలి.

ఇది కేవలం ప్రాథమికమైన కార్యమే. మనను అనంత జ్ఞానమూలంతో అనుసంధానించే సత్యభావనకు మనమింకా చాలా దూరంలో ఉన్నాం. క్రమంగా వ్యక్తిగతంగా మన ఆలోచనలను నియంత్రించుకొనేందుకు ఇవి మనకు యివ్వబడిన శిక్షణా అభ్యాసాలు. ఎందుకంటే ధ్యానం చెయ్యాలి అనుకొనేవారికి మానసిక కార్యకలాపాలను నియంత్రించటం అనివార్యం.

CWM 2: 25- 26

సత్యాన్వేషణలో ఆలోచన ద్వారా ప్రగతి

సత్యంకోసం నిజాయితీగా నిరంతరం అన్వేషించే వ్యక్తి, అవసరమయితే అంత వరకూ తాను నిజమని నమ్మిన దానిని త్యాగం చేయటానికి సిద్ధమై యుంటాడు. సమగ్రమైన సత్యానికి చేరువ కావటానికి ప్రయత్నిస్తూ, ఏదయితే అనంత ప్రగతిశీలమయిన విశ్వం యొక్క ప్రవృద్ధిమాన జ్ఞానం అయి ఉంటుందో, దానిలోకి, క్రమంగా మరింత లోతైన సంపూర్ణమయిన తేజోమయమయిన భావనల సంబంధంలోకి ప్రవేశిస్తాడు. మరింత ధ్యానము, చింతనలద్వారా మహత్తరమయిన విశ్వతరంగాల స్వచ్ఛమైన మేధాశక్తితో సంబంధంలోకి ప్రవేశిస్తాడు. ఆ పై అతని నుండి జ్ఞానాన్ని ఏ తెర కూడ వేరు చేయలేదు.

ఆ క్షణం నుండి నిశ్చలత, ప్రశాంతత, అతని అంశాలవుతాయి. అన్ని విశ్వాసాలలో మానవ జ్ఞానమంతటిలో అన్ని మతబోధనలలో కొన్నిసార్లు విరుద్ధమైనవి అనిపించి వాటిలో కూడా అతను ఒక లోతైన సత్యాన్ని గ్రహిస్తాడు, దానిని ఎవరూ అతనినుండి మరుగుపరచలేరు. దోషాలు, అజ్ఞానం అతనిని ఏ మాత్రం కలవర పెట్టలేవు.

ఒక అజ్ఞాత గురువు చెప్పినట్లుగా

సత్యంలో సంచరించేవాడు ఎటువంటి తప్పిదాలవలన కలత చెందడు. ఎందుకంటె తప్పులే సత్యంవైపు జీవితంయొక్క తొలిప్రయత్నాలని అతనికి తెలుసు కనక.

CWM 2: 27- 28

ఆలోచనలను జయించటం

మొదటి షరతు. యెరుక కలిగినవారిగా తయారుగావడంద్వారా పరిశీలనద్వారా,

యీ ఆధిపత్యపు పూర్తి ప్రాముఖ్యతను అర్థం చేసుకొంటాం.మన కర్మలు మన ఆలోచనలను కచ్చితంగా వ్యక్తపరుస్తున్నాయా లేదా అనేది ఆ పరిశీలన. మన మానసిక కార్యకలాపం మీద మనకు సరియైన నియంత్రణ లేనంతకాలం యీ ఆలోచనలు, మన అన్ని ప్రక్కలనుండి వచ్చే ప్రతి క్రియలే తప్ప మరేం కావు (సంవేదనలు, సూచనలు)

రెండవ షరతు: మన మానసిక కార్యకలాపాలు ఒకే ప్రభావవంతమయిన దిశను కలిగి ఉండాలని సంకల్పించాలి.

మూడవషరతు: మన ఆలోచనలను పరిశీలించటం వాటితో సాన్నిహిత్యాన్ని కలిగి ఉండటానికి వాటి సహజమైన ధోరణి తెలుసుకోవటానికి మన భావాలు, ఆవేశాలతో ప్రత్యేకమయిన అనుబంధం ఉన్న వాటిని తెలుసుకోవటం .

నాల్గవ షరతు: మనలోని అత్యున్నతమయిన ఉదాత్తమయిన పవిత్రమైన నిస్స్వార్థమైన భావాలను తెలుసుకోవటం ఏదో ఒకరోజు దాని స్థానే మరింత సుందరమైన భావాన్ని కనుగొనేవరకు దేనినయితే కీలకమయినదిగా చేసుకొని మన మానసిక సంకల్పాన్ని నిర్మించుకుంటామో మనసు నియంత్రించే ఏ భావపు వెలుగులో మన ఆలోచనలను దర్శించి, విశ్లేషించి, అంగీకరించటమో నిరాకరించటమో చేస్తామో ఆ భావనను కనుగొనాలి.

అయిదవ షరతు: ప్రతిరోజూ ఒక మానసికమయిన క్రమశిక్షణను అవలంబించటం. ఈ విషయంపై యివ్వబడిన బోధనలలో అత్యంత శక్తివంతమయిన విధానాన్ని కనుగొని దానిని తప్పకుండా తీవ్రంగా, తీక్షణంగా శక్తి అంతా వినియోగించి అనుసరించటం.

కొన్ని సిఫారసులు: మానసిక విశ్రాంతి తీసుకోవటం ఎలా? మనం చేయగలిగిన దానికన్నా ఎక్కువ ఒత్తిడి చేయకుండా ఉండటం. సమయాన్ని గణనలోకి తీసుకొని సహనంతో మన ప్రయత్నపు ఫలితాల కోసం వేచి ఉండటం.

చివరగా మనం చేయగలిగిన దానిని నిర్లక్ష్యం చేయకుండా పసిపిల్లలకుండేలాంటి నమ్మకంతో మహత్తరమైన ఉన్నతోన్నత శక్తిపై, అన్నిటా అందరిలో ఉన్న దివ్యత్వంపై ఆధారపడటం ఎలానో తెలుసుకోవాలి.

CWM 2:64- 65 అనువాదం: డా. సరోజా ప్రసాదు (*9704198298*)

కేంద్రీయ భావన

"మన మూలాలు, మనము, మన భగవంతుడు మనము అంతా ఒక్కటే" అని మన ప్రాచీన సాంప్రదాయాలు సరిగ్గా చెప్పాయి. ఈ ఏకత్వం కేవలం ఎక్కువ, తక్కువ సన్నిహితమైన కలయిక గల బాంధవ్యంగా అర్థం చేసుకోకూడదు. అది ఒక యధార్థమైన అభిన్నత్వంగా అర్థం చేసుకోవాలి.

ఆ విధంగా దైవాన్ని అన్వేషించే మనిషి అందుబాటులోలేని దానికి తిరిగి అధిరోహించడానికి దశలవారిగా ప్రయత్నాలు చేస్తున్నప్పుడు తన సమస్త జ్ఞానం తన సమస్త అంతః స్ఫూర్తిగానీ ఒక్క అడుగుకూడా ముందుకు అనంతునిలోనికి తీసుకెళ్ళలేదని గానీ, తానేమిపొందాలనుకొన్నాడో ఏది తనకు సుదూరంగా వుందనుకొన్నాడో అది తనలోనే వుందని గానీ అతడు మరచిపోతాడు.

కనుక తనలోని మూలాన్ని గురించి యెరుక పొందితే తప్ప దాని మూలం గురించి ఎలా కనుక్కోగలం? తనలో తనను తాను అర్థం చేసుకోవడం ద్వారా తనను తాను తెలుసుకోవడాన్ని నేర్చుకోవడంద్వారా తానొక పరమావిష్కరణ గావించ గలిగానని బైబిల్ లో జాకబులాగ ఆశ్చర్యంతో "భగవంతుడి ఇల్లు ఇక్కడే వుంది, అది యింతవరదాకా నాకు తెలియనేలేదు." అని బాహాటంగా ప్రకటించవచ్చు.

అందువలన స్వర్లోక భువర్లోకాలలో వ్యాప్తిచెంది వున్న భౌతికప్రపంచానికి మూలమై వున్న సర్వాంతర్యామిని ప్రకటించే దివ్యభావనను, భౌతికప్రపంచాల సృష్టికర్త్రిణిని అన్నింటా, అన్ని జీవులలోనూ ఉన్నది నేనే" అనే భావనను మనం వ్యక్తరపరచాలి.

ఎపుడయితే అందరూ దీనిని తెలుసుకోగలరో మహోన్నతమగు ప్రభువుయొక్క రూపాంతరప్రాప్తి సంభవించు దినం చేరువవుతుంది. ఈ సృష్టిలోని ప్రతి అణువు ఆంతర్వాసి అయిన భగవద్భావనను మానవుడు గుర్తించినపుడు ఈ సృష్టిలోని ప్రతి ఒక్క జీవిలో భగవంతుడి సంజ్ఞను, కదలికను గమనించినప్పుడు, ప్రతి ఒక్క మనిషి తన సోదరుడిలో దేవుడిని చూడగల్గినపుడు, ఉషోదయం చీకటిని పారద్రోలి, అబద్ధాన్ని, అజ్ఞానాన్ని ప్రక్కలపై పెనుభారంగా తయారైన నియమోల్లంఘనను, బాధలను అంతం చేస్తాయి. ఎదుకనగా "దేవుని బిడ్డల స్పష్టమైన అభివ్యక్తి ప్రకటిత

మయ్యేంతవరకు మహాప్రకృతి యావత్తు దుఃఖపడుతూ వుంటుంది." నిజానికి అన్ని ఆలోచనలను సూక్ష్మంగా తనలో కలిగివున్న కేంద్రీయ సంగ్రహ భావన యిదే. ఎలాగయితే సూర్యుడు మన జీవితాల్లో వెలుగులు నింపుతాడనే జ్ఞానం మనలో ఉంటుందో, ఈ భావన కూడా మన స్పృహలో నిరంతరం ఉండాలి.

అందుకే ఇవాళ మీకిది గుర్తు చేస్తున్నాను. ఈ ఆలోచనని మన హృదయంలోని ఒక అపూర్వమైన, అమూల్యమైన రత్నంగా భావించి, మన మార్గంలో పయనిస్తే, అది మనలో ప్రసరింపజేసే వెలుగు, రూపాంతరీకరణల కార్యక్రమాన్ని చేయనిస్తే అపుడు మనకి తెలుస్తుంది, మనందరి హృదయాలలో, అన్ని జీవుల వస్తువుల కేంద్రాలలో నివసిస్తున్నది ఇదేనని, అందులోని మనం విశ్వంయొక్క అద్భుతమైన ఏకత్వ అనుభూతిని తప్పక పొందగలం.

మన నిస్సార సంతృప్తులు, బుద్ధిలేని తగవులు, క్షుద్రవ్యామోహాలు, అంధ ఆక్రోశాల డొల్లతనం, అమాయకంగా అర్థం చేసుకొంటాం. మన మపుడు మన చిన్న, చిన్న తప్పులు కరిగిపోవడాన్ని, మన పరిమిత వ్యక్తిత్వాన్ని ఆవరించివున్న అహంకార ధోరణి పటాపంచ లవడాన్ని మన మూర్ఖపు అహంభావాన్ని అర్థం చేసుకొంటాము. ఆ ఉన్నతమైన యధార్థ ఆధ్యాత్మికత, మనకు సంకుచిత పరిధుల నుండి హద్దుల నుండి విముక్తిని ప్రసాదిస్తుంది. దాని ఉరవడి మనలను ముంచెత్తే అనుభూతిని ప్రాప్తింపజేస్తుంది.

వ్యక్తిగతమైన మన వ్యక్తిగత ఆత్మ, విశ్వాత్మ రెండూ ఒక్కటే ప్రతిలోకంలోనూ, ప్రతి జీవిలోనూ, ప్రతి వస్తువులోనూ, ప్రతి అణువులోను, దైవ సన్నిధి వున్నది; మనిషి మహాకార్యం దానిని అభివ్యక్తం చేయడం.

CWM 2:40-41

మనస్సు తీర్పు చెప్పలేదు

మనసుకు అతి కష్టమైన, కానీ అతి ముఖ్యమైన పని ఒకటున్నది అని నేను అనుకొంటున్నాను. అది మన మెపుడు మన మనసుకు మనుష్యులపై కానీ, వస్తువులపై కానీ తీర్పునిచ్చే అధికారం యివ్వకూడదు అనేది. ఇది మంచి, ఇది చెడు, ఇది సరి అయినది, అది సరికానిది, ఇందులో ఈ దోషం వుంది. అందులో ఆ లోపం వుంది మొదలైనవి. ఇదొక చులకన చేసే తీర్పులా వుంటుంది.

మేధావంతులు, యెంత యెక్కువగా మేధావంతులయితే అంత అధికంగా వారు తమ కేమీ తెలియదని, అసలు మనస్సుతో ఎవరు ఏమీ తెలుసుకోలేరని తెలుసుకొంటారు.

ఒక వ్యక్తి ఒక ప్రత్యేక తరహాలో ఆలోచించవచ్చు, నిర్ణయించవచ్చు, చూడవచ్చు కానీ వారు 'అది ఇదే' అని ఖచ్చితంగా దేనిని చెప్పలేరు. వాళ్ళిలా అనిశ్చితంగా చెప్పవచ్చు 'బహుశా ఇది ఇలాంటిది' అని. ఎందుకని అంటే మనస్సు జ్ఞాన ఉపకరణం కాదు కాబట్టి.

ఆలోచనలకు పైన స్వచ్ఛమైన భావా లుంటాయి; ఆలోచనలు స్వచ్ఛమైన భావాలను వ్యక్తపరచడానికి వుపయోగపడతాయి. మరి దివ్యజ్ఞానం ఈ భావాల పరిధికన్న ఉన్నతమైనది. ఎందుకంటే ఇవన్నీ ఆలోచన కంటె ఉన్నతస్థాయిలో వుంటాయి కాబట్టి. అందువలన వ్యక్తి తెలుసుకోవలసినది ఏమిటి అంటే స్వచ్ఛమైన భావన కేవలం జ్ఞానంయొక్క అనువాదం గనుక స్వచ్ఛమైన భావనకి ఎలా ఎదగాలి అనేది. ఆ దివ్యజ్ఞానంతో పూర్తిగా మమేకం అవటం ద్వారానే అది లభ్యమవుతుంది. "ఇది చెడు, అదలా వుండాలి" అని తన పరిహాసాస్పద ఆధిక్యతాస్థాయినుండి ప్రతిదాని వంక చూస్తుండే, ఎప్పుడూ పనిచేస్తుండే భౌతికచేతన మనస్తత్వం, నీ అల్ప మానవ మనస్తత్వంలో నిన్ను నీవు నిలుపుకొన్నపుడు యే ఒక్క సందర్భంలో కూడా మినహాయింపు లేకుండా నీవు తప్పక పొరపడేటట్లు చేస్తుంది. నిశ్శబ్దంగా వుండి, విషయాలను జాగ్రత్తగా చూస్తూ, కొద్ది కొద్దిగా నీలో నువ్వే కొన్ని సూచనలు చేసుకొంటూ, వాటిని నిక్షిప్తపరచుకొని ఎలాంటి తీర్పును ప్రకటించకుండా వుండడం ఉత్తమం. వాటన్నింటిని ఎప్పుడైతే నీలో వుంచుకో గలుగుతావో, శాంతంగా ఎలాంటి ఆందోళన చెందకుండా నిశ్శబ్దతని పొందాలన్న తలంపులో, వాటిని నీ చేతనయొక్క అత్యున్నత భాగం ముందు, ఒక జాగృతమైన నిశ్శబ్దాన్ని నిలుపుకోవాలనే ఆశయంలో, ఎదురుచూస్తుంటావో, అపుడు బహుశా నెమ్మదిగా, ఏదో దూరతీరం నుంచి ఒక అత్యున్నత శిఖరం నుండి వస్తున్నట్లుగా ఒక కాంతి లాంటిది అభివ్యక్త మౌతుంది. నీకా వెలుగులో సత్యం గురించి ఇంకొంత బోధపడుతుంది. కానీ నువ్వెంత కాలమైతే నీ ఆలోచనలను ఉద్రేకపరుస్తుంటావో, నీ ఆలోచనలని చిన్న చిన్న ముక్కలుగా చేసేస్తుంటావో అంతకాలమూ నీకు ఏదీ తెలియదు. నీవు దీనిని ఒప్పుకోనంతకాలం నీ వెప్పటికి నీ అజ్ఞానంనుండి బయటపడలేవు అని నీకు మళ్ళీ చెబుతున్నాను,

అవసరమైతే వందసార్లు కూడా తిరిగి తిరిగి చెప్తూనే వుంటాను.

CWM 4:46-47

బహుళవ్యాప్తి గావించవలసిన అత్యంత ఉపయుక్తమైన భావన

సర్వసాధారణంగా పరిశీలిస్తే, నా కనిపిస్తుంది అత్యంత ఉపయుక్తమైన భావనను వ్యాపింపజేయడం రెండు విధాలుగా వుంటుందని.

1. ప్రతి మనిషి ఒక పరిపూర్ణ శక్తిని, పరిపూర్ణ వివేకాన్ని, పరిపూర్ణ జ్ఞానాన్ని తనలో కలిగి వుంటాడు. వాటిని అతను స్వంతం చేసుకోవాలని అనుకుంటే తన అస్తిత్వపు లోతులలో ఆత్మశోధనతోను, ఏకాగ్రతతోను కనిపెట్టాలి.

2. ఈ దివ్యలక్షణాలు కేంద్రంలో అందరి జీవుల హృదయాలలో ఒకే రకంగా వుంటాయి. అందరు ఐక్యత కలిగి ఉండాలనే ఆవశ్యకతను, దాని వలన సమకూరే సంఘీభావన, సోదర భావనల పర్యవసానాలను అది సూచిస్తుంది.

అన్నింటి కన్నా ఉత్తమ ఉదాహరణ ఏమిటంటే, అందరిలో ఒకే భగవంతుడు ఉన్నాడనే ఆలోచనలో జీవించాలని తెలుసుకున్నవారికి నిర్మలమైన ప్రశాంతత నిశ్చలమైన సంతృప్తికరమైన స్థితి చేకూరుతుంది.

CWM 2:69-70 *అనువాదం: లక్ష్మి తుమ్మల (9014239277)*

చైతన్యవంతం కావాలి

మొదటి అవసరం

ఒకరు యోగానికై తమను తాము సిద్ధపరచుకోవావడాని కేం చేయాలి?

అన్నిటికన్నా ముందు చైతన్యవంతమవటం. మన అస్తిత్వంలో అత్యంత నిరర్థక భాగాన్ని గురించి మాత్రమే మనం ఎరుక కలిగి వుంటాయి. అధిక భాగం గురించి మనకు ఎరుక ఉండదు. ఈ ఎరుక లేకపోవటమే మనలను పునరుద్దీపింపలేని స్థితిలో అణిచి ఉంచుంతుంది, దానిలో మార్పునుగాని, పరివర్తననుగాని రానీయము. ఎరుక కలిగి వుండకపోవడం మూలంగానే అసురశక్తులు మనలోనికి ప్రవేశిస్తాయి, మనలను వాటికి బానిసలను చేస్తాయి. నీ గురించిన ఎరుక నీకు స్వయంగా ఉండాలి;

నీ స్వభావం గురించి, నీ కార్యకలాపాలను గురించి అప్రమత్తంగా నుండాలి; నీవు పను లెందుకు చేస్తున్నావో, ఏ విధంగా చేస్తున్నావో, వాటిని గురించి ఎలాంటి భావన కలిగి ఉన్నావో, ఎలా ఆలోచిస్తున్నావో నీకు అర్థం కావాలి; నిన్ను ప్రేరేపిస్తున్న ఉద్దేశ్యాలు, నీలో అకస్మాత్తుగా ఉదయించే ప్రవృత్తులు, నిన్ను పురిగొల్పే ప్రత్యక్షంగా, పరోక్షంగా నీలో నున్న శక్తులు నీకు అర్థం కావాలి; నిజంగా నీ ప్రవర్తనా పద్ధతిని అణువణువునా నీవు పరిశీలించాలి. ఒక్కసారి గనుక వాటిని గురించిన చైతన్యం నీకు కలిగిందంటే నీవు విషయాలను క్షుణ్ణంగా వర్గీకరించగలవు. పరిశీలనా దృష్టితో గుర్తించగలవు, నిన్ను నిరుత్సాహానికి గురిచేసే శక్తులేవో నీకు ఉపయుక్తమైన శక్తులేవో గ్రహించ గలుగుతావు. ఏది ఒప్పో, ఏది తప్పో, ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో, ఏది దైవికమో, ఏది ఆసురికమో తెలుసుకోగలిగినప్పుడు కచ్చితంగా ఆ అవగాహనకు అనుగుణంగా నడుచుకోవాలి, అనగా నిశ్చలబుద్ధితో ఒకదానిని తిరస్కరించాలి, మరోదానికి సమ్మతించాలి. ఈ ద్వివిధత్వం అడుగడుగునా ఎదురౌతుంది గనుక అడగడంలో ఏది మంచిదో ఏది చెడ్డదో ఎంచుకోవడం అనివార్యమవుతుంది. నీవు సహనం, పట్టుదల, జాగరూకత కలిగి వుండాలి — అనగా మందకొడిగా నుండకూడదు. ఎప్పుడు కూడా దైవికమైనదానికి వ్యతిరేకంగా ఆసురికమైనదానికి అవకాశ మీయకూడదు.

CWM 3:1-2

వెలుగు ప్రసరించే చలనచిత్ర ప్రదర్శన తెర

ప్రతివారికి వారి కార్యకలాపాలకు గల మూలాన్ని గురించి స్పష్టమైన అవగాహన ఉండాలి. అస్తిత్వంలో పరస్పర విరుద్ధమైన, కార్యరూపం దాల్చని, హేయమైన కోరిక లుంటాయి — కొన్ని ఒక వైపుగా ఒత్తిడి చేస్తుంటే, మరికొన్ని వేరొక వైపుగా ఒత్తిడిని పెంచుతుంటాయి. ఆ కారణంగా జీవితం అల్లకల్లోల మవడం అనివార్య మౌతుంది. నిన్ను నీవు గమనించుకుంటే, నిన్ను కొద్దిగానైనా కలవరపరచే ఏ చిన్నపని చేసినప్పటికీ వెంటనే మనస్సు ఆ పని చేయడాన్ని సమర్థించే ఆనుకూల్య మైన కారణాన్ని అందిస్తుంది — ఈ మనసుకు ప్రతి విషయాన్ని అందంగా సింగారించి అందించగల శక్తి ఉంది. ఇట్టి పరిస్థితుల్లో తనను తాను తెలుసుకోవడం కష్టం. అలా తెలుసుకోవడానికి నిజమైన నిజాయితీని కలిగి వుండాలి, మనోమయకోశంలో కదలాడే

చిన్న చిన్న చాపల్యాలను స్పష్టంగా చూడాలి.

రోజులో చోటు చేసుకునే అనేక కార్యక్రమాలను, ప్రతిచర్యలను చర్విత చర ణంగా నీ మనస్సులో పదే పదే పునఃసమీక్ష జరుగుతుంటే నీవు పురోగమించలేవు. నిన్నది ప్రగతిపథంలో కొనసాగించాలంటే నిన్ను నీవు బేరీజు వేసుకొని నీపై న్యాయ నిర్ణేతగా వ్యవహరించగలది నీలోని అత్యుత్తమమైనదానికి ప్రతిరూపంగా నిలువగల కాంతివంతమైనది, కొంత పరపతి గలది, పురోభివృద్ధిని ఆదరంగా ఆహ్వానించేదానిని నీలో నీవు కనుగొనాలి. దాని నేపథ్యంలో, మొదట, నీవు గతంలో చేసినదానినంతా, నీకు కలిగిన అనుభూతినంతా, నీ మానసికప్రేరణలను, నీ ఆలోచనలను, మొదలగు వాని నన్నింటిని ఒక చలనచిత్రాన్ని చూస్తున్న విధంగా గమనించాలి. అటు పిమ్మట వాటిని సమన్వయపరిచే ప్రయత్నం చేయాలి, అనగా ఒక సంఘటనను మరో సంఘటన ఏ కారణంగా అనుసరించిందో గ్రహించాలి. ఇక వీటి పోకడను నీ ముందర ఉన్న చలనచిత్ర తెరపై చూడాలి. కొన్ని సంఘటనలు స్పష్టంగా కనిపిస్తూ కదుల్తాయి, కొన్ని అందుకు విరుద్ధంగా మసకబారినట్లుగా కనిపిస్తాయి, మరికొన్ని నల్లని మబ్బు కమ్ముకున్నట్లుగా నుండి చిరాకు కలిగిస్తాయి. ఇదంతా నీవు అత్యంత నిజాయితీగా, ఒక ఆట ఆడుతున్నప్పుడు ఏ విధంగానైతే నటించకుండా మనఃస్ఫూర్తిగా ఆడుతావో, ఆ విధంగా చేయాలి. ఫలానా పని ఫలానా పరిస్థితుల్లో, ఈ విధమైన భావనతో చేసానని గుర్తు తెచ్చుకోవాలి. అట్టి కార్యం నీవు నీ ముందుంచుకున్న ఆదర్శానికి అనుగుణంగా నుండిందా లేదా? ఉన్నట్లయితే, చిత్రం తెరపై మసకబారినట్లుగా కనిపించదు గదా, ఆ చర్య సంకల్పానికి, ఆత్మజ్ఞానానికి, ఆత్మనిగ్రహానికి విరుద్ధమైనది ఏమున్నది? చాలా సార్లు ఆ వైరుధ్యం అచేతనావస్థ వలన ఏర్పడిందని అర్థమవుతుంది — అప్పుడు దానిని అచేతనకు సంబంధించిన విషయాల చిట్టాలో భద్రపరిచి, మరొకమారు ఏ పనినైనా చేసే ముందు ఎరుకతో చేయాలని నిశ్చయించుకుంటావు. కానీ కొన్ని ఇతర సందర్భాలలో అది అజ్ఞానాంధకారమైన, అసహ్యకరమైన, అల్పమైన స్వార్థపరత్వం కారణంగా నీ చర్య, నీ ఆలోచనా విధానం అస్థిరపడి నందువలన జరిగిందని గ్రహిస్తావు. అప్పుడు ఆ స్వార్థపూరిత స్వభావాన్ని నీ చైతన్యపు వెలుగులో పరిశీలించి, నిన్ను నీవిలా ప్రశ్నించుకుంటావు, "నన్నావిధంగా ఆచరింప చేయడానికి, ఆలోచించడానికి దానికి ఏమి హక్కు ఉంది?..."

అప్పుడు ఏదో ఒక చిల్లర వివరణను అంగీకరించడానికి బదులు నీవు క్షుణ్ణంగా

పరిశీలించినట్లయితే నీ అస్తిత్వంలో ఏదో ఒక మూలన ఇలా ఆలోచించి "కాదు, నేనేదైనా అంగీకరిస్తాను కాని దానిని మాత్రం కాదు" అని చెప్పేది ఒకటుందని తెలుస్తుంది: నీవు దానిని పరిశీలించితే నీ కర్థమవుతుంది అది నీలో ఏదో ఒక మూలన దాగివున్న అల్పమైన అహంభావమని, నీపై నీకు గల ప్రేమాస్పద...., ఒక అహంకారపూరిత భావన అని. అప్పుడు ఈ విషయాలన్నింటినీ నీకున్న ఆదర్శపు కాంతిలో పరిశీలించి: "ఈ యత్నాన్ని ప్రీతితో కొనసాగించటం నా లక్ష్యసాధనకు అనుగుణంగా నున్నదా లేదా? నేను ఈ చీకటి కోణాన్ని ఆ కాంతి దానిలో ప్రవేశించి, దానిని మటుమాయం చేసేవరకు ఉంచుతాను" అని అనుకొంటే అంతటితో నీ దినచర్య నాటకం అవ్వదు. ఎందుకనగా ఆ వెలుగులో పరిశీలించవలసిన విషయాలు అనేక మున్నాయి. కానీ నీవీ ఆటను కొనసాగిస్తే — ఎందుకనగా ఇది నిజంగా ఒక ఆట, దానిని నీవు మనఃస్ఫూర్తిగా చేసినట్లయితే — నమ్మకంగా చెప్తున్నాను, ఆరుమాసాల్లో నిన్ను నీవు గుర్తించుకోలేవు, నీకు నీవు చెప్పుకుంటావు, "ఏమిటి? నేనలా ఉండినానా! అదెలా సాధ్యమైంది!" అని.

CWM 4:38

హేతుబద్ధత కలిగి వుండాలి

ఒకరు ఒక ఉన్నతస్థితికి చేరుకోబోయే ముందు తనలో స్వయంగా హేతుబద్ధతను వృద్ధిపరచుగోల దశ ఒకటి ఉంటుంది — స్పష్టమైన, ఖండితమైన, హేతుబద్ధతను తగినంతగా విషయాల యెడల వృద్ధిపరుచుకున్నప్పుడు, సమస్త మనోప్రేరణలు, భావనలు, కోరికలు, ఆందోళనలు దాని నేపథ్యంలో సరిచేయగలిగితే అది నిన్ను సహేతుకంగా మెలగడానికి సహకరిస్తుంది. అనేకులు తాము అలజడి చెందినప్పుడు సహేతుకంగా వ్యవహరించరు. ఉదాహరణకు, వారు జబ్బుపడినప్పుడు సమయాన్ని ఇలా అనుకుంటూ గడుపుతారు, "అబ్బా, నేనెంత జబ్బుపడ్డాను, అది ఎంత భయంకరంగా నుంది, ఎల్లకాలం ఇలాగే కొనసాగుతుందా?" సహజంగానే ఆ జబ్బు మరింత ముదురుతుంది. ఏదో దురదృష్టకర సంఘటన సంభవిస్తే, "కేవలం నాకే ఇలాంటివి సంభవిస్తాయి, ఇంతకు ముందు అంతా బాగానే వుండిం దనుకున్నాను" అని విచారిస్తూ కన్నీళ్ళు కారుస్తూ, నరాలు బిగుసుకుపోయేలా అలమటిస్తారు. మానవాతీతుని గురించిన ప్రస్తావన ప్రక్కన పెడితే, సామాన్య

మానవుడిలోనే హేతుబద్ధత అనబడే అత్యున్నత శక్తి ఉందని గ్రహిస్తావు. అది విష యాలను ప్రశాంతంగా, నెమ్మదిగా, సహేతుకంగా పరిశీలించగలదు. ఈ హేతుబుద్ధి నీకు చెపుతుంది, "విచారించకు, అదేమీ ఉద్ధరించదు, సణగకు, సమస్య రానే వచ్చింది కాబట్టి ఒప్పుకో" అని. అప్పుడు వెంటనే శాంతించుతావు. అది మంచి మానసిక అభ్యాసం, యుక్తాయుక్త పరిజ్ఞానాన్ని, దూరదృష్టిని, విషయ పరిజ్ఞానాన్ని వృద్ధిపరుస్తుంది, అదే సమయంలో నీ స్వభావంపై ఆరోగ్యకరమైన ప్రభావం కనబరుస్తుంది. నరాలను చిట్లిపోయేటట్లు చేసేటటువంటి హాస్యాస్పద సందర్భాలను తప్పించుకొనుటలో సహాయపడుతుంది. నిన్ను సహేతుకంగా వ్యవహరించగలిగే వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది.

CWM 4:46 *అనువాదం: అందుగులపాటి కైలాసపతి (040 24240609)*

ప్రాణికం తిరుగుబాటుతో వ్యవహరించవలసిన పద్ధతి

ప్రాణికానికి తన ఆధిపత్యశక్తిని గురించిన ఎక్కువ ఎరుక ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అందుమూలంగానే అది చాలా ముఖ్యమైనది: దానికి ఎటువంటి క్రియాశీలశక్తి ఉన్నదంటే, ఏ కష్టమూ దానికి ఎక్కువ కష్టమేమీ కాదు. కాని అది సరైన పక్షాన ఉంటేనే సహకరిస్తుంది, ప్రతి ఒక్క విషయం అద్భుతంగా అవుతుంది. కాని దానినుంచి ఈ విధమైన సహకారం పొందటం అంత తేలికైన విషయం కాదు. అది మంచి శ్రమజీవి, అది చాలా బాగా పనిచేస్తుంది. కాని పని చేసేటప్పుడు అది ఎల్లప్పుడు తన సొంత సంతృప్తినే చూసుకుంటుంది. అది పని నుంచి ఏదో ఒకదానిని పొందాలని ఆశిస్తుంది. దానినుంచి అది అందుకోగలిగినంత సుఖాన్ని, పొందగలిగినంత లాభాన్ని పొందాలని కోరుకుంటుంది. ఈ సంతృప్తిని ఏదో ఒక కారణంగానో లేక మరొక విధంగానో (కారణాలు చాలానే ఉండవచ్చు) దానికి ఇవ్వడం జరగకపోతే, అది సంతోషంగా ఉండదు, ఎంతమాత్రమూ సంతోషంగా ఉండదు: "అది సరైన పద్ధతి కాదు, నేను పనిచేస్తున్నాను, నాకు ప్రతిఫలంగా ఏమీ ముట్టలేదు." అప్పుడది ముఖం మాడ్చుకుని చతికిలపడిపోతుంది. అది కదలదు, మౌనంగా ఉండిపోతుంది. కొన్ని సమయాలలో ఇలా అంటుంది, "నేను లేనే లేను." అప్పుడు శరీరంలో ఉన్న శక్తి అంతా బయటకు వెళ్ళిపోతుంది, నీవు అలసట నొందుతావు. నీవు ఖాళీ అయిపోయి, ఇక ఎంతమాత్రం ఏ ఒక్క పనినీ చేయడానికి



ఆశక్తుడవవుతావు. ఒక్కసారిగా పరిస్థితి పూర్వంకంటే ఇంకా అధ్వాన్నమైపోతుంది. కారణం, నేను నీకు అవశ్యం చెప్పాల్సిన విషయం, మనస్సు ప్రాణికంతో ఎంతో స్నేహంగా ఉంటుంది — అది వివేచన చేసే మనస్సు కాదుకాని అది భౌతికమనస్సు. అది ప్రాణికంతో ఎంతో, ఎంతో స్నేహంగా ఉంటుంది. కాబట్టి ప్రాణికం, "నాకు దానితో ఏ సంబంధమూ లేదు, నన్ను ఎంతో హీనంగా చూశారు, నాకు దానితో వ్యవహరించటానికి ఏమీ లేదు" అంటుంది. సహజంగానే మనస్సు దానిని వివరించి చెప్పటానికీ, తగిన కారణా లివ్వటానికీ దానిని ఉత్తేజపరుస్తుంది. తిరిగి అదే పాత కథ: "ఈ జీవితం ఇక జీవించటానిక ఎటువంటి ప్రాముఖ్యతా లేదు, మనుషులు నిజంగా రోత పుడ్తున్నారు, పరిస్థితులన్నీ నాకు ఎదురుతిరుగుతున్నాయి, వాటన్నింటినీ వదలివేయడం చాలా మంచిది", మొదలైనవి. ఇది తరచుగా జరుగు తుంది. కాని కొన్ని వేళల్లో అక్కడ ఎక్కడో కొద్దిగా వివేకపు రవంత కాంతి నీకు చెప్తుంది, "ఆహా, ఇక ఈ నాటకం కట్టిపెట్టు!"

కాని సమాయనికి నీవు ప్రతిక్రియ చేయకపోతే అది బాగా బలం పుంజుకుంటుంది, అప్పుడు నీవు నైరాశ్యంలో పడిపోతావు: "నిజంగానే ఈ జీవితం నాలాంటి వాళ్ళ కోసం కాదు, నేను మరొక చోట ఇంకా సంతోషంగా ఉంటాను, స్వర్గంలో. అక్కడ ప్రతి ఒక్కరూ ఎంతో, ఎంతో బాగా ఉంటారు, ఎవరికి ఇష్టం వచ్చినట్లు ఏది కావా లంటే అది చేయవచ్చు", మొదలైనవి. ఎక్కడినుంచి వచ్చాయి ఈ అతి సుఖవంత మైన దృక్పథాలు? — వాస్తవంలో అవి ఈ రెండు తోడుదొంగల మూలంగా నని అనుకుంటున్నాను. మనస్సు, ప్రాణికాలు ఏవైతే ఉన్నాయో అవే స్వర్గాన్ని సృష్టిం చాయి! కారణం, జీవితమూ, నీ ఉనికీ నీ కోరికలకి అనుకూలంగా లేకపోతే, నీవు ఏడవడం మొదలుపెడ్తావు: "ఓహ్, ఇక నేను భరించలేను, యీ ప్రపంచం నికృష్టం, మోసపూరితం, నేను చనిపోవాలని కోరుకుంటున్నాను." అప్పుడు ఈ పరిస్థితి ఇంకా ఎక్కువగా గంభీరమయ్యే ఒక క్షణం ఉంటుంది; నిరాశ తిరుగుబాటులోకి, కుంగుబాటు అసంతృప్తిలోకి మార్పుచెందుతుంది: ఎవరైతే దుష్టస్వభావం కలిగి ఉంటారో (అది వారి దోషం కాదు!) , వారిని గూర్చి నేను మాట్లాడుతున్నాను, అదే విధంగా మంచి స్వభావాన్ని కలిగినవారూ ఉంటారు (ఇదీ వారి దోషం కాదు!) కాని ఆ రకంగానే మనుషులుంటారు — సరే, ఎవరైతే దుష్టస్వభావం కలిగి ఉంటారో, వారు కోపగ్రస్తులై, తిరుగుబాటుతో, ప్రతి ఒక్కదానినీ పగులగొట్టి, కింద పడేయా

లనుకుంటారు: "చూస్తున్నావుగా, నేను కోరుకున్నది వారు చేయటం లేదు, వారు శిక్షింపబడతారు." అప్పుడు ఇది ఇంకాస్త తీవ్రతను సంతరించుకుంటుంది, కారణం మనస్సు ఎల్లప్పుడు తన తోటి సహచరునికి (ప్రాణికానికి) సేవ చేయడానికి తయారు గానే ఉంటుంది కాబట్టి,అది పగతీర్చుకోవడానికి అద్భుతమైన ఆలోచనలను మొదలు పెట్టుంది — నిరాశనుంచి ఒక రకమైన మూర్ఖపు పనిని చేస్తావు, ఒక దుష్టబుద్ధినుంచి మరొకదానిని చేస్తావు. నిరాశతో కూడిన మూర్ఖత్వాలు నీ వ్యక్తిగతమైనవి కాగా అవి నీకు మాత్రమే సంబంధించి వుంటాయి, కాని దుష్టబుద్ధితో కూడిన మూర్ఖత్వాలు ఇతరులకు సంబంధించి ఉంటాయి. తరువాత చెప్పిన మూర్ఖత్వాలు ఎక్కువ తీవ్రమైనవి. నీకు ఏ మాత్రం ఔదార్యం ఉన్నా, అటువంటి ఆకస్మికంగా వచ్చే వికారం నిన్ను పట్టుకున్నప్పుడు ఏమాత్రం చలించకూడదనే ఒక నియమం పెట్టుకుని, నీకు నీవు ఇలా చెప్పుకోవాలి, "నేను ఏమాత్రం చలించను, తుఫాను దాటిపోయేదాకా నేను నిరీక్షిస్తాను." ఎందువల్లనంటే, నెలల తరబడి క్రమబద్ధంగా సాగిన కృషిని కొన్ని క్షణాలలో ఒకరు నాశనం చేయటంగాని లేదా ధ్వంసం చేయటంగాని జరుగు తుంది.

నేను ఇక్కడ కాస్త ఊరడింపు నిస్తాను:

"ఈ సంక్షోభాలు, ఎవరైతే చైత్య అస్తిత్వంతో ఆకాంక్షజ్వాలను తగినంతగా సజీవంగా ఉంచుకోవటానికి, ఆదర్శంయొక్క చైతన్యాన్ని సాక్షాత్కరించుకోవటానికి సంపర్కం నెలకొల్పుకొని ఉన్నారో వారికి తక్కువ కాలం మాత్రమే ఉంటాయి, తక్కువ ప్రమాదకరమై ఉంటాయి. వారు ఈ చైతన్యం సహాయంతో ఏ విధంగానైతే తిరుగుబాటు చేసే పిల్లవానితో ప్రవర్తిస్తారో అదే విధంగా ప్రాణికంతో ఓపికతోటి, పట్టుదలతోటి దానికి సత్యమునూ, జ్ఞానప్రకాశమునూ చూపిస్తూ, దానిని ఒప్పించటానికి ప్రయాసపడుతూ, దానిలో ఒక్క క్షణం తెర మరుగుకు పోయిన ఔదార్యమును మేలుకొల్పటానికి పనిచేయవచ్చు."

"The Science of Living" On Education

చిట్టచివరగా ఊరడింపు. నిజంగా చిత్తశుద్ధితో ఉండేవారికి, నిజంగా దయాగుణం కలిగినవారికి ఇటువంటి ఆకస్మిక వికారాలు పురోభివృద్ధికోసం మార్పు చేయబడవచ్చు. ఈ రకమైన దాడి, ఒక విధమైనటువంటి తుఫాను నీ పైబడిన ప్రతిసారి నీవు ఈ సంక్షోభాన్ని నూతన పురోగతిగా, లక్ష్యం దిశలో మరొక అడుగుగా మార్చుకోవచ్చు.

నీకు గనుక అవసరమైనంత చిత్తశుద్ధి కచ్చితంగా ఉండి, ఆకస్మిక వికారానికిగల కారణంకోసం దాని ముఖంలోనికి, అంతరంగంనుంచి దృష్టిని సారిస్తే — నీవు చేసిన తప్పేమిటో, తప్పుగా నీవు ఆలోచించినది, నీవు తప్పుగా అనుభూతి పొందినది — నీవు ఆ బలహీనతను, దౌర్జన్యాన్ని లేక ఆ అహంభావాన్ని (నేను చెప్పడం మరచిపోయాను, మనస్సుకంటే ప్రాణికానికి చాలా ఎక్కువగానే నిండా అహంభావం ఉంది), దాని సంతతినీ నీవు పూర్తిగా దాని ముఖంలోకి చూస్తే, నీవు నిజాయితీగా, చిత్తశుద్ధితో దానిని గుర్తిస్తే, ఏదైతే జరిగిందో అదంతా నీ తప్పేనని తెలుసుకొన్నవాడవై, అప్పుడు నీవు ఆ దెబ్బతిన్న ప్రాంతంలో ఎర్రగా కాలే ఇనుప కడ్డీతో వాతపెట్టినట్లుగా పెట్టగలుగుతావు. నీవు నీ బలహీనతను పరిశుద్ధపరచుకుని, దానిని నూతనచైతన్యంలోకి మార్చగలుగుతావు. ఆ తుఫాను తరువాత నీవు ఇంకొంత ఎక్కువగా వృద్ధిపొందావని, నిజంగా నీవు పురోభివృద్ధిని పొందావని తెలుసుకోగలుగుతావు.

CWM 4;52

పనిలో తనను తాను మరచిపోవడం

ఒకరు ఎప్పుడూ ఎక్కువగా తాము నిమగ్నమయ్యే పనిలో తనను తాను మరచిపోవటానికి ప్రయత్నం చేయవచ్చు. అనగా, ఒకరు చేసేదానిని దైవానికి సమర్పణతో చేయడం, పూర్తిగా నిస్వార్థంగా, కానీ సద్బుద్ధితో, ఒక ఆత్మ-సమర్పణతో, సంపూర్ణంగా ఆత్మ-విస్మృతితో: ఏమాత్రమూ తననుగురించి ఆలోచించకుండా కేవలం ఒకరు ఏమి చేస్తున్నారో దానినే ఆలోచిస్తూ — నీకు తెలుసుననుకుంటూ, నేను దీని గురించి ఇప్పటికే చెప్పి ఉన్నాను — నీవు ఏదైనా పనిని బాగా చేయాలనుకొంటే, అది ఏదైనప్పటికీ, ఎటువంటి పనైనా కాని, అది అతిఅల్పమైనదైనా, ఒక ఆట ఆడడం, ఒక పుస్తకం వ్రాయడం, చిత్రం గీయడం లేక సంగీతం లేక ఒక పరుగుపందెం, ఏదైనప్పటికీ, దానిని నీవు సరిగా చేయదలచుకొంటే, నీవు చేసేదానిగా నీవు అయిపోవాలి; ఒక అల్పవ్యక్తిగా తనను తాను చూసుకుంటూ చేస్తూ, తననే చూసుకుంటే, వారు... వారు ఇంకా అహంకారంలో భాగస్వాము లవుతున్నట్టే. ఒకరు గనక వారు చేసేదానిలాగా అయిపోవటంలో విజయవంతమైతే, అది గొప్ప అభివృద్ధి. అతి తక్కువ అయినటువంటి అల్పమైన విషయాల వివరాలలో కూడా

పని. చదువులన్నీ ఎంతగానో మంచివే — ఎంతగానో అవసరమే, పూర్తిగా తప్పనిసరి కూడా. కొన్ని క్షణాల క్రితం నేను మాట్లాడుతున్న విషయాలలో కచ్చితంగా అది ఒకటి. ఏమంటే, నీవు యుక్తవయసులో ఉన్నప్పుడు తప్పక నేర్చుకోవాలి, కాని నీవు పెరిగిన తరువాత అది చాలా ఎక్కువ కష్టమైన విషయం — కాని నీకు తప్పనిసరిగా చదువులకు పునాది ఏర్పరచుకోవలసిన వయస్సు ఒకటి ఉంటుంది. నీవు సాధన మొదలుపెట్టాలనుకుంటే, ప్రత్యేకించి వ్యక్తిగత ప్రేరణను లేనిదానిని ఏదో ఒకటి తప్పక చేయాలి.

ఒకరు తప్పక కొద్దిగా ఏదో ఒక నిస్వార్థమైన పనిని చేయాలి. కారణం, ఒకరు కేవలం తనకు సంబంధించిన పనిలోనే పూర్తిగా నిమగ్నమైపోతే, వారు తాబేటిచిప్ప కింద మూసుకుపోయినవారై, విశ్వవ్యాపితమైన శక్తులకు ఉన్మీలనమై ఉండరు. ఒక చిన్న నిస్వార్థ గమనం, ఏ విధమైనటువంటి స్వార్థపూరితలక్ష్యమూ లేని ఒక చిన్న పని, ఒకరి సొంత అల్పమైన, చాలా అల్పమైన జీవికి వేరైనదేదో ఒకదానికి తలుపును తెరుస్తుంది.

సర్వసాధారణంగా ఒకరు ఒక గుల్లలో మూసుకుపోయి, కేవలం హఠాత్తుగా పొందిన ఒక దెబ్బకు కాని లేక ఒరిపిడి కాని జరిగినప్పుడే ఇతర గుల్లల గురించిన ఎరుక వారికి కలుగుతుంది. కాని అంతటా ఆవృతమై ఉండే దివ్యశక్తి చైతన్యం, అస్తిత్వాల పరస్పర ఆలంబనం — ఇది చాలా అరుదైన విషయం. ఇది సాధనాదశలలోని అత్యావశ్యకమైన ఒక దశ.

CWM :153 *అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ (9441813100)*

మన చేతనను విశాలం చేయడమెలా!

తేలిక మార్గమేమిటంటే నిన్ను నీవు విశాలమైన దేనితోనో మమేకం చేసుకోవడం. సంకల్పం, ఆలోచన, చేతనల సంకుచిత పరిమితత్వంలో నిన్ను నీవు బంధించుకొన్నట్లనిపించినపుడు, ఒక గుల్లలో నీ వుండిపోయావనే భావం కలిగినపుడు, యేదో చాలా విశాలమైన దేనిని గురించైనా ఉదా: విశాల సాగరాన్ని గురించి భావన చేయాలి. దూర, దూర, చాల సుదూర తీరాలకు, అన్ని దిశలకూ యిలా (అమ్మ తన బాహువులను విస్తరింపజేసి చూపిస్తారు). దాన్ని నీతో పోల్చుకొంటే అదెంతో దూరం వరకూ ఆవలి తీరం కంటి క్కనిపించనంత దూరం వరకూ, వెనుకగాని, ముందుగాని,

ఒకరు తప్పక దీనిని నేర్చుకోవాలి. వినోదం కలిగించే ఒక ఉదాహరణనే తీసుకుందాం: నీవు ఒక సీసాలోని ద్రవాన్ని మరొక సీసాలో నింపాలనుకుంటావు; నీవు ఏకాగ్రత వహిస్తావు (నీవు దీనిని ఒక శిక్షణగా ప్రయత్నించు, ఒక కసరత్తు అనుకో): నిన్ను నీవు నింపాల్సిన సీసాగా అనుకున్నంతసేపు, పోస్తున్నంతసేపు, పోస్తున్న సీసాగా, పోసే గమనంగా నీవు కేవలం అదే అనుకున్నంతవరకు అంతా సజావుగా గడచి పోతుంది. కాని ఒక్క క్షణం దానిని గురించి "ఆహా! చక్కగా నిండుతోంది, నేను బాగా పోస్తున్నాను" అనుకొన్న మరుక్షణం అది పక్కకు ఒలికిపోతుంది! అదే విధంగా ప్రతి ఒక్కదాని విషయంలోను. అందువలననే పనిని మంచి శిక్షణగా చెప్పారు. కారణం, నీవు పనిని సరిగా చేయాలనుకొంటే, నీవు ఆ పనిగా అయిపోవాలి కాని ఎవరో పనిచేసేవాడుగా కాదు. అలా కాని పక్షంలో నీవు ఎన్నటికీ బాగా చేయలేవు. నీవు "ఎవరో ఒక పనిచేసేవాడుగా" ఉండిపోతావు. దానితోపాటుగా, నీ ఆలోచనలు అన్ని వైపులకు పరిగెడుతూ ఉంటే, అప్పుడు నీవు పెళుసైన వస్తువులతో పనిచేస్తూ ఉంటే, అవి పగిలిపోతాయి, నీవు వంట చేస్తూ ఉంటే, నీవు ఏదో ఒకదానిని మాడబెడతావు లేదా నీవు ఆటలాడుతూ ఉంటే బంతు లన్నింటినీ నీవు గురి తప్పుతావు! అదీ సంగతి, తెలిసింది కదా, ఈ కారణంగానే, పని అనేది గొప్ప శిక్షణ.

నీవు నిజంగా బాగా చేయాలనుకొంటే, కేవలం ఇది మాత్రమే సరైన పద్ధతి....

చాలా ఎక్కువగా అనుభవంలోకి వచ్చే ఆత్మ-న్యూనత, పరిమితి, అల్పత్వం, నిర్వీర్యం అనేవన్నీ తమను తాము చూసుకోవటంవల్ల జనించేవే. ఈ విధమైనవన్నీ సూక్ష్మాతి సూక్ష్మ మైన అహంకారం హద్దులలో ఒకరు తమకు తాము మూసేసుకోవటం మూలంగానే. ఒకరు తప్పక తమను తాము విస్తృతపరచుకోవాలి, తలుపులను తెరవాలి. అత్యంత ఉత్తమమైన పద్ధతి, ఒకరు తమ మీద తాము ఏకాగ్రత వహించడానికి బదులుగా తాము ఏమి చేస్తున్నారో దాని మీద ఏకాగ్రత వహించడం.

CWM 4:364

ఏదైనా ఒక నిస్వార్థమైన పని చేస్తుండాలి

నీవు సాధన చేస్తున్నట్లైతే, నీవు తప్పకుండా కనీసం పాక్షికంగానైనా ఒక నిస్వార్థమైన పనిలో నిమగ్నమై ఉండాలనేది స్పష్టం. అనగా, కేవలం తన కోసం కానటువంటి

మంచి చేస్తాయి. అవి నిన్ను చాలా ప్రశాంతపరుస్తాయి.

చేతనను విశాలం చేయడానికి భౌతిక మార్గాలు కుప్పలుగా వున్నాయి. నా పుస్తకంలో నేను వీటిని పూర్ణంగా విశదీకరించాను. కాని యేదేమైనా, దేనివల్లనా్న నీకు విసుగు కలిగితే, నీకేవైనా బాధ లేక అసౌకర్యం కలిగిస్తే, కాల శాశ్వతత్వాన్ని గురించి, ఆకాశ అపరిమయేత గురించి ఆలోచిస్తే, యింతకు ముందు జరిగిపోయిన దానంతట్ని గురంచీ, తదుపరి జరుగబోయే దానంతటి గురించి, శాశ్వతత్వంలోని యీ క్షణంలో జరిగిపోయే ఒక శ్వాస అనీ భావన చేయడం జరగాలి. శాశ్వతకాలంలో యేదో యీ క్షణంలో జరిగిపోయిందనే భావన యెంతో హాస్యాస్పదమైనదిగా కన్పిస్తుంది... అసలా విషయాన్ని గ్రహించడానికే సమయం వుండనంతగా, దాని కవకాశమే లేనట్లుగా, ప్రాముఖ్యత లేనిదిగా కన్పిస్తుంది. ఎందుకనంటే శాశ్వతత్వంలో ఒక సెకను కున్న విలువ నిజంగా యెంత? దానిని నిజం చేసుకోగలిగితే... ఎలా చెప్పాలి?... దృగ్గోచరం చేసుకోగలిగితే, తానెంత చిన్న వ్యక్తో చిత్రించుకో గలిగితే, తానున్న యీ చిన్న భూమిలో, నీకు అసౌకర్యంగా వున్న నిన్ను బాధిస్తున్న యీ అతిచిన్న చేతనా క్షణంలో — అది స్వతహాగానే నీ యీ ఉనికిలో అతిచిన్న క్షణం మాత్రమే, స్వతహాగా ఇంతకు ముందు అనేకంగా వున్నావు, మరెన్ని నానాగా యిక ముందు ఉండగలవో తెలుసా. ఇప్పుడు నీకు యిబ్బంది కలిగిస్తున్న దానిని బహుశా పది సంవత్సరాల్లో పూర్తిగా మరచిపోతావు. లేక నీవు దానిని గుర్తుంచుకొన్నా "అప్పుడు నేను దానికంత ప్రాధాన్యత యెలా యిచ్చాను?" అనుకొంటావు. మొదట దాన్ని వాస్తవం చేసుకోగలిగితే తరువాత శాశ్వతత్వంలో ఒక్క క్షణమైనటువంటి ఒక్క క్షణం కూడా కాదు, తెలుసా, అది గ్రహింపు కందనంత, శాశ్వతత్వంలోని ఒక క్షణపు శకలం అయినటువంటి నీ చిన్న వ్యక్తిత్వాన్ని వాస్తవం చేసుకోగలిగితే, దీనికి ముందు మొత్తం ప్రపంచం విప్పారినట్లు, యింకా విప్పారు తున్నట్లు, అనంతంగా — ముందు, వెనుక — అది... సరే, అప్పుడు నీవు ఆకస్మి కంగా అదివరకు సంభవించినది నీతో యెంతగా అనుబంధ మేర్పరచుకొన్నదో అది పూర్తిగా హాస్యాస్పదమైనదనీ తెలుసుకొంటావు.... తన జీవితానికీ, తనకు, తనకు జరిగినదానికి యే విధమైన ప్రాముఖ్యతను కట్టబెట్టడం యెంత అసంగతమైన విషయమో తెలుస్తుంది. మూడు నిమిషాల వ్యవధిలో, దీనిని నీవు సరిగా చేయగలిగితే సమస్త అసౌకర్యం తుడిచిపెట్టుకు పోతుంది. ప్రగాఢమైన బాధ కూడా తుడిచిపెట్టుకు

కుడిఎడమలగాని, దాని అంత్యానికి నీవు చేరుకోలేనంత విశాలమైనదిగా... విశాలం, విశాలం, విస్తృతం, మరింత విస్తృతంగా వున్న సాగరాన్ని నీవు భావన చేసినట్లైతే అప్పుడు నీవు ఆ సాగరంపై అలా తేలిపోతున్నట్లు అనుభూతి పొందుతావు. ఆ భావనకు పరిమితులంటూ వుండవు. ఇలా చేయడం చాలా సులువు. అప్పుడు నీ చేతనను కొంచెం విశాలం చేసుకోగలుగుతావు.

ఇతరులు ఆకాశం వంక చూడ నారంభిస్తారు. అపుడు ఆ నక్షత్రా లన్నింటీ మధ్య వున్న స్థలాల నన్నింటినీ వూహిస్తారు.... అటువంటి అనంత స్థలాలలోని ఒక చిన్న బిందువు లాంటిది భూమి. నీవు కూడా యింకా చాలా సూక్ష్మ బిందువివి, భూమిమీద నీకు కన్పించే చీమకన్నా యింకా చిన్న బిందువివి. ఆ విధంగా ఆకాశంవంక చూచి, గ్రహాల మధ్యగల యీ అనంత స్థలాలలో నీవు తేలిపోతున్నట్లనుభూతి చెందుతావు. అదీ గాక నీవు దూరానికి, మరింత దూరానికి పోగలిగే విధంగా విశా లంగా, మరింత విశాలంగా యెదుగుతున్నట్లనుభూతి చెందుతావు. ఇలా చేసి కొంతమంది విజయం సాధించారు.

భూమి మీద వున్న సమస్త వస్తువులతో నిన్ను నీవు మమేకం చేసుకొంటూ ప్రయత్నించే మరో మార్గం కూడా వుంది. దేనిని గురించైనా నీకు సంకుచిత దృష్టి యేర్పడినపుడు, యితరుల ఆలోచనా విధానంతో వైఖరితో బాధించబడినపుడు, నీ చేతనను యితరులలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నమారంభించి యితరుల విభిన్న ఆలోచనా విధానా లన్నింటితో నిన్ను నీవు మమేకం చేసుకొనడానికి క్రమంగా ప్రయత్నించాలి. ఇది కొంచెం... ఎలా చెప్పాలి? ప్రమాదకరం. ఎందుచేతనంటే, యితరుల ఆలోచన, సంకల్పాలతో తనను తాను మమేకం చేసుకోవడమంటే, యితరుల ఒక మతిహీనతల రాశిచే (అమ్మ నవ్వుతారు) దుస్సంకల్పాలచే మమేకం గావడమన్న మాట, ఇదేమంత మంచి పర్యవసానాలకు దారితీయదు. కాని, అయి నప్పటికీ కొంతమంది దీనిని తేలికగా చేస్తారు. ఉదాహరణకు యితరుల అభిప్రా యాలతో విభేదించినపుడు, తమ చేతనను విస్తృతపరచుకొనేందుకు, తమను తాము యితరుల స్థానంలో వుంచుకొని, తమ దృక్పథంనుండిగాక యితరుల దృక్పథం నుండి విషయాన్ని చూస్తారు. ఇది చేతనను విస్తృతపరుస్తుంది. నేను మొదట చెప్పిన పూర్తి ఆమాయక మార్గాలంతగా విశాలం చేయలేకపోయినా కొంత చేతనా విస్తృతి జరుగుతుంది. అవి నీ కేమీ హాని చేయవు, నీకు చాలా

అని చెప్పేదేదో మస్తిష్కపు ఒక మూలెక్కడో వెనుకగా దాగి చూస్తూ వుంటుంది. ప్రయత్నించి చూడు... అలా కాదు, కొంచెం ఆగు... తద్వ్యతిరేకంగా చేయడానికి యెప్పుడూ కూడా వేలాది వంకలు దొరుకుతాయి.

ఆ! చిన్న తడబాటు చాలు... అంతే... అది అమాంతం పతనమైపోతుంది. కాని సంకల్పిస్తే, కావలసింది యిదే అనిగాని, యథార్థంగా దీన్నే కోరుతున్నానని గాని తెలిసివుంటే, అతడు పూర్తిగా సంకల్పంలో కేంద్రీకరిస్తే దానిని చేయకుండా, లేక దానిని చేయాలని దృఢంగా నిర్ణయించుకొనకుండా అడ్డుకొనేదేదీ యీ ప్రపంచంలో లేదు. అదేమై వుందో దానిమీద అది ఆధారపడి వుంటుంది.

కావాలనుకొంటాడు, అవును కావాలనుకొంటాడు, యీ విధంగా (సంజ్ఞలు) అవును కావాలనుకొంటాడు. "అవునవును. అదలా వుంటే బాగుండేది. అవును చాలా బాగుండేది. యింకా శోభస్కరంగా వుండేది"... కాని తీరా చూస్తే వ్యక్తి ఒక బలహీన జీవి, కాదా? అంచేత అతడెప్పుడూ మరేదోదాన్ని నిందిస్తుంటాడు. "బయటనుంచి వచ్చిపడే ప్రభావం, సమస్త పరిస్థితులు" అని నిందవేస్తాడు.

ఓ క్షణం గడిచిపోతుంది. నీకు తెలియదు — యేదో... ఒక క్షణిక అచేతన... "ఓహ్, నా కప్పుడు మతిలేదు", అనుకొంటావు.

నీవు దానిని అంగీకరించలేదు గనుక అది నీకు తెలియలేదు... ఇదంతా యెందుకు జరుగుతుందంటే యెలా సంకల్పించాలో నీకు తెలియకపోవడం వల్ల.

CWM 6:346-48

నీ అస్తిత్వాన్ని ఒకటిగా చేయడం

ఎలా సంకల్పించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. యథార్థంగా సంకల్పించడానికి, నీ అస్తిత్వాన్ని నీవు ఒకటిగా చేయాలి. వాస్తవానికి ఒక జీవిగా అతడవ్వాలంటే మొదట అతడు తనను తాను ఒకటిగా చేసుకోవాలి. పూర్తిగా వ్యతిరేక ధోరణులతో లాగబడుతున్నప్పుడు తన యెరుక తనకు లేకుండా, తను చేస్తున్న పనులకు కారణాలు తెలియకుండాతన జీవితంలో ముప్పావు కాలాన్ని గడిపి వేస్తుంటే అతడు నిజమైన ఒకజీవి అని యెలా అనగలం? అప్పుడతను లేనట్లే. అతడు ప్రభావాల చలనాలు క్రియాశక్తుల, చర్యల ప్రతిచర్యల ఒక రాశి మాత్రమేగాని ఒక వ్యక్తి

పోతుంది. కేవలం, తనను తాను అనంతంలో, శాశ్వతత్వంలో నిలుపుకొనడానికి యిలా కేంద్రీకరిస్తే చాలు. ప్రతిదీ పలాయనం చిత్తగిస్తుంది. అతడు పరిశుద్ధుడై బయటపడ్తాడు. లోతైన విషాదాల నుండి సైతం అని, నేను చెప్పగలను, వదలించు కొంటాడు — యీ విధంగా ప్రతిదీ — దానిని సక్రమంగా చేయడం యెలాగో తెలిస్తే వదలించుకొంటాడు. అది నిన్ను వెంటనే నీ చిన్ని అహంనుండి బయటపడ వేస్తుంది.

CWM 6:344-46

మనం తీర్మానించుకొన్నదానిని దృఢం చేసుకోవడం?

చాలా దృఢంగా వుండాలని కోరుకోవడం ద్వారా (నవ్వులు). ఇది చతురోక్తిగా కన్పించవచ్చు, కాదు... అది పూర్తిగా యధార్థం. యధార్థంగా దానిని కోరుకోడు. ఎప్పుడూ కూడా అది చిత్తశుద్ధి లేకపోవడం వల్లే. నీవు చిత్తశుద్ధితో దానిని గమనించి నట్లైతే, అదిలా వుండాలని నీవే నిర్ణయించావని నీకు తెలుస్తుంది. ఆ తరువాత, దానిని నిర్ణయించిదేదీ వెనుక లేదని, ముందుకు దుముకుతూ యే క్షణంలో రావాలా అని నిరీక్షిస్తున్నదని తెలుస్తుంది. నీవు చిత్తశుద్ధి కలవాడివైతే, చిత్తశుద్ధి కలిగి దాగివున్న, నిరీక్షిస్తున్న, తనను తాను చూపుకొనకుండా వున్న సందిగ్ధత కలిగే ఒక సెకను తప్పకుండా వుంటుందని తెలిసి వున్నది ఎప్పుడు దుముకుతూ వచ్చి నీవు చేయవద్దని నిశ్చయించుకొనినదానిని నీతో చేయించాలని నిరీక్షిస్తూ వుంటుంది...

కాని నీవు నిజంగా చేయాలనుకొంటే, దాన్ని చేయకుండా ఆపగలిగేది ప్రపంచంలో యేదీ లేదు. ఎందుకనంటే యెలా ఆ సంకల్పం చేయాలో తెలియక పోవడమే కారణం. అదెందుకనంటే తన సంకల్పమే ఏకోన్ముఖమై లేకపోవడం. నీ సంకల్పంలో విభజనలేక చీలిక లేకుండా వుంటే, నీ సంకల్పాన్ని మార్చగలిగిందీ ప్రపంచంలో యేదీ లేదు, ఎవ్వరూ లేరు.

కాని యెలా సంకల్పించాలో తెలియదు. వాస్తవానికి కోరడం కూడా తెలియదు. అతని అహైతుక భావాలిలా వుంటాయి. "సరే, ఇదిలా వుంది, అలా వుండివుంటే బాగుండేది... అవును అదలా వున్నట్లైతే యింకా బాగుండేది... అవును అదలా వుంటే ప్రశంసనీయంగా వుండేది". కాని యిది కాదు సంకల్పించడమంటే. "ఓహ్! దాన్నే నేనెందుకు కావాలనుకోవాలి? దానికి వ్యతిరేకమైనదాన్ని కోరవచ్చు గదా"

చడానికి ఆర్ద్రితతో, భక్తితో, సంతోషంతో ప్రతి స్పందించాలనే తీవ్ర అవసరం గల వారున్నారు. సమస్త వస్తువుల వెనుకగల యీ సర్వోత్కృష్ట సౌందర్యాన్ని, లేక అనంత దివ్య కృపను వాళ్ళు సంవేదిస్తారు.

తనను తానిచ్చివేసుకోగల, అర్థం చేసుకోగల, కృతజ్ఞతచూపగల కృతజ్ఞత ఆర్ద్రితల సామర్థ్యంవున్న జ్ఞాన శూన్యులను చదువులేనివారిని, సాధారణ మనస్కులను నే నెరుగుదును. వాళ్ళకు అంతరాత్మతో సంపర్కం తరచుగా కలుగుతూంటుంది. దాదాపు సదా, అని చెప్పవచ్చు. ఆ సంపర్కం వారి సామర్థ్యాన్ని బట్టి వుంటుంది. అది సచేతనం అంటే చాలా సచేతనం అని కాదు కొంచెం. తమనెవరో మోసుకుపోతు న్నట్లు, తమకెవరో సహాయపడ్తున్నట్లు, తమను తమకంటె పైకి ఉద్ధరించినట్లు సంవేదన కలుగుతుంటుంది వారికి.

ఈ రెండు విషయాలు జనాన్ని బాగా సన్నద్ధం చేస్తాయి. ఏదో ఒకదానితో జన్మిస్తారు వాళ్ళు. వాళ్ళు శ్రమిస్తే క్రమంగా అభివృద్ధి జరుగుతంది, అది పెరుగు తుంది.

ఉత్సాహ సామర్థ్యం అంటే, నీ దయనీయమైన, అల్ప అహం నుండి బయటపడ వేసేదేదో అది. చిన్ని అహంనుండి ఉదార కృతజ్ఞత, కృతజ్ఞతకు సంబంధించిన ఔదార్యత బహిర్గత మౌతాయి. తన చైత్య పురుషునిలోని దైవంతో సంపర్కంలోనికి ప్రవేశించడానికి రెండూ శక్తివంతమైన సాధనాలు. ఇది చైత్యపురుషునితో అనుసంధానం కలిగించేదిగా - దృఢమైన అనుసంధానం కలిగించేందుకు సాధనం అవుతుంది.

CWM7: 417-19 *అనువాదం: కె.వి.రావు (9849929254)*

మానవుని జీవితలక్ష్యం

మానవుని జీవితలక్ష్యం 'తత్' ను తెలుసుకోవడం, ఆతని కార్యం దానిని అభివ్యక్తం చేయడమే. అన్ని మతాలు, ఋషులందరి బోధనలు మొత్తం ఈ గమ్యాన్ని చేరే మార్గాలు తప్ప మరొకటి గాదు.

అవి మూడు సూత్రప్రాయ వర్గాలుగా విభజింపదగినవి.

మొదటి పద్ధతి: భౌతికమయినది; సత్యంపట్ల ప్రేమ, పరిపూర్ణునికై అన్వేషిం చడము.

వివేకంతో, అధ్యయనంతో అంతర్విచారణతో, విశ్లేషణతో, నియంత్రణతో,

కాదు. సంకల్పించడం మొదలుపెట్టినప్పుడే అతడొక జీవిగా అవ్వడం మొదలు పెడ్తాడు.

అతడు ఒకటిగా కాలేకపోతే అతడొక సంకల్పం చేయలేడు. నీకో సంకల్పమంటూ వున్నప్పుడు దైవానికెలా చెప్పగలుగుతావు? "నీవు కోరుతున్న దాన్నే నేను కోరుకుంటున్నాను." అని. కాని అలా చెప్పలేవు. దైవం కోరుకొంటున్నదాన్ని కోరుకొనడానికి నీకో సంకల్పం వుండాలి. లేకపోతే నీవసలు సంకల్పించనే సంకల్పించవు. అది నీ కిష్టం కావచ్చు. దానిని నీవు బాగా యిష్టపడవచ్చు. దైవం యేం చేయాలనుకొంటున్నాడో, దానిని నీవు చేయడానికి బాగా యిష్టపడవచ్చు. ఆతని కర్పించడానికి, ఆతని సేవకు వినియోగించడానికి నీకో సంకల్పమంటూ లేదు. అదేదో ఆకారాలుగా తయారై నిలబడలేని మెత్తటి పదార్థంగా జెల్లీ చేపలాగా... శుభ సంకల్పాల రాశిగా నేను విషయాల మంచినే పరిగణిస్తున్నాను. దుస్సంకల్పాలను మరచిపోతున్నాను. అతడు ఆశుభ సంకల్పాల రాశిగా, అర్థ చేతస్కుడై ఊగిసలా డుతున్నవాడు.

CWM 6: 346- 48

మనల్ని బాగా సంసిద్ధం చేసే రెండు విషయాలు

ప్రధాన సూత్రాలు రెండున్నాయి. తనను పురిగొల్పే విషయంలోనికి కొంచెం అటుయిటుగా పూర్తిగా తనను తాను లగ్నం చేసుకొనేందుకు వీలుగా తన ఉన్నత లేక అల్ప జడతనుండి బయటపడేటట్లు చేసే ఉత్సాహసామర్థ్యం. ఉదా: కళాకారుడు తన కళకోసం,విజ్ఞాన శాస్త్రివేత్త తన విజ్ఞానం శాస్త్రిం కోసం చూపే ఉత్సాహం. సృజించే, లేక నిర్మించే ప్రతివ్యక్తిలోనూ ఒక ఉన్మీలనంవుంటుంది. సాధారణంగా ఒక ప్రత్యేక శక్తి సామర్థ్యం ఒక ప్రత్యేక సంభవత అతనిలో ఒక ఉత్సాహాన్ని సృజిస్తూ, వుండే ఉన్మీలనం వుంటుంది. ఇది చురుకుగా వున్నప్పుడు అస్తిత్వంలో ఏదో జాగృతమౌతుంది. అప్పుడు దాదాపు సమస్త అస్తిత్వం, నిర్వహించే కార్యంలో పాలు పంచుకొంటుంది.

అది వుంటుంది. కృతజ్ఞతకు సంబంధించిన అంతర్నిహితశక్తివున్న వాళ్ళున్నారు. ప్రతి స్పందించాలనే తీవ్ర ఆవశ్యకత గలవారున్నారు., మొత్తం జీవితం వెనుక అత్యంత సూక్ష్మ అంశం వెనుక జీవితపు అతి చిన్న సంఘటన వెనుకవున్న ఒక అద్భుతంగా వాళ్ళు సంవేదించేదానికి, ఆర్ద్రితతో, భక్తితో, సంతోషంతో ప్రతిస్పందిం

గాఢంగా గ్రహించినందు వలన ఈ వేదన లేకుండా చేయడంకోసం తనను పూర్తిగా సమర్పించుకోవాలన్న దృఢ నిర్ణయం తీసుకోబడుతుంది. తన ఆలోచనలన్నింటినీ, తన శక్తులన్నింటినీ తన కార్యకలాపాలన్నింటినీ ఎంత అల్పపరిమాణంలో ఉన్నప్పటికీ యితరులకు సహాయపడడం కోసం యివ్వడంతో స్వను పూర్తిగా మరచి విడిచివేయడం జరుగుతుంది.

కరుణతో పొంగి పొరలుతున్న మీ హృదయాలు బాధతో ఛిద్రమైన ఈ ప్రపంచం లోకి వెళ్ళి ఎక్కడెక్కడ అజ్ఞానమనే అంధకారం రాజ్యమేలుతున్నదో అక్కడ దివ్వెలను వెలిగిస్తాయి, బోధకులవుతాయి.

రెండు సమాంతర చలనాలు

వ్యక్తి పరిణామములో రెండు సమాంతరమయిన చలనాలుండాలి. ఎందుకంటే ఒకేదాని మీద ఏకాగ్రతకోసం సాధారణంగా ఈ చలనాలతో ఒకదానినో, మరొక దానినో అలక్ష్యం చేస్తాడు. దానితో తన అభివృద్ధి ఎంతో కుంటుబడుతుంది. ఎంతో సమతుల్యత కోల్పోతుంది.

ఈ చలనాలలో ఒకటి జీవిలో చేరియున్న పదార్థ పరమైన, సంవేదనాత్మకమైన వాటితోపాటు బౌద్ధిక, ఆధ్యాత్మిక మూలకాలన్నింటి గురించి ఎరుక గలిగి ఉండడం. మనలోని జీవితయంత్రాంగాన్ని గురించి దాని వైఖరులు, లక్షణాలు, సహజశక్తులు విభిన్నమయిన కార్యకలాపాలను ఎంతో నిష్పక్షపాతంగా, అంటే మంచి, చెడు అంటూ ముందుగానే ఏర్పరచుకున్న భావంలేకుండా ఏది నిలిచి ఉండాలి ఏది సంకల్పించకుండా పోవాలి, దేనిని ప్రోత్సహించాలి, దేనిని అణచి వేయాలి అన్నవి లేకుండా ఎటువంటి అంతిమ లేక నిరంకుశమయిన తీర్పు చేయకుండా తెలుసుకోవాలి. (ఎందుకంటే మన తీర్పులు తప్పక స్పష్టమైన దృష్టి లేకుండా ఉంటాయి.) మనమేమి టన్నదానిపట్ల దృష్టి నిజాయితీగా సమగ్రంగా ఉండాలని అనుకుంటే విషయ నిష్టతలో ఎటువంటి పాక్షికత లేకుండా ఉండాలి. మనమొక విశ్వాసాన్ని ఎదుర్కొన్నప్పుడు దానిని మానసికరూప రహితంగా పూర్తి శాస్త్రీయవైఖరితో అంటే ముందుగా ఏర్పర చుకున్న ఎటువంటి నిర్ధారణలూ లేకుండా ఆసాంతం అత్యల్పమయిన వివరాలను పరిశోధించాలి. అతి గూఢమైన అత్యంత సూక్ష్మమయిన మూలకాలను తెలుసుకోవాలి.

మనమేమి ఆలోచించినప్పటికీ పరిశీలించడం విశ్లేషించడం అంతః పరిశోధన

ఆలోచనపై ఏకాగ్రతతో మూర్తిమత్వ భ్రమను పోగొట్టడం. ఒకే ఏక పదార్థంలో గిరగిరవేగంగా తిరుగుతూ ఉండే అణువులు ఒక ఆకారంగా కన్పించడం తప్ప మరేమీ గాదు, ఆకాశం గట్టి పడడమే. మనం నేను అంటున్నప్పుడు మాట్లాడుతున్న దేమిటి? దేహమా? ఇంద్రియ సంవేదనానుభూతులా? ఆలోచనలా? దీనంతటికీ స్థిరత్వం లేదు.

జీవియొక్క ఈ ప్రతి విభాగంలోనుండి వెలువడే కఠినమయిన నిర్ధార్యత వల్ల అవిచ్ఛిన్నత కన్పిస్తున్నది. ఈ నిర్ధార్యతలోనికి అంతరంగ కారణాలవలెనే బాహ్యకారకాలెన్నో ప్రవేశిస్తాయి. అప్పుడు నేను అని చెప్పడానికి ఏదో శాశ్వతమైనది, నిరంతరమయినది, ఎప్పటికీ అలాగే ఉండేది ఎక్కడున్నది? ఇది తెలుసుకోవడంకోసం, ఈ సంపూర్ణత్వాన్ని తెలుసుకోవడంకోసం లోతునుండి లోతుకు, సాపేక్షతనుండి సాపేక్షతకు సాగాలి. ఎందుకంటే అదంతా ఆకృతిలో సాపేక్షించడమే. మన హేతు బుద్ధితో యోచింపలేని, మన భాషతో వెలువరింపలేని "తత్ "ను అభేదత్వం యెరుగ బడేంతవరకు తెలియసాగాలి. "సత్ " ను మనలోనే భరించివున్నాము గనుక అది మన అస్తిత్వకేంద్రం, జీవం

రెండవపద్ధతి: దైవాన్ని ప్రేమించడం. ఈ పద్ధతి వికసించిన మతభావన ఎవరి కున్నదో వారిది.

సమగ్రంగా ప్రదీప్తమైన క్షణంలో ప్రత్యక్షంగా గ్రహించిన విషయాలన్నింటి దివ్యసత్తువైపు ఆకాంక్షించడం.

అప్పుడు ఈ దివ్యసత్తుకు ఈ శాశ్వత ధర్మానికి ప్రతిక్షణం, తన కర్మలన్నింటిలో ఆత్మ-సమర్పణ చేసుకోవడం, ఆత్మ నివేదన గావించడం సంపూర్ణ సమర్పణ. అప్పుడు తాను పరమగురువు ముందు కేవలం విధేయమయిన పరికరం, విశ్వాస పాత్రుడయిన సేవకుడు మాత్రమే. ప్రేమ ఎంత సంపూర్ణమయినదవుతుందంటే పరిపూర్ణ దివ్యతగాని దానినుండి ఆయనపై పరిపూర్ణ ఏకాగ్రత కొరవడటమంతటి నుండి విడివడేటట్లు చేస్తుంది.

అంతేగాక ప్రేమికునికి ప్రేమించబడేవానికి మధ్యనున్న ప్రేమే ఒక తెర గనుక అంతకంటె ఉన్నతమవడం అసాధ్యం కాదు. అదే దివ్యసాయుజ్యం.

మూడవపద్ధతి: మానవాళిపట్ల ప్రేమ

ఓ స్పష్టమైన దృష్టికి పర్యవసానంగా మానవాళి యొక్క అపరిమిత వేదనను

మరొకవైపున సక్రమతకోసం ఈ మూలాకాలన్నింటికి దివ్యసత్తును సర్వశక్తివంతమైన పాలకునిగా చేయలేకపోయినట్లయితే ఆమె ఉత్తమ మార్గదర్శత్వానికి సాధికారిక నియమానికి దేనినీ మినహాయించకుండా సమర్పించుకొనేట్లయితే మన గురించి అతి చిన్న వివరాలను తెలుసుకోవాలను కోవడం వృథా, నిష్ఫలము, ప్రమాదకరంగూడా.

శాశ్వతునికి ఓ సేవకుడినని తనను నిజంగా, సమగ్రంగా పిలుచుకోగలిగేది ఈ రెండు వైఖరుల సమతుల్యమయిన కలయికలో మాత్రమే.

CWM2: 132-33 *అనువాదం: జి. అరుణామోహన్ (9866117137)*

పరంజ్యోతివైపు

ప్రస్తుతానికి సంబంధించిన యెరుక వున్నంతమేర కొంతమంది - దాదాపు అందరూ వారి యింద్రియ సంవేదనల యందే మనుగడ సాగిస్తుంటారు.

వారి మొత్తం జీవితాన్ని గురించిన అవగాహనను వారికి బోధించాలి. అనేక పరస్పర విరుద్ధ యింద్రియ సంవేదనలచేత, వారి జీవితకాలంలో వారి అనుభూతులు యే మేరకు మార్పు చెందుతాయో కూడా వారికి తెలియజేయాలి.

తమ (మైనపువత్తి) మొత్తం జీవితాన్ని గూర్చి అవగాహన కలిగినవాళ్ళకు, భువిచేతనతో వారిచేతన తాదాత్మ్యంచెందవలెనని తప్పక బోధించాలి (ఐహిక భవితవ్యాలతో యేకమైవున్న వారి అస్తిత్వలోతులోనికి ప్రవేశించమని బోధించాలి) భువి జీవిత కాలంతో పోల్చినపుడు ఒక జీవితకాలం యెంత?

(పెట్రోమాక్స్ లైటు)

ఐహిక జీవితాన్ని గురించి యెరిగిన వారికి, విశ్వం వున్నంతవరకు విశ్వంలో ఒకటై వుండే దానిని తమలోనే కనుగొనేందుకు వారి చేతనను విశ్వంతో తాదాత్మ్యం చెందేటట్లు బోధించాలి. (విశ్వం వుండే కాలంతో పోల్చినప్పుడు, భువి మనుగడ కాలమెంత? ఒక శ్వాస!)

(విద్యుద్దీపం)

దాని సమస్త రూపాలలో విశ్వజీవనాన్ని యెరిగిన వారికి, శాశ్వతమైన సత్ తో

అనే ఈ పని ఎప్పటికీ పూర్తవదు. మనమీ భౌతిక దేహంలో భూతలాన ఉన్నంతవరకు సన్నివేశాలన్నింటిపట్ల అంతులేనంత సంక్లిష్ట జీవులయిన మనను మనం ఎల్లవేళలా అధ్యయనం చేయవలసిందే. అప్పుడు ఏ మూలకమూ మనకు తెలికుండా నియంత్రింప బడకుండా తప్పించుకోలేదు. ఎందుకంటే తెలిసిన దాని పైనే మన కధికారం వుంటుంది. ఆ అధికారంతోనే ఆజ్ఞాపించగలము.

మొదటిదానికి సమాంతరంగా ఏకకాలంలో ఉండే రెండవ చలనానికిది చేర్చు తుంది. ఇది సమర్పించుకోవడం, మన నియంత్రణకు అధీనమయిన మూలకాలన్నిం టిని నిరంతరం ఉత్తమోత్తముని దివ్య నియమానికి తిరిగి మళ్ళీ సమర్పించడము. తనను తానెరిగిన ప్రతి మూలకాన్ని ప్రతి జాడను, ప్రతి సహజశక్తిని బిడ్డకుండే సరళమయిన నమ్మకంతో జీవి నిత్యసత్తు సర్వసత్తాక మార్గదర్శకతకు సమర్పించు కోవాలి. ఆమె సరైన పంథాలో ఈ మూలకాలన్నింటినీ ఆజ్ఞాపిస్తుంది. వర్గీకరిస్తుంది. ఉపయోగిస్తుంది. ఆమె వేరుచేయగలదు. ఆమెవలన అన్నీ పరిణామం చెంది, ప్రదీప్తమయి, రూపుమారడంవలన ఆమె ముందు అన్నింటికి సమానమయిన విలువ దక్కుతుంది. అన్నీ ఉపయోగకరం అవుతాయి. అదంతా ఆమె గురించిన ఎరుకను పొంది, తనకు తాను ఆమె కర్పించుకుంటుంది. ఆమెగా అయిపోతుంది. కేవలం బాహ్యమైన మానవ స్థాయికి చెందిన మంచి చెడు అనే అభిప్రాయాలన్నింటినీ ఆ విధంగా తప్పించుకుంటుంది.

ఈ చలనాలలో, ఈ వైఖరులలలో ఒకటి మరొకటి లేకుండా అసంపూర్ణము, పాక్షికము. మన జీవితంలో ఒక్క భాగాన్ని ఒక్క విభాగాన్ని ఉన్నత సత్తుకు సమ ర్పించితే సరిపోదు. మనకుతెలియని మూలకాలు, మనం స్వాధీనం చేసుకొని ఆధిపత్యం సాధించనివి గనుక శాశ్వతమయిన నియమానికి కట్టుబడకుండా సొంత నియమాన్నను సరిస్తే, అసలు ఆ ధర్మానికి తానా సొంతం సేవకుడిననే ఆలోచన ఉన్నప్పటికీ తనలో ప్రతి కలవరానికి అనూహ్యమైన ప్రతి తిరుగుబాటుకు మూల మవుతుంది. తన సత్తులో తెలియని మూలలన్నింటి గురించి మరచి పోయాడు. కాని జీవించడానికి కర్మ జేయడానికి అర్హులమన్నట్లు సమయమొచ్చినపుడు అవి అభివ్యక్తమవుతాయి. అయినప్పటికీ అవి కేంద్రీయ సంకల్పాన్నుండి తప్పించు కున్నందు వలన మొత్తం మీద జీవికి సంబంధించిన అస్తవ్యస్తమయిన, సామరస్య రహితమయిన కార్యకలాపంలోనే వ్యక్తమవుతాయి.

సమస్త కేంద్రీయ చలనాలు-సమస్త క్రియాశీలత, రూపాంతరీకరణకు ఆరాటం, సాక్షాత్కార శక్తి వెలువడతాయి.
CWM 3:1

ద్వివిధ యోగమార్గాలు

రెండు యోగమార్గాలున్నాయి. ఒకటి తపస్సు. రెండు శరణాగతి. తపోమార్గం కఠినమైనది. ఇందులో కేవలం నీ మీదనే నీవు ఆధారపడవలసి వుంటుంది, కేవలం నీ బలంతోనే నీవు ముందుకు పోవలసివుంటుంది. నీ క్రియాశక్తి మోతాదుననుసరించి నీ ఆరోహణను సాధించుకొంటావు. క్రిందికి పడిపోడం అనే ప్రమాదం అందులో యెప్పుడూ వుంటుంది. ఒకసారి నీవు పతనమైతే అగాధంలో పడి ముక్కలై పోతావు. తిరిగి మామూలుగా అవ్వడం జరుగకపోవచ్చు. మరోమార్గం శరణాగతి మార్గం, సురక్షితమైనది, భద్రమైనది. ఇదిగో యిక్కడ, పాశ్చాత్యులకు కష్టమనిపిస్తుంది. వాళ్ళ వ్యక్తిగతస్వేచ్ఛకు భంగం కలిగించేదేనికైనా భయపడాలని, అటువంటి దానికి దూరంగా వుండాలనే బోధ జరిగింది. స్వతంత్ర వ్యక్తిత్వమనే భావన వాళ్ళకు తల్లిపాలతో జీర్ణించుకుపోయింది. శరణాగతి అంటే వాళ్ళకు దాన్నంతా వదులుకోవడం. వేరు మాటలలో, రామకృష్ణుడు చెప్పిన మర్కట కిశోరమార్గం లేక మార్జాల కిశోర మార్గం. తనను తీసుకుపోవడానికి మర్కటకిశోరం, తన తల్లిని గట్టిగా పట్టుకొని తీరాలి. లేకపోతే పట్టు వీడిపోతే అది పడిపోతుంది. అలాగాక మార్జాల కిశోరం తల్లిని పట్టుకోదు. తల్లే దాన్ని పట్టి తీసుకుపోతుంది. పిల్లి పిల్లకు భయంగాని, బాధ్యతగాని వుండవు. తల్లిని తనను పట్టుకొననివ్వడం, మ్యావ్, మ్యావ్ అనడమే అది చేసేది, అంతకన్నా అది చేయవలసిందేమీలేదు.

పూర్తిగా నిజాయితీగా యీ శరణాగతి మార్గాన్ని నీవు స్వీకరిస్తే, యిక నేమాత్రం ప్రమాదంగాని లేక తీవ్రమైన కష్టంగాని వుండదు. సమస్య నిజాయితీగా వుండడమే. నీకు నిజాయితీ లేకపోతే యోగాన్ని మొదలుపెట్టవద్దు. మానవ వ్యవహారాలతో నీవు వ్యవహరిస్తున్నప్పుడు నీవుమోసానికి పాల్పడతావు. కాని దైవంతో వ్యవహరించె టపుడు ఎక్కడా మోసానికి తావుండదు. నీవు నిష్కపటంగా వుండి, సమూలంగా ఉన్మీలనమై వున్నప్పుడు దైవాన్ని సాక్షాత్కరింపజేసుకోవడం ఆ స్థితికి యెదగడం

తమ చేతనను తాదాత్మ్యత చెందించాలని బోధించాలి. ఆద్యంతాలు, ధృవం, అచలం అయివున్నందున దేనికావల యేదీ లేనిదేదో దానితో తాదాత్మ్యం చెందించ బోధించాలి.

అదిగో వారిలో ఆరిపోని పరంజ్యోతి వెలిగించబడుతుంది (అదే పరంజ్యోతి)
CWM2: 134

దివ్యపథానికై ప్రేరణ

యోగం గురించి మాకేమైనా చెప్తారా?
నీకు యోగం యెందుకు? శక్తిని పొందడానికా? శాంతి, స్థైర్యాలు పొందటానికా? మానవ సేవకా? ఈ వుద్దేశ్యాలు లేక ప్రేరణలలో యేదీకూడా, నీకు యోగార్హత వున్నదనేందుకు చాలదు.

నీవు సమాధానం చెప్పవలసిన ప్రశ్న: దైవంకోసం నీకు యోగం కావాలా? దైవం లేకుండా వుండడం యేమాత్రం సాధ్యం కానంతగా నీ జీవితానికి అది పరమ సత్యమై నిలిచిందా? నీ మనుగడకు అసలు కారణమే దైవం అనీ, అది లేకుండా నీ మనుగడకు అర్థమే లేదనీ, నీవనుకుంటున్నావా? అలా అయితేనే, దివ్యపథం పైకి నీకు పిలుపున్నట్లు చెప్పవచ్చు.

ప్రప్రథమ ఆవశ్యకత - దైవం కొరకు ఆకాంక్ష. తరువాత నీవు చేయవలసింది దానిని పెంచడం, ఎల్లప్పుడు అది జాగరికతమై, మేలు కొని, సజీవంగా వుండేటట్లు చేయడం. అందుకు కావలసింది యేకాగ్రత. దైవ ఇచ్ఛకు, దైవకార్యానికి సమగ్ర పరిపూర్ణ సమర్పణా దృష్టితో దైవంపై యేకాగ్రత నిలపాలి.

హృదయంలో కేంద్రీకరించు. దానిలోనికి ప్రవేశించు, వెళ్ళగలిగినంత లోపలికి లోతుగా దూరంగా వెళ్ళు. విస్తృతంగా యిటూ, అటూ పరచుకొనివున్న చేతనా పాశాలను ఒకచోటికి చేర్చి, వాటిని చుట్టబెట్టుకొని ఒక్కసారిగా దుమికి మునిగిపో.

హృదయంలోతైన ప్రశాంతతలో అగ్ని జ్వలిస్తోంది. అదే నీలో వున్న దివ్యత్వం - నీ యథార్థ అస్తిత్వం దాని స్వరం విను, అది చెప్పినట్లు చెయ్యి


కేంద్రీకరించడానికి యితర కేంద్రాలున్నాయి. ఉదా: శిరస్సుపైన ఒకటి, మరొకటి భ్రుకుటి మధ్యలో. ప్రతిదానికీ ప్రత్యేకమైన సార్థకత వుంది, నీకో ప్రత్యేకమైన ఫలితాన్నిస్తుంది. కాని కేంద్రీయ పురుషుడు హృదయంలో వున్నాడు. హృదయంనుండి

16/4/2019.

అఖిల

అఖిల భారత పత్రిక

ఏప్రిల్ 2019



ప్రకాశము, ప్రేరణ, అంతర్దర్శనం

సంపాదకీయం:

తమ సంభాషణల సందర్భంలో మదర్ చెప్పిన కొన్ని కథలను యీ సంచికలో మీ ముందుంచ బోతున్నాం. ఆమె కనుల ముందు జరిగిన యధార్థ సంఘటనలే యీ కథలు. అందుచేత మార్మికవాదులు తరచుగా చెప్పే ప్రతీకాత్మక కథలకన్న వీటికి లోతైన విలువ వున్నది, ఇవి చాలా ప్రత్యేకమైనవి పరిమళభరితమైనవి. ఆమె చెప్పిన సృష్టికి సంబంధించిన కథలు సైతం, గ్రంధాలలో చదివినవి లేక యితరుల ద్వారా విన్నవి కావు. ఆమె సుదీర్ఘ ఆధ్యాత్మిక మహాయానంలో ఆమె పొందిన అనుభవాలు, సాక్షాత్కారాలు. మనం అది వరకు చూచివుండి వున్నా, వాటి పూర్తి ప్రాముఖ్యతను గ్రహించలేకపోయినవాటిని దైవం యే విధంగా చూస్తుందో యీ కథలు మనకు చూపిస్తాయి. మనం ఒక గొప్ప యెరుకతో నివసించ గలిగేటట్లు యివి మనలను చైతన్యవంతులను చేస్తాయి. అవి నిజజీవితానికి సంబంధించిన సంఘటనలు గనుక, నిజంగా, అల్పమైనవీ, అతి సాధారణమైనవీ అంటూ యేమీ లేవని కూడా యీ కథలు మనకు తెలుపుతాయి. అత్యంత అల్పమైన విషయాలను కూడా ఒక ఉదాత్తమమైన దృక్కోణం నుండి చూడగలమని యీ కథలు మనకు తెలుపుతాయి.

అనువాదం: కె.వి. రావు (9849929254)



నా మిత్రులలో ఒకరు భారతదేశ యాత్ర జేసినందున అతడి యాత్రావిశేషాలను తెలియజేయమని అభ్యర్థించడం జరిగింది. అక్కడ ఎంతో సులభంగా అన్నింటినీ నమ్మే ఒక వృద్ధురాలున్నది. అతడి నామె 'భారతదేశంలో ఆత్మలను లెక్కించుతారా?' అని అడిగింది. 'అవును' అన్నారాయన. 'అక్కడెన్ని వున్నవి?' అని వృద్ధురాలు ప్రశ్నించింది. 'ఒక్కటి మాత్రమే' నని ఆయన సమాధానం.

CWM 4:48

అమ్మ

ప్రకాశాలు

సృష్టికథ

తనను తాను చూసుకునే నిమిత్తమై పరమోన్నతుడు తనను తనలోనే బహిర్గతం చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు మొట్టమొదట ఆయన లోని ప్రపంచ జ్ఞానాన్ని దానిని సృజించేశక్తిని బహిర్గతం జేసుకున్నారు. ఈ జ్ఞాన-చైతన్యం, క్రియాశక్తి దాని, పనిని ఆరంభించినది. పరమోత్తమ సంకల్పంలో ఒక ప్రణాళిక ఉన్నది. ఈ ప్రణాళిక ప్రప్రథమ సూత్రం సారభూత ఆనందం, సారభూత స్వేచ్ఛ రెండూ వ్యక్తమవడం. అది ఈ సృష్టిలో అత్యంత ఆసక్తికరమయిన లక్షణంగా కన్పించింది. ఈ ఆనందాన్ని స్వేచ్ఛను రూపాలలో వ్యక్తం చేయడంకోసం మధ్యంతర జీవులు అవసరమయినవి. ప్రప్రథమంగా విశ్వజనీన అభివృద్ధిని ఆరంభించడానికి నాలుగు దివ్యజీవులు వెలువడ్డాయి. పరాత్పరునిలో వెలువడడానికి సిద్ధమై అంతర్నిహితంగా వున్నదంతా క్రమంగా వస్తురూపం తీసుకోవడమే ఆ విశ్వజనీన అభివృద్ధి. ఆ దివ్యజీవులు తమ ఉనికి సంబంధిత సూత్రంలో చైతన్యం, వెలుగు, ప్రాణం, ఆనందం, ప్రేమ, సత్యం. వీటికి అత్యద్భుతమైన మహాశక్తి, గొప్పబలం ఉన్నదనే స్పృహ వీటి కుంటుందని నీవు తేలికగానే ఊహించుకోగలవనుకుంటాను. ఎందుకనంటే అవి సారతః వీటి అసలు సూత్రాలే. ఈ సృష్టి స్వయంగా స్వేచ్ఛయే అయినందున ఎంపిక చేసుకొనే పూర్ణ స్వేచ్ఛ వాటికున్నది. ... అవి పని నారంభింపగనే అదెలా చేయాలననే స్వంతభావన వాటికున్నది. పూర్తి స్వేచ్ఛ వున్నందున సృష్టిని స్వతంత్రంగా చేయాలనుకున్నవి. మీ కింతకు ముందు నేను చదివిన దానిలో శ్రీఅరవిందులవారన్న సేవకపరికరం వైఖరితోగాక సహజంగా యజమాని వైఖరిననుసరించాయి, — అనవచ్చునంటే — విశ్వంలో అస్థవ్యస్తతంతటకి అతిముఖ్యమైన కారణం యీ పొరపాటే. వాటికి పరమోత్తమునికి మధ్య యీ వేర్పాటు అసలు కారణం వేర్పాటు జరిగిన వెంటనే చైతన్యం జడచేతనగా, వెలుగు చీకటిగా, ప్రేమ ద్వేషంగా ఆనందం బాధగా, ప్రాణం మరణంగా సత్యం అసత్యంగా మారినవి. వేరయి అస్తవ్యస్థంగా ఉన్న అవి స్వతంత్రంగా తమ సృష్టులతో ముందుకు సాగాయి. తత్ఫలితమే మనం చూస్తున్న యీ ప్రపంచం. దశలవారిగా ప్రపంచ ప్రగతి జరిగింది. అదంతా చెప్పాలంటే నిజానికి కొంత ఎక్కువ సమయం పడుతుంది. కాని చివరికి ...

చీకటిగా, జడంగా, హీనంగా ఉండే పదార్థమయి ముగిసింది. అత్యంత ప్రధానంగా ప్రపంచాన్ని సృష్టించడంకోసం ఈ నాలుగు జీవులను ఉద్ధరింపజేసిన సృజనశీల క్రియాశక్తి, జరుగుతున్న దానిని ప్రత్యక్షంగా చూసి పరమోత్తముని వైపు తిరిగి జరిగిపోయిన చెడు విరుగుడు కోసం, బాగుచేయడంకోసం ప్రార్థించింది.

అప్పుడు ఆమె చైతన్యాన్ని జడచైతన్యంలోకి, ఆమె ప్రేమను వేదనలోనికి, ఆమె సత్యాన్ని అసత్యములోనికి అధోముఖంగా అట్టడుగు దాకా చొరుచుకొని పొమ్మని ఆజ్ఞాపింపబడిందామె, ఆరంభంలో ఉద్భవించిన దానికంటే హెచ్చుగా ఓ మహాచేతన, ఓ మరింత సంపూర్ణ ప్రేమను, సత్యాన్ని మేల్కొల్పడానికి పదార్థ విశ్వాన్ని తిరిగి తన పరమోత్తమ ఆరంభంలోనికి తీసుకురావడమనే విముక్తి చలనం ఆరంభమవడానికి భయానకమైన పదార్థంలోనికి —చెప్పవలసివస్తే— దుమికి మునకవేసింది.

కాబట్టి అంతర్వ్యలన పరంపర అని పిలువదగినవి అంతర్వ్యలన చరిత్ర పదార్థంలో ఉన్నది. ఈ అంతర్వ్యలనాల ప్రస్తుత ఫలితం జడచేతననుండి అతిమనస్సు వెలువడడం. కన్పిస్తున్న రూపం తర్వాత మరేదీ ఉండబోదని సూచిస్తున్నదేమీ లేదక్కడ. ఎందు వలనంటే పరమోన్నతుడు అక్షయుడు గనుక. ఎల్లప్పుడూ నూతన ప్రపంచాలను సృజించుతూనే వుంటాడు. అదీ నా కథ.

CWM 9:206- 8

దేవతల జననం

'అదితి' అని మనం పిలుస్తున్నదేదో అది సృజనశీలమయిన చేతన, అవును అదే సృజనశీల చేతన..... దీని గురించి పూర్తిగా చిన్నపిల్లలకు చెప్పినట్లు చెప్పబోతు న్నాను, సృష్టి కార్యాన్నామె స్వీకరించినప్పుడు తన అస్తిత్వం నుండి నాలుగు రూపాలను వెలువరించారు. ఈ నాలుగు రూపాలకు విశ్వాన్ని అభివృద్ధి చేసే కార్యం అప్పగించబడింది. ఇప్పటికే దీన్ని గురించి వొకమారు చెప్పినట్లున్నాను. అప్పుడు విశ్వం చెడుగా తయారైంది. అని మన భాషలో చెప్పవచ్చు. కాబట్టి విషయాలు తప్పవడంతో ఆమె సకల జీవులతో మరొకసృష్టి చేయడంతో వారే దేవతలయ్యారు, నాలుగు ప్రసారాలతో సృజింపబడిన అపసవ్యతకు సమాంతరంగా సవ్యత, అభివృద్ధి పరమోన్నతుని మార్గదర్శకత్వంలో జరిగింది. ఒక క్రమపద్ధతిలో

లోకాలన్నీ మరీమరీ పదార్థంవైపు దిగివచ్చాయి. తర్వాత వ్యక్తమైన దేవతలందరు శ్రీఅరవిందులు వారన్న అధిమనస్సు పరగణాలలో మహనీయాతి మహనీయంగా, ఒక రూపం తీసుకోవడం ద్రవ్యీకరణం చెందటం జరిగింది. తరువాత వెలువడిన దేవత లందరూ ఈ శ్రేణికి చెందుతారు. అక్కడనుండి పదార్థ విశ్వసృష్టిపై పృథ్వి సృష్టిపై అధ్యక్షత వహించారు. బహుసులభంగా పరిష్కరించడంకోసం సమస్యను కుదించి ఒక్కచోటుకు తీసుకువచ్చి కేంద్రీకరించడానికి విశ్వమంతటికి ప్రతినిధిగా పృథ్విని ఓ సంకేత సృష్టిగా తయారుచేయడం ఆ నిర్వహణలో వొకటి. ఖగోళశాస్త్రి దృష్టిలో ఈ పృథ్వి అత్యంత సూక్ష్మమయినదైనప్పటికీ అప్రధానమైనదైనప్పటికీ విస్వసృష్టియొక్క నిగూఢదృష్టిలో ఎంతో ప్రాధాన్యత గలది. అది విశ్వాన్ని ఎంతో పరిపూర్ణంగా సంకేతరూపంలో తెలియజేస్తుంది. పృథ్విని రూపాంతరీకరించడంలో ఏ ప్రక్రియద్వారా ఒకదాని నుంచి మరొకదానిపైకి ప్రభావం వ్యాపిస్తుందో ఆ ప్రక్రియ ద్వారా లేక సామరస్యతద్వారా విశ్వరూపాంతరీకరణ సంభవిస్తుంది. గనుక యిది పరిపూర్ణంగా ప్రాతినిధ్యం వహింపగల్గిన ఒక సంకేతం. ఎందుకంటే పృథ్వి విశ్వానికొక సంకేతం. ఇది దేవతలు అవలంబించిన విధానం. దేవతల ఉనికికి స్థానమయిన ఈ పరగణాను శ్రీఅరవిందులు 'అధిమనస్సు' అన్నారు.

CWM7:158 *అనువాదం: అరుణామోహన్ (99866117137)*

కోల్పోయిన స్వర్గం

జంతుసంబంధ దివ్యత్వదశనుండి, మానసిక అభివృద్ధిద్వారా, మానవజాతి సచేతన దివ్యత్వంలోని కెదగాలని కోరుకొనడంగా, జ్ఞానవృక్ష ఫలాన్ని తినడం అనే సంకేత రూపంలో ఈడెన్ ఉద్యానవనంలోని సర్పం కథ తెలుపుతోందని థియోన్ యెప్పుడూ చెప్తూండేవాడు. ఈ సర్పం సప్త వర్ణ రంజితమనీ, పట్టకం రంగులన్నింటినీ ప్రతిబింబిస్తూంటుందనీ, అదెంతమాత్రం దుష్టశక్తి కాదని, అది పరిణామ శక్తి — క్రియాశక్తి — పరిణామ శక్తి యనీ థియోన్ యెప్పుడూ చెప్తూండేవాడు.ఈ పరిణామశక్తి, జ్ఞానఫలాన్ని వాళ్ళు రుచిచూచేటట్లు చేయడం సహజం గదా! థియోన్ చెప్పిన దాని ప్రకారం, యెహోవా అసురుల నాయకుడు, అత్యున్నత ఆసురుడు, ప్రతి దానిని లోబరుచుకొని తన అధీనంలో వుంచుకోవాలని కోరే ఆహంకారిక భగవంతుడు. అందుచేత వీరి యీ చర్య అతనికి కోపం తెప్పించింది. ఎందుకనంటే

అది, మానవజాతిని చేతనా పరిణామంద్వారా దేవతలయ్యేటట్లు చేసింది. అందుకని అతడు వారిని స్వర్గంనుండి బహిష్కరించాడు.

పిల్లల కథలాగా చెప్పినప్పటికీ, ఈ కథలో యెంతో గొప్ప సత్యం వుంది. యెంతో గొప్పసత్యం.

దిమదర్ ఒక శిష్యునితో సంభాషణలు ఫిబ్రవరి 4, 1961

సావిత్రి, సత్యవంతుల కథ

పృథ్వి ఒక ప్రాతినిధ్యాత్మక, ప్రతీకాత్మక ప్రపంచం. దానికి అత్యంత ఘనిష్ట సత్యతను కట్టబెట్టే ఒకవిధమైన స్ఫటికాలగడ్డ, పరిణామ క్రమ కేంద్రీకరణ. దాన్నీ విధంగా తీసుకోవాలి. పృథ్వి చరిత్ర ఒక ప్రతీకాత్మక చరిత్ర. భూమిమీదే అవతరణ జరుగుతుంది. (అది విశ్వజనీన చరిత్ర కాదు, ఐహిక సృష్టి చరిత్ర) వ్యక్తిగత ఐహిక అస్తిత్వంలో లేక జీవిలో, వ్యక్తిగత ఐహిక వాతావరణంలో అవతరణ జరుగు తుంది.

సావిత్రి విషయం చూద్దాం. ఈ విషయాన్నది చాలా చక్కగా వివరిస్తుంది. జగజ్జనని, జగత్తంతటా వ్యాపించివుంది. జగత్తు లో పని చేస్తోంది. పరిణామాన్నితన పరిపూర్ణతకు, తన గమ్యానికి చేర్చేందుకు జరిగే పని అంతటికీ ఘనిష్టరూపం యివ్వబడేది భువిపైననే, అది సరే! మొట్టమొదట జగజ్జననిగా ప్రాతినధ్యం వహిస్తూ ఒక రూపం వెలువడింది. భూమి తనను తాను సంసిద్ధం చేసుకొనే విధంగా సహాయపడేందుకు అది భూమిమీద యెల్లప్పుడూ వుంటుంది. సన్నద్ధత పూర్తైన పిదప, జగజ్జనని స్వయంగా, తన పనినిని పూర్తి చేయడానికి అవతరిస్తుంది. ఈ పనిని ఆమె సత్యవంతునితో కలిసి చేస్తుంది. సత్యవంతుడు పృథ్వి అంతరాత్మ. ఆమె పృథ్వి అంతరాత్మతో సన్నిహిత యేకత్వంలో నివసిస్తుంది. ఇద్దరూ కలిసి ఆ కార్యం నిర్వహిస్తారు. “ఇదిగో యిక్కడ నేను నా కార్యాన్ని నిర్వహిస్తాను.” అంటూ ఆమె పృథ్వి అంతరాత్మను తన కార్యంకోసం యెన్నుకొంది. మరెక్కడో అయితే (ఉన్నత చేతనా పరగణాలను అమ్మ సూచిస్తారు.) “ఉంటే” చాలు, విష యాలు “ఉండవలసిన విధంగా ఉంటాయి.” ఇచట భూమిమీద, నీవు పని చేయవలసి వుంటుంది. జగజ్జనని ఉత్పతనాలు, ప్రభావాలు వుంటాయనేది స్పష్టమే. కాని విషయం యిక్కడ “సాధించబడుతుంది.” పని జరిగే చోటు “యిదే.” ఆమె విశ్వ

జనీనస్థితిలోనూ, ఆవలా, మహదానందంగా జీవించడానికి బదులుగా, కాలాతీత, విశ్వాతీత శాశ్వతత్వంలో మహదానందంగా జీవించడానికి బదులుగా, "లేదు, నేను యిక్కడ నా కార్యం నిర్వహించబోతున్నాను. "యిక్కడ" పని చేయాలని నేను వాంఛిస్తున్నాను" అంటున్నది. అప్పుడు పరాత్పరుడు ఆమెతో "నీవు ప్రకటించినది" "నా పరమేచ్ఛనే" అన్నాడు. ...నేను యిక్కడ పని చేయాలనుకుంటున్నాను. అంతా సిద్ధమైన పిదప భూమి తయారైన పిదప మానవ జాతి సంసిద్ధమైన పిదప (యే వక్కరికీ అది తెలియకపోయినా) "మహనీయక్షణం" యేతెంచినపుడు ... అవును, నా కార్యం నిర్వహించడానికి నేను అవతరిస్తాను."

అదీకథ!

అమ్మ: ఒక శిష్యునితో సంభాషణలు జూలై 28, 1961

పరాత్పరునకు ఆసురుడు విసిరిన సవాలు

నాకోవిధమైన జ్ఞాపకంలాంటిది వుంది. నా కెవరూ చెప్పనటువంటి, చాలా పురాతనమైన కథకు సంబందించిన జ్ఞాపకం అది. అందులో, మొట్టమొదటి అసురుడు, పరాత్పరునకు విసరిన సవాలు వుంది. "నేనూ నీ అంతగొప్ప వాడిని?" అన్నాడు సమాధానం "నీవు నాకంటె గొప్పవాడివి కావాలని అభిలషిస్తున్నాను. ఎందుకనంటే ఆ పైన యిక యే ఆసురుడూ వుండడు."

ఈ జ్ఞాపకం యెక్కడో చాలా సజీవంగా వుంది. నీవు "సకలానివి" అయితే యింకేమీ వుండదు, అంతా అయిపోయినట్లే — యిక్కడ గమనించవలసింది ఆసురుని ప్రగాఢవాంఛ పరాత్పరుని కంటె తాను గొప్ప వాడవ్వాలని. అందుకు పరాత్పరుడు "నాకంటె గొప్ప వాడిగా తయారవ్వు, అప్పుడు అసురుడనేవాడెవ్వడూ ఉండనే వుండడు." అని సమాధానం యిచ్చాడు.

తక్కువ పరిమాణంలో, భూమిమీద వున్నదనే చేతనకు సంబంధించిన ఒకానొక స్థాయిలో, యేం జరగబోతున్నదనే దానిని గురించి విచారించడం పూర్తిగా అసాధ్యమౌతుంది. ఒకే ఒక మహాక్రియాశక్తి, ఒకే ఒక దివ్యచేతన ఒక మహాశక్తి కార్యం నిర్వహిస్తున్నాయనేది కళ్ళకు కట్టినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఆ "గొప్ప" శక్తివంతుడవ్వడం గొప్పగా అవ్వడం అనే భావన, సంకల్పం, గాఢవాంఛ — అనేది పరిమితులు లేని స్థాయి దాకా విస్తరించుకొనేటట్లు ముందుకు నెట్టేది "అదే మహాక్రియాశక్తి."

నీవు పరిమితిరహిత స్థితికి వెళ్ళగానే అంతా అయిపోయినట్లే.

పరస్పరం వ్యతిరేకించుకొనే రెండుశక్తుల భావం, మేలు చేసే శక్తి కీడుకలిగించే శక్తి, వాటిమధ్య పోరు, చివరకు దేనిమాట చెల్లుబాటవుతుంది, అనే భావాలు పురాతన భావాలు. అటువంటి కథలతో పిల్లలకు వినోదం కలిగించిన ఒకానొక కాలం వుండేది. అవి కేవలం పిల్లల కథలు.

కొద్దిమంది (నీ కిష్టమైతే, కొన్ని జీవులు లేక క్రియాశక్తులు లేక చేతనలు) పురోగమించాలంటే తమను తాము యిచ్చివేసుకోవలసి, నిమజ్జనం చేసుకోవలసి వుంటుంది. తమను తాము సంపూర్ణంగా లేకుండా చేసుకోవలసి వుంటుంది. అప్పుడే వాళ్ళు సాక్షాత్కారం పొందుతారు. ఇతరులకు మార్గం పూర్తిగా వ్యతిరేకమైనదిగా వుంటుంది. అంటే అదొక వికాసం, ఒక ఆధిపత్యత, అద్భుతమైన పరిణామాలలో జరిగే విస్తరణ. ఆ విస్తరణ, వేర్పాటు యిక నెంత మాత్రం లేకుండా అదృశ్యమై పోయేంతవరకు జరుగుతుంది.

కొంతమంది యీ మార్గానికి మొగ్గు చూపితే మరికొంతమంది మరోదానికి మొగ్గు చూపుతారు. కాని చివరకు చేరుకొనేటప్పటికీ, అన్నీ కలుసుకుంటాయి. చిట్టచివరకు ఆవశ్యకమైనదేమిటంటే పరిమితులు అంతంగావడం.....

అమ్మ: ఒక శిష్యునితో సంభాషణలు: జూలై 31, 1963

దైవస్పర్శ

ఫ్రాన్సులో ఇటువంటి విషయమే ఒకటి తటస్థించింది. ఏ విధమైన చదువుగాని, పెద్దల బోధనలుగాని లేనటువంటి ఒక చిన్నమ్మాయి, చాలా చిన్నమ్మాయి విషయం, చాలా కాలం క్రితం తటస్థించిన విషయం యిది. ఆమె ఒక నృత్య కళాకారిణి, చాలా మంచి కళాకారిణి. ఆమెను నృత్యం నేర్చుకొనడానికి, ఆ రోజుల్లో సాధారణంగా యెప్పుడూ జరుగుతుండే విధంగానే చిన్నతనంలోనే, యెనిమిదేళ్ళ వయస్సులోనే ఆ స్కూలులో చేర్పించారు. చరిత్ర, జాగ్రఫీ, లెక్కలు తదితర విషయాలు నేర్చుకొనడానికి బదులు ఆమె నృత్యం నేర్చుకుంది. తనను తాను యితరులకు స్పష్టంగా యెలా తెలియజెప్పుకోవాలో కూడా ఆ అమ్మాయికి తెలియదు. ఆమెకు తెలివి వున్నప్పటికీ దానికి తగిని శిక్షణ లేదు. ఆమె యెలాగో ఆకర్షణకు లోనైంది. దైవమును పొందాలని ఆపుకోలేని ఆకాంక్ష కలిగింది, ఆతనికి తన్ను తాను అర్పణ

చేసుకోవాలనుకొన్నది. నాటర్ డామ్‌లోని గారడీవానిలాగా, మొదట్లో ఆమె దైవం గౌరవార్థం నాట్యం చేయ మొదలుపెట్టింది. నిజంగా ఆమె చాలా చక్కగా నర్తించేది. తరువాత, తానేం అనుభూతిచెందుతున్నదో దాన్ని అకస్మాత్తుగా వ్యక్తం చేయాలనుకొన్నది. లేఖలు వ్రాయ మొదలుపెట్టింది, అవి అద్భుతమైన కవితాధోరణిలో వుండేవి. ఆశ్చర్యం కలిగించే రీతిలో, ఆశ్చర్యం గొలిపే విషయాలను తెలిపేది. పుట తరువాత పుటగా, సమస్తాన్నీ ఒక అసాధారణ సౌలభ్యంతో వ్రాసింది. అదిలా జరిగింది. కొన్ని పరిస్థితుల వల్ల ఆమె కొన్ని యిబ్బందుల్లో పడింది. ఆమె మరచి పోయిన లేక వదలివేసిన పాతస్వభావం వైపు, ఆమె ప్రకృతిలో వున్నదేదో వెనక్కు లాగింది — అదే ఆమెను వాస్తవంలో పడవేసింది, వాస్తవాన్ని గమనించే స్థితికి తీసుకొచ్చింది, విషయాలను బాహ్యామైనవాటిగా చూడటం జరిగింది.

ఆ వెంటనే, ఆ తరువాత రెండు మాటలు కూడా కలపడం చేయలేకపోయింది. అసంఖ్యాక అక్షరదోషాలు లేకుండా ఒక వాక్యం కూడా వ్రాయలేకపోయింది.

ఒకానొక ప్రేరణ దశలో వున్నప్పుడు ఒక్క పొరపాటు జరుగకుండా ఆమె ఒక గొప్ప రచయితలా వ్రాసేది. ఆ స్థితినుండి బయటపడగానే, తిరిగి భూమీమ్మది చేతనలోనికి తిరిగి — అంటే జీవనావసరాలు, ప్రతి నిమిషపు ఆవశ్యకతలు వగైరాలలో — పడిపోగానే, అంతా అదృశ్యమైపోయేది. పొరపాట్లు లేకుండా ఒక్క వాక్యం కూడా వ్రాయగలిగేది కాదు. వ్రాసినా అది పూర్తిగా సంస్కారరహితమైనదిగా వుండేది.

ఇప్పుడు చూడండి, యదార్థచేతనను గనుక పొందగలిగితే, పరిష్కరించలేని యే సమస్యా యిక నెంతమాత్రం వుండదు. నీవెలా వుండి తీరాలో అలా తయారవుతావు. నీవు తెలుసుకొని తీవలసినదాన్ని తెలుసుకొంటావు. నీవు చేసి తీరవలసినదాన్ని చేయగల శక్తి నీకు లభిస్తుంది. నీవు కష్టాలని చెప్పుకొంటున్నవన్నీ సహజంగానే వెంటనే అదృశ్యమైపోతాయి.

నేనిప్పుడు మాట్లాడుతున్నామె విషయంలో జరిగిందేమిటంటే, ఆమెను క్రిందికి పడలాగింది, ఆమెలోనే వున్నదేదో కాదు. అది మరో వ్యక్తిలో వుంది. దురదృష్టవశాత్తూ తరచుగా అలాగే జరుగుతుంది. జీవితంలో కొన్ని బాధ్యతలను వ్యక్తి తన మీద వేసుకొంటాడు, అదిగో అవి అతడు పురోగమించకుండా అతనిని వారిస్తాయి.

CWM 7:395   అనువాదం: కె. వి. రావు

విశ్వాసము, నిర్లిప్తత శక్తి: మిస్టర్ టైగర్

ఇది బౌద్ధులకు చెందిన ఒక కథ, బహుశా మీకు తెలిసే వుంటుంది. ఇది నూతనమైనది కానీ దీనికి అధికారికమైన యోగ్యత వుంది. దీనిని నేను మేడమ్ Z ద్వారా విన్నాను. మీకు తెలిసినట్లుగా ఆమె ఒక ప్రముఖ బౌద్ధురాలు, ప్రత్యేకంగా లాసాను చేరిన మొదటి ఐరోపా మహిళ. టిబెట్‌కు ఆమె చేసిన ప్రయాణం దుర్భర మైనది, వడలు జలదరింప జేసేది, ఈ ప్రయాణం గురించిన సంఘటనలు ఆమె సవివరంగా వర్ణించింది, దానిని ఈ సాయంత్రం మీతో చెప్పబోతున్నాను.

ఆమె సామూహిక ప్రయాణం చేసే ఒక నిర్దిష్ట ప్రయాణీకుల గుంపులో వుంది, ఇండో-చైనా ద్వారా టిబెట్‌కు చేరటం సులభం కనుక ఆ వైపునుండి వారు ప్రయాణిస్తు న్నారు. ఇండో-చైనా విస్తారమైన అరణ్యాలతో నిండి వుంది, ఈ అరణ్యాలలో పెద్ద పులుల బెడద వుంది. నరభక్షకులుగా మారాయి... అలా జరిగినపుడు వాటిని "మిస్టర్ టైగర్ " అని పిలుస్తారు. చీకటి పడిన ఒక సాయంకాలం వారంతా దట్టమైన ప్రాంతంలో వున్నప్పుడు - వాళ్ళు విడిది సురక్షితంగా చేయాలంటే ఈ అరణ్యాన్ని దాటాలి. అప్పుడు మేడమ్ జెడ్ అది తను ధ్యానం చేసే ఘడియ అని గ్రహించింది. చాలా క్రమపద్ధతిలో ఒక్కసారికూడా విడువకుండా నిర్దిష్ట సమయంలో ధ్యానం చేసే అల వాటు వుంది. అది ఆమె ధ్యానించే సమయం గనుక ఆమె తన సహచరులతో అన్నది, మీరు ప్రయాణం కొనసాగించండి, నేను ఇక్కడ కూర్చుని ధ్యానం చేసుకుం టాను, నేను ఎప్పుడు దీనిని పూర్తి చేస్తానో అప్పుడు వచ్చి మీతో కలుస్తాను. అంతవరకు తరువాతి మజిలీ చేరి అక్కడ విడిది ఏర్పాటు చేయండి. ఆమెతో వున్న ఒక కూలీ తన స్వంతభాషలో ఎంతో సహజంగా "లేదు మేడమ్ అది అసాధ్యం, పూర్తిగా అసాధ్యం" అన్నాడు. అతడు సంభాషించాడు. మేడమ్ Z టిబెట్టుభాషను టిబెట్టుజాతీయునిలా మాట్లాడగలదు. ఇది అతడు వచ్చి రాత్రిభోజనం కొరకు చూసే సమయం. మేము మిమ్ములను వదిలిపెట్టలేము. మీరు ఇక్కడ ఆగలేరు!" ఇది తనను ఎంత మాత్రం ఇబ్బంది పెట్టదని, తన క్షేమం కన్నా ధ్యానం మరింత ముఖ్యమని ఆమె సమాధానం చెప్పింది. దాంతో వారంతా ముందుకు సాగారు, ఆమె అక్కడ ఒంటరిగా వుండవలసివచ్చింది.

ఆమెతో తర్కించడం అసాధ్యం గనుక ఎంతో అయిష్టంగా వాళ్ళు ముందుకు

కదిలారు. ఆమె ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నప్పుడు దానినుండి ఆమెను ఏదీ నిరోధించలేదు. వాళ్ళు వెళ్ళిపోయారు. ఒక చెట్టు క్రింద సౌకర్యంగా కూర్చుని ధ్యానంలోకి ప్రవేశించింది. కొంచెంసేపు తర్వాత ఒక అనాహ్లాదకరమైనదేదో ఆమె కనుభూతమైంది.

అది ఏమిటో చూద్దామని కళ్ళు తెరిచింది.... సరిగ్గా ఆమె ముందు మూడు, నాలుగు అడుగుల దూరంలో మిస్టర్ టైగర్ వుంది! — కళ్ళల్లో పూర్తిగా ఆకలి వాంఛతో. ఒక మంచి బౌద్ధుడిలా ఆమె అన్నది. "సరి, ఒకవేళ నేను నిర్వాణాన్ని సాధించే మార్గం ఇదే అయితే, మరీ మంచిది. కేవలం నేను నా శరీరాన్ని ఒక సరైన యుక్తమైన రీతిలో వదలివేయడానికి సిద్ధం కావాలి. చలించకుండా చిన్న స్పందన కూడా లేకుండా, ఆమె తన కళ్ళను మూసుకొని మళ్ళీ ధ్యానంలోకి ప్రవేశించింది. ఇంకా గాఢమైన ఇంకా తీవ్రమైన ధ్యానంలోకి ప్రవేశించింది. ఇంకా గాఢమైన ఇంకా తీవ్రమైన ధ్యానంలోకి ప్రపంచ భ్రమనుండి పూర్తిగా తనను తాను వేరుచేసుకొని నిర్వాణంలోకి సాగడానికి సిద్ధం చేసుకుని.... ఐదునిమిషాలు గడిచాయి. పది నమిముషాలు అరగంట ఏమీ జరగలేదు. ధ్యానం పూర్తయ్యే సమయం వచ్చింది, ఆమె కళ్ళు తెరిచింది. ... అక్కడ పులి లేదు ! నిస్సందేహంగా ఆమె చలనరహిత శరీరం చూసి భక్షించడానికి సరైనది కాదని అది తలచింది. ఒక్క హైనాలు తప్ప మిగిలిన అన్ని ఇతర జంతువులలాగే పులులు కూడా మరణించిన శరీరంమీద దాడి చేయవు. భక్షించవు. బహుశా ఇటువంటి నిశ్చలతకు గాఢంగా ప్రభావితమై వుండచ్చు. ధ్యానతీవ్రత వలన అని నేను ధైర్యంగా చెప్పలేను. అది ఉపసంహరించు కొంది. ఆమె ఒటంరిగావుంది, ప్రమాదంనుండి బయటపడింది, నిశ్శబ్దంగా తన మార్గంలో వెళ్ళి, విడిది చేరిన తర్వాత ఆమె అన్నది." నేను వచ్చాను"

CWM 9:54

ఒక కోరికను అధిగమించడంలో సంతోషం

ఒక కోరికను తృప్తి పరచడం కన్నా దానిని అధిగమించడంలో ఇంకా గొప్ప సంతోషం వుంటుందని బుద్ధుడు చెప్పాడు. ఇది అందరూ పొందగలిగే ఒక అనుభవం, వాస్తవంగా ఆసక్తికరమైనది, చాలా ఆసక్తికరమైనది. ఇది ప్యారిస్‌లో జరిగింది. మాసెనెట్ సంగీతరూపకం మొదటిరాత్రి అంటే ఒక మొదటి ప్రదర్శన. దాని కెవరినో ఆహ్వా



నించారు. ఆ రూపకం ఎవరిదో నాకు గుర్తులేదు. అంశం శుద్ధమైనది, ప్రదర్శన నాణ్యమైనది. సంగీతం అనాహ్లాదంగా లేదు. అది మొదటిసారి, ఈ వ్యక్తిని లలితకళల మంత్రి కూర్చునే ప్రత్యేక స్థానానికి ఆహ్వానించారు. ప్రభుత్వ నాటకశాలలో మొదటి రాత్రులలో యిప్పటికి ఒక ప్రత్యేక ఆసనం వుండే అర వుంటుంది. ఈ లలితకళల మంత్రి చాలా నిష్కపటియైన వ్యక్తి, ఒక వృద్ధ గ్రామీణుడు, ఇతడు ప్యారిస్‌లో ఎక్కువగా నివసించలేదు. అతడి మంత్రిత్వానికి అతడు కొత్త, అలాగే కొత్తవిషయాలను చూడడంలో నిజంగా ఒక బాలుడు ఆనందాన్ని పొందుతాడు. అయినప్పటికీ అతడు మర్యాదస్తుడు. అతడు ఒకస్త్రీని ఆహ్వానించి ఆమెకు తన ముందున్న ఆసనాన్ని ఇచ్చి తాను వెనుక కూర్చున్నాడు. కానీ అతడు పూర్తిగా చూడలేకపోతున్నాడు. గనుక సంతోషంగా లేడు. ఇలా ముందుకు వంగి, దానిని కనిపించనీయకుండా చూడడానికి ప్రయత్నిస్తున్నాడు. అప్పుడు ముందున్న స్త్రీ ఇది గమనించింది. ఆమెకు కూడా ప్రదర్శన ఆసక్తికరంగా వుంది. చాలా బాగా వున్నట్లుగా గుర్తించింది. ఆమె దానిని ఆమె ఇష్టపడలేదని కాదు, దానిని చాలా ఇష్టపడింది. ప్రదర్శనను ఆనందిస్తూవుంది; కానీ ఈ మంత్రి చూడలేకపోతున్నందుకు సంతోషంగా లేకపోవడం చూసింది. కనుక చాలా అప్రయత్నంగా, తన కుర్చీని వెనక్కు నెట్టి కొంచెం వెనక్కు వెళ్ళి, అతడు ముందుకు వచ్చి పూర్తి దృశ్యాన్ని చూసేట్లుగా, తాను ఏదో ఆలోచిస్తున్నట్లుగా వెనక్కు లాక్కుంది. ఎప్పుడైతే ఆమె వెనక్కు వెళ్ళి ఆ ప్రదర్శనను చూడాలనే తన కోర్కెలను పూర్తిగా విడిచిపెట్టిందో అప్పుడు మనసు ఒక ఆంతరిక సంతోషంతో నిండిపోయింది. విషయాలతో ఉన్న ఆమె సకల బంధం నుండిఒక విడుదల, ఒక విధమైనశాంతి, తనను తాను తృప్తిపరచుకోడానికి బదులు ఇతరులకోసం కొంత చేయడంలో తృప్తి ఆ సాయంత్రం అది ఆమెకు సంగీతరూప కాన్ని విన్నదానికన్నా అనంతంగా ఎక్కువ సుఖాన్ని విస్తారంగా ఇచ్చింది. ఇది నిజమైన అనుభవం. అది ఒక పుస్తకంలో చదివిన ఒక చిన్న కథ కాదు. అది సరిగ్గా ఈ వ్యక్తి బౌద్ధుల క్రమశిక్షణ గురించి సరిగ్గా అధ్యయనం చేస్తున్న కాలం, బుద్ధుని ప్రవచనాలను ధృవీకరించేవిధంగా ఆమె ఈ ప్రయోగాన్ని ప్రయత్నించింది.

నిజంగా ఇది ఎంత ఘనిష్టమైన అనుభవమంటే మీకు తెలుసా యెంతో యదార్థమైనది.... రెండుక్షణాల తర్వాత, ఆప్రదర్శన, సంగీత, నటుల దృశ్యము, చిత్రాలు అన్నీ పూర్తిగా అప్రధాన అంశాలయ్యాయి. పూర్తి అప్రాముఖ్యంగా, తనలో

దేనినో కొంత అధిగమించిన సంతోషము, కేవలం స్వార్థం కోసం చేయని కొంత విషయంవల్ల కలిగిన సంతోషం లభించింది. ఈ సంతోషం మొత్తం అస్తిత్వాన్ని ఒక అసమానమైన ప్రశాంతతతో నింపింది.ఒక మనోజ్ఞానానుభవం ..... ఇది కేవలం ఒక వ్యక్తికి సంబందించిన వ్యక్తిగత అనుభవంకాదు. దీనిని ప్రయత్నించాలనుకొనే వాళ్లంతా దీనిని పొందవచ్చును.

CWM7:37-38

స్తుతివాక్యాల పట్ల ఉపేక్ష

మేడమ్ డేవిడ్ -నీల్‌ను గురించి మీతో సంభాషించానా, లేదా? మేడమ్ డేవిడ్ -నీల్ ఒక కరుడుగట్టిన బౌద్ధమతస్తురాలు, ఒక గొప్ప జ్ఞానప్రతిభావంతురాలు. ఆమె భారతదేశానికి వచ్చినపుడు గొప్ప ప్రాజ్ఞులను, గురువులను కలిసింది. వాళ్ళ పేర్లను నేను మీకు చెప్పను, కానీ ఆమె తన వంక చూస్తున్న ఒకరి వద్దకు వెళ్ళింది, ...వాళ్ళు యోగం గురించి, వ్యక్తిగత ప్రయత్నం గురించి మాట్లాడుకుంటున్నారు... అతడు ఆమె వంక చూసి అడిగాడు, "నీవు విమర్శ పట్ల ఉదాసీనంగా ఉంటావా?" అని, అప్పుడు ఆమె ఒక ప్రామాణిక పదబంధంతో అతడికి సమాధాన మిచ్చింది, "ఎవరైనా శునకం మొరగటాన్ని పట్టించుకుంటారా?" కానీ నాకు ఈ కథ చెబుతున్నప్పుడు ఆమె ఇంకొక చమత్కారమును అదనంగా చెప్పింది: "అదృష్ట వశాత్తు నేను స్తుతివాక్యముల పట్ల ఉదాసీనంగా వుంటానా అని అతడు నన్ను అడగలేదు, ఎందుకంటే అది ఇంకా ఎక్కువ క్లిష్టమైనది!"

CWM 7:388 అనువాదం సునీతశేఖర్ *(9346235467)*

అందరిలోనూ ఉన్నది అదే: పరిశుద్ధ స్వర్ణబీజము

వ్యక్తులలో అనివార్య విభేధాలు ఉంటాయి. అది వారి వారి స్థాయినిబట్టి, హోదాను బట్టి, తరతమ భేదాలను బట్టి ఉంటాయి. కానీ, ఏది ఏమైనా ప్రతివ్యక్తీ తన వ్యక్తిత్వ వికాసాన్ని పరిపూర్ణం చేసుకొనే అవకాశం కూడా వుంటుంది. పరిపూర్ణమైన పరిశుద్ధ తనూ, పరిపూర్ణమైన నిజాయితీని ఆనందమైన సామర్థ్యాన్ని ప్రతివారూ సాధించ వచ్చు. విశ్వజనీనమైన సామరస్యానికి ఇదే సరియైన మార్గం.

నాకు తెలిసిన ఒకానొక జ్ఞాని మానవులను శిలలతోనో, విలువైన వజ్రాలతోనో

పోలుస్తూ, వుండేవాడు.కాని అన్నిటిలోనూ అంతర్గతంగా ఉన్న సువర్ణమే అతనికి గోచరించేది. ఏ పదార్థమైనా మూసలో బాగా మరిగిస్తే అందులో మేలిమి బంగారమే కదా చివరకు మిగిలేది!

అందువలననే మనం లోలోని దాగియున్న స్వచ్ఛమైన సువర్ణాన్నే అన్నింటిలో అన్వేషించాలి, వెలువరించాలి.

CWM 2:10

బాధలలోనూ ఆనందాన్నే అన్వేషించటం

బహావుల్లా అబ్దుల్ బహాగారి కుమారుడు బహాయి మతప్రవక్త. అబ్దుల్ బహావుల్లా జైలుగోడలమధ్య జన్మించి, దాదాపు 40 సంవత్సరాలు జైలులోనే జీవితాన్ని గడిపాడు. జైలు నుండి విడుదల అయిన నాటికి ఆయన తండ్రి మరణించి యున్నాడు.కాని తండ్రి కనిపెట్టిన "బహాయి" మతాన్ని ప్రచారం చేయుట ప్రారంభించాడు. ఆయన తన అనుభవాలనూ, ఆనాటి పర్షియా దేశ స్థితి గతులను చక్కగా వివరించాడు. ఆనాటి ప్రజలు ఎంత భక్తితో, ఎంత దైవసాన్నిహిత్య భావనతో దైవశక్తితో, ఎంత త్యాగాలకు సిద్ధపడ్డారో వివరించాడు. వారిది కేవలం 'త్యాగం' మాత్రమే అనలేము. అది వారికి ఆనందహేతువైన దివ్య దైవ సమర్పణ కూడా!

అబ్దుల్ బాహా ఆ కాలంలోని ఒకానొక గొప్ప కవిగారిని గురించి చెప్పాడు. బహాయి మతాన్ని ఆయన అనుసరించినందుకు ఆ కవిగార్ని అదుపులోనికి తీసుకున్నారు. ఆయనను చంపాలని కూడా అనుకున్నారు. అది ఉరిశిక్షో, సజీవ దహనమో! ఆ రోజుల్లో ఎలా జరిగేదో అలా. అయినప్పటికీ ఆ కవిగారు తన నమ్మకాన్ని వదులుకోలేదు. తాను నమ్మిన దైవంకోసం, మతవిశ్వాసాలకోసం ఏ విధమైన శిక్షనైనా భరించటానికి ఆయన సిద్ధపడ్డారు.

ఆయనను చంపాలనుకున్నవారు ఆయన శరీరావయవాలపై అన్నిచోట్లా మండుతున్న కొవ్వువత్తులు ఉంచారు. అది క్రమంగా కరిగిపోయి చివరకు చర్మంకూడా కాలిపోసాగింది. అబ్దుల్ బహా కూడా ఆ సమయంలో అక్కడే ఉన్నాడు. ఈ హింసనంతా స్వయంగా చూచాడు. మెల్లగా ఆ కవిగారిని సమీపించి జాలిగా మాట్లాడబోయాడు.

కవిగారు మాత్రం ఎంతో ఆనందంతో ఉన్నట్లు అనిపించింది. అబ్దుల్ బాహాగారితో ఆయన ఇలా అన్నాడు. "బాధపడటమా! నా జీవితంలో ఇదే మహదానంద సమయం!"

దీన్ని కేవలం త్యాగం అనగలమా!

CWM 4:315-16

ఇతర బాహ్య పరిస్థితులు, వాటి స్పందనలు

ఒక యువతి ఒక విచిత్రమైన కారణం వలన మన ఆశ్రమానికి వచ్చింది. ఆమెది ఇంగ్లండుదేశం. చక్కటి రూపంగల యవ్వనవతి. ఆమెకు వివాహం కూడా నిశ్చయం అయింది. కాని అనుకున్నట్లుజరగలేదు. కారణాంతరాల వలన కాబోయే వరుడు విముఖత చూపించాడు. ఆమె చాలా వేదనకు గురియైంది. ఎంతగా ఏడ్చిందోకాని ఆమె ముఖం మాడిపోయింది. ముఖం మీద ముడతలు కూడా వచ్చాయి.

ఉన్న సౌందర్యాన్ని కోల్పోవటం ఆమెకు విషాదం మిగిల్చింది. ఈ విషయంలో ఆమె కొందరు సౌందర్య సాధకులను కూడా కలిసింది. వారు క్రొవ్వు కలిగిన కొన్ని సూదిమందులను ముఖానికి వాడవలసినదిగా సలహాయిచ్చారు. ముఖం మీద ఇక ముడుతలు రావనికూడా ధైర్యం చెప్పారు. ఆమె వారి సలహా మేరకు ఆ గ్రీజు ఇంజక్షన్లను ముఖానికి చేయించుకుంది!

కాని, అనుకున్న విధంగా జరుగకపోగా ఆమె ముఖంపై క్రొవ్వు కణతలు ఏర్పడ్డాయి. ఇది ఆమెను మరింత ఆవేదనకు గురి చేసింది. ముఖం మరింత వికారంగా మారిపోయింది. చేసేది లేక ఆమె ఒక నాటువైద్యుణ్ణి సంప్రదించింది. ఆయన చెప్పింది ఏంటంటే, ఇంగ్లండులో కూడా ఈ పరిస్థితికి చికిత్స లేదనీ భారతదేశానికి వెళ్ళి కొంతమంది సాధువుల వలన స్వస్థత పొందమని సలహా ఇచ్చాడు. ఆ విధంగా ఆమె మన ఆశ్రమానికి వచ్చి చేరింది.

ఆ యువతి చెప్పిన మొదటి విషయం, “అమ్మా నా ముఖం ఎలా పాడయిపోయిందో చూడండి. దానిని తిరిగి నేను పొందేలా చేయగలరా?” అంది. అది నా వలన కాదని మొగమాటం లేకుండా చెప్పాను.

అనంతరం ఆ యువతి యోగం గురించి అనేక ప్రశ్నలు వేయసాగింది. నా సమాధానాలు ఆమెను క్రమంగా ఆకట్టుకున్నాయి. నిజంగా తాను ముఖం మీద ముడతలు పోగొట్టుకోటానికే భారతతదేశం వచ్చాననీ, కాని, నా మాటలను విన్న తరువాత ఆమెకు యోగా పై ఆసక్తి పెరిగిందనీ చెప్పింది.

శ్రీమాత దాన్ని అంగీకరిస్తూ, "అతీతమైన మనోచేతన మీలో ఉండటం వలన మీరు ఇండియా వచ్చారు. కాని ఆ విషయం మీకు తెలియదు" అన్నాను.

బాహ్య ప్రేరణలు కేవలం మనోగతమైన కోరికలను తీర్చుకునే స్పందన లే అని శ్రీమాత ఆమెకు వివరించారు.

ఒక విధంగా ఆ యువతి అద్భుతమైన వ్యక్తి అని చెప్పవచ్చు. మొదట్లో ఆమె అందరిలోనూ మంచినే చూచారు. చిలిపి పనులు చేసేవారు కూడా ఆమెకు మంచిగానే కన్పించేవారు. కాని కొంతకాలం ఆశ్రమంలో ఉన్న తరువాత ఆమె చేతన మెరుగు పడసాగింది. క్రమంగా వ్యక్తులలో వ్యక్తిత్వాలను గమనించగలిగారు. ఉన్నది ఉన్నట్లుగా చూడగలిగారు. ఒకరోజు ఆమె శ్రీమాతతో ఇలా అన్నారు. "మొదట్లో నేను సరియైన చేతనలో ఉండేదాన్ని కాదు. అందరూ అప్పుడు మంచిగానే కనబడ్డారు. అంతా బాగానే వుండేది. మీరేమైనా నాకు సరియైన చేతనను అనుగ్రహిం చారా?"

నేను ఆమెను అలా కొనసాగవలసినదిగా సూచించాను. కొంచెం దగ్గరకు జరుగవలసినదిగా చెప్తూ, ఒకసారి యోగప్రక్రియను ప్రారంభిస్తే, చివరిదాకా కొనసాగిం చాల్సిందే. అని సూచించాను.

విశ్వాసమే అద్భుతాలను చేస్తుంది.

ఒకప్పుడు నాణేలకు రంధ్రాలు ఉండేవి కావు. కాని చిల్లి ఉన్న నాణెం ఎక్కడైనా దొరికితే దాన్ని అదృష్ట హేతువు అని భావించి, భద్రంగా దాచుకునే వారు! అవి విజయం తెస్తాయని వారి నమ్మకం!

నాకు తెలిసిన సంఘటన మీ కొకటి చెపుతాను. ఒక ఆఫీసులో పనిచేసే బీదవాడు ఒకతను ఉండే వాడు. అతనికి ఎందులోనూ కలిసివచ్చేది కాదు. ఉన్నట్టుండి ఒకరోజు అతనికి రంధ్రం ఉన్న నాణెం ఒకటి దొరికింది. ఎంతో సంతోషంగా దాన్ని జేబులో భద్రంగా దాచుకున్నాడు. తనకిక అదృష్టం పట్టనున్నదని గట్టిగా నమ్మి ధైర్యంగా ఉండేవాడు.

క్రమంగా అతనిలో ఆశ, ఆత్మవిశ్వాసము, ధైర్యము కలుగసాగాయి. నాణెం తనకు విజయాన్ని తెచ్చి పెడుతుందని ధైర్యంగా వుండేవాడు. అనుకున్నట్లేనెమ్మదిగా అతనిలో మార్పు వచ్చింది. జీవితంలో ముందుకు, ముందుకు పోగలిగాడు. అతని

స్థితిగతులు త్వరగా మెరుగు పడసాగాయి. చూచినవారందరూ అతనిలో వచ్చిన ఈ మార్పుకు ఆశ్చర్యపడసాగారు.

"ఆహా ఎంత అద్భుతం, అతడెంత బాగా పనిచేస్తున్నాడు. ఏ సమస్యకైనా ఇట్టే పరిష్కారం కనుగొంటాడు. అని అందరూ మెచ్చుకునే వారు.

నిజంగానే ఆయన అనతి కాలంలోనే తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాడు. ప్రతిరోజు కోటువేసుకునే సమయంలో జేబు తడిమి చూచుకొని ఆ నాణెం పదిలంగా వుందో, లేదో చూచుకునేవాడు. ఆవిధంగా అతని ఆత్మ విశ్వాసం దినదినాభివృద్ధి అయింది.

అనేక సంవత్సరాలు అలాగే గడిచాయి. కొంత కాలం గడిచాక తన నాణేన్ని కళ్ళారా చూచుకోవాలని అతడికి అనిపించింది. ఒక రోజు ఆ విషయం తన భార్యకు చెప్పాడు. కాని ఆమె తాపీగా,"అది ఇప్పుడెందుకు? దానితో ఇప్పుడు అవసరంలేదే" అని అన్నది. కాని అతని కుతూహలం మాత్రం జేబులోఉన్న సంచీలో ఉన్న నాణేన్ని బయటకు తీయించింది. ఆశ్చర్యం! తన జేబులో ఉన్న నాణేనికి చిల్లి లేదు!

"అయ్యో, ఇది నాది కాదు, ఎవరో దాన్ని తీసి, దీన్ని పెట్టారు." అని గగ్గోలు పెట్టాడు.

నెమ్మదిగా ఆయన భార్య ఇలా అంది. నిజమే ఒకరోజు మీ కోటు శుభ్రం చేద్దామని కిటికి దగ్గర దులుపుతున్నప్పుడు ఆ నాణెం బైటపడి పోయింది. ఎంత వెతికినా కనపడలేదు. అందులో నాణెం ఉన్నసంగతి నాకు తెలియదు. మీరు బాధ పడతారని నేనే మరో నాణెం పెట్టాను.(శ్రీమాత నవ్వుతారు)


తన జేబులో చిల్లి నాణెం భద్రంగా ఉన్నదన్న నమ్మకమే ఆయన అదృష్టానికి హేతువు అయింది. అంతే!

నమ్మకమూ, విశ్వాసమే అన్నింటికీ ఆధారం. నిజంగా నాణేనికి ఉన్న చిల్లికి అతనికి పట్టిన అదృష్టానికి సంబంధమే లేదు ప్రయత్నించి చూడండి. మీకే తెలుస్తుంది. విశ్వాసం ఉంటే అంతా మంచే జరుగుతుంది.

CWM 6:234-35 *అనుసృజన: కె.ఆర్. ఎల్. నరసింహారావు (9848848291*

సృష్టించిన వారినే వేధించే ఆలోచనా రూపాలు

టిబెట్ కు వెళ్ళి, టిబెట్ మీద గ్రంథాలు రచించి, బౌద్ధమతాన్ననవలంబించిన



శ్రీమాత క్రీడారంగంలో

మేడమ్ డేవిడ్ నీల్ గురించి నీవు ఎప్పుడైనా విన్నావో లేదో నాకు తెలియదు. బౌద్ధమతస్థులు బౌద్ధమతస్థులలో అత్యంత నిష్ఠాగరిష్టులైన సంప్రదాయపరులు దైవాన్ని విశ్వసించరు, వారు శాశ్వతత్వాన్ని విశ్వసించరు, నిజంగా దివ్యులైన దేవతలనూ విశ్వసించరు. కాని మెచ్చుకొనే రీతిలో మనోక్షేత్రాన్ని ఏ విధంగా వాడాలో వారికి తెలుసు. బోద్ధమతస్థుల శిక్షణా నియమావళి నిన్ను మానసిక పనిముట్టుకు, మానసిక క్షేత్రానికి ఉత్తమ యజమానిని చేస్తుంది.

మేము అనేక విషయాలు చర్చించే వాళ్ళం. ఒకసారి ఆమె నాతో ఇలా చెప్పింది. "నేను చెప్పేది విను, నేనొక ప్రయోగం చేశాను". (ఆమె కొంత అతీంద్రియ జ్ఞానాన్ని కూడా అధ్యయనం చేసింది) ఆమె ఇంకా ఇలా అంది. నేనొక మహాత్ముడికి రూపకల్పన చేశాను. నా ఆలోచనలతో "నేనొక మహాత్ముడిని సృష్టించాను." ఆమెకు తెలుసు. ఏ క్షణానైనా ఒకరిచే తీర్చిదిద్దబడిన మానసిక రూపాలు వారితో సంబందం లేకుండా స్వతంత్రంగా వ్యక్తిగత జీవితాన్ని కలిగి ఉంటాయని - వారు అతడితో లంకె కలిగి ఉన్నప్పటికీ కాని, స్వేచ్ఛగా అంటే అర్థం వారు వారి సొంత ఇచ్ఛను కలిగి ఉంటారని. ఇదే విషయాన్ని ఆమె నాతో చెప్పింది. ఒకసారి ఊహించుకో, నా మహాత్ముడు ఎంత బాగా కుదిరాడంటే, అతడు నాతో సంబంధం లేకుండా స్వతంత్రుడు, నిరంతరం వచ్చి, నన్ను ఇబ్బంది పాలు చేస్తుంటాడు! అతడు వస్తూంటాడు. ఏదో ఒక విషయానికి తిడతాడు. మరేదో ఒక దానికి సలహా ఇస్తాడు. అతడు నా జీవితాన్ని నిర్దేశించాలనుకుంటాడు. నేనతడిని వదిలించుకోవడంలో విఫలమయ్యాను. ఇది నన్ను ఎంతో బాధపెడ్తోంది. నాకు ఏం చేయాలో పాలుపోవడంలేదు."

అప్పుడు నేను ఆమె ఏవిధంగా ప్రయత్నించిందనే సంగతిని అడిగాను. ఆమె చెప్పింది. అతడు నన్ను ఎంతో ఇబ్బంది పెడ్తున్నాడు. నా మహాత్ముడు నన్ను చాలా బాధ పెట్టేవాడయ్యాడు. అతడు నన్ను ప్రశాంతంగా ఉండనివ్వడం లేదు. అతడు నా ధ్యానాలను చెదరగొడుతున్నాడు. నన్ను పని చేసుకోనివ్వకుండా అడ్డగిస్తున్నాడు. అయినప్పటికీ నేనే అతడిని సృష్టించాననే విషయం నాకు తెలుసు, కాని అతడిని నేను వదలించుకోలేకపోతున్నాను. అప్పుడు నేనన్నాను. "దానికి కారణం నీకు దాని కిటుకు తెలియక పోవడమే" (శ్రీమాత నవ్వు)

నేనామెకు ఏం చేయాలో వివరించి చెప్పాను. మరుసటిరోజు, ఆ రోజుల్లో నే

నామెను ప్రతిరోజు కలుస్తూనే ఉన్నాను. ఆమెవచ్చి నాతో అన్నది. "ఆహా నేను నా మహాత్ముడి నుంచి విముక్తి పొందాను! " (నవ్వు) అతడి తోటి ఆమె లంకెను ఆమె తుంచివేయలేకపోయింది. యెవరికైనా సరే తమ సృష్టిని తమలోకి లీనం చేసుకోవడం తెలుసుండాలి. కేవలం అదొక్కటే మార్గం. తాము తీర్చిదిద్దిన రూపాలను తిరిగి మింగేయడం. కాని, తెలుసుకోవలసిన విషయం తక్కువ ప్రమాణంలో, తక్కువ నిర్దుష్టతతో అందరూ ఎప్పుడూ రూపాలను తీర్చిదిద్దుతూనే ఉంటారు. ఉదాహరణకు, ఎప్పుడైనా ఒకరు ఎవరిగురించైనా గట్టిగా తలచుకొన్నారనుకో, అక్కడి నుంచి మానసిక ద్రవ్యంతో కూడిన ఆ అల్పాంశ తక్షణమే బయలువెడలి, ఆ వ్యక్తిని చేరుతుంది. అర్థమైందా, నీ ఆలోచనల ప్రకంపన తరలివెళ్ళి, అతడిని స్పృశిస్తుంది. అతడు కనుక గ్రహించుకో గలిగితే, అతడు నిన్ను చూస్తాడు. అతడు నిన్ను చూసి చెప్తాడు. "క్రిందటి రాత్రి నీవు నన్ను చూడటానికి వచ్చావా!" దానికి కారణం నీవొక చిన్న రూపాన్ని తయారు చేశావు. ఈ రూపం వెళ్ళి, తన పని తాను చేసింది. అదేమిటంటే ఆ వ్యక్తితో నీకు సంపర్కాన్ని కలిగించటం లేదంటే నీవు ప్రత్యేకంగా చెప్పదలచుకొన్న సందేశాన్ని మోసుకువెళ్ళే పని. ఇది నిరంతరం జరుగుతూ ఉంటుంది. కాని ఇది పూర్తిగా నిరంతరంగాను, అప్పటికప్పుడు అప్రయత్నంగాను జరిగే ప్రక్రియ అవటమే కాకుండా, అజ్ఞానంలో జరిగేది కాబట్టి, ఒకరు ఆ పని చేశానని కూడా ఎరుక కలిగి ఉండరు. కారణం, ఒకరు దానిని అప్రయత్నంగా చేసేస్తుంటారు కాబట్టి.

CWM 6:279

ఆలోచనల అసమగ్రత

నీవు ఎప్పుడైనా ఫ్రాన్సుకు దక్షిణాన నివసించిన తాత్త్వికుని కథ విన్నావా? నాకు అతని పేరు గుర్తుకు రావడంలేదు. చాలా పేరున్న మనిషి.

అతడు మాన్టెప్లియార్ విశ్వవిద్యాలయంలో ఆచార్యుడు, దానికి దగ్గరలోనే నివసించేవాడు. ఆయన ఇంటిని చేరటానికి చాలా వీధులే ఉన్నాయి. ఈ మనిషి విశ్వవిద్యాలయం వదలి తన ఇంటిని చేరడానికి వీధులన్నీ చీలిపోయే వీధులన్నీఆఖరున ఆయన ఇంటికి దారి చూపించేవే. ఒకటి ఈ మార్గంగుండా, మరొకటి ఆ మార్గం గుండా, ఇంకొకటి ఇటువైపునుంచి కాబట్టి,,,, అతడు తనకు తానే వివరించి

చెప్పేవాడు, ప్రతిరోజు తాను యే మార్గంగుండా ఇంటికి వెళ్ళాలా అని ప్రశ్నించుకొనే వాడినని. ఏ మార్గాన్ని నేను ఎంచుకోవాలి? ప్రతి ఒక్కదానికి దాని అనుకూలతలు, ప్రతికూలతలు ఉన్నాయి. ఈ విధంగా ఈ అనుకూలతలు, ప్రతికూలతలు ఇవీ, అవీ, అన్నీ ఆయన తలలో తిరుగుతూ, ఏ వీధిద్వారా ఇంటికి వెళ్లటమనే దానిని ఎంచుకోవటంలో ఒక అర్థగంట కాలం వృధా అయ్యేది! కార్యాచరణలో ఆలోచనల అసమగ్రతకు ఉదాహరణంగా ఆయన దీనిని చెప్పేవాడు. నీవు ఆలోచించడం మొదలుపెడితే, నీవు పనికి ఉపక్రమించలేవు.

ఈ సామ్యం ఈ తలంమీద ఉచితమే. కాని ఉన్నతోన్నత సీమలకు అది వర్తించదు. అక్కడ ఊర్థ్వంలో అది పూర్తిగా వ్యతిరేకం! నీవు విలుకాడుగా ఒకదానిమీదే దృష్టిపెట్టి ఉన్నంతకాలం, అది ఆ విధంగానే ఉంటుంది. కిందఉండే మేధస్సు అదే విధంగా పనిచేస్తుంది. అన్ని రకాల సాధ్యాలను చూస్తుంది. అందువల్ల అది ఎంపికను చేసికొనలేదు. చర్యకు ఉపక్రమించలేదు. మొత్తం లక్ష్యాన్ని వీక్షించటానికి మహాసత్యాన్ని మొత్తంగా కలిగి ఉండే దానిని చూడటానికి నీవు తప్పక అవతలివైపుకు దాటిపోవలసినదే. అలా నీవు చేసినప్పుడు నీవు చూసేది లెక్కలేనన్ని సత్యాల మొత్తాన్ని కాదు, అసంఖ్యాకంగా విస్తరించుకొన్న సత్యాలను కలిపి, ఒకదాని తర్వాత మరొక దానిని ఉంచుతూ ఒక్క దృష్టిలో మొత్తాన్ని గ్రహించటానికి అసాధ్యం చేసేదానినే. నీవు ఊర్థ్వంలోకి వెళ్ళినప్పుడు ఒక్క దృష్టిలో నీవు విభజన లేకుండా దాని సంపూర్ణతలో మొత్తాన్ని చూస్తావు. కాబట్టి అక్కడ ఎంపిక ఆవశ్యకత ఏ మాత్రం ఉండదు, అది ఒక దర్శనం.చేయవలసింది. ఇదా, అదా అనేవాటిమధ్య ఎంపిక ఇక ఎంతమాత్రం ఉండదు. ఇక ఎన్నటికీ ఆ విధంగా పనిచేయడం ఉండదు. విషయాలను ఒకదాని తర్వాత మరొకటిగా క్రమవరుసలో చూడడమనేది ఉండదు. దానికంటే విశేషంగా ఒక్క సముదాయంగా ఉన్న మొత్తాన్ని ఏకకాలంలో చూసే దర్శనంగా ఉంటుంది. ఎంపిక కేవలం ఒక దర్శనం మాత్రమే.

ఆ స్థితిలో నీవు ఉండవలసినంతకాలం, నీవు మొత్తాన్ని చూడలేవు. ఒకదాని తర్వాత ఒకటిగా మొత్తాన్ని చూడలేవు. ఒక సత్యాన్ని మరొక సత్యాన్ని కలుపుతూ మనస్సు కచ్చితంగా ఇదే చేస్తుంది. అందువల్లనే అది మొత్తాన్ని చూడటానికి అసమర్థమౌతుంది. అది దానిని చేయలేదు. మనస్సు అన్నింటినీ కలుపుతూ క్రమవరుసలో చూస్తుంది. కాని అది ఆ 'తత్' ను కాదు. ఏదో నిన్ను ఎల్లప్పుడూ తప్పించుకు

పోతుంది. సత్యం అనే భావన నిన్ను తప్పిస్తుంది.

కేవలం నీకు ఏకకాలమందే, మొత్తం ఒక సముదాయంగా, విశ్వజనీన గ్రాహ్యత ఉంటేనే, నీవు సత్యాన్ని దాని సంపూర్ణతలో చూడగలుగుతావు.

అప్పుడు, కార్యాచరణ, ఇక ఎంతమాత్రమూ తప్పులతో దోషభూయిష్టంగా, దిద్దుబాటుతో, చర్చలతో కూడిన ఎంపిక కాకుండా, ఏమి చేయవలసి ఉన్నదో, అనే దాని స్పష్టమైన దృష్టి ఉంటుంది. ఈ దృష్టి అమోఘం.

Feb 3, 1962 *అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ*

కల్పన, విశ్వాసముల శక్తి

కౌవె ఒక వైద్యుడు. అతడు "తనకు తాను సూచించుకోవడమనే" మనోవైజ్ఞానిక చికిత్స ద్వారా రోగులకు నయం చేసేవాడు. అతడు దానిని కల్పనకు గల యధార్థ కార్యం అనేవాడు. అతడు దేనికి కల్పన అని పేరు పెట్టాడో అదే విశ్వాసం. అతడు అలా తన రోగులందరికి చికిత్స నందించేవాడు. వారందరూ తమకి తాముగా ఆ చికిత్సద్వారా లబ్ది పొంది, బాగుపడ్డామని లేక ఆరోగ్యవంతులం కాబోతున్నామని ఒక కాల్పనిక రూపాన్ని సంతరించుకోవాలి, ఈ రూపాన్ని అదే పనిగా తగినంత పట్టుదలతో దాని ప్రభావాన్ని పొందేవరకు నెమరు వేసుకోవాలి. అతడు ఆ విధంగా చెయ్యడంవలన చెప్పుకోతగ్గ ఫలితాలు లభించాయి. అతడు చాలా మంది రోగులను బాగు చెయ్యగలిగాడు. కాని ఒక్కొక్కసారి అతడు అపజయం పాలయ్యాడుకూడా, బహుశా వాటికి శాశ్వత ఫలితాలు ఉండకపోవచ్చు. ఆ విషయం నాకు తెలియదు కాని ఏది ఏమయినా సరే, ఇది చాలామందిని అత్యంత ప్రాముఖ్యత గల ఏదో ఒక నిజం గురించి ఆలోచించేలా చేసింది. బుద్ధి, రూపాన్ని కల్పించే సాధనం, ఎవరికైనా దానిని సరియగు రీతిలో ఉపయోగించడం తెలిస్తే, వారికి మంచిఫలితాలు లభిస్తాయి. ప్రజలు వాళ్ళ సమయాన్ని తప్పుడు ఆలోచటనలతో గడుపుతారని అతడు గమనించాడు. నేను ఇది నిజమే ననుకుంటాను. నేను అతను అనుకుంటున్నది ఒకటే, యీ విషయంలో నేను అతనితో ఏకీభవిస్తాను. ప్రజల మానసిక కార్యకలాపాలన్నీ చాలా వరకు ఎప్పుడూ అర్ధభాగం నిరాశానిస్పృహలతోను, వినాశకరంగానూ ఉంటాయి. వారు ఎల్లప్పుడూ బహుశా చెడ్డవిషయాలు జరగవచ్చునేమో, తాము చేసినవాటికి సమస్యాత్మక పరిణామాలు ఎదురు కావచ్చునేమో అనే వాటి గురించి ఆలోచిస్తూ,

తమ అతిశయ కల్పనతో అన్ని విపత్తులను తయారు చేసుకుంటారు. ఆ ఊహాశక్తి నంతటినీ వేరగు సరియైన రీతిలో వారు ఉపయోగించగలిగితే వారికి దానికి తగినట్లుగా వేరొక తృప్తికరమైన ఫలితం ఉండేది.

కౌవె సిఫారసు చేసినది .... అతడు తన రోగులకు ఈ విధంగా చికిత్స చేసే వాడు. అతడొక వైద్యుడు. వారికి అతను చెప్పేవాడు మీకు మీరు అనేక సార్లు చెప్పుకోండి. "నాకు కొంచెం తగ్గుతోంది. నెమ్మదిగా, నింపాదిగా నా జబ్బు తగ్గుముఖం పడుతోంది. మళ్ళీ నేను శక్తివంతంగా చాలా. ఆరోగ్యంగా ఉన్నాను. నేను, ఇది - అది అన్నీ చేయగలను"అని. చాలా ఎక్కువగా పిడికెళ్ళ కొద్దీ జుట్టు ఊడిపోతున్న ఒకామె నాకు తెలుసు. ఆమెకి ఈ పై మార్గం ప్రయత్నించమని సూచించాను. తల దువ్వుకుంటున్నప్పుడు ఈ విధంగా ఆలోచించమని ఆమెకు చెప్పాను. "నా జుట్టు ఊడదు." ఒకటి రెండుసార్లు ఈ ప్రయత్నం ఫలించలేదు. కాని ఆమె దానిని కొనసాగించిది. ప్రతిసారి తల దువ్వుకోవడానికి ముందు పట్టుదలగా ఆమె ఈ విషయాన్ని పునశ్చరణ చెయ్యసాగింది. "నేను నా జుట్టు దువ్వుకుంటాను. కాని, అది ఊడదు." ఒక నెల రోజులలో ఆమె జుట్టు ఊడడం ఆగిపోయింది. అటు తరువాత ఆమె తిరిగి ఆలోచించసాగింది. ఇప్పుడు నా జుట్టు పెరుగుతుంది. ఆమె అందులో ఎంత ఎక్కువ సఫలలత సాదించిందంటే ఆమెను నేను తలమీద అత్యంత దట్టమైన కేశపాశంతో చూచాను. సుమారు బట్టతల అయ్యేపరిస్థితిలో నుండి ఏ విధంగా ఆమె యీ స్థితికి చేరిందో ఆమే నాకు స్వయంగా చెప్పింది. అది చాలా చాలా ప్రభావవంతంగా పనిచేసింది.

కావలసింది ఏమిటంటే భావరూపకల్పన చేసుకొనేటపుడు మస్తిష్కంలో మరొకవైపు ఓష్, నేను రూపకల్పన చేసుకుంటున్నాను. కాని అది ఫలించదు. అని అనుకోకూడదు. కారణం ఇలా చెయ్యడంవలన నీ పనిని జరుగకుండా నువ్వే చేసుకుంటావు.

CWM 7:4-5

మంత్రశక్తి

గురువుచే ప్రసాదించబడిన మంత్రము మంత్రావిష్కరణ అనుభవాన్ని నిజం చేసుకునేందుకు ఉద్దేశించబడిన శక్తి మాత్రమే. ఆశక్తి అసంకల్పితంగా అక్కడ ఉంది. ఎందువలనంటే ధ్వనిలోనే అనుభవముంది. సాధారణమైన పనికి రాని విషయాలే

తప్ప, కొంచెం కూడా భారతదేశమంటే ఏమిటో నాకు తెలియని సమయంలో ఒకసారి నేను పారిస్‌లో చూచాను. మంత్రమంటే ఏమిటో కూడా నాకు తెలియదు. హిమా లయాల్లో ఒక సంవత్సరకాలము ఉండి యోగాభ్యాసము చేసి తన అనుభవాన్ని నెమరువేసుకుని ఒక వ్యక్తి ఇచ్చిన ఉపన్యాసానికి నేను హాజరు అయ్యాను. (కానీ అదేమీ రుచించలేదు కూడా) ఆయన ఉపన్యసిస్తూ ఒక్కసారిగా ఓమ్, అనే ధ్వనిని ఉచ్ఛరించాడు. అకస్మాత్తుగా గది అంతా పూర్తిగా కాంతితో ఒకస్వర్ణమయ ప్రకంపన రూపకాంతితో నిండిపోవడం నేను చూచాను. దానిని గమనించినది బహుశా నేనొక్కరినే కావచ్చు. నాలో నేను అనుకున్నాను "బాగు, బాగు", దాని గురించి మరి నేనేమీ ఆలోచించలేదు. ఆ కథ నేను మరిచిపోయాను. కాని జరిగినదాని వలె రెండుమూడు ఇతర దేశాలలో విభిన్న వ్యక్తులతో అదే అనుభవం జరిగింది. "ఓమ్," ధ్వనించిన ప్రతిసారీ, అకస్మాత్తుగా ఆ స్థలమంతా మునుపటివలె కాంతిమంతమవడం నేను చూచాను. కనుక నాకు అర్థం అయింది, ఆ ధ్వనిలో వేల వేల సంవత్సరాల ఆధ్యాత్మిక ఆకాంక్ష ఉంది. దానిలో ఆ సర్వేశ్వరుని యెడల ప్రజల సంపూర్ణమైన కోరిక ఇమిడి ఉంది. కనుక ఆ అనుభవం అక్కడ ఉన్నందువలన శక్తి తనుకు తానుగా అక్కడ ఉంది.

శ్రీమాత శిష్యునితో సంభాషణ మే, 1963

కోరికలవలన సృష్టించబడే వాతావరణం

కోరికలు కలిగిన వ్యక్తులు మానసిక రూపకల్పనకు ఒక రకమైన చిన్న తొడుగు కూడా జోడించుకుంటారు. ఆ ముఖ్యమైన తొడుగు ఇంకా ఎక్కువ వాస్తవికతనిస్తుంది. ఈ వ్యక్తులు సాధారణంగా తమ తమ స్వంత రూపకల్పనలయిన కొన్ని చిన్న తత్వాలతో చుట్టుముట్టబడిఉంటారు. అవి ప్రాణాధార శక్తితో కూడిన వారి మానసిక రూపకల్పనలయిఉండి ఎల్లప్పుడూ వారు కల్పించుకున్న రూపాలని భౌతికంగా పొందే విధంగా వారిని తరుముతూనే ఉంటాయి.

గ్రంథాలయంలో ఉన్న మోరిస్ మే గ్రె రచించిన కొన్ని పుస్తకాలు మీరు చదివే ఉంటారు. అతడు దానిని వర్ణిస్తాడు. మోరిస్ మృదుస్వభావియైనప్పటికీ అతడు కామవాంఛలు కలిగినవారిని, వారిలో కోరికలురేకెత్తించి వాళ్ళని వదలకుండా బాధించే ఒకరకమైన భయంకరమైన గుంపులుగా ఉండి బంకలు సాగే తత్వాలతో

చుట్టుముట్టబడి వుండడాన్ని గమనించే వాడినని మేము మాట్లాడుకున్నప్పుడు నాతో చెప్పాడు. కొంతమంది వ్యక్తుల చుట్టూ ఇవి ఉండడం చూశానని అతడు చెప్పాడు. దోమల సమూహాలతో చుట్టుముట్టబడిన విధంగా అది ఉంటుంది. అవును! కాని అది ఇంకా మోటుగా, ఇంకా ఎక్కువ వికారంగా, వినాశకకారిగా, భయంకరంగా వ్యక్తి చుట్టూ గిరగిరా తిరుగుతూ అతనికి శాంతి లేకుండా చేస్తూ అతనిలో ఈ తత్వాలని కలిగించే కోరికలను రేకెత్తించి అవి వాటిమీద పడి మెక్కుతూ వుంటాయి. (బలుస్తాయి.) అదే వాటి ఆహారము. ఇది పూర్తిగా నిజం. అతనిది నిజమైన గమనిక. అతని దృష్టి సంపూర్ణ సత్యం. అది ఆ విధంగానే ఉంటుంది. కాని ప్రతివారు వారి వారి కోరికలకి సంబంధించిన వాతావరణాన్ని వారి చుట్టూ కలిగే ఉంటారు. కనుక ప్రజలు ఏ ఒక్కటీ నీకు చెప్పనక్కర్లేదు. వారి చుట్టూ ఉన్నదానిని చూస్తే నిజానికి వారు ఏ స్థితిలో ఉన్నారనేది తెలుస్తుంది. వారు తమని తాము దేవతలమనోలేక ఋషిపుంగవుల మనో భ్రాంతి కల్పించు కుందామనుకోవచ్చు. కాని వారు మిమ్మల్ని మోసం చెయ్యలేరు. కారణం, వారి చుట్టూ పరిభ్రమిస్తున్న ఒక విషయం అక్కడ ఉంది.

CWM 6:279 *భావానువాదం: డా. విజయలక్ష్మి (9894020952)*

ప్రేరణ

నిస్వార్థ మానవ ప్రేమాశక్తి

అనసూయ[1] ప్రాతినిధ్యం దేనికి?

ఆమె ఒక ఆదర్శ హైందవ స్త్రీ భావనా చిత్రం. పతిని దైవంగా భావించి, పతిలో

[1]అనసూయ అత్రి మహర్షి భార్య. ఆమెకు గొప్ప ఆంతరశక్తి ఉన్నది. ఆమె భర్త ఇంట్లో లేనప్పుడు, బ్రాహ్మణవేషంలో త్రిమూర్తులు (బ్రహ్మ, విష్ణు, శివుడు) ఆమె వద్దకు వెళ్ళారు. తినడానికి ఏదైనా పెట్టమన్నారు. ఆమె నగ్నంగా వడ్డిస్తే తప్ప తినమన్నారు. బ్రాహ్మలు కావున, తినిపించకుండా ఆమె వారిని పంపలేదు. అందుచేత ఆమె వారిని చంటిపాపలుగా మార్చి నగ్నంగా వడ్డించింది. ఈ సినిమా ఆశ్రమ ఆటస్థలంలో ప్రదర్శించబడింది ఆగష్టు 5, 1958 తేదీన.

సర్వేశ్వరుని చూసే ఇల్లాలు. ఈమె పురాణాలలో దేవతలందరి కన్న శక్తివంతురాలు. ఆమెకుగల సంపూర్ణ ఆత్మ సమర్పణాశక్తి, భక్తిలో దైవంయొక్క ఉనికి యెడల ఆమెకు గల నమ్మకం ఆమెకు తెచ్చిపెట్టాయి, దేవతలందర్నీ మించిన శక్తిని.

సినిమాలో కథ ఇలా ఉంది. దేవర్షి నారదుడు దేవతలతోను, మనష్యులతోను సమానంగా తనకు తోచిన విధంగా సంప్రదించగలడు. మధ్యవర్తిత్వం వహించగలడు. అతని సామర్థ్యం అటువంటిది. అతడు కలహ ప్రియుడు. హాస్యప్రియుడు.

అతడు ఒకమారు దేవత సరస్వతితో కలహిస్తున్నపుడు (హాస్యానికి) — ఆమె అన్నది. "ప్రేమకన్న విజ్ఞానమే శక్తివంతమైనది. అని అప్పుడు నారదుడు మీకు తెలియదు. దేనిని గురించి మీరేమంటున్నారో- (శ్రీమాత నవ్వుతారు) విజ్ఞానం కన్న ప్రేమే శక్తివంతమైనది." అన్నాడు. "అయితే ఋజువు చేసి నాకు చూపించు" అన్నది, చూపిస్తా ఋజువుచేసి అన్నాడు. అలా ప్రారంభమైంది కథ అంతా. అప్పుడు సృష్టించాడు నారదుడు. ఒక గందరగోళాన్ని, భూమిపై అది ఒక సినీ కథ మాత్రమే. ఏది ఏమైనా కథ ఇలా ఉన్నది.

త్రిమూర్తుల ముగ్గురు భార్యలు, వారి శక్తులను కూడ తీసుకొని నారద ప్రయత్నాన్ని భగ్నం చేయదలిచారు. శివుని భార్య పార్వతి పూజ చేసుకుంటున్నది. ఆమె కెదురుగా శివుడు ధ్యానం లో ఉన్నాడు. పూజలో ఉన్న నూనె దీపం పార్వతి కాళ్ళపై పడింది. కాళ్ళు మండాయి. పార్వతి అరిచింది కెవ్వుమని. (శివధ్యానం భగ్నమైంది) ఏమిటది, దేవీ అన్నాడు శివుడు నవ్వుతూ, నా పాదాలు కాలాయి. అన్నది పార్వతి. సిగ్గనిపించడంలేదా నీకు నీవు చేసిన దానికి. పాదాలు కొద్దిగా కాలినంత మాత్రాన శివుని ధ్యానం నుండి బయటకు రప్పించాలా? నీవు అమరవు. అది నిన్నేమీ బాధించలేదు. అన్నాడు నారదుడు. ఉగ్రురాలైంది పార్వతి. నారదుని చెంపపై చెళ్ళుమని కొట్టింది. చూపించు నాకు. అది వేరేలా ఉండగలదని. " చూపిస్తా నీకు. భర్తను నిజంగా ప్రేమించడమెలాగో — నీ కేమి తెలియదు. దీన్ని గురించి" అన్నాడు. నారదుడు. ఇప్పుడు వస్తుంది. అనసూయ, ఆమె భర్త కథ. అనసూయ భర్త మంచివాడే, కాని దేముడుకాదు. అతడొక మారు అనసూయ మోకాళ్ళపై తల ఆనించి నిద్రపోతున్నాడు. వారిరువురు శివపూజ ముగించారు. దగ్గరలో వంటపొయ్యి మండుతూ ఉన్నది. అదే సమయంలో దేవతలు ముఖ్యంగా పార్వతి, భూమిపై ఆ దృశ్యం చూసింది. ఇదే మంచి సమయం అనుకుంది. తన

శక్తితో ఆమె పొయ్యిలో మండే కట్టె దొర్లుతూ అనసూయ పాదాలపై పడేటట్లు చేసింది. అది పాదాలను కాల్చింది, బాధించింది. కాని ఆశ్చర్యం అనసూయ అరవ లేదు, కదల్లేదు. ఏమీ జరుగలేదు. భర్తను లేపటం అనసూయ కిష్టం లేదు. ఆమె శివుని ఆవాహన చేసింది. అక్కడే ఉన్న శివుని పాదాలు మండసాగాయి. మాత నవ్వింది. పార్వతికి శివుని చూపాడు నారదుడు. చూడు నీవేం చేస్తున్నావో నీ భర్త పాదాలను కాల్చింది. నీవు కాలుస్తున్నావు. అన్నాడు నారదుడు. పార్వతి వ్యతిరేక సంజ్ఞ చేసి మంట నార్పింది. కథ ఆవిధంగా జరిగింది.

(*శ్రీమాత దీని నిలా వ్యాఖ్యానించారు.*)

మానవ ప్రేమ కలుషితం కాకపోతే, అది అత్యంత శక్తివంతమైనది. దురదృష్టవశాత్తు మానవప్రేమ ప్రియునిపై ఎంత ఉంటుందో, అంతే తన ఆత్మపైకూడ ఉంటుంది. నిన్ను నీవు మరిచేటట్లు అది చేయలేదు.

పురాణాల్లో దేవతలు, మానవులకన్న అధములు. (*ఈ విషయంలో*) సినిమాలో మనం చూసినట్లు, ఆ కథ సత్యం, పరిపూర్ణంగా అధిమనస్సు దేవతలు, మానవులకంటె అనేక రెట్లు అహంకారులు. (దేహభ్రాంతి కలవారు) వారి కున్నది — శక్తి, దాని పరి మాణం — మాత్రమే. మానవునికి అదనంగా అంతరాత్మిక సత్తా ఉన్నది. దీనివల్ల అతనికి నిజమైన ప్రేమ, జాలి ఉంటాయి.

సినిమాలో ఈ విషయం బాగా చూపారు. అది సత్యం.

దేవతలకు తప్పు లుండవు. యథేచ్ఛగా వారు వారి నైజం ప్రకారం నడ్చుకుం టారు. అది దైవ పద్ధతి. కాని కొంచెం ఎగువ కోణం నుండి వారిని చూసినపుడు మనుష్యుల కంటె వారికి (మంచి) లక్షణాలు కొన్ని మాత్రమే ఉంటాయి.

ఈ విషయం ఋజువు చేస్తుంది సినిమా కథ.

మానవులు అహంకారులు కానప్పుడు వారు వారి అహంకారాన్ని అధిగమించి నపుడు వారి ఆత్మ సమర్పణ, ప్రేమించేశక్తి ద్వారా మానవులు దేవతలతో సమాన లేదా ఇంకా అధిక శక్తిమంతులవుతారు. ఇది ఋజువు చేయబడింది. ఈ సినిమాలో. దేవతలకంటె మనిషి నిశ్చయంగా సర్వేశ్వరునికి దగ్గరగా ఉంటాడు. కొన్ని షరతులు సంతృప్తి పడినపుడు యథేచ్ఛగా కాకపోయినా, మనిషి ఉండగలడు. దగ్గరగా అతనికా శక్తి సామర్థ్యం ఉన్నవి.

అంతేవాసితో శ్రీమాత సంభాషణ ఆగష్టు 9, 1958

కాని మృత్యువు నిరీక్షించగలదు

ఎలిజిబెత్ రాణి గురించి ఒక కథ ఉన్నది. ఆమె జీవితంలో చివరిరోజులు వచ్చినవి. ఆమె చాల అనారోగ్యంలో ఉన్నది. దేశపన్ను విధానంలో ఒక సమస్య ఉన్నది. కొంతమంది ఒక బృందం వారి పార్టీ తరపున ఒక విన్నపం సమర్పించడానికి, ఆమె వద్దకు వచ్చారు. ఆమె గదిలో లేచినిలబడలేనంత అస్వస్థతతో ఉన్నారు. కాని ఆమె దుస్తులు వేసికొని వారిని కలవడానికి సిద్ధమయ్యారు. అప్పుడు ఆమె పరిచారిక అరిచింది. "మీరు చస్తారు. దీనివల్ల" రాణి జవాబిచ్చింది. "మనం చద్దాం, తర్వాత" అని. రాజు జీవితంలో వచ్చే అనుభవాల పరంపరకు ఇది ఒక ఉదాహరణ. ఇది మానసిక సత్తా ఎంపికను సమర్థించే ఒక ఉదాహరణ, ఒక జీవన విధానం.

CWM 5:151

"మనం చద్దాం తర్వాత" ఈ మాట నా స్వానుభవం. అది కల కాదు. ఎన్నటికి కాదు అది కల. అది ఒక స్థితి. నీవు చాలా ఎరుకతో ప్రవేశించే ఒక స్థితి. వెంటనే నీవు దానిని హఠాత్తుగా పునర్జీవిస్తావు.

ఇప్పుడు కూడ, నే నా దృశ్యాన్ని చూడగలను. ఆ జనం, నేను, నా గౌను, నా పరిచారిక అంతా చూస్తున్నా. నేను జవాబిచ్చాను. అంతా తేటతెల్లం, స్పష్టం. అంతా నా ఇచ్ఛచే పాలించబడ్డాయి. అదే జవాబిచ్చింది. " మనం చద్దాం తర్వాత."

సెప్టెంబరు *12, 1964*

ఆధ్యాత్మిక జీవితం కష్టాలు

నిజాయితీ, ఆకాంక్షతో నీవు ఆధ్యాత్మిక జీవితంలోకి వచ్చినప్పుడు అనాహ్లాదకర, అసౌఖ్య విషయాలు నీ పైకి వచ్చి పడ్తాయి. వెల్లువలా ఒక వరదలా. నీ స్నేహితులతో నువ్వే పోరాడుతావు. నీ కుటుంబమే నిన్ను ఇంట్లోంచి బయటకు పొమ్మంటుంది. నీవు లాభం పొందాను, అనుకున్నది పోగొట్టుకుంటావు.

ఎంతో ఆకాంక్షతో యోగం కొరకు, విజ్ఞానం కొరకు ఇండియా వచ్చిన వొకరు నాకు తెలుసు. అది చాలా కాలం క్రిందట ఆ రోజులలో జనం వాచీ, గొలుసులు చిన్న నగలు ధరించేవారు. ఈ పెద్దమనిషి వాచీ గొలుసుకు అతికించిన ఒక బంగారు

పెన్సిలు ఉండేది. ఆ పెన్సిలు అతనికి అతని నాయనమ్మ ఇచ్చినది అతడు దానిని ప్రపంచంలో కెల్లా ఎంతో అమూల్య వస్తువుగా పరిగణించేవాడు. కొలంబో పోర్టులో అతడు నౌకనుండి పడవలోకి దూకినపుడు ఆ బంగారు పెన్సిలు సముద్రంలో పడిపోయింది. నీటి లోతులకు పోయింది. చాల బాధపడ్డాడు.మొదట్లో. కాని తరువాత తనలో ఇలా అనుకున్నాడు. "ఎందుకు బాధ ఇండియా ప్రభావం ఇది. నా బంధాల నుండి విముక్తి పొందా నేను."

చాలా నిజాయితీ పరులకే ఇటువంటి మలుపు తిర్గుతాయి విషయాలు. మౌలికంగా, చాలా నిజాయితీపరులకే కష్టాలు వరదలా వస్తాయి. నిజాయితీ లేనివారికి అందమైన విషయాలు మొదట్లో వస్తాయి, వారిని మోసగించటానికి. పొరబడ్డామని వారు తర్వాత గ్రహిస్తారు. ఎవరికైనా పెద్ద కష్టాలు వస్తే, అది ఋజువుచేస్తుంది, వారు నిజాయితీలో ఒక స్థాయిని అందుకున్నట్లు.

CWM5:157-58 *అనువాదం: ఎస్. వై. సోమయాజులు (6281730339)*

బహుచక్కని బహుమానం

నువ్వు ఏమిటో దానిని ఇవ్వు; నీకు ఏమున్నదో, అదివ్వు — అప్పుడది బహుచక్కని బహుమానమవుతుంది; ఆధ్యాత్మిక దృక్కోణంలో అది పరిపూర్ణమైనదిగా వుంటుంది. అది నీ సిరిసంపదల మీదకాని, నీకున్న శక్తిసామర్థ్యాల మీదకాని ఆధారపడి వుండదు.; నీవు యిచ్చే బహుమతి నిండుదనంపై ఆధారపడి వుంటుంది. నేను భారతీయపురాణంలోని ఒక కథ చదివినట్లుగా నాకు గుర్తుంది. ఆ కథలో వయసు పైబడ్డ వృద్ధురాలైన నిరుపేద స్త్రీ ఒక పాడయిన పూరిగుడిసెలో దయనీయమైన పరిస్థితులలో నివసిస్తూండింది. ఆవిడ కెవరో ఒక మామిడిపండు యిస్తారు. అది అద్భుతమైన రుచి కలది, ఆలాంటి పండు తనకి చాలా అరుదుగా లభించేది కాబట్టి, దాన్ని ఆ రోజు ఆవిడ సగమే తిని, మిగతా సగం మరుసటి రోజు కోసం దాచిపెట్టుకుంది. ఆ రోజు, రాత్రి అయ్యాక ఎవరో శిథిలావస్థకు చేరిన ఆమె గుడిసె తలుపులు తట్టి ఆశ్రయం కావాలని, ఆకలిగా వున్నానని చెప్పాడు. ఆమె అతనికి ఇలా చెబుతుంది, "మంచిది. కానీ, నా వద్ద నువ్వు వళ్లు కాచుకునేందుకు కుంపటి లేదు, కనీసం కప్పుకోవడానికి దుప్పటి లేదు, నా వద్ద నేను తినగా మిగిలిన సగం మామిడిపండు మాత్రమే వుంది, కావాలంటే అది యిస్తాను" అని. ఇంతకీ ఆ అగం

తకుడు శివుడు, ఆమె అంతరంగం ఆనందంతో నిండిపోయింది. ఎందుకనగా తన కున్న చివరి సగం పండు యిచ్చి తనని తాను పరిపూర్ణమైన కానుకగా చేసుకోవడమే కాక తన సర్వస్వాన్ని అర్పించింది. నేను అది చదివాను, నాకు దివ్యమైనదిగా అనిపించింది. నాకు గొప్ప ఆనందం కలిగింది.

ధనవంతులు లేదా బాగా సంపన్నులైనవాళ్ళు, జీవితంలో సమస్తం వున్నవాళ్ళు, వారికి ఏది ఎక్కువగా వుందో దానిని దేవుడికి సమర్పిస్తారు. ఇది సర్వసాధారణమైన చర్య; ఒకరి వద్ద అవసరానికి మించిన డబ్బు వుంటుంది, అవసరానికి మించిన వస్తువు లుంటాయి, అందుకని వాటిని భగవంతుడికి ఉదారంగా యిచ్చేస్తారు. ఏమీ ఇవ్వకపోని దానికన్న యిది మంచిదే. కానీ 'ఆ కొద్ది ఎక్కువైనది' వాళ్ళ అవసరానికి మించి వున్నది లక్షల్లో వున్నప్పటికీ, అది ఆ సగం మామిడిపండుకన్న తక్కువ పరిపూర్ణమైనది. ఎందుకంటే ఆ పరిపూర్ణతని పరిమాణంలో కాని, నాణ్యతలో కాని కొలవలేము. ఇది ఇవ్వటంలో గల త్రికరణశుద్ధితో, నిరపేక్షతతో మాత్రమే దానిని నిర్ధారించగలము....

నేను చెప్పిన కథలోని గొప్పదనం అదే — అంతే గాదు, అలాంటి కథలు ఇక్కడ చాలానే ఉన్నాయి కేవలం ఇదే, ఎపుడయితే ఆ వృద్ధ స్త్రీకి, ఆ పండు ఇచ్చినపుడు, అతడు శివుడని ఆమెకు తెలియదు. తాను దారినపోయే బిచ్చగాడికి యిచ్చింది ఇవ్వడంలో వున్న మంచితనపు ఆనందాన్ని అనుభవించడానికి తప్ప ఆ వచ్చినవాడు భగవంతుడని, అతని నుంచి ముక్తినో లేదా జ్ఞానాన్నో పొందాలన్న ఆకాంక్షతో కాదు.

CWM 8:114-18

స్వేచ్ఛ — ప్రేమ

స్వేచ్ఛ!... నాకు గుర్తుంది అతీంద్రియజ్ఞానంగల వాడు, ఋషి అయిన ఒక వృద్ధు డెవరో ఇలా చెప్పినదానికి అందమైన సమాధాన మిచ్చారు, "నేను స్వేచ్ఛగా వుండాలనుకొంటాను! నేను స్వతంత్ర జీవిని!, నేను స్వతంత్రుడిగా వున్నప్పుడు మాత్రమే నాకు ఉనికి వుంటుంది!" అని. అందుకాయన చిరునవ్వుతో ఇలా జవాబు చెప్పారు, "అంటే నిన్నెవరు ప్రేమించరన్న మాట, ఎందుకంటే ఎవరయినా నిన్ను ప్రేమిస్తే, నువ్వు తక్షణమే ఆ ప్రేమ మీద ఆధారపడినవాడవు అవుతావు." ఇది

చాలా అందమైన జవాబు. వాస్తవానికి ప్రేమ ఐక్యతకు దారితీస్తుంది, ఏకత్వమే స్వేచ్ఛను యథాతథంగా వ్యక్తపరుస్తుంది. కాబట్టి ఎవరయితే స్వేచ్ఛగా వుండటం తమ హక్కు అని అనుకుంటారో, వారే నిజమైన స్వేచ్ఛకి పూర్తిగా వెన్నుజూపుతారు, ఎందుకంటే వారు ప్రేమను తిరస్కరిస్తారు.

ఈ వికృత పరిణామం సహజ భావాలను నిరోధించడంతో సంభవిస్తుంది.

ఎవరు కూడా నిర్బంధంతో ప్రేమించలేరు, ప్రేమించమని నిన్ను నిర్బంధించలేరు, అది ఎప్పటికి ప్రేమ కానేరదు. అందువల్ల, ఎపుడయితే, ప్రేమలో నిర్బంధం జోక్యం చేసుకొంటుందో అది అసత్యం అయిపోతుంది. ఆంతర అస్థిత్వం కదలికలన్నీ స్వతస్సిద్ధంగా జరగాలి. అలా స్వతస్సిద్ధంగా జరగటం అంతర్గత సామరస్యం నుంచి, ఒక అవగాహన నుంచి — ఒక స్వచ్ఛంద ఆత్మసమర్పణ నుంచి — సత్యపు లోతులలోకీ, అస్తిత్వపు వాస్తవికతలోనికి, అస్తిత్వపు మూలంలోనికి దివ్య గమ్యంలోనికి తిరిగి చేరడంలోనుంచి వస్తుంది.


CWM 9:51-52

ప్రతి ఒక్కరు భయాన్ని జయించాలి

నీవు దేనికీ భయపడకూడదు. పరివర్తన కిది మొదటి పాఠం. అందువల్ల ప్రతి ఒక్కరు భయాన్ని జయించాలి.

నీవు భయపడినపుడు, వెనువెంటనే నువ్వు భగవంతుడికి శరణార్థివి కావాలి. అంతేకాక ప్రతిదానిలోను దైవం ఉన్నాడని భావించాలి. అప్పుడు అన్ని విషయాలు నీకు చాలా రమ్యంగా, అద్భుతంగా తోస్తాయి, ఎందుకంటే నిజానికి ప్రతీదీ దైవమే. కాబట్టి. భయపడాల్సింది ఏదీ లేదు. ఒకసారి శ్రీరామకృష్ణ పరమహంస ఒక పెద్ద వృక్షం క్రింద ధ్యానం చేస్తూ కూర్చున్నారు. ఒక పెద్ద త్రాచుపాము వచ్చి ఆయన మణికట్టు మీద కాటు వేసింది. ఆయన ధ్యానంలోంచి మేల్కొని మణికట్టు రుద్దుకొని ఆ త్రాచుని అడిగారిలా, "ఓ కాళీమాతా, నన్నెందుకు కాటువేశావు?" అని. తక్షణమే రామకృష్ణులు స్వస్థత పొందారు. నువ్వెప్పుడూ దేనికీ భయపడకుండా వుండాలి.

Mother, You Said So (16-7-56)



తల్లి ఓర్పు

నా వద్ద ఒక పిల్లి వుండేది. అది మొదటిసారి పిల్లల్ని కన్నప్పుడు అక్కడనుంచి కదలడానికి ఇష్టపడ లేదు, అది తిండి తినలేదు, కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా కదలలేదు. అక్కడే తన పిల్లల్ని అంటిపెట్టుకుని ఉండిపోయింది, వాటికి రక్షణ నిస్తూ, పాలిస్తూ; వాటికి ఏమయినా అవుతుందేమోనని అది చాలా భయపడేది. అది ఏమాత్రం ఆలోచించకుండా, సహజంగా జరిగింది. అదక్కడనుంచి కదలడానికి తిరస్కరిస్కరించేది, వాటి కేదయినా హాని కలుగుతుందేమోనని చాలా భయపడేది — అది కేవలం సహజ జంతుప్రవృత్తితో. ఆ తర్వాత అవి పెద్దవయ్యాయి. వాటికి శిక్షణ యివ్వడానికి అది పడిన పాట్లు అత్యద్భుతం. ఎంత ఓర్పు! అది వాటిని ఆహారం అందుకోడానికి, ఒక గోడ మీదనుంచి మరొక గోడమీదకి దూకడాన్ని ఎంతో జాగ్రత్తగా నేర్పేది. అది ఒకసారి చేసి చూపేది, పదిసార్లు చేసి చూపేది. అవసరం అయితే వందసార్లు తాను అనుకొన్నట్లు ఆ పిల్లలు చేసేదాకా అలసిపోయేదికాదు. అది ఒక అసాధరణమైన శిక్షణ. అది ఇళ్ళలోకి గోడ అంచులు పట్టుకొని ఎలా

వెళ్ళాలో, క్రింద పడకుండా ఎలా వెళ్ళాలో, రెండు గోడల మధ్య ఖాళీ వుంటే దాటడానికి ఏమి చెయ్యాలో అలాంటి శిక్షణ. ఆ పిల్లికూనలు పెద్ద ఖాళీని చూసి చాలా భయపడి దూకడానికి నిరాకరించేవి. ఎందుకంటే అవి చాలా బెదిరిపోయేవి (అది వాటికి అంత దూరమేమీ కాదు, కానీ అక్కడ ఖాళీగ వుంది, అది దాటడానికి ధైర్యం చాల లేదు.) అప్పుడు వాళ్ళ అమ్మ దూకేది, అది అవతల వైపుకి వెళ్ళిపోయి, వాటిని పిలిచేది, నా వెనుకే వచ్చేయండి అంటూ. అవసలు కదిలేవే కావు, అవి వణుకుతూ ఉండేవి. అది వెనక్కి దూకి వాటికో ఉపన్యాసం యిచ్చేది, తన పంజాతో చిన్న చిన్న దెబ్బలు వేసేది, మళ్ళీ లాలిస్తూ నాకేది. అయినా అవి కదిలేవి కావు. మళ్ళీ దూకేది. అదలా చేయడాన్ని అరగంట పైగా చూసాను. కానీ అరగంట తర్వాత, అవి అవసరమైనంత నేర్చుకొన్నాయి అని నిర్ధారణ చేసుకొన్నాక ఏది సంసిద్ధమై ఉన్నదని అనుకొన్నదో, ఏది సమర్థవంతమైనదని అనుకొన్నదో దాని వెనుకకు వెళ్ళి తన తలతో బలంగా ఒక పోటు పొడిచేది అప్పుడా పిల్లికూన అతి సహజంగా దూకేది. ఒక్కసారి దూకడం రాగానే అదిక పదే పదే దూకుతూనే వుండేది.

ఇలాంటి, ఓపిక, సహనం గల తల్లులు చాలా తక్కువ. పిల్లలూ, యిక చాలు? ఇంకేం లేదు? — అంతే, శుభరాత్రి.

CWM 5:242-43 *అనువాదం: తుమ్మల లక్ష్మి* (9014239277)

నిశితమైన దృష్టి

బలమైన ప్రాణికశక్తికి సంకేతం

పైకి నీవు బలహీనుడివిగా కనిపించినప్పుడు, అనగా నీ ప్రాణికశక్తి బలహీనపడినప్పుడల్లా, నీవు పెద్దగా అరవడం, తగవు లాడటం లాంటి విధానాలకు మొగ్గు చూపుతావు. అందుకు విరుద్ధంగా నీకు ఒక బలమైన ప్రాణికశక్తి ఉన్నట్లయితే నీవు సున్నితమైన, కోమలమైన వాటిని ఇష్టపడతావు. పరస్పర విరుద్ధమైన ఈ వైఖరుల మధ్య పొంతన కుదర్చటం అవసరం. సమగ్రమైన, స్వచ్ఛమైన నడవడి అలవడటానికి సమయం అవసరమనేది సత్యం.

కొన్నిసార్లు స్వభావంలో మార్పు లేనప్పటికి పరస్పర విరుద్ధమైన ప్రేరణలు

కలుగుతాయి. ఉదాహరణకు, ఒక రాజుండేవాడు (బహుశా ఫ్రాన్స్ దేశానికి రాజుగా వున్న పదునాలుగవ లూయి కావచ్చు). అతడు పరమ కిరాతకుడు, ఇతరుల పట్ల ఇసుమంతైనా దయాదాక్షిణ్యాలు లేనివాడు. అయితే అతడికి తన తెల్లని పిల్లికూనపై అపారమైన ప్రేమ ఉండేది. మనుషులను చంపడానికి, వారి రక్తం చిందించడానికి వెనకాడేవాడు కాదు. కానీ ఆ పిల్లికూనకు ఏదైనా జరిగితే తల్లడిల్లిపోయేవాడు, కన్నీరు కార్చేవాడు.

Mother You Said So, 22-10-57

పిల్లిపిల్ల, తేలు

ఒకప్పుడు ఒక పిల్లిపిల్ల ఉండేది. దాని తల్లి దానిని నోట్లో కరుచుకొని ఉండేది. హఠాత్తుగా అది తల్లి నోట్లో నుంచి కిందికి దుమికి అక్కడున్న ఒక తేలుతో ఆడుకోటానికి వెళ్ళింది. కాని తల్లికి అది ఒక దుష్టజీవితో ఆడటం గిట్టలేదు, కానీ పిల్లకూన ఆ మాటను వినలేదు. తేలు దాని సహజ స్వభావానన్నుసరించి పిల్లికూనను కుట్టింది. అది బాధతో అరుస్తూ, ఏడుస్తూ తన తల్లి వద్దకు పరుగెత్తి తేలు గురించి చెప్పింది. అప్పుడు తల్లి అడిగింది, "అయితే నా నోట్లోనుంచి ఎందుకు బయటకు దూకావు?" అని.

ప్రతికూలశక్తులు తేలు లాంటివి. నిజంగా అవి బహు దుష్టమైనవి. నీవు వాటిని చూడకుండా, వాటి ప్రలోభానికి లోబడకుండా ఉన్నట్లయితే వాటిని నిర్మూలించవచ్చు. ప్రతికూల శక్తులు మోసపూరిత సలహాలను ప్రతిపాదిస్తే, మనుషులు వాటిని సర్వదా తిరస్కరించాలి. లేనట్లయితే అవి సర్వనాశనం చేస్తాయి.

ప్రతికూలశక్తులు మనుషుల తలల్లోకి ఎలా ఎక్కుతాయో నాకు తెలుసు. ఆగ్రహావేశాలు, అయిష్టతలు, అసంఖ్యాకమైన కోరికలు, వ్యర్థమైన విషయాల నుంచి అవి ప్రవేశిస్తాయి.

అన్నింటికన్నా ముందు ఆగ్రహం కాళ్ళను ఆవరిస్తుంది. క్రమేణ ఆ అది నాభి స్థానం వరకు, అటు తరువాత గుండెకాయకు, చివరకు మెదడుకు ఎగబ్రాకుతుంది. మనుషుల మనసులు తీవ్రంగా గాయపడతాయి. ఒక్కసారి కోపతాపాలు మెదడులోకి ప్రవేశించాయంటే, తనను తాను నిగ్రహించుకోవడం కష్టతరమౌతుంది. కాబట్టి

మనం దానిని మనలోనికి రాకుండా ఆపాలి. అప్పుడు దానిని అధిగమించడం సులభమౌతుంది.

Mother You Said So11.1.63

అనుకరించడం, వ్యాధిన పడటం మానవనైజం: గొర్రెల మందలాగ

ప్రశ్న: శ్రీమాతా, ఆశ్రమంలో సామూహిక జాడ్యం వ్యాపించిన సమయా లున్నాయి.

సమా: అవును, ఆశ్రమంలో మాత్రమే కాదు. దురదృష్టవశాత్తు అది మొదట నగరంలోకి వస్తుంది, ఎవరో ఒకరి పుణ్యాన... కాలం గడపడానికి జనం నగరానికి విచ్చేస్తుంటారు, చూసావా. తమతో పాటు దానిని ఇక్కడికి తీసుకువస్తారు. ఇక ఇక్కడి జనం గొర్రెల మందలా ఉంటారు. ఒకరు దానికి ఆకర్షితులై అనుకరిస్తే, అది నవనాగరికమైనదిగా, ఉత్తమ అభిరుచిగా పరిగణించబడి, ప్రతి ఒక్కరు దానిని అనుకరిస్తారు....

రాబలె (పేరుపొందిన ఫ్రెంచి రచయిత) రచించిన ఒక ప్రసిద్ధికెక్కిన గ్రంథంలో — నేనుచదవలేదు — అదీ గాక... ఒక గొర్రెలమందను గురించిన కథ చెపుతాడు. ఆ గొర్రెలమంద ఒక ఓడపై కొనిపోబడుతున్నది.... ఆ సంఘటన కావాలని జరిగిందో లేక అనుకోకుండా జరిగిందో నాకు తెలియదు, ఎందుకనగా ఆ కథను ఇతరులు ఎందరో వారి రచనల్లో చెప్పినట్లుగా చదివాను.... నేననేది ఏమంటే అలాంటి గాథలు పురాతన హిందూసాంప్రదాయాల్లో సైతం వున్నాయి, పార్శీ, అరబ్బు భాషలోలనూ వున్నాయి. కాబట్టి రబాలె ఆ కథలో ఏమి చెప్పాడో నాకు స్పష్టంగా తెలియదు. ఏదైనప్పటికీ కథ ఇలా సాగుతుంది.

ఏదో కారణంగా గొర్రెలమందలో ఒక గొర్రె పడవమీద నుండి సముద్రంలో పడుతుంది. దాంతో, తక్కిన గొర్రెలన్నీ ఒకదాని వెంట ఒకటి దానిని అనుసరిస్తాయి.

ఒకటి పడవ పైనుండి పడిపోయింది. కాబట్టి మిగతావన్నీ అతివేగంగా, మరో ఆలోచన లేకుండా దూకుతాయి. అందువలన ఆ కథ ప్రసిద్ధి చెందింది.

అయితే ఒకే ఒక మార్గముంది. అది నేను చెప్పినట్లుగా చేయడం. అది నిశ్చలమైన, ప్రకాశమానమైన, ప్రశాంతమైన, వ్యక్తిగతమైన వాతావరణం ఏర్పరచడం. అప్పుడు ఎవరూ గొర్రెలమందలోని గొర్రె కారు.

(రెబొలె మూలకథలో గొర్రెలమందను 'పానర్జ్ గొర్రెలు' అని పేర్కొన్నాడు.)

CWM 7:150

తాను చేసినట్లే ఇతరులు చేయాలనే తపన

నీ మాదిరిగానే ఇతరులు కూడా ఆలోచించాలని బలవంతం చేసే అలవాటు నా కెప్పుడూ వింతగా తోచేది. దానినే నేను 'తాను చేసినట్లే ఇతరులు చేయాలనే తపన' అని అంటాను. అది అంతటితో ఆగక ఇంకా ఎన్నింటినో ఆవరిస్తుంది. మరొక్క అడుగు ముందుకు పోయి నీవు చేసిందే ఇతరులు చేయాలని, నీవు భావించినట్లే ఇతురులు భావించాలని ఆశించినట్లయితే, అది సహించజాలని సమానతగా పరిణమిస్తుంది.

జపానులో నేను టాల్స్టాయిగారి కుమారుణ్ణి చూసాను. అతడు 'మానవజాతికి మేలు చేకూర్చే గొప్ప ఐక్యత' కోసం ప్రపంచమంతా తిరుగుతున్నాడు. అతడు సూచించిన పరిష్కారం అతిసామాన్యమైనది. ప్రతి ఒక్కరు తప్పక ఒకే భాషను మాట్లాడాలి. ఒకే రకంగా జీవితం గడపాలి; ఒకే రకమైన దుస్తులు ధరించాలి, ఒకే రకమైన పదార్థాలను భుజించాలి.... నేను ఎగతాళి చేయడం లేదు, అవి అచ్చం అతను పలికిన మాటలు. అతన్ని టోక్యోలో కలిసాను. అతనన్నాడు, "అయితే అందరూ ఆనందంగా వుంటారు, అందరూ ఒకరి నొకరు అర్థం చేసుకుంటారు, ప్రతి ఒక్కరు ఒకేదానిని చేసినట్లయితే ఎవరూ తగవులాడరు" అని.

అది ఎంతమాత్రం సహేతుకం కాదు అని అతనికి తెలియజేయడానికి మార్గం లేకపోయింది! అతడు తాను నమ్మిన విషయాన్ని ప్రచారం చేయాలనే ప్రపంచమంతా తిరగడానికి సిద్ధపడ్డాడు. జనం అతని పేరు ఏమిటి అని అడిగితే అతను 'టాల్స్టాయ్' అనేవాడు — ఇక టాల్స్టాయ్ అంటే ప్రజలకి తెలుసును కాబట్టి, 'ఓహ్' అనేవారు. కొందరికి టాల్స్టాయ్ చనిపోయాడని తెలియదు — వారనుకునేవారు, "ఓహ్! ఏమి మా అదృష్టం, ఏదో అసాధారణమైన విషయం వినబోతున్నాం" అని — ఇక అప్పుడు అతను ఈ విషయాన్ని వెల్లడి చేసేవాడు.

ఇదంతా అలాంటి వైఖరిని కొంత అతిశయోక్తిగా చెప్పడం.

ఏదైమైనప్పటికీ నేను ఒకటి మాత్రం గట్టిగా చెప్పగలను. తాను సత్యమని అనుకున్న విషయాన్ని ఇతరులు సైతం నమ్మాలని వారిని ఒప్పించే అవసరం

లేదని అనుకునే సమయం వస్తుంది.

CWM 8:105-106

ప్రసిద్ధి చెందాలనే ప్రగాఢ వాంఛను పెంచి పోషించడంలో పతనావస్థను కలిగించే ప్రాణిక అస్తిత్వాలు

ఏవో కొన్ని స్వల్పమైన శక్తులను సాధించి అనేక భూతవైద్య విధానాలను అభ్యసించి, తానొక 'అజ్ఞాతశక్తి' తో సంపర్కంలోకి వచ్చానని చెప్పుకొని తిరిగేవానిని గురించిన కథ నాకు తెలుసు. అతడు వ్యాపారం చేసేవాడు. మోసపూర్వక ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీలు వృత్తిగాగల వ్యాపారవేత్త. అతని 'అజ్ఞాతశక్తి' తో అతని కున్న సంబంధం ప్రత్యేకమైనది. సరుకులు, షేర్ల ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు తగ్గుముఖం పడతాయో ఆ 'శక్తి' అతనికి తెలియచేసేది. 'ఇది అమ్ము. అది కొను' — లాంటి కచ్చితమైన విత్త సంబంధమైన సమాచారం అదించేది. సం వత్సరాల తరబడి అట్టి సమాచారానికి అనుగుణంగా వ్యవహరించేవాడు. అనుకూల ఫలితాలు బహు విచిత్రంగా పొందేవాడు. గొప్ప ధనవంతుడయినాడు. అది సహజంగా తనకు మార్గదర్శకం చేస్తున్న 'అజ్ఞాతశక్తి' ని గురించి, గర్వంగా అందరితో చెప్పు కొనేవాడు. "చూడండి, మీ అంతట మీరు ఈ శక్తులతోటి సంపర్కంలోకి ఎలా రావాలో నేర్చుకోవడం ప్రయోజనకరం" అని.

అయితే ఒక రోజు అతడు ఒకరిని కలిసాడు. అతను ఇతని కన్నా కొంత తెలి వైనవాడు. అతడు హెచ్చరించాడు, "జాగ్రత్తగా వుండు" అని. తన శక్తితో, ప్రసిద్ధి కెక్కాలనే ఆకాంక్షతో పొంగిపోయి ఉన్న అతడు ఆ హెచ్చరికను పట్టించుకోలేదు. అటువంటి సమయంలో అతని 'అజ్ఞాతశక్తి' అతనికి చివరిసారిగా సలహా నిచ్చింది "ఇప్పుడు నీవు ప్రపంచంలో అత్యంత ఐశ్వర్యవంతుడవు కాగలవు. నీ అత్యాశ ఈడేరుతుంది. కేవలం నా సలహాను పాటిస్తే చాలు. ఇది చెయ్యి. నీ కున్నదానినంతా ఈ వ్యవహారంలో పెట్టుబడిగా పెట్టు. ప్రపంచంలో కల్లా గొప్ప ధనవంతుడి వవుతావు." అవివేకి అయిన ఆ మూఢుడు అది తనను వంచించడానికి పన్నిన పన్నాగం అని తెలుసుకో లేకపోయాడు. ఏండ్ల తరబడి అతను తన 'మార్గదర్శినిని' అనుసరిస్తూ సఫలుడైనాడు. కాబట్టి చివరి ఆదేశాన్ని సైతం పాటించాడు. సర్వం కోల్పోయాడు. చిల్లిగవ్వ కూడా మిగలలేదు.

కాబట్టి చూసావా, ఇవన్నీ అల్పమైన అస్తిత్వాలు. అవి నిన్ను ఆటపట్టిస్తాయి. వాటిని నీవు గట్టిగా నమ్ముతున్నావని కచ్చితంగా తెలుసుకోవడానికి, నిన్ను ప్రోత్సహించడానికి, ఇలాంటి చిన్న చిన్న అడ్డంకులను నీపై ప్రయోగిస్తుంది. వాటి వలలో నీవు గట్టికా చిక్కుకున్నావని తెలుసుకోగానే ఒక కపట నాటకమాడుతాయి. దానితో నీ పని పూర్తిగా ముగిసిపోతుంది.

CWM 4:85-86 *అనువాదం: అందుగులపాటి కైలాసపతి (90402424O669)*

ధార్మిక విపణి

అక్కడొక ధార్మిక విపణి ఉంది. ప్రపంచం నలుమూలలనుంచీ అక్కడికి జనాలు అన్ని రకాల వస్తువులు కొనటానికీ లేదా విక్రయించటానికి వస్తుండేవారు. ఆ విక్రయాలపై వచ్చిన లాభాలను ధర్మకార్యాలకు వినియోగించేవారు. ఆ దానాలు సహృదయంతోకాక సరదాకే చేసినట్టు ఉండేవి; కానీ ధర్మకార్యాలకు ప్రయోజనం కలిగించేవిగా ఉండాలి. ఉన్నత సమాజపు సభ్యతాసంస్కారాలు, అక్కడకు చేరేవి. ఆ విపణి చాలా సుందరంగా ఉంది కానీ పటిష్ఠంగా నిర్మించబడలేదు — ఎందుకంటే అది మూడు, నాలుగు రోజుల కోసమే కనుక. దాని కప్పుగా రంగులతో చిత్రీకరించిన టార్పాలిన్ వేలాడదీసి ఉంది. అంతా విద్యుద్దీపాల కాంతితో వెలిగించబడి ఉంది. అక్కడ ఏర్పాట్లన్నీ బాగానే ఉన్నాయి. కానీ సహజంగానే కొద్ది రోజుల కోసమే అనే ఉద్దేశంతో చేయబడ్డాయి. ఎక్కడో విద్యుత్తు అడ్డదారి (షార్ట్ సర్క్యూట్) పట్టింది. అంతా మంటలు వ్యాపించాయి. పైకప్పుకి నిప్పంటుకొని హఠాత్తుగా అక్కడ కింద ఉన్న దానిపై కుప్పకూలిపోయింది. సమాజంలో ఉత్తము లైనవారంతా అక్కడున్నారు. వారికి మానవదృష్టితో చూస్తే ఇదొక భయంకరమైన విపత్తు. ప్రవేశద్వారం దగ్గర ఉన్నవాళ్ళు తప్పించుకోవటానికి ప్రయత్నించారు. మంటలు అంటుకున్నవారు కూడా ప్రవేశద్వారం చేరుకొని అక్కడి నుండి బయటకు పరిగెత్తటానికి ప్రయత్నించారు. వాస్తవంగా అక్కడ త్రొక్కిసలాట మొదలయింది. ఈ సంస్కారవంతులు, నాగరికులు ఎవరైతే చాలా మర్యాదస్తులుగా అప్పటిదాకా కన్పించారో వారు వీధిరౌడీల్లా పోట్లాడుకోవటం మొదలుపెట్టారు. బాగా పేరుప్రఖ్యాతు లున్న ఒక కవి, చాలా సంస్కారవంతుడు తన చేతిలోని వెండిపిడి వున్న కర్రతో ఆశ్చర్యకరంగా ఒక స్త్రీని తలపై కొట్టాడు. ముందుకు త్రోసుకువెళ్ళటానికి ప్రయత్నించాడు.

అది చూడటానికి ఎంతో చక్కని దృశ్యం. చాలా సుందరమైనది. తరువాత సమాజంలో శోకాలు, ఖనన సంస్కారాలు, అనేకమయిన కథలు ప్రచారమయ్యాయి. ఆ అగ్ని ప్రమాదంలో దివంగతులైన దురదృష్టవంతుల సమాధుల వద్ద ప్రసంగించమని మంచి వక్త అయిన ఒక ప్రార్థనాచార్యుడిని అడిగారు. అతను సుమారుగా యిదే అర్థం వచ్చేటట్లు మాట్లాడాడు, "మీకు తగిన విధంగానే జరిగింది. మీరు దేవుని అనుజ్ఞ ప్రకారం జీవించకపోవటం వలన ఆయన మిమ్మల్ని దహించి దండించాడు".

ప్రతిసారీ ఏదైనా వైపరీత్యం జరిగినప్పుడల్లా యిదే పునరావృతమౌతూ ఉండేది. సహజంగానే చాలా మంది దీనిని ప్రతిఘటించారు. 'మాకు యిలాంటి దైవం వద్దు' అని. కానీ యివి సామాన్య మానవుల భావాలకు మచ్చుతునకలు.

మానవులు పాపాత్ము లనేది పూర్తిగా క్రైస్తవభావన. ఇది మనం దైవం అనుకొనే దానిని తారుమారు చేస్తుంది. పాపులుగా జన్మించటం వాళ్ళ దురదృష్టం కాబట్టి దీనులను భగవంతుడు శిక్షిస్తాడనటం అంత ఉత్సాహమయిన విషయం కాదు.

CWM 4:175-77

ప్రేమ తొలి అభివ్యక్తి

ప్రాణులలో ప్రేమ తొలి వ్యక్తీకరణ కబళించాలనే కోరిక. తమలో యిముడ్చుకోవాలనీ, కబళించాలనీ కోరుకుంటాయి. ఇది పూర్తిగా అవాస్తవం కాదనటానికి. దీనిని నిరూపించటానికి ఒక సంఘటన ఉంది. ఒక పులి లేదా సర్పం తన ఎరను లేదా బలి కాబోయే జంతువును పట్టుకున్నప్పుడు అవి సంతోషంగా తమను తాము ఆహారంగా సమర్పించుకుంటాయి. ఒక వ్యక్తి తన స్నేహితులతో కలిసి వెళుతూ పొదల మధ్య వెనకబడి ఒక పులి చేతచిక్కిన అనుభవంయొక్క వృత్తాంతమొకటి ఉంది. అతను కనిపించకపోయేసరికి మిగిలినవారు వెనుకకు వచ్చారు. కాలి గురుతులు చూసి అతని వెంట పరుగెత్తి సరియైన సమయంలో ఆ పులి అతనిని తినకుండా ఆపగలిగారు. అతను స్పృహలోకి వచ్చాక వాళ్ళతడిని అడిగారు 'నీకు ఒక భయంకరమైన అనుభవమా?' అని. అతనిలా అన్నాడు, 'లేదు. నాకేం జరిగిందో తెలియదు. నన్నా పులి పట్టుకొని లాక్కెళుతున్నప్పుడు, నాకు దానిపట్ల తీవ్రమయిన ప్రేమ కలిగింది. దానికి ఆహారం అయిపోవాలనే కోరిక కలిగింది'.

ఇది నిజం! ఇదొక కొత్త పరిశోధన కాదు. ఇదొక వాస్తవ గాథ! నేను నా కళ్ళతో

చూశాను. మీకు యింతకు ముందే చెప్పాననుకుంటా! ఒక కొండచిలువ ఉన్న బోనులో ఉంచిన చిన్న కుందేలుపిల్ల కథ. పారిస్‌లోని ఒక బొటానికల్ గార్డెన్‌లోని బోను అది. ఆ రోజు ఉపవాస విరమణ దినం. నేనా రోజు అక్కడ ఉన్నాను. బోను తలుపు తీసారు. ఆ చిన్న కుందేలుపిల్లని లోపల పెట్టారు. అది చాలా అందమయిన చిన్న కుందేలుపిల్ల. అది వెంటనే ఆ బోను అవతలి వైపుకు పరిగెత్తుకొని వెళ్ళి వణికిపోతూ ఉంది. ఇది చూడటానికి కొక భయంకర దృశ్యం. ఎందుకంటే ఏమి జరుగుతుంది అనేది దానికి బాగా తెలుసు. అక్కడ ఆ పాము ఉందని, దానివల్ల యేం జరుగబోతున్నదీ బాగా తెలుసు. ఆ కొండచిలువ దాని చాప మీద చుట్టులు చుట్టుకొని ఉంది. నిద్రపోతున్నట్లుగా ఉంది. ఒకసారి చాలా నిశ్శబ్దంగా తల ఎత్తి, మెడ చాపి ఆ కుందేలుపిల్ల వైపు చూడటం ప్రారంభించింది. అది కదలకుండా కుందేలును చూస్తూ ఉంది. కుందేలుపిల్ల మొదట వణకటం మానేసింది. దానికి భయం పోయింది. దాని శరీరం రెట్టింపయి కోలుకుంది. కుందేలు తలెత్తి, కళ్ళు పెద్దవి చేసి ఆ పాము వైపు చూసింది. నెమ్మది నెమ్మదిగా దాని వైపు అడుగులు వేసుకుంటూ వెళ్ళి సరిగ్గా తగిన దూరంలో ఆగింది. అప్పుడా పాము ఒక్క ఉదుటున, దూరం వెళ్ళాల్సిన అవసరం లేకుండా, చుట్టలు తిరిగి ఉన్న శరీరాన్ని విడిపించ నవసరం లేకుండానే తాను ఉన్న చోటునే ఉంటూ చటుక్కున పట్టేసుకుంది. దానిని దొర్లించి తన భోజనానికి సిద్ధం చేసుకుంది. కుందేలుతో ఆడటం కోసం కాదు. దానిని సంసిద్ధం చేయటానికి. దాని ఎముకలను చిదిపివేసి, ఫటఫటా విరిచి, ఒక విధమైన జిగటపదార్థంతో దాని శరీరానికి పూతపూసి తేలికగా గొంతులోనికి జారిపోయేటట్లు చేసుకుంది. అది పూర్తిగా సిద్ధం కాగానే నెమ్మదిగా సులభంగా మింగటం మొదలుపెట్టింది. తాను ఏ మాత్రం యిబ్బంది పడకుండా ఏమాత్రం కదలవలసిన అవసరం లేకుండా, చివరగా తన ఎదురుగా ఉన్నదానిని పట్టుకోవటానికి ఒక ఒడుపైన కదలిక తప్ప. దానికి బలి కావలసిన ప్రాణి దాని ఎదురుగా వచ్చి నిలబడింది.

CWM 5:149-50 *అనువాదం: డా. సరోజాప్రసాదు (9740198298)*

సౌందర్యం విశ్వజనీనం

సౌందర్యాన్ని చూడటానికి, గుర్తించడానికి ప్రతి వ్యక్తిలోను విశ్వజనీన చేతన

ఉండాలన్నది నా భావన. ఉదాహరణకు, నీ చైతన్యం ఒక ప్రదేశానికి పరిమితమై ఉంటే, అది జాతీయచైతన్యం (ఏదో ఒక దేశంయొక్క చైతన్యం). ఒక దేశానికి సౌందర్యవంతం అనిపించినది మరో దేశానికి అనిపించకపోవచ్చు. సౌందర్యం అనే భావన రకరకాలుగా ఉంటుంది. ఉదాహరణకు (నేను ఒక కథ చెప్పి నిన్ను నవ్వించగలను) దహోమి రాజకుమారుడు నాకు తెలుసు (అతను నల్లజాతికి చెందిన వాడు — దహోమిరాజు నల్లజాతీయుడు) అతను పారిస్ నగరంలో ఉండేవాడు, ఆ రాజకుమారుడు పారిస్ నగరానికి న్యాయవిద్య నభ్యసించడానికి వచ్చాడు. అతను ఫ్రెంచ్ భాషను, ఫ్రెంచ్ దేశీయులు మాట్లాడినంత చక్కగా మాట్లాడగలడు. కానీ అతను నల్లజాతికే చెందిన వ్యక్తి, నీకు అర్థమయింది అనుకుంటాను. అతన్ని ప్రశ్నించారు (అతను తన విద్యార్థిదశలోని విషయాలను కథలుగా చెప్పేవాడు) ఒకతను నా ఎదురుగానే ప్రశ్నించాడు, “అది సరే, నువ్వు వివాహం చేసుకుంటే ఎవరిని చేసుకుంటావు?” అని — ఆహా! “ఖచ్చితంగా మా దేశపు జాతికి చెందిన అమ్మాయినే. ఎందుకంటే వాళ్లు మాత్రమే అందంగా ఉంటారు....” (నవ్వు) ఇంకా చెప్పాలంటే ఇతర జాతీయులకు, నల్లజాతివారి అందాన్ని చూడటం కష్టమైన పని. కాని అదీ సాధారణం, స్వతస్సిద్ధం. అతని సంపూర్ణ విశ్వాసం ఏమిటంటే ఇతర దేశస్తులకు ఇది ఆలోచించడం అసాధ్యమని.... “అంటే మా నల్లజాతికి చెందిన స్త్రీలే అతి సౌందర్యవంతులని”.

ఇటువంటి భావనలు అన్ని చోట్లా ఒకేలా ఉంటాయి. కొంచమైనా కళాత్మక దృష్టి కలవారు, ప్రపంచంలో విస్తృతంగా పర్యటించి చాలా విషయాలను గ్రహించిన వారు తమ చేతనను విస్తరించుకో గలుగుతారు, అటువంటివారు మాత్రమే జాతి, తెగ దురభిమానాన్ని కలిగి ఉండరు. అయితే తన జాతిపట్ల ప్రత్యేక అభిమానం ఉన్న వ్యక్తిని అక్కడనుండి బయటకు లాగడం చాలా కష్టం — నేను దేశం గురించి మాట్లాడటం లేదు. కేవలం జాతుల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. అది చాలా కష్టతరం. నీకు తెలుసా ఆ భావన నీ చేతన అట్టడుగున దాగి ఉంటుంది. అది అతి సహజంగా, స్వేచ్ఛగా! తనకు తానే, నీ ప్రమేయం లేకుండానే బయట పడుతుంది. ఈ విషయంలో మాత్రం: నీ జాతి స్త్రీలు నీకు అత్యంత సహజసిద్ధంగా సౌందర్యరాశులుగా అనిపిస్తారు — స్వాభావికంగా కలిగే భావన అది, అని నా ఉద్దేశ్యం, అందువలన నువ్వు దానికి అతీతంగా ఎదగాలి....

అందుకనే స్వతహాగా సౌందర్యం అంటే యేమిటి అనేదాన్ని అతి సహజంగా పొందాలంటే — అది మిగతా అన్ని అభిరుచులకన్నా చాలా స్వతంత్రమైనది. జాతిపట్ల అభిమానం కన్నా — నీకు విశ్వజనీన చైతన్యం ఉండాలి. లేకపోతే నువ్వు దానిమీదే అభిమానంతో ఉండిపోతావు. అవి చురుకైన, చైతన్యవంతమైన అభిరుచులు కాకపోయినా, అవి అంతఃచేతనలో ఉన్న ప్రాధాన్యతలు, అంతఃప్రవృత్తులు. అందు వలన నిజమైన సర్వ స్వతంత్ర సౌందర్యాన్ని గుర్తించాలంటే వ్యక్తులు అన్ని రీతులకు, రూపాలకు అతీతంగా ఎదగాలి. ఒక్కసారి అన్ని రూపాలను దాటి తెలుసుకోగలిగి నప్పుడు, ఏ రూపంలో, ఎలా, ఎంత భిన్నంగా ఉన్నా నువ్వు సౌందర్యాన్ని గుర్తించగలవు. అప్పుడు అది ఎంతో ఆసక్తికర విషయం అవుతంది.

CWM 5;33

విధి, క్రియాశక్తుల ఆట

ఒక విమానచోదకుడు ఉండేవాడు. మొదటి ప్రపంచయుద్ధ 'వీరుడు' అనేవారు. అతను చాలా యుద్ధాలలో విజయం సాధించాడు, అతనికి ఎప్పుడూ ఏ విధమైన ఆపద కలగలేదు. ఒకసారి జరిగిన సంఘటనతో హఠాత్తుగా అతను తనకు ఏదో ఒక ప్రమాదం — జరుగబోతోంది అని అనుకున్నాడు. అక్కడితో అంతా ముగిసిపోతుంది అన్న భావన కలిగింది. అతను పౌరవిమాన రంగంలో ప్రవేశించడానికి రక్షణదళాన్ని వదిలిపెట్టాడు — ఒక మార్గంలో విమానాన్ని నడిపాడు — కాదు, పౌరవిమానయానానికి కాదు: యుద్ధం ముగిసింది. కానీ అతను రక్షణదళ విమానాలకు చోదకుడుగానే ఉన్నాడు. ఒకసారి ఫ్రాన్స్‌నుంచి సౌత్ ఆఫ్రికా వెళ్లవలసి వచ్చింది. అతని మనస్సులో (చేతనలో) స్పష్టంగా ఒక విధమైన కలవరపాటు. (నాకు ఆ వ్యక్తితో వ్యక్తిగత పరి చయం లేని కారణంగా ఏం జరిగిందో నాకు తెలియదు.) ఫ్రాన్స్‌లోని ఒక నగరం నుంచి మడగాస్కర్ కు అనుకుంటున్నాను.వెళ్లవలసి ఉంది, (నాకు ఖచ్చితంగా తెలియదు కానీ మడగాస్కర్ అనే అనుకుంటున్నాను) అతను అక్కడి నుంచి వెనక్కి ఫ్రాన్స్ రావాలని అనుకున్నాడు. అప్పుడు నా సోదరుడు కాంగోకు గవర్నర్ గా ఉండేవాడు. తను తొందరగా తన విధులకు హాజరు కావాలని అనుకున్నాడు. అందుకని ఆ విమానంలో ప్రయాణించడానికి అనుమతి కోరాడు. (ఆ విమానం ప్రయాణాలకు గాక, వృత్తిపరమైన పర్యటనలకు పరిమితం. అంటే ఆ విమానాలు

ఏ విధంగా పనిచేస్తాయి అని చూపించడానికి ఉద్దేశించినవి. చాలా మంది నా సోదరుడిని ఆ విమానంలో ప్రయాణం చేయకుండా నివారించడానికి ప్రయత్నించారు. వాళ్ళు "ఆ విమానంలో ప్రయాణం ఎప్పుడూ ప్రమాదకరమైనదని ప్రయాణం వద్దని వారించారు." చివరకు తను ఆ విమానంలో ప్రయాణించాడు. ప్రయాణం మధ్యలో యాంత్రిక లోపంతో ఆ విమానం సహారా అడవులు మధ్య ఆగిపోయింది. పరిస్థితి బాగా లేదు. కానీ ఏదో అతీతశక్తి అద్భుతంగా అన్ని అమర్చడంతో విమానం తిరిగి బయలుదేరి నా సోదరుడిని తను ఖచ్చితంగా కాంగోలో ఎక్కడకు వెళ్ళాలనుకున్నాడో అక్కడ దించింది. ఆ తరువాత దక్షిణ దిశగా తన ప్రయాణం కొనసాగించి బయలుదేరిన కొద్ది సమయానికే మధ్య దారిలో కూలిపోయింది. ఆ విమానచోదకుడుకూడా మరణించాడు. అది ఖచ్చితంగా అలా జరగాల్సి ఉంది. కాని నా సోదరునికి తన అదృష్టంమీద నమ్మకం, తనకు ఏమీ జరగదు అని రూఢిగా నమ్మాడు. ఈ విషయానికి వివరణ అలా చెప్పవచ్చు. అ రెండు భావాల కలయిక (అదృష్టం) కలవరపాటు మూలంగా అసౌకర్యం అనివార్యం అయ్యింది. అందువలన విమానంలో సాంకేతిక లోపం తలయెత్తడం సహారాలో దిగడానికి అనుమతి లభించడం, చివరగా అంతా సవ్యంగా జరిగి ఏ ప్రమాదం జరగలేదు. కానీ ఎప్పుడైతే అదృష్టాన్ని నమ్మిన నా సోదరుడు దిగిపోయాడో రెండోవ్యక్తియొక్క శక్తులు దురదృష్టం (నాకు నచ్చితే) ప్రమాదాన్ని కలిగించి అతని మరణం తథ్యం చేసాయి.

ఇటువంటి సంఘటనే ఒక పడవ ప్రయాణంలో కూడా జరిగింది. ఇద్దరు వ్యక్తులు (బాగా గుర్తింపు) పేరు ఉన్నవాళ్ళు వాళ్ళ పేర్లు నాకు జ్ఞాపకం లేవు. ఇండోచైనాకి విమానంలో వెళ్ళాలి. ప్రమాదం జరిగినా వారిద్దరూ రక్షింపబడ్డారు. తక్కిన తోటి ప్రయాణీకులంతా మరణించారు. వాస్తవానికి అది ఎంతో నాటకీయ సంఘటన. అయితే ఈ ఇద్దరి భార్యభర్తలను దురదృష్టాన్ని మోసుకువచ్చేవాళ్ళుగా చెప్పచ్చు. ఆ విధమైన వాతావరణాన్ని వాళ్లతో తీసుకువస్తారు. వాళ్ళతో ఉంటుంది. (వాస్తవానికి ఈ ప్రమాదం వారి ఫ్రాన్స్ తిరిగి ప్రయాణంలో జరిగింది) అప్పుడు వారిద్దరూ వెనక్కి ఫ్రాన్స్ తిరిగి వెళ్ళడానికి ఒక పడవ ఎక్కారు. ఆ సమయంలో అకస్మాత్తుగా అనూహ్యంగా ఎర్రసముద్రం మధ్యలో పడవరాతి గుట్టను ఢీ కొంది. ఇది ఎంతో అసాధారణ ఘటన. లక్షల ప్రయాణాల్లో ఒకసారికూడా జరగలేదు. పడవ మునిగి

పోయింది. ఈ ఇద్దరూ రక్షింపబడ్డారు. కాని తోటి ప్రయాణీకులంతా సముద్రంలో మునిగి మరణించారు. నేను నిస్సహాయంగా, ఏమీ చేయలేకపోయాను. "ఇటువంటి వాళ్ళతో కలిసి ప్రయాణం చెయ్యవద్దు జాగ్రత్త అని." చెప్పలేకపోయాను. ఇటువంటి వ్యక్తులుంటారు. ఎటువంటి పరిస్థితులనుంచైనా వాళ్ళు బయట పడగలరు. కానీ వాళ్ళతో ఉన్నవాళ్ళు ఘోరమైన విపత్తులకు గురవుతారు.

CWM 5;407 *అనువాదం: టి.యస్. రాజకుమారి (9849412237)*

ఆహారపు అలవాట్లు - ఉన్నతజీవనం

నేనొక స్వదేశీ మహిళను ఎరుగుదును. ఆమె సాధన చేస్తూండేది. ఆమె తన అభిరుచి అలవాటును బట్టి శాకాహారి. ఒకసారి కొంతమంది మిత్రుల ఆహ్వానం మీద వెళ్లినప్పుడు వాళ్ళు ఆమెకు విందులో కోడిమాంసం పెట్టారు. అక్కడ అభ్యంతరం పెడుతూ అనవసరమైన సద్దూ చేయకుండా దానిని తిన్నదామె. కాని తరువాత రాత్రి సమయంలో అకస్మాత్తుగా ఆమె బుట్టలో పెట్టబడి తలకాయ, మొండెం రెండు ముక్కలయ్యి ఉన్నట్లు గుర్తించింది. వణికి పోయింది. కంపించి పోయింది. అదెంతో ఘోరంగా దయనీయంగా అనిపించింది. మళ్ళీ కాసేపటికి తలక్రిందకు, కాళ్ళుపైకి గాలిలో ...... మళ్ళీ వణుకు, వణుకు (నవ్వులు) ఇప్పుడామె మరీ దుర్భర స్థితిలో వుంది. అంతే హఠాత్తుగా ఎవరో తన పొట్టలో నుండీ ఏవేవో పదార్థాలు బయటకి తీస్తున్నారు. ఆమెను ఎంతో వేదనకు గురి చేస్తున్నారు. అప్పుడు ఒక వ్యక్తి తనతోపాటు ఒక కత్తిని తెచ్చాడు. ఆమె తల నరికేడు. అంతే చటుక్కున లేచి కూర్చుంది. ఇదంతా నా కొచ్చి చెప్పింది. అట్లాంటి భయంకరమైన పీడకలను తానెప్పుడూ కనలేదని వాపోయింది. ఆమె నిద్ర పోయేముందు ఆమె అసలేమి ఆలోచించ లేదు. పాపం... అది ఆ కోడి చేతన ఆమెలోకి ప్రవేశించింది. ఆ మహిళ తన కలలో అనుభవించిన వేదన ఆ కోడిది. ఆ జీవి మార్కెట్టుకు తీసుకుపోబడి అమ్మబడి దాని ఈకలు పీకబడి, దాని మెడకాయ పెరికేయబడ్డ అనుభవం. ఇక్కడ ఏమి జరిగిందంటే ఎంతో కొంత మోతాదులో నీవు చికెన్ తోపాటు ఆ జంతువు కుండే చేతనను కూడా లోపలికి మింగావు. ఇది గొప్ప విషయం కాదు. కానీ ఇది సంతోషించవలసిన విషయం కూడా కాదు. ఇది నిన్ను పశువు పక్షాన వుంచడం కంటే మనిషి పక్షాన వుంచడంలో ఏమంత సహకరించదు. ఆదిమ మానవుడే దీనికి

ఋజువు. వాళ్ళు వాళ్ళలోని ఆత్మ కంటే కూడా పశు ప్రవృత్తికే అతి చేరువుగా ఉండి వున్నారు. వాళ్ళు తిన్న పచ్చి మాంసమే వండితినే మాంసంకంటే ఎక్కువ బలాన్ని ఇచ్చి వున్నది. వాళ్ళు జంతువుని చంపి దానిని చీల్చి కొరుక్కు తినే వారు. నిజానికి వాళ్ళు చాలా బలవంతులు. అందువలనే వాళ్ళకు ప్రేగులకు పైభాగంలో వుండే అపెండిక్సు చాలా పెద్ద పరిమాణంలో వుండేది. అది పచ్చి మాంసాన్ని పచనం చేయడంలో పని చేసేది. ఎప్పుడైతే అతడు మాంసాన్ని వండుకొని తినడం మొదలుపెట్టాడో క్రమేణా ఆ అవయవం చిన్నది అవుతూ వచ్చింది. ఆ పైదానితో పనిలేకుండా పోయింది. ఇప్పుడు ప్రతిబంధనగా తయారయ్యే రోగ కారకం అవుతుంది. బహుశా ఇప్పుడిక నీవు నీ ఆహారాన్ని మార్చుకొని మృగప్రాయ మైన దానిని అధిగమించిపోవాలని చెప్పే తరుణ మిది. ఖచ్చితంగా ఇది ప్రతి ఒక్కరి చేతన స్థాయిపైనే ఆధారపడి ఉంటుంది. ఒక సాధారణ దైనందిన జీవితాన్ని జీవిస్తూ మామూలు పనులు చేస్తూ, తన జీవనోపాధి గూర్చి తప్ప మరేమి ఆలోచించక, తన కుటుంబాన్నే జాగ్రత్తగా చూచుకొనేందుకు వీలుగా తనను మల్చుకొనేవారు, మాంసాహారం తినడం మంచిది. మరి ఇంకేదన్నా తిననీ, అతడు దేనికైనా సిద్ధపడనీ.... అతడికి మంచిగా తోస్తే... కానీ ఎప్పుడైతే అతడు ఈ మామూలు జీవితాన్ని దాటి ఒక ఉన్నత జీవితంలోకి పోవాలని కోరుకొంటాడో అప్పుడు ఎదురయ్యే సమస్య ఆసక్తిని కల్గించడం మొదలు పెడుతుంది. ఒక ఉన్నత జీవనస్థాయిలోకి అడుగుపెట్టి రూపాంతరీకరణానికి ప్రయత్నిస్తే అప్పుడది అత్యంత ముఖ్యమైన దౌతుంది. అప్పుడు చూచినట్లయితే శరీరం సూక్ష్మంగా మారడానికి తగిన కొన్ని నిర్దిష్టమైన ఆహారాలున్నాయి. తక్కిన వన్నీ జంతు చేతనాస్థాయిలోనే వుంచేస్తాయి. ఒకానొక నిర్దిష్టమైన కాలం మాత్రం కాదు. ఆ దశకు చేరుటకు ముందు ఇతరమైనవి చాలా చేయవలసివుంది.

CWM 6;178- 80

కాయగూరల్లోని చేతన- జంతుజీవితం

అమ్మా! మాధుర్యమయీ! ఒక కోడి అనుభవించిన వేదన మన పై దాడిచేసేట్లైతే ఎర్రముల్లంగి క్యారెట్‌ల వేదన కూడా మనపై దాడి చేయగలదా?

జ. దీనికి సంబంధించి, కోడి, బీట్రూట్ కన్నా చాలా చైతన్యవంతమైనదని నేను

నమ్ముతాను. దీని గురించి నా స్వానుభవాన్ని నీకు చెప్పాలి. నేను ఆలోచించేది ఏదో మామూలు విషయంకాదు. టోక్యోలో ఉండగా మాకొక తోట వుండేది. ఆ తోటలో నేను స్వయంగా కాయగూరల్ని పండించే దానిని. అది ఎంతో అందమైనది. ఎన్నో కూరగాయలు పండేవి దానిలో.

ఇహ ప్రొద్దున్నే వ్యాహ్యాళికి. తోటలోనికి వెళ్ళేదానిని. అక్కడ ఆకూరగాయలు మొక్కలకి నీళ్ళు పెట్టేదానిని. ఆ చెట్టు చుట్టూ తిరుగుతూ కూరకోసం ఏఏ కూర గాయలు కోసుకెళ్ళాలా అని ఎంచుకొంటూ వుండే దానిని. కొంచెం ఊహించుకో, అక్కడి కూరగాయల్లో కొన్ని నాతో అనేవి, వద్దువద్దు కోయవద్దు, "వాటిలో మరికొన్ని నన్ను వాటి దగ్గరకు పిలిచేవి. వాటిని దూరంనుండే గమనించే దానిని. అవి అంటుండేవి - నన్ను తీసుకెళ్లు నన్ను కోసుకెళ్ళు." అని

ఇది చాలా తేలిక వాటిల్లో ఏవైతే కోసుకోమనేవో వాటిని చూచేదానిని. ఏవి కోసుకోవద్దు అనేవో వాటిని ముట్టు కొనేదానిని కాదు. ఇది చాలా ప్రత్యేకమైన ఒక విషయంగా తలంచుతూ వుండేదానిని. నా మొక్కలను ఎంతో ప్రేమించేదానిని వాటిని కనిపెట్టుకొని వుంటూ, వాటికి నీరు పోసేటప్పుడు వాటి చుట్టూ శుభ్రం చేసేటప్పుడు ఎంతో చేతనను వాటిల్లోకి పంపుతూ వుండేదానిని. అలా అవి ఒక ప్రత్యేకమైన శక్తిని కల్గి వున్నట్లు నేను భావించే దానిని.

ఫ్రాన్స్‌లోనూ ఇదే పరిస్థితి. అక్కడ దక్షిణఫ్రాన్స్‌లో నాకొక తోట వుండేది. దానిలో బఠాణీ, ముల్లంగి, క్యారెట్ దుంపలను పండించేదానిని.

ఆ తోటలో కూడా కొన్ని కాయగూరలు సంతోషంగా మమ్మల్ని కోసుకో, తీసుకువెళ్ళు, మమ్మల్ని భుజించమనేవి కొన్ని మాత్రం వద్దు, వద్దు నన్ను ముట్టుకో వద్దు అని చెప్పేవి. (నవ్వులు)

అవి ఎందుకలా అనేవి స్వీట్ మదర్ ?

బాగా అడిగావు! దీనినే చాలా విశదంగా పరిశీలించి కనుగొన్నాను. దాని ఫలితం ఎప్పుడూ ఒక మాదిరిగా లేదు. ఆయా సమయాల్లో నిజంగానే ఆ శాకం తినదగినది కాదు. అది మంచిగా వుండేదికాదు. గట్టిగానో చేదుగానో వుండేది. తినడానికి యోగ్యంగా మాత్రం వుండేది కాదు. ఒక్కొక్కప్పుడు అదింకా తయారవ్వనట్లుగా కనిపించేది. అదింకా పచ్చిదే. ఒకటి రెండురోజులు ఓపిక పడితే అది నాతో అనేది

"నన్ను కోసుకెళ్ళు, నన్ను కోసుకెళ్ళు"

CWM 6;181-182

మనకు మనమే కథలు చెప్పుకోవడం

నేను చిన్నదానిగా వున్నప్పుడు ఈ పద్ధతినే "తనకు తాను కథలు చెప్పుకోవ అని పిలుచుకొనేదానిని. తలకాయలోపల పదాలతో చెప్పుకొనే కథ కాదు. నిర్మలమైన తాజా ప్రదేశానికి వెళ్ళిపోవడం... అక్కడ ఒక అద్భుతమైన క అల్లడం... నీవు గనుక ఇలా నీకు నీవు కథ చెప్పుకోవడం ఎలాగో తెలుసుకొ అది నిజంగా అందమైనది, నిజంగా సమరసమైనది, సశక్తమైనది, సమన్వయపూ మైనది, మంచిది అవుతుంది. కానీ నీవు ఎలాగైతే అల్లుకొన్నావో అదే రూప కాకపోవచ్చును. నీవు రచించుకొన్నదానికి బాహ్య అభివ్యక్తిలో ఇంతో అంతో మా వుంటుంది.

బహుశా కొన్ని యేళ్ళు పట్టవచ్చు. నీ కథ నీ జీవితాన్ని చక్కబెడుతుం

కానీ కొద్దిమందికే తెలుసు అందమైన కథ నల్లుకోవడం. కానీ చాలా క భయకంపనలను కలిపేస్తారు. దానికి తరువాత పశ్చాత్తాపపడతారు. ఒకరు అద్భుతమైన కథను కూర్చి దానిలో ఎట్లాంటి భీతినీ చొప్పించక కేవలం సౌందర్యా నింపితే చెప్పుకోదగిన ప్రభావాన్ని అది ఆ వ్యక్తి జీవితంపై చూపుతుంది. అది మనుషులకి తెలియదు.

ఈ శక్తిని, ఈ సృజనాత్మక శక్తిని ఈ ప్రాణికరూపాల్లో ఉపయోగించ తెలుసుకొంటే, బాల్యంలో బాలుడుగా వున్నప్పుడే ఈ శక్తిని ఎలా వాడాలో తెలి అప్పటినుండే తాను తన భౌతిక సంబంధమైన విధిని చక్కబెట్టుకొంటాడు. సాధారణం చుట్టుప్రక్కల మనుషులు, ఆఖరికి నీ బాల్యస్నేహితులు, ఇంకా నీ తల్లిదండ్రు నీ ఉపాధ్యాయులు తమ చేతకానితనంతో అంతా చెడగొట్టి నీ కందిస్తారు. క ఈ విషయంలో పూర్తి సాఫల్యత లభించదు. ఇహ వేరే విధంగా... శిశువులో వు సహజమైన సరళత్వంతో నీ జీవితాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దుకొని వుండేవా నీ కిక్కడ భౌతిక ప్రపంచాన్ని గురించి చెబుతున్నాను.

బాల్యంనాటి కలలు పరిణత వయస్సులో కాబోయే యథార్థాలు.

CWM 8:118 అనువాదం సి. హెచ్. హర్షవర్ధన్ *(9441519231*

అఖిల

అఖిల భారత పత్రిక

మే 2019

Consciousness.
(The Creative Essence)

సృజనాత్మక అంతస్తత్వం

సంపాదకీయం:

ఆధ్యాత్మిక, విజ్ఞానశాస్త్రి సంబంధ సాహిత్యం, రెండింటి యందు విరివిగా ఉపయోగిం చబడే పదాలలో అత్యధికంగా ఉపయోగించబడే పదం చేతన. అదే సమయంలో అత్యధికంగా దురవగాహనకు గురైన పదం కూడా అదే. అయినప్పటికీ జీవితంలో ప్రతిదానికీ కేంద్రీయమైనది చేతన. జీవితాన్ని, సృష్టిని ఆధ్యాత్మిక మహాయానాన్ని, స్వయంగా జీవన పరిణామాన్నీ బౌద్ధికంగా, ఆధ్యాత్మికంగా రెండు విధాలుగానూ అర్థం చేసుకొనడానికి ముఖ్యం చేతన అంటే యేమిటో తెలుసుకోవడం. శ్రీఅరవిందుల యోగంలోనూ, సృష్టికి సంబంధించిన తాత్త్విక విచారణలలోనూ, దానికి అపారమైన ప్రాముఖ్యత యివ్వబడినందున, యీ అత్యంత కీలక పదం మీద, వాస్తవానికి వెలుగుకు అసలు మూలమైన దానిమీద, మనం వెలుగును కేంద్రీకరించుదాం!

అనువాదం: కె.వి. రావు (9849929254)



వైభవోపేత ప్రజ్ఞానమా, జగజ్జననీ,
సృష్టికర్త్రిణీ, నిత్యుని కళాకారిణీ వధూమణీ
రూపుమార్పిడి చేయు నీ హస్తమును
భగవంతునికై కాలం తన హృదయాన్ని తెరువ సాహసించలేనట్లు
కాలబంగరు అవరోధమ్ముపై పట్టూని ఉంచకెక్కువగా
ప్రపంచానంద ప్రకాశమయ మూలమా
ప్రపంచంనుండి విముక్తవు, అందనంత యెత్తున ఉన్నావు
తమకు వెలుపల, కనుగొనలేని అన్వేషణ జనులు జరుపుతున్న వేళ
ఓ మహదానందమా ఆంతర లోతుల దాగియుందు వీవు.

Savitri

చేతన అంటే ఏమిటి

ఎరుక కుండే సామర్థ్యం, క్రియాశీలక ఊర్జం

చేతన అన్నది స్వీయ ఆత్మకు, అన్యవిషయ వస్తువుల ఎఱుకకు చెందిన శక్తి మాత్రమే కాదు. అది క్రియాశీల, సృజనశీల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. లేదా తానే అదయ్యి వుంది. అది తన స్వీయస్పందన, ప్రతిస్పందనలను నిర్ణయించుకో గలదు. లేదా వాటి నుండీ తనను ఉపసంహరించుకోగలదు. వివిధ శక్తులకు తాను స్పందించడమే కాదు, ఆయా శక్తుల్ని, సృష్టించగలదు, వెలికి తీసి చూపగలదు. చేతన అంటే చిత్ అలాగే చిచ్ఛక్తి కూడా. సాధారణంగా చేతన మనస్సు ద్వారా గుర్తించ బడుతుంది. కాని మానసిక చేతన మానవీయ స్తరానికి చెందినది. అది మానవుని దృష్టి చూడలేని అన్ని వర్ణ స్థాయిలు లేదా మానవుడు వినలేని అన్ని శబ్ద స్థాయిలను సమగ్రంగా గ్రహించలేదు. మనిషికి చాలా పైనా, దిగువనా మనిషి వినలేనిది, చూడలేనిది ఎంతో వున్నది. కాబట్టి మనిషి చేతనా స్థాయికి పైనా క్రిందా ఎన్నో చేతనా స్థాయిలున్నాయి సాధారణ మానవునికి వాటితో సంబంధముండదు. అవి అతనికి అచేతనమైనవిగా తోస్తాయి. అవి అతిమానస లేక అధిమానస చేతనకు. అధోమానస చేతనకు సంబంధించిన స్తరాలు.

యాజ్ఞ్య వల్క్యుడు బ్రహ్మ స్థితిలో ఎట్లాంటి చేతనా ఉండదు, అని పలికినప్పుడు — ఆయన చెబుతున్నది, మానవుడు గ్రహించగల్గిన చేతనను గూర్చి మాత్రమే. బ్రహ్మస్థితి అంటే తనను గూర్చి సంపూర్ణంగా, సచేతనమైయున్న స్వయంప్రకాశ పరమ అస్తిత్వం — అదే సచ్చిదానందం, సత్ , చిత్ , ఆనందం. దానికి కూడా అతీతంగా... అని చెప్పాల్సి వస్తే, 'పరాత్పరం' వున్నది. అంటే దీనర్థం అది 'అసత్' 'అచిత్' కాదు. విశ్వ అస్తిత్వానికి చేతనకు సంబంధించిన మహోన్నత ఆధ్యాత్మిక పార ఆవలసైతం ఏది ఉన్నదో అది (ఋగ్వేదంలోని ఉజ్వల విరోధా భాసవాక్యంతో దానిని ఊర్ధ్వమూలం అన్నది.) ఖచ్చితంగా ఇలాగే చైనాయుల 'తావో' బౌద్ధుల 'శూన్యం' అంటే 'ఏమీలేదు' అన్న దానిలోనే అంతా వున్నది, అన్నదే దీనికి ఋజువు. అంటే ఇక్కడ చేతన లేదు. అనేది కూడా అలాంటిదే. మాన వాతీత దివ్యచేతన అధోచేతన అన్నవి సాపేక్ష శబ్దాలు మాత్రమే. మానవాతీత అతిమానస చేతనకు ఎదిగినప్పుడు ఆ చేతన మనకున్న ఉన్నతోన్నతమైన దానికంటే

గొప్పదిగా మనం దర్శించగలం. కాబట్టి అది మన సాధారణ అవగాహన స్థాయికి అతీతమైనది. అట్లాగే మన స్థాయికంటే దిగువ అధోచేతనకు పోగల్గితే మన స్వీయ చేతనకు భిన్నమైన అతి నిమ్న మానసిక చేతనా పరిధిలోవున్న చేతనను మనం కనుగొనగలం. కాబట్టి సాధారణంగా అదీ మనకు అగ్రాహ్యమైనదే. నిశ్చేతన దానికదిగా ముడుచుకోపోయిన చేతన. అది తావో లేదా శూన్యం లాంటిదే. కానీ భిన్నమైనది. సమస్తాన్ని దానిలోపలే అదిమి పెట్టుకొని వుంటుంది. పైనుండీ లోపలినుండీ కలిగే ఒత్తిడితో దానిలో వున్నదంతా పరిణామం చెందుతుంది. "నిద్రాణ క్రియాశక్తిగల జడాత్మ"

చేతనా శ్రేణులన్నది వైశ్విక స్థితులు. అవి మన వైయక్తిక అనుభవ దృక్పథంపై ఆధారపడి వుండవు. అంతకు మించి వైయక్తిక దృక్పథమన్నది చేతనా శ్రేణి చేత నిర్ణయించబడుతోంది. ఆ చేతనా శ్రేణిలో అది తన సాముదాయక నమూనా స్వభావం లేదా పరిణామ దశను అనుసరించి వ్యవస్థీకరింపబడుతుంది.

చేతనగా భావించబడేది ఆద్యంతం సారతః ఒకే విధమైనది, కాని అంతస్తు, స్థితి, ఆచరణ దృష్ట్యా వైవిధ్యం కలది. దానిలో కొన్ని శ్రేణుల్లో లేదా కొన్ని పరిస్థితుల్లో క్రియాకలాపాలను మనం చైతన్యంగా పిలుస్తాం. ఆ చైతన్యమే అణచివేయబడి, లేదా అస్తవ్యస్థంగా లేదా విలక్షణంగా వ్యవస్థీకరించబడిన స్థితిలో వుంటుంది. అదే సమయంలో ఇతరస్థితుల్లో కొన్ని ఇతర క్రియాకలాపాలు జరుగవచ్చు. అవి మన అత్యున్నత మానసిక పరిమితికి పైన వున్న ఉన్నత శ్రేణులలో శక్తివంతంగా విస్తరించు కొని వుంటాయి. మనలో అణచివేయబడి అస్తవ్యస్తంగా లేదా అంతర్నిహితమై అసంపూర్ణంగా అభివ్యక్తమౌతూ, స్వల్పతీవ్రతతో, వుంటాయి.

CWSA 28: 16-17

ఎఱుక, క్రియాశక్తి

చేతన రెండు మౌలికాంశాలతో తయారవుతుంది. తన పట్ల వస్తువిషయాలపట్ల, శక్తులపట్ల ఎఱుక మరియు సచేతనమైన శక్తి. ఎఱుక ప్రాథమిక ఆవశ్యకమైన అంశం. నీవు సమస్త విషయాలపై సరియైన పద్ధతిలో వాటిల్లోని అంతర్నిహిత సత్యాన్ని పరి కిస్తూ ఎఱుకను కల్గి వుండాలి. కేవలం ఎఱుక మాత్రమే చాలదు. అక్కడ ఒక సంక ల్పం, ఒక శక్తి వుండాలి. అది చేతనను ప్రభావితం చేస్తుంది. కొద్దిమంది తమలో

ఏది మార్పుచెందాలన్నదానిపై పూర్తి అవగాహన కల్గి వుండవచ్చు. ఏది బయటకు పోవాలి, దాని స్థానంలో ఏది రావాలి అన్నది పూర్తిగా తెలుస్తున్నా, ఆ మార్పును తేవడంలో వారు నిస్సహాయులు కావచ్చు. కొందరిలో ఇచ్ఛాశక్తి వుండవచ్చు. కాని వారికి సరియైన అవగాహన లోపించి దానిని తగిన పద్ధతిలో, తగిన స్థానంలో ప్రయోగించకపోవచ్చు. అంతరాత్మిక చేతనలో వుంటూ ఉండటం వలన లాభమేమి టంటే నీవు సరియైన ఎఱుకను కల్గి వుంటూ నీ సంకల్పాన్ని శ్రీమాత సంకల్పంతో సమన్వయం చేసుకొంటూ వుంటూ పరివర్తన తేవడానికి శ్రీమాత శక్తిని పిలువగల్గుతావు. మనస్సులోనూ, ప్రాణికస్థాయిలోనూ ఉన్నవారు ఈ పనిని అంత బాగా చేయలేరు. చాలావరకూ వారు తమవ్యక్తిగత ప్రయత్నాన్ని ఉపయోగించడానికే బద్ధులౌతారు. మనస్సు ప్రాణికానికి సంబంధించిన శక్తి, సంకల్పం, ఎఱుక అన్నవి ఖండితమైనవి. అసంపూర్ణమైనవి. ఆ చేయబడే కార్యం కూడా అసమగ్రమైనది. అనిశ్చితమైనది. మానవాతీత అతిమనస్సులోనే ఆ ఎఱుక, సంకల్పం, శక్తి ఎప్పటికీ ఒకే సమగతిలో తమంతట తామే ప్రభావవంతమౌతాయి.

CWSA 28: 24-25

చేతన, శక్తి ఒకేదానిని గురించి చెప్తే, వాటికి రెండు శబ్దాలు ఉండటంలో ప్రయోజనం లేదు. ఈ వ్యవహారంలో “నేను నా తప్పులు ఎఱుగుదును” అనడానికి బదులుగా నా తప్పులపట్ల బలిష్టంగా ఉన్నాను.” అంటే.... ఒక మనిషి వేగంగా పరుగెత్తుతుంటే నీవు అతడిని “ఇతడు గొప్ప శక్తితో పరుగెత్తుతున్నాడు అంటావు. చూడు! అలాకాక నీవతడికి “ఇతడు గొప్ప ఎఱుకతో పరుగెత్తుతున్నాడు” అంటే అది ఇదీ ఒకే అర్థాన్నిస్తుందా?

చేతన అన్ని విషయాలపట్ల ఎఱుకను కల్గివుంటుంది. ఊర్జం అంటే క్రియారూపం దాల్చే క్రియాశక్తి. అది సమస్త వస్తుజాలాన్ని సృష్టిస్తుంది. చేతన ఊర్జాన్ని కల్గి వుండవచ్చు. లేదా బయటకు విడుదల చేయవచ్చు. అంటే దానర్థం శక్తికి అది మరో పర్యాయపదమని కాదు. శక్తి బయటకు పోయినప్పుడు చేతన బయటకు పోవాలని, శక్తి పనిచేస్తున్నప్పుడు దానికి వెనుకనుండి దానిని చేతన గమనించకూడదు అని కాదు. కావల్సినంత తమస్సు నీలో వుంది. అంటే దానర్థం నీవు నీలోని తమస్సు ఒకటే అనికాదు. నీలోని తమస్సు పైకి లేచి, నిన్ను ముంచివేసినప్పుడు నీకు

నీవే పూనుకొని నిన్ను ముంచేసుకోవడం ఒక్కటే కాదు.

CWSA 28: 25 అనువాదం: సి. హెచ్. హర్షవర్ధన్ (9441519210)

ఒక మౌలిక సత్యం

చేతన ఒక ప్రాధమికమైన విషయం ఉనికికి ప్రాధమికమైనది- ఈ విశ్వాన్ని అందులోని అన్నిటిని సృష్టించే ఊర్జం, కర్మ చేతనచలనం, — ఈ బృహత్ జగత్తేగాక సూక్ష్మ జగత్తు కూడా ఒక పద్ధతిలో అమర్చబడిన చేతన తప్ప మరొకటి కాదు. ఉదాహరణకు చేతన కదులుతున్నప్పుడు లేదా ఒక ఒత్తిడితో కూడిన కదలికలో ఉన్నపుడు, ఆ చర్యలో కదలికలో తనను తాను మర్చిపోయి ఒక అచేతనశక్తిగా పైకి కనిపించేటట్లు తయారవుతుంది. రూపంలో తన ఉనికిని మరచిననాడు అది ఒక ఋణవిద్యుత్కణం అణువు ఒక పదార్థవస్తువుగా మారుతుంది. వాస్తవానికి యింకా అది ఊర్జంలో పనిచేస్తున్న రూపాన్ని నిర్దేశిస్తున్న రూపపరిణామాన్ని నిర్దే శిస్తున్న చేతనయే. పదార్థంనుంచి స్వేచ్ఛపొందాలని చేతన అనుకుంటే యింకా రూపంలోనే వుంటూ, ప్రాణంగా జంతువుగా, మనిషిగా, నిదానంగా, పరిణామ పద్ధతిలో, పదార్థం నుండి వెలువడుతుంది. పరిణమిస్తున్న అంతర్వలనం నుంచి బయటపడి కేవలం మనిషిగానే కాకుండా ఇంకా పైకి మరేదోగా యెదుగుతుంది.

అది ఒక భౌతిక, ఒక ప్రాణిక, ఒక మానసిక, ఒక అంతరాత్మిక చేతనగా తన ను తాను విషయపరంపరగా రూపొందించుకోగల దనేంత దూరం వరకు చూడ గలగడం కష్టం కాకూడదు. నువ్వు ఇది గ్రహించగలిగితే ఇవన్నీ మనిషిలోనే ఉన్నాయి. కాని అవి మనిషి బాహ్య అస్తిత్వంలోకలగలిసి ఉన్న కారణంగా, వాటి సహజస్థితి మన ఆంతర రహస్య, స్వభావం వెనుక మరుగుపడి ఉంది.మనిషి వాటిని సంపూర్ణంగా ఎప్పుడు తెలుసుకోగలుగుతాడంటే తనలోని ఎరుకని ముఖ్యంగా పరిమితం చేస్తున్న వత్తిడిని విడిచిపెట్టినప్పుడు ఆ వత్తిడే మనల్ని బాహ్యంలో నివసించేటట్లు చేస్తున్నది. అప్పుడు మేల్కొని ఆంతర అస్తిత్వం మధ్యగా కుదురుకున్నప్పుడు ఆ వత్తిడి పోతుంది. మనలోని చేతన బయటఉన్న దానిపై సావధానతమూలంగానో ఒత్తిడుల కారణంగానో, వీటన్నింటినీ వెనుకకు నెట్టి వేసి, గోడ లేదా పరదా వెనుక పెట్టింది. ఆ గోడను పగులగొట్టి, తెరను తొలగించుకొని పూర్వపు వత్తిడితో తన ఆంతర ఉనికిలోని భాగాలతో కలిసిననాడు దాన్నే, మనం అంతరంలో జీవించడం అంటాం.

అప్పుడు మనకి బాహ్య ఉనికి చాలా చిన్నదిగా సామాన్యంగా, అనిపిస్తుంది. అప్పుడు మనం మన లోలోపల ఉన్న పెద్ద, ఘనమైన తరగని ప్రపంచాన్ని గుర్తించ గలుగుతాం. అదే కాకుండా చైత్యపురుష ఆధారంతో నిలబెట్టబడుతున్న మనఃప్రాణదేహాల నిమ్నభూమికలకు, యెచట ఆత్మ సదా స్వేచ్ఛామయియో, అపరిమేయమో ఆ ఆధ్యాత్మిక సామ్రాజ్యాలుగల ఉన్నత భూమికలకు మధ్య, నీవు దాన్నెలా పిలిచినా, ఒక మూతను మనలోని చేతన అడ్డుపెట్టింది. ఉన్నతస్థాయిలో ఉన్న చేతన ఆ మూతను బద్దలు కొట్టి తెరవగలదు. పైకి అధిరోహించి తన స్వాతంత్ర్యాన్ని సాధించి, దాన్ని విస్తృతపరచుకొని తేజోమయంకాగలదు లేదా ఆ ప్రాబల్యాన్ని ప్రతిబింబాన్ని చివరగా అత్యున్నత ఉనికిని శక్తిని క్రింది స్థాయి ప్రకృతిలోకి తీసుకురాగలదు.

చేతన అంటే భాగాలతో కూర్చబడినదికాదు. అస్తిత్వానికి మూలాధారం అదే తను కావాలనుకున్న భాగాలను అభివ్యక్తం చేయ తయారుచేస్తుంది. వాటిని పైనుంచి క్రిందికి పురోగతి దిశగా ఆధ్యాత్మిక స్థాయిలలో పదార్థ పరిణామదిశగా యిప్పుడు చేతన అభివృద్ధిపరుస్తున్నది. లేదా ఆ ప్రయత్నంద్వారా ఊర్ధ్వాభిముఖంగా ముందుకు తీసుకువెళ్తున్నది. దాన్నే మనం పరిణామం అంటాం. అది నీలోని అహంతో పనిచేయాలని ఎంచుకుంటే, స్పష్టంగా వ్యక్తిగత నేను అన్నీ చేస్తున్నది అనుకొంటూవు. అది తనను తాను యెప్పుడు ఆ పరిమిత ప్రక్రియ నుండి బయటకు పడవేసుకొవడం మొదలుపెడుతుందో అప్పుడు నువ్వు కూడా నీలో ఉన్న నేను అనే భావనను అది పూర్తిగా అనంతతలో బ్రద్దలై పోయి, దాని ఉనికిని పూర్తిగా కోల్పోయేదాకా విస్తరింపజేస్తావు లేదా దాన్ని విడిచిపెట్టి విశాల ఆధ్యాత్మికతగా వికసిస్తావు.

CWSA 28: 23-24

చేతన పట్ల శాస్త్రీయ దృక్పథాలు

చేతన పట్ల సాధారణ దృక్పథం సామాన్య బాహ్య అనుభూతులు మరియు విజ్ఞానశాస్త్రం కలయికతో ఏర్పడింది. ఈ అచేతన ప్రపంచంలో భౌతికశాస్త్రానికి చేతన తాత్కాలిక సంవిధానం. మౌలికంగా అచరమూ, అచేతనమూ అయిన వ్యవస్థలో యేదో పరిణమించి యెలాగో అభివృద్ధిచెందింది. ప్రాణంలో అది సహజసిద్ధం కాదు, మొక్కలో అది లేదు, విశేషించి అదొక మెరుగుపడుతున్న మెరుపు

ఒకసారి కుదుటపడి, మిణుకుమంటూ, నిద్రలో, మెలకువలో ఎల్లప్పుడూ ప్రాణం ఉన్నంత వరకూ నిరంతరం కొనసాగుతుంది. ప్రాణ పరిసమాప్తితో అంతర్ధానమయి పోతుంది. సాధారణ మనస్సు బహుశా జంతువులు పాలుపంచుకునే జాగరూక చైతన్యం ఒకటే కాకపోవచ్చు అంటుంది. అది చాలా జంతువులకు చేతన ఉన్నదన డాన్ని అంగీకరించరు. మనిషి జీవించి ఉన్నంత కాలం చేతన ఉంటుంది, మరణంతో అంతర్ధాన మయిపోతుంది, అతను నిద్రలో ఉన్నా, మ్రాన్పడి ఉన్నా, మత్తులో ఉన్నా, సౌందర్య ఆస్వాదన పారవశ్యంలో ఉన్నా, చేతన నిలిపివేయ బడుతుంది, తాత్కాలిక అచేతనత్వం పొందుతాడు. ఈ శాస్త్రీయ బాహ్య అవలోకనము సరైనదా కాదా, సమర్థించదగినదా కాదా? అనే రెండు ప్రధాన ప్రశ్నలను అది లేవనెత్తుతుంది — ఉపరిభాగంలో ఉన్న జాగృత చేతన ఒకటే సాధ్యమైన చేతనయా! ఇంకా చేతన, మనస్సు పర్యాయపదములా, చేతన మానసికమైనదా లేదా వేరే రూపాలు ఏమైనా ఉన్నాయా? అతిమానసిక లేదా ఉపమానసిక చేతన సాధ్యమా?

CWSA 28:18-19

చేతన, దృశ్య జగతత్తు

నా అనుభవంలో చేతన ఒక వ్యక్తిత్వం మరియు ప్రకృతిలోని శక్తుల మధ్య జరిగే చర్య, ప్రతిచర్యల ఆధారంగా తయారైన ఒక సంవిధానం కాదు. ఈ ప్రతి చర్యలను చూచే, లేక అన్వయించే ఒక సంవిధానం కాదు. అదే నిజమైతే వ్యక్తి త్వం ఎప్పుడైతే నిశ్శబ్దంగా కదలలేక ఎటువంటి చర్యలను జరపలేదో అప్పుడు చూడడం దానికి వివరణ ఇవ్వడం జరుగదు కనుక అప్పుడు చేతన ఉండదు. యోగంయొక్క అనుభవాలను అది నిరాకరిస్తుంది ఉదా, చలనంలేని, నిశ్చల నీరవ, అచల చేతన అనంతంగా వ్యాపించి ఉన్న వ్యక్తిత్వం మీద ఆధారపడని, చేతన ఉన్నదనీ, ఒక నిర్వ్యక్తిక చేతన చూడలేకపోయినా, వివరణ యివ్వలేకపోయినా, ప్రతిచర్యల మీద ఆధారపడని ప్రతిచర్యలు జరుపకపోయినా తనకు తానుగా ఉండే చేతన ఉన్నదనే ప్రాథమిక యోగానుభవాలకు యిది విరుద్ధంగా వుంది. స్వయంగా విషయిగత మూర్తిత్వమే, చేతన ఒక రూపనిర్మాణం, అది దాని అంతర్నిహిత శక్తి. తాత్కాలిక అభివ్యక్తం చేయబడిన మూర్తిత్వ కార్యకలాపం లోనిది గాక పరమాత్మ లేక పురుషునిలో వున్నది ఆ శక్తి

చేతన సృష్టిలో ఒక సత్యత. అంతర్నిహితంగా ఉన్న ఉపరితలంలో చురుకుగా లేకపోయినా, నిశ్శబ్దంగాను, చలనం లేకుండాను వుంటుంది. ఉపరితలం మీద అదృశ్యమైనట్లున్నా బాహ్యవిషయాలకు ప్రతిస్పందించకపోయినా లేక వాటిని గ్రహించకపోయినా, అంతరంగంలో సక్రియంగా గాని, నిష్క్రియంగా గాని ఉపసంహరించుకొని వుంటుంది. పూర్తిగా లేకుండాపోయిందన్నట్లున్నా, ఆ జీవి మన దృష్టికి అచేతనంగా, నిర్జీవంగా కన్పించినా చేతన వుంటుంది.

CWSA 28:15 *డా. టి. యస్. రాజకుమారి (9849412227)*

విశ్వ సృజనాత్మక సారతత్వం

చైతన్యం అంటే ఏమిటి?

... అది విశ్వంయొక్క సృజనాత్మక సారం — చైతన్యం లేనిదే విశ్వం లేదు; మరి చైతన్యం అంటే వాస్తవీకరణ. 'ఉన్నది' అంతా చైతన్యమేనని కూడా అనగలను. ఎందుకంటే చైతన్యం లేనిదే జీవం మరింకేమీ లేదు. అదే అసలు కారణం. చైతన్యం లేనిదే జీవం లేదు, తేజం లేదు, వాస్తవీకరణ లేదు, సృష్టి లేదు, విశ్వం లేదు. అవ్యక్త పరమాత్మలో ఒక చైతన్యం వుందేమో (అయితే ఈ ప్రశ్నలని చర్చించేటప్పుడు అసంభవమైన విషయాలు మాట్లాడవలసి ఉంటుంది); ఆదిలో పరమాత్మలో తన గురించిన ఎరుక కలిగింది అంటారు (అలా అనుకుంటే అంతకు ముందు తనలో తనకి గురించిరి స్పృహ ఉండేది కాదన్న అర్థం వస్తుంది! అంటే మనం 'సచేతనం' అని పిలిచే స్థితిలో అతడు లేడని అనుకోవలసి ఉంటుంది). అతడిలో కలిగిన మొదటి చలనం తన గురించి తనలో స్పృహ కలగడం, తన గురించి తనలో యెరుక ఏర్పడిన తరువాత అతడు ఈ చైతన్యాన్ని విక్షేపించాడు. అలా సృష్టి ఏర్పడింది. అంటే సాంప్రదాయం చెప్పే కథనం అలా ఉంటుంది. కాని ఆది అనేదే లేదని అర్థం చేసుకోవాలి. ఎందుకంటే కేవలం మానవదృక్పథంలోనే 'ఆది' అనేది ఉంటుంది. ఆ 'ఆది' అనేది పరమాత్మే. తన పట్ల తాను ఎరుక పొందుతున్న పరమాత్మ. బహుశా ఆ చైతన్యం అతడికి సంతృప్తికరంగా తోచలేదేమో. అందుకే దాన్ని విక్షేపించాడు. అయితే దాన్ని తన బయటకు విక్షేపించలేదు. ఎందుకంటే తనకి బాహ్యంగా ఏదీ లేదు. కాని దాన్నొక సక్రియమైన చైతన్యంగా మార్చాడు. తనకది వాస్తవిక రూపం కావాలని, ఆ కారణంచేత సృష్టికి మూలం చైతన్యం అని నిశ్చయంగా

చెప్పొచ్చు. ఇంతకన్నా పదాలని నిశ్చయంగా, నిర్దిష్టంగా ప్రయోగించడం కష్టం. సృష్టి మొత్తానికి మూలం చైతన్యం — చైతన్యం లేనిదే సృష్టి లేదు. పైగా మనం 'చైతన్యం' అని పిలిచేది కేవలం పరమచైతన్యంయొక్క సుదూర స్పర్శ మాత్రమే. ఆ స్పర్శలో నిర్దిష్టత, నిర్దుష్టత లోపిస్తాయి. లేదా మరో విధంగా చెప్పుకోవాలంటే మసకబారిన అద్దంలో కనిపించే మూలచైతన్యంయొక్క ప్రతిబింబాన్నే మనం చైతన్యం అని పిలుస్తున్నాం. మనం మన చైతన్యం అని పిలుచుకుంటున్నది మసకబారిన అద్దంలో (కొన్నిసార్లు అది మసకబారి ఉంటుంది. కొన్నిసార్లు బాగా విరూపమై ఉంటుంది.) వ్యక్తి అంతరంగం అనే దర్పణంలో, అది చైతన్యంయొక్క ప్రతిబింబం మాత్రమే. ఆ ప్రతిబింబం ద్వారా, దేనినైతే అది ప్రతిబింబిస్తోందో, దాని దిశగా మనం నెమ్మదిగా పయనించినట్లైతే, మనం ఆ అసలు చైతన్యాన్ని చేరుకోవచ్చు. అదే ఋతచైతన్యం. ఒకసారి మనం ఋతచైతన్యాన్ని తెలుసుకో గలిగాము అంటే ప్రతి చోట దాన్ని సమానంగా దర్శించ గలుగుతాము. మన అంతరంగంలోని వక్రతే అందులో విభజన సృష్టిస్తుంది. ఆ వక్రతే లేకుంటే అంతా ఆ అనన్య చైతన్యంలో సమంగా ఇమిడి ఉండడం కనిపిస్తుంది. అంటే ఆ వక్రత వల్లనే, వక్రపరచే అద్దంలోని ప్రతిబింబం వల్లనే, చైతన్యంలో విభేదం, విభజన ఏర్పడుతాయి. అది జరగకుంటే ఉండేది అనన్య చైతన్యమే.

CWM 4:233-34

చైతన్యం ద్వారా మమేకం చెందినప్పుడు జ్ఞానం

ఏ విషయాన్ని అయినా, దానితో మమేకం చెంది, ఆ విధంగా దాని గురించిన ఎరుక సాధించడంలో ఉపయోగపడే సామర్థ్యాన్నే చైతన్యం అంటారు. కాని దివ్య చైతన్యంలో ఉండేది కేవలం స్పృహ మాత్రమే కాదు. దానికి జ్ఞానం ఉంటుంది, అది ప్రభావం చూపిస్తుంది. ఎందుకంటే స్పృహ, జ్ఞానం ఒక్కటి కాదు. ఒక ప్రకంపన గురించి ఎరుక కలిగి ఉన్నంత మాత్రాన అది అంతా తెలుసునని కాదు. మన చైతన్యం దివ్యచైతన్యంలో పాలుపంచుకున్నప్పుడే అది ఒక వస్తువు గురించి మమేకంచేత సంపూర్ణ జ్ఞానం పొందగలుగుతుంది. సాధారణంగా అయితే మమేకం అయినప్పుడు పొందేది జ్ఞానం కాదు, అజ్ఞానం. ఎందుకంటే చైతన్యం ఒకదాంతో మమేకమైనప్పుడు

అందులో పూర్తిగా విలీనం అయిపోతుంది. కాబట్టి ఇక దాని పూర్వోత్తరాలని, పర్యవసానాలని గుర్తించలేకపోతుంది.

అదే విధంగా కోపపు చలనంతో మనం మమేకం చెందినప్పుడు, మన ఆంతర్యం అంతా ఓ ఆగ్రహపూరిత ప్రకంపనగా మారిపోతుంది. గుడ్డిగా అందులో కలిసిపోతుంది. అది తప్ప తెలియని విస్మృతి ఏర్పడుతుంది. అలాంటి సంచలనభరిత భావావేశస్థితిలో కూడా సాక్షీభావాన్ని వహించి వెనక్కు తగ్గితే, సర్వజ్ఞమైన దృష్టితో జరుగుతున్న వ్యవహారాన్ని తిలకించగలము. కాబట్టి సాధారణ జీవనస్థితిలో జ్ఞానం సంపాదించాలంటే దృగ్విషయం నుండి వెనక్కు మళ్లాలి. దాంతో మమేకం కాకుండా దాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఎందుకంటే ప్రతీ వాస్తవంలోను ఉండే సత్యసారంతోను, దాని స్వభావంతోను, అది ఎప్పుడూ సమైక్యమై ఉంటుంది. అది కేవలం తెలుసుకోవడంతో ఆగిపోకుండా, ఆ ఎరుకచేత కోరుకున్న పరిణామాన్ని సాధించగలుగుతుంది. దాని దృష్టిలో స్పృహ కలిగి ఉండడం అంటే, ప్రభావం కలిగి ఉండటం — దాని ప్రతీ చలనంలోను దాని సర్వశక్తత తళుక్కుమంటుంది. అది కాంతులు చిందించడమే కాదు. దాని సత్యధర్మం సూచించిన లక్ష్యం దిశగా దాని మహోగ్రభావం బాటలు వేస్తుంది.

CWM 3:167-68

అనన్య చైతన్యంయొక్క ఆత్మావధి

అనన్య చైతన్యంయొక్క ఆత్మావధిచేతనే అభివ్యక్తజగతి ఏర్పడుతుంది. అవధుల వల్లనే భేదాలు ఏర్పడతాయి. కాలంలో భేదం, స్థలంలో భేదం, శక్తిలో భేదం మొదలైనవి పుట్టుకొస్తాయి. అవన్నీ వట్టి అవధులు మాత్రమే. అభివ్యక్తిలో ఎక్కడైనా, ఏ తలంలో నైనా, — అవును, ఎందుకంటే అది ఏ తలం అనేది ప్రధానం కాదు — మనం ఆ అవధులని అతిక్రమించ గలిగామంటే, ఇక మిగిలేది చైతన్యం మాత్రమే.

ఈ కోణంనుండి చూసినప్పుడు అవధులను స్వీకరించడంవల్ల అభివ్యక్తి ఏర్పడింది అని అనవలసి ఉంటుంది. ఎప్పుడైతే పరిమితిలు స్వీకరించబడ్డాయో అప్పుడే అభివ్యక్తికి అవకాశం ఏర్పడింది.... దీన్ని మాటల్లో చెప్పడం చాలా కష్టం. మాట్లాడడం మొదలుపెట్టగానే, ఇలాంటిది ఏదో అవుతున్నట్టు (ఏదో తిరగబడుతున్నట్టు సూచించే చేష్ట), ఏదో చేజారిపోతున్నట్టు అనిపిస్తుంది. దాంతో అంతా అయిపోతుంది. ఇక

సారం అంతా ఆవిరైపోతుంది. అప్పుడిక భౌతిక సంవేదన ముందుకొచ్చి "దాన్ని ఇలా వ్యక్తం చేస్తే బావుంటుంది, అలా చెప్తే బావుంటుంది..." అంటూ ఎన్నో అంటుంది. మాటల్లో చెప్పాలంటే ప్రతీ బిందువులోను అనంతతయొక్క, సనాతనత యొక్క చైతన్యం దాగి వుంటుంది అని అనవలసి ఉంటుంది. కాని అవన్నీ వట్టి మాటలు మాత్రమే, మాటలు తప్ప మరేమీ కావు. కాని ఆ అనుభూతిని పొందే అవకాశం అక్కడుంది. స్థలంలో నుండి ఒక్క అడుగు వెనుకకు వేసినట్టు... అంటే తమాషాగా ఉంటుందిగాని రాతిలోనే కాక, నిశ్చయంగా నీటిలోను, నిప్పులో కూడా చైతన్యశక్తి, అంటే ఆది చైతన్యం దాగి వుంటుంది అని చెప్పొచ్చు. ఈ మాటలన్నీ అర్థం లేనివే.... మౌలికమైన, ప్రధానమైన, — ఈ మాటలకి అసలు అర్థమే లేదు — సనాతనమైన, అనంతమైన చైతన్యం....

CWM 10;219-20

స్వేచ్ఛ, పూర్వనిర్దేశకత

ఒక దివ్యచేతనాతనం వుంది. అందులో అన్నిటినీ నిర్దుష్టంగా తెలుసుకోవచ్చు. పూర్వద్రష్టమైన, పూర్వనిర్దేశ్యమైన విశ్వరచనని అక్కడ గుర్తించవచ్చు. ఆలాంటి దర్శనం అతిమానసతలాల అత్యున్నత శిఖరాల వద్ద దొరకుతుంది; అది పరమాత్మ నిజదృష్టి. ఆ చైతన్యం మన సొంతం కానప్పుడు, మన ప్రస్తుత సహజదృష్టిని విడిచిపెట్టి, ఆ తలానికి వర్తించే పరిభాషని ఉపయోగించి మాట్లాడడంలో అర్థం లేదు. ఎందుకంటే నిమ్న చైతన్యతలంలో ఏదీ ముందే సుసిద్ధంగా ఉండదు, పూర్వ నిర్దేశం కాదు. అంతా వికాసమాన దశలో ఉంటుంది. కాని ఆ తలం మీద మనం ఎంచుకోవచ్చు, ఎంపిక చేసుకోవచ్చు; ఒక అవకాశాన్ని త్రోసిపుచ్చి, మరో అవకాశాన్ని స్వీకరించవచ్చు; ఒక మార్గాన్ని అనుసరిస్తూ, మరో మార్గంనుండి వైదొలగి పోవచ్చు, ప్రస్తుతం వాస్తవంలో జరుగుతున్నది ఆ ఉన్నతతలంలో ముందు పూర్వ దర్శితమైనా, పూర్వనిర్దేశనం అయినా, అవన్నీ మనకు సాధ్యమవుతాయి.

పరమ చైతన్యానికి ముందే అన్నీ తెలుస్తాయి. ఎందుకంటే ఆమె సనాతనతలో అన్నీ ఎప్పుడో వాస్తవీకృతమైపోయి ఉంటాయి. కాని ఆమె లీలలో భాగంగా, ఆమె పరమాత్మలో పూర్వనిర్ణీతమైనదాన్ని భౌతికతలంమీద సాకారం చేసే ప్రయత్నంలో భాగంగా, పూర్తి వ్యవహారం ఎరగనట్టు ఆమె భూమి మీద సంచరిస్తూ

ఉంటుంది; మునుపులేని ఏదో నవీన, అనుభవైక సూత్రాన్ని ఆమె కొత్తగా పన్నుతున్నట్టు ఆమె పనిచేస్తుంది. ఉన్నత చైతన్యంలో ముందే ఉన్న పూర్వజ్ఞానం పట్ల ఆమెలో కలిగే విస్మృతి కారణంగానే, ఈ సంసారంలో పరిశ్రమించే వ్యక్తికి, తనకి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, స్వీయసంకల్పం ఉన్నాయన్న భావన కలుగుతుంది. వ్యక్తిలో కలిగే ఈ అనుభూతులన్నీ ఆమె లౌకిక ఉపకరణాలు, వ్యావహారిక సాధనాలు మాత్రమే. ఆ యంత్రాంగం వల్లనే ఎక్కడో పూర్వదర్శితమైన చలనాలు, ఎక్కడో పూర్వవిరచితమైన వ్యూహాలు ఇక్కడ వాస్తవీకృతం అవుతాయి.

ఒక నటుణ్ణి ఉదాహరణగా తీసుకుంటే ఈ విషయం బాగా అర్థమవుతుంది. నటుడికి తాను నటించాల్సిన పాత్ర ఎలాంటిదో సమగ్రంగా తెలుస్తుంది. వేదిక మీద సన్నివేశం ఎలా పరిణమిస్తుందో అంతా నటుడికి ముందే తెలుస్తుంది. కాని అతడు వేదిక మీద ఉన్నప్పుడు మాత్రం ఏమీ జరగనట్టు నటించాలి. ఈ అనుభవాలన్నీ అతడు మొట్టమొదటిసారిగా పొందుతున్నట్టు అతడు స్పందించాలి, నటించాలి. అనుకోని సంఘటనలతో, ఆశ్చర్యకర సన్నివేశాలతో తన చుట్టూ దర్శనమిస్తున్న ఓ వింతైన ప్రపంచాన్ని కొత్తగా తిలకిస్తున్నట్టు అతడు అభినయించాలి.

CWM 3;28-29

చైతన్యం బహుళ తలాత్మకం

స్వేచ్ఛ మరియు విధి, స్వాతంత్ర్యం మరియు నిర్దేశ్యకత — ఇవి చైతన్యంలో వివిధ తలలాకి చెందిన సత్యాలు, అజ్ఞానంవల్ల మనసు ఆ రెండింటినీ ఒకే తలంలో ఉంచి, రెండిటినీ పరస్పర విరుద్ధ సత్యాలుగా పరిగణిస్తుంది. చైతన్యం సమమైన, అఖండమైన యదార్థం కాదు. అది ఎంతో సంక్లిష్టంగా ఉంటుంది. అది చదునైన సమతలం వంటిది కాదు. అది బహుళ తలాత్మకం.

అత్యున్నత స్థాయిలో పరమాత్మ ఉంటే, నిమ్నతమ స్థాయిలో పదార్థం ఉంటుంది. ఈ అట్టడుగు స్థితికి, ఆ అత్యున్నతస్థాయికి మధ్య అనంతమైన స్థాయిల, దశల పరంపర ఉంటుంది.

పార్థివతలం, సామాన్య చేతనావస్థలో మనం పూర్తి నిర్బంధ స్థితిలో ఉంటాము. ప్రకృతి నిబద్ధమైన యంత్రాంగానికి బానిసలమై, కర్మచక్రానికి బద్ధులమై ఉంటాము. అలాంటి స్థితిలో జరిగే ఘటనలన్నీ గతంలో జరిగిన కర్మల ప్రభావంవల్ల నిస్సహాయంగా

జరిగిపోతుంటాయి. మనకి స్వతంత్ర చలనం ఉన్న భ్రమలో ఉంటాముగాని, అందరూ చేస్తున్నదే మనమూ చేస్తుంటాము. ప్రకృతికి చెందిన విశ్వచలనాలే మనలోనూ ప్రతిబింబిస్తుంటాయి. ఆమె విశ్వయంత్రాంగంయొక్క భారమైన చక్రాలకి కట్టబడ్డ మనిషి నిస్సహాయంగా గిరికీలు కొడుతుంటాడు. కాని పరిస్థితి అలాగా ఉండాల్సిన పని లేదు. నీవు కావాలంటే నీ పరిస్థితిని మార్చుకోవచ్చు. ఎక్కడో అడుగున మసలకుండా, ప్రకృతి యంత్రాంగం కింద పడి నలిగి నుజ్జు కాకుండా, తోలుబొమ్మలా నిర్లిప్తంగా కదలాడకుండా ఉండడం సాధ్యమే. అందుకు నీ చైతన్యాన్ని మార్చుకుని, కింది స్థాయిని వదిలి పై స్థాయికి మారి, అక్కడి నుండి జీవితాన్ని దర్శించాలి. అనివార్యం అనుకుని పెదవి విరిచిన పరిస్థితుల మీద కూడా ఎంతో కొంత పట్టు సాధించొచ్చు. మారదనుకున్న విధిని అనువుగా మార్చుకోవచ్చు. కిందన సుడులు తిరిగే సుడిగుండంలో నుండి బయటపడి, పైకి లేచి, పై స్థాయిలో స్థిరంగా కొలువైనప్పుడు నీవు విముక్తుడివి అవుతావు. ఇక తాపత్రయాలు నిన్ను అంటవు. ఇక నీవు నిర్లిప్తంగా కదిలే ఉపకరణానివిగా గాక సచేతనంగా చరించే జీవిగా మారుతావు. అప్పుడిక నీ కర్మకి పర్యవసానాలు నీకు అడ్డురావు. కావాలనుకుంటే ఆ పర్యవసానాలనే మార్చుకోగలవు. ఒకసారి నీవు బలాల లీలని గమనించావంటే, బలాల మూలాలు దాగి వున్న చైతన్యతలానికి నిన్ను నీవు ఉద్ధరించుకోగలిగావు అంటే, అప్పుడు నీవిక కదిలించబడుతున్న తలానికి చెందవు. కదిలిస్తున్న తలానికి చెందినవాడివి అవుతావు.

CWM 3:29-30 *అనువాదం: డా. వి. శ్రీనివాస చక్రవర్తి (9500069322)*

చేతన దాని ఉపకరణములు

ఇచట రెండు సంగతులు గురించి ఆలోచించవలసి వుంది. చేతన ఉపకరణములు — దేనితో చేతన స్పష్టమౌతుంది. మనము ఉపకరణాలను తీసుకుందాము. అక్కడ మానసిక అస్తిత్వం ఆలోచనలను కలుగజేస్తుంది. మనోద్వేగాల అస్తిత్వం అనుభూతిని కలుగజేస్తుంది; ప్రాణిక అస్తిత్వం కార్యనిర్వహణాశక్తిని యిస్తుంది, కర్మ చేసే భౌతిక అస్తిత్వమూ ఉంది.

మేధావి ఐన మానవుడు దేనినైనా వినియోగించుకుని అందమైనదాన్ని సృజిస్తాడు అతడు తెలివైనవాడు కాబట్టి, కాని అతనికి పరిపూర్ణమైన పరికరాలను ఇస్తే అద్భుతాలను సృష్టిస్తాడు. ఒక గొప్ప సంగీతకళాకారుడిని తీసుకుంటే, పాడైన పియానోను

యిస్తే కొన్ని సంగతులు లోపించినా తన తెలివితేటలతో అందమైన సంగీతాన్ని ఆవిష్క రించగలడు. ఆయనకు చక్కగా శృతిచేసిన, మంచి పియానో యిస్తే మరింత మనోహరమైన సంగీతాన్నివ్వగలడు. చేతన రెండు సందర్భాల్లో ఒక్కటే అయినా అందముగా వ్యక్తము కావడానికి సరైన మంచి ఉపకరణము కూడా అవసరము. దేహానికి మానసిక, ప్రాణిక, అంతరాత్మిక, భౌతిక సామర్థ్యా లుండాలి.

నీ భౌతిక నిర్మాణము సరిగా లేకున్నా, అమరికలు చెడుగానున్నా నీకు కష్ట మవుతుంది. మనసు విషయములో కూడా అదే జరుగుతుంది. చెడు లేక మరకల మనసు కలిగినవాడి కన్నా, బుద్ధికుశలత కలిగి పరిపూర్ణమైన మానసికస్థితితో చక్కగా వ్యక్తపరచగలిగిన వ్యక్తి ఉత్తమముగా తనను తాను వ్యక్తము చేసుకోగలడు. ప్రప్రథమ ముగా మన చేతనకు శిక్షణ నిచ్చి తనను గురించి తాను అవగాహన చేసుకునేటట్లు, మన ఆదర్శాలకు అనుగుణముగా చైతన్యమును తీర్చుదిద్దుకోవాలి, కాని అదే సమయములో మన శరీరమును, ఉపకరణములను నిర్లక్ష్యము చేయరాదు.

CWM 4:40-41

జాగృత, నిద్రాణ చేతన

నీ వాక్చాతుర్యము బాగుండి, విద్యార్థు లందరూ నీవు చెప్పినది చక్కగా విని తేలికగా నిన్ను అర్థము చేసుకున్న రోజు లున్నాయని, నీవు గమనించి వుంటావు. లేదంటే, కొన్ని రోజుల్లో నీవు చెప్పాలనుకొన్నది సరిగ్గా చెప్పలేకపోతావు. వారు నీవు చెప్పినది శ్రద్ధగా వినరు. అది నీకుచికాకు, విసుకు కలిగిస్తుంది. దాని అర్థము, మొదటిసారి నీ చైతన్యము మేలుకొని నీవు చేసే పనిలో దృష్టి నిమగ్నము చేయడము జరిగింది. రెండవసారి అది ఇంచుమించు నిద్రాణమై బాహ్యసంగతులలో వదిలివేయ బడినది. నీవు నీ అత్యంత బాహ్యవిషయాలలో నీ చేతన వదలివేయబడింది. నీకు అపారమైన జ్ఞానమున్నట్లయితే కొంతైనా విద్యార్థులకు మెరుగ్గా బోధించ గలిగేవాడిని. సుశిక్షితమైన, చక్కగా సంసిద్ధం చేయబడినదానిని ఉపయోగించా లనుకొన్నపుడు చక్కగా ప్రతిస్పందించే ఒక మంచి ఉపకరణమైన మనస్సు నీకుంటే, అవసరమైన వివరాలన్నింటినీ, అర్థాలన్నింటినీ వ్రాసుకొని వుంటే, అంతా సవ్యంగా జరిగిపోతుంది. అపుడు నీ బుర్రలో ఏమీ లేకపోవడమే కాక నీవు ఉన్నత చేతనాస్పృహకు దూరము కావడము వలన పుస్తకము తీసుకొని పాఠము చదవడము తప్ప వేరే గత్యంతరము

లేదు. నీవు మరొకరి మనసు నుపయోగించుకోవలసి వచ్చినది.

CWM 4;41

చేతన వివిధ స్థితులు

ఉదాహరణకు నీ భౌతిక చేతన లేక సూక్ష్మభౌతిక చేతన నీ ప్రాణికచేతన లేక ఉన్నత లేక నిమ్న ప్రాణికచేతన నీ అంతరాత్మిక చేతన, నీ మానసిక చేతన — ప్రతీ ఒక్కటీ పూర్తిగా వేరయినవి. కాబట్టి నీవు నిద్రలో నున్నప్పుడు, మేలుకొన్నప్పుడు నీ చేతన వేరు, వేరు.

నీ జాగ్రదావస్థలో వస్తువులన్నీ నీకు బాహ్యముగా నున్నట్లు ముందుకు వస్తాయి. కాని నీవు నిద్రావస్థలో నున్నప్పుడు అవి నీలోనే వున్నట్లు కనిపిస్తాయి. ఒకేసారి నీవు బయటకు నెట్టివేయబడినట్లు, నీ ముందుగా నున్నట్లు, మరొకసారి నీలోని అంతరంగమున అద్దములో చూసినట్లు కనిపిస్తుంది.

నీకు అర్థము కాలేదా? బాగా అర్థం కాలేదు. మంచిది; ప్రతి ఒక్కరు స్పష్టముగా తన చేతన గురించి తెలుసుకోవాలి, తప్పనిసరిగా చేతనాస్థితులను వివేచించ నేర్చుకోవాలి. లేనట్లయితే నిరంతరము అయోమయస్థితితో బ్రతకవలసి వస్తుంది.

నిజానికి ఇది ప్రయాణములో మొదటి అడుగు దారానికి మొదలు, ఎవరైనా సరే దారాన్ని చివరి వరకు పట్టుకొని వుండకపోతే దారి తప్పడము జరుగుతుంది. ఇది దారము చివరభాగాన్ని పట్టుకోవడం కోసమే.

CWM 7;131

ప్రతి అంశా సకలంలో భాగము

అజ్ఞానము నుండి తప్పించుకొని బయటపడి, జ్ఞానములో ప్రవేశించు. ప్రప్రథమముగా ఇప్పుడు నేను చెప్పేది గ్రహించండి. నీవు సంపూర్ణమైన మొత్తములో ఒక భాగమని నేనింతకు ముందు చెప్పినదానిని మొదట నీవు గ్రహించితీరాలి. ఆ మొత్తము మరొక పెద్ద మొత్తములో భాగము. ఆ పెద్ద మొత్తము మరో గొప్ప పెద్ద మొత్తములో భాగము. ఇంకా పెద్ద గొప్ప మహామొత్తము ఒకే ఒక పరిపూర్ణతగా రూపుదిద్దుకుంటుంది. ఒకసారి నీవు యధార్థము గ్రహించిన పిమ్మట, నీ కంటే గొప్పదైనది నీలో భాగమైనప్పుడు ఇక మన మధ్య విడిపోవడము అసాధ్యము. ఇది

ప్రారంభము మాత్రమే! ఇప్పుడు దాని గురించి ఆలోచించడమే గాక అనుభూతి చెంది దానితో జీవించినపుడు అజ్ఞాన గోడలు బీటలువారుతాయి. ప్రతి ఒక్కరూ ఈ ఐక్యతను అన్నింట్లో గుర్తించి తాను అందులో ఇంచుమించుగా అసంపూర్ణ శకలమైనప్పటికీ విశాల విశ్వములో భాగమనే భావవ, వాస్తవమును గ్రహిస్తుంది. అప్పుడు ప్రతి ఒక్కరూ ఇంకా విశాల విశ్వచేతన కలిగి యుండటం ప్రారంభ మవుతుంది.

CWM 7:233

వ్యక్తిగత, విశ్వగత చేతన

చేతన ప్రతి ప్రాణిలో అంతర్లీనమై వున్నది. అది అన్ని వస్తువుల్లోను చుట్టచుట్టుకొని వుంది. పైకి అచేతనంగా కన్పించే దాని నుండి అది వెలువడి వ్యష్టి జీవితంలో తనను తాను వ్యవస్థీకరించుకోవాలి. ఉపరితలానికి మనకు తెలిసింది ఇదొక్కటే. మనము బాహ్యమున నివసిస్తున్నాము కాబట్టి మనము దాని చైతన్యములోనే ఏకమై యున్నాము. కాని అంతర్ముఖంగా ఒక అస్పష్టమైన గోడ లేక విస్మృతి దానికి బాహ్యప్రాణికానికి మధ్య కలదు. అక్కడ ఒక ఆంతర అస్తిత్వం, ఆంతర మనసు, ప్రాణము, భౌతికము, మరింత లోపల ఒక చైత్యపురుషుడు కలవు. ఇవన్నీ మనకు తెలియవు. మనకు బాహ్యానికి కనిపించేవే తెలుసుకాని వాటికి ఆధారాలు, అవి ఎలా ఏర్పడినవో తెలియదు. యోగసాధన వలన అడ్డుగోడలు మెల్లగా కూలిపోయి, మనకు లోపల ఇంకా లోతుగాగల లోపల ప్రాణి వివరాలు మనకు తెలుస్తాయి. అలా కావడము వలన ఒక నూత్న యోగసమన్విత చైతన్యము నిర్మించబడటము వలన విశ్వచైతన్యముతో ప్రత్యక్ష సంబంధము ఏర్పడటమే కాక దాని పరిసరాల్లోని ఉన్నత ఆధ్యాత్మికస్థితితో అనుబంధము ఏర్పడుతుంది.

వ్యక్తి చైతన్యము దానికి సొంతమైనట్లు, అలాగే విశ్వచైతన్యము — ఒక విశ్వ ప్రాణి — ఒక విశ్వమనసు — విశ్వజీవనము — విశ్వభౌతికము — విశ్వచైతన్య ప్రవృత్తి కలిగి వుంటాయి. మనము బాహ్య భౌతిక జీవనానికి బందీ లవడము వలన విశ్వచేతన ఎరుకలోకి రాదు. అంతర్ముఖ జాగృత ... తెరుచుకొన్నప్పుడు జగత్ చైతన్యము — జగత్ ప్రకృతి — జగత్ స్వయం కదిలికలు అవగతము కావడము వలన మన చైతన్యము కూడా విశాల విశ్వచైతన్యముతో ఒకటిగా కలిసిపోతుంది.

విశ్వప్రకృతిశక్తులు మనకు తెలియకుండా మన మీద పనిచేస్తాయి. కాని ఏ విధమైన సాధారణ నియంత్రణ వుండదు. మనము విశ్వచైతన్య సాంగత్యముతో అది పనిచేయు విధానము తెలియడము వలన మనము దాన్ని గ్రహించగలము, నియంత్రించగలము.

CWSA 28:19-20 అనువాదము జి. వి. యస్. వి. ప్రసాదు *(9848532224)*

చేతన వత్తిడి భేదాన్ని కలిగిస్తుంది

చేతన యెచట తనను తాను నిలుపుకొని, కేంద్రీకరింప జేసుకొంటుందో దాని మీద సమస్తమూ ఆధారపడి వుంటుంది. చేతన గనుక ఆహంలో తనను నిలుపుకొని కేంద్రీకరింప జేసుకొంటుందో దాని మీద సమస్తమూ ఆధారపడి వుంటుంది. చేతన గనుక ఆహంలో తనను నిలుపుకొని లేక దానితో తనను సహకరింప జేసుకొన్నట్లయితే, నీవు నీ అహంతో మమేకమై వుంటావు — మనస్సులో గనుకైతే, నీవు నీ మనస్సుతోను దాని కార్యకలాపాలతోను మమేకమైపోతావు, అలాగే తక్కినదంతా. చేతన గనుక తన వత్తిడిని వెలుపల పెట్టినట్లైతే, నీవు బాహ్య అస్తిత్వంలో నివసించడం అవుతుంది. నీ ఆంతరిక మనస్సు, ప్రాణికం, లోతైన అంతరాత్మికాన్ని తెలియని వాడవౌతావు. చేతన గనుక లోనికి పోయి, దాని కేంద్రీకృత వత్తిడిని అచట పెడ్తే, అప్పుడది తనను తాను ఆంతరిక అస్తిత్వంగా లేక యింకా లోతులో చైత్యపురుషునిగా తెలుసుకొంటుంది. ఎచట ఆత్మ సహజంగా తన వైశాల్యతను, స్వేచ్ఛను యెరిగి వుంటుందో, అటువంటి, దేహం వెలుపల వుండే భూమికలకు అధిరోహించినపుడు, అది తనను తాను, మనస్సు, ప్రాణం, దేహంగా గాక ఆత్మగా తెలుసుకొంటుంది. ఇదిగో చేతన యీ వత్తిడే సమస్త భేదాన్ని కలిగిస్తుంది. అందుచేత అంతరాంతరాల లోనికి పోవాలంటే హృదయంలో, ఊర్ధ్వానికి పోవాలంటే మనస్సు మీద చేతనను కేంద్రీకరించాలి. చేతన యెచట వున్నదనేది, ప్రతి విషయాన్ని నిర్ణయిస్తుంది. అదే అతడిని, మానసిక, ప్రాణిక, భౌతిక లేక అంతరాత్మిక వ్యక్తిగా లేక, బద్ధుడా, స్వేచ్ఛ గలవాడా, పురుషునిగా విడివడి లేక ప్రకృతిలో చిక్కుకొని వున్నవానిగా చేస్తుంది.

CWSA 28:20-21

మనిషిలోని ద్వివిధ ప్రకృతి

యెప్పుడూ కూడా, అతడు సాధారణంగా నివసించే బాహ్యచేతన, అతనికే

యేమీ తెలియని, దాపరికానికి లోనైన మరో ఆంతరిక చేతన అనే రెండు చేతన లున్నాయి. సాధన చేసినపుడు, ఆంతరిక చేతన తెరచుకోవడం ఆరంభమౌతుంది. అప్పుడతడు లోనికి పోయి సర్వవిధ అనుభవాలను అచట పొందుతాడు. సాధన పురోగమించినకొలదీ, అతడు అధికాధికంగా ఆంతర అస్తిత్వంలో నివసించ మొదలు పెడ్తాడు, బాహ్య అస్తిత్వం అతనికి అధికాధికంగా, ఉపరితలం మీదిదిగానే అవుతుంది. మొదట్లో ఆంతరిక చేతన స్వప్నంలా అన్పిస్తుది, బాహ్యచేతన మెలకువలోని సత్యతగా కన్పిస్తుంది. తరువాత ఆంతరిక చేతన సత్యమైనదిగా తయారవుతుంది. బాహ్యచేతన, చాలామందికి, ఒక స్వప్నంలా లేక భ్రాంతిగా అనుభూతమౌతుంది, లేక అదేదో ఉపరితలం మీద వున్నది, బాహ్యమైనదిగా అనుభూతమౌతుంది. ఒక ప్రగాఢ శాంతి, వెలుగు, సుఖం, భక్తి, ప్రేమ, దైవానికి సన్నిహితత్వం లేక దైవసన్నిధి, మదర్ ప్రవేశంగా ఆంతరికచేతన అన్పించడం ఆరంభమౌతుంది. అప్పుడతడు రెండు చేతన లున్నాయనే యెరుక పొందుతాడు. ఈ ఆంతరిక చేతన ఒకటి, తనకు ప్రతిరూపమైన దివ్యచేతనగా, ఉపకరణంగా పరివర్తన చెందించవలసిన చేతన మరొకటి — అది కూడా, నిండైన శాంతి, వెలుగు, దైవంతో ఒకటిగా అవ్వడం జరగాలని. వర్తమానంలో నీవు ఆ రెండింటి మధ్య కదలాడు తున్నావు. ఇటువంటి కాలంలో నీకు కలిగిన అనుభూతులన్నీ చాలా సహజమైనవి. వాటిని గురించి నీవేమీ బెంగ పెట్టుకోవద్దు. దేని యందు నీవు నివసించ గలుగుతావో ఆ ఆంతరిక చేతన నిండుగా అభివృద్ధి చెందేంత వరకు వేచి వుండడం మంచిది.

*

మానవులలో ద్వివిధ ప్రకృతి యెప్పుడూ వుంటూనే వుంది. ఆంతరిక (అంతరాత్మిక, ఆధ్యాత్మిక) ప్రకృతి దైవంతో సంపర్కంలో వుంటుంది. మరొకటి, బాహ్యమైనది, మానసిక, ప్రాణిక, భౌతికాలకు సంబంధించిన ప్రకృతి, అది అజ్ఞానంలో పెంచి పోషించబడింది. అందుచేత, దోషాలతోను, అపరిపూర్ణతలతోను, అపరిశుద్ధతలతోనూ నిండి వుంది. ఈ కారణంచేత సాధనలో ఒక్క క్షణంలో అన్నీ జరిగిపోవు. ఆంతరిక అనుభవం పెరిగి, విస్తరించి, అధికాధికంగా ప్రకృతిని నింపివేస్తుంది. కాని మొత్తం నిండేదాకా, యెక్కడో ఓ చోట అపరిపూర్ణత ఉంటూనే వుంటుంది.

CWSA 28:89-90

వ్యష్టి చుట్టూ వుండే పర్యావరణ చేతన

ప్రతి వ్యక్తీ తన చుట్టూ ఒక పర్యావరణ చేతనను లేక వాతావరణాన్ని తనతో పాటు తీసుకుపోతుంటాడు. దాని ద్వారా యితరులతోనూ లేక వైశ్వక్రియాశక్తులతోనూ సంబంధం కలిగి వుంటాడు. ఇదిగో దీని ద్వారానే యితరుల యీ క్రియాశక్తులు లేక ఆలోచనలు లేక అనుభూతులు, అతనిలో ప్రవేశిస్తాయి.

*

వ్యష్టి, తన భౌతిక దేహానికి పరిమితమై లేడు — అలా అనుకొనేది అతని బాహ్యచేతన మాత్రమే. ఈ పరిమితుడననే భావన నుండి అతడు బయటపడిన వెంటనే, దేహంతో సంబంధం కలిగియున్న...... కాని దానికి చెందనిదానిననే ఆంతరిక చేతనా సంవేదన మొదట్లో కలుగుతుంది. ఆ తరువాత దేహానికి ఊర్ధ్వంలోని భూమికల అనుభూతి కలుగుతుంది. దానితో పాటు, దేని ద్వారా జగత్ క్రియాశక్తులతోనూ, యితర జీవుల తోనూ, తాను సంబంధం కలిగి వుంటాడో, దేహాన్ని చుట్టి యే చేతన వున్నదో అది తన భాగమే అనీ వ్యష్టిభాగమే అనీ అనుభూతి కలిగుతుంది. దానినే, యీ చివరిదానినే నేను పర్యావరణచేతన అన్నాను.

*

ప్రతి మనిషీ తన దేహంలో తన స్వకీయ వ్యక్తిగత చేతనను నిలిపి రక్షించుకొంటున్నాడు. తన పరిసరాలతో, కేవలం తన దేహం ద్వారా యింద్రియాల ద్వారా, యింద్రియాల నుపయోగించుకొనే మనస్సు ద్వారా మాత్రమే సంపర్కంలో కొస్తున్నాడు. అయి నప్పటికీ అతనికి తెలియకుండా ఎల్లకాలమూ అతని లోనికి వైశ్వక్రియాశక్తులు గ్రుమ్మ రిల్లుతూనే వున్నాయి. ఉపరితలానికి తేలివచ్చే ఆలోచనలు, అనుభూతులు వగైరాలు మాత్రమే అతను యెరుగ గలుగతాడు. వీటినే అతను తన స్వంతం అనుకొంటాడు. నిజానికవి మనస్సు తరంగాలుగా, ప్రాణిక తరంగాలుగా, సంవేదన, ఉద్రేకాలు వగైరా రూపంలో వస్తాయి. అవి అతనిలో ప్రత్యేక రూపాన్ని ధరించి, అతనిలో ప్రవేశించిన తర్వాత ఉపరితలానికి లేచి వస్తాయి.

CWSA 28:213-14

దేహాని కేదైనా కావలసి వచ్చినపుడు, తన కవసరమైనది అదే అని దానికి యెరుగ కలిగినపుడు, ప్రాణికం మరిదేన్నో కోరుకొన్నప్పుడు మనస్సు మరింకోదాన్ని కోరు కొన్నప్పుడు వాటి మధ్య చర్చ జరుగుతుంది, వైరుధ్యతలు, సంఘర్షణలు చోటు చేసుకుంటాయి. అప్పుడు దేహం స్థితి యేమిటి అనేది చాలా స్పష్టంగా వివేచించ గలడు, స్వతహాగా దేహాని కేది అవసరమో, ప్రాణికం యే విధంగా జోక్యం చేసుకొని సమతుల్యతలను దెబ్బతీస్తోందో, చాలా తరచుగా, అభివృద్ధినెంతగా, అది అజ్ఞాని గనుక, దెబ్బతీస్తోందో దాని నతడు చాలా స్పష్టంగా వివేచించగలడు.

మనస్సు ప్రవేశించినపుడు, అది తన భావాలూ, ప్రమాణాలూ, సూత్రాలూ, నియమాలూ, ధర్మాలూ వగైరా లన్నింటినీ ప్రవేశపెడ్తూ, ప్రాణికం, భౌతికాల మధ్య మరో అస్తవ్యస్తతను సృజిస్తుంది. అది యితరమైనదాని అసలైన అవసరాలను పరి గణించకుండా, ప్రతివాడూ యేం చేస్తున్నాడో దానినే చేయాలంటుంది. జంతువుల కంటె మానవులకు ఆరోగ్యం యెంతో యెక్కువ సున్నితమైనది, అనిశ్చితమైనది ఎందుకనంటే వారి మనస్సు జోక్యం చేసుకొని, సమతుల్యతను దెబ్బతీస్తుంది. దాని మానానికి దాన్ని వదలివేస్తే దానికి గల కచ్చితమైన సహజాతం పనిచేస్తుంది. ఉదా: దాని మానానికి దాన్ని వదలివేసినపుడు, అవసరం లేనపుడది అసలు భుజించదు, లేక దాని కపకారం కలిగించే దేన్నీ తినదు. అవసరమైనపుడు అది నిద్రిస్తుంది, పని చేయవలసి వచ్చినపుడు పనిచేస్తుంది, దేహ సహజాతం చాలా కచ్చితమైనది. దాన్ని పాడుచేసేవి ప్రాణికమూ, మనస్సూ. ఒకటేమో తన కోరికల ద్వారా రెండో దేమో, తన సూత్రాలూ, మూఢనమ్మకాలూ, ధర్మాలూ, భావాలతో పాడుచేస్తాయి.

CWM 5:294-95 *అనువాదం: కె. వి. రావు (98499 29254)*

చైతన్య మండలాలు

మీ రెదుర్కొనే మొదటి ప్రదేశం చిత్రలేఖనం, శిల్పం, వాస్తుశిల్పాల ప్రాంతం: చిత్రలేఖనాలు, శిల్పాలు, వాస్తు నిర్మాణాలు, వ్యక్తమయిన ఆకృతులు, రంగు రంగు రూపాల ప్రాంతం పదార్థ పరగణాకు చెందినది. మనకు తెలిసినవ రూపాలు గావవి, విశేషించి నమూనా రూపాలనాలి. ఉదాహరణకు అద్భుతమయిన రంగులతో

కూడిన అందమయిన ఉద్యానవన నమూనాలు లేక నిర్మాణ నమూనాలు.

తర్వాత సంగీత పరగణా వుంటుంది. అక్కడ వివిధ సంగీత రాగాలు కూర్చే వారిని ప్రేరేపించే శబ్దాల మూలాన్ని కనుగొంటారు. అవి శబ్దంలేని గొప్ప రాగ తరంగాలు. కొంత వింతగా తోస్తాయి. కాని అదలాగే ఉంటుంది....

సంగీత ప్రదేశం దాటితే ఉండేది ఆలోచన. ఆలోచనలు, నాటికల కోసం, గ్రంథాల కోసం వ్యవస్థీకృత ఆలోచనలు, తత్త్వాల కోసం అమూర్తకల్పనలు ఉంటాయి. అయితే ప్రత్యేకించి ఆసక్తి కలిగించే దేమంటే నవలలను లేక నాటికలను సృజించే వారి సమ్మేళనాలు.

అది మూడవ ప్రదేశం....

ఇంకాపైన నాల్గవ ప్రదేశముంటుంది., రంగు రంగుల వెలుగుల రంగు రంగు వెలగుల క్రీడలు ముందురూపం, తర్వాత శబ్దం తర్వాత భావాలు, అప్పుడు రంగు దీపాలు అదీ క్రమం. కాని యీ ప్రదేశం మానవాళికెంతో దూరంగా ఉన్నది. ఇది శక్తుల ప్రదేశం, రంగు దివ్వెల వలె కన్పించే ప్రదేశం. రూపాలుండవు. శక్తులు రంగు దీపాల ప్రతినిధులుగా ఉంటాయి. ఈ శక్తులను తాను మిళితం జేయగలడు, దానితో అవి భూవాతావరణంలో పని చేస్తాయి. కొన్ని సన్నివేశాలను ప్రవేశపెడతాయి. ఇది క్రియాప్రదేశం. రూప, శబ్ద,యోచనలకు స్వతంత్రంగా ఉంటుంది. దానంతటి నీ మించి ఉంటుంది. అమిత చురుకయిన ప్రదేసం. ఓ ప్రత్యేక ఉద్దేశానికి ఉపయోగించుకోగల్గినది, మీకలా చేసే సామర్థ్యముంటే.

అత్యున్నత ప్రదేశమది.

ఆ విధంగా చిత్రలేఖనంలో, శిల్పంలో, వాస్తుశిల్పంలో వ్యక్తమయిన రూపం, గ్రంథాలలో నాటికలలో నవలలలో లేక తాత్త్విక తదితర రకాల బౌద్ధిక సిద్ధాంతాలలో వ్యక్తమయిన ఆలోచనలు ఉన్నాయి. అక్కడనుండే ప్రపంచమంతటిని ప్రభావితం చేయగల మెదళ్ళను, మెదళ్ళు ఏ ప్రాంతానివైనప్పటికీ ప్రభావితం జేస్తాయవి, తగిన భాషలో సరైన ఆలోచనద్వారా వెల్లడిస్తాయి. ఈ ప్రదేశానికి పైన రూపశబ్ద భావనలనుండి విడివడిన రంగుల కాంతుల వలె కన్పిస్తుండే శక్తుల ఆట ఉండాలి. మీరక్కడికి వెళ్ళినప్పుడు శక్తి ఉంటే ఆ శక్తులను మిళితం జేయగల్గితే క్రమంగా

అవి పృథ్విపైన భౌతికపదార్థ సృజనలవుతాయి. (కొంత సమయం పడుతుంది, వెంటనే జరగడం అరుదు)

అమ్మ: ఓ శిష్యునితో సంభాషణ, అక్టోబరు 27, 1962

చైతన్య కేంద్రాలు లేక చక్రాలు

కేంద్రాలు లేక చక్రాల సంఖ్య ఏడు

1. శిరో పరిభాగాన సహస్రదళపద్మం
2. నుదటిమధ్యన — ఆజ్ఞ చక్రము (సంకల్పం, దృష్టి, గతిశీల, ఆలోచన)
3. కంఠకేంద్రము — బహీకృతం జేయు మనసు.
4. హృదయపద్మం — ఉద్వేగకేంద్రం, దాని వెనుక చైత్యపురుషఉంటుంది.
5. నాభి — ఊర్థ్వ ప్రాణికం(సరైన)
6. నాభిక్రింద —అధో ప్రాణికం
7. మూలాధార — భౌతికం

కేంద్రాలన్నీ దేహమధ్య భాగంలో ఉంటాయి. అవి వెన్నెముకనంటిపెట్టుకొని ఉంటాయి. కాని చైతన్యం జాగృత మయినప్పుడు భౌతిక దేహంలో జరుగుతున్నట్లు న్నప్పటికీ నిజానికి అవన్నీ సూక్ష్మదేహం లోనివి.

యోగపరంగా చక్రాలు

చక్రాలగురించి యోగపరంగా మాత్రమే మాట్లాడగలం. సాధారణ వ్యక్తుల్లో చక్రాలు విప్పారి ఉండవు. సాధన చేస్తేనే విప్పారుతాయి. ఎందుకంటే చక్రాలు అంతః చేతన కేంద్రాలు, అవయవ పరంగా సూక్ష్మదేహానికి చెందినవి.

సాధారణ ప్రజలలో ఎంతయినా వీటి చురుకుదనం అత్యల్పం ఎందుకంటే వారిలో బాహ్యచేతన చురుగ్గా ఉంటుంది.

*

చైతన్య కేంద్రాలు అన్న దానికిగల అర్థంలో, చక్రాలు విచ్చుకోవడంతో అంతః చేతన అభివృద్ధి ఉంటుంది. లేకుంటే సాధారణ బాహ్య చేతనకు బందీలయి ఉంటారు.

*

(సాధన చేస్తున్నప్పుడు) తాను అంతరాత్మిక కేంద్రం ద్వారా, లేక ఏదయినా

కేంద్రం ద్వారా వెళ్ళడు. సాధన వత్తిడి వలననే కేంద్రాలు విప్పారుతాయి. శక్తి అవరోహణ లేక ఆరోహణ ఓ కేంద్రంలోనికి జరుగుతుందని అప్పుడే చెప్పగలవు.

CWSA 28:228

మానవుని దివ్య చైతన్య పీఠం

దివ్యచేతన సూటి ప్రభావంలో ఏది ఉన్నదో ఆ ప్రపంచ భాగమే అంతరాత్మిక ప్రపంచం లేక చేతనా భూమిక, ఆ అస్తిత్వ భాగమే చైతన్యపురుష. దానిపైన రాక్షస శక్తులెంత మాత్రం పని చేయలేవు. ఇదొక సామరస్య పూరిత ప్రపంచం. దానిలో ప్రతి ఒక్కటీ వెలుగునుండి వెలుగు వైపుకు, అభివృద్ధి నుండి పురోభివృద్ధి దిశగా జరుగుతుంది. అది దివ్యచేతనకు, దివ్యాత్మకు, వ్యష్టి అస్తిత్వంలో సింహాసనం.

CWM 3: 62

దివ్య జ్ఞాన చైతన్యం

'దివ్యజ్ఞానం' అని పిలువ దగిన ఓ చేతనాస్థితి ఉన్నదక్కడ, అందులో ఒకేసారి అన్ని సిద్ధాంతాలు, అన్ని నమ్మకాలు, అత్యున్నత చేతనా స్థితిలో మనుష్యులు వ్యక్తం చేసిన భావాలన్నింటినీ - అత్యంత పరస్పర విరుద్ధమయిన అభిప్రాయాలు-బౌద్ధుల, వేదాంతుల క్రిష్టియనుల సిద్ధాంతాలు అన్ని తాత్త్విక సిద్ధాంతాల వంటి వాటిని, సత్యంలో ఒక్క చిన్న మూలను పట్టుకోగల్గిన మానవ మనసు వెల్లడించిన అన్నింటినీ చూడగలవు. ఆ స్థితిలో ప్రతిదానినీ దాని స్థానంలో ఉంచడమే గాక, ప్రతి ఒక్కటీ మీకు అత్యద్భుత సత్యమన్పిస్తుంది, అదే మయినప్పటికీ దేనినయినా, దేని గురించైనా అర్థంచేసుకోవడాని కది పూర్తిగా, అనివార్యంగా కన్పిస్తుంది..

CWM 4: 157- 158

చతుర్ముఖ బ్రహ్మ

జాగృత మానవుని, యీ ఒకే ఒక చేతన (జాగృత చేతన) స్వప్నస్థితిలో కొంత క్రీడ కవకాశం దక్కించుకొనే యీ చేతన స్థూలపదార్థం మీద ఆధారపడని స్వతంత్రతత గల యింకా విశాలమైన ఒక చేతనలో ఒక భాగం లేక విశేషించి, ఒకానొక స్థితి. (స్వప్న సమ్మోహనస్థితి ఒకానొక ప్రత్యేక, నిలకడలేని స్థితి.) ఈ విశాల

చేతన చాలా శాశ్వతంగా, చాలా పొందికగా, మరణసమయంలో గాని, తరువాత గాని స్థూలదేహం నుండి విముక్తమై వుంటుంది.

ఈ విశాల చేతననే స్వప్నావస్థ అంటారు. ఇది ఎందులో పనిచేస్తుందో ఆ దేహాన్ని ఆధారాన్ని సూక్ష్మ దేహమంటారు.

స్వప్న చేతన మరింత విశాలమయిన చేతనతో ఆవృతమయి ఉంటుంది. దానినే మనం సుషుప్తి లేక కారణ దేహం అంటాము. దీనినుండి దీనితో జనన పూర్వ, మరణానంతరం జీవితాన్ని ఎంపిక జేసుకోవడం జరుగుతుంది. ఈ నిద్రావస్థ ఎవరినుండి ఎవరితో కారణ ఉద్దేశాలకోసం ఎంపిక జేసుకోబడిందో ఆ బ్రహ్మతో ఆవృతమై ఉంటుంది. వస్త్రం ఎలా ధరించిన వానిని చుట్టుకొని ఉంటుందో అలా.

భౌతిక జీవితాన్నుండి విడివడడం వలన గమనంలో నుండి కన్పించకుండా పోవడం జరుగదు, కాని ద్రవ్య విశ్వానికంటే ఏదో ఒక సాధారణ చేతనా స్థితిలోనికి మాత్రం వెళ్తాడు. ఆ స్థితులు మసకగానో, వెలుగొందుతూనో, కొన్ని చీకటిగానో సూర్యకాంతి లేకుండగానో ఉంటాయి.

స్థూలమయిన అజ్ఞాన రూపాలలో పట్టు విడువకుండా ఉంటే తన స్వీయ పరి పూర్ణతకోసం వక్రబుద్ధితో అంతరాత్మను బలవంతపెడుతుంటే లేక గమనంలో తప్పుగా అలా కావాలనుకుంటే చిమ్మ చీకటి స్థితులలోనికి ప్రవేశిస్తాడు, కాంతివం తము, విముక్తము అయి ఆనందంగా ఉన్న జీవుల ప్రపంచాలలోనికి గాదు.

CWSA 17: 20 *అనువాదం: అరుణామోహన్ (9866117137)*

వ్యక్తి చేతనా పరివర్తన

ఇబ్బందులతో సచేతనంగా వ్యవహరించడం

ఇబ్బందులెప్పుడూ అహంనుండి తలెత్తుతాయి. అంటే పరిస్థితులకు, సంఘటనలకు, నీ చుట్టూ వున్న జనానికి, నీ జీవన స్థితిగతులకు, హెచ్చుతగ్గులుగా నీ వ్యక్తిగత ఆహంకారిక ప్రతిచర్య నుండి తలెత్తుతాయి. ఉన్నతతర, విశాలతర సత్యతలతో నీ చేతన ఒకటవ్వకుండా నివారించే ఒక విధమైన గుల్లలో బంధింపబడిపోయిన భావన వల్ల కూడా అవి వస్తాయి. వ్యధ, బాధకు గురికావడం, తిరుగుబాటు ధోరణి, బాధచే నిస్సహాయతానుభూతి. అదేదైనాగాని, మార్గం మీద నీ కెదురయ్యేవన్నీ కచ్చితంగా నీకు యిబ్బంది కలిగించేవే. భౌతికంగా, నీ దైహిక చేతనలో కూడా, నిన్ను నీవు విస్తృతపరచుకొంటున్న అంటే నిన్ను నీవు విప్పుకొంటున్నట్లు చేసుకొంటే మంచిది. నీ చేతన అంతా మడతలు మడతలుగా ముడుచుకుపోయినట్లు, ఒక వస్త్రం, మడతపై మడతగా మడిచిపెట్టబడినట్లు అనుభూతి కలుగుతుంది. నిన్ను బాధపడేటట్లు చేసి, లేక నీ నడకను వక్రీకరించి, బాగా దట్టంగా, గట్టిగా ఒక వస్త్రాన్ని మడతపెట్టినట్లు, లేక గట్టిగా ఒక పెట్టెలో కూరి కట్ట కట్టినట్లున్నది, దానిని నెమ్మదిగా, క్రమంగా, మడత లన్నింటినీ, చుట్ట లన్నింటినీ విప్పినట్లు, ఒక కాగితంలా తెరచి విస్తరింపజేసినట్లు, నీవు వెల్లకిలా పడుకొని నిన్ను నీవు చాలా విస్తృతంగా, వీలైనంత యెక్కువ విస్తృతంగా, వీలైనంత యెక్కువ దూరం వరకు విస్తరింప జేయాలి. సంపూర్ణ తాటస్థ్యస్థితిలో 'వెలుగు వైపు మోమునిడి' అని నేను చెప్పిన విధంగా వ్యక్తి విస్తరించుకోవాలి. నీవు నీ యిబ్బందిని కౌగలించుకో వద్దు, దానికి రెట్టింపు విలువ నివ్వ వద్దు, దానిని నీలో పెట్టి మూసివేసుకోకు. అందుకు విరుద్ధంగా, నిన్ను నీవు వీలైనంతగా, వీలైనంత పరిపూర్ణంగా విస్తరింపజేసుకో, ఊర్ధ్వం నుండి ప్రాప్తించే దివ్యవెలుగు ముందు నీ యిబ్బందిని పెట్టు. నీవు నీ అస్తిత్వపు అన్ని పరగణాలలో అలా చేయగలిగితే, అలా చేయడంలో నీవు మానసికంగా విజయం సాధించలేకపోతే — ఎందుకనంటే కొన్ని సమయాల్లో అది చాలా కష్టం — భౌతికంగా, దాదాపు పదార్థపరంగా యిలా చేస్తున్నట్లు వూహించుకో గలిగితేనైనా, నిన్ను నీవు విస్తరింప జేసుకోవడం, మడతలు విప్పుకొనడం పూర్తి చేసినపుడు, నిన్ను నీవు బాగా బయటకు విస్తరింప జేసుకొన్నపుడు, నీ యిబ్బందిలో నాలుగింట మూడు వంతులు అదృశ్యమైనట్లు

గ్రహిస్తావు. ఆ తరువాత దివ్యవెలుగును స్వీకరించడం అనే కొద్దిపాటి పనిచేస్తే మిగిలిన నాలుగవ వంతు యిబ్బంది కూడా తొలగిపోతుంది.

తన ఆలోచనతో యిబ్బంది నెదుర్కొనడానికి తంటాలు పడేదాని కంటే యీ పద్ధతి చాలా తేలికైనది. ఎందుకనంటే, నీతో నీవు చర్చించుకోవడం మొదలుపెడ్తే, ఒక ఉన్నతమైన వెలుగు లేకుండా, దాని నుండి బయటపడే అవకాశం లేకుండా చేసే, అనుకూల, వ్యతిరేక వాదప్రతివాదనలు అనేకం నీకు తటస్థిస్తాయి. ఇక్కడ, యీ పద్ధతిలో యిబ్బందికి వ్యతిరేకంగా సంఘర్షణ వుండదు, నిన్ను నీవు తప్పించుకోవలసిన ప్రయత్నం వుండదు. ఇసుకతిన్నెలపై సూర్యరశ్మిలో వెల్లకిలా పడుకొని నిన్ను నీవు విస్తరింపజేసుకొన్నట్లు దివ్యవెలుగులో కేవలం విస్తరింపజేసుకొంటే చాలు. దివ్యవెలుగు తన కార్యంతో చేసుకుపోయేట్లు చేస్తావు.

భౌతిక చేతనను మార్చడం

ధ్యానం, యేకాగ్రత, భౌతికజీవితం నుండి ఉపసంహరించుకోవడం, భౌతిక కార్యకలాపాలను తిరస్కరించడం అనేవి, కర్మమార్గం కంటె తప్పకుండా తేలికైనదిగా చాలామంది ఆకాంక్షాపరులకు అన్పిస్తుంది. కాని వాళ్ళు భౌతిక చేతనను, ఉన్న దానిని ఉన్నట్లుగా వదలివేస్తారు, దాని నెప్పుడూ మార్చ ప్రయత్నించరు. సాధువుగానో, సన్యాసిగానో అయ్యి, క్రియాశీల జీవితాన్ని విడచివేసి నిరంతర యేకాగ్రత, లేక ధ్యానతత్పరుడై వుంటే తప్ప, ఆతడు యేమీ సాధించలేడు అనుకొంటారు. అంటే అస్తిత్వ పూర్తి భాగం యెప్పటికీ మార్పు చెందదు. వాళ్ళకు పరిష్కారం, దానిని రూపాంతరీకరించడం గాదు, కేవలం దానిని తిరస్కరించడం మాత్రమే. దేహం నుండి వీలైనంత త్వరగా నిష్క్రమించడమే. యోగం అంటే అదే అని పూర్వం భావించేవారు, ఎందుకనంటే, స్పష్టంగానే, అది చాలా తేలిక. కాని మనం కోరుకొనేది దీనిని గాదు.

భౌతికచేతనను తిరస్కరించడం గాక, రూపాంతరీకరించడాన్ని మనం కోరుకొంటున్నాం.

కనుక, యీ విషయంలో, అత్యంత సరాసరి, అత్యంత సంపూర్ణ మార్గం, శ్రీఅరవిందులు సిఫారసు చేసినది దైవానికి సమర్పణ మార్గం — భౌతికచేతన, భౌతిక కార్యకలాపాలు కలిపిన అధికాధికంగా సమగ్ర పురోగమనాత్మక సమర్పణ

అది. ఇందులో విజయం సాధించితే అప్పుడు భౌతికం ఒక అవరోధం కాకుండా, సహాయకం అవుతుంది.

CWM 8;299

చేతన మార్పు అనుభవం

మదర్, వ్యక్తి చేతనను మార్చుకోవడం యెలా?

సహజంగానే అనేక మార్గాలున్నాయి, కాని ప్రతి వ్యక్తీ తన కందుబాటులో వున్నవాటిని ఆసరాగా చేసుకోవాలి. మార్గానికి సంబంధించిన సూచన అప్రయత్నంగా అనూహ్యమైన ఒక అనుభవం ద్వారా లభిస్తుంది. ప్రతివాని విషయంలో అది భిన్నంగా కన్పించవచ్చు.

ఉదా: అది, ఉపరితలం మీద, సమాంతరంగా విస్తరించుకొన్న సాధారణ చేతన లాగా, యేకకాలంలో విషయాల ఉపరితలంలా, పైకి కన్పించే, వస్తువుల ప్రజల, పరిస్థితుల వెలుపలి భాగంతో సంపర్కంతో పనిచేస్తున్నదానిలా కన్పిస్తుంది. ఆ పిదప, ఆకస్మికంగా, యేదో ఒక కారణంతో — ప్రతిదాని విషయంలో అది భిన్నమని నేను చెప్పినట్లు — ఊర్ధ్వం వైపు దృష్టి మళ్ళుతుంది, విషయాలను సమాంతర దృష్టితో చూడడానికీ బదులు, అవి వున్న యెత్తులోనే వుండి చూస్తున్నట్లు గాకుండా, వాటిని హఠాత్తుగా అధిగమించి, వాటిని ఊర్ధ్వం నుండి సమగ్రంగా చూస్తావు. నీ ప్రక్కనే వున్న, తక్షణమే చూపుకందే కొద్ది సంఖ్యను చూడడానికి బదులు సమగ్రంగా చూస్తావు. నిన్నేదో పైకి లాగి, ఒక పర్వతశిఖరాన్నుండి లేక ఒక విమానంలో నుండి చూస్తున్నట్లేదో చేస్తున్నదని అన్పిస్తుంది. ప్రతి చిన్న వివరణను చూడడానికి బదులు, దానిని దాని స్థాయిలోనే, మొత్తం విషయాన్ని ఒకే మొత్తంగా, యెంతో పైనుండి చూస్తావు.

ఈ అనుభవాన్ని పొందడానికి అనేక మార్గాలున్నాయి. కాని అది నీకు మామూలుగా, ఏదో ఒక సుదినం నాడు యాదృచ్ఛికంగా లభిస్తుంది.

లేనియెడల, దాదాపు దానికి పూర్తిగా వ్యతిరిక్తమైన అనుభవం కలుగవచ్చు, కాని అది కూడా చివరికిదే ఫలితాన్నిస్తుంది. హఠాత్తుగా అతడు లోతులోనికి మునిగిపోతాడు, తాను చూచినదాని నుండి ఆతడు దూరమైపోతాడు, ఎంతో దూరం, పైకి కన్పించడం మాత్రమే, అదేమంత ముఖ్యం కాదు. అతడు ఆంతరిక నిశ్చల

నీరవతలో ప్రవేశిస్తాడు లేక ఒక ఆంతరిక స్థిరతలోనికి లేక వస్తువుల ఆంతర్యాన్ని చూచే ఆంతరంగికత లోనికి, పరిస్థితులను, వస్తువులను అత్యంత సన్నిహితత్వంతో దర్శించడంలోనికి ప్రవేశిస్తారు. నానా వైవిధ్య ఆకారాలున్నప్పటికీ, అంతా ఒక్కటే, అన్పించే ఒక విధమైన యేకత, ఒక ప్రగాఢ అభిన్నత అతని యెరుక కొస్తుంది.

లేకపోతే, అకస్మాత్తుగా కూడా, పరిమితి అనే భావం అదృశ్యమౌతుంది. ఎల్లప్పుడూ ఉండివున్న, ఉండబోయే దేనినో గురించిన, ఇదమిత్థమని చెప్పలేని, ఆద్యంతాలు లేని కాలస్ప్రృహలోని కతడు ప్రవేశిస్తాడు.

ఈ అనుభవాలు, ఒక మెరుపులా ఆకస్మికంగా ఓ క్షణం పాటు కలుగుతాయి, నీ జీవితంలో ఒక క్షణం కలుగుతాయి, కాని ఎందుకని, యెలా జరుగుతున్నాయో నీకే తెలియదు...

CWM 8:402-03

ఉన్నత చేతన జోక్యం

మనం మహిమలని చెప్పుకొనేవి, యీ విధంగా జరుగుతాయి. అసంఖ్యాక చేతనాభూమికలచే ప్రపంచం తయారైంది. ప్రతి భూమికకూ భిన్న మైన స్వధర్మాలున్నాయి. ఒక భూమికకు సంబంధించిన ధర్మాలు మరొక భూమికకు వర్తించవు. మహిమ అంటే, మరో చేతన, దాని శక్తులు ఆకస్మికంగా దిగిరావడం, భళ్ళున — చాలా తరచుగా ప్రాణికానికి సంబంధించిన శక్తులు — పదార్థభూమికలో బహిర్గతం గావడం. ఒక ఉన్నత భూమికకు సంబంధించిన యంత్రాంగం, పదార్థ యంత్రాంగంపైకి చేరుకొనడం. మన సాధారణ చేతనా మేఘాన్ని చీల్చుకొంటూ వచ్చిన మెరుపులా వచ్చి దానిలో యితర క్రియాశక్తులు, యితర చలనాలు, తీరుతెన్నులు, గ్రుమ్మరిల్లినట్లు జరుగుతాయి. ఆ ఫలితాన్ని మనం మహిమ అంటాం, ఎందుకనంటే మనమొక ఆకస్మిక మార్పును చూస్తాం, ఉన్నట్లుండి మన సాధారణ పరిధికి గల సహజ ధర్మాలతో యేదో జోక్యం చేసుకొన్నట్లు చూస్తాం. కాని దానికి కారణాన్ని, క్రమపద్ధతిని మనం తెలుసుకోలేం, చూడలేం, ఎందుకనంటే మహిమ మూలం మరో భూమికలో వుంది.

CWM 3:30-31

ఈ పరిపూర్ణ చేతనను పొందటానికి మార్గం, నీ అసలు చేతనను దాని ప్రస్తుత గాడులనుండి పరిమితులనుండి ఆవలకు పెరిగేటట్లు చేయాలి. దానికి చదువు చెప్పాలి. దైవ వెలుగుకు దానిని తెరవాలి. దైవవెలుగును దానిలో నిండుగా స్వేచ్ఛగా పనిచేయనివ్వాలి. నీవు సకల అర్థింపులను, భయాన్ని పూర్తిగా వదలించుకొన్నప్పుడే ఆ వెలుగుతన పూర్ణ కార్యాన్ని నిరాటంకంగా చేస్తుంది. నీకు మానసిక దురభిమానాలు లేనప్పుడు ప్రాణిక మక్కువలు లేనపుడు నీకు అయోమయం కలిగించే లేక నిన్ను బంధించే భౌతిక తాపత్రయాలు, లేక ఆకర్షణలు లేనపుడు ఆ వెలుగు నిండుగా ఆటంకరహితంగా నీలో పనిచేస్తుంది.

CWM 3:101-02

యథార్థ చేతనను కనుగొనడం

ఒక నిరంతర అగ్ని జ్వాలలా అస్తిత్వంలో జ్వలిస్తుండే ఒక ఆకాంక్ష అవసరం. ఒక కోరిక, ఒక యిష్టత, ఒక ఆకర్షణ కలిగిన ప్రతిసారి దానిని యీ అగ్నిలో పడెయ్యి. నీవు దీనిని పట్టు విడువకుండా చేయగలిగితే, నీ సాధారణ చేతనలో ఒక చిన్న యథార్థచేతనాక్షణిక వెలుగు ఉషస్సును నీవు చూడగలుగుతావు. ఆరంభంలో అది చాలా పేలవంగా వుండవచ్చు. కోరికల నిరంతర కోలాహలం యిష్టాలు ఆకర్షణలు, మక్కువ లన్నింటి వెనుక యెక్కడో స్థిర ప్రశాంత, దాదాపు నిశ్చల నీరవమైన యథార్థ చేతనను కనుగొనాలి.

యథార్థచేతనతో సంపర్కం కలిగినవాళ్ళు, ఒకే సమయంలో సమస్త సంభావ్యతలను చూస్తారు. అవసరమైతే బుద్ధి పూర్వకంగా అత్యంత అనుకూలమైన దానిని ఎన్నుకొంటారు కూడా. కాని ఈ స్థితికి చేరాలంటే, నీవు చాలా దూరం వెళ్ళవలసి వుంటుంది. మక్కువలను తటస్థంచేయాలి లేక మరచిపోవాలిగదా?

అసలవి అతనికి వుండనే వుండకూడదు!

మనస్సు నిశ్చల నీరవమైనపుడు, తీర్పు చెప్పడం మానివేసినపుడు జ్ఞానమని తనకున్న దానిని చెప్పుకొనే దానితో ముందుకు త్రోసుకుంటూపోతే జీవిత సమస్యను పరిష్కరించ మొదలుపెడ్తారు. తీర్పు చెప్పకుండా తనను తాను కట్టడిచేసుకోవాలి.

ఎందుకనంటే మనస్సు ఒక కర్మ పనిముట్టు. యధార్థజ్ఞాన పరికరం కాదు — యధార్థ జ్ఞానం వేరే మరెక్కడినుండో లభిస్తుంది. తీర్పు చెప్పడంనుండి తనను తాను కట్టడిచేసుకొంటే, సత్యానికి సంబంధించిన ఆది ఖచ్చితమైన జ్ఞానం దగ్గరకు చేరుకొంటాడు. అప్పుడు పదింట తొమ్మిది వంతుల ప్రపంచ దైన్యం అదృశ్యమవుతుంది.

మనస్సు గనుక తనకేమీ తెలియదనుకుంటే ప్రపంచంలోని అశాంతి చాలావరకు తొలగిపోతుంది.

CWM 4:2-3 — *అనువాదం:* కె.వి. రావు

కోడిపిల్ల - గుడ్డు

నేనొక సమగ్రమైన పరివర్తన కావాలనుకుంటున్నాను. శరీరం, శరీరపు కార్యకలాపాల రూపాంతరీకరణ.

ఇంతకు మునుపు ఎవరైనా పరివర్తన గురించి ప్రస్తావిస్తే అది కేవలం అంతర చైతన్యపు పరివర్తన అనే భావంతో చేసేవారు. తమ లోలోతులలోని ఈ చైతన్యాన్ని కనుగొని శరీరము, దాని కార్యకలాపాలను ఒక బరువులా, అనవసరమైన విషయంలా తిరస్కరించేవారు. కేవలం ఆంతరంగికమయిన చేతననే పట్టించుకోవాలనుకునేవారు. శ్రీఅరవిందులు అది సరిపోదని ప్రకటించారు. ఆ అనంత సత్యం — ఈ భౌతిక ప్రపంచం కూడా రూపాంతరీకరణలో పాలుపంచుకొని అంతఃసత్యాన్ని వ్యక్తీకరించాలని అభిలషిస్తున్నదని చెప్పారు. కాని జనాలు యిది విన్నప్పుడు లోపల ఏం జరుగుతుందో పట్టించుకోకుండా శరీరాన్ని, దాని కార్యకలాపాలను పరివర్తన చెందించవచ్చని భావించారు. సహజంగానే ఇది సత్యం కాదు. మీరు మీ భౌతికమయిన రూపాంతరీకరణను ప్రారంభించే ముందు అన్నిటికన్నా అతి కష్టమయిన, మీ అంతర చైతన్యం స్థిరంగా, పటిష్టంగా సత్యంలో నెలకొని ఉండటమనేది జరగాలి. అందువలన ఈ రూపాంతరీకరణ సత్యంయొక్క అంతిమ అభివ్యక్తి అవుతుంది. అంతిమం — కనీసం ప్రస్తుతానికి అంతిమం అవుతుంది

ఈ పరివర్తన ప్రారంభస్థానం గ్రహణశీలత. దీని గురించి మనం ముందుగానే చర్చించుకున్నాం. రూపాంతరీకరణకది అత్యంత అవసరమైన స్థితి. ఆ తర్వాతే చేతనలో మార్పు సంభవిస్తుది ఈ చేతనలో మార్పు. అందుకు సంసిద్ధత అనేది

చాలాసార్లు ఒక గుడ్డులో కోడిపిల్ల తయారుకావటంతో పోల్చబడుతుంది. చివరి క్షణం వరకూ గుడ్డు అలానే వుంటుంది. పైకి ఏ మార్పూ కనిపించదు. లోపల కోడి పిల్ల పూర్తిగా తయారయినపుడు, పూర్తిగా ప్రాణం పోసుకున్నప్పుడుతన చిన్న ముక్కుతో పెచ్చులో రంధ్రంపెట్టి బయటకు వచ్చేస్తుంది. చైతన్యం మార్పుచెందేటపుడు కూడా యిలాగే జరుగుతుంది. చాలా కాలం వరకూ మీకు అక్కడేమీ జరగటం లేదని అనిపిస్తూ ఉంటుంది. మీకు తీవ్రమైన ఆకాంక్ష వుంటే మీరొక అవరోధనను అనుభూతి చెందుతారు. ఒక దారి యివ్వని గోడను ఢీకొన్నట్లుగా. కాని మీరు లోపల సంసిద్ధమయినపుడు చివరి ప్రయత్నం — పెచ్చును పొడిచినట్లుగా అంతా తెరుచుకుంటుంది. మీరు మరొక చైతన్యతలంలోకి దూసుకువెళతారు.

ప్రాథమిక సమతుల్యతలో అది ఒక విప్లవం. కాంతి ఒక స్ఫటికం గుండా వెళ్లినపుడు ఎలా పరావర్తనం చెందుతుందో అలా చైతన్యంయొక్క సంపూర్ణమయిన మార్పు. లేక ఒక బంతి లోపలి తలాన్ని పూర్తిగా బయటకు త్రిప్పటం లాంటిది. అది చతుర్థ ప్రమాణం (fourht dimension) లోనే సాధ్యం. ఒక వ్యక్తి మూడు ప్రమాణాల నుండి బయటకు వచ్చి అంతకన్నా ఉన్నతమయిన నాలుగు ప్రమాణాల చేతన లోకి, ఆ పైన అనంత ప్రమాణాలలోనికి ప్రవేశిస్తాడు. ఇది అనివార్యమయిన ప్రారంభదశ.

CWM 4:18-19

చైతన్యం — సాంకేతిక నిపుణత

ఉదాహరణకి ఎంతో సహనంతో, ఓర్పుతో, దీక్షతో నెమ్మదిగా శిక్షణ తీసుకున్న వ్యక్తి ఉన్నట్లుండి ఒక బలీయమైన ఆకాంక్ష కలిగిన వ్యక్తి అకస్మాత్తుగా మీకు ఎదురుపడినపుడు మీకు ఆకాంక్ష ఉన్నప్పటికీ మీ ఆకాంక్ష మీ శత్రువు ఆకాంక్ష కన్నా తీవ్రంగా ఉంటే తప్ప మిమ్మల్ని ఓడిస్తాడు — మీకు వ్యతిరేకంగా ఉన్న వ్యక్తికి కేవలం ఆట ఆడటంలో సాంకేతిక నైపుణ్యాం మాత్రమే ఉండి చేతనతో కూడిన ఆకాంక్ష లేకపోయి మీరు పూర్తి చైతన్యంతో ఉంటే మీరే అతనిని ఓడిస్తారు. ఎందుకంటే చైతన్యం నైపుణ్యాంకన్నా ఉన్నతయమయినది కాబట్టి, కానీ ఒకటి మరొకదాని స్థానాన్ని తీసుకోలేదు. ఉన్నతమయినది ముఖ్యమే కాని వెంటనే ఎదుర్కొనే ధైర్యం, అప్రయత్నమైన లాఘవం ఉండాలి. ఆటను లోపరహితంగా, ఖచ్చితంగా ఆడటానికి

మీకు ఆటకు సంబంధించిన అన్ని రహస్యాలు తెలిసి ఉండాలి. రెండూ అవసరమే. సరైన సమయంలో సరైన చలనం కోసం ఉన్నత చైతన్యం కావాలి. కానీ అదొక్కటే చాలదు. మీరు పరిపూర్ణత కావాలీ అనుకున్నపుడు ఒకటి ఉంది గదా అని మరొకదానిని నిర్లక్ష్యం చెయ్యకూడదు.

CWM 4:40-41

బాధకు అతీతంగా

బాధలు ఉన్నప్పటికీ అవి లేనట్లుగా అనుభూతి చెందటం అంటే ఒక దురదృష్టం లేదా ఒక 'శిలువ' కేవలం బాహ్యచేతననే స్పృశిస్తుంది. శరీరం, ప్రాణికం, మనసు వరకే. కానీ అంతరాత్మను కాదు. నిజానికి అంతరాత్మ బాధలకు అతీతం. మనమొక సరళమయిన ఉదాహరణను తీసుకుందాం. ఒక శారీరకమైన అస్వస్థత దుఃఖాన్ని కలుగజేస్తుంది. కొన్నిసార్లు చాలా బాధను కలుగజేస్తుంది. కానీ కొంతమంది ఎటువంటి చైతన్యస్థితిలో ఉంటారంటే వారికి శారీరకమయిన దుఃఖమే ఉండదు. ఎవరి నుంచ యినా వియోగం కలిగినా అంతే. మీరు ఒక వ్యక్తిని ప్రేమించి, వారి నుంచి దూర మైనపుడు బాధపడతారు. ఇది చాలా సాధారణంగా కలిగే దుఃఖం. వాళ్ళ మధ్య ఉండే బంధాలు తెగిపోతాయి. కానీ ఒక చేతనాస్థితిలో వారి మధ్య ఉండే నిజమైన బంధం తెగిపోదు. ఎందుకంటే అది విచ్ఛిన్నంకాని వేరే లోకాలకు చెందినది. కాబట్టి యేది జరిగినా దానికి అతీతంగా ఉండగలుగుతారు.

మనకి ఏది ఉత్తమమైనది?

మనకి మంచిది, అనుకూలం అన్పించినది ఆధ్యాత్మిక దృష్టితో చూస్తే మనకది ఉత్తమమయినది కానవసరం లేదు. ఇదే మొదటినుండి నేర్చుకోవలసినది. ఏమిటంటే భగవంతుని దృష్టిలో మిమ్మల్ని వేగవంతంగా గమ్యం చేర్చేది మీరనుకునేదానికి భిన్నంగా ఉంటుందనీ, దానిని మీరు అర్థం చేసుకోలేదనీ, అందుకని మొదటినుండి మీకు మీరే చెప్పుకోవాలి ' అలాగేకానీ. నేను అన్నిటినీ అంగీకరిస్తాను. తరువాతనాకే అర్థం అవుతుందంతా'.

తరచుగా మీకు యోగం ప్రారంభించక ముందు చాలా హాయిగా జీవితాన్ని గడిపిన కొందరు వ్యక్తులు తారసపడి వుంటారు. యోగంలోకి వచ్చిన వెంటనే ఏ

పరిస్థితులకైతే వాళ్ళు అలవాటుపడి ఉంటారో వాటినుండి నిర్దాక్షిణ్యంగా వేరు చేయబడతారు. అప్పుడు వాళ్ళు కలత చెందుతారు. తమకు తాముగా ఆ విషయాన్ని ఒప్పుకొనే ధైర్యం వారికి ఉండదు. వాళ్ళు మరొక విధంగా ఆలోచించి చెప్పాలనుకుంటారు. కానీ చివరకు యిలా అంటారు 'ఎందుకిలా జరిగింది. నేను మంచిగానే ఉన్నాను. కానీ, నాపై భగవంతుడు దయ చూపలేదు.'

మానవులు న్యాయం అనుకునే భావం అంతా అందులో వుంది. మీరు మంచిగా ఉండాలనుకుంటారు. కానీ మీకు ఎన్నో వైపరీత్యాలు ఎదురవుతాయి. మీరు ప్రేమించేవన్నీ మీకు దూరం అవుతాయి. మీరు పొందిన ఆనందాలన్నీ మీ నుండి దూరం అవుతాయి. మీరు ప్రేమించినవారంతా మిమ్మల్ని వదిలి వెళ్ళిపోతారు. నిజంగా మంచిగా ఉండాలని ప్రయత్నించటం, తాపత్రయ పడటం వలన ప్రయోజనంలేదు. మీరు మీ హేతువును ఎక్కువ దూరం అనుసరిస్తే హఠాత్తుగా మీరొక మలుపు దగ్గరికి వస్తారు. అంటే స్వార్థపరమైన ప్రయోజనాల కోసం యోగం చెయ్యా లనుకున్నారు. మీ స్వార్థచింతనతో మంచిగా ఉండాలనుకున్నారు. మీ పరిస్థితి మెరుగుపడుతుందని మీ జ్ఞానానికి గుర్తింపు లభిస్తుందని అనుకున్నారు. అలా జరగలేదు మంచిది. ఈ తిరస్కారమే మీకు యివ్వవలసిన ఉత్తమ పాఠం. మీ హృదయంలో ఆకాంక్ష వెనుక కోరిక ఉన్నంత కాలం మీరు భగవంతుడితో బేరాలాడుతూ ఉంటారు. మీరు షరతులులేని మీలోని నిజమైన చైతన్యంలోకి మేల్కొనేవరకూ పరిస్థితులు మిమ్మల్ని దెబ్బతీస్తూనే ఉంటాయి. అంతే.

CWM 4:101-02 *అనువాదం: డా. ఆర్. సరోజా ప్రసాదు (9704198298)*

క్రియాత్మక కార్యకలాపాలలో చైతన్యానని ఉన్నతంగా ఉంచటం

నీవు అత్యంత చురుకైన కార్యకలాపంలో తల మునకలై ఉండవచ్చు. ఉదాహరణకు, ఎంతగానో కదలిలకు ఆవశ్యకమైన బాస్కెట్ బాల్ ఆటను ఆడుతున్నప్పుడు, కూడా అంతరంగ ధ్యాన వైఖరిని, దైవం మీద ఏకాగ్రతను నీవు వదలిపెట్టవు. అది నీవు పొందిన తరువాత, నీవు చేస్తున్నదాని లక్షణం మొత్తం మారిపోవడాన్ని గమనిస్తావు. దానిని చాలా బాగా చేయడమే కాకుండా, నీవు దానిని చాలా మటుకు ఎదురుచూడని బలంతో చేస్తావు. అదే సమయంలో నీ చైతన్యాన్ని ఎంత ఉన్నతంగా, ఎంత పవిత్రంగా ఉంచుతావంటే, ఇక ఎంతమాత్రమూ ఏదీ నిన్ను స్పృశించదు.

ఇది ఎంత దూరం వెళ్తుందంటే, ఒక వేళ ఆకస్మికంగా ప్రమాదం సంభవించినా, అది నీకు హాని కలిగించదు. సహజంగానే ఇది శిఖరాగ్రం, కాని ఒకరు ఆకాంక్షించ గలిగింది ఈ శిఖరాగ్రాన్నే. తప్పకుండా పూర్తిగా ఎవ్వరూ అటువైపు రాని ఒక ప్రశాంతమైన ధ్యానం చేయటం కోసం, వీలైనటువంటి ఒక సాంప్రదాయక భంగిమలో, చాలా మటుకు నిశ్చలస్థితిలో, ఒక మూల కూర్చోవాలనే చాలా సర్వ సామాన్యంగా నమ్మే తప్పుడు అభిప్రాయంలో మటుకు నీవు పడిపోవద్దు. అది నిజం కాదు. ఆవ శ్యకమైనదల్లా అన్ని పరిస్థితులలోను ధ్యానం చేయడంలో విజయం సాధించడం, నేను 'ధ్యానం చేయడం' అంటున్నాను, అంతే కాని నీ తలను ఖాళీ చేయడం మ టుకు కాదు, దానికి బదులుగా దైవం మీద చింతనలో నిన్ను నీవు ఏకాగ్రంగా ఉంచుకోవడం. ఈ చింతనను నీలో ఉంచుకొంటే, నీవు చేసేదాని లక్షణమంతా మారిపోతుంది — అది కనపడే మార్పు కాదు, కనపడటానికి అది అదే విధంగా ఉంటుంది; కాని దాని లక్షణంలో తేడా ఉంటుంది. జీవితం తన తీరును మార్చుకుం టుంది., నీవు ఇతఃపూర్వం ఉన్నదానికంటే వేరుగా, ఒక శాంతితో, ఒక నిశ్చయంతో, ఒక అంతరంగ ప్రశాంతతతో, ఒక మార్పులేని శక్తితో, ఏదో ఎన్నటికీ వెనకకు తగ్గనిదానితో అనుభూతిని పొందుతావు.

ఆ స్థితిలో నీకు హాని కలిగించటం కష్టం — శక్తులు ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాయి, ఈ ప్రపంచం అటువంటి హానికారక శక్తులతో పూర్తిగా నిండిపోయి ఉంది. అవి ప్రతి ఒక్కదానిని తలకిందులు చేయాలని చూస్తుంటాయి.... కాని అవి చాలా తక్కువ పరిమాణంలో సఫలీకృతమౌతాయి. కేవలం నిన్ను నూతన పురోభివృ ద్ధికి బలవంతం చేయటానికి ఎంత ఆవశ్యకమో అంతే పరిమాణంలో మాత్రమే నీకు హాని చేస్తాయి. నీవు జీవితంలో దెబ్బతిన్న ప్రతిసారి నీకు నీవుతక్షణం చెప్పుకో, "ఆహా! నేను పురోభివృద్ధి కాంచవలసి ఉంది," అప్పుడు ఆ దెబ్బ ఆశీర్వాదమౌతుంది. నీ తలను మోకాళ్ళ మధ్య ఉంచుకోవడానికి మారుగా, నీవు సంతోషంతో తల పైకెత్తి చెప్తావు, "నేను నేర్చుకోవాల్సింది ఏమిటి? నేను తెలుసుకోవా లనుకుంటు న్నాను. నేను మార్చుకోవాల్సింది ఏమిటి? నేను తెలుసుకోవా లనుకుంటున్నాను".

ఇది నీవు చేయవలసినది.

CWM 4:121-22

చైతన్యాన్ని విస్తృతపరచటం

ఒకరు తప్పక చేయగలిగినట్లైతే, తమ చైతన్యాన్ని విస్తృతపరచుకోవాలి.

నాకు ఒకతను తెలుసు, అతడు తన చైతన్యాన్ని విస్తృతపరచుకోవా లనుకుంటున్నాడు. అతడు దానికొక విధానాన్ని కనుగొన్నాడు. అది ఏమిటంటే, రాత్రిపూట ఆరుబయట వెల్లకిలా పడుకుని, నక్షత్రాలను చూస్తూ, వాటితో తనకు తాను తాదాత్మ్యం చెంది, అపారమైన విశ్వం అగాధాల్లోకి వెళ్ళిపోవడం, పూర్తిగా మొత్తం ఇంద్రియబంధాన్నుంచి, భూ విషయక్రమం నుంచి, దాని అల్ప విషయాలనుంచి విడిపోవడం — విశ్వమంత విశాలమని అనలేము, ఎందువల్లనంటే మనం దానిలో కేవలం రవంతనే చూస్తాం, నక్షత్రా లన్నింటితో కూడిన ఆకాశమంత విశాలతకు మాత్రమే. తెలిసింది కదా, ఆ విధంగా, తాత్కాలికంగా ఆ సమయానికి అల్పమైన అపరిశుద్ధతలు పడిపోతాయి. అప్పుడు ఒకరు విషయాలను చాలా బృహత్తరంగా అవగాహన చేసుకుంటారు. అది ఒక మంచి అభ్యాసం. రెండూ మంచి అభ్యాసాలే.

CWM 5;151-52

ఏకాగ్రత ద్వారా తాదాత్మ్యత

నేను పారిస్‌లో ఉన్నప్పుడు అనేక ప్రదేశాలకు, ఎక్కడైతే అనేక రకాలైన మనుషులు, అన్ని రకాలుగా అన్వేషణలు కొనసాగించేవారు, ఆధ్యాత్మికులు (ఆధ్యాత్మికులమని అనుకునేవాళ్ళు), తాంత్రిక అన్వేషకులు మొదలగువారు ఒకచోట చేరుతుంటారో అక్కడికల్లా వెళ్తూ ఉండేదాన్ని. ఒకసారి నాకు ఒక యువతిని కలవడానికి స్వీడన్ దేశీయురాలనుకుంటాను) అహ్వానం వచ్చింది. ఆమె జ్ఞానంకోసం ఒక పద్ధతిని కనిపెట్టింది. నేర్చుకోవడానికి అది కచ్చితంగా ఒక పద్ధతి. అందువలన, ఆమె మాకు దానిని వివరించి చెప్పింది. మేము ముగ్గురం లేదంటే నలుగురు (ఆమె ఫ్రెంచి భాష అంత బాగా లేదు, కాని ఆమె చెప్పేదానిని గురించిన పూర్తి అవగాహనతో ఉంది!) ఆమె చెప్పింది, "పద్ధతి ఇది, మీరు ఒక వస్తువును గాని రేఖా చిత్రాన్ని గాని తీసుకోండి — అది ఏమంత ముఖ్యమైన విషయం కాదు — మీకు ఏది అనుకూలమో దానిని తీసుకోండి. ఉదాహరణకు, నేను మీ కోసం ఒక రేఖాచిత్రాన్ని గీస్తాను. (ఆమె దగ్గర ఒక నల్లబల్ల ఉంది) ఆమె ఒక విధంగా పాక్షికమైన

ఒక రేఖాకృతిని గీసింది. "ఇప్పుడు మీరు ఆ రేఖాకృతి ముందు కూర్చుని,మొత్తం మీ దృష్టినంతా దానిమీదే పెట్టి ఏకాగ్రత వహించండి — అక్కడ ఉన్న ఆ రేఖాకృతి మీదే.

మీరు ఏకాగ్రతతో మీ చైతన్యంలో — అదితప్ప — మరేదీ ప్రవేశించడానికి అనుమతించకుండా ఉండండి. మీ కళ్ళు ఆ చిత్తరువు మీదనే స్థిరంగా నిలపండి, కదలనివ్వద్దు. మీరు ఆ చిత్తరువు ద్వారా సమ్మోహితులైనట్లుగా అయిపోయింది. మీరు చూడండి, చూడండి, చూస్తూనే ఉండండి ... అది ఎంతకాలం తీసుకుంటుందో ఎక్కువో, తక్కువో నాకు తెలియదు. కాని అలవాటుపడిన వారికి అది చాలా త్వరగా అయిపోతుంది. మీరు చూస్తూనే ఉండండి, అలా చూడగా, చూడగా మీరు చూస్తున్నటువంటి ఆ రేఖాకృతిగా అయిపోతారు. ఇక ఎంతమాత్రము ఈ ప్రపంచంలో అది తప్ప మరేదీ లేనట్లుగా, అప్పుడు హఠాత్తుగా మీరు ఆవలివైపుకు వెళ్ళిపోతారు. ఆ విధంగా ఆవలివైపుకు వెళ్ళిపోయిన తర్వాత మీరు ఒక కొత్త చైతన్యంలోకి ప్రవేశిస్తారు. తెలిసిందికదా."

CWM 5;18-19

ఇతరులను అర్థం చేసుకోవడం

తనకు తాను ఏ విధంగా తాదాత్మ్యత చెందాలనేదానికి ఇది అద్భుతమైన పద్ధతి.

ఉదాహరణకు, నీవు ఒకరితో ఉన్నావనుకుందాం. ఆవ్యక్తి నీకు ఏదో చెప్తాడు. నీవు దానికి వ్యతిరేకంగా మాట్లాడతావు. (ఇది సర్వ సాధారణంగా జరుగుతుంది, కేవలం వ్యతిరేకించాలనే ధోరణితో)

సహజంగానే, నీవు ఎన్నటికీ చర్చనీయాంశాన్ని ప్రస్తావనకు రానివ్వవు. పోట్లాడటం తప్ప, నీవు దుష్టబుద్ధికలవాడవైతే. కాని అలా చేయటానికి బదులుగా, నీ భావాలలో లేదా నీ సొంత మాటలలో నీవు బందీ అయిపోయి ఉండి పోవటానికి బదులుగా, నీకు నీవు ఈ విధంగా చెప్పుకుంటే, "కొంచెం ఆగు, అతడు ఆ విధంగా నాతో ఎందుకు చెప్పాడో, ఆ విషయాన్ని నేను ప్రయత్నించి చూడబోతున్నాను. అవును అతడు నాతో ఎందుకు అలా అన్నాడు." నీవు అక్కడే స్థిరంగా ఉండు, అదేవిధంగా ప్రయత్నిస్తూ వుండు. అవతల వ్యక్తి మాట్లాడుతూనే ఉంటాడు, అవును కదా? —

అతడు ఎంతో సంతోషంగా కూడా ఉంటాడు. కారణం నీవు అతడిని ఇక ఎంతమాత్రం ఖండించవు. అతడు ధారాళంగా మాట్లాడేస్తాడు. ఖచ్చితంగా నిన్ను ఒప్పించేశానని అనుకుంటాడు. అప్పుడు నీవు ఎక్కువెక్కువగా అతడు చెప్పేదానిమీద, క్రమక్రమంగా అతని మాటలద్వారా, అతడి మనస్సులోకి ప్రవేశించే అనుభూతితో, ఏకాగ్రతవహించు. నీవు అతని తలలోకి ప్రవేశించిన తరువాత, హఠాత్తుగా నీవు అతడు ఆలోచించే విధానంలోకి వెళ్ళిపోతావు. తరువాత ఒక్కసారి ఊహించుకో, అతడు నీతో ఆ విధంగా ఎందుకు మాట్లాడుతున్నాడో నీకు అర్థమౌతుంది! ఆ తరువాత నీకు బాగా చురుకైన మేధస్సు ఉంటే ఇప్పుడు నీకు అర్థమైన దానినీ, ఇతః పూర్వం నీకు తెలిసిన దానిని పక్కపక్కన పెట్టే, నీకు ఆ రెండు కలిసిపోయి ఉంటాయి. అప్పుడు నీవు ఆ విషయంలో నిజమైన పురోగతిని సాధించావు. ఇదే ఒకరి ఆలోచనను విస్తృతపరచుకోవడానికి అత్యున్నతమైన పద్ధతి.

నీవు ఒక వాదనను మొదలుపెట్టినట్లైతే, తక్షణమే, వెంటనే ప్రశాంతంగా ఉండు, తప్పకుండా నీవు ప్రశాంతంగా ఉండాలి, ఏమీ మాట్లాడవద్దు. అప్పుడు నీవు అవతల వ్యక్తి విషయాన్ని ఏ విధంగా చూస్తున్నాడో అదేవిధంగా నీవూ చూడటానికి ప్రయత్నం చేయి— అదే, నీ సొంతవిధానంలో నీవు చూసేదానిని మరచిపోనివ్వదు., ఎంతమాత్రం చేయదు. కాని నీవు రెండింటినీ కలిపి పక్కపక్కన ఉంచగలుగుతావు. ఆ విధంగా చేసినపుడు నీవు నిజంగా పురోగమించినట్లే, అదే నిజమైన పురోగతి.

CWM 5;219 *అనువాదం: డా. త్రుపురారిభట్ల ప్రసన్నకృష్ణ (8639106913)*

కలిసి పనిచేయటం

ప్రతిదాని విషయంలో అది ఒకటే. ఇతరులతో కలిసి నీవు పనిచేసే పనులన్నింటితో నీవు, ఏకీభవించకపోయినా, దానిని ఒక దివ్యకృపగా పురోగమనానికి నీ కివ్వబడిన ఒక అద్భుతమైన అవకాశంగా భావించు. అది సరళమైనదికూడా. ఈ వైపు ఉండడానికి బదులు, నీవు ఇంకోవైపు వుంటావు; చూసుకోవడానికి బదులు ఇంకో వ్యక్తిలో ప్రవేశించి నీవు నీవంక చూస్తావు. దానికి తగినంత ఊహాశక్తి నీకు వుండాలి. నీ ఆలోచనలమీద, నీ చలనాల మీద కొంచెం ఎక్కువ నియంత్రణను కలిగి వుండాలి. అది అంత కష్టం కాదు. కొంచెం ప్రయత్నించిన పిదప చాలా సులభమైనదిగా కనుగొంటావు.

కేవలం చూసి, మానసికప్రయత్నం చేసి " ఇది ఇలా ఎందుకు వుంది? అతడు

అలా ఎందుకు చేశాడు? అతను అలా ఎందుకు అన్నాడు?" అని నీకు నువ్వు చెప్పుకోవటం కాదు: అలా నువ్వు ఎప్పటికీ ఏ ముగింపుకు చేరవు. అర్థం చేసుకోలేవు. అన్ని రకాల వివరణలను ఊహిస్తావు. అవి విలువలేనివి, అవి నీకేమీ తెలుపలేవు. కేవలం:" ఆ వ్యక్తి మూఢమతి లేదా దుష్టుడు" అని నీకు నువ్వు చెప్పుకుంటావు — విషయాలు అంతకన్నా ఎక్కడికీ తీసుకెళ్ళవు. ఇంకోవైపు నీవు ఆ చిన్న ఆలోచనే చేయకుండా, అతడిని నీవు పూర్తిగా అన్యవస్తువుగా పరిగణించే బదులు, అతని అంతరంగంలోకి ప్రవేశించే ప్రయత్నం చేయి. అంతరంలోకి ప్రవేశించు, నీ ముందున్న ఆ చిన్న తలలోనికి ప్రవేశించు. అప్పుడు హఠాత్తుగా నిన్ను నువ్వు ఇంకోవైపు నుంచి కనుగొంటావు, నీవంక నువ్వు చూసుకో. అతడు ఏం చెబుతున్నాడో, దానిని బాగా అర్థం చేసుకో- అంతా స్పష్టమవుతుంది. ఎందుకు, ఎలా, దాని కారణము, మొత్తం విషయానికి వెనుకనున్న భావన..... ఇది నీకు రోజులో వందసార్లు చేయడానికి అవకాశమున్న ప్రయోగం. మొదట్లో అంత గొప్పగా విజయవంతం కాలేవు, కానీ దానిని కొనసాగిస్తే, శ్లాఘ్యతరమైన విజయంతో ముగిస్తావు. దీనితో జీవితం మీద శ్రద్ధ ఇంకా పెరుగుతుంది. అదనంగా ఇది నీకు నిజమైన పురోభివృద్ధిని సాధించిపెట్టే కార్యం. ఎందుకంటే నీకు నువ్వు తక్కగా కొంచెం సురక్షితంగా మూసుకుపోయి, ప్రతిదానినీ ఢీకొనడంనుండి బయటకు వచ్చేట్లు చేస్తుంది. దీపంబుడ్డిని ఢీకొట్టే శలభాన్నిచూడలేదా....? ప్రతి ఒక్కరి చైతన్యం అలాగే వుంటుంది. అన్ని విషయాలు దానికి పరాయి గనుక అది ఇక్కడ తడుతూ, అక్కడ తడుతూ ముందుకు పోతుంది. కానీ ఇలా మళ్ళీ మళ్ళీ తట్టే బదులు వ్యక్తి అంతరంలోకి ప్రవేశిస్తే అది అతడి జీవితంలో ఒక భాగమవుతుంది. ఎవరైనా తనని తాను విస్తారం చేసుకోవాలి. స్వేచ్ఛగా శ్వసించాలి. అంతరంలో వివరించడానికి తగినంత స్థలముంచుకోవాలి. అప్పుడు దేనికీ విరుద్ధంగా విమర్శించడం వుండదు. ప్రవేశించడము, చొచ్చుకొనిపోవడము, అర్థం చేసుకోవడము వుంటుంది. అలాగే ఒక వ్యక్తి ఒకే సమయంలో వివిధ ప్రాంతాలలో జీవిస్తాడు. ఇది ఎంతో ఆసక్తిని కలిగించేది. దీనిని ఎవరైనా అప్రయత్నంగానే చేస్తారు.

CWM 5:220

చైతన్యాన్ని విశాలం చేయటం

కొంత విశాలమైన దానితో నిన్ను నువ్వు మమేకం చేసుకోవడం సులభమైన మార్గం. ఉదాహరణకు, నువ్వు ఒక పూర్తి సంకుచితమైన, పరిమిత ఆలోచనలో, సంకల్పంలో, చైతన్యంలో మూసుకుపోయావని భావించినపుడు ఒక పరిమిత ఆలోచనకులోనై పోయానని భావిస్తే అప్పుడు ఎంతో విశాలమైనదానిని గురించి ఆలోచించడం మొదలుపెడితే, ఉదాహరణకు ఒక మహాసాగరంలో నీటి లోతు గురించి, యధార్థంగా నువ్వు ఈ సాగరం గురించి, అది ఎంతదూరం, అన్ని దిశలలో విస్తరించుకొని వున్నది అన్నదాని గురించి ఆలోచించగలిగితే ఇలా (శ్రీమాత తన హస్తాలను విస్తరిస్తారు), నీతో పోల్చుకుని, ఎంతో దూరంగా, నువ్వు ఆవలి తీరాన్ని చూడలేనంత దూరంగా, దాని అంతాన్ని ఎక్కడా చేరలేనంతగా, వెనుక కాదు, ముందుకాదు, కుడి ఎడమ వైపులకు కాదు,... అది ఎంతో విశాలమైనది.... దీని గురించి నువ్వు ఆలోచించినపుడు ఆ సముద్రం మీద నువ్వు తేలియాడుతున్నట్లుగా అనుభూతి చెందుతావు. అక్కడ పరిమితులు లేవు..... ఇది చాలా సులభం. అప్పుడు నీ చైతన్యాన్ని కొంత విస్తరించగలుగుతావు.

ఉదాహరణకు కొంతమంది ఆకాశం వంక చూడటం మొదలుపెడతారు. అప్పుడు వాళ్ళు ఆ నక్షత్రాలన్నింటికీ మధ్యన వున్న ఖాళీ స్థలాలగురించి ఊహిస్తారు... అటువంటి అనంత ఖాళీ స్థలాలలో భూమి ఒక అత్యల్ప అంశం. అందువలన ఆకాశం వంక చూసి గ్రహాల మధ్యన వున్న ఈ అనంతమైన ఖాళీస్థలాల్లో తేలియాడుతున్నట్లుగా అనుభూతి చెందుతావు. అలాగే నువ్వు ఇంకా ఇంకా దూరమెళ్ళడానికి విస్తారంగా వృద్ధి చెందుతావు. కొంతమంది దీనిలో విజయం సాధిస్తారు. భూమిమీద వున్న అన్ని వస్తువులతో నిన్ను నువ్వు మమేకం చేసుకోవడానికి ఒక మార్గం కూడా వుంది. ఉదాహరణకు దేని గురించైనా నీకు అల్ప సంకుచిత దృష్టి వున్నప్పుడు, ఇతరుల దృష్టి దృక్పథాలచేత గాయపడితే, నీ చైతన్యాన్ని మార్చడంతో ప్రారంభించాలి. ఇతరులలో నీ చేతనను వుంచడానికి ప్రయత్నించు, క్రమేణా ఇతరుల గురించి అన్ని విభిన్న మార్గాలలో ఆలోచించడంతో ఏకమవడానికి ప్రయత్నించు. ఇది కొంచెం ఎక్కువ ప్రమాదకరమైనది..... నేను ఎలా చెప్పాలి? ఎందుకంటే ఇతరుల ఆలోచనలతో సంకల్పంతో, తాదాత్మ్యం చెందడం అంటే బుద్ధిహీనతల,

చెడుసంకల్పాల రాశితో నిన్ను నువ్వుమమేకం చేసుకోవడం అవుతుంది. ఇది అంత మంచివి కాని ఫలితాలను తీసుకురావచ్చు. అయినప్పటికీ కొంతమంది ఇంకా సులభంగా నిర్వర్తిస్తారు. ఉదాహరణకు వారు ఎవరితోనైనా యేకీభవించనపుడు వారి చైతన్యాన్ని విస్తారం చేసుకోవడానికి బదులు ఇతరుల స్థానంలో తనను తాను వుంచుకుని విషయాన్ని తమ స్వంత దృక్పథంనుండి కాకుండా ఇతరుల దృక్పథం నుండి చూస్తారు. ఇది చైతన్యాన్ని విస్తారం చేస్తుంది, నేను చెప్పిన మొదటి మార్గాలంత అమాయకమైనది కాకపోయినా ఇది పనిచేస్తుంది.

CWM 6;345 — *సునీత శేఖర్ (9395327337)*

చైతన్యాన్ని విస్తృతపరిచే మేధాపరమైన దారులు

చైతన్యాన్ని విస్తృతపరిచేందుకు మేధోపరమైన అనేక దారు లున్నాయి. వీట న్నింటిని నా పుస్తకంలో వివరించాను. ఒకవేళ, నీవు ఏ విషయంలో నయినా విసుగు చెందినపుడు కానీ, ఏ విషయమైన నీకు బాధాకరంగా అనిపించినపుడుకాని లేదా చాలా అసహ్యకరంగా అనిపించినపుడు కానీ నీవు అనంతమైన కాలంపైన, అఖండమైన ఆకాశం పైన ఆలోచనలను మళ్ళించడం మొదలెట్టితే, గడచిపోయినదాని గురించి, ఆ తర్వాత రాబోయేదాని గురించి నీవు ఆలోచించిచగలిగితే, అనంతకాలంలోని ఈ క్షణం నిజానికి ఒక నిశ్వాసలా అనిపించి, అది ఒక ఆప్తకాలపు అనుభవమని, దీనిని గురించి బాధపడటం అనేది నిష్ప్రయోజనమనీ, అది కాలాతీతమైనదని అని పించినపుడు ఇక దాని గురించి తెలుసుకొనే సమయము కూడా వుండదు. అప్పుడిక దానికొక స్థానం కాని, ప్రాముఖ్యత కాని వుండదు. ఎందుకంటే అనంతకాల గమనంలో క్షణమాత్రపు కాలానికి విలువేముంది? ఒకరు దీనిని ఎలా నిభాయించాలో తెలుసుకో గలిగితే, ఎలా చెప్పాలి?... ఊహించు, ఈ చిన్న ప్రపంచంలో నున్న అల్పమానవుడు, క్షణభంగురమైన ఈ చైతన్యస్థితి, ఏదయితే నిన్ను బాధపెడ్తుందో, లేదా కేవలం ఈ క్షణం, నీ మొత్తం ఉనికిలోని క్షణం — నువ్వింతకు మునుపు ఎన్నో అయి వున్నావు, రాబోయే కాలంలో కూడా అనేకమై వుంటావు. ఇప్పుడేదయితే నిన్ను ప్రభావితం చేస్తుందో, బహుశా దాన్ని నీవో పది సం. ల కాలంలో పూర్తిగా మరచిపో తావు; ఒకవేళ గుర్తుంటే నువ్విలా అనుకొంటావు, “అతి చిన్న విషయానికి నేనెందుకు అంత ప్రాముఖ్యత నిచ్చానో” అని... దానినే నీవు ముందుగానే తెలుసుకొనుంటే,

నువ్వీ అనంతకాల పరిభ్రమణంలోని లిప్తమాత్రమైనవాడవని, అసలు అనంతకాలంలో అంత మాత్రం కూడా కాదు, గమనించ వీలుగాని అణుమాత్రమైనదని అర్థమౌతుంది. సమస్త సృష్టి ఇంతకు ముందు, వికసించిందని, ఇంకా భవిష్యత్తులో అనిశ్చితంగా వికసిస్తుందని గ్రహించగలిగితే, నీకేదయితే జరిగిందో దానికెంత అనవసర ప్రాముఖ్యత, ఎంత తెలివితక్కువగా యిచ్చావో నీకే అకస్మాత్తుగా ఎరుక కలుగుతుంది.... నిజంగా నువ్విలా అనుకొంటావు — ఒకరు వారి జీవితానికి, స్వయంగా తమకు, తమ కేమవుతుందో అన్నదానికి అంతటి ప్రాముఖ్యత నివ్వటం ఎంత అసంబద్ధమని అనుకొంటావు. మూడు నిమిషాల వ్యవధిలో, నువ్విది సక్రమంగా చేయగలిగితే, అసంతృప్తంతా తుడిచిపెట్టుకుపోతుంది. నిన్ను అతిగా బాధించకుండా తుడిచిపెట్టుకొనిపోతుంది. కేవలం ఇలాంటి ఏకాగ్రత, అనంతంలో, శాశ్వతంలో నిలుపుకోవడంతో, శుచిర్భూతులై బయటపడతారు, అన్ని బంధనాల నుంచి విముక్తి పొందుతారు — నేను చెబుతున్నాను, అత్యంత తీవ్రమైన విషాదాలనుంచి కూడా.... ఈ విధంగా అన్నీ తొలగిపోతాయి. ఎవరైతే దానిని సక్రమంగా ఎలా చెయ్యాలో తెలుసు కొంటారో వాళ్ళకి. అది నీలోని ఈ క్షణమాత్రపు అహంకారాన్ని సైతం వెంటనే తీసేస్తుంది.
CWM 6:345-46

విశ్వచైతన్యాన్ని అభివృద్ధి చేసుకోవడం

విశ్వచైతన్యమంటే, నేను అందరికన్న వేరైనవాడనని, పూర్తిగా విడిగా వున్నానని, ఒంటరి జీవినని, అందరికన్న భిన్న మైనవాడి నని అనుకొనే బదులు, తాను అపారమైన మొత్తంలో ఒక భాగాన్ని మాత్రమేనని, అందరియొక్క కదలికలను, ప్రతిస్పందనలను స్వీకరిస్తూ తనయొక్క చైతన్య స్పందనలను ఇతరులకు పంపుతూ ఉండటం. తనలో తాను ఒక ఆలిచిప్పలో ముడుచుకొని, మిగతావాటితో తనకు సంబంధం లేకుండా వున్నట్లు భావించ నివ్వనిది. శక్తులు ఒకరి నుండి, మరొకరికి ప్రవహిస్తుంటాయి, ఒకరిని ఒక చోట, మరొకరిని, మరో చోట స్పృశిస్తూ సాగుతాయి — ఇవి చాలా సంక్లిష్టంగా, బహుళంగా వుండి, ఎక్కడ మొదలయ్యి, ఎక్కడ ముగుస్తాయో చెప్ప లేము.... అపారమైన మొత్తం అంతా దానిలోనే అది తిరుగుతున్నట్లుగా, అది ఒక విశ్వచైతన్య మన్నట్లుగా నుంటుంది. కాబట్టి అన్నిటికన్న ముందుగా, నీవు ఆ అపారమైన విశ్వంలో కేవలం ఒక బిందువునని, నువ్వు విడిగా లేవని; దానిలో

కలిసే వున్నవాడివని తెలుసుకోవాలి. అప్పుడు నిన్ను నీవు పరిశీలించడం ప్రారంభిం చాలి, నిన్ను నీవు గమనించాలి, అప్పుడు బయటనుంచి వచ్చే ఆ స్పందనలన్నీ నీ గుండా ప్రవహిస్తున్నాయని, నీ నుంచి పుట్టడం లేదని — వాటిని నువ్వు తీసుకొని ప్రకటిస్తా వన్నది నీకు తెలిసే అవకాశం తక్షణమే లభిస్తుంది. అలా నెమ్మదిగా, నిన్ను నీవు అర్థం చేసుకోవడం, గమనించడం, పరిశీలించడం ద్వారా నీకు అపరిమిత మైనదానిని గురించి అర్థమౌతుంది. ఈ విధంగా నువ్వు విశ్వచైతన్యాన్ని పొందగలవు.
CWM 6:419

చైతన్యం వెనక్కు మళ్ళడం

ఒక క్షణముంది — ఎందుకంటే ఈ ప్రశ్న అంతకంతకు ఉధృతమై, అత్యంత తీవ్రమయి... విషయాలు విచిత్రమైనవి అనగా అవి నిజం కావు అనే భావన నీలో కలిగినప్పుడు నీ గురించి నీకే సంవేదన కలిగే అది కొత్తగా, అవాస్తవమైనదిగా అనుభూతి కలిగే క్షణం ఒకటి నీకు తటస్థిస్తుంది,. ఇంకొక ప్రశ్న పునరావృతమవుతూ వుంటుంది; "మరపుడు నీ స్వీయస్థితి ఏమిటి?" అని. ఆ ప్రశ్న ఎంత తీవ్రమైన ఏకాగ్రతతో వస్తుందంటే, హఠాత్తుగా తిరోగమనం మొదలౌతుంది. అప్పుడు, ఈ వైపు వుండవలసిన వాడవు ఆ వైపు వుంటావు. నువ్వెపుడయితే ఆవలవైపు వుంటావో అప్పుడు ప్రతి ఒక్కటి సులభమౌతుంది; నీవు అర్థం చేసుకొంటావు, నీవు తెలుసుకొంటావు, నీవు జీవిస్తావు, ఇక అతి స్పష్టంగా మిగతావాటి అసత్యతను చూస్తావు, ఇది చాలు.

ఒక మాట, దీని కోసం ఎవరయినా రోజులు, నెలలు, సం.లు వందల సం.లులేదా జీవితాల పర్యంతం ఎదురుచూడాలేమో! కాని ఒకరు తమ అభిలాషను తీవ్రతరం చేస్తే అప్పుడా క్షణ మొస్తుంది, ఈ ఒత్తిడి ఎంత తీవ్రమవుతుందంటే, ఆ ప్రశ్నయొక్క తీవ్రత ఎంత బలపడుతుందంటే, ఏదో చైతన్యంలో వెనుతిరుగుతుంది. దీనిని ఎవరైనా అనుభూతి చెందుతారు; ఒకరు ఇక్కడ వుండటానికి బదుు అక్కడ వుంటారు, బయటనుండి చూడడానికి బదులు. తనలోకి తాను చూసుకోవడం బదులు వారు స్వయంగా తమలోకి ప్రవేశిస్తారు. ఆ క్షణంలో అంతా పూర్తిగా మారిపోతుంది, సత్యమైనదిగా, సహజమైనదిగా, సాధారణమైనదిగా, వాస్తవమైనదిగా, స్పర్శనీయమైన దిగా అనిపిస్తుందంతా. అది అతనికి వింతగా విపరీతంగా, అసత్యంగా, అసంబద్ధంగా,

అనిపించవచ్చు: కానీ ఎవరయినా ఒకరు, పరమ సత్యమైనదానిని, నిత్య సౌందర్యమైన దానిని చూస్తారు. వారిక దానిని పోగొట్టుకోరు.

ఒకసారి ఆ తిరోగమనం చోటు చేసుకొంటే, నువ్వొక బాహ్యచైతన్యంలోకి జారిపోవచ్చు, జీవితంలోని సాధారణమైన విషయాలలో సంబంధం తెంచుకోవు, కానీ అదక్కడే వుండిపోతుంది, మరెప్పటికి ముందుకు సాగదు. నువ్వు ఇతరులలో వ్యవహరించినప్పుడు వాళ్ళ అజ్ఞానం, అంధత్వంలోకి పడిపోవచచ్చు. కానీ ఎల్లప్పుడూ ఒకటి వుంటుంది, నీలో సజీవమై, నీలోనే నిలబడేది. అది ఎప్పటికి వదలదు. అది ఎక్కడ పరిసమాప్తమౌతుందో అక్కడికి చొచ్చుకుపోయే వరకు, ఎక్కడైతే గుడ్డితనం శాశ్వతంగా అంతరిస్తుందో అక్కడి వరకు. ఇది చాలా యధార్థమైన అనుభవం, నిజమైనదానికన్న నిజమైనది, నీ తల మీద పడ్డ దెబ్బకన్న నిజమైనది, అన్నిటికన్న నిజమైనది ఏదయినా వుంటే అదే ఇది.

CWM 7;194 *అనువాదం: తుమ్మల లక్ష్మి (9014239277)*

లోకాన్ని మార్చడానికి నిన్ను నీవు మార్చుకోవాలి

ఒకరు నిజ చేతనాస్థితిలోకి చేరినట్లయితే, ఒకరు తమ చేతనలో మార్పును తెచ్చినట్లయితే, వారికి సంబంధించి లోకం తనంతట తాను మారుతుందని అనడం కాల్పనికం కాదు, తీయని మాటలు చెప్పడం కాదు; కేవలం సాదృశ్యమైనది మాత్రమే కాదు లేక మనోగతమైన అభిప్రాయం మాత్రమే కాదు. అసలు జరిగేదేమి టనగా సాధారణ చేతనాస్థితిలో చూసేదానికి బదులు భిన్న మైన స్థితిలో చూస్తారు. సంబంధాలు వేరుగా నుంటాయి, కారణాలు వేరుగా నుంటాయి. ఫలితాలు వేరుగా నుంటాయి. కేవలం పైకి కనిపించేదానిని మాత్రమే చూడటానికి బదులు — అది ఉపరితల భాగం, దానిని కప్పివున్నది కరకు పొర, కాబట్టి దాని వెనుక ఏది దాగి ఉన్నదో దానిని చూడలేరు, పైదానిని మాత్రమే చూస్తారు, ఒకదానిని ఏది కదిలిస్తుందో, దాని ఉనికికి ఏది కారణమో దానిని సైతం గమనించలేరు — అంతా తారుమారుగా నుంటుంది. కృత్రిమమైనదిగా, అవాస్తవమైనదిగా, దాదాపు అస్తిత్వం కోల్పోయినదిగా కనిపించేది ఇదే. అందువలన ఒకరు విషయాలును ఈ రీతిగా గమనించినప్పుడు, అనగా అతి సహజంగా, ప్రయాసకు లోనుకాకుండా, ధ్యాసను నిలపడం, ఏకాగ్రత వహించడం అందరి శ్రమతో కూడిన ప్రయత్నాలు చేయకుండా, విషయాలను

కనుగొన ప్రయత్నిస్తే, వారి సాధారణమైన సహజదృష్టితో. అప్పుడు విషయాలను పూర్తిగా భిన్నమైన విధంగా అర్థం చేసుకుంటారు. అప్పుడు లోకం భిన్నంగా కనపించడం సహజమే కదా!

CWM 8:11-12

చైతన్యంలో మార్పు

అనుభవంతో నిజమని తెలియబడిన విషయాన్ని స్థిరంగా నిలుపుకోవా లనుకున్నట్లైతే ఒక అసాధారణ పరిణామం చోటు చేసుకోవడం ఆవశ్యక మనిపిస్తుంది.... అనుభవాలు కలుగుతాయి, చేతనతో సంపర్కంలోకి వస్తాయి. కొన్నిసార్లు మిరుమిట్లు కొలిపే వెలుగులను విరజిమ్ముతాయి, ఆపై మసకబారి మరుగున పడిపోతాయి. బాహ్యంగా ఆ సాధారణ చేతనలో పెద్ద మార్పు, పెద్ద వ్యత్యాసం కలిగినట్లనిపించడం. ఈ అసాధారణ పరిణామం అతి తరచుగా సంభవించవచ్చు, అనేక సంవత్సరాల పాటు దానంతట అది పునరావృతం అవుతుండవచ్చు. హఠాత్తుగా నీకొక విధమైన దైవికమగు జ్ఞానోదయం కలుగుతుంది, ఒక కాంతి ప్రసరణ వంటిది. నీవు అందుకోగలిగాననే భావన కలుగుతుంది. అటుపైన, నెమ్మదిగానో లేక అకస్మాత్తుగానో, అది నీ వెనుకకు దూరంగా తొలగిపోతున్నట్లనిపిస్తుంది. అదేమిటో తెలుసుకోవాలని ప్రయత్నిస్తావు కానీ నీలో పెద్ద మార్పు కనిపించదు.... ఇలాంటి అనుభవాలు భావి సూచక సందేశాలుగా లేక సత్ఫలితాలు సంభవిస్తాయనే ఆశకు ఆధారాలుగా అనిపించవచ్చు: “చూడు, ఇది జరుగుతుంది” లేక “మంచిది, విశ్వాసం కలిగి వుండు, ఇది ఆ విధంగా నుంటుంది”, అని చెప్పినట్లుంటుంది.

ఇలాంటి అనుభవాలు తరచుగా పునరావృతం కావచ్చు. పురోగతి కలిగిందనేది సుస్పష్టం కానీ అది అతి నెమ్మదిగా, కనిపించీ కనిపించనట్లుగా నుంటుంది.

అయితే, అప్పుడు హఠాత్తుగా — బహుశా ఒకరు తగినంతగా సంసిద్ధులై వున్న కారణంగానో బహుశా ఆ విధంగా జరగాలని అంతకు పూర్వమే నిర్ణయించబడినందువల్లనో అందుకు సమయం ఆసన్నమైన కారణంగానో ఆకస్మికంగా అలాంటి అనుభవం కలిగినప్పుడు, అస్తిత్వంలోని ఏ భాగమందు అది సంభవించిందో ఆ భాగమందు చైతన్యం పూర్తిగా వ్యతిరిక్త ఫలితాన్ని కలిగిస్తుంది. అది ఒక సుస్పష్టమైన వాస్తవికమైన అసాధారణ విషయం, ముందు వెనుక కావడం అనవచ్చు.

అప్పుడు అస్తిత్వంయొక్క ఇతర భాగాలతోను, బాహ్యప్రపంచంతోనూ చేతనకున్న సంబంధం పూర్తిగా మార్పుచెందినట్లుగా నుంటుంది. పూర్తిగా తారుమారైనట్లుగా నుంటుంది. ఆ వ్యతిరిక్తత తిరిగి అదే పూర్వ స్థానానికి చేరదు. చైతన్యం దాని పూర్వస్థితిని తిరిగి అందుకోదు — శ్రీఅరవిందులు దానిని పూర్వ ప్రాధాన్యతను తిరిగి పొందకపోవడం అని అంటారు. ఒక్కమారు గనుక ఇది అస్తిత్వం యొక్క ఏ భాగమందు చోటు చేసుకున్నా అస్తిత్వంలో ఆ భావం స్థిరపడుతుంది.

CWM 8;171-72

దివ్యచైతన్యం - రూపాంతరీకరణం

చేతన ఉన్నదా లేక చేతన లేదా అన్న వాస్తవాంశంపై సర్వమూ ఆధారపడి ఉంటుంది. కేవలం అత్యుత్తమమైన చేతనాస్థితిలో మాత్రమే నీవు నీ వైఖరియొక్క సమగ్ర చిత్రాన్ని అందుకోగలవు. కానీ ఏకత్వం దాని ఉనికిని కోల్పోకుండా నిలిచి వుంటుందనేది యథార్థం. నీవు ఆ విషయం గురించి వ్యతిరేక భావన కలిగి వున్నప్పటికీ నీవు ఏమీ చేయలేవు ఎందుకనగా అది ఒక దైవకార్యం, ఒక దివ్యసత్యం. నీలో దైవం గురించిన చేతన ఉన్నట్లయితే నీకు ఈ వాస్తవికతను గురించి ఎరుక కలుగుతుంది. నీలో దైవం గురించిన చేతన లేనట్లయితే, ఈ వాస్తవికత నిలిచేవుంటుంది కానీ నీకు దాని ఎరుక కలుగదు — అంతే. కాబట్టి ప్రతి విషయం ప్రత్యక్షప్రమాణమగు చైతన్యంపై ఆధారపడి ఉంటుంది. ఇంక ప్రపంచమే ఒక అస్పష్టమైన, బాధాతప్తమైన దైన్యస్థితిలో ఉంది — సర్వం, అదై వున్నదంతా అలా వుంది. అందుకు కారణం కేవలం దానికి దైవం గురించిన చేతన లేక పోవడమే. దైవంతో బంధాన్ని తెంచుకున్నందునే, దాని చేతన దైవంనుండి విడిపోయినందునే. అనగా, అది ఎరుకలేని స్థితికి దిగజారి పోయింది. ఎందుకనగా యథార్థమైన చేతన అనగా దివ్యచైతన్యం కలిగి ఉండటం. నీవు దివ్యచేతనతో తెగతెంపులు చేసుకుంటే నీవు పూర్తిగా ఎరుకలేని స్థితిలో పడిపోతావు కచ్చితంగా జరిగింది అదే. అందువలన ఉన్నదంతా అనగా ప్రపంచం ప్రస్తుతమున్న స్థితి, నీ చేతన ప్రస్తుతమున్నస్థితి విషయాలన్నీ ప్రస్తుతమున్న స్థితి, నీ చేతన వేరుపడడంతో కలిగిన ఫలితం, వెనువెంటనే చేతన మసకబారిన ఫలితం. వ్యక్తిగత చేతన దివ్యచేతననుండి వేరుపడిన క్షణంలో అది అచేతనా స్థితిలోకి ప్రవేశిస్తుంది. ఈ అచేతనాస్థితియే అన్ని దీనావస్థలకు మూలకారణం కానీ

ఉన్నదంతా దాని మూలంలో దైవికమైనదే. దివ్యమైన ఏకత్వ భావన ఒక యధార్థం. దానిని గురించి నీవేమీ చేయలేవు. నీ ఎరుకలేనితనాలు, నీ నిరాకరణాలు అన్నీ కలిసి దేనినీ మార్చలేవు — అది ఒక సత్యం. అది ఆ విధంగానే నుంటుంది.

ఇక ముగింపు ఇది. నిజమైన రూపాంతరం అనగా చైతన్యం రూపాంతరం చెందటం — మిగిలినదంతా తనంతట తానుగా అనుసరిస్తుంది.

CWM 8;77

స్థలకాలగతులలో చోటుచేసుకునే దివ్యచేతన యొక్క చక్ర భ్రమణమే ఈ ప్రపంచం. ఒక భావనలో అది దాని ధర్మం పురోగతి దాని గమ్యం. కదలికతోనే దానికి అస్తిత్వం కలుగుతుంది. కదలిక ఆగిపోవడంతో దాని అస్తిత్వం అంతమొందుతుంది.

ఏ విధంగానైతే సృష్టి యందలి ప్రతి వస్తువు వాస్తవానికి, సమస్త సృష్టియొక్క భిన్నమైన ప్రతిరూపంగాకనిపిస్తుందో ఆ విధంగానే ప్రతివ్యక్తి యొక్క అంతరాత్మ స్వయంగా తాను, ప్రపంచానికి సంబంధించి విశ్వచేతనా కేంద్రస్థానంనుండి సర్వమూ బ్రహ్మమయంగా కనిపిస్తుంది.

CWM ;17


*

ఒకడు తమలోతాము అంతర్ముఖంగా అన్వేషించుకోవచ్చు, జ్ఞప్తికి తెచ్చుకోవచ్చు, గమనించుకోవచ్చు. ఒకడు ఏమి జరుగుతున్నదో తప్పక గ్రహించాలి. దానిపై తప్పక శ్రద్ధ కనబరచాలి. అంతే, కొన్నిమార్లు ఒకరు ఒక ఉదారమైన చర్యను చూచినప్పుడు, ఏదో ఒక అసాధారణమైన విషయాన్ని విన్నప్పుడు, అంత రాత్మయొక్క గొప్పతనాన్ని గాని, ఔదార్యాన్నిగాని, వీరత్వాన్ని గాని, గమనించి నప్పుడు ఒక ప్రత్యేకమైన ప్రజ్ఞాపాటవాన్ని ప్రదర్శించిన వ్యక్తినిగాని, ఒక అసాధా రణమైన రీతిగా మనోరంజకంగా ఆచరించే వ్యక్తినిగాని కలిసినప్పుడు అక్కడ ఒక విధమైన అమితోత్సాహం లవేక మెచ్చుకోలు లేక కృతజ్ఞతాభావన అస్తిత్వంలో అకస్మాత్తుగా అంకురిస్తుంది. ఇతః పూర్వం తెలియని ఒక స్థితికి, ఒక వినూత్న చేతనా స్థితికి ఒక వెలుగుకు, ఒక ఉద్వేగభావనకు, ఒక ఆనందమయస్థితికి ద్వారాలను తెరుస్తుంది.

CWM 8; 404- 05 శ్రీమాత

అనువాదం : అందుగులపాటి కైలాసపతి (04024240489)

ప్రార్థన



అఖిల


అఖిల భారత పత్రిక

జూన్ 2019

సంపాదకీయం:

ప్రార్థన మతానికి సంబంధించినది, అధమమైనది అనే సామాన్య ధోరణి కొంతమంది మేధావులలో వుంది. ఏదేమైనప్పటికీ మానవజాతి ఆధ్యాత్మిక చరిత్రను ఒకసారి పరికిస్తే, ఆధ్యాత్మిక జీవనంలో ప్రార్థనలు ఒక విడదీయలేని భాగం అనేది స్పష్టమౌతుంది. ప్రార్థనల వెనుక మనసు యెన్నడూ గుర్తించలేని, హృదయం సత్వరమే గ్రహించగల ఒక మౌలిక కారణం, ఒక ప్రక్రియ, గంభీరమైన పర్యవసానాల ఒక మార్మికసత్యం వున్నాయి. ఆధ్యాత్మిక పరిణామంలో పూర్ణయోగంలో, మన యెదుగుదలలో ఒక భాగంగా, ప్రార్థనల విభిన్న పార్శ్వాలను మనం యీ సంచికలో చూద్దాం.

అనువాదం: కె.వి. రావు (9849929254)



భగవంతుడు దేనినీ నిరసించడు

ఆస్తికుడైన వ్యక్తి సాకార బ్రహ్మమును ఆరాధించువారిని, విగ్రహారాధన చేసేవారిని, అనేక దేవతలను పూజించేవారిని చిన్నచూపు చూస్తాడు. ఒక అద్వైతవాది సగుణాత్మక బ్రహ్మాన్ని కొలిచే ఆస్తికుల అజ్ఞానాన్ని శాంతిసహనాలతో తక్కువగానే చూస్తాడు, కాని మా కనిపిస్తుంది భగవంతుడు దేనినీ నిరసించడు అని. పరమాత్మ ఒక పసివాడి ప్రార్థనలోనూ, లేదా ఒక చిత్రపటంలో దైవానికి ఒక పుష్పాన్నో, పత్రాన్నో సమర్పించి నపుడు పొందే ఆనందం ఒక వేదాంతి ఆలోచనా శిఖరాల నుండి అనిర్వచనీయమైన, అజ్ఞేయమైన దానిలోనికి ఒక్క ఉదుటున దూకి, పైకెగసి అనంతమయిన జ్ఞానంలో విస్తరించినప్పటికీ ఒక పసివాడి హృదయాన్ని, ఒక దార్శనికుని సారూప్య సమర్థతను కలిగి వున్నపుడు పొందే ఆనందం ఒకే విధంగా వుంటుంది.

CWSA 1:573

ప్రార్థన అంటే ఏమిటి

ప్రార్థన హృదయం లోతుల నుండి పెల్లుబికి రావాలి

ప్రార్థన హృదయం లోతుల నుండి పెల్లుబికి రావాలి. శ్రీమాత చెప్పాలనుకున్న దానిని నువ్వు పూర్తిగా అర్థం చేసుకున్నావని నే ననుకోవటం లేదు. ముందుగా ప్రార్థన కానీ ధ్యానం కానీ మంచిది కాదని ఆమె అనలేదు. యోగంలో ఆ రెండూ గణనీయమైనవే అయినపుడు ఆమె అలా ఎందుకంటారు? ఆమె అన్నదేమిటంటే — ప్రార్థన అనేది హృదయం లోతుల నుండి భావావేశంతో, ఒక ఆకాంక్షతో, మనం చేసే జపం లేదా ధ్యానం తమలో ఒక ఆనందాన్ని, వెలుగును మోస్తూ ఒక సజీవమైన వెల్లువలా ఉబికి రావాలి. యాంత్రికంగా చేయాలి కాబట్టి చేయటం (ఒక బాధ్యతగా, విధిగా) శ్రద్ధ లేకుండా, పొడి పొడిగా చేయటం నిష్ఫలం. మీరు ఫలితాన్నాశించే, జపం ఎక్కువగా చేస్తున్నారని అనటంలో అర్థమదే. అతిగా అని నేనటంలో భావం కేవలం ఆ కార్యాన్ని సాధించటానికి దాన్ని ఉపకరణం చేసుకోవటమని. అందువలననే నేను మీలో చైత్యసత్త, మానసికమయిన స్థితులు వికసించాలని కోరుకొనేది, చైత్యపురుషుడు పురోభాగంలో ఉన్నప్పుడు ప్రార్థనలో ఆనందం, జీవం, ఆకాంక్ష, తపన నిరంతరమైన భక్తిస్రవంతి ఉంటాయి. మనస్సు ప్రశాంతమై అంతర్ముఖము, ఊర్ధ్వముఖము అయినప్పుడు ధ్యానం కష్టతరం, శ్రద్ధారహితం కాదు. ధ్యాన మనేది జ్ఞానం ద్వారా జ్ఞానం వైపు తీసుకొనివెళ్ళే ప్రక్రియ. అది మనసుకు (శిరస్సుకు) సంబంధించినది, హృదయానికి కాదు. మీరు ధ్యానం కావాలనుకుంటే మీకు జ్ఞానం పట్ల అయిష్టత ఉండకూడదు. హృదయంలో ఏకాగ్రం చేయటం ధ్యానం కాదు. అది (ప్రియమైన) దైవాన్ని పిలవటం ఈ యోగం కూడా కేవలం జ్ఞానయోగం కాదు. జ్ఞానం ఈ యోగానికి ఒక మార్గం మాత్రమే. కానీ దీని ఆధారం ఆత్మనివేదన, సమర్పణ, భక్తి. ఇది హృదయం పైననే ఆధారపడి ఉంది. ఈ ఆధారం లేకుండా చివరికి ఏమీ చేయటం సాధ్యం కాదు.

CWSA 29:226

ఆకాంక్షా పీఠం

నిజమైన ఆకాంక్ష మనసు నుండి రాదు. అది ఆలోచనతో నిర్మితమయినప్పటికీ

హృదయం నుండి ఒక జ్వాలలా పైకెగసి వస్తుంది. శ్రీఅరవిందులు వేదాలపై వ్రాసిన రచనలు మీరు చదివారో లేదో నాకు తెలియదు. ఆయన ఒక చోట వివరిస్తారు ఈ స్తోత్రాలు మనసుతో (మేధతో) వ్రాసినవి కావు. మనం అనుకున్నట్టుగా అవి ప్రార్థనలు కావు. అవి ఒక స్పందన వంటి ఆకాంక్షయొక్క వ్యక్తీకరణ. హృదయం నుండి ఎగసే ఒక జ్వాల. నిజానికి సరియైన పదాలలో చెప్పాలంటే అది వ్యక్తియొక్క హృదయం కాదు, చైత్యపురుష కేంద్రం. అవి ఆలోచించబడినవి కాదు, అనుభవాలను వివరించే పదాలు కాదు. అనుభవమే సరియైన, ఖచ్చితమైన, అనివార్యమైన, మార్పుచేయలేనటువంటి పదాలుగా ఏర్పడినది. ఇది ఆకాంక్షయొక్క సహజ స్వభావం. దానిని నిర్మించవలసిన అవసరం లేదు. అది మీ నుండి ఒక సంసిద్ధమైన జ్వాలలా పైకెగసి వస్తుంది. అక్కడ ఏమైనా పదాలు ఉంటే (కొన్నిసార్లు ఏమీ ఉండవు) వాటిని మార్చటం సాధ్యం కాదు. మీరు ఒక పదం స్థానే మరొక పదాన్ని ఉంచలేరు. ప్రతి మాటా చాలా సరిగ్గా ఉంటుంది. ఆకాంక్షను వ్యక్తీకరించినపుడు పూర్తిగా నిశ్చయంగా మార్పు చేయటానికి అవకాశం లేకుండా ఉంటుంది. ఆకాంక్ష ఎప్పుడూ పైకెగసి తనను నివేదించుకుంటుంది. కోరిక స్వభావం అలా కాకుండా విషయాలను తన వైపు లాగటానికి చూస్తుంది.

CWM 4;136

ప్రార్థన హృదయం నుండి తీక్షణంగా రావాలి

నేను ధ్యానం, ప్రార్థనలను చాలా తీవ్రంగా, ఉత్సాహంగా ప్రారంభిస్తాను. నా ఆకాంక్ష చాలా తీక్షణంగా, ప్రార్థన భక్తితో పూర్తిగా నిండి ఉంటుంది. అప్పుడు కొంత సమయం గడచిన తరువాత, కొన్నిసార్లు కొంచెం సమయానికే, మరికొన్నిసార్లు చాలా సమయం గడిచాక నా ఆకాంక్ష యాంత్రికంగా, ప్రార్థన పూర్తిగా మాటల్లాగ అనిపిస్తాయి. దీనికి నేనేం చేయ్యాలి?

ఈ సమస్య కేవలం మీ వ్యక్తిగతం కాదు. చాలా సాధారణమైన అనుభవం. నేను ఇంతకు పూర్వం చాలా సార్లు చెప్పాను. కానీ మీరు మరచిపోతున్నారు. గంటల కొలదీ ధ్యానం చేసేవారు రోజంతా ప్రార్థనలలో గడుపుతూ ఉండేవారు ఉన్నారు. నా కనిపిస్తుంది అందులో మూడు వంతుల సమయం పూర్తిగా యాంత్రికంగా గడుస్తూ ఉంటుంది. చెప్పాలంటే అందులో నిజాయితీ ఉండదు. ఎందుకంటే మానవ

స్వభావం అందుకు తగినట్లుగా తయారు చేయబడ లేదు. మానవ మేధ ఆ విధంగా నిర్మించ బడలేదు. ఏకాగ్రం చేయటానికీ, ధ్యానం చేయటానికీ మనిషి కొంత ప్రయత్నం (పరిశ్రమ) చేయవలసి ఉంటుంది. నేను దానిని మానసికమయిన కండరాలు నిర్మించటం అంటాను. ఒక వ్యక్తి ఏకాగ్రత కృతకంగా కాక నిజాయితీగా ఉండాలంటే తప్పకుండా ప్రయత్నం చేయవలసినదే. కండరాలతో వ్యాయామం చేసినట్లుగా. ఉదాహరణకు బరువు ఎత్తటం వంటిది.

అదే విధంగా ప్రార్థనకై తపన. అకస్మాత్తుగా ఒక జ్వాల వెలుగుతుంది. మీకొక ఉత్సుకతతో కూడిన తొందరపాటు కలుగుతుంది. ఒక అద్భుతమైన తీవ్రతతో మాటలలో చెప్పాలంటే అది సత్యమైనదయితే చాలా అప్రయత్నంగా రావాలి. అది హృదయం నుండి సూటిగా రావాలి. తీక్షణతతో మనసు ద్వారా పయనించకుండా రావాలి. అది ప్రార్థన అవుతుంది. కేవలం మీ మనసులో మాటలు మాత్రమే కదు లుతూ ఉంటే అది ప్రార్థన కాదు. అయితే కొంత సమయం తర్వాత ఆ అగ్నిలోకి మరింత ఇంధనాన్ని మీరు వేయకపోతే అది అణగారిపోతుంది. మీ కండరాలు విశ్రమించడానికి మీరు వ్యవధి యివ్వకపోతే, మీ గమనాన్ని కొంత తగ్గించకపోతే, మీ కండరాలు వత్తిడిని తట్టుకొనే సామర్థ్యాన్ని కోల్పోతాయి. అందుకే కొంత సమయం తర్వాత సాధన తీవ్రతను తగ్గించటం అనివార్యం, సహజం కూడా. బరువులు ఎత్తటానికి సహజంగా అలవాటు పడిన వ్యక్తి అసలు ఎప్పుడూ బరువులు ఎత్తని వ్యక్తి కన్నా ఎక్కువ సమయం బరువులు ఎత్తగలుగుతాడు. అలానే మనసును ఎక్కువ సేపు కేంద్రీకరించే అలవాటున్న వ్యక్తి అటువంటి అలవాటులేని వ్యక్తికన్నా ఎక్కువసమయం అలా చేయగలుగుతాడు. కానీ ప్రతివారికీ విశ్రమించటానికి ఒక సమయం వస్తుంది. ఆ తర్వాత మళ్ళీ పునః ప్రారంభం కావాలి.

CWM 8:227-28 *అనువాదం: డా. సరోజా ప్రసాదు (9704198298)*

సక్రమ రూపకల్పనాశక్తి

మీరు మంచి రూపకల్పన చేసుకోవచ్చు. మీరు దానిని సరియగు రీతిలో నిర్మించగలిగితే అది మిగతావాటిలాగే, అదే పద్ధతిలో పనిచేస్తుంది. బాహ్య వాతావరణంలో అనేక యిబ్బందులకు లోనై చేసినవాటి కంటె బహుశా ఎక్కువగా మీ గదిలోనే మీరు ప్రశాంతంగా కూర్చుని ప్రజలకు చాలా మంచి చెయ్యవచ్చు. సరి

యగు విధానంలో పూర్తి శక్తిని, తెలివిని, దయని నియోగించి మీరు ఎవరినైనా ప్రేమించి నిజాయితీగా, గాఢంగా, మనస్ఫూర్తిగా వారు కోలుకోవటాన్ని కోరుకున్న ట్లయితే మీరు అనుకున్నదాని కంటె హెచ్చుగా అది వారికి నిశ్చయంగా మంచిని కలుగచేస్తుంది. ఇది నేను తరచుగా చెప్తూనే వున్నాను. ఉదాహరణకి, ఇక్కడ ఉన్నవారిలో ఎవరికైనా వారి కుటుంబంలో ఎవరైనా చాలా అనారోగ్యంతో ఉన్నారని తెలిస్తే వారిలోని బాల్య చాపల్యం వారిని వెంటనే అచ్చోటికి వెళ్ళి ఆ రోగికి సేవ చేయాలని అనిపింప చేస్తుంది. నేను మీకు చెప్పేదేమిటంటే అది ఒక కానికూడని స్థితి అయి ఉండి ఆ రోగికి సేవ చేయ్యడానికి ఎవరూ లేనట్లయితే (కొన్ని సమయాలలో అటువంటి స్థితిలో కూడా) మీరు సరియగు దృక్పథము కలిగి ఉండి ఆ రోగి యెడల సంపూర్ణ వాత్సల్యము మరియు ఇచ్ఛాశక్తితో దృష్టి నిలిపి వారి కోసం ప్రార్థించగలిగి సహాయకారియగు రూపకల్పన చెయ్యగలిగితే మీరు వారి వద్దకు వెళ్లి తినిపించి, స్నానం చేయించి, సపర్యలు చేసినదాని కంటె హెచ్చు మేలు చేసినవారవుతారు. కారణం, అదంతా ఎవరైనా చేస్తారు, ఎవరైనా ఒక వ్యక్తికి సప ర్యలు చెయ్యవచ్చు. కాని ప్రతి ఒక్కరూ మంచి రూపకల్పన చేసి స్వస్థత చేకూర్చ డానికి పనిచేసే శక్తుల్ని వెలువరించ లేరు.

CWM 5:132-33

అకాంక్ష, ప్రార్థన

ఎవరైనా ఆకాంక్ష కలిగియుండి దానిని ప్రార్థనగా చేసుకోవచ్చును. కాని అన్ని విధాలా ఆకాంక్ష ప్రార్థనని మించినది. తనని తాను మరచి తాను కోరుకున్న లేక చేయాలనుకున్న ఒక్క విషయం గురించే జీవిస్తూ ఆ దైవానికై తాను చేయాలను కున్నవాటి నన్నిటినీ సమర్పిస్తూ ఉన్నదానికి అది చాలా సన్నిహితమైనది, దానికంటె కూడా హెచ్చయినది — ఏమైన కావాలనుకుని మీరు ప్రార్థించవచ్చు, ఆ దైవం మీకు అనుగ్రహించినదానికి బదులుగా ఆ దైవానికి కృతజ్ఞత తెలపటానికి మీరు ప్రార్థించవచ్చు, అటువంటి ప్రార్థన చాలా గొప్పది. దానిని కృతజ్ఞతాభివందన సమర్పణగా అనుకోవచ్చు, ఆ దైవం నీ యెడల చూపిన దయాదృష్టికి, అతడు మీకు చేసినదానికి, మీరు ఆ దైవంలో చూసినదానికి, ప్రశంసాపూర్వకంగా కృతజ్ఞతతో మీరు ప్రార్థించవచ్చు. అది నిశ్చయంగా చాలా ఉత్తమమైన ప్రార్థన, కారణం

దానిలో తనకి సంబంధించిన పూర్వాపరాలు లేవు. అది అహంభావపూరిత ప్రార్థన కాదు.

అన్ని రంగాలలోను ఎవరికైనా ఆకాంక్ష లుండవచ్చు. కాని ఆకాంక్ష మూలం మాత్రం చైత్యపురుషునిలో ఉంటుంది. అన్ని రంగాలలోను ఎవరైనా ప్రార్థించవచ్చు. ఆ ప్రార్థన ప్రార్థించే వ్యక్తి రంగానిదై ఉంటుంది. ఒకరు కేవలం భౌతిక, శారీరక, ప్రాణిక, మానసిక, అంతరాత్మిక, ఆధ్యాత్మిక ప్రార్థనలే చెయ్యవచ్చు. ప్రతీదానికి తనదైన ప్రత్యేక గుణగణాలు, విశేష విలువలూ ఉంటాయి. అప్రయత్నంగా వెలువడే స్వార్థరహితమైన ఒక విధమైన ప్రార్థన ఉంటుంది. అది ఒక గొప్ప పిలుపు లాంటిది. సాధారణంగా అది తన కొరకు కాక ఆ దైవంతో ప్రార్థన ద్వారా పెట్టుకొనే సంబంధం అని చెప్పవచ్చు. అది అత్యంత శక్తివంతమైనది. లెఖ్ఖలేనన్ని సందర్భాలలో ఈ రకమైన ప్రార్థనల ద్వారా నాకు అటువంటి విషయాలు అనుభవంలోకి వచ్చాయి. దానిలో ఒక గొప్ప విశ్వాసం, ఒక గొప్ప భావావేశం, గొప్ప నిజాయితీ, గొప్ప హృదయ సరళత, నమ్మకం కూడా ఇమిడి ఉన్నాయి. అది లెఖ్ఖలు కట్టదు, ప్రణాళికలు వెయ్యదు, బేరమాడదు, ఇచ్చినదానికి బదులుగా వేరేదీ పుచ్చుకోవాలనే ఆలోచనతో సమర్పించుకోదు. ఎందుకంటే అధిక సంఖ్యాకులు ఒక చేతితో ఇచ్చి, ఇచ్చినదానికి బదులు ఇంకొకటి పొందాలని రెండవ చేయి చాపుతారు. అనేక ప్రార్థనలు ఈ కోవకి చెందినవే కాని నేను వర్ణించినటువంటి కృతజ్ఞతను తెలిపే చర్యలు వేరొక రకమైనవి. అది ఒక విధమైన కీర్తన లాంటిది. చాలా ఉత్తమమైనది కూడా.

CWM 5: 141-42

ఆ దైవం దిశగా ప్రార్థన సాగాలి

స్పష్టంగా చెప్పాలంటే ప్రార్థన ఎల్లప్పుడూ మాటల ద్వారా తయారవుతుందని

ధ్యానించకుండా ధ్యానిస్తున్నట్లు నువ్వు నటించినా, చర్చికి లేదా కోవెలకు వెళ్ళి చాలామంది ప్రార్థనలు గావించినట్లు నువ్వు కూడా ప్రార్థనలు చేసినా పూజాది కార్యక్రమము నిర్వర్తిస్తూ వాటికి సంబంధించిన ప్రార్థనలు ఇంతో అంతో బాగా నేర్చుకున్న పాఠాలు వల్లెవేసిన విధంగా మాటిమాటికీ చదువుతూ ఉంటే అది బూటకము అనిపించుకుంటుంది. అది అభిలషణీయం కాదు. *CWM 7:228*



చెప్పవచ్చు. కాని ఏ స్థితిలో ఆ మాటలు తయారవుతాయో ఆ స్థితి ననుసరించి ఆ మాటలకి విభిన్న విలువలు ఉంటాయి. ప్రార్థన అన్నది ఒక తయారయిన అంశం, ఒకరు ఆకాంక్షించవచ్చు. కాని నిర్దిష్టమైనది ఏదీ లేకుండా ప్రార్థించడం కష్టం. ఉదాహరణకి, విశ్వమనేడి ఊహ కలిగినవారు దాని నుండి దైవమనేడి ఆలోచనని వెలికి తెచ్చారు (ఈ రకమైన ఆలోచన కలిగిన వ్యక్తులు చాలామంది ఉన్నారు, ఎవరో ఒకరికి అంతా తెలుసునని, వారు అంతా చెయ్యగలరని, వారు తమ కంటె ఎంతో గొప్పవారనీ, వారికి, తమకూ మధ్య అసలు పోలికే ఉండదని, ఇదంతా వారి ఆత్మగౌరవాన్ని ఇబ్బంది పెట్టేదే కాక చికాకు కలిగించేది కూడా, కనుక వారు ఆ దైవంలేని ఒక ప్రపంచాన్ని తయారుచెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు.) ముఖ్యంగా ఇటువంటి వ్యక్తులు ప్రార్థించలేరు, ఎవరి కోసం వారు ప్రార్థించాలి? వారికై వారు ప్రార్థించకుండా ఏదైనా కావాలని ఒకరు కోరుకోవచ్చు. ఆ దైవంయొక్క అస్తిత్వాన్ని విశ్వసించని వారున్నారు, కాని వారు ప్రగతిని నమ్ముతారు ఈ ప్రపంచం సదా పురోగమిస్తుందని, ఈ పురోగమనం సదా అనిశ్చితంగా ఆగకుండా ఇంకా గొప్ప శ్రేయస్సు దిశగా కొనసాగుతుందని వారనుకుంటారు. సరే, ప్రగతి కొరకైన గొప్ప అభీష్టాన్ని వీరు కలిగి ఉండవచ్చు, దాని కొరకు ఆ దివ్య అస్తిత్వమనే ఆలోచనని గూర్చిన అవసరం వారికి ఉండనవసరం లేదు. ఆకాంక్ష లేక అభీష్టములో విశ్వాసమనేది ఇమిడి ఉంటుంది; కాని అది ఆ దైవం యెడల విశ్వాసమే కానక్ఖరలేదు — కాని ప్రార్థన మాత్రం ఆ దైవాన్ని ఉద్దేశించనప్పుడు విలువ లేనిదవుతుంది, ప్రార్థన దేనికి? వ్యక్తిత్వం లేనిదానిని ఎవరూ ప్రార్థించరు. ఎవరైతే మనలని వినగలుగుతారో వారిని మనం ప్రార్థిస్తాం. మనలని వినేవారు ఎవరూ లేనప్పుడు ఎవరైనా ఎలా ప్రార్థించగలరు? ఎవరైనా ప్రార్థించినట్లైతే దానర్థం ఏమిటంటే వారు అంగీకరించకున్నా మనకన్నా అత్యంత ఉన్నతులైన, అత్యంత శక్తివంతులైన ఎవరి మీదో వారికి విశ్వాస ముందని, వారు మనని, మన భాగ్యరేఖని మార్చగలరని, వారికి వినబడే విధంగా మనం ప్రార్థించాలని. ముఖ్యమైన భేదమదే.

CWM 5;142-43 *భావనువాదం: డా. విజయలక్ష్మి (9480701849)*

సంకల్పించడమే అంతా, చాలా బాగున్నది. కాని నిజంగా వినాలనుకుంటే దైవం మీ మొర నాలకించాలనుకుంటే మీరు ప్రార్థించాలి. ఓ బిడ్డ వుండేటంత సరళంగా, పూర్తిగా నిష్కపటంగా అంటే పూర్తి నమ్మకంతో 'నా కిది లేక అది అవసరము (అది ఓ నైతిక అవసరమో, ఓ భౌతిక అవసరమో, ద్రవ్యపర మయిన అవసరమో) అందుకు అడుగుతున్నాను. నా కది ప్రసాదించు' అని ప్రార్థించాలని మార్మికుడు 'గుహ్య మతవాదులు' చెప్తారు. లేదా 'నిన్నేదో అడిగాను. అది నాకు ప్రసాదించావు. నాకు తెలియని ఆ అనుభవాలు నాకు ఘనిష్టంగా కలిగేటట్లు చేశావు. అవిప్పుడు సంకల్పమాత్రాన పొందగల్గిన అద్భుతాలు; అవును, మీకు అంతులేనంత కృతజ్ఞుడిని. మిమ్మల్ని స్తుతిం చుతూ పాడుతూ, ప్రార్థిస్తూ ధన్యవాదాలు తెలియజేస్తాను. మీరు కటాక్షించి నందుకు ధన్యవాదా లర్పిస్తాను. సంకల్పించడం కోసం ఆదలా ఉంటుంది. 'ఏదో ఒకదాని కోసం, ఒకరి వైపు సంకల్ప దిశ ఉండ నవసరం లేదు. ఒకానొక స్థితిలో ఉండడం కోసం, జ్ఞానం కోసం, ఓ సాక్షాత్కారం, ఓ చైతన్యస్థితి కోసం తాను సంకల్పిస్తాడు, ఏదో ఒకటి సంకల్పిస్తాడు, అయితే అది ప్రార్థన కానవసరం లేదు. ప్రార్థన మరికొంత అదవంగా ఉంటుంది.'

ప్రార్థన వ్యక్తిగత విషయం, వ్యక్తిగత జీవిని పిలవడం, అంటే ఏదయినా ఓ శక్తిని, ఓ ఉనికిని, మిమ్మల్ని విని బదులిచ్చేవానిని పిలవడం. లేకుంటే దేని కోసమైనా అడుగలేరు గదా! అర్థమయిందా?

CWM 5:143

హృదిలో జ్యోతిని వెలిగించి ప్రార్థించడం

ఓ చిన్న బిడ్డ మోకాళ్ళపై కూర్చుని చేతులు జోడించి 'నా దైవమా, మా అమ్మ నెప్పటికీ బాధ పెట్టకుండా ఉండే మంచి బిడ్డగా నన్ను చేయమని వేడుకుంటున్నాను అన్నట్లుండే దానికి బదులుగా...' అదెంతో సులభమనుకోండి, అది చెడ్డదనడం లేదు. అది ఎంతో మంచిది. కొందరు పిల్లల కిది పనిచేయదు. ఎందుకంటే 'నన్ను మంచివాడిని చేయమని అడగడ మెందుకు? అందుకోసం అడగు నవసరం లేకుండానే నన్ను మంచిగా చేయాలి. లేకుంటే మీరు మంచివారుగాదు' అని కొందరు అంటారు. హృదయం నిర్మలంగా వుండి ఎక్కువ ఆలోచించనిదైతే ఎంతో బాగుంటుంది. ఆలోచించడం ఆరంభిస్తే ఆదెంతో క్లిష్టమవుతుంది. అలా గాకుండా ఓ మైనపు వత్తిని వెలిగించి, దాని ముందు మోకరిల్లి, చేతులు జోడించే బదులు నీ హృదయంలోని జ్యోతిని వెలిగించి 'ఇంకా అందమయిన, ఇంకా సత్యమయిన, ఇంకా ఉత్తమమయి న, నాకు తెలిసిన వాటన్నింటి కంటే ఉత్తమంగా ఉండేవాటిపై గొప్ప ఆకాంక్షను నిలుపుకోవాలని రేపటి నుండి యివన్నీ తెలుసుకోవాలని, నేను చేయలేని వాటన్నింటినీ చేయడం మొదలుపెట్టాలని ప్రతి రోజూ మరికొంత ఎక్కువగా చేయాలని సంకల్పిం చాలని" చెప్పేవారు మీ ప్రక్క నుంటే అడుగుతావు. అప్పుడు మరికొంత ముందుకు వస్తే, ఏదో కారణంగా ప్రపంచంలో ఎంతో హైన్యస్థితిలో మీరుంటే, మీ మిత్రులు సంతోషంగా లేకుంటే లేదా బంధువులు యిబ్బందులు పడుతుంటే లేక ఏదో రక మయిన కష్టాలను నీవు ఎదుర్కొంటుంటే అప్పుడు ఈ చైతన్యమంతా ఆ పరిపూర్ణత వైపు లేవనెత్తబడి వ్యక్తమవాలని, ప్రపంచాన్ని ఆనందరహితంగా చేసిన ఈ అజ్ఞానమం తా వివేకపూరితమయిన జ్ఞానంగా పరివర్తన చెందాలని దుష్టచింతన అంతా శుభప్రదమై నదిగా మారాలని మీరడుగుతారు. అప్పుడు తాను చేయగలిగినంత వరకు, అర్థం చేసుకున్నంతవరకు హృదయపూర్వకంగా దానిని ఆకాంక్షిస్తాడు; అదొక ప్రార్థన రూపాన్ని నిజంగా సంతరించుకోవడంతో అడుగగలడు — ఏమడుగుతాడు? అన్నీ తెలిసిన వున్నదానిని తెలుసుకోవాలని అడుగుతాడు. తెలుసుకోగలిగిన దాని నడుగుతాడు, తనకంటె మహనీయమయినదానిని, బలమయినదానిని అడుగుతాడు. అలా ఉండటానికి సహాయ మర్థిస్తాడు. ఆ ప్రార్థన లెంత అందంగా ఉంటాయి!

CWM 5:162-63

ప్రార్థన — విశ్వాసం

చూడండి, విశ్వాసం లేకుండా ప్రార్థించడం కష్టం. కాని విశ్వాసం పెరగడానికి ఆలంబనగా ప్రార్థన చేయగల్గితే లేదా ఆకాంక్షించుతూ ఉంటే, ఆకాంక్షతో ఉండడం, విశ్వాసంతో ఉండాలని ఆకాంక్షించడం... ఈ లక్షణా లెన్నింటి కోసమో ప్రయత్నిం చాలి. తన కొకటి లేనప్పుడు, అది కావాలనుకున్నప్పుడు, మంచిది, అందుకు పట్టువిడువని గొప్ప, గొప్ప, గొప్ప ప్రయత్నాలు, నిరంతర ఆకాంక్ష, బలహీనపడని సంకల్పం, ప్రతి క్షణం నిజాయితీగా ఉండడ మవసరం; అప్పుడు ఓ రోజున అది వస్తుందని తనకు గట్టిగా అనిపిస్తుంది. ఒక్క క్షణంలో రాగలదు. అలా ఉన్నవారు కొందరున్నారు. అప్పుడు వారికి విరుద్ధమయిన కదలికలు జరిగి దాడిచేస్తాయి. వీరి సంకల్పంలో నిజాయితీ ఉంటే, వీరి విశ్వాసాన్ని కాపాడి దాడులను త్రిప్పికొట్ట గలదు. కొందరు సందేహిస్తారు ఎందుకంటే యితర విలాసాల కోసం పాట్లు పడు తున్నందున అంతకంటే ప్రమాదకరమయినది మరొకటి లేదు. ఇది పండులోనికి పురుగును వెళ్ళనివ్వడం వంటిది; క్రమంగా యిది పండునంతా తినేస్తుంది. అంటే యిటువంటి క్షణం వచ్చినప్పుడు — సాధారణంగా ముందు మనసులోని కొస్తుంది. మొట్టమొదట చేయవలసినదేమంటే ఎంతో స్థిర నిర్ణయంతో దానిని కాదనడం. కేవలం జరుగబోతున్నదేదో చూసి ఆనందించాలని ఏమాత్రం అనుకోకూడదు. అటువంటి కుతూహలం ఎంతో ప్రమాదకరం. సాధారణంగా నిజాయితీగా, ముక్కుకు సూటిగా పోయేవారి కుండేటటువంటి మేధోపరమయిన క్లిష్టతలు లేనివారి కంటే బుద్ధిజీవులకు విశ్వాసముండడం బహుశా ఎంతో కష్టం. కాని బుద్ధిజీవికి విశ్వాసముంటే అప్పుడదెంతో శక్తివంత మవుతుంది; ఎంతో శక్తివంతమయి నిజంగా అద్భుతాలు చేయగలదు.

CWM 6:121

పూర్తి నమ్మకంతో చేసే ప్రార్థనలు

బలాన్ని ప్రసాదించమని ఆకాంక్షించినప్పుడు, సహాయం కోసం దైవాన్నర్థించి నప్పుడు అది ఖచ్చితంగా వస్తుందని అచంచల నిశ్చయంతో అడిగితే అది జరగక పోవడం అసాధ్యం, అప్పుడది తప్పక వస్తుంది. ఇది, యిటువంటిది... అవును, ఇది

తప్పక అంతరంగంలో తెరుచుకోవడం. కొందరీ స్థితిలో నిరంతర ముంటుంటారు. ఏదయినా స్వీకరించవలసిన వచ్చినప్పుడు దానిని స్వీకరించడం కోసం సిద్ధంగా ఎప్పుడూ ఉంటుంటారు. కొందరు ఏదయినా పొందవలసి వచ్చినప్పుడు ఒక వత్తి డి దిగివస్తుంది. వారు సిద్ధంగా ఎప్పుడూ ఉండరు. ఆ క్షణాన మూసుకుపోయింటారు; బిడ్డ కుండేటటువంటి నమ్మకమున్నవారు ఎప్పుడూ సరయిన సమయానికి ఆ స్థితి లో ఉంటారు.

బాహ్యంగా భేదమేమీ లేకపోవడం వింతగా ఉంది గదూ! సంకల్పం ఖచ్చితంగా ఒకే మాదిరిగా ఉండవచ్చు. ఒకే ఆకాంక్ష, మంచి చేయాలన్న ఒకే ఆశ ఉండవచ్చు. కాని ఈ చిరునవ్వులు చిందించే నమ్మకం గల్గినవారు ప్రశ్నించరు, అది పొందుతానో లేదోనని ప్రశ్నించుకోరు. దైవం స్పందిస్తాడా లేదా అని చూడరు – ప్రశ్న రాదు, అదేదో అర్థం చేసుకోబడుతుంది. 'నా కవసరమయింది నా కివ్వబడుతంది, నేను ప్రార్థిస్తే నాకు సమాధాన మొస్తుంది; నేను కష్టంలో ఉంటే సహాయ మడిగితే సహాయం లభిస్తుంది అది రావడమే గాదు, అంతటినీ చక్కదిద్దుతుంది' అనే నమ్మకముంటే అప్రయత్నంగా, నిష్కపటంగా, ప్రశ్నించకుండా ఉంటే, ఏదేని కంటే గూడా బాగా పని చేస్తుంది; ఫలితాలు అద్భుతంగా ఉంటాయి. వైరుధ్యాలతో, మానసిక సందేహాలతో ప్రతిదానిని చెడగొట్టుకుంటారు. తాను కష్టాలలో ఉన్నప్పుడు 'ఓ! ఇది అసాధ్యం.' నేనెప్పటికీ దీనిని నిర్వహించలేను. ఇదింకా ఉధృతమయితే నేనున్న పరిస్థితి, నేను కావాలనుకోనిది మరింతగా దిగజారి పోతున్నది. నే నింకా యింకా దిగజారడం కొనసాగితే, అలా జరిగితే,... వంటి ఈ రకం అభిప్రాయాలతో ఉంటారు; తనకు, తాను స్వీకరించాలనుకున్న శక్తికి మధ్య ఓ గోడ కడతారు. చైత్యపురుషకు ఈ నమ్మక ముంటుంది. ఏ నీడ పడకండా, ఏ వాదన లేకుండా, ఏ వైరుధ్యం లేకుండా అద్భుతంగా ఉంటుంది. అదలా ఉన్నప్పుడు సమాధానం రాని ప్రార్థన ఏదీ ఉండదు, ఫలప్రదమవని ఏ ఆకాంక్షా ఉండదు.

CWM 6:403-04 *అనువాదం: అరుణా మోహన్ (9866117137)*

ప్రార్థనలలో రకాలు — ఆకాంక్ష

పూర్తిగా ప్రాపంచిక అభ్యర్థనలు కూర్చిన మాటలలో యాంత్రికముగా పునశ్చరణ చేయబడే ప్రార్థన లున్నాయి. అవి ఏ విధముగాను విశిష్టత కలిగినవి కావు. అవి

సాధారణంగా ఏకోన్ముఖ ఫలితాలు గురించి చేసే ప్రార్థనలు అనేకసార్లు జపించడము వలన మాటల శబ్దప్రకంపనలు ప్రశాంతతను కలిగిస్తాయి.

అప్రయత్నముగా తాను అడుగతలచినది సంక్షిప్తముగా వ్యక్తీకరించే ప్రార్థన ఒకటుంటుంది. ఎవరైనా ఏ విషయము గురించైనా, ఎవరి కోసమైనా తానున్న పరిస్థితుల గురించి, తన అవసరము కోసము ప్రార్థన చేయడము జరుగుతుంది. ప్రార్థన, ఆకాంక్ష కలిసిన చోటు ఒకటుంది. ఎందుకనంటే జీవించిన ఒక అనుభవం అప్రయత్నంగా రూపం ధరించే ప్రార్థన లున్నాయి. అది ఆ వ్యక్తి అంతరంగము నుండి ఒక ప్రగాఢ గంభీరమైన అనుభవ ప్రకటన లాగా అస్తిత్వ అంతరంగం నుండి సర్వం సిద్ధమై వెలువడుతుంది. ఆ అనుభవానికి కృతజ్ఞతలు చెప్పేదానిలా లేక దానిని కొనసాగించాలని కోరుతూ, లేక దాని వివరణను కోరుతూ కూడా అది వెలువడుతుంది. అది నిస్సందేహంగా ప్రశాంతమైన ఆకాంక్షకు సన్నిహితమైనదై వుంటుంది. కాని ఆకాంక్ష తప్పనిసరిగా మాటల్లో రూపొందాలని లేదు. కాని మాటల్లో తీర్చిదిద్ది చెప్పినట్లయితే అది చాలా వరకు ఆవాహనకు సంబంధించిన ఒక కదలికగా అవుతుంది. నీవు ఒక స్థితికై ఆకాంక్షించినట్లయితే; ఉదాహరణకు నీ ఆదర్శానికి తగినట్లు నీలో యేదో లేదని నీవు కనుగొన్నప్పుడు, అంధకార అజ్ఞానపు ఒక కదలిక, బహుశా దుస్సంకల్పం సైతం వున్నదని కనుగొన్నపుడు, నీవు సాక్షాత్కరింపజేసుకొన దలచుకొన్నదానితో సామరస్యతగా లేనిదేదో నీలో కనుగొన్నప్పుడు, అది అప్పుడు మాటలలో రూపుదిద్దుకొనదు. అది ఒక ప్రవర్ధమాన ప్రజ్వలనా జ్వాలగా సజీవ అనుభవమును అర్పణ చేస్తున్నట్లు ఇది వరకన్నా బహుళముగా, విస్తారముగా, నిష్కళంకంగా సుస్పష్టముగా సమగ్రముగా అభివృద్ధి చెందాలని అభిలషిస్తుంది. ఎవరైనా అపురూపమైన అనుభవాలను గుర్తు పెట్టుకోవాలనుకుంటే అదంతా మాటల్లో తరువాత తీర్చిదిద్దవచ్చు. ఎవరకు వారు రాసుకుంటేనే బాగుంటుంది. కాని ఆకాంక్ష పైకెగసి ఒక జ్వాలగా వెలుగుతూ దాని ఆశయాలను నెరవేర్చుకుంటుంది లేక దాని కోరికలో, నెరవేర్చుకోవలసి ఆశ కలిగి వుంటుంది. నేను ఇక్కడ 'కోరిక' అనే పదాన్ని వాడాను కాని వాస్తవానికి దాన్ని 'ఆకాంక్ష' గా పేర్కొనవలసి వస్తుంది. ఎందుచేతనంటే దానికి కోరికయొక్క లక్షణాలు కాని, గుణాలు కాని లేవు.

నిజానికి అది ఒక పరిశుద్ధమైన, పవిత్రమైన జ్వాలాయమాన సంకల్పము,

దేన్నైతే పొందాలనుకుంటుందో వాటి మూలాలను తన కేంద్రంలో మోసుకొని వెళుతుంది.

CWM 5:139-40

ఫలితాలు ఆశించి ప్రార్థన చేయడము

ప్రశ్న: కాని అమ్మా, ఎవరైనా నిజాయితీగా నీ అనుగ్రహము కావాలని కోరుకొంటే, దానికి అనుకూల ఫలితాలను ఆశించవచ్చా?

సమా: క్షమించాలి, అది ప్రార్థన స్వభావము బట్టి వుంటుంది. ఎవరైనా సాధారణముగా కపటము లేకుండా భగవంతుని అనుగ్రహము కోసం వేడుకొంటే తన సర్వస్వమును భగవంతుడి చేతుల్లో పెడితే అతడు ప్రత్యేకముగా ఫలితాలు కోసము ఆశించడు. ఫలితాన్ని ఆశించినట్లయితే తప్పక తన అభీష్టాన్ని ప్రార్థనలో పొందుపరిచి దాని గురించి అడగాలి. నీకు చాల బలమైన ఆకాంక్ష భగవదనుగ్రహము మీదుంటే దాన్ని మేల్కొలిపి వేడుకోవాలి. నీవు దేని గురించీ అడగకపోతే, దైవానుగ్రహము నీకు కావలసినది ప్రసాదిస్తుంది తన ఇష్టానుసారముగా, కాబట్టి కోరుకోవలసింది నీవు కాదు.

ప్రశ్న: అదే మంచిది — ఔనా? కాదా?

సమా: సరే, వదిలేయి, అది మరొక ప్రశ్న! బహుశా దాని గుణంలో ఉన్నతమైనది. కాని నీవు కచ్చితంగా దేనినో కావాలనుకొంటే దాన్ని అభ్యర్థనగా తీర్చిదిద్దడం మంచిది. ఎవరైనా ప్రత్యేకంగా దేనికోసమైనా దైవానుగ్రహము కావాలనుకుంటే ప్రార్థించేటప్పుడు కావలసినదాన్ని కచ్చితంగా స్పష్టముగా పేర్కొనడము మంచిది.

అయినప్పటికి ఎవరైతే సంపూర్ణ శరణాగతితో సర్వ సమర్పణ భావనతో భగవదనుగ్రహము కోసము ప్రార్థిస్తారో ఆయన దయ దాని ఇష్టానుసారము పనిచేస్తుంది. అది చాలా మంచిది కూడా. కాని, దాని తర్వాత మనకు ఇలా జరిగిందేమిటని ప్రశ్నించకూడదు. “ఓ ఇలా జరిగిందేమిటి, నేను ఒకటి కావాలనుకొంటే మరొకటి జరిగిందేమిటి?” అని అనుకోకూడదు. ఎవరైనా నిజముగా తాను ఆశించినది పొందాలంటే, నిజాయతీగా చక్కగా కంటికి కనిపించేటట్లు తీర్చిదిద్ది వేడుకోవాలి. తదుపరి దైవానుగ్రహము దాన్ని నెరవేర్చాలో లేదో నిర్ణయిస్తుంది. కాని ఏ విషయమైనా తనకు కావలసినది స్పష్టముగా వ్యక్తపరచాలి. దీని వలన అపకార మేమీ లేదు.

మన ప్రార్థన నెరవేరనపుడు దైవాన్ని ప్రతిఘటించడము చాలా చెడ్డ తప్పవుతోంది. ఆ క్షణములో తాను గ్రహించవవలసిన దేమిటంటే తన కోరిక లేక ఆకాంక్ష తనకు మంచిది కాదని, తన సర్వతోముఖ అభివృద్ధికి, వికాసానికి దోహదపడదని తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఆ సందర్భములో తెలివి గలిగి చక్కగానే జరిగిందని భావించి "మంచిది, భగవత్సంకల్పము నెరవేరు గాక" అనుకోవాలి. కాని తన అంతరంగ గ్రహణశక్తితో తనకు కావలసింది తెలుసుకో గలిగితే దాన్ని రూపొందించడంలో హాని లేదు. అది చాలా సహజమైన అంతఃప్రేరణ.

ఉదాహరణకు, తాను తెలివితక్కువగా, పొరబాటుగా కాక యధార్థంగా, నిజాయితీతో, మళ్ళీ తప్పు చేయకుండా కోరుకొన్నట్లయితే, అడగడములో ఏ విధమైన దోషము, హాని నాకు కనిపించడము లేదు. యథార్థానికి నిజాయితీగా అంతరంగమున చిత్తశుద్ధితో ఎవరైనా ప్రార్థించినట్లయితే దాన్ని అనుగ్రహించే మహదవకాశము కలదు. దైవము మన ఆలోచనలకు ఇష్టాలకు ప్రతికూలమని భావించరాదు. ఆయన అదే చేయాలని అనుకోడు! నీవు ఆశించినదాని కంటే యధార్థమైన మంచి చేయడానికి చూస్తాడు. కాని ఎప్పుడైతే అది పూర్తిగా అనివార్యమైనపుడు, నీ ఆకాంక్ష నిరాకరింపబడుతుంది. కాకపోతే దైవము ఎల్లవేళలా నీవు అడిగిన దివ్వడానికి సంసిద్ధమై వుంటాడు.

CWM 7:254-55 *అనువాదం: జి. వి. యస్. వి. ప్రసాద్ (9848532224)*

వివిధ రకాలైన ప్రార్థనలు

అనేక రకాలైన భక్తులు కూడా ఉన్నారు. స్తోత్రాలు, ప్రార్థనలు, వివిధ రకాలుగా చేయబడుతూ ఉంటాయి. భక్తుడైన ఒక మనిషి, దుర్గతి కారణంగా, దైవాన్నుద్దేశించి ఉపశమనం దొరుకుతుందనే ఆశతో ఆయన సహాయం కోసం స్తోత్రాలను, ప్రార్థనలను ప్రార్థించటం కోసంగా స్వీకరిస్తాడు. భక్తుడైన వాడొకడు ఒక ఉద్దేశంతో, తన ఉద్దేశం సుసంపన్నమౌతుందనే ఆశతో, ధనము, సుఖభోగం, విమోచనం మొదలైనవాటిని సంపాదించాలనే ఉద్దేశంతో స్తోత్రాలను, ప్రార్థనలను చేయబూనుతాడు. ఈ వర్గానికి చెందిన భక్తులు భగవంతుని ప్రలోభపెట్టి కూడా ప్రసన్నుడిని చేసుకోవటానికి ప్రయత్నిస్తారు. తమ లక్ష్యాన్ని సాధించటంలో విఫలమైన కొందరు విపరీతమైన ఆగ్రహంతో అతడు క్రూరుడని, అతడు మోసకారియని, ముందు ముందు ఆయన నెన్నడూ

పూజించమని ప్రకటిస్తూ, ఆయన మొహం కూడా చూడమంటూ, ఎన్నటికీ ఆయనను ఆమోదించమంటూ అనేక విధాలుగా ఆయనను నిందిస్తారు. చాలామంది ఇంకా, తీరని నైరాశ్యంతో నాస్తికులుగా మారిపోతారు. ఈ ప్రపంచం కష్టాల కడలిగా, తీవ్ర హింసకు గురిచేసే, భగవంతుడే లేని రాజ్యమనే నిర్ణయానికి వస్తారు. ఈ రెండు తరగతులకు చెందిన భక్తి అజ్ఞాన భక్తి. అయినప్పటికీ మనం దానిని తృణీకరించ వీలు లేదు. కారణం, అల్పతరమైనదాని నుంచి ఒకరు మహత్తరమైనదానికి ఎదగడం జరుగుతుంది. జ్ఞాన నియమావళికి అజ్ఞాన నియమావళి మొదటి అడుగు. శిశువు ఏమీ తెలియని అజ్ఞాని. కాని ఆ శిశువు కుండే అజ్ఞానంలో ఒక సమ్మోహనాకర్షణ ఉంది. శిశువు కూడా ఏడుస్తూ తల్లి చెంతకు వస్తుంది. బాధను తొలగించమని గట్టిగా కోరుతుంది, ఒక విధమైన సంతృప్తి కోసం, స్వలాభం కోసం ఆమె చెంతకు పరుగెడుతుంది, విలపిస్తుంది, వాదన చేస్తుంది, తిరస్కరించబడినప్పుడు కోపం తెచ్చుకుంటుంది, ఇబ్బందిని కల్పిస్తుంది. అయినప్పటికీ జగత్తులను పాలించే దివ్యజనని చిరుదరహాసంతో అజ్ఞాన భక్తులు హక్కుగా కోరేవాటిని, గగ్గోలు పెట్టే వాటన్నింటిని భరిస్తుంది. ఇప్పుడిక, జ్ఞానం కోసం అన్వేషించే భక్తుడు తనకు కావలసిన దానిని పొందడం కోసమో లేదా దైవాన్ని సంతోషపెట్టడానికో స్తోత్రాలు, ప్రార్థనల జోలికి వెళ్ళడు. అతనికి స్తోత్రాలు, ప్రార్థనలు కేవలం భగవంతుని స్వ-స్వరూపమును సాక్షాత్కరించుకోవటానికి మాత్రం ఒక మార్గంగా తెలుసు. కాని అప్పటికే జ్ఞానం కలిగిన భక్తునికి, ఆ ఆవశ్యకత కూడా లేకుండా పోతుంది, కారణం, అతడు తన స్వ-స్వరూపమును సాక్షాత్కరించుకొని ఉన్నవాడు. అతడి చైతన్యం ధృఢమై పోయింది, చక్కగా స్థాపితమైంది: స్తోత్రాలు, ప్రార్థనలు కేవలం హృదయంయొక్క పరిపక్వతను ప్రవాహంగా బయటకు వ్యక్తీకరించటానికి మాత్రమే అవసరమౌతాయి. గీత ఏమంటుందంటే, ఈ నాలుగు తరగతుల భక్తులు గొప్ప మనస్సు గలవారే, ఎవ్వరినీ ఉపేక్షించటానికి వీలు లేదు. అందరూ భగవంతునికి ప్రియతములే. కాని వారిలో జ్ఞానం కలిగిన భక్తుడు అందరిలోకి ఉన్నతస్థానంలో ఉన్నవాడు. కారణం అది ఉన్నవాడికి జ్ఞానం మరియు భగవంతుడు అస్తిత్వంలో ఒకటే.

Writings in Bengali: 187-188 — శ్రీఅరవిందులు

సామూహిక ధ్యానము — ప్రార్థన

సామూహిక ధ్యానమంటే ఒక జనమూహం ఒక ఉద్దేశంతో ఒక చోట గుమిగూడటం. ఉదాహరణకు, ప్రార్థనలు చేయడం కోసం ఒక చోట గుమిగూడట మనేది యుగాల తరబడి ఆచరణలో ఉంది. సహజంగానే, చర్చిలలో జరిగేది ఒక విధమైన సామూహిక ధ్యానమే. కాని చర్చిలో బయట కూడా కొంతమంది సామూహిక ధ్యానాల కోసం బృందాలతో ప్రార్థనను ఏర్పాటు చేయటం జరిగేది. ఈ ప్రార్థనలు రెండు రకాలు. మానవ చరిత్ర ప్రారంభం నుంచి, కొన్ని బృందాలు ఆత్మ యొక్క ఒకానొక సామాన్య స్థితిని వ్యక్తీకరించడానికి కలుస్తూ ఉండేవనేది తెలిసిన విషయమే. కొంతమంది దైవప్రశస్తిని స్తోత్రాలతోను, కృతజ్ఞతలు ఆవిష్కరించడంతోను, ఆరాధన, ఉపకార స్మృతి, కృతజ్ఞత వ్యక్తీకరిస్తూను, దైవాన్ని స్మరిస్తూను కలిసి పాడుతారు. ఇతరులు — దీనికి చారిత్రక ఉదాహరణ లున్నాయి — జనం కచ్చితంగా ఒక సంఖ్యలో ఒక సామాన్య ఆవాహన కోసం ఒక చోట గుమిగూడేవారు. ఉదాహరణకు, భగవంతుడిని ఏదైనా అడగటం కోసం. ఇదంతా, మొత్తం బృందంతో పూర్తిగా, ఐక్యతగా జరుగుతూ ఉండేది, ఈ ఆవాహన, ఈ ప్రార్థన, ఈ వేడికోలు ఎక్కువ బలాన్నిస్తుందనే ఆశతో. *CWM 9:39*

వివిధ రకాలైన సామూహిక ప్రార్థనలు

అంతేగాక, వివిధ రకాలైన సామూహిక ప్రార్థన లున్నాయి, వివిధ రకాలైన సముదాయాలు ఉన్నట్లుగానే. ఊరు, పేరు లేని గుంపులు, జనసమూహాలు, యాదృచ్ఛిక పరిస్థితుల ద్వారా ఏర్పడినవి, ఎటువంటి అంతర్గత సమన్వయమూ లేనివి, పరిస్థితుల కుండే శక్తి ప్రభావంతో ముందుకు తోయబడ్డవి ఉన్నాయి. ఉదాహరణకు, ఒక రాజు కాని లేదా ఒక వ్యక్తి కాని ఎవరైతే ప్రజల మనస్సును ఆకర్షించి వారి అభిమానానికి పాత్రు లవుతారో అటువంటివారు అపాయకర పరిస్థితిలో ఉన్నప్పుడు, వ్యాధి లేదా ప్రమాదానికి లోనైనప్పుడు జనం సమాచారం సేకరించడం కోసమూ, అది మాత్రమే కాకుండా వారి స్పందనలను వ్యక్తపరచటం కోసం కూడా ఒక చోట గుమిగూడటం జరుగుతుంది. వారంతా యాదృచ్ఛిక పరిస్థితుల ద్వారా అక్కడికి చేరుకున్నవారు, అనగా, వారికి అక్కడ అంతర్గతమైన లంకె ఏమీ ఉండదు, కేవ

లం ఒకే విధమైన భావోద్వేగం లేదా ఆసక్తి తప్ప. గుంపులు తమంత తాముగా ఏర్పడి, ప్రత్యేకించి వారికి ఆసక్తి కలిగిన వారెవరో ఒకరి స్వస్థత కోసం ప్రార్థించటం మొదలుపెట్టిన సందర్భాలూ ఉన్నాయి. సహజంగానే, ఈ గుంపులే పూర్తిగా వేరైనటు వంటి ఉద్దేశంతోనూ గుమిగూడ గలుగుతాయి, ద్వేషంతో. వారి కేకలు కూడా ఒక విధమైన ప్రార్థనే, అది హాని కారకమై, నాశనం చేసే శక్తులకు ఒక ప్రార్థన.

ఈ గమనాలు అప్రయత్నంగా వాటంతటవే ఏర్పడేవి, వ్యవస్థీకరించినవి కావు, అనూహ్యమైనవి. ఇంకా, వ్యక్తుల ద్వారా, ఎవరైతే ఒక ఆదర్శం లేదా బోధ లేదా వారు చేపట్టబోయిన ఒక కార్యక్రమం చుట్టూ గుమిగూడే బృందం ఉంటుంది. వారి మధ్య వ్యవస్థీకృతం చేసే ఒక లంకె ఉంటుంది, ఒకే ఉద్దేశానికి, ఒకే ఇచ్ఛకు, ఒకే విశ్వాసానికి ఉండే లంకె. వీరు ఒక పద్ధతి ప్రకారంగా, సర్వ సాధారణమైనటువంటి ప్రార్థన, ధ్యానాలను అభ్యసించటానికి గుమిగూడతారు. వారి లక్ష్యం ఉన్నతమైనదైతే, వారి వ్యవస్థ మంచిదైతే, వారి ఆదర్శం శక్తిమంతమైనదైతే వారి ప్రార్థనలు, ధ్యానాల ద్వారా ప్రపంచ సంఘటనల మీద లేదా వారి సొంత అంతర్గత అభివృద్ధి, సామూహిక పురోభివృద్ధి మీద తగినంత ప్రభావాన్ని ఈ బృందాలు చూపగలవు. ఈ బృందాలు తప్పనిసరిగా తక్కినవాటి కంటే ఎంతో శ్రేష్టమైనవి. అవి ఈ ఉగ్రత, ఈ తీవ్రత బదులుగా, ఉద్దేశపూర్వకంగా, ఎరుకతో కూడిన వ్యవస్థీకృతమైన పటుత్వాన్ని వాటి స్థానంలో ప్రతిష్టిస్తాయి.

CWM 9:369-70 *అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ (9441813100)*

ఒక సర్వ సామాన్యమైన ఉన్నతిని చేర్చే ఆదర్శాన్ని కలిగి వున్న, మన మందరం తప్పక ఒకటిగా అవ్వాలి. ఈ సంయోగంలో, ఈ సంయోగం ద్వారా అజ్ఞానాంధకారమయమై నాశనం చేసే అన్ని వ్యతిరేక శక్తుల దాడులను మనం ఎదుర్కొంటూ, అధిగమించుతాం. సంయోగంలో బలం ఉంది, సంయోగంలో ఆధిపత్యశక్తి ఉంది, సంయోగంలో విజయం నిశ్చయం.

దివ్యమాత మహాకాళి ఈ రోజు మీతోనే ఉంటుంది.

CWM 15:194-95

భవితవ్యాన్ని మార్చగల ప్రార్థనలు

మనం ఆంతర్యంలో ఎల్లప్పుడూ అత్యుత్తమమైన చేతనా స్థితిని నిలుపుకోవాలి. ఆ విధంగా మన అత్యున్నత భవితవ్యమే మన జీవితాన్ని, కర్మలని శాసించేలా నడచుకోవడమే జీవనకౌశలంలోని అంతరార్థం అవుతుంది. ఆ కారణం చేత నిస్సందేహంగా, నిర్భయంగా సత్యాన్ని ఇలా నిర్వచించవచ్చు: ఎల్లప్పుడూ నీ చైతన్యపు శిఖరాల వద్దనే జీవిస్తే, సదా నీకు శ్రేయస్సే చేకూరుతుంది. కాని ఆ శిఖరాలని చేరుకోవడం అంత సులభం కాదు. ఆ అదర్శవంతమైన స్థితి అసాధ్యమని అనుకున్నా కూడా, విపత్కర పరిస్థితిలోనో, సంకట స్థితిలోనో, వ్యక్తి తన హృదయ పూర్వక ఆకాంక్ష చేతను, ప్రార్థన చేతను, విశ్వాసపూరిత ఆత్మసమర్పణ చేతను దైవసంకల్పాన్ని ఆవాహన చేసినట్లయితే, అప్పుడు తన అత్యుత్తమమైన భవితవ్యం అభివ్యక్తమయ్యే అవకాశం ఉంటుంది. ఆ పిలుపులోని నిజాయితీని బట్టి, అప్పుడు, ఆ వ్యక్తియొక్క సాధారణ జీవనగతిని మార్చుతూ, అత్యుత్తమ భవితవ్యం కలుగ జేసుకుని, అతడి వ్యక్తిగత జీవన ఘట్టాలలో మార్పు తీసుకురాగలదు. బాహ్యచైత న్యంలో ప్రకటితమయ్యే ఇలాంటి సంఘటనలనే మహత్యాలుగా, దైవీఘటనలుగా చెప్పుకుంటారు.

CWM 12:79

ప్రార్థనలోని బలం

ప్రార్థనల సామర్థ్యాన్ని కొన్ని సార్లు సందేహిస్తుంటారు. అసలు ప్రార్థన ఒక అహైతుక చర్య అని, అనవసర ప్రయత్నమని, నిష్ప్రయోజనమని అనుకుంటారు. విశ్వజనీన సంకల్పం తన లక్ష్యాలని అది నెరవేర్చుకుంటూ పోతుందని, అహంకార పూరితమైన ఆవాహనలు, అభ్యర్థనలు దాన్ని కదిలించలేవని అనే మాట నిజమే కావచ్చు. విశ్వవిన్యాసంలో తనని తాను అభివ్యక్తం చేసుకునే పరమాత్మ సర్వజ్ఞుడు కనుక, జరగవలసిన కార్యం ఏదో అతడి సార్వత్రిక దృష్టికి ముందే కనిపిస్తుంది అనే మాట నిజమే కావచ్చు. మానవచింతన నుండి వచ్చే దిశానిర్దేశంగాని, ప్రేరణగాని దానికి అవసరం లేదని, వ్యక్తియొక్క కోరికలు విశ్వక్రమాన్ని నిర్దేశించే ప్రధాన కార

ణాలు కావని, కారాదని అనుకోవడం సమంజసమే కావచ్చు. కాని ఆ విశ్వవిన్యాసంగాని, విశ్వజనీన సంకల్పంయొక్క నిర్వహణగాని, ఏదో యాంత్రికమైన ధర్మంయొక్క ప్రోద్బలం మీద జరగవు. వాటిని అధిలించే శక్తులలో, బలాలలో, మానవ జీవితానికి చెందిన మానవ సంకల్పం, మానవాకాంక్ష, మానవ విశ్వాసాలని కూడా మరి విధిగా కలుపుకోవలసి ఉంటుంది. ఆ సంకల్పం, ఆకాంక్ష, విశ్వాసాల ప్రత్యేక రూపమే ప్రార్థన అవుతుంది. ఎన్నో సందర్భాలలో దాని రూపాలు కాస్త మోటుగా ఉంటాయి. వాటిలో అమాయకత్వం కనిపిస్తుంది. అయితే అది పెద్ద పొరబాటు కాకపోవచ్చు గాని, మరి కొన్ని సందర్భాలలో కాస్త హాస్యాస్పదంగా కూడా ఉంటాయి. అయినా కూడా ప్రార్థనలో నిజమైన శక్తి, సార్థకత ఉంటాయి. మనిషి సంకల్పాన్ని, ఆకాంక్షని, విశ్వాసాన్ని దైవసంకల్పంతో ముడివేసి, ఆ విధంగా సచేతన ఆత్మతో సచేతనంగా, సజీవంగా సంబంధాన్ని కలుపుకునేలా చెయ్యడంలోనే ప్రార్థనలోని శక్తిసామర్థ్యాలు కనిపిస్తాయి. కావాలనుకుంటే మన సంకల్పం, ఆకాంక్ష తమ స్వశక్తి మీదను, స్వయంకృషి మీదను ఆధారపడి పని చెయ్యగలవు. నిమ్నోన్నత ప్రయోజనాల కోసం వాటిని ప్రయోగిస్తూ నిశ్చయంగా గొప్ప సాఫల్యాన్ని సాధించవచ్చు. వాటిని ప్రబల, అనన్య శక్తులుగా వాడడంలో శిక్షణ నిచ్చే సాధనలెన్నో ఉన్నాయి. అందుకు భిన్నంగా, ఆ శక్తి విశ్వజనీన సంకల్పం మీద, లేదా దైవసంకల్పం మీద ఆధారపడుతూ, ఆ సంకల్పానికి విధేయమై నడుచుకుంటూ కూడా పని చేయవచ్చు. ఈ రెండవ పద్ధతిలో కూడా మళ్ళీ రెండు భేదాలు ఉన్నాయి. ఆ సంకల్పం మన ఆకాంక్షకి స్పందిస్తున్నట్టుగా చూడొచ్చు గాని, యాంత్రికంగా, జరిగిన చర్యకి న్యాయబద్ధమైన ప్రతిచర్యగా మాత్రమే ఆ స్పందన జరుగుతున్నట్టు ఊహించుకోవచ్చు. ఇక రెండవ పద్ధతి ప్రకారం, ఆ సంకల్పం మానవాత్మలో జనించిన దివ్యమైన ఆకాంక్షకి, విశ్వాసానికి సచేతనంగా స్పందిస్తున్నట్టు ఊహించుకోవచ్చు. 'యోగక్షేమం వహామ్యహం' అనే వరదానానికి అర్థం తెలిసేలా, ఆ వ్యక్తికి సహాయాన్ని, సరైన దిశానిర్దేశాన్ని, భద్రతని, కోర్కెల సాఫల్యాన్ని ప్రసాదిస్తున్నట్టు ఊహించుకోవచ్చు.

CWSA 24:566-67

అయితే ప్రార్థనలన్నీ ఆలకింపబడతాయని లేదు. ఎంత స్వచ్ఛమైన మనసుతో చేసినవైనా ప్రార్థనలన్నీ నిజమైతే ప్రపంచంలో చెప్పలేని గందరగోళ పరిస్థితి నెల కొంటుంది. దైవోన్ముఖమైన ప్రార్థనకి కూడా వెనువెంటనే స్పందన కలుగకపోవచ్చు. అలాగే భక్తివిశ్వాసాలకి కూడా తక్షణమే సమర్థన లభించకపోవచ్చు. మనిషికి తన జీవనసమరంలో సహాయపడతాయని ప్రార్థన, విశ్వాసాలనే శక్తులు ప్రసాదించబడ్డాయి. అవే లేకుంటే, ఆకాంక్ష (ఆకాంక్షకి మారురూపమే ప్రార్థన). సంకల్పం, విశ్వాసాలే లేకపోతే మనిషి పురోగతిలో అనిశ్చితి ఏర్పడుతుంది. దివ్యశక్తులని కదిలించడానికి ఇవన్నీ సాధనాలు మాత్రమే. దైవీశక్తులు రంగప్రవేశం చేసి వాటి ప్రభావాన్ని ప్రసరించ డానికి, ఆ ప్రభావంయొక్క ఫలితాలు ప్రస్ఫుటం కావడానికి, కొన్ని సార్లు చాలా చాలా కాలం ఎదురుచూడవలసి ఉంటుంది.

*

ప్రార్థనల విషయంలో కఠోరమైన, అనుల్లంఘనీయమైన నియమాలు నిర్దేశించడం సాధ్యం కాదు. కొన్ని ప్రార్థనలు ఆలకింపబడతాయి. కొన్నిటికి స్పందన ఉండదు. ప్రార్థనలన్నీ ఎందుకు ఆలకింపబడవు? అని మీరు అడగొచ్చు. కాని అవి ఎందుకు ఆలకింపబడాలి? అదేమీ యంత్రం కాదు — మీ ప్రార్థన అనే నాణాన్ని రంధ్రంలో వేస్తే అడిగిన వరం ఠక్కున వెలువడడానికి, పైగా మానవాళి అనవరతం అడిగే పరస్పర విరుద్ధమైన కోరికలన్నీ తీర్చాలంటే దేవుడికి తెగని సమస్యే ఏర్పడుతుంది. అలా వాటన్నిటినీ తీర్చడం సాధ్యం కాదు.

*

ప్రపంచంలో జీవిస్తున్నప్పుడు అలాంటి ప్రార్థనలు చేయడం సహజమే (ప్రాపంచిక సమస్యల పరిష్కారంలో సహాయాన్ని కోరడం); కాని దైవం అలాంటి కోరికలన్నీ తీరుస్తాడనో, తీర్చడం ఆయన విధి అనో అనుకోవడం పొరపాటు. సాధకుడి ప్రార్థనలు ఆంతరిక విషయాల గురించి, సాధనా మార్గానికి సంబంధించిన విషయాల గురించి అయ్యుండాలి. దివ్యప్రయాసకి సంబంధించినంత మేరకు మాత్రమే బాహ్యవిషయాలకి సంబంధించిన కోర్కెలు కోరాలి

*

ప్రార్థనల గురించి నీవన్నది నిజం. ఆలాంటిది (వ్యక్తిరహితమైన ప్రార్థన) అత్యున్నత కోవకి చెందిన ప్రార్థన. కాని రెండవ కోవకి చెందిన ప్రార్థన (మరింత వ్యక్తిగతమైనది) కూడా ఆమోదనీయమే, వాంఛనీయమే. సరైన పద్ధతిలో చేసిన ప్రార్థన మనను దైవానికి దగ్గరగా గొనిపోతుంది. ఆయనకి మనకు మధ్య సరైన అనుబంధాన్ని కుదురుస్తుంది.

*

ప్రార్థన విషయానికి వస్తే, ప్రార్థన అనే చర్య, దాని వల్ల ఆంతర్యంలో కలిగే భావమే, — ముఖ్యంగా నిస్వార్థంగా అన్యుల కోసం చేసే ప్రార్థన అయితే — నిన్ను ఉన్నతశక్తితో ముడివేస్తుంది. ఎవరి కోసం అయితే ప్రార్థిస్తున్నావో ఆ వ్యక్తికి ఆ ప్రార్థనల వల్ల ఏ లాభమూ కలగకపోవచ్చు. ఈ విషయంగో ఏం జరుగుతుందో ఇదమిత్థంగా చెప్పడం కష్టం. జరగబోయేది ఎన్నిటి మీదనో ఆధారపడి ఉంటుంది. వారి ఆంతర్యం వికాసమాన స్థితిలో ఉందా, ప్రార్థన వల్ల దిగివచ్చిన ఉన్నత శక్తికి వారి ఆంతర్యం స్పందించగలదా మొదలైన వాటి మీద ఆధారపడుతుంది.

CWSA 29:368-69 *అనువాదం: డా. వి. శ్రీనివాస చక్రవర్తి (9500069322)*

చిత్తశుద్ధి గల ప్రగాఢమైన ప్రార్థన భవితను మార్చగలదు

ప్రశ్న: తగినంత చిత్తశుద్ధితో కూడిన ఆకాంక్ష, తగినంత గాఢమైన ప్రార్థన భవితను మార్చలేవని ఎవరంటారు?

సమా: అనగా మార్చడం సాధ్యమౌతుందని అర్థం!

అయితే అందుకు సరిపడినంత ఆకాంక్ష ఉండాలి, తగినంత ఏకాగ్రతతో ప్రార్థించాలి. మానవ స్వభావానికి ఆ లక్షణం ఆపాదించబడింది. అది దైవానుగ్రహంగా ప్రసాదించబడిన ఒక మహాద్భుతమైన కానుక. కానీ మనిషికి దానిని ఎలా ఉపయోగించుకోవాలో తెలియదు.

దీనిని ఈ విధంగా క్రోడీకరించవచ్చు. మానవ భావనాపరిధిలో వ్యక్తిగత స్వేచ్ఛను నియంత్రించడానికై అడ్డంకులు అనేకం లక్ష్మణరేఖలుగా సమాంతరంగా విధింపబడినప్పటికీ వాటిని అతిక్రమించి చేతనయొక్క శిఖరాగ్ర స్థాయికి ఎలా చేరుకోవాలో తెలిసిన వ్యక్తికి వాటిని అధిగమించి, విషయములను మార్చగల సత్తా కలుగుతుంది. అవి కచ్చితంగా నిర్వర్తించబడినప్పటికి, దానిని నీ కిష్టమైన పేరుతో పిలువచ్చు.

అది కచ్చితమైన స్వేచ్ఛా భావ నిరోధనను స్పష్టమైన స్వాతంత్ర్యంతో జతపరచడం అవుతుంది. దీని నుండి నీ కిష్టమైన రీతిలో బయల్పడవచ్చు.

CWM 5:88

దైవానుగ్రహం కర్మఫలాన్ని పూర్తిగా రద్దు చేయగలదు

నీకు తెలుసా, దైవానుగ్రహం కర్మఫలాన్ని పూర్తిగా ఖండిస్తుందని; ఎండలో నుంచబడిన వెన్నలా దానిని కరిగించివేస్తుందని. నేను ఇప్పుడు మీకు చెప్పుతున్నది అదే. నీవు నా కిప్పుడేమి చెప్పావో అది మరో రకంగా మాట్లాడటం అవుతుంది. నన్ను నేను నీ స్థానంలో నిలుపుకొని అడిగాను, అర్థమయిందా? తగినంత చిత్తశుద్ధితో కూడిన అభిలాష నీకున్నట్లయితే లేక తగినంత ఏకాగ్రతతో నీవు ప్రార్థన సల్పినట్లయితే, ప్రతిదానిని, ప్రతిదానిని మార్చగలవు. ఏదో ఒక మహోత్కృష్టమైన శక్తిని నీలోకి తీసుకు రాగలవు — అది యధార్థంగా ప్రతిదానిని మారుస్తుంది.

CWM 5:191

శక్తులు ప్రవర్తించే తీరు సంకీర్ణమైనది, గ్రహించ వీలు కానిది

ఒక విషయం నిర్దిష్టంగా నిర్ణయించబడిందనిపిస్తుంది. అది ఆ విధంగానే ఉండ బోతున్నది. కానీ నీలో రగిలించబడిన జ్వాలగా ఎగిసిపడే సంకల్పం ఒకటి కలగాలి, ఉన్నతతర దివ్యసంకల్పంతో పొందికగల గొప్ప అభిలాష ఒకటి ఏర్పడింది. దానిని నీవు ఒక సందర్భంలో బలవంతంగా అమలు పరుస్తావు. అప్పుడు ఒక విధమైన సమ్మేళనం .... చేసుకుంటుంది: ఏది జరగవలసి ఉన్నదో అది తప్పకుండా జరుగు తుంది. కానీ దానితోపాటు వేరొకటేదో తటస్థించి పూర్వం జరిగినదాని తాలూకు లక్షణాన్ని మార్పు చెందిస్తుంది. ప్రపంచంలో ప్రాముఖ్యత గల సంఘటనల్లో ఈ విధంగా జరగడం పరిపాటి. ఉదాహరణకు, కలిసికట్టుగా సంభవించే కదలికలు, పరిస్థి తులు, శక్తుల సమీకరణ ఒక యుద్ధ వాతావరణం ఏర్పడటాన్ని అనివార్యం గావిస్తాయి. అయితే ఆ సందర్భంలో ఒకటి వేరొక శక్తిని జోక్యం చేసుకోవడాన్ని స్వాగతిస్తే, పరిణామాల పరిధిని, పర్యవసానాలను కొన్ని సార్లు యుద్ధ వాతావరణాన్ని సైతం, మార్పు చెందించవచ్చు. కాని దానిని పూర్తిగా నివారించలేదు. సర్వ సాధారణంగా చోటు చేసుకొనే ఇట్టి సంఘటనల దృష్టాంతాలను కోకొల్లలు ఈయగలను...

మనసుపై ముద్రపడేలా చెప్పదలచుకున్న దేమిటనగా సమస్య అత్యంత జటిల మైనదని, సూక్ష్మ మైనదని. కొన్నిసార్లు పరిణామాలు కొనసాగుతున్న దిశను కొద్దిగా మార్చవచ్చు, మరికొన్ని సమయాల్లో వాటిని వెనక్కు మళ్ళించవచ్చు; ఇతర సమయాల్లో పరిణామాలకి సంబంధించిన పర్యవసానాలను, దాని అంతర్గత వైఖరిని మాత్రమే మార్చుటకు వీలుంటుంది. సహజంగానే మనుషులు ఈ విషయాలను అతి సామాన్యమైనవిగా గ్రహించి దైవప్రార్థన రూపంలో వ్యక్తపరుచుకుంటారు: ఒక సందర్భంలో "దైవాన్ని నేనేమి అర్థించానో దానిని నాకు ప్రసాదించాడు" అంటారు. విషయం అలా వుంటుంది. వారు అర్థం చేసుకొనే విధానం ఆ విధంగా ఉంటుంది. అది వట్టి అవివేకం. అది ఏ విధంగా జరుగుతుందని తెలుసుకోవాలంటే, నీకు ఒక సార్వత్రికమైన సామూహిక చేతన, కనీసం భూమండలమంత విశాలమైనది ఉండాలి. అంతకు తక్కువ సరిపోదు.


నిజంగా అర్థం చేసుకోవడానికి సార్వత్రిక చేతన కలిగి వుండడం అవసరం. అప్పుడు నీవు అర్థం చేసుకోగలవు.

CWM 5;192-93

నేను నీతో ఉన్నాను

నేను నీతో ఉన్నాను. ఎందుచేతనంటే నేనే నీవు లేక నీవే నేను.

"నేను నీతో ఉన్నాను" సూచించే సందర్భాలు కోకొల్లలు. ఎందుకనగా ప్రతి స్థాయిలోను, ప్రతి స్తరంలోను, పరమోత్కృష్టమైన దివ్యచేతనాస్థాయినుండి నా అత్యంత భౌతిక మైన చేతన వరకు నేను నీలో ఉన్నాను. ఇక్కడ, పాండిచ్చేరిలో నా చేతనను పీల్చకుండా నీవు ఊపిరిని పీల్చలేవు. అది సూక్ష్మభౌతికంలో వాతావరణా న్నంతా దాదాపు స్థూలరూపంలో వ్యాప్తి చెంది ఇక్కడికి ఏడుమైళ్ళ దూరంలో నున్న కొలను వరకు విస్తరించి ఉంది. అంతకు మించి, భౌతికమైన ప్రాణిక స్తరంలో నా చేతనను అనుభూతి చెందవచ్చు. అటు తరువాత మానసికస్తరంలోను, ఇతర ఉన్నత స్తరాలలో ప్రతి చోట అనుభూతి చెందవచ్చు. నేను ఇక్కడికి మొదటిసారి వచ్చినప్పుడు తీరానికి పది మైళ్ళ దూరంలో నున్నప్పుడే సముద్రంలో పదిమైళ్ళు — కిలోమీటర్లు కాదు. శ్రీఅరవిందుల వాతావరణ అనుభూతి కలిగింది, భౌతికంగా అనుభవించాను. అది అతి ఆకస్మికంగా జరిగింది. అత్యంత వాస్తవికంగా నుండింది.



ఒక స్వచ్ఛమైన ప్రకాశమానమైన వాతావరణ మది, ఉత్సాహభరితమైనది, ఎంతగా నంటే నిన్ను అమాంతంగా పైకెత్తివేయ గలిగినంతగా.

చాలా కాలం క్రిందట, శ్రీఅరవిందుల కిది స్ఫురించింది. అది మీ కందరికి సుపరిచితమైనదే. అది ఆశ్రమంలో ప్రతి చోటా ప్రదర్శించబడింది: "ఎల్లప్పుడూ శ్రీమాత నిన్ను గమనిస్తున్నట్లుగా నడుచుకో. ఎందుకనగా, నిజంగానే ఆమె ఎల్లప్పుడు హాజరై ఉంటుంది."

ఇది కేవలం ఒక సామాన్యమైన వాక్యం కాదు. ఇవి కేవలం పదాలు మాత్రమే కావు., అది ఒక వాస్తవం. నేను నీతో నుండడం అత్యంత వాస్తవం. సూక్ష్మదృష్టి గలవారు నన్ను చూడగలరు.

చెప్పాలంటే, నా శక్తి ఇక్కడ ఎడతెగకుండా పనిచేస్తుంటుంది. అస్తిత్వంయొక్క మానసిక మూలాలను నూతన బాంధవ్యాలతో అనుసంధాన పరచడానికి వాటిని తరచుగా మార్పు చెందిస్తూ నీ స్వాభావిక లక్షణాల విభిన్న కోణాలను నీకు విశదీక రించడానికి. తద్వారా ఏది మార్చబడాలో, ఏది వృద్ధిపరచబడాలో లేక వదలివేయ బడాలో దానిని నీకు తెలియజేయడానికి పనిచేస్తుంటుంది. ఇవన్నీ గాక, నీకు నాకు మధ్య ఒక ప్రత్యేకమైన వ్యక్తిగతమగు ప్రేమానుబంధం ఉంది. అలాగే ఎవరైతే శ్రీఅరవిందులయొక్క, నాయొక్క బోధనలతో ప్రభావితులయ్యారో వారికి నీకు మధ్య కూడా ఒక అనుబంధం ఉంది. ఈ విషయంలో దూరాభారం లెక్కలోనికి రాదు. నీవు ఫ్రాన్స్‌లో ఉండొచ్చు, ప్రపంచంలో ఏ కొసనైనా ఉండొచ్చు, లేక పాండిచ్చేరిలోనే ఉండొచ్చు, ఈ బంధం మాత్రం వాస్తవమైనదిగా నుంటుంది, నిరంతరంగా నుంటుంది. నా కోసం పిలుపు వచ్చిన ప్రతిసారి, ఒక శక్తిని ప్రయోగిం చాలని, ఒక ఉత్సాహాన్ని కలిగించాలని, ఒక రక్షణ నీయాలని నాకు తెలియజేయడానికై సందేశ మందిన ప్రతిసారి, ఏది అవసరమో, అది నేను చేస్తాను. ఈ సమాచారాలు ఏ క్షణాననైనా నీకు అందవచ్చు, నేను ఏదో మాట్లాడుతున్నప్పుడో లేక ఏదో పని చేస్తున్నప్పుడో, హఠాత్తుగా మధ్యలో ఆపివేయడం అనేకసార్లు మీరు గమనించి ఉంటారు. దాని అర్థం ఏదో ఒకటి, ఏదో సందేశం అందుతున్నదని, నేను దానిపై కేంద్రీకరించానని, ఎవరినైతే నేను నా శిష్యులుగా స్వీకరించానో, ఎవరికైతే నేను ప్రత్యుత్తరంగా 'సరే' అని తెలిపానో — అక్కడ నేను అభివ్యక్తమవుతాను. ఎప్పుడు అవసరమైనా ఈ అభివ్యక్తి ఏం జరుగుతున్నదో నాకు తెలియపరుస్తుంది....

ఏదో ఒక కారణంగా, నా సహాయాన్ని అర్థిస్తూ నాకు వ్రాసినట్లయితే, "నేను మీతో ఉన్నాను" అని నేను సమాధాన మిచ్చినట్లయితే, దాని అర్థం నీకు నేను పంపిన సందేశం క్రియాశీల మయిందని, నీవు నాక్రియాశీలమైన చేతనలో సైతం కొంతసేపు ఉన్నావని — అనగా అవసరమైనంత సమయం. నీకు నాకు మధ్య నున్న బంధం ఎప్పుడికీ తెగిపోదు. చాలా కాలం క్రిందట ఆశ్రమాన్ని వదిలి ఒక విధమైన తిరుగుబాటు భావనతో వెళ్ళిన వారున్నారు, అయినప్పటికీ వారిని గురించి నేను తెలుసుకుంటూనే ఉంటాను, వారిని పరిరక్షిస్తూనే ఉంటాను. మీరెప్పటికీ త్యజించబడరు.

CWM 13:73-74 — *ది మదర్*

అనువాదం: అందుగులపాటి కైలాసపతి (04024240669)

కొందరు ప్రార్థనను ఇష్టపడరు. వారి హృదయాంతరాళంలోకి వారు అంతర్ముఖులైతే అదెంతో గొప్ప అనుకుంటారు. — అది అధమమైన స్వాతిశయం.. ఇంకా కొందరుంటారు — ఆకాంక్ష అంటూ లేనివారు. వారు ప్రయత్నిస్తారు కాని ఆకాంక్షించలేరు. ఎందువల్లనంటే వారిలో 'సంకల్పం' అనే జ్వాల రగలలేదు. అందుకు కారణం 'నమ్రత' అనే జ్వాల వారిలో లేదు. రెండూ అవసరమే. గొప్ప నమ్రత ఉండాలి, కర్మ రాహిత్యానికై కావలసిన గొప్ప సంకల్పమూ ఉండాలి.

CWM 5:92 — *ది మదర్*

ప్రార్థన — ఆధ్యాత్మిక జీవనంలో ఒక భాగం

క్షేత్రాలలో వాతావరణం

నేను చూశా ఫ్రాన్స్‌లో — ఒక అందమైన, అత్యద్భుతమైన — పవిత్రమైన — ఒక ప్రధాన చర్చిని — ఒక స్మారక భవనాన్ని — దానిలో ఉన్న ఒక పెద్ద నల్లని, ప్రాణిక సాలెపురుగును, ఆ ప్రదేశమంతా విస్తరించి యున్నది దాని గూడును. అది అంది పుచ్చుకుంటోంది, అక్కడి భక్తుల భక్తిని, వారి ప్రార్థనలను, వారి నుండి వెలు వడే శక్తిని. అది అంత ఆనందించతగ్గ దృశ్యము కాదు.

అక్కడి ప్రజలు ప్రార్థిస్తున్నారు, దైవస్పర్శను అనుభూతి పొందుతున్నారు. వారి ప్రార్థనల నుండి — (కాని దైవానికి దూరమౌతున్నారు) అచట ఉన్న విషయం ఇది. వారికి విశ్వాస మున్నది, అది చెడును మంచిగా మార్చగలదు. వారికా నమ్మకమున్నది. అందుచే నేను వెళ్ళి వారితో — "మీరు దైవాన్ని ప్రార్థిస్తున్నా మనుకుంటున్నారా? కాదు — ఒక పెద్ద ప్రాణిక సాలెపురుగును. అది మీ ప్రార్థనలను, శక్తులను, అన్నింటిని ఆస్వాదించి బలపడుతున్నది. కాని ఈ మాటలు వారికి, సానుభూతికరంగా ఉండకపోవచ్చు. నిజంగా — ఇదే విధంగా ఉంటోంది అన్ని చోట్లా — (ప్రార్థనా స్థలాల్లో) ప్రాణిక సత్తాలు ప్రజల ఉద్వేగాలను అంది పుచ్చుకుంటు న్నాయి, బలపడ్తున్నాయి. చాలా, చాలా, తక్కువ మంది మాత్రమే — కోటిలో ఒక్కడు — చర్చికి కాని, దేవాలయానికి కాని, వెళ్తారు — ఏదో భగవంతుని నుండి పొందడానికి కాదు — అడుక్కోడానికి కాదు — తమని తాము, భగవంతునికి అర్పణ చేసుకుందుకు; తాము పొంది ఉన్నదానికి కృతజ్ఞతలు చెప్పుకునేందుకు.
CWM 6:194-195

ఆధ్యాత్మిక జీవితంలో ప్రార్థన, ఆకాంక్ష ఒక భాగం

అవి వ్యతిరేకం కాదు, ఆత్మసమర్పణకు. కాని, ఒక షరతు. ప్రార్థన, ఆకాంక్ష — ఫలించినా, ఫలించకపోయినా వ్యక్తి కలత చెందరాదు. అతడు తన విశ్వాసాన్ని, ఆత్మనిబ్బరాన్ని, స్థిరంగా నిల్పుకోవాలి. సాధారణ జీవితంలో — భగవంతునితో మానవ సంబంధాలలో — ప్రార్థన ఒక ముఖ్య సాధనం, ఒక పరికరం. దానికి వస్తుంది సమాధానం తరచుగా, సాధారణంగా. కాని, ఎల్లప్పుడూ కాదు. సమాధానం

రానపుడు కూడ. భక్తుడు తన విశ్వాసాన్ని నిలబెట్టుకుని ఉంటాడు, దైవంపై. అతడు అర్థం చేసుకుంటాడు — సమాధాన మిచ్చుట, దైవేచ్ఛ కాదని; లేదా — సమాధానం వచ్చేవరకు అతడు ప్రార్థిస్తాడు దైవాన్ని, ఇంకా ఆర్ద్రంగా. అది ఆధారపడ్తుంది, పరిస్థితుల పైనా, వ్యక్తి పైనా. సాధకుడు కల్పించుకోవచ్చు ఇతరుల విషయాలలో. కాని అతడు ఉండాలి నిస్సంగుడుగా, ఇతరుల విషయాలలో కల్పించుకోడానికి.

CWSA 29:365-366

ప్రార్థనలు, స్తుతులు దైవాన్ని పొందే సాధనాలు

దైవాన్ని పొందే ఒక ముఖ్య మార్గం — ప్రార్థన, స్తుతి. కాని, ఇది అందరకు సరిపడదు. జ్ఞానమార్గంలో వాళ్ళు — ధ్యానాన్ని, ఏకాగ్రతను ఆశ్రయిస్తారు. కర్మమార్గంలో వాళ్లు, పనులను అంకితం చేయడం మంచిది, మంచి పద్ధతి. ప్రార్థనలు, స్తుతులు భక్తికి అంగాలు. కాని అవి, మరే గొప్ప అంగాలేమీ కావు.

నిష్కామ ప్రేమే, అత్యంత పరిపక్వమైన భక్తి. అట్టి ప్రేమ, భక్తి — భగవంతుని నిజాత్మను పొందగలదు — స్తుతులు, ప్రార్థనల ద్వారా. కాని తర్వాత — అది — వాటి అవసరాన్ని అధిగమిస్తుంది, భగవంతుని ఆత్మానందంలో లీనమౌతుంది. కాని వీటి సాయం లేనిదే — అట్టి ఆనందాన్ని పొందగల భక్తుడు చాలా అరుదుగా ఉంటాడు. కాని, ఏ సాధన అవసరం లేకుండానే, స్తుతులు, ప్రార్థనల వల్ల హృదయం ఉప్పొంగుతుంది. ఇక్కడ జ్ఞాపకం ఉంచుకోవాల్సిన విషయం ఏమిటంటే — మార్గం, మన ధ్యేయం కాదు. నా మార్గం ఇంకొకరికి సరిపడకపోవచ్చు. చాలామంది భక్తులలో ఒక దురభిప్రాయం ఉన్నది — స్తుతులు, ప్రార్థనలలో ఆనందం పొందలేనివాడికి ఆధ్యాత్మికత లేదని. ఇది ఒక చిహ్నం — సంకుచిత్వానికి, తప్పుకు. బుద్ధుడు పాల్గోలేదు — ప్రార్థనలలో, స్తుతులలో. కాని ఎవ్వరు చెప్పగలరు, బుద్ధునిలో ఆధ్యాత్మికత లేదని. స్తుతులు, ప్రార్థనలు అభివృద్ధి చెందాయి — భక్తిమార్గంలో సాధనకు మాత్రమే.

బెంగాలీ రాతలు, పుట. 186

అనువాదం: యస్. వై. సోమయాజులు (6281730339)

భగవంతునితో బాంధవ్య మేర్పరచుకొనడాని కొక ఆలంబన ప్రార్థన

నిమ్న భూమికలో వున్నంత కాలం అది యెక్కువగా అహంకారంతోనూ, ఆత్మ-భ్రాంతితోను నిండి వుండే బాధవ్యాన్నే కలిగించేందుకు ప్రార్థన మనకు సహాయపడ్తుంది. కాని ఆ పిదప, దాని వెనుక ఉన్న ఆధ్యాత్మికసత్యం వైపు ఆకర్షితుల మౌతాం. అప్పుడు అడిగినది లభించిందా అనేది అసలు విషయం అవ్వదు, స్వయంగా బాంధవ్యం, భగవంతునితో మనిషి జీవితం పెట్టుకొనే సంబంధం, సచేతన పరస్పర ఆదానప్రదానలు మాత్రమే పరిగణనలోకొస్తాయి. ఆధ్యాత్మిక విషయాల్లో, ఆధ్యాత్మిక ప్రయోజనాల అన్వేషణలో, యీ సచేతన బాంధవ్యానికి యెంతో గొప్ప శక్తి వుంది. మన స్వకీయ, పూర్తిగా తన మీద తనకుండే నమ్మకంతో సాగే పెనగులాట, కృషి కన్న అదెంతో గొప్ప శక్తివంతమైనది, అది నిండైన ఆధ్యాత్మిక యెదుగుదలకు, అనుభవాన్ని కొనితెస్తుంది. చివరకు యే గొప్పదాని కోసం అది మనల్ని సన్నద్ధం చేసిందో దానిలో అది అవశ్యం అంతమవ్వాలి — వాస్తవానికి మనం ప్రార్థన అని యే రూపాన్ని పిలుస్తున్నామో, అది విశ్వాసం, సంకల్పం, ఆకాంక్ష వున్నట్లైతే అదేమంత ముఖ్యం కాదు — లేకపోతే బాంధవ్యంలోని ఆనందానుభూతి కోసం వున్నా వుండవచ్చు. అది నిజం చేసుకోవాలనే దాని విషయాలు, ఆర్తి అనేవి అత్యున్నత ఉద్దేశ్యరహిత భక్తి స్థాయికి మనం చేరుకొనేంతవరకు ఉన్నతోన్నతం అవుతూ వుంటాయి. ఉద్దేశ్యరహిత భక్తి లేక అకారణ భక్తి అనేది దివ్యభక్తికి సంబంధించినది, అది శుద్ధం, యే విధమైన యితర అభ్యర్థన లేక ఆరాటమూ లేని నిరాడంబరమైనది.
CWSA 24:565

దైవంతో బాంధవ్యాల స్వభావం

దైవం యెడల యీ వైఖరి నుండి ఉద్భవించే బాంధవ్యాలు బిడ్డతో మాతాపితరుల కుండే బాంధవ్యాలు, దివ్యసఖునితో వుండే సంబంధాల లాంటివి. మానవ అంతరాత్మ దైవం దగ్గరకు సహాయం కోసం, రక్షణ కోసం, మార్గదర్శకత్వం కోసం, సఫలత కోసం యీ బాంధవ్యాలుగా వస్తుంది — లేక జ్ఞానం గనుక లక్ష్య మైతే, దైవం జ్ఞాన భాస్కరుడు గనుక, దివ్యమార్గదర్శకుడు, గురువు, జ్ఞానప్రసాది అని వస్తుంది — లేక బాధావ్యధ నుండి ఉపశమనం పొందడానికి, ఊరట చెందడానికి, విడుదల గావ

డానికి వస్తుంది. అది బాధపడడం నుండి విడుదల గావచ్చు, లేక బాధకు ఆలవాలమైన ప్రపంచ మనుగడ నుండి విడుదల కావచ్చు, లేక దాని ఆంతరిక, నిజమైన కారణాల నుండి విడుదలకు మానవాంతరాత్మ దైవం చెంత కొస్తుంది.[1] వీటిల్లో ఒక కొంత వరుస క్రమాన్ని మనం చూస్తాం. ఎందుకనంటే, పితృత్వ బాంధవ్యం యెప్పుడు కూడా తక్కువ సాన్నిహిత్యాన్ని, తీవ్రతను, అనురాగాన్ని కలిగి వుంటుంది, బయటకు అంతగా ప్రకటిత మవ్వదు, అందుచేత అత్యంత సన్నిహిత యేకత్వాన్ని కాంక్షించే యోగంలో పితృత్వ బాంధవ్యాన్ని అంతగా కోరరు. దివ్యసఖుని బాంధవ్యం మధుర తరమైనది, అధిక సన్నిహితత్వం కలిగి వుంటుంది. అసమత్వంలో సైతం, ఒక సమత్వాన్ని, సాన్నిహిత్యాన్ని అది అంగీకరిస్తుంది, పరస్పర ఆత్మార్పణ కది ఆరంభ దశ అవుతుంది.. దాని అత్యంత ప్రగాఢ సన్నిహిత దశలో యిచ్చిపుచ్చుకోవ డాలు అదృశ్యమైపోయినపుడు, ప్రేమ కుండే సమస్తాన్నీ సంతృప్తిపరచడమనే ఒకే ఒక్క ఉద్దేశ్యం తప్ప మరే ఉద్దేశ్యమూ లేనిదిగా యీ బాంధవ్యం తయారవు తుంది. సృష్టి లీలలో తోటి ఆటగాని కుండే ఆనందకర, స్వేచ్ఛామయ బాంధవ్యంగా అది మారుతుంది. అంతకంటె యింకా సన్నిహితమూ, యింకా ఆత్మీయమూ అయినటువంటి బాంధవ్యం తల్లీబిడ్డల బాంధవ్యం. అందుచేత, అది ఎక్కడెక్కడ మతపరమైన ప్రేరణ అత్యంత అధికంగా ఉత్కటమై, మనిషి హృదయం నుండి అత్యంత నును వెచ్చగా యెగసి పడుతుందో అక్కడక్కడ అది పెద్ద పాత్రను పోషిస్తుంది. తన సమస్త కోరికలకు, యిబ్బందులకు అంతరాత్మ దివ్యమాతృ-అంతరాత్మ దగ్గరకు పోతుంది. దివ్యమాత అభిలాష కూడా అలా జరగాలనే, అలా అయినపుడే ఆమె తన ప్రేమహృదయాన్ని గ్రుమ్మరించగలదు. అది కూడా ఆమె వైపుకే తిరుగుతుంది, ఎందుకనంటే ఆమె స్వయం-స్థితమైన ప్రేమ స్వభావం అదే గనుక, ప్రపంచంలో మన సంచారాల నుండి దేనివైపు మనం తిరుగుతామో, యే యెడదలో మన విశ్రాంతి కనుగొనగలమో ఆ మన యింటి వైపు మన దృష్టిని మరల్చుతుంది.

CWSA 24:567-68

---

[1] *చతుర్విధ భక్తులలో యీ మూడు తరగతులవారినీ, ఆర్తుడు, అర్థార్థి, జిజ్ఞాసులను కూడా భక్తులుగా గీత గుర్తించింది.*

అత్యున్నతమూ, మహనీయమూ అయిన బాంధవ్యం

సాధారణ మతపరమైన ఉద్దేశ్యాలు వేటితోనూ ఆరంభం కానటువంటి, కాని విశేషించి యోగసారంనుండి మొదలయ్యే బాంధవ్యం అత్యున్నతమూ, మహనీయమూ అయినది. అది స్వయంగా భక్తి స్వభావం నుండే వెల్లు వెత్తుతుంది. అది ప్రేమించు వాని, ప్రేమించబడేవాని ప్రేమావేశం. తమ సాధారణ విధానంలో, దాని కేమీ స్థానం యివ్వని, అది లేకుండానే సాగిపోయే మతాల లోనికి కూడా యీ రూపం గల దివ్యపరితాపం దారి చేసుకుంటూ పోయింది. ఇచట అది అడిగేది ఒక్క ప్రేమనే, భయపడేది ప్రేమరాహిత్యానికే, ఉండే ఒకే ఒక్క విచారం, ప్రేమ యెడబాటు వల్ల కలిగేదే. ఎందుకనంటే తక్కిన సమస్తమూ ప్రేమికునికి లేనట్లే లేక సంఘటనలుగా మాత్రమే యెదురయ్యేవి, లేక ప్రేమ ఫలితాలుగానే గాని ప్రేమలక్ష్యాలు లేక పరి స్థితులుగా గాదు. నిజానికి సమస్త ప్రేమ స్వయం స్థితం, ఎందుకనంటే అది అస్తిత్వంలో యేకత్వం అనే రహస్యభావం నుండి పొటమరిస్తుంది. ఇప్పటికీ కూడా తాము ఒక దాని నుండి మరియొకటిగా భిన్నమై వున్నామని భావించే అంతరాత్మల మధ్య హృదంయలో గల ఆ యేకత్వ వాంఛ నుండి ఆ భావన పొటమరిస్తుంది. అందుచేత యీ యితర భాంధవ్యాలన్నీ కూడా, వాటి స్వయంస్థితియైన ఉద్దేశ్యరహిత అస్తిత్వా నందంలోనికి, కేవలం ప్రేమలోని ఆనందం కోసమే చేరుకొంటాయి. కాని యింకా అది, మొదటినుండి చివరి వరకు, యితర ఉద్దేశ్యాలలో వాటి క్రీడాసంతృప్తిని కొంతవరకు కనుగొంటాయి. కాని యిక్కడ ప్రారంభం ప్రేమ, అంత్యం ప్రేమ, లక్ష్యం మొత్తం ప్రేమ. స్వంతం చేసుకోవాలనే కోరిక నిజాని కుంటుంది, కాని యిది కూడా, స్వయం స్థిత ప్రేమ నిండుదనంలో, తన భక్తి యెప్పటికీ క్షీణించకూడదనే లేక లేకుండా పోకూడదనే భక్తుని సరళమైన ఆంతర అభ్యర్థనలో అధిగమించబడుతుంది. అతడు స్వర్గాన్నడగడు, లేక జన్మ లేకుండా చేయమని అడగడు, మరేదీ కావాలనీ అడుగడు, కాని తన ప్రేమ లేక భక్తి శాశ్వతంగా వుండాలనీ పరిపూర్ణమైనదిగా ఉండాలని మాత్రమే అడుగుతాడు.

CWSA 31:569

స్వభావతః సంసారం అశాంతి క్షేత్రం. సరైన పద్ధతిలో దాని ద్వారా సాగిపోవాటంటే, అతడు తన జీవితాన్ని, కర్మలను దైవానికి సమర్పించి, ఆంతరంలో వున్న దైవశాంతి

కోసం ప్రార్థించాలి. మనస్సు ప్రశాంతమైనప్పుడు, జీవితాన్ని మదర్ పోషిస్తున్న ట్లనుభూతి చెందగలిగి, సమస్తాన్నీ ఆమె హస్తాల్లో పెడ్తాడు.

*

దైవాన్ని యెల్లప్పుడూ స్మరిస్తూ వుండడం, మనం నడువ వలసిన మార్గంలోని అవ రోధాలుగా కష్టాలను స్వీకరించడం, నిరంతరం దైవసహాయాన్ని, రక్షణనూ కాంక్షిస్తూ ప్రార్థించడం తన హృదయాన్ని, చేతనను ఆధారభూతమైన దైవసాన్నిధ్యాన్ని ఉన్ముఖమయ్యేట్లు చేయడం అనే వాటి ద్వారా ఆమె సాధనామార్గంలోకి ప్రవేశించడానికి ఆమె యిప్పుడున్న స్థితిలో చేయవలసిన ఒకే పని.

CWSA 31:345 *అనువాదం:* కె. వి. రావు *(9849929254)*

బాహ్య వస్తువుల కోసం కాదు; అంతరంగం కోసం ప్రార్థించాలి

ప్రశ్న: "సాధకులు అంతరంగ విషయాల కొరకు సాధన చేయాలి; బాహ్యావిష యాల కోసం కాదు. బాహ్యావిషయాలు కూడా అంతరంగ సాధనకు దోహదపడేలా వుండాలి" అని మీరు సెలవిచ్చారు. ఈ వాక్యంలోని రెండవ భాగం నాకు సరిగ్గా అర్థం కాలేదు. దయతో వివరిస్తారా, మాతా?

సమాధానం: బాహ్యావస్తువులను మనం సహజంగా సౌకర్యం కోసమో, సంతోషం కోసమో కోరుకుంటాము. కొన్ని సందర్భాలలో మన ఆధ్యాత్మిక జీవితంలో కూడా విజయాన్ని ఆకాంక్షించి దానికి తగినట్లు అనుసరిస్తాము. అది మన అంతరంగ వైఖరికి సంబంధించినది. మాట వరసకు చెప్పాలంటే కమ్మని భోజనం కావాలని ప్రార్థించావనుకో, అది కేవలం నీ నాలుకకు తృప్తి పరటానికే. సాధకుడు చేయవలసిన పని కాదు ఇది. కాని శ్రీమాత నిర్వహించే కార్యక్రమాలకు ధనం కావాలని ప్రార్థించా వనుకో! అది నిజమైన ప్రార్థన అవుతుంది.

CWSA 32:315

చైత్యపురుషుని వ్యక్తపరిచే మార్గం

మనసు తనకు కావలసిన విధంగా భావాలను రూపొందించుకుంటుంది. తగిన విధంగా నిర్వహించుకుంటుంది. అంతరాత్మ గనుక మనసును అదుపులో వుంచ గలిగితే, అది ఇంకా మంచిది. మనసు దానంతట అది అంతరాత్మను వ్యక్తం

చేయలేదు. దేని పాత్ర దానిదే! కాని వాటి పాత్రలు తల్లక్రిందయినాయి. భవిష్యత్తులో అంతరాత్మను వ్యక్తం చేయటానికి మనసు దోహదపడే మాట వాస్తవమే. అప్పటికి బాహ్యచేతనను కూడా అది అదుపులో ఉంచగలుగుతుంది. ఇది ఇంకా ముందే జరగటం అరుదు. మనసు ఒక విధంగా చూస్తే అంతఃచేతనకు తగిలించిన ముసుగు వంటిది. ఒక విధంగా అది అడ్డంకి కూడా!

అన్నిటి కంటే ముందు చైత్యపురుషుడు ప్రతిదానిపై తన ఆధిపత్యాన్ని ధృడ పరచుకోవలసి ఉంటుంది. ఇంట గెలిస్తేనే గదా, రచ్చ గెలిచేది! ఇలా జరిగితే మిగ తావన్నీ అవే చక్కబడతాయి.

ఇక బాహ్యంలోని భౌతిక జీవనం గురించా? అది (బాహ్యం) చాలా అల్పప్రాణి. దానికి ఏమీ తెలియదు. స్వంతగా ఏ పనీ చేయలేదు. అది చేయగలిగినదంతా చైత్యపురుషుని ఆవిర్భావానికి తోడ్పడటమే! (ఇక్కడ శ్రీమాత మెల్లగా మాట్లాడు తారు) అది చేయగలిగిందంతా ఒక శిశువులా ఉన్నది ఉన్నట్లు చెప్పటం, కాంక్షించటం, ప్రార్థించటం, బ్రతిమలాడుకోవటం,, అంతరార్థాన్ని తెలుసుకోవాలని అనుకోకుండా అమాయకంగా వుండటం, నిజంగా తర్కించటం, అర్థం చేసుకోవాలని ఆరాటపడటం ఈ అనుభవంలోని అడ్డంకులు. నీవు ఒక స్థాయికి వస్తే నీలో ఏదో తెలియని స్పందన మొదలౌతుంది. అది నీ చేతనను ప్రభావితం చేసి, నిన్ను మార్చివేస్తుంది. తీవ్రమైన ఆకాంక్షయొక్క వత్తిడికి గురిచేస్తుంది. ఏం జరుగుతుందో, జరగబోతోందో తెలుసుకో వాలని కుతూహలం వేస్తుంది. పరిస్థితులు ఎలా వ్యక్తం అవుతాయో అదే ఆదుర్దాలో గది నుండి బయటబడిన తరువాత ఏం చేయాలో నీకు తెలియదు!

CWM 7:42

మన కృతజ్ఞతను వ్యక్తం చేయటంలో ఉత్తమ పద్ధతి

అహంకారాన్ని పూర్తిగా వదిలిపెట్టి, రూపాంతరం చెందటానికి సర్వదా ప్రయత్నించటమే మనం చేయగలిగినదల్లా. ఇంతకంటె ఉత్తమమైనది లేదు. కాని ముందు ఇతరులలో మార్పు వస్తుందేమోనని చూస్తాము. అప్పటి దాకా మనలో కూడా ఈ మార్పు ప్రారంభం కాదు. ఈ భావమే దుష్టత్వానికి ఆయువుపట్టు. అసలు ఇతరుల సంగతి మన కెందుకు? మనలో మార్పంటూ రావటమే పదివేలు.

ప్రశ్న: మరి ఈ తరహా మనోచేతనను నేను పొందటం ఎలా?

సమా: "ఆకాంక్ష, ప్రార్థన, ఏకాగ్రతతో మనసును లగ్నం చేయటం ద్వారా".

CWM 17:102 అనువాదం: కె. ఆర్. యల్. నరసింహారావు

(9848848291)

రెండు ముఖ్యమైన ఉన్మీలనములు

ఇక్కడ అతి ముఖ్యమైన విషయాలు రెండున్నాయని స్పష్టం అవుతుంది. హృదయ, మానసిక కేంద్రాలు వాటి వెనుకగాను, వాటి పైగా నున్నదానికి తెరుచుకోవడం. మానసిక కేంద్రాలు ఉన్నతతర చేతనకు తెరుచుకుంటాయి. మానసిక అస్తిత్వానికి, ఉన్నత చేతనకు మధ్యగల సంబంధం సిద్ధి పొందటానికి ప్రధానమైన మార్గం. మొట్టమొదట తెరుచుకోవటం హృదయంలో కేంద్రీకరించటం ద్వారా, దైవాన్ని మన లోపలికి ప్రత్యక్షమవమని పిలుపు ద్వారా, మానసిక అస్తిత్వం ద్వారా మొత్తం ప్రకృతి నంతా వశం చేసుకొని నడిపించమనే పిలుపు ద్వారా జరుగుతుంది ఆకాంక్ష, ప్రార్థన, దైవభక్తి, ప్రేమ, శరణాగతి అనేవి ఈ మొత్తం సాధనకు ప్రధానమైన ఆధారాలు. వీటికి తోడు మన ఆకాంక్షకి ఏవేవి అడ్డుగా వున్నాయో వాటిని తిరస్కరించాలి. చైతన్యాన్ని శిరోభాగంలో కేంద్రీకరించడం ద్వారా (తర్వాత దానికి పైగా) దివ్యమైన ప్రశాంత స్థితి, దైవశక్తి, దివ్యతేజం, దివ్యజ్ఞానం, దివ్యానందం అస్తిత్వంలోనికి దిగిరావాలనీ అభిలాష, పిలుపు స్థిరమైన సంకల్పం ద్వారా జరుగుతుంది — ముందుగా దివ్యమైన ప్రశాంతస్థితి కోసం లేదా దానితో పాటు దివ్యశక్తి సైతం దిగిరావాలని అభిలాష.

CWSA 30:328

భక్తి, ప్రేమ మానసిక కదలికలో భాగాలు

భక్తి, ప్రేమ మానసిక కదలికలో భాగాలు, దానిలో అధిక భాగాన్ని ఆక్రమిస్తాయి. మానసిక మార్పుకై నీకున్న ఆకాంక్షలో నువ్వు భక్తిని, ప్రేమను సైతం ఆకాంక్షిస్తావు. కానీ వైష్ణవ సాధనలో మాదిరిగా ఒక ఏకైక కదలికతో నీ ఆకాంక్షను పరిమితం చేయడానికి అది ఉపయోగపడదు. ఎందుకనగా ఈ యోగం అతి సమృద్ధమైనది, అంతటిని తనలో ఇముడ్చుకొని ఉంటుంది, కానీ వైష్ణవ సాధనలో ఏది ప్రధానమైనదో దానికి మాత్రమే పరిమితమై వుండదు. నువ్వు బృందావనాన్ని దర్శించినా లేకపోయినా

అది ముఖ్యం కాదు. ప్రేమ, భక్తి ద్వారా అంతరంగ వైక్యతను సాధించడం ముఖ్యం.

CWSA 30:362

సాధనయొక్క ప్రారంభదశలో "నమ్మకంతో కూడిన ఏకాగ్రత, శ్రద్ధ, చిత్తశుద్ధి" మించి వేరేది అక్కర లేదు. నీ కిష్టం వుంటే ప్రార్థనకు, నామాన్ని జతపరచవచ్చు.

ప్రాథమిక మానసిక స్థాయిలో మంచి పుస్తకాలు చదవడం ఉపయుక్తంగా నుంటుంది — అవి మనసుని సంసిద్ధపరుస్తాయి, దానిని సరియైన స్థితిలో వుంచుతాయి — ఒకవేళ ఎవరైన సున్నితమైన మనస్సు కలవారైతే మానసిక స్తరంలో వాస్తవమైనదానిని గుర్తించి క్షణికమైన దర్శనాన్ని సైతం పొందగలుగుతారు. తరువాత వాటి ఉపయోగం తగ్గిపోతుంది — నీలో నువ్వు సరియైన జ్ఞానం మరియు అనుభవాన్ని పొందగలగాలి.

CWSA 31:63

ఎవరూ కూడా ఈ యోగంలో లాంఛనప్రాయంగా ప్రవేశపెట్ట బడరు. శ్రీమాతచే ఎవరు అంగీకరించ బడతారంటే, ఎవరికైతే ఈ మార్గానికో లేక శ్రీఅరవిందుల కార్యక్రమం కోసం వారి అంతరంగంలో ఒక పిలుపు వినిపిస్తుందో లేక ఎన్నుకోబడ్డారని తెలుస్తుందో వారు మాత్రమే! ఇక్కడ నుండి శ్రీమాత శక్తి ప్రసరణను ఎవరైతే స్వీకరించడానికి తెరుచుకొని వుంటారో, అట్టి వారు పిలువబడినవారిగా, ఎన్నుకోబడిన వారిగా పరిగణింపబడతారు. ఎవరైతే ప్రస్తుతం చేస్తున్న పనిని, చేస్తుండటంలో కొంత కాలానికి ఆ శక్తిని అందుకోవడానికి తెరుచుకో గలుగుతారో, వారు ఈ మార్గానుసరణకు ఉద్దేశించబడినవారిగా భావించబడతారు. మహిమ అవసరం లేదు. ప్రార్థన, ఆకాంక్ష సరిపోతాయి. అంతరంగంలో శ్రద్ధాసక్తి, నిజమైన పిలుపు వున్నట్లయితే.

CWSA 35:542 *అనువాదం: తుమ్మల లక్ష్మి (9014239277)*

నిజం చెప్పాలంటే ఇంతటి విధేయతతో కూడిన ఆకాంక్షలో లేదా చాలినంత తీవ్రతరమైన ప్రార్థనలో కేవలం నీవు క్షణమాత్రం జీవిస్తే, కేవలం లిప్త మాత్రం జీవిస్తే, ఎన్నో గంటల ధ్యానం ద్వారా తెలుసుకో గలిగే విషయాల కన్న ఎక్కువగా తెలుసుకుంటావు.

CWM 5:88-89



కేంద్రీయ విశ్వాసం అవసరం

నేను సుదృఢమైన కేంద్రకమైన (సాధ్యమైతే) పరిపూర్ణమైన విశ్వాసం గురించి చెప్పాను. ఎందుకంటే సాక్షాత్కారం, సాన్నిధ్యం పైనే పూర్తిగా జాగ్రత్త వహిస్తున్నట్లు నీ ప్రవర్తన కనిపిస్తున్నది. దీనికి సంబంధించిన తక్కినదంతా అసంతృప్తికరంగా ఉన్నది. నీ ప్రార్థన కూడా సాక్షాత్కార అనుభవాన్ని నీకు అందివ్వలేదు. సాధారణంగా ప్రార్థన దానిని ఒక్కసారిగా తెచ్చివ్వలేదు. నీ హృదయ కేంద్రంలో జ్వలించే విశ్వాసం వల్ల లేదా నీ అంతర్భాగా లన్నింటిలో ఒక సంపూర్ణమైన నమ్మకం వుండటం వల్ల మాత్రమే అది జరుగుతుంది. కానీ తపస్సు లేదా మహా ప్రయాసతో తగినంత ఉన్మీలనం (తెరుచుకోవడం) చెందే వరకు వారి స్వభావంలోని యిక్కట్టులను ఎదుర్కొనడానికి మొదట్లో చిన్న చిన్న అడుగులు వేసుకొంటూ పోవాలి. ఆఖరికి దోషపూరితమైన విశ్వాసం, మాంద్యమైన, పాక్షికమైన సమర్పణ కూడా వాటి కంటూ శక్తిని, ఫలితాన్ని కల్గి వున్నాయి. అలా కాకపోతే అరుదుగా కొద్దిమంది మాత్రమే సాధన చేయగలరు. కేంద్రీయ విశ్వాసం అన్నప్పుడు నా భావం ఏమిటంటే అంత రాత్మలో విశ్వాసం లేదా వెనుకగా వున్న మూల జీవునిలో విశ్వాసం. ఒక ప్రక్క మనస్సు సందేహిస్తున్నా, ప్రాణికం నిరాశ పడుతున్నా శరీరం కుప్ప కూలిపోతున్నా విశ్వాసమన్నది అక్కడ వుంటుంది. దాడి జరిగి దెబ్బ తినిపోయిన తరువాత కూడా అది ప్రత్యక్షమయ్యి మార్గంలోకి మళ్ళీ నెడుతుంది.

CWSA 29:95-96

ఈ చర్యలు (శ్రీమాతను పిలువడం, ఆమెను ప్రార్థించడం) మనస్సుకు సంబంధించినవి. 'తెరుచుకోవడం' అన్నది ఒక చేతనాస్థితి. అది శ్రీమాత వైపు త్రిప్పి వుంచుతుంది. ఇతర అన్ని కదలికల నుంచీ విడగొట్టి దైవం నుండి వచ్చేదానిని మాత్రమే ఆశించేలా, స్వీకరించ గల్గేలా వుంచుతుంది.

CWSA 29:105

ఈ యోగం ప్రధాన సూత్రమంతా వ్యక్తి దైవ ప్రభావానికి పూర్తిగా లోను కావడమే. అది నీకు పైన వున్నది. దానిని ఒక్కసారి గమనించ గల్గావంటే నీవు దానిని క్రిందకి, నీ లోనికి ఆహ్వానిస్తావు. అది నీ మనస్సులోకి, శరీరంలోకి శాంతిగా, కాంతిగా, ఒక వ్యక్తిగా, ఒక ఆనందంగా సగుణంగానో, నిర్గుణంగానో దైవసన్నిధిగా దిగివచ్చి

పనిచేస్తుంది. ఈ చైతన్యాన్ని కల్గి వుండటానికి ముందు ఒక వ్యక్తి ఉన్మీలనం చెందేందుకై ఆకాంక్షించాలి. ఆకాంక్ష పిలుపు, ప్రార్థన ఒకే వ్యవహారంలోని బహురూపాలు. అన్నీ ఒక్కటే, అన్నీ ప్రభావవంతమైనవే. నీవే రూపంలో గైకొంటావో, ఏది నీకు సులువుగా వుంటుందో ఆ రూపంలో అది వస్తుంది. మరో విధానం ఏకాగ్రత. నీ చేతనను నీ హృదయంలో ఏకాగ్రపర్చు. (కొందరు ఈ ఏకాగ్రతను శిరస్సులో లేదా శిరస్సు పైభాగంలో ఉంచుతారు) హృదయంలో శ్రీమాతను ధ్యానించు. ఆమెను ఆ స్థానంలోకి ఆహ్వానించు. ఈ రెండు స్థానాల్లో ఎక్కడైనా ధ్యానం చేయవచ్చు. లేదా వేరు వేరు వేళల్లో రెండింటి పైనా చేయవచ్చు. నీకు ఏది సహజంగా తోస్తే లేదా ఆ క్షణంలో ఏది నిన్ను ప్రేరేపిస్తే దాని కనుగుణంగా చేయవచ్చు.

ప్రత్యేకించి మొదట్లో అత్యావసరమైనది మనస్సు నిశ్చలతను పొందడం. ధ్యాన సమయంలో సాధనకు ఉపకరించని అన్యమైన అన్ని కదలికలను, ఆలోచనలను తిరస్కరించడం. నిశ్చలమైన మనస్సులో అనుభవానికి కావలసిన ఒక వికాసశీలమైన సంసిద్ధత ఉంటుంది. అంతా ఉన్న పళాన ఒకేసారి కాకపోయినంత మాత్రాన నీవు అసహనానికి గురికావలసిన పని లేదు. పూర్తి నిశ్చలత్వం మనస్సులో కుదురుకోవడానికి సమయం తీసుకొంటుంది. చేతన సమాయత్తమయ్యే వరకు నీవు చేస్తూనే పోవాలి.

CWSA 29;106

వ్యక్తి దైవప్రభావానికి లోనవుతాడా లేదా అన్నదానిపై మొత్తం ఆధారపడి వుంది.

ఈ యోగం ఒక వ్యక్తి దైవప్రభావానికి లోనవుతాడా, లోనవ్వడా అన్నదాని పైనే సమస్తం ఆధారపడి వుంది. తన ఆకాంక్షలో స్వచ్ఛత, ఎన్ని కష్టాలు ఎదురయినా ఉన్నత చేతనలోకి రావాలనే సహనంతో కూడుకొన్న సంకల్పం ఉంటే అప్పుడు ఉన్మీలన మన్నది ఒక రూపంలో కాకపోతే మరో రూపంలో ఖచ్చితంగా జరుగుతుంది. కానీ అది మనస్సు, హృదయం, శరీరం సంసిద్ధమయ్యి, పరిస్థితి కనుగుణంగా తక్కువ సమయం లేదా కొంత ఎక్కువ సమయం కానీ తీసుకొంటుంది. కాబట్టి ఆవశ్యకమైన ఓరిమి లేకపోతే ప్రారంభపు కష్టంతోనే ప్రయత్నాన్ని వదిలి వేయడ మౌతుంది.

హృదయంలో దృష్టి నిల్పి, శ్రీమాత శక్తిని, సన్నిధిని ఆహ్వానించి ఈ జీవుని

చేబూని ఆమె శక్తియొక్క కార్యగతులతో, చేతనను రూపాంతరీకరించమని ధ్యానించడం తప్ప మరో పద్ధతి ఈ యోగంలో లేదు. శిరస్సులోనూ లేదా భృకుటి మధ్య కూడా దృష్టిని కేంద్రీకరించి ధ్యానం చేయవచ్చు. కానీ చాలామంది విషయంలో ఈ స్థానం తెరుచుకోవడం కష్టతరమైన వ్యవహారం. ఎప్పుడైతే మనస్సు నిశ్చలమయ్యి ఏకాగ్రత పటిష్టమౌతుందో, ఆకాంక్ష తీవ్రతరమౌతుందో అప్పుడు అనుభవం కల్గడం ప్రారంభమౌతుంది. విశ్వాసం ఎంత అధికమౌతుందో దాని ఫలితం కూడా అంత వేగంగా అందుతుంది. ఇంక మిగిలింది ఏమిటంటే తన స్వంత ప్రయత్నాల మీద మాత్రమే వ్యక్తి ఆధారపడ కూడదు. దైవంతో బాంధవ్యాన్ని కుదుర్చుకోవడంలో శ్రీమాతయొక్క సామర్థ్యం, సన్నిధి స్వీకరణలో గ్రహణశీలతను పెంపొందించుకోవడంలో కృతకృత్యుడు కావాలి.

CWSA 29:107

ఆంతరిక ఏకాగ్ర ధ్యాన సాధన

ఈ ఆంతరిక ఏకాగ్ర ధ్యాన సాధనలో

1. హృదయంలో చేతనను కేంద్రీకరించి అక్కడ దివ్యమాతకు చెందిన నామం, రూపం లేదా భావనపై ఏకాగ్రస్థితిలో ఉండటం

2. హృదయంలో ఈ రకమైన ఏకాగ్రతను నిలపడం ద్వారా క్రమేణా మనో నిశ్చలతను కలుగజేసకోవడం.

3. శ్రీమాత సన్నిధి హృదయంలో నెలకొనాలని ఆమె నియంత్రణలో ఈ మనస్సు, జీవనం, కార్యగతి సాగాలనే ఆకాంక్షను కల్గి వుండటం.

CWSA 29:225

సమస్తం దైవం ద్వారానే చేయబడుతుంది. హృదయ స్వభావాలు పరిశుద్ధమౌతాయి. ఆంతిరిక చేతన మేల్కొంటుంది. తెరలు తొలిగించబడతాయి. మనిషి దైవం పట్ల అనన్య విశ్వాసంతో, ఆత్మస్థైర్యంతో తనను తాను ఇచ్చివేసుకొంటే... అయినా అతడు ఒక్కసారిగా మొత్తం చేయలేడు. ఎంత అధికాధికంగా సమర్పించుకొంటాడో అంతగా ఆంతరిక సహాయం, మార్గదర్శనం అందుతుంది. దైవానికి చెందిన అనుభవం, అనుబంధం ఆంతర్యంలో వృద్ధి చెందుతుంది. అదే పనిగా ప్రశ్నించే మనసు జోరు తగ్గి, వినమ్రత, శరణాగతమై పోవాలనే సంకల్పం నీలో వర్ధిల్లితే ఇది ఖచ్చితంగా

సాధ్యమౌతుంది, అప్పుడు ఇంకే యితర బలం, తపస్సులు అవసరం లేదు. ఈ ఒక్కటే...

CWSA 29:69 అనువాదం సి. హెచ్. హర్షవర్ధన్ *(9441519210)*

ప్రపంచంలో ప్రబలంగా వున్న అసత్యం నుండి బయటపడవేసే ఒక మార్గము

మనం చేయవలసిన ఒకే ఒక కార్యం భగవంతుని జోక్యం కొరకు హృదయం నుండి ప్రార్థించడం — ఎందుకంటే దైవజోక్యం మాత్రమే మనలను రక్షించగలదు. ఎవరైతే దీని గురించి చైతన్యవంతమవుతారో వారంతా కేవలం సత్యం మీద స్థిరంగా నిలిచి వుండటానికి, సత్యంతో మాత్రమే కర్మను నిర్వర్తించడానికి నిర్ణయించుకోవాలి. అందులో రాజీ వుండరాదు. ఇది ఒక మార్గము.

ఒకవేళ మనకు విషయాలు తప్పు మార్గంలో వున్నా, మనకు చెడు సంభవించినా వాస్తవానికి అవి వర్తమాన ప్రభావిత అసత్యం వలన జరిగినవి — కనుక సత్యం మీద నిలిచి వుండాలనే మన స్వీయ నిశ్చయత నుండి మనము వెనుకంజ వేయగూడదు. ఇదే ఏకైక మార్గము.

CWM 13:371-72

ఈ ప్రపంచం యెప్పుడూ మనిషికి అపజయాన్నే కలిగిస్తుందనేది జీవితం నేర్పిన పాఠం. మొత్తం దైవం వైపు మళ్ళినపుడు, దైవం మాత్రమే అతనికి అపజయాన్ని కలిగించడు. నీలో కొంత చెడు వుండటం వలన నీకు విపత్తులు సంభవిస్తాయని లేదు — విపత్తులు మానవు లందరికి సంభవిస్తాయి. ఎందుకంటే వారు అశాశ్వత విషయాలను కోరుకుంటారు. వాటిని పోగొట్టుకుంటారు లేదా ఒక వేళ వాటిని పొందినా, వారికి అది నిరుత్సాహాన్ని కలిగిస్తుంది తప్ప తృప్తిని చేకూర్చదు. దైవం వైపు మళ్ళటమే జీవితంలో ఏకైక సత్యం.

CWSA 31:25

మనకు తెలుసు, దీనిని మనం పలుమార్లు చెప్పుకున్నాము, సమస్త కర్మ శరీరముతో చేసే ఒక ప్రార్థన. భగవంతుడికి ఒక అర్పణగా చేయడమే కర్మలోని నిజమైన వైఖరి.

CWM 7:386

నాకు ఎప్పుడూ వ్రాయకపోయినా నా బిడ్డ లందరినీ సమంగా నేను గుర్తు చేసుకుంటాను, ప్రేమిస్తాను — నాకు నేను చెప్పకపోయినా నిజాయితీగా వున్న ప్రార్థన లన్నింటికీ సర్వదా సమాధానం లభిస్తుంది. కనుక వ్యాకులత లేకుండా సంతోషంగా వుండండి.

CWM 7:71

కృషి, అనుగ్రహము

నీవు ఎల్లప్పుడూ దైవం కొరకు ప్రయత్నించవచ్చు, ఈ ప్రయత్నానికి ఫలితాన్ని ఇవ్వడమూ, ఇవ్వకపోవడమూ అనేది దైవానికి సంబంధించిన విషయం. అక్కడే నీ వ్యక్తిగత శక్తి ఆగిపోతుంది; ఒకవేళ ఫలితం వచ్చినా, అది దివ్యశక్తి కూర్చినది తప్ప నీది కాదు. ఈ విషయాలకై దైవాన్ని అడిగే హక్కున్నట్లుగా నీవు భావించి దాని గురించి ప్రశ్నించవచ్చు. భౌతిక అపరిపూర్ణతను తొలగించుకోవటానికి దైవం వైపు మళ్ళటం, నైతిక లోపాన్ని తొలగించడానికి ప్రార్థించడం కన్నా ఎక్కువ హానికరమైనది కాదు. నీవు దేనిని కోరుకున్నా, నీ ప్రయత్నం ఎటువంటిదైనా, నీవు అనుభూతి చెందాలి, జ్ఞానాన్ని ఉపయోగిస్తూ, లేదంటే శక్తిని ముందుకు తీసుకవస్తూ అత్యంత ఉత్తమంగా ప్రయత్నించినా, ఫలితం మాత్రము దైవ అనుగ్రహము మీద ఆధారపడి వుంటుంది. ఒకసారి నీవు యోగమును ప్రారంభించిన పిదప నీవు ఏమి చేసినా అది పూర్తి సమర్పణ స్థితిలోనే జరగాలి. "నేను ఆకాంక్షిస్తున్నాను, నా అపరిపూర్ణతలను నేను చక్కదిద్దుకోవటానికి ప్రయత్నిస్తాను, నాకు చేతనైనంత ఉత్తమంగా చేస్తాను, కానీ ఫలితం కొరకు నన్ను పూర్తిగా భగవంతుని హస్తాలకు అప్పగించుకొంటాను" అన్న వైఖరితో వుండాలి.

CWM 3:97

అనుగ్రహం పనిచేసే విధానాలు

నీవు, బాహ్యపరిస్థితులకు చెందిన ఒక ప్రత్యేక యేర్పాటు వున్నప్పుడు, నిర్దిష్ట సంఘటనలు జరిగినపుడు, ఈ సంఘటనలు తరచుగా నీ కోరికను, లేదా నీకు ఉత్తమంగా కనిపించేదానిని వ్యతిరేకిస్తున్నప్పుడు, తరచుగా అల్ప విషయాలకు, పెద్ద విషయాలకు విచారపడి నీకు నువ్వు ఇలా చెప్పుకుంటావు, "ఇది ఇంకో రకంగా

వుండి వుంటే ఎంతో మంచిగా వుండేది కదా, ఇది ఇలా వుండాలి" అని. అలా సంవత్సరాలు గడిచిపోతాయి, సంఘటనలు జరిగిపోతాయి. నీవు పురోగమిస్తావు, ఇంకా చైతన్యవంతమవుతావు, ఇంకా శ్రేష్ఠతరంగా అర్థం చేసుకుంటావు, నువ్వు వెనుకకు తిరిగి చూసుకున్నప్పుడు — ఏవైతే నీకు పూర్తి ముప్పుగా లేదా అననుకూలంగా కనిపించాయో ఆ పరిస్థితులను మొదట విస్మయంతో తరువాత ఒక చిరునవ్వుతో ఆలస్యంగా గుర్తిస్తావు. ఖచ్చితంగా అది నిన్ను పురోగమింపజేయడానికి జరిగిన అత్యుత్తమ విషయంగా గుర్తిస్తావు. ఏ కొంచెం వివేచన నీకు ఉన్నా నువ్వు ఇలా చెప్పుకుంటావు, "నిజంగా దివ్యానుగ్రహం అనంతమైనది" అని.

కనుక ఈ విధంగా పలుమార్లు నీకు జరిగినప్పుడు సర్వత్రా మానవుడి అంధత్వానికి, మోసపుచ్చే ప్రకటనలకు బదులుగా దైవానుగ్రహం పనిచేస్తుందని అర్థం చేసుకోవటం మొదలవుతుంది, అందువలన ప్రతిక్షణము ప్రపంచం ఆ సమయంలో ఉన్న స్థితిలో ఎంత ఉత్తమమైనది జరుగగలదో అదే జరుగుతుంది. మన దృష్టి పరిమిత మవ్వడం వలన లేదంటే మన స్వంత ఎంపికల చేత మనం అంధుల మవ్వటం వలన విషయాలు ఇలా వుండాలని వివేచించ లేము. కాని వ్యక్తి దానిని చూడటం ప్రారంభించినపుడు, ఫలానా అని వర్ణించ శక్యం కాని ఒక విస్మయ స్థితిలోకి ప్రవేశిస్తాడు. ఎందుకంటే కన్పించేవాటి వెనుక అనంతమైన, అద్భుతమైన, సర్వశక్తిమంతమైన దైవానుగ్రహాన్ని గ్రహిస్తాడు — సర్వమూ తెలిసినది, సర్వాన్ని వ్యవస్థీకరించేది, సర్వాన్ని అమర్చేది, మనం ఇష్టపడినా, పడకపోయినా, మనకు తెలిసినా తెలియకపోయినా మనలను సర్వోన్నత గమ్యం వైపుగా నిర్దేశించే దైవకృపను గ్రహిస్తాము. ఆ గమ్యం దైవంతో సంయోగం, అధిదైవతాన్ని గురించిన ఎరుక ఆయనతో సంయోగం. అప్పుడు వ్యక్తి అనుగ్రహంయొక్క చర్యలో, ఉనికిలో, పూర్తి ఆనందాశ్చర్యాలు నిండిన జీవితంతో, ఒక అద్భుతమైన శక్తి పొందిన అనుభూతితో జీవిస్తాడు. అదే సమయంలో ఎప్పటికీ ఏదీ చలింపజేయలేని ఒక సంపూర్ణ, నిశ్శబ్ద విశ్వాసంతో జీవిస్తాడు.

వ్యక్తి ఇటువంటి పరిపూర్ణ గ్రహణశక్తి గల స్థితిలో, పరిపూర్ణ అనువర్తనంతో వున్నప్పుడు ప్రపంచాన్ని ప్రతిఘటించే పరిధిని భగవత్ చర్యకు తగ్గిస్తాడు; కనుక దైవంయొక్క చర్యను తీసుకురావటానికి ఇది అత్యుత్తమమైన తోడ్పాటు. దైవానికి

ఏమి కావాలో వ్యక్తి అర్థం చేసుకుంటాడు. తన పూర్తి చైతన్యంతో దైవసంకల్పానికి అంటిపెట్టుకొని వుంటాడు.

CWM 7:257

ప్రార్థించవలసినది దివ్య అనుగ్రహం కొరకు — ధర్మము అభివ్యక్తము అయినపుడు, దాని ముందు నిలబడ గలిగినవారు అతి కొద్దిమందే.

*

ఆత్మసమర్పణ నిజమైన ప్రార్థన.

CWM 14:83,100 *అనువాదం: సునీత శేఖర్ (9395327337)*

"ఆయన సర్వాంతర్యామి"

నేను ఎప్పుడూ ఒక విషయం గూర్చి ఆశ్చర్యపడుతూ ఉంటాను. మనకేదైనా జరిగినప్పుడు అది దైవానికి తెలియజేయాలనీ, విషయం ఆయన దాకా వెళ్ళాలని ప్రార్థన చేస్తుంటాము. మన విషయం సుదూర తీరాలలో నున్న దైవానికి తెలియాలంటే మరింత శ్రద్ధగా ప్రార్థన చేయాలని నేను అనుకుంటూ ఉంటాను. ఈ నా భావన సరియైనదా? అది పూర్తిగా మన మీదనే ఆధారపడి వుంటుంది.

ఇప్పుడు ఆయనను ప్రతి చోటా, ప్రతిసారీ, ప్రతినిత్యం అనుభూతి చెందగలుగు తున్నాను. భౌతిక స్పర్శ సైతం — అది సూక్ష్మభూమికలో కావచ్చు, సమస్త వస్తుసముదాయంలో, ఈ గాలిలో, మనుషు లందరిలోను... ఈ విధంగా (అంటూ అమ్మ తన మోమును చేతులతో స్పృశిస్తూ చూపుతారు). ఇక అప్పుడు దూరంగ పోవలసిన పని లేదు. నేను చేయవలసినదల్లా ఇదే (అంటూ అమ్మ తన చేతుల ద్వారా సుతారంగా తన అంతరంగాన్ని చూపుతారు). ఒక్క క్షణమాత్రపు ఏకాగ్రత చాలు, ఆయనను మన ముందు ఉంచుతుంది. దైవం మన చెంత ఉంటాడు. అంతే. కనుక ఆయన సర్వాంతర్యామి. ఆయన మన ఆలోచనలో మాత్రమే దూరంగా ఉన్నాడు, చాలా దూరంగా. సహజంగా మనం ఈ విశ్వచేతనలోని స్థాయిలను, అంతరాలను గురించి ఆలోచన చేసినప్పుడు దాని అంచుల దాకా మనం సాగినప్పుడు చైతన్యమంతా కడు విశాలంగా అనిపిస్తుంది. దాని వైశాల్యం మరింత పెద్దది అనిపిస్తుంది. (అంటూ అమ్మ నవ్వుతారు). కాని దైవం అన్నింటిలోనూ, అన్ని చోట్లా ఉన్నాడని భావించినప్పుడు దైవం ప్రతి చోటా ఉంటాడు. మార్పు

అనేది మన ఆలోచనలో మాత్రమే. అదే ఆలోచన ఆయన స్పర్శని సైతం తెలియ కుండా చేస్తుంది (అంటూ తన చేతిని బాహ్యంగా చూపుతారు). ఇలా చేస్తే అంతా కృత్రిమంగా, కష్టంగా, అబద్ధంలా అనిపిస్తుంది. మరి ఇలా (అమ్మ తన అంతరంగాన్ని చూపుతూ) చేస్తే అంతా ప్రశాంతంగా, ఆనందంగా అనిపిస్తుంది. కనుక సూక్ష్మంగా ఇది లేక అది మాత్రమే (అంతర బాహ్యాలు) ఎలా, ఎప్పుడూ అనేది చెప్పలేము సందర్భాన్ని బట్టి ఆ చేతనలో ఉండాలి. అంతే చాలు కాలానుగతం లో మనకు నిత్య, అనిత్య చేతనలంటే ఏంటో తెలుస్తుంది. దీని నుండి బయటకు రావటానికి నీవేమీ గొప్ప పనులు చెయ్యక్కర్లేదు. మనము ఏదో ఒకదానిలో జీవి స్తున్నాము, దీని నుండి బయటకు రావాలంటే చాలా ఏకాగ్రత అవసరమని అనుకుంటూ ఉంటాము. కానీ అది అంత కష్టం కాదు (అమ్మ తన ముఖాన్ని చాటు చేస్తూ) చాలా పల్చనిది. గట్టిది కాని మెత్తనిది ఎలాంటిదంటే ఒక తొడుగు లాంటిది. (ఆమె ఒక సంజ్ఞ చూపుతూ). అలా చేస్తే అది తొలగిపోతుంది.

CWM 10:153

ప్రార్థనల విషయంలో — ఒక ప్రార్థన యధార్థత, దాని తీరుతెన్నులు, ప్రత్యేకించి ఇతరుల కోసం నీవు చేసే నిస్వార్థమైన ప్రార్థన, నీవు ఎవరి కోసమైతే చేసావో వారిలో ఫలించకపోయినా నీలో ఉన్నత శక్తులకు ద్వారాలు తెరుస్తుంది.

CWSA 29:367

సమస్య వచ్చినప్పుడు చింతించక, కష్టం కలిగినప్పుడు బాధపడకుండా నీవు నిజాయితీగా “నీ సంకల్పమే నెరవేరు గాక” అని ప్రార్థిస్తూ నీ శరీరాన్ని దైవానికి సమర్పణ గావించడమే సరియైన పద్ధతి. స్వస్థత చేకూరే అవకాశం ఉన్నచో దానికి తగిన ఉత్తమ స్థితులను నీలో పొందుపరుస్తుంది. అది అసాధ్యమనుకుంటే నీ శరీరాన్ని, జీవితాన్ని దాని నుండి బయటపడేందుకు అత్యుత్తమ సన్నద్ధత అవుతుంది. ఏ పరిస్థితిలోనైనా భగవంతుని సంకల్పానుసారం మనలను వినమ్రంగా, ప్రశాంతంగా ఆయనకు సమర్పించుకోవటమే ప్రప్రథమ అనివార్యమైన స్థితి.

ప్రేమాశీస్సులతో

CWM 15:149

దుఃఖించక, శోకించక; పరిపూర్ణ విశ్వాసంతో మాత్రమే ప్రార్థన చేయవలెను.

CWSA 29:367 — *అనువాదం:* యస్. వై. బాషా

అఖిల

అఖిల భారత పత్రిక

జూలై 2019




ఒక ప్రార్థనగా జీవితం సాగాలి

సంపాదకీయం:

'అఖిల' జూన్ సంచిక మొత్తంలో ప్రార్థనలను ఒక సాధారణ విషయంగా తీసుకొన్నాం. ఈ సంచికలో దివ్యమాత, శ్రీఅరవిందులు, కొంతమంది సాధకులకు, కొన్ని ప్రత్యేక ఫలితాల కోసం యిచ్చిన కొన్ని ప్రత్యేక ప్రార్థనలను మనం చూడబోతున్నాం. పెద్దగా తెలియని దివ్యమాత, కొన్ని ప్రార్థనల ద్వారా, ఆమె విశాల, ప్రకాశమయ, హృదయ, దివ్యప్రేమ మధుర స్పందనలను కూడ మనం అనుభూతి చెందబోతున్నాం. ఇవి మనల నుత్తేజపరచి, ఉద్ధరించడమేగాక, మనం అనుసరించవలసిన మార్గాన్ని కూడా చూపుతాయి.

అనువాదం: కె.వి. రావు (9849929254)



నేను భగవంతుని వైపు తిరిగిన ఆ కాలంలో ఆయన యందు నాకు సజీవమైన విశ్వాసం లేదు. నాలో అజ్ఞేయతావాది ఉన్నాడు, నాస్తికు డున్నాడు. అంతే కాదు, భగవంతుని అస్తిత్వంపై దృఢాభిప్రాయం కూడా లేదు. ఆతని సన్నిధిని నే ననుభూతి చెందలేదు. అయినా యేదో నన్ను వేదాల సత్యం వైపుకు, భగవద్గీత సత్యం వైపుకు, హిందూమత సత్యం వైపుకు ఆకర్షించింది. ఈ యోగంలో ఒక అతి బలీయ సత్యం యెక్కడో వున్నదనే, వేదాంతాన్నాధారంగా చేసుకొన్న ఒక అతి బలీయ సత్యం వున్నదనే సంవేదన కలిగింది. నా అభిప్రాయం సరైనదా కాదా అని తెలుసుకొనేందుకు, నేను యోగం వైపు తిరిగి దానిని అభ్యసించాలని దృఢంగా తీర్మానించుకొన్నపుడు, నేను యీ భావనతో, ఆయనకు యీ ప్రార్థనతో ఆ వైపు తిరిగాను. "నీవు వున్నట్లైతే నీకు నా హృదయం తెలిసే వుంటుంది. నేను ముక్తిని అర్థించడం లేదని, యితరులు కోరుకొనేదాన్ని దేన్నీ నేను కోరుకొనటం లేదని నీకు తెలిసే వుంటుంది. ఈ జాతిని ఉద్ధరించే శక్తి నిమ్మని మాత్రమే నేను అర్థిస్తున్నాను. ఏ ప్రజలను నేను ప్రేమిస్తున్నానో, యెవరికైతే నా జీవితాన్నంకితం చేయాలని ప్రార్థిస్తున్నానో, ఆ యీ ప్రజలకు సేవ జెయ్యడానికి నన్ను జీవించ అనుగ్రహించమని మాత్రమే నిన్ను అర్థిస్తున్నాను."

CWSA 8:9-10

శ్రీఅరవిందులు

లోతును మించిన లోతైన అగాధ మున్నది. ఉన్నత శిఖరాలను మించిన ఒక మహనీయ శిఖరమున్నది. తన స్వీయ అస్తిత్వపు నిండుదనానికి చేరుకొన్న వెంటనే మనిషి అనంతపు సరిహద్దులకు చేరుకొంటాడు. ఎందుచేతనంటే ఆ అస్తిత్వమే అనంతం, భగవంతుడు —

అనంత క్రియాశక్తికై, అనంత జ్ఞానానికై, అనంతానందానికై నేను ఆకాంక్షిస్తున్నాను. నేను దానిని పొందగలనా? అవును, కాని అనంతపు స్వభావం, అంతం లేనిది. అందుచేత దానిని పొందానని అనకు. నేను అదిగా అయ్యాను. అలా మాత్రమే, అంటే, భగవంతు డవ్వడంగా మాత్రమే మనిషి భగవంతుని పొందగలడు.

కాని పొందే ముందు ఆతనితో సంబంధబాంధవ్యములలోని కాతడు ప్రవేశించవచ్చు. భగవంతునితో సంబంధబాంధవ్యములలోని కెదగడమంటేనే యోగం, అదే అత్యున్నత పారవశ్య స్థితి, మహోదాత్త ప్రయోజకత. మానవ పరిధిలోనే మనం అభివృద్ధి చెందించిన బాంధవ్యాలున్నాయి. వీటిని మనం, ప్రార్థన, పూజించుట, ఆరాధించుట, యజ్ఞం, చింతన, శ్రద్ధ, విజ్ఞానశాస్త్రం, దర్శనశాస్త్రం అంటాం. అభివృద్ధి చెందిన మన శక్తికి మించిన యితర బాంధవ్యాలు గూడా వున్నాయి. కాని వాటిని మానవజాతి పరిధిలో, యింకా అభివృద్ధి చేయవలసి వుంది. మనం మామూలుగా యోగం అని పిలిచే వివిధ అభ్యాసాలచే పొందవలసిన సంబంధబాంధవ్యాలవి.

ఆతనిని భగవంతునిగా మన మెరుగక పోచ్చు, ఆతనిని ప్రకృతిగా, మన ఉన్నతతర ఆత్మగా, అనంతునిగా, యేదో అనిర్వచనీయ గమ్యంగా యెరుగవచ్చు. అదిగో అలా బుద్ధుడు ఆతని దరి చేరాడు. నిష్ఠాపరుడైన అద్వైతి అలా ఆతని దరి చేరతాడు. ఆతడు నాస్తికునికి సైతం అందుబాటులో వుంటాడు. పదార్థవాది కాతడు పదార్థంలో తను మారువేషంలో కన్పిస్తాడు. శూన్యవాదికై అతడు లయం యెడదలోనే దాగివుండి నిరీక్షిస్తుంటాడు.

CWSA 12:5 — శ్రీ అరవిందులు

శ్రీఅరవిందుల ప్రార్థన

ఓ వరుణా, నాలో విశాల మవ్వాలి.;
ఓ ఇంద్రా, నాలో బలీయ మవ్వాలి;
ఓ సూర్యా, తేజోమయుడవు, ప్రకాశమయుడవు అవ్వాలి;
ఓ చంద్రా, మనోహరంగా, మధురంగా తయారవ్వాలి.
ఓ రుద్రా, భయంకరుడవు, వడిగల వాడివిగా అవ్వాలి;
ఓ మరుత్తులారా, విజృంభించండి, వడిగల వారిగా అవ్వండి;
ఓ ఆర్యమా, బలీయుడవు, ధైర్యవంతుడవు గమ్ము;
ఓ భగా, భోగలాలసుడవు, భౌతిక సుఖభోగివి కమ్ము;
ఓ మిత్రా, సౌమ్యుడవు, దయామయుడవు, ప్రేమమయుడవు మోహావేశుడవు కమ్ము;
ఓ ఉషస్సా, తేజోమయము, వివేకోదయం కలిగించేదానిగా అవ్వు;
ఓ నిశీ, గంభీరంగా, సృజనాత్మకంగా వుండు;
ఓ ప్రాణమా, నిండుగా, సంసిద్ధంగా, ఉల్లాసభరితమై వుండు;
ఓ మృత్యువా, భువనం నుండి భువనానికి నన్ను నడిపించు;
ఓ బ్రహ్మణస్పతీ, వీటన్నింటినీ సమన్వయం చెయ్యి;
ఓ కాళీ, నన్ను యీ దేవతలకు బానిసను చెయ్యవద్దు.

పురోగమించకుండా నిన్ను నివారించే బంధనాలను నీలో యేమీ లేకుండా చేసి, పురోగమించడానికి నిన్ను తీవ్రంగా బలవంతపెట్టే, మహనీయమైన మోక్షప్రదాయిమైన శక్తిగా కాళిని శ్రీఅరవిందులు ప్రతిష్ఠించారు అనేది స్పష్టమౌతోంది.

CWM 9:376-77

ది మదర్

అనువాదం; కె. వి. రావు

సాధకులకు ప్రార్థనలు

శుద్ధి కొరకు ప్రార్థన

ఆగ్రహం, కృతఘ్నత మరియు మూర్ఖడంబం నుండి బయట పడవేయుము. ప్రశాంతముగా, వినయముగా మరియు సౌమ్యముగా నన్ను చేయుము నా కార్యకలాపము లన్నింటిలో ఇంకా నా క్రియ లన్నింటిలో నీ దివ్యనియంత్రణను అనుభూతి చెందనివ్వు.

స్వీయసంకల్పం నుండి నేను గొప్ప, అనుకొనే భావన నుండి విడివడి పరిశుద్ధుడ నయ్యేట్లు చేయ ప్రార్థిస్తున్నాను. అందువలన శ్రీమాతకు నేను వినయముగా, విధేయముగా మరియు ఆమె పని కొరకు తగిన ఉపకరణంలా కాగలుగుతాను, నేను చేసేదానంతటిని ఆమెకు సమర్పణ గావించగలను, ఆమె దివ్యానుగ్రహంతో నడుపబడగలను.

*

లోపాలను, తప్పిదములను నాలో నుండి పారద్రోలుతూ ఇక మీదట నేను ఒక దృఢనిర్ణయంతో వుండాలని అనుకుంటున్నాను. నేను పూర్తిగా విజయం సాధించేంత వరకు దానిని శక్తితో పట్టు విడువకుండా చేయదలచుకొంటున్నాను. దురహంకారము, పితలాటకములు, స్వీయ అంచనాలు ఇంకా దర్పం, అవిధేయత, శ్రీమాతకు వ్యతిరిక్తముగా తిరగబడడము, అన్యులకు వ్యతిరేకముగా ద్వేషము, పగ, వాక్కు, నడత, అనృతము, నేను గొప్ప అనుకోవడం, ఇంకా ఆజ్ఞాపన, అసంతుష్టి, నస మొదలైనవాటి నుండి నన్ను నేను బయటపడ వేసుకోనిమ్ము. ఏ ఒక్కరి పైన కార్పణ్యము లేకుండా అందరితో స్నేహభావనతో మెలగనిమ్ము. నేను నిజమైన శ్రీమాత బిడ్డగా ఎదుగ గలిగేటట్లు చెయ్యి.

CWSA 35:843 — *శ్రీఅరవిందులు*

దివారాత్రులందు ఎల్లప్పుడు నాతోనే వుండు.

నిద్రలో మెలకువలో ఎల్లవేళలా నాలోనే నీ సన్నిధి వున్నట్లుగా నిజంగా అనుభూతి చెందేలా చేయి.

ఆ నీ ఉనికి నిరంతరము నాలోనే నిలిచి నాలో సత్యమును, దివ్యచైతన్యమును,

ఇంకా దివ్యానందమును నిరంతరముగా మరియు అన్ని సమయములలో పెంపొందించు గాక.

చంపక్ లాల్ వాక్కులు, పుట. 4-5

నాకు ప్రారంభమౌతున్న యీ సంవత్సరము, దైవం యెడల అచంచల విశ్వాసం, నిరంతర ఆకాంక్ష గల ఒక నూతన జీవన ఆరంభ సంవత్సరమగు గాక.

చంపక్ లాల్ ట్రెజర్ 123 (బాండాగారము)

ప్రభూ, నన్ను పూర్తిగా నీ వాడిగా తయారు చేయుము.

*

నిశ్చల నమ్మకమును, ప్రశాంతమైన బలమును, ఉత్సుకమైన విశ్వాసమును, భక్తిని ప్రసాదించు.

*

నా ప్రభూ, నా జననీ

నీవు ఎల్లవేళలా నీ అనుగ్రహము, ఆశీర్వచనములతో నాతోనే వుంటావు. నీ సన్నిధియే పరమోన్నత రక్షణ.

"నా ప్రభూ! ఆపదలన్నింటినీ అధిగమించే నిశ్చలమైన నమ్మకమును నీయందు నాకు ప్రసాదించు".

గుణ్వంత్ కొరకు ప్రార్థన, ప్రేమ మరియు ఆశీర్వచనములతో

శ్రీమాత

*

"ప్రభూ, నిన్ను ఎప్పుడూ మరువకుండా ఉండే దివ్యకృపను నాకు ప్రసాదింపుము."

*

"ప్రభూ, పరిపూర్ణమైన చిత్తశుద్ధిని ఇవ్వండి, నేరుగా దైవము వైపు నడిపించేస్తుంది ఆ చిత్తశుద్ధి".

చంపక్ లాల్ ట్రెజర్ , 124 దివ్యమాత

స్వేచ్ఛానువాదం: కవితా శ్రీధర్ (9395511193)

తేజోమయ శ్రీమాత స్తుతి

చీకటి గుహల లోనికి వెలుగు ప్రసరించు రీతిగా ఓ ఆంతరంగిక నిండుదనం చోటు చేసుకున్నది. అది జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది, ప్రకాశమయం చేస్తుంది. జీవిత బహుతంత్రులను మీటుతుంది. మరచిపోయిన గత ఘనకార్యాలతో సంబంధ మేర్పరస్తుంది. వర్తమానంలో మారుతున్న రూపురేఖల ఆధారంగా భవిష్యత్తుకు సంబంధించిన నూతన సంబంధాలను ప్రారంభించ సమర్థుడను చేసింది. చీకటి వెలుగు లోనికి, సత్యం లోనికి, కురూపం అధర్మం సౌందర్య ధర్మాలలోనికి రూపాంతర మందడం కోసం ఊర్ధ్వస్వర్గాలనుండి రూపాంతరీకరణ కాధారంగా అవరోహిస్తున్న కాంతికిరణాలను కలుసుకునేందుకు జీవితప్రవాహాలు ఎగసి పడుతున్నాయి.

ఓ తేజోమయ శ్రీమాతా, ఇరుకయిన నా మానస దిఙ్మండలాలలో ఉదయిం చావు, లోతులేని కాఠిన్యతల నుండి, ఎత్తయిన గోడల నడుమ నున్న స్థలాల మధ్య తన అనంత జీవితాన్ని జీవించే ఓ హృదయం వంటిదాన్ని దేన్నో సృజించావు. పదార్థంలేని మానస ధృవప్రాంతాల లోపల సజీవమయిన నునుచెచ్చని గదిని బహిర్గతం చేసావు. అక్కడ నేను భద్రంగా విశ్రమించగలను, నీలో రక్షణ పొందగలను.

కదిలే శక్తుల నిమ్న కార్య క్షేత్రం మిగిలింది అయితే దాని మధ్య నీ సన్నిధి ననుభూతి చెందుతాను. కదిలే శక్తుల ఉన్నత కార్య క్షేత్రం మిగిలింది, నీ విక్కడ కాలిడి ఇంతకు ముందు లేని జీవన వెచ్చదనం ప్రసరిస్తూ పేలవమైన బూడిదరంగు వెలుగును సజీవ జలాల తేజస్సులోనికి మరల్చావు. నీ చురుకయిన సజీవ సన్నిధే ప్రతి చోట ఉన్నది. నీ ఆకాంక్షాపూరిత పలుకులను నీ సర్వవ్యాపకత కొరకై నేను చేసిన అభ్యర్థనను మన్నించావు. నేను కోరినదానిని మించి ఎక్కువగానే నాకు వెల్లడించావు. సత్యంలో ధర్మంలో ఉన్నప్పుడు నాకు సన్నిహితంగా నాతో ఒకటిగా ఉన్నావు. అయినప్పటికీ దూరమే. నేను తప్పు చేసినప్పుడు, అసత్యంలో ఉన్నప్పుడు నా నుండి ఎంతో దూరమైపోయావు.

నా గురించి చీకటి చేస్తున్న నీడ లింకేమాత్రం లేనప్పుడు, మోసాలన్నీ విడిచి పెట్టడం అన్ని భాగాలలో కన్పించినప్పుడు నీ ప్రతి దేహకణంలో నీ శాశ్వత నివాసాన్ని, ఓ శాశ్వత ఆలయాన్ని చూసినప్పుడు, నీతో ఐక్యం చేసుకుని నిన్నింకా ఆరాధించడం చూసినప్పుడు, జ్ఞానమనే బంగారు ముద్దను భక్తి అనే సజీవ జలప్రవాహాలలో కరిగించి

నప్పుడు; నా జడభూమిని ఛిద్రం చేసి శక్తులను విడుదల జేసినప్పుడు; నా గర్వాన్ని మీ చేతుల్లో శక్తిగా మలిచినప్పుడు; నా అజ్ఞానాన్ని వెలుగుగా, నా సంకుచితత్వాన్ని విశాలత్వంగా, నా స్వార్ధపరతను శక్తు లన్నింటిని నిజంగా చేస్తున్న కేంద్రంగా, నా అత్యాశను సత్యం కోసం, దాని ద్రవ్యాలను పొందడం కోసం జేసే అలుపెరుగని అన్వేషణా సామర్ధ్యంగా, నా అహంభావాన్ని నిజమయిన, చైతన్యవంతమయిన హృదయ కేంద్రంగా, నా మనసును అవరోహణ కొక మార్గంగా, నా హృదయాన్ని నీ హృదయ పవిత్రాగ్ని జ్వాలగా, నా జీవితాన్ని నీ కార్యనిర్వహణా పరికరంగా ఓ పవిత్ర పారదర్శక ద్రవ్యంగా, నా గురించి మీరే మనుకుంటే ఆ దానిని పట్టి వుండే చైతన్యపాత్రగా మలిచినపుడు ఓ తేజోమయిమాతా సత్యం న్యాయం విశాలమయిన రీతిలో నా జీవితలక్ష్యం యిప్పుడు, తర్వాత ఫలవంత మవుతుంది. నాలో ఆకాంక్ష మేల్కొన్నది! నేను అగ్నిజ్వాలగా దేనికోస మయ్యానో ఆ ఘనకార్యాన్ని సాధించు, నాలో ఓ చైతన్యస్థితిని సృజించు, అందులో నీనుండి విన్నదేదయినా ఒక్క మారుగా సన్నిహిత జ్ఞానంగా, ఆత్మసాక్షాత్కారంగా మలుచు, ఓ ఐక్యతకు వ్యక్తీకరణగా అంతర బాహ్యాలలో నున్నదానిని ఒక్కసారిగా తెలుసుకునేటట్లు మలుచు. ఓ మాతా, నీ నుండి ఏది సేకరించినా అంతరంగపు విస్తార లోతులకు చెందినది, సర్వవ్యాపి అయినదానికి చెందినది గానిమ్ము. సర్వోత్తమ ఆనందాన్ని పొందడానికి ప్రతి ఒక్క మార్గంలో మీలో నేనొక్కటి గానీయండి, అయినప్పటికీ మీ పట్ల భక్తి ప్రవహించ డానికి మీ నుండి జీవితము దాని చలనాల వలె ఏకమయినప్పటికీ వేరుగా ఉంచండి. వెచ్చని వెలుగులా, శక్తిదాని వ్యక్తీకరణలా, అసలయిన జ్ఞానం అది ప్రభావితం చేసే శక్తిలా వేరుగా నుంచండి. మీరు నా కిచ్చే దేదో దానినొక నిధిలా గాక స్వీయ ఆవిష్కరణ చేసుకున్నట్లున్నదేదో దానిని నా దవనీయండి. మీలో ఒక భాగములాగా మిమ్మల్ని చూసేటట్లు, వినేటట్లు నా చేతనలోని విభజనను తొలగించండి. ఏకత నుండి వెలువడే జ్ఞానం కోసం, ఏకతనుండి ఉద్భవించే దృష్టి కోసం, ఏకతలో తెలి యగల శ్రవణం కోసం నాలోని జీవశక్తులు ఆకాంక్షించనీయండి. ఆ ఐక్యత మీరే. అపరిమితమయి, మిలమిలలాడే మీ ప్రాంగణాలలో నన్ను మీ అంశ అభివ్యక్తి నవ్వ నీయండి.

నా అగ్నులను, ఆకాంక్షను యినుమడింప జేయండి. ఒక్కసారిగా ప్రతి మార్గంలో సమర్పణ సాధ్యం జేయండి. నా ఉన్మీలనాన్ని, స్వీకరణ శక్తిని విస్తృతం చేయండి.

నా లోతులలో అంతరాత్మికమైనది చేస్తున్న పనిని ఆలస్యం చేస్తున్న ముసుగులను తొలగించండి, నా నుండి తీసేయండి, ఓ మాతా, నేనేమిటో, నేను కానిదేమిటో....

నీ దేహకణాలు, నా నాడీ పొరకున్న వాహకాలు, నా మనసుకున్న ఐదు ప్రవాహాలు అన్నీ ఏ షరతులూ లేకుండా మీకు సమర్పించుకుంటాయి, ఓ తేజోవిరాజమాన మాతా, అస్తిత్వంలో అసత్యం, చేతనలో విభజన, జీవజలాలలో మృత్యువు, నాడీ చుట్టలలో సామరస్యతా లేమి, దైన్యత, దేహంలో అనారోగ్యం... లేకుండా ఉండనీ.


మీ స్వరం నాకిస్తున్న సమాధానం?

"భౌతికంలో పంచవిధ ముఖ్యశక్తుల సమర్పణతో, నీ వెనుకనున్న నిశ్చల ప్రగాఢ అంతరాత్మిక తపనతో అంతర్నిహిత ఆనందం దాగివున్న నీ చైతన్య సంపదలన్నీ ఎప్పుడూ నిరంతరాయంగా వృద్ధి చెయ్యి. అన్నింటి కంటె ముందు నీలో నేనేది సంకల్పించానో దాని గురించి తెలుసుకో; తర్వాత నీవేదై వున్నావో దాని పట్ల చైతన్యవంతుడివిగా, మీరు 'నీ సరస్వం నాలో వుంది' అనే విషయాన్ని ఇప్పుడే గాక ఎప్పటికీ తెలిసి వుండాలి."

సూచన: తేజోవిరాజిత శ్రీమాత సన్నిధి స్తుతి 1927 జనవరిలో అమృత వ్రాసారు.. తరువాత అమృత చిత్తుప్రతులను శ్రీఅరవిందులు పునః పరీక్షించి మూడు భాగాల స్తుతిగా చేసి అమర్చారు. పునః పరీక్షించిన పాఠాంతర నకలును కూడా శ్రీఅర విందులు స్వహస్తాలతో వ్రాశారు.

అమృత

అనువాదం: అరుణామోహన్ (9866117137)



నీవు దుర్గను ప్రార్థిస్తున్నపుడు ఆమె ద్వారా నన్ను ప్రార్థిస్తున్నావు. శివుని ప్రార్థిస్తున్నప్పుడు ఆయన ద్వారా నన్ను ప్రార్థిస్తున్నావు – చివరగా చెప్పాలంటే ప్రార్థనలన్నీ ఉత్తమోత్తమ భగంవంతునికే చేరుతాయి.

అమ్మ: శిష్యునితో సంభాషణ, డిసెంబరు 5, 1958

అంతరాత్మ ప్రార్థనలు

ప్రభూ! నన్ను పూర్తిగా నీ దానినిగా చేసుకో.

*

ప్రభూ! నేను పూర్తిగా నిజాయితీగా నీ దానినిగా ఉండనీ.

*

ప్రభూ! పరిపూర్ణమైన నిజాయితీని ప్రసాదించు.
ప్రభూ! నేను ఎప్పటికీ పరిపూర్ణంగా నీ దానినిగా ఉండనీ.

*

పరమాత్మను ఉద్దేశించిన ఆకాంక్ష:
నాలోని సర్వస్వం సదా నీ సేవలో ఉండనీ.

*

ప్రభూ! నాలో నిన్ను తెలుసుకోవాలనే ప్రగాఢమయిన వాంఛను మేల్కొలుపు. నా జీవితం నీ సేవకు అంకితం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

*

నేను ఎల్లవేళలా నీ దివ్యమార్గదర్శకతను అనుసరించెదను గాక. నేను నా నిజగమ్య ఎరుకను కలిగి ఉందును గాక.

*

ఓ ప్రభూ! నీ మాధుర్యం నా ఆత్మలోనిక ప్రవేశించింది. నీవు నన్ను పూర్తిగా ఆనందంతో నింపివేశావు.

*

ప్రభూ! ప్రతి రోజూ అన్ని పరిస్థితులలోనూ, నా హృదయపు పూర్తి నిజాయితీతో — 'నీ సంకల్పమే నెరవేరనీ' అని పునరుచ్ఛరించనీ (పదే పదే ఉచ్ఛరించనీ).

*

ప్రభూ! నా ఆత్మ సర్వస్వంతో నీవు నాకు నిర్దేశించినదానిని సాధించాలనుకుంటున్నాను.

*

ప్రభూ! నన్ను అహంభావం నుంచి విడుదల చెయ్యి. నన్ను విధేయునిగా చిత్తశుద్ధి

కలవానిగా తీర్చిదిద్దు.

*

ప్రభూ! నేను వినమ్రతతో ప్రార్థిస్తున్నాను. నేను నా అత్యున్నత కృషిని చేయటానికి ప్రయత్నిస్తాను. నీ పవిత్ర కార్యసాధనలో తెలిసో, తెలియకో నాలో ఏ అంశమూ నిన్ను ఉల్లంఘించకుండు గాక! ఏకాగ్ర భక్తితో నీకు సమర్పిస్తున్నాను.

*

ప్రభూ! సంపూర్ణమయిన, పరిపూర్ణమయిన నిజాయితీయొక్క శక్తిని నా కివ్వు. అందువలన నేను నిన్ను తెలుసుకోగల అర్హతను పొందుదును గాక!

*

ఓ నా హృదయమా! విజయానికై తగినంత ఔన్నత్యాన్ని సంతరించుకొనెదవు గాక!

*

నీ విజయానికి తగింత విశాలం కావాలని నా హృదయం ఆకాంక్షిస్తుంది.

*

అన్ని అహంకారపూరిత బలహీనతలు, అచేతనమయిన కపటత్వం నుండి నన్ను విముక్తురాలను చేయమని ఆకాంక్షిస్తున్నాను.

*

ప్రభూ! ప్రాపంచిక విషయములను ప్రత్యక్షంగా ఉన్నదాన్ని చూచే దృష్టిని అనుగ్రహించు. నా చర్యలన్నీ పూర్తిగా దానితో పరివర్తన చెయ్యి.

*

ఒకసారి చేసిన మూర్ఖపు తప్పిదాన్ని వెంటనే గుర్తించేటట్లు అది మరల పునరావృత్తం కాకుండేటట్లు అశీర్వదించు.

*

ప్రభూ! అన్ని కష్టాలను అధిగమించే నిశ్చలమయిన నమ్మకాన్ని ప్రసాదించు.

*

నిశ్చలమైన నమ్మకాన్ని ప్రశాంతమయిన శక్తిని, ప్రగాఢమైన విశ్వాసాన్ని, భక్తినీ అనుగ్రహించు.

*

ప్రభూ! నేను పరిపూర్ణంగా, శాశ్వతంగా నీకు విశ్వసనీయంగా ఉండేటట్లు అనుగ్రహించు.

*

ప్రభూ! నేను ఎప్పుడూ నిన్ను మరువకుండా ఉండేటట్లు నీ కరుణను ప్రసాదించు.

*

నా చేతన నిర్మలంగా, ఉపయుక్తంగా, వాక్కు సత్యపూరితంగా, సమర్పణ సంపూర్ణంగా, ప్రశాంతత పరిపూర్ణంగా ఉండేటట్లు చేయి. నన్ను పూర్తిగా తేజస్సు, ప్రేమల మహాంబుధిగా పరివర్తన చెందించు.

*

నా చేతన నీలో ఐక్యమయి పోయేటట్లుగా నన్ను పూర్తిగా పారదర్శకంగా చెయ్యి. ఈ ప్రపంచంలోని సంపద లన్నింటినీ నీ పాదాల వద్ద ఉంచాలని ఆకాంక్షిస్తున్నాను.

*

ప్రభూ! ప్రతి క్షణం నీవు సంకల్పించినట్లుగానే నేను నడుచుకొనేటట్లు నా అడుగులకు మార్గదర్శివై నడిపించమని నా మనసును ఉద్దీపింప చెయ్యమని నిన్ను ప్రార్థిస్తున్నాను.

*

ప్రభూ! సూటిగా నీ వైపు తీసుకొని వెళ్ళే పరిపూర్ణమయిన నిజాయితీని ప్రసాదించు.

*

ప్రభూ! నేను మరింత నిజాయితీగా కావటానికి నీ ఆశీస్సుల నివ్వు.

*

కేవలం నీ పైననే ఆధారపడే నిజమైన ఆనందాన్ని ప్రసాదించు.

*

ప్రభూ! నీవు సంకల్పించినట్లుగానే నేనుండునట్లు అనుగ్రహించు.

*

నేను నీ దానను. నేనేమి చేయాలని నీవు కోరుకుంటున్నావో నేను అదే చేయగలిగేందుకు నిన్ను తెలుసుకోవా లనుకుంటున్నాను.

*

కరుణామయుడవైన ఓ ప్రభూ! నీ దయకు నేను పాత్రురాల నగుదును గాక!

*

ఈ రోజు రాత్రి నీవు నాకీ ఉన్నతోన్నతమయిన జ్ఞానాన్ని ప్రసాదించావు.

'మేము జీవిస్తున్నాం ఎందుకంటే అది నీ సంకల్పం కనుక.

నీవు సంకల్పిస్తేనే మేము మరణిస్తాం.'

*

అచంచలమైన శాంతిని ఆస్వాదించాలంటే, సదా, అన్ని పరిస్థితులలోనూ నీవు సంకల్పించినదానినే నేను సంకల్పించాలి.

*

ప్రభూ! మాకు నిజమైన ఆనందాన్ని ప్రసాదించు. కేవలం నీ పైననే ఆధారపడే ఆనందం.

*

ప్రభూ! నీలో పరిపూర్ణమైన నమ్మకం నుండి వచ్చే అజేయమైన ధైర్యాన్ని యివ్వు.

*

ప్రభూ! మేము సాధించాలనుకొనే ఆదర్శాన్ని సమగ్రంగా జీవించగల శక్తిని ప్రసాదించు.

*

వైభవోపేతమైన భవితలో విశ్వాసాన్ని, దానిని సిద్ధింపజేసుకోగల సామర్థ్యాన్ని యివ్వు.

*

ప్రభూ! మాలో చైతన్యమూ, శాంతీ వృద్ధి నొందుగాక! మేము నీ ఏకైక దివ్య శాసనానికి విశ్వసనీయమైన అనుసంధాన మగుదుము గాక.

*

ప్రభూ! మాలో ఏది నీ కార్యమునకు అవరోధ మవకుండు గాక!

*

ప్రభూ! మమ్ము అసత్యము నుండి విముక్తులను చెయ్యి. నీ విజయానికి పాత్రులమై నీ సత్యంలో స్వచ్ఛంగా వికసించనీ.

*

ఓ మహాద్భుత కృపామూర్తీ! మా ఆకాంక్ష సదా మరింత తీవ్రమై, మా విశ్వాసం ప్రతిస్పందనీయమై, మా నమ్మకం మరింత పరిపూర్ణం కానీ.

నీవే సర్వ విజయుడవు.

*

సర్వోన్నత ప్రభూ! మేము నీ శక్తిని గ్రహించ గలిగేందుకు నీ సంకల్పమును అర్థం చేసుకొన గలిగేందుకు మాకు నిశ్శబ్దంగా ఉండటం నేర్పించు.

*

సత్యం కొరకు మా కృషిలో నిజంగా నిజాయితీగా ఉండటాన్ని మాకు బోధించు.

*

ఓ ప్రభూ! సర్వోన్నత సత్యమా!

*

మేము నిన్ను తెలుసుకోవాలని, సేవించుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. నీకు పాత్రు లయిన వారసులం కావటానికి చేయూత నివ్వు. ఇందుకు నిరంతరం నీవు మాకిచ్చే వరాలను తెలుసుకో గలిగేటట్లు అనుగ్రహించు. మా హృదయాలు ఆ కృతజ్ఞతతో నిండి, మా జీవితాలను పాలించనీ.

*

ఓ ప్రభూ! నీ ప్రేమ మహత్తరం, ఉదాత్తం, స్వచ్ఛం. అది మా ఊహ కందనిది. అది అనంతం, అతులితమైనది. మోకరిల్లి మేము దానిని స్వీకరిస్తాం. అది ఎంత మధుర మైనదంటే మాలో అందరి కన్నా బలహీనమైనవాడు, ఒక పిల్లవాడు కూడా దాని ద్వారా మిమ్ము చేరుకోగలడు.

*

నిన్ను మా ఉనికి ఏకైక సత్యంగా గుర్తించి నిశ్చలమైన, స్వచ్ఛమైన భక్తితో నీకు నమస్కరిస్తున్నాం.

*

ప్రభూ! సౌందర్య సామరస్యముల దైవమా!

ఈ ప్రపంచంలో నీ సర్వోన్నత సౌందర్యాన్ని ప్రతిష్టించుటకు పాత్రత గల ఉపకరణము లగునట్లు మమ్ము అనుగ్రహించు. ఇది మా ప్రార్థన, మా ఆకాంక్ష.

*

ఓ సర్వోన్నత సత్యమా! మాకు వెల్లడించవలసిన ఈ అద్భుత రహస్యాన్ని మేము సమగ్రంగా జీవించ గలుగునట్లు అనుగ్రహించు.

*

మధుర మాతా! మేము సాదా సీదాగా, యిప్పుడే కాక ఎప్పటికీ నీ ముద్దుబిడ్డల్లా

ఉండేటట్లు అనుగ్రహించు.

*

ఓ మధురమైన ప్రభూ! విజేతవూ, విజయానివీ నీవే. జయుడవూ, జయానివీ నీవే.

*

నీ హృదయం బాధల నుపశమింప చేసే సర్వోన్నత స్వర్గం. నీ హృదయాన్ని విశాలంగా తెరచి ఉంచు. బాధితులంతా అక్కడ సర్వోత్కృష్టమయిన ఆశ్రయాన్ని పొందుతారు.

*

హింస నంతటినీ సద్దు మణగనీ. నీ ప్రేమ పరిపాలించనీ.

*

ఓ ప్రభూ! నీ సంకల్పం నెరవేరనీ. నీవే సర్వోన్నతమూ, పరిపూర్ణమయిన రక్షణ.

*

ఓ నా ప్రభూ! నీ కృప, సహాయం ఉంటే భయపడవలసిన దేమున్నది? సమస్త శత్రువులను ఓడించే సర్వోన్నత రక్షణ నీవే,

*

నీ రక్షణ సర్వ శక్తిమంతం. అది శత్రువుల నందరినీ ఓడిస్తుంది.

*

అన్ని పరిస్థితులలోనూ నీ విజయాన్ని వీక్షించటమే తప్పకుండా నీకు విజయం సిద్ధించడానికి మేము చేసే ఉత్తమ సహాయం.

*

(సర్వోన్నత యేకైక దైవాన్ని ఉద్దేశించి)

నీ నుండి దూరంగా ఉండటం కన్నా మించిన పాపం కానీ, దుర్గుణం కానీ లేదు.

*

ప్రభూ! నీవు లేని జీవితం భయంకరమైనది. నీ వెలుగు, చైతన్యం, సౌందర్యం, శక్తి లేకుండా మనుగడ అశుభకరంగా, వికృతంగా, హాస్యాస్పదంగా ఉంటుంది.

*

ఓ ప్రభూ! ఇప్పుడున్న దానంతటి లోతులలో, భవిష్యత్తులో ఉండబోయేదానిలోనూ,

నీ దివ్యమైన చెదరని దరహాసమే ఉంది.

CWM 15: 210-19

ప్రభూ!! నీకు అవసరమైన ఉపకరణంగా, పరిపూర్ణమైన సేవికగా ఉండేటట్లు నా అస్తిత్వ మొత్తాన్ని జాగృతం చెయ్యి.

CWM 16:202

ప్రభూ! నిన్ను తెలుసుకోవాలనే తీవ్రమైన కోరికను నాలో మేల్కొలుపు. నా జీవితాన్ని నీ సేవకు నివేదించుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

*

నా హృదయం ప్రశాంతంగా ఉంది. నా మనస్సు అసహనం నుండి విడుదల అయింది. అన్ని విషయాలలోను ఒక పసిపిల్ల సంతోషపూరితమయిన విశ్వాసంతో నీ సంకల్పంపై ఆధారపడతాను.

CWM 15:211 *అనువాదం: డా. సరోజా ప్రసాదు (9704198298)*

విద్యార్థి ప్రార్థన

మేము కావాలని ఆకాంక్షించే వీరయోధుల వలె మమ్ము తయారుచెయ్యి. దీర్ఘకాలం కొనసాగాలని కోరుకునే గతానికి వ్యతిరేకంగా భవిష్యత్తు ఆరంభించబోయే మహా యుద్ధమందు మేము విజయవంతముగా పోరాడెదము గాక; పర్యవసానంగా నూతన విషయాలు అభివ్యక్తమయ్యి వాటిని గ్రహిండానికి మేము సిద్ధం కాగలము.

CWM 12:112

ప్రభూ! మేము మిమ్ము ప్రార్థించెదము:
మేము ఇచ్చట ఎందుకు వున్నామో ఇంకా బాగా అర్థం చేసుకొనెదము గాక.

అలాగే శరీరానికి కూడ ఎప్పటికి ఒకేలాగ వుండే ఒక ప్రార్థన వున్నది అది:
నిన్ను తెలుసుకునే అర్హతను కలిగించు,
నీకు సేవ చేయు అర్హతను కలిగించు.
నీలా వుండే అర్హతను కలిగించు.

CWM 11: 330 శ్రీమాత

మేము ఇక్కడ చేయవలసినదాని కన్నా ఇంకా బాగా చేసెదము గాక.
మేము ఇక్కడ ఏదిగా కావలసి వున్నదో అదిగా అయ్యెదము గాక.
తత్ఫలితంగా మీ దివ్యసంకల్పము సామరస్యతతో సఫలమవుతుంది.

*

మధుమయి శ్రీమాత,
ఇప్పుడూ అంతకన్నా ఎక్కువగా ఎప్పుడూ!
నిష్కపటమైన మీ బిడ్డలుగా, మిమ్ము ఇంకా ఇంక ఎక్కువగా ప్రేమించుచూ, వుండగలిగేటట్లు అనుగ్రహించు.

CWM 12:126 శ్రీమాత

డోర్తవార్ వసతిగృహంలో వుండే బిడ్డల కిచ్చిన ప్రార్థన

మేమందరము మా దివ్యమాత నిజమైన బిడ్డలుగా వుండవలెనని కోరుకుంటున్నాము. దానికి గాను మధురమయి శ్రీమాత మాకు ఓర్పును, ధైర్యమును, విధేయతను, ఔదార్యమును, నిస్వార్థతను, ఆవశ్యకమైన సకల సద్గుణాలను ప్రసాదించు గాక.

ఇది మా ప్రార్థన మరియు ఆకాంక్ష.

CWM 12:127

శరీర కణముల ప్రార్థన

ప్రస్తుతం అనుగ్రహప్రభావాన మేము నెమ్మదిగా అచేతన నుండి బయల్పడి ఒక చైతన్యవంతమైన జీవితానికి జాగృతమయ్యాము. ఇంకా ఎక్కువ కాంతి కొరకు, ఇంకా ఎక్కువ చైతన్యం కొరకు ఒక ఉద్రేకపూరిత ప్రార్థన మాలో అంకురిస్తూనే వుంది.

ఆహారము కొరకు ప్రార్థన

ప్రియమైన ఓ ప్రభూ, సర్వోన్నత సత్యమా, నేను స్వీకరించే ఆహారము నా శరీరంలోని సర్వ కణములకు మీ సకల-జ్ఞానమును, మీ సర్వ-శక్తిని, మీ సర్వ-శుభాన్ని దట్టించును గాక.

CWM !3:54 శ్రీమాత

"ఓ సమస్త విశ్వసర్వోత్కృష్ట ప్రభూ, మేము మిమ్ము వేడుకొనుచున్నాము, భూమి మీద మీ దివ్య ఉపకరణములుగా వుండుటకు అవసరమైన బలమును, సౌందర్యమును, సామరస్యపూరిత పరిపూర్ణతను ప్రసాదించము."

CWM 12:282

రాధ నృత్యము

రాధ నృత్యము గురించి నిన్న మీకు చెప్పినదానిని పూర్తి చేయుటకు దీనిని రాధ ఆలోచన, భావనల ఒక సూచనగా గుర్తించాను. ఇది చివరలో రాధ కృష్ణుడి ముందు నిలుచున్నప్పుడు ఆమెలో కలిగినది.

"నా మనసులోని ప్రతి ఆలోచన నా హృదయంలోని ప్రతి భావోద్వేగము, నా అస్తిత్వములోని ప్రతి చలనము, ప్రతి భావన, ప్రతి సంవేదన, నా శరీరములోని ప్రతి కణము, నా రక్తములోని ప్రతి బొట్టు, సర్వము, సర్వమూ నీవే, బేషరతుగా నీదే, ఎటువంటి మినహాయింపులు లేకుండా నీవే. నా జీవితమును లేదా నా మరణమును, నా సంతోషమును లేదా నా దుఃఖమును, నా సుఖమును లేదా బాధను నిర్ణయించువాడవు నీవే; నాతో నీవు ఏమి చేసినా, నీ నుండి నా వద్దకు ఏది వచ్చినా అది నన్ను దివ్యపారవశ్యకతకు నడుపుతుంది."

CWM 15:209

రాధ ప్రార్థన

మొదటి చూపులోనే నా అస్తిత్వ ప్రభువుగా, నా దైవంగా తెలుసుకున్న ఓ ప్రభూ, నా ఈ నివేదనను స్వీకరించు.

నా సమస్త ఆలోచనలు, సకల భావోద్వేగాలు, నా హృదయంలోని సకల రస భావాలు, సర్వ సంవేదనలు, నా జీవితంలోని సమస్త చలనములు, నా శరీరములోని ప్రతి కణము, నా ప్రతి రక్తపుబొట్టు సమస్తమూ సంపూర్ణంగా నీవే, ఎటువంటి మినహాయింపులు లేకుండా నీవే. నా గురించి నీవు ఏమి సంకల్పిస్తావో నేను అలా వుంటాను. నా కోసం జీవితాన్ని లేదా మరణాన్ని, సంతోషాన్ని లేదా దుఃఖాన్ని, సుఖాన్ని లేదా బాధను నీవు ఎంపిక చేస్తే, నీ నుండి వచ్చేదానంతటినీ నేను ఆహ్వానిస్తాను. నీ ప్రతి బహుమతి నాకు ఎప్పటికి దైవం నుండి సర్వోన్నత సంతోషాన్ని తనతో తెచ్చే బహుమతి అవుతుంది.

CWM 15:210 *అనువాదం: సునీత శేఖర్ (99395327337)*

ప్రార్థనాపూర్వక జీవనం

ఒక దైవిక ప్రార్థన

ఓ ప్రభూ! నా లోని భయాందోళనలు తొలగిపోనీ, ఆ విధంగా శాయశక్తులా నన్ను నీ సేవలోనే తరించనీ.

*

ఉదయ సంధ్య వేళలలో ప్రార్థనలు

ప్రభూ! నేను నీ వాణ్ణి కానీ, నీకే చెందే అర్హత పొందనీ, నన్ను నీ ఆదర్శ శిశువుగా స్వీకరించు.

*

ఉదయం

ఓ ప్రభూ, నాచల్లని తల్లీ,
నేను నీకే చెందనీ, కేవలం నీకే, పరిపూర్ణంగా నీకే చెందనీ.
నీశక్తి, నీ తేజం, నీ ప్రేమ నన్ను అన్ని రకాల దుష్టప్రభావాల నుండి కాపాడుగాక.

*

మధ్యాహ్నం

ఓ ప్రభూ, చల్లని తల్లీ,
నేను నీ వాణ్ణి కానీ, నానాటికీ పరిపూర్ణంగా నీకే చెందనీ.

*

రాత్రి

ఓ ప్రభూ, చల్లని తల్లీ,

నీ శక్తి నాకు తోడుగా వుంది. నీ తేజం, నీ ప్రేమ, నీ సన్నిధి నన్ను అన్ని సమస్యలనుండి రక్షిస్తాయి.

*

వానకోసం ప్రార్థన

వాన, వాన, వాన కురవాలి ఇలలోన
వాన,వాన, వాన వానకొరకే అభ్యర్థన.
వాన, వాన, వాన, వాన మాకు అవసరం.

వాన, వాన, వాన, వాన కోసం మా ప్రార్థన.

*

సూర్య ప్రార్థన

ఓ సూర్యుడా! స్నేహితుడా!
మేఘాలని పారద్రోలి
వర్షపు నీటిని గ్రోలి,
నీ కాంతులు కురిపించు
నీ తేజపు సిరులు పంచు.
ఓ సూర్యుడా! స్నేహితుడా!

*

దుష్టశక్తులను పారద్రోలే ప్రార్థన

నా స్వామి పేరిట
నా స్వామికోసం,
నా స్వామి సంకల్పంచేత
నా స్వామి సామర్థ్యం చూసి
తక్షణమే నీ వేధింపు నిలుపు.

*

ఆరాధనా ప్రార్థన

నా చల్లని తండ్రీ, నా బంగారు తల్లీ, తనని తాను మరచిపోయే నిజమైన ప్రేమను అందివ్వండి.

*

నా స్వామీ, నా తల్లీ,

మీ దీవెనలతో, కృపతో మీరు ఇరువురు అనవరతం నా చెంతనే ఉన్నారు.
మీ సన్నిధే నాకు పరమ రక్ష.

*

నా చిన్నారి బంగరు తల్లీ
ఎదని నింపే పాలవెల్లి,
ఆనందంగా ఒకటై వున్నాం.

ఎన్నటికీ ఇక విడిపోం.

CWM 15:212-20

నిన్ను మరింత మెరుగ్గా తెలుసుకొనేందుకు, మరింత మెరుగ్గా సేవించేందుకుగాను అనుదినం మా కృషి కొనసాగాలి.

CWM 12:126

*

ఒక సాధకురాలికి ప్రసాదించిన ప్రార్థనలు

నా బంగరు తల్లికి తన పుట్టినరోజు సందర్భాన నా ప్రేమతో కూడిన దీవెనలు, నీ చైత్యపురుష ఇంకా ఇంకా ముందుకు రావాలని, నిన్ను దైవానికి ఇంకా ఇంకా సన్నిహితంగా తీసుకుపోవాలని ఆశిస్తున్నాను.

*

కాంతులీనే రవిలో నీవు వెలుగొందుతావు. వీచే చల్లని తెమ్మెరలో నీ స్పర్శ అను భవ మవుతుంది. సమస్త జీవుల హృదయాలలో నీవు కొలువై ఉంటావు. వారిలో నీవు జీవిస్తావు.

*

ఓ స్వామీ! సంపూర్ణంగా, శాశ్వతంగా నీకు విధేయనై జీవించనీ. ఓ ప్రభూ! ప్రియతమ స్నేహితుడా! సర్వశక్తుడవైన స్వామీ! మా అంతర్యం లోనికి లోతుగా చొచ్చుకుపోయి దాన్ని రూపాంతరం గావించి, మాలోనే మాద్వారా జీవించు.

శ్రీమాత, చంపక్ లాల్ పెన్నిధి, పేజి. 46

*

దైవంపట్ల అంకిత భావం, ఆయన కార్యాచరపణలో నిజాయితీ, ఆయన సంకల్పానికి విధేయత ఈ మూడూ యోగానికి మూలాధారాలు. ఇక తక్కినవన్నీ ఆ స్తంభాలమీదే నిలుస్తాయి.

శ్రీఅరవిందో, చంపక్ లాల్ పెన్నిధి, పేజి. 46

విశ్వసనీయత, అంకితభావం, ఆత్మ సమర్పణ, నిస్వార్థ శ్రమ, సేవాభావం, ఇవన్నీ ఆత్మను దైవంయొక్క శాశ్వత సన్నిధిలోనికి తీసుకుపోవడానికి తగిన శిక్షణనివ్వగల సులభమైన, సఫలదాయకమైన సాధనా మార్గాలు.

శ్రీఅరవిందో, చెంపక్ లాల్ పెన్నిది పేజి. 46

పుట్టినరోజు ప్రార్థన

పర్వతాలంత ప్రపచనాలకన్నా అణువంత అభ్యాసం మేలు.

"ఓ ప్రభూ! నా పుట్టినరోజు సందర్భాన, నాలో తెలుసుకునే సామర్థ్యం నన్ను నేను సమగ్రంగా రూపాంతరం గావించుకునే సామర్థ్యంగా మారాలని దీవించు."

CWM 15:119

శ్రీమాత సదా నీతోనే ఉందని గుర్తుంచుకో.

ఆమెను ఈ విధంగా వేడుకొంటే నిన్ను అన్ని రకాల సమస్యలనుండి బయటపడవేస్తుంది

"ఓ మాతా! నా ప్రజ్ఞలోని తేజానివి నీవు. నా ఆత్మలోని పవిత్రతవు నీవు. నా ప్రాణికంలోని కుదురైన బలానివి నీవు. నా శరీరంయొక్క సహనానివి నీవు. నన్ను నీ పైన అనన్యంగా ఆధారపడనీ, సంపూర్ణంగా నన్ను నీకే చెందనీ, దారిలో ఎదురయ్యే అవరోధాలని అధిగమించే శక్తిని ప్రసాదించు."

CWM 15:215

హాయిగా నిద్రపో

నీవు హాయిగా నిద్రపోవాలంటే మనస్సు పూర్తిగా నిశ్చలం కావాలి. అలాగే అలసటగా అనిపించినప్పుడు మౌనంగా ఓ అరగంట పాటు ఒక చోట కూర్చుని, ప్రభువును ఆవాహన చేయి. తగినంత విశ్రాంతి తీసుకో. శాంతి, విశ్రాంతి, ఉన్నప్పుడే పని సక్రమంగా చెయ్యగలవు. నువ్వు అసహనంగా ఉన్నప్పుడు నీ చేతనలోకి ప్రవేశించే స్ఫూర్తి ముందే మటుమాయం అయిపోతుంది. కాబట్టి ఏం చేసినా, శాంతిలో, విశ్రాంతిలో చెయ్యి. క్రమంగా అలసట మాయమైపోతుంది.

అలసటగా ఉన్నవేళ అతిగా పని చెయ్యాలని ప్రయత్నించకు. ఒక వాలుకుర్చీలో విశ్రాంతి తీసుకుంటూ ప్రభువును ఆవాహన చేస్తూ ప్రార్థించాలి. "ఓ ప్రభూ! వచ్చినా మెదడులో శాంతిని నింపు, నా హృదయంలో శాంతిని నింపు. నా యావత్ శరీరంలో శాంతిని నిలుపు."

అప్పుడు నీకు శాంతి అనుభవం కావడమే కాదు. నీ రుగ్మత కూడా నయం అవుతుంది.

తల్లీ నీవన్న మాటలు10-03-1966

సమస్యలను సమర్పించుకుంటూ చేసే ప్రార్థన

ఎప్పుడూ నిశ్చలంగా, ప్రశాంతంగా ఉంటూ అన్నీ స్వామికే విడిచిపెట్టు. ఎందుకంటే మన కన్నా ఆయనకే బాగా తెలుసు. మనుషులకి ఆయన ఎప్పుడూ మేలే చేస్తాడు. ఎలా చెయ్యాలో కూడా ఆయనకే తెలుస్తుంది. ఆయన స్వంత సంకల్పానుసారం ఆయన చెయ్యదలచుకున్న దాన్ని ఆయన్ని చెయ్యనివ్వాలి. ఊరికే ఇలా ప్రార్థిస్తే చాలు "ఓ ప్రభూ! చేయి, చేయి..."

నీవు చెయ్యడానికి ప్రయత్నించినా లాభం ఉండదు. అన్నీ ప్రభువునే తన సొంతపద్ధతిలో చెయ్యనివ్వాలి.

ప్రభువుకి మహత్యాల మీద నమ్మకం ఉండదు. ఆయనకు అవి నచ్చవు కూడా. ఎందుకంటే మహత్యాలు క్షణికాలు. ప్రభువు ప్రభావం శాశ్వతం. అయితే అందుకు తగినంత సమయం పడుతుంది. ఆ ఫలితాల కోసం మనం ఓర్పుగా, నిశ్చలంగా, సహనంతో ఎదురుచూడాలి. ప్రపంచం మారాలి.

తల్లీ నీవన్న మాటలు 21-06-1964

మనిషి జీవితం ఎంతో సంక్లిష్టమైనది. అంతరాత్మ తనను తాను పరిశుద్ధం గావించుకోడానికి మానవ జన్మ ఎత్తుతుంది. అలవాట్లు, స్వభావం మొదలైనవన్నీ దాన్ని ఆవరిస్తాయి... అస్తిత్వం అంతా లోపభూయిష్టమై ఉంటుంది. ఛిన్నాభిన్నమై ఉంటుంది.

నిజానికి తల్లితండ్రుల నుండి మంచి విషయాలే కాక చెడు విషయాలు సంక్రమించవచ్చు. మనుషులు తమ లోపాలని, లొసుగులను వెనక్కు తోసి దాచుకోవాలను ప్రయత్నించకూడదు. దురలవాట్లు, దోషాలు, ఇవన్నీ అంతర్యంలో పైకి తేలినప్పుడు వాటిని వెంటనే ఒడిసి పట్టుకుని, వాటి మూలాల వరకు శోధించి, వాటిని స్వామికి సమర్పిస్తూ ఇలా ప్రార్థించాలి. "ఓ ప్రభూ! ఈ దోషాలన్నీ తొలగించు. ఇక మాకు వాటితో పని లేదు. అంతా నీదే. ఇక భారం అంతా మీదే."

తల్లీ నీవన్న మాటలు 09.07.1964

నిజాయితీగల నిజమైన ప్రార్థనలకి ఎప్పుడూ స్పందన లభిస్తుంది.
తల్లీ నీవన్న మాటలు 21. 3. 1969

అనువాదం: శ్రీనివాస చక్రవర్తి (9500069322)

సహాయముకోసం ప్రార్థన, కృతజ్ఞతలు తెలుపుటకు ప్రార్థన

అమ్మా, నేను ఎల్లప్పుడూ ఆలోచిస్తాను, ఏ విధముగా నేను నా కృతజ్ఞతను,

నీ వలన ఉపకారము పొందగా కలిగిన ఆనందమును తెలియచేయాలి?

నాకా ఓహ్, అదొక హక్కు,కాని దానిమీద నాకు అధికారం లేదు. ఎవరూ అందుకై శ్రమించరు. ఎక్కడైనా కష్టముకాని అవరోధముకాని దాడికాని జరిగినట్లయితే తక్షణమే నన్ను ప్రార్థన చేస్తారు. సహాయంకోసం వేడుకొంటారు. "దయచేసి నన్ను కాపాడి రక్షించమని లేకపోతే నన్ను ఆపదలనుండి గట్టెక్కించమనీ అభ్యర్థిస్తారు. "అమ్మా నీవు చేతులు చాచి మమ్మల్ని దయతో నీ దగ్గరకు తీసుకొని మా మీద కరుణ చూపమని అర్థిస్తారు"

అనుగ్రహము పనిచేసిన తరువాత ఔదార్యమే శక్తిగాగల ఆమె.... వేయి విధాలుగా సహాయపడినా, కృతజ్ఞతగా ఒక్కమాట తెలియచేయరు. అయినా ప్రతి విషయము లోనూ నిరంతరము వారికి అండదండలుగా వుంటాను.నేను వారిని రక్షించినప్పుడు కష్టాలనుండి బయటకు తీసుకొచ్చినా ఒక్కమాటైనా... అనుగ్రహము అనేక సందర్భాల్లో వారిని కాపాడి రక్షించినా, వారిని కష్టాలనుండి కడతేర్చినా ఒక్కమాటైనా వారి లోపలనుండి బయటకు రాదు. వెంటనే మరచిపోతారు. మహత్తరమైన దివ్యశక్తి ప్రమాదమునుండి కాపాడి, రక్షించి భద్రతనిచ్చి శాంతి సుఖాలును కలిగించినా వారికి ఏ విధమైన తేడా తెలియడములేదు. ప్చ్, ఒక గొప్ప అద్భుతశక్తివారిని కాపాడినట్లు లేశమయినా గ్రహించలేరు. వారు ఏమీ గుర్తు పెట్టుకోరు. కృతజ్ఞతాభావం కలిగి వుండటము, నిజానికి నిర్లక్ష్యము చేయబడుతుంది.దానికి సంబంధించిన కార్యక్రమము ప్రపంచములో ఎక్కడా కనిపించడము లేదు. చివరకు అదిచాలా అరుదైపోయినది. హమ్, కృతజ్ఞతాభావము కలిగియుండటము! అదే వ్యత్యాసము.

The Supreme pp. 59. 60

ప్రార్థనకు ఆకాంక్షకు ఒక ఖచ్చితమైన లేక ప్రత్యేకమైన పద్ధతి లేదు. బాహ్యజ్ఞానముతో తెలుసుకోగలిగిన సులువైన మార్గము లేదు. అది అప్రయత్నముగా, సహజసిద్ధముగా లోపలినుండి వచ్చి ఉపరితలాన్ని ఆవరిస్తూ, మనల్ని స్వాధీనము చేసుకుంటుంది. అపుడు సరళముగా ప్రతీ విషయము సహజమై, సులువుగా ఆశ్చర్యజనకముగా రూపొందుతుంది.

Mother you said 5.7.1957

నిరంతర దైవ నామస్మరణ

ప్రతికూల వ్యతిరేక శక్తుల ప్రేరణలకు లోబడకుండా తప్పించుకోవాలంటే ఉత్తమమైన మార్గము, ఎల్లవేళలా దైవనామస్మరణ స్థిరముగా చేయాలి. భుజించినా నిద్రించినా సర్వకాల సర్వావస్థల్లో ఏం పని చేస్తున్నా "నాకు దైవమే కావాలి. ఇంకే ఇతరము అక్కర్లేదు" నీవు అనారోగ్యముపాలైనా, లేక ఏదైనా తప్పిదము జరిగినా నీవు వెంటనే దైవాన్ని నీ గమ్యానికి ఆటంకము అవరోధాలు తొలగించమని ప్రార్థించాలి.

నీ పిలుపులో నిజాయితీ నిండినప్పుడు తక్షణమే అన్ని ప్రతిబంధకాలు మాయ మవుతాయి. ఎల్లప్పుడు ప్రార్థన చేయడము అలవాటు చేసుకొంటే మన ప్రార్థనలే నిజమౌతాయి. ఎందుచేతనంటే దైవము మన హృదయాల్లో కొలువైవుంటాడు. కాబట్టి నిజాయితీగల మన ప్రార్థనలు విని నెరవేరుస్తారు. కాని నీవు సైతానుపక్షాన వున్నట్లయితే దైవము నిశ్శబ్దమై ఏమీ సహాయము చేయడు. ఏమైనప్పటికీ దైవము ప్రతీవిషయాన్ని ప్రతి క్షణాన్ని కూడా, పర్యవేక్షిస్తుంటాడు. కాబట్టి నీవు సైతాను పక్షము చేరకుండా, దానికి బదులు, నిరంతరం దైవనామ స్మరణ చేయడము, భగవంతుడినే గుర్తు పెట్టుకోవడము హితము చేకూర్చుతుంది.

ఎప్పుడైతే మనము పూర్తిగా దైవమువైపు తిరిగి ఆయన ప్రకాశానికి శక్తికి ప్రభావితమై, సర్వస్వము దైవానికే వదిలి వేసి ఏ విధమైన దాపరికాలు లేనివారమౌ తామో అప్పుడది యధార్థమైన శరణాగతి చిత్తశుద్ధి అవుతుంది.

మనము చాలా తీవ్రంగా ప్రగాఢంగా పరమేశ్వరుడుని ప్రార్థించాలి. ఓ ప్రభూ! దయుంచి నీవు నీ పాదములయందు హస్తములయందు నా చేతనయందు పనిచేసి, నేను నడిస్తే నడుస్తూ నేను భుజించితే భుజిస్తూ, నేనేమిపని చేసినా నాలో వుంటూ..." ఆ విధముగా నీవు ఎల్లవేళలా భగవంతుడిచేత దైవానుగ్రహముచేత రక్షించబడిదెవు.

హృదయము ధ్యానమునకు ఉత్తమమైన స్థానము. హృదయము లోతుల్లోనికి ప్రవేశించి నీవు ప్రభువును ధ్యానము చేసేటప్పుడు నీవు ఈ విధముగా భావించాలి. "విశ్వమంతా భగవంతుడి స్వాధీనము లోనున్నది. ఆయన సర్వజ్ఞుడు. సర్వశక్తి మంతుడు, సర్వ వ్యాపకుడు ఆయనకే నా ప్రేమ...."

Mother you said 2.3.1956

అనువాదం: జి. వి. యస్. వి. ప్రసాదు (9848532224)



కేవలం ప్రేమే రక్షించగలదు

బాహ్యప్రపంచం దిశగా చూడకు. ఎల్లప్పుడూ నీలోనికి నువ్వు దృష్టి మరల్చితే అక్కడ నీకు ప్రేమ, శాంతి, వెలుగు, శక్తి గోచరిస్తాయి.

సత్యమైనా సరే, ప్రేమలేక ఉద్భవించదు. కేవలం ప్రేమద్వారా మాత్రమే సత్యము ఉద్భవిస్తుంది. ప్రేమ హృదయపు లోతుల్లోజ్వలించే అగ్ని, కేవలం ప్రేమ మాత్రమే నిన్ను రక్షించగలదు, మరియు ఈ ప్రపంచం కేవలం ప్రేమకు మాత్రమే తెరచుకుంటుంది.

నేను ఎల్లప్పుడూ భగవంతుని ప్రార్థిస్తాను. “ఓ అనంత పరమాత్మా, నీ ప్రేమని ఉద్భవింపచెయ్యి.”

దైవకృప ఎల్లప్పుడూ అక్కడ ఉంది. నువ్వు అంతర్ముఖుడవై ప్రేమని అచట పొందితే అపుడు అచట “నేను” “నువ్వు” “భగవంతుడు” వేరెవ్వరూ అనేవి లేక కేవలం ప్రేమ మాత్రమే ఉండి ఆ ప్రేమ శక్తిని , సహనాన్ని ప్రసాదిస్తుంది.

ప్రేమ శాశ్వతమైనది. అది ఎప్పుడూ నిన్ను ఓడిపోనివ్వదు. ఈ బాహ్యప్రపంచం అనేక గడబిడలతో నిండి ఉన్నది. ఎల్లప్పుడూ మీరు ఎక్కడయితే ప్రేమ నివసిస్తుం టుందో అక్కడ జీవిస్తూ ఉండండి.

భావానువాదం: డా. విజయలక్ష్మి

ఆవాహన

ఓ మాతా, ఓ భారతీయ ఆత్మా, భయంకరనిరాశా నిస్పృహలతో నిండిన సమయం లోనూ, నీ గొంతును లెఖ్ఖచెయ్యక వారు వెనుతిరిగినప్పుడు, నిన్ను తిరస్కరించి ఇతర గురువులను సేవించినా ఏ తల్లి తన పిల్లలను విడనాడదు. ఇప్పుడు వారు మేల్కొన్నారు, నీ ఈ స్వాతంత్ర్యోదయ ఉషస్సులో నీ ముఖం పై కాంతి వెల్గొందిన వేళ, ఈ గొప్ప సమయంలో మేము నీకు ప్రణమిల్లుతున్నాము.

మా ముందు తెరుచుకుంటున్న ఈ స్వాతంత్ర్య క్షితిజం ఒక నిజమైన గొప్ప క్షితిజం కావాలని విభిన్న జాతులలో సత్య జీవనాన్ని జీవించగలిగేటట్లు మాకు మార్గనిర్దేశనం చెయ్యి. మేము ఎల్లప్పుడూగొప్ప ఆదర్శాలు కలిగిఉండి ప్రజలకు నీ నిజస్వరూపాన్ని దర్శింపచేయునటుల ఆధ్యాత్మిక దిశగా నడిపే నేతలవలె ఉండునటుల మాకు దారి చూపు.

CWM 13: 352

(ఆశ్రమంలో ఈ క్రింది సందేశం ఈ పరిచయ వాక్యంతో పంచి పెట్టబడింది. "ప్రస్తుత దుఃస్థితిలో దేశ ప్రజలందరికి శ్రీమాతచే ఒగసబడిన ఒక మంత్రము"

అనంత పరమాత్మా, శాశ్వత సత్యమా, కేవలము నిన్ను మాత్రమే మేము శిరసావహించాలి, సత్యము ననుసరించి జీవించాలి.

CWM 13:371

నూతన చేతన సందేశములు, ప్రార్థనలు

జనవరి ఒకటవ తేదీ నుండి ఒక నూతన ప్రపంచం విశేషించి ఒక నూతన దివ్య చైతన్యం పృధ్వి మీద అవతరించడం సత్యం.

*

నూతన చైతన్యం దిశగా సంపూర్ణంగా ఉన్ముఖమయ్యేందుకు నాకు శక్తి నివ్వు.

*

నూతన చైతన్యంలోనికి నన్ను జన్మించనివ్వు.

*

నూతన చైతన్యదిశగా నిన్ను నీవు ఉన్ముఖం చేసుకో.

*

అనేకమైన మరీ మానవీయమైన బలహీనతలనుండి నన్ను నైర్మల్య పరచి నూతన చైతన్యాన్ని గ్రహించుటకొరకు వలసిన శాంతిని నేను పొందునటుల అనుగ్రహించు.

దానికి తగినట్లు నన్ను తయారుచెయ్యి. ఈ ఆంతరిక పని ఫలితం వలన కోరికలు మటుమాయం కావాలి.కారణం, కోరికలు లేని చైతన్యంలోనే నూతన చైతన్యం ఆవిర్భవించగలుగుతుంది.

*

నూతన చైతన్యం తనంత తానుగా ఎటువంటి వికారాలు, వికృతులు లేక ఆవిర్భ వించుట కొరకు అవసరమైన షరతు పెట్టింది.

"పరమోత్కృష్ట చైతన్యపు కాంతిలో ఎటువంటి నీడ పడనీయక వ్యక్తి నిలబడ గలగాలి."

ఇది అహంకారం తుడిచి పెట్టుకు పోవడాన్ని సూచిస్తుంది.

*

ఒక క్రొత్త సృష్టి ఈ పృథ్విపై జన్మిస్తుంది.

ఈ నూతన సృష్టిలో చైతన్యవంతంగా నేను పాలు పంచుకోవడానికి నీ కృప నన్ను అనుమతించుగాక.

Blessings of Grace, pp. 139-40

భావానువాదం: డా. విజయలక్ష్మి (9486701849)

అది అంధకారంలో అణగదొక్కబడి యున్నది. దిఙ్మండంలో తూర్పున ఉదయించే ఓ మాతా, నీ దివ్యచరణాల ప్రకాశంలో అంధకారమును పటాపంచలు చేస్తూ, ప్రభాతమేతెంచుచున్నది. మాతా, నీ కాంతిని విస్తరింపజేయి. అంధకారమును నాశనం చేయి.

మాతా దుర్గా! నీవు మహాకాళివి...... చేత ఖడ్గంతో నీవు రాక్షససంహారం కానిస్తావు. ఓ దేవతా, నీవు కనికరంలేని అట్టహాసంతో మాలో నివసిస్తున్న శత్రువులను దునుమాడు, అక్కడ ఎవరూ ఒక్కరు కూడ, జీవించకుండా ఉండెదరుగాక, ఇది మా ప్రార్థన. ఓ మాతా, నీకు నీవుగా అభివ్యక్తమగుము.

మాతా దుర్గా! భారతదేశం స్వార్థపరత్వంతో, భయంతో, అల్పత్వంతో దిగజారి పోయి ఉంది. మమ్ములను ఉన్నతులను గావించు. మా ప్రయత్నాలను ఉత్తమంగా మా హృదయాలను విశాలంగా చేయి, శక్తిహీనంగా సోమరితనానికి లొంగిపోయి భయంతో విహ్వలులమయే అల్పత్వమును మేమిక ఎంతమాత్రమూ కోరుకొన కుందుముగాక.

మాతా దుర్గా! యోగ ఆధిపత్యశక్తిని విస్తృతంగా వ్యాపింపజేయి. మేము నీ ఆర్యపుత్రులం, మాలో కోల్పోయిన బోధను, శీలమును మేధో ధారుఢ్యతనూ, విశ్వాసమునూ, ఆరాధననూ, కఠోర నియమపాలనాశక్తినీ, బ్రహ్మచర్యఆధిపత్యశక్తిని నిజమైన జ్ఞానమునూ, తిరిగి అభివృద్ధి చేయి. దానినంతటినీ ప్రపంచంమీద అనుగ్రహించు. మానవజాతి ఉద్ధరణకై దర్శనమీయి, ఓ జగన్మాతా, వ్యాధులన్నింటినీ పారద్రోలు.

మాతా దుర్గా! అంతరంగ శత్రువును దునుమాడు, తదుపరి బాహ్య అవరోధము లను కూకటి వ్రేళ్ళతో తొలగించు. ఉదాత్తమైన వీరోచితమైన గొప్ప భారతజాతి ప్రేమలోను, ఐక్యతలోను పరమోత్కృష్టమైనది, సత్యంలోను, బలంలోను కళలలోను, కావ్యాలలోను, శక్తిలోను, జ్ఞానంలోను ఎల్లప్పుడూ దాని పవిత్రమైన, అరణ్యాలలో, దాని సారవంతమైన భూములలో, ఆకాశమును తాకే కొండలక్రింద దాని పరిశుద్ధనదీ ప్రవాహములలో నివసించుగాక. ఇది, శ్రీమాత చరణాలకు మా ప్రార్థన........

CWM 12: 42- 44

(దుర్గాస్తోత్రం: శ్రీఅరవిందుల బంగాలీమూలమునకు నళినీకాంత్ గుప్తా ఆంగ్లేయ అనువాదం)

భారతదేశంకోసం ప్రార్థనలు

భారతమాతకు ఆవాహన

ఏ విధంగా అయితే ప్రతి వ్యక్తికీ అతని యధార్థ ఆత్మ అయిన చైత్యపురుష ఉంటుందో, ఏది అతని విధిని ఎక్కువగానో, తక్కువగానో స్పష్టంగా శాసిస్తూ ఉంటుందో, అదే విధంగా ప్రతిజాతికీ ఒక చైత్యపురుష ఉంటుంది. అదే దాని అసలైన అస్తిత్వం. అది ముసుగు వెనుకనుంచి ఆ జాతి భవితవ్యాన్ని తీర్చి దిద్దుతూ ఉంటుంది. అది దేశ అంతరాత్మ అది జాతి ప్రతిభ, ప్రజల ఆత్మశక్తి, జాతీయ ఆకాంక్షకు కేంద్రం. రమణీయంగా ఉన్నదానికంతకూ మూలాధారమైనటువంటిది, గొప్పది, ఉదారమైనది. అసలైన దేశభక్తులు దాని సన్నిధిని స్పష్టంగా స్ఫుటంగా తెలిసే వాస్తవంగా అనుభూతి పొందుతారు. భారతదేశంలో అది చాలా మటుకు దివ్య అస్తిత్వంగా చేయబడింది. దేశాన్ని నిజంగా ప్రేమించే వారందరు దానిని భారతమాత (మదరి ఇండియా) గా పిలుస్తారు. దేశ క్షేమం కోసం ఆమెకు తమ విన్నపాలను దైనందిన ప్రార్థనతో నివేదిస్తారు. దేశం అసలైన ఆదర్శానికీ, ప్రపంచంలో అది చేయవలసిన విధాయకమైన పనికీ ఆమెయే ప్రతీకగా, రూపంగా ఉన్నది.

భారతదేశంలోని ఆలోచనాపరులైన ఉన్నతవర్గీయులు ఆమెను విశ్వజనీన మాత ఒక అంశంగా కూడా గుర్తిస్తారు. దుర్గా సూక్తినుంచి ఈ క్రింద ఉదహరించిన ఉల్లేఖనం దానినే వివరిస్తుంది.

మాతా దుర్గా! సింహవాహినీ, శక్తినంతటినీ ఇచ్చే తల్లీ .... మేము నీ మహదాధిపత్య శక్తి నుంచి జన్మించాం. భారతదేశ యువత అయిన మేము, నీ గుడిలో కూర్చుని ఉన్నాము. ఓ మాతా, ఆలకించు, భూమిమీదకు దిగిరా, నీకు నీవుగా భారతదేశంలో అభివ్యక్తమవు.

మాతాదుర్గా! శక్తినీ, ప్రేమనూ, జ్ఞానమునూ ఇచ్చే ఓ శక్తీ, సుందరమూ, తీక్షణము అయిన జననీ, స్వయంగా బలమైన నీవు చాలా ఉగ్రమైన దానవు, జీవితమనే యుద్ధంలో భారతదేశపు యుద్ధంలో మేము నీ వలన నియమించబడిన యోధులము. మాతా, మా హృదయాలకు, మనస్సుకు అతి మానుష శక్తిని, మా ఆత్మకు, మేధస్సుకు దైవ లక్షణాన్ని, జ్ఞానాన్ని ఒసగుము.

మాతా దుర్గా! భారతజాతి, ప్రపంచంయొక్క అత్యంత ఉదాత్తమైన జాతి.

శ్రీమాత ఆవాహనలు, మంత్రములు, ప్రార్థనలలో కొన్ని

ఓ నా ప్రియాతి ప్రియమైన ప్రభూ, కారుణ్యా, దయాసింధూ, దేవాదిదేవా. నీవు మమ్ములను ఏది తెలుసుకొమ్మని కోరుకొంటావో దానినే మేము తెలుసుకోవాలి.

నీవు మమ్ములను ఏది చేయమని కోరుకొంటావో దానినే మేము చేయాలి. నీవు మమ్ములను ఎలా అవాలని కోరుకొంటావో అలా మేము అవ్వాలి. ఎప్పటికీ..

ఓమ్ నమో భగవతే

ఏలననగా, ఉన్నది నీవే. జీవించేది నీవే, తెలుసుకొనేది నీవే. అన్నింటినీ చేయువాడవు నీవే. ప్రతి కర్మ ఫలితము నీవే.

The Mother: Conversation with disciple, July 25, 1958

శరీరం పరమోత్కృష్ట ప్రభువుకు చెప్తున్నది. నీవు నన్ను ఏమి అవాలని కోరుకొంటావో అదే నేను అవాలి. నీవు నన్ను ఏది తెలుసుకోవాలని కోరుకొంటావో, అదే నేను తెలుసుకోవాలి. నీవు నన్ను ఏమి చేయమని కోరుకొంటావో అదే నేను చేయాలి.

The Mother: Conversation with discijole,Oct 3, , 1958

ఓమ్

పరమోత్కృష్ట ప్రభూ
ఈ శరీరమును వశం చేసుకో.
దానిలో నీకు నీవు అభివ్యక్తం కా.

The Mother: Conversation with discijole, Jan 21, 1959

ఓ దివ్యప్రకాశమా, అతి మానసిక వాస్తవమా, ఈ ఆహారంతో శరీరమున సంపూర్ణముగా నిండిపో, కణాలన్నింటిలోకీ ప్రవేశించు, ప్రతి ఒక్క అణువులోను చేరు.సమస్తమూ పరిపూర్ణముగా చిత్తశుద్ధిని గ్రహణశీలతను, నీ అభివ్యక్తతకు అడ్డంకులను సృష్టించే దానినంతటినుంచీ స్వతంత్రతనూ, పొందునుగాక. క్లుప్తంగా నా శరీరంలోని అన్ని భాగాలను ఇంకా నీవు కానివన్నీ నీకు ఉన్మీలనము గావించమని ఈ నా వేడుకోలు.

The Mother: Conversation with discijole, Undated (1959)

అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ (9441813100)

భగవానుడి బహుదశల ఆమంత్రణ

ఓ ప్రభూ, దయానిధీ, కరుణానిధీ, ఏకత్వ పరమ స్వరాట్, సౌందర్య సామర స్వాధి నాథా, సర్వశక్తిప్రదాతా, సర్వసిద్ధిప్రదాతా, దివ్యప్రేమమయా, కరుణామయా,

మౌన జప దేవతా, దివ్యచైతన్యమూర్తీ, దివ్యజ్ఞానప్రదాతా, జీవాధార, మృత్యుంజయా, మహోత్కృత్యోత్సాహకారకా, ప్రగతి ప్రదాతా, అప్రమేయా, మహాబలా, ఆరోగ్యప్రదాతా, శాంతిప్రదాతా, సర్వశక్తిమయా, అజేయతా, సత్యధర్మవిజేతా,

ఓ పరమోచ్ఛప్రభో ఈ జీవకణాల్ని నీవిగా చేసుకో

ఈ మేధను నీదిగా చేసుకో

ఈ సర్వ నాడులను నీవిగా చేసుకో

ఈ దేహాన్ని నీదిగా చేసుకో

ఈ భౌతిక పదార్థాన్ని నీదిగా చేసుకో

ఈ జీవాణువులను నీవిగా జేసుకో

ఓమ్, పరమ ప్రభూ

మిరుమిట్లు గొలిపే నీ దివ్యకాంతిని ప్రదర్శించు

శ్రీమాత, ఒక శిష్యునితో సంభాషణ (జనవరి, 1959)

నీవే నా దివ్యకాంతివి, నా దివ్యశక్తివి

నా పరమానందానివి,

నీవే నా పరమోత్కృష్ట సాక్షాత్కారానివి.

శ్రీమాత: ఒక శిష్యునితో సంభాషణ, అక్టోబరు 9, 1959

ఓమ్, పరమ ప్రభూ. దయానిధీ, కరుణానిధీ, ఓమ్, పరమ ప్రభూ, దివ్య ప్రేమమయా, దయామయా, ఓమ్, పరమ ప్రభూ, ఈ జీవకణాలను నీవిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ మేధను నీదిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ సర్వనాడులను నీవిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ మనసును నీదిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ వాక్కును నీదిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ కార్యకలాపాన్ని నీదిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ దేహాన్ని నీదిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ హృదయాన్ని నీదిగా చేసుకో, ఓమ్, ,పరమ ప్రభూ, ఈ భౌతిక పదార్థాన్ని నీదిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ జీవ పరమాణువులను నీవిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ అవచేతనను నీదిగా చేసుకో, ఓమ్, పరమ ప్రభూ, ఈ నిశ్చేతనను నీదిగా చేసుకో.

ఓమ్, నమో భగవతే

ఓమ్, పరమ ప్రభూ, దయానిధీ, కరుణానిధీ

ఓమ్, పరమ ప్రభూ, ప్రేమానందమయా

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్యసంకల్పాన్ని ప్రకటించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ సత్యాన్ని ప్రకటించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ పవిత్రతను ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ పరిపూర్ణతను ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ ఏకత్వాన్ని వ్యక్తపరచు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ శాశ్వతత్వాన్ని వ్యక్తపరచు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ అనంతత్వాన్ని ప్రకటించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ అమరత్వాన్ని ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్య మౌనస్థితిని ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ ప్రశాంతతను ప్రదర్శించు

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్య ఉనికిని ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్యచైతన్యాన్ని వ్యక్తపరచు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ సర్వతోముఖ శక్తిని ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్యానందాన్ని వ్యక్తపరచు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్యజ్ఞానాన్ని వ్యక్తపరచు,

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ సర్వజ్ఞతను ప్రకటించు.

ఓమ్, పరమ ప్రభూ, నీ పరమ వివేచనాదక్షతను ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్యసమత్వభావనను ప్రకటించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ ప్రచండమైన ఉగ్రతను ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్యతేజస్సును ప్రకటించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్యసామరస్యతను ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్య కారుణ్యాన్ని ప్రదర్శించు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్య సౌందర్యాన్ని ప్రదర్శించు

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్యప్రేమను వ్యక్తపరచు,

ఓమ్, పరమ ప్రభూ, నీ దివ్యమైన విజయాన్ని సాధించు

ఓమ్, పరమ దివ్య విజేతా, నీకు పూజ్య వందనం.

*

మహిమాన్వితుడవైవ ప్రభో పరమ జిత్వర ఓమ్ తత్ సత్ ఓమ్ సత్ చిత్తపస్ ఆనంద ఓమ్ నమో భగవతే ఓమ్ నా ప్రియతమ ప్రభూ ఓమ్ నా దివ్య ప్రియతమా

శ్రీమాత: ఒక శిష్యునితో సంభాషణ

దేహ ఏకైక ప్రార్థన

విషయాలు చిట్టచివరి రూపాన్ని సంతరించుకొన్నాయి. దాదాపు అగ్రాహ్య మహోజ్వల వైభవం వైపు సమస్త వాతావరణం ఒక విధమైన ఉద్ధరణకు లోనవుతున్నది. అదే సమయాన ఒక భావన కూడా ఉదయించింది: ఏ క్షణాననైనా దేహం మరణించ వచ్చునని — 'మరణం' కాదు, కరిగి అదృశ్యం కావచ్చునేమో అన్నంతగా. ఈ రెండు అనుభూతులు జతగా ఒక చేతనకు కారకమౌతాయి. అందులో (శ్రీమాత తన శిరస్సును ఊపుతారు) గత అనుభవాలన్నీ బాల్యంలో చేసే పిల్లచేష్టలుగా, ఒక మైమరుపుతో చేసినట్లుగా కనిపిస్తాయి. ఇది... విస్మయం కలిగించేది, అత్యద్భుతమైనది.

కాని దేహం, దేహానికి ఒకే ఒక ప్రార్థన వుంది: ఎల్లప్పుడు అదే ప్రార్థన:

నన్ను మిమ్ములను తెలుసుకోగల అర్హతగలవానిగా చేయి


న్ను మీకు సేవ చేయగల అర్హతగలవానిగా జేయి.

నేను మీరుగా నుండగల అర్హతగలవానిగా చేయి.

శ్రీమాత: ఒక శిష్యునితో సంభాషణ, డిశంబరు 30, 1972


అనువాదం: అందుగులపాటి కైలాసపతి (04024240669)

శ్రీఅరవిందులు అనుగ్రహించిన ప్రార్థనలు, మంత్రాలు


ॐ आनन्दमयि चैतन्यमयि सत्यमयि परमे

OM anandamayi chaitanyamayi satyamayi parame

ఓమ్ ఆనందమయి చైతన్యమయి సత్యమయి పరమే!


In the night as in the day be always with me.

In sleep as in waking let me feel in me always the reality of your presence.

Let it sustain and make to grow in me Truth, consciousness and bliss constantly and at all times.


పగటి యందు వలెనే రాత్రి యందు గూడా సదా నాతో వుండు.

మెలకువ స్థితిలో వలె నిద్రాస్థితి యందు గూడ నాలో నేను నీ సన్నిధి సత్యతను సదా అనుభూతి చెందనివ్వు.

నాలో సత్యమును, చేతనను, ఆనందాన్ని స్థిరంగా, యెల్లవేళలా యెదుగ గలిగేటట్లు అది నాకు శక్తి నిచ్చు గాక.

ఓం తత్ సత్ జ్యోతిర్ అరవింద

ఓం సత్యం జ్ఞానం జ్యోతిర్ అరవింద


ॐ असतो मा सद्गमय। तमसो मा ज्योतिर्गमय। मृत्योर्मामृतं गमय॥ ॐ शान्तिः शान्तिः शान्तिः॥

तथास्तु


ఓం అసతోమా సద్గమయ

తమసోమా జ్యోతిర్గమయ

మృ-త్యోర్మా అమృతంగమయ

ఓం శాంతిః శాంతిః శంతిః

తథాస్తు



OM Sri Aurobindo Mira

Open my mind, my heart, my life to your Light, your Love, your Power. In all things may I see the Divine.

ఓం శ్రీఅరవిందో మిరా

నీ వెలుగుకు, నీ ప్రేమకు, నీ శక్తికి నా మనసును, నా హృదయాన్ని నా జీవితాన్ని ఉన్మీలనం చెయ్యి. సమస్తము నందు నేను దైవాన్ని దర్శించెదను గాక.

అనువాదం: కె. వి. రావు

శ్రీమాత ప్రార్థనల గురించి

చాలామందికి ఒక దృక్పథం ఉన్నది, శ్రీమాత ఒక మానవ జీవి అని. కాని ఇప్పుడు ఆమెలో దివ్యమాత రూపుదిద్దుకుని (పూని) ఉన్నది. ఆమె 'ప్రార్థనలు' ఈ విషయాన్ని విశదపరుస్తున్నాయి. కాని, నా బుద్ధికి, నా ఆత్మానుభూతికి, ఆమె దివ్యమాతయే (మానవసత్తా కాదు). అవిద్య, అజ్ఞానం, బాధల ముసుగు ధరించుటకు 'ఆమె' అంగీకరించింది. ఎందుకంటే — ఈ విధంగానే ఆమె మానవులను — జీవము, సంతోషం, ఆనందం, పరమాత్మల వైపు ఫలవంతంగా నడిపించ గలదు.

మానవులను తన దారిలో నడిపించడానికి, దైవం మానవ వేషం ధరిస్తుంది — బాహ్యంలోనే, మానవనైజం ధరిస్తుంది. ఆమె పాత్రధారి, పాత్ర కాదు. దివ్యమాతగానే ఆమె కొనసాగుతుంటుంది. దైవచైతన్యం 'ఆమె' లో క్రమంగా విచ్చుకుంటున్న అభివ్యక్తి కాదు. చిన్నతనం నుండే — శ్రీమాత — అంతర్గతంగా — మానవత్వానికి ఎగువనే ఉండేది. అందుచే, చాలమందికి 'ఆమె' పై గల దృక్పథం తప్పు.

*

ఆకాంక్షించే మానసిక సత్తాకు, దైవాన్ని ఎలా ప్రార్థించాలో చూపుతాయి. 'శ్రీమాత ప్రార్థనలు'.

అవును.

CWSA 32:31-32 శ్రీమాత

దివ్యమాతను సంభోదించియున్న కొన్ని ప్రార్థనలలో ఈ పదాలు చూశా. "అవెక్ నోత్ డివైన్, మేప్" శ్రీమాతకు, దివ్యమాతకు, ఒకే దివ్యమేర్ ఎలా ఉంటారు? ఇక్కడ శ్రీమాత 'దివ్యమేర్' కానట్లు, వేరొక శ్రీమాత ఉన్నట్లు అనిపిస్తుంది — లేదా ఈ సంభోధనలు వ్యక్తిగతం కానివా? అనిపిస్తుంది.

'ప్రార్థనలు' ఎక్కువగా — శ్రీమాత భూచైతన్యంతో ఐక్యమయినప్పుడు రాసినవి — దిగువ నైజంతో ఉన్న శ్రీమాత, ఎగువ నైజంలో ఉన్న శ్రీమాతకు రాసినవి — భూచైతన్యంలో సాధనను, శ్రీమాతే స్వయంగా చేస్తూ — పరివర్తన శక్తుల కొరకు — ఎగువ నైజంలో ఉన్న తననే ప్రార్థిస్తోంది. ఈ రెండు చైతన్యములు ఐక్యమయే

వరకు — ఈ సాధన ప్రక్రియ కొనసాగుతుంది. 'నో మొర్' అనే పదం భూచైతన్యంలో పుట్టినవారినే సూచిస్తుంది. అది దివ్యమాతను సూచించదు. సాధన చేసే శ్రీమాత, దివ్యమాత, ఒక్కరే అయినా, వారు వేరు వేరు స్థాయిలలో ఉంటారు. వారిరువురు దివ్యగురువు .... వైపు తిరిగి ఉంటారు. ఇలా దైవం, దైవాన్ని ప్రార్థించే ప్రార్థనలు — రామాయణంలోను, మహాభారతంలోను ఉన్నాయి.

CWSA 32:601-02

ప్రశ్న: '1914 శ్రీమాత ప్రార్థనలు' లో 'ఆమె' 'రూపాంతరీకరణ' 'అభివ్యక్తి' గూర్చి మాట్లాడారు. ఆ కాలానికి ఆమె ఇక్కడ లేరు కావున, ఆమె ఇక్కడకు రాక పుర్వమే ఈ ఆలోచనలు కల్గి ఉండేది, అని అనుకోవచ్చా?

జవాబు: శ్రీమాత చిన్నతనం నుండే, యవ్వనంలో కూడ, ఆధ్యాత్మిక చైతన్యం కల్గి ఉండేది. ఆమె ఇండియా రావడానికి, చాలా కాలం ముందే, సాధన చేసి, ఈ జ్ఞానం అభివృద్ధి చేసుకొంది.

CWSA 25;384

ప్రశ్న: సరైన దృక్పథం గురించి శ్రీమాత నా కిలా చెప్పింది: ఏ దృక్పథంలో శ్రమ, ఆందోళన ఉండజాలవో — ఏ దృక్పథంలో సూర్యకాంతికి, పువ్వు విచ్చుకునే సహజత్వం, — నిండుగా, ధారాళంగా ఉంటాయో — అదే సరైన దృక్పథం. మీరు, మీ వంటి అవతారమూర్తులకు — ఈ అస్పష్ట సలహా — సరిపోతుంది, మార్గదర్శకంగా. కాని మా వంటి దీనులు, మరణించేవారు — స్థిర ప్రార్థన, క్లిష్ట ధ్యానం, స్థిర ప్రయత్నంతో తప్పుడు చాంచల్యాలను త్రోసిపుచ్చడం వంటి క్లిష్టపద్ధతుల ద్వారా కాకుండా — ఎలా పొందగలం, ఈ దృక్పథాన్ని?

జవాబు: నీకు, నీ వంటి వారికి — ఈ మార్గం కష్టమైనదని; నాకు శ్రీమాత వంటి అవతారమూర్తులకు ఈ మార్గం సాధ్యమని చెప్తున్నావు. ఇది తప్పు అభిప్రాయం — ఈ మార్గం సులభమైనది, సూటి అయినది, నీలో పదవ వంతు సామర్థ్యం గల వారెవరైనా — బుద్ధిని, ప్రాణికాన్ని, విశ్రాంతపరచి — ఈ మార్గంలో సాధన చేయగలరు. శ్రీమాత, నా విషయంలో — ముందుగా మార్గం సుగమం చేయడానికి — అన్ని మార్గాలు, పద్ధతులు, ప్రయత్నించాం; పర్వతాల వంటి కష్టాల నధిగమించాం; ఎన్నో యుద్ధాలు చేసాం; గాయాలు భరించాం; సులభంగా బాధపడడానికి, ప్రయాణిం

చడానికి వీలులేని బురదనేలలు, ఎడారులు, అడవులు గుండా పోయాం; శత్రుమూకలను జయించాం; ఇటువంటి పని ముందెవరు చేసి ఉండరు. మార్గానికి నాయకత్వం వహించే మావంటివారు — పనిలో దైవాన్ని అవగతం చేసి, మూర్తివంతంగా చూపడమే కాకుండా — భారం పూర్తిగా భరించాలి. ఇది ఆటగా కాకుండా — ఆటంకాలు, కష్టాలు, దిగ్భ్రాంతి గొలిపే వ్యతిరేకతల నడుమ చేయాలి ఈ పనిని. నెమ్మదిగా విజయవంతం అయే శ్రమను చూపాలి. కాని — ఇతరుల విషయంలో — ఈ కష్టా లన్నిటినీ మళ్ళీ భరించవల్సిన అవసరం లేదు. మా సంపూర్ణానుభవంలో ఇతరులకు చూపగలం — సూటి, సులభతర మార్గాన్ని. — వారంగీకరిస్తే మేము చెప్పగలం — "ఈ మానసిక దృక్పథం అవలంబించు, ఈ వెలుగు దారిలో వెళ్ళు, దైవం నీకు తోడుగా ఉంటాడు — రహస్యంగానో, ప్రత్యక్షంగానో; రహస్యంగా అయితే, సరైన సమయంలో తనని తాను ఎరుకపర్చుకుంటాడు. కష్టాలు, వ్యతిరేకతలు, చుట్టూ తిరిగే మార్గంలో ప్రయాణం — కోరవద్దు — పట్టు పట్టవద్దు అని."

CWSA 32;94-95

నేను వెలుగు మార్గంలో ప్రయాణించాననో, లేదా, కష్టాలు, ప్రమాదాల నుండి వెనుకకు తగ్గాననో కాదు. నా కంటె పదిరెట్లు ఎక్కువ కష్టాలు పడింది శ్రీమాత — మార్గం కనుగొనేవారంతా వీటిని ఎదుర్కోవాలి, జయించాలి. మేం పడ్డ కష్టమేదీ సాధకుడు పడరాదు. చాలా తక్కువ చేసి చెప్తున్నా — ఇదంతా ఎందుకంటె వంద రెట్లు ఎక్కువ కష్టాలు, ఆపదలు — ఎదుర్కొన్నాం, అధిగమించాం. కొన్ని ఉన్నాయి, ఇంకా, వాటికి హక్కు ఉంటుంది — మనల్ని వేధించటానికి — మనం పరిపూర్ణ పరిపక్వత పొందేవరకు. కాని మేమెన్నడూ వాటిని అనుమతించ లేదు. భారం అంతా మేమే భరించాం — ఇతరులకు మార్గం సుగమం చేయడానికి. మేము విన్నదేమంటే — నిజాయితీగా ఆమెపై నమ్మక ముంచినవారు ప్రయాణించగలరు వెలుగు మార్గంలో. అలా ఉండలేనివారికి కూడ — ఎప్పుడు వారు నమ్మితే, అప్పుడు — హఠాత్తుగా — మార్గం సుగమం ఔతుంది. అపనమ్మకం, ప్రతీకారం, స్వాభిమానం వంటి చీకట్లు ముసిరినప్పుడు, మార్గం మళ్ళీ కష్టమౌతుంది. వెలుగు మార్గం కట్టుకథ కాదు.

CWSA 29:471-72

కృష్ణుని ప్రార్థనలు ఏ ఫలితం లేనపుడు — శ్రీమాత సూక్ష్మంగా చెప్పారు నీకు

— ఆమెను ప్రార్థిస్తే, నీవు త్వరగా పొందేవాడివి, ఆమె సహాయాన్ని — ఆమె నీకు దగ్గరగా ఉన్నది, నీకు సాయం చేయడానికే. ఇతరులు, ఇంకా ఇక్కడున్న ఎందరో, ఆమె సహాయం పొందారు — కేవలం, ఆమెను సూటిగా పిలవడం ద్వారా — ప్రశ్నలు, సందేహాలు లేకుండా. ఇంకా ఇప్పటికీ ఎందరో బయటపడ్తున్నారు — నీ వంటిరోగం నుండి — అనేక సంవత్సరాల చీకటి నిరాశా దాడులనుండి — పునరావృతమౌతుండే క్రింది సలహాలతో కూడిన దాడుల నుండి —"అసమర్థత, నాకీ యోగంపై ఆశ లేదు, ఏ స్పందన లేదు, ఏ అనుభవం లేదు, దైవం నన్ను ప్రేమించదు, శ్రీమాత చాలా దూరంగా ఉంది, ఎంత కాలం ఇలా కొనసాగగలను, ఇలా ఎవ్వరైనా జీవించగలరా, దూరంగా పారిపోవాలి, ఆత్మహత్య" చేసుకోవాలి వగైరా" — ఇటువంటి దీర్ఘకాల చెడు అలవాటు నుండి — వీరు ఎందుకు యటపడ్తున్నారంటే — వారు — ఏదో విధంగా — హఠాత్తుగా — తిరగగల్గారు — మరలగల్గారు — శ్రీమాత వైపు.

CWSA 32:121 శ్రీఅరవిందులు

అనువాదం: యస్. వై. సోమయాజులు (6281730339)

ప్రార్థన సాధనగా

నిత్య ప్రార్థనలు

నేను చేసే బహు ప్రార్థనల్ని ఇక్కడ ప్రస్తావిస్తూ వాటిల్లో ఏవి ఆంతరికంగా, ఏవి బాహ్యాంగా, ఏవి సరిగ్గా, ఏవి తప్పుగా, ఏవి సహాయకారులుగా ఏవి ప్రతిబంధకాలుగా ఉన్నాయో, లేదా ఏ సవరణలు చేస్తే అవి శుద్ధమౌతాయో తెలిపితే కృతజ్ఞతలు.

1. రాత్రివేళ చదవడానికి కూర్చొన్నప్పుడు వేళాపాళా లేకుండా నిద్ర దాడి జరుగుతుంది. దాడి నుండి తప్పించమని శ్రీమాతను వేడుకొంటాను.

నీవు చదవడం సాధనలో భాగమైతే అది సరి అయినదే.

2. నేను నిద్రకు ఉపక్రమించేటప్పుడు ఆమె శక్తి నేను నిద్రించే సమయంలో నా సాధనను తన అధీనంలోకి తీసుకోమని, నా నిద్ర, సచేతనమైనదిగా, తేజోవంతమైనదిగా, అట్లాగే నిద్రించేటప్పుడు నన్ను రక్షించమని, ఆమె పట్ల సచేతనునుగా ఉంచమని శ్రీమాతను ప్రార్థిస్తాను.

3. ఎప్పుడైనా నిద్రలో వుండగా మేల్కొన్నప్పుడు ఆమెను నాతో వుండమని, నన్ను రక్షించమని శ్రీమాతను ప్రార్థిస్తాను.

రెండూ సాధనలో భాగమే.

4. బయటకు నడకకు వెళ్ళినప్పుడు, ఆ సమయంలో బాగా వ్యాయామం చేయగల సామర్థ్యాన్ని, అమిత బలాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదించమని శ్రీమాతను ప్రార్థిస్తాను. ఆమె సహాయానికి కృతజ్ఞతను తెలుపుకొంటాను.

బలము, ఆరోగ్యమూ సాధనకు ఆవశ్యకమైనవిగా ఉపకరణ సమగ్రతా అభివృద్ధికై అర్థించబడితే అది సరైనదే....

5. నేను నడుచుకొంటూ పోతున్నప్పుడు ఒక కుక్క యెదురైతే... దాని దాడి నుండి నన్ను రక్షించమని నాలో భయాన్ని తీసివేయమని శ్రీమాతను వేడుకొంటాను.

రక్షించమని పిలువడమన్నది ఎప్పుడూ అనుమతించ దగినదే. భయాన్ని తొలగించుకోవడమనేది సాధనలో భాగం.

6. నేను భుజించే ముందు, బోజనంలోని ప్రతి ముద్దను శ్రీమాతకు

అర్పించగల్గేలా, అలాగే స్వీకరించేదంతా తేలిగ్గా జీర్ణం కావాలని, ఎటువంటి ఒత్తిడి, అత్యాశ, కోరిక లేకుండా విశ్వవ్యాప్త ఆనంద సమరసంతో ఏ ఆహారాన్నైనా స్వీకరించగల నిస్సంగ, సంపూర్ణ, సమత్వ వికాసం నా చేతనలో జరుగ గల్గేందుకు ఆమె శక్తి సహకరించాలని ప్రార్థిస్తాను.

ఇది మళ్ళీ సాధనలో భాగం.

7. నేను పనికి ఉపక్రమించినపుడు నా పనిని శ్రీమాత శక్తి తన అధీనంలోకి తీసుకోమని, ఆ పనిని ప్రేమతో, భక్తితో, జాగ్రత్తగా, బాగా చేయడానికి నాకు తోడ్పడమని, శ్రీమాత స్మరణతో నాలో అహంకారంగాని, వాంఛగానీ లేకుండా ఆమె ద్వారా ఆమె సహాయంతో ఆ పని జరుపబడుతున్నదనే భావనతో పని చేయడానికి నేను ప్రార్థిస్తున్నాను.

ఇది కూడా....

8. పని చేస్తున్నప్పుడు కొంచెం విరామం దొరికితే అప్పుడు మళ్ళీ ఆమె శక్తి సహాయం, స్థిరస్మరణకై ప్రార్థిస్తాను.

ఇది కూడా.

9. ఏదైనా చెడ్డ, మలినమైన తలంపు, దృశ్యం, ఆవేశం నాలో కల్గితే దానిని తొలగించి పవిత్రం చేయమని ప్రార్థిస్తాను.

ఇది కూడా.

10. చదువుకొనేటప్పుడు చదివేది సాధ్యమైనంత వరకూ వెంటనే అర్థం కావాలని, ఆకళింపు అవుతూ పూర్తిగా గ్రహించాలని ప్రార్థిస్తాను.

ఇదంతా సాధనగా లేదా ఉపకరణానికి సంబంధించిన అభివృద్ధి కోసమైతే ఇది సరైనదే.

11. నా పనిలో ఏదైనా నేను తప్పు చేస్తే ఇక మీదట మరింత సచేతనంగా, అప్రమత్తంగా, నిర్దోషంగా వుండడానికి ప్రార్థిస్తాను.

ఇది కూడా సాధనలో భాగం.

12. నా మిత్రుడి కోసం ప్రసాదం పార్శిల్ చేసి పోస్టు ద్వారా పంపడానికి తపాలా కార్యాలయానికి వెళ్ళినప్పుడు ఎటువంటి జాగు కాకుండా వెంటనే వాళ్ళు పార్శిల్ స్వీకరించాలని నేను ప్రార్థిస్థాను.

సాధనామయ జీవితం సరిగ్గా కొనసాగడంలో ఇది భాగంగా, సమయాన్ని వృథా చేయడాన్ని తప్పించడానికైతే అలా చెయ్యవచ్చు.

13. నేను ధ్యానానికి కూర్చొన్నప్పుడు ఆమె శక్తి నా ధ్యానాన్ని తన అధీనంలోకి తీసుకోవాలని, దానిని ప్రగాఢం, స్థిరం, ఏకాగ్రంచేసి ప్రాణిక అశాంతినుండి, యిబ్బందికరమైన ఆలోచనల దాడులనుండి విముక్త పరచమని ప్రార్థిస్తాను.

ఇది సాధనలో భాగం.

14. మానసిక ఆందోళన, కష్టం, తప్పు సలహాలు, సందేహాలు, తమస్సు, ఇంకే యితరమైనవయినా జరుగనీ, ధైర్యంగా ఉండాలని విశ్వాసాన్ని నిలుపుకొని వాటినన్నింటినీ ఎదుర్కొని, వాటిని అధిగమించాలని ప్రార్థిస్తాను.

ఇది కూడా.

15. ఇంకా ఇతరత్రా అన్ని వేళల్లో వీలైనంతవరకూ ఆమె శాంత, శక్తి ప్రకాశాలతో నన్ను నింపమని వేడుకొంటాను. లేదా యింకా వేరుగా యే విధంగానైనా ప్రార్థించాలంటే చేస్తాను. ఆమె చేయూతకు, ప్రోద్బలానికి నన్ను జీవింప చేయడానికిగాను కృతజ్ఞుడిగా ఉంటాను.

ఇదికూడా.

CWSA 32: 315-17 — శ్రీఅరవిందులు

రోజువారీ కార్యక్రమం

ఒక స్థిరమైన కార్యక్రమానికి సంబంధించి యాంత్రిక క్రమాచరణ, మానసిక, ప్రాణిక, భౌతిక అభివృద్ధికి అత్యావశ్యకం. కాని ఈ యాంత్రిక కఠినత్వం ఆధ్యాత్మిక అభివృద్ధిపై అతికొద్ది లేదా అసలు ప్రభావమే చూపకపోవచ్చు. దానికి దాని పరిపూర్ణమైన చిత్త శుద్ధితో కూడిన అప్రయత్న సిద్ధ స్థితి అవసరం.

శ్రీఅరవిందులు దీనిపై చాలా నిశితంగా వ్రాసి వున్నారు. ఆయన ఏమి వ్రాశారో అది యోగ సమన్వయం అనే గ్రంథంలో కానవచ్చింది.

ఏదైనా కూడా ఈ మార్గంలో నీవు కుదురుకోవడానికి తొలిసహాయంగా కొంత నీకు చెపుతాను. 1. ప్రొద్దున్నే మేల్కొనడంతోనే రోజును ప్రారంభించే ముందు ఆ రోజును దైవానికి అర్పించడమన్నది మంచిది. తాను ఆలోచించేది తానుగా వున్నది. తాను చేసేదంతా అర్పించడం. 2. రాత్రివేళ నిద్రించడానికి ముందు, గడిచిన రోజును పునర్విమర్శ చేసుకోవడం మంచిది. తాను చేసింది తనకు తాను సమర్పించుకోవడంలో నిర్లక్ష్యం చేసింది.నమోదు చేసుకోవాలి. ఈ రకమైన లోపాలు

మరల పునరావృతం కాకూడదని ప్రార్థించాలి. ఆకాంక్షించాలి.

ఇది కనీసం చేయవలసింది. ఇది ఒక చిన్న ఆరంభం. నీ సమర్పణలో నిజాయితీతో దీనిని వృద్ధి పరచాలి.

CWM 16: 315-16

ప్రతిరోజు నిద్రించేముందు ఆ దినంలో చేసిన పొరపాట్లు భవిష్యత్తులో పునరావృతం అవ్వకూడదని ప్రార్థించాలి.

CWM 14: 239

*

నిద్రనుంచీ మేల్కొన్నప్పుడు కొద్దిక్షణాలు నిశ్చలంగా ఉండాలి. మొదలుపెట్టే రోజును దైవానికి సమర్పించాలి. అన్ని పరిస్థితుల్లో సదా ఆయన స్మరణకై ప్రార్థిస్తూ వుండాలి.

నిద్రంచడానికి ముందు కొన్ని క్షణాలు ఏకాగ్ర చిత్తుడవవ్వాలి గడిచిన రోజుపై దృష్టి పెట్టి రోజులో ఎప్పుడు, ఎక్కడ దైవాన్ని మరిచావో గమనించాలి. అట్లాంటి విస్మృతులు మళ్ళా జరుగకుండుగాక అని ప్రార్థించాలి.

*

ప్రతి ఉదయం మేల్కొన్నప్పుడు ఆ రోజంతా సంపూర్ణ సమర్పణ అవ్వాలని ప్రార్థించాలి.

*

మనం ప్రార్థించినట్లుగా, మనం పని చేద్దాం. నిజంగా పని, శరీరం దైవానికి చేసే శ్రేష్ఠమైన ప్రార్థన.

*

దైవంకోసం పని చేయడమంటే శరీరంతో ప్రార్థించడం.

CWM 15: 207-08

*

ధ్యానం ద్వారా ఒక మనిషి అభివృద్ధి చెందవచ్చు. కాని సమకూర్చబడిన పనిని సరైన భావనతో చేయడంద్వారా అదే పదిరెట్లు ప్రగతిని సాధించగలడు.

*

నీ హృదయంతో చదువు, నీవు అర్థం చేసుకొంటావు. ఆశీస్సులు.

*

దైవకార్యం సఫలీకృతమవ్వాలని, మన సంపూర్ణ హృదయంతో ప్రార్థిద్దాం.

*

నిజాయితీతో కూడిన అన్ని ప్రార్థనలకు సమాధాలు లభిస్తాయి. అవి భౌతికంగా తెలియడానికి కొంత సమయం తీసుకొంటుంది.

*

మనం స్థిరమైన ఆకాంక్షాస్థితిలో ఉండి తీరాలి. మనం అలా ఆకాంక్షించలేకపోతున్నప్పుడు పనిబిడ్డలోని సహజ సరళత్వంతో ప్రార్థిద్దాం.

*

మనకు దైవం ఇంకా అధికంగా ప్రబోధిస్తూ మనల్ని మరింత ఉద్దీపింప జేస్తూ, మన అజ్ఞానాన్ని చెదరగొడుతూ మన మమనస్సులని ఉజ్వలింపజేయాలనిమనం ప్రార్థిద్దాం.

*

దైవకృప యెడల చేసే తీవ్రమైన సత్యయుక్తమైన ప్రార్థన ఎన్నటికీ వృథా కాదు.

శ్రీమాత

అనువాదం: సి. హెచ్ . హర్షవర్ధన్

9441519210

అఖిల

అఖిల భారత పత్రిక

ఆగస్టు 2019

యోగి – విప్లవకారుడు



తన దేశానికి సేవ చేయడానికి, దాని విముక్తికై కృషి చేయడానికి తన జీవితాన్నంకితం చేయాలని ఆయన ఇంగ్లండులో వున్నప్పుడే నిశ్చయించుకొన్నారు. తన పేరు బయటపెట్టకుండా, దినపత్రికలలో, జాతిని భవిష్యదాదర్శాల కనుగుణంగా మేలుకొలపడానికి, భారతదేశానికి తిరిగి వచ్చిన వెంటనే రాజకీయ విషయాల మీద వ్రాయడం సైతం ఆరంభించారు.

CWSA 36:67

శ్రీఅరవిందులు

విప్లవభావాల జాతీయవాది

ఒక జాతీయ నాయకుడు

బరోడా సంస్థానంలో ఆయన నిర్వహిస్తున్న ఉద్యోగాన్ని బట్టి బహిరంగ కార్యక్రమాలలో పాల్గొనగూడదు గనుక, బరోడాలో నివసించిన చివరి సంవత్సరాలలో అధికభాగం వారు, శెలవు మీద వుండి నిశ్శబ్ద రాజకీయ కార్యకలాపాలలో గడిపారు. 1905 వ సంవత్సరంలో బెంగాలు విభజనకు వ్యతిరేకంగా వెల్లువెత్తిన ఉద్యమ సమయాన్నాసరాగా చేసుకొని, బరోడా ఉద్యోగాన్ని వదలివేసి బహిరంగంగా రాజకీయోద్యమంలో చేరారు. వారు 1906 వ సంవత్సరంలో బరోడాను వదలిపెట్టి, క్రొత్తగా స్థాపితమైన బెంగాలు జాతీయ కళాశాల ప్రిన్సిపాలుగా కలకత్తాకు వెళ్ళిపోయారు.

1902 నుండి 1910 వరకు శ్రీఅరవిందుల రాజకీయ కార్యక్రమం కొనసాగింది. ఈ కాలపు మొదటి అర్థభాగం వారు తెర వెనుక పనిచేసారు. అప్పటివరకు భారత రాజకీయ కాంగ్రెసుకు ప్రధాన సూత్రంగా వున్న మితవాద సంస్కరణా సిద్ధాంతం కన్న మరింత ముందుకు తీసుకుపోయే ప్రత్యక్ష రాజకీయ కార్యాచరణకు ప్రజలు పూనుకొనేటట్లు చేయడానికి బెంగాలులో ఆందోళన ద్వారం తెరచేంతవరకు స్వదేశీ ఉద్యమ ఆరంభదశలను, యితర సహ కార్యకర్తలతో కలిసి సన్నద్ధం చేస్తూ వున్నారు. కాంగ్రెసులో యీ మధ్యకాలంలో యేర్పడిన, యింకా బాగా ప్రభావం చూపించని, కొద్దిమందిచే యేర్పడిన క్రొత్త పార్టీ ఉన్నత విభాగంలో చేరేందుకు 1906 లో శ్రీఅరవిందులు బెంగాలుకు వచ్చారు. ఈ పార్టీ రాజకీయ సిద్ధాంతం, సహాయనిరాకరణకు సంబంధించి ఒక అస్పష్ట సిద్ధాంతం. కాంగ్రెసు వార్షిక సమావేశంలో 'సబ్జెక్ట్సు కమిటీ' అనే ముసుగు క్రింద కొన్ని నిష్ఫల ఘర్షణలు మినహా, అదింకా ముందుకు పోలేదు. మహరాష్ట్రలో ప్రసిద్ధిచెందిన తిలక్ నాయకత్వం క్రింద, ఒక నిర్దిష్టమైన, అందర్నీ ఆకట్టుకొనే ఒక కార్యక్రమంతో, ఒక అఖిల భారత పార్టీగా తయారై ప్రజల మధ్యకు రావాలని బెంగాలులోని ఆ పార్టీ నాయకులకు శ్రీఅరవిందులు నచ్చచెప్పారు. ఆలా వచ్చి అప్పుడు అధికారం చెలాయిస్తున్న మితవాదు (సంస్కరణవాద లేక ఉదారవాదు) లైన కొద్దిమంది తలలు పండిన రాజకీయవాదులను యెదుర్కొని, వారి నుండి కాంగ్రెసును, దేశాన్ని స్వాధీనం చేసుకోమని నచ్చచెప్పారు. రెండు సంవత్సరాలలో భారత రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేసిన, మితవాదులు,

జాతీయవాదులు (యీ జాతీయతావాదులనే వారు అతివాదులు అన్నారు) మధ్య చారిత్రాత్మక సంఘర్షణకు మూలమెయ్యింది యిది.

*

నూతనంగా జన్మించిన జాతీయతా పార్టీ

కొత్తగా పుట్టిన జాతీయతాపార్టీ, స్వరాజ్యాన్ని తన గమ్యంగా ఎలుగెత్తి చాటింది. సంస్కరణను నెమ్మదిగా ముందుకు తీసుకుపోతూయెప్పుడో ఒకటి రెండు శతాబ్దాల తరువాత సామంతరాజ్యంగా తయారుగావచ్చుననే మితవాదుల గమ్యానికిది వ్యతిరేకం. ఈ జాతీయతాపార్టీ, వివరాల్లోగాకపోయినా, సూత్రప్రాయంగా స్వదేశీ విధానాన్ని తన కార్యక్రమంగా ప్రతిపాదించింది. కొన్ని సంవత్సరాలతర్వాత దీనినే బాగా అభివృద్ధిచేసి, ఐర్లాండులో విజయవంతం చేసుకొన్నారు. ఈ నూతన విధానపు సూత్రం స్వయం-సహాయం. అది ఒక ప్రక్క జాతికిగల శక్తులన్నింటినీ ప్రభావవంతంగా వ్యవస్థీకరించడం మీద దృష్టి పెట్టింది. మరోప్రక్క ప్రభుత్వానికి సంపూర్ణ సహాయనిరాకరణ ను ప్రకటించింది.

బ్రిటిషు తదితర విదేశీ వస్తువుల బహిష్కరణ, వాటి స్థానంలో స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించడం, బ్రిటిషు న్యాయస్థానాలను బహిష్కరించి, వాటికి బదులుగా మధ్య వర్తులద్వారా సమస్యలను పరిష్కరించుకొనే న్యాయస్థానాల వ్యవస్థను నెలకొల్పడం, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కళాశాలలనుబహిష్కరించి, జాతీయకళాశాలలు పాఠశాలలను వ్యవస్థను సృజించడం, పోలీసులపని, రక్షణవ్యవస్థ పనిచేయడానికి యువకులతో సంఘాలను తయారుచేయడం అనేవి, తక్షణం అమలు చేయవలసిన కార్య క్రమంలోని అంశాలు. కాంగ్రెసును హస్తగతం చేసుకొని, వ్యవస్థీకృతమైన జాతీయ కార్యక్రమాన్ని నిర్దేశించే కేంద్రంగా దానిని తీర్చిదిద్దాలని, ఇప్పటి రాజ్యంలో మరో పరిపాలనావ్యవస్థను, స్వాతంత్ర్యాన్ని సాధించేంత వరకు పోరాటాన్ని కొన సాగించేందుకు, మరో పరిపాలనావ్యవస్థను స్థాపించాలని శ్రీఅరవిందులు ఆశించారు. క్రొత్తగా మొదలుపెట్టబడిన దినపత్రిక "వందేమాతరం" ను తనదిగా ప్రకటించి, దానికి ఆర్థిక సహాయమందించేటట్లు శ్రీఅరవిందులు పార్టీని ఒప్పించారు. ఆ పత్రికకు ఆ కాలంలో ఆయనే సంపాదకులు. 1907 వ సంవత్సరం నుండి, అరవిందులను కారాగారంలో బంధించిన 1908 సంవత్సరంలో అకస్మాత్తుగా దాని ప్రచురణ

ఆగిపోయేంతవరకు, దానికి దిశా నిర్దేశంచేసింది వారే. వారి సందేశం దాదాపు వెన్వెంటనే మొత్తం భారతదేశమంతా ప్రచారమయ్యింది. దాని అనతికాల, కాని ప్రఖ్యాతి నందిన మనుగడ, భారతదేశ రాజకీయ చింతనను మార్చి వేసింది. అప్పట్నించి తరువాత రాజకీయం ఎన్ని మలుపులు తిరిగినా, అప్పుడది రాజకీయోద్యమంపై వేసిన ముద్ర ప్రాథమికంగా నిలదొక్కుకొనే వుంది. భవిష్యత్తుకు ప్రముఖంగా అవసరమైనవైనా, బలీయమైనవి, ప్రభావం చూపేవైనా యీ విధానాల నాధారం చేసుకొని మొదలైన పోరాటం, యెక్కువకాలం అప్పట్లో నిలువలేదు. ఎందుకంటే అటువంటి సాహసోపేత కార్యక్రమానికి దేశం సంసిద్ధమై లేదు.

*

విచారణాకాలం, రూపాంతరీకరణ

1907 సంవత్సరంలో శ్రీఅరవిందులు దేశద్రోహంనేరం క్రింద నిర్బంధించబడి, నిర్దోషిగా విడుదలైనారు. ఇప్పటి వరకూ ఆయనొక సంధానకర్త, రచయిత, ఇప్పటి సంఘటనవల్ల, నిర్బంధించడంవల్ల లేక ఇతర నాయకులు అదృశ్యం అవడంవల్ల, బెంగాలులో ప్రజాభిమానం పొందిన వేదిక మీదకు రాక తప్పలేదు. 1907లో సూరత్లో జరిగిన జాతీయతా వాదుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. అచటే రెండు సమ ఉజ్జీల మధ్య బలమైన ఘర్షణవల్ల కాంగ్రెస్ ముక్కలైంది. 1908 మే నెలలో ఆలీపూర్ కుట్ర కేసులో, ఆయన తమ్ముడైన బరీంద్ర బృందం ఆధ్వర్యంలో పనిచేసే విప్లవబృందం చేసే పనులలో యిరికించి, యేమాత్రం విలువ కూడా లేని, యేమాత్రం ఋజువు లభించనందున నిర్దోషిగా విడుదలైయ్యారు. విచారణలో వున్న ఖైదీగా ఆలీపూర్ జైలులో ఒక సంవత్సరం పాటు నిర్బంధానికిలోనై 1909 మే నెలలో బయటికొచ్చారు. వారు బయటపడే సమయానికి పార్టీ భగ్నమైపోయింది. దాని నాయకులంతా జైలులో బంధించబడ్డారు. దేశ బహిష్కృతులైనారు. లేక తమంత తాము అజ్ఞాతవాసంలోనికి పోయారు. పార్టీ యింకా ఉనికిలో వున్నప్పటికీ, మూగవోయి నిస్తేజమై, యే విధంగానూ శక్తివంతమైన పనిచేయలేని స్థితిలో వుంది. దాదాపు సంవత్సరంపాటు, భారతదేశంలోని జాతీయతా వాదులకు మిగిలిన యేకైక నాయకునిగా వుండి ఉద్యమాన్ని పునరుజ్జీవింపజేయడానికి ఒంటిచేత్తో శ్రమించారు. ఈ కాలంలో తన కృషికి తోడ్పడుతుందని కర్మయోగి అనే ఆంగ్లవార పత్రికను,

బెంగాలీ భాషలో "ధర్మ" అనే వార పత్రికను ప్రచురించారు. కాని చివరకు, తన కార్యక్రమాన్ని, తన విధానాన్ని నిర్వహించడానికి తగినంతంగా జాతి తయారవ్వలేదని ఆయన గుర్తించక తప్పలేదు. కొంత కాలంపాటు, తక్కువగా ప్రభావం చూపించే "హోమ్ రూలు" ఉద్యమంద్వారా అవసరమైన శిక్షణను యివ్వాలని భావించారు. లేక దక్షిణాఫ్రికాలో మహాత్మాగాంధీ రూపొందించిన సత్యాగ్రహం లాంటి ఆందోళన ద్వారా శిక్షణ యివ్వాలని భావించారు. కానీ, ఇటువంటి ఉద్యమాలకు తగిన ఘడియ యింకా ఆసన్నం కాలేదని, వారికి నాయకునిగా నిర్దేశించబడింది, తాను కాదని, వారే గ్రహించారు. పైగా, పూర్తి సమయాన్ని యోగాభ్యాసంలోనే ఆలీపూర్ జైలులో వారి జీవితకాలం గడిచినందున, వారి ఆంతరిక ఆధ్యాత్మిక జీవితం యేకాంత యేకాగ్రతకు వారిపై వత్తిడి కలిగించింది. కనీసం కొంతకాలంపాటైనా రాజకీయ రంగంనుండి ఉపసంహరించుకోవాలని వారు తీర్మానించుకొన్నారు.

CWSA 36:6-9

భవిష్యద్వాణి

1907 వసంవత్సరంనుండి, భారతదేశానికి పూర్తిగా ఆశాజనకమైన ఒక నూతనశకంలో మనం నివసిస్తున్నాం, భారతదేశం మాత్రమే గాదు, యావత్ప్రపంచం, ఆకస్మిక పెనుమార్పులను, విప్లవాత్మక పరివర్తనలను ఉచ్ఛం నీచమవ్వడం, నీచం ఉచ్ఛమవడం చూస్తుంది. అణగారిన, దిగ జారిన వారు పైకి లేస్తారు. ఒక నూతన చేతనతో, నూతన ఆలోచనతో, జాతి, మానవ సమాజం నడుపబడ్తాయి. నూతన ఫలితాలనందుకోవడానికి, నూతన ప్రయత్నాలు జరుగుతాయి. ఈ విప్లవాత్మక మార్పులమధ్య భారతదేశం స్వతంత్ర్యదేశమౌతుంది.

శ్రీఅరవిందులు

అనువాదం: కె.వి. రావు (9849929254)

త్రిముఖమైన శ్రీఅరవిందుల రాజకీయ కార్యక్రమం

రాజకీయాలకు సంబంధించి శ్రీఅరవిందుల ఆలోచనలు, కార్యాక్రమాలు త్రిముఖమైనవి. మొదటిది, వారు ఆచరణ కుపక్రమించిన విధానం: ప్రభుత్వంపై సాయుధ తిరుగుబాటుకు సర్వం సన్నద్ధం చేయడమే ధ్యేయంగా ఒక రహస్యమైన విప్లవ భావ ప్రచారం చేయడానికి అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం. రెండవది, వారు రాజకీయ ఆరంగేట్రం చేసిన సమయంలో దేశాన్నంతా స్వాతంత్రోద్యమ దిశగా మళ్ళించాలనే ఉద్దేశం బహుళ ప్రచారంలో నుండింది. దానిని అధిక శాతం భారతీయులు అసంభమని, అసాధ్యమని, దాదాపు ఒక ఉన్మత్త చిత్తంయొక్క అభూత కల్పన యని పరిగణించారు. అందుకు కారణం బ్రిటిష్ సామ్రాజ్యం అధిక శక్తివంతమైనదని, భారతదేశం అతి బలహీనమైనదని, సాయుధ పోరాటం సాగించడానికి తగిన ఆయుధ సంపత్తి లేనిదని, అలాంటి ప్రయత్నం సఫలమవుతుందని కలలోనైనా ఊహించలేమని భావించారు. మూడవది, పరదేశ పరిపాలనను సహాయ నివారకరణోద్యమాన్ని ఉదృతం చేయడం ద్వారా ఐక్య ప్రజాప్రతిఘటనోద్యమాన్ని అహింసాయుతంగా సాగించడం ద్వారా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికై ఒక ప్రజావ్యవస్థను ఏర్పాటు చేయడం.

*

శాంతియుత ప్రతిఘటన, అహింసావాదం, దౌర్జన్య విసర్జన

శ్రీఅరవిందులు ఒక దుర్బలుడైన నైతికవాది కాదు, అలా అని ఒక బలహీనుడైన యుద్ధ వ్యతిరేకి కూడా కాదు.

అప్పటి జాతీయోద్యమ దశలో రాజకీయ కార్యక్రమాన్ని శాంతియుత నిరసన ప్రదర్శనకే పరిమితం చేయడమనే నియమాన్ని పాటించడం విజ్ఞతతో కూడిన విధానంగా అమలుపరచ బడింది. కానీ అహింస సిద్ధాంతపరమైన లేక శాంతియుతమైన ఆదర్శవాద అంశంగా అమలుపరచబడ లేదు. శాంతి అత్యున్నత ఆదర్శంలోని ఒక భాగం మాత్రమే కానీ దాని మూలంలో ఆధ్యాత్మికతను లేక కనీసం మానసిక సంబంధమైన అంశాన్ని కలిగి యుండటం అవసరం. స్వభావం మార్పుచెందనిదే అది ఎలాంటి నిశ్చితమైన స్థితికి చేరదు. వేరేదో విషయాన్ని ఆధారం చేసుకొని

దాని లబ్ధికై ప్రయత్నించినట్లైతే (నైతికసూత్రం గాని అహింసావాదం గాని లేక వేరేదైనా గాని) అది ఫలించదు సరి కదా పరిస్థితులను పూర్వం కన్నా విషమింప చేయవచ్చు. యుద్ధ వాతావరణాన్ని అంతర్జాతీయ ఒప్పందం ద్వారాను, అంతర్జాతీయ ఒత్తిడి ద్వారా అణిచివేసే ప్రయత్నానికి వారు సముఖులు. అట్టి పరిష్కారమే కొత్తగా రూపొందించబడిన విధివిధానంలోని ఉద్దేశం. ఒక వేళ అది సాధ్యపడితే, అది అహింసావాదం అనుసరించడంగా నుండదు. అరాచక శక్తిని చట్టబద్ధమైన శక్తి యుక్తులతో అణిచివేయడంగా నుంటుంది. అప్పుడైనా అది శాశ్వతంగా నుంటుందని కచ్చితంగా చెప్పలేము. ఈ విధమైన శాంతిస్థాపన ఇతర దేశాలలో అంతర్గతంగా సాధ్యపడింది. కానీ అప్పుడప్పుడు తలెత్తే అంతఃకలహాలను అది ఆపలేదు, రక్తసిక్తమైన రాజకీయ పోరాటాలను అణచివేతలను అది నివారించలేదు.

*

తిరుగుబాటు బీజాలను నాటడం

భారతదేశంలో మొదట్లో గడిపిన కొన్ని సంవత్సరాలు శ్రీఅరవిందులు ఎలాంటి రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనలేదు. (ఇందుప్రకాష్ పత్రికలో వ్యాసాలు వ్రాయడం తప్ప) చేయవలసిందేమిటి అన్నదానిపై ఒక పరిణతమైన ఆలోచనతో నిర్ణయం తీసుకో గలుగుటకు దేశంలో నెలకొనియున్న పరిస్థితులను సమీక్షించారు. అప్పుడు వారు మొట్టమొదట ప్రయత్నంగా బరోడా సైన్యంలో పనిచేస్తున్న జతిన్ బెనర్జీ అను పేరుగల ఒక యువ బెంగాలీ సైనికుడిని తన ప్రతినిధిగా బెంగాలుకు పంపారు. ప్రజలను ఆచరణకు సిద్ధపరిచే కార్యక్రమాన్ని అతనికి అంటగట్టారు. ఆ పథకం ఫలించడానికి 30 సంవత్సరాలైనా పట్టవచ్చని వారి ఆలోచన. అసలు జరిగిందేమిటనగా, విమోచన ఉద్యమం ఫలించి సంపూర్ణ విజయం చేకూరడం ఆరంభమవడానికి 50 సంవత్సరాలు పట్టింది. ఆ ప్రణాళికయొక్క ఉద్దేశం ఏమిటనగా రహస్యంగానో లేక బహిరంగంగానో, వివిధ నెపాలతో, మరుగున సాగించే కార్యక్రమాలలో విప్లవ సంబంధమైన ప్రచారాన్ని బెంగాలు అంతటా కొనసాగించటం, ఆ కార్యం కోసం వ్యక్తులను చేరదీయడం. ఇదంతా దేశ యువతలో చోటు చేసుకోవాలి. సానుభూతి, సహకారం, ఆర్థికమైన లేక మరేదైనా సహాయం అభ్యుదయభావాలుగల పెద్ద మనుషుల నుండి పొందడమో లేక వారిని తమ పక్షానికి చేర్చుకోవడమో జరగాలి. ముందుగా

పట్నాలలో కేంద్రాలను స్థాపించాలి. అటు తరువాత గ్రామాలలో సైతం స్థాపించాలి. బాహ్యంలో కనిపించేటట్లుగా సాంస్కృతిక, మేధాపరమైన లేక నైతికమైన లక్ష్యాలతో యువకుల సంఘాలను స్థాపించాలి. ఇదివరకే ఏర్పడి వున్న సంఘాలను విప్లవానికి వాడుకునేందుకు తమ పక్షాన చేర్చుకోవాలి. చివరకు చేపట్టే సైనికచర్యకు ఉపయోగపడే గుర్రపుస్వారి, వ్యాయామం, వివిధ రకాల క్రీడలు, కవాతు, నియమబద్ధమైన కదలికలు మొదలగువాటిలో యువకులకు శిక్షణ గరపాలి. ఈ ఆలోచనా బీజం నాటిన వెంటనే అతి వేగంగా జయప్రదమయింది. ఇది వరకే చిన్న చిన్న దళాలుగా, సంఘాలుగా యువకులు ఏర్పడినప్పటికీ, వారికి విప్లవం పట్ల స్పష్టమైన అవగాహనగానీ, ఒక స్థిరమైన కార్యక్రమంగాని లేనందువలన వారందరూ ఈ దిశగా మళ్ళడం ప్రారంభించారు. ఇది వరకే విప్లవ లక్ష్యమున్న కొందరిని కలవడం జరిగింది. అనతి కాలంలోనే కార్యకలాపమంతా ఒక నిర్దిష్టమైన రీతిగా రూపొందించబడింది. అతి కొద్దిమంది అతివేగంగా అనేకమైనారు.

*

బెంగాలు రాష్ట్ర విభజన — 'యుగాంతర్' పత్రిక

అటు తరువాత బెంగాల్ రాష్ట్ర విభజన జరిగింది విభజనకు వ్యతిరేకంగా ప్రజల్లో భావోద్రేకం ఉప్పొంగి తిరుగుబాటు బాట పట్టింది. ఈ పరిస్థితి ప్రజానీకానికి అతివాద పార్టీ పట్ల, జాతీయోద్యమం పట్ల ఆదరణ పెరగడానికి తోడ్పడింది. శ్రీఅరవిందుల కార్యకలాపం ఆ సమయములో ఈ దిశగా ఎక్కువగా మళ్ళింది. ఇక రహస్యంగా కొనసాగవలసిన కార్యక్రమం అప్రధానమై తన పూర్వస్థాయిని కోల్పోయింది. ఏమైతేనేం, శ్రీఅరవిందులు స్వదేశీ ఉద్యమాన్ని భవిష్యత్తులో తీవ్రమైన తిరుగుబాటు భావన ప్రజల్లో ప్రాచుర్యం పొందడానికి అనుకూలంగా మలుచుకున్నారు. బరీన్ సలహా ననుసరించి ఒక పత్రిక ద్వారా తిరుగుబాటుకు బాహాటంగా ప్రచారం చేయడానికి, బ్రిటిష్ పరిపాలనను పూర్తిగా తిరస్కరించడానికి, ప్రచ్ఛన్న యుద్ధం చేయడానికి తగిన సూచనలను ఈయడానికి పూనుకున్నారు. మొదట్లో ప్రచురించబడిన సంచికల్లో శ్రీఅరవిందులు స్వయంగా ముందు మాటగా కొన్ని వ్యాసాలను వ్రాసారు. పత్రికకు సంబంధించిన అన్న విషయాలను తమ నియంత్రణలో నుంచుకున్నారు. పోలీసులు తనిఖీ చేసిన ఒక సందర్భంలో సహాయ

సంపాదకులలో ఒకరైన స్వామి వివేకానంద సోదరుడు తనంతట తానే పత్రికా సంపాదకుడినని వ్యవహరించడంతో న్యాయస్థానం అతనిని దోషిగా నిర్ణయించింది. అప్పుడు శ్రీఅరవిందుల ఆదేశానుసారం పత్రిక యాజమాన్యం అతనిని నేరారోపణ నుండి తప్పించడానికై న్యాయస్థానంలో పోరాడటానికి నిరాకరించింది. అందుకు కారణం బ్రిటిష్ ప్రభుత్వానికే గుర్తింపు కొరవడినప్పుడు అట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన న్యాయస్థానంలో నేరారోపణ నిరాధారమైనదని వాదించడం అభ్యంతరకరమైనదిగ భావించబడింది. దానితో పత్రికయొక్క ప్రతిష్ట, ప్రజలపై దాని ప్రభావం పదింతలు పెరిగింది. ఆ పత్రికకు ప్రధాన రచయితలుగా, డైరెక్టర్లుగా రాష్ట్రి మందలి ముగ్గురు అతి సమర్థులైన యువ రచయితలు పనిచేయడంతో ఆ పత్రికకు బెంగాలంతటా అపారమైన ప్రాచుర్యం లభించింది. ముఖ్యంగా గమనించ వలసిన విషయ మేమిటంటే రహస్యంగా స్థాపించబడిన సంఘకార్యక్రమాలలో తీవ్రవాదం చేర్చబడలేదు. కానీ తీవ్రవాదం బెంగాలులో పెరగడానికిగల కారణం ప్రభుత్వ ప్రేరిత బలమైన ప్రజావ్యతిరేకత మూలంగా ప్రజల్లో వెల్లువెత్తిన ప్రతిచర్య

*

ఇందుప్రకాష్ పత్రిక

శ్రీఅరవిందులు బహిరంగంగా చేపట్టిన ప్రజా కార్యక్రమాలను 'ఇందుప్రకాష్' పత్రికలో వ్యాసాలు వ్రాయడంలో ప్రారంభించారు. ఆ పత్రిక సంపాదకులు కేంబ్రిడ్జిలో శ్రీఅరవిందులకు స్నేహితులు అయిన శ్రీ కె. జి. దేష్పాండేగారి ప్రోద్బలంతో 'పాతవాటికి బదులు కొత్త దీపాలు' అన్న శీర్షిక క్రింద వ్యాసాలు వ్రాసారు. అవి అప్పుడు కాంగ్రెస్ పార్టీ పాటిస్తున్న ప్రార్థన, విజ్ఞాపన, అసమ్మతి విధానాన్ని బహు తీవ్రంగా విమర్శించి వ్యతిరేకించాయి. స్వయంసేవ, నిర్భయం సిద్ధాంతాలపై ఆధారితమైన క్రియోన్ముఖ నాయకత్వం ఏర్పాటుకు పిలుపు నిచ్చాయి. కాని ఈ బాహాటంగా సాగిన, నిష్కపటమైన, లక్ష్యానికి వ్యతిరేకం కానుటువంటి విమర్శలు, మితవాదిగా పేరొందిన ఒక గొప్ప నాయకుడి చర్యతో హఠాత్తుగా నిలిపిపోయాయి, ఎందుకనగా అతడు సంపాదకుడిని భయాందోళనకు గురిచేసాడు. ఆ విధంగా శ్రీఅరవిందుల ఆలోచనలు పత్రికలో పూర్తిగా వెలువడ కుండానే ఆగిపోయాయి. దానితో వారు తమ రచనలను సర్వసాధారణవిషయ ప్రస్తావనకు మళ్ళించ వలసి

వచ్చింది. అనగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను మధ్యతరగతికి చెందినవారి పరిధికి పైగా నున్న ప్రజలకు సైతం విస్తరింప జేయవలసిన అవసరాన్ని, జనబాహుళ్యం వాటికి ఆకర్షితులై వాటిలో పాల్గొనునట్లు చేయడం లాంటి అతి సాధారణ విషయాలను మాత్రమే ప్రస్తావించవలసి వచ్చింది. చివరకు శ్రీఅరవిందులు ఈ విధమైన ప్రజాకార్య క్రమాలకు స్వస్తి చెప్పి, 1905 సం. వరకు తమ పనిని రహస్యంగా కొనసాగించారు. అయితే, వారు శ్రీ తిలక్ గారిని, ఎవరినైతే ఒక విప్లవ పార్టీకి సరియైన నాయకునిగా పరిగణించారో, వారిని అహ్మదాబాదులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కలుసుకున్నారు. అక్కడ శ్రీ తిలక్ గారు, శ్రీఅరవిందులను ప్రాంగణం బయటకి తీసుకువచ్చి గంటసేపు వారితో ముచ్చటించారు. వారికి సంస్కరణోద్యమం పట్ల గల తృణీకార భావాన్ని వ్యక్తపరచి, మహారాష్ట్రలో వారు అనుసరిస్తున్న తనదైన శైలిని వివరించారు.

స్వదేశీ భావం, స్వరాజ్యం

శ్రీఅరవిందులు తమ విప్లవ సంబంధమైన కార్యక్రమాల పరిధిలో ఒక విధమైన ఆచరణా విధానాన్ని చేర్చారు. అటు తరువాత అది నేషనలిస్టు పార్టీయొక్క ప్రజాకార్యక్రమాల్లో ఒక ముఖ్యమైన అంశం అయింది. కార్యనిర్వాహణ కేంద్రాలలో యువకులను వారు స్వదేశీ భావాన్ని జనబాహుళ్యంలో పరివ్యాప్తి చెందే విధంగా ప్రచారం చేయడానికి ప్రోత్సహించారు. స్వదేశీ భావన అప్పట్లో అపరిణిత స్థాయిలో నుండింది. కొందరు దానిని ఒక వెర్రి వ్యామోహంగా భావించారు. ఈ విప్లవ సంఘాలలోని ఒక సమర్థుడైన వ్యక్తి ఒక మరాఠీ. అతని పేరు నఖారాం గణేష్ దేవుస్కర్. అతడు బెంగాలీ భాషలో రచనలు చేయగల దిట్ట. (అతని కుటుంబం బెంగాలులో చాలా కాలంగా స్థిరనివాస మేర్పరచుకొని వుంటున్నది) అతడు బెంగాలీ భాషలో ప్రాచుర్యం పొందిన శివాజి జీవిత చరిత్రను వ్రాసాడు. అందులో స్వరాజ్యం అనే నామం ప్రప్రథమంగా ప్రస్తావించబడింది. తరువాత దానిని నేషనలిస్టు పార్టీవారు స్వాతంత్ర్యం అనే పదానికి మారుగా ఎంచుకున్నారు. నేషనలిస్టు పార్టీయొక్క చతుర్ముఖ కార్యక్రమంలలో స్వరాజ్యం ఒక అంశం అయింది. అతడు 'దేషేర్ కథా' అనే పేరుగల పుస్తకం ప్రచురించాడు. అందులో బ్రిటిషువారు స్వలాభాపేక్షతో భారతావనిని వ్యాపారపరంగాను, పారిశ్రామికంగాను ఏ విధంగా దోచుకున్నారో,

వివరంగా అభివర్ణించారు. ఈ పుస్తకం బెంగాలీలో ఒక సంచలనాత్మక ప్రతిచర్యకు దారితీసింది. బెంగాల్ యువకుల మనసును ఆకట్టుకుంది. అన్నింటినీ మించి స్వదేశీ ఉద్యమ రూపకల్పనలో సహాయపడింది. శ్రీఅరవిందులు ఈ ఆర్థికపరమైన నాగటి కాడిని విదళించుకోవడానికి, భారత దేశ పారిశ్రామికాభివృద్ధిని, వ్యాపారాభివృద్ధిని విప్లవ ఉద్యమానికి ఆవశ్యకంగా అనుసరించాల్సిన పరిణామాలుగా భావించారు.

అనువాదం: అందుగులపాటి కైలాసపతి (04024240669)

ఒక మేల్కొలుపు

శ్రీఅరవిందులు భారతదేశ రాజకీయాల్లో చాలా తక్కువ కాలం బహిరంగంగా పాల్గొన్నారు. వాటినుండి తప్పుకొని 1910 సం.లో పాండిచ్చేరి వెళ్లిపోయారు. దానితో వారు చేపట్టిన కార్యక్రమాలు చాలా వరకు రద్దయిపోయాయి. కానీ అప్పటికే భారతదేశ రాజకీయాలలో పౌరుల ధైర్యసాహసాలలో తగినంత మార్పు చోటు చేసుకుంది. స్వాతంత్ర్యం లక్ష్యంగా, సహాయ నిరాకరణ, ప్రతిఘటనలు ఒక్కోసారి అవి చెదురుమదురు తిరుగుబాట్లకు దారితీసినప్పటికీ, విజయం పొందటానికి తగినంతగా తోడ్పడ్డాయి.

అటు తరువాత జరిగిన సంఘటనలు చాలా వరకు శ్రీఅరవిందుల ఆలోచనా సరళిని అనుసరించాయి. చివరికి కాంగ్రెసు పార్టీని నేషనలిస్ట్ పార్టీ వశం చేసుకొని స్వాతంత్ర్యం తమ లక్ష్యమని ప్రకటించింది. కార్యాచరణ నిమిత్తం తనను తాను వ్యవస్థీకరించుకుంది. దేశాన్ని మొత్తం, అధిక శాతం మహమ్మదీయులను అల్పశాతం అణగారిన వర్గాలను మినహాయించి, తమ నాయకత్వాన్ని అంగీకరించేట్లు చేసి, చివరిగా మొట్టమొదట జాతీయ ప్రభుత్వాన్ని, స్వతంత్రమైనది కానప్పటికీ, ఏర్పరిచింది. బ్రిటిష్‌వారి నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చే అంగీకారాన్ని సాధించింది.

మొదట్లో శ్రీఅరవిందులు కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో పరోక్షంగా పాల్గొన్నారు. ఎందుకనగా వారు అప్పటికింకా బరోడా రాష్ట్రి సర్వీసునుండి వైదొలగాలనే నిర్ణయం తీసుకోలేదు. కానీ జీతం నష్టం మీద దీర్ఘకాలం సెలవు తీసుకొని తాను రహస్యంగా కొనసాగిస్తున్న తిరుగుబాటు కార్యకలాపాలతో పాటు బరీసాల్ సమావేశంలో పాల్గొన్నారు. అది పోలీసులచే భగ్నపరచబడింది. బిపిన్‌పాల్‌తో కూడి తూర్పుబెంగాల్

అంతటా పర్యటించారు, కాంగ్రెసు పార్టీలోని అభ్యుదయవాదులతో సన్నిహిత సంబంధం ఏర్పరుచుకున్నారు. ఈ సమయంలోనే బిపిన్ పాల్‌తో పాటు 'వందేమాతరం' పత్రిక సంపాదకునిగా పనిచేసారు. బెంగాలులో కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు, కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే పార్టీలోని అతివాదులు, వారి సంఖ్యాబలం తక్కువగా నున్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ కార్యకలాపాలలో తిలక్ గారి నాయకత్వం క్రింది తమ రాజకీయ కార్యక్రమాన్ని అమలుపరిచారు.

*

జాతీయ విద్యాబోధన బీజాలు — బందేమాతరం

బెంగాల్ జాతీయ కళాశాల స్థాపనతో శ్రీఅరవిందులకు బరోడా రాష్ట్ర సర్వీసు నుండి వైదొలగి ఆ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా అవకాశం లభించింది. శ్రీఅరవిందుల రహస్య కార్యక్రమాల్లోను తరువాత కాంగ్రెస్ రాజకీయాల్లోను సహకరించిన సుబోధ మల్లిక్ అనువారు,ఎవరి గృహంలోనైతే సాధారణంగా కలకత్తాలో నున్నప్పుడు శ్రీఅరవిందులు నివసించేవారో, వారు ఒక లక్ష రూపాయలను ఈ ధర్మసంస్థకు విరాళంగా ఇచ్చారు. వారు శ్రీఅరవిందులకు కళాశాలలో ఆచార్య పదవి నిచ్చి, రూ. 150/- జీతం ఇవ్వాలని ఒప్పందంలో ఒక షరతును విధించారు. ఆ విధంగా శ్రీఅరవిందులకు తమ సమయాన్ని పూర్తిగా దేశసేవకు వినియోగించడానికి స్వేచ్ఛ లభించింది. తమ వారపత్రికలో చాలా కాలంగా స్వయంసేవను, సహాయనిరాకరణను ప్రతిపాదిస్తుండిన బిపిన్ పాల్‌గారు ఇప్పుడు 'వందేమాతరం' పేరుతో ఒక దినపత్రికను ప్రారంభించారు. కానీ అది ఒక స్వల్పకాలిక సాహసోపేత కార్యంగా మిగిలిపోయే సూచన కనిపించింది. ఎందుకనగా వారు జేలులో నున్న కేవలం రూ. 150/- తో పత్రికను ప్రారంభించారు. భవిష్యత్తులో ఆర్థిక సహకారం అందే దృఢమైన హామీ లేకుండింది. వారు శ్రీఅరవిందులను ఈ సాహస ప్రయత్నంలో తనకు తోడుగా నుండమని అర్థించడంతో, శ్రీఅరవిందులు తమ సమ్మతిని తక్షణం తెలియచేసారు. ఎందుకనగా వారు ఈ అవకాశాన్ని తమ విప్లవ ఉద్యమ ప్రయోజనార్థం ప్రజల్లో ప్రచారం చేయడానికి వాడుకోవాలనుకున్నారు. కాంగ్రెస్‌లోని అభ్యుదయవాదులగు యువకులను సమావేశపరచి కలకత్తా కాంగ్రెస్ సమావేశంలో ఏర్పాటైన మితవాద

పార్టీతో కలిసి, దానికి సాదృశ్యంగా మహారాష్ట్రలో తిలక్ గారి నాయకత్వం క్రింద స్థాపించబడిన దళంతో చేతులు కలిపి పోరాటం కొనసాగించడం కోసం ఒక కొత్త రాజకీయ పార్టీని బహిరంగంగా ప్రకటించాలని నిర్ణయించుకున్నారు. 'వందేమాతరం' దినపత్రికను పార్టీ ప్రచారసాధనంగా వాడుకొనడానికి వారిని ఒప్పించారు. కంపెనీ ఒకటి 'వందేమాతరం' పత్రికకు ఆర్థికసహాయం అందించడానికి ప్రారంభించబడింది. కొత్త పార్టీ సాధించ దలచిన ప్రయోజనాన్ని, దాని కార్యక్రమాన్ని అందరికీ తెలియ జేయడం కోసం బిపిన్‌పాల్‌ను జిల్లాలలో పర్యటించడానికై నియోగించటంతో, వారు లేకపోవటం వలన శ్రీఅరవిందులు ఆ కంపెనీ నిర్వహణను చేపట్టారు. కొత్త పార్టీ సత్వరమే విజయఢంకా మ్రోగించింది, దానితో 'వందేమాతరం' పత్రిక చెలామణి భారతదేశ మంతటా విస్తరించింది.

*

సంపూర్ణ స్వరాజ్యం

భారతదేశంలో రాజకీయ కార్యకలాప ప్రథమ లక్ష్యం దేశానికి సంపూర్ణమైన, సమగ్రమైన స్వాతంత్ర్యం అని బహిరంగంగా చాటడం శ్రీఅరవిందుల ప్రధాన ఉద్దేశం. వారు తమ వార్తాపత్రిక ద్వారా దానిని పట్టువదలకుండా నొక్కి చెప్పేవారు. ప్రజలలో దానిని బహిరంగంగా ప్రచారం చేయ సాహసించిన మొట్టమొదటి రాజకీయ వేత్త శ్రీఅరవిందులు. ఆ ప్రయత్నములో వారు వెంటనే విజయం పొందారు. ఆ పార్టీ స్వరాజ్యం అనే పదాన్ని తమ ఆదర్శమైన స్వాతంత్ర్యాన్ని వ్యక్తపరడానికి వాడుకున్నారు. అది అంతటా అతి వేగంగా వ్యాప్తిచెందింది. కానీ కొంతకాలం తరువాత లాహోరులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సదస్సులో, జాతీయ నాయకత్వం క్రింద పునర్ వ్యవస్థీకరించబడినప్పుడు ఆ పదాన్ని తమ పార్టీ ఆదర్శంగా తీసు కున్నారు. వారి వార్తాపత్రిక సరికొత్త రాజకీయ కార్యక్రమాలను ప్రకటించింది. అది నేషనల్ పార్టీ కార్యక్రమంగా రూపుదిద్దుకుంది. సహాయనిరాకరణ, అహింసాయుత ప్రతిఘటన, స్వదేశీవాదం, విదేశీ వస్తు బహిష్కరణ, జాతీయ విద్యావిధానం, తగాదా లను ప్రజాదరణ పొందిన మధ్యవర్తిత్వ విధానం ద్వారా చట్టబద్ధంగా పరిష్కరించడం,

శ్రీఅరవిందుల ఆలోచనా సరళిని అనుకరించిన ఇతర విధానాలు అందులోని అంశాలు.

అనువాదం: తుమ్మల లక్ష్మి (9014239277)

*

బహిష్కరణ విధానం

జాతీయతావాదుల (నేషనలిస్ట్స్) కార్యక్రమం ప్రభుత్వ దమననీతితో క్రూరంగా అణచివేయబడి తాత్కాలికంగా అది భగ్నం కావడానికిముందు, కేవలం పాక్షిక ప్రారంభాన్ని మాత్రమే సాధించగలిగింది. దాని అత్యంత ఆచరణాత్మక అంశం స్వదేశీ ఉద్యమంతో కూడుకున్న బహిష్కరణ. స్వదేశీవిషయంలో ఆ భావాన్ని సర్వసాధారణమైనదిగా చేయడానికి చాలా కథే నడిచింది. కొన్ని ప్రారంభాలు సైతం జరిగాయి. కాని గురుతరఫలితాలు మటుకు తమకుతాముగా కేవలం అనంతరకాలంలో మాత్రమే క్రమంగా వెల్లడయ్యాయి. ఉద్యమంలోని ఈ అంశాన్ని కేవలం ఒక భావనగా వ్యాపింపచేయడమేకాకుండా ఒక ఆచరణాత్మకవ్యవస్థను, సమర్థవంతమైన సేనను తయారుచేయాలనే ఆతురతతో శ్రీఅరవిందులు వుండేవారు. ఆయన బరోడా నుంచి వ్రాస్తూ, పారిశ్రామికవేత్తలను ఉత్పత్తిదారులను ఉద్యమంలో చేర్చడానికి సాధ్యమౌతుందా, భూకామందుల ఆర్థిక ఆసరాను పొందగలమా, కేవలం రాజకీయవాదుల నుంచే కాకుండా పారిశ్రామికవేత్తల, వ్యాపారవేత్తల నైపుణ్యంతో అనుభవంతో ఒక వ్యవస్థను తయారుచేసి, దానిద్వారా వ్యవహారాలను నడుపుతూ, ఆ విధానాన్ని అమలుపరచటానికి సాధనాలను అన్వేషించగలమా అని అడిగారు. కాని అది అసాధ్యమని, పారిశ్రామిక వేత్తలు, భూకామందులు ఉద్యమంలో చేరడానికి వారు చాలా పిరికివారని, పెద్దవ్యాపారవేత్తలందరికీ బ్రిటను సరకులను దిగుమతి చేసుకొనే ఆసక్తి ఉందని, అందువల్ల యధా పూర్వస్థితినే కొనసాగించడం ఉత్తమమని ఆయనకు చెప్పడం జరిగింది. కనుక ఆయన స్వదేశీ మరియు బహిష్కరణకు సంబంధించిన ఒక వ్యవస్థ ఆలోచనను వదలివెయ్యాల్సి వచ్చింది. తిలక్, శ్రీఅరవిందులు ఇద్దరూ బ్రిటన్ సరకులను సమర్థవంతంగా బహిష్కరించడానికి అనుకూలతను చూపారు. కాని కేవలం బ్రిటను సరకులను మాత్రమే. కారణం విదేశీ వస్తువుల స్థానం ఆక్రమించడానికి దేశీయమైనవి ఏమీలేవు. కనుక వారు బ్రిటను వస్తువుల స్థానంలో విదేశీవస్తువులైన జర్మను, ఆస్ట్రియా అమెరికా, సామగ్రి వినియోగానికి సిఫార్సు

చేశారు. ఫలితంగా, ఇంగ్లాండుమీద పూర్తి ఒత్తిడి తీసుకు రావడమవుతుంది. ఈ బహిష్కరణను వారు ఒక రాజకీయ అస్త్రంగా వాడారేతప్ప, కేవలం స్వదేశీ వస్తువులకు సహాయం చేయడానికి మాత్రం కాదు. సంపూర్ణ బహిష్కరణ ఆచరణసాధ్యం కాని ఆలోచన. చాలా పరిమితంగా దాని వినియోగానికి కాంగ్రెస్ తీర్మానాలలో సిఫార్సు చేయడం జరిగింది. కనుక రాజకీయంగా సమర్థవంతమైనదిగా అవటానికి అది చాలా అల్పమైనదై పోయింది. కీలకమైన పరిశ్రమలలో, ఆవశ్యకమైన సరుకుల ఉత్పత్తిలో, భారతదేశానికి సహజవనరులను వినియోగించే అన్ని తయారీలలో వారు జాతీయ స్వయం-సమృద్ధతకు కట్టుబడి ఉన్నారు. కాని సంపూర్ణ స్వయం-సమృద్ధత లేదా సంపూర్ణ సార్వభౌమాధికారం ఆచరణయోగ్యం అనిపించదు లేక వాంఛనీయంకూడా కాదు. ఎందువల్లనంటే, స్వతంత్ర భారతం వస్తువులను ఎగుమతి చేయవలసిరావడమే కాకుండా అంతరంగ వినియోగానికి సైతం సరఫరా చేయవలసిన అవసరం ఉంటుంది. దానికోసం ఆమె తప్పకుండా దిగుమతి చేసుకోవల్సి ఉండటమే కాకుండా, అంత ర్జాతీయ మారకాన్ని కూడా కొనసాగించవలసిన అగత్యం ఉంది.

*

జాతీయవిద్య ప్రాముఖ్యత

ఎక్కువగా శ్రీఅరవిందులు ప్రాముఖ్యతను ఆపాదించిన మరొక అంశం జాతీయ విద్య. బ్రిటిష్ పద్దతిలో పాఠశాలల్లో కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో అందించే విద్యతో ఆయన విసుగుచెందారు. ఆ పద్ధతిలో బరోడా కాలేజీలో ఉపాధ్యాయుడిగా ఆయనకు పూర్తి అనుభవం ఉంది. ఆ పద్ధతి మందబుద్ధుల్ని చేసి, బలహీనపరచే ధోరణి కలిగిందని, సహజంగానే చురుకైన, ప్రతిభావంతమైన, మృదువైన భారతీయ మేధస్సును అది బంధించి వేస్తుందని, పనికిమాలిన మేధోపరమైన అలవాట్లను నేర్పుతుం దని సంకుచిత-సమాచారంతో, యాంత్రిక బోధనతో దాని మౌలికతను, ఉత్పాద కతాసామర్థ్యాన్ని పాడుచేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యమం బాగానే మొదలైంది. బెంగాలులో ఎన్నో జాతీయ పాఠశాలలు నెలకొల్పబడ్డాయి. సామర్థ్యం కలిగినవారు చాలామంది ఉపాధ్యాయులైనారు. కాని ఇంకా తగినంత అభివృద్ధి జరగలేదు. పాఠశాలలు ఆర్థిక పరిస్థితి ప్రమాదకర పరిస్థితిలో పడింది. శ్రీఅరవిందులు వ్యక్తిగతంగా ఉద్యమాన్ని తానే నడిపించాలని నిశ్చయించారు. దానిని ఇంకా

ఎక్కువగా విస్తరించి, గట్టిపునాదిని ఏర్పరచడం సాధ్యమౌతుందేమో చూడాలని అనుకున్నారు. కాని ఆయన బెంగాలును వదిలివేయడంతో ఈ ప్రక్రియకు గండి పడింది. అణచివేతతో, దాని ద్వారా కారణభూతమైన సర్వసాధారణ కుంగుబాటుతో చాలా మటుకు పాఠశాలలు కొనసాగడంలో విఫలమయ్యాయి. ఆ భావన జీవించే ఉంది, అది ఒకానొక రోజున తగినరూపాన్ని, ఆకృతిని తీసుకుంటుందని ఆశించ వచ్చు.

*

దేశంలో నూతన స్ఫూర్తి కోసం రూపకల్పన

ప్రతి అణచివేత, కుంగుబాటు తరువాత స్వాతంత్ర్యం కోసం ఉద్యమాన్ని సజీవంగా ఉంచడానికి తిరిగి ప్రారంభించబడ్డవే చిట్టచివరిదాకా మిగిలి ఉన్న జాతీయ తావాదుల (నేషనలిస్ట్స్) నిర్దుష్టమైన రాజకీయ ప్రణాళికలు, కార్యక్రమాలు. అవే దానిని రమారమి యాభై సంవత్సరాల సంఘర్షణలో మొదటినుంచి చివరి వరకు గుర్తింపు కలదానినిగా నిలబెట్టాయి. కాని ఆ సంవత్సరాలలో జరిగిన అత్యంత గొప్ప విషయం దేశంలో నూతన స్ఫూర్తికి రూపకల్పన జేయడం. అన్ని వైపులా మార్మోగే వందేమాతరం అరుపులతో ప్రతి ఒక్క చోటా ఎగిసిపడే అలలతో ముంచెత్తే వీరావేశంలో జనులు సజీవంగానూ, సాహసంతోను ఉండటాన్నీ, అందరు కలిసి పనిచేయడాన్నీ, ఆశావహులై ఉండటాన్నీ ఘనమైనదిగా అనుభూతి పొందారు. పాత ఉదాసీనతలు, పరికితనాలు భగ్నం కావించబడ్డాయి. ఒక శక్తి సృష్టించబడింది. దానిని ఏదీ నాశనం చేయలేదు. భారతదేశాన్ని సంపూర్ణమైన విజయ ప్రారంభాలకు తీసుకువెళ్ళేవరకు కెరటం తర్వాతి కెరటంగా అది మళ్ళీ మళ్ళీ లేస్తూనే ఉంది.

*

జాతీయతా ఉద్యమానికి నాయకుడు

వందేమాతరం అభియోగం తరువాత, శ్రీఅరవిందులు బెంగాలు జాతీయతా ఉద్యమానికి నాయకుడుగా గుర్తింపు పొందారు. మిడ్నపూర్ (జిల్లా) సదస్సులో రెండు పార్టీల మధ్య ప్రచండమైన ఘర్షణ జరిగిన సందర్భంలో ఆయన పార్టీని ముందుండి నడిపించారు. ఆయన ఇప్పుడు మొట్టమొదటిసారి ప్రజావేదిక మీద



ఉపన్యాసకు డయ్యాడు. పెద్ద ఎత్తున జరిగిన సూరత్ సభలలో ఆయన ప్రసంగించారు. అక్కడ జాతీయతావాదుల సదస్సుకు అధ్యక్షత వహించారు. కలకత్తాకు తిరిగి వచ్చేటప్పుడు ఆయన అనేక చోట్ల ఆగారు. ఆయనను వినాలని పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన సభలలో ఆయన ప్రసంగించారు. హుగ్లీలో జరిగిన ప్రాంతీయ సదస్సు సమావేశంలో ఆయన మరలా పార్టీని ముందుండి నడిపించారు. అక్కడ స్పష్టంగా తెలిసిన విషయం జాతీయవాదం మొట్టమొదటిసారి ప్రాబల్యం పొందడం మొదలుపెట్టింది. కారణం ప్రతినిధులలో అధిక సంఖ్యాకులను అది తన ఆధిపత్యంలో ఉంచుకుంది. అంశాలను చర్చించే ఉపసంఘం సమావేశంలో శ్రీఅరవిందులు మితవాదుల (మోడరేట్స్) తీర్మానాన్ని ఓడించ గలిగారు, సంస్కరణలను స్వాగ తిస్తూ, తన సొంత తీర్మానాన్ని ఆమోదించేటట్లు చేసి, వారిని పూర్తిగా అసమగ్రమైన వారుగా, బడాయికోరులుగా అపకీర్తి పాలుచేసి, తిరస్కరణలకు గురిచేశారు. కాని, ఇదే కొనసాగితే గనుక విడిపోతామని మితవాదులు (మోడరేట్లు) బెదిరించారు. అందువల్ల, ముక్కలైపోవటాన్ని తప్పించటానికి ఆయన మితవాదుల తీర్మానాన్ని ఆమోదించటానికి సమ్మతించారు. కాని ప్రజావేదిక మీద తన నిర్ణయాన్ని వివరించి చెప్పారు. వారు గెలిచినప్పటికీ బెంగాలులోని రాజకీయశక్తుల ఐక్యత కోసం దానితో రాజీపడమని జాతీయతావాదులకు (నేషనలిస్ట్స్) ఉద్బోధించారు. జాతీయతావాదపార్టీ ప్రతినిధులు మొట్టమొదటి గెలుపుతో, కోలాహలంతో, ఆ నిర్ణయాన్ని ఒప్పుకున్నారు. శ్రీఅరవిందుల ఆదేశంతో వారు ప్రాంగణాన్ని ప్రశాంతంగా వదలివెళ్ళారు, దాని మూలంగా మితవాదుల (మోడరేట్ల) తీర్మానానికి వారు అనుకూలంగానూ లేక ప్రతికూలంగానూ ఓటు వేయడం అనేది ఉండదు. ఇది మితవాదులకు చాలా ఆశ్చ ర్యానికి గురిచేసింది, వారి నాయకుల మనస్సులను మనస్తాపానికి గురిచేసింది. దానితో వారు, అవతలివారి వయసుడిగిన, వాడేసిన నాయకులను ఆలకించటాన్ని జనులు తిరస్కరించారని, వారికి వ్యతిరేకంగా నినదించారని, కాని రాజకీయానికి కొత్తైన యువడుడి ఆజ్ఞ మేరకు వారందరూ, క్రమశిక్షణతో కూడిన నిశ్శబ్దంలో, ఒకే శరీరమా అనిపించే విధంగా, బద్ధులై నడచుకొన్నారని ఫిర్యాదు చేశారు.

*

దైవం నిర్ణయించిన రహస్య సమావేశ స్థలం

ఈ కాలంలో శ్రీఅరవిందులు బెంగాలు దినపత్రిక, నవశక్తి బాధ్యతను తీసుకోవటానికి నిర్ణయించారు. ఆయన తాను, భార్య మరియు సోదరితో కలిసి నివాసం ఉంటున్న అద్దె ఇంటినుంచి స్కాట్ వీధిలోని వార్తాపత్రిక ఆఫీసు గదులలోకి మారారు. కాని కొత్తగా తెగింపుతో ఇది మొదలు పెట్టడానికి ముందే, ఒక రోజు ప్రాతఃసమయాన, ఇంకా ఆయన నిద్రలో ఉండగానే, తుపాకీ తేతపట్టిన పోలీసులు మెట్లు ఎక్కివచ్చి ఆయనను అరెస్టు చేశారు. ఆయనను పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. అక్కడి నుంచి ఆయనను ఆలీపూర్ జైలుకు తరలించారు. అక్కడ ఆయన మేజిస్ట్రేటు దర్యాప్తుకు మరియు ఆలీపూర్ సెషన్స్ కోర్టులో విచారణ నిమిత్తంగాను ఒక సంవత్సర కాలం ఉండవలసి వచ్చింది. మొట్టమొదట ఆయనను ఒక చిన్న ఏకాంతమైన చీకటి గదిలో ఉంచారు. కాని ఆ తరువాత ఆయనను జైలులోని ఒక పెద్ద గదికి బదలాయించడమైంది. అక్కడ ఆయన అభియోగాన్ని ఎదుర్కొంటున్న ఇతర ఖైదీలతో కలిసి నివసించడమైంది. అటు తర్వాత సాక్షిగా మారిన ఒక నిందితుడి హత్య తరువాత, ఖైదీల నందరినీ ఒకదాని పక్కన ఒకటి ఆనుకొని ఉండే వేరు వేరు గదులలోకి మార్చడం జరిగింది. వారందరూ కేవలం న్యాయస్థానంలో లేదా రోజువారీ వ్యాయామంలో కలుసుకోవడం జరిగేది, కాని ఒకరితో మరొకరు మాట్లాడే అవకాశం మాత్రం ఉండేది కాదు. రెండవ దశలో మాత్రమే శ్రీఅరవిందులు తనతో పాటుగా నిందితులైన చాలామందితో పరిచయం చేసుకోవటం జరిగింది. జైలులో ఆయన చాలా మటుకు మొత్తం సమయమంతా గీతను, ఉపనిషత్తులను చదవటంలోను, తీవ్రధ్యానంలోను, యోగసాధనలోను గడిపారు. దీనిని ఆయన రెండవ దశ అయినటువంటి మధ్యకాలంలో ఏకాంతవాసానికి అవకాశమే లేనటువంటి సర్వసాధారణంగా సాగే సంభాషణలు, కేరింతలు, నవ్వులు, ఆటలు, కోలాహలం మధ్య ఉన్నప్పుడు కూడా కొనసాగించారు. మొదటి, మూడవ దశలలో ఆయనకు సంపూర్ణావకాశం కలుగగా, దానిని ఆయన పూర్తిగా ఉపయోగించుకొన్నారు. సెషన్స్ కోర్టులో నిందితు లందరినీ ఖైదీలను ఉంచే పెద్ద గూడులో ఉంచారు. ఇక్కడ ఆయన విచారణకు మాత్రం కొంత సమయాన్నిస్తూ, సాక్ష్యాన్ని ఏమాత్రమూ ఆలకించకుండా మొత్తం రోజంతా ధ్యానంలో లీనమైపోతూ ఉండేవారు. జాతీయతావాదుల

(నేషనలిస్ట్స్) లో ఒకడైన సి. ఆర్. దాస్ ప్రఖ్యాతి వహించిన వకీలు. ఆయన నెలల తరబడి పూర్తిగా శ్రీఅరవిందుల పక్షాన వాదించే ప్రతివాదిగా ఉంటూ తన పెద్ద న్యాయవాద వృత్తిని సైతం పక్కన పెట్టేశారు. శ్రీఅరవిందులు వ్యాజ్యం గురించి ఏమాత్రం కలత చెందకుండా దాన్ని పూర్తిగా ఆయనకే వదలివేశారు. ఏలననగా, ఆయనకు అంతరంగం నుంచి హామీ ఇవ్వబడింది, నిర్దోషిగా విడుదల అవుతానని ఆయనకు తెలుసు. ఈ కాలంలో జీవితం గురించి ఆయన దృక్పథం సమూలంగా మారిపోయింది. ఆయన యోగసాధనను ప్రాథమికంగా ఆధ్యాత్మిక శక్తి, సామర్థ్యాలను సంపాదించే భావనతోనూ, తాను చేసే పనికి దివ్యమార్గదర్శనం కోసం మొదలుపెట్టారు. కాని ఇప్పుడు అంతరంగ ఆధ్యాత్మిక జీవితం, సాక్షాత్కారత క్రమంగా ఎక్కు వెక్కువగా ప్రమాణతలోను, విశ్వజనీనతలోను వృద్ధిపొందుతూ, అధికాధికంగా విస్తృతమైన స్థానాన్ని తీసుకొంటూ ఆయననూ, ఆయన పనినీ పూర్తిగా తీసేసుకొంది. అది ఆయనలో భాగమై, ఫలితమైపోయింది. ఇంతే కాకుండా, దేశసేవ, స్వాతంత్ర్యాలను అది ఎంతో ఎక్కువగా అధిగమింప చేసింది. ఇతః పూర్వం అస్పష్ట దర్శనంగా ఉన్నది, ఇప్పుడు దాని వైఖరిలో అది ప్రపంచ మంతటా నిండిపోయి, మొత్తం మానవజాతి భవితవ్యానికి సంబంధించినదైపోయింది.

అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ

*

శ్రీకృష్ణ వాసుదేవుడు: మిత్రుడు, ప్రియుడు

కాబట్టి, నా కాయన సూచించిన తరువాత విషయం — హిందూమత కేంద్రీయ సత్యం తెలుసుకునేట్లు చేయడం. జైలు అధికారుల హృదయాలను నా వైపు త్రిప్పాడు, "ఆయన ఖైదులో బాధపడుతున్నాడు; కనీసం ఓ గంట సమయం పాటు ఉదయము, సాయంకాలము తన గది బయట నడవనీయండి" అని జైలు సంరక్షకుడయిన ఆంగ్లేయునితో మాట్లాడారు. కనుక, అలా ఏర్పాటయింది. నేను నడుస్తున్నప్పుడు భగవంతుని శక్తి నా లోనికి ప్రవేశించింది. మనుష్యుల నుండి నన్ను వేరుజేసిన జైలు వైపు చూచాను, అదింకేమాత్రం ఎత్తైన గోడలతో నేను నిర్బంధింపబడినది గాదు; నన్ను చుట్టి ఉన్న వాసుదేవుడే. నా గది ముందున్న చెట్టు కొమ్మల క్రింద నడిచాను, కాని అది చెట్టు గాదు, వాసుదేవుడేనని తెలుసుకున్నాను; శ్రీకృష్ణు

డక్కడ నిలుచుని నా పై తన నీడను పట్టి వుంచాడు. నా గది కటకటాల వంక, తలుపు వలె తన విధిని నిర్వర్తించిన కమ్ముల వంక చూశాను. మళ్ళీ వాసుదేవునినే చూశాను. నాకు కాపలా కాస్తూ నిలుచున్నది నారాయణునిగా; పడుకోవడానికి నా కిచ్చిన ముతక దుప్పటి మీద పడుకున్నప్పుడు నా చుట్టూ శ్రీకృష్ణుని చేతులను, నా మిత్రుని, ప్రియుని చేతులను అనుభూతి చెందాను. ఆయన నాకు ప్రసాదించిన లోతయిన దృష్టియొక్క ఉపయోగమది. జైలులో ఖైదీలైన — దొంగలు హంతకులు, మోసకారుల వంక చూచాను. వారి వంక చూస్తున్నప్పుడు వాసుదేవుడే కన్పించాడు. చీకటి చేయబడిన ఆత్మలలో, దురుపయోగమయిన దేహాలలో నేను కనుగొన్నది నారాయణుడినే.

CWSA 8:6-7

*

కర్మయోగి, ధర్మ

శ్రీఅరవిందులు జైలునుండి బయటికొచ్చినప్పుడు దేశ రాజకీయ చిత్రం మొత్తం మారిపోయినట్లు కన్పించింది; జాతీయ నాయకు లెంతోమంది జైలులో ఉన్నారు, లేదా తమకు తాము దేశాన్ని వదిలి వెళ్ళారు, దేశం ఓ సాధారణమయిన నిరుత్సాహానికి, క్రుంగుబాటుకు లోనయినది, దేశంలో జాతీయతా భావం అంతరించిపోలేదు గాని కేవలం అణచివేయ బడింది . ఆ అణచివేత వలన అది పెరుగుతూనే వుంది. ఆయన పోరాటాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నారు; కలకత్తాలో వారం వారం సమావేశా లేర్పాటు చేశారు, ముందు ఉత్సాహం వెల్లివిరుస్తున్న వేల సంఖ్య యిప్పుడు వందల్లోకి దిగజారింది, ఆనాటి అదే బలం జీవం ఏమాత్రం యిప్పుడు లేదు. మాట్లాడటానికి జిల్లాలలోని ప్రాంతాలకు గూడా వెళ్ళారు. వాటిలో ఉత్తరపారా వద్ద యిచ్చిన ఉపన్యాసంలో మొట్టమొదటిసారి యోగం గురించి, ఆధ్యాత్మిక అనుభవాల గురించి ప్రజలతో మాట్లాడారు. రెండు వారపత్రికలను ఒకటి ఆంగ్లంలో, మరొకటి బెంగాలీలో 'కర్మయోగి', 'ధర్మ' అనే వాటిని ఆరంభించారు. వందేమాతరం వలె గాక వాటికి చందాదారు లెక్కువైనందున, అవి ఆర్థికంగా తమను తాము తేలికగానే పోషించుకో గలిగాయి.

అలా విడిచి వెళ్ళి పోవడం గురించిన వాస్తవాలివి. ఉన్నత స్థానంలో నున్న పోలీసు అధికారి సమాచారాన్ని యిచ్చినప్పుడు, నేను ఆంతరంగికంగా దివ్యవాణిని విన్నప్పుడు కర్మయోగి కార్యాలయంలో ఉన్నాను. తరువాత రోజు ఆ కార్యాలయాన్ని వెతికి నన్ను అరెస్టు చేస్తారనేది ఆ సమాచారం. (వాస్తవంగా ఆ కార్యాలయాన్ని వెతికినప్పటికీ నాకు విరుద్ధంగా ఏ వారంటూ జారీ కాలేదు; తర్వాత ఆ పత్రికకు విరుద్ధంగా కేసు మొదలుపెట్టే వరకూ అంతకు మించి యేమీ వినలేదు. కాని అప్పటికే పాండిచ్చేరి వెళ్ళడం కోసం చందన్ నగర్‌ను వదలిపెట్టాను). రానున్న సన్నివేశాన్ని గురించి చుట్టూ ఉన్నవారి అలజడి కలిగించే వ్యాఖ్యలను వింటున్నప్పుడు అకస్మాత్తుగా పైనుండి నాకు బాగా పరిచయమున్న గొంతు నుండి "చందర్ నగర్ వెళ్ళు" (గో టు చందర్ నగర్) అన్న మూడు పదాల ఆదేశం నందుకున్నాను, పది నిమిషాలలో ననుకుంటాను చందర్ నగర్ వెళ్ళే పడవలో ఉన్నాను. రామచంద్ర మజుందార్ చందర్ నగర్ చేరడానికి పడవల రేవు దగ్గర దాకా తోడువచ్చి పడవను మాట్లాడాడు. చందర్ నగర్‌కు నాతో పాటు వస్తున్న నా బంధువు బరీన్ ఘోష్, మణి (సురేష్ చంద్ర చక్రవర్తి) బిగ్ బజారుకుగాని మరెక్కడికైనా పోకుండా అందులో ప్రవేశించారు. ఇంకా చీకటి ఉండగానే మేము చేరవలసిన చోటికి చేరాము. వారు ఉదయమే కలకత్తా తిరిగి వెళ్ళారు. సాధనలో పూర్తిగా నిమగ్నమయి రహస్యంగా ఉండిపోయాను, ఆ సమయాన్నుండి రెండు పత్రికలతో నా కున్న సక్రియ సంబంధం ఆగిపోయింది.

ఆ తర్వాత అదే సముద్రయాన ఆజ్ఞలను అనుసరించి చందర్‌నాగూర్ వదలి 1910 ఏప్రియల్ 4న పాండిచ్చేరి చేరుకున్నారు. సూరత్ కాంగ్రెస్ తర్వాత 'లేలే' తో బరోడాలో పూనాలో బొంబాయిలో వున్న పిదప బొంబాయిలో ఆయనను వదిలి పెట్టినప్పటినుండి అంతః ప్రేరణాత్మకమయిన ఆంతరిక మార్గదర్శకత్వాన్ని మాత్రమే అనుసరించాలన్న నియమాన్ని పాటించాను. దైవం ఎటు నడిపితే అటు మాత్రమే నడుస్తున్నాను. జైలులో ఉన్న సంవత్సరకాలంలో జరిగిన ఆధ్యాత్మిక వికాసం దీనినొక పక్కా అస్తిత్వ నియమంగా జేసింది. నేనందుకున్న ఆదేశానికి

విధేయుడనై తక్షణమే నేను ఆచరించడానికిగల కారణం యిదే.

CWSA 36: 89-90 శ్రీఅరవిందులు

*

తుది తపో స్థానం

ఇప్పటినుండి పాంచడిచ్చేరి లో శ్రీఅరవిందుల యోగసాధన మరింతకింతగా తీవ్రతరమైంది. ఏ విధమైన రాజకీయ కార్య కలాపమయినప్పటికీ బహిరంగంగా పాల్గొన్నడాన్ని పూర్తిగా వదిలివేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పునరుద్ధరణ సభల అధ్యక్షత వహించమన్న అనేక అభ్యర్థనలను నిరాకరించారు. ఆయన ఆధ్యాత్మిక కార్యకలాపాలతో సంబంధంలేని ఏ బహిరంగ ప్రకటనలను లేక వ్రాతలను వ్యాసా లరూపంలో బయటపెట్టడంలో 'ఆర్య' లో తప్ప మానేయాలన్న నియమం పెట్టు కున్నారు. తాను నడిపించిన విప్లవ శక్తులతో ఒకరిద్దరు వ్యక్తులద్వారా కొంతకాలంపాటు వ్యక్తిగత సంబంధాన్నుంచుకున్నప్పటికీ అది కూడా కొంతకాలం తర్వాత వదిలిపెట్టారు. ఏ రకంగానూ రాజకీయాలలో పాల్గొనకుండా మానివేయడం సంపూర్ణమయింది. భవిష్య దృశ్యం స్పష్టత పెరగడంతో భారతదేశ స్వాతంత్ర్యం వైపు క్రమంగా పడుతున్న దివ్యశక్తుల అడుగులను చూశారు. భారతీయుల ప్రతిఘటన వత్తిళ్ళవలన అంతర్జాతీయ సంఘటనల వత్తిళ్లవలన భారతదేశానికి స్వాతంత్ర్య మివ్వక తప్పదని, బ్రిటన్ వ్యతిరేకత ఉన్నప్పటికీ అయిష్టంగానైనా చివరకు అంగీకరిస్తుందనీ ఆవైపు అప్పటికీ అడుగులు పడుతుండడాన్ని చూచారు. సాయుధపోరాటం అవసరం ఉండదని, అందుకు విప్లవ స్ఫూర్తిని నిలిపి ఉంచాలని అది చెక్కుచెదరకుండా నిలిచి వుంటుందని జాతీయతా వాదానికి ఎటువంటి దెబ్బ తగులదనీ అందుకోసం జేస్తున్న రహస్య సన్నాహకం వదిలివేయబడుతుందని సంవేదించారు. కనుక తన వ్యక్తిగత జోక్యం రాజకీయాలలో యింకెంతమాత్రం ఆవశ్యకంగాదనీ దీనంతటికీ ఆవల తన ముందుంచబడిన ఆధ్యాత్మిక కృషి ఔన్నత్యంపై కేంద్రీకరించవలసిన అవసరాన్ని చూచారు.

నూతన కర్మ క్షేత్రం, విప్లవం

అయితే దీనర్థం ఎంతోమంది అనుకున్నట్లు, ప్రపంచంపట్ల లేక భారతావని

విధిపట్ల యింకెంత మాత్రం ఆసక్తి లేనంతగా ఆధ్యాత్మిక అనుభవపు ఎత్తులలోనికి ఆయన విరమించుకోవడంకాదు. ఆయన యోగసూత్రం కేవలం దైవసాక్షాత్కారం సంపూర్ణ ఆధ్యాత్మిక చైతన్యాన్ని పొందడం మాత్రమేగాక ఈ ఆధ్యాత్మిక చైతన్య కర్మ పరిధిలోనికి జీవితమంతటినీ తీసుకురావడం. ఆయన విరమణ అనంతరం శ్రీఅరవిందులు ప్రపంచంలో భారతదేశంలో జరుగుతున్న వాటన్నింటిపైనా నిశిత దృష్టి నుంచారు. ఎప్పుడవసరమయితే అప్పుడు చురుగ్గా జోక్యం చేసుకున్నారు. అయితే అది ఓ ఆధ్యాత్మిశక్తితో, నిశ్శబ్ద ఆధ్యాత్మికచర్య తోనే. యోగంలో యెంతో పురోగమించినవారి అనుభవంలో అదొక భాగం. ఎందుచేతనంటే పదార్థంలోని మనసు, ప్రాణికం, దేహాల సాధారణ శక్తులు, వెనుకనుండి పైనుండి పనిచేయడమేగాక ఆధ్యాత్మిక చైతన్యంతో పురోగమించిన వారికుండే ఆధ్యాత్మిక క్రియాశీల శక్తి కూడా ఉంటుంది.

ఆధ్యాత్మిక చేతనను పొందాలని పొంది, ఉపయోగించాలని అందరూ శ్రద్ధ వహించకపోయినా, యీశక్తి యితరమైన వాటన్నింటికన్న గొప్పది చాలా ప్రభావం కలది. దానిని తాను పొందినవెంటనే మొట్టమొదట వ్యక్తిగతమయిన పరిమిత క్షేత్రంలో మాత్రమే అయినప్పటికీ తర్వాత ప్రపంచక్రియాశక్తుల నిరంతర చర్యకు ఈ శక్తిని ఉపయోగించుకున్నారు. ఫలితాలతో అసంతృప్తి చెందటానికి గాని లేక మరొక రక మైన ఏ చర్య అవసరానికిగాని, కారణం కన్పించలేదు. అయినప్పటికీ రెండుసార్లు

విద్వేషం లేని పోరాటం

శ్రీఅరవిందులు తమ రాజకీయాలలోనికి ఎప్పుడూ ఎటువంటి ద్వేషాన్ని తీసుకు రాలేదు. ఇంగ్లాండుపట్ల లేక ఆంగ్లేయులపట్ల ఆయనకెప్పుడు ఎటువంటి అసహ్యత లేదు. ఆయన సాధన అంతర్నిహితంగా భారతదేశానికి స్వేచ్ఛపై ఉన్న హక్కుని ఆధారం చేసుకొన్నది. తప్పుడు పరిపాలన అణచివేతపై ఆయన నెపం వేయలేదు. వ్యక్తులను తీవ్రంగా ఎదుర్కొని ఉన్నా అదివారి దృక్కోణాలను లేక రాజకీయ చర్యలపరంగానే తప్ప మరేయితర ఉద్దేశ్యం తోనూ గాదు.

CWSA 36: 80-81 — శ్రీఅరవిందులు

అదనంగా బహిరంగ చర్యలను చేపట్టడం సబబు అని భావించారు. రెండవ ప్రపంచ యుద్ధానికి సంబంధించింది మొదటిసారి. ఆరంభంలో స్వయంగా దానిపట్ల చురుకైన శ్రద్ధ చూపలేదు. కాని హిట్లర్ తనను వ్యతిరేకించే బలగాలన్నింటిని అణగద్రొక్కుతున్నట్లు నా జీతత్త్వం ప్రపంచంపై ఆధిపత్యం వహించనున్నట్లు కన్పించగనే జోక్యం చేసుకోనారంబించారు.

CWSA 36: 64-65 అనువాదం: జి. అరుణామోహన్ *(9866117137)*

స్మృతులు

భారతమాత

శి: భారతదేశాన్ని ఒక జడ, మృత ప్రాయ పదార్థంగాకాక, అసలైన మాతగా, దర్శిస్తున్నానని మీరు వ్రాసినప్పుడు మీరు ఆ సత్యాన్ని దర్శించారని నమ్ముతున్నాను.

నా ప్రియమైన సారూ, నేను పదార్థ వాదిని గాదు. అనేకమంది, లేక కొద్దిమంది ఆసక్తికరలేక అనాసక్తికర జనంతో నిండివున్న భౌగోళిక ప్రదేశంగా మాత్రమే నేను భారతదేశాన్ని చూచినవున్నట్లైతే, నేను చెప్పివున్న రంగంలో చేసి వున్న దాన్నంతా చేయడానికి నాదారి తప్పివెళ్ళివుండేవాడిని గాదు.

శి: మీరు వ్రాసిన దాన్లో యేమైనా వున్నదా? లేక అది కేవలం కవితాసంబంధమైన లేక దేశ భక్త్యాత్మక భావా వేశమా?

నీలోవున్న కేవలం మాంసం, చర్మం, ఎముకలు, తదితర విషయాలు — అంటే యింద్రియాలు వేటిని గురించి తమ సాక్ష్యాన్నిస్తాయో అవి — మాత్రమే నీవని, నీవు తినే ఆహారం గ్రంధుల చురుకుదనంచే సృజంచబడిన మనో విజ్ఞాన సంబంధ ముద్రలు మాత్రమే గాని నీ మనస్సు అంతరాత్మ అనేవి నిజంగా లేవు అన్నట్లు — అది కేవలం కవితాసంబంధమైనది, లేక దేశభక్త్యాత్మక భావావేశం అంటావా? కవిత్వం, దేశభక్తి అనే వాటికి మూలం నిజానికి ఒకటే. కాని అవి పలికేవిషయాలు పూర్తిగా అసత్యం. తథాస్తు.

CWSA 35:17

స్వదేశీ ఉద్యమం ఒక పార్శ్వం ఆదర్శవాదం (ఒక గొప్పఉద్యమం, ఏదైనా గావచ్చు దానికొక ఆదర్శం ఉండకుండా ఉండదు) కాని దాని లక్ష్యాలూ, విధానాల పరంగా అది పూర్తిగా ఆచరణీయమైవుంటుంది. భారతదేశ పేదరికం దాని దుస్థితి గురించి మనకు బాగా తెలుసు. కాని ఆ పేదరికాన్ని నిర్మూలించడానికి ఖద్దరు హిందీ ప్రచారం ద్వారా ప్రయత్నించకూడదు. ఒక పారిశ్రామిక భారతాన్ని సృజిస్తామని మనం ప్రకటించాం. నూతనంగా పుట్టే ఆ పారిశ్రామిక భారతానికి సానుకూల పరిస్థితులు, ఒక సరైన క్షేత్రం సమకూర్చడానికి ఉద్యమాన్ని స్వదేశీ ఉద్యమంగా చేయాలి. కుటీరపరిశ్రమలు మన దృష్టిలో లేకుండా పోలేదు. కాని అది వ్యామోహరహితమై వుంటుంది. స్వదేశీ ఉద్యమం యీ క్రింది వ్యావహారిక ప్రభావాలను పుట్టించింది.

1. అది మితవాద సంస్కరణ రాజకీయాలను ధ్వంసం చేసింది, ఇప్పుడు జవహర్లాల్ చెప్పుతున్నట్లు విప్లవ మనస్తత్వాన్ని స్వతంత్రం అనే ఆదర్శాన్ని వ్యాపింపజేసింది.

2. ఒక పారిశ్రామిక భారతదేశానికి పునాదులు వేసింది. (పూర్తి పారిశ్రామిక దేశంకాదు.) మన ఉద్దేశ్యం అది కాదు. ఆ పారిశ్రామిక భారతం యిప్పుడు నెమ్మదిగా వృద్ధిచెందుతోంది.

3. అది వ్యాపారవర్గాలను విద్యావంతులైన మధ్యతరగతుల వారి నందరినీ రాజకీయరంగంలోనికి ప్రవేశిపెట్టింది. మితవాదత్వం కేవలం కొద్దిమందినే తాకిన సమయంలో అది కేవలం మధ్య తరగతివారినే గాక మిగతావారిని తాకింది.

4. వ్యవసాయ వర్గాన్ని కూడా తీసుకురావడానికి దానికి సమయం చిక్కలేదు. కాని పని మొదలు పెట్టింది. ఆయన మెరుపు లాంటి, అంతబలీయం కానప్పటికీ ఉత్తేజం కలిగించే పద్ధతులద్వారా గాంధీ మాత్రమే దానిని ముందుకు తీసుకుపోయాడు.

5. అది ఆందోళనా పద్ధతిని చూపించింది. దాన్ని గాంధీ తీసుకొని ఆశ్చర్యం కలిగించే మూడు, నాలుగు పద్ధతుల్ని దానికి తోడుచేసి, ఖద్దరు, హిందీవాదం, సత్యాగ్రహం, అంటే ఆనందంతో దెబ్బలు తినడం, ఖిలాఫత్ , హరిజన వగైరాలను జతచేసి కొనసాగించాడు. వీటన్నింటికీ ప్రచారం విలువ వుంది. మనం దానిలోనికి

చొప్పించినంతటి కంటే ఖచ్చితంగా సజీవమైనదైన విషయాలను ముందుకు నెట్టే ఒకశక్తి వుంది. వీటిపర్యవసానాలు మంచివా అనేది చాలా సంశయాస్పద ప్రశ్న.
CWSA 35:19-20

హిందూ-ముస్లిం వ్యవహారం

అటువంటి బుద్ధితక్కువతనంచే జరిగే యేమాత్రం రాజీకి అంగీకరించం. ముస్లిములను రాజీపడేటట్లు చేయడానికి భారతదేశం తన గతవైభవాన్ని లేక తన ఆధ్యాత్మికతను చెత్తబుట్టలో విసరి వేయవలసిన కారణం నాకేం కన్పించలేదు. హిందూ ముస్లిం విభజనను సృష్టి ంచింది స్వదేశీ ఉద్యమంకాదు. కాంగ్రెస్ మత పరమైన సూత్రాన్ని అంగీకరించడం, (ఈ విషయంలో తిలక్ చాలా పెద్ద తప్పు చేసాడు.) వారిని తప్పుడు మార్గాల్లో రాజీపడేటట్లు చేయాలని ఖిలాఫత్ ఉద్యమం చేసిన ప్రయత్నం. లక్నో సమావేశంలో ఆ మతపరమైన సూత్రాన్ని గుర్తించడం అనేది వారినొక శాశ్వత రాజకీయ వ్యవస్థగా భారతదేశంలో తయారుచేసింది. అసలదెప్పుడూ జరిగి వుండ కూడని విషయం. ఖిలాఫత్ వ్యవహారం ఆ ప్రత్యేక రాజకీయ సంస్థను ఒక వ్యవస్థీకృత మైన ప్రత్యేక రాజకీయ శక్తిగా చేసింది.
CWSA 35:21

ప్రమాదకరంగా జీవించడం

నేనే సమాధానం చెప్పుకోవలసివచ్చిన యీ సంక్లిష్టమైన సంపూర్ణ, దోష రహితంగా బహుచక్కనైన నా జీవిత చరిత్రను చూచి నేను ఆశ్చర్యపోయాను! నేను నివసించక తప్పని రీతిలో అత్యంత ప్రమాదకరంగా జీవించడం వల్ల ప్రయోజనం లేదని తరువాత భావించాను.

అందుకని అంతా ప్రక్కకు త్రోసి పెట్టేశాను. ఇప్పుడు నా ఒకే ఒక్క సమాధానం!!!!!!!!!!!! నాకు నీవు అంటగట్టిన సురక్షిత, సంపన్న, సుఖప్రదమైన సాహస రహితమైన జీవనానికి ధన్యవాదాలు. ఈ ప్రపంచంలో మనిషి చిక్కుకోగల ఒకే ఒక ప్రమాదం డబ్బులేకపోవడమే అన్న విషయంకూడా గుర్తించాను. కారల్ మార్క్స కూడా గొప్ప లోకాన్ని దాన్నుండి తయారు చేయగలిగేవాడు కాదు! నీషే ప్రమాద

కరంగా జీవించడం అన్న మాటల అర్థం యిదేనేమోనని కూడా ఆశ్చర్యం కలుగుతోంది.

CWSA 35:22

దానికేమాత్రం సంసిద్ధంగా లేని దేశంలో సాధనాలేమీ లేకుండా స్వాతంత్ర్యం కోసం ఒక విప్లవోద్యమాన్ని మొదలుపెట్టి పదిసంవత్సరాలపాటు కొనసాగించడం అంటే ప్రమాదకరంగా జీవించడం అనేది, మాటలతో నీ పుర్రెకు యెన్ని తూట్లు పొడిచినా ఆ సూక్ష్మ అవగాహన కలుగదు. యోగం విషయం దాని భయోత్పాతం కలిగించే భయంకర, దయనీయమైన విషాద ప్రమాదాలను గురించి నీ గొంతెత్తి నీ అంతట నీవే ఉపవ్యాసం దంచుతున్నావు.

CWSA 35:23 *అనువాదం:* కె.వి.రావు

రాజకీయాల్లో సత్యసంధత

కొన్ని విషయాలలో ముఖ్యంగా యుద్ధాలలో రాజకీయాలలో విప్లవాలలో సత్యం పాటించవచ్చునా? నిక్కచ్చిగా నిజమే చెప్పాలి, అనే నైతికవాది తన సత్య సంధత వలన విపత్తులకు గురి కాకుండా వుండగలడా? ఒక పక్షం వారి పథకాలు మరో పక్షం వారికి తెలుపవచ్చునా?

సమా: మన పథకాలు కదలికలుతెలుసుకోగూడని వారికి మనం వివరించగూడదు. అర్థం చేసుకోలేని వారి విషయాల్లోనూ ఇది వర్తిస్తుంది. వారికి మన వివరాలు తెలిస్తే మనకు ప్రమాదాలను తెచ్చి పెట్టే వారుగా తయారయ్యే అవకాశం వుంది. ఆధ్యాత్మిక సాధనకు సంబంధించిన విషయాల్లో నిగూఢంగా ఉండడం చాలా అవసరం. కాని గురుశిష్యుల విషయంలో దీనికి మినహాయింపు ఉంటుంది. ఇతరులకు మన ఆశ్రమ విషయాలు తెలియకుండా జాగ్రత్త పడాలి. లేని పోని అబద్ధాలు చెప్పడం కూడా తగదు. యోగులు తమ ఆధ్యాత్మిక అనుభవాలను ఇతరులకు తెలియ నివ్వరు. ఈ నియమం చాలాకాలం పాటించాలి. ప్రాచీనకాలంలో యోగులు సర్వ సాధారణంగా తమ అనుభవాలను గుప్తంగానే వుంచేవారు. ఈ విషయంలో నైతిక ఆధ్యాత్మిక అనుభవాలను ఇతరులకు తెలియజెప్పాలి, అని శాశించే నియమం మన ధర్మశాస్త్రాలలో ఎక్కడా లేదు! మన అంతరంగ విషయాలలో ఇతరుల పరి శీలనకు అవకాశం ఇవ్వకూడదు.

CWSA 35:24

మానవ ప్రకృతిని హైందవం అర్థం చేసుకుంది. అందువలన అటువంటి వాటిని బల వంతంగా విధించలేదు. హిందూమతం యోగికి సూచించిన ఆదర్శాలు వేరు; సాధారణ మానవులకు సూచించిన ఆదర్శాలు వేరు; వ్యాపారస్తుల విషయంలోనూ, వ్యవసాయ కూలీల విషయంలోనూ అంతే. అందరికీ ఒకే ధర్మం విధించటం వర్ణ సంకరానికి దారితీస్తుంది. దీనివలన విధులలో అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడి సమాజాల మనుగడలో సమస్యలు ఏర్పడతాయి.

వ్యవసాయ కూలీలుగా ఉన్నవారు వారి విధులను బహిష్కరించటం వృత్తి ధర్మానికి విరుద్ధం అవుతుంది. విధేయతతో ఉండటం, తృప్తిగా బ్రతకటం శూద్రులకు అవసరం. క్షత్రియులకు రాజకీయ చతురత, నైతికత ఉండాలి. వారికి బ్రాహ్మణ ధర్మాలను విధించటం కూడా వర్ణసంకరమే.

CWSA 7:1118

సూరత్ కాంగ్రెసు సమావేశాలు (1907)

చాటు మాటున జరిగిన సంఘటనలు చరిత్ర పుటలలో చోటు చేసుకోలేవు. తెర ముందు జరిగినవాటినే చరిత్ర వివరిస్తుంది.

(తిలక్ మహాశయుని సంప్రదించకుండా) నేరుగా సూరత్ మహాసభలలో కాంగ్రెసు విచ్ఛిత్తికి నేను కారణభూతుడను అని ఎందరికి తెలుసు! మితవాదులు ఉద్యమంలో పాల్గొనటానికి నేను తిరస్కరించానని చాలా కొద్దిమందికే తెలుసు. సూరత్ సభలలో ఈ రెండే ముఖ్య విషయాలు. అదే విధంగా బెంగాలులోని ఉద్యమం తీవ్రవాదంగా మలుపు తిరగటానికి కూడా నేనే కారణమనీ, విప్లవమార్గానికి నేనే పునాది వేశాననీ చాలామందికి తెలియదు.

CWSA 35:26

రాజకీయాల నుండి నిష్క్రమించడం

ఇంకా ఆ రంగంలో నేనేమీ చేయలేనని, నేను రాజకీయాలనుండి నిష్క్రమించ లేదు. అటువంటి ఆలోచనకు నాకు చాలా దూరం. నా యోగసాధనలో యేదీ జోక్యం చేసుకోకూడదని, ఆ విషయంలో నాకు చాలా స్పష్టమైన ఆదేశం వున్నందుచేత నేను వచ్చివేసాను. రాజకీయాలతో నా సంబంధాన్ని పూర్తిగా త్రుంచివేసుకొన్నాను.

కాని అలా చేయడానికి ముందు, నేను ముందుగా దర్శించిన విధానాలలో, నేను ప్రారంభించిన కార్యం, యితరులచే కొనసాగించబడుతుందని నా అంతరంగంలో నాకు తెలిసింది గనుక అలా చేసాను. నా వ్యక్తిగతచర్యగాని, సాన్నిధ్యంగాని యే విధంగానూ లేకుండానే, నేను మొదలుపెట్టిన ఉద్యమం అంతిమంగా జయిస్తుందని, నా అంతరంగంలో నాకు తెలిసే వుంది. నా ఉపసంహారణ వెనుక,లేశమాత్ర నిస్పృహ గాని, నిరర్ధకమనే భావంగాని లేదు. ప్రపంచవ్యవహారాల నిర్వహణలో నేను సంకల్పించిన యే పెద్ద సంఘటనైనా చివరకు ఓటమి చెందుతుందని నేనెప్పుడూ అనుకోలేదు, కాకపోతే, దాన్ని నెరవేర్చడానికి ప్రపంచ-క్రియాశక్తులకు చాలా కాలం పట్టవచ్చు.

CWSA 35:26

నాకు వచ్చిన ఆదేశం

ఉన్నట్లుండి శ్రీఅరవిందులు చంద్రనాగూరుకు ప్రయాణం కావటం దివ్య ఆదేశం వలననే. అందువలననే అది అంత వేగంగా జరిగింది. ఈ విషయంలో ఇతరుల ప్రమేయం ఏమాత్రమూ లేదు. 'ధర్మ' కార్యాలయం నుండి ఉన్నట్లుండి బయలుదేరి నేరుగా రేవుకు వెళ్ళటం, పడవను కుదుర్చుకోవటం, తనతో పాటుగా మరొక ఇద్దరిని కూడా వెంట తీసుకువెళ్ళటం చక చకా జరిగిపోయాయి. కనీసం 'మఠాన్ని' కూడా సందర్శించలేదు. గమ్యానికే సరాసరి ప్రయాణం అయినారు. చంద్రనాగూరులో వారు ఎక్కడ బస చేస్తారు అనేది గోప్యంగా వుంచబడింది. ఆ విషయం మోతిలాల్ రాయ్‌గారికి, మరి కొందరికి మాత్రమే తెలుసు. వారే బస ఏర్పాటు చేసింది.

సోదరి నివేదితకు కూడా శ్రీఅరవిందులు బయలుదేరిన తరువాతనే తెలియజేశారు. శ్రీఅరవిందులు ప్రారంభించిన 'కర్మయోగి' నిర్వహణ బాధ్యత కూడా ఆమెకే వదలివేశారు. అందుకు ఆమె సమ్మతించింది.

చంద్రనాగూరు నుండి పాండిచ్చేరి ప్రయాణం ప్రారంభంలో కేవలం రెండే నిముషాలు 'కళాశాల చౌరాస్తా' వద్ద ఆగి తన సోదరుని వద్ద నున్న తన ట్రంకుపెట్టెను తీసుకున్నారు. ఇక నేరుగా బ్రిటిషు వైద్యాధికారిని కలసి అవసరమైన ధృవీకరణ పత్రాన్ని తీసుకున్నారు. ఆ తరువాత 'డూప్లే' నౌకలో ఎక్కి మరునాటి ఉదయానికి పుదుచ్చేరి దారిలో వున్నారు.

ఈ సందర్భంలోగాని, మరెప్పుడైనాగాని వారు శ్రీశారదాదేవిగారి నుండి ఎటువంటి ఉపదేశమూ అందుకోలేదు. ఈ విషయంలో వారు ఎవరినుండి 'దీక్ష' తీసుకోలేదు!

CWSA 36:90-91

దివ్యసాధకుడు

నా యోగం కేవలం వ్యక్తిగతంగా మాత్రమే 1904 లో ప్రారంభం అయింది. అదొక విభిన్న మైన ప్రక్రియ. నేను సాధకుడనని మాత్రమే యితరులకు తెలుసుగాని, ఎటువంటి సాధన చేస్తున్నానో వారికి తెలియదు. నేను కూడా చెప్పలేదు. మొదటి సారిగా దాన్ని నేను 'ఉత్తర పరా' లోనే ప్రస్తావించాను. అదీ నా విడుదల తరువాతనే. నా ఆధ్యాత్మిక అనుభవాలను గురించి అప్పుడే నేను బహిరంగంగా ప్రస్తావించాను.

పుదుచ్చేరి వెళ్ళినదాకా నా వెంట శిష్యులు అంటూ ఎవరూ రాలేదు. నా వెంట వచ్చినవారూ, పుదుచ్చేరిలో నాతో కలసి యున్నవారు మినహా నాకు గురువులూ, శిష్యులూ ఎవరూ లేదు. రాజకీయపునాది ఉండటం వలన కొందరు నాకు తెలుసు. వారు ఆధ్యాత్మికానికి సంబంధించినవారు కాదు.

తరువాత క్రమంగా ఆధ్యాత్మిక సంబంధాలు ఏర్పడ్డాయి.. శ్రీమాత జపాన్ నుండి వచ్చిన తరువాతనే 'ఆశ్రమం' అంటూ దానంతట అదే 1926 లోనే ప్రారంభం అయింది. 1908 లో మహారాష్ట్రలోని యోగి ఒకరు నాకు సహకరించారు. అలా నా సాధనలోని పునాదులను నేను కనుగొన్నాను. శ్రీమాత భారతదేశం వచ్చిన దాకా నాకు ఆధ్యాత్మికంగా సహాయం చేసినవారంటూ ఎవరూ లేరు!

నా సాధన ఏ పుస్తకం పైనా ఆధారపడినది కాదు. అది నా వ్యక్తిగత అనుభవానికి సంబంధించినది. నాలో నుండే పెల్లుబికింది. కారాగారంలో ఉన్నపుడు భగవద్గీత, ఉపనిషత్తులు నా వద్ద ఉండేవి. వాటి సహాయంతో ధ్యానం సాగించేవాడిని. ఆ పుస్తకాలే నాకు మార్గదర్శకాలు.

పుదుచ్చేరి వచ్చిన చాలా కాలానికి నేను 'వేదం' చదవటం కూడా ప్రారంభంచాను. అది కూడా నా అనుభవాన్నే ధృవీకరించింది. నాకు ఏ అనుమానం వచ్చినా భగవద్గీతలోనే నాకు సమాధానం లభించేది. అంతకు మించి భగవద్గీతలో వివరించిన ఇతర విషయాలతో నాకు సంబంధం లేదు. కాని, నిరంతరం స్వామి

వివేకానందుల భావాలను మాత్రం మననం చేస్తూ ఉండేవాడిని. ఆయన మాటలు నాకు జైలులో ధ్యానం చేస్తుండగా వినిపించేవి. అలా రెండు వారాలు కొనసాగింది. అప్పుడు వారిని మనోనేత్రంతో దర్శించాను కూడా!

ఇక గతంలో వివరించిన సందర్భాలు, సంఘటనలూ, నన్ను ప్రభావితం చెయ్యలేదు. గీతా వాణి ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అంశం గురించి వివరించింది. అది ఎంతో చిన్నది కావచ్చు. కాని దాని ప్రాధాన్యత విశిష్టమైనది. చెప్పవలసినదంతా చెప్పిన తరువాత క్రమంగా ఆ స్వరం ఆగిపోయింది.

CWSA 36:98-99

అవిద్యలో వుండగా కొందరు పుణ్యపురుషులను చూచాను. కాని ఎందుకో వారి మధ్య నాకు విసుగు జనించింది. వారున్న ప్రదేశం ఒక కారాగారంలా అనిపించిది. మేలుకోగానే దైవం నన్నొక కారాగారానికి తరలించింది. కాని అది నా ధ్యానానికి అనువుగా వుండి భగవంతుని కలిసే ప్రదేశంగా మారింది.

CWSA 12:428

శ్రీఅరవిందులు

అనువాదం: కె.ఆర్ . యల్ నరసింహారావు

వందేమాతరం రచనల నుండి

హిందూదేశ నిర్మాణం

ఇతరదేశ ప్రజల చరిత్రకన్న, మన దేశ ప్రజల చరిత్ర — అనేక కోణాలలో భిన్నంగా ఉంటూవచ్చింది. ప్రపంచంలో కెల్ల హిందూసమాజ నిర్మాణం విభిన్న సంస్కృతుల కలయిక ప్రత్యేకంగా ఉంటూ వచ్చింది. గతంలో దేశాలు ఎదిగాయి. విభిన్న జాతుల కలయికవల్ల కాని, భారతదేశం విభిన్నజాతులు కలిసిన ప్రదేశం మాత్రమే కాదు. అది సాంఘికంగా, మతపరంగా బాగా అభివృద్ధి చెందిన తన సొంతశైలిలో అభివృద్ధి చెందిన రాజ్యాల కలయిక, సహజమైన ప్రత్యేక కులాలు నాగరికతలు గల రాజ్యాల కలయికే, భారతదేశం. అందుచే, రాబోయే హిందూదేశ శీలము, నిర్మాణము ఇతర యూరపు దేశాలకన్నా భిన్నంగా వుంటుంది, రాజ్యాలు ఏకమైన విధానం — సాపేక్షంగా అవి చాల అస్పష్టంగా ఎదిగే శైశవదశ ఉన్నప్పుడు జరిగింది. ఈ వాస్తవం ఆలోచించడానికి పాతభావాలకు చెందిన రాజకీయనాయకులకు, సంఘసంస్కర్తలకు సమయం లేకుండా పోయింది. ఇప్పటికీ కూడా చాలా సరళమైన భాషలో ఈ తేడాను ఎత్తి చూపినా, మనకు ఆశ లేదు, వారీ విషయాన్ని గుర్తించగలరని. భారతీయ జీవన మౌలిక బేధాన్ని గుర్తించగలరని. జాతీయ భావన దాని అన్ని విభాగాలలోను తనంత తానే వెలుగులోకి వస్తుంది, ఇండియాలో. అది కావచ్చు, గణతంత్రభావన అనేక రాజ్యాల, దేశాల, సమిష్టి వ్యవస్థ. ప్రతిదేశం, రాజ్యం, దాని మౌలికమూలాలను నిలుపుకుంటూనే కలిసి ఉండే ఒక సమిష్టి దేశం, ఆదర్శంలోను వ్యవస్థలోను లేని దానిని పొరుగువారికి అందించుకుంటూ, విశ్వలక్ష్యం వైపు పురో గమించే ఒక వ్యవస్థ, చారిత్రక సంప్రదాయ పద్ధతుల్లో ఒకరికి ఒకరు హద్దులు లేకుండా దగ్గరౌతూ ఏ ఒక్క జీవన విధానంలోను మైమరచి ఉండిపోకుండా క్రమ క్రమంగా ఎదిగే ఒక వ్యవస్థగా ఉండాలి. భారతదేశం.

ఇండియాలో ఉండే ముస్లింలు, హిందువులు, బౌద్ధులు, క్రిష్టియన్లు, వారి వారి విశ్వాసాలను వదులుకోకుండా అలానే కొనసాగుతారు. వీరందరితో కలిసి, ఒక గొప్ప శక్తివంతమైన పలుకుబడిగల, భారతదేశం ఔతుంది. తన విశ్వాసాలను, వ్యవస్థలను ఆరాధిస్తూనే ఇతరుల విశ్వాసాలను, వ్యవస్థలను, సహనంతో గౌరవిస్తూ పరస్పర ప్రేమ సౌహార్ద్రుత్వంగల పౌరజీవనం, మన ఆదర్శం కావాలి. నిజ భారత

దేశ నిర్మాణం కొరకు ఈ ఆదర్శాలను తప్పని సరిగా మనలో మనం అభివృద్ధి చేసుకోవాలి.

CWSA 6:168-169

ఆధ్యాత్మిక ప్రయోగానికి గొప్ప ప్రయోగశాల

తరతరాలనుండి ఆసియా జ్ఞానాన్ని (కాంతిని) అంతరంలో అన్వేషిస్తూ వచ్చింది. ఆమె (ఆశియా) ఎప్పుడైతే కాంతి మెరుపులలో ఆ శీర్వదించబడిందో, అప్పుడు పుట్టుకొచ్చాయి కొత్తమతాలు బౌద్ధం, క్రైస్తవం, కన్ఫ్యూసియనిజమ్, ముస్లింమతాలు. వాటి లెక్కలేని ఉపప్రయోగశాల, హిందూ, దేశం మాత్రమే. అక్కడ ప్రతితరంలోను గొప్పగొప్ప ఆత్మ వంతులు పుట్టుకొచ్చారు. వారు తమలో జ్ఞానాన్ని ప్రశాంతంగా పరిపక్వం చేసుకొని ఆ ఫలాలను కొద్దిమంది వారి శిష్యులకు, అందించడంలో సంతృప్తి చెందారు. మిగిలినది పూర్తి చేసేందుకు విడిచ్చిపెట్టారు. ఇతరులకు వారు తొందరపడలేదు, తమ విశ్వాసాలను మార్చు కుందుకు ఆత్రుత చెందలేదు, తమని తాము గొప్ప చేసుకుందుకు. అప్పటికే ఉన్న జ్ఞానానికి వారు తమ అనుభవాన్ని రంగరించారు.

వారు తిరిగి వెళ్ళారు, తాము వచ్చినచోటుకి. ఈ విధంగా, స్వయం నియత్రణ వల్ల పోగుపడిన గొప్ప ఆధ్యాత్మిక పెన్నిధియే అవతారమూర్తుల పుట్టుకకు కారణమైనది. (ఈ భూమిపై) పూర్తిగా దైవత్వంలో నిండిన ఈ అవతారమూర్తులు తాము నిశ్శబ్దంగా ఆనందించడంతో తృప్తి పడలేదు, వారి ఆనందాన్ని ప్రపంచంపై. వెదజల్లారు. అది తమ ఇతరులలో విశ్వాసాలను మార్చేందుకు కాదు వారీ పని చేసింది. స్వచ్ఛమైన ఆకాంక్ష, తపస్సు గలవారికి అర్హతగలవారికి తాము పొందిన ఆనందపారవశ్యాన్ని అందించడానికే వారీ పని చేశారు. ఇట్టి ఆత్మవంతులలో అత్యున్నతమైన వాడు, ఆఖరివాడు శ్రీరామకృష్ణ. ఎందుకంటే దైవాను భూతి ఇతురులు పొందారు. ఏదో ఒక పరిమిత కోణంలోనే. కాని శ్రీరామకృష్ణుని అనుభవం అంతులేని వైవిధ్యాల కలయిక. వాని ముందు వచ్చి వెళ్ళిన అనేక కోట్ల సాధకుల ఆధ్యాత్మికానుభవాల కొంగ్రొత్త కలయిక. హిందూత్వంపై చిట్టచివరి సందేశాన్ని శ్రీరామకృష్ణ ఇచ్చారు. ఇండియాలో వారి పుట్టుక, ఒక కొత్త శకానికి నాంది పల్కింది. భూమిపై జనం దైవసంపర్కంలో ఉత్తేజితు లవుతారు. కొంతసేపు

ఆధ్యాత్మికత మానవ జీవితంలో అన్నిటినీ తలదన్నే — ఉచ్ఛస్వర మౌతుంది.
CWSA 7: 978- 979

హిందూ ముస్లిం ఐక్యత

ఒక్క విషయం స్పష్టం కాంగ్రెసు పొగడ్తలవల్లో, రాజకీయ సర్దుబాట్లవల్లో, సాధ్యమయేది కాదు, హిందూ ముస్లిం ఐక్యత. మనం తప్పనిసరిగా వెతకాలి, ఇంకా లోతుగా హృదయంలోను, బుద్ధిలోను అనైక్యతకు కారణాలు అవి ఎక్కడ ఉన్నాయో, అక్కడే వెతకాలి, పరిష్కారాలను. అవగాహనా రాహిత్యమే, మనలో విబేధాలకు అత్యంత ఫలవంతమైన కారణమని జ్ఞాపక ముంచుకోవాలి. ప్రేమ బల వంతుడిని చేస్తుంది. ప్రేమను బలం శాంతింపజేస్తుంది, బలాన్ని. అవగాహన రాహిత్యం కారణాలను తొలగించాలి. పరస్పరసానుభూతి అవగాహనలో మన దేశ భక్తుల అకలుషిత ప్రేమను ముస్లింసోదరులకు అందించాలి. ముస్లింసోదరునిలో కూడా నారాయణుడు నివసిస్తున్నాడని భారతమాత వడిలో అతనికీ శాశ్వత స్థానమున్నదని మనం జ్ఞాపకముంచుకోవాలి ఎల్లప్పుడూ. స్వార్థం పిరికితనం, బలహీనతలతో కూడిన పొగడ్తలలోనో కపటంలోనో, మనం అతనిని కలవకూడదు. ఇదొక్కటే ఈ చిక్కుముడికి ఆచరణ సాధ్యపరిష్కారమని, మేము నమ్ముతున్నాము.
CWSA 8:31

హిందూ జాతీయత

శివాజి రామదాస్, కాలాల్లో హిందూ జాతీయతకు ఒక అర్థం, (ఒక అవసరం) ఉండేది. అది మహమ్మదీయులు ఆధిపత్యాన్ని పడగొట్టడమే. ఇది భారతీయ ఐక్యతకు, సహనాన్కి, దోహదపడింది. కాని ఇదే తరువాతి కాలంలో దాని అణచివేతకు విచ్చి న్నానికి దారి తీసింది. ఆకాలంలో ఇండియా, తనకు తానే ఒక ప్రపంచంగా ఉండేది. హిందూ, మహారాష్ట్ర, రాజపుతానాల్లో కూడిన రెండు భౌగోళిక ప్రదేశాల అస్తిత్వం దీనికి పునాదిగా ఉండేది. తప్పుడుగా ఉపయోగించబడ్డ ముస్లిం ఆధిపత్యం ఇండియా భవిష్యత్తుకు గొడ్డలి పెట్టు అయింది. దీనిని శిక్షించి సరిచేసేందుకు హిందూ ఆధిపత్యం హిందూ పునరుత్తేజం అవసరమైంది. కాని ఆధునిక పరిస్థితుల్లో ఇండియా అంతా ఒక్కటిగా ఉంటేనే దీనికి అస్తిత్వముంటుంది. వేరుపర్చే భౌగోళిక సరిహద్దులు,

వాని పొందికపై దేశ అస్తిత్వం ఆధారపడ్తుంది. జాతి, భాష మతం, చరిత్రలో భిన్నత్వం వ్యతిరేకతలు చివరకు సర్దుమణగాలంటే స్పష్టమైన సరిహద్దులు, వాని పొందిక నిశ్చయంగా అవసరం. గ్రేట్ బ్రిటన్, స్విడ్జర్లాండు, జర్మనీలలో అలాగే జరిగింది. ఇండియాలోకూడా అలాగే జరుగుతుంది. ఇంకోలా చెప్పాలంటే దేశ సరిహద్దులు ఎంత స్పష్టంగా పొందికగా ఉండాలంటే రవాణా, పరస్పర సంప్రదింపులు కేంద్ర ప్రభుత్వం వ్యవస్థలు సులభంగా అందుబాటులో ఉండాలి. కనీసం నిషేదించతగ్గంత కష్టంగా ఉండకూడదు.

CWSA 8:304

స్వదేశమే పునాది

మన ఆదర్శం హిందూ జాతీయత దాని సంప్రదాయంలోను భావంలోను, ఆధారంగా హిందూ. ఎందుకంటే అదే చేసింది ఈ భూమిని ప్రజలను, అది అలానే కొనసాగిస్తుంది. దాని గొప్పతనం నాగరికత, సంస్కృతివల్ల. వానిని పట్టి ఉంచుకొని ఉండడంలో దాన్కి గల తిరుగులేని పౌరుషం పటుత్వం వల్ల హిందూధర్మం తగినంత విశాలమైనదికూడ. అది ఇముడ్చుకోగలదు, తనలో ముస్లిం సంస్కృతీ సంప్రదాయలను. త్రోసిపుచ్చలేని భవిష్యత్తును ముస్లింలు గుర్తించకపోవచ్చు. వ్యతిరేక పక్షంలోకి తమను తాము త్రోసి పుచ్చుకుందుకు వారు మొగ్గుచూపవచ్చు. ముస్లింలు అందించే ఏ కొద్దిపాటి సాయాన్నైనా అందిపుచ్చుకుని మనం గెల్చుకోవాలి స్వరాజ్యాన్ని, మనకు, మన ముస్లింసోదరులకు కూడ. ఎంతవిరోధం ఉన్నప్పటికీఇంకా కష్టతరమైన పనులు చేసేందుకు తగినంతశక్తి మగతనం, మనకున్నాయి. కాని మనకు లేవు, ఐక్యత, సోదరత్వం, ఒక పనిపై శక్తిని కేంద్రీకరించడం.

CWSA 8:105-106 *అనువాదం: ఎస్. వై. సోమయాజులు (6281730339)*

'కర్మయోగిన్' నుండి కొన్ని రచనలు

మనం

భారతీయత అనే భావావేశం అయితే వుంది గాని, దాని గురించి సరైన జ్ఞానం లేదు. అదొక అవిస్పష్టమైన భావన. ఆ విషయంలో నిర్దుష్టమైన చింతనగాని, లోతైన అవగాహన గాని లేవు. మన గురించి మనం ఇంకా తెలుసుకోవాలి. ఒకప్పుడు మనం ఎవరం, నేడు ఎవరం, రేపు ఎలా ఉండబోతున్నాం? గతంలో ఏది సాధించాం, భవిష్యత్తులో ఏం సాధించగలుగుతాం? మన చరిత్ర ఏమిటి, మన లక్ష్యసాధన ఏమిటి? ఆ జ్ఞానాన్ని ప్రచారం చెయ్యడమే 'కర్మయోగి' ఎంచుకున్న ప్రప్రథమ కార్యప్రణాళిక. వేదాంతము లేక సూఫీ తత్వం, మందిరము లేక మసీదు, నానక్, కబీరు, రామదాసు, చైతన్య ప్రభువు, గురుగోబిందు, బ్రాహ్మణుడు, కాయస్థుడు, నామశూద్రుడు, మన జాతీయ సాంస్కృతిక సిరులు (అవి దేశీయమే కావచ్చు, మనలో విలీనమైన విదేశీ అంశాలే కావచ్చు) — ఇలా ప్రతీ అంశాన్ని వెల్లడిచేసి, దానికి సముచిత స్థానాన్ని ఇచ్చి, దాని గొప్పదనాన్ని ప్రస్ఫుటం చేసే ప్రయత్నం చేస్తుంది. రెండవ లక్ష్యం ఏమిటంటే ఈ సాంస్కృతిక సిరులని వాడుకుంటూ జాతీయ జీవనాన్ని ఎలా పరిపోషించుకోవాలి, భవిష్యత్తును ఎలా వృద్ధి చేసుకోవాలి అన్నది గ్రహించడం. ఇక మూడవ విషయం ఏమిటంటే బాహ్యప్రపంచాన్ని, దాంతో మన సంబంధాన్ని అర్థం చేసుకుని, దాంతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోవడం. ఈ సమస్యే ప్రస్తుతం అన్నిటికన్నా జటిలంగా, మొండిగా కనిపిస్తోంది. దాని పరిష్కారం ఇతర సమస్యల పరిష్కారం మీద ఆధారపడుతుంది.

CWSA 8:20-21

ఇండియాలో నేడు ఒక జాతి ప్రాణం పోసుకుంటోంది

ఇండియాలో నేడు లోకం కళ్ల ఎదుట ఒక జాతి అతి వేగంగా ప్రాణం పోసుకుని ఎదుగుతోంది. సానుభూతి, లోదృష్టి ఉన్నవారు ఆ పరిణామాన్ని స్పష్టంగా గుర్తించ గలరు. అందులో పాల్గొంటున్న శక్తుల లాస్యాన్ని, వినియోగించబడుతున్న అంశాల సమ్మేళనాన్ని, రూపుదేలుతున్న దివ్యరచన పొడ చూడగలరు. ఇది ప్రకృతి కర్మాగారం నుండి కొత్తగా బయటికొచ్చిన జాతి కాదు. ఆధునిక పరిస్థితుల ఒత్తిడిచేత పుట్టుకొచ్చిన

రాష్ట్రం కాదు. భూమి మీద వెలసిన అత్యంత ప్రాచీనమైన, ఘనమైన నాగరికతలలో ఒకటి. తరుగులేని జీవశక్తితో, మొక్కవోని గొప్పదనంతో, ప్రగాఢమైన జీవనానుభవంతో, అద్భుతమైన భావిబీజాలతో తొణికిసలాడే దేశం ఇది. ఎన్నో ఇతర జాతుల రక్తాన్ని తనలో కలుపుకుని, ఎన్నో ఇతర నాగరక జీవనరేఖలని తనలో ఇముడ్చుకుని అసమాన శక్తులని ప్రోది చేసుకున్న దేశం ఇది. ఆ దేశం ఇప్పుడు శాశ్వతమైన ఉద్ధతిని పొందింది, వ్యవస్థీకృతమైన జాతీయ సమైక్యతను సాధించగోరుతోంది. గతంలో ఎప్పుడూ ఒకే జీవనం, ఒకే సంస్కృతి కలిగిన పలు రాజ్యాల కూటమిగానే జీవించింది. గతంలో ఎప్పుడూ దాని మూలంలో ఉన్న ఏకత్వం బాహిరమైన సమైక్యత దిశగా పరిణమించడమే కనిపించింది. అతిశయమైన సృజనశక్తితో ఎప్పుడూ కొత్త కొత్త వైవిధ్యాలతో, విభజనలతో వెల్లివిరియడమే కనిపించింది. కాని ఒక మొత్తం ఖండాన్ని వ్యవస్థీకరించడంలో ఎందురయ్యే దుస్తర అవరోధాలని ఇంతవరకు ఎప్పుడూ శాశ్వతంగా అతిక్రమించ లేకపోయింది. ఆ అవరోధాలని అతిక్రమించే సమయం ఇప్పుడు వచ్చింది. మన జాతి దాని సుదీర్ఘమైన చరిత్రలో ఇంత వరకూ చేస్తూ వచ్చిన ప్రయత్నాన్ని, ఇప్పుడు పూర్తిగా కొత్త పరిస్థితులలో చేసే అవకాశం వచ్చింది. సూక్ష్మదృష్టితో చూచే పరిశీలకులకి ఈ ప్రయత్నం విజయవంతం అవుతుందనే అనిపిస్తుంది. ఎందుకంటే మునుపటి అవరోధాలెన్నో ఇప్పుడ తొలగిపోయాయి, లేదా వేగంగా తొలగిపోతున్నాయి. కాని మనం మరో అడుగు ముందుకు వెళ్ళే ఈ ప్రయత్నం తప్పక విజయవంతం అవుతుందని నమ్ముతున్నాం ఎందుకంటే భారతదేశ స్వాతంత్ర్యం, సమైక్యత, ఘనత నేడు ప్రపంచానికి ఎంతో అవసరం.

ఈ విశ్వాసంతోనే 'కర్మయోగి' ఈ పనికి ఉపక్రమించింది. అవరోధాలు ఎన్ని ఎదురైనా, ఎంత దుస్తరమని అనిపించినా వెరవక ఈ కృషిని కొనసాగిస్తూనే ఉంటుంది. దైవం మనతో ఉన్నాడని నమ్ముతాం, ఆ విశ్వాసంతోనే మనం జయిస్తాం. మానవాళికి మనం అవసరం అని నమ్ముతాం. మానవజాతికి, మన దేశానికి, జాతికి చేసే ప్రేమపూరిత సేవలో మన హృదయాలు పునీతం కావాలి. మన ప్రయాసకు ప్రేరణ నివ్వాలి.

CWSA 8:23-24

మన ఎదుట నున్న ది కేవలం ఒక యాంత్రికమైన పని కాదు. అది నైతికము, ఆధ్యాత్మికమునైన కార్యం. మనం కోరుకుంటున్నది కేవలం పాలనావ్యవస్థ కాదు. మనం ఆకాంక్షిస్తున్నది దేశనిర్మాణం. ఆ ప్రయాసలో రాజకీయానికి నిశ్చయంగా భాగం ఉంటుంది కాని అదొక భాగం మాత్రమే. మనం శోధించేది కేవలం రాజకీయాలు మాత్రమే కాదు. సామాజిక సమస్యలు మాత్రమే కాదు, మతం, తత్వం, సాహిత్య విజ్ఞానాలని మాత్రమే కాదు. వీటనన్నిటినీ తనలో విలీనం చేసుకునే మహోన్నతమైన ధర్మాన్ని, విశ్వజనీనమైన జాతీయ మతాన్ని, ఒక ఘనమైన జీవన ధర్మానికి, మానవ పరిణామ రహస్యానికి, ఒక మహత్తరమైన ఆధ్యాత్మిక అనుభవరాశికి, జ్ఞానానికి అనాదిగా భారతదేశం కావలిగా, ప్రతినిధిగా, ధర్మకర్తగా నిలుస్తూ వచ్చింది. పరాయి ప్రభావాల ఒత్తిడి వల్ల ఇండియా ఆ ధర్మం బాహ్య రచనని మాత్రమే కాక, దాని సజీవ సత్యాన్ని కూడా ఇంచుమించు పూర్తిగా పోగొట్టుకుంది.

మరి ఈ భారతీయ ధర్మాన్ని స్వానుభవంలో జీవించకపోతే దాని కసలు విలువే లేదు. దాన్ని కేవలం వ్యక్తిగత జీవనానికి మాత్రమే కాక సమస్త జీవనానికి వర్తింప జేయాలి. మన సమాజంలోకి, మన రాజకీయాలలోకి, మన సాహిత్యంలోనికి, మన విజ్ఞానంలోకి, మన వ్యక్తిత్వంలోనికి, ఆప్యాయతలలోకి, ఆకాంక్షలలోనికి దాని ఆత్మను ప్రవేశపెట్టి దాన్ని రూపుదిద్దాలి.

ఈ ధర్మం సారాన్ని అర్థం చేసుకోవడం, దాని నొక సత్యంగా అనుభూతి చెందడం, అది ఇచ్చే హార్దిక ప్రేరణను అనుభవించడం, జీవితంలో దాన్ని వ్యక్తం చేసి, వాస్తవీకరించడం — దీనినే మనం కర్మయోగం అంటున్నాం. యోగం మానవ జీవన పరమార్థం అని నిరూపించడం కోసమే నేడు భారతదేశం మళ్ళీ పైకి లేస్తోంది. యోగం చేతనే ఆమె శక్తిని పొంది స్వేచ్ఛని, సమైక్యతని, వైభవాన్ని సాధిస్తుంది. యోగం చేతనే ఆమె ఆ శక్తిని నిలుపుకుని, భద్రపరచుకుంటుంది. మనం ఆకాంక్షిస్తున్నది ఒక ఆధ్యాత్మిక విప్లవం; భౌతిక విప్లవం దానికి ప్రతిబింబం మాత్రమే, ప్రతిచర్య మాత్రమే.

CWSA 8:24-25

మనం స్వీకరించి అనుసరించే జాతీయతావాదంలోని సారాంశం ఇది — మానవజాతి కోసం మనం భారతదేశాన్ని పునర్నిర్మించాలని కోరుకుంటున్నాం. మానవాళికి మనం ఇచ్చే సందేశం ఇది — "ఈ పార్థివ అస్తిత్వంలో నుండి మరింత ఉన్నతమైన, లోతైన, విశాలమైన జీవనంలోకి ప్రవేశించడానికి మానవాళి ఉద్యుక్తమవుతోంది. ఆ దిశలో పురోగమించడం కోసం ఓ పెద్ద అడుగు వేయాల్సిన సమయం వచ్చింది. మానవాళిని కలవరపెట్టే సమస్యలని పరిష్కరించాలంటే అందుకు ముందు ఆంతరసామ్రాజ్యాన్ని జయించాలి. ప్రకృతి శక్తులని జయించి వాటిని మన సుఖం కోసం, వైభోగం కోసం వాడుకుంటే సరిపోదు. మేధాశక్తిని, ఆత్మశక్తిని జయించాలి. కేవలం బహిరంగంలోనే కాక, అంతరంగంలో కూడా స్వేచ్ఛను సాధించాలి. అంతర్లోకం నుండి బయల్దేరి బాహ్యప్రకృతిని వశం చేసుకోవాలి. ఆ మహత్కార్యం సాధ్యం కావాలంటే స్వేచ్ఛ, వైభవం అవసరం. కాబట్టి ఆమె తన భవిష్య స్వేచ్ఛ, వైభవాలని తిరిగి కైవసం చేసుకుంటోంది. భారతదేశం ఆ ఫలితాలని సాధించగలిగితే అది యావత్ మానవాళికి (ఇందులో ఇంగ్లండ్ ని వినాయించడం లేదు) శ్రేయస్సును అందిస్తుంది."

మనం మన దేశాన్ని ఉద్దేశించి ఇలా అంటున్నాం — "మననం మనంగా ఉండాలిగాని యూరప్‌లా ఉండరాదు అన్నది భగవత్ సంకల్పం. మనం మన స్వధర్మం సహాయంతో మన జీవన వైభవాన్ని పొందాలి గాని పరధర్మం సహాయంతో కాదు. మనలోనే దాగిన జీవశక్తి సంపదలను శోధించి, సాధించాలి.

మన గతాన్ని అర్థం చేసుకుని మన భవిష్యత్ ప్రయోజనాల కోసం దాన్ని తిరిగి సాధించాలి. మన అంతరంగాన్ని ముందు తెలుసుకుని, భారతదేశ సనాతన ధర్మమార్గంలో సమస్తాన్ని సంస్కరించాలి. మన మతం, మన సమాజం, మన తత్వం, రాజకీయం, సాహిత్యం, కళ, తత్వం, విజ్ఞానం, చింతన, గతంలోనే కాక వర్తమానంలో కూడా మనదైన ప్రతీ అంశాన్ని స్వీకరించి దాని సారాన్ని అధ్యయనం చెయ్యడం 'కర్మయోగి' లక్ష్యం. ఆ అవగాహన కలిగినప్పుడే మనం మన దేశాన్ని ఉద్దేశించి 'ఇదీ మన ధర్మం' అని ప్రకటించగలం. పూర్తిగా భారతీయ చింతన, జ్ఞానం నేపథ్యం నుండి ఐరోపా నాగరికతను పరిశీలిస్తూ, పాశ్చాత్యపు గాఢ ప్రభావాన్ని

వదలించుకోవాలి. పాశ్చాత్యంనుండి స్వీకరించేదాన్ని భారతీయులుగానే స్వీకరిస్తాము.

ఒకసారి అలా అర్థం చేసుకున్న ధర్మాన్ని కేవలం బోధించడమే కాక దాన్ని జీవిస్తాము. వ్యక్తిగత కర్మలలో, సామాజిక జీవనంలో, రాజకీయ ప్రయాసలో దాన్ని ఆచరిస్తాము."

CWSA 6:26-27

ఆర్యధర్మాన్ని తిరిగి సాధిద్ధాం

భారతదేశ కార్యం కోసం, విశ్వకార్యం కోసం, దైవకార్యం కోసం మేలుకుని శ్రమిస్తున్న వ్యక్తులకి, ముఖ్యంగా యువతకి మేము ఇస్తున్న సందేశం ఇది — "ఐరోపా భావనల పట్టు మీ మనసుల మీద బలంగా ఉంటే, జీవితాన్ని కేవలం పార్థివ దృష్టితో చూడడానికి మీరు అలవాటుపడితే, ఈ ఆదర్శాలని మీరు అర్థం చేసుకోలేరు. వాటిని కర్మలలో, జీవితంలో వ్యక్తం చెయ్యలేరు. భౌతికంగా మీరు అసలేమీ కారు. ఆధ్యాత్మికంగా అంతా మీరే. దేనినైనా విశ్వసించి, ఎంతకైనా తెగించి, ఎంత త్యాగం అయినా చేయగలిగేది ఒక్క భారతీయుడే. కాబట్టి మీరు ముందుగా భారతీయులు కావాలి."

"మీ పిత్రార్జితాన్ని తిరిగి సాధించండి. వేదాంతాన్ని, గీతను, యోగాన్ని తిరిగి సాధించండి. వాటిని కేవలం మేధస్సులోనే, భావావేశాలలోనే కాదు, మీ జీవితాలలో తిరిగి సాధించండి. ఆ తత్వాన్ని జీవించగలిగితే మీరు గొప్పవారు అవుతారు, శక్తిమంతు లవుతారు, ఘను లవుతారు, అజేయు లవుతారు, అభయు లవుతారు. జీవితంగాని, మృత్యువుగాని మిమ్మల్ని ఇక భయపెట్టదు.

అవరోధం, అసాధ్యం అనే పదాలు మీ శబ్దకోశంనుండి తొలగిపోతాయి. శాశ్వతమైన శక్తి ఆత్మకి సంబంధించినది. బాహ్య సామ్రాజ్యాన్ని స్థాపించాలంటే ముందు అంతరంగంలో స్వరాజ్యాన్ని సాధించాలి., సామ్రాజ్యాన్ని జయించాలి. ఆమెను నమ్మండి, ఆమెను సేవించండి. ఆమె సంకల్పంలో మీ సంకల్పం విలీనం కానివ్వండి. దేశ మరింత ఘనమైన అహంలో మీ అహంకారం కరిగిపోనివ్వండి. అన్యత్వ భావనతో కూడుకున్న మీ స్వార్థం మానవసేవలో తరించనివ్వండి. మీలోనే ఉన్న సమస్త శక్తిమూలాన్ని తిరిగి సాధిస్తే ఇక తక్కినవన్నీ మీకు సమకూరుతాయి. సామాజిక

స్థిరత, మేధోరంగంలో ప్రతీతి, మానవచింతనలో దక్షత, ప్రపంచాధిపత్యం మీ వశం అవుతాయి."

CWSA 8:27-28 *అనువాదం: డా. వి. శ్రీనివాస చక్రవర్తి*

'ధర్మ' పత్రికలోని రచనలు

క్షాత్రతేజం అవసరం

జాతీయ మహత్వం కేవలం క్షత్రియబలం పైనే స్థాపించబడదు. సమాజంలోని చతుర్వర్ణాల చతుర్విధ శక్తి సామర్థ్యమే జాతి గొప్పతనానికి పునాది. బ్రాహ్మణ సాత్వికబలమే తన అమృత జ్ఞానమాధుర్యం, వినమ్రత, పరోపకార భావనతో క్షత్రియుని రాజసికబలాన్ని సజీవంగా ఉంచుతుంది. క్షత్రియుని బలం బ్రాహ్మణశక్తికి రక్షణగా ఉంటుంది. తామసిక ప్రవృత్తుల దుష్ప్రభావానికి లోనైన క్షాత్రబలం బ్రాహ్మణతేజాన్ని నిర్వీర్యం చేస్తుంది. శూద్రుని నిమ్నగుణాలను అవమానపరుస్తుంది. క్షత్రియుడు లేని దేశంలో బ్రాహ్మణుడు ఉండరాదని ఆజ్ఞాపించబడి వుంది క్షత్రియజాతి అంతరించిపోతుంటే క్షత్రియుణ్ణి సృష్టించడం బ్రాహ్మణుని ప్రథమ కర్తవ్యం. బ్రాహ్మణశక్తిని లేకుండా చేసే క్షత్రియ పరాక్రమం హింసాత్మక, అనియంత్రిత భీకర రాక్షసత్వంగా మరలుతుంది. అది మొదట ఇతరుల శ్రేయస్సును భగ్నం చేస్తుంది. చివరికి తనకు తానే నశించిపోతుంది. రోమన్ కవి సరిగ్గా చెప్పాడు — బలిష్టులు వాళ్ళలోని మితిమీరిన స్వీయబలంతోనే పతనమౌతారు. పూర్తిగా నశించి పోతారు. సత్త్వగుణం రజస్సును సృష్టించాలి. రజస్సు సత్వాన్ని రక్షించాలి. సాత్విక కర్మల్లో నిమగ్న మవ్వాలి. అప్పుడది వ్యక్తి శ్రేయస్సును, దేశ శ్రేయస్సును, సాధ్య మొనరిస్తుంది. ఒకవేళ సత్త్వం రజస్సును మ్రింగివేసినా, రజస్సు సత్త్వాన్ని నిగరించినా విజయశీలమైన లక్షణం దానంతట అదే పైకి ఉబికిన తమస్సు చేత ఓటమి పాలౌతుంది. అక్కడ తామసిక రాజ్యమై పోతుంది. బ్రాహ్మణుడు రాజుగా ఉండలేడు. క్షత్రియుడు లేకుండాపోతే శూద్రుడు శాసకుడౌతాడు. బ్రాహ్మణుడు తామసికుడౌతూ, ధనాశతో జ్ఞానాన్ని వక్రీకరించి శూద్రునికి సేవ చేస్తాడు. ఆధ్యాత్మికత నిష్క్రియత్వాన్ని ప్రోత్సహిస్తూ దానంతటదే కాంతి విహీనమైపోయి, సమ్యక్ శాసనం నుండి తప్పిపోయి పతనానికి సందర్భ మవుతుంది. క్షత్రియుడు లేని

నేతృత్వ దేశంగా మారుతుంది. శూద్రుని యేలిక నిర్నిరోధ మౌతుంది. భారతదేశంలో కొనసాగుతున్న పరిస్థితి యిదే.

దేశభక్తి, జాతీయవాదం

దేశభక్తి, జాతీయ చైతన్యం అన్నవి రెండు భిన్న లక్షణాలు. దేశభక్తుడు మాతృభూమి సేవలో పరవశించిపోతాడు. ఆమెనే సర్వత్రా గ్రహిస్తాడు. ఆమెనే దేవతగా చూస్తాడు. అతడు నిర్వహించే కార్యాన్నంతా, ఆమెకే సమర్పిస్తూ, దేశశ్రేయస్సుకి త్యాగంగా చేస్తాడు. తన స్వప్రయోజనాన్ని దేశప్రయోజనంలో మిళితం చేస్తాడు. 18 వ శతాబ్దానికి చెందిన ఆంగ్లేయులు ఈ రకమైన భావంతో లేరు. అసలీ భావం ఎన్నడూ ఏ పాశ్చాత్య భౌతికవాద లేక దేశహృదయంలోనూ శాశ్వతంగా ఉండి వుండలేదు. ఆంగ్లేయులు వాళ్ళ దేశం బాగు కోసమని భారతదేశానికి రాలేదు. వ్యాపారం చేయడం కోసం, ధనం సంపాదించడం కోసం వచ్చారు. వాళ్ళు దేశం మీద ప్రేమతో భారత్ ని గెలవడం లేదా కొల్లగొట్టడం చేయలేదు. కేవలం వాళ్ళ స్వప్రయోజనం కొరకే ఈ దేశాన్ని ఆక్రమించారు. ఏది ఏమైనా దేశభక్తులు కాకుండానే జాతీయ భావాన్ని కల్గి వున్నారు వాళ్ళు. వాళ్ళల్లోని దర్పం ఇది: "మన దేశమే ఉత్తమమైనది. మన రీతిరివాజులు, మతం, వ్యక్తిత్వం, మన నైతికత, బలం, ధైర్యం, మన తెలివితేటలు, మన దేశ కార్యోద్దేశాలు అసమానంగా పరిపూర్ణమైనవి, ఇతరులు పొందరానివి." ఉండవలసిన విశ్వాసం — "దేశానికి ఏది మంచియో నాకు అదే మంచి, నా సహవాసుల సంపన్నత్వమే నా సంపన్నత్వం. నా దేశవైభవమే నా వైభవం. నా వ్యక్తిగత లాభాలను చూచుకోవడానికి బదులు, అదే సమయంలో నా దేశప్రయోజనానికై నేను ముందుంటాను; దేశమాత గౌరవం, వైభవం, సంపన్నత్వం కోసం పోరాడే ప్రతి దేశవాసి కర్తవ్యం. అవసరమైతే, ధైర్యంగా ఆ యుద్ధంలో చనిపోవడం ఒక ధీర నాయకుని మతం." ఈ కర్తవ్య భావన జాతీయ చైతన్యానికి ప్రధాన లక్షణంగా కనిపిస్తుంది. దేశభక్తి స్వభావరీత్యా సాత్త్వికమైనది. జాతీయ చైతన్యం రాజసికమైనది. ఎవరు తన అహాన్ని దేశం అహంలో లయం చేయగలడో అతడే ఆదర్శవంతమైన దేశభక్తుడు. ఎవరైతే తన అహాన్ని తాకనీయకుండా చూచుకొంటూ దేశస్వాభిమానాన్ని అతిశయింప జేయగలడో, జాతీయ భావపరంగా సచేతనుడైన వ్యక్తి. ఆ యుగానికి చెందిన భారతీయులు జాతీయ చేతనా లోపంతో

ఉన్నారు. అయితే వారు దేశశ్రేయస్సును లక్ష్యపెట్ట లేదని మేమనడం లేదు. వాళ్ళు స్వంత ప్రయోజనానికి దేశప్రయోజనానికి మధ్య యేదైనా తేడా వున్న సందర్భంలో ప్రాయః వాళ్ళ స్వప్రయోజనం కోసం దేశప్రయోజనానికి నీళ్ళు వదిలారు. మా అభిప్రాయం ప్రకారం వారిలో ఐక్యతా లోపం కంటే జాతీయచేతనా లోపమే పెద్ద విధిపూర్వకమైన లోపం. దేశంలో సర్వత్రా పూర్తిగా ఈ జాతీయ భావనా చైతన్యం వ్యాప్తి చెంది వుంటే విభజనతో బాధించబడుతున్న ఈ పుడమిలో ఐక్యత సాక్షాత్కరించబడేది.

బెంగాలీ రచనలు, పుటలు 218-19

జ్ఞానపు సాత్త్వికశక్తి క్షీణత

మరో వైపు భారతీయులు గొప్ప సాత్త్వికజాతిగా వున్నారు. ఈ సాత్త్వికబలం చేతనే జ్ఞానం, ధీరత్వాల్లో అసమానులుగా వుండి, వాళ్ళ మధ్య అనైక్యతలు వున్నప్పటికీ వెయ్యి సంవత్సరాలు విదేశీ దాడుల్ని ఎదుర్కొంటూ వాళ్ళని తరిమికొట్ట గల్గారు. అప్పుడే రజోగుణం పెరుగుతూ, సత్వగుణం క్షీణించింది. మహమ్మదీయుల రాకతో దేశవ్యాప్తంగా విలసిల్లి వున్న జ్ఞానం సంకోచించడం మొదలిపెట్టింది. అప్పటికే రాజసిక స్వభావులైన రాజపుత్రులు భారత సింహాసనాన్ని అధిష్ఠించి వున్నారు. ఉత్తర భారతదేశం యుద్ధాలు, అంతర్యుద్ధాల గుప్పెట్లో వుంది. బౌద్ధమత క్షీణత కారణంగా బెంగాలు తమస్సులోకి జారిపోయింది. ఆధ్యాత్మికత దక్షిణ భారతాన్ని ఆశ్రయించింది. సాత్విక తేజ అనుగ్రహంతో దక్షిణ భారతదేశం తన స్వేచ్ఛను దీర్ఘకాల పర్యంతం నిలుపుకో గల్గింది. జిజ్ఞాస, జ్ఞానాభివృద్ధి నెమ్మదిగా పతన మవ్వసాగాయి. దానికి బదులుగా పాండిత్యం అధికాధికంగా ఆదరింపబడి. ఒక వెలుగు వెలిగింది. ఆధ్యాత్మిక జ్ఞానం యోగశక్తి వికాసం, ఆంతరిక సత్యానుభవాల స్థానంలో తామసిక, మతపరమైన ఆరాధన, ప్రాపంచిక ప్రయోజనాల కోసం రాజసికమైన పూజాపునస్కారాలు చోటు చేసుకొన్నాయి. మహోన్నతమైన చతురాశ్రమ, ధర్మాచరణ ఎప్పుడైతే కనుమరుగైపోయిందో జనులు బాహ్యమైన ఆచారాలు, తంతులు జరుపడానికి అధిక ప్రాధాన్యత నివ్వసాగారు. ఇట్లాంటి జాతీయధర్మ నాశనమే గ్రీకు, రోమ్, ఈజిప్టు, ఆసిరియాలను అంతం చేసింది. కానీ ప్రాచీన ధర్మాన్ని ఆశ్రయించి వున్న ఆర్యజాతి ఆ ప్రాచీన స్రోతస్సు నుండి అప్పుడప్పుడు

పెల్లుబికి వచ్చే స్వర్గీయ అమర పునర్జీవనదాయక స్రవంతిచేత కాపాడబడింది. శంకరుడు, రామానుజుడు, చైతన్యుడు, నానక్ , రామదాస్, తుకారామ్‌లు మరణాసన్న భారతదేశంపై ఆ దివ్యామృతం జల్లి ఆమెను పునర్జీవింప జేశారు. ఏమైనప్పటికీ రజస్సు, తమస్సుల ప్రవాహం ఎంతో బలమైనది కావడం వల్ల , దాని ఆకర్షణచే ఉత్తములు కూడా, నీచులుగా మారిపోయారు. శంకరాచార్యుడు ఇచ్చిన జ్ఞానంతో సామాన్యులు తమ తామసిక స్వభావాన్ని సమర్థించుకోవడం మొదలుపెట్టారు. చైతన్యుడు వెల్లడి చేసిన ప్రేమ భక్తి సంప్రదాయం మితిమీరిన తామసిక నిష్క్రియత్వానికి పై ఆచ్ఛాదనంగా మారిపోయింది. రామదాస్ ప్రబోధనలు విని వున్న మరాఠీలు తమ మహారాష్ట్రీయ ధర్మాన్ని మరిచిపోయారు. స్వార్థపూరిత అనుకరణలతో, ఆంతర వైషమ్యాలతో శివాజీ, బాజీరావులు నెలకొల్పిన రాజ్యాన్ని ఛిన్నాభిన్నం చేశారు. పద్ధెనిమిదవ శతాబ్దంలో ఈ ప్రవాహం దాని గరిష్ఠ స్థాయీ బలాన్ని పుంజుకుంది. మతం, సమాజం కొద్దిమంది ఆధునిక న్యాయప్రదాతలు ఆజ్ఞాపించిన సంకుచిత హద్దులకే పరిమిత మైపోయింది. బాహ్యమైన కర్మకాండలు, ఆచారాలతో కూడిన ఆడంబరాలు ధర్మంగా పిలువబడసాగాయి. దానితో ఆర్యజ్ఞానం అదృశ్యమౌతూ, ఆర్య వ్యక్తిత్వం నశించిపోయి ప్రాచీన ధర్మం ఈ సమాజాన్ని పరిత్యజించి, వనజీవనం సాగించే సన్యాసి, భక్తుని హృదయకుహరంలో ఆశ్రయం పొందింది.


అప్పుడే భారతదేశాన్ని నిబిడాంధకారమయ తమస్సు ఆవహించింది. ఒక బహిర్ముఖ మతం ముసుగు క్రింద రాజసిక అపరిమిత ఆ వేగం క్రూరంగా నికృష్టమైన స్వార్థప్రయోజనాలని అనుసరిస్తూ జాతిని, దేశాన్ని పతనానికి గురిచేసింది. దేశంలో శక్తి లేకపోవడం కాదు. ఆర్య ధర్మానికి, సాత్త్విక తేజానికి గ్రహణం పట్టడం వలన తనను తాను రక్షించుకోలేక తన స్వీయ నాశనాన్ని కొనితెచ్చుకొంది.

బెంగాలీ రచనలు పుటలు 221-22 శ్రీఅరవిందులు

అనువాదం: సి. హెచ్ . హర్షవర్ధన్ (9441519219)

దేశం, జాతీయవాదం

ఒక దేశమూ, ఒక దేశమాత ఉన్నప్పుడు — ఒకనాటికి ఐకమత్యం వెల్లివిరుస్తుంది. వివిధ జాతుల ఏకీకరణ వల్ల ఒక శక్తివంతమైన, అజేయమైన దేశం ఉదయిస్తుంది. మన మతపరమైన అభిప్రాయాలు వేరుగా ఉండవచ్చు. సమాజంలో కులాల మధ్య



రాజకీయపరమైన కార్యాన్ని చేపట్టడం, రాజకీయరంగంలోకి ప్రవేశించడం తమకు అసాధ్యమని, అది తమ ఆధ్యాత్మిక కార్యాన్ని త్యజించేలా చేస్తుందని శ్రీఅరవిందులు పలికారు.

ఆయన ఆధ్యాత్మిక సహాయం ఈ దేశానికి, దానిని ఆకాంక్షించిన ప్రతి ఒక్కరికి అందించబడుతుంది. ఈ సహాయాన్ని కొనసాగించడానికి అవసరమైతే దానిని అధికం చేయడానికి కూడా ఆయన సంసిద్ధంగా వున్నారు. శాశ్వతమైన ప్రభావం లేదా గరిష్ఠస్థాయిలో, విస్తృతమైన ప్రభావం కలుగజేసేందుకు వ్రాతపూర్వక సందేశాలు మాత్రమే సరిపోవని ఆయన నమ్మారు.

CWSA 35:27

శ్రీఅరవిందులు

అంతులేని విభేదాలు ఉండవచ్చు. ఐకమత్యం నెలకొని ఉందని లేదా ఐకమత్యం నెలకొంటుందనే ఆశ లేకపోయినప్పటికీ ఎవరికీ ఎటువంటి సందేహాలు అవసరం లేదు. దేశమంతటా నిండి నిబిడీకృతమైన శ్రీమాత అద్భుతమైన ఆకర్షణశక్తి వలన న్యాయబద్ధమైన విధానాల వలన లేదా ఘర్షణ ద్వారా, పరస్పర అవగాహన ద్వారా లేదా బలప్రయోగం ద్వారా లేదా శాంతియుత వాతావరణం ద్వారా సామరస్యం సిద్ధిస్తుంది. వర్గవాదం, వైషమ్యాలు దేశమాత పట్ల సహజమైన ఉమ్మడి ప్రేమ, ఆరాధనల వల్ల సౌభ్రాతృత్వ ఆవేగాల్లో కలిసిపోతాయి. వివిధ భాషలు ఉన్న దేశంలో ఒక సోదరుడు మరో సోదరుడుని అర్థం చేసుకోలేక పోతున్నాడు. ప్రతి ఒక్కరి మనోభావల పట్ల, సానుభూతిని వ్యక్తం చేయలేక పోతున్నాము. ఒక హృదయానికి మరో హృదయానికి మధ్య భారీ అడ్డుకట్ట లున్నాయి. వీటన్నింటిని మనం ఎంతో శ్రమించి అధిగమించాలి. అయినప్పటికీ ఎవరూ భయపడ నక్కరలేదు. ప్రతి ఒక్కరి మనస్సులో ఒకే దేశం, ఒకే జీవితమనే భావం ప్రవహిస్తుంది. అవసరమైన ఒత్తిడితో ఒక ఉమ్మడి భాష పరిఢవిల్లాలి. ప్రస్తుతం చలామణిలో ఉన్న భాషలలో ఒకదానిని అంగీకరించవచ్చు లేదా కొత్త భాషను రూపొందించవచ్చు. ఇహ ఈ మాత ఆలయంలో అందరూ అదే భాషను భాషిస్తారు. ఈ అడ్డంకులు, విభేదాలు ఏవీ శాశ్వతమైనవి కావు. శ్రీమాత ఆవశ్యకత, ఆమె యెడల ఆకర్షణ, ఆమెకై గల తీవ్ర ఆకాంక్ష, ఆందోళనకు గురి కాకూడదు. ఇవి అన్ని అవరోధాలను, విభేధాలను అధిగమించుతాయి. ఒకే తల్లి నుండి ఉద్భవించిన మన మందరం ఆమె ఒడిలోనే జీవిస్తాం. ఆమె పంచభూతాలలోనే కలిసి, కరిగిపోతాం. వెయ్యి అభిప్రాయ భేదాలు నిజంగా ఉన్నా ఆమె పిలుపుపై మన మందరము విభేదాలను విడిచి ఏకమైపోతాం. ఇదే ప్రకృతి నియమం. ఇదే ప్రతి చోటా చరిత్ర నేర్పుతున్న పాఠం. జాతీయవాదానికి దేశమే పునాది. విడదీయలేని అనుబంధం తనకుంటూ ఒక స్వంత దేశం ఉన్నప్పుడు, అక్కడ జాతీయభావన కూడా ఉండి తీరుతుంది. దేశం ఒక్కటి కానప్పుడు జాతి, మతం, భాష ఒకటే అయినా వాటి వలన ప్రయోజన మేమీ ఉండదు. ఒకానొక రోజు తప్పనిసరిగా ఒక ప్రత్యేకమైన జాతి ఏర్పడుతుంది. విడివిడిగా ఉన్న దేశాలు ఒకే కాడి క్రిందకు తేబడి ఒక గొప్ప జాతీయత వ్యక్తం కాగలదు. కానీ ఎలా ఒక గొప్ప జాతీయత వ్యక్తం కాగలదు? ఎప్పుడైతే సామ్రాజ్యం పతనమైయ్యిందో విడివిడి దేశాలు బయటకు దూకేస్తాయి. ఇటువంటి స్వాభావికమైన వైషమ్యం వల్లే

తరచుగా సామ్రాజ్యాలు విచ్ఛిన్నం అవుతాయి.
బెంగాలీ రచనలు పుట 224-25

ప్రాక్ పశ్చిమాలు

ప్రాక్ పశ్చిమాల ఏకీకరణే నేటి ధర్మం. ఈ ఏకీకరణ క్రమంలో పాశ్చాత్యాన్ని పునాదిగా లేదా ఆధారంగా భావిస్తే మనం తీవ్రమైన తప్పిదం చేసినట్లే అవుతుంది. తూర్పుభాగం వాస్తవానికి పునాది, కీలకమైన ఆధారం. బాహ్య ప్రపంచం, లోనిప్రపంచంపై ప్రతిష్టించబడి వుంటుంది. కాని తద్వ్యతిరేకంగా కాదు. అభిమానం, భావావేశం లేదా ఆంతరిక దృక్పథం (భావన) కార్యాచరణకి, శక్తికి మూల వనరులు. ప్రతీ ఒక్కరూ తమ ఆంతరిక దృక్పథానికి (భావనకు), ఆరాధనా భావానికి విశ్వాస పాత్రునిగా ఉండాలి. బలప్రయోగం, బాహ్యరూపాలు, కార్యాచరణ విధానాలను అనుసరించరాదు. పాశ్చాత్యులు ప్రజాస్వామ్య బాహ్యరూపాలు, విధానాలతోనే తీరిక లేకుండా ఉన్నారు. అయితే బాహ్యరూపం అనేది అంతర్గత దృక్పథాన్ని వ్యక్తపర్చేందుకు మాత్రమే ఉపయోగ పడుతుంది. ఈ దృక్పథమే ఆకృతిని తీర్చిదిద్దు తుంది. ఒక వ్యక్తిలోని శ్రద్ధాభావనే సాధనాలను లేదా ఉపకరణాన్ని సృష్టిస్తుంది. పాశ్చాత్యులు ఎంతగా బాహ్యరూపాలకి, ఉపకరణాలకి బద్ధులై పోయారంటే వాళ్ళ బాహ్య అభివ్యక్తీకరణల్లో ఆంతరిక దృక్పథం, శ్రద్ధాభావన కొరవడి పోతున్నదనే వాస్తవాన్ని గమనించ లేకపోతున్నారు. ప్రస్తుతం ప్రాచ్యదేశాలలో ఆంతరిక దృక్పథం ప్రజాస్వామ్యం పట్ల ఆదరణ వేగంగా స్పష్టమవుతూ, బాహ్యసాధనాలను సృష్టించు కొంటూ తన బాహ్యరూపాలను నిర్మించుకొంటుంది. అదే సమయంలో పశ్చిమ దేశాల్లో ఈ భావన మందగించి, గౌరవమర్యాదలు క్షీణిస్తున్నాయి. తూర్పుదేశాలు వెలుగు వైపు పయనిస్తూ తొలిసంధ్య వైపు దృష్టి సారిస్తున్నాయి — పశ్చిమదేశాలు తిరోగమిస్తూ చీకటి వైపుకు మళ్ళుతున్నాయి.
బెంగాలీ రచనలు, పుట 256

ఫిబ్రవరి 1910 సం.లో ఆయన చంద్రనాగూర్‌లో అజ్ఞాతవాసంలోకి వెళ్ళారు. ఏప్రిల్ నెల ప్రారంభంలో ఫ్రెంచిపాలిత భారతదేశంలోని పాండిచ్చేరి చేరుకొన్నారు. ఈ సమయంలోనే 'కర్మయోగిన్' పత్రికలో తమ సంతకమున్న వ్యాసంపై మూడవ విచారణ ప్రారంభమైంది. ఆయన లేని తరుణంలో పత్రిక ముద్రణకర్తను దోషిగా నిర్ణయించినప్పటికీ కలకత్తా హైకోర్టులో అప్పీలు చేసినప్పుడు నేరనిర్ణయం రద్దు చేయబడింది. వరుసగా మూడవసారి కూడా వారిపై విచారణ విఫలమైంది. మరింత అనుకూలమైన సమయంలో రాజకీయ రంగంలోకి మరలా ప్రవేశించవచ్చు అనే తలంపుతో శ్రీఅరవిందులు బెంగాలు విడిచిపెట్టారు. కాని అతి త్వరలోనే ఆయన చేపట్టిన ఆ ఆధ్యాత్మిక కార్య మహత్వం కనిపించసాదింది. దాని కోసం తమ అన్ని శక్తులను ప్రత్యేకంగా కేంద్రీకరించవలసిన అవసరాన్ని ఆయన గ్రహించారు. చివరకు అన్ని రాజకీయ సంబంధాలను త్రెంచుకున్నారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టవలసిందిగా పలుమార్లు అభ్యర్థనలు వచ్చినా వాటిని తిరస్కరిస్తూ శాశ్వతంగా రాజకీయాలనుండి తప్పుకొన్నారు. 1910 నుండి ప్రస్తుత ఘడియ వరకూ తమ ఆధ్యాత్మిక కార్యానికి, తమ సాధనలకు మాత్రమే పూర్తిగా సమర్పిత మయ్యారు.

CWSA 36:9 — *శ్రీఅరవిందులు*

అనువాదం: హోత ఈశ్వరకృష్ణ (8919515393)

అఖిల

అఖిల భారత పత్రిక — సెప్టెంబరు 2019



భారతమాత

భారతమాత

విషయసూచిక

సంపాదకీయం:

భారతమాత

తన జాతీయ వ్యక్తిత్వాన్వేషణలో, ఒక జాతి, భారతదేశంలో మేలుకొంటోంది. మనం నివసిస్తున్న యీ దేశం యేమిటి, ఆమె దేహాన్ని యెవరి మట్టి రూపొందించింది, మన అంతరాత్మలను యెవరు మేలుకొలిపారు? కొంతమంది నమ్ముతున్నట్లు ఆమె కేవలం మరొక భూభాగమా లేక ఆమె ఒక సజీవ, సచేతన రూపమా, పుట్టుట, పెరుగుట, క్షీణించుట మరల పుట్టుట అనే పునరావృత్తుల ద్వారా సాగిపోయే ఒక అంతరాత్మయా? ఆమెకు మన సేవ లందించి ఆమె కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందేటట్లు యెలా సహాయపడగలం? మన ముందు యేదైనా దారి వున్నదా, లేక సమస్తాన్నీ కాల సుదీర్ఘ ప్రక్రియకే వదలివేద్దామా? అనేక లోపాలున్నప్పటికీ, యే జాతి కూడా యివ్వలేని యేదో చాలా ప్రత్యేకమైనదానిని మానవాళి కివ్వగలిగిన యీ అద్భుత దేశాన్ని ప్రేమించేవారి నందరినీ వేధిస్తున్న ప్రశ్నలలో యివి కొన్ని మాత్రమే. శ్రీఅరవిందులు, శ్రీమాత, భారతమాతను యెలా దర్శించి మనకు వెల్లడించారో, ఆ దర్శనాన్ని మీ ముందుంచడానికి యీ సంచికను అంకితం చేసాం.

అనువాదం: కె.వి. రావు (9849929254)



మన మంతా ఒకే తల్లి పిల్లలం, స్వదేశీయులం. ఇదిగో ఈ భావానుభూతి ఒక రకమైన భ్రాతృప్రేమకు పునాది వేయగలదు. ఇంకా యిది రాజకీయ ఏకత్వానికి ఆధారమవ్వగలదు. కానీ సామాజిక ఏకత్వమన్నది. ఈ పద్ధతిలో సాధించబడదు. మన మింకా లోతుకు పోవాలి. మన దేశీయు లందరి దేశమాతను ఆరాధించే నిమిత్తం మనకు జన్మ నిచ్చిన తల్లుల్ని మాత్రమే ఆరాధించే స్థాయిని దాటి పోవాల్సి వుంది. ఇదే పద్ధతిలో దేశమాతను మించిపోయి విశ్వమాతను సాక్షాత్కారింప చేసుకోవాలి. సంపూర్ణ శక్తిని చేరు నిమిత్తం పాక్షిక శక్తిని అధిగమించాలి. భారతమాతను ఆరాధించడంలో మనకు జన్మ నిచ్చిన తల్లిని మించిపోయినప్పటికి ఆమెను మనం మరిచిపోవడం లేదు. అదే విశ్వమాతను ఆరాధించే సందర్భంలో మన భారతమాతను అధిగమించిపోతాం కానీ ఆమెను మరిచిపోము. ఆమె కూడా కాళికయే, ఆమె కూడా మాతయే.

CWSA 9:235 — శ్రీఅరవిందులు

తల్లి భారతి

ఒక దేశపు మహాకార్య మన్నది మానసిక స్థాయిలో బాహ్యచేతనతో కూడిన అజ్ఞాన, అహంకారపూరిత ప్రాధాన్యతలతో నిర్ణయించబడేది కాదు. ఈ వ్యవహారంలో వివిధ జాతుల మధ్య ఉండే సంఘర్షణా క్షేత్రం ఒకచోటు నుండి మరోచోటుకి మారుతుంది. కానీ ఘర్షణ మాత్రం కొనసాగుతూనే ఉంటుంది. బహుశా మరింత గొప్ప శక్తితో విజృంభించవచ్చు. ప్రతివ్యక్తిలో నెలకొని వున్న చైత్యపురుషుడు అతని నిజ ఆత్మ. అది అతని విధిని న్యూనాధికంగా బహిరంగంగాశాసించునట్లే, ప్రతి జాతికి దాని యధార్థ అస్తిత్వమైన ఒక చైత్యపురుషుడుంటాడు. అది తెరవెనుక నుండి దాని భవిష్యత్తును తీర్చి దిద్దుతుంటాడు. అదే దేశాంతరాత్మ, జాతీయప్రజ్ఞ , దేశప్రజలలోని శక్తి, జాతీయ అభీప్సకు కేంద్రబిందువు. దేశ జీవనంలోని సకల, ఉదార, సుందర, ఉన్నత ఘనత్వానికి ఉద్గమ స్రోతస్సు. నిజమైన దేశభక్తులు దాని సన్నిధిని స్పర్శవేద్యమైన నిజతత్వంగా అనుభూతి చెందుతారు. భారతదేశంలో ఇది చాలా మటుకు ఒక దివ్యవ్యక్తిత్వంగా తీర్చిదిద్ద బడింది. ఎవరు తమదేశాన్ని నిజంగా ప్రేమిస్తున్నారో వారంతా ఆమెను తల్లి భారతి (భారతమాత) గా పిలుస్తూ, వారిదేశ శ్రేయస్సు కోసం ఆమెకు తమ నిత్య ప్రార్థనలు నివేదిస్తారు. ఆమె దానికి ప్రతీకాత్మ కంగా, దేశ అసలు ఆదర్శాన్ని మూర్తీభవింపజేసి, ప్రపంచంలో తన నిజజీవిత కార్యాన్ని నెరవేర్చుతుంది. భారతదేశంలోని చింతనా శీలమైన శ్రేష్టవర్గం కూడా ఆమెను విశ్వమాతలోని ఒక రూపంగా గుర్తిస్తుంది. దుర్గాస్తోత్రంలోని ఒక అంశం యిలా వివరిస్తుంది. అన్ని దేశాల్లో తమ జాతీయాత్మ పట్ల ఒకే గౌరవాన్ని చూడ నిష్టపడాలి. ఆ దేశపు అత్యున్నత ఆదర్శాన్ని మూర్తీభవింపజేయడానికి తగు ఉపకర ణాలు కావాలనే ఆకాంక్షను, తమ జాతీయాత్మతో తమకు తాముగా ప్రతి ప్రజ ఒక్కటి అవ్వగల్గే ఆత్మ పరిపూర్ణత్వానికి, అభివృద్ధికై తీవ్ర భావావేశాన్ని కల్గివుంటే ఆ దేశ నిజ స్వభావాన్ని, పాత్రను కనుగొనగల్గుతారు. అది ప్రతి ఒక్కరిని చారిత్రక ఘటనలవేటినీ లక్ష్యపెట్టని ఒక సజీవ, అమృత జీవనునిగా తయారుచేస్తుంది.

CWM12: 44

దుర్గాస్తోత్రం

జననీ దుర్గా! సింహవాహినీ! సర్వశక్తి ప్రదాయనీ, అమ్మా! శివప్రియా! నీ శక్తి అంశాలుగా జన్మించిన భారతీయ యువజనులం, నీ మందిరాన ఆశీనులమయ్యాం. వినుమా తల్లీ! భూమి పైకి దిగిరా..... ఈ భారతపుడమిన నిన్ను నీవు అవతరింపజేసుకో.....

ఓ దుర్గమ్మతల్లీ! యుగయుగాలనుండీ, జన్మజన్మలుగా మేము నీ మానవ శరీరం ధరిస్తున్నాం. నీకార్యాన్ని నెరవేర్చి ఆనంద ధామానికి తిరిగి పోతున్నాం. మళ్ళీ ఇప్పుడు జన్మించాం. నీ కార్యానికి అర్పించుకున్నాం. ఆలకించు. ఓ తల్లీ! ఈ పృథ్విపై ఆవిర్భవించు. మాకు చేయూత నివ్వు.

జననీ దుర్గా! సింహారూఢా! త్రిశూల ధారిణీ! సుందర దేహ కవచ ధారిణీ అమ్మా! విజయ ప్రదాయినీ, భారతావని వేచివున్నది ఉత్సుకతతో, నీ దయామయ మూర్తిని వీక్షించేందుకు వినుమాతా! ఈ భూమిపైకి దిగిరా.... ఈ భారత పుడమిన రూపు దాల్చు.

జననీ దుర్గా! శక్తి ప్రేమ జ్ఞాన ప్రదాయినీ! శక్తి స్వరూపిణీ! భయంకరీ, సౌమ్యా, రౌద్ర రూపిణీ అమ్మా! జీవనపోరాటంలో, భారత సంగ్రామంలో నీచే నియమించబడిన యోధులం మేం, జననీ! మా హృదయాలకు, మా మనస్సులకు అసురబలాన్ని, ఊర్జాన్ని ప్రసాదించు. మా ఆత్మకి, బుద్ధికి, దేవతల జ్ఞాన సౌశీల్యాలను కలిగించు.

ఓ మాతా! దుర్గా! ప్రపంచంలోనే శ్రేష్టమైన జాతి భారతజాతి. అదిప్పుడు అంధ కారంలో పడి కూరుకుపోయింది. అమ్మా! నీవు తూర్పున వలయరేఖపై ఉదయించు. నీ దివ్యాంగ ఉషస్సుతో తిమిరాన్ని చెదరగొట్టు. నీ ప్రతిభను విస్తరింపజేయి.అమ్మా! ఈ చీకటిని అంతం చేయి.

అమ్మా! దుర్గా! మేమంతా నీ బిడ్డలం, నీ అనుగ్రహ ప్రభావంతో మహత్కార్యానికి, మహదాదర్శానికి అర్హుల మవ్వాలి. అమ్మా! మాలోని అల్పత్వాన్ని నశింపచేయి.

స్వార్థాన్ని నిర్మూలించు. భయాన్ని నశింపచేయి. మాతా!దుర్గా! కాళికా! కపాలాస్థిమాలే, దిగంబరీ, ఖడ్గధారిణీ, దేవీ! అసుర వినాశినీ! నీ క్రూర నినాదాలతో మా లోపలి శత్రువుల్ని సంహరించు. ఒక్కడు కూడా మిగిలి ఉండకూడదు. మేమంతా పవిత్రులం, కళంకరహితులం కావాలి. ఇదే నీకు చేసే మా ప్రార్థన. ఓ తల్లీ! అవ తరించు.

అమ్మా! దుర్గా! ఈ భారతదేశం స్వార్థంతో, భయంతో, నీచత్వంతో దిగజారిపోయింది. ఈ తరుణంలో మమ్మల్ని ఉన్నతులుగా, మా ప్రయత్నాలను గొప్పవిగా, మా హృదయాలను విశాలంగా చేయి. నీ సంకల్పాన్ని నెరవేర్చేందుకై నిజ కార్యోన్ముఖ లుగా మమ్మల్ని తయారుచేయి. ఇహ మేం అల్పమైనదానిని, బలహీనమైన దానిని వాంఛించకూడదు. భయగ్రస్తులం, నిశ్చేష్టులం, సోమరులం కాకూడదు.

జననీ దుర్గా! యోగశక్తిని విస్తరింపజేయి. మేమంతా నీ ఆర్యపుత్రులం. మాలో కనుమరుగైన విద్యాసంపత్తిని, శీలాన్ని, మేధోశక్తిని, శ్రద్ధాభక్తిని, తపస్సును, బ్రహ్మ చర్యాన్ని, సత్యజ్ఞానాన్ని మళ్ళీ పెంపొందింప జేసి, తద్వారా సమస్త లోకంలో విస్తరింపజేయి. ఈ మానవ జాతికి తోడ్పడేందుకు అవతరించు.దుర్గతి నాశినీ జగ దంబా! అవతరించు.

మాతా దుర్గా! మాలోవున్న శత్రువుల్ని ముందు వధించు. ఆపై బయట అడ్డు తగిలే అవరోధాలను నివారించు.ఈ దేశపు పవిత్ర వనాల్లో, సారవంత భూ క్షేత్రాల్లో, గగన సహచర పర్వత సానువుల్లో, పునీత జలనదీ తీరాల్లో వసించు. ఈ శక్తివంతమైన భారతజాతి ప్రేమలో, ఐక్యతలో, సత్యంలో, బలంలో శిల్పసాహిత్యాలలో, జ్ఞాన పరాక్రమాల్లో ఎప్పటికీ శ్రేష్ఠమైనదిగా విలసిల్లు గాక! ఇదే నీ పాదాలచెంత మేము అర్పించు ప్రార్థన. జననీ! నీ వవతరించు!

జననీ దుర్గా! నీ యోగబలంతో మా శరీరాల్లోకి ప్రవేశించు. మేమంతా నీ ఉపకరణాలమై దుష్టత్వాన్ని అంతం చేసే నీ చేతి ఖడ్గమవుతాం. అజ్ఞాన చీకటిని చెదరగొట్టే నీ ప్రకాశమయ దీపాలమౌతాం. అమ్మా! ఈ నీ యువసంతతి ఆర్తి తీర్చు సంచాలకివై

ఈ నీ ఉపకరణాలను నడుపు. కత్తిని చేతబట్టి చెడునంతటినీ తుడిచి పెట్టు. జ్వాలామయ దీపికను ధరించి జ్ఞానకాంతులను ప్రసరింపజేయి తల్లీ! అవతరించు.

మాతా దుర్గా! మేము గనుక నిన్ను ప్రసన్నం చేసుకొంటే ఇహ ఎప్పటికీ నిన్ను విడిచిపెట్టము. ప్రేమ భక్తి శ్రద్ధలనే బంధాలతో, బంధించివేస్తాము. రా తల్లీ! మా మనః ప్రాణ శరీరాల్లో అవతరించు. రా.... ఓ వీరమార్గ ప్రదర్శినీ! ఇహ నిన్ను మేం వదిలిపెట్టం. మా జీవితమంతా అవిచ్ఛిన్నమైన దుర్గపూజ అగుగాక! మా చేతలు, చర్యలూ, నిరంతరం ప్రేమాస్పదమైన, శక్తిమయమైన మాతృసేవయగు గాక! ఇదే మా ప్రార్థన ఓ జననీ! ఈ పూర్ణ భారతావనిలో అవతరించు!

CWSA 9: 3-5

నీ అల్ప అహంకార వ్యక్తిత్వం నుండీ పైకి ఎదుగు. మన భారతమాతకు యోగ్యుడైన

భారతమాతకు అభ్యర్థన

ఆగస్టు 15, 1947

ఓ మా తల్లీ! ఓ భారతీయాత్మా, ఘోర నిరాశయమైన చీకటి దుర్దినాల్లోనూ, నీవు నీ బిడ్డలను వదిలిపెట్టలేదు. నీ స్వరాన్ని పెడచెవిన పెట్టి, నిన్ను కాదని ఇతర ప్రభువుల్ని సేవించినా నీవు వారిని నిర్లక్ష్యం చేయలేదు. వారిప్పుడు మేల్కొన్నారు. ఈ నీ విముక్త ప్రభావంతో నీ మోము వెలుగు లీనుతుంది. ఈ గొప్ప తరుణంలో మేము నీకు వందనం చేస్తున్నాం. మమ్మల్ని నడిపించు. మా ముందు స్వరాజ్య క్షితిజం తెరుచుకొంటుంది. అంతేకాదు. అసలు ఘన క్షితిజం, దేశాలఐక్యతతో నీ అసలు జీవన క్షితిజం మా ముంగిట విప్పారుతుంది. మాకు మార్గదర్శకత్వం వహించు. తద్వారా మేము సదా గొప్ప ఆదర్శాల వైపు ఉంటాం. ఈ జనులకు నీ నిజ ముఖారవిందాన్ని చూపించు. ఆత్మిక మార్గాలలో నాయకురాలిగా, సర్వజనావళికి హితైషిణిగా, సహాయకురాలిగా ఉండు.

బిడ్డగా తయారవ్వు. నీ కర్తవ్యకర్మలను యథార్థంగా ఋజువర్తనంతో నెరవేర్చు. దైవానుగ్రహంపై అచంచల విశ్వాసాన్ని ఉంచి ఎల్లప్పుడూ ఉల్లాసంగా పూర్తి నమ్మకంతో ఉండు.

CWM 13: 352, 358 అనువాదం: సి. హెచ్. హర్షవర్ధన్ (9441519210)

భవిష్యత్తుకు కీలకాలు

స్త్రీత్వాన్ని గౌరవించు

యథార్థానికి ఆ పరమోత్కృష్ట దివ్యజననికి, విశ్వ సృష్టికర్త్రిణికి, సర్వ శత్రువిజేతకు, సమస్త దేవతలకు, సమస్త లోకాల జననికి, సకల వరాలను ప్రసాదించే తల్లికి అత్యంత తీవ్రమైన భక్తినీ, అత్యంత సంపూర్ణంగా ఆరాధననూ భారతదేశంలోనే కదా మనం చూడగలిగేది? ఆమెను ప్రకృతి, మాయ, భ్రాంతికి లోనుచేసేదిగా, ప్రతి పతనానికి, దైన్యానికి కారణంగా, దైవంనుంచి వంచనతో, భ్రష్టపరచి, ప్రలోభపెట్టి దూరంగా తీసుకుపోయేదిగా అత్యంత తీవ్రంగా గర్హించడం, స్త్రీత్వాన్ని అత్యంత దారుణంగా అవమానించడం మనకు కనపడేది ఈ భారతదేశంలోనే కదా!

మొత్తం భారతదేశ జీవితమంతా ఇటువంటి వైరుధ్యాలతో దట్టించబడి ఉంది. దాని మూలంగా, ఆమె మనస్సు, హృదయం రెండింటిలోను నొచ్చుకుంటోంది. అక్కడ ప్రతి ఒక్క చోటా, పూజాపీఠా లన్నింటి మీదా స్త్రీదేవతలను స్థాపించారు. భారతదేశ బిడ్డలు వారి దుర్గామాత నుంచి రక్షణ కోసం, మోక్షం కోసం నిరీక్షిస్తారు. అయినప్పటికీ ఆమె బిడ్డల్లో ఒకరు చెప్పలేదా, దేవుడు స్త్రీ శరీరంలో ఎన్నటికీ అవ తరించడని, దానికి వారు చెప్పిన కారణం నియమనిష్టలుగల ఏ హిందువూ ఆయనను గుర్తించబోడు కాబట్టి! అదృష్టవశాత్తు, దైవం అటువంటి సంకుచితమైన తెగల తాత్త్వికతతోను లేదా అల్పమైన ఆలోచనలతోను పురిగొల్పబడేవాడు కాదు. పార్థివశరీరంలో అభివ్యక్తమవటం ఆయనకు ఆనందదాయకమైప్పుడు, మనుషులు తనను గుర్తించారా లేదా అనే విషయాన్ని ఆయన ఏ మాత్రం లెక్కచేయడు. అంతేకాక, ఆయన అవతారా లన్నింటిలో, జ్ఞానుల కంటె పిల్లలను, సరళ హృదయులనే ఎల్లప్పుడూ ఇష్టపడినట్లుగా అనిపిస్తుంది.

ఏమైనా గాని, నూత్న గర్భధారణా విధానంతో సృష్టి జరిగే వరకు, చైతన్యం మహా ప్రకృతిని కొత్తజాతి సృష్టికై, ఇక ఎంత మాత్రమూ పశుపద్ధతిలో సంతానోత్పత్తి ఆవశ్యకతకు లొంగకుండా, దాని కోసం లింగభేదంతో రెండు అనుపూరక ప్రాణులుగా విభజించడం అనేదానికి కట్టుబడి ఉండవలసిన ఆవశ్యకత లేకుండా ఒత్తిడి చేసే వరకు, ప్రస్తుత మానవజాతి పురోభివృద్ధికి అత్యుత్తమంగా చేయబడదగిన విషయం స్త్రీ, పురుషు లిద్దరినీ పరిపూర్ణ సమానతతో పరిగణించడం. వారికి ఒకే విద్యను, శిక్షణను ఇస్తూ, ఏదైతే లింగబేదానికి అతీతమో, అన్నింటి సంభావ్యతలకు, సామరస్యత లకు మూలమో అటువంటి దివ్య వాస్తవికతను నిరంతర సంపర్కంతో పొందేటట్లు బోధించడం.

CWM 12:105-06

'ఆర్య' శీలాన్ని పునర్నిర్మించడం

మన లక్ష్యం సనాతన మతాన్ని వ్యాప్తి చెందించడం; ఆ సనాతన మతం మీద ఆధారపడి జాతి మతాన్ని, యుగధర్మాన్ని ఆచరించడం మన లక్ష్యం. మనం భారతీయులం, ఆ జాతి వారసులంగా ఆర్యవిద్యకూ, నైతికతకూ మనకు హక్కుంది. ఆర్యభావాలే మన కుటుంబధర్మం, జాతిధర్మం. జ్ఞానం, భక్తి, కర్మలలో అనాసక్తి అనేవి ఆర్యవిద్యకు మూలం. ఔదార్యము, ప్రేమ, ధైర్యము, బలము, విన మ్రతలు ఆర్యస్వభావ లక్షణాలు. మనుజులలో జ్ఞానప్రకాశాన్ని వ్యాపింప జేయడం, ఉన్నతికి చేరిన, వినమ్రతాశీల పాత్రల ఆదర్శాన్ని జాతి ముందుంచటం, బలహీనులను రక్షించటం, శక్తిమంతులైన క్రూరపాలకులను శిక్షించటం అనేవి ఆర్యజీవనంలోని లక్ష్యాలు. ఈ లక్ష్యాలను అనుసరించటంలోనే దాని మతసంబంధ ఫలసిద్ధి ఉంటుంది. మనం మన మతవిధానాల నుంచి పతనమైపోయాం. మన లక్ష్యాలనుంచి దూరంగా జరిగిపోయాం. మతపరమైన గందరగోళానికి బలై, పూర్తిగా దోషభూయిష్టమైన పచ్చి అబద్ధపు భ్రాంతులతో మనం ఆర్యవిద్యను, అది క్రమబద్ధీకరించే నైతికతను కోల్పోయాం. ఆర్యజాతికి చెందినవార మైనప్పటికీ, బలవంతుల పాలనతో నియంత్రించబడి, దైన్యావస్థకు, బాధలకు బలి కాబడి దాని ప్రభావంతో ఆత్మన్యూనతా సూత్రాన్ని, పరాధీనతను స్వీకరించాం. కనుక మనం బ్రతికి బట్ట కట్టాలంటే, శాశ్వత నరకం నుంచి అణుమాత్రమైనా స్వేచ్ఛను పొందాలనే కోరిక ఉంటే, మన మొట్టమొదటి

కర్తవ్యం దేశానికి సేవ చేయటం. దానికి మార్గం ఆర్యస్వభావాన్ని పునర్నిర్మించడం. అందుమూలంగా మాతృభూమి భవిష్య సంతానం వివేకంతో, సత్య-నిబద్ధతతో, మానవజాతి ప్రేమికులుగా, సౌభ్రాతృత్వానుభూతుల స్ఫూర్తిని పొందుతూ, ధైర్యవంతులుగా, వినయశీలురైన మనుషులుగా తయారవుతారు. దేశమంతటికి తెలియజేయటానికి అదే మన మొదటి లక్ష్యం కావాలి, ప్రత్యేకించి దేశయువతకు: సరియైన విద్య, ఉన్నత ఆదర్శాలు, ఆర్య ఆదర్శాలను ఉద్దీపింప జేయగల కార్యాచరణ విధానాలు. అందులో మనం సఫలీకృతుల మయ్యేవరకు, సనాతన మతాన్ని వ్యాప్తి చెందించడం అనేది బంజరు భూములలో విత్తులు విత్తడం లాంటిది.
CWSA 9:191-92

నూత్నరూపం, నూత్నజీవితం ఆవశ్యకత

మన వ్యవహారం కేవలం రూపరహిత దివ్యాత్మ తోటి మాత్రమే కాదు; మనం జీవితాన్ని కూడా నిర్దేశించవలసి ఉంది. రూపాకృతీ, రూపమూ లేకుండా జీవనయానానికి ఎటువంటి సార్ధకతా ఉండదు. రూపరహితమైనదే రూపాన్ని తీసుకొంది. ఆ విధమైన నామ, రూపధారణ 'మాయ' కల్పన కాదు. గుణాత్మకమైన రూప ఆవశ్యకతే రూపాన్ని ధరించేటట్లుగా చేసింది. మనం ప్రపంచంలోని ఏ కార్యాలనూ మినహాయించాలని కోరుకోము. రాజకీయం, వ్యాపారం, సామాజిక వ్యవస్థ, కవిత్వం, కళ, సాహిత్యం — అన్నీ కొనసాగుతాయి. కాని అన్నింటికీ నూత్నజీవితం, నూత్నరూపం ఇవ్వబడుతుంది. రాజకీయాలను నేను ఎందుకు వదిలేశాను? దానికి కారణం మన రాజకీయం అచ్చమైన భారతీయతను కలిగిలేదు. అది ఐరోపా దిగుమతి, ఐరోపా విధానాల అనుకరణ. కాని దాని అవసరం కూడా ఉంది. నీవు, నేను కూడా ఐరోపా శైలి రాజకీయంలోనే ప్రవేశించి ఉన్నాం. మనం ఆ విధంగా చేయకపోతే, దేశం మేల్కొని ఉండేది కాదు, మనకి ఆ అనుభవం వచ్చి ఉండేది కాదు. ఇప్పుడు కూడా దాని అవసరం ఉంది. భారతదేశంలోని ఇతర ప్రాంతాల మాదిరిగా బెంగాలులో దాని ఆవశ్యకత అంత ఎక్కువ లేదు. కాని ఇప్పుడు విషయాన్ని మదింపు చేసుకొనవలసిన సమయం ఆసన్నమైంది, నీడనే పెంచుకుంటూ పోవటమే కాకుండా. మనం

భారతదేశ నిజ ఆత్మను మేల్కొల్పాలి, దాని కనుగుణంగానే ప్రతి ఒక్క కార్యాన్ని చేయాలి.

CWSA 9:365

దివ్యజనని ఆరాధనే తప్పక పునాది కావాలి

మనం భారతీయులం, మనం ఆర్యులం. మనం జాతి చైతన్యాన్ని గెల్చుకున్నాం, అది దేశభక్తిలో నానితే తప్ప జాతిచైతన్యం వికసించబోదు. దివ్యజనని ఆరాధనే ఆ దేశభక్తికి పునాది. ఏ రోజైతే 'వందేమాతరం', బంకిమ్‌చంద్ర గీతం, బాహ్యేంద్రియాలను దాటి హృదయాన్ని తాకిందో, ఆ రోజే మన హృదయంలో దేశభక్తి జన్మించింది. ఆ రోజే దివ్యజనని రూపం మన హృదయంలో ప్రతిష్టితమైంది. దేశమే దివ్యజనని, దేశమే దైవం, — ఈ మహనీయ ఉపదేశం ఉపనిషత్తు బోధలలో భాగం, అదే జాతి ఎదుగుదలకు బీజం, దైవంలో 'జీవుడు' భాగమైనట్లు. అదే విధంగా 70 లక్షల మంది బెంగాలీలు, మూడు వందల లక్షల భారతీయ సమూహం అంతటా వ్యాపించి ఉంటున్న వాసుదేవునిలో భాగం. అదే విధంగా భారతమాత, అనేక చేతులతో, ఆధిపత్య శక్తులతో వెలుగు లీనుతూ, ఈ మూడువందల లక్షల మందికి ఆశ్రయమిస్తూ, మహాశక్తి రూపంలో ఉన్న దివ్యజనని శక్తి, దేవతామూర్తి, మహాకాళి శరీరం. ఈ అయిదు సంవత్సరాలుగా ఓర్చుకుంటున్న ఉద్రేకం, ఆవేశం, గగ్గోలు, పరాభవం, అణచివేత, చిత్రహింస దివ్యజనని మీద ప్రేమను మేల్కొల్పటానికే, జాతి హృదయంలో, మనస్సులో ఆమె రూపాన్ని నెలకొల్పటానికే దైవంచే ఆజ్ఞాపించ బడింది.

CWSA 9:221-22


త్యాగం ఆవశ్యకత

మనం 'స్వరాజ్' ను ఏ విధంగా జీవించగలం? ఏ స్వార్థ భావనను పరిత్యజించి దాని స్థానంలో దేశభావనను స్థాపించటంద్వారా ఏ విధంగానైతే చైతన్యుడు నిమాయి పండింట్‌గా కాకుండా, కృష్ణుడుగా మారిపోయి, రాధగా మారిపోయి, బలరాముడుగా మారిపోయాడో, ఆ విధంగానే మనలో ప్రతి ఒక్కరు తమవేరైన జీవితాన్ని ప్రేమించటం మానివేసి దేశంకోసం జీవించాలి. ఏ విధంగానైతే మోక్షం అనేది ముముక్షువుల

మనస్సులను ఆకర్షించి ఆక్రమించుకుంటుందో అదే విధంగా దేశపునరుజ్జీవపు అపేక్ష మన మనస్సులను ఆకర్షించి ఆక్రమించుకోవాలి. మన త్యాగం తప్పకుండా అజ్ఞాత సన్యాసి త్యాగంలాగా సంపూర్ణమైనది కావాలి. ఏ విధంగానైతే శ్రీకృష్ణుని వదనం చూడటానికి చైతన్యుడు ధ్వంసం చేసే పిచ్చితనం లాంటి దానితో ఉద్వేగం పొందాడో, అదే విధంగా స్వేచ్ఛనొంది, ప్రశంసించబడే దివ్య జనని వదనం చూడటానికి మనం తప్పక ఉద్విగ్నులమవ్వాలి. ఏ విధంగానైతే, జగాయి, మధాయిలు గౌరంగ సంకీర్తనను అనుసరించటానికి రాజ్యనియమాన్ని వదిలేసి వెళ్ళిపోయారో, అదే విధంగా దేశకోసం మనత్యాగం తప్పకుండా అంత అత్యుత్సాహమును, సంపూర్ణతను సంతరించుకోవాలి. హోమ గుండంలో మన సమర్పణలు ఎంతగా అత్యంత సాహసంతో, ధారాళంగా ఉండాలంటే కార్థజీనియా తల్లిదండ్రులు వారి పిల్లలను మోలోచ్ అగ్నిలో పడవేసినంత నిర్దయాత్మకమైన సంపూర్ణతలో ఉండాలి. ఏ మిన హాయింపైనా మన ఆత్మ పరిత్యాగం పరిపూర్ణతను కుదించినా, ఏదైనా సందేహం మన విశ్వాసాన్ని మన వీరావేశాన్ని భగ్నం చేసినా, మన ప్రేమ పవిత్రతను ఏ స్వార్థాలోచనైనా మలినం చేసినా అప్పుడు దివ్యజనని సంతృప్తి చెందదు, తన సన్నిధిని ఉపసంహరించుకోవటాన్ని ఆమె కొనసాగిస్తూనే ఉంటుంది. మనం ఆమెను రమ్మని పిలుస్తున్నాం, కాని ఆ పిలుపు మన హృదయాంతరాళాల్లోంచి పెల్లుబికి రావడంలేదు.

దివ్యజనని పాదాలు గడపవద్ద ఉన్నాయి. కాని ఆమె మన నిజమైన ఆర్తనాదాన్ని తాను అడుగుపెట్టేముందు వినాలనుకుంటున్నది. మనకూ, దేశానికీ మధ్యనే మనం ఇంకా తచ్చాడుతున్నాం.మనం ఒక్క అణాను దివ్యజనని సేవకు ఇచ్చి, పదిహేను మనకు, మన భార్యలకు, మన పిల్లలకు, మన ఆస్తికి, మన కీర్తికి, గొప్పతనానికి మన రక్షణకు, మన సౌఖ్యానికి ఉంచేసుకుంటున్నాం. దివ్యజనని తనను తాను ఇచ్చుకోవటానికి ముందు మొత్తం అడుగుతుంది. సూరథ్ రాజు తన నరాలు కోసుకొని రక్తాన్ని చిమ్మరించేదాకా దివ్యజనని ప్రత్యక్షం కాలేదు. వరాన్ని కోరు కొమ్మని అతడిని అడగలేదు.

శివాజి తన తలను దివ్యజనని పాదాల వద్ద సమర్పించటానికి సిద్ధమైనప్పుడే, భవాని ప్రత్యక్షమై అతని చేయిపట్టి ఆపి, అతని ప్రజలను విడిపించమని ఆజ్ఞను ఇవ్వడం జరిగింది. ఎవరైతే దేశాలను పరాయి పాలననుంచి విడిపించారో, వారి



ప్రయత్నాలకు విజయకిరీటం వరించటానికి ముందు మొదటగా వారు పూర్తి త్యాగం యొక్క వేదనను అనుభవించినవారే. ఎవరైతే భారతదేశ స్వాతంత్ర్యాన్ని ఆకాంక్షిస్తు న్నారో వారు దివ్యజనని కోరే మూల్యాన్ని మొదట చెల్లించుకోవల్సి వుంటుంది.
CWSA 6-7:1031-32

ప్రగాఢ పునరుజ్జీవనం ఆవశ్యకత

స్వయం సహాయకత ద్వారా దేశాన్ని తయారుచేయటానికి మనం వేసే ప్రణాళికలు, పారిశ్రామిక పునరుజ్జీవన ప్రణాళిక, విద్యావిషయక పునరుజ్జీవన ప్రణాళిక అనేది ప్రగాఢ పునరుజ్జీవనానికి కిందిస్థాయి కార్యక్రమాలు. దేశం స్వాతంత్ర్యం పొందటానికి ముందు తప్పకుండా పూర్తి చేయవలసినవవి. దివ్యజనని మనలను ఎటువంటి ప్రణాళికలను, ఎటువంటి పథకాలను పద్ధతులను అడుగదు. ఆమె తనకుతానే ప్రణాళికలను, పథకాలను పద్ధతులను అందజేస్తుంది. మనకంటె బాగా. ఆమె మన హృదయాలను, మన జీవితాలను తక్కువకాకుండా, ఎక్కువా కాకుండా అడుగు తున్నది. స్వదేశీ జాతీయవిద్య, స్వరాజ్యాన్ని వ్యవస్థీకరించే ప్రయత్నం అనేవి కేవలం ఆమెకు మనం ఆత్మసమర్పణ చేసుకోవటానికి ఉన్న అవకాశాలు మాత్రమే. ఎంత తెలివిగా మనం స్వరాజ్యోసం పథకాన్ని రచించాం, అనేది ఆమె చూడదు. కాని మనల్ని మనం ఎంతగా సమర్పించుకున్నాం, ఎంతగా మన ద్రవ్యాన్ని ఎంతగా మన శ్రమని ఎంతగా మన సౌఖ్యాన్ని ఎంతగా మన రక్షణను, ఎంతగా మన జీవితాన్ని సమర్పించాం అనేది చూస్తుంది.

పునరుజ్జీవనం అనేది బొత్తిగా పునర్జన్మ. పునర్జన్మ మేధస్సుతో రాదు, డబ్బు ముల్లె నిండటంతో రాదు. రాష్ట్రీయ విధానంతో రాదు. యంత్రమార్పిడితో రాదు. కాని మనం ఏమిటో దాన్నంతా త్యాగాగ్నిలో పడవేయడం ద్వారా నూత్న హృద యాన్ని తెచ్చుకొని దివ్యజననిలో తిరిగి జన్మించటం ద్వారా మాత్రమే వస్తుంది. ఆత్మ-పరిత్యాగం మననుంచి అడగబడింది. ఆమె మనలను అడుగుతోంది, "ఎంత మంది నాకోసం జీవిస్తారు? ఎంతమంది నాకోసం మరణిస్తారు?" మన సమాధానం కోసం ఆమె నిరీక్షిస్తున్నది.

CWSA 6-7:103-33 అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ(86639106913)

జాతీయ పునరుద్దీపనను సాధించే మార్గం

ప్రథమంగా, ఆర్యధర్మాన్ని, ఆర్యవిద్యను తిరిగి సాధించాలి. ద్వితీయంగా యోగశక్తిని మళ్లీ పెంపొందింపజేసుకోవాలి. ఇక చివరగా ఆర్యులకు స్వాభావికమైన జ్ఞానపిపాసనని కార్యశీలతను వినియోగించుకుంటూ నవయుగానికి కావలసిన సాధన సామగ్రిని సమీకరించుకోవాలి. గత ఐదేళ్ళుగా రాజుకుంటున్న వెర్రి భావావేశాన్ని సద్వినియోగం చేసుకుంటూ జగజ్జనని కార్యసాధన మీద దాన్ని కేంద్రీకరించాలి. ఆధ్యాత్మిక మార్గం కోసం గాలిస్తూ, దైవకార్యంలో పాల్గొనాలని తపించే యువతదేశం అంతటా ఉన్నారు. వాళ్ళు భావావేశాన్ని దిగమింగి నిజమైన శక్తిని పొందే మార్గాన్ని తెలుసుకోవాలి. మనం సాధించవలసిన సమున్నత కార్యాన్ని కేవలం భావావేశంతో సాధించలేం. అందుకు శక్తి కావాలి. మీ పూర్వీకుల బోధనల నుండి పడయగల శక్తితో అసాధ్యాలని సాధ్యం చేయవచ్చు. ఆ శక్తి మీ శరీరంలోకి దిగిరావడానికి సన్నద్ధమవుతోంది. ఆ సక్తే జగజ్జనని. ఆమెకి సమర్పణ చేసుకోవడం నేర్చుకో. నిన్ను తన పనిముట్టుగా చేసుకొని జగజ్జననే కావలసిన కార్యాన్ని ప్రచండవేగంతో సాధించగలదు. ఆ వేగాన్ని చూసి ప్రపంచం నివ్వెరపోతుంది. ఆ శక్తి లేకుంటే నీ ప్రయత్నాలన్నీ ఎందుకూ కొరగావు. జగజ్జనని రూపం నీ హృదయంలో కొలువైవుంది. జగజ్జననిని సేవించడం, ఆరాధించటం ఎలాగో నేర్చుకున్నావు. అప్పుడు నీలోనే ఉన్న జగజ్జననికి నిన్ను నీవు సమర్పించుకో. ఈ కార్యాన్ని సాధించాలంటే మరో మార్గం లేదు.
CWSA 9: 222-223

ప్రధాన అవరోధం, అందుకు పరిష్కారం


దేశం మన తల్లి అన్న భావన లేకపోవడమే ప్రధాన అవరోధం. మన రాజకీయ నాయకుల్లో చాలామంది ఆ జనని సంపూర్ణమైన సాక్షాత్కారాన్ని పొందని వాళ్ళే. రంజిత్ సింగ్ గాని, గురుగోవింద్ సింగ్ గాని ఆ జననిని పంచనదుల నేలగా చూశారే గాని, భరతమాతగా దర్శించలేకపోయారు. మహారాష్ట్రకి చెందిన నేతలు ఆ జననిని కేవలం మహారాష్ట్రకి మాత్రమే ఊహించుకోగలిగారు. దేశవిభజన జరిగిన సమయంలో మనకు కూడా బాంగ్లమాత దర్శనాన్ని పొందిన అదృష్టం కలిగింది. అది సమైక్యకతకి చెందిన దర్శనం. అందుకే బెంగాల్ భావి సమైక్యత, ప్రగతి మనకి సిద్ధిస్తుందన్న

నమ్మకం ఏర్పడింది. కాని సమగ్రమైన భరతమాత దర్శనం ఇంకా మనకు ప్రాప్తిం చలేదు. మనం కవితల్లి, కలలుగని, కోటి రీతుల్లో కొలిచే భరతమాత కాంగ్రెస్ వారి దృష్టిలో కేవలం ఒక అర్థంలేని కల్పన. బ్రిటిష్ ప్రభుత్వానికి ఆమె సహచరి. నిస్సహాయురాలైన సేవకురాలు. ప్రాగ్దేశపు వేషం తొడిగిన ఒక వికారమైన విభ్రాంతి. మరి నిజంగానే అలాంటి కల్పన మన జనని కాలేదు. ఆ అగోచరమైన నిశీథిలోతుల నుండి నిజమైన జనని మన హృదయాలని, ఆత్మలని ఆకర్షిస్తోంది. ఆమె సంపూర్ణ అవిభాజ్యరూపాన్ని మనం చూడగలిగిననాడు ఆమె శోభను, సోయగాన్ని చూసి సమ్మోహితులమైననాడు, నిజంగానే ఆమె సేవలో మనం మన ప్రాణాలు అర్పిస్తాము. అప్పుడు ఈ అవరోధం తొలగిపోతుంది. భారతదేశ సమైక్యతను స్వేచ్ఛను, ప్రగ తిని మరింత సులభంగా సాధించడానికి వీలవుతుంది. భాషాభేదం అప్పుడిక విభజనకి హేతువు కాలేదు. హిందీని అనుసంధాన భాషగా స్వీకరించి, సొంత స్థానిక భాషలకు ఇవ్వవలసిన ప్రాముఖ్యతను ఇవ్వగలిగితే ఆ వైకల్యంకూడా తొలగిపోతుంది. హిందూ-ముస్లిం తగాదాలకి కూడా అప్పుడు నిజమైన పరిష్కారాన్ని సాధించగలుగుతాం. దేశాన్ని తల్లిగా, చూడలేకపోవడంవల్ల ఈ అవరోధాలని తొలగించాలన్న బలమైన స్ఫురణ కలగడం లేదు. అందుకే కావలసిన సాధనోపాయం దొరకటం లేదు. ఘర్షణ మరింత తీవ్రతరం అవుతూ వస్తోంది. దేశాన్ని ఒక అవిభాజ్యమైన, సత్యమైన మూర్తిగా సాక్షాత్కరింపజేసుకోవాలి. కాని అలాంటి సాక్షాత్కారాన్ని పొందే ప్రయ త్నంలో జననిని కేవలం హిందువుల జననిగా ఊహించుకుంటూ , హైందవ జాతీయతా వాదాన్ని ఆశ్రయిస్తే, వెనకటి పొరపాటు మళ్ళీ చేసినవాళ్ళం అవుతాము. జాతీయత నిండుగా వెల్లివిరిసే అవకాశాన్ని చేజేతులా పోగొట్టుకున్న వాళ్ళం అవుతాము.

CWSA 9: 225- 226

మనకి అవసరమైన మనోభావం

మనం కేవలం ఆర్యజాతి ఎదగాలి అనే ఉద్దేశ్యంతో ఎదగడం లేదు. ఆర్య సంస్కృతి, ఆర్యవిద్య, ఆర్యధర్మం ఎదగడం మన లక్ష్యం. ఉద్యమం తొలిదశలలో పాశ్చాత్య రాజకీయాల ప్రభావం బలంగా ఉండేది. కాని మనం ఆ తొలిదశలలో కూడా ఈ సత్యాన్ని గుర్తించాము. కాబట్టి సనాతనదర్మ ప్రభావంచేత జగజ్జనని ఆరాధనచేత, ఆమె పట్ల మన భక్తిచేత, ఆర్యుల గౌరవమర్యాదల పట్ల మన ప్రగాఢ


Sri Aurobindo

విశ్వాసం చేత రెండవ దశ రూపుదిద్దకుంది. రాజకీయాలు కూడా సనాతన ధర్మంలో ఒకభాగమే. కాని వాటిని ఆర్యదృక్పథంతోను, ఆర్యధర్మ సమ్మతితోను కొనసాగించాలి. భవితకు ఆధారాలైన యువతతో మనం చెప్పదలచుకునేది ఇది మీ హృదయాలలో ద్వేషం గూడుకట్టుకొని వుంటే దాన్ని వెంటనే పారద్రోలండి. ద్వేషంతో వచ్చే భావోద్రేకంవల్ల కొంతకాలం రజోగుణం బయటపడుతుంది. హింసాప్రవృత్తి పూర్తి స్థాయికి వ్యక్తమవుతుంది. కాని త్వరలోనే ఆ వేడి చల్లారి బలహీనత చోటు చేసుకొంటుంది. దేశానికి స్వాతంత్ర్యం సాధించాలని సంకల్పించినవారు ఆలక్ష్యం కోసమే తమ జీవితాలను ధారపోసినవారు యువత మధ్యకు వెళ్ళి గాఢమైన సాభ్రాతృత్వాన్ని, వేసటలేని కృషిని, ధృఢచిత్తాన్ని, జ్వాజ్వల్యమానమైన శక్తిని వారిలో ప్రవేశపెట్టాలి. ఆసక్తితో మనం అప్రతిహతమైన బలాన్ని శాశ్వతవిజయాన్ని సాధించగలము.

CWSA 9: 247-248

భారతాంతరాత్మ

మీరు ఒక సందేశంలో ఇలా అన్నారు.

భారతదేశపు మొట్టమొదటి సమస్య ఆమె అంతరాత్మను పునరావిష్కరించి, అభివ్యక్తం చెయ్యడం.

భారతదేశ ఆత్మను ఎలా కనుక్కోవాలి?

మీలోనున్న చైత్యపురుషుడి స్పృహను సాధించండి. మీ చైత్యపురుషుడిలో భారతాంతరాత్మ యెడల గాఢమైన ఆసక్తి కలుగనివ్వండి. ఆ అంతరాత్మకోసం దానిని ఆకాంక్షించనివ్వండి. సేవాభావంతో ఆరాధించనివ్వండి. నిజాయితీతో ఈ ప్రయత్నం చేస్తే, మిమ్మల్ని విజయం వరిస్తుంది.

*

అంతరాత్మిక ధర్మం పాలించగల, పాలించవలసిన భూమి భరత భూమి. ఆ పాలన జరగవలసిన సమయం వచ్చింది. అదే ఈ దేశానికి విముక్తి మార్గం. ఎందుకంటే పరదేశీయుల ప్రభావం వల్ల, ప్రాబల్యం వల్ల ఈ దేశపు చేతన విరూపమైపోయింది. వాస్తవాలు ఎంత విరుద్ధంగా వున్నా ఈ దేశానికి ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక వారసత్వం వుంది.

(ఆల్ ఇండియా రేడియోలో ప్రసారం కొరకు సందేశం, పాండిచ్చేరి)

తేజానికి, సత్యానికి మేము దూతలం కాగోరుతున్నాము. సామరస్యంతో కూడిన భవిత, జగతికి తనను తాను ప్రకటించుకొనే అదను కోసం ఎదురుచూస్తోంది. భయపెట్టి పాలించే పాత అలవాటు పోయి ప్రేమచేత పాలించే ప్రభుత్వం రావాలి.

(ఆల్ ఇండియా రేడియోలో 21 ఫిబ్రవరి 1971 శ్రీమాత జన్మదినం నాడు ప్రసారం అయిన సందేశం, పాండిచ్చేరి)

నిజమైన స్వేచ్ఛలో ఆరోహణాత్మక గమనం ఉంటుంది. అది నీచప్రవృత్తులకి లొంగదు. మన దేశానికి నిజమైన స్వేచ్ఛ రావాలంటే అందుకు దివ్యమైన అభివ్యక్తీకరణ జరగాలి.

మనం భారతదేశానికి నిజమైన స్వేచ్ఛను కోరుకోవడానికి కారణం ఆమె ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి, మానవాళి ఎలా తయారుకావాలో ప్రకటించగలదు.

CWM 13:370-71

ప్రాచీనకాలంనుండి కూడా (క్రైస్తవ శకానికి 8000 ఏళ్ళకి పూర్వం అని కొందరు పండితులు అంటారు) ఇండియా ఆధ్యాత్మిక జ్ఞానానికి, సాంప్రదాయానికి నెలవైఉంది. పరమసత్యత ఆవిష్కరణకి, దానితో ఐక్యతకి నిదర్శనంగా నిలిచింది. మనోధారణని అత్యుత్తమంగా తీవ్రంగా అభ్యసించిన భూమి ఇది. అలాంటి అభ్యాసాలనే సంస్కృతంలో యోగం అంటారు. ఈ దేశంలో బోధించబడే వినియోగించబడే యోగాభ్యాసాలు కోకొల్లలు. వాటిలో కొన్ని పూర్తిగా భౌతికమైనవి. కొన్ని పూర్తిగా మేధోజన్యమైనవి. మరి కొన్ని మతపరమైనవి. హార్దికమైనవి. ఇక చివరిగా వాటిలో కొన్ని ఇలాంటి

సంస్కృతం భారతదేశపు జాతీయ భాష కావాలి.

దీవెనలు.

*

హిందీ కేవలం హిందీ మాట్లాడే ప్రాంతాల వారికి మాత్రమే మంచిది. సంస్కృతం భారతీయులు అందరికీ మంచిది.

CWM13: 351

అభ్యాసాలన్నింటినీ సమీకరించి మరింత సమగ్రమైన ఫలితాన్ని ఎలా సాధించాలో నేర్పిస్తాయి.

CWM 13:373

భారతాత్మ అనన్యము, అవిభాజ్యము. లోకంలో తాను సాధించవలసిన మహత్కార్యం ఏమిటో భారతదేశానికి బాగా తెలుసు. ఆ అభివ్యక్తీకరణ జరగటానికి కావలసిన బాహ్యసాధనల కోసం ఆమె ఎదురుచూస్తోంది.

CWM 13:351 *అనువాదం: డా. వి.శ్రీనివాస చక్రవర్తి (9500069322)*

మాతకు శరణాగతి చెందుట

మనం యూరోపియన్లం కాదు, ఆసియావాసులం, మనం భారతీయులం. ఆర్యులం. మనం జాతీయభావాన్ని పెంపొందించుకున్నాము. కానీ, అది దేశభక్తిగా రూపాంతరం చెందకపోతే మనలో జాతీయవాదం వికసించదు. మాతను ఆరాధించుట దేశభక్తికి పునాదిగా వుండాలి. బంకించంద్ర గేయం 'వందేమాతరం' బాహ్య అడ్డంకులను దాటుకుని హృదయాలను స్పృశించిన రోజునే మన హృదయాలలో దేశభక్తి అంకురించింది. ఆ రోజునే మాత చిత్రం మన హృదయాలలో నాటుకుంది. దేశమంటే తల్లి, దేశం దైవం. పవిత్రమైనది, ఉపనిషత్తు బోధనలలో భాగమైన ఈ ఉదాత్తమైన భావన జాతి పురోభివృద్ధికి బీజం వంటిది. 'జీవుడు' దివ్యాత్మలో భాగమైనప్పుడు 'జీవుని' లోని శక్తి గూడా దివ్యశక్తిలోని భాగమే అవుతుంది. అదే విధంగా డెబ్బై లక్షలమంది బెంగాలీలు, మొత్తమ్మీద ముప్పైకోట్లమంది భారతీయులు కూడా సర్వాంతర్యామి అయిన వాసుదేవునిలోని భాగమే. అదే విధంగా, భారతమాత ఎన్నో చేతులు, శక్తులతో నిండి యున్నది. ముప్పైకోట్ల మందికి ఆవాసం. దేహధారియై ఉన్న శక్తి దేహధారియైన దివ్యమాతయొక్క బలం, విశ్వవ్యాప్తమైన మహాకాళి స్వీయ దేహం. ఈ ఐదు సంవత్సరాలలో మాతపట్ల ప్రేమ పెంపొందించడానికి, ప్రతీ ఒక్కరి హృదయం ఆమె చిత్తం నెలకొనడానికి, జాతీయ భావనను పెంపొందిచడానికి ఉద్రేకాలను, ఉద్వేగాలను, నినాదాలను, అవమానాలను, క్రూరమైన చర్యలను, వేధింపులను సహించే శక్తిని దైవం ప్రసాదించినది. ఆ పని సమాప్తమైపోయింది. మరి తదుపరి?

తర్వాత జరుగవలసినది, ఆర్యుల ప్రాచీన శక్తిసామర్థ్యాలు పునరుజ్జీవం కావాలి.

మొదటగా ఆర్యుల గుణగణాలు, ఆర్యుల విద్యావిధానం తప్పనిసరిగా పునఃస్థాపితం కావాలి. రెండవది, యోగశక్తి మరలా అభివృద్ధి చెందాలి. ఆఖరిగా, జ్ఞానంపట్ల తృష్ణ, ఆర్యుల సమర్థంతమైన శక్తిసామర్థ్యాలను నూతన శకానికి అవసరమైన ఏర్పాట్లను చేసేందుకు వినియోగించుకోవాలి. గత ఐదు సంవత్సరాల కాలంలో నెలకొన్న తీవ్రమైన ఉద్రేకాలను నియంత్రించుకుని మాత కార్యాచరణ సాధించే దిశగా మళ్లించాలి. మార్గం కోసం, కార్యం కోసం ఎదురుచూస్తూ దేశమంతటా ఉన్న యువత ఈ ఉద్రేకాలను నియంత్రించుకుని శక్తివంతంగా మారేందుకు మార్గాలను అన్వేషించాలి. సాధించవలసిన ఉదాత్తమైన కార్యాచరణను ఉద్రేకాలతో నెరవేర్చలేము. దానికోసం శక్తి అవసరం. మీ ప్రాచీనుల బోధనల నుండి గ్రహించే ఆ శక్తి అసాధ్యాలను కూడా సుసాధ్యం చేస్తుంది. ఆ శక్తి మీ శరీరంలో అవతరించుటకు సిద్ధమవుతోంది. ఆ శక్తి మాతయే. ఆమెకు శరణాగతి చెందుట అభ్యసించాలి. మాత మిమ్మల్ని ఆమె ఉపకరణంగా మార్చుకుని ఆమె పనులను వేగవంతంగా, శక్తివంతంగా, సమర్థవంతంగా పూర్తిచేయుటను గమనించి ప్రపంచం ఆశ్చర్యచకిత మవుతుంది. ఆ శక్తి లేకపోతే మీ ప్రయత్నాలన్నీ నిష్ఫలమవుతాయి. మాత రూపం మీ హృదయంలో నెలకొని వుంది. మాతను ఆరాధించుట, సేవించుట మీరు నేర్చుకున్నారు. మాతకు మిమ్మల్ని మీరు సమర్పించుకోండి. కార్యాచరణ సాధించుటకు వేరొక మార్గం లేదు.

CWSA 9:221-23

భరతమాత

మనకు ఉన్న ప్రధాన అవరోధం, దేశాన్ని మన మాతగా దర్శించలేకపోవడమే. మన రాజకీయ నాయకులలో చాలామంది మాతకు సన్నిహితంగా ఉంటూ ఆమె సంపూర్ణ స్వరూపాన్ని అర్థం చేసుకొనుటలో సమర్థవంతంగా లేరు. రంజిత్ సింగ్ లేదా గురుగోవింద్ సింగ్ భరతమాతకు బదులుగా ఐదు నదుల మధ్యగల భూమాతను మాత్రమే దర్శించారు. శివాజీ లేద బాజీరావు భరతమాతకు బదులుగా హిందువుల మాతను మాత్రమే దర్శించారు. ఇతర మహారాష్ట్రి నాయకులు మరాఠీల మాతను మాత్రమే దర్శించారు. విభజన జరుగుతున్న సమయంలో బెంగాలీ మాతను దర్శించే అవకాశం మనకు లభించింది. అది ఒక ఐకమత్య భావన. అందువలన

బెంగాల్‌లో భవిష్యత్ లో ఐకమత్యం నెలకొనుట, పురోభివృద్ధి చెందుట తథ్యం. అయితే, ఏకీకృత భరతమాత చిత్రం ఇంకా నెలకొనవలసి ఉంది. కాంగ్రెస్‌లో మనం వర్ణించిన, పూజించిన, ఆరాధించిన భరతమాత ఒక అలంకారిక రూపకల్పన, బ్రిటిష్ రాచరిక వ్యవస్థ పట్ల సన్నిహితంగా, కృతజ్ఞతాపూర్వకంగా మెలిగే సేవకురాలు మాత్రమే. వాస్తవానికి ఆమె మన మాత కాదు. అయినప్పటికీ, నిగూఢంగా లేదా అంధకారంలో అస్పష్టంగా ఉన్న మన నిజమైన మాత మన హృదయంలో, ఆత్మలో నెలకొని ఉంది. ఆమె వాస్తవ అవిభాజ్య రూపాన్ని దర్శించిన రోజున ఆమె సౌందర్యం, కరుణకు ఆకర్షితులమైన మనం ఆమె సేవలో మన జీవితాలను ఉత్సాహవంతంగా సమర్పిస్తాం. అప్పుడు ఈ అడ్డంకులు తొలగిపోతాయి. భారతదేశ ఏకత్వం, స్వాతంత్ర్యం పురోభివృద్ధి సాధించుట సులభతర మవుతుంది. ప్రతి ఒక్కరి స్వంత ప్రాంతీయ భాష పట్ల గౌరవమర్యాదలు పాటిస్తూనే హిందీని అనుసంధాన భాషగా అంగీకరించి మనం ఈ అవరోధాలను, అడ్డంకులను అధిగమించాలి. హిందూ-ముస్లింల

దేశభక్తికి సంబంధించిన భావావేశాలు మన యోగానికి పొసగనివి కావు. పైపెచ్చు తమ మాతృభూమి శక్తివంత మవ్వాలనీ, పరిపూర్ణత గలదవ్వాలనీ సంకల్పించడం, పూర్తి న్యాయసమ్మతమైన భావావేశమే. పూర్తి స్వేచ్ఛలో ఆమె తన అస్తిత్వాన్ని అధికాధికంగా అభివ్యక్తం చేయాలనీ, ఆమె పురోగమించాలనీ, సంకల్పించడం ఒక చక్కని ఉదాత్తమైన సంకల్పం, మన యోగానికి హాని కల్గించదు.

కాని అతడు ఉద్రేకపడగూడదు, అపరిపక్వస్థితిలో వున్నపుడు, కర్మాచరణకు పూనుకోరాదు. సత్యం జయించాలని ప్రార్థించవచ్చు, ఆకాంక్షించవచ్చు, సంకల్పించవచ్చు. అదే సమయంలో తన దైనందిన విధులను నిర్వహిస్తూనే వుంటూ, పోరపడడానికి తావివ్వని సంజ్ఞ కోసం, చేయవలసి వున్న కార్యాన్ని తెలిపే సంజ్ఞ కోసం ప్రశాంతంగా యెదురుచూస్తూ వుండాలి.

నా ఆశీస్సులు

CWM 13:356

శ్రీఅరవిందులు జన్మించేంత వరకూ మతాలు, ఆధ్యాత్మికతలు గత రూపాలపై కేంద్రీకరించబడ్డాయి. అవి ఈ భూమిపై జీవనాన్ని నిరాకరించడమే 'లక్ష్యం'గా చూపుతూ వచ్చాయి. కాబట్టి నీవు ఆ రెండు ఈ క్రింది ఐచ్ఛికాలలో ఒకదానిని ఎంపిక చేసుకోవలసి వుంటుంది.

అల్ప సుఖాలతోనూ, వేదనలతోనూ, సంతోషాలతోనూ, బాధలతోనూ — నీవు సరిగ్గా ప్రవర్తించకపోతే నరకానికి పోతావు అనే బెదిరింపులతో నిండివున్న ప్రపంచంలోని జీవితం. లేదా ఇంకొక లోకానికి పలాయన మవ్వడం. అది స్వర్గం, నిర్వాణం, మోక్షం....

ఈ రెండింటి మధ్య ఎంపిక చేసుకోవడానికి గొప్పది ఏమీ లేదు. రెండూ సరైనవి కావు.

అదే ప్రాథమిక తప్పిదమని అదే భారతదేశ పతనానికి, శక్తిహీనతకు కారణమయ్యిందని శ్రీఅరవిందులు మనకు చెప్పి వున్నారు. బౌద్ధమతము, జైనమతము భ్రాంతివాదము ఈ భారతావనిలో నున్న శక్తినంతటినీ పీల్చివేశాయి. భారతదేశం మాత్రమే భౌతికానికి మించినది, యింకా ఏదో ఉందని ఖచ్చితంగా విశ్వసించిన దేశం అనేది యధార్థం. ఐరోపా, అమెరికా వంటి ఇతర దేశాలు ఈ విషయాన్ని విస్మరించాయి. అందుచేతనే భారతావని మాత్రమే ఇంకా ఈ ప్రపంచానికి ఇవ్వవలసిన సందేశాన్ని భద్రపరచి వుంచింది. అయితే ప్రస్తుతము ఈ దేశ పరిస్థితి సమస్యాత్మకమై అయోమయంగా ఉన్నది.

శ్రీఅరవిందులు చూపిన దేమిటంటే: సత్యమనేది పార్థివజీవనం నుండి పలాయమవడం కాక ఈ భూమి పైనే వుండటం, దీనిని రూపాంతరీకరించడం, దీనిని దివ్యం చేయడం, తద్వారా దైవం ఇక్కడ, ఈ భౌతిక ప్రపంచంలో అవతరించడం.

CWM 12:210-11

మానవజాతి ఆధునిక జీవనంలో నున్న అన్ని కష్టాలకు, బాధలకూ భారతదేశం ప్రతీకాత్యకమైన ప్రతినిధిగా మారింది.

భారతదేశం స్వీయ పునరుద్ధరణకు నిలయమై ఉచ్ఛతర సత్యమయ జీవనంలోకి ఉద్ధరించుకోగలదు.

CWM 13:368 శ్రీమాత

మధ్య విభేదాలకు పరిష్కారాన్ని కనుగొనడంలో మనం విజయం సాధిస్తాం. దేశాన్ని మాతగా దర్శించుకోవాలనే కోరిక కలిగినప్పుడు, ఈ అవరోధాలను అధిగమించేందుకు ప్రయత్నాలు తీవ్రంగా జరుగలేదు. అందువలననే పరిష్కార మార్గాలు లభించక విభేదాలు తీవ్రమవుతున్నాయి. వాస్తవమైన, అవిభాజ్యమైన దేశమాత చిత్రం అవసరం. అయితే, వాస్తవమైన రూపమనే భ్రమలో, హిందువుల మాతను లేదా హిందూ జాతీయవాదాలను మనం ఇష్టపడుతుంటే మనం పాత తప్పిదాన్నే మరలా చేసినట్లవ్రతుంది. అంతే కాకుండా సంపూర్ణమైన జాతీయవాదం వికసించుటలో మనల్ని మనం మోసగించుకున్నవాళ్ళ మవుతాం.

CWSA 9:225-26 *అనువాదం: హోతా ఈశ్వరకృష్ణ (8919515393)*

భారతావనికి మంత్రములు — సూత్రములు

భారతదేశానికి మంత్రము

(ఈ క్రింద ఇవ్వబడిన సందేశమును "ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో వున్న భారతీయు లందరికీ, శ్రీమాత ఒక మంత్రమును ప్రసాదించారు", అని పరిచయం చేస్తూ ఆశ్రమంలో వితరణ చేసారు.)

ఓ పరమ ప్రభూ, శాశ్వత సత్యమా
మేము మీకే విధేయులమై
సత్యానుగుణముగా జీవింతుము గాక.

భారతదేశమంటే ఏమిటి?

భారతదేశము అంటే కేవలం ఇక్కడి మట్టి, నదులూ, కొండలూ కాదు. అలాగని భారతదేశములో నివసించేవారూ కాదు. భారతదేశమనేది ఒక చైతన్యము. శివుడు ఎలా ఒక సజీవమో, భారతదేశమూ అలాంటి ఒక సజీవ జీవియే. శివుడు ఒక దేవుడయినట్లే ఆమె ఒక దేవత. ఆమె ఇష్టపడితే, మానవరూపాన్ని దాల్చగలదు.

భారతదేశం ఎవరికి తన రహస్యాన్ని తెలుపగలదు

"ఏనాటి నుండో ధర్మానికి ఊయలవలె భారతావని వున్నది గనుక ఎందరో

దేవతలు అధిపతులై వున్నారు గనుక వారిలో ఎవరు ఈ నగరాన్ని పునరుద్ధరించే లీలను పూర్తి చేస్తారు?" — ఎ. చౌమెల్ (పాండిచేరిపై 1928 లో వ్రాసిన వ్యాసం నుండి)

మాయారూపాలచేత కళ్ళు కప్పబడి, అసత్యాలతో వంచించబడి భయమూ, దురభిమానముతో వెనక్కు నెట్టబడి ఏ దైవమునైతే తాను కలవాలని వేడుకొన్నాడో ఆ దేవుని ప్రక్కగా తాను వెళ్ళినా అతడిని చూడలేడు. అతడు కోరిన అద్భుతాన్ని సాధించిపెట్టే శక్తుల చెంతనే నడుస్తున్నా వాటిని గమనించే ఇచ్ఛ అతడికి లేదు. ఆ విధంగా గొప్ప గొప్ప అవకాశాలను అతడు పోగొట్టుకొన్నాడు. తన మెదడు తరచిచూచిన, తన హృదయం అస్పష్టంగా ఆకాంక్షించే అద్భుతమైన, రహస్యాలతో సంబంధం పెట్టుకొని, వాటిల్లోనికి ప్రవేశించే నిరుపమానమైన అవకాశము ఇది. ఎప్పుడూ శ్రద్ధాళువు దీక్ష పొందే ముందు కొన్ని పరీక్షలను ఎదుర్కోవలసి ఉండేది. ప్రాచీన సంప్రదాయాల్లో ఈ పరీక్షలు చాలా అసహజమైనవై ఉండటం వలన వాటికున్న విలువలో చాలా భాగాన్ని అవి నష్టపోయాయి. నేడు పరీక్షలు కొన్ని చాలా సాధారాణమైనవై నందున పరిస్థితుల మాటునే దాక్కొని జరుగుతాయి. యాదృచ్ఛికము, అవకాశము అనే ఒక అమాయకమైన ముసుగును ధరించి వస్తాయి అవి పరీక్షను ఇంకా కఠినంగా, ప్రమాదకరంగా మారుస్తాయి.

ఎవరైతే తమ తమ మానసిక ప్రాధాన్యతలను, జాత్యాహంకారమునూ, విద్యాధిక్యతను వదులుకొంటారో వారికే భారతావని తన గుప్త దివ్యత్వాన్ని బోధిస్తుంది. మిగిలినవారు తాము కోరినది దర్శించలేక నిరాశతో వెనుదిరగ వలసిందే. ఎందుకంటే వారు దానిని అపసవ్యంగా కోరుకొన్నారు. అవలంబించిన దారి సరైనది కాదు కనుక. దైవాన్ని కనుగొనడానికి చెల్లించాల్సిన మూల్యాన్ని చెల్లించేందుకు అంగీకరించలేకపోతున్నారు.

CWM 13:371c73

అన్ని దేశాలు సమానమే, సారతః 'ఒక్కటే'

ఒక్కో దేశం పరమాత్మ ఒక రూపానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ పృథ్వీ ఆవిర్భావంలో ప్రతి దేశమూ స్వేచ్ఛాయుతంగా తనను తాను అభివ్యక్తీకరించుకొనే అధికారాన్ని కల్గి వున్నది.

ఆధ్యాత్మిక దృక్కోణంలో ఒక దేశ ప్రాధాన్యత దాని విస్తారము, బలం, ఇతర దేశాలపై తన పెత్తనంపై ఆధారపడి వుండదు. ఆ దేశం సత్యాన్ని మూర్తీభవింప జేయగల స్థాయీ, సామర్థ్యమును బట్టి సత్యానికి తాను స్పందించేదానిని బట్టి ఉంటుంది.

CWM 13:383

సౌందర్యాన్ని విస్మరించడ మన్నది అసురీ శక్తులకు మనంతట మనమే అప్పగించిన ఒక గొప్ప అస్త్రము. భారతదేశ పతనానికి ఇది ఒక కారణము. దైవం మన అంత రాత్మలో ప్రేమగా, మస్తిష్కంలో జ్ఞానంగా, ప్రాణంలో శక్తిగా, భౌతిక శరీరంలో సౌందర్యంగా వ్యక్తమౌతాడు.

కాబట్టి సౌందర్యాన్ని వదులుకొన్నామంటే ఈ భౌతికపదార్థంలో దివ్య ఆవి ర్భావాన్ని లేకుండా చేస్తున్నావని అర్థం. ఆ అంశాన్ని పూర్తిగా అసురులు చేతికి అప్పగిస్తున్నట్లే

CWM 13:372-73 శ్రీమాత

అనువాదం: పంచాగ్నుల శ్రీ సౌమ్య (9246477923)

దైవంతో ముఖాముఖి

భారతదేశ స్థితి

ప్రశ్న: ప్రస్తుతము ప్రపంచము ఒక విధమైన అసమానతలో, గందరగోళంలో వుండటం చూస్తూ వున్నాము. దీనికి అర్థం ఇది సత్యావరోహణ కొరకు ఒక నూతన శక్తి ప్రకటనకు తనను తాను సిద్ధం చేసుకుంటున్నదనా? లేక ఇది యీ అవరోహణకు విరుద్ధంగా వ్యతిరేక శక్తుల తిరుగుబాటు చర్య ఫలితమా? దీనం తటిలో భారతదేశము ఏ స్థానాన్ని ఆక్రమిస్తుంది?

స: ఒకే సమయంలో ఇవి రెండు జరుగుతున్నాయి. ఇది సంసిద్ధతకు సంబంధించిన గజిబిజి మార్గం. భారతదేశం ఈ ఉద్యమాన్ని తగ్గించడానికి ఏమి జరుగుతున్నది. అన్నదానిని వివరిస్తూ సహాయం చేసే ఆధ్యాత్మిక మార్గదర్శి కావాలి. కానీ దురదృష్ట వశాత్తు, పాశ్చాత్యదేశాలను అనుకరించే తన గాఢమైన అంధవాంఛలో ఆమె పదార్థవాదిగా తన అంతరాత్మను నిర్లక్ష్యం చేస్తున్నది.

ప్ర: కాశ్మీర సమస్య భారత్, పాకిస్థాన్‌ల ఐక్యత వైపుగా వేసే మొదటి అడుగు అని విశ్వసిస్తున్నాను.

స: సర్వోన్నత జ్ఞానం దాని విషయం చూస్తుంది.

*

భూమి మీద ఆధ్యాత్మిక జీవితమును స్థిరపరచడానికి భారతదేశము ప్రపంచ గురువు కావాలని కోరుతున్నాను. కానీ భరతమాత, ఈ ఉన్నత స్థానమును ఆక్రమించాలంటే రాజకీయంగా, నైతికంగా, భౌతికంగా అర్హత పొందడం తప్పనిసరి కాదా? ఎటువంటి సందేహము లేకుండా — వర్తమానం కొరకు చేయవలసింది చాలా వున్నది.

*

ప్ర: మన ప్రస్తుత ప్రభుత్వములో ఈ గందరగోళ స్థితి ఎందుకు వుంది? ఇది మంచి, సత్య పాలనల కోసము అవసరమైన మార్పుకు సంకేతమా?

స: రూపాంతరీకరణను తిరస్కరిస్తూ ప్రతిచోటా అశాంతి, అయోమయం అసత్యం పెల్లుబకటానికి కారణం, ప్రపంచంమొత్తం మీద పరమసత్య, క్రియాశక్తి బరపే వత్తిడే కారణం

CWM 13:365-66

ప్రశ్న 1: ఒకవేళ భారతదేశము గురించి ఒక వాక్యములో మీ దర్శనాన్ని సంక్షిప్తంగా చెప్పమని మిమ్ములను అడిగితే మీ సమాధాన మేమిటి?

స: భారతదేశ నిజమైన భవిష్యత్తు ప్రపంచ గురువుగా వుండటమే.

ప్ర 2 అదే విధంగా మీరు దర్శించిన సత్యతను వ్యాఖ్యానించమంటే, ఒక వాక్యంలో ఎలా వివరిస్తారు?

స: ప్రస్తుత వాస్తవికత శాశ్వత సత్యాన్ని దాచిపెట్టే ఒక పెద్ద అసత్యం.

ప్ర 3: మీ ప్రకారంగా దర్శనానికి, వాస్తవికతకు మధ్యన నిలబడే మూడు ముఖ్య అవరోధాలు ఏవి?

స: అజ్ఞానము; భయము; అసత్యము.

ప్ర 4: స్వాతంత్ర్యము పొందినప్పటి నుండి భారతదేశము సాధించిన మొత్తం పురోగతితో మీరు సంతృప్తి పడుతున్నారా?

స: లేదు.

ప్ర 5: ఇటీవలి కాలంలో అన్నింటికన్నా ప్రముఖమైన మన విజయం ఏది?

మీరు ఎందుకు దానిని ప్రముఖమైనదిగా పరిగణిస్తున్నారు?

స: సత్యం కొరకు పరితాపం జాగృతం కావడం. ఎందుకంటే సత్యం లేనిదే వాస్తవికత వుండదు.

ప్ర 6: అలాగే మన అత్యంత విచారకర వైఫల్యమును పేర్కొనగలరా? దేని ఆధారంగా దానిని ఎంతో శోచనీయమైనదిగా పరిగణిస్తున్నారు?

స: కుటిలత్వం. ఎందుకంటే కుటిలత్వం వినాశనమునకు దారి తీస్తుంది.

CWM 13:358-59

భారతీయ విద్యావిధానంలో మౌలిక సమస్యలు

ప్ర 1: జాతీయ, అంతర్జాతీయ జీవనవిధానాన్ని, వర్తమాన, భవిష్యత్తులను దృష్టిలో వుంచుకొని చూస్తే విద్యావిషయంగా భారతదేశం లక్ష్యం ఏమిటి?

స: అసత్యాన్ని నిరాకరిస్తూ,సత్యాన్ని అభివ్యక్తం చేయడానికి తన బిడ్డలను సంసిద్ధం చేయాలి.

ప్ర 2: ఈ ఉన్నత లక్ష్యమును సాక్షాత్కరించుకోవటానికి దేశము ఏ అడుగులు వేస్తూ ముందుకు సాగాలి? ఆ దిశగా ఎలా మొదలు పెట్టాలి?

స: ఆత్మను అభివ్యక్తం చేయటానికి పదార్థమును సిద్ధం చేయాలి.

ప్ర 3: భారతదేశ యధార్థ ప్రతిభ లేక ప్రజ్ఞాపాటవాలు యేమిటి? ఆమె భవిష్యత్తేమిటి?

స: ఆత్మ అభివ్యక్తిగా పదార్థం తయారైతే తప్ప, అది అసత్యం, నిర్వీర్యం అని ప్రపంచానికి బోధించడం.

ప్ర 4: భారతదేశంలో విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాల పురోగతిని శ్రీమాత ఏ విధంగా చూస్తున్నారు? మానవుడిలోని ఆత్మ అభివృద్ధికి ఇది ఏ విధంగా సహాయపడుతుంది?

స: దీని ఒకే ఒక ప్రయోజనము భౌతిక ఆధారమును ఇంకా బలంగా, సంపూర్ణంగా ఆత్మ అభివ్యక్తికి ఇంకా ఉపయుక్తంగా చేయటం.

ప్ర 5: జాతీయ ఐక్యతను గురించి దేశం అధికంగా ఆలోచిస్తుంది. ఈ విషయాలలో శ్రీమాత దృక్పథం ఏమిటి? భారతదేశము ఎలా తన కొరకు, ప్రపంచం కొరకు తన బాధ్యతను ఏ విధంగా నిర్వర్తిస్తుంది?

స: జాతులన్నీ ఒక్కటి అవ్వడమే, ప్రపంచారాన్ని వత్తిడి చేసే భవిష్యత్తు. కానీ

జాతు లన్నింటి ఏకత సాధ్యం కావాలంటే, ప్రతి దేశము మొదట తన స్వీయ ఏకతను యథార్థం చేసుకోవాలి.

ప్ర 6: భారతదేశాన్ని అధికంగా వేధిస్తున్నది భాషా సమస్యనే. ఈ విషయంలో మన సముచిత వైఖరి ఎలా వుంటుంది?

స: ఏకత అన్నది ఒక సజీవ వాస్తవం అవ్వాలి తప్ప నిరంకుశమైన నియమం కాగూడదు. భారతదేసం ఏకమయినపుడు అందరికీ అర్థమయ్యే ఒక భాషను తనంతట తానే అప్రయత్నంగా యేర్పాటు చేసుకొంటుంది.

ప్ర 7: సహజంగా విద్య అక్షరాస్యతగా, సాంఘిక హోదాగా మారింది. ఇది ఒక అనారోగ్య ధోరణి కాదా? కానీ విద్యకు దాని ఆంతరిక విలువ, సహజసిద్ధమైన ఆనందానుభూతిని ఎలా ఇవ్వగలము?

స: లోకారూఢ నియమాల నుండి బయటకు వచ్చి అంతరాత్మ యెదుగుదలపై పట్టుబట్టాలి.

ప్ర 8: ఎటువంటి భ్రమలు, భ్రాంతులు మన విద్యను నేడుచుట్టు ముట్టుతున్నాయి? వాటిని మనము తొలగించుకోవడం ఎలా సాధ్యమవుతుంది?

స: విజయము, జీవనోపాధి, ధనములను అన్నింటికన్నా అతి ముఖ్యమైనవిగా భావించడం జరిగింది. ఆత్మతో అనుసంధానానికి, అస్తిత్వసత్యంయొక్క అభివృద్ధికి, అభివ్య క్తానికి ఇవ్వవలసిన అద్వితీయమైన ప్రాముఖ్యతపై పట్టుబట్టాలి.

*

ప్ర: మహనీయ మాతా, భారతదేశానికి మాత్రమే వర్తించే జాతీయ విద్యావిధానము వుండకూడదు, సమస్త మానవజాతికి ఒక మూలాధారక ఆవశ్య విద్యను అందించాలి అన్నది మన లక్ష్యము. ఆమె గత సాంస్కృతిక సంఘర్షణ, వైశిష్ట్యతచే, ఆ దేశ ప్రత్యేక హక్కు, తన యెడల దానికి గల ప్రత్యేక బాధ్యత వల్ల భారత ప్రత్యేక విద్యావిధానము తయారైనది అనేది సత్యం కాదా? ఎలా తీసుకున్నా ఈ ఆవశ్య విద్య నా వరకు భారతదేశ జాతీయవిద్యనే. వాస్తవానికి, దీనిని నేను ప్రత్యేక గుణ వైవిధ్యాలతో వున్న ప్రతి జాతికి చెందిన జాతీయవిద్యగా పరిగణిస్తాను. ఇది సముచితమా, శ్రీమాత దీనిని ధృవపరుస్తారా లేదా అన్నది నాకు అనుమానమే..

స: అవును. ఇది నిశ్చయంగా సముచితమే. నాకు నీ ప్రశ్నలకు సమాధాన మిచ్చే

సమయం వుండి వుంటే, ఆ సమాధానంలో ఇది కొంత భాగం అయి వుండేది. భారతదేశానికి ఆత్మజ్ఞాన ముంది, నిశ్చయంగా వండేది, కానీ ఆమె పదార్థమును నిర్లక్ష్యం చేసి అలా చేసినందువల్ల బాగా నష్టపోయింది. పశ్చిమ దేశాలకు పదార్థం గురించిన జ్ఞానముంది. కానీ వారు ఆత్మను నిరాకరించి అలా నిరాకరించినందు వల్ల బాగా నష్టపోయారు. ఒక సమగ్ర విద్యను కొంత మార్పులతో ప్రపంచంలోని అన్ని జాతులకు అనుకూలంగా మలచాలి. ఇది పదార్థము పూర్తిగా వృద్ధిచెంది, ఉపయోగపడేటట్టుగా దాని మీద ఆత్మయొక్క న్యాయసమ్మతమైన అధికారమును తిరిగి తీసుకువస్తుంది.

క్లుప్తంగా నేను చెప్పాలని కోరుకునేది ఇది.

CWM 13:360

యోగమును ఒక విద్యగా గుర్తించాలని వారిని (ప్రభుత్వమును) నేను కోరుతున్నాను. ఇది మన కొరకు కాదు, దేశం కొరకు.

పదార్థం రూపాంతరం చెందుతుంది, అది గట్టి ఆధార మవుతుంది, జీవితం దివ్యమవుతుంది. భారతదేశం ముందుండి నడిపించు గాక!

CWM 12:252

వందేమాతరం

జననీ! నీకు వందనం
జలజల పారె జీవనదులతో భాగ్యవంతమై
సుశోభిత ఫలభరిత వనములతో ప్రకాశవంతమై
హాయి నిచ్చు శీతల పవనాలతో
దట్టమైన పైరుపంటల నాట్యములతో
సశ్యశ్యామలమై అలరారు శక్తి మాతా! స్వేచ్ఛామయీ:
శీతల శాఖలపై, ఉధృత మహాప్రవాహాలపై జాలువారిన
స్వప్న వైభవ వెన్నెల కాంతులతో
సుమ వికసిత తరువులను ధరించిన ధాత్రీ!
జననీ! సౌఖ్యప్రదాయిని

మృదు మధురహాసిని!
జననీ! నీ శుభచరణములను ముద్దాడుతున్నాను
మృదుమధుర భాషిణీ జననీ!
అమ్మా! నీకు వందన మొనరించుచున్నాను

నీ నేలపై నీవు బలహీనురాలవని అన్నది ఎవరమ్మా?
నీ కోసం శతసహస్ర హస్తాలు ఖడ్గాన్ని ఝుళిపిస్తాయి

శతసహస్ర స్వరాలు భీతి గొల్పే నీ నామాన్ని గర్జిస్తాయి.
దూరతీరాలకు మార్మ్రోగె స్వరఘోష
అంతర్గత మహాశక్తులతో విలసిల్లే జననీ!
పరమేశ్వరీ! నిన్నే నేను పిలుస్తున్నాను (వేడుకుంటున్నాను)
రక్షించి పాలించేది నీవే! లేచిరా! రక్షించు
ఎవరిపై శత్రుమూకలు ఖండాంతరాలు దాటి ధైర్యంతో దాడి చేశాయో
అమె కోసం నేను దుఃఖిస్తున్నాను
ఆమె శృంఖలాలను ఛేదిస్తాను

మాతా!
నీవే జ్ఞానమయివి, న్యాయప్రదాతవు
నీవే మా హృదయానివి, మా ఆత్మవు, మా శ్వాసవు
నీవే మృత్యువుని జయించె మా హృదయ సంభ్రమం.
నీవే మా బాహువుల్లో ధృడత్వం
నీవే సౌందర్యం, నీదే మోహనరూపం
మన ప్రతి కోవెలలో దివ్యవిగ్రహమై వెలుగొందేది...
నీ దివ్యమంగళ రూపమె

దండించె హస్తాలతో, మెరిసే కరవాలంతో ప్రభవించె దుర్గవు, శక్తివి, మహరాజ్ఞివి,
నీవె పద్మాసన స్థితవైన లక్ష్మివి.

శత-స్వరాల కావ్యగానమూర్తివి,
శుద్ధ, సంపూర్ణ, నిరుపమాన జననీ! ఒక్కసారి విను
గలగల పారె వాగులతో సమృద్ధమైన (భాగ్యవంతమై)
కళకళలాడె వనములతో సుందరమై
శ్యామవర్ణినివి, నిష్కాపట్యిక ఆత్మ ధవళ కాంతివి
భూషిత శిరోజములతో,
నీ దివ్యదరహాస వైభవమ్ముతో,
అసమాన సుందరరూపిణి, పరమ పావని
సంపద నిచ్చు హస్తములు, సదా భాగ్యమ్ము వర్షింపగా?
జనని, నా ప్రియధాత్రీ!
మధుర స్వరూపిణి, నీకె వందన మొనరించుచున్నాను.
జగజ్జనని, స్వేచ్ఛామయి! నీకు వందనము.

వందేమాతరం (వచనానువాదం)

ఓ మాతా! నీకు వందన మొనరించు చున్నాను. నీ శోభ సాటిలేనిది, అది జీవనదులతో, ఫలభరిత సమృద్ధమై, దక్షిణపు శీతల పవనాలతో, ఫలసాయ మిచ్చు పంటలతో నిండుగా ఉండె గాఢ వర్ణధాత్రి, జగజ్జననివై వెలుగొందు మాతా! నీ రాత్రులు వెన్నెల కాంతుల వైభవంలో పులకించి పోతున్నాయి. నీ భూములన్నీ వికసించిన పుష్పాలుగల వృక్షాలను వస్త్రంగా ధరించి సౌందర్యంతో అలరారుతున్నాయి. నీవు మధురహాసినివి, మధురభాషిణివి, ఓ మాతా! వరప్రదాయినీ, ఆనందప్రదాయినీ!

(డబ్బెది మిలియన్లు) అసంఖ్యాక కంఠాలు తీవ్రంగా గర్జన చేస్తున్నాయి. దానికి రెట్టింపు హస్తాలు పదునైన ఖడ్గాలను ఝళిపిస్తూ పైకి లేచాయి. ఎవరు నీవు బలహీనమైన దానివని చెప్పారు (అన్నారు)? అసంఖ్యాక శక్తులను స్వాధీనం చేసుకున్న సాటిలేని మేటిశక్తివి. మమ్ము సదా రక్షించె ఆ జననికి వందనం, తన శక్తియుక్తులతో శత్రు సమూహాలను తరిమికొట్టె ఆ మాతకు నేను వినమ్రమనై వందనము చేయుచున్నాను.

నీవే జ్ఞానానివి, నీవే మాకు దారి చూపి నడిపించేది. నీవే మా హృదయాల్లో నిండి

ఉన్నది, నీవే మా ఆత్మవు, అసలు నీ కోసమె ఈ దేహం, ఈ జీవనం, నీకే అంకితం. ఓ మాతా! మా బాహువుల్లో శక్తి నీవే, మా హృదయాల్లో నీవే ప్రేమగా, విశ్వాసంగా వెలుగొందుతున్నావు. జననీ! కోవెలలో మేం ప్రతిష్ఠించేది నీ రూపమె.

నీవె దశాయుధ సంపన్నవై యుద్ధానికి సిద్ధమైన దుర్గవు, పద్మాలతో క్రీడించె పద్మప్రియవు, కమలవు, వాగ్దేవివి, సర్వ విద్యా ప్రదాయినివి, నీకె నేను వందన మొనరించుచున్నాను. ఓ భాగ్యము నిచ్చు శుభదేవతా! శుద్ధము, పవిత్రము ఐన నీకు సాటి లేరు వేరెవ్వరు! నీ ముందు శిరస్సు వంచి నిలిచాను. పుష్కలమగు జలములతో, సమృద్ధ ఫలములతో విలసిల్లే మా మాతకు వందనం! నీ వు గాఢమైన వర్ణముచే ప్రకాశిస్తావు, నిష్పక్షపాతమైన రీతి నీది, మధుర దరహాసంతో సర్వాలంకార భూషణభూషితవై వెలుగొందె నీవు సకల ఐశ్వర్యాలకు అధిపతివి, సామ్రాజ్య లక్ష్మివి, ఓ మాతా! జననీ! నీవు రత్నగర్భవు.

మాతృదర్శనం (భారతమాత దర్శనం)

ఈ విశ్వమంతా ఆమె పాదాక్రాంతమై ఉంటె, ఎవరన్నారు మన అమ్మ బిచ్చకత్తె అని, కుమారులైన సిక్కులు, క్షత్రియులు, రాజపుత్రులు స్వయంగా ఆమె సైన్యంగా ఉండగా ఆమెకు ఎదురు లేదు. 'వందేమాతరం' అన్న గీతం బెంగాల్లో మార్మ్రోగు తూ అందరిని శక్తివంతం చేస్తోంది. ఈ నాటికీ మరాఠా వీరుడైన శివాజీ వైభవం మహారాష్ట్రలో జాగృతమై ఉంది. ఎదురులేని పర్వత పుత్రులు అసంఖ్యాకులు బృందాలుగా సాగె భిల్లులు, గొండులు, ఖర్ వార్లు, స్వతంత్రులైన నేపాలీలు, మల్లెలు వేలీయులు, గాలో కొండజాతివీరులు — ఎందరో, ఎలా లెక్కపెట్టగలం అందరిని — అందుకె ఆమె పుత్రులు విభిన్న ప్రదేశాలకు చెందిన వీరపుత్రులు. ఇంకా మొగలాయులు, పఠాన్లు, నాగులు — ఎన్నని వర్ణించగలం, సముద్రతీరపు ఇసుకతిన్నెలు.... ఆమెకు ఆమె బిడ్డలే అంతులేని ఐశ్వర్యం. గంగా, సింధు మరియు మరెన్నో నదుల సుందర తీరాలతో, పచ్చని పైరులను వస్త్రంగా ధరించిన మా జనని హిమాలయ, వింధ్య పర్వతాలలో ఈనాటికి ప్రతిధ్వనించె రుక్కులు, సామ గానాలు మార్మ్రోగుతున్నాయి. ఈ నాటికీ ఈ భారతమాత మనం అందుకోలేని, చేరలేని మహాపర్వతాలు, ఎగిసిపడె జలపాతాల మూలస్థానాలలో వుంది. — ఎన్నో

ఇంకా ఆమెలో మనం అందుకోలేని మర్మాలు, అనేక అద్భుత రహస్యాలు... అందుకె ఆమె మన జనని — భారతమాత, ఆమెకు నా వందనం.

CWSA 9:453 అనువాదం: శ్రీమతి. డి. సత్యవాణి (8886522609)

భవాని భారతి

భవాని భారతి

ఓం నమో చండికాయై

భవానీ అమ్మకు కొండల మధ్య ఓ దేవాలయం నిర్మించి అర్పించాలని ఈ పవిత్ర కార్యంలో సహాయపడమని అమ్మ బిడ్డలందరికీ పిలుపు వెళ్ళింది.

భవాని ఎవరు?

భవాని మాత ఎవరు? ఆమెకు ఆలయాన్నెందుకు నిర్మించడం?

భవాని అనంత శక్తి.

తన నియమిత మార్గాలలో శక్తివంతంగా, శాశ్వత చక్రగతుల రూపంలో తిరుగుతున్నట్లు సాగే ప్రపంచ పరిభ్రమణాలను, కలిగించే చక్రాన్ని తిరిగేటట్లు శాశ్వతుని నుండి యేది ప్రవహిస్తూ వస్తుందో ఆ అనంత ఊర్జం , మానవుని దృష్టికి వివిధ పార్శ్వాలలో, అనంత రూపాలలో, బృహత్తరంగా కన్పిస్తుంది. ప్రతి పార్శ్వం ఒక యుగాన్ని సృజించి తమ ముద్ర వేస్తుంది. కొన్ని కాలాలలో ఆమె ప్రేమ, కొన్ని కాలాల్లో ఆమె జ్ఞానం, కొన్ని కాలాల్లో ఆమె నివృత్తి, కొన్ని కాలాల్లో ఆమె కరుణ. ఈ అపారమయిన శక్తి భవాని, ఆమె దుర్గ గూడా, ఆమె కాళి, ఆమె ప్రేమమయి రాధ, ఆమె లక్ష్మి; ఆమె మన తల్లి, మనందరినీ సృజించింది.

భవానీ అంటే శక్తి

ప్రస్తుత యుగంలో అమ్మ ప్రచండ బలానికి తల్లిగా వ్యక్తమయింది. ఆమె పవిత్ర శక్తి.

పూర్తిగా శక్తి రూపంలోని తల్లిగా మొత్తం ప్రపంచం అభివృద్ధి చెందుతున్నది

కనులు పైకెత్తి మన చుట్టూ ఉన్న ప్రపంచం మీద దృష్టి సారిద్దాం. మనం ఎటు వైపు తేరి చూసినా మన దృష్టి ఎదుట అపరిమిత ఊర్జ రాశులు పైకి లేచి కన్పిస్తాయి. ప్రచండవేగం గల, నిర్దాక్షిణ్య క్రియాశక్తులు బ్రహ్మాండమయిన శక్తిరూపాలు, భయంకర క్రియాశక్తి వరుసలు కన్పిస్తాయి. అన్నీ పెద్దగా, బలంగా అభివృద్ధి చెందు తున్నాయి. సంగ్రామ శక్తి, సౌభాగ్య శక్తి, విజ్ఞానశాస్త్ర శక్తులు పదింతలు బలీయమైనవి, భయంకరమైనవి తమ కార్యకలాపాల్లో వందరెట్లు ఎక్కువ భీకరమయినవి, వేగవంతమయినవి అవిరామంగా పనిచేస్తూ ఉంటాయి. నమోదు చేసిన చరిత్రలో ముందెన్నడూ లేనంతగా వనరులలో, ఆయుధాలలో, పరికరాలలో వెయ్యిరెట్లు ఎక్కువ ఫలవంతమయినవి. ప్రతి చోటా అమ్మ పనిచేస్తున్నది; ఆమె మహోన్నత మయిన రూపుదిద్దే హస్తాలనుండి రాక్షసులు, అసురులు దేవతల మహాకాయ రూపాలు ప్రపంచక్షేత్రం లోనికి దూకుతుంటాయి. పశ్చిమాన గొప్ప సామ్రాజ్యాలు నెమ్మదిగా అయినప్పటికీ మహోన్నతంగా పైకి రావడం చూశాము, జపాను జీవితంలో వేగవంత మయిన, ప్రతిఘటింపలేని ఉగ్రమైన దూకుడు చూశాము. తమస్సు లేక రజస్సుతో నలుపు లేక రక్తపు ఎరుపుతో కప్పబడిన మ్లేచ్ఛశక్తులు కొన్ని వున్నాయి. నివృత్తి, కేవల ఆత్మ-బలిదాన పవిత్రజ్వాలలో స్నానమాడిన ఆర్యశక్తులు; కాని అవన్నీ పునఃరూప మివ్వబడుతున్న, సృజిస్తున్న ఆమె నూతన దశలో అమ్మే. పాతవాటి లోనికి ఆమె స్ఫూర్తిని నింపుతున్నారు; నూతనత్వాన్ని జీవితం లోనికి సుడులు త్రిప్పుతూ ఆమె ప్రవేశపెడ్తున్నది.

భారతదేశంలోని మనం శక్తిహీనులమయి అన్నిటిలో అపజయ మొందుతున్నాము

అయితే భారతదేశంలో శ్వాస మందగించింది. దివ్యావేశం రావడానికి సమయం పడుతుంది. పురాతన మాత అయిన భారతం పునరుజ్జీవితానికి పెనగులాడుతున్నది. అత్యంత బాధతో, కన్నీటితో పెనుగులాడుతున్నది, కాని ఆమె పెనగులాట వ్యర్థమవు తున్నది. ఎంతో విశాలమూ, ఎంతో బలశాలియైన ఆమెను బాధించే దేమిటి?

అపరిమితమయిన లోపమేదో అక్కడ తప్పక ఉండి ఉంటుంది, మనకు ప్రాణ సమానమయినది కావాలి; ఆ మచ్చ పైన మన వ్రేలుంచడం కష్టమేమీ కాదు. మనకు మిగిలినవన్నీ ఉన్నవి, కాని మనం బలం లేకుండా, శక్తి శూన్యులమై ఉన్నాము. మనం శక్తిని వదిలిపెట్టేశాం. కాబట్టి శక్తి మనను వదిలిపెట్టింది. మన హృదయంలో, మన మేధస్సులు, మన బాహువులలో అమ్మ లేదు. పునరుజ్జీవించాలన్న ఆ కాంక్ష మనకు పుష్కలంగా ఉన్నది, అక్కడ కొరతేమీ లేదు. మతంలో, సమాజంలో, రాజకీయాలలో ఎన్ని ప్రయత్నాలు జరిగినవి, ఎన్ని ఉద్యమాలు ఆరంభమయినవి! కాని అదే విధి వాటిని అధిగమించింది, లేక వాటన్నింటిని అధిగమించడానికి సిద్ధమవు తున్నది. కొంతకాలం పాటు వర్ధిల్లుతాయి. తదుపరి ప్రేరణ క్షీణిస్తుంది, జ్వాల ఆరిపోతుంది, అది తట్టుకుని ఉన్నప్పటికీ ఖాళీ గవ్వతో, బ్రహ్మ వెళ్ళిపోగా మిగిలిన రూపాలే లేక తామసంతో, జడత్వంతో ఆవహింపబడి ఉంటాయి. మన ఆరంభాలు మహోన్నతం, కాని వాటికి తదనంతర కథ గానీ, ఫలంగానీ లేవు.

మన మిప్పుడు మరొక దిశలో ఆరంభిస్తున్నాము. పేదదయిన భూమిని సంపన్నం చేయడానికి, పూర్వస్థితికి తీసుకురావడానికి గొప్ప పారిశ్రామిక ఉద్యమాన్ని ఆరంభించాము. మొట్టమొదట ఓ అత్యావసరమైన దానిని ఆశించకపోతే, శక్తిని సంపాదించకపోతే, అనుభవంతో నేర్చుకొనకపోతే ఈ ఉద్యమం మిగిలినవాటి మార్గం లోనే తప్పక పయనిస్తుందని మనం గ్రహింపము.

శక్తి లేని మన జ్ఞానం మృతప్రాయమైంది.

మనకు లేనిది జ్ఞానమా? జాతి ఆరంభమైనాటినుండి ఎక్కడ జ్ఞానం ఆర్జింపబడి, దాచిపెట్టబడి ఉన్నదో ఆ దేశంలో పుట్టి పెరిగిన భారతీయులం మనం. ఎన్నోవేల సంవత్సరాల వారసత్వంగా లభించిన సంపద మనలో ఉన్ది. ఉన్న నిలువకు మరింత జోడించడంకోసం ఈనాడు గూడా మనలో నుండి గొప్ప మహామహులమయిన జ్ఞానులెందరో ఉత్పన్నమయ్యారు. మనశ్శక్తి కుంచించుకు పోలేదు, మన మేధోకరవాలపు టంచు మొక్కవోలేదు. దాని స్వీకరణ నమ్యత గతంలో ఉన్నట్లు బహువిధాలైంది. మన పాదాలకు ఆసరానిచ్చే ఊతకర్రగా, మన చేతిలో ఆయుధంగా ఉండవలసింది. మనను హరిస్తున్న విషమయింది. ఎందుకంటే గొప్పవాటిని, మనం ఉపయోగించక పోయినా లేక దురుపయోగంచేసినా అవి వాటిని ధరించినవానినే నాశనం చేస్తాయి.



(ఐక్య భారతదేశ చిత్రపటం క్రింద వున్నది. (మదర్ సమ్మతించిన భారతదేశ రేఖాచిత్రంలో పాకిస్తాన్ నేపాల్, సిక్కిం,బూటాన్, బంగ్లాదేశ్, బర్మా, శ్రీలంకలు కూడా ఉన్నాయి. క్రింది మొదట వాక్యంలో విభజన అని పేర్కొన్నది పాకిస్తాన్, భారతదేశాలది)

చిత్రపటం విభజన తర్వాత తయారుచేసింది.

తాత్కాలిక రూపాలు ఎన్ని ఉన్నప్పటికీ భారతదేశ యధార్థ చిత్రపటం. దీని గురించి ప్రజలెలా ఆలోచించినప్పటికీ — యిదే.

జూలై 29, 1964

అది వాటి స్వభావం. అప్పుడు మన జ్ఞానం అమిత తామస భారంతో బరువయి పోతుంది. అశక్తత, జడత్వాల శాపానికి లోనై ఉంటుంది. ఈ రోజులలో మనం విజ్ఞానశాస్త్రాన్ని సంపాదించితే అంతా బాగుంటుందనే భ్రాంతిలో వున్నాం. మన కిప్పటికే ఉన్న జ్ఞానంతో ఏమి చేశామని. విజ్ఞానశాస్త్రి జ్ఞానాన్నిప్పటికే సంపాదించు కున్నవారు భారతదేశానికేమి చేయగలరని ముందు ప్రశ్నించుకుందాము. అనుకరించి కొత్తవాటిని ఆరంభించే చొరవచేసే శక్తి లేక ఇంగ్లాండువారి పద్ధతులను చూసి చేయడానికి పెనుగులాడాము. కాని అందుకు మనకు తగిన బలం లేదు. ఇప్పుడు ఇంకా ఎంతో శక్తివంతులయిన జపానువారి పద్దతులను అనుకరించబోతున్నాం. అంతకన్నా బాగా చేయగలమా? ఐరోపాశాస్త్రం యిచ్చే గొప్ప జ్ఞానశక్తి మహాకాయుని చేతుల్లో ఓ ఆయుధం, అది భీమసేనుని గద, దానిని ఉపయోగించే ప్రయత్నంలో తనను తాను నలగ గొట్టుకోవడం తప్ప దానితో బలహీనుడు యేమిచేయగలడు?

శక్తి హీనమయిన భక్తి జీవించలేదు, కర్మ చేయలేదు.

లేదనుకుంటున్నది ప్రేమ, ఉత్సాహం, భక్తులా? ఇవి భారతీయ స్వభావంలో అస్థిగతమయినవే. కాని శక్తి లేకపోతే ఏకాగ్రతతో ఉండలేము. దిశానిర్దేశం చేయలేము. భద్రపరచనూలేము.భక్తి దుముకుతూ ఉండే జ్వాల, శక్తి దానికి ఇంధనం.ఇంధనం తక్కువయితే, జ్వాల ఎంత సమయంపాటు జ్వలిస్తుంది? జ్ఞానంతో ఉత్తేజితమయిన బలమయిన స్వభావానికి కర్మతో శిక్షణ గరుపబడి మహాశక్తినిచ్చే దైవంపట్ల ప్రేమతో, ఆరాధన తో తనను తాను ఉద్దరించుకుంటుంది. తట్టుకొని నిలిచేటటువంటి భక్తి ఆత్మను దైవంతో ఎప్పటికీ ఐక్యంచేసి ఉంచుతుంది. కాని పరిపూర్ణ భక్తి బహుగొప్ప ఉరవడిని తట్టుకోవడానికి బలహీన స్వభావం మరింత అల్పమవుతుంది. ఓ క్షణంపాటు అతడిని పైకెత్తినప్పుడు ఆ జ్వాల స్వర్గం వరకు పైకెగసినప్పటికీ అతనిని అలసిపోయిన వానిగా యింతకు ముందుకంటే బలహీనునిగా వదిలివేస్తుంది. ఏ రకమయిన వీరావేశం ఆరాధనలను ప్రాణంగా కలిగిన ప్రతికదలిక అవజయమొందుతుంది. అది బలహీన, అల్పద్రవ్యం గల మానవ పదార్థం నుండి వెలువడుతున్నంతకాలం త్వరితంగా తనను తానుహరించుకొంటుంది.

కాబట్టి భారతదేశ అవసరం ఒక్క శక్తే

ఎంత లోతుగా వెళ్తే అంతగా మనం కావాలనుకుంటున్న ఆ ఒక్కటి, అన్నింటికంటే ముందు సంపాదించాలని మనం ప్రయత్నించవలసింది శక్తి కోసమని ఒప్పుకుంటాం. భౌతికశక్తి మానసిక శక్తి, నైతికశక్తి కాని వీటన్నింటినీ మించి మిగిలినవాటన్నింటికీ మూలమయిన తరగని నశింపని ఆ ఒక్క ఆధ్యాత్మిక శక్తి మనకు చేరుతుంది. శక్తి లేనప్పుడు మనం కలలో మనుషులవంటి వారమే, చేతులుంటాయి గాని, అందుకోలేవు. కొట్టలేవు. పాదాలుంటాయి గాని పరుగెత్తలేవు.

వృద్ధురాలయి, సంకల్పం దుర్బలమయిన భారతదేశం పునర్జన్మించాలి

ఏమి చేయాలని ఎప్పుడు ప్రయత్నించినా ప్రథమవీరావేశ ఉధృతి ఖర్చయిన తర్వాత మనను దుర్బలం చేసే నిస్సహాయత ఆవరిస్తుంది. వయసుపై బడి అనుభవమున్న వృద్ధుల విషయంలో వారి సంకల్పశక్తులను క్రియాశక్తులను అత్యధిక జ్ఞానం కదలకుండా చేయడం తరచు చూస్తాము. ఓ గొప్ప అనుభూతి ఓ గొప్ప అవసరం వారిని ముంచెత్తినప్పుడు, దాని సూచనలను కర్మలో పాటించ వలసిన అవసరమున్నప్పటికీ సంకోచిస్తారు.సుదీర్ఘంగా ఆలోచిస్తారు, చర్చిస్తారు, తాత్కాలిక ప్రయత్నాలు చేస్తారు, వదిలేస్తారు. ఎంతో సూటిమార్గాన్ని ఎన్నుకోకుండా వాటిని వదిలేసి, భద్రమయిన సులభమయిన మార్గం తనకు తానుగా సూచితమౌతుందేమోనని నిరీక్షిస్తారు. మన జాతి అటువంటి వృద్ధులవలె జ్ఞానభాండాగారాలతో అనుభూతి చెందగల, కోరుకొనగల సామర్థ్యంతో పెరిగినప్పటికీ సోమరితనం వలన దుర్బలమయిన పిరికితనం, దుర్బలమయిన బలహీనతవలన అవిటితనానికి లోనైంది. భారతదేశం సజీవమవాలంటే ఆమెను తిరిగి యవ్వనవంతం చేయాలి. కట్టలు త్రెంపుకొని పొర్లుతూవస్తున్న శక్తిని ఆమెలోనికి గుమ్మరిల్లేటట్లు చేయాలి. గతకాలాల్లో ఉన్నట్లు ఆమె ఆత్మ అలలువలె విస్తారం శక్తివంతమయి సంకల్పానుసారం ప్రశాంతమయిన లేక కల్లోల సముద్రమవ్వాలి. కర్మ లేక క్రియాశక్తి సంద్రమవ్వాలి.

మనలో ఎందరో తామసంతో, జడత్వపు చీకటితో భారమయిన సైతాను పూర్తిగా జయింపబడడంవలన భారతదేశం క్షీణించిందని, రక్తహీనమయిందని జీవరహితమని, పూర్వస్థితికి తీసుకురాలేనంత బలహీనమయిందని ఈ రోజుల్లో అలా తీసుకురావడం అసాధ్యమని అంటున్నారు. ఇది చెప్తున్నవారు మూర్ఖులు, క్రియాశూన్యులు. అతడు కోరుకుంటే తప్ప ఏ మనిషయినా ఏ దేశమయినా, బలహీనపడ నవసరంలేదు. ప్రయత్నించి తాను లుప్తమయి పోవాలను కుంటే తప్ప ఏ మనిషయినా దేశమయినా నశింపవలసిన అగత్యం లేదు.

ఒక్క జాతి అంటే ఏమిటి? లక్షలాది ప్రజాశక్తి

జాతి అంటే ఏమిటి? మన మాతృ దేశమంటే ఏమిటి? ఇదొక భూభాగమే కాదు. ఒక అతిశయోక్తి కాదు. మనోకల్పన కాదు. రాశిగా తయారైన లక్షలాది దేవత లందరి శక్తులనుండి ఉద్భవించిన ఒక జీవి మహిషాసురమర్థినిగా అయ్యినట్లుగానే లక్షలాది శక్తి రూపప్రజల శక్తులు కూడిన ఒక ప్రచండ శక్తి. ఈ మాతృభూమి యీ జాతి శక్తి భవాని భారతి, ముప్పై కోట్ల ప్రజలశక్తియొక్క సజీవ ఐక్యత, కాని ఆమె నిష్క్రియాత్మకము తామసము అనే గారడి చక్రంతో బంధింపబడి తన లోనికి తాను కూరుకుపోయే జడత్వంలో పుత్రుల మూర్ఖత్వంలో బందీయై యున్నది. ఈ తామసాన్ని వదిలించుకోవడానికి లోనున్న బ్రహ్మంను మనం మేల్కొల్పక తప్పదు.

అనువాదం: అరుణామోహన్ (9866117137)

ఒక జాతీయతను సృష్టించుకోవటమో లేక నశించటమో అనేది మన స్వయం నిర్ణయం

కొన్ని వేలమంది పుణ్యాత్ములు, సాధువులు, సన్యాసులు వారి జీవితం ద్వారా మౌనంగా మనకు బోధించిన దేమిటి? భగవాన్ రామకృష్ణ తన వ్యక్తిత్వం నుండి మనకు ప్రసరింపజేసిన సందేశం ఏమిటి? సింహసదృశ హృదయుడైన వివేకానందుడు ప్రపంచాన్ని గడగడలాడించిన తన వాగ్ధాటి మౌలికాంశం ఏమిటి? ఈ ముప్పైకోట్ల

ప్రజలలో సింహాసనాన్ని అధిష్టించిన రాజునుండి శ్రమజీవనం చేసే కూలివాడివరకూ సంధ్యావందనం లో మమేకమయిన బ్రాహ్మణుడి నుండి వెలివేయబడిన అంటరాని వాడివరకూ అందరిలో భగవంతుడు నివసిస్తున్నాడు.

మనమంతా దేవతలమే, సృష్టి కర్తలమే. ఎందుకంటే భగవంతుడి శక్తి మనలో ఉంది. జీవితమంతా ఒక సృష్టి. కేవలం కొన్ని కొత్త రూపాలను సృజించటమే సృష్టి కాదు. వాటిని సంరక్షించటం కూడా సృష్టిగానే పరిగణించబడుతుంది. అలాగే వాటిని నాశనం చెయ్యటం కూడా. మనం దేనిని సృజించా లనుకుంటున్నామో దానిని మనలో విశ్రమించి ఉంటుంది. మనంతట మనం నిర్ణయించుకోకపోతే, మార్గాన్ని ఎంచుకోకపోతే విధి చేతిలో, మాయలో మనం కేవలం ఆటబొమ్మలుగా మిగిలిపోతాం. మనం పరమాత్మ శక్తి ఆవిష్కరణల ముఖాలం.

భారతదేశం పునరుజ్జీవించాలి. ఎందుకంటే ప్రపంచ భవిష్యత్తుకు భారతదేశపు పునర్జన్మ ఆవశ్యకం.

హిందూదేశం నశించదు, మన జాతి అంతరించిపోదు. మానవతలోని అన్ని వర్గాలకన్నా భారతదేశానికి ఉన్నతమైన ఉజ్వలమైన గమ్యం ఉన్నది. అది మానవజాతి భవిష్యత్తుకు అత్యవసరమయినది. యావత్ప్రపంచానికి భవిష్య మతాన్ని ఆమె తననుండే ప్రకటించవలసిఉంది. అదే సనాతన ధర్మం. అన్ని మతాలను, శాస్త్రాలను, తత్వాలను సామరస్యపరచి మానవతను ఒకే ఆత్మగా తీర్చి దిద్దే సనాతన ధర్మం. నైతిక క్షేత్రంలో ఆమె మానవత్వం నుండి మ్లేచ్ఛధర్మాన్ని పారద్రోలిప్రపంచంలో ఆర్యధర్మాన్ని స్థాపించవలసి ఉంది. ఇందుకు ఆమె ముందుగా తాను ఆర్యవంతం కావలసిఉంది.

మానవజాతికి యివ్వబడిన ఈ మహత్తరము అద్భుతమైన మహత్కార్యాన్ని మొదలు పెట్టటానికి శ్రీరామకృష్ణ పరమహంస రావటం జరిగింది. వివేకానందుల బోధనలు అందుకోసమే.

ఆకార్యం ప్రమాణం చేయబడిన విధంగా ముందుకు సాగకపోతే పోవటానికి కారణం, భయంకరమైన తమస్సు అనే మబ్బులు మన ఆత్మలను కప్పివేయటానికి మనం అనుమతించాం. అవి భయం, సంశయం, మందకొడితనం. మనలో కొంత మంది భక్తిని మరికొంతమంది జ్ఞానాన్ని వారినుండి అందుకున్నారుగానీ శక్తి లోపించటం

వలన, కర్మాచరణ జరగకపోవటం వలన మన భక్తిని సజీవమైనదానిగా నిరూపించుకోలేక పోయాం. మనకు తెలుసు కాళీ శక్తి స్వరూపిణి అయిన భవాని మాతను, రామకృష్ణులు పూజించి ఆమెతో మమేకమయ్యారని. కానీ భారతదేశపు గమ్యం వ్యక్తుల దోషాలతోను అపజయాలతోనూ ఆగిపోదు. ఆ జనని మానవులు మేల్కొని, ఆమెను ఆరాధించాలని. ఆ ఆరాధనను విశ్వవ్యాప్తం చేయాలని ఆదేశిస్తుంది.

శక్తినిపొందాలి అంటే శక్తి స్వరూపిణియైన జగన్మాతను ఆరాధించాలి

శక్తి, మరింత శక్తి, మరింత అధికమయిన శక్తి మన జాతియొక్క అవసరం. కానీ కావాలనుకున్నప్పుడు శక్తి స్వరూపిణియైన జగన్మాతను కొలవకుండా శక్తి ఎలా వస్తుంది? ఆమె మనకు సహాయం చేయటానికి తనశక్తిని మనకు ప్రసాదించటానికే. తాను ఆరాధించబడాలని కోరుకొంటున్నది ఇదేమీ అద్భుతమైన కల్పన కాదు. మూఢనమ్మకం కూడా కాదు. కేవలం విశ్వంయొక్క ఒక సాధారణమైన న్యాయం. దేవతలు అడగబడకుండా తమంత తాము ప్రసన్నులు కారు. శాశ్వతత్వం కూడా మనిషికి తెలియకుండా రాదు. ఇది ప్రతి భక్తుడికీ అనుభవపూర్వకంగా తెలుసు. దివ్యాత్మ తన అవ్యక్తమైన సౌందర్యము, ఆనందాలతో జీవునిపై వర్షించే ముందు భగవంతుని కోరుకోవాలి. ఆరాధించాలి. శాశ్వతుని విషయంలో సత్యమయినదే, అతని నుండి ఆవిర్భవించే శక్తి విషయంలో కూడా సత్యం.

సత్యమార్గమయిన మతం

పాశ్చాత్య భావనలు కలిగినవారు ప్రాచీన శక్తుల మూలాలకు వెళ్ళచానికి యిష్టపడకపోవచ్చు. అలాంటి వారు కొన్ని ప్రాథమికమయిన సత్యాలను తెలుసుకోవాలి.

జపాను దేశమొక ఉదాహరణ

1. చారిత్రకంగా ఒకదేశం అకస్మాత్తుగా శక్తిని పుంజుకోవటంలో ఆధునిక జపాను దేశంకన్నా అద్భుతమైన ఘటన లేదు. ఆ దేశపు పునరుజ్జీవన కారణంగా మేధావులు ఆ శక్తి వంతమయిన జాగృతి మూలచెలమ లేమిటో మనకు చెబుతున్నారు. ఆ తరగని శక్తి మూలాలను తెలుపుతున్నారు. వారు ఆశక్తిని మతంనుండి చేరుకున్నారు.

వోయోమీ తత్త్వబోధనలు షింటోయిజం తిరిగి బలోపేతం కావటం, జపాను దేశశక్తి 'మికాడో' రూపంలో వ్యక్తిగా ఆరాధించబడటం వలన ఆ చిన్న ద్వీపరాజ్యం పాశ్చాత్యదేశపు భయంకరమైన అస్త్రాలను, శాస్త్రజ్ఞానాన్ని అతి తేలికగా అర్జునుడు తన గాండీవాన్ని సారించినట్లుగా సారించ గలిగారు.

భారతదేశపు ఆధ్యాత్మిక పునరుజ్జీవనపు బృహత్తరమైన ఆవశ్యకత

2. భారతదేశం తన మత మూలధారలనుండి తోడుకోవలసిన అవసరం జపాను దేశం కన్నా ఎక్కువ ఉంది. ఎందుకంటే జపనీయులు అంతకు ముందే ఉన్న శక్తిని పునరుత్తేజితం మరియు పరిపూర్ణం చేసుకుంటే సరిపోయింది. కానీ మనం అంతకు ముందులేని శక్తిని సృజించుకోవాలి. మన స్వభావాలను మార్చుకోవాలి. కొంగ్రొత్త మానవులుగా తిరిగి జన్మించాలి. అందుకు శాస్త్రీయమైన పద్ధతి ఏమీలేదు. అందుకు ఏ యంత్రాంగం పని చేయదు. ఆత్మ యొక్క అక్షయమైన ఆంతరిక శక్తుల నిధుల నుండి చేదుకోవటం ద్వారానే సృజించు కోగలం. సమస్త మనుగడకు మూలాధార మయిన శాశ్వతత్వం నుండి వెలువడే ఆద్యశక్తినుండి గ్రహించగలం. మళ్ళీ జన్మిం చడం నుంచె మనలోని పరబ్రహ్మను పునరుజ్జీవింప చేయగలం. అదొక ఆధ్యాత్మిక సాధన. ఏ విధమైన శారీరక లేదా మేధోపరమైన సాధనలు దానిని సాధించలేవు.

జాతి మనసుకు సహజమార్గం మతం

3. భారతదేశంలో సంభవించిన మహత్తరమైన జాగృతులన్నీ అత్యంత శక్తి వంతమయిన పరాక్రమోపేతమయిన ఆమె కాలాలన్నీ కొన్ని గంభీరమయిన ఆధ్యాత్మిక జాగృతుల మూలధారలనుండి వచ్చినవి. ఎప్పుడైతే ఈ ఆధ్యాత్మిక జాగృతి పరిపూర్ణంగా, వైభవోపేతంగా జరిగిందో, అది సృజించిన జాతీయశక్తి మహోన్నతమూ, సర్వశక్తిమంతమూ అయి నిలిచింది. దేశ ప్రగతి అసంపూర్ణంగా, తాత్కాలికంగా ముక్కలు, ముక్కలుగా ఉంటుంది. సంవిధానపు కొనసాగింపు మన జాతి స్వభావంలో నిక్షిప్తమై ఉన్నదనటానికి నిదర్శనం, మనం విదేశీయమైన యితర మార్గాల ననుసరించినపుడు చాలా ప్రయాసతో నెమ్మదిగా బాధతో అసం పూర్ణంగా గమ్యాన్ని చేరుకోవటమో లేక అసలు చేరుకోకపోవటమో జరుగుతుంది. అల్పమైన, అక్రమమైన మార్గాలను ఎంచుకొని భగవంతుడు, ఆ దివ్యజనని అను

గ్రహించిన సరళమైన మార్గాన్ని విడిచిపెట్టడం ఎందుకు?

మనలోన ఆత్మయే నిజమైన శక్తికి మూలం

ఏకము, అవిభాజ్యమయిన ఆధ్యాత్మికశక్తి సాగరమైన మనలోని పరమాత్మనుండి జీవ పదార్థము మనసు అన్నీ వెలువడతాయి. ప్రాచీన కాలంలో ప్రాచ్యదేశస్థులు లాగానే పాశ్చాత్యదేశాలలోని మేధావులు కూడా యిపుడు దీనిని గుర్తించటం మొదలయింది. ఇలానే జరిగితే ఆధ్యాత్మిక శక్తి మిగిలిన శక్తులన్నిటికీ మూలమవుతుంది. అవి అగాధమయిన మూలధారలు. గంభీరము, అక్షయమయినవి. ఉపరితలంలోని చెలమలను చేరుకోవటం తేలికే. కానీ అవి తొందరగా ఎండి పోతాయి. పైపైన త్రవ్వే బదులు లోతులకెందుకు వెళ్ళకూడదు? ఫలితమే శ్రమకు తగిన మూల్యాన్ని యిస్తుంది.

శ్రీఅరవిందో అనువాదం: ఆర్. సరోజాప్రసాద్ (9704198298)

అవసరమైన మూడు విషయాలు

మూడు ప్రధానమైన ధర్మ సూత్రాలకు సమాధానంగా మూడు విషయాలు మనకు అవసరం

1. భక్తి - శ్రీమాత దేవాలయం

శక్తిమాతయగు దివ్య జననిని పూజించితే తప్ప మనం శక్తిని పొందలేము.

అందువలన, స్వచ్ఛమైన శ్వేతకాంతితో దేదీప్యమానంగా విరాజిల్లే శక్తిమాతయగు భవానికి, భరతమాతకు, ఒక ఆలయం నిర్మించాలి. ఆధునిక నగరాల కలుషిత వాతావరణానికి దూరంగా, మానవుడు నేటికీ అడుగిడని చోట, ఓజస్సు, ప్రశాంతత నెలకొనివున్న స్వచ్ఛమైన గాలివీచే ఎత్తైన ప్రదేశంలో ఆలయం నిర్మించాలి. దివ్యజనని ఆరాధన దేశమంతటా వెల్లువలా విస్తరించటానికి ఈ ఆలయం కేంద్రంగా నుంటుంది. కారణం, కొండలమధ్య పూజలందుకుంటున్న దివ్యజనని ఒక అగ్ని శిఖలా ఆరాధకుల హృదయాలలోకి మేధలోకి చొచ్చుకపోతుంది. దివ్యజనని అజ్ఞాపన కూడా ఇదే.

2. కర్మ-బ్రహ్మ చారుల నూతన సాంప్రదాయం.

పూజా సంస్కారం కర్మగా రూపాంతరం చెందితే తప్ప అది చచ్చిన దానితో సమానమవుతుంది, వ్యర్థమవుతుంది.

కాబట్టి కర్మయోగులు అనబడే కొత్త సాంప్రదాయానికి చెందినవారితో దేవాలయానికి అనుబంధంగా ఒక మఠం స్థాపించాలి. వారందరు దివ్యజనని కార్యనిర్వహణార్థం సర్వం పరిత్యజించినవారై ఉండాలి.

కొందరు ఇష్టపడితే, పూర్తిగా సన్యసించవచ్చుగానీ అధిక శాతం వారికి నిర్దేశింపబడిన కార్యం సమాప్తమవగానే గృహస్థాశ్రమానికి తిరిగి చేరుకుంటారు. అయితే, అందరూ ఐహిక సుఖాలను, భోగభాగ్యాలనుత్యజించడానికి అంగీకరించాలి.

ఎందుకు? రెండు కారణాల వలన

1. ఎందుకనగా అది మన దైహిక వాంఛలను, అసక్తులను, ఇంద్రియానుభూతులను కోర్కెలను, కామోద్రేకాలను తీవ్రవాంఛలను భౌతిక ప్రపంచపు తామసిక చర్యలను ఎంత మేరకు మనసుండి దూరం చేయగలదో అంతగా మనలోని ఆధ్యాత్మిక శక్తి మహా సాగర తీరానికి తిరిగి చేరగలము.

2. ఎందుకనగా దివ్యశక్తి సముద్ధరణ, నిమిత్తం ఏకాగ్రతనంతా కేంద్రీకరించడం అవసరమవుతుంది. లక్ష్యం ఛేదించటానికి విసరబడిన బల్లెంలాగా మనసు దాని లక్ష్యంపై లగ్న మవ్వాలి. ఇతర చింతలు తీవ్రవాంఛలు దాని ఏకాగ్రతను భంగపరిస్తే, బల్లెం తిన్నగా పోనందున గురి తప్పిన విధంగా మనసు దాని లక్ష్యాన్ని సాధించలేదు. ఎవరిలోనైతే దివ్యశక్తి పరిపూర్ణ పరిధి మేరకు విస్తరించి వారి వ్యక్తిత్వంలో మూలలకు చేరి క్షేత్రాన్ని ఫలవంతం చేయటానికి పొంగిపొర్లుతుందో అట్టి వారి కూటమి మనకు అవసరం. భవానిమాత జాజ్వల్యమానమగు తేజస్సును వారు వారి హృదయాల్లోను, మేధలోను ధరించి మహా భూభాగంయొక్క మారుమూలలలో సందుగొందుల సైతం ఆ తేజస్సును విస్తరింప జేయటానికి బయల్దేరుతారు.

3. జ్ఞానం- గొప్ప సందేశం

జ్ఞానం పునాదిగా లేకపోతే భక్తి, కర్మలు పరిపూర్ణం కాలేవు. చిరకాలం మనలేవు. అందువలన ఈ కోవకు చెందిన బ్రహ్మచారులకు వారి అంతరాత్మలలో జ్ఞానం నింపుకొని ఆ జ్ఞానం ఆధారంగా ఒక దృఢమైన రాతి పునాదిపై నిర్మాణం చేసినట్లు కార్యాచరణ సాగించాలని నేర్పుతారు. వారి జ్ఞానానికి ప్రాతిపదికగా ఏది కావాలి? 'సోహం' అను మహత్తరమైన వేదాంత సూత్రం, దేశ ప్రజల హృదయాలకు ఇంకా

చేరని విశిష్టమైన ప్రాచీన వేదాంత సిద్ధాంతం. భక్తిప్రవృత్తులచే కర్మచే ఉద్భవింపజేయబడిన జీవనం ఏదైతే మనిషిని భయభ్రాంతులనుండి బలహీనతలనుండి విముక్తుడిని చేస్తుందో అదిగాక వేరొకటి ప్రాతిపదిక ఎలా అవుతుంది.

దివ్యమాత సందేశం

కాబట్టి భవాని, అని పిలువబడు అమ్మ ఎవరు అని మీరడిగినప్పుడు ఆమె స్వయంగా ఇచ్చిన సమాధానం, "నేను ఈ ప్రపంచమందలి సర్వేశ్వరుడి నుండి నీలోని పరమాత్మనుండి ఉధృత ప్రవాహంగా ముందుకు సాగే అనంతమైన మహాశక్తిని. నేను సమస్త సృష్టికి అమ్మను, సర్వలోకాలకు అమ్మను, పవిత్ర, భూమి, ఆర్యభూమి మట్టితో మలచబడిన సూర్యకాంతి సహజవాయువుల ప్రభావంతో పెంచి పోషించబడిన బిడ్డలైన మీకు అమ్మను, నేనే భవాని భారతిని, భరతమాతను."

అలాగైతే భవాని మాతకు మేమెందుకు ఆలయం నిర్మించాలి. అని అడిగితే, ఆమె సమాధానం వినండి. "ఎందుకనగా అది నా ఆదేశం", భవిష్యమతానికి ఒక ఏర్పాటు చేయడంద్వారా నీవు పరమాత్మ ప్రత్యక్షసంకల్పాన్ని బలపరచినవాడి వవుతావు. ప్రజలు నిన్ను బలపరచి మరొక జీవితంలో గొప్పవానిగా చేయడానికి యోగ్యతను సమృద్ధి పరుస్తావు.

నీవొక దేశాన్ని స్థాపించడంలో సహాయపడతావు. ఒక శకాన్ని సంఘటిత పరచడానికి సహాయపడతావు. ఆ దేశంనీది, ఆశకం నీది నీ పిల్లలది. ఆ ప్రపంచం సముద్రాలు, పర్వతశ్రేణులు ఎల్లలుగా పరిమితం చేయబడిన భూభాగ తునక కాదు. కోటానుకోట్ల మనుషులచే భరితమై ఉన్న సమస్త భూమండలం.

ఇక ఇప్పుడు శ్రీమాత పిలుపును ఆలకించి బయలుదేరాలి. ఆమె ముందుగానే మన హృదయాలలో స్వయం వ్యక్తమగుటకై వేచి యున్నది. పూజలందుకోవడానికై వేచిఉన్నది. ఎందుకు క్రియాశూన్యంగా ఉన్నదనగా మనలోని పరమాత్మ తమస్సుచే గుప్తపరచబడ్డాడు. క్రియాశూన్యతచే ఇబ్బంది పడుతున్నాడు. ఆమె బిడ్డలు ఆమె సహాయాన్ని అర్థించుట లేదు. గనుక చింతాక్రాంతమైయె ఉంది. ఆమె మీలో కదులు తున్నదని భావించే మీరు నేను నాది అను స్వార్థపరత్వమనబడే ముసుగును విసి రిపారేయాలి. బద్ధకానికి బందీనిచేసి, మిమ్ములను నిర్బంధించిన గోడలను కూలదో యాలి. మీ శరీరంతో లేక మీ మేధస్సుతో లేక మీ వాక్చాతుర్యంతో మీ సంపదతో

లేక మీ పూజలు, ప్రార్థనలతో, ప్రతి మనిషి తన శక్తి మేరకు, ఆమెకు సహాయ మందించాలి. వెనక్కు తగ్గవద్దు. ఎందుకనగా పిలవబడినప్పటినుండి ఆ పిలుపును పెడచెవినపెట్టిన వారిపట్ల ఆమె కోపోద్రిక్తులు గావొచ్చు. కాని ఎవరైతే ఆమె ఆగమనానికి ఎంతో కొంత సహాయపడతారో వారిపట్ల ఆమె వదనం ఎంత సౌందర్యంతో, దయతొ వెలిగిపోతుందో!

CWSA 6-7

పునర్నవీకరణంలో మూడు దశలు

ఇప్పుడు అనివార్యమైన పునరుద్ధరణకు దారితీసిన ప్రక్రియను చారిత్రకంగాను, తార్కికంగాను మూడు దశలుగా విశ్లేషించ వచ్చు. ఈ ప్రక్రియతో రూపాంతరీకరణ సాధ్యపడుతుంది. ఆ మూడు దశలు 1) ఒక సంక్లిష్టమైన విభజన, 3) పునర్ వ్యవస్థీకరణ, 3) పునర్నిర్మాణం. అంతిమ ఫలితం దక్కడ మనేది ఇంకా సుదూరమే — అక్కడక్కడ ప్రాథమిక ఆధారాలు ఇప్పటికే నెలకొల్పబడి ఉండవచ్చునని అనుకున్నప్పటికీ, అది రూపాంతరం చెందిన పురాతన సంస్కృతియొక్క నవశక స్థాపన. అది పురాతనమైన, అంతరించిపోయిన నాగరికతకు అనుబంధంగా రూపొందినది కాదు, ఒక నూతన సంస్కృతియొక్క పునరావిర్భావాం, ఒక పునర్నవీకరణ. మొదటి దశ ఐరోపా దేశాలతో సంపర్కాన్ని స్వాగతించడం, ప్రత్యేకత గల అనేక మౌలిక అంశాలపై ఆమూలాగ్రంగా పునర్విచారణ జరపడం, పురాతన సాంప్రదాయ సూత్రాలను తీవ్రంగా ఖండించడంగా సాగుతుంది. రెండవది, ఐరోపా సంస్కృతి ప్రభావంపై భారతీయ ఆలోచనా పద్ధతియొక్క ప్రతిచర్య; కొన్ని సార్లు ఆ సంస్కృతి అండ చూపినవాటిని పూర్తిగా తిరస్కరించడంతోను, గత జాతీయ భావజాలంయొక్క కచ్చితమైన, ముఖ్యమైన ఉద్దేశాలపై ఊనికి ఉంచడానికి ఒత్తిడి పెరగడంతోను, పాశ్చాత్య ప్రభావాన్ని భారతీయత జీర్ణించుకోగలిగే అవకాశం మరుగున పడింది. ఇక మూడవది ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నది లేక ఇటీవలే ప్రారంభం అయి వుండవచ్చు. అది ఒక వినూత్న సృష్టి. ఈ క్రమంలో భారతీయ మానసంయొక్క ఆధ్యాత్మిక శక్తికి అగ్రస్థాన మీయబడింది. అది దాని వాస్తవికతలను తిరికి స్వాధీనపరుచుకుంటుంది. అది దేనిని వివేకవంతమైనదని, సత్యమైనదని, ప్రయోజనకరమని, ఆధునిక ఆలోచనా విధానానికి దాని రూపకల్పన ఆవశ్యకమని భావిస్తుందో దానిని భార

తీయ.సాంప్రదాయానికి అనుకూలంగా మలుస్తుంది, దాని నంతా ఎంతగా ఇముడ్చు కుంటుందంటె, ఎంతగా పరివర్తన చెందిస్తుందంటే, దాని పరాయి లక్షణం మటుమాయ మవుతుంది. భరతమాత స్వాభావిక కార్యక్రమాలలో ఒక సామరస్యపూర్వక మూలకం అవుతుంది. ఆధునిక ప్రభావంపై ఆధిపత్యం సాధించి దానికి లోబడదు, తనను అతిక్రమించ నీయదు.

CWSA 20:17 *అందుగులపాటి కైలాసపతి (040 24240669)*

హిందూ జాతీయతావాదం

ఒకప్పుడు భారతీయ ఐకమత్యానికి, పరమత సహనానికి చేయూత నిచ్చి, తరువాత అణచి వేసేవిగా చీలిక తెచ్చేదిగా తయారైన మహమ్మదీయ ఆధిపత్యాన్ని తొలగించివేసి, జాతి పునరుజ్జీవనాన్ని లక్ష్యంగా చేసుకొన్న శివాజీ, రామదాసుల కాలాల్లో హిందూజాతీయతావాదాని కొక అర్థం వున్నది. అది సాధ్య మే, ఎందుకనంటే ఆ కాలంలో భారతదేశం, దానికదే ఒక ప్రపంచం, రెండు భౌగోళిక ప్రాంతాలు, పూర్తిగా హిందువులవేయైన, మహారాష్ట్రం, రాజపుటానా దానికి ఆధారాన్ని సమ కూర్చాయి. భారతదేశ భవిష్యత్తుకు ప్రమాదకరమైన మహమ్మదీయులు తమ ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేసారు గనుక హిందూ ఆధిపత్యాన్ని సాధించడంద్వారా వారిని శిక్షించి, సరిచేయవలసిన అవసరం కలిగింది. అది సాధ్యమూ, ఆవశ్యకమూ గనుక రూపం దాల్చింది. కాని ఆధునిక పరిస్థితులలో, భారతదేశం అంతా కలిసి ఒక మొత్తంగా తయారైతేనే మనగలదు. ఒక జాతి తన మనుగడ కోసం, ఒక భౌగోళిక ప్రత్యేకత పైన, భౌగోళిక కూర్పు పైన, ఒక విశిష్ట, ప్రత్యేక దేశం పైన ఆధారపడి వుంటుంది. ఈ భౌగోళిక ప్రత్యేకత చివరకు, జాతి, భాష, మతం, చరిత్రకు సంబంధించిన సకల భేదాలను భరించ గలగాలి. ఆ విధంగా, గ్రేట్ బ్రిటన్‌లో, స్విట్జర్లాండ్ లో, జర్మనీలో జరిగింది. ఆ విధంగా భారతదేశంలో కూడా జరగాలి. కాని భౌగోళిక కూర్పు కూడా అవసరం. వేరు మాటలలో, ఆ విధంగా కుదమట్టంగా కూడుకొని వున్న దేశం, పరస్పర సమాచార ఆదానప్రదానాలకు అనువుగా వుంటుంది. కేంద్రప్రభుత్వ పాలన తేలిక అవుతుంది లేక కనీసం భరించలేనంత కష్టం గాకుండా వుంటుంది. అటువంటి కుదమట్టమైన కూర్పు లేకపోవడం కారణంగా గొప్ప గొప్ప సామ్రాజ్యాలు చివరకు ముక్కలై పతనమయ్యాయి. ఏది మాత్రమే శాశ్వతత్వాన్ని

దృఢంగా నిలబెట్టగలదో దాని అవినాశి జాతీయ ఆత్మబలాన్ని అవి పొందలేకపో యాయి. బ్రిటిషు సామ్రాజ్యకూటమికి యీ కష్టమే యెదురైంది. పైకి సబబుగా కన్పించే అటువంటి ఆకాంక్షకు తాత్కాలిక జయమేదైనా వున్నా, అది ఆ సామ్రాజ్యం త్వరితగతిని విచ్ఛిన్నమయ్యే ఫలితాన్నిచ్చే గొప్ప కష్టంగా తప్పక తయారవుతుంది. అదనంగా, భౌగోళిక కుదమట్టపు కూర్పును ప్రయోజనకరంగా చేసుకొనేందుకు ఒక బలమైన, యేకం చేసే శక్తి ఒకటి తప్పక వుండాలి, అది ప్రజాసంక్షేమం, నిష్ప క్షపాతం కలదై జాతిలో యేకతకు సంబంధించి ఒక నిలకడ గల సంప్రదాయంతో, వివేకవంతమైన, చాకచక్యంగా వ్యవస్థీకరించబడిన ప్రభుత్వంగాని లేక తన ప్రత్యేకతకు గల అనుల్లంఘనీయత, ఆత్మతత్వాలపై పట్టుబట్టే ఒక సజీవ జాతీయతా భావం గాని వుండి వున్నప్పుడే ఆ జాతి శాశ్వతంగా మనగలుగుతుంది. కాబట్టి భారత జాతీయతకు, భౌగోళిక ప్రత్యేకత, భౌగోళిక కుదమట్టమైన కూర్పు, ఒక సజీవ జాతీయతా శక్తి అవసరం. వీటిలో మొదటిది యెప్పుడూ మనకు వుండనే వుంది. అనాది నుండి అది యితరులతో కలవని ప్రజలుగల భారతాన్ని తయారుచేసింది. రెండోదాన్ని మనం బ్రిటిష్ పాలనచే పొందగలిగాం. మూడవది యిప్పుడే అస్తిత్వం లోనికి తలెత్తింది.

కాని దేశం, స్వదేశం, మన జాతీయతకు ఆధారం, ప్రాథమికము యైనది ఈ భారతదేశం. ఎచట మహమ్మదీయులు, హిందువులు కలిసిపోయి, ప్రక్క ప్రక్కనే నివసిస్తున్నారో అది భారతదేశం. ఏ భౌగోళిక ఆధారం (ప్రాదేశిక స్థలం) హిందూజాతి కున్నది? మహారాష్ట్ర, రాజస్థాన్ యిక నెంత మాత్రం ప్రత్యేక భూప్రదేశాలు కాదు, కేవలం ఒకే దేశంలోని, ప్రాంతీయ విభాగాలు మాత్రమే. అత్యంత ప్రథమంగా అవసరమైనదేదో అది హిందూజాతీయతకు లేకుండా పోయింది. మనందరికీ ఒకే పుట్టుక, ఒకే రక్తం అయినప్పటికీ మన కంటె అధికంగా, గొప్ప మహమ్మదీయ జాతు లున్నందున, వాటికే తాము చెందినవారమని తమను భావించుకొని, మొదట మేము భారతీయులము, తదుపరి మహమ్మదీయులము అని అంగీకరించకపోవటానికి, వారు విడవడి వుండడానికి మహమ్మదీయులు ఆధారం చేసుకొన్నారు. హిందువులకు అటువంటి మూలం లేదు. మంచికో చెడుకో వారు యీ నేలకు, యీ నేల కొక్క దానికే కట్టువడిపోయారు. వారు వారి తల్లిని కాదనలేరు లేక అంగవైకల్యం కలిగించ లేరు. అందుచేత తన తత్త్వంలో సంప్రదాయాలలో, యెక్కువగా హిందువై వున్న


ఒక భారతీయ జాతీయత అనేది మన ఆదర్శం. ఎందుకనంటే హిందువు భూమిని, ప్రజలను తయారు చేసాడు, ఆతని గత వైభవం, అతని నాగరికత, అతని సంస్కృతి అతని అజేయమైన వీర్యం దాన్ని పట్టివుంచి నందున అది కొనసాగుతోంది. కాని ముస్లిములను, అతని సంస్కృతిని, సంప్రదాయాలను కలుపుకో గలిగి, తన లోనికి వాటిని జీర్ణం చేసుకోగలిగినంత విశాలమైనది అది. అనివార్యమైన భవిష్యత్తును మహమ్మదీయుడు గుర్తించకపోవడం తనను తాను వ్యతిరేకమైనదానిలో పడవేసు కొనడం అనవచ్చు. అటువంట ప్పుడు, మహమ్మదీయుని వద్ద నుండి లభించే యే కొద్ది సహాయాన్నైనా సరే స్వీకరించి, అతని దగ్గర్నుండి యెదురయ్యే నిరోధం వున్నప్పటికీ హిందువు, తనకోసం, మహమ్మదీయుని కోసం స్వరాజ్యాన్ని జయించు కోవాలి. అంతకంటె అధిక కష్టతరమైన, మహనీయమైన కార్యం చేయడానికి మనలో తగినంత క్రియాశక్తి, మగతనం వున్నాయి. కాని మనకు యైక్యత లేదు, సౌభ్రాతృత్వం లేదు, ఒకే ఒక కార్యానికి సంబంధించిన తీవ్ర పట్టుదల మన మధ్య లేదు. ఆ ఐక్య తను, సౌభ్రాతృత్వాన్ని, తీవ్రతను, నెలకొల్పడానికి తన సమస్త ప్రయత్నాలను హిందూసభ మళ్ళించాలి.

ముందున్న మహా కార్యం

నీ మొత్తం మానవ స్వభావాన్ని ఒక దివ్య స్వభావంలోకి మార్చడం, శతాబ్దాలు పట్టే పరిణామాన్ని కొద్ది సంవత్సరాలలోనే సాధించడం అనే బ్రహ్మాండమైన కార్యం నీలో నిర్వహించబడవలసి ఉంది. నీవు కాలాన్ని నిందించవలసిన పని లేదు. చాలా త్వరితంగా ఫలితాల నందించే యితర మార్గాలున్నాయి. ఏదేమైనప్పటికీ, కొన్ని నిర్ధరించబడిన క్రియలకు నిన్ను నీవు సమర్పించుకొనడం ద్వారా, నీ మీద నీవు పని చేయవచ్చు. ఎంతో చేస్తున్నానని, యీ రోజు అనేక అధిక ప్రాణాయామాలు చేసాననీ, ఆసనాల కెంతో సమయం కేటాయించాననీ, యెంతో చేసాననీ, యెంతో పురోగతిని కచ్చితంగా సాధించాననీ, అనుభూతికి సంబంధించిన సంతృప్తిని నీ అహంకారానికి కలిగించు. కాని ఒకసారి యీ మార్గాన్ని యెంచుకొనిన తర్వాత, దానికి అంటిపెట్టుకొని వుండు. కొన్ని సమయాల్లో గ్రహింపు కందకుండా తన గమ్యాన్ని యిక్కడ ముందు కురుకుతూ, అక్కడ ఆగుతూ నిశ్శబ్దంగా చేరుకొని అది సాధించిన దాన్ని బలీయంగా, విజయవంతంగా వెల్లడించి అనంత శక్తి పనిచేసే విధానమది

కాదు, అవి మానవ విధానాలు. మనిషి తెలివితేటలచే తయారుచేయబడిన కాలువల్లాంటివి, కృత్రిమమార్గాలు. నీవు తేలికగా, సురక్షితంగా, నిశ్చయంగా ప్రయాణించాలి, కాని ఒక నిర్దేశిత చోటు నుండి మరో చోటికి సాగాలి. ఇదొక విశాలమైన, దారిలేని మహాసాగరం లాంటిది. దీని వెంట నీవు ప్రపంచంలో అన్ని భాగాలకూ విస్తృతంగా ప్రయాణించగలవు, అనంతుని స్వేచ్ఛ లోనకి అనుమతి లభిస్తుంది. నీకు కావలసిందల్లా, నావ, దిశానిర్దేశం చేసుకొనడానికొక చక్రం, దిక్సూచి, ప్రేరక-శక్తి, నైపుణ్యం గల కేప్టెను. నీ నావ బ్రహ్మవిద్య, విశ్వాసం దిశానిర్దేశక చక్రం, ఆత్మ-సమర్పణ నీ దిక్సూచి, భగవదాజ్ఞచే లోకాలను తయారుచేసే, నడిపే, నాశనం చేసేదెవరో ఆమెయే నీ ప్రేరకశక్తి, భగవంతుడే నీ కేప్టెను. కాని ఆయనకే స్వంతమైన ఒక కార్యవిధానం వుంది, ప్రతిదానికీ ఆయనదే యైన సమయం కూడా వుంది. ఆయన మార్గాన్ని గమనించు, ఆయన సమయం కోసం నిరీక్షించు.

CWSA 13:87-88 *అనువాదం:* కె. వి, రావు *(9849929254)*



వెండి-నీలం చతురస్రం కేంద్రంలో, లోపలి వైపు నాలుగు, వెలుపలి వైపు పన్నెండుగా రెండు వరుసల దళాలుగల పూర్తిగా వికసించిన స్వర్ణ కమల సంకేతాన్ని, బులెటిన్ అట్టపై వున్న పతాకం సరిగ్గా సూచిస్తోంది.

ఈ నీలం, ఆత్మనీలం, స్వర్ణం పరమాత్మ వర్ణం. పతాకం చుట్టూ వున్న ఎరుపు, తేజోమయమైన భౌతిక చేతనను సూచిస్తుంది. మౌలికంగా యీ పతాకం జె.యస్. ఎ..స్.ఎ; పతాకంగా యెంపిక అయ్యింది. కాని తర్వాత, మనం భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నపుడు (15 ఆగస్టు 1947) అది మొత్తం భారతదేశపు ఆధ్యాత్మిక మహాకార్యాన్ని ప్రకటిస్తున్నదని కూడా కనుగొన్నాం. మరోసారి ఒక గొప్ప ఐకమత్యం కలిగిన జాతిగా, ప్రపంచాన్ని మానవాళిని అత్యున్నత ఆత్మ ఆదర్శం వైపు నడిపించడానికి, జరుగుతున్న నూతన జన్మకై సమస్త వేదనలను భరించి, బానిసత్వపు సంకెళ్ళను ఛేదించి, శతాబ్దాల సుషుప్తి నధిగమించి, పునః జీవించబోతున్న, ఐక్య, విజయోపేత భారతావని సంకేతాత్మక పతాకమైంది మనకు. అందుచేత అటువంటి సంకేతాత్మక పతాకాన్ని కలిగి వున్నందుకు, మనల్ని మనం అదృష్టవంతులుగా భావించి దానికి ప్రగాఢమైన విలువ నిద్దాం.

బులెటిన్ ఏప్రియలు 1949 — *అనువాదం: కె. వి. రావు*

అఖిల

అఖిల భారత పత్రిక

అక్టోబరు 2019

కురుక్షేత్రం



విషయసూచిక

సంపాదకీయం:

జీవన సంగ్రామాన్నెదుర్కొనని వారెవరున్నారు? బహుశ మరణించినవారు లేక జన్మలోకి యింకా రానివారు! పుట్టక ముందే ఈ సంగ్రామం, యీ సంఘర్షణ క్రియాశక్తుల యీ పెనగులాట వున్నప్పటికీ, అది మరణించిన తరువాత కూడా కొనసాగుతుంది. ఏదో విధమైన ఆంతర లేక బాహ్య సంగ్రామాన్ని, సంఘర్షణను యెదుర్కొనకుండా, జీవితంలో ముందుకు సాగలేరనేది తథ్యం. ఆ రెండూ ఒకదానితో ఒకటి గట్టిగా ముడిపడి వున్నాయి గనుక తరచుగా రెండు రంగాల్లోనూ అది జరుగుతుంది. దాన్ని మనం అసహ్యించుకొని, జీవితం పూలసెజ్జలా సుఖప్రదమైనదిగా వుండాలని కోరుకొన్నా, యీ సంఘర్షణ మన పరిణామ ప్రక్రియలో భాగం. అది మనల్ని ఉన్నత విషయాలకు సన్నద్ధం చేస్తుంది, సిద్ధి వైపు యెదిగేటట్లు మనకు సహాయం చేస్తుంది. జీవితపు యీ పార్శ్వాన్ని అంటే జీవన సంగ్రామ పార్శ్వాన్ని, దేని ద్వారా ప్రజ్ఞానంలో, బలంలో మనం యెదుగుతామో, ఆ బాహ్యాభ్యంతర కురుక్షేత్రాన్ని మనం యీ సంచికలో తీసుకొంటున్నాం

అనువాదం: కె.వి. రావు (9849929254)



కలి యుగ ఆది నుండి అంతం వరకూ కూడా ఒక భయంకర సంగ్రామం మనిషికి, కలికి మధ్య జరుగుతూనే వుంది. ఆ సంగ్రామంలో సహాయకులుగా, లేక నాయకులుగా, భగవంతుని నుండి వెలువడి , భగవత్ప్రితి రూపాలు, యీ కాలంలో తరచుగా క్రిందికి దిగి వస్తుంటాయి. బ్రాహ్మణ శక్తి, అంటే జ్ఞాన, భక్తి, నిష్కామ కర్మలు జరిగేటట్లు చూడడానికి, యివి ఆ సంగ్రామంలో ఉపయోగపడ్తాయని బోధించడానికి, కలి ప్రారంభంలో భగవంతుడు మానవరూపం ధరించాడు. మానవ సంక్షేమపు ఆశ, పునాది, భారతదేశ రక్షణ మీద ఆధారపడి వుంది. కురుక్షేత్రంలో భగవంతుడు భారతదేశాన్ని రక్షించాడు. ఆ రుధిర మహా సాగరంలో, ఆ మహోత్తమ పురుషుడు, లయకారుడైన కాలుని రూపంలో, ఒక నూతన ప్రపంచపు, తేలియాడే కమలంలో తన ఆనందాన్ని ఆస్వాదించ నారంభించాడు.

CWSA 9:150

శ్రీఅరవిందులు

గీత నేపథ్యం, రంగస్థలం

గీత కాలం, స్థలం, పరిస్థితి

మనిషి చర్యలను, మాటల ఉద్దేశ్యాలను, కారణాలను పూర్తిగా అర్థం చేసుకొనడానికి, ఏ పరిస్థితులలో ఆ చర్యలు నిర్వహించవలసి వచ్చిందో లేక ఆ మాటలు పలుకవలసి వచ్చిందో వాటిని తెలుసుకోవలసిన అవసరం వుంది. కురుక్షేత్ర మహాయుద్ధ ప్రారంభంలో పరస్పరం అస్త్రాలు సంధించుకొన్నప్పుడు 'ప్రవృత్తే శస్త్ర — సంపాతే', ఆ క్షణంలో సర్వేశ్వరుడు గీతను వెలువరించాడు. చాలామంది కిది ఆశ్చర్యాన్ని, అలజడిని కలిగించింది. గ్రంథకర్త అజాగ్రత్త వల్ల, లేక లోపపూరిత మేధస్సు వల్ల యిలా జరిగి వుండి వుండవచ్చు అని కూడా అన్నారు. కాని, అటువంటి మానసిక చట్రం వున్న వ్యక్తికి, ఆ ప్రత్యేక ఘడియలో, గీతలో వున్న జ్ఞానాన్ని శ్రీకృష్ణుడు కాలం, స్థలం, పరిస్థితులకు సంబంధించిన పూర్తి జ్ఞానంతోనే తెలియ జెప్పాడనేది అసలు వాస్తవం.

కాలం; యుద్ధ ఆరంభ కాలం. అభివృద్ధి చెందనటువంటివారు, లేక కర్మకు సంబంధించిన ఒక మహా వరదలో తమ వీరోచిత లక్షణాలను లేక బలాన్ని పరీక్షించ నటువంటివారు, గీతలో అందించబడిన జ్ఞానాని కెప్పుడూ అర్హులు కాలేరు. పైపెచ్చు, ఒక గొప్ప, క్లిష్టమయ మహోద్యమంలో, అనేక ఆటంకాలు, అవరోధాలు, అనేక శత్రుత్వాలు, అనేక తిరోగమనాల భయాలు వాటంతటవే తలెత్తడాని కవకాశమున్న మహోద్యమంలో పాల్గొంటున్నవారు, ఆ మహోద్యమం జరుగుతున్నప్పుడు, దివ్య బలాన్ని సంతరించుకొన్నటువంటివారికి, ఆ క్షణంలో ఆ మహోద్యమాన్ని ముగింపు వరకూ కొనసాగించడానికి, దైవకార్యాన్ని విజయవంతంగా నెరవేర్చడానికి యీ జ్ఞానాన్ని బయటపెట్టారు.

భగవంతుని వైపు వెళ్ళే మార్గానికి పునాదులను గీత, కర్మ యోగంలో వేసింది. శ్రద్ధతో, భక్తితో కర్మలను చేయడం ద్వారా ఆ జ్ఞానాన్ని పొందవచ్చు. అందుచేత, గీత సూచించిన దారిలో పయనించే వ్యక్తి, ఆ మార్గాన్ని విడిచిపెట్టడు. సుదూరాన ఉన్న ప్రశాంత ఆశ్రమంలో లేక పర్వతంపై లేక ఏదైనా యేకాంత ప్రదేశంలో భగవద్దర్శన మౌతుంది. అతని కోసం ఆ స్వర్గ సంబంధ వెలుగు ప్రపంచాన్ని ప్రకాశమయం చేస్తుంది. ఆ మధురమైన, శక్తివంతమైన దివ్యవాక్కు ఆకస్మికంగా దాని మధ్యలోనే,

కర్మల రణగొణ ధ్వని మధ్యలోనే వినవస్తుంది.

స్థలం యుద్ధక్షేత్రం, అస్త్రశస్త్రాలు సంధించుకొంటున్న రెండు సైన్యాల మధ్య వుంది. ఈ మార్గంపై పయనించేవారికి, యీ స్వభావంకల కర్మలలో ముందుండేవారికి, తరచుగా యోగసిద్ధి ప్రాప్తిస్తుంది, అత్యున్నత జ్ఞానోదయం అవుతుంది. అది వారి కర్మల స్వభావం మీద ఆధారపడి, యీ దిశ లేక ఆ దిశలో భవిష్యత్తును నిర్దేశించే సంక్లిష్టమైన, అపార ప్రాముఖ్యత గల ఘడియలో ఆకస్మికంగా అత్యున్నత జ్ఞానోదయం జరుగుతుంది. ఆ జ్ఞానం కర్మలకు ప్రతిబంధకం కాదు, అది కర్మలతో చాలా సన్ని హిత సంపర్కం కలిగి వుంటుంది. తన ఆత్మ వైపు తాను వెనుదిరిగినపుడు, యేకాంతం లో, ధ్యానంలో కూడా ఆ జ్ఞానోదయం జరుగుతుందనే మాట నిస్సందేహంగా సత్యమే, అందుచేత ఋషులు యేకాంతాన్ని కోరుకొనేవారు. మూక మధ్య ఒంటరి తనాన్ని, రణగొణ ధ్వని మధ్య శాంతిని, కార్యకలాపాల సుడిలో చిక్కుకుపోయినా పరమ విశ్రాంతిని అనుభవించ గలిగేటట్లు, గీతాయోగ మార్గంపై పయనించేవాడు మనః ప్రాణ, దేహాలనే పరికరాన్ని విభజించుకొంటాడు. బాహ్య పరిస్థితులచే ఆంతరిక అస్తిత్వాన్ని నియంత్రించడు, బాహ్యాన్ని ఆంతరిక స్థితిచే నియంత్రిస్తాడు. సాధారణ యోగి (సాంసారిక) జీవితానికి భయపడ్తాడు. అతడు దాని నుండి తప్పించుకొని, ఒక ఆశ్రమంలో ఆశ్రయం పొంది యోగాన్ని స్వీకరిస్తాడు. కర్మయోగికి స్వయంగా జీవితమే ఆశ్రమం. సాధారణ యోగి బాహ్యశాంతిని, నిశ్శబ్దాన్ని కాంక్షిస్తాడు, అత ని శాంతి భగ్నమైతే, అది అతని ఆంతరిక నైష్ఠికత లేక తపస్సును సాగనివ్వదు. కర్మయోగి ఆంతరంలో బృహత్తర శాంతిని, నిశ్చల నీరవతను భోగిస్తాడు. బాహ్య రణగొణ ధ్వని మధ్య యీ స్థితి మరింత ప్రగాఢమౌతుంది. ఆ ఆంతరిక తపస్సును లేక నైష్ఠికతను యే బాహ్య అలజడి అపకారం కలిగించ లేదు, అది భంగబడదు.

CWSA 9:102-03

వక్త, శ్రోత

గీత ఉద్దేశాన్ని, అర్థాన్ని అవగతం చేసుకొనేందుకు మొట్టమొదట వక్తను గురించీ, శ్రోతను గురించీ, కాలం, పరిస్థితి గురించీ తెలుసుకోవాలి. వక్త, ప్రభువైన శ్రీకృష్ణుడు, శ్రోత, ఆయన సఖుడైన అర్జునుడు, మానవు లందరిలో అత్యున్నత వీరుడు, యోధుడు. కురుక్షేత్ర భయంకర మానవ హననానికి ముందటి సమయం.

మహాభారతం ఒక ప్రతీక మాత్రమే అని చెప్పేవాళ్ళు చాలా మందే వున్నారు. శ్రీకృష్ణుడు భగవంతుడు, అర్జునుడు మానవాంతరాత్మ, ధృతరాష్ట్ర పుత్రులు అంతర శత్రువులు, మోక్షం వైపు సహాయం చేసే క్రియాశక్తులకు ప్రతినిధిలు పాండవ సైన్యం. అలా చెప్తే సాహితీ ప్రపంచంలో మహాభారతాన్ని నిమ్నస్థాయికి దిగజార్చడమే అవుతుంది. అదే సమయంలో గీతా సందేశంలో వున్న గాంభీర్యతను తగ్గించడం, చివరకు అందులో అసలేం లేదని తేల్చడం అవుతుంది. కర్మ చేయు మానవుని జీవితానికి దాని వల్ల కలిగే ప్రయోజనాన్ని, మానవజాతి పురోగమించేటట్లు చేసే దాని అత్యున్నత బోధను నిమ్నస్థాయికి దిగజార్చడం కోసం వాళ్ళు దానిని ప్రతీక అన్నారు. గీత చిత్రాన్ని చిత్రించడానికి కురుక్షేత్ర యుద్ధం కేవలం ఒక చట్రం గాదు. గీతలో యిచ్చిన ధర్మాన్ని ముందుకు తీసుకుపోయి వాస్తవం చేయడానికి అది అత్యుత్తమ సందర్భం, దాని ప్రధాన ఉద్దేశ్యం. కురుక్షేత్ర మహా సంగ్రామానికి ప్రతీకాత్మక అర్థాన్ని అంగీకరించడమంటే గీత ధర్మాన్ని యీ ప్రపంచంలో జీవనానికి అన్వయించ తగనటువంటి సన్యాసి వైరాగ్య ధర్మం స్థాయికి దిగజార్చడమే, అది యోధోచిత మానవధర్మం కాదు. జీవితంలో అనుసరించవలసిన ధర్మం గీతా ధర్మం. వక్త శ్రీకృష్ణుడు. పవిత్ర గ్రంథాలు స్వయంగా భగవంతుడే శ్రీకృష్ణుడు అని చెప్తు న్నాయి. గీతలో కూడా తాను భగవంతుడనని శ్రీకృష్ణుడు స్వయంగా ప్రకటించు కొన్నాడు. గీతలోని నాల్గవ అధ్యాయంలోని అవతార సిద్ధాంతంలో, పదవ అధ్యాయంలో విభూతి సిద్ధాంతంలో ప్రవచించబడిన దాన్నాధారం చేసుకొంటే, సమస్త జీవుల దేహాలలో భగవంతుడు ఆవాసముంటున్నాడని, కొంతమంది ప్రత్యేకమైనవారిలో శక్తిని అభివ్యక్తం చేయడం ద్వారా కొంతవరకు తనను చూపుకొంటున్నాడని, శ్రీకృష్ణు డనే వ్యక్తిలో పూర్తిగా అవతరించాడని ప్రకటించాడు. చాలా మందికి, శ్రీకృష్ణుడు, అర్జునుడు, కురుక్షేత్రం, కేవలం ఆలంకారిక రూపాలేననే అభిప్రాయం వుంది. గీత యథార్థ అర్థాన్ని వెలికి తీయడానికి యీ ఆలంకారిక భావనలను పట్టించుకో కూడదు. అంతేగాని యీ భాగానికి సంబంధించిన సందేశాన్ని తిరస్కరించ కూడదు. అవతార సిద్ధాంతం అనేది వున్నప్పుడు, శ్రీకృష్ణుని యెందుకు నిర్లక్ష్యం చేయాలి? కాబట్టి యీ జ్ఞానాన్ని, యీ సందేశాన్ని ప్రతిపాదించేది స్వయంగా భగవంతుడే.

CWSA 9:93-94 — *అనువాదం:* కె. వి. రావు

గీతను గ్రహించేందుకు యోగ్యతలు

శ్రీకృష్ణుని స్నేహితుడు అర్జునుడు మహాభారతంలో ప్రధాన పాత్రధారి. కర్మ యోగం గురించి బోధన గీతలో ప్రాథమిక బోధ, జ్ఞానం, భక్తి, కర్మ — ఈ మూడు మార్గాలు పరస్పరం విరుద్ధమైనవి కావు. కర్మయోగంలో జ్ఞానం ద్వారా కర్మలను నిర్వహించుట మరియు భక్తి అందించే శక్తి సామర్థ్యంతో భగవంతుని కార్యాచరణ కోసం పనిచేయుట, అతను కోరినపుడు అతనిలో ఐక్యమవుట ఇదే గీతలోని బోధ. ప్రపంచంలోని దుఃఖాల నుండి భయపడినవారిది, జీవితంలోని చేదు అనుభవాల ద్వారా యాతనలు అనుభవించినవారిది, వైరాగ్యం కలవారిది, భగవంతుని ఈ నాటకంలో ఆసక్తిని కోల్పోయినవారిది, అనంతంలో తాము కలిసిపోవాలని, ఈ నాటకం నుండి విరమించుకోవాలని కోరుకునేవారిది వేరే మార్గం. అటువంటి భావన లేదా కోరిక అపర యోధుడు, సాహసవంతుడైన కథానాయకుడు అర్జునిడిలో లేదు. శ్రీకృష్ణుడు ఈ అత్యంత రహస్యాన్ని ప్రశాంత తపస్వులు లేదా తత్త్వవేత్తలకు తెలియజేయలేదు,ఈ బోధను స్వీకరించేందుకు అహింసను పాటించే ఏ బ్రాహ్మణుడినీ ఎన్నుకోలేదు, ప్రచండమైన శక్తిసామర్థ్యాలు మరియు పరాక్రమవంతుడైన క్షత్రియ యోధుడిని ఈ అమూల్యమైన జ్ఞానాన్ని పొందేందుకు యోగ్యత కలిగిన వ్యక్తిగా గుర్తించాడు. జీవిత సమరంలో విజయాలు లేదా ఓటములతో విచలితులు కాకుండా ఉండగలిగినవారు మాత్రమే ఈ బోధలోని గుహ్యమైన రహస్యాలను తెలుసుకునేందుకు సామర్థ్యం కలిగి వుంటారు. సామర్థ్యం లేనివారు ఈ ఆత్మను గెలుపొందలేరు: నాయం — ఆత్మ బహీనేన లభ్యః

మోక్షం కోసం కోరికతో కాకుండా భగవంతుడిని తెలుసుకునేందుకు ఆకాంక్ష కలిగిన ముముక్షువు భగవంతుని సాన్నిధ్యాన్ని అనుభూతి చెందుతాడు, అతని వాస్తవిక సహజ ప్రవృత్తిలో తనను శాశ్వతమైన స్వతంత్రుడిగా అనుభూతి చెందుతాడు మరియు అజ్ఞానానికి తుది గమ్యమైన మోక్షం పట్ల కోరికను కూడా తిరస్కరించగల సామర్థ్యం కలిగి వుంటాడు. సాత్వికమైన అహంకారంలో కూడా బంధింపబడుటకు ఇష్టపడక తామసిక, రాజసిక అహంకారాలను త్యజించిన తరువాత, ప్రకృతి గుణాలను దాటగలిగిన గుణాతీతుడు మాత్రమే సామర్థ్యం కలిగి వుంటాడు. అర్జునుడు క్షత్రియ ధర్మం అనుసరిస్తూ అతని రాజసిక ప్రవృత్తిని నెరవేర్చాడు, అదే సమయంలో

సాత్వికమైన భావనలను అనుసరిస్తూ రాజస శక్తిని సాత్వికత వైపు మరలించాడు. గీత బోధను గ్రహించేందుకు అటువంటి వ్యక్తే ఉత్తమ గ్రహీత కాగలడు...
CWSA 9:99

అర్జునుడు — ఆదర్శవంతమైన శిష్యుడు

అర్జునుడు అతని ఉత్తమ సమకాలీనులలో శ్రేష్ఠుడు కాడు. ఆధ్యాత్మిక జ్ఞానంలో వ్యాసుడు శ్రేష్ఠుడు. ఆ శకంలో అన్ని విధములైన ప్రాపంచిక జ్ఞానంలో భీష్ముడు ఉత్తముడు, జ్ఞానసముపార్జన కొరకు పరితపించుటలో ధతరాష్ట్రుడు మరియు విదురుడు తరువాతి వారికి ముందున్నారు. పవిత్రమైన, సాత్త్విక గుణాలలో యుధిష్టరుడు ఉత్తముడు, భక్తిలో ఉద్ధవుడు మరియు అక్రూరులకు సరిసమానులు ఎవరూ లేరు. అతని జ్యేష్ఠ సోదరుడు రాముడు జన్మతః శక్తిసామర్థ్యాలు, ధైర్యం కలిగిన శ్రేష్ఠమైన యోధుడు. అయినప్పటికీ సర్వభువనాలకు అధిపతియైన భగవానుడు అర్జునుడిని ఎంపిక చేసుకున్నాడు. గాండీవం వంటి దివ్యమైన ఆయుధాలను అతనికే అప్పగించాడు, శాశ్వతమైన విజయాన్ని అందించాడు. అతని ద్వారానే భారతదేశంలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన వేలాదిమంది యోధులు నేలకొరిగారు. అర్జునుడి పరాక్రమానికి బహుమతిగా వివాదరహిత చక్రవర్తి యుధిష్ఠిరుడిని అతను ఎంచుకున్నాడు. వీటన్నింటి కంటే గీతలో తెలిపిన అత్యుత్తమ జ్ఞానాన్ని గ్రహించేందుకు యోగ్యతగల గ్రహీతగా అర్జునుడినే నిర్ణయించాడు. మహాభారతంలో కథానాయకుడు మరియు ప్రధాన పాత్రధారి అర్జునుడు మాత్రమే. ఆ కావ్యంలోని ప్రతీ భాగము అతని కీర్తి యశస్సులనే కీర్తించింది. ఇది పరమాత్ముని లేదా మహాభారత రచయిత వ్యాసుని పక్షపాతంవల్ల కాదు. ఈ అత్యున్నత స్థితి సంపూర్ణ విశ్వాసం మరియు ఆత్మసమర్పణ నుండి ఏర్పడుతుంది.

సంపూర్ణ విశ్వాసం, నమ్మకతో, ఎటువంటి కోరికలూ లేకుండా, అతని స్వంత మంచికి లేదాచెడుకు, సుఖము లేదా పాపాలకు అన్ని బాధ్యతలను భగవంతునికి సమర్పణ చేసినవారు, అతని మనస్సుకు నచ్చిన పనులతో అనుబంధం కలిగిలేకుండా అతని ఆజ్ఞల ప్రకారం ప్రవర్తించాలనుకున్నవారు, అతని స్వంత ప్రవృత్తులను సంతృప్తిపరచుకోవడానికి బదులుగా అతని నుండి అందిన ప్రేరణలను అంగీకరించేవారు, అతను ప్రశంసించే ధర్మాలను వేగవంతంగా అవలంబించుటకు బదులుగా

అతను తెలిపిన ధర్మాలను, ప్రేరణలను అతని కర్మాచరణలో పాటించేవారు — నిస్వార్థమైన మరియు విశ్వాసపాత్రుడైన అటువంటి కర్మయోగి భగవంతునికి అత్యంత ప్రీతిపాత్రమైన సఖుడు మరియు అతని శక్తిసామర్థ్యాలకు ఉత్తమ గ్రహీతగా మారుతాడు. అతని ద్వారానే ప్రపంచంలో బ్రహ్మాండమైన పని ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి అవుతుంది.

CWSA 9:99-100   హోతా ఈశ్వరకృష్ణ *(9866757576)*

దివ్య రథసారథి

కురుక్షేత్ర దివ్య రథసారథి. ఒక వైపు సర్వలోకాలకు దైవంగా, మిత్రునిగా, సకల జీవులకు సర్వజ్ఞుడయిన మార్గదర్శిగా, మరొక వైపు 'ఈ మానవులను నాశనం చేయడం కోసం ఉద్భవించిన' వినాశకర కాలస్వరూపనిగా తనను వెల్లడించుకున్నాడు. హిందూమతాని కున్న విశ్వజనీన స్వభావాన్ని యీ విషయంలో గూడా అనుసరించుతూ యిది కూడా దైవమేనని గీత రూఢి చేసింది; ప్రపంచ చిక్కుప్రశ్నను తప్పించుకుని ప్రక్క తలుపు గూండా పారిపోవడానికి గీత ప్రయత్నించదు. ఒక మూర్ఖ, ఉదాసీన క్రియాశక్తికి సంబంధించిన కేవల యాంత్రిక చర్యగా, వాస్తవానికి, సృష్టిని మనం పరిగణించం. లేక అలా గాక, అంతే సమంగా, అది అసత్ నుండి వెలువడిన భావనలు, ఊర్జాల యాంత్రిక క్రీడగానూ పరిగణించం, లేక ఏం జరిగినా చలించకుండా గమనిస్తూ వుండే సృష్ట్యంతరాత్మలో ప్రతిబింబితమైనదానిగా సృష్టిని పరిగణించం. లేక కలచే ప్రభావితం కాని, కలలో నిజమైన భాగం కానటువంటి ఒక ఉదాసీన, అమర్త్య విశ్వాతీతమైనదాని ఉపరితల చేతనలో పరిణమించే ఒక కలగా, లేక ఒక పీడ కలగా సృష్టిని మనం పరిగణించం. ప్రపంచాన్ని, ప్రపంచంలో తనను యెవరు అభివ్యక్తం చేస్తారో, తన సృజనాత్మక దివ్యచేతనకు, దివ్యప్రకృతికి, లేక దివ్యక్రియాశక్తి (మాయ, ప్రకృతి లేక శక్తి) కి యెవరు బానిస గాక ప్రభువో, మనిషి గాని, దయ్యంగాని అయిన తన జీవుల విన్యాసాలచే యెవరు దిగ్భ్రమకు లోనుగారో, లేక, తను ప్రపంచాన్ని భావించడంలో భంగపడరో, సృజించబడిన లేక అభివ్యక్తం చేయబడినదాని పైకి, తన సృష్టిలో, అభివ్యక్తిలో యే భాగానికి చెందినదాని బాధ్యతనైనా, బదలాయిస్తూ, తనను సమర్థించుకొనే అవసరం లేనిదెవరికో, ఆ భగవంతుని ఉనికిని ఒక వేళ — గీత అంగీకరించినట్లు — మనం అంగీకరించడం జరిగితే,

అప్పుడు విశ్వాసానికి సంబంధించిన ఒక గొప్ప, ఒక కష్టభూయిష్టమైనచర్య నుండి మానవుడు మొదలుపెట్టవలసి వుంటుంది. పోరాడే శక్తుల అస్తవ్యస్త స్థితిగా, బృహత్తర అస్పష్ట క్రియాశక్తుల సంఘర్షణగా, నిరంతరంగా జరుగుతుండే, మార్పు, మరణాలచే మాత్రమే మనుగడ సాగించే జీవితంలా, బాధ, బాధపడడం, కీడు, విలయాలచే భయకంపితమౌతున్నట్లు పైకి కన్పించే ఒక ప్రపంచంలో తానున్నట్లు తెలుసుకొని, దీనంతటియందు, సర్వవ్యాప్తి అధిష్టాన దైవతాన్నతడు దర్శించాలి, ఈ చిక్కుముడి కొక పరిష్కారం వుంటుందనీ, యీ అవిద్య కావల ఆతడు నివసించే, సంధి కుదిర్చే జ్ఞానం వున్నదనే యెరుకతో "నన్ను చంపినవా సరే, నేను నీ యందే దృఢనమ్మకంతో వున్నాను" అని చెప్పగల విశ్వాసం మీద అతడు నిలబడాలి.

CWSA 19:47-48

సంఘర్షణా పార్శ్వం

మానవ జీవితాన్ని యథాతథంగా చూసినప్పుడు కురుక్షేత్రమనే మహాసంగ్రామంగా తయారయ్యేదాని సంఘర్షణ, పోరాటాల పార్శ్వాన్ని మనం అంగీకరించాలి. మానవజాతి తన చరిత్రలో అప్పుడప్పుడు అనుభవిస్తూనే వుండే అటువంటి మార్పు జరిగే, సంకట స్థితిని చట్రంగా గీత తీసుకొంది. బౌద్ధిక, సామాజిక, నైతిక, మతాత్మిక రాచకీయ అతి గొప్ప విధ్వంసం పునర్నిర్మాణం కోసం గొప్ప శక్తులన్నీ పరస్పరం సంఘర్షిస్తాయి. ఆ స్థితిలో ఇవన్నీ కూడా, మానవ పరిణామ, అసలైన మనస్తత్వ పరమైన, సాంఘిక పరమైన దశలో, మామూలుగా ఒక ప్రచండ భౌతిక సంఘర్షణా నిలయంగా, యుద్ధంగా, లేక విప్లవంగా పతాకస్థాయికి చేరుకొంటాయి. ప్రకృతిలో అటువంటి తీవ్ర సంక్షోభ అవసరాన్ని ఆమోదించుతూ గీత సాగిపోతుంది. నైతిక అంశాన్నే గాక న్యాయాన్యాయాల మధ్య పోరాటాన్ని మంగళకరమైనదాని కుండే తనను తాను ధృవీకరించుకొనే ధర్మానికి, దాని పురోగమనాన్ని వ్యతిరేకించే శక్తులకు మధ్య అటువంటి తీవ్ర సంక్షోభ అవసరాన్నంగీకరిస్తుంది గీత. అంతే గాక భౌతిక అంశమయిన యథార్థ సైనిక యుద్ధం లేక వ్యతిరేక శక్తుల కెవరు ప్రతినిధులో. ఆ మనుష్యుల మధ్య యితరమయిన తీవ్ర భౌతిక యుద్ధాన్ని గూడా ఆమోదిస్తుంది. యుద్ధం మానవ కార్యకలాపంలో ఒక భాగంగా యిప్పటి కంటె యెక్కువ ఆవశ్యకత కలిగిన సమయంలో గీత తయారైందని మనం గుర్తుంచుకోవాలి. జీవన ప్రణాళిక

నుండి దానిని తీసివేయడమనే భావం పూర్తిగా వట్టి పిచ్చి భ్రమ. విశ్వశాంతి, మనుష్యుల మధ్య సుహృద్భావం ఉండాలన్న సూక్తి మానవజీవితంలో మన పురోభివృద్ధికి చెందిన చరిత్రాత్మకమైన కాలంలో ఎప్పుడూ ఒక్క క్షణం గూడా విజయవంత మవలేదు. ఏలనంటే మనుష్యుల మధ్య ఒక విశ్వజనీన సంపూర్ణ సుహృద్భావం లేకుండా, నిజమైన, నిలిచి వుండే శాంతి వుండదు. ఎందుకంటే నైతికంగా, సామాజికంగా ఆధ్యాత్మికంగా అందుకోసమే జాతి సిద్ధం చేయబడలేదు. ప్రకృతి భంగిమ తన పరిణామంతో అటువంటి ఏ సర్వోత్కృష్ట స్థితి కోసమైనా జీవి వెంటనే తయారవడాన్ని ఆమోదింపదు — ఇప్పుడు కూడా అత్యంత హీనరూపా లలో పోరాటాలు తిరిగి సంభవించకుండా తగ్గించగలిగేటట్లు, సంఘర్షించుకునే సిద్ధాంతాల మధ్య ఓ వ్యవస్థ నేర్పరచడం సాధ్యం అనే ఆలోచనకు మించి ఎక్కువ పురోగమించలేదు. ఈ ముగింపు వైపుకు మానవాళి తన స్వభావ వత్తిడితో అవలంబిం చిన ఆ పద్ధతి, విధానం చరిత్రలోనే సాటిలేని ఘోరమైన, దుష్టమైన ఊచకోత, విశ్వశాంతిని స్థాపించడం కోసం పగతో నిండి రాజీపడని ద్వేషం నిండిన విశ్వవ్యాప్త యుద్ధమే నవీన మానవుడు కనుగొన్న సూటిమార్గం, విజయంవంతమయిన ఆలంబనం! అది గూడా మానవస్వభావంలో ఎటువంటి ప్రాథమిక మార్పుపై కాదు. తెలివయిన అభిప్రాయాల మీద ఆర్థిక వెసులుబాటు మీద, జీవితాన్ని కోల్పోయినందువల్ల కలిగే, ప్రాణిక భావావేశ జుగుప్సల మీద అసౌకర్యం, యద్ధభయాల మీద స్థాపితమైంది. ఎక్కువ ప్రభావం చూపలేని రాజకీయ సర్దుబాట్ల కంటె, గట్టి పునాదిని, దీర్ఘకాలికమయిన, ఎంతో ఖచ్చితమయిన ఒకానొక వాగ్దానా న్నివ్వలేదు. విశ్వశాంతి పాలన కోసం మానవాళి ఆధ్యాత్మికంగా, నైతికంగా, సామాజికంగా సిద్ధమయినప్పుడు మనం అంటాము, ఒక రోజు రావచ్చు, తప్పక రావాలి అని. ఈ మధ్యలో పోరాట పా ర్శ్వాన్ని పోరాట వీరునిగా మనిషి స్వభావాన్ని, పనిని ఆమోదించాలి. ఏ ఆచరణాత్మక తత్త్వశాస్త్రమయినా, మతమయినా దాన్నలాగే పరిగణించాలి. జీవితాన్ని ఉన్న దున్నట్లు తీసుకుని, ఏదో సుదూర భవిష్యత్తులో ఏమవనున్నదని గాక, ఏ అంశంలో, ఎలా జీవితాన్ని నిర్వహించాలని గీత ప్రశ్నిస్తుంది. నిజంగా ఆ అంశం, సాధారణ మానవ క్రియానిర్వహణ ఆధ్యాత్మిక ఉనికితో సామరస్యంగా చేయగలదు.

CWSA 19:49

శ్రీకృష్ణుడు కాలం నెమ్మదిగా గడుస్తున్న రీతిలో తనను సాక్షాత్కరింప జేసుకోలేదు; దశాబ్దాల తరబడి జాగ్రత్తగా తీసుకురాబడిన కాలమార్పు ఒక్క క్షణంలో పతాకస్థాయికి చేరినట్లుగా, శ్రీకృష్ణుడు అర్జునునికి కన్పించాడు. సమస్తం కురుక్షేత్ర మనే పెనుప్రమాదం వైపు అనివార్యంగా కదిలిపోతున్నాయి. మనుష్యుల కిది తెలియదు, ఎవరయితే ఈ విపత్తును తప్పించడానికి సాధ్యమైనదంతా చేసారో వారే వారి సక్రియ నిష్క్రియతలతో దాని రాకకు సహాయపడ్డారు; ఎవరు దాని నొకింత చూడగలిగారో, వారు ఆ విధి చక్రాలను ఆపడానికి వ్యర్థప్రయత్నం చేశారు, ఒక నిష్కామ కర్మయోగి వలె ఫలితాలను పట్టించుకోకుండా ఎవరు కర్తవ్యం నిర్వహించారో ఆ శ్రీకృష్ణుడు తనకు తానుగా హస్తినాపురానికి రాజదూతగా వెళ్ళాడు. కాని కాలమహిమ అంతటినీ అధిగమించింది. కేవలం ఆ తర్వాతే సముద్రం వైపు నదులెలా వేగంగా వెళ్తాయో అలా, వెలుగుతున్న జ్వాల వైపు ఎగురుతూ పోయే శలభాలలా అద్భుతమయిన, శక్తివంతమయిన, అహంభావ భారత ప్రపంచం తన రాజవంశాలన్నింటితో, దాని ఆయుధాలతో, దాని రథాలతో, దాని మహాసైన్యాలతో లయకారి తెరచివున్న నోళ్ళ వైపుకు అతడి కరాళదంష్ట్రిల మధ్య చిక్కువడి నశించిపోవడం కోసం పరుగులు పెట్టడాన్ని మనుష్యులు చూశారు. శాశ్వతుని లీలలో భయానకమయిన చలనాలతో పాటు మధురమయిన, సుందరమయిన చలనాలు ఉంటుంటాయి. కురుక్షేత్రంలోని మృత్యుతాండవం లేకుండా బృందావన రాసలీల పూర్తవదు; ఎందుకంటే ఏది అనంగీకారాన్నుండి అంగీకారానికి, ద్వేషం సంఘర్షణల నుండి ప్రేమ సౌభ్రాతృత్వాలకు, వేదన పాపాల నుండి, సౌందర్యం, ఆనందం, శుభాల (శివం, శాంతం, శుద్ధం, ఆనందం) లోనికి మార్పు చేయడం వలన పరిణామంలో చెడునుండి శుభంగా ఫలప్రదమవడానికి పురోగమిస్తుందో ఆ గొప్ప ప్రాపంచిక సామరస్యపూరిత గమనంలో ప్రతిదీ ఓ భాగమే.

CWSA 13:30-31 *అనువాదం: అరుణామోహన్ (9866117137)*

గుహ్య ఆత్మ ఒత్తిడి

అతి గొప్ప మార్పు తీసుకురావడానికై నిర్దేశింపబడినవారికి కాలప్రవాహంలో

సంభవించే మార్పులను గమనించగల సమగ్ర శక్తి ఉంటుంది. కాళీమాత శక్తి వారిలో ప్రవేశిస్తుంది. ఆమె శక్తి ఎప్పుడైతే ఒకరిలో ప్రవేశిస్తుందో అది యుక్తయుక్తాలను గాని, సాధ్యాసాధ్యాలను గాని లెక్కచేయదు. ఆమె మహాప్రకృతి శక్తి. అది బాలుడు బంతిని ఎంత తేలికగా త్రిప్పగలడో అంత తేలికగా నక్షత్రాలను వాటి కక్ష్యలలో త్రిప్పగలదు. ఆ శక్తికి సాధ్యం కానిదేదీ లేదు. ఆమె ఘటనాఘటన సమర్థురాలు, అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల నైపుణ్యం గలది. ఆమె దేవాత్మ శక్తి, "స్వగుణైర్ నిగూఢః" స్వీయ కార్యనిర్వహణ విధానాలలో ఆమెకు కావలసిందేమీ లేదు, సమయం తప్ప. మహాకాల గమనంలో ఆమె నడయాడుతుంటుంది. ఆ కదలిక తన పరిపూర్ణతను తాను సాధించుకుంటుంది, తన సాధనాలను తాను సమకూర్చుకుంటుంది, తన లక్ష్యాలను తాను సాధించుకుంటుంది. ఒకరిని మించి మరొకరిలో అధికంగా ఆమె పనిచేయడమనేది ఒక యాదృచ్ఛిక సంఘటన కాదు. బహుశా, అతడు తనకు నిర్దే శించబడిన పాత్రను పోషించగలవాడై యుంటాడు. ఎన్నుకోబడితే, ప్రయోజనం సమకూరే వరకు ఆమె అతడిని నిరాకరించదు సరికదా, అతడిని తనను నిరాకరించ నీయదు.

CWSA 13:31-32

మరణ మనేది లేదు

మరణ మనేది లేదు, ఎందుకనగా మరణించేది శరీరం, కాని శరీరం మనిషి కాదు. ఏ విధంగానైతే ఉనికి లేనిది ఉనికిని పొందలేదో, ఆ విధంగానే ఏది ఉన్నదో అది దాని ఉనికిని కోల్పోలేదు, కనిపించే ఆకారాలలో మార్పు కలుగవచ్చునేమో కానీ, ఆత్మ యథార్థంగా ఉన్నది, అది అంతరించదు. ఉన్నది, లేదు అనే మాటల మధ్య నున్న వైరుధ్యం, సత్తుకు, అసత్తుకు మధ్యగల వ్యత్యాసం ఏదైతే మనసుకు సృష్టిపై గల దృక్పథమో అది అంతిమంగా అంతరాత్మ అక్షరమైన ఆత్మ అని, దానితో విశ్వమంతా విస్తరించబడి వున్నదనే యథార్థతను తెలుసుకోవడంతో ముగు స్తుంది. అశాశ్వతమైన శరీరాలు అంతరిస్తాయి కానీ ఏదైతే శరీరాన్ని తన వశం చేసుకొని దానిని ఉపయోగిస్తున్నదో అది అనంతమైనది, అపారమైనది, అక్షరమైనది, అవినాశమైనది. ధరించడానికి పనికిరాని దుస్తులను మార్చి కొత్తవాటిని ధరించినట్లుగా ఆత్మ కూడా పాతశరీరాలను వదిలి కొత్తశరీరాలను చేపడుతుంది. ఇందులో దుఃఖించ

డానికి గాని, వ్యతిరేకించడానికి గాని, సంకోచించడానికి గాని ఏముంది? ఇది పుట్టేది కాదు, చచ్చేది కాదు లేక ఒకసారి పుట్టి, చనిపోయి, తిరిగి పుట్టకుండా ఉండేది కాదు. అది పుట్టుక లేనిది, అతి పురాతనమైనది, అంతమొందనిది, శరీరం వధించబడడంతో చనిపోదు. అక్షయమగు అమృతాత్మను వధించగల వారెవరు? దానిని శస్త్రాలు చీల్చలేవు, అగ్ని దహించలేదు, నీరు నానవ్వలేదు, గాలి యెండించలేదు. అది సదా సుస్థిరము, నిశ్చలము, సర్వవ్యాప్తము, సదా ఉండునది. శరీరం మాదిరి అభివ్యక్తం కాదు, కానీ అభివ్యక్తమయ్యే వాటన్నింటి కన్నా శ్రేష్ఠమైనది. ఆలోచనచేత విశ్లేషించ వీలుకానిది కానీ చిత్తమంతటి కన్నా గొప్పది. ప్రాణము, ఇంద్రియాలు, వాటి ప్రయోజనాలు మార్పు చెందే విధంగా మార్పు చెందలేదు కానీ మనో ప్రాణశరీరాల పరిణామాలకు అతీతమైనది. అయినప్పటికీ ఇవన్నీ దేనిని కనుగొనడానికై ప్రయాస పడుతున్నాయో ఆ పరమ సత్యము అది.

CWSA 19:63 — *శ్రీఅరవిందులు*

కాలపురుషుని ఆదేశం

భగవంతుని సమాధానం: సర్వసంహార కార్యక్రమం ఏదైతే నా విధి నిర్వహణ అయి ఉన్నదో, దానికి పురికొల్పే సంకల్పంతో నేను ఈ కురుక్షేత్ర రణరంగములో నిలుచుని ఉన్నాను. ఇది ధర్మసాధన క్షేత్రం, మానవ కర్మాచరణ క్షేత్రం — వర్ణనా రూపకమగు పదబంధానికి సంకేతాత్మకంగా 'ధర్మ క్షేత్రే కురుక్షేత్రే' అని పిలువబడింది. కాలపురుషుడి కార్యక్రమ ప్రక్రియ పర్యవసానంగా ఈ జగత్సంహార కార్యం తటస్థించింది. నా దూరదృష్టికి ఒక ప్రయోజనం నెరవేర్చబడుతుందని గోచరిస్తున్నది — అది తనకు తానుగా, ఎట్టి అవాంతరం ఏర్పడకుండా, నెరవేర్చబడుతుంది. ఏ మానవుడు ఆ కార్యంలో పాల్గొన్నా, పాల్గొనకపోయినా దానిని ఆపలేడు, మార్చలేడు. భువిపై మానవుడు దానిని నెరవేర్చకపూర్వమే నా సంకల్ప కనుసన్నతో నెరవేర్చబడింది. కాలపురుషునిగా నేను పురాతన నిర్మాణాలను కూల్చివైచి, బ్రహ్మాండమైన, అత్యద్భుతమైన నూతన ఇహలోక రాజ్యాన్ని నిర్మించవలసి వుంది. దివ్యశక్తి, దివ్యజ్ఞానముల మానవ పరికరంగా ధర్మ సంస్థాపనార్థం చేయబడే ఈ పోరాటాన్ని నీవు ఆపలేవు, యుద్ధం చేయకుండా, ప్రత్యర్థులను దునుమాడకుండా, వారిని జయించకుండా ఉండలేవు. నీవు కూడ మహాప్రకృతిలోని మానవ అంతరాత్మగా,

నాచే ప్రసాదించబడిన ధర్మబద్ధమైన, న్యాయసమ్మతమైన సామ్రాజ్య ఫలాన్ని ప్రకృతిలో అనుభవించాలి. నీ అంతరాత్మలో దైవంతో తాదాత్మ్యం చెందుట, ఆతని ఆదేశం అందుకొనుట, ఆతని సంకల్పం నెరవేర్చుట, ప్రపంచ మందొక మహోత్కృష్టమైన ప్రయోజనం నెరవేరడాన్ని ప్రశాంతంగా పరికించ గలుగుట — ఇది నీకు చాలు. "నా కార్యవిధానాలలో యెవని సంకల్పం, యిచట జాతులను నశింప జేయడమో, ఆయనలా వెలసి విజృంభించి ప్రజలను పనికిరానివారిగా చేసే మహాకాలపురుషుడను నేను. నీవు లేకపోయినా శత్రుపక్షంలో బారులు తీరి నిలుచున్న సైనికు లందరూ అంతమొందుతారు. కాబట్టి సవ్యసాచీ లెమ్ము, కీర్తిప్రతిష్ఠలు పొందుము, నీ శత్రువులను జయించుము. ఒక సుసంపన్న మైన రాజ్యమును భోగింపుము. ఇతరు లెవ్వరిచేత కాదు, నా చేతనే వారందరూ ఇదివరకే హతులైనారు, నీవు కేవలం నిమిత్తమాత్రుడవు మాత్రమే.

CWSA 19:383 — *శ్రీఅరవిందులు*

కాలపురుషునిగా సంహారకారుడైన భగవంతుడు

ప్రపంచ మందలి ప్రస్తుత పరిస్థితులలో మనిషి కర్మను ఆచరిస్తూ, అంతర్గతంగా ఆధ్యాత్మిక జీవనం కొనసాగించాలని కోరుకుంటే అతనికి ఇబ్బందిని కలిగించే దేమిటి? జాగృతమైయున్న అతని మనసును భీతిల్లచేసి విషాదభరితం గావించే సృష్టి లక్షణ మేమిటి? ఆ విషాదం గీతలో 'అర్జున విషాద యోగం' అనబడు అధ్యాయంలో అర్జునుడు సామాన్య మానవమాత్రుడిగా, ఒక ఉన్నతతర చేతనలో తనతో తాను రాజీపడక ముందుగానే మోసపూరితమైన నైతికత అను ముసుగులో కప్పబడిన ప్రపంచాన్ని, న్యాయసమ్మతమైన దృష్టి తొలగించబడిన స్థితిలో, ఎదుర్కోవలసి వచ్చినప్పుడు అతనికి కలిగిన నిర్వేదం, నిరుత్సాహం వలన ఏర్పడిన విషాదం. ఈ విషాదకారకమగు సృష్టి లక్షణం, బాహ్యంగా కురుక్షేత్ర మారణహోమంలో జరిగిన సామూహిక సంహారంగా దర్శన మిచ్చింది, ఆధ్యాత్మికంగా కాలపురుషుడుగా అవతరించిన సర్వ సృష్టికర్త యగు సర్వేశ్వరుడు తాను సృజించిన ప్రాణులను తానే మ్రింగివేసి అంతమొందించినట్లుగా దర్శనమైంది. వేదోపనిషత్తులు జగదీశ్వరుడిని సృష్టికర్తగానే కాక సృష్టిహర్తగా కూడా కీర్తిస్తూ అతడిని కారుణ్యం కొరవడిన కఠినుడిగా సైతం రూపకల్పన గావిస్తూ, "జ్ఞానులు, యోధులు అతనికి ఆహారం,

మృత్యువు అతని విందుభోజనానికి ఘాటైన రుచులను అందించే దినుసు" అని నిష్ఠూరోక్తు లాడినాయి. ఇదే వాస్తవికత మొదట్లో జీవితపు యధార్థ ఘటనలలో అస్పష్టంగాను, పరోక్షంగాను ప్రకటితమయింది. తరువాత అంతరాత్మ భవిష్యదర్శనం ఏదైతే తనంతట తానుగా ప్రత్యక్షంగాను, స్పష్టంగాను జీవితంలో వ్యక్తమవుతుందో దానిగా ప్రకటితమయింది. బాహ్యమందు కనిపించేది యుద్ధం ద్వారా, సంహారం ద్వారా కొనసాగే విశ్వ ఉనికికి, మనిషి ఉనికికి సంబంధించినది, అంతర్ముఖంగా కనిపించేది అపారమైన సృష్టిలోను, అపారమైన విధ్వంసంలోను తనను తాను పరి పూర్ణుడిని గావించుకొనే పరమాత్మకు సంబంధించినది. జీవిత మొక సంగ్రామం, మృత్యు క్షేత్రం, అదే కురుక్షేత్రం. ఆ సామూహిక సంహార క్షేత్రమందు అర్జునుడు దర్శించినది భీకరమైన భగవంతుడి విశ్వరూపం.

CWSA 19:39-40

దైవానికి తన సేవకునిలో అత్యంత ప్రీతిపాత్రమగు పనులు రెండున్నాయి. ఒకటి, తన ఆలయ వాకిలిని పూజాభావనతో, ప్రశాంత చిత్తంతో శుభ్రపరచడం. రెండు, మానవలోకంలో తన దివ్య లక్ష్య సిద్ధికై ప్రపంచ రణరంగమందు పోరు సల్పడం.

CWSA 12 :395

శ్రీఅరవిందులు

అనువాదం: అందుగులపాటి కైలాసపతి

040240669

ఆర్య ప్రబోధం ఔన్నత్యాన్ని కలిగి ఉంది. ఇది ధీరోదాత్తులకు తగినదిగా ఉంది. ఇది దివ్య ప్రబోధం. అనార్యుడు భ్రమలో పడతాడు. అల్పమైన రాగబంధాలను అసలు నియమ సూత్రాలుగా అభివర్ణిస్తూ ఉన్నత మార్గాన్ని కోల్పోతాడు. అనార్యుడు రాజసికమైన భావాలతో తన మంచిని, తన ప్రియమైనవారి మంచిని, తన కుటుంబం లేదా తన కులం మంచినే పరిగణనలోనికి తీసుకొంటాడు. సార్వజనీనమైన శ్రేయస్సును చూడడు. జాలిపడుతూ, పాటించవలసిన అసలు ధర్మం నుండి ముఖం చాటేస్తాడు. తనకు శ్రద్ధాభక్తు లున్నాయని బడాయి పోతాడు. ఆర్యుణ్ణి కఠోర ప్రమాణాలను నెరవేర్చుకొనే క్రూరుడిగా, మర్యాద లేనివాడిగా పిలుస్తాడు. ఒక తామసికమైన తప్పు భావనలో పడి తన బుద్ధి, వివేకాలను కోల్పోతాడు. అనార్యుడు నిష్క్రియత్వాన్ని పనిలో నిరాసక్త భావనగా అభివర్ణిస్తాడు. సరైన జీవన నియమనిబంధనలలో కెల్లా తన కిష్టమైనదానిని పొందే గుణానికే పెద్ద పీట వేస్తాడు. కారుణ్యం ఆర్యుడు ప్రవర్తించే తీరు. జాలి ప్రదర్శించడం అనార్యుడి రాగబంధం. కారుణ్యం ప్రేరేపించే వ్యక్తి, వీరోచితంగా యుద్ధంలో పాల్గొని దుష్టశక్తు లన్నింటిని నశింప జేయడం కోసం, ఇతరుల బాధలను నిర్మూలించడం కోసం దుర్మార్గులతో పోరాడుతాడు. కారుణ్యం ప్రేరేపించే స్త్రీ, తనను పదిలంగా ప్రేమగా చూచుకొనేవారి సేవలో తన హృదయాన్ని, తన సర్వ శక్తులను గుమ్మరిస్తుంది. పరులకు మంచి చేయడానికి, వారి వేదనల్ని తేలికపర్చడానికి ప్రయత్నిస్తుంది. జాలి అన్న గుణప్రభావానికి లోనయ్యి ఉన్న వ్యక్తి, చేయూత నివ్వడు, చేతులు వెనక్కు తీసుకొంటాడు. అసలు మార్గం నుండీ పక్కకు మళ్ళుతాడు. ఏడవడం మొదలుపెట్టి తన కర్తవ్యం నెరవేరుస్తున్నట్లు భావించుకొంటాడు. అట్లా అతడొక నిర్బలుడైన పిరికి. ఇది అధమస్థాయికి చెందిన

ఎవరైతే కొద్దిమాత్రమైనా మానవాళికి మంచి చేస్తాడో అతడెంతటి పాపిష్ఠి అయినా గానీ భగవంతుని ప్రేమికుల, సేవకుల హోదాలో స్వీకరించబడతాడు. అతడు చిరంతనుని ముఖారవిందాన్ని చూస్తాడు.

CWSA 12:495

మోహబంధం. బలహీనమైన వైఖరి. అధైర్యం ఎన్నటికీ సద్ధర్మం కానేరదు. ఎవడు నిస్పృహకు నీడ నిస్తాడో, అతడు పాపానికి, నీడ నిస్తాడు. మనసును కమ్మివేసే మసకను మాలిన్యాన్ని, దుర్బల వైఖరిని తిరస్కరించి, రంగంలోనికి దిగి తన కర్తవ్యాన్ని చేబూని తద్వారా ఈ లోకాన్ని, ధర్మాన్ని రక్షించి ఈ భూభారాన్ని తేలికపర్చడమే శ్రేష్ఠతర మార్గం. శ్రీకృష్ణుని మాటల సారాంశం ఇదే.

CWSA 9:153-54

సమతాస్థితిలో ఉండి పనిచేయడం

సందేహం లేదు. ద్వేషించడం, శపించడం వంటివి సరైన వైఖరి కాదు. అన్ని అంశాలను, మనుషు లందరినీ నిర్మలమైన, స్పష్టమైన దృష్టితో చూడటమన్నది, అక్కడున్న పరిస్థితిలో కలిసిపోకుండా నిష్పక్షంగా తీర్పు ఇవ్వడం అన్నది పూర్తిగా యౌగిక ధోరణి అన్నది యధార్థం. ఏ స్థితి నుండి అతడు అందరినీ సమానంగా, మిత్రుల్ని, శత్రువుల్ని కలిపి ఒకేలా చూడగలడో ఆ పరిపూర్ణ సమతాస్థితిని నెలకొల్పవచ్చు. చుట్టూతా ఉన్న మనుషులు చేసేదానికి లేదా జరిగేదానికి ఆందోళన చెందడు. కాని ఇదేనా మన నుండి కోరుతున్నది అన్నదే ప్రశ్న. ఒక వేళ అదే అయితే అప్పుడు మామూలు ప్రవర్తనా ధోరణి ప్రతిదాని పట్ల ఒక తటస్థమైన అనాసక్తి అవుతుంది. కానీ గీత చాలా గట్టిగా ఖచ్చితమైన, సమగ్రమైన సమతను గూర్చి "పోరాడు, శత్రువుల్ని హతమార్చు, గెలువు" అని నొక్కి చెబుతుంది. మామూలుగా ఎలాంటి కార్యాచరణ అవసరం లేకపోయినప్పుడు, వ్యక్తిగత సాధనను మినహాయించి, అసత్యానికి విరుద్ధంగా సత్యాన్ని విశ్వసించినప్పుడు, సత్యం గెలుపొందాలనే ఇచ్ఛ లేనప్పుడు అనాసక్తమైన సమత సరిపోతుంది. ఇక్కడ ఒక కార్యం నెరవేర్చబడాలి. ఇక్కడ సత్యం ప్రతిష్ఠించబడాలి. దీనికి వ్యతిరేకంగా బ్రహ్మాండమైన శక్తులు కూడగట్టుకొని, ఒక్కటై వ్యక్తుల్నీ, వారి చేష్టల్నీ వాటి ఉపకరణాలుగా వాడుకొంటున్నాయి. ఒక వ్యక్తి ఈ సత్యాన్ని, కాంక్షించే శిష్యుల మధ్య ఉంటే అతడు ఖచ్చితంగా సత్య పక్షం వహించవలసిందే. సత్యం పై దాడి చేసే శక్తులను యెదుర్కొని వాటిని అణచివేయడానికే చూడాలి. కాని అర్జునుడు రెంటిలో ఏ పక్షంలోనూ ఉండాలనుకోవడం లేదు. ఎలాంటి దుష్టచర్యలను తిప్పికొట్టడం గానీ, దాడి చేసేవారిని ప్రతిఘటించడం గానీ చేయలేదు. శ్రీకృష్ణుడు సమతను ఎంతగానో ఉద్ఘాటిస్తూ అతడి ధోరణిని

నిందించాడు. దానికి సమానంగానే శత్రువుల పైకి దండెత్తమన్నాడు. "సమతను కల్గి వుండు, సత్యాన్ని స్పష్టంగా వీక్షిస్తూ యుద్ధం చేయమని" పలికాడు. కాబట్టి సత్యపక్షాన్ని వహించి, దాడి చేసే ఎట్లాంటి దుష్టత్వాన్నైనా తిరస్కరించి, నిర్భయంగా, విశ్వాసంతో, వ్యతిరేక శక్తులకు, శత్రువులకు విరుద్ధంగా ఉండటం సమత్వానికి పొసగనిది కాదు. కాని ఇక్కడ వ్యక్తిగతమైన అహంకార భావనను త్రోసిపుచ్చాలి. ద్వేషం, ప్రాణిక దుష్టసంకల్పాన్ని తిరస్కరించాలి. భక్తి, విశ్వాసా లుండాలి, దుష్టులతో, శత్రువులతో రాజీ నిరాకరణ లేదా వాళ్ల యుక్తుల్ని, కోరికల్ని ముద్దులాడుతూ "ఏది ఏమైనా మన నుండి ఏమి అడిగినా దాని నిచ్చి రాజీపడగలం" అని లేదా వాళ్ళని మిత్రులుగా, సహచరులుగా స్వీకరించడం — అనే వాటన్నింటికీ గొప్ప ప్రాధాన్యత ఉంది. ఆ దాడి, చేసే పనికి కర్మకు నాయకత్వం వహించేవారికి, కర్మ చేసేవారికి భౌతికమైన బెడదగా ఉండి ఉంటే దాన్ని తక్షణమే గమనించాలి. కాని దాడి చాలా సూక్ష్మ మైన కోవకు చెందినదైతే నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం తగినదా? ఇది లోపలా, బయటా జరిగే ఆధ్యాత్మిక యుద్ధం. తటస్థంగా ఉంటూ, రాజీపడుతూ లేదా నిష్క్రియంగా ఉండటం ద్వారా వైరశక్తులు తమలో ప్రవేశించి సత్యాన్ని దాని సంతతిని ముక్కముక్కలుగా చేయడానికి వాటికి అవకాశ మిచ్చినట్లే.... అవుతుంది. మీరు గనుక దానిని ఈ దృక్కోణం నుండే చూస్తే... ఆంతరిక ఆధ్యాత్మిక సమానత్వం సరైనదే అయినట్లు క్రియాశీలకమైన విశ్వాసం సత్యపక్షాన్ని దృఢంగా వహించడం అంతే సరైనదిగా, ఆ రెండూ విరుద్ధాలు కాబోవని గమనిస్తావు. ఫలాన కొన్ని ప్రత్యేకమైన లేక వ్యక్తిగతమైన ప్రశ్నలను ప్రక్కన బెట్టి నేను దీన్ని ఒక సాధారణమైన ప్రశ్నగా భిన్నంగా పరిగణించాను. ఈ క్రియాపూర్వకమైన సూత్రాన్ని దానిదైన అసలు వెలుగులో సరైన నిష్పత్తిలో చూడాలి.

CWSA 29:132-33

ఒక మనిషి ఏ భావనతో పని చేస్తాడు అన్నదానిపైనే అంతా ఆధారపడి ఉంటుంది

ఏదేమైనా ప్రాచీన ఆధ్యాత్మిక భారతదేశంలో పరిగణించినదాని కన్నా అధికంగా వ్యాపారాన్ని ఒక చెడు వ్యాపకంగా, లేక కళంకమైనదిగా నేను చూడలేదని చెప్పగలను. ఒకవేళ నేనలా చేస్తే 'యక్స్' లేదా బొంబాయిలో ఉండి తూర్పు ఆఫ్రికాతో వర్త

కం చేసే మా శిష్యుల నుండీ పైకాన్ని స్వీకరించగల్గి వుండేవారం కాము. అప్పుడిక మేం వాళ్ళ కార్యాన్ని నిర్వహించమని ప్రోత్సహించలేం. పైగా ఆ పనిని వదిలిపారేసి వాళ్ళను వాళ్ళ ఆధ్యాత్మికాభివృద్ధికి మాత్రమే కృషి చేయమని చెప్పాలి. అప్పుడు 'యక్స్' కి తనలోని ఆధ్యాత్మిక వెలుగును అన్వేషించడానికి, అతడో మిల్లును దాని పాటికి దాన్ని, దయ్యాలకి వదిలిపెట్టి ఏదో ఒక ఆశ్రమానికి పోయి ధ్యానం చేసుకోమని చెప్పనా? నా క్కూడా రాజకీయ రంగంలో పనిచేయమన్న ఆదేశం వచ్చినట్లుగా, వ్యాపారం చేయమని ఆదేశం వస్తే కొంచెం కూడా ఆధ్యాత్మిక పరమైన లేదా నైతికమైన విచారం లేకుండా చేసి వుండేవాణ్ణి. ఏ భావనతో అది చేయబడుతున్నది, ఏ సూత్రంపై అది నిర్మించబడుతున్నది, ఏ ఉపయోగార్థం అది మళ్ళించబడుతున్నది అన్నదానిపైనే అంతా ఆధారపడి ఉంటుంది. నేను రాజకీయం చేశాను. అత్యంత హింసాత్మకమైన కోవకు చెందిన విప్లవాత్మక రాజకీయాలు 'ఘోరకర్మ' అని చెప్పుకోగల కర్మను చేసాను. యుద్ధానికి మద్దతు ఇచ్చాను. మనుషుల్ని యుద్ధం చేయమని పంపాను. అయినా రాజకీయాలన్నవి అంతగా లేదా అన్ని వేళలా అంత పవిత్రమైన వ్యాపకాలు కావు. యుద్ధమన్నది ఆధ్యాత్మిక పరమైన కర్మ అనిపించుకోదు. కానీ కృష్ణుడు అర్జునుణ్ణి చాలా భయంకర యుద్ధాన్ని చేయమని పిలుపు నిచ్చాడు. తనను ఉదాహరణగా తీసుకొని మానవ సంబంధమైన ప్రతి కార్యాన్ని చేయమని ప్రోత్సహించాడు 'సర్వ కర్మాణి.' కృష్ణుడు ఆధ్యాత్మికతా శూన్యుడైన మనిషి అని, అర్జునుడికి ఆయన ఇచ్చిన సలహా పొరపాటుగా యిచ్చినదనీ, లేక తప్పుడు సలహా సూత్రపరంగా మీరు తీర్మానిస్తున్నారా? ఈ విషయంలో కృష్ణుడు ఇంకా ముందుకెళ్ళి ఒక వ్యక్తి ఒక పనిని సరైన మార్గంలో, సరైన భావంతో తన మౌలిక స్వభావం, ప్రవృత్తి, సామర్థ్యం తనకు సూచించినట్లుగా చేస్తే అతడి ధర్మాన్నిబట్టి అది అతడిని దైవంవలోకే నడిపిస్తుందని మరీ ప్రకటిస్తాడు. వైశ్యుని, అలాగే బ్రాహ్మణుని, క్షత్రియుని వృత్తికి, ధర్మానికి సాధికారత కలుగజేస్తాడు. ఆయన దృష్టిలో ఒక మనిషి వ్యాపారం చేయడానికి, ద్రవ్యాన్ని సృష్టించడానికి, లాభాలు గడించడానికి, ఆధ్యాత్మికపరమైన మానవునిగా యోగసాధన చేస్తూ ఆంతరిక జీవనం చేయడానికి పూర్తి అవకాశమున్నది.

గీత నిర్విరామంగా కర్మల్ని ఆధ్యాత్మిక సిద్ధికి సాధనాలుగా, భక్త, జ్ఞానయోగాల కోవకు కర్మయోగాన్ని జోడిస్తుంది. ఏది ఏమైనా, ఏ కోరికా లేకుండా, ఏ పారితోషికం

లేదా ప్రతిఫలంతో ఎలాంటి సంబంధం లేకుండా, ఏ అహంకారపూరిత వైఖరి లేదా ఉద్దేశ్యం లేకుండా కర్మను దైవానికి ఒక అర్పణగా, త్యాగంగా చేయాలని కృష్ణుడు ఒక ఉచ్ఛతరమైన శాసనాన్ని విధిస్తాడు. ధర్మాన్ని అనుసరించి అన్ని కార్యాలూ చేయవచ్చు. సరిగా చేసిన కర్మ, దైవాన్ని చేరుకోవడంలో లేదా ఆధ్యాత్మిక జ్ఞానానికి, ఆధ్యాత్మిక జీవనానికి చేరువ కావడంలో ఆటంకం కాలేదు అనేది ఈ విషయాల పట్ల భారతీయ సంప్రదాయ వైఖరి.

అయినా సన్యాసి ఆదర్శం చాలా మందికి అవసరమౌతుంది. ఆధ్యాత్మిక పరంపరలో దీని కంటూ స్థానమున్నది. నా వరకూ నేను ఏ మనిషి వైరాగ్యం లేదా కఠోరమైన సన్యాసిలా నిస్సంగత్వంతో జీవించలేకపోతే ఆధ్యాత్మికంగా సంపూర్ణుడు కాలేడని చెబుతాను. స్పష్టంగా, సంపద పట్ల పేరాశ, ధనాన్ని సృష్టించడం అన్నది తన స్వభావం నుండీ లేకుండా పోవాలి. అదే విధంగా ఆహారం పట్ల చాపల్యం లేదా ఇంకోదాని పైన పేరాశ పట్ల అత్యాస మొదలైన విషయాలున్నింటి పట్ల లంపటం చేతనలో నుండీ తొలగించివేయ బడాలి. బైరాగి జీవనశైలిని లేదా దానితో ఏకమై పోవడమే ఆధ్యాత్మిక పరిపూర్ణతకు అనివార్యమని నేను సూచించను.

CWSA 29:249-50 *అనువాదం: సి. హెచ్. హర్షవర్ధన్ (9441519210)*

ఆధ్యాత్మికత జీవితం నుంచి విడివడి లేదు

మేము మళ్ళీ చెప్తున్నాం, ఆధ్యాత్మికత జీవితం నుంచి విడపోయి ఉన్నదానిగా అనుకోవటం తప్పు. ఈశోపనిషత్తు ఇలా చెప్తున్నది, "అన్నింటినీ త్యజించి, భోగించు. పరుల సొమ్మును ఆశించవద్దు. కాని నీ విధాయక కార్యాలను చేస్తూ నూరు వత్సరాలు జీవించు. నీ కర్మబంధాల నుంచి తప్పించుకోవటానికి ఇంతకంటె మరొక మార్గం నీకులేదు. "మన శిఖలు ప్రపంచంలోని సంఘర్షణలకు పైన ఉన్నాయని అనుకోవటం తప్పు. శ్రీకృష్ణుడు పదే పదే అర్జునుణ్ణి యుద్ధానికి బలవంతం చేయటం చూస్తే అది అవగతమౌతుంది; "యుద్ధం చేయి, శత్రువులను ఓడించు!", "నన్ను స్మరిస్తూ యుద్ధం చెయ్యి!", "ఆధ్యాత్మికత సంపూర్ణంగా నిండిన హృదయంతో నీ కర్మల నన్నింటినీ నాకు సమర్పించు, అత్యాశ లేనివాడవై, స్వార్థాకాంక్షల నుంచి విముక్తుడవై, యుద్ధం చేయి! నీలోని ఆత్మ పరితాపం నిన్ను వీడిపోవును గాక." ధర్మపరాయణుడైన మనిషి తన సర్వసాధారణ కార్యాలను వదిలిపెట్టకపోయినప్పటికీ,

ప్రపంచకార్యాల విషయంలో అతడు ఎక్కువ సాత్త్వికుడుగానే, ఎక్కువ ఋషి తుల్యుడుగానే, ఎక్కువ సౌజన్యజీవిగానే లేదా ఎక్కువ నిస్సంగుడుగానే అయి పోతాడని భావించడం పొరపాటు. దీనికి వ్యతిరేకార్థంలో అత్యంత తీవ్రతతోను, రాజీ లేకుండాను గీత ఇచ్చిన సమాధానానికి బదులుగా మరొకటి ఉండబోదు, "ఎవరైతే తమ స్వభావం నుంచి స్వార్థాహంకారాన్ని వదిలివేస్తారో, ఎవరైతే కర్మ ఫలాన్ని ఆశించరో, అటువంటివారు మొత్తం ప్రపంచాన్ని నాశనం చేసినా, అతడు నాశనం చేయనివాడే అవుతాడు, అతడు కర్మకు బద్ధుడు కాడు." శిథిలాలపై రథాన్ని తోలుతున్న కురుక్షేత్ర రథసారథి కర్మయోగానికి ప్రతిబింబం, వివరణం. శరీరమే రథం, ఇంద్రియాలే రథాన్ని లాగే గుర్రాలు, రక్తసిక్తమైన, పాపపంకిలమైన ప్రపంచగతుల గుండా శ్రీకృష్ణుడు మనుష్యాత్మను క్షేమంగా వైకుంఠానికి చేరుస్తాడు.

CWSA 13:12

జీవితమును తిరస్కరించకుండా యోగాన్ని ఆచరించవచ్చు

చాలా బలమైన ప్రాణిక ఆకర్షణకు విరుగుడైన తాత్కాలిక వైరాగ్యస్థితి ఉపయోగ కారి అనే సంగతిని నేను పూర్తిగా ఒప్పుకుంటున్నాను. కాని వైరాగ్యం ఎల్లప్పుడూ జీవితంనుంచి మరలిపోయే ధోరణినే కనబరుస్తుంది. వైరాగ్యంలోని తామసికతకు కారణమయ్యే నిరాశ, కుంగుబాటు మొదలగు ధోరణులు తరచుగా అస్తిత్వంలోని శక్తిని నాశనం చేయడమే కాకుండా, కొన్ని సందర్భాలలో ఒకరిని రెండు ఎత్తైన పీఠాల మధ్య పడిపోయేటట్లు చేసి, భూమిని కోల్పోయేటట్లు, స్వర్గాన్ని అందుకోలేక పోయేటట్లు చేస్తుంది. కాబట్టి వైరాగ్యం బదులుగా ధృడంగా, ప్రశాంతతో కామము, దురభిమానము, అహంకార-కేంద్రీకరణం, మోహం మొదలైనవి వేటినైతే తిరస్కరించ వలసి ఉందో వాటిని నిర్ద్వంద్వంగా తిరస్కరించాల్సిందనే దానినే నేను మేలైనదిగా ఎంచుకుంటాను. కాని వాటిలో సాధనకు సాధనాలుగా ఉపయోగపడే కార్యక్రమాలూ, శక్తులూ, దివ్యకర్మలైన కళలు, సంగీతం, సాహిత్యం మొదలైనవి తిరస్కరించబడేవాటిలో చేరవు — జీవితాన్ని తిరస్కరించకుండా, జీవిత-ఆనందాన్ని, ప్రాణికశక్తిని చంపకుండా లేదా బలహీనపరచకుండా యోగాన్ని అభ్యసించవచ్చు.

CWSA 29:388

సన్యాసం — సర్వసంగ పరిత్యాగం

గీతలో శ్రీకృష్ణుడు అర్జునుణ్ణి మాటిమాటికి సన్యాసమార్గాన్ని అనుసరించవద్దని నిర్దేశించడం జరిగింది. కారణం? ఆయన సన్యాస వైశిష్ట్యాన్ని ఒప్పుకున్నవాడే అయినప్పటికీ, అర్జునుడు సన్యాసము, పరిత్యాగము, సర్వభూతహితత్వాల స్ఫూర్తిని ఎక్కువగా కలిగి ఉండి, వాటిలో మునిగిపోయి, పదే పదే ప్రశ్నలు అడుగుతున్నా, శ్రీకృష్ణుడు కర్మమార్గానికి సంబంధించిన తన ఆదేశాన్ని ఎంత మాత్రం ఉపసంహరించుకో లేదు. అర్జునుడు అడిగాడు, "కామ వివర్జితమైన బుద్ధి కర్మకంటె మహనీయ మైనట్లైతే, పెద్దలను సంహరించటమనే భయంకరమైన పనిలో నన్నెందుకు పాల్గొనమంటున్నావు?" ఆ ప్రశ్నను చాలమందే ఉదహరించారు, కొంతమంది ఆయనను దుష్టమార్గాన్ని చూపించే అత్యంత చెడ్డ ఆచార్యుడని అనటానికి కూడా వెనుకాడ లేదు. అర్జునునికి సమాధానంగా, శ్రీకృష్ణుడు సన్యాసం కంటె సంగ పరిత్యాగం గొప్పదని వివరించాడు. భగవంతుని స్మరిస్తూ తన కర్తవ్యకర్మను కోరికలు లేకుండా చేయడమనేది, ఇచ్ఛవచ్చిన రీతిలో కర్మల నాచరించడం కంటే ఎంతో గొప్పదని చెప్పాడు. పరిత్యాగం అంటే కోరికలను త్యాగం చెయ్యడం, స్వార్థమును త్యాగం చేయడం. ఆ త్యాగానుభవం కోసం ఏకాంతవాసాన్నే ఆశ్రయించ నక్కర లేదు. ఆ అనుభవాన్ని కర్మ ద్వారా కర్మ క్షేత్రంలో పొందవలసి ఉంది. యోగపథంలోని సోపానాలను అధిరోహించటానికి కర్మయే సాధనం.

Sri Aurobindo, Writings in Bengali, p. 83

ప్రపంచ క్రీడ

ప్రాణులకు ఆనందాన్ని అందించే ఉద్దేశంతోనే వైవిధ్యభరితమైన ప్రపంచ క్రీడ సృష్టించబడింది. ఈ ఆనందక్రీడ అంతమైపోవా లనేది భగవంతుడి ఉద్దేశం కాదు. ప్రపంచాన్ని ఆనందంతో వెల్లువై ముంచెత్తాలని, ప్రాణులు తన చెలికాళ్ళుగా, తోటి ఆటగాళ్ళుగా ఉండాలని ఆయన కోరుకుంటున్నాడు. అజ్ఞానమనే గాఢాంధకారంలో మనం ఉన్నాం. దానికి కారణం, ఆట సాగటం కోసం పరమ ప్రభువు తనకు తాను దూరంగా ఉంటున్నాడు, అందుకోసం తనను తాను అస్పష్టతతో చుట్టుకొని ఉన్నాడు. ఆయన స్థిరపరచిన మార్గాలెన్నో ఉన్నాయి, వాటిని అనుసరించితే

గనుక, అవి వారిని గాఢాంధకారం నుంచి బయటకు తెచ్చి, భగవంతుని సాహచర్యం లోకి తెస్తాయి. ఒకవేళ ఎవరికైనా ఆటలో ఆసక్తి లేకపోతే, విశ్రాంతినే కోరుకుంటే, భగవంతుడు అతని కోరికను సఫలం చేస్తాడు. కాని ఆయన కోసంగా ఆయన మార్గాన్ననుసరిస్తే, అప్పుడు భగవంతుడు ఈ ప్రపంచంలోగాని లేదా మరో చోటనైనా గాని తనకు యుక్తమైన సహ ఆటగాడుగా అతనిని ఎంచుకుంటాడు. అర్జునుడు కృష్ణుని అత్యంత ప్రియమైన చెలికాడు, సహ ఆటగాడు. అందుమూలంగానే, పర మోత్కృష్ట రహస్యమైన గీతాబోధనను అతడు అందుకొన్నాడు. ఏమిటా పర మోత్కృష్ట రహస్యం అనేది నేను కిందటి సందర్భంలో వివరించటానికి ప్రయత్నిం చాను. భగవానుడైన కృష్ణుడు అర్జునుడితో అన్నాడు, "కర్మ పరిత్యాగం ప్రపంచానికి అరిష్టదాయకం, కర్మలను విసర్జించడం సన్యాస స్ఫూర్తి. పరిత్యాగాలు లేని సన్యాసం అర్థరహితం. ఒకరు సన్యాసం మూలంగా దేనినైతే పొందుతారో దానిని సంగ పరి త్యాగంతో కూడా పొందుతారు. అనగా, అజ్ఞానం నుండి విముక్తి, సమత్వం, ఆధి పత్య శక్తి, ఆనందం, శ్రీకృష్ణునితో కలయికను పొందుతారు. ఆరాధించబడే ఏ మనిషైనా కాని చేసే కర్మలను జనులు ఆదర్శంగా తీసుకొని, వాటినే అనుసరిస్తారు. కాబట్టి, సన్యాసం ద్వారా నీవు కర్మను వదిలివేస్తే, అందరూ ఆ మార్గాన్నే అనుస రిస్తారు. దాని ఫలితం, సమాజపరంగా విలువలలో గందరగోళం ఏర్పడి, అధర్మం రాజ్యమేలుతుంది. నీవు కర్మ ఫలితం మీద నీ కోరికను పరిత్యజిస్తే, మనుష్యజీవన సామాన్య ధర్మాన్ని అనుసరిస్తే, మనుజులను వారి విద్యుక్త ధర్మాన్ని ఆచరించేటట్లుగా ప్రభావితం చేస్తే, అప్పుడు నీవు నా జీవనధర్మంతో ఐక్యమైపోతావు. నా ఆప్తమిత్రుడవై పోతావు."

Sri Aurobindo, Writings in Bengalr, p. 83

కర్మ మరియు ఘటన వాటికవే విలువైనవి కావు, కాని కేవలం అవి యే శక్తి కి ప్రాతినిధ్యం వహిస్తున్నాయో, అవి ఏ భావానికి సంకేతంగా ఉన్నాయో, ఏ శక్తి అక్కడ సహాయపడుతున్నదో అనేదాని వలననే వాటికి విలువ.

CWSA 19 — శ్రీఅరవిందులు

ప్రశ్నలే ప్రశ్నార్థకం

ప్రపంచ-సమస్యలైన సుఖదుఃఖాల సమస్యలకూ, పాపపుణ్యాల సమస్యలకూ కలవరపడిపోయిన ఎంతోమంది వాటి నుండి తప్పించుకుపోవడం లేదా పలాయనం చిత్తగించడం అనేదే సమస్యకు పరిష్కారమార్గంగా ఉద్ఘాటించారు. జీవితంనుంచి ఉపసంహరించుకొమ్మనే సన్యాస వైరాగ్యం, కర్మత్యాగ వైశిష్ట్యాలను వారు చాటి చెప్పారు. బుద్ధ భగవానుడు ప్రపంచం అశాశ్వతమని, కష్టాలతో నిండినదని చెప్పాడు. నిర్వాణానికి మార్గాన్ని చూపించాడు. ఇంకా జీసస్, టాల్‌స్టాయ్ లాంటివారు పురాతన ధర్మమైన యుద్ధాన్ని, మావవజాతి పరంపరను కొనసాగించే వైవాహిక వ్యవస్థను గట్టిగా వ్యతిరేకించారు. కఠోర తపస్సు నాచరించే సన్యాసి అంటాడు, కర్మ దానికదే అజ్ఞానం నుంచి జనిస్తుంది, కర్మ సంతతిని త్యజించు, ప్రశాంతంగా క్రియారహితంగా ఉండు అని. అద్వైతి అంటాడు, ప్రపంచం మిథ్య, పూర్తిగా భ్రమాత్మకం, నీకు నీవు బ్రహ్మలో లీనమైపో అని. అటువంటప్పుడు,ఈ ప్రపంచం ఎందుకు? ఈ జీవితం ఎందుకు? దైవమే గనుక ఉంటే, ఒక పరిణతి నొందని బాలుడిలా ఈ పనికిరాని అర్థ రహితమైనదానికి పాటుపడట మెందుకు? ఈ శుష్క పరిహాసాన్ని ఆయన ఎందుకు మొదలు పెట్టినట్లు? కేవలం దివ్యాత్మ ఉనికి సత్యమై, ప్రపంచం మిథ్య మాత్రమే అయితే, అటువంటప్పుడు ఈ దివ్యాత్మ పరిశుద్ధమైన తన ఉనికి మీద ఈ వికృతమైన స్వప్నాన్ని ఎందుకు విధించుకొన్నాడు? నాస్తికు డంటాడు, అసలు భగవంతుడు, పరమాత్మ అనేవే లేవు, అక్కడ ఉన్నదల్లా కేవలం గ్రుడ్డిదైన కర్మ, ఒక అంధశక్తి మాత్రమే అని. కాని అది ఎటువంటి దృక్పథం? ఎవరిదీ శక్తి? అది ఎక్కడి నుంచి ప్రభవించింది? మరి అది ఎందుకు మరలా గ్రుడ్డిదై, అవివేకమైన దైపోయింది? ఈ ప్రశ్నలకు క్రైస్తవుడుగాని లేగా బౌద్ధుడుగాని లేక అద్వైతిగాని, నాస్తికుడుగాని లేక వైజ్ఞానికుడు గాని, ఎవరూ సంతృప్తికరమైన సమాధానాలను ఇవ్వలేకపోయారు. ఈ విషయాల మీద అందరూ మౌనం వహించారు. అదే సమయంలో టలాయింపుతో (సంధిగ్ధార్థపు మాటలతో) ప్రశ్నను తప్పించుకోవటానికి ఆతురత చూపించారు. కేవలం ఉపనిషత్తులు, గీత మాత్రమే వాటి దృక్పథాన్ని అవి అనుసరిస్తూనే ఈ విధంగా విషయాన్ని తప్పించుకోవటానికి ప్రాకులాడలేదు.

CWSA 9:103-04   *అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ (8639106913)*

నేను గతములో సన్యాసపరమైన, తామసికపరమైన చెందిన వైరాగ్యములను తిరస్కరించాను. జీవితములో పరాజయము పొందడము వలన కాదు, జీవితాన్ని సమన్వయం చేసుకోలేక దాన్ని జయించి బహుమతులు గెలుచుకోలేక తామసిక వైరాగ్యముతో జీవితముపై నిరాశ కలుగుతుంది. వికలాంగులు, బలహీనులు అదొక రకమైన ఆశ్రయమని యోగానికి వస్తారు. ప్రపంచ-తరగతిలో విఫలమైన పిల్లలకు ఇచ్చే ప్రోత్సాహక బహుమతి వంటిది అని దైవం వైపు యోగం వస్తుంది. ప్రపంచ గుర్తింపుగల బహుమతులు పొందాలనీ, అవి తన ప్రతిభకు సముచితమైనవి కానట్లు భావించడము వలన కలిగే వైరాగ్యము, లేక చివరకు ఆ బహుమతులు రుచించక వాటి కన్నా ఉన్నతమైన అందమైనవి పొందాలనే ఆరాటము, లేక జీవిత పోరాటములో గెలిచి దాని కంటె గొప్పదైన ఆత్మను గురించి తెలుసుకోవాలనే అంధకారము నిండిన ఆకాంక్ష తప్పకుండా పరిపూర్ణ యోగము దారి లోనికి తీసుకువెళ్ళడానికి సహాయపడుతుంది. జీవితము నేర్పిన అనుభవసారముతో పొందిన సాత్విక వైరాగ్యము జీవిత పూర్వపదాల విశిష్టతను తెలియచేస్తుంది. సన్యసించాలనుకునే వైరాగ్యము జీవితాన్ని తిరస్కరింప చేయడమే గాక ప్రపంచమంతా శూన్యంగా, అస్పష్టంగా భావించడము — నేను దాన్ని అంగీకరించను. మన యోగమార్గములో నున్నవారికది పొసగదు. నా ఉద్దేశ్యములో దైవాన్ని జీవితము లోనికి తీసుకురావడానికి అది సరిపడదు. కాని ఎవరైతే ప్రస్తుత జీవితంతో సంతృప్తి చెందగలరో, వారు దేవుడిని జీవితము లోనికి తీసుకురావాలనుకోవడానికి కారణము కనిపించదు — కాబట్టి వైరాగ్యము జీవితములోని అసంతృప్తి ప్రభావము వలన అవే దాన్ని పూర్తిగా సమ్మతించ

ఎటువంటి దృక్పథంతోనైనా సృష్టి మనతో తలపడినట్లైతే, మనం తప్ప కుండా దాని ముఖంలోనికి దృష్టిని పెట్టాలి, దైవాన్ని దాని లోపల చూడ టంతో పాటుగా, దాని వెనుక గూడా చూసే ధృఢత్వాన్ని కలిగి ఉండాలి.

CWSA 13:191 *అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ*

వలసి వుంది. అది ఒక విధముగా నా యోగమునకు అనివార్యమైనది.

CWSA 29:389

స్వధర్మం (స్వీయ జీవనధర్మము)

> *"స్వధర్మం ప్రకారం కర్మలు చేయడం ఉత్తమం. స్వయంగా స్వధర్మము లోపభూయిష్టమైనప్పటికి చక్కగా నిర్వహించబడిన పరాయి ధర్మము కంటె మంచిది. స్వధర్మ పాలన మరణసదృశమైనా, పరాయి ధర్మపాలనకన్నా మిన్న పరాయి ధర్మాన్ని అనుసరించడం ప్రమాదం."*

ఒకరి స్వయంకృతమైన జీవన నియమాలను పాటించడము (స్వధర్మము) అంటే తాను చేయు పని ఆతని స్వభావంతో పాలించబడుతుంది (స్వభావ). ఒకరి స్వీయ స్వభావము కాలక్రమేణా పరిణమిస్తుంది, అభివృద్ధి చెందుతుంది. కాలప్రక్రియలో మనిషి తనదంటూ ఒక సాధారణ స్వభావాన్ని అభివృద్ధి చేసుకొంటాడు. ఈ విధంగా రూపొందిన స్వభావంచే నిర్దేశించబడిన కర్మలు, ఆ కాలపు ధర్మం అవుతుంది. జాతి జీవనగమనంలో, జాతి స్వకీయ స్వభావం నిర్మితమౌతుంది. ఆ స్వభావంతో నిర్దేశించబడే కర్మ, ఆ జాతి జీవనధర్మ మౌతుంది. ఒక వ్యక్తి తన జీవన గమనంలో, అతడు అభివృద్ధి చేసే ప్రత్యేక స్వభావం, కర్మను నిర్దేశిస్తుంది, అదే అతని జీవన ధర్మం అవుతుంది.వివిధ జీవనధర్మా లన్నింటినీ యేకం చేసి శాశ్వత ధర్మానికి సంబంధించిన ఒక సామాన్య ఆదర్శం వ్యవస్థీకరించబడుతుంది లేక చేర్చబడుతుంది.

ఆదర్శవంతమైన యోగి తనలోనికి తానుపసంహరించుకొన్న శక్తిహీనుడైన వాడు కాదు. సమస్త జీవులకు హితము చేయుటలో నిమగ్న మై యుండు వాడు. దాని నతడు ప్రపంచముపై తాను గ్రుమ్మరించు దివ్య ఊర్జ వరదచే గాని మానవజాతి అగ్రగామిగా తనను నిలుపుకొనడం ద్వారా గాని పురోగ మనంలో, పోరులో దానికి నాయకత్వం వహిస్తూ గాని చేయడంలో తల మున్కలై వుంచాడు. కాని అతడు తన కర్మలచే బద్ధుడు గాడు, తన మూర్తిత్వం కన్న ఉత్తముడై నిలుస్తాడు.

CWSA 13:10


సత్యమైన ధర్మాచరణను కాంక్షించి అన్వేషించు వారందరికీ యీ ధర్మం స్వధర్మమౌతుంది. ఒక ఆధ్యాత్మిక విద్యార్థిగా (బ్రహ్మచారిగా) స్వధర్మమును పాటించడము వలన జ్ఞానమును, శక్తిని పొందగలడు. గృహస్తుడై వుండి ధర్మాన్ననుసరించవచ్చు. అతడు ఆ ధర్మాన్ని పూర్తిగా నెరవేర్చినట్లైతే అతడు చరమ దశలైన వానప్రస్థ లేక సన్యాస దశలకు అర్హత పొందినవాడు కాగలడు. శాశ్వత ధర్మ శాశ్వత గమనం అలా వుంటుంది.

Sri Aurobindo, Writings in Bengalr, p. 85

మన యోగము యొక్క ఉద్దేశము ఆత్మ-సంసిద్ధియే కాని ఆత్మనాశనం కాదు. యోగి నడకకు రెండు మార్గములు కలవు. విశ్వంనుండి ఉపసంహరించుకోవడం ఒకటైతే, విశ్వంలోనే సిద్ధిపొందడం మరొకటి. మొదటిది సన్యసించడమైతే రెండవది తపస్సు చేయడము. సృష్టిలో భగవంతుని కోల్పోయినప్పుడు మొదటిది మనల్ని స్వీకరిస్తుంది. రెండోది భగవంతునిలో మన ఉనికిని సఫలం చేసుకొన్నప్పుడు ప్రాప్తిస్తుంది. మన మార్గం పరిపూర్ణత సాధించడమే సన్యసించడము కాదు. మన గమ్యము యుద్ధములో జయించడమే కాని పోరాటము నుండి పారిపోవడము కాదు.

CWSA 12:96

శ్రీఅరవిందులు



మనము ఉన్నత స్వర్గప్రాప్తికి అర్హుల మగువరకు దైవమిత్రుడు తన స్నేహమును శత్రుత్వమనే ముసుగు వెనక దాచి వుంచుతాడు. అప్పుడు కురుక్షేత్రములోవలె, బాధ వినాశము కలిగించు భయానక రూపమును విడిచి ప్రభువు మధురమూర్తిగా, కోమల హస్తాలచే తరచుగా ఆలింగనం చేసుకొనే కృష్ణుని దేహం, తన శాశ్వత సఖుడు, సహ ఆటగాడు అయిన భయవిహ్వాల అంతరాత్మ, పరిశుద్ధ నేత్రాలలో ప్రకాశిస్తుంది.

CWSA 12:493 అనువాదం: జ.వి.యస్.వి. ప్రసాదరావు (9848532224)

అంతర బాహిర రణరంగం

ఈ ప్రపంచ ప్రథమ నియమం

సమస్తానికీ మూలం యుద్ధం అంటాడు హెరాక్లిటస్.[1] సమస్తానికి రాజు రణం అంటాడు. ఆ గ్రీకు మేధావి వచించి ఎన్నో ఇతర సూక్తుల లాగానే ఇందులో కూడా ఒక ప్రగాఢ సత్యం వుంది. భౌతికాదిశక్తుల సంఘర్షణలో నుండే ఈ ప్రపంచంలో అన్నీ జనిస్తాయి. అసలు ఈ ప్రపంచమే అలా జనిస్తుందని చెప్పుకోవచ్చు. శక్తుల, ప్రవృత్తుల, ధర్మాల, జీవాల మధ్య ఘర్షణలచేత పరిణమిస్తూ, నానాటికి నవ్యవిషయాలని సృజిస్తూ, పాతవిషయాలని లయం చేస్తూ, ఏదో తెలియని గమ్యం దిశగా ముందుకు సాగిపోతూ ఉంటుంది ప్రపంచం. ఆ గమ్యం ఆఖరు ఆత్మవినాశనం అంటారు కొందరు. నిరర్థక యుగాల పరంపర అంటారు మరికొందరు. ప్రస్తుత సంఘర్షణనుండి, సంక్షోభం నుండి ఇంకా ఇంకా ఉన్నతమైన ఉజ్జాయింపుల ద్వారా ఏదో దివ్యమైన పరంధామాన్ని చేరుకునే ప్రగతిశీల యుగచక్రాలు అని నమ్ముతారు కొందరు. ఏదేమైనా నాశనం, లేనిదే నిర్మాణం ఉండదు అన్నది నిశ్చయం. పలు వాస్తవ, ఆసన్న అపలయలలో నుండి పుట్టిన ప్రత్యర్థశక్తుల సమతూనికచే తప్ప ఏ సామరస్యమూ పుట్టదు.

అన్యజీవాల భక్షణచేత జీవరాసుల స్వయంపోషణ సాధ్యం కావడం తప్ప మరో విధంగా అనవరతమైన జీవనవృద్ధి సాధ్యం కాదు. అసలు మన శారీరక జీవనమే నిత్యం నాశనం, నిత్యజననాలతో కూడుకున్న ఒక జీవపరిణామం. మన దేహం ఒక ముట్టడింపబడ్డ పట్టణం. పరస్పరం కబళించుకో చూసే అనేక శక్తులతో కొన్ని ఆ నగరాన్ని ముట్టడిస్తూంటే కొన్ని కాపు కాస్తుంటాయి. వీటన్నింటిలో దాగిన ఒక జీనవధర్మం కనిపిస్తోంది. ఈ విషయం మీద ఆదిలోనే ఒక అలిఖిత శాసనం ప్రకటితమైనట్టు ఉంది: “నీ తోటివారి మీద, పరిసరాల మీద యుద్ధం చేసిగాని నీవు విజయం సాధించలేవు; అన్యజీవనంతో పోరాడుతూ, ఘర్షణపడుతూ, నీలోనే దాన్ని విలీనం చేసుకుంటే తప్ప నీవు జీవించను కూడా లేవు. నేను సృష్టించిన ఈ ప్రపంచ ప్రథమ నియమం — వినాశనం చేతనే సృష్టి, స్థితులు సాధ్యం అవుతాయి.’’

CWSA 19:40-41

---

[1] హెరాక్లిటస్: గ్రీకు తత్వవేత్త

యుద్ధం జీవిత ఒక ముఖ్యాంశం అని, ఆదర్శ మానవుడు ఒక యోధుడని నీషే నొక్కి చెప్పాడు. ఆదిలో అతడు ఉష్ట్రమానవుడు కావచ్చు. అటు పిమ్మట బాలమానవుడు అవుతాడు. చివరిలో పరిపూర్ణుడు కావాలంటే మధ్యలో నరసింహుడు కాక తప్పదు. ఇలాంటి నీషే భావాలు ఎంతో విమర్శకి గురయ్యాయి. వాటినుండి అతడు వెలికితీసిన నైతిక, ఆచరణాత్మక సూచనలతో మనం విభేదించవచ్చు గాక. కాని మనం వద్దని ముఖం తిప్పుకున్నా ఆ భావాలలో ఒక సత్యం దాగి వుంది. కాదనరాని సంజాయిషీ వాటికి ఇవ్వడానికి సాధ్యమవుతుంది. ఆ సత్యాన్ని ఒకసారి స్మరించడం అసలు మనకే మంచిది. ఎందుకంటే ధీరమతుల మీద ఆ భావాలు సంజీవనిలా పనిచేస్తాయి. దానికి మొదటి కారణం ఇది. ఎందుకంటే మరీ సున్నితమైన, సాత్వికమైన తాత్విక, నైతిక, భావుకతల చేత ఏర్పడే జడత్వం నుండి, ఉదాసీనత నుండి అవి మనను రక్షిస్తాయి. అలాంటి సాత్వికచింతన ప్రకృతి సమస్తాన్నీ కేవలం ప్రేమమయ, ప్రాణమయ, సుందరమయ, మంగళమయ తత్వంగా సందర్శిస్తూ, దారుణమైన ఆమె మృత్యుముఖం నుండి ముఖం తిప్పుకుంటుంది. ఆలాంటి చింతన దైవాన్ని శివుడిగా అర్చిస్తుందిగాని, రుద్రుడిగా ఆరాధించలేదు. ఇక రెండవ కారణం, అస్తిత్వ లోతుల్లోకి సూటిగా చూసే తెగువ, నిజాయితీ ఉంటేగాని దాని వైరుధ్యాలకి, వ్యతిరేకతలకు సఫలదాయకమైన పరిష్కారాన్ని కనుక్కోలేము. జీవితంయొక్క, ప్రపంచంయొక్క నిజస్వరూపం ఎలాంటిదో ముందు గమనించాలి. అప్పుడు అవి ఎలా ఉండాలో ముందు అర్థం చేసుకుని, ఆ రూపంలోకి వాటిని రూపాంతరం గావించే పని ప్రారంభించొచ్చు. అస్తిత్వపు ఈ జుగుప్సాకర ముఖం లోనే దాని ఆఖరి సామరస్యానికి సంబంధించిన మహత్తర రహస్యం దాగి వున్నప్పుడు, ఆ ముఖాన్ని నిర్లక్ష్యం చెయ్యడం వల్ల, దాన్ని నిందించడం వల్ల ఆ రహస్యాన్ని పోగొట్టుకున్నవాళ్ళం మాత్రమే అవుతాము. మనకి నచ్చలేదని సమస్య ముఖ్యాంశాలని విడనాడితే, పరిష్కారం కోసం మనం చేసే ప్రయత్నాలన్నీ విఫలం అవుతాయి. అందుకు భిన్నంగా దాని నొక శత్రువులా పరిగణిస్తూ దాన్ని కాదని, కాలరాసి, త్రోసిపుచ్చి, తీసికొట్టగలిగినా కూడా, జీవితం మీద దాని పట్టుని, ప్రభావాన్ని చులకన చేయడం వల్ల మనకి ఒరిగేది ఏమీ ఉండదు. అస్తిత్వ మూలసూత్రాలలో, వర్తమానం

మీద ప్రభావం చూపే గతంలో అది ఎంతగా వేళ్లూని వుందో తెలుసుకోలేకపోయామంటే ఇక మనం సాధించేది ఏమీ ఉండదు.

CWSA 19:41-42

సమబుద్ధి — కర్తవ్యం కర్మ

ఏ బాహ్యబేధాల ఆధారంగా అయితే మనుషులు ప్రాపంచిక సంఘటనల పట్ల తమ దృక్పథాన్ని సరిచేసుకుంటూ ఉంటారో, ఆ బేధాలు అతడికి ఉపప్రధానమైన, నిమిత్తమైన అర్థాన్ని మాత్రమే కలిగి ఉంటాయి. అతడు వాటిని నిర్లక్ష్యం చెయ్యడు, కాని వాటికి అతీతంగా ఉంటాడు. కోర్కెకి లోబడి జీవించే మానవాత్మదృష్టిలో సత్పరిణామాలు, దుష్పరిణామాలు రెండూ గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. కాని నిష్కాముడైన దివ్యాత్ముడి దృష్టిలో రెండూ స్వాగతించవలసినవే. ఎందుకంటే వాటి కలయిక చేతనే శాశ్వత శ్రేయస్సును కూర్చే పరిణామాలు నెమ్మదిగా ఏర్పడతాయి. అతడికి ఓటమి ఉండదు. ఎందుకంటే అతడి దృష్టిలో అన్నీ నిత్య కురుక్షేత్రంలో జరిగే దివ్య విజయం దిశగా పరిణమిస్తుంటాయి. ధర్మక్షేత్రే, కురుక్షేత్రే. అది కర్మల క్షేత్రం, దివ్యంగా పరిణమించే ధర్మపు క్షేత్రం. ఆ పోరాటంలో ప్రతీ మలుపుని ఎంతో దూరదృష్టితో ఆ యుద్ధపురుషుడు, కర్మవిభుడు, ధర్మశాసనుడు ముందే సూత్రీకరించి మలచాడు. మానవీయమైన మానవ మర్యాదలు అతణ్ణి కదిలించవు. విమర్శ, ప్రశంస అతణ్ణి తాకవు. విమలదృష్టిగల ఒక న్యాయనిర్ణేత అతణ్ణి నడిపిస్తాడు. ఓ ఉన్నత ప్రమాణం అతడి చర్యని శాసిస్తుంది. అతడి సంకల్పం ప్రాపంచిక బహుమానాల మీద ఆధారపడదు. క్షత్రియుడైన అర్జునుడు మరి సహజంగా మానమర్యాదలకే విలువ నిస్తాడు. భీరువుగా పిలువబడే అప్రతిష్ఠ కన్నా మరణమే నయమని అతడు భావించడంలో తప్పు లేదు. ప్రపంచంలో తన ప్రతిష్ఠని నిలుపుకుంటూ, సాహస ప్రమాణాలకి అనుగుణంగా జీవించడం అతడి ధర్మం. కాని విముక్తుడైన అర్జునుడు ఈ నియమాలు వేటినీ పట్టించుకో నక్కర్లేదు. పరమాత్ముడు తనకి విధించిన కర్మని, తన కర్తవ్యం కర్మని అతడు తెలుసుకుంటే చాలు. ఆ పనిచేస్తూ ఫలితాలని పరమాత్ముడికి విడిచిపెట్టాలి. మానవాత్మ అతి ముఖ్యమైన పాపపుణ్యాల భేదాలని అతడు ఎప్పుడో దాటిపోయాడు. అహంకారపు పట్టుని తగ్గించుకోవడం కోసం, కోరికల బలమైన, ఉధృతమైన భారాన్ని కాస్త

తేలిక చేసుకోవడం కోసం పాపపుణ్యాలు మానవాత్మకు అవసరమే. కాని ముక్తుడు ఈ ప్రయాసల నుండి ఎప్పుడో బయటపడి, విమలమైన, విరాజమానమైన ఆత్మ సాక్షిత్వంలో స్థిరంగా కొలువై ఉంటాడు. పాపం అతణ్ణి ఎన్నడో వీడిపోయింది. సత్కర్మల వల్ల ఒనగూడే పుణ్యమూ ఉండదు. పాపకర్మల వల్ల అంటే పాపమూ ఉండదు. అజేయమై, అక్షయమై, నిర్మలమై, నిస్వార్థమైన దివ్యప్రకృతి అనే మహోన్నత శిఖరం మీద అతడు కొలువై ఉన్నాడు. ఆ వేదికపైన పాపపుణ్యాలకి అర్థంగాని, ఆధారంగాని ఉండవు.

CWSA 19:182 *అనువాదం: డా. వి. శ్రీనివాస చక్రవర్తి (9500069322)*

యుద్ధము, విధ్వంసము

మన భౌతిక జీవితంలో యుద్ధము, విధ్వంసకాలు అనేవి విశ్వజనీన సిద్ధాంతం మాత్రమే కాక మన మానసిక మరియు నైతిక ఉనికికి సంబంధించినవి కూడా.ఇప్పుడు వుండి, జీవిస్తున్నదానికి, ఏదైతే ఇక ముందు వచ్చి, జీవించాలనుకొంటున్నదో దానికి, ఆ రెండింటి వెనుక ఉన్నదానికి మధ్య యుద్ధం సంఘర్షణ లేకుండా అసలైన బౌద్ధిక, సామాజిక, రాజకీయ, నైతిక జీవితంలో, మనం నిజమైన ముందడుగు వేయలేం అనేది స్వయం-స్పష్టం. మావవుని నడతకు సంబధించినంతవరకు అత్యున్నతము, అత్యుత్తమ ధర్మంగా నిలుపబడిన అహింసా సూత్రాన్ని నిజంగా, పూర్తిగా అచరిస్తూ యింకా, కనీసం, మనుషులు ముందుకు పోవడంగాని, యెదగడంగాని, సఫలులు అవ్వడంగాని అసాధ్యం. యుద్ధం చేత ధ్వంసం చేయకుండా, భౌతిక హింసకు సంబంధించిన రక్షణ విధానా న్నుపయోగించకుండా అంతరాత్మ-శక్తిని ఉపయోగంచగలమా? మంచిది. ఈ శక్తి అనేది క్రియాన్వితమయ్యే వరకు మానవుల మధ్య మరియు ఇతర జాతుల మధ్య అసుర శక్తుల ప్రభావం విజృంభించి విభేధాలు, మారణహోమాలు, దహనకాండలు, కాలుష్యాలు ఈనాడు మనం చూస్తున్న రీతిలోనే నిరాటంకంగా హింస ద్వారా వాళ్ళు చేసిన విధ్వంసం కంటె, నీవు జోక్యం చేసుకోనందు వల్ల జరిగే విధ్వంసమే అధికం. అయినా యింకా ఏదో ఒక రోజు, ఎలాగోలాగ మంచి జరిగి తీరుతుందను కుందామా! మనం కన్నులు తెరచి చూస్తే కత్తులు, ఫిరంగుల కన్నా భయంకరమైన విధ్వంసాలను అది సృష్టించగలదనేది మనకు తేటతెల్ల మౌతుంది. ఎవరైనా తాము చేస్తున్న పని మీద, దాని తక్షణ ఫలితాల

మీద తమ దృష్టిని పరిమితం చేయకపోతే, దాని అనంతర ఫలితాలు యెంత అపారమైనవో, కాలక్రమంలో యెంత విధ్వంసంగా పరిణమిస్తాయో, దానివల్ల దానిపై ఆధారపడిన, దానిచే పోషించబడుతున్న సమస్త జీవనంయెంతగా నాశనం అవుతుందో చూడగలరు. కీడుపై ఆధారపడి జీవిస్తున్నదంతా ధ్వంసం గాకుండా, కీడు నశించదు. మనం వ్యక్తిగతంగా రక్షించబడినప్పటికీ హింసకు సంబంధించిన సంచలనంచే కలిగే బాధ తక్కువ విధ్వంసకారి కాదు.

CWSA 19:42-43

విధ్వంసపు పరమావధి

సృష్టితో పాటు, ఏకకాలంలో లేక ఒకదాని తర్వాత మరొకటిగా నడుస్తూ వుండే ఒక అంశం విధ్వంసం. సృష్టిని పరిరక్షించే తన సుదీర్ఘ కార్యాన్ని జీవన ప్రదాత, విధ్వంసం ద్వారా నవీకరిస్తుంటాడు. పురోగతికి మొదటి షరతు అధిక విధ్వంసం. ఆంతరంగికంగా కూడా. తన నిమ్నరూప కల్పనలను ధ్వంసం చేయనివాడు, మహనీయ మనుగడ లోనికి యెదుగలేడు.

బాహ్యంగా కూడా జాతి లేక సమాజం, లేక తెగ, తన గత జీవనరూపాలను యెక్కువ కాలం ధ్వంసం చేయకుండా కుంచించుకుంటే, స్వయంగా అదే ధ్వంసమైపోతుంది, కుళ్ళిపోతుంది, నాశనమైపోతుంది. దాని శిథిలాల నుండి, యితర జాతులు, సమాజాలు, తెగలు రూపొందుతాయి. పాత బృహద్రూపాలతో యిచట నివసించినవి, ధ్వంసం గావడంవల్ల మనిషి, భూమిపై స్వయంగా ఒక స్థలాన్ని సంపాదించాడు. అసురలను ధ్వంసం చేయడం ద్వారా, జగత్తులో దివ్య ధర్మాన్ని దేవతలు కొనసాగేటట్లు చేస్తారు. తొందపాటుతో యెవరైనా సరే, యుద్ధం, విధ్వంస ధర్మాన్నుండి బయటపడాలని ప్రయత్నించడమనేది, ప్రపంచాత్మ మహనీయ సంకల్పానికి వ్యతిరేకమైన వ్యర్థప్రయత్నమే. తన నిమ్నాంగాల బలహీనత వల్ల, మొదట్లో అర్జునుడు చేసినట్లు, దాని నుండి వైదొలగితే, జరిగేది, అల్పమైన అయథార్థ జాలి, సిగ్గుపడవలసిన, అ అనార్య హృదయదౌర్బల్యంగా, అశక్తతగా అతను వెను కడుగు వేయడాన్ని ఖండిస్తారు, క్షుద్రం హృదయ దౌర్బల్యం. అది సుగుణం అనిపించుకోదు. ప్రకృతి, కర్మ, మనుగడల కఠిన సత్యాలను యెదుర్కొనే ఆధ్యాత్మిక ధైర్యం లేనితనం అవుతుంది. తన అమృతత్వ మహనీయ ధర్మాన్ని ఆవిష్కరించు

కొనడం ద్వారా మనిషి యుద్ధధర్మాన్ని అధిగమించగలడు. పరిశుద్ధ ఆత్మకు సంబంధించిన ఉన్నత తీరాలలో, ఇది సదా వుంటుంది. దానిని అన్వేషించే వాళ్ళున్నారు. దానిని కనుగొనడానికి వాళ్ళు మృత్యుధర్మంచే శాసించబడే ప్రపంచం నుండి ప్రక్కకు తిరిగారు. మానవజాతికి, ప్రపంచానికి, దానివల్ల ప్రయోజనం లేని ఒక వ్యక్తిగత పరిష్కారం అది. లేక అది కలిగించే ప్రయోజనం, బాధాకరమైన పరిణామంలో ముందుకు సాగడానికి సహాయపడే యెంతో గొప్పదైన ఆధ్యాత్మిక శక్తి వారికి దక్కకుండా పోయిందని వాళ్ళు తెలుసుకొనేలా చేయడం.

CWSA 19:384-85 స్వేచ్ఛానువాదం: *యస్. వై. భాషా (9704101385)*

ఆధ్యాత్మిక మనిషి నుండి వెలువడే మహత్తర శక్తులు

హింస, కలహాల వత్తిడికి లోనైన ఆధ్యాత్మిక మనిషి నిశ్చలత, తాటస్థ్యతలే ప్రతీకార చర్యకు విశ్వపు బృహచ్ఛక్తులను జాగృతం చేస్తాయి. దుర్మార్గానికి ప్రతీకలైన వారికి బలవంతంగానైనా వారి మార్గంలో అడ్డుగా నిలవటం వారిని మరింత కనికరించే చర్యే అవుతుంది. మనం ఊహించగలిగినదాని కన్నా ఘోరమయిన వినాశనాన్ని వాళ్ళు తమంతట తాము తమ మీదకు కొనతెచ్చుకొనేంత వరకు చెడ్డవాళ్ళు పదఘట్టనలతో త్రొక్కుకుంటూ పోకుండా ఆపాలి. ప్రపంచంలో పోరాటము, విధ్వంసము సమసిపోవాలంటే కేవలం మన చేతులు శుభ్రంగాను, మన ఆత్మలకు మరక లంటకుండాను ఉంటే సరిపోదు. మొట్టమొదటగా మానవత నుండి దాని మూలాలు తొలగిపోవాలి. నిశ్చలత, జడత్వం, దుర్మార్గాన్ని ఎదిరించలేక పోవటం, ఎదురు తిరగటానికి నిరాకరించటం అనేవి ధర్మాన్ని త్రోసిపుచ్చటమే. జడత్వం, తమస్సు నిజానికి ఎక్కువ గాయాన్ని కలిగిస్తాయి. పోరాడే తత్వమున్న రాజసిక స్వభావం తాను కలిగించే నష్టం కన్నా ఎక్కువ సృజనను చేస్తుంది. వ్యక్తిగతమయిన ఆచరణ సమస్యను తీసుకుంటే పోరాటం స్థూల భౌతిక రూపంలో దాని పర్యవసానమయిన విధ్వంసం నుండి వైదొలగటం నైతికంగా అతనికి సహాయపడవచ్చు కానీ ప్రాణనష్టం కలిగించేవారిని నిర్మూలించ లేదు.

CWSA 19:43

ఆత్మ త్యాగనిరతి

పోరాటం, విధ్వంసం మాత్రమే అంతా కాదు. పరస్పర విరోధము, పరస్పర వివాదాల వలె కలిసి వుండడం, పరస్పర సహాయం వంటి రక్షాసూత్రం, అహంకార పూరితమయిన స్వోత్కర్షకు ఏమాత్రం తీసిపోని ప్రేమశక్తి. ఇతరుల కోసం మనలను త్యాగం చేసుకోవాలనే భావన, మనకై యితరులు త్యాగం చెయ్యాలనే భావన కూడా ఉన్నాయి. కానీ నిజానికిది ఎలా పనిచేయాలో పరిశీలించినపుడు మనం నిజాన్ని దాచాలని ప్రలోభ పడకూడదు, అలా అని విరుద్ధమయిన వాటి శక్తిని విస్మరించ కూడదు. సహజీవనంలో పరస్పర సహాయమే కాక, రక్షణ, కలహాలు, జీవన పోరాటంలో మనలను దాడుల నుండి, వైషమ్యాల నుండి బలపరచుకోవటం జరగాలి. యుద్ధానికి, అహంకారానికి, జీవితాన్ని ఎదుర్కొనే ఆత్మ సమర్థతకు సహవాసం ఒక సేవిక. ప్రేమ నిరవధికంగా మృత్యువుయొక్క శక్తి. ముఖ్యంగా మంచి పట్ల, భగవంతునపై ప్రేమ — మానవ అహంకారం దృష్టిలో ఎక్కువ యుద్ధాలకి, మారణహోమాలకి, విధ్వంసాలకి కారణమయ్యింది. ఆతడి త్యాగం మహత్తరము, ఉదాత్తమయినది. కానీ దాని సర్వోన్నత స్థాయిలో అది జీవన ధర్మానికి మరణం తెలిపిన సమ్మతి. అది బలి కోరుకొనే ఒక శక్తిపీఠంపై నివేదనగా మారుతుంది. తల్లి పక్షి తన పిల్ల పక్షిని రక్షించుకోవటానికి జంతువుకు ఎర అయినట్లుగా, దేశ స్వాతంత్ర్యం కోసం దేశభక్తుడు ప్రాణాలర్పించినట్లుగా మతం కోసం, ఒక ఆదర్శం కోసం ప్రాణాలర్పించే వీరుడు క్రింది స్థాయిలోను, జంతువులలోను, అత్యున్నత స్థాయిలోను త్యాగానికి ఉన్నతోన్నతమయిన ఉదాహరణలు వారు, సాక్షీభూతమయినదానికి అది నిదర్శనం.
CWSA 19:44

మనుగడ ముఖంలోకి సూటిగా చూడు

పరిష్కారం ఏదైప్పటికీ, ఒక సరియైన పరిష్కారానికి రావాలని అనుకున్నప్పుడు మనం జీవితాన్ని సూటిగా చూడటం నేర్చుకోవాలి. జీవితాన్ని సూటిగా చూడటమంటే భగవంతుడి ముఖంలోకి సూటిగా చూడటమే. ఎందుకంటే ఆ రెంటినీ విడదీయలేం. అదే కాదు, ప్రపంచ-మనుగడ ధర్మాల బాధ్యతను, వాటిని సృష్టించిన ఆతనినుండి బదలాయించలేం, లేక, యే తత్ తో రూపొందాయో దాని నుండి బదలాయించలేం.

కానీ యిక్కడ కూడా మనం సరపెట్టుకోవటానికీ, సందిగ్ధతతోనే ఉండడానికీ ప్రయ త్నిస్తున్నాం. మన నైతికభావాల ననుసరించి ఒక ప్రేమమయుడూ, కరుణామూర్తి, మంచివాడు, న్యాయస్వరూపుడు, సుగుణాత్ముడు, ధర్మాత్ముడుగా భగవంతుణ్ణి చిత్రించి, మిగిలినవన్నీ ఆయన కాదు, ఆయనకు చెందినవి కాదు. అవన్నీ కొన్ని అసురశక్తుల దుష్ట సంకల్పాల వలన లేదా అహ్రిమాన్ అంధకార శక్తులు కృపామూర్తి అయిన అర్ మజ్దను సమతుల్యం చేయటం వలన లేదా స్వార్థపూరితము, పాపభూయి ష్టము అయిన మనిషి సహజంగా భగవంతుడు పరిపూర్ణంగా చేసినదానిని పాడుచేసి ఉండటం వలన అంటున్నాం. మనిషి జంతుప్రపంచంలో మరణం, నశించిపోవటం అనే న్యాయాలను సృజించినట్లుగా లేదా ఏ మహత్తర కార్యం ద్వారా ప్రకృతి సృష్టించి పోషిస్తుందో అలానే తన అభేద్యమయిన కర్మచే నరికి దానిని నాశనం చేస్తుంది. కొన్ని మతాలు మాత్రమే నిర్మొహమాటంగా హిందూమతంలా చెప్ప గలిగాయి "ఈ విశ్వశక్తి ఒకే దైవం, ఒకే త్రైకం, అని విశ్వంలో నడయాడే ఆ శక్తి రూపాన్ని కేవలం వరదాయిని అయిన దుర్గామాతగానే కాక భయంకరమైన రుధిర తాండవం చేసే కాళిగానూ దర్శించాయి. ఈమె కూడ జగజ్జననియే ఈమె కూడా దైవమే. ఆరాధించగల శక్తి నీకు ఉంటే ఆరాధించు." ఇంత నిస్సంకోచమయిన నిజాయతీ, మహత్తరమైన ధైర్యంగల మతం. ఒక గంభీరమయిన విస్తృతమయిన ఏ యితర మతం సరితూగలేని ఆధ్యాత్మికతను సృజించటంలో విజయవంతమయిం ది. ఎందుకంటే నిజమైన ఆధ్యాత్మికతకు ఆధారం సత్యమే, ధైర్యమే దాని అత్మ. తస్సైవ సత్యం ఆయతనం.

CWSA 19: 44-45 *అనువాదం: డా. సరోజా ప్రసాద్ (9704198298)*

మనం గుర్తించాలి కురుక్షేత్రాన్ని, తప్పనిసరిగా

ఇది అంతా చెప్పాలని కాదు కాని: ఘర్షణ, విధ్వంసం — అస్తిత్వానికి మొదలు, చివర; సామరస్యం, యుద్ధం కంటే గొప్పదేమీ కాదు; దైవాన్ని ఎక్కువగా ప్రేమించు, మృత్యువు కంటె; భౌతికశక్తి ఆత్మశక్తిచే తొలగింపబడాలి. అలాగే, యుద్ధం శాంతిచేత, ఘర్షణ ఐక్యతచేత, కబళించుట ప్రేమచేత, అహంకారం విశ్వీకరణచేత, మృత్యువు అమరజీవనంచేత తొలగింపబడాలి. దైవం — ధ్వంసం చేసేవాడు, స్నేహితుడు కూడ. జగతి సంబంధ త్రైకమే గాక తదతీతుడు, భయంకర కాళి, ప్రేమించే తల్లి

కూడ; కురుక్షేత్రానికి ప్రభువు, దివ్య స్నేహితుడు, రథసారధి, జీవుల నాకర్షించేవాడు, అవతార కృష్ణుడు కూడ. ఘర్షణ, కొట్లాట, గందరగోళాల గుండా, అతడు మనల్ని ఎటు నడిపించినా; అది ఎక్కడికి ఎటు, ఎటువంటి షరతులతో కూడినదైనా; గమ్యం ఏది, ఎటువంటి భావాతీత స్థితికి చెందినదైనా, దానిని మనం కనుక్కోవాలి. ఆలా కనుక్కోవాలంటే, ప్రపంచస్థితి, ప్రస్తుతం, ఎలా ఉందో చూడాలి,. అతని చర్యల విలువ సరిగా అంచనా వేయాలి; అటు తర్వాత వాటి గమ్యం, మార్గం, వాటికవె మనకు తెలుపుకొంటాయి. మనం కురుక్షేత్రాన్ని గుర్తించాలి, తప్పనిసరిగా. అమర జీవితాన్కి మార్గం కనుగొనే ముందు, జీవన్మరణాల సూత్రానికి ఒడంబడాలి; కాలం, మరణాల ప్రభువు దర్శనాన్ని మనం — అర్జునుని కంటె తక్కువ భయంతో చూడాలి; విశ్వాన్ని ధ్వంసం చేస్తున్నవానిని వ్యతిరేకించడం లేక అసహ్యించుకోడం, మాను కోవాలి.

CWSA 19:46

మనిషి — జీవన సమరం

మనిషి తన నైజంలో, ఎక్కువ బలవత్తరమైనన గుణానికి అనుగుణంగా తన జీవన పోరాటాన్ని సాగిస్తాడు. సాంఖ్యశాస్త్రం, గీతలో చెప్పిన విధంగా, ముఖ్యంగా మూడు గుణాలు, ప్రపంచ ఊర్జానికి ఉన్నాయి మానవ నైజంలో — అవి: 1. సత్వ గుణం 2) రజోగుణం 3) తమోగుణం. సత్వగుణంలో నిబ్బరం, విజ్ఞానం, సంతృప్తి, ప్రధానంగా ఉంటాయి రజోగుణంలో రాగం, పని, పోరాడే ఉద్వేగం ప్రధానంగా ఉంటాయి. తమోగుణంలో — అజ్ఞానం, జడత్వం ప్రధానంగా ఉంటాయి.

తమోగుణం బలవత్తరంగా ఉన్న మనిషి — సుడిగాలిలా తనపై దాడిచేసే శక్తులను పెద్దగా యెదుర్కోడు. పాలింపబడ్తాడు, బాధింపబడ్తాడు, వాటిచే; ఏదోలా నెట్టుకొస్తాడు, కాలాన్ని. ఒక వ్యవస్థీకృత పని లేదా ఆలోచనను ఆశ్రయించి, తనకు తాను రక్షణ పొందుతాడు, కాలం వెళ్ళబుచ్చుతుంటాడు, ఏదో విధంగా బతికితే చాలు అనుకుంటాడు, ఎక్కువగా ప్రయత్నించి విజయం సాధించాల్సిన అవసరం నుండి, ఆదర్శం నుండి తప్పుకుని, తనని తాను క్షమించుకుంటాడు, ఇతరులచే క్షమింప బడ్తాడు, లేదా మినహాయింపు పొందుతాడు.

బలవత్తరమైన రజోగుణం గల మనిషి — దాడిచేసే ప్రపంచ శక్తుల పైకి —

ఉరుకుతాడు, తన అహంకార తృప్తి కొరకు; యుద్ధం, చంపడం, జయించడం, ఆధిపత్యం వహించడంలో సంతోషం పొందుతాడు. తనలో ఉన్న కొద్దిపాటి సత్వగుణ సాయంతో — తన అంతరంగంపై ఆధిపత్యం వహించడానికి అంతరంగ శక్తి, ఆనందాలపై పట్టు సాధించడానికి ఈ యుద్ధాన్నే ఉపయోగిస్తాడు. జీవన సమరమే అతని ఆనందం, రాగం, దోహదపడ్తాయి— అతనిలో స్వయం వృద్ధికి. బలవత్తరమైన సత్వగుణం గల మనిషి ఘర్షణ, అల్లకల్లోలాల నడుమ కూడ అన్వేషిస్తాడు సరైన దానిని, న్యాయాన్ని, నిబ్బరాన్ని, శాంతిసామరస్యాలను, కేవలం తన కొరకే గాక, ఇతరులకు అందజేయడానికి కూడా. అంతరంగంలో తాను వేరుపడి ఉంటాడు. బాహ్యంలో వ్యతిరేకిస్తాడు ప్రపంచ శక్తుల మధ్య ఘర్షణ, యుద్ధాన్ని. వాని సత్వబుద్ధి రాజసిక ఉద్వేగానికి లోనైతే, అది అన్వేషిస్తుంది శాంతి, సామరస్యాల విజయాన్ని భేదం, యుద్ధం, సంఘర్షణ సిద్దాంతాలపై విజయాన్ని. వీటిపై సమతూకం సాధించే ప్రయత్నాలే — మానవబుద్ధి అవలంబించే, అన్ని దృక్పథాలు.

CWSA 19:53

యోధుడు — లేదా క్షత్రియ వర్గం

అందుచే గీత బోధింపబడింది — ఈ క్రిందివారి కొరకు — 1) పోరాడేవానికి కర్మిష్టికి, 2) యుద్ధం చేయుట, రక్షించుటే జీవిత ధ్యేయంగా గల క్రియాశీలుని కొరకు 3) హింసాయుత, బలమైనవారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్తూ, తమని తాము రక్షించుకునే విధినుండి మినహాయింపు పొందిన – బడుగు, బలహీన వర్గాల రక్షణ కోసం, యుద్ధం ధ్యేయంగా గల ప్రభుత్వం కొరకు. 4) ప్రపంచంలో న్యాయాన్ని, ధర్మాన్ని పాలించుటే తమ విధిగా గల ప్రభుత్వం కొరకు. ఈ విధమైన, సాంఘిక, ఆచరణాత్మక, నైతిక, వీరోచిత భావాలు — భారతీయ క్షత్రియుడంటే ఉండే అవగాహనలో ప్రవేశించి ఉంటాయి. అతని నైజమే రాజులా పాలించుట, యోధునిలా యుద్ధం చేయుట, గీతలో సాధారణ, మరియు విశ్వజనీన భావాలు మనకు ముఖ్యమైనప్పటికీ, వాటిపై భారతీయ సాంఘిక వ్యవస్థ, నాగరికతల ప్రత్యేక ప్రభావాన్ని త్రోసిపుచ్చలేము — ఎందుకంటే, వాటినుండే ఇవి ఆవిర్భవించాయి. కాని ఆధునిక బుద్ధికి — ఆలోచనాపరుడు, క్రియాశీలి, యోధుడు, నిర్మాత అందరూ — ఒక్క మనిషిలోనే ఉంటాడు — అతని వ్యక్తిగత నైజము, స్వభావంతో నిమిత్తం

లేకుండా. పురాతన భారతీయ నాగరికతలో, వ్యక్తి నైజం సంస్కారం, స్వభావాలకు ప్రాధాన్యత నిచ్చి సంఘంలో అతని నైతికత, వృత్తి, ఆధారంగా అతని స్థానాన్ని నిర్ణయించేవారు మనిషిని కేవలం ఒక సంఘజీవిగా, అతని సంపూర్ణ సాంఘిక అస్తిత్వమే ఒక ఉన్నత ఆదర్శంగా భావించేవారు కాదు; అభివృద్ధి చెందుతున్న ఒక ఆధ్యాత్మికసత్తాగా మనిషిని పరిగణించేవారు. అతని సంఘజీవనం, స్వభావం, నైతిక విలువలు, వృత్తి అతని ఆధ్యాత్మిక ఎదుగుదలకు సాధనాలు దశలుగా భావించేవారు. ఆలోచన, విజ్ఞానం; యుద్ధం, ప్రభుత్వం; ఉత్పత్తి, పంపకం; శ్రమ, సేవ; వీటిని జాగ్రత్తగా వర్గీకరింపబడ్డ సంఘువృత్తులుగా భావించేవారు. ప్రతి పనిని, స్వభావరీత్యా, తగినవారికే అప్పగించేవారు. ప్రతివారు వ్యక్తిగతంగా, ఆధ్యాత్మికంగా, బాగా ఎదిగి — పరిపక్వం చెందేందుకు వారి వృత్తివ్యాపారాలనే తగిన సాధనాలుగా పరిగణించే వారు.

CWSA 19:49 *అనువాదం: యస్. వై. సోమయాజులు (6281730330)*

ఒక సాధారణ జీవనసూత్రం

ఏదేమైనప్పటికీ జీవన సాధారణ సూత్ర ఒక ప్రత్యేక బాహ్య అభివ్యక్తికి సంబంధించిన భౌతిక వాస్తవం యుద్ధం. మానవ పరిపూర్ణత సంపూర్ణతకు ఆవశ్యకమైన ఒక సాధారణ శీలపు బాహ్య అభివ్యక్తి, నమూనా మాత్రమే క్షత్రియుడు. సమస్త జీవనమూ అంటే మన ఆంతర, బాహ్య జీవితాలు రెండూను అని అర్థం. క్రియాశక్తులు ఎదురుపడి, కుస్తీ పట్టే విధానంకల ఒక ప్రపంచంలో, యింకా సరిగ్గా గ్రహించబడని, ఏకత్వపు అంతర్నిహిత శక్తిపై ఆధారపడిన ఒక పరిపూర్ణ సామరస్యతను ఆశిస్తూ, ఒక పురోగమనాత్మక సామరస్యీకరణను ప్రకటించగల, ఒక నిరంతర పరివర్తన చెందుతూ సర్దుబాటు జరిగే వైపు పరస్పర విధ్వంసం ద్వారా పురోగమించే, ప్రపంచంలో సమస్త జీవనానికి — బాహ్య, అంతర జీవితాలు రెండింటికి — సంబంధించిన, సమరం, సంఘర్షణలను యుద్ధం, నమూనీకరించి భౌతికంగా రూపం యిచ్చి చూపుతుంది. మనిషిలోని పోరాటపటిమకు, క్షత్రియుడు ఒక నమూనా, దేహరూపం. అతను జీవితంలో యీ సూత్రాన్ని అంగీకరించి, దేహాలను, రూపాలను నాశనం చేయడానికి వెనుకాడకుండా ఆధిపత్యం వైపు ఒక యోధునిలా పెనగులాడుతూ దానిని యెదుర్కొంటాడు. దేని వైపు సంఘర్షణ మొగ్గు చూపుతున్నదో ఆ సామరస్యతను ఆధారంగా చేసుకొన్న,

సత్యం, ధర్మం, న్యాయాల యేదో సూత్రాన్ని నిజం చేయడాన్ని లక్ష్యంగా చేసు కొంటూ దీనంతటిలో నుండి అతడు ముందుకు పోతాడు. ప్రపంచ ఊర్జపు యీ పార్శ్వాన్ని, యుద్ధ భౌతిక వాస్తవికతను గీత అంగీకరిస్తుంది. అది కర్మ చేయు, పెనగులాడేవాడు, పోరాడేవాడు అయిన క్షత్రియుని తనకు తానుగా ఉద్దేశించుకొని చెప్తుంది. ఆంతరంలో శాంతి, బయట అపకారం చేయకుండా వుండడమనే అంత రాత్మ అత్యున్నత ఆకాంక్షకు బాగా విరుద్ధమైనది యుద్ధం. అంతరాత్మ, అత్యున్నత ఆదర్శమైన ప్రశాంత ఆధిపత్యత, ఆత్మ-స్వాధీనతలకు చాలా విరుద్ధంగా కన్పిస్తుంది యుద్ధం. పెనగులాడేవాని, పోరాడేవాని, ఆవశ్యక సంఘర్షణ, కర్మల సంక్షోభం. వైరుధ్యత నుండి పరిష్కారం కోసం, ఎచట వాటి షరతులు కలుసుకొంటాయో, సామరస్యతకు, అతీతంగా పోవడానికి ప్రప్రథమ ఆవశ్యక ఆధారం లభిస్తుందో ఆ సమతుల్యతా స్థితికై కాంక్షిస్తుంది యుద్ధం.

CWSA 19:52

శక్తుల సంఘర్షణ

పదార్థ విశ్వంలో పరమాత్మకు సంబంధించిన యీ ప్రపంచం, యీ అభివ్యక్తి ఆంతరిక అభివృద్ధి ఒక ఆవృత్తి మాత్రమే గాక ఒక క్షేత్రం కూడా. ఆ క్షేత్రంలో, పర్యావరణం లాగా అభివృద్ధికి ఒక అవకాశంగా జీవన బాహ్య పరిస్థితులను అంగీకరించాలి. ఇదొక పరస్పర, సహాయ, సంఘర్షణల ప్రపంచం. అది మనకు సమ్మతించి యిచ్చేవి ఒక సంక్షోభరహితమైన, తేలికగా లభించే సంతసాలలో ప్రశాంతంగా తేలిపోయేటట్లు చేసేవి కావు. కాని ప్రతి అడుగును, వ్యతిరేక శక్తుల సంఘర్షణలో నుండి ఒక వీరోచిత కృషి చేసి స్వాధీనం చేసకోవలసి ఉంటుంది. ఆంతరిక, బాహ్య సంఘర్షణను, అత్యంత భౌతిక ఘర్షణ అయినటువంటి యుద్ధానికి సంబంధించినదానిని కూడా స్వీకరించేవారు క్షత్రియులు, బలశాలురు. యుద్ధం, బలం, ఉదాత్త శీలం, ధైర్యం వాళ్ళ స్వభావం. శిష్టరక్షణ యుద్ధ పర్యవసాన అంచనాను, వెనుకాడకుండా అంగీకరించడం వారి సుగుణం, వారి విధ్యుక్త ధర్మం. ఎందుకనంటే, మంచిచెడులకు మధ్య న్యాయాన్యాయాల మధ్య, రక్షించే శక్తికి, హింసించి, అణగద్రొక్కే శక్తికి మధ్య నిరంతర ఘర్షణ కొనసాగుతుంటుంది. భౌతిక సంఘర్షణను పరిష్కరించే స్థాయికి కొనసాగుతుంటుంది. భౌతిక సంఘర్షణను పరిష్కరించే స్థాయికి దీనిని

తీసుకొచ్చినపుడు, ధర్మాన్ని నిలబెట్టే విజేత, తాను చేయవలసిన హింసాపూరిత కార్యభయంకర స్వభావానికి చలించకూడదు, వణికిపోకూడదు. అతడు తన అనుచరులను, లేక తోటి యోధులను విడువగూడదు, తన కార్యాన్ని శిష్టరక్షణ ధర్మాన్ని, న్యాయాన్ని ధూళిదూసరితమై నశించేటట్లు అణగ్రదొక్కేవాని రక్త-మరక లంటిన పాదాలచే బురదలో కూరుకుపోయేటట్లు చేయకూడదు, ఎందుచేతనంటే, జరిగి తీరవలసి వున్న విధ్వంసపు అతి విస్తృతికి సంబంధించిన భౌతిక మహాభీతి హింసాపూరిత కర్కశత్వంపై ఒక బలహీనుని జాతి కారణంగా ఆలా జరుగకూడదు. అతని సౌశీల్యం, విధ్యుక్తధర్మం యుద్ధం చేయడంలో వుంది గాని, యుద్ధం నుండి విరమించుకోవడంలో లేదు. ఇచట నరమేధం పాపం కాదు, చంపకపోవడం పాపం.

CWSA 19:64

రుద్రునికి ఋణం

మనిషి హృదయానికి, శాంతికై అర్హత పొందేంతవరకు యధార్థమైన శాంతి లభించదు. రుద్రుని ఋణం తీర్చేంతవరకు విష్ణుధర్మం నిలద్రొక్కుకోదు. అప్పుడు, యింకా పరిణమించ నటువంటి మానవజాతికి ప్రేమ, ఏకత్వాలను బోధించడానికి ప్రక్కకు జరగాలా? ప్రేమ, ఏకత్వాలను బోధించే గురువులు తప్పనిసరిగా వుండాలి. ఎందుకనంటే ఆ పద్ధతిలోనే చరమ ముక్తి సంప్రాప్తిస్తుంది. కాని మనిషిలో కాలపురుషుడు సంసిద్ధమయ్యేంత వరకు, ఆంతరికమూ, చరమమూ అయినది, బాహ్యమూ, తక్షణ సత్యతా ఆయినదానిపై పెత్తనం చేయలేదు. క్రీస్తు, బుద్ధుడు వచ్చి వెళ్ళారు. కాని తన గుప్పెట్లో ప్రపంచాన్ని పట్టి వుంచుకొన్నవాడు రుద్రుడు. అహంకారిక శక్తిచే లాభపడే, వారి సేవకులచే బాధించబడే, అణగ్రదొక్కబడే మానవజాతి, తన ప్రచండ పురోగమన కృషి, మధ్యకాలంలో సంఘర్షణలో యోధునిగా నిలబడే వాని కరవాలానికై ప్రవక్త ప్రవచనానికై ఆక్రందిస్తుంది.

అతనికి నిర్దేశించబడిన అత్యున్నత మార్గము, అహంకారము లేకుండా భగవత్సంకల్పాన్ని, దేని నతడు ఆదేశించబడినదానిగా చూచాడో, దానికి మానవ సందర్భంగా, పనిముట్టుగా తయారై, తనలోని అధిష్ఠాన దైవత నిత్యస్మరణ బలమిచ్చుచుండగా, 'మా మనుస్మరణ్', తన ప్రకృతి ప్రభువుచే నిర్దేశించబడిన యే మార్గాలలో నైనా నెరవేర్చాలి. 'నిమిత్త మాత్రామ్ భవ సవ్యసాచిన్'. అతనికి వ్యక్తిగత ద్వేషం,

కోపం, శత్రుత్వం, అహంకారిక వాంఛ, ఆవేశా లుండవు. సంఘర్షణ వైపు, లేక ప్రచండ అసురినిలా హింస, విధ్వంసాలపై తృష్ణ వుండవు. కాని అతడు తన పని తాను లోకసంగ్రహార్థం చేస్తాడు. కర్మ వెనుక దేని వైపుకు ఆ కర్మ దారితీస్తుందో దానిని గమనిస్తాడు, దేని కోసం అతను యుద్ధం చేస్తున్నాడో దానిని చూస్తాడు. ఎందుకనంటే కాలపురుషుడైన భగవంతుడు విధ్వంసం కోసమే ధ్వంసం చేయడు. కాని పునరావృత ప్రక్రియలో ఒక మహనీయ పరిపాలన, పురోగమించే అభివ్యక్తికై మార్గాన్ని చక్కజేయడానికి 'రాజ్యం సమృద్ధమ్' కై అలా చేస్తాడు. దేనిని పైపైన మాత్రమే పనిచేసే మనస్సు చూడలేదో, సంఘర్షణకు సంబంధించిన గొప్పదనాన్ని విజయ వైభవంలో గల — అవసరమైతే, ఓటమిగా ముసుగు ధరించి వచ్చే విజయ వైభవంలో గల గొప్పదనాన్ని చూస్తాడు. తమ సమృద్ధ రాజ్యంలో భోగించడానికి మనిషిని కూడా నడుపుతాడు. విధ్వంసకుని మోము చూచి భీతిచెందక, దానిలో నశించిపోయే యీ దేహా లన్నింటిలో, నశించకుండా వుండే శాశ్వత పరమాత్మను చూస్తాడు, ఆ మోము వెనుక రథసారధి, మనిషిని నడిపే నాయకుని, సకల జీవుల సఖుని, సుహృదమ్ 'సర్వభూతానమ్' దర్శిస్తాడు. ఒకసారి యీ విశ్వరూపమును చూచి, అంగీకరించినట్లైతే, పునః పునః ఆశ్వాస మిచ్చు సత్యమునకు తక్కిన అధ్యాయమంతా మలచబడుతుంది. చివర్లో అది శాశ్వతుని అత్యంత సన్నిహితమైన మోమును, దేహాన్ని ఆవిష్కరిస్తుంది.

CWSA 19:386-87

విశ్వజనీన పరమేచ్ఛ, నిరాటంక ప్రవాహ మార్గం

తన స్వీకీయ స్వభావం చేత, తనలోనే వున్న శక్తి చేత 'స్వభావజేన కర్మాణి', శస్త్రాస్త్రాలతో పోరాడే యోధునిలా, లేక ఒక నాయకునిగా, మార్గదర్శిగా, లేక మనుషుల్ని ఉత్తేజపరచేవానిగా, ముందు నిలిచిన, తప్పక నిలువవలసి వచ్చినవాడు, వినాశనానికి, సర్వ విధ్వంసక కాలపురుషుని తన కనుల ముందు ఉద్భవించి, విజృంభించి మహోపద్రవానికి పూనుకొన్న విరాట్పురుషుని చూచినపుడు, మనుషులలో శ్రేష్ఠుడు, దివ్యకర్మి, విశ్వజనీన పరమేచ్ఛకు తెరువబడిన ప్రవాహమార్గంలా తయారైన వాడు, యేం చేయవలసి వుంది? పాల్గొనకుండా వుండాలా, మౌనం వహించి కూర్చోవాలా?, జోక్యం చేసుకోకుండా అభ్యంతరం తెలుపాలా? కాని పాల్గొనకుండా వుంటే

ప్రయోజనం లేదు, సర్వ విధ్వంసక పరమేచ్ఛ సాఫల్యత ఆగిపోదు. తద్వారా యేర్పడే శూన్యతవల్ల అయోమయ స్థితి మరింత పెరుగుతుంది. నీవు లేకపోయినా నా ధ్వంసేచ్ఛ నెరవేరి తీరుతుంది. 'ఋతే అపిత్వమ్' అని ఆ ఆధిదైవతం ప్రకటిస్తాడు. అర్జునుడు పాల్గొనకపోయినా, కురుక్షేత్ర యుద్ధం జరుగకపోయినా, ఆ యెగవేత, అనివార్యమైన అస్తవ్యవస్తతను, అశాంతిని జరుగబోయే సర్వనాశనాన్ని, యింకా పొడిగిస్తుంది. ఇవి యాదృచ్ఛికంగా జరిగేవి కావు. కాని విత్తబడిన అనివార్య బీజం. దాని పంటను తప్పక పొందవలసిందే. గాలిని విత్తినవాడు, సుడిగాలిని పొంది తీరుతాడు.

CWSA 19:386

ఆర్య క్షత్రియ ధర్మం

ఆర్య క్షత్రియధర్మం యిది: "భగవంతుని తెలుసుకో, నిన్ను నీవు తెలుసుకో, మనిషికి సాయపడు. శిష్టులను రక్షించు, ప్రపంచంలో భయం, లేక బలహీనత లేక పారపడకుండా, యుద్ధకర్మను చెయ్యి. నీవు శాశ్వత, అవినాశి ఆత్మవు, అమృతత్వం వైపు అది ఆరోహించే మార్గంలో నీ అంతరాత్మ యిచట వుంది. జీవన్మరణాలు దాన్నేం చేయలేవు, విషాదం, గాయాలు, బాధపడడం అనేవి పట్టించుకో వలసిన విషయాలు గాదు. ఎందుకనంటే వీటిని నీవు జయించి అధిగమించాలి. నీ స్వీయానందం, లాభం, ప్రయోజనాల వంక చూడకు. ఊర్ధ్వం వైపు, చుట్టుప్రక్కల చూడు. నీవు యెగబ్రాకుతూ చేరుకోవలసిన ప్రకాశమయ శిఖరా లున్నాయి ఊర్ధ్వంలో. దేనియందు మంచి, చెడు, పురోగమనం, ఒక కఠినమైన సంఘర్షణలో చిక్కుకుపోయి యుద్ధం, పరీక్షల క్షేత్రంగా వున్న ప్రపంచాన్ని చూడు. వారి బలశాలిగా, వారి వీరుడిగా సహాయం కోసం మనుషులు పిలుస్తున్నారు నిన్ను, సాయం చెయ్యి, అందుకు యుద్ధం చెయ్యి. విధ్వంసం వల్ల ప్రపంచం ముందడుగు వేస్తుంది అన్నప్పుడు ధ్వంసం చెయ్యి. కాని నీవు దేనిని ధ్వంసం చేస్తున్నావో దానిని ద్వేషించకు, నశించే వారందరి గురించి దుఃఖించకు. ప్రతిచోటా వున్న ఆత్మను తెలుసుకో, అన్ని అమృతాంతరాత్మలే అనీ, దేహం మట్టి అనీ తెలుసుకో. స్థిరము, బలీయము, సమము అయిన ఆత్మతో నీ కార్యాన్ని నిర్వర్తించు. పోరాడు, వీరమరణం పొందు లేక ప్రబలంగా విజయాన్ని సాధించు. ఎందుకనంటే, భగవంతుడు, నీ స్వభావం,

నీవు నిర్వహించవలసిన, నీ కివ్వబడిన కార్యం యిది."

CWSA 19:66-67 *అనువాదం: కె. వి. రావు (9849929254)*

ఆంతరిక, బాహ్య సంఘర్షణ

ఆంతరిక సంఘర్షణ, బాహ్య యుద్ధము అనే ఏ రెండు దృక్పథాలకు ప్రపంచము రంగస్థలంగా వున్నదో ఆ సంఘర్షణకు గీత ప్రాముఖ్యత నిస్తుంది. అంతర సంఘర్షణలో శత్రువులు వ్యక్తి లోపల వుంటారు. కామనను, అజ్ఞానమును, అహంకారమును వధించడమే ఇచ్చటి విజయము. కానీ మానవ సమష్టిలో ధర్మాధర్మ శక్తుల మధ్యన చెలరేగే బాహ్యసంఘర్షణ ఒకటి వుంటుంది. ధర్మము దైవము చేత, వ్యక్తిలోని దైవీ ప్రకృతి చేత, మావనజీవితంలో వాటికి ప్రాతినిధ్యం వహించేవారి చేత, లేదా దాని ని వాస్తవీకకరించుకోవడానికి కృషిచేసేవారి చేత సమర్థించబడుతుంది. అధర్మము, ఆసురిక, రాక్షసిక ప్రకృతి చేత, ప్రబలమైన అహంకారం ఎవరి అధిపతిగా వుంటుందో వారి చేత, దానికి ప్రాతినిధ్యం వహిస్తూ, దానిని తృప్తిపరచాలని ఎవరు కృషి చేసా ్రో వారి చేత బలపరచ బడుతుంది. ఇది దైవాసుర సంగ్రామము, పురాతన భార తీయ సాహిత్యమంతా యీ సంకేతంతో నిండి వుంది. దీనిలో కృష్ణుడు ఎక్కువగా సూత్రధారుడుగా చిత్రీకరించబడ్డాడు; ధర్మసామ్రాజ్య స్థాపనకై పోరాడే పాండవులు దేవతల పుత్రులు, మానవరూపంలో వున్న వారి శక్తులు. పాండువుల శత్రువులు రాక్షస శక్తుల అవతారాలు, అసురులు. అవతారమూర్తి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, ఈ బాహ్య సంఘర్షణకు సహాయం చేయటానికి వస్తాడు. అసురుల పాలనను, చెడు చేసేవారిని నాశనము చేసి, వారు ప్రాతినిధ్యం వహించే శక్తిని వారిలో తగ్గిం

> భగవంతుడు ప్రపంచమును సమరరంగముగా చేసి, దానిని యోధుల కాలితొక్కిడితో, ఒక మహామల్లయుద్ధ సంఘర్షణ ఆక్రందనలతో నింపి వేసాడు. దాని కొరకు ఆయన నిశ్చయించిన ధరను చెల్లించకుండా నీవు ఆయన శాంతిని సంగ్రహించగలవా?
>
> *CWSA 13:208*

చి, అణచివేయబడిన ధర్మముయొక్క ఆదర్శాలను పునరుద్ధరిస్తాడు. అతడు వైయక్తిక మానవ అంతరాత్మలో స్వర్గరాజ్యమును నిర్మించుటకే కాక పృథ్వి మీద సమష్టికి దగ్గరగా స్వర్గరాజ్యమును తీసుకురావటానికి వస్తాడు.

CWSA 19:175

యుద్ధాంతము

యుద్ధము మనస్తత్వపరంగా అసాధ్యం కానంతవరకు అది నిలిచి వుంటుంది. ఒకవేళ కొంతకాలము బహిష్కరించబడినా, పునరాగమిస్తుంది. యుద్ధం మాత్రమే యుద్ధమును అంతం చేస్తుందని ఆశించారు. వ్యయము, భీతి, సంహారము, ప్రశాంత జీవనంలో ఆందోళన, చేరిన లేక చేరబోయేదాని సమస్త గందరగోళ క్రూర ఉన్మాదము — ఇదంతా ఎటువంటి గొప్ప ప్రమాణాలకు చేరింది, లేదా చేరుతుంది అంటే మావవజాతి దీని వెనుక నున్న తన విసుగు, అసహనాలతో వికృతరూపానికి లోనవుతుంది. కానీ అవమానము, విసుగు, భీతి, దయలు, జీవితాన్ని, శక్తిని వృథా చేసే ఆచరణాత్మక యథార్థం వలన హేతువుకు తెరుచుకోవటముతో సహా ఆపద, వైపరీత్యములు కూడా శాశ్వత కారకాలు కాదు. అంశము కొత్తగా వున్నంతవరకు మాత్రమే అవి నిలుస్తాయి. పిమ్మట దాని గురించిన మరుపు వుంటుంది; మానవప్రకృతి తన పూర్వస్థితిని పొంది క్షణికంగా అధిగమించబడిన ప్రచోదనలను తిరిగి పొందుతుంది. ఒక దీర్ఘ, శాంతి, ప్రశాంతతకు చెందిన ఒక నిర్దిష్ట వ్యవస్థ కూడ ఊహ్యమైన ఫలితం కావచ్చు, కానీ మానవహృదయం తానున్న స్థితిలోనే నిలిచి వున్నంతవరకూ శాంతి ఒక ముగింపుకు వస్తుంది, వ్యక్తి తీవ్రోద్రేకాల ఒత్తిడికి ఛిన్నాభిన్న మవుతుంది. యుద్ధము ఎప్పటికీ ఒక జీవసంబంధ ఆవశ్యకత కానేరదు, పైగా అది మనస్తత్వ పరివర్తనకు చెందిన ఒక ఆవశ్యకత, మన లోపల వున్నది తనను తాను బాహ్యంలో అభివ్యక్తం చేసుకోవాలి. ఈ లోపుగా ప్రతి అసత్య సంభావ్యత, నిశ్చితమైన భవిష్య సూచన దేవుళ్ళ ఘటనాదుల చేత తక్షణమే తృప్తికరంగా సమాధాన మివ్వబడతాయి; ఆ విధంగా మాత్రమే మనము నిజమైన పరిహార స్ఫురణకు నిర్దేశించబడతాము. ఇది కేవలం మనిషి సర్వజనులతో ఒక మిత్రభావాన్ని మాత్రమే కాకుండా, ఏకతకు, సమానతకు చెందిన ఒక ప్రబలమైన జ్ఞానమును వృద్ధి చెందించుకున్నపుడు, — వారు కేవలం బలహీన బంధమైన సోదరులు మాత్రమే కాదు తనలోని భాగాలే



అన్న ఎరుకతో వున్నప్పుడు, — తన ప్రత్యేక వ్యక్తిగత, జనసామాన్య అహంకార-జ్ఞానంలో జీవించకుండా ఒక విస్తార విశ్వచైతన్యంలో నివసించినపుడు, యుద్ధంయొక్క సంవిధానం, ఏ ఆయుధాలతో యుద్ధం చేసినా తిరిగి వచ్చే అవకాశం లేకుండా అతడి జీవితం నుండి తొలగిపోతుంది. అంతవరకు అతడు భ్రమల చేత అయినా సరే ఆ అంతం వైపుగా సంఘర్షించ వలసిందే, ఇది ఒక శ్రేష్టమైన గుర్తు: ఎందుకంటే ఇది భ్రమ వెనుక నున్న సత్యము తాను వాస్తవికతగా అభివ్యక్తమయ్యే ఘడియ వైపుగా ఉపక్రమించడాన్ని చూపిస్తుంది.

CWSA 25:611 అనువాదం: సునీత శేఖర్ (9346236467)

జ్ఞానం వైపుగా నడుస్తున్న స్థితికి, యేకాంతం యెడల ప్రేమ అనేది ఒక చిహ్నం. సమూహంలో, సంగ్రామంలో, సంతలో వున్నప్పుడు గూడా యేకాంతత స్థిరంగా వున్నదనే అవగాహన మనకున్నప్పుడు మాత్రమే జ్ఞానం సాధించబడుతుంది.

CWSA 12:

యుద్ధములో

నా పతనము వలన నీకు కొంత లాభము చేకూరితే
తరచుగా, యుగాల నిదాన విస్తృత ఉపసంహరణలో
కాలమనే అపరిమిత సాగరంలో జీవితపు దీర్ఘ వారధి పైన
జనన, మరణ ఓటమిని నేను తరచుగా అంగీకరించాను.

నా అంతరాత్మ ప్రకాశిత మార్గమును వ్యతిరేకించే
ఈ ప్రపంచ అచేతనా శక్తికి నీవు హక్కు నిచ్చావు
ఆమె ప్రతి అడుగులో నిశీధి సుంకమును వసూలు చేస్తుంది.
విధి, ఆమె అనుచిత ప్రతివాది పాత్రను నిర్వహిస్తుంది.
నా మార్గము చుట్టు ఆసురిక శక్తుల వత్తిడి;

ఈ పృధ్వి వారిది, రోజులను వారు తమ మాన్యంగా నిలుపుకున్నారు,
పూర్తి గాయాలతో నేను వున్నాను, యుద్ధం దయ లేనిది;
ఇప్పటికీ ఇది నీ విజయ ఘడియ కాదా?
నీవు సంకల్పించినా! విధికి నీవు ఇంకా ఏమి ఋణపడి వున్నావు.
ఓ లోకాల పురాతన పురుషుడా నీకు తెలుసు, నీకు తెలుసు.

శ్రీఅరవిందులు — అనువాదం: సునీతశేఖర్ (9346235467)

అఖిల

అఖిల భారత పత్రిక
నవంబరు 2019




విషయసూచిక

సంపాదకీయం:

ఈ యోగంలో అత్యంత ప్రధాన ఆవిష్కరణ, చైత్యపురుష ఆవిష్కారం, దానితో తాదాత్మ్యత ననుభవించుట. కాని మనలోనే వున్న యీ ప్రత్యేక దివ్యాంశం యేమిటో మొదట మనం తెలుసుకోవాలి. మనిషిలో వున్న చైత్యపురుషుని, దాని ప్రత్యేక పాత్ర, అది చేసే పని, యోగంలో దాని ప్రాముఖ్యతలను అర్థం చేసుకొనడానికి యీ సంచిక ప్రత్యేకించబడింది

అనువాదం: కె.వి. రావు (9849929254)



ఈ దేహంగా కన్పించేదే సర్వస్వం కాదు;
ఆకారం మోసం, వ్యక్తి ఒక ముసుగు;
మనిషి లోలోతున దాగి అలౌకిక శక్తులు వసించగలవు.
సంవత్సరాల సాగరం ద్వారా ఆతని సున్నిత నావ మోసుకొనిపోవు
మారువేష అవినాశిని.
భగవదగ్నిశిఖయైన ఒక అధ్యాత్మ విడువక యుండు,
పరమాద్భుతపు ఒక జ్వాలామయాంశం,
స్వీయ సౌందర్య ఆనందాల రూపుదిద్దువాడు,
మన మర్త్య పేదరికమందున్న అమర్త్యుడు.

సావిత్రి, 23 — శ్రీఅరవిందులు

మన మర్త్య పేదరిక మందున్న అమర్త్యుడు

పరమాత్మ, ఆత్మ, జీవాత్మ

స్వభావరీత్యా ఆత్మ, విశ్వాతీతము లేక విశ్వగతమునై వున్నది. అది వ్యష్టిరూపంగా తయారై ఒక కేంద్రీయ పురుషుడైనపుడు, జీవాత్మ అనబడుతుంది. జీవాత్మ విశ్వ గతమైన దానితో తన యేకత్వాన్ననుభవిస్తూనే, అదే సమయంలో దైవం అంశలాగా తన కేంద్రీయ భిన్నత్వాన్ని గూడా అనుభూతి చెందుతూనే వుంటుంది.

*

ఆధ్యాత్మ, కేంద్రీయ పురుషుడు, చైత్యపురుషుడు

అధ్యాత్మ ఆత్మయే, బ్రహ్మమే, సారభూత దైవమే.తన శాశ్వత అంతర్నిహిత నానాత్వాన్ని దైవం అభివ్యక్తం చేసినపుడు, సారభూత ఆత్మ, ఇచటి తన మూర్తి త్వాలను ఐహిక జీవితాలను పరిణామానికి ఊర్ధ్వనుండి అధ్యక్షత వహిస్తూ, అభివ్యక్తికి జీవాత్మగా, కేంద్రీయ పురుషునిగా అవుతాడు. కాని స్వయంగా అది దైవం యొక్క సనాతనాంశం, ఐహిక అభివ్యక్తికి ముందే వుండి వున్నాడు. "పరాప్రకృతి ర్జీవభూతా"

ఈ నిమ్న అభివ్యక్తిలో అంటే అపరాప్రకృతిలో, యీ దైవ సనాతనాంశం అంతరాత్మగా, దైవ అగ్ని విస్ఫులింగంలా వ్యష్టి పరిణామానికి ఆధారంగా వుంటూ, మానసిక, ప్రాణిక, భౌతిక అస్తిత్వానికి ఆధారంగా వుంటూ కన్పిస్తాడు. ఒక మాహాగ్నిగా, చేతన యెదుగుదలతో పాటు పరిణమిస్తూ వుండే విస్ఫులింగం, లేక నిప్పురవ్వ చైత్యపురుషుడు. అందుచేత పరిణామానికి ముందే వున్న జీవాత్మలాగా కుండా, చైత్యపురుషుడు పరిణామం చెందుతుంటాడు.

CWSA 28: 55-56

కేంద్రీయ పురుషుడు, అంతరాత్మ, భిన్న మార్గాలలో దైవ అంశలే. ఒకే అస్తి త్వపు వాస్తవానికి రెండు పార్శ్వాలవి. కాని ఒకటి ప్రకృతికి పైన పరిణమించకుండా వుంటుంది, మరొకటి ప్రకృతిలో చైత్యపురుషుని పరిణమింపజేస్తూంటుంది.

*

జీవాత్మ

"కేంద్రీయపురుషుడు" అనే పదాన్ని మామూలుగా మన యోగంలో, మనలోని దైవాంశను దైవానికి సంబంధించిన భాగాన్ని తెలియజేయడానికి వాడుతున్నాం. ఇది మనలోని మిగతా భాగానికంతా ఆధారామౌతూ, మృత్యువు ద్వారా మరోజన్మకు పయనిస్తూ, వుంటుంది. ఈ కేంద్రీయపురుషునికి రెండు రూపాలున్నాయి. ఊర్ధ్వంలో అది జీవాత్మ, మన యాదార్థ అస్తిత్వం. ఉన్నత ఆత్మ- జ్ఞానం లభించినపుడు దీని యెరుక మనకు సిద్ధిస్తుంది. నిమ్నంలో మనస్సు, దేహం, ప్రాణం వెనుక నిలిచివుండే చైత్యపురుషుడు. జీవితంలో జరిగే అభివ్యక్తికి వెనుక దానికాధారంగా నిలిచి వుంటుంది.
CWSA 28: 60- 61

చైత్యపురుష

అంతరాత్మ, చైత్యపురుషుడు, వ్యావహారిక దృష్ట్యా ఒక్కటే. చైత్యపురుషుడు అభివృద్ధి చెందనటువంటి వాటి యందుసైతం, అంతరాత్మ అని పిలువబడే దైవ విస్ఫులింగం వుంటుంది. అంతరాత్మిక అస్తిత్వాన్ని సంస్కృతభాషలో హృదయం లోని పురుషుడు లేక చైత్యపురుషుడు అంటారు. (పరిణామంలో అభివృద్ధి చెందుతున్న అంతరాత్మయే చైత్యపురుషుడు)
CWSA 28:82

అంతరాత్మ

మనః ప్రాణ దేహాలకు ఆధారమౌతూ, పరిణమిస్తున్న వ్యష్టి అత్యంత లోతైన ఆధారపీఠంపై వున్న, దైవాంశ, అంతరాత్మ. మనః ప్రాణ దేహాలు ప్రకృతికి ఉపకరణా త్మక భాగాలు. వీటిద్వారా ప్రకృతి తన అసలైన అస్తిత్వపు దివ్యవెలుగు, అమృత త్వాల వైపు పదార్థ సంబంధ నిశ్చేతన నుండి యెదగాలని ప్రయత్నిస్తోంది. దాని ఉపకరణాల పరిమితులు, నిమ్నకదలికల అంగీకృతిని అంతరాత్మ ప్రకృతుల మధ్య ఒక రాజీని దానిపై విధిస్తాయి. ఆ పరస్పర ఆదాన ప్రదానంవల్ల ముందుకుపోవడానికి దానికి ఆధారాలు లభించినప్పటికీ, ముందుకు పోకుండా నడకను మందగింపజేస్తాయి. అవిద్యకు ఆవలగా వుండే ఉన్నత పరిణామానికి సర్వం సంసిద్ధమయ్యేంతవరకు

జీవితంనుండి, జీవితానికి, పయనిస్తూ, పరిణామంద్వారా అభివృద్ధి చెందుతూండే అంతరాత్మ రూపం లేక అంతరాత్మ మూర్తిత్వమే. చైత్యపురుషుడు.

CWSA 28: 110

ఆత్మ

ఆత్మ అంటే చైత్యపురుషుడు కాదు. ఆత్మ అంటే సమస్తమందు వున్న యేకైకం, స్థిరం, విశాలం, సదా శాంతం, ఎల్లవేళలా స్వేచ్ఛ కలిగి వుండేది. జీవితాన్ననుభవిస్తూ, పరిణమిస్తూండే మనఃప్రాణ దేహాలతో పాటు అభివృద్ధి చెందుతుండే మనలోని అంతరాత్మ చైత్యపురుషుడు. ప్రాణికం, దేహాలలాగా చైత్యపురుషుడు బాధపడదు, దానికి బాధ లేక వ్యథ, లేక నైరాశ్యం వుండవు. కాని వీటికి భిన్నమైన అంతరాత్మిక విషాదం దాని కుంటుంది. విషయాలు దైవానికి వ్యతిరేకంగా జరుగుతున్నప్పుడు, అస్పష్టత, అవరోధాలు బహుభారంగా తయారైనప్పుడు, మనస్సు, ప్రాణికం, భౌతికాలు యితర విషయాల వెంటపడినపుడు, పరంజ్యోతికి, కీడు, అనృతం, అంధకారం బహు బలీయంగా కన్పించినప్పుడు ఒక విధమైన, తపనకు సంబంధించిన మధురమైన బాధకు లోనవుతుంది. కాని వీటిని వుండగూడనివిగా సంవేదిస్తుంది. వాటి కోసం దాని అంతరాత్మిక తపన, మరో విధంగా వుండాలని సంవేదిస్తుంది. ఆ తపన తీవ్రతరమైనప్పుడు, విచారానికి సంబంధించిన యేదోగా అది అనుభూతి చెందుతుంది.

CWSA 28:108

చైత్యపురుషుడు, పిల్లలు

వారు జన్మించక ముందే, తల్లి గర్భంలో ప్రవేశించకముందే వారి రూపనిర్మాణం చైత్యపురుషుని పర్యవేక్షణలో జరిగిన వాళ్ళున్నారు. జన్మించి మొట్టమొదటి రోదన వెలువడిన క్షణంలోనే, వారితో వారి చైత్యపురుషునికి సంబంధం యేర్పడిన బిడ్డలు వున్నారు. పుట్టిన తర్వాత, కొద్ది గంటలకు లేదా కొద్ది రోజుల తర్వాత, లేక కొద్ది వారాల తర్వాత, నెలల తర్వాత, సంవత్సరాల తర్వాత చైత్యపురుషుడు ప్రవేశించిన వారు కూడా వున్నారు, లేక అసలెప్పుడూ చైత్యపురుషుడు ప్రవేశించనివారు కూడా వున్నారు.

CWM 4:140

25 సంవత్సరాల వయస్సులో కంటె 14 సంవత్సరాల వయస్సులోనూ, 14 సంవత్సరాల వయస్సులోకంటె 5 సంవత్సరాల వయస్సులోనూ, అధికంగా తమ చైత్యపురుషుని యెరుక కలిగిన బిడ్డలు నాకు తెలుసు. తమ అస్తిత్వపు మేధస్సు పరమైన భాగంతో, వాళ్ళ శ్రద్ధను ఆకర్షించే తీవ్రమైన మానసిక శిక్షణావిధానాన్ని పొందే పాఠశాలకు వెళ్ళడం ప్రారంభమైన క్షణం నుండి, ఎప్పుడూ కూడా దాదాపు అంతా, దాదాపు సంపూర్ణంగా, వారి చైత్యపురుషునితో వుండే యీ సంపర్కాన్ని కోల్పోతారు.

CWM 4:2 6

జాగ్రత్తగా నీవు చిన్న బిడ్డల కళ్ళల్లోనికి చూచినపుడు, నీకో విధమైన వెలుగు కన్పిస్తుంది. అది నిష్కల్మషం అని కొందరంటారు, అదెంతో యధార్థం, యెంతో యధార్థం. బిడ్డల ఆ చూపు ప్రపంచాన్ని ఆశ్చర్యంగా చూస్తుంది. ఆశ్చర్యమనే యీ భావం, సత్యాన్ని దర్శించే, కాని అది ప్రపంచానికి చాలా దూరంగా వుంది గనుక దానిని అర్థం చేసుకోలేని చైత్యపురుషుడు పొందే ఆశ్చర్యం. బిడ్డలకు యిది వుంది, కాని వాళ్ళు అధికంగా నేర్చుకొన్న కొద్దీ అధికంగా తెలివిగలవారైన కొద్దీ, అధికంగా విద్యావంతులైన కొద్దీ ఇది చెరిగిపోతుంది. అందుచేత తరువాత వాళ్ల కన్నుల్లో, ఆలోచనలు, కోరికలు మోహాలు, కపటత్వం కన్పిస్తాయి. యీ విధమైన చిన్ని జ్వాల, ఎంతో పరిశుద్ధమైన జ్వాల అచటెంతమాత్రం కన్పించదు. చైత్య పురుషుడు చాలా చాలా వెనక్కుపోయినట్లు, మనస్సు అదివరకు చైత్యపురుష స్థానాన్ని ఆక్రమించినట్లు, కచ్చితంగా చెప్పవచ్చు.

CWM 4:26-27

దేవతలు, చైత్యపురుషుడు

దేవతలు దోషరహితులు, ఎందుకనంటే వాళ్ల వాళ్ళ స్వభావం ప్రకారమే వాళ్ళు అప్రయత్నంగా ఏ విధమైన వెనకడుగువేయకుండా జీవిస్తారు. అదివాళ్ళ దైవ సంబంధ నైజం. కాని ఊర్ధ్వ దృక్కోణంనుండి చూస్తే, ఉన్నతతర దృష్టి వుంటే, సకలాన్ని దర్శించగల ఒక దృష్టి వుంటే, మనిషి కంటే చాలా కొద్దిగా మాత్రమే సుగుణాలున్నాయని తెలుస్తుంది. మనుషులు అహంకారులు కాకపోతే, వారి అహంకారాన్ని వారు అధిగమించ గలిగినప్పుడు, ప్రేమించడంలో, ఆత్మార్పణ

గావించుకోవడంలో వాళ్ళకున్న సామర్థ్యం ద్వారా, దేవతలకున్నంత, అంతకంటె యెక్కువ శక్తిని సైతం పొందగలరని ఈ సినిమా ఋజువు చేసింది.

దేవతలకంటె మనిషి పరమేశ్వరునికి, యెక్కువ సన్నిహితంగా, అందుకు అవసరమైన షరతులను నెరవేరిస్తే – బే షరతుగా గాదు — సన్నిహితం కాగలడు. అతనికా శక్తి వుంది.

అలా కాగల అంతర్నిహితశక్తి వుంది.

The Mother, Conversations with a disciple August 9, 1958

అది వరకే పూర్తి చేతస్సు వున్నవారు కాదా దేవతలు?

లేదు వారికి చైత్యపురుషుడు లేదు. అందుచేత జీవన మొత్తం పార్శ్వం వాళ్ళకుండదు.

ఇక్కడ భారతదేశంలోని సంప్రదాయా లన్నింటిలో (ఇతర దేశాలు, యితర మతాలన్నింటిలో) యెక్కువ కాలం అసాధ్యరీతిలో ప్రవర్తిస్తారు. దీనికి కారణం చిన్నదే, వారికి చైత్యపురుషుడు వుండదు. ఐహికజీవితానికి ప్రత్యేకంగా ప్రత్యేకించబడిన ఒకే ఒకటి చైత్యపురుషుడు. ఒక దివ్యకటాక్షంగా అది వరకు జరిగిన దానిని మరమ్మతుచేయడానికి పనికి రానివిగా చేయడానికి ప్రసాదించబడింది.

అవును, కాని దైవానికి సంబంధించిన చేతస్సు దేవతలకు లేదా?

చెప్పేది విను బిడ్డా, వారి దివ్యత్వపు యెరుక వారికుంది. అది అన్నింటినీ మించినదనే యెరుకే వారి కుంది!

వారికి దైవంతో సంబంధం వుంటుంది. కాని సమర్పణ అంటే యేమిటి అనే దానిని గురించి సూక్ష్మతర అవగాహన కూడా వారికుండదు!

The Mother, Conversations with a disciple August 2, 1961

అంతరాత్మిక భావావేశం, అతిమానసిక జీవితం

జీవితంలో ఒకానొక అంతరాత్మిక భావావేశ స్థితినుండి పదార్థంలోని ఒక ప్రకాశమయ దైవ ప్రతి రూపం, ఒక బింబంలాంటిది. అతిమానసిక చేతనలోనికి ప్రవేశించడంకన్న మానసిక స్థాయి నుండి అతి మానసిక జీవితంలోనికి వెళ్ళడం యెంతో యెంతో కష్టమని అనవచ్చునెవరైనా. అత్యున్నత మేధోపరమైన ఊహాగాన స్థితినుండి ఏ అతిమానసిక కంపనలోనికి ప్రవేశించడంకన్నా, దాని నుండి అతిమానసిక

చేతనలోనికి ప్రవేశించడం చాలా సులభతరం అని కూడా చెప్పవచ్చునెవరైనా. బహుశా మన మాట మనల్ని తప్పు దోవ పట్టిస్తోందేమో. ఒక ఉన్నత మేధోపరమైన మానసిక కార్యకలాపం, ద్వారా మనం చేరాలనుకొంటున్నదానిని మనం 'అతి మానసం' అనడం చేత అలా జరుగుతోందేమో. కాని వాస్తవం పూర్తిగా వేరు. ఈ ఉన్నత, పరిశుద్ధ, ఉత్కృష్ట మేధోపరమైన వ్యవహారంతో, అతడు ఒక విధమైన నిరుత్సాహ, అతిమానస సత్యత అనుభవానికి యింకా దూరంగావున్న, ఆర్ద్రత లేని నిర్జీవ వెలుగువైపు వెళ్తున్నట్లు కన్పిస్తుంది.

ప్రపంచంలో విస్తరిస్తున్న నూతన ద్రవ్యంలో ఒక వెచ్చదనం ఒకశక్తి, యెంతో తీవ్రమైన ఒక సంతోషం వున్నాయి. దాని ప్రక్కన యీ మేధోపరమైన సమస్త వ్యవహారం, నిర్జీవంగా, ఆర్ద్రతలేనిదిగా కన్పిస్తుంది. అందుచేతే, యీ విషయాలను గురించి యెంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఒకే ఒక సంఘటన, ప్రగాఢమైన యధార్థమైన ప్రేమకు సంబంధించిన ఒకే ఒక్క మానసిక ప్రేరణ, దైవకృపతో ఒకే ఒక్క నిమిష సంపర్కం, మనం చెప్పుకొనడానికి సాధ్యమైయ్యే సమస్త విశదీకరణలకన్న, నిన్ను గమ్యానికి చాలా దగ్గరకు చేరుస్తుంది.

The Mother, Conversations with a disciple April17, 1971

చైత్యపురుషుడు, రేవటి ఉత్కృష్ట మానవ జాతి

మానవజాతి ప్రారంభాలలో వారిని కలిపి వుంచిన అంశం అహం. అస్తిత్వపు లేక జీవి వివిధస్థితులు అహం చుట్టూ రూపొందుతాయి. ఒక ఉత్కృష్ట మానవజాతి యిప్పుడు రాబోతోంది కనుక అహం అదృశ్యమై, మనిషిలో దైవాన్ని అభివ్యక్తం చేసే దివ్య మాధ్యమం ద్వారా నెమ్మదిగా అభివృద్ధి చెందిన చైత్యపురకుషునికి ఆ చోటునివ్వాలి.

అంతరాత్మిక ప్రభావం క్రింద మనిషిలో దైవం అభివ్యక్తమౌతాడు. అదిగో ఆ విధంగా ఉత్కృష్ట మానవజాతి ఆగమనం సంసిద్ధం చేయబడింది.

చైత్యపురుషుడు అమరుడు, అందుచేత భువిపై అమరత్వం అభివ్యక్తం కాగలదు. అందుచేత, తన చైత్యపురుషుని కనుగొనడం దానితో మమేకమవ్వడం అహాన్ని తొలగించడానికి దాని కవకాశ మివ్వడం యిప్పుడు అతి ముఖ్యం. అలాచేస్తే త

నంత తాను మార్చుకోవడం లేక అదృశ్యంగావడం వైపు అహం మీద వత్తిడి జరుగు తుంది.

*

అడ్డంకి అహం. మానవజాతిని తీర్చిదిద్దడానికి అహం అవసరం. కాని మనమిప్పుడు ఒక ఉత్కృష్ట మానవజాతికి అతి- మానవజాతికి మార్గం సిద్ధం చేస్తున్నాం. అహం చేయవలసినపని అయిపోయింది. దాని పని అది బాగా చేసింది. ఇహ యిప్పుడది తప్పక అదృశ్యం అవ్వాలి. మనిషిలో దైవ ప్రతినిధియైన చైత్యపురుషుడు స్థిరంగా నిలిచి, తదుపరి జాతిలోనికి సాగిపోవాలి. అందుచేత మన సమస్త అస్తిత్వాన్ని చైత్యపురుషుని చుట్టూ చేర్చడం మనం తప్పక నేర్చుకోవాలి. అతి మానవజాతిలోనికి సాగాలను కొనే వాళ్ళు తప్పక అహంను వదిలించుకోవాలి. తమను తాము చైత్య పురుషుని చుట్టూ కేంద్రీకరింప జేసుకోవాలి.

కాని అహంకు, చైత్యపురుషునికి మధ్య భేదం అతనికి తెలుసా? ఎందుకనంటే అహం చాలా టక్కరి. దుర్మార్గుడు!...

The Mother, Conversations with a disciple February 8, 1972

అనువాదం: కె.వి.రావు (9849929254)

జంతువులు - అంతరాత్మ

జంతువులలో ఒక్కొక్కప్పుడు చాలా చాలా తీవ్రమైనటువంటి అంతరాత్మిక సత్యం ఉంటుంది. సహజంగానే అంతరాత్మిక అస్తిత్వం కొంత ఎక్కువగానే రూపుదిద్దుకొని ఉంటుందనే, జంతువులలో కంటే శిశువులో కొంత ఎక్కువగానే ఎరుకతో ఉంటుందనే నేను అనుకుంటున్నాను, అయితే, నేను జంతువులతో ప్రయోగం చేసి చూచాను. నిశ్చయంగా తెలుసుకోటానికే. వాటివలన, నేను మీకు రూఢిగా చెప్పేదేమంటే, జంతువులలో నేను చూచిన కొన్ని సుగుణాలు, చాలా నిరాడంబరమై డాబు దర్పాలు లేని సుగుణాలు, వాటిని చాలా అరుదుగా మనుష్యులలో చూడడం జరిగింది. ఉదాహరణకు: నేను పిల్లులను బాగా ఎక్కువగానే అధ్యయనం చేశాను. వాటిని బాగా అర్థం చేసుకుంటే గనుక, అవి అద్భుతమైన ప్రాణులు. తమను తా ము తమ సంతానం కోసం పూర్తిగా త్యాగం చేసుకొన్న తల్లి, పిల్లుల గురించి నా కు తెలుసు. జనులు తల్లి ప్రేమ గురించి ఎంతో మెచ్చుకోలుతో మాట్లాడుతారు.

అదేదో పూర్తిగా కేవలం మానవ అసాధారణ విశేషతగా, కాని తల్లి - పిల్లులు వ్యక్తీకరించే ఈ ప్రేమ సర్వసాధారణ మానవజాతిని బాగా ఎక్కువగా అధిగమించే ప్రమాణంలో ఉండడాన్ని నేను చూచాను. ఎనిమిదిరోజులపాటు తన కూనల ప్రక్కన తన అవసరాలకోసంకూడా ఎక్కడికీ కదలకుండా ఉన్న ఇంకొక పిల్లిని చూచాను. కారణం వాటిని ఒంటరిగా వదలి వెళ్ళలేని భయంచేత. మరొక పిల్లి తన పిల్లను గోడ మీద నుంచి కిటికీలోకి ఎలా దూకాలో నేర్పే ఒకవిధమైన చేష్టను యాభైసార్లు కంటే ఎక్కువగానే మళ్ళీ మళ్ళీ చేసి చూపించింది. అది కూడా చదువుకోని ఎంతోమంది స్త్రీలకు ఉండనటువంటి జాగ్రత్తతో, ప్రజ్ఞతో, నైపుణ్యంతో అదంతా ఎందువల్ల? కారణం మానసిక జోక్యం లేనందువల్లనే. అయితే, సహజజ్ఞానం అంటే ఏమిటి? అది ప్రధాన జాతిలోని ఉపజాతులలో ఉండే దైవంఉనికి, అదే జంతువులలోని అంతరాత్మ. వ్యక్తిగతమైనది కాక సమష్టి అంతరాత్మ.

CWM 4: 28


ఉద్భిజ్జ (వృక్షసంబంధ) ప్రపంచంలో అంతరాత్మిక ఉనికి

అంతరాత్మ ఉనికియొక్క ప్రథమ అభాసను (మూలాంకురం), స్పందనను వృక్షజీవనంలో నేను గుర్తించాను. వాస్తవంగా ఈ విధమైన వికాసాన్నే పుష్పంగా పిలుస్తారు. అంతరాత్మ ఉనికి ప్రప్రథమ అభివ్యక్తి అది. కేవలం మనిషిలో మాత్రమే అంతరాత్మ వ్యక్తిత్వంగా అయ్యింది. కాని అది అతనికంటే ముందుగా ఉన్నదే. కాని మనిషిలో మాదిరి అదే విధమైనటువంటి వ్యక్తిత్వరూపంలో గాదు. అది ఎక్కువగా నిర్దిష్టరూపం లేని స్థితి. అది వ్యక్తిత్వంగా కంటే శక్తిగా చైతన్యంగా అభివ్యక్తమౌతుంది.

CWM 4: 166 శ్రీమాత

నిర్వాణము — చైత్యపురుషుడు

ప్రాణికం వెనుక ఒక నిర్వాణం ఉంది, అంతరాత్మికం వెనుక ఒక నిర్వాణం ఉంది, మనస్సు వెనుక ఒక నిర్వాణం ఉంది. నిర్వాణం ప్రతి స్థాయిలోనూ ఉంది, భౌతికం వెనుక కూడా — అది మరణం. ఎవరైతే ఉపసహంరించుకొంటారో, ఎవరైతే నిర్వాణమును పొందుతారో, వారు ఎన్నడూ అంతరాత్మికంలోనికి వెళ్ళరు — అంతరాత్మికం అనేది అత్యావశ్యకంగా దివ్యాభివ్యక్తికి ముడిపెట్టబడి ఉంది, దైవం



అయిన నామెకు మనో, ప్రాణ ప్రయాస విదితము గాన
తల్లి తన బిడ్డల జీవితముల కేవిధముగ ననుభూతి నొందునో, పాలు పంచుకొనునో,
ఆ విధముగ నామె తనలోని అల్పభాగమును పారజాపి,
మనిషి బొటనవ్రేలును మించని ఒక అస్తిత్వమును
హృదయమందలి అజ్ఞాత ప్రాంతమందు ప్రవేశపెట్టు
బాధ నెదుర్కొనుటకు, పరమానందమును విస్మరించుటకు,
కష్టముల పాలుపంచుకొనుటకు, ధరిత్రీ గాయములు భరించుటకు
తారల ప్రయాస నడుమ పరిశ్రమించుటకు...

మన యందలి కొద్దిదైన, వికృతమైన దైవత్వ మిదియె;
ఈ దివ్యత్వ మానవాంశ యందు
దివ్యాత్మ మహత్త్వము స్థిరపరచునామె మహా కాలమందు
వెలుగునుండి వెలుగును, ఆధిపత్యశక్తినుండి ఆధిపత్యశక్తికి,
ఒక రాజుగా, (దివ్యత్వ మానవాంశ) స్వర్గ శిఖరముపై నిలబడునంత దనుక.

జోక్యం చేసుకో నటువంటి స్థితితో గాని, నిర్వాణంతో గాని కాదు.

The Mother, Coversation with Diciple, August 13, 1963

దివ్యజనని బిడ్డ

చిచ్ఛక్తి లేక భగవంతుని చేతనయే శ్రీమాత — జీవాత్మ దానిలోని ఒక అంశ, అంతరాత్మికమైనది అంతరాత్మ దాని ఒక అగ్నికణం. అహం అనేది అంతరాత్మికమైనదాని లేక జీవాత్మ వికృత ప్రతిబింబం.

*

భూమిపై ప్రతి అంతరాత్మ మహా అజ్ఞాన అనుభవాల ద్వారా సాగిపోతూ, తన అస్తిత్వ సత్యం వద్దకు చేరటానికీ, దైవాభివ్యక్తిలో పనిముట్టై, ఇక్కడ పనిచేయటానికీ దివ్యజననిలోని ఒక అంశయే అనే మాట నిజమే.

CWSA 32:60-61

ఎవరైతే 'ఎక్స్' భౌతికశరీరానికి జన్మ నివ్వటానికి ఉపకరణముగా అయినదో, ఆమె తన జీవితకాలంలో అతనికి భౌతికమాతేనని అనటంలో సందేహం ఎంత మాత్రమూ లేదు. కాని ఇక్కడ 'ఎక్స్' కు శ్రీమాతతో ఉన్న సంబంధం (శ్రీమాతకూ, ఆమెను స్వీకరించిన వారందరికీ మధ్య) అంతరాత్మికపరమైనది, అది ఆధ్యాత్మిక మాతృత్వం. అది భౌతికమాతకు తన బిడ్డనెడ ఉన్నదాని కంటె ఎంతో మహత్తరమైన సంబంధాన్ని కలిగినటువంటిది. అది మొత్తం భౌతిక మాతృత్వం ఇచ్చేదానిని అంతటినీ ఇవ్వగలుగుతుంది, కాని ఇంకా చాలా ఉన్నతమైన రీతిలో, ఇవ్వగలుగుతుంది. ఆధ్యాత్మిక మాతృత్వంలో, యింకా యెంతో అపరిమితమైనది ఉంటుంది. అది మహత్తరము, ఎక్కువ సంపూర్ణము అయినది కాబట్టి, అది పూర్తిగా భౌతిక సంబంధ స్థానాన్ని తీసేసుకో గలిగనదై, అంతరంగ, బాహ్య జీవితాల రెండింటిలో దానిని నింపుతుంది.

CWSA 32:108

చైత్యపురుషుడు — పునర్జన్మ

మరణ సమయంలో చైత్యపురుషుడు తరువాత వ్యక్తిత్వ రూపకల్పన ఎంపికకై మంత్రాలోచన చేయదు, దానిని స్థిరపరుస్తుంది. అది అంతరాత్మ ప్రపంచంలో ప్రవేశించగానే తన అనుభవాల సారాన్ని నెమరువేసుకోవటం (అంతర్లీనం చేసుకోవటం) మొదలు పెట్టుంది. అలా నెమరువేసుకొన్న దాని ద్వారా తాను అప్పటికే స్థిరపరచు కొన్నదానితో భవిష్య అంతరాత్మిక వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుతుంది. ఈ విధంగా అంతర్లీన ప్రక్రియ పూర్తయిన పిమ్మట, అది ఒక నూతన జన్మకు సన్నద్ధమై ఉంటుంది — కాని తక్కువ అభివృద్ధి పొందిన అస్తిత్వాలు తమకు తాముగా మొత్తం విషయాన్ని సమకూర్చుకో లేవు. ఆ పని చేయటానికి ఉన్నతోన్నత ప్రపంచంలో అస్తిత్వాలు, శక్తులు అక్కడ ఉన్నాయి. దానితో పాటు, జన్మ విషయంలో, భౌతిక ప్రపంచంలోని శక్తులు. అది కోరుకొన్నదానినే చేయగలుగుతాయన్న కచ్చితత్వమేమీ లేదు — దాని సొంత సాధన సామగ్రి ఆ లక్ష్యానికి కావలసినంత ధృఢమైనది కాకపోవచ్చు, కారణం దాని సొంత వైయక్తిక శక్తి సామర్థ్యాల, ఇక్కడి విశ్వశక్తుల ప్రతిచర్యలూ ఉంటాయి. అక్కడ ఒక భంగపాటు, మరో వైపు మళ్ళడం, పాక్షికంగా చేయగలగటం అనే అనేక విషయాలు జరగవచ్చు. అదంతా ఒక కఠిన యంత్రాంగం కాదు. అది సంకీర్ణ శక్తులు పనిచేసి సాధించేది అయినప్పటికీ, దీనికి తోడుగా చెప్పుకోవలసినది,ఒక అభివృద్ధి పొందిన చైత్యపురుషుడు ఈ మార్పులో బాగా ఎరుక కలిగినదై, దానిలో ఎక్కువదానిని తనకు తానే సమకూర్చుకుంటుంది. కాలం కూడా దాని అభివృద్ధి మీద, దాని నిశ్చితమైన పొందిక మీద ఆధారపడి వుంటుంది. కొంతమందికి అది యుగాలు పట్టవచ్చు. కాని ఇక్కడ మళ్ళీ ఒకసారి చైత్యపురుషుడు కావలసినంతగా అభివృద్ధి చెందితే, అది తన సొంత లయవిన్యాసమును, తన సొంత విరామాలను ఎంచుకోగలిగిన స్వేచ్ఛను కలిగి ఉంటుంది.

*

పునర్జన్మ — కర్మ

సర్వ సాధారణ సిద్ధాంతాలు ఎక్కువగా యాంత్రికమైనవి — అదే విధంగా

పాపపుణ్యాలూ, తర్వాతి జీవితానికి వర్తించే వాటి ఫలితాలూను. కచ్చితంగా అవి గతజన్మలో వినియోగించబడిన సామర్థ్యాల ఫలితాలై ఉంటాయి, కాని శైశవ సూత్ర ప్రకారం మటుకు కాదు. సాంప్రదాయ సిద్ధాంతం ప్రకారంగా, ఈ జన్మలో ఒక మంచి మనిషి కష్టాలకు కారణం అతడు అతని గత జన్మలో చాలా గొప్ప దుర్మార్గుడై ఉండడమే నంటారు. ఇంకా ఒక చెడ్డ మనిషి బోగభాగ్యాలతో సుఖపడడం అతడు గతంలో భూమికి విచ్చేసినప్పుడు వేసిన ఎన్నో వైశిష్ట్యాల పెద్ద పంటను అనుభవించటానికీ, ప్రశంసాయోగ్యమైన పనులతో పూర్తిగా దేవతాస్వరూపంగా ప్రవర్తిల్లాడనే దానికీ నిదర్శన మంటారు. సత్యంగా భాసిల్లడానికి ఎంతగానో అధికానుకూల్యమైన సామ్యం. పుట్టుక లక్ష్యం అనుభవం ద్వారా వృద్ధిపొందటం. గత జన్మలోని చేతన ద్వారా ఎటువంటి ప్రత్రిక్రియలు వచ్చినా అవన్నీ తప్పకుండా జీవి నేర్చుకుని, వృద్ధిపొందటానికే. అవేమీ క్లాసులో (గతంలోని) మంచిపిల్లల కిచ్చే తాయిలాలు కావు. చెడ్డవారికిచ్చే బెత్తం దెబ్బలు కావు. వాస్తవంలో మంచి, చెడుల మంజూరులు, ఒకరికి మంచి అదృష్టాన్ని, మరొకరికి దురదృష్టాన్ని ఇవ్వటం కాదు కాని ఈ మంచి మనల్ని ఉన్నతోన్నత ప్రకృతి వైపుకు నడిపించేదిగా, పర్యవసానంలో ఉద్ధరించేదిగా, కష్టాలు, దుష్టత్వం నిమ్నతర ప్రకృతి వైపుకు దిగాలాగేవిగా, ఎల్లప్పుడూ కష్టమూ, దుష్టత్వముల వలయంలో పడి కొట్టుకొనేటట్లుగా చేస్తుంది.

CWSA 28:532-33 *శ్రీఅరవిందులు*

డా. త్రిపురారిభట్ల ప్రసన్నకృష్ణ (8639106913)

కర్మానుష్టానం, కర్మ సన్యాసం

అది ఈ విధంగా పనిచేస్తుంది.. చైత్యపురుషుడు ఒక జీవితం నుండి వేరొక జీవితానికి సాగిపోతుంది. కానీ కొన్ని సందర్భాలలో చైత్యపురుషుడు ఒక ప్రయత్నం చేయడానికి, ఒక అనుభవం పొందడానికి, ఒక విషయం తెలుసుకొనడానికి, ఒక ప్రత్యేకమైన అనుభవం ద్వారా ఒక విషయాన్ని మెరుగుపరచుకోవడానికై అవతరిస్తాడు. కాబట్టి, ఈ జీవితంలో, అనుభవం పొందవలసిన ఈ జీవితంలో ఇలా జరుగవచ్చు (అందుకు ఒకటి కాదు అనేక కారణా లుండవచ్చు) జీవాత్మ తాను దిగి రావలసిన చోటికి కచ్చితంగా చేరదు. ఏదో మార్పు లేక మరేదో జరుగవచ్చు, పరస్పర విరుద్ధమైన పరిస్థితు లేర్పడవచ్చు — కొన్నిసార్లు ఇలా జరుగుతుంది — అప్పుడు

ఆ అవతరణ తన కార్యాన్ని పూర్తిగా నెరవేర్చలేక పోతుంది, దానితో జీవాత్మ వెడలిపోతుంది. కానీ ఇతర సందర్భాలలో జీవాత్మ తాను తలపెట్టిన పనులను కచ్చితంగా నెరవేర్చలేని దురదృష్ట పరిస్థితు లేర్పడటంతో, తాను స్వయంగా ఆ పరిస్థితుల ప్రవాహంలో ఎక్కడికో కొట్టుకుపోయినట్టు అనుభూతికి లోనవుతుంది.... అది లక్ష్యసాధన దృష్ట్యా దురదృష్టకరమైనవే కావు, స్వీయాభివృద్ధి దృష్ట్యా సైతం దురదృష్టకరమైనవి. ఆ స్థితి దానిలో అనుభవం పొందవలసిన కార్యక్రమాన్ని పునః ప్రారంభించవలసిన అవసరాన్ని కలుగజేస్తుంది, అధిక కష్టతరమైన పరిస్థితుల్లో.

ఒక వేళ — ఇలా జరుగవచ్చు — రెండవ ప్రయత్నం కూడ సఫలం కానప్పుడు, జీవాత్మ ఆకాంక్షిస్తున్న అనుభవం దక్కడానికి పరిస్థితులు విషమించినప్పుడు... ఉదాహరణకు, శక్తిహీనమైన సంకల్పం గల లేక ఏదో కొంత వక్రించిన ఆలోచన గల, లేక కరడు గట్టిన అహంతో కూడిన శరీరం జీవాత్మకు దక్కి, అది ఆత్మహత్యకు పాల్పడి అంతమొందినట్లయితే, ఆ పరిణామం అతి భయానకంగా నుంటుంది. ఇది నేను చాలా సార్లు గమనించాను. అట్టి స్థితి అనేక జీవితకాలాల పరిసమాప్తి పర్యంతం పునరావృతం కాగల భయంకరమైన కర్మను కలుగజేస్తుంది. జీవాత్మ దానిని జయించి తాను కోరినదానిని సాధించేవరకు అది పునరావృత మవుతూనే వుంటుంది. ప్రతిసారి పరిస్థితులు కఠినతర మవుతుంటాయి, అధిక ప్రయాస అవసర మవుతుంది. ఇది తెలిసిన వ్యక్తులు, "నీవు తప్పించుకోలేవు!" అంటారు. ఈ విధ మైన తప్పించుకోవాలనే కోరిక నిన్ను మూర్ఖమైన పనులు చేయడానికి పురిగొల్పుతుంది. తత్ఫలితంగా కష్టాలు ఇనుమడిస్తాయి. ఏ ఒక్కరు సాయపడని సమయాలు, సందర్భాలు సంభవిస్తాయి. దానితో విషయాలు విషమిస్తాయి, పరిస్థితులు దుర్భర మవుతాయి.

కానీ, జీవాత్మకు కేవలం ఒక్క పిలుపు అందితే, ఒక్క మారు దైవకృప అనుభవం కలిగితే చాలు, అంతా ఒక్క దెబ్బతో తుడుచుకుపోతుంది. ఈ భూమండలంపై, ఈ క్షణంలో ఎంత మంది మనుషులను నేను కలిసానో నీ వూహించలేవు — అన గా ఎన్ని జీవాత్మలను — ఈ సంభావ్యతను ఎంతటి తీవ్రమైన ఆసక్తితో పొందగలిగారో — వారందరు, తమంతట తాము నా మార్గాన్ని అనుసరించారు.

అట్టి దశలో, కొన్ని సార్లు, అసాధారణమైన ధైర్యసాహసాలు అవసర మవుతాయి, కొన్నిసార్లు అపారమైన సహన శక్తి అవసర మవుతుంది, కొన్ని సార్లు ఒక నిజమైన

ప్రేమ సరిపోతుంది, కొన్ని సార్లు ఓహ్, కేవలం విశ్వాసం కలిగి వుంటే, ఒక్కటి, ఒక్క చిన్నది, చాలు, సర్వం తుడిచిపెట్టుక పోవడానికి. నేనా పని చాలా సార్లు చేసాను, కాని దానిని తొలగించడంలో నేను విఫలమైన సందర్భాల కన్నా సఫలమైన సందర్భాలే ఎక్కువగా నున్నాయి. అలాంటప్పుడు అవసరమైనది ఒక గణనీయమైన మనఃస్థైర్యం లేదా ఆ పని పూర్తిగా నెరవేర్చబడే వరకు నిలుపుకోగల సహన శక్తి. దీనిని ప్రతిఘటించే శక్తి (ప్రత్యేకంగా ఇంతకు ముందు ప్రస్తావించిన ఆత్మహత్య సందర్భాలలో) ఈ మూఢత్వాన్ని పునరుజ్జీవింప జేయాలనే ప్రేరణను నిరోధించడానికి చేసే ప్రయత్నం ఒక విపరీత పరిణామాన్ని కలుగజేస్తుంది. లేదా బాధ ఎదురైనప్పుడు దానిని భరించి, తట్టుకొని నిలువడానికి బదులు దానిని తప్పించుకొనడానికై పారిపో వడం అలవాటవుతుంది.

కానీ కేవలం ఈ మాత్రం దైవానుగ్రహం పట్ల ఒక విశ్వాసం, లేక దైవానుగ్రహం గురించిన ఒక అవగాహన లేక అందుకోసం వెలువడే పిలుపులోని తీవ్రత లేక సహజంగా కలిగే స్పందన — వాటి ప్రభావాన్ని స్వీకరించి, ఆ విపరీత పరిణామాలను భంగపరచగల ప్రభావం — ఈ మహిమాన్వితమైన దైవానుగ్రహానికి ఈ మాత్రం స్పందన చాలు, చెడు పరిణామాలను నిరోధించడానికి.

బలమైన సంకల్పం లేనట్లయితే ఇది సాధించడం కష్టం మీదు మిక్కిలి, ఈ ప్రేరణను నిరోధించగల శక్తి, కొనసాగే ఈ ప్రాణాంతకమైన ప్రేరణ — దాని శక్తి అనవరతం వృద్ధిచెందుతుంది కాబట్టి, దానిని నిలువరించడానికి బలమైన సంకల్పం అవసరం. ప్రతి ఒక్క ఓటమి దాని శక్తిని పెంపొందిస్తుంది. కానీ, ఒక చిన్న విషయం దానిని అంతమొందించగలదు.

ఓహ్, అన్నింటిలోకి ఘోరమైనది ఏమిటనగా వ్యక్తి ధైర్య, స్థైర్యాలను కోల్పోవడం ఈ పరిస్థితిని అధిగమించడం కష్టం. ఆలాంటి వారు ఎన్నో మార్లు నా వద్ద కొచ్చి చెప్తుంటారు, “నాకు చావాలని ఉంది, నాకు పారిపోవాలని ఉంది., నాకు చావాలని వుంది” — నేనంటాను, “చావు, కానీ నీకు నీవే చావాలి! నీ తదనంతరం నీ అహాన్ని కొనసాగించమని నిన్నెవరు అర్థించడం లేదు! కోరుకున్నది నీవు!’ ఆ ధైర్యం నీ కుండాలి, నేను అనబడే నిన్ను నీవు చంపుకోగలిగే నిజమైన ధైర్యం.’

The Mother: Conversation with a disciple, November 22, 1958

జన్మ నెత్తే అవకాశం

చైత్యపురుష దాని చైత్యపురుషలోకం నుండి భూమిపై ఒక కాంతిని చూసి నప్పుడు, అది ఎక్కడ నున్నదో కచ్చితంగా తెసుసుకోకుండానే తీవ్రమైన వేగంతో దిగిరావచ్చు. కానీ చైత్యపురుష సచేతనమై ఉన్నట్లయితే, తగినంత చైతన్యవంతమై ఉన్నట్లయితే, తాను గమనించిన కాంతిని ఒక ప్రత్యేకమైన ప్రాంతంలో వెతుకుతుంది. ఎందుకనగా దాని కక్కడ చదువు, సంస్కారం గల వాతావరణం కనిపించింది. ఎంతో కొంత చదువు, సంస్కారం గల వర్గాలలో ఈ విధంగా జరగడం అనుకున్నదాని కన్నా ఎక్కువగా కనిపిస్తుంది. తెలివితేటలతో పాటు లలిత కళల పట్ల, తత్వశాస్త్రి సంబంధిత సంస్కృతి పట్ల అభిరుచి కలిగి, చేతనాపూర్వకమైన వ్యక్తిత్వం చిగురిస్తున్న దశలో నున్న ఒక యువతి, తాను కనబోయే బిడ్డ తనకున్న చదువు, సంస్కారానికి ఉత్తమమైనదిగా తోచే విధంగా నుండాలని అభిలషించ వచ్చు. అందువలన అనువైన ప్రాంతాన్ని కనుగొనటం అంత కష్టం కాకపోవచ్చు. చైత్యపురుషతో కూడిన జీవులు జన్మించడం గణనీయంగా నున్నందున, ప్రతిసారి ప్రత్యేకమైన పరిస్థితులను కల్పించడం కష్టతరమౌతుంది.

*

చైత్యపురుష పరిస్థితులను కల్పిస్తుంది.

తగినంత మెలకువతో నిన్ను కనిపెట్టి ఉండగలిగి, నీకు మార్గనిర్దేశం చేయగల చైత్యపురుష నీలో ఉన్నట్లయితే, అదే నీకు ఉపకరించే మనుషులను, పుస్తకాలను, పరిస్థితులను నీ దిశగా ఆకర్షిస్తుంది. కాకతాళీయంగా ఏర్పడే చిన్న చిన్న సంఘటనలు సంకల్పశక్తిగా సమకూరుస్తున్నట్లుగా సంభవిస్తాయి. అవి సరియైన నిర్ణయం తీసుకొనుటకు ఒక సూచనను, ఒక సహాయాన్ని, ఒక ఆధారాన్ని నీకు అందించి నిన్ను సవ్యమైన దిశగా మళ్లిస్తాయి.

CWM 4:168, 161

పునర్జన్మ, జ్ఞానసముపార్జన, పెరుగుదల

చైత్యపురుష కొన్ని అనుభవాలను పొందాలి. పరిజ్ఞానం సంపాదించుకోవాలని

ప్రగతిని సాధించాలనే నిర్దిష్టమైన ఉద్దేశ్యంతో అరుదెంచుతుంది. ఆ కార్యక్రమాన్ని అది పూర్తి చేయకమునుపే నీవు శరీర త్యాగం చేసి వెడలిపోయినట్లయితే ఆ పని ని మరింత కష్టతరమైన పరిస్థితుల్లో నెరవేర్చడానికి అది తిరిగి రావలసి వస్తుంది. ఆ విధంగా నీవు ఒక ఒక జన్మలో దేనినైతే చేయకుండా, తప్పించుకున్నావో మరుజన్మలో అది పునరావృతమవుతుందని గ్రహిస్తావు. ఆవిధంగా వెడలిపోకపోయి నప్పటికీ నీకు జీవితంలో అధిగమించవలసిన కష్టాలున్నట్లయితే, పరీక్షలో ఉత్తీర్ణత అని మనం మన పరిభాషలో మామూలుగా అంటుంటామే, అలాంటి పరీక్షలో నెగ్గవలసి వస్తుంది. నీవు అందులో నెగ్గకపోయినా, లేకపోయినా అందుకు విముఖత చూపినా, పరీక్షలో నెగ్గడానికి బదులు శరీరత్యాగం చేసి వెళ్ళిపోయినట్లయితే, మరుజన్మలో మరొకమారు అందులో ఉత్తీర్ణత పొందటం అని వార్యమవుతుంది. అప్పుడాపని పూర్వం కన్నా అధిక కష్టతరమవుతుంది.

CWM 7: 23-24

"శిక్ష, సన్మానం" అనబడు న్యాయపరమైన విధివిధానాలను మనుషులు మామూలుగా అర్థం చేసుకొనే పరిధి నుండి చైత్యపురుష సకల్పం, చైత్యపురుష పెరుగుదల తప్పుకుంటాయి. వివిధ రకాల కథలను వల్లించే మతాలు, ప్రవర్తన నియమావళులు ఉన్నాయి. అవి కేవలం దృశ్యమానంకాని జగత్తులో అమలు పరచబడే మానవ ధర్మానికి చెందిన మనో భావనలు, కాబట్టి అవి మూఢనమ్మకాలు. ఎందుకనగా, పరిస్థితులు వాస్తవానికి ఆ విధంగా నుండవు. సన్మానము, శిక్ష అనే అభిప్రాయాన్ని వ్యక్తి అర్థం చేసుకొన్న విధానం ఒక మూఢత్వం. అది మనిషిలోని ఆంతరాంతరిక యధార్థాలకు ఎంత మాత్రం వర్తించదు. కాబట్టి, ఒక్క మారు నీవు నిజమైన ఆద్యాత్మిక ప్రపంచంలోకి అడుగిడినావంటే నీకు అదంతా యధార్థమైన మూఢనమ్మకంగా పరిణమిస్తుంది. ఎందుకనగా విషయాలు ఆ విధంగా నుండవు కాబట్టి.

ఎందరో వ్యక్తులు నా వద్దకు వచ్చి చెప్పారు. నేను ప్రస్తుతం అంతటి దుర్భర పరిస్థితుల్లో నుండటానికి ఇంత దురదృష్టకర సంఘటనలు నాకు సంభవించడానికి పూర్వజన్మలో నేనేమి చేసాను? అని" నాకు తరచుగా, వారికిలా చెప్పడం అవసర మౌతుంది: కానీ, ఇది నీకు ప్రసాదించబడిన దీవన అని, ఒక దైవకృప అని అనిపించడం లేదూ! "బహుశా ప్రగతిని అధికంగా పొందవచ్చునని నీవే గతజన్మలో అర్థించి యుండవచ్చు....." ఇలాంటి ఆలోచనా ధోరణి నిరంతరం కొనసాగుతుంటుంది.

ఓహో! నా ఆరోగ్యం చెడింది. నా శారీరక పరిస్థితి బాగాలేదు, నేనేమి చేసాను? గతజన్మలో నేను చేసిన నేరమేమిటి? ఈ జన్మలో ఈ విధంగా .... ఇదంతా చిన్న పిల్లల చేష్ట.

CWM 5: 215-16

చైత్యపురుషకుగల సంభావ్యతలు

చైత్యపురుష పూర్తిగా వృద్ధి చెంది ఉన్నప్పుడు, దాని పరిణితిని పెంచుకొనడానికై భూమండలానికి తిరిగి రానవసరం లేనప్పుడు అది సంపూర్ణ స్వాతంత్ర్యం కలిగి ఉన్నప్పుడు తన కార్యక్రమం ఇతరత్ర నిర్వహించవలసి వున్నదన్న తలంపుతో ఈ లోకానికి తిరిగి రాకపోవడమా లేక కేవలం మానసిక చైతన్యంలోనే ఉండిపోవడానికి మొగ్గుచూపడంతో మళ్లీ అవతరించకపోవడమా, లేనట్లయితే సంపూర్ణమైన ఎరుక కలిగి తాను ఎప్పుడు ఇష్టపడితే అప్పుడు, ఇష్టమైన రీతిగా ఇష్టపడిన చోటుకి రావడమా అని, తాను ఏది చేయదలచుకుంటే అది చేయడానికి, దానికి అవకాశముంటుంది. ఇక ఒక సార్వత్రికమైనతరగతికి చెందిన శక్తులతోను, అధిమానసానికి చెందిన అస్తిత్వాలతోను, లేక ఇతరమైన వాటితోను, ఏకమై ఉన్నవారున్నారు. వారు సర్వదా భూవాతావరణంలోనే ఉండి, కార్యార్థం క్రమానుసారంగా, దేహాలను ధరిస్తారు. దీని అర్థం చైత్యపురుష పూర్తిగా రూపొంది, సంపూర్ణ స్వేచ్ఛ పొందిన క్షణంలో - పూర్తిగా రూపొందినప్పుడు అది సంపూర్ణ స్వేచ్ఛను పొందుతుంది. దానికేది ఇష్టమో అది చేయగలదు. దేనిని ఎన్నుకుంటేదానిపై ఆధారపడుతుంది. కాబట్టి అది ఈ విధంగా నుంటుంది. ఆ విధంగా నుంటుంది." అని ఎవ్వరూ చెప్పలేరు. అది ఏది కోరుతుందో దానిని కచ్చితంగా చేస్తుంది. శరీరం మరణమొందే క్షణాన, తదుపరి తన పునరవతరణ ఏ విధంగా నుండబోతుందో, ఏమి చేస్తుందో ప్రకటించగలదు కూడా, (ఆ విధంగా జరిగింది) తాను ఏమి చేయబోతున్నదో ఆకార్యాన్ని అప్పటికే ఎన్ను కుంటుంది. కాని ఈ స్థితికి పూర్వమే, మానసిక శక్తి ఏ స్థాయికి ఎదిగి ఉన్న దో, జీవి సమగ్రమైన చేతన ఏ విశ్వాసాన్ని ఏర్పరచుకున్నదో, అన్న దానిపై అది ఆధారపడి ఉంటుంది. అయినాకూడ, చైత్యపురుషచేతనతో కూడి ఉన్న మానసికమైన ప్రాణికమైన, భౌతికమైన చైతన్యం ఇంకా ఉన్నది. కాబట్టి మరణించే క్షణంలో, దేహత్యాగం చేసే క్షణంలో, అది ఒక విశ్వాసాన్ని ఒక అభిలాషను లేక ఒక సంకల్పాన్ని

ఏర్పరచుకుంటుంది. సర్వసాధారణంగా భావిజీవితం ఎలా ఉండబోతుందో ఇది నిర్ధారిస్తుందు

CWM 7: 87 అనువాదం: అందుగులపాటి. కైలాసవపతి (04024240669)

అంతరాత్మ, మరణానంతర జీవిత నిదర్శనాలు

ఓ నిదర్శనం.... వారికేది కావాలంటే శాస్త్రీయంగా ప్రామాణికమయిన నిదర్శనం. కాని దానికి ముందు వాళ్ళకు నిజంగా అంతరాత్మకు సంబంధించినదేకావాలా? వారంతా భయంకరమైన గందరగోళంలో ఉన్నట్లు అర్థం చేసుకో, వారికి అంతరాత్మంటే ఏదయినాకావచ్చు. శాశ్వతము, మరణంలేనిదేదో అయిన అంతరాత్మనా, లేక మరణానంతరజీవితాన్ని వారు రుజువుచేయాలనుకొనేదాన్నా, ఈ రెండు విషయాలు భిన్న మైనవి. కొందరి విషయంలో మరణానంతర జీవితం ఋజువు చేయబడింది. ఎవరయితే వారి గతజీవితంలో వాటితో ప్రస్తుత జీవితాన్ని, సాగిస్తున్నారో. వారి విషయాలు కొన్ని ఉన్నవి. చనిపోయిన ఒక తండ్రి కథ వున్నది. పొరుగున ఉన్న కుటుంబానికి చెందినబిడ్డ మరణించిన తండ్రికి మాత్రమే తెలిసిన విషయాల గురించి అసాధారణమయిన వివరాలను తెలిపాడు. అవి అతడికి మాత్రమే తెలుసు. ఆ బిడ్డ స్వతంత్రంగా తిరుగగలిగిన వెంటనే, అంటే ఐదారేళ్ళవయస్సున ముందు జన్మను తిరిగి కొనసాగించేందుకు ప్రయత్నమారంభించినాడు, ఆ ఇంట్లో “ నా పిల్లలు నా కోసం నిరీక్షిస్తున్నారు, నేను వెళ్ళి వాళ్ళను చూసుకోవాలి” అని చెప్పాడు. ఆ యింట్లో నే అతడు చనిపోయాడు. కాని అదిక్కడ పెట్టాను, ఎందుకు లేకుండా పోయింది. అన్నాడు. చాలా కచ్చితమైన అటువంటి రకరకాలయిన విషయాలెన్నో చెప్పాడు. ఇది మరీ ఇటీవలి సంగతి. అటువంటివి కనీసం నాలుగైదు నమోదైనాయి కాబట్టి మరణానంతరం జీవితమున్నది. కాని తర్వాత జీవించేది ఏది? అయితే ఆ బిడ్డ విషయంలో అంతరాత్మకు సంబంధించిందికాదు. అంతరాత్మతో ఆ విషయానికేసంబంధం లేదు. చెదిరిపోకుండా కట్టగా మిగిలివున్న ప్రాణిక జీవులు (మానసీకరించబడిన ప్రాణికం) కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల వలన వెంటనే పునర్జన్మించింది. కాబట్టి వారి గతజన్మ యిప్పటికీ ఎంతో తాజాగా ఉన్నది. ఆ బిడ్డకు చెందిన విషయం శాస్త్రీయంగా వివాదరహితంగా కన్పిస్తున్నది. ఎందుకంటే అతడు ‘పిచ్చివాడు,’ లేక అతడిది ‘వెర్రి భ్రమ’ ని చెప్పలేదు. అతడొక బిడ్డ, తన

బిడ్డలగురించి మాట్లాడాడు. దీని వలె ఆమోదయోగ్యంగా వున్న మరికొన్ని యితర సందర్భాలున్నాయి. నాకవి గుర్తులేవు. కాని వారు తెలుసుకోవాలననుకుంటున్నారా? నిజానికి వారికేమీ తెలియదు. ఇది మూర్ఖులడిగిన ప్రశ్న. వారికి మొదట "క్షమించండి, మీరు ప్రశ్నలడిగే ముందు సమస్యనధ్యయనం జేయాలి" అని చెప్పవలసింది.

తన నెంతగానో పీడిస్తున్న ప్రశ్న మరణం తర్వాత ఏమవుతుంది? అనడగటానికి ఎవరయితే శ్రీఅరవిందులకు నాకు కబురు పంపారో ఆ ఫోర్డు కథ ఒకటున్నది. అతడికి సమాధానం యిచ్చిన వారెవరికయినా అతడి సంపద నివ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పాడు. ఒక రెవరో అవును శ్రీఅరవిందులు సమాధానం చెప్తారు. అన్నారు. కాబట్టి తన ప్రశ్న నడగడానికి రావడంకోసం తాను సిద్ధమవుతున్నట్లు కబురు పంపారు. అంతలొ నే ఆయన మరణించారు

అమ్మ: శిష్యునితో సంభాషణ, నవంబరు 3, 1966

అంతరాత్మ జ్ఞాపకాలు

అంతరాత్మ ఉన్నది. దేనిని మనం ఉత్తమ చైతన్యం, ఉత్తమ సత్యత ఉత్తమ యధార్థత అని ఏదయినా వారికేది ఇష్టమయితే ఆపేరుతో పిలుచుకొనే అంతరాత్మ అనేది వున్నది. నాకిదంతా ఒకటే. వారి కిష్టమయిన పేరే దయినప్పటికీ దేహంలోని చైత్యపురుషుని వస్త్రింలా కప్పుకొని వుంటుంది. ఏ జీవి తన జన్మ లన్నింటిద్వారా పురోభివృద్ధి చెందుతూ రూపొందిందో అదే చైత్యపురుష. మీరు మాట్లాడుతున్నది ఆత్మ గురించా చైత్యపురుష గురించా, ఏది మొదట పిండంగా వుండి క్రమంగా చైతన్యవంతమై, పరిపూర్ణ స్వతంత్ర జీవి అవుతుందో దాని గురించి లేక మరణం తర్వాత వ్యక్తియొక్క వ్యక్తిగత చైతన్యపు మామూలు జీవితం గురించి మాట్లాడుతున్నారా? ఎందుకంటే అది మరొక విషయం. దాని రుజువులు కూడా ఉన్నాయి. ఆ విషయంలో అదెంతో తక్కువ రకానికి చెందిన అమిత ప్రాణిక చేతన, కాని పరిస్థితుల కలయికద్వారా మరొకరిదేహంలోనికి వెనుకకు వెంటనే రావచ్చు. (అదే కుటుంబానికి తండ్రి తిరిగి వచ్చాడు) గతజన్మ జ్ఞాపకంతో వెనుకకు వచ్చాడు. లేకుంటే ఈ ప్రశ్నను అధ్యయనం చేసిన వారి అనుభవం ప్రకారం రూపొందుతున్న ప్రక్రియలో గతజీవితాల గురించిన జ్ఞాపకాన్ని నిలిపి ఉంచేది కేవలం చైత్యపురుష. కాని యిది జ్ఞాపకముంచుకొనేది. అదెప్పుడు పాల్గొన్నదో ఆ క్షణాలగురించి పదార్థ

పరమైన స్వచ్ఛమైన భౌతిక ఉనికిని మాత్రమే . కాబట్టి చెప్పిన, తయారుచేసిన ఈ కథలన్నింటికీ బదులుగా అటువంటి జ్ఞాపకాలే ఉంటాయి. (అమ్మ ఖాళీ స్థలంలోకి తన వ్రేళ్లకొనలతో వరుసగా చుక్కలు పెట్టారు.) ఏవి ఎంతో కొంత వివరంగా ఎం తో కొంత పూర్తిగా ఉండవచ్చు, కాని చైత్యపురుష భౌతికంగా ఎప్పుడు అభివ్యక్త మయితే అప్పుడు విడివిడి జ్ఞాపకాలలో అవి మాత్రమే. ఉంటాయి. ఈ రకమయిన జ్ఞాపకం ఎంతోమంది కుంటుంది. కాని అదేమిటో వారికి తెలియదు. చాలా సార్లు దానిని కలలు లేక ఊహించుకుంటున్నవి అని భావిస్తారు. ఎవరికి తెలుసో చెప్పాలంటే వారి భౌతిక చైతన్యంలో జరుగుతున్నది ఏమిటో తెలిసినవారే వాటిని జ్ఞాప కాలుగా చూస్తారు.

నాకీ రకమైన జ్ఞాపకాలు లెక్కలేనన్ని ఉన్నాయి. కాని ఉన్నత చైతన్యజ్ఞాపకాల కున్న అదే లక్షణం దీని కుండదు. (అది అప్పుడు జ్ఞాపకం గాదు. జీవితాన్ని గురిం చి ఉన్నత జీవులకుండే దర్శనం వంటిది. కాని అది మరింకేదో) నేను మాట్లాడుతున్న జ్ఞాపకాలు చైత్యపురుషుని జ్ఞాపకాలు. వాటికి భిన్నమైన లక్షణముంటుంది. అది వ్యక్తిగతలక్షణం. దానర్థం మనిషి అనే ఓ భావం దేనినో జ్ఞాపకముంచుకోవడం. మిగిలినవయితే పైనుండివచ్చినదర్శనాలు క్రియలోనున్న చైతన్యం జ్ఞాపకాలు. కాని చైత్యపురుషుని జ్ఞాపకాలు మానసికమయినవికావు. ఏమి జరిగిందో ప్రధానంగా చైతన్యదృష్టి నుండి ఏమి జరిగిందో ఆ అనుభూతులు అంతరంగ చలనాలు మాత్రమే జ్ఞాపకమొస్తాయి.

అమ్మ: శిష్యునితో సంభాషణ, నవంబరు 3, 1966

అనువాదం: జి. అరుణామోహన్ (9866117137)

చైత్యపురుషుడు - మరణము వీటి సంబంధం

ప్రశ్న: మరణ కాలాన్ని, పద్ధతిని, అంతరాత్మ నిర్ణయిస్తుందా? మరి, ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు సంభవించినపుడు చనిపోయేవారి ఆత్మలు "సామూ హికంగా ఒకేసారి చనిపోవాలని నిర్ణయించుకొన్నాయని అనుకోవాలా?"

సమా: మానవులలో అనేక మందికి 'సామూహిక విధి' అనేది ఉంటుంది. వాళ్ళ విషయంలో ఈ ప్రశ్నకు తావు లేదు. అందులోనూ వ్యష్టిత్వాన్ని సంతరించుకొన్న ఒక చైత్యపురుషుడు గల వ్యక్తి ఇలాంటి ఉపద్రవాలలో కూడా తాను మాత్రం సజీ

వంగా వుంటాడు. అతని అంతరాత్మ అలా సంకల్పిస్తే ఎవరికైనా అది సాధ్యమే.

ప్రశ్న: శారీరక, మానసిక శక్తుల నుండి విడిపోయి చనిపోయిన తరువాత అంతరాత్మ తన ఉనికిని ఎలా గ్రహిస్తుంది?

సమా: అంతరాత్మ పరాత్పర దైవ అగ్నికీలకు చెందిన ఒక చిన్న నిప్పురవ్వ. అస్తిత్వ యెరుకను కలిగి వుండడానికి పరాత్పరునకు ఒక దేహం వుండవలసిన అవసరం నాకేం కన్పించడం లేదు.

ఇదో క్రొత్త విషయం కాదు. చేతన విస్తృతే మరణము!

ఇతర భావనలన్నీ ఈ మధ్యనే మనలో ప్రవేశించాయి. "మరణము అంటే మనకు ఏ మాత్రము తెలియదు" అనే అభిప్రాయము కలుగుతున్నది. అసలు దాన్ని తెలుసుకోలేమనీ, మరణించిన తరువాత ఏమి జరుగుతుందో అర్థం కాదనీ ఊహాగానాలు మొదలైనాయి. ఇదమిద్ధంగా ఇంకా ఏదీ ఋజువు కాలేదు. పట్టుదలతో తీవ్రంగా ఆలోచించి, నేనొక నిర్ణయానికి వచ్చాను. అదేంటంటే, "అసలు మరణం అనేది లేనే లేదని!"

పైకి అందరికీ 'మరణించినట్లు' కన్పించేదే వుంది. ఇది కూడా పాక్షికమైన దృక్పథమే! నిజానికి వ్యక్తి చేతనలోని స్పందనలలో చెప్పుకోదగిన మార్పు మాత్రం కాదు. బాహ్యస్థితిలో వచ్చే మార్పును కేవలం బాహ్యానికి మాత్రమే పరిమితమైన మార్పుగా గమనించలేక పోవటం, అసలు విషయంపై పూర్తి అవగాహన లేకపోవటం వలననే! చెప్పదలచుకున్న విషయం మీద పట్టు సాధించినవాడు, తనకు అవగాహన అయినంతవరకు, తనలో ఏ మార్పు రాలేదని చెప్పగలుగుతాడు.

The Mother: Coversation with a Disciple, March 7, 1967

మరణం తరువాత ఏం జరుగుతుంది

ఈ విషయంపై ఇదివరలో మీకు ఎన్నోసార్లు చెప్పాను. మళ్ళీ, మళ్ళీ చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. మనం కేవలం ఒకే ఒక స్థితిలో ఉండం. మనలోనే అనేక అస్తిత్వాలు ఉంటాయి. వాటిలో ప్రతిదానికీ తనదైన జీవన ప్రక్రియ కూడా ఉంటుంది. అవన్నీ ఒక (భౌతిక) రూపంలో గూడు కట్టుకొని ఉండి, ఆ రూపం ద్వారా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ఉండటం వలన, మనం కేవలం ఒకే స్థితిలో ఉంటున్నామనే భ్రమ కలుగుతుంది! కాని, నిజానికి ప్రతీ వ్యక్తీ అనేక స్థితులలో

ఉన్న అస్తిత్వాలను కలిగి యుంటాడు. అవన్నీ ఏకకేంద్ర వృత్తాల వంటివి. మనకు భౌతిక శరీరం 'ఎలా వుంటుందో', అలానే ' 'ప్రాణిక శరీరం', 'మానసిక శరీరం' కూడా వుంటాయి. వీటితో పాటు 'చైత్యపురుషుడు' కూడా వుంటుంది. దేహం విడిచిన తరువాత వేటికవి చెల్లాచెదురు అయిపోతాయి. కాని నీవు యోగాభ్యాసంలో ఆరితేరిన వాడవైతే, వాటన్నిటినీ దివ్యత్వం వైపు కేంద్రీకృతం అయ్యేలా చేయగలవు. ఆ విధంగా విభిన్న అస్తిత్వాలన్నీ ఒకటిగా కలిసి యుండగలవు! నీ అంతట నీవు వాటిని సమన్వయం చేయలేకపోతే, మరణానంతరము వేటికని విడిపోయి, అవన్నీ ఎక్కడ నుంచి వచ్చాయో అక్కడకు తిరిగిపోతాయి.

మన 'ప్రాణిక సత్త' విషయంలో అందులోని వివిధ కోరికలు, వేరు వేరుగా వాటి గమ్యాలను చేరుకునే ప్రయత్నంలో వుంటాయి. వాటిని ఒకటిగా ఉంచే భౌతిక శరీరం లోపించటం వలన ఇలా జరుగుతుంది. నీ చేతనను అంతరాత్మిక చేతనతో అనుబంధం చేయగలిగితే, మరణించిన తర్వాత నీ చైత్యపురుష యెరుక నీకుంటుంది. చైత్యపురుష అంతరాత్మిక లోకం లోనికి పోతుంది. అది ఆనందం, సంతోషం, శాంతి, ప్రశాంతి యెదుగుతుండే జ్ఞానాల లోకం.

ఏతా, వాతా చెప్పేది ఏమిటంటే, నీ చేతనను నీవు అదే విధంగా కాపాడుకోవాలంటే దానిని అమరత్వ భావన వైపుగా కేంద్రీకరించాలి లేకపోతే అది కర్పూరంలా గాలిలో కలసిపోతుంది. అట్లా జరిగినా మంచిదే! లేని పక్షంలో దైవశక్తులు, విశిష్ట వ్యక్తులు, తమ, తమ భౌతిక భావనలతో స్వర్గ, నరకాలను సృష్టించి అందులో మనలను బందీలుగా చేస్తారు!

సాధకునతో శ్రీమాత సంభాషణ, సెప్టెంబరు 7, 1968

చైత్యపురుషుడు — లింగ విభేదము

ప్రశ్న: "'పునర్జన్మ' వచ్చినపుడు ముందు జన్మలో స్త్రీ, పురుషులు మరు జన్మలో కూడా అదే ఇదంగా జన్మిస్తారా?" అని ఒకరు నన్ను ప్రశ్నించారు. (తనలోని స్త్రీత్వపు లక్షణాలు తాను గ్రహించగలగటం వలన అలాంటి ప్రశ్న ఉత్పన్నం అయి వుంటుంది.) "చైత్యపురుషునికి కూడా లింగభేదం ఉంటుందా" అనేదే అతని అనుమానం.

సమా: లింగ భేదం ఉంటుందని అనలేము కాని, స్త్రీ, పురుష లక్షణాలు మాత్రం

మరల పొడచూపవచ్చు. పునర్జన్మ ప్రక్రియ ఒక సంక్లిష్టమైన విషయం. (పునర్జన్మలో లింగం మారుతుందనే విషయం). నాకు తెలిసినంత వరకు పునర్జన్మ కొన్ని ప్రత్యేక పోకడలను ప్రదర్శిస్తుంది. వ్యక్తులు సాధారణంగా అదే బాటలో ముందుకు సాగుతారు. కాని, మార్పు ఉండదని చెప్పలేము. కొందరి విషయంలో ఈ మార్పు కలుగవచ్చు. కాని, కొందరు మగవారిలో 'స్త్రీ లక్షణాలు' ఉండటం జరిగితే వారు క్రిందటి జన్మలో స్త్రీలే అయి వుంటారని భావించ నవసరం లేదు! పూర్వజన్మ ప్రక్రియలో ఒక భాగంగా అది సంభవించి యుండవచ్చు. సర్వ సాధారణంగానే, స్త్రీ, పురుషులలో కొన్ని లక్షణాలు సమానంగానే ఉంటాయి కదా! మానసిక మూర్తిమత్వానికి చెందిన కొన్ని పోకడలు కూడా పునర్జన్మలో మరల కనిపించవచ్చు. నాకు ఈ లక్షణం పూర్వజన్మలో లేదని ఇదమిద్ధంగా ఎవరూ చేప్పలేరు. అందువలన పునర్జన్మ యాంత్రికంగా జరిగే కార్యక్రమం కాదు. అది ఒక సంక్లిష్ట ప్రక్రియ.

CWSA 28: 548- 49 *శ్రీఅరవిందులు*

శ్రీమాత వివరణ

అసలు అంతరాత్మికమైనదానికి లింగభేదం లేదు. అందులో ఇరువురి లక్షణాలూ ఉండవచ్చు. అది స్త్రీయా, పురుషుడా, అని నిర్ణయించుట సరియైనది కాదు. అది లింగ విభేదానికి అతీతమైనది. వారు చెప్పినట్లు అదొక క్లిష్టమైన ప్రక్రియ. అన్ని అవకాశాలు ఉంటాయి. దేన్నీ అసంభవమని నిర్ణయించలేము.

శ్రీమాత అక్టోబరు 31, 1957

అనువాదం: కె. ఆర్.ఎల్. నరసింహరావు, 9848848291

చైత్యపురుషుని కార్యకలాపాలు

దైవప్రతినిధి

చైత్యపురుషుడు మానవునిలో దైవప్రతినిధి. దైవం యెక్కడో సుదూర ప్రాంతంలో, అందకుండా ఉండేవాడు కాదు. మీరిది గమనించండి దైవం మీలోనే వున్నాడు. కాని మీకు ఆయన గురించి పూర్తి అవగాహన ఉండదు. ఒకవేళ ఉన్నప్పటికీ ... ఆయన ఒక సన్నిధిగా ఉన్నట్లు గాకుండా, ఒక ప్రభావంగానే వ్యవహరిస్తారు, కాని

అది సచేతనాత్మక సన్నిధిగా ఉండాలి. ఏమిటి... ఎలా... అతడే విధంగా చూస్తూ ఉంటాడు అని ప్రతిక్షణం మీలో మీరు ప్రశ్నించుకుంటూ ఉండాలి. ఇది ఏ విధంగా ఉంటుందంటే: మొదట దైవం ఎలా వీక్షిస్తాడు తరువాత దైవం ఏ విధంగా సంకల్పిస్తాడు, ఆపై ఏ విధంగా దైవం వ్యవహరిస్తాడు అని. దీనికోసం సుదూర ప్రాంతాలకు పోవలసిన అవసరం లేదు. ఆయన సరిగ్గా యిక్కడే వున్నాడు. ఈ క్షణమే మన పాత అలవాట్లు అన్నీ, సాధారణమైన అచేతన, మనం ఆయనను చూడకుండా, అనుభూతి చెంద కుండా నిరోధించే ఒక రకమైన తెరను మన మధ్యకు తీసుకువస్తాయి. మీరు తప్పనిసరిగా ఆ తెరను ఎత్తి వేయాలి. తప్పనిసరిగా ఎత్తివేయాలి.

వాస్తవానికి మీరు సచేతన ఉపకరణాలుగా మారాలి.... సచేతనత్వం ... దైవంపట్ల సచేతనత్వం

సాధారణంగా దీనికి పూర్తి జీవితకాలం కొన్ని సమయాలలో, కొంతమందికి చాలా జీవితకాలాలు పట్టవచ్చు. ఇక్కడ, ప్రస్తుత పరిస్థితులలో, మీరు కొన్ని నెలలలోనే సాధించగలరు.


CWM 12: 428 శ్రీమాత

శ్రీమాతకు వాస్తవంగా శరణాగతి చెందినపుడు ఆ పనికి లేదా సాధనకు అవసరమైనదంతా వికాసవంతంగా వృద్ధి చెందుతుంది. ప్రధాన రహస్యాలలో అది ఒకటి. సాధనకు చెందిన కీలకమైన రహస్యం.

CWSA 32: 154 శ్రీఅరవిందులు

ఆంతరంగిక మార్గదర్శి

సాధారణంగా చైత్యపురుషుడు వ్యక్తికి మార్గదర్శనం చేస్తాడు. దీని గురించి ఆ వ్యక్తికి తెలియదు. ఎందుకంటే దానిపట్ల సచేతనుడై ఉండడు. కానీ, సాధారణంగా అతడు నిర్దేశం చేస్తూనే ఉంటాడు. ఎవరైతే పూర్తి జాగరూకతతో ఉంటారో వారికి దాని గురించి తెలుస్తుంది. అయితే ఎక్కువ మందికి దీని గురించి కొద్దిగా కూడా పరిజ్ఞానం ఉండదు. ఉదాహరణకు, వారు వారి ప్రాపంచిక అజ్ఞానంలో ఏదైనా చేయాలనుకున్నప్పుడు దానిని వారు చేయగలసామర్థ్యం కలిగి ఉన్నప్పుడు, వారు ఇంకేదో చేసే విధంగా పరిస్థితులు మారిపోతచాయి. వారు అరుస్తూ, ఉరుముతూ లేదా విధి దుఃఖకరమైనదని లేదా భగవంతుడు అధర్ముడు అని లేదా మరో



హృదయమందొక సజీవ రూపమాసీనమైయుండె
అదియె మూలం, ప్రధాన ఆధారం
ఊర్ధ్వమందలి నిశ్శబ్దం, ఆంతర మందలి సత్యం
హద్దులు లేని విస్తృతి, లోతు తెలియని ఒక అంశ
దేశమందలి యీ సమస్త మార్మిక ప్రదర్శనల సత్యమది
పెనగులాటలు మనలగొని పోవు నా పరమ సత్యం వైపు
మన జీవితాల నిగూఢ అద్భుతార్థమ్మది.
భగవంతుని తుట్టెలలోని మకరంద నిధి
చీకటి ముసుగులో జ్వలించుచుండు వైభవమ్ము
మనలోవున్న ప్రపంచానందపు బంగారు మూలం
మరణ ముసుగేసుకొన్న మన అమరత్వం
పుట్టుక లేని మన దివ్యత్వపు ఆకారమది.
మార్పునొందు వాటి శాశ్వత బీజం నిదురించే
మనలోని లోతులందు, మన విధిని మనకోసం కాపాడుచుండునది

సావిత్రి 49 — శ్రీఅరవిందులు

అనువాదం: కె. ఆర్.ఎల్. నరసింహరావు, 9848848291

రూపంలో (అది వారు విశ్వసించిన దానిపైన ఆధారపడి ఉంటుంది.) ఫిర్యాదు చేస్తారు. చాలా మటుకు ప్రతీ సందర్భం వారి ఆంతరంగిక అభివృద్ధి కొరకు ఎక్కువగా అనుకూలమైనదిగా ఉంటుంది. సహజంగానే మీరు చైత్యపురుషుడిని మీ కోసం ఒక సుఖవంతమైన జీవితంకోసం, ధనం సంపాదించుటకోసం కుటుంబానికి గర్వకారణమైన సంతానాన్ని పొందుట కోసం సహాయం కోరితే వాస్తవానికి మీకు ఆ చైత్యపురుషుడు సహాయం అందించడు. అయితే అతడు మీలో దేనినో మేల్కొలుపుటకు అవసరమైన అన్ని పరిస్థితులను కల్పిస్తాడు. తద్వారా మీ చైతన్యంలో దైవంతో ఐక్యం కావలసిన అవసరం జనిస్తుంది. అత్యుత్తమ ప్రణాళికలు మీరు వేసి, అవి విజయవంతమైతే, మీరు మీ ప్రాపంచిక అజ్ఞానంలో, మీ తెలివితక్కువ కోరికలు, లక్ష్యం లేని కార్యకలాపాలలో మరింతగా కూరుకుపోతారు.

అలాంటప్పుడు మీకు ఒక గట్టి దెబ్బ తగిలి గతంలో మీరు కోరుకున్నవి మీకు నిరాకరించబడి, మీరు వేసిన ఈ పథకాలు విచ్ఛిన్నమైనపుడు, మిమ్మల్ని మీరు వ్యర్థునిగా భావించినప్పుడు, అలా కొన్ని సమయాలలో ఈ వైరుధ్యం వాస్తవమైన నిగూఢమైన దానివైపు తలుపులు తెరుస్తుంది. మీరు గనక కొంత జాగరూకతతో ఉండి వెనుకకు చూసినప్పుడు, మీరు కొంచెంగానైనా నిజాయితీతో ఉన్నట్లైతే మీరు అంటారు కదా "ఆహా సరిగ్గా ఉన్నది. ఇంతకీ నేను అది కాదు. అది ప్రకృతి లేదా దైవానుగ్రహం లేదా నా చైత్యపురుషుడు దీనిని చేసాడు."

CWM 5:394 శ్రీమాత

అంర్గత శోధక దీపిక

దీని నైజం దైవం వైపు లేదా ఉన్నతం వైపు ఏకోన్ముఖంగా ఉంటుంది. ఏక లక్ష్యంతో చర్యలోనూ, గమనంలోనూ మృదువుగా ఉంటుంది. ఒకే ధ్యేయంతో పోయే బుద్ధిలా లేదా ప్రస్తుత పాలనా యుక్తితో స్వపక్ష దురభిమానాన్ని, ఆవేశాన్ని చూపే ఏకోన్ముఖమైన ప్రాణిక శక్తిలా ఇది దిశాపరమైన సంకుచిత ధోరణిని సృష్టించదు. ఇది ప్రతిక్షణం సత్యం వైపుకు ఖచ్చితమైన, సరళమైన మార్గాన్ని సూచిస్తుంది. దానికదిగానే సహజంగానే చెడు నుండి మంచి నిర్ణయాన్ని వేరుచేసి చూపుతుంది. ఒకదానితో ఒకటి అతుక్కొని కలగాపులగమైన అదైవికం నుండి దైవం వైపుకు సాగే కార్యవిధానాన్ని విడుదల చేస్తుంది. దీని పని స్వభావంలో మారవలసిన దానినంతటినీ

చూపించే శోధక దీపికలా ఉంటుంది. బాహ్యాంతరిక అస్తిత్వానికి చెందిన రసాత్మక పరివర్తనకు, పరిపూర్ణత్వానికై ఒత్తిడి చేసే ఒక జ్వాలను కల్గి ఉంటుంది. ఇది సర్వత్ర దైవిక సార పదార్థాన్నే చూస్తోంది. కాని ఒక పై తొడుగును, దోబూచులాడే మారు రూపాన్ని తిరస్కరిస్తుంది. సంకల్పబలాల అదుపుపై ఆనందం, ప్రేమ సౌందర్యాలపై ఒత్తిడి తెస్తుంది. కాని ఇది అజ్ఞానానికి సంబంధించి, తాత్కాలిక ప్రస్తుత మామూలు సత్యాన్ని అతిక్రమించగల జ్ఞానంతో ఉన్న సత్యంపై, సాధారణ ప్రాణిక సుఖంగాక అంతరిక హర్షంపై — ప్రాణిక సుఖం శుద్ధపరచే వేదన, దుఃఖం కంటే దిగజార్చే అల్ప సంతోషాలకే ప్రాధాన్యత నిస్తుంది. ఆహంకారిక వాంఛలకు కట్టుబడి, దాని పాదాలు ఊబిలోకి కూరుకుపోకుండా ఊర్ధ్వంగా సాగే ప్రేమపై, సనాతనానికి భాష్యం చెప్పే పురోహిత స్థాయిని తిరిగి తెచ్చుకునే సౌందర్యంపై ఒత్తిడి తెస్తుంది. బల, ఇచ్ఛ, అదుపు, నియంత్రణలు అహంకారానికి కాక ఆత్మకు ఉపకరణాలు అయ్యేందుకు వాటిపై ఒత్తిడి తెస్తుంది. దీని ఇచ్ఛాసంకల్పం జీవితాన్ని దివ్యం చేయడానికి, దీని అభివ్యక్తి ఉచ్ఛతర సత్యానికి చెందినది. దైవానికి శాశ్వతునికే దీని శ్రద్ధాన్విత సమర్పణ.

CWSA 23: 155 — *శ్రీఅరవిందులు*

అనువాదం: హోతా ఈశ్వరకృష్ణ (8919515393)

దైవం దిశగా ఒత్తిడి

పవిత్రమైన ప్రేమ, సంతోషము, ఏకత ద్వారా దైవం దిశగా ఒత్తిడి చేస్తూ, ఉండటం చైత్యపురుష అత్యంత స్వాభావికమైన లక్షణం. అది ఎక్కువ కోరుకొనేది దివ్యప్రేమను. భగవత్ప్రేమ తన ప్రేరణ, తన గమ్యం, ప్రారంభదశలో ఉన్న తేజోగుహపై వెలిగే సత్యతార, లేదా మనలో యింకా నిగూఢంగా ఉన్న యిప్పుడే ఉదయిస్తున్న దైవత్వపు నిగూఢమైన ఊయల తాను ప్రవర్థమానమయ్యే తొలి దీర్ఘ దశలో యింకా పరిపక్వం కాని ఉనికిలో ఈ భూలోకపు ప్రేమ, వాత్సల్యం మృదుత్వం సహృదయత, సఖ్యత, ఉదారత, సౌదర్యమంతా శాంతము, సౌకుమార్యం, సున్ని తత్వం వెలుగు, ధృఢత్వం, ధైర్యంపై ఆధారపడి మానవ ప్రకృతి స్థూలతను సాధారణతను తీర్చిదిద్ది స్వచ్ఛంగ చేస్తుంది. కానీ తనకు తెలుసు తమ అత్యున్నత స్థితిలో మానవ కార్యకలాపాలు ఎంత మిశ్రితమైనవిగా ఉంటాయో వాటి పతనమైన

అధ్వాన్న స్థితిలో అహంకారమనే గుర్తును ముద్రవేసుకొని తమను తాము మోస గించుకొనే భావావేగ దౌర్బల్యానికి గురయ్యే ఆత్మ కదలికలను అనుకరించే నిమ్న ప్రకృతి లాభాన్ని పొందుతుందని.

ఉదయిస్తూనే సంసిద్ధంగా ఉండి పాతబంధాలను, అపరి పూర్ణమయిన భావావేశ కార్యక్రమాలను ఛేదించి వాటి స్థానే ఉన్నతమయిన ఆధ్యాత్మిక సత్యపు ప్రేమ ఏకతను ఉంచుతుంది. అప్పటికీ మానవ రూపాలను కార్యకలాపాలను అనుమ తిస్తుంది. కాకపోతే ఓ షరతు మీద. ఏమిటంటే అవి ఆ ఏకత్వపు దిశగా మాత్రమే వుండాలి. అది ఉపయోగకరమైన బంధాలను మాత్రమే ఆమోదిస్తుంది. మనసు హృదయాలలో గురుభక్తిని, దైవోన్ముఖులైన వారి సాంగత్యము, అజ్ఞాన మానవ, జంతు ప్రాణులపై ఆధ్యాత్మికదయ, అన్నిటా భగవంతుని దర్శించుట వలన వచ్చే సౌందర్యం యొక్క సంతోషం, ఆనందం, సంతృప్తి, ఇది ప్రకృతిని అంతరంగంలో మునకవేయించి, అంతర్భూతంగా హృదయంలో రహస్య కేంద్రంలో ఉన్న దైవంతో సంగమించేటట్లు చేస్తుంది. ఆ పిలుపు ఉన్నప్పుడు అహంకారపు దూషణ ఉండ దు. కేవలం బాహ్యమైన సర్వమానవ శ్రేయస్సు యొక్క పిలుపునుండి లేదా దైవం బాధ్యత, పరోపకారం లేదా ఆకాంక్షనుండి లేదా దైవంపట్ల ఉండే ఆకర్షణ యొక్క విధేయత నుండి మళ్ళించటం లేదా మోసగించటం చేయవచ్చు. అది వ్యక్తిని ఒక అతీతమైన అలౌకిక ఆనందంలోకి లేవనెత్తుతుంది. అత్యున్నతమయిన దానిని అందుకోవటానికి ఉత్థాన మవుతున్న తన రెక్కలను క్రిందకు లాగే ప్రాపంచికమైన అన్నింటినీ త్యజించటానికి సంసిద్ధమౌతుంది. ఈ ప్రపంచాన్ని ద్వేషం, ఘర్షణ, విభజన, అంధకారం, వైరుధ్యాలను కలిగించే అజ్ఞానంనుండి విడిపించాలి. పరివర్తన చెందించమని విశ్వాతీతమయిన సౌందర్యం, ప్రేమలకు పిలుపునిస్తుంది. అది విశ్వజనీన మయిన దివ్యప్రేమకు, అనంతమయిన దయకు, సర్వజనులకూ తీవ్రమైన గాఢమయిన సత్ సంకల్పం, దివ్యజనని పరిష్వంగంలోకి ఆమె బిడ్డలందరినీ చేర్చాలనీ, ఈ విశ్వజనీన అచేతననుండి ప్రపంచాన్ని రక్షించటానికి మహాంధకారంలోకి దిగిన దివ్య వాత్సల్యానికి తెరచుకుంటుంది.

CWSA 23:156 శ్రీ అరవిందులు

అంతరాత్మ గళం

సాధారణ ప్రజ్ఞ యొక్క గళం-నైతికమూ, ధార్మికమయినది. మంచి, చెడులమధ్య వ్యత్యాసాన్ని గుర్తించి మంచి చేయటానికి మనలను ప్రోత్సహించి చెడుచేయకుండా నివారిస్తుంది. ఈ స్వరం సాధారణ జీవితంలో చాలా ఉపయోగకరం. ఒక వ్యక్తి తన చైత్యపురుష ఎరుకను పొంది, పూర్తిగా దానిచే నడిపించబడేంతవరకూ వేరే మాటలలో చెప్పాలంటే సాధారణ మానవత నుండి ఎదిగి సర్వాహంకారం నుండి స్వతంత్రుడవై భగవత్సంకల్పానికి ఒక చైతన్యవంతమయిన ఉపకరణంగా మారే వరకూ ఉపయోగకరం. స్వయంగా భగవదంశ కావటంచేత అంతరాత్మ అన్ని నైతిక, ధార్మిక అభిప్రాయాలకు అతీతంగా ఉంటుంది. దివ్యమైన వెలుగులో స్నానించి దానిని అభివ్యక్తం చేస్తుంది. కాని అహం పూర్తిగా కరిగిపోయినపుడే అది నిజంగా సంపూర్ణ వ్యక్తిని సాధించ గలుగుతుంది.

CWM 16: 248 శ్రీమాత

చైత్యపురుష: గురువు ఆవశ్యకత

అంతిమంగా గురువు చేసే దేమిటి? అతను అనుసంధానిస్తాడు. (కలుపుతున్నట్లుగా సంజ్ఞ) అతను ఒక కొక్కెం తప్ప మరింకేది కాదు. అతను తన శక్తిని మీకు యివ్వడం లేదు. (అతను యిస్తున్నానని భావిస్తాడుకానీ అది నిజం కాదు.) అతను ఒక కొక్కెం మాత్రమే. అతను దివ్యశక్తితో మిమ్మల్ని అనుసంధానిస్తాడు. అతను లేకుండా ఆ అనుబంధం నీకు సాధ్యం కాదు. కానీ గురువు అవసరం లేనివారు గురువు లేకుండా ఆ అనుసంధానాన్ని పొందగలరు.

అది అతను తన జేబులోంచి బయటకు తీసి మీకు సమర్పించడు. అది అసలు అలా ఉండదు. అది కేవలం అనుసంధించగల శక్తి.

(నిశ్శబ్దం)

చివరిగా అది కేవలం చైతన్యానికి సంబంధించిన ప్రశ్న. జనులు (సాధారణ జనులు)ఒక స్థాయిని చేరుకొనే చైతన్యాన్ని కలిగి ఉంటారు. (సాధారణంగా యిది మరీ అంత దూరం కానిది) దానికి అతీతమయినదంతా వారికి అచేతన మయినది. (అది చైతన్యంతో నిండి ఉన్నప్పటికీ) వారు దానితో సంబంధం కలిగి ఉండరు

కాబట్టి వారికది అచేతనం. రాత్రి మీరు మరొక స్థితిలోకి మేల్కొంటారు. చైతన్య వంతమై ఒక స్వప్నంలోకి (జనులు కల అని పిలిచేది అదొక అనుభవం) తిరిగి మీరు సాధారణ చేతనలోకి వచ్చేస్తారు. కానీ ఈ రెండూ చేతనల మధ్య సంబంధం ఉండదు. మీరు ఆ కలను గుర్తుంచుకోరుకూడా. ఒక పద్ధతిలో సాధన ద్వారా రెం టి మధ్యసంబంధం ఏర్పడుతుంది. ఒకసారి సంబంధం ఏర్పడిన తర్వాత గుర్తుపెట్టు కోవడం చాలా సులభం. కానీ చేతనను విస్తరింపచేసుకోవడం కష్టతరమైన విషయం.

ముఖ్యంగా గురువు నిజమైన శక్తి ఏమిటంటే అంతరాయాలను పూరించటం. మిమ్మల్ని అనుసంధానించటం. మీరు ఉన్నత స్తరాలలో ఉన్నప్పుడు మిమ్మల్ని అత్యున్నతమయిన దానితో కలపటం మీలోని మీ అంతరాత్మతోనో, చైత్యపురుష తోనో మిమ్మల్ని అనుసంధానించటం లేదా పరమ చైతన్యంతో మీకు సంస్పర్శ కలిగించటం కానీ అది అందరూ చేయలేరు.

శ్రీమాత శిష్యునితో సంభాషణ. జూలై 10,1963

పదార్థాన్ని దైవంతో అనుసంధానించటం:

ప్రశ్న: చైత్యపురుష చేసే పని ఏమిటి?

సమా: చైత్యపురుషకేదైనా పని ఉండాలనుకుంటున్నావా? నువ్వు సరిగ్గా ఏం చెప్పా లను కుంటున్నావు. దాని విధులేమిటీ అనా? మంచిది. ఇలా చెప్పవచ్చు. అది విద్యుతుద్పాదక యంత్రాన్ని విద్యుద్దీపంతో కలిపే తీగవంటిది.

ప్ర: విద్యుత్పాదకయంత్రమంటే ఏమిటి? విద్యుద్దీపం అంటే ఏమిటి?

సమా: ఆ మనమక్కడే ఉన్నాం. జనరేటర్ ఏమిటి? దీపం ఏమిటి? సరిగ్గా అదే. ఏది జనరేటర్ ? ఏది దీపం? లేదా ఎవరు జనరేటర్ , ఎవరు దీపం?

ప్రశ్న: భగవంతుడు జనరేటర్. శరీరం దీపం.

సమా: శరీరం కనిపించే అస్తిత్వం.

ఆ విధంగా దాని పని అదే. దీని అర్థం ఏమిటంటే పదార్థంలో అంతరాత్మ లేక పోతే దేహానికి దైవంతో ప్రత్యక్ష సంబంధం ఉండదు. పదార్థంలో అంతరాత్మ ఉం డటం వలన సంతోషకరంగా పదార్థానికి దైవానికి మధ్య సంబంధం ప్రత్యక్షంగా ఉంటుంది. మనుషులందరికీ చెప్పవచ్చు. మీలో భగవంతుడున్నాడు. "మీరు మీ లోకి ప్రవేశించినపుడు మీరాయనను కనుగొంటారు అని" ఇది మానవులకు లేదా

పృథ్వీపై వసించే వారికి ప్రత్యేకం

CWM 6:160

స్ఫూర్తిని అందుకోవడం

చైత్యపురుష, లేదా చైత్యపురుష చేతన మాధ్యమంగా స్ఫూర్తిని పొందటం జరుగుతుందా? సాధారణంగా అవును. ఉన్నత స్తరాలతో మీ తొలి అనుబంధం అంతరాత్మ తోనే. ఖచ్చితంగా ఆంతరిక అంతరాత్మ వికసినం, సాధించకముందే ఈ స్ఫూర్తులను పొందటం కష్టతరం. అది ఒక మినహాయింపుగా కొన్ని అసాధారణ మైన పరిస్థితులలో ఒక కృపగా సంభవించవచ్చు. కానీ నిజమైన అనుబంధం అంతరాత్మ ద్వారా వస్తుంది. ఎందుకంటే ఈ చైత్యపురుష చేతన దివ్యసత్యంతో మహత్తరమైన సంబంధం కల ఖచ్చితమైన మాధ్యమం.

CWM 10:5 *అనువాదం: డా. సరోజా ప్రసాద్, 9704198298*

అతిమానస జీవనానికి సింహద్వారం

మానసికస్థాయి నుండి అతిమానస జీవనంలోకి పోవడం, జీవితంలో ఒక నిర్దిష్ట అంతరాత్మిక భావావేశం – అది పరావర్తనంలా ఉంటుంది; పదార్థంలో దైవసన్నిధికి చెందిన కాంతిమయ ప్రతిరూపంలా ఉంటుంది. – నుండీ అతిమానస చైతన్యంలోకి సాగిపోవడం కంటె చాలా కష్టమని చెప్పాలి, అత్యున్నత బౌద్ధికపరమైన ఊహతో ఏదో ఒక అతిమానస కంపనంలోకి పోవడంకంటే ఇది చాలా సులువు. బహుశా ఈ శబ్దమే మనలను తప్పుదారి పట్టిస్తుందేమో మరి. అందుకే బహుశా అతిమానసం అని పిలవడం వల్లనే మనం దానిని ఒక ఉచ్ఛతరమైన, బౌద్ధికమైన మానసిక ప్రక్రియ ద్వారా చేరుకోవాలని కోరుకుంటున్నామా? వాస్తవానికి ఇది ఎంతో భిన్న మైనది.

మీలో ప్రతి ఒక్కరూ మీ చైత్యపురుషను కనుగొని దానితో ఏకం కాగలిగితే సమస్యలన్నీ సమసిపోతాయి.

మానవులలో చైత్యపురుష భగవంతుని ప్రతినిధి. భగవంతుడు ఎక్కడో దూరంగా అందకుండా లేడు. మీ లోనే ఉన్నాడు. కానీ మీకు పూర్తి స్పృహ లేదు.

శ్రీమాత శిష్యునితో సంభాషణ ఫిబ్రవరి 8, 1973

అలాంటి ఉచ్ఛమైన, ఎంతో శుద్ధమైన బహు ఉన్నత మేధోపరమైన కార్యకలాపంతో మనిషి ఒక విధమైన నిర్జీవ నిర్వీర్యమైన కల్పనతో సుదూరంగావున్న కొడిగట్టిన కాంతిలోకి సాగిపోతున్నట్లు కనిపిస్తాడు.

నిజమైన సహజ అతిమానస అనుభవం నుండీ దారి తప్పిపోయినట్లే అది. ప్రపంచంలో వ్యాపిస్తూ, విస్తరిస్తూన్న ఈ క్రొత్త మూలకంలో ఒక నును వెచ్చదనం ఒకశక్తి, ఒక ఆనందం. తీవ్రస్థాయిలో ఉంది. దాని ప్రక్కన ఈ బౌద్ధిక కార్యకలాపం చచ్చుబడినట్లు, శుష్కించిపోయిన దానిలా కనిపిస్తుంది. అందుకే ఈ విషయం గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంతమంచిది. ఒకే ఒక్క క్షణం ప్రగాఢ యధార్థ ప్రేమకు సంబంధించిన ఒకే ఒక్క ప్రేరణ, ఒక క్షణిక అవగాహన భగవంతుని కృపలో నిక్షిప్తమై ఉంటుంది. అది తక్కిన అందుబాటులో ఉన్న అన్ని వివరణల కంటే కూడా నిన్ను నీ లక్ష్యాన్నికి ఎంతో దగ్గరకు తీసుకుపోతుంది.

CWM 9:325 శ్రీమాత

చైత్యపురుషుడు అతిమానస యోగం

అంతరాత్మ దివ్యసత్యంతో నేరుగా సంబంధం కల్గి ఉంటుంది. కాని అది మనిషిలోని మనస్సు ప్రాణిక అస్తిత్వం భౌతిక స్వభావంతో కప్పబడి ఉంటుంది. (తైత్తరీయ ఉపనిషత్తులో ప్రస్తావించిన మనో, ప్రాణ, అన్నమయ కోశాలు) ఒక వ్యక్తి యోగాన్ని అభ్యసించి మనస్సులోనూ, హేతుబుద్ది లోనూ వెలుగుల్ని అందు కోవచ్చు. శక్తిని వశం చేసుకొని ప్రాణమయకోశంలో అన్నిరకాల అనుభవాలను భౌతిక సిద్ధుల్ని కూడా తనలో నెలకొల్పు కోవచ్చు. కాని వాటి వెనుక నిజమైన ఆధ్యాత్మిక శక్తి ఆవిష్కృతమవ్వక పోతే వాస్తవమైనది అక్కడ జరిగి ఉండనట్లే లెక్క. ఈ యోగంలో అతిమానస సత్యప్రకాశానికి ఆఖరికి పరమానందానికి తక్కిన దాని నంతా తెరచిపెట్టేది చైత్యపురుషుడు. మనస్సు దానికదిగా దాని స్వంత ఉన్నత స్థాయిలకు తెరచుకొంటుంది. ఇంకా స్వయంగా తననుతాను నిశ్చలం చేసుకొని నిర్గుణంలోకి తనను విస్తరింప జేసుకోగలదు కూడా. ఒక రకమైన నిష్క్రి యమైన విముక్తి లేదా నిర్వాణంలో ఆధ్యాత్మీకరించు కోగలదు. కాని అతి మానస చేతన ఆధ్యాత్మీకరించబడిన మనస్సు ఒక్కదానిలోనే తగినంత ఆధారాన్ని ఏర్పాటు చేసుకోలేదు. లోలోపలి అంతరాత్మ మేలుకొన్నప్పుడు మామూలు మానసిక, ప్రాణిక,

భౌతికాల్లో నుండీ అంతరాత్మిక చేతనలోకి కొత్త పుట్టుక జరిగితే అప్పుడు ఈ యోగాన్ని అనుష్ఠించవచ్చు. లేకపోతే కేవలం మనసుకున్న శక్తి ద్వారా లేదా ఇంకే యితర భాగం ద్వారా నైనా ఇది అసాధ్యం. భౌద్ధికమైన జ్ఞానం లేదా మానసిక ఉపాయాలు లేదా కొంత ప్రాణిక వాంఛకి అతుక్కుని ఉండటం కారణంగా అంతరాత్మిక పరమైన కొత్త జననంపట్ల తిరస్కరణ మాతకి నవజాత శిశువు కావడంలో నిరాకరణ వుంటే సాధనలో వైఫల్యం ఎదురవుతుంది.

CWSA 30:337-38 — *శ్రీఅరవిందులు*

అంతరాత్మిక దర్పణం

ఒక నివారణోపాయం ఉన్నది. లోపల దారిని సూచించే ఒక దర్పణం ఎప్పుడూ ఉండాలి. తన భావాలు, ఆవేశాలు, ఇంద్రియ స్పందనలన్నింటిని ప్రతిబింబించే ఒక అద్దాన్ని లోపల చక్కగా అమర్చుకోవాలి. వాటినన్నింటినీ ఆ మనిషి ఆ అద్దంలో చూస్తాడు. కొన్ని చూడడానికి అందంగా హాయిగా ఉండవు. వాటిలో కొన్ని అందంగా ఆహ్లాదంగా ఉంటాయి. అన్నింటినీ కలిపి ఆ అద్దం ముందు పెట్టాలి. ఇలా దీనిని అవస రమైతే రోజులో వందసార్లు అయినా చేయాలి. నిజానికి ఇది చాలా ఉత్సాహాన్ని రేకెత్తించే అంశం. అక్కడ ఆ అంతరాత్మిక దర్పణం చుట్టూ పెద్ద వృత్తాన్ని గీసుకోవాలి. అన్ని అంశాలను దాని చుట్టూ పేర్చాలి. అక్కడ అది ఏదో అంతమంచిగా, సరిగ్గా లేకుండా అద్దం మీదకి ఈ నీడను తెస్తుంటే ఆ అంశాన్ని అక్కడ నుండి వేరొక చోటుకు మార్చాలి. దానిని సంస్కరించాలి. అక్కడ దానికి వివరించి చెప్పుకొని, అవగాహన కల్గించుకోవాలి. ఆ చీకటిలోనుండీ బయటపడి తీరాలి. ఇలా నీవు చేసుకొన్నావంటే, నీకు ఇక విసుగు పుట్టదు. మనుషులు నిర్దయులుగా ఉన్నా, చిత్తంలో ఉదాసీనత చోటు చేసుకొన్నా తన పాఠాలు తనకు బోధపడకున్నా ఈ అద్దంలో చూడటం మొదలుపెడతాడు. ఇక ఆ వ్యక్తి. ఇది భలే ఉత్సాహంగా ఉంటుంది. అతడు తనలో నిజస్వభావాన్ని చూస్తాడు. "నేను చాలా చిత్తశద్ది కలవాడిని అనుకొన్నానే!" కాని యే మాత్రం కాదు. *CWM 5:10*

సత్యావిర్భావం

చైత్యపురుషుడు సత్యచేతన చేత నడుపబడుతుంది. సత్యమనేది ఒక విధంగా

శాశ్వత స్వయంస్థిత అస్తిత్వం. అది ఏ స్థల కాలాదుల పైనా ఆధారపడదు. కనుక చైత్య పురుషుడు కూడా ఒక జీవునిగా ఎదుగుతూ, రూపొందుతూ, వృద్ధి చెందుతూ మరింత ప్రత్యేకంగా తనను తాను ఒక వ్యక్తిగా తయారుచేసుకొంటుంది. ఈ విధంగా సత్యాన్ని ఏకం, ధృవం అయిన పరమ సత్యాన్ని అభివ్యక్తపర్చ గల్గేంత సమర్థవంతం అవుతుంది. చైత్యపురుషుడు, వికాసశీలమైన జీవి. అంటే చైత్య పురుషునికి, సత్యానికి మధ్య ఉన్న సంబంధం వికాసోన్ముఖమైనది. ఆంతరిక సత్యాన్ని తెలుసుకొనకుండా అదే సమయంలో వ్యక్తిలోని చైత్యపురుషుని తెలుసుకోవడం సాధ్యం కాదు.

CWM 15:305-06 శ్రీమాత

చైత్యపురుషుడు: పార్థివ జీవన పరిపూర్ణత

లోపల ఒక అంతరాత్మిక అగ్నిని రగిలించాలి. దానిలో దైవం పేరిట సమస్తాన్ని వ్రేల్చాలి. ఆ అగ్నిలో భావావేశాలన్నీ వాటి క్షుద్ర మూలకాలను విదిల్చివేసుకొనేలా వాటిపై ఒత్తిడి పెట్టాలి. ఉన్న అదైవిక వక్రపోకడలన్నీ దహనం కావాలి. ఇంకా యితరాలు వాటి లోటుపాట్లును జారవిడవాలి. ఆ జ్వాల నుండీ, ధూపం నుండీ, సుగంధం నుండీ, ఒక అమలిన విశుద్ధ దివ్యప్రకాశం బృహత్ ప్రేమోత్పన్న శక్తి ఉబికి వచ్చేవరకూ దహనకాండ జరగాలి. అక్కడ పైకి తరలి వచ్చే దివ్యప్రేమ మనిషిలోని దైవం వైపుకు సాగే ఒక అంతర భావోద్వేగంగా, అన్ని జీవులూ సక్రియ విశ్వజనీన సమానత్వంలో ఉన్న సంవేదనగా విస్తరిస్తుంది. అది జీవన పరిపూర్ణత్వాన్ని కల్గించే సామర్థ్యం అవుతుంది. సౌభ్రాతృత్వమనే మానసిక అసమర్థ ఆదర్శం కంటే ఇంకా అధిక యధార్థమైన పరికరంగా ఎప్పటికీ నిలిచిపోతుంది. ఈ అన్ని చర్యల్లోకి ధారాపాతంగా జరిగే ప్రేమ గ్రుమ్మరింపు మాత్రమే ప్రపంచంలో సామరస్యాన్ని, అన్ని ప్రాణుల మధ్య నిజమైన ఏకత్వాన్ని సృష్టిస్తుంది. పాంచభౌతిక ప్రకృతిలో సమర్పిత అభివ్యక్తికి హృదయంగా దివ్యప్రేమ తనకు తాను బహిర్గతం చేసుకొనే వరకూ ఆ దిశగా చివరి వరకూ జరిగే ప్రయత్నాలన్నీ వ్యర్థమే.

CWSA 23:167

మానవ సంబంధాలు, చైత్యపురుషుడు

వాత్సల్యం, ప్రేమ, సున్నితత్వం, స్వాభావికంగా చైత్యపురుష సంబంధమైనవి. ప్రాణికం ఆ గుణాలను కల్గి ఉంటుంది. ఎందుకంటే అంతరాత్మ ప్రాణికం ద్వారా అభివ్యక్త మవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ ఆవేగభరిత అస్తిత్వం ద్వారానే చైత్య పురుషుడు చాల తేలిగ్గా తనను వ్యక్తపరచుకొంటుంది. అది సరిగ్గా హృదయ కేంద్రానికి వెనుక ఉంటుంది. కాని ఈ జీవకోశాలు పరిశుద్ధంగా ఉండాలనీ కోరు కొంటుంది. అంతే తప్ప ప్రాణిక, భౌతికాల ద్వారా తన బహిర్ముఖ అభివ్యక్తిని తిరస్కరించదు. ఈ చైత్యపురుషుడు అంతరాత్మ రూపం సహజంగానే అంతరా త్మకు, అంతరాత్మకు మధ్య ఆకర్షణను సంవేదిస్తుంది. అంతరాత్మకి, అంతరాత్మకి మధ్య సాన్నిహిత్యాన్ని అనుభూతి చెందుతుంది. అంతరాత్మతో అంతరాత్మ యేకం గావడమన్నది కోరుతుంది. ఇటువంటి సంబంధాలే విడిపోనివి, ఎంతో కట్టుదిట్ట, పటిష్టమైనవి. మనస్సు, ప్రాణిక, శరీరాలు అభివ్యక్తికి ఉపకరణాలు, అత్యంత విలువైన ఉపకరణాలు. కానీ ఆంతరిక జీవితం అంతరాత్మ విషయంలో ప్రాథమిక అంశం, ప్రగాఢతమ వాస్తవం. ఇవి దానికి అనుషంగికాలుగా ఊండాలి. దానిచే నియమితులు కావాలి. దాని అభివ్యక్తికి, సాధనాలూ, మాధ్యమాలూ కావాలి.

*

అంతరాత్మిక సంబంధమే నిజమైన సంబంధం. అంతరాత్మ ఏ షరతూ లేకుండా ప్రేమను, శరణాగతిని, దైవంలో ఐక్యతను కోరుతుంది. ఆ అడగడంలో కూడా ఎ లాంటి ప్రాణికమైన కాంక్ష ఉండదు, ఉండేది ఒక ఆకాంక్ష మాత్రమే.

CWSA 32:473

శ్రీఅరవిందులు

అనువాదం: సి. హెచ్ . హర్షవర్ధన్ (9441519210)

సంబంధాలలోని సామరస్యతా రహస్యం

మానవులకు భౌతిక, ప్రాణిక, మానసిక సంపర్కాల మీద ఆధారపడి తమ సంబంధాలను ఏర్పరుచుకునే అలవాటు వుంది; అందువలననే ఇంచుమించుగా అక్కడ ఎప్పటికీ వైషమ్యత, బాధ వుంటాయి. అలా కాకుండా వారు అంతరాత్మ బాంధవ్యాలను ఆధారముగా చేసుకున్నప్పుడు, (అంతరాత్మకు అంతరాత్మకు మధ్యన) సమస్యా

త్మక ప్రకటనల వెనుక గాఢమైన, ఎప్పటికీ నిలిచివుండే ఒక సామరస్యత ఉన్నట్లుగా కనుగొంటారు ఇది జీవితంలోని అన్ని కార్యకలాపాలలో తనను తాను ప్రకటించు కుంటూ, దుఃఖము, అసామరస్యతల స్థానంలో శాంతి, ఆనందాలు నెలకొనడానిక కారణమవుతుంది.

CWM 10:245-46

దుఃఖమునకు విరుగుడు

ఎప్పుడైనా ఒక గాఢ స్థైర్యాన్ని దుఃఖము, ఒక చెడు సందేహము లేదా తీవ్రబాధ మిమ్ములను ముంచెత్తి, నిరాశ లోనికి నెట్టివేస్తే శాంతిని కూడగట్టుకోవటానికి ఒక పొరపడని మార్గమున్నది. మన అస్తిత్వ లోతులలో కేవలం తన పరిశుద్ధత పెరుగుదలతో సమంగా మాత్రమే పెరిగే తేజస్సుతో ప్రకాశించే ఒక వెలుగు వున్నది. ఒక విశ్వజనీన అధిదైవత చేతస్సు అంశమైన ఒక సజీవ వెలుగు అది. ఆ సజీవ వెలుగు విశ్వపదార్థాన్ని సజీవం చేస్తుంది, పరిపోషిస్తుంది, తేజోమయం చేస్తుంది. ఆ వెలుగును చూడటానికి, వినటానికి, దానికి విధేయగా వుండటానికి ఆకాంక్షించే వారందరి వైపుగా పూర్తి స్వాంతనతో, ప్రేమించే క్షమతో ఒక సహాయకుడు ఉన్నాడు. అతడి వైపుగా వున్న నిజాయితీగల, నిరంతర ఆకాంక్ష ఏదైనా వృధా కాదు; ఏ బలమైన, వినయపూరిత విశ్వాసము భంగపడదు, ఏ ఆపేక్ష వంచింపబడదు....

దుఃఖమన్నది ఆవశ్యకమైనది కాదు, కోరదగినది కాదు, కానీ అది మనను చేరి నపుడు, ఎంత సహాయపడుతుంది! అది వచ్చిన ప్రతిసారి మన హృదయము బ్రద్ద లవుతున్నట్లుగా అనుభూతి చెందుతాము, నూతన దిజ్ఞండలాలను వెల్లడి చేస్తూ మన అంతర లోతులలో ఒక తలుపు తెరుచుకుంటుంది. ఇది రహస్య నిధులతో ఇంకా సమృద్ధంగా వుంటుంది, దాని సువర్ణ అభిగమనము వినాశపుటంచున వున్న జీవికి మరొకసారి ఒక నూతన ప్రగాఢ జీవితాన్ని తీసుకువస్తుంది. ఈ అనుక్రమిక అవరోహణం వలన నిన్ను బహిర్గతం చేసే యవనిక తొలగి ఎప్పుడు నిన్ను చేరు తాము, ఓ ప్రభూ, మొత్తం అస్తిత్వమును చొచ్చుకొనవిపోయే జీవితంయొక్క గాఢతను ఎవరు వివరించగలరు, దానిని ముంచెత్తే కాంతి ప్రకాశాన్ని ఎప్పటికీ దానిని రూపాంతరీకరించే ప్రేమ ఘనతను ఎవరు వర్ణించగలరు!

CWM 2:21

శ్రీమాత

విశ్వాసము, చైత్యపురుషుడు

విశ్వాసము ఒక ప్రత్యేక అంతరాత్మిక వ్యవహారం.

CWM 10:288

ప్రతి ఒక్కరు తన చైత్యపురుషుడిని కనుగొని దానితో నిర్దిష్ట సంయోగం చెందడం అనివార్యం. చైత్యపురుషుడి ద్వారా మాత్రమే అతిమానసము తనను తాను అభివ్యక్తం చేసుకొంటుంది.

CWM 15:108-09

మనుష్యులు చాలా మంది, చాలా మంది మనస్సులోనే వుంటారు: ఎక్కువ మానసిక క్లిష్టతలతో వుంటారు.... వాటి నుండి ముందుకు సాగలేరు .(దరవగాహనా సంజ్ఞ). అది అంతం లేని ప్రక్రియ. అదే వారిని దెబ్బకొడుతుంది. యుద్ధాలు, జగడాలు, సంఘర్షణలు అవసరమయ్యేట్టు చేస్తుంది.

ప్రపంచమును రక్షించడానికి ఎప్పటికీ తన వైపు తాను మళ్ళటం కన్నా గాఢమైన విశ్వాసము, అంతరాత్మిక ఆకాంక్ష, అత్యుత్సాహము, ఆత్మార్పణ అవసరమౌతాయి....

ఆత్మార్పణ, ప్రపంచాన్ని రక్షించడాని కవసరం.

మానసిక విశ్వాసము సరిపోదు, అంతరాత్మిక తీవ్రత అవసరం, అంటే ఆత్మ నివేదన, ఆత్మత్యాగము అవసర మవుతాయి.

శ్రీమాత: శిష్యుడితో సంభాషణ, అక్టోబరు 19, 1967

అనువాదం: సునీత శేఖర్ ((9346235467)

అఖిల

అఖిల భారత పత్రిక

డిశంబరు 2019

అంతరాత్మ అన్వేషణలో

విషయసూచిక



భావోద్వేగా లన్నింటి కావల, మన అస్తిత్వ నిశ్చల నీరవత, ప్రశాంతతత లోతులలో, అంతరాత్మిక చేతన వెలుగు నిరంతరం ప్రకాశిస్తోంది. ఈ వెలుగును వెదుక్కొంటూ వెళ్ళు, దాని మీద కేంద్రీకరించు, అది నీలో వుంది. మొక్కవోని సంకల్పంతో, దానిని నీవు తప్పక కనుగొనగలవు. దాని లోనికి నీవు ప్రవేశించిన వెంటనే నీవు అమృతత్వ స్పృహ లోనికి మేలుకొంటావు. నీవు యెల్లప్పుడూ జీవించే వున్నావు, యెల్లప్పుడూ జీవిస్తూనే వుంటావు, ఎరుక గలిగిన నీ ఉనికి దాని మీద ఆధారపడి వుండదు. నీవు దేని ద్వారా అభివ్యక్తమయ్యావో ఆ రూపాలలో మారిపోతుండే ఒక రూపం మాత్రమే యీ దేహం. మరణం అంటే పూర్తిగా లేకుండా పోవడం యెంత మాత్రం గాదు, కేవలం అదొక మార్పు. సమస్త భయం క్షణంలో అదృశ్యమౌతుంది. ఒక స్వేచ్ఛా మానవుని కుండే సుస్థిర నిశ్చయాత్మకతతో జీవితం ద్వారా నీవు పయనం సాగిస్తావు.

CWM 12:83-84

శ్రీఅరవిందులు

అంతరాత్మను కనుగొనుట

హృదయంలో కేంద్రీకరించు

"కేంద్రీకరించడం కన్న, ముఖ్యంగా హృదయంలో కేంద్రీకరించడం కన్న యీ యోగంలో మరో పద్ధతంటూ యేదీ లేదు. నీ అస్తిత్వాన్ని స్వీకరించమని మదర్ సన్నిధిని, శక్తిని పిలువు. ఆమె క్రియాశక్తి నీలో పనిచేస్తూ, నీ చేతనను రూపాంతరీకరించమని పిలువు. శిరస్సులో గాని లేక కనుబొమల మధ్య గాని కేంద్రీకరించవచ్చు. కాని చాలామందికిది కష్టమైన దారి అవుతుంది."

శ్రీఅరవిందులు: యోగంపై రేఖలు

అమ్మా ! హృదయంలో కేంద్రీకరించటం యెందువల్ల మంచిది?

అది చాలా తేలిక అని వారిక్కడ చెప్తున్నారు. కొంతమంది కది చాలా కష్టం, అదంతా అతని స్వభావం మీద ఆధారపడి వుంటుంది. కాని అదే మంచిది, యెందుకనంటే నీవక్కడ కేంద్రీకరిస్తే, చాలినంతలోతులో కేంద్రీకరిస్తే మొట్టమొదటిసారిగా అంతరాత్మతో సంపర్కం లోనికి ప్రవేశిస్తావు. శిరస్సులో కేంద్రీకరించినట్లైతే తరువాత నీవు హృదయంలోనికి, నీ చైత్యపురుషునితో తాదాత్మ్యం చెందడానికి దిగిరావలసి వుంటుంది. శక్తులను ఒక చోటుకి చేర్చడంద్వారా కేంద్రీకరించేటట్లైతే, వాటినిక్కడికి చేర్చడంమంచిది. ఎందుకనంటే, యిదిగో యీ కేంద్రంలో, అస్తిత్వపు యీ భాగంలో పురోగతికి సంకల్పం నీకు కన్పిస్తుంది. పరిశుద్ధం చేసే క్రియాశక్తిని, అత్యంత తీవ్రమైన ప్రభావవంతమైన ఆకాంక్షను కనుగొంటావు. శిరస్సు నుండి వెలువడే దాని కన్నా హృదయం నుండి వెలువడే ఆకాంక్ష యెంతో అధిక ప్రభావ వంతమై వుంటుంది.

CWM 6: 389

నీకు యోగం యెందుకు? శక్తి సంపాదించడానికా? శాంతి, స్థిరతల కోసమా? మానవ సేవకా?

నీవు యోగమార్గానికి తగిన వాడవని చూపేందుకు వీటిలో యే ఒక్క ఉద్దేశ్యమూ సరిపోదు.

నీవు సమాధానం చెప్పవలసిన ప్రశ్న: దైవంకోసమే నీవు యోగాభ్యాసం చేస్తావా? దైవం లేకుండా బ్రతకడం అసాధ్యమన్నంత గొప్పగా, దైవం నీ జీవిత మహోన్నత

సత్యమా? నీవు జీవించి ఉండడానికి కారణం దైవమే అని నీవు అనుభూతి చెందు తున్నావా? అది లేకుండా నీ మనుగడ కర్ధమే లేదని సంవేదిస్తున్నావా? అలా అయినట్లైతేనే, యోగమార్గానికి నీకు పిలుపు వున్నదని చెప్పవచ్చు.

ఆవశ్యకమైన ప్రప్రధమ విషయం- దైవంకోసం ఆకాంక్ష. తరువాత నీవు చేయవల సింది దానిని జాగ్రత్తగా కాపాడుకోవడం, సదా అది అప్రమత్తంగా, మెలుకువతో, సజీవంగా వుండాలి. దానికి కావలసింది యేకాగ్రత. దైవేచ్ఛకు దైవకార్యానికి సంపూర్ణ సమగ్ర సమర్పణాదృష్టితో దైవంపై కేంద్రీకరించాలి.

హృదయంలో కేంద్రీకరించడం: దానిలోనికి ప్రవేశించు, లోపలికి ప్రవేశించి చాలా లోతుకు, చాలా దూరం దాకా, నీవు వెళ్లగలిగినంత వరకు వెళ్ళు. విస్తృతంగా విస్తరించివున్న నీ చేతనా దారాలన్నింటినీ ఒక చోటుకి చేర్చు, వాటిని కట్ట గట్టి ఒక్క దూకు దూకి, క్రిందికి మునిగిపో

హృదయ లోతులోని ప్రశాంతతలో ఒక అగ్ని జ్వలిస్తోంది. అది నీలోని దివ్యత్వం, — నీ యధార్థ అస్తిత్వం. దాని స్వరం విను ఆదేశాలను పాటించు.

కేంద్రీకరించడానికి యితరకేంద్రాలు కూడా వున్నాయి. ఉదా: ఒకటి నడినెత్తిపైన, మరొకటి భ్రుకుటి మధ్యలో . ప్రతీదానికీ దానికే స్వంతమైన ఒక సార్థకత వుంది. అది నీ కొక ప్రత్యేక ఫలితాన్నిస్తుంది. కాని కేంద్రీయ పురుషుడు హృదయంలో వున్నాడు. హృదయంనుండి సమస్త కేంద్రీయ చలనాలు వెలువడ్తాయి. సమస్త క్రియాశీలత, రూపాంతరీకరణకు తపన, సాక్షాత్కారింపజేసుకోగల శక్తి వెలువడ్తాయి.
CWM 3: 1

అసత్య కామనాంతరాత్మ, యధార్థ అంతరాత్మ

మనిషిలో ముందు భాగంలో, జంతువుల కుండేటటువంటి ప్రాణిక భావోద్వే గహృదయం కాకపోతే బహువిధాలుగా యెక్కువ అభివృద్ధి చెందినది వున్నది. దాని భావోద్వేగాలు ఆహంకారిక వ్యామోహంతో అంధ సహజాత్మక అనురాగాలు, వాటి అపరిపూర్ణతలతో, ప్రాణప్రేరణం సమస్త క్రీడ, వికారాలు, తరచు క్షుద్రభ్రష్టత్వా లతో శాసించ బడ్తాయి. మనిషిలో ముందు భాగంలో వున్న ఆ ప్రాణిక భావోద్వేగ హృదయం ముట్టడికి గురై తృష్ణలకు కోరికలకు కోపాలకు తీవ్ర లేక భయంకర అభ్యర్థనలకు, లేక అల్ప దురాశలకు, మసకేసిపోయిన పతనమైన ప్రాణ-శక్తి నీచ

అల్ప బుద్ధులచే శాసించబడ్తుంది. అదేదైనాసరే ప్రతి ఒక్క ప్రేరణకు దాస్యం చేస్తూ, భ్రష్టమౌతుంది. భావోద్వేగ హృదయం, సంచలనాలకై వెంపర్లాడే ప్రాణికం, రెండింటి మిశ్రమం మనిషిలో ఒక అసత్య కామనాంతరాత్మను సృజిస్తుంది. మన అసంస్కృత, పంతంపట్టే ప్రాణిక స్వభావంమీద విధించడంలో విజయం సాధించిన అసలైన నియంత్రణ, లేక బలప్రయోగం యెప్పుడూ కూడా చాలా అస్థిరంగా మోసపూరితంగా ఉన్నప్పటికీ, ఇదిగో యీ కామనాత్మనే అసంస్కృత యీ ప్రమాదకరఅంశాన్నే హేతుబుద్ధి సరిగా నమ్మక, నియంత్రణ, అవసరం వున్నదని సంవేదిస్తుంది. కాని మనిషి యధార్థ అంతరాత్మ అచట లేదు. ప్రకృతికి సంబంధించిన యేదో ప్రకాశమయ అంతరాత్మ యధార్థ అదృశ్య హృదయంలో అది దాగి వుంది. అచట కొంత వడపోత జరిగిన దివ్యవెలుగు క్రింద మన అంతరాత్మ వుంది. అసలు అది వున్నదని చాలా కొద్దిమందికే తెలిసిన ఒక నిశ్చల నీరవత అంతరాత్మ వున్నది. ఎందుకనంటే అంతరాత్మ అందరికీ వున్నదే అయినా, కొద్దిమందికే తమ యధార్థ అంతరాత్మ యెరుక వుంది లేక దాని ప్రత్యక్ష ప్రేరణ అనుభూతి వుంది. మన స్వభావపు అజ్ఞాన రాశికి ఆధారమౌతూ వున్న చిన్ని దైవ విస్ఫులింగం (నిప్పురవ్వ) అచట ఆవాస ముంటోంది. దాని చుట్టూ రూపం దిద్దుకొన్న అంతరాత్మ లేక మనలోని నిజమైన మనీషి, చైత్యపురుషుడు యెదుగుతూ వుంటాడు. అతనిలోని ఈ చైత్యపురుషుడు యెదుగుతాడు. హృదయచలనాలు దాని దివ్యప్రేరణలను ప్రచోదనలను ప్రతిబింబిస్తాయి. అందుచేత మనిషి అధికాధికంగా తన అంతరాత్మ నెరుగగలుగుతాడు. ఉన్నత జంతువులా వుండడు, అతనిలోని అధిదేవత క్షణిక దర్శనాలవల్ల మేలుకొలుపు జరుగుతుంది. ఒకలోతైన జీవితం, చేతనలకు సంబంధించిన సూచనలను దివ్యమైనవాటివైపు చోదనను అధికాధికంగా అనుమతిస్తూ వుంటాడు.

CWSA 23: 150

ఒక కోరికను వదలుకుంటే, అంతరాత్మతో సంపర్కానికది సహాయపడ్తుంది.

ఒక కోరికను యిష్టపూర్వకంగా విడచివేసి నప్పుడు చైత్యపురుషునితో ఒకవిధమైన ఆంతరిక సమాచార సంపర్కం యేర్పడుతుంది. దీనివల్ల తన కోరికను సంతృప్తి పరచినప్పటికంటె మహనీయమైన సంతోషానుభూతిని పొందుతాడు. అదలావుంచి

చాలా మామూలుగా దాదాపు మినహాయింపులేకుండా ఒక కోరికను సంతృప్తి పరచి నపుడు, అది యెక్కడో అక్కడ ఒక విధమైన చేదును యెప్పుడూ మిగులుస్తుంటుంది.

ఒక విధమైన చేదు నివ్వకుండా సంతృప్తి చెందిన కోరికేదీ లేదు.బాగా తీపిగా వున్న తీపి పదార్థాన్ని తిన్నప్పుడు అది నీ నోటిని చేదుతో నింపుతుంది. అదలా వుంటుంది. చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. ఒక కోరికను వదలినట్లు నటించి, ఒక మూలెక్కడో దాని నుంచుకోకూడదు. ఎందుచేతనంటే అప్పుడతడు చాలా అసుఖంగా తయారవుతాడు. నిజాయితీగా కోరికను విడిచిపెట్టాలి.

CWM 7: 40

మనస్సు, అంతరాత్మ

రూపమివ్వడానికి, వ్యవస్థీకరించటానికి మనస్సు ఒక పనిముట్టు. అంతిరాత్మికంను గనుక, తననుపయోగించుకొనడానికి మనస్సు అంగీకరించినట్లైతే, చాలా మంచిది. కాని, అంతరాత్మికమైనది అభివ్యక్తంఅవ్వడానికి సహాయం చేసేది మనస్సు కాదు. పాత్రలు తిరుగబడతాయి. అంతరాత్మికమైనది బాహ్యచేతనను అదివరకే స్వాధీనం చేసుకొని వుంటే, తరువాత అంతరాత్మికమైనది అభివ్యక్తంగావడానికి మనస్సు ఒక పనిముట్టు కాగలదు. అంతకు ముందు అలా కావడం బహుఅరుదుగా జరుగు తుంది. మామూలుగా అదొకతెర, ఒక అవరోధం. కాని అభివ్యక్తిలో అది సహాయం చేయలేదనేది ఖాయం. అది గనుక తన యధార్థ స్థానాన్ని, యదార్థ గమనాన్ని స్వీకరించినట్లైతే అది సహాయ పడగలదు. ఎందుకనంటే అలా వ్యవస్థీకరించడమే దాని వ్యాపారం, దాని అస్తిత్వానికి కారణం. కాని అన్నింటికన్న ముందు చైత్యపురు షుడు, క్షేత్రంపై పట్టు సాధించాలి. యింటియజమాని అవ్వాలి. ఆ తరువాత విష యాలు సర్దుబాటవుతాయి.

బాహ్య అస్తిత్వానికి ఒకే ఒక దారి వుంది.భౌతిక అస్తిత్వాన్ని తీసుకొందాం. భౌతిక అస్తిత్వం, దయనీయమైన చిన్ని భౌతిక అస్తిత్వం, బాహ్యఅస్తిత్వం దానికేం తెలియదు. తనంతతానుగా యేమీ చేయలేదు. చైత్యపురుషుని అభివ్యక్తిని అనుమ తించడానికి ఒకే ఒక మార్గం వుంది. ఒక పసిబిడ్డ నిష్కపట ఆర్ద్రతతో (మదర్ చాలా మృదువుగా మాట్లాడారు) తర్కం లేకుండా, లేక అర్థం చేసుకోడానికి ప్ర యత్నించకుండా ఆకాంక్షించాలి. ప్రార్థించాలి. అడగాలి, తన బలమంతటితో

కోరుకోవాలి. తర్కం అర్థం చేసుకోడానికి చేసే యీ కృషి అనుభవంలో యెంత గొప్ప అవరోధాన్ని కలిగిస్తుందో ఊహించలేవు. ఏదో జరుగబోయే స్థితికి చేరుకొనే స్థానంలో వున్న క్షణంలో అస్తిత్వపు చేతనలో యేదో కంపనం మారిపోతుంది. ఒక ఆకాంక్షలో బిగుసుకొని ఉన్నప్పుడు, నీ ఆకాంక్షను ముడివేయడంలో విజయుడవై వుండి, సమాధానంకోసం నిరీక్షిస్తు నిలిచివున్నప్పుడు, యీ అస్తవ్యస్తమనస్సు చలించడం మొదలుపెట్టి ఆశ్చర్యంతో, "ఏం జరుగుతోంది, ఏం జరుగబోతోంది, యెప్పుడు జరుగబోతోంది, అదెలా జరుగబోతోంది అదెందుకని అలా వుంది. యే క్రమ విధానంలో అవి బయటపడతాయి?" అనుకొంటుంది. దాంతో అంతా ముగిసిపోయినట్లే, నీవు లేచి, గది బయటకుపోతావు, మరిదేనికీ నీవిక పనికిరావు.

CWM 7: 41

అంతరంగంలోనికి మళ్ళడంద్వారా అంతరాత్మను కనుగొనడం

చేతన ప్రతి అంశంద్వారా అంతరాత్మను కనుగొనవచ్చు. భౌతికం వెనుక అంతరాత్మను కనుగొనవచ్చు... సరాసరి భౌతిక చేతనద్వారా అంతరాత్మతో సంబంధంలోనికి ప్రవేశించవచ్చు, సరాసరి ప్రాణిక చేతనద్వారా, సరాసరి మానసిక చేతన ద్వారా అంతరాత్మతో సంబంధం పెట్టుకోవచ్చు. అంతరాత్మను కనుగొనడానికి అస్తిత్వపు స్థితులన్నింటినీ దాటుకుంటూ పోవలసిన పనిలేదు. భౌతిక చేతనను విడిచి పెట్టకుండా, అంతరంగంలోనికి మళ్ళడంద్వారా అంతరాత్మతో సంబంధం పెట్టుకోవచ్చు. ఎందకంటే అదొక ఆరోహణగాని, ఒకటి తర్వాత ఒకటిగా వుండే వరుస కాదు, ఆంతరికం వైపు మళ్ళి అందులోనికి ప్రవేశించడం. అస్తిత్వపు యితర స్థితుల ద్వారా సాగకుండా యిలా ఆంతరంలోకి మళ్ళడాన్ని సరాసరిగా చేయవచ్చు. ఇది శ్రీఅరవిందులు చెప్పిన దాని అర్థం. నీవు భౌతిక చేతనలో వున్నావు. యీ బౌతిక చేతనను అంతరాత్మ చేతనకున్మీలనం చేయడానికి నిన్నడ్డుకొనేదేదీలేదు. ప్రాణికంగా, లేక మానసికంగా అభివృద్ధి చెందవలసిన అవసరంలేదు, లేక అంతరాత్మతో సంబంధం పెట్టుకోడానికి యీ అస్తిత్వ యీ స్థితులకు తిరిగి రావలసిన అవసరంలేదు. నీవు సరాసరి ప్రవేశించవచ్చు. అంతరాత్మ యితర స్థితుల ద్వారా సాగకుండా సరాసరి నీ భౌతికంలో తనను తాను అభివ్యక్తం చేసుకొంటుంది. అదీ దానర్థం.

CWM 7: 74 అనువాదం: కె.వి.రావు *(9849929254)*

ప్రారంభ బిందువు

ప్రారంభ బిందువును నీలోనే నీవు వెతకాలి. అది ఈ శరీరంతో, జీవితంలోని, పరిస్థితులతో కలవనిది, స్వతంత్రమైనది. నీ కందించిన మానసిక కల్పన లోనుండి జనించింది కాదు. నీవు మాట్లాడే భాషకు, నీవు నివసించే వాతావరణానికి చెందిన అలవాట్లు ఆచారాలు, నీవు ఏ దేశంలో ఏ కాలంలో పుట్టావో అన్న వాటికి వేటికీ సంబంధించింది కాదు. దానిని నీవు నీ అంతరంగ అస్తిత్వంలోనే కనుగొని తీరాలి. అది తనలో ఒక విశ్వజనీన భావనను, పరిమితిలేని విశాలతను, అవిచ్ఛిన్న నిరంత రత్వాన్ని మోసుకుపోతుంది. ఇప్పుడు నీవు వికేంద్రించుకొని, విస్తరించి, విశాల మవ్వాలి. నీవు అన్నింటిలో సమస్త జీవకోటిలో జీవించడం మొదలుపెట్టాలి. ఒకరి నుండి ఒకరిని వేరుచేసే అడ్డుగోడలను కూల్చాలి. వాళ్ళ ఆలోచనలో ఆలోచించాలి. వాళ్ల భావావేశాల్లో తరంగించాలి. వాళ్ళ అనుభూతుల్లో అనుభూతి చెందాలి. సర్వుల జీవితాల్లో జీవించాలి.అప్పటివరకు నిర్జీవంగా ఉన్నది తటాలున ప్రాణవంత మౌతుంది. రాళ్లు జీవం పోసుకుంటాయి. వనస్పతులు స్పందిస్తాయి. సంకల్పిస్తాయి, వేదన చెందుతాయి. జంతువులు అంత స్పష్టంగా కాకపోయినా అర్థమయ్యేటట్లు వ్యక్తపరుచుకుంటాయి. ఎట్లాంటి సమయం, అవధిలేకుండా ప్రతిదీ అద్భుతమైన చైతన్యంతో ప్రాణవంతమౌతుంది. ఇదంతా అంతరాత్మిక సాక్షాత్కారంలో ఒక అంశరూపం మాత్రమే. ఇంకా ఉన్నాయి. చాలా ఉన్నాయి. అవన్నీ నీవు నీ అహంకారపు అడ్డుగోడల్ని, నీ బాహ్యవ్యక్తిత్వానికి చెందిన కుడ్యాలను నీశక్తి విహీన ప్రతిక్రియలను, నీ సంకల్ప దౌర్బల్యాన్ని అధిగమించిపోవడానికి సహాయపడతాయి.
CWM 12:32-33

ప్రాథమికంగా వేసే కొన్ని అడుగులు

మొదట బహుశః అత్యంత ముఖ్యవిషయం: మనుస్సు ఆధ్యాత్మిక విషయా లమంచి చెడులను యెంచడంలో అసమర్థమైనది. ఈ విషయాన్ని గూర్చి వ్రాసి వివరించిన వారంతా ఇదే నొక్కి చెప్పారు. కాని చాలా కొద్దిమంది ఈ దిశగా అభ్యాసం చేశారు. మార్గంలో ముందుకు సాగే నిమిత్తం మానసిక అభిప్రాయాల నుండి ప్రతి క్రియలన్నింటి నుండి వైదొలగడం అత్యంత ఆవశ్యకం.

నీ వ్యక్తిగత సౌకర్యాన్ని, సంతృప్తిని, సంతోషాన్ని సుఖాన్ని చూచుకోవడం వదిలిపెట్టు. ప్రగతిని కాంక్షించే అగ్ని కి మల్లే జీవించు. నీ వికాసానికి ఏది సహాయంగా వస్తుందో దానిని తీసుకో, వెనువెంటనే దాంతో ఎంత ప్రగతిని సాధిస్తావో సాధించు. సుఖాన్ని పొందే నిమిత్తం ప్రతీదీ చేయకు. నీవు చేసే ప్రతి దానిలోనూ సంతోషాన్ని పొందడానికి ప్రయత్నించు. ఉద్రేకపడకు, కలవరపడకు, ఆందోళన చెందకు, అన్ని పరిస్థితులయందు పూర్తిగా నిశ్చలంగా, శాంతంగా ఉండు. ఇంకా ఎంత ప్రగతిని సాధించాలి. అన్న దానిని అన్వేషించడంలో ఎప్పుడూ తత్పరుడవై దానిని సాధించే దిశలో కాలాన్ని ఏ విధంగానూ, వృధా చేయకు. భౌతిక సంఘటనలను వాటికి తగి లించిన విలువతో చూడకు. అది ఎప్పటికీ దేనినో వ్యక్తపర్చడంలో చేసే వికృత ప్రయత్నమే అవుతుంది. నిజమైన వస్తువు మన పైపై అవగాహన నుండి తప్పించుకు పోతుంది.

ఫలాన వ్యక్తి స్వభావాన్ని మార్పు చేయగల శక్తి నీ కుంటే తప్ప ఎవరి ప్రవర్తన పై ఫిర్యాదు చేయకు. నీకు గనుక ఆ శక్తివుంటే అతడిని తప్పుపట్టడానికి బదులుగా అతడిని మార్చు.

నీవేది చేస్తున్నా నీ ముందుపెట్టుకున్న లక్ష్యాన్ని విస్మరించవద్దు. ఈ గొప్ప ఆవిష్కరణ దృష్ట్యా నీవు ఒకసారి ఏర్పరచుకొన్న లక్ష్యం అది గొప్పది లేదా తక్కువది అని ఏమీ ఉండదు. అన్ని అంశాలు సమానమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. విజయవంతమవడం వేగంగా లేదా నెమ్మదిగా జరుగవచ్చు. అట్లాగే నీవు తీసుకొనే ఆహారం నీ గొప్ప ఆవిష్కరణ వైపుగా చేసే ప్రయత్నానికి అవసరమైన పటిష్టమైన ఆధారాన్ని ఏర్పరచుకోవడంలో పెంపొందించగల శక్తిని అందించాలనే ఆకాంక్షతో ఆహారాన్ని భుజించే ముందు కొన్ని క్షణాలు ఏకాగ్రతను వహించాలి. నీవు నిద్రించేముందు ఆ నిద్ర సొలసిపోయిన నీ నరాలకు నాడులకు స్వాంతన కల్గించి, నీ మెదడుకు, శాంతిని నిశ్చలతనుకల్గించాలనే ఆకాంక్షలో కొద్దిక్షణాలు ధ్యానం చేయాలి. తద్వారా మేల్కొన్నప్పుడు నూతన ఉత్తేజంతో ఆ గొప్ప ఆవి ష్కరణ మార్గంలో నీ ప్రయాణాన్ని మళ్ళీ మొదలుపెడతావు.

నీవు నీ పనికి ఉపక్రమించేముందు, ఆ పని ఆ గొప్ప ఆవిష్కరణామార్గంలో సహాయపడడానికి లేదా కనీసం అడ్డంకి కాకుండా ఉండటానికైనా కొద్ది క్షణాలు ఏకా గ్రతతో ధ్యానించు.

నీవు మాట్లాడేముందు మాటలు నీ నోటినుండి బయటకు వచ్చేముందు వాటిని తగినంతగా లోపలే తనిఖీ చేసి, ఖచ్చితంగా ఏ మాటలు అవసరమో అవే పలకాలి. అద్భుత ఆవిష్కరణమార్గంలో నీ ప్రగతికి కీడు తలపెట్టని మాటల్నే మాట్లాడడానికి నీవు ఏకాగ్రమనస్కుడవై ధ్యానించాలి.

సంగ్రహంగా చెప్పాలంటే నీ వెప్పటికీ నీ జీవన ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని మరచి పోవద్దు. మహా ఆవిష్కరణకు సంబంధించిన సంకల్పం సదా నీలో ఉండితీరాలి. నీవేమై ఉన్నావో నీవేమి చేస్తున్నావో దానిపైన ఒక బ్రహ్మాండమైన వెలుగుపక్షి, రూపంలో నీ జీవన కదలికలన్నింటిపై ఆధిక్యతను కల్గి ఉన్నట్లుగా ఉండాలి.

నిర్విరామమైన పట్టుదలతో కూడిన నీ ప్రయాస ముందు ఒక ఆంతరిక ద్వారం తటాలున తెరచుకొంటుంది. కన్నులు మిరుమిట్లు గొలిపే కాంతిలో నుండీ తేలివస్తావు. ఆ ప్రభ నీవు ఎల్లప్పుడూ ఉండి ఉన్నావని, సంబంధితః నీవు యధార్థంగా ఎలా ఉన్నావో అలా ఉండబోతావని, ధరించబడిన వస్త్రాలు జీర్ణమైనపుడు విడిచి వేయబడినట్లు ఈ బయటిరూపాలే నశిస్తాయనే దృఢమైన అనుభవాన్ని, అమృతత్త్వంపై విశ్వాసాన్ని నీకు కల్గిస్తుంది. అప్పుడు అన్ని సంకెళ్ళనుండీ విడివడి తిన్నగా నిలబడతావు. ప్రకృతి నీపై మోపిన పరిస్థితుల భారం క్రింద నలిగి ముక్కలు కాకూడదనుకొని వాటిని భరిస్తూ, సహిస్తూ, శ్రమకోర్చి ముందుకు సాగటానికి బదులు నిటారుగా, సుస్థిరంగా నీ జీవితంపై అదుపుతో, నీ విధిపట్ల సచేతనుడవై ముందుకు సాగగలవు.

CWM 12: 33-35

ధ్యానానికి ఒక బింబం

ఒక మూసి ఉన్న తలుపు. అది చాలా బరువైన కంచుతో చేసిన తలుపు. అది తెరుచుకోవాలనే సంకల్పంతో దాని ముందు కూర్చోవాలి. ఆ తలుపులోనుండి అవతలకి వెళ్ళేలా ఏకాగ్రతను, ఆకాంక్షను, ఒక కిరణంలోకి చేర్చి ఆ తలుపును నెట్టాలి, ఇంకా నెట్టాలి. ఇంకా ఇంకా అధికమవుతున్న శక్తితో ఒక్కసారిగా ఆ తలుపు విచ్చుకొని దానిలోకి ప్రవేశించేలా తోస్తూ పోవాలి. ఇది చాలా బలమైన ముద్రను ముద్రిస్తుంది. వ్యక్తి ప్రకాశంలోకి లాబడినట్లుగా అవుతాడు. ఒక కాంతిమయ అనుభవానికి వ్యక్తి పూర్తిగా స్వాధీనమైపోతాడు. ఆకస్మికంగా నిండు సంతోషాన్ని, విశేషమైన చేతనాపూర్వకమైన మార్పును పొందుతాడు. అతడికి తాను వేరే వ్యక్తిగా మారి

పోతున్న అనుభూతి కల్గుతుంది. వ్యక్తిలోని చైత్యపురుషుణ్ణి చేరేందుకు ఇది ఒక సుస్థిరమైన, అత్యంత శక్తివంతమైన ప్రవేశ విధానం.
CWM 7:268

అంతరాత్మిక క్రమశిక్షణ

ప్రారంభ బిందువు అన్నదే అంతరాత్మిక క్రమశిక్షణగా పిలువబడుతుంది. 'చైత్య' సంబంధమైన అన్న పేరును మన మిక్కడ మన ఉనికికి చెందిన అంతరాత్మిక కేంద్రంగా చెప్పుకొంటున్నాం. అది మనలోని మన అస్తిత్వానికి సంబంధించిన అత్యున్నత సత్యానికి పీఠం. అది ఈ సత్యాన్ని ఎరుగగలదు. దానిని క్రియాశీలంగా మార్చగలదు. కాబట్టే, మనలో దాని సన్నిధిని తెల్సుకోవడమే అతి ప్రధానం. ఆ సన్నిధి మనకు నిత్య సజీవమైన యధార్థంగా మారిపోయేవరకు దాని పట్ల ఏకాగ్రచిత్తుల మవ్వాలి. దానితో ఏకమై పోవాలి.

విభిన్న కాలాల్లో, విభిన్న ప్రదేశాల్లో ఈ స్ఫురణను, అనుభవాన్ని పొందడానికి, చివరికి దానితో ఐక్యమవ్వడానికి వివిధ పద్ధతుల్ని నిర్దేశించడం జరిగింది. కొన్ని మానసికమైనవి, కొన్ని మతపరమైనవి, మరికొన్ని యాంత్రికమైనవి. నిజానికి ప్రతి ఒక్కరూ తమకు ఏది తగినదో, ఏది ఉత్తమమైనదో ఆ పద్ధతి కనుగొనాలి. ఆ వ్యక్తి లో గనుక తీవ్రమైన, స్థిరమైన ఆకాంక్ష, మొండిపట్టుదల, క్రియాశీలకమైన సంకల్పం ఉంటే అతడు తప్పక ఒక పద్ధతిలో కాకపోతే మరో పద్ధతిలోనైనా దానిని సాధించగలడు — బాహ్యంగా పఠనం, అధ్యయనం చేయడం ద్వారా, ఆంతరిక ఏకాగ్రత, ధ్యానం, జ్ఞానం కల్గడం, అనుభవాలు కల్గడం వలన — లక్ష్యాన్ని చేరడానికి అవసరమైన సహాయం అందుతుంది. ఇక్కడ ఒక అంశం ఖచ్చితంగా అవసరమౌతుంది: అన్వేషించి కనుగొనాలనే సంకల్పం, దాని సాక్షాత్కారం. ఈ ఆవిష్కరణ సాక్షాత్కారమన్నవి అన్నిటి కంటే ముందుగా పొందాల్సిన ప్రాథమిక అంశాలు. ఈ మహా విలువైన ము త్యాన్ని ఎంత శ్రమించైనా సంపాదించుకోవల్సి ఉంది. నీవు ఏ పని అయినా చె య్యి, ఏ వృత్తిలో నైనా ఉండు. నీ ఉనికికి సంబంధించిన సత్యాన్ని కనుగొని దానితో ఏకమవ్వడం అన్న సంకల్పం ఎల్లప్పుడు సజీవంగా, నీవు ఆలోచించే, నీవు సంవేదించే, నీవు చేసేదాని వెనుక విరాజమానమై ఉండాలి.

ఈ ఆంతరిక ఆవిష్కరణ ఉద్యమానికై అనుబంధంగా మానసిక అభివృద్ధిని

నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. మానసిక ఉపకరణ మన్నది సరిసమానంగా గొప్ప సహాయాన్ని చేయగలదు లేదా గొప్ప అవరోధంగా మారగలదు. మానవ మనస్సు నైజం ఎప్పటికీ పరిమిత దృష్టితో, సంకుచిత అవగాహనతో, కఠినమైన అభిప్రాయాలతో ఉంటుంది. దీనిని విశాలపర్చడానికి, మృదువుగా స్వీకరణ యోగ్యం గా మార్చడానికి, సంపన్నవంతం చేయడానికి, ఒక అకుంఠిత ప్రయత్నం అవసర మౌతుంది. కాబట్టి సాధ్యమైనంతగా ప్రతి అంశాన్ని విభిన్న దృక్కోణాల నుండి చూచి నిర్ణయించడం ఎంతో అవసరం. దీని ముగింపు వైపు, చేయాల్సిన సాధన ఒకటున్నది. అది గొప్ప స్వీకరణ యుక్తమైన మృదుత్వాన్ని, ఆలోచనకు ఉద్దీప్తిని కలుగుజేస్తుంది. దీనిని అనుసరించి: విస్పష్టంగా సూత్రీకరించిన ప్రతిపాదనను ఏర్పరచాలి. దీనికి విరుద్ధమైన ప్రతిపాదన వ్యతిరేకించబడుతుంది. అదే విస్తృత స్థాయిలో సూత్రీకరించ బడుతుంది. అప్పుడు ఒక భద్రమైన పారదర్శకతతో ఒక బృహత్ ఉన్నతమైన, బహు విశదమైన భావనలో రెండు వైరుధ్యాలు ఏకమయ్యే సమన్వయం కనుగొనబడే వరకూ సమస్య విశాలపర్చబడాలి లేదా అధిగమించబడాలి.

CWM 12:4-5 *అనువాదం: సి. హెచ్. హర్షవర్ధన్ (9441519210)*

చైత్యపురుష జ్వాలా ప్రజ్వాలనం

దివ్య జననీ, చైత్యపురుష జ్వాల అంతరంగంలో తప్పనిసరిగా ప్రజ్వాలితం కావాలి. దీనిలో దైవం పేరుతో అన్నింటినీ ఆహుతి చేయాలి అని శ్రీఅరవిందులు వ్రాసారు.

శ్రీఅరవిందులు *SABCL Vol. 20, p. 155*

చైత్యపురుష జ్వాల ఎల్లప్పుడూ ప్రజ్వాలిస్తూ ఉండదా?

ఎల్లప్పుడూ ప్రజ్వాలిస్తూ వుండదు.

అప్పుడు దానిని ప్రజ్వాలింపజేయుట ఎలా?

ఆకాంక్షించుట ద్వారా.

పురోగతికై ఆకాంక్ష, పూర్ణత్వం వైపు ఆకాంక్ష. వీటన్నింటితో పాటు, పురోగతికై సంకల్పం, స్వయం పరిశుద్ధతలుఆ జ్వాలను వెలిగిస్తాయి. పురోగతి కోసం ఎవరికైతే దృఢమైన సంకల్పం కలదో, ఆధ్యాత్మిక పురోగతి, పరిశుద్ధత వైపు దానిని వారు మరల్చినపుడు వారిలో ఆ జ్వాల దానతంట అదే ప్రజ్వాలిస్తుంది.

తొలగించుకోవాలనుకుంటున్న ప్రతీ లోపాన్నీ లేదా సాధించాలనుకుంటున్న ప్రతీ పురోగతినీ — అన్నింటినీ జ్వాలలో ఆహుతి చేసినట్లయితే అది ఒక నూతన తీవ్రతతో ప్రజ్వలిస్తుంది. అది ఒక కల్పన కాదు, జ్వాలా కాంతిని మనం సూక్ష్మభౌతి కంలో వాస్తవంగా దర్శించవచ్చు. ఆ జ్వాల వెచ్చదనాన్ని మనం అనుభూతి చెం దవచ్చు. ఆ జ్వాల సూక్ష్మభౌతికంలో వాస్తవంగా ఉంటుంది. పురోగతిని నిరోధించే ప్రకృతిలోని అంశాలను ఈ జ్వాలలో మనం అర్పించినట్లయితే, అది దహించుట ప్రారంభమై మరింత ఉజ్వలంగా ఆ జ్వాల మారుతుంది.

*CWM *:251*

చైత్యపురుష ధర్మం ఆగమనంతో మాత్రమే హేతువాద రాజ్య మంతమవుతుంది. తద్వారా దైవ సంకల్ప అభివ్యక్తీకరణ జరుగుతుంది.

CWM 9:103

ఆకాంక్ష, చైత్యపురుషుడు

ఆకాంక్ష, దాదాపుగా ఎల్లప్పుడూ చైత్యపురుషుని అభివ్యక్తీకరణగా ఉంటుంది. దైవకేంద్రం మానవునిలోని అంతరాంతరాలలో చిన్న దైవజ్వాల చుట్టూ ఏర్పడి మనలో భాగంగా ఉంటుంది. ఈ దైవజ్వాల ప్రతీ మానవునిలో అంతర్గతంగా ఉం డటాన్ని మీరు గమనించవచ్చు. కొద్ది కొద్దిగా అన్ని అవతరణలు, కర్మలు, ఇతర వాటి ద్వారా దాని చుట్టూ రూపం ఏర్పరచుకుంటుంది, దానినే థియోన్ చైత్య పురుషుడు అని పిలిచారు. చైత్యపురుషుడు సంపూర్ణంగా వృద్ధిచెందినపుడు అది ఒక రకమైన దేహంగా లేదా ఆత్మ వ్యక్తిగత ఆచ్ఛాదనగా ఏర్పడుతుంది. ఆత్మ సర్వోన్నతునిలో ఒక భాగం. వ్యష్టిరూపంలో వున్న సర్వోన్నతుడే జీవుడు. సర్వోన్నతుడు ఒకడే ఉన్నందున, ఒక జీవుడు మాత్రమే ఉంటాడు. కానీ, లక్షలాది వ్యష్టి రూపాలలో ఉంటాడు.(పరిమాణంలో కన్న సంభవతలలో) మార్పులేని, శాశ్వత, అనంతమైన ఒక దైవ విస్ఫులింగంలా జీవుడు మొదలౌతాడు. అన్ని అవతరణల ద్వారా, దైవ ప్రభావంతో స్వీకరించినది, ప్రతిస్పందించినది జీవుని చుట్టూ పారదర్శ కంగా వృద్ధిచెందుతుంది. అది మరింత చైతన్యవంతం సంఘటితం అవుతూ ఉంటుంది. అంతిమంగా అది ఒక పూర్తి చైతన్యవంతమైనదిగా రూపుదిద్దుకొని దానంతట అది సంపూర్ణత్వం చెంది, పూర్తిగా దైవసంకల్పంతో పయనిస్తుంది. అం

టే సర్వోన్నతుని స్వతంత్ర వ్యక్తీకరణ అవుతుంది. దీనినే 'చైత్యపురుషుడు' అని పిలుస్తుంటాము

శ్రీమాత: శిష్యునితో సంభాషణ, జూలై 25, 1962

గత జన్మ లక్షణాలు

సాధారణంగా చెప్పుకోవాలనుకుంటే, యోగ మభ్యసించినవాడు, పూర్తిగా పురోగతి చెంది స్వతంత్ర చైత్యపురుషుడై ఉండి దైవకార్యం కొనసాగించుటకు మరలా జన్మిస్తాడు లేదా గత జన్మలోని తన పురోగతిని పూర్తి చేసుకుని, తనను తాను తెలుసుకోవాలనుకున్న చైత్యపురుషుడై ఉంటాడు.

ఆకాంక్షించేది, సంపర్కం కలిగి వున్నది యిదే.

కావున, మీ చైత్యపురుషుని పట్ల చైతన్యవంతులై ఉండండి అని మీకు చెప్పినప్పుడు చైత్యపురుషుని ద్వారా దైవసన్నిధితో సంపర్కం కలిగి ఉండటం కోసం బాహ్యప్రకృతిచేత రూపొందించబడిన జీవికి చెప్పినట్లన్న మాట. అప్పుడు చైత్యపురుషుడు మొత్తమంతటికీ బాధ్యత వహిస్తాడు. వాస్తవానికి అతడు అంతర్గత మార్గదర్శి.... నేను బాలికగా ఉన్నప్పుడు, ఈ వ్యక్తి (అప్పుడది వ్యక్తిగా కాదు, కానీ ఒక నిర్దిష్ట చైతన్యం, సంకల్పం యొక్క వ్యక్తీకరణ) వాస్తవంగా అది చైత్యపురుషుని అస్తిత్వం, దాని వెనుక మరొక విషయం కూడా ఉంది. అది ప్రత్యేకత గల అంశం. ఎవరి చైత్యపురుషుడు అయితే ఉద్దేశ్యపూర్వకంగా అవతరించాడో అటువంటి ప్రతి ఒక్కరి విషయంలో నాకు జరిగినదే జరుగుతుంది. చైత్యపురుషుడు మీ జీవితానికి మార్గదర్శనం చేస్తాడు, అతను స్వతంత్రంగా వ్యవహరించేటట్లు మీరు వదిలేస్తే, అతను అన్ని పరిస్థితులను అమరుస్తాడు.... అది నిజంగా అద్భుతం... నేను చూసాను....చైతన్యవంతులైన చైత్యపురుషులను కలిగిన ఎందరో వ్యక్తులను చూసాను.... వ్యక్తిగత అహంకారాన్ని సంతృప్తి పరచుకోవడం అనే దృక్పథంతో కాక మీ అంతిమ పురోగతి, సిద్ధి కోసం మాత్రమే జరుగుతుంది. జీవితంలోని అన్ని పరిస్థితులు, మీరు వాటిని దుర్భరంగా ఉన్నాయని అన్నప్పటికీ, మీరు చేరవలసిన గమ్యానికి సాధ్యమైనంత వేగంగా చేర్చుతాయి.

*

కోడిపిల్ల, కోడి గుడ్డు

పని ఏ విధంగా జరిగిందో నాకు స్పష్టంగా తెలుసు, నెమ్మదిగా, అవ్యక్తంగా, గుడ్డులో కోడిపిల్ల రూపొందినట్లు, మీరు పై పెంకును గమనిస్తే మీకు పై పెంకు మాత్రమే కన్పిస్తుంది. మీకు లోపల గుడ్డు మాత్రమే ఉందా లేక కోడిపిల్ల ఉందా అనేది తెలియదు (నా ఉద్దేశ్యం సాధారణ క్రమంలో మాత్రమే, కాని మీరు దానిని ప్రత్యేకమైన పరికరాలతో చూడగలరు) మెల్లగా పెంకును పొడుస్తూ ముక్కు కనబడుతుంది. తర్వాత చిన్న ఏడుపు! కోడిపిల్ల వచ్చేస్తుంది. అదే విధంగా, చైత్య పురుషునితో అనుసంధానం జరుగుతుంది. ఎన్నో నెలల పాటు, కొన్ని సందర్భాలలో సంవత్సరాల పాటు మీరు ఒక మూసి ఉన్న ద్వారం దగ్గర కూర్చుని యుండవచ్చు. నెడుతూ, నెడుతూ, ఆవేదన పడుతూ, ఒత్తిడికి లోనవుతూ (అది ఎంతో బాధిస్తుంది!), అయినా ఏమీ జరగదు, ఫలిత ముండదు. అప్పుడు ఒక్కసారిగా, ఏ విధంగా లేదా ఎలా అనేది మీకు తెలియకుండానే మీరు కూర్చుండిపోతారు, అదృశ్యమై పోతారు! అంతా విస్తృతమైపోంతుంది. అంతా సిద్ధమైపోయింది, అంతా జరిగిపో యింది — అయిపోయింది, మీరు సంపూర్ణ చైత్యపురుష చైతన్యంగా ఉద్భవిస్తారు మీరు చైత్యపురుషునికి సన్నిహితులైపోతారు. అప్పుడు అంతా మారిపోతుంది

సాధారణంగా మానవులు, తమ ఆత్మను గుర్తించలేకపోవుట, దాని నియమాల ప్రకారం జీవించుటలో విఫలమగుట గురించి బాధపడరకపోవడం వాస్తవవిషాదం.

వాస్తవానికి తమ అంతరాత్మ, చైత్యపురుషుని పట్ల చైతన్యవంతంగా లేకపోవడం, జీవితం పూర్తిగా అతని మార్గదర్శకత్వం క్రింద లేకపోవడమే వాస్తవమైన విషాదం. మరణానికి ముందే తమ ఆత్మను గుర్తించలేకపోవుట, దాని నియమాల ప్రకారం జీవించకపోవుట వాస్తవమైన వైఫల్యం.

మనలో దైవాన్ని దర్శించుట, అతని నియమానుసారం జీవించడమే వాస్తవమైన ఇతిహాసం, నిజమైన వైభవం.

CWM 10:277 — శ్రీమాత

— ప్రతిదీ పరివర్తన చెందుతుంది — మీ జీవితం పూర్తిగా మారిపోతుంది, మీ సంపూర్ణ అస్తిత్వం పూర్తిగా అదివరకున్నదానికి విరుద్ధంగా మారిపోతుంది.

శ్రీమాత: శిష్యునితో సంభాషణ, సెప్టెంబరు 5, 1962

(అనువాదం: హోతా ఈశ్వరకృష్ణ, 9866757576)

ఓ పద్ధతి

చివరలో దిగులు పడవద్దు, వ్యాకులపాటు చెందవద్దు లేక కృంగిపోవద్దు. (అన్నింటి కంటే మరీ హీనమయింది.) చేసేదేమీ లేదనుకోవద్దు లేక అసహనం లేక విసుగు చెందకపోవడం ఉత్తమం. ఊరక ప్రశాంతంగా ఉంటూ 'అదెప్పుడొస్తే అప్పుడొస్తుంది' అని చెప్పాలి, కాని ఎంతమాత్రం లొంగని మొండితనంతో చెప్పాలి. పని చేయవలసి ఉంటే అది చేయి, చేస్తూనే ఉండు, పూర్తిగా వృధా అన్నట్లు కన్పించినప్పటికీ చేస్తూ ఉండు

కాని కేవలం ఓ పద్ధతి నీ కుండుంటే!

పద్ధతు లున్నాయి — పుస్తకాల నిండా అవే. వాటిలో దేనినీ సిఫారసు చేయను. అవెప్పుడూ గ్రంథకర్త ఉపయోగించే లేక విన్నటువంటి పద్ధతులే. ప్రతి ఒక్కరు తమదయిన పద్ధతి నొకదాన్ని కనుగొనాలి.

తాను కొన్ని సూచనలను పొందగలడు, తనదయిన పద్ధతిని తాను కనుగొనగలడు.

కానీ తాను... చూడండి, జపాని కెలాగో దీనికీ అంతే. మీ జపం మీ కివ్వబడు తుంది, కాదా! మీరు దానిని స్వీకరిస్తారు. (మీకై మీరు కనుగొనకపోతేనే, కానీ, అదెంతో కష్టం, మరొక స్థాయి సాక్షాత్కార మవసర మవుతుంది.) మీ జపాన్ని దానిని చేయగలిగిన శక్తితో పాటు అందుకుంటారు. కాని ఆ దెలా చేయాలో మీరు నేర్చుకోవాలి, అవునా? ఎంతో సేపటిదాకా మీరు సఫలమవరు; అన్ని రకాల విషయాలు జరుగుతాయి — సగంలో మరచిపోతారు, లేదా నిద్రలో పడతారు, లేక అలసిపోతారు, తలనొప్పి తెచ్చుకుంటారు, అన్ని రకాలయినవి; లేక బాహ్య పరిస్థితులు గూడా జోక్యం చేసుకుని కలత పెడతాయి. మంచిది. ఇక్కడదే విధంగా ఉంటుంది; మీకు మీరు 'నేను చేస్తాను' అని చెప్పుకోవాలి. మీరు చేస్తారు మొండి మనిషిలాగా మీరు దానితో పాటు వెళ్ళాలి: ప్రతిదీ దారిని మూసివేస్తుంది. కాని మీరు వెళ్తుంటారు. మీరు చేస్తానని చెప్పారు, మీరది చేస్తారు. అక్కడ ఫలితాలుండవు — అయినా

నేను లక్ష్యపెట్టను, ప్రతిదీ నాకు విరుద్ధంగా ఉన్నది — నేను లక్ష్యపెట్టను. నేను చేస్తానన్నాను, చేస్తాను.... నేను చేస్తానన్నాను, చేస్తాను. మీరలా వెళ్తూనే ఉంటారు....
అమ్మ: శిష్యునితో సంభాషణ సెప్టెంబరు 5, 1962

పట్టుదలతో ఉండండి

మీరు అమిత పట్టుదలతో ఉండాలి — మొండి పట్టుదల, మొండి పట్టుదల. అచేతన, మూర్ఖత్వాల ప్రతిఘటనకు విరుద్ధంగా, ఏదీ పట్టువదలని, సమ్మతింపని, అచేతన, మూర్ఖత్వాల శక్తి యంతటికి విరుద్ధంగా మీరు పైనున్నారన్నట్లుండాలి. కాని యిది రాతిపైన పడే నీటి బిందువు కథ: కాలానికి చెందిన విషయం. రాతిపై పడే నీరు క్రమంగా రాతి ద్వారా మార్గ మేర్పరచుకుంటుంది. అందుకు తరాలు పట్టవచ్చు, కాని ఫలితం పొందుతుంది, ఎందుకంటె వదలకుండా ఒక చుక్క తర్వాత మరొక చుక్క. మొదట జారిపోతుంది, క్రమక్రమంగా అదొక రంధ్రం జేసుకుంటుంది, క్రింద విశాలమయిన నది ప్రవహిస్తుంటుంది. ప్రకృతి ననుసరించడానికి ఈ అద్భుత మయిన ఉదాహరణను మన కిస్తున్నది. అదంతే: మనం రాతి మీద పడే నీటిచుక్కల్లా ఉండాలి.
అమ్మ: శిష్యులతో సంభాషణ సెప్టెంబరు 5, 1962

దైవం పట్ల ప్రతిఘటింపలేని ఆకర్షణ

ఎవరిలో చైత్యపురుషుని చలనం, ఉద్వేగ అంతఃప్రేరణ బౌద్ధిక అవగాహన కంటె బలంగా ఉంటాయో ఆ మనుషులున్నారు. వారు తెలియకుండా, అదేమిటో, ఏమవగలదో, అది దేనికి ప్రతినిధో నన్న భావమే కొంచెమైనా లేకుండా — ఏమీ లేకుండా, బౌద్ధిక అభిప్రాయం లేకుండా ఉంటారు — కాని ఓ రకమయిన అంతః ప్రేరణ, ఆకర్షణ, అవసరం తప్పక అవసరమన్నట్లు దైవం పట్ల ప్రతిఘటింపలేని ఆకర్షణ ననుభూతి చెందుతారు. అదెవరికున్నదో ఆ మనుషులు, ఏ మనసు వారి నిబ్బంది పెట్టదో, ప్రశ్నింపదో, చర్చింపదో, ఎంతో వేగంగా వెళ్తుందో, దానిని గలిగి, ఉండడం దైవకృప ఫలితంగా నని చెప్పవచ్చు.
CWM 7:394

అక్కడే రెండు ప్రధాన విషయా లున్నాయి. ఏది తనను ఎక్కువగానో తక్కువ గానో ఉన్న జడత్వం నుండి బయట పడేస్తుందో, ఏది తనను ఉత్తేజితం చేస్తుందో ఆ విషయయానికి తనను కొద్దో, గొప్పో పూర్తిగా అంకితం చేసుకోవడానికి ఉత్సాహ పరచేది ఈ సామర్థ్యం. ఉదాహరణకు కళాకారుడు అతడి కళకు , శాస్త్రివేత్త అతడి విజ్ఞాన శాస్త్రాని కంకితమైనట్లు. సాధారణంగా ఎవరు సృజిస్తారో లేక నిర్మిస్తారో ఆ ప్రతి వ్యక్తికి ఒక ఉన్ముఖత ఉంటుంది, ఓ ప్రత్యేక సామర్థ్యం, ఓ ప్రత్యేక సంభవతలకు ఉన్ముఖత అతడిలో ఉత్సాహం కల్గిస్తుంది. ఎప్పుడిది చురుగ్గా ఉంటుందో అప్పుడు అస్తిత్వం లోనిదేదో మేల్కొంటుంది, చేస్తున్న పనిలో దాదాపు అస్తిత్వం మొత్తం పాల్గొంటుంది.

అసలు ఉన్నది ఇదీ. అప్పుడక్కడ ఎవరికి కృతజ్ఞతతో గూడిన అంతరంగ సామర్థ్య ముంటుందో, ఎవరికి స్పందించాలన్న తీవ్ర అవసర మున్నదో, జీవిత మంతటికీ వెనుక, అల్పాతి అల్పమయిన చిన్న మూలకం వెనుక, జీవిత అత్యల్ప సన్నివేశం వెనుక రహస్యంగా ఓ అద్భుతం వంటిదున్నదని సౌందర్యం లేక అనంత మయిన కృప ఉన్నదన్నట్లు అనుభూతి చెందుతారో, వారు అభిమానంతో, భక్తితో, ఆనందంతో స్పందిస్తారు.

ఎటునంటి జ్ఞానమూ లేని మనుషులు నాకు తెలుసు. చెప్పాలంటే వారికేమీ తెలియదు, ఎవరూ చదువుకోలేదు. ఎవరి మనస్సులు పూర్తిగా సాధారణమైనవో. తనను తానిచ్చి వేసుకొనే కృతజ్ఞత, అభిమానం, అర్థం చేసుకోగలిగిన, కృతజ్ఞత నిండిన సామర్థ్యం వున్నదో, వారు నాకు తెలుసు.

మంచిది, వారికి చైత్యపురుషునితో సంపర్కం తరచుగా ఉంటుంది, దాదాపు నిరంతరం ఉంటుంది, వారు దాని కెంతవరకు సమర్థులో, చైతన్యవంతులో — చైతన్యవంతులు గాదు కాని ఓ కొంత — అంతవరకు వారు మోయబడుతున్నట్లు, సహాయం చేయబడుతున్నట్లు, వారిని మించి పైకెత్తబడుతున్నట్లు, అనుభూతి చెందిన భావంలో ఉంటారు.

మనుష్యుల నీరెండు విషయాలు బాగా తయారుచేస్తాయి. వారు ఒకదానితోనో,

మరొకదానితోనో పుడతారు; వారు కష్టపడితే అది క్రమంగా అభివృద్ధి చెందుతుంది, పెరుగుతుంది.

మన మంటాం: మీ హైన్యతలో నుండి, కురుచనైన, అల్పమైన అహాన్నుండి బయటకు త్రోసేదేదో ఆ ఉత్సాహపడే సామర్థ్యం, అల్పమయిన అహంలో నుండి కృతజ్ఞతలు తెల్పడం లోనికి తన నేవిరువ్వితాయో అవి ఉదారమయిన కృతజ్ఞత, కృతజ్ఞతా భావ ఔదార్యతలు. తనలోని చైత్యపురుషుడు, దివ్యత్వంతో సంపర్కం లోనికి ప్రవేశించడానికి యివి రెండూ అత్యంత శక్తివంతమయిన మీ మీటలు. ఇది చైత్యపురుషునితో సంపర్కానికి బంధించే కొక్కెంలాగా పనిచేస్తుంది — తప్పనిసరిగా బంధనమే.

CWM 7:418-19

చైత్యపురుషుని అభివృద్ధికి అత్యవసరమయిన పరిస్థితులు

చైతన్యవంతమయిన చైత్యపురుషుని మూర్తిత్వ అభివృద్ధి కోసం, దాని సంపర్కాన్ని, సహాయాన్ని బలోపేతం జేయడం కోసం, సాధ్యమయితే ఏకాగ్రతతో నున్నప్పుడు దాని వైపు తిరిగి, దానిని తెలుసుకోవాలని, అనుభూతి పొందాలని, దాని ప్రభావాన్ని స్వీకరించడానికి తాను తెరుచుకోవాలని ఆకాంక్షించాలి; ఎంతో శ్రద్ధ తీసుకోవాలి, దాని నుండి ఒక సూచన నందుకున్న ప్రతిసారీ ఖచ్చితంగా, నిజాయితీగా అనుసరించాలి. గొప్ప ఆకాంక్షతో జీవించడం, అంతరంగం నెమ్మదించడం, సాధ్యమయినంతవరకు అలా ఉండడానికి ఎల్లప్పుడు శ్రద్ధ తీసుకోవడం, తన కార్యకలాపా లన్నింటిలో పరిపూర్ణమైన నిజాయితీని పెంపొందించడం — చైత్యపురుషుని అభివృద్ధికి యివి అత్యవసరమయిన పరిస్థితులు.

CWM 16:222

ప్రజ్ఞాపూర్వక సంకల్పాన్నుప యోగించండి

చైత్యపురుషుడు పురోగామి, అమృతుడు.

స్వీయజ్ఞానం, స్వీయ నియంత్రణ, స్వీయ గురుత్వ పద్ధతులు మంచివే. మీ వద్దకు అప్రయత్నంగా ఏది వస్తుందో, మీ స్వభావానికి బాగా సరిపోయేదేదో దానిని ఎంచుకోవాలి. ఒకసారి పద్ధతిని ఎంచుకున్న మీదట, మీ ప్రజ్ఞాపూర్వక సంక

ల్ని ఎటువంటి అడ్డంకి వచ్చినా, కష్టం కలిగినా కుంచించుకుపోని, ఓటమి నొందని పట్టుదలతో అన్వయించడం కోసం ఉపయోగించాలి. ఇదొక సుదీర్ఘ, సూక్ష్మ కృషి, దానిని నిజాయితీతో చేపట్టి, యింకెంతో సున్నితంగా, సమగ్రంగా పెరుగుతున్న నిజాయితీతో కొనసాగించాలి.

సాధారణంగా తేలిక మార్గాలు ఎక్కడికీ చేర్చవు.

*

చైత్యపురుషునినుండి, అధికాధిక సంపూర్ణంగా బాహ్యఅస్తిత్వాన్ని విడదీసే ప్రభావం మాత్రమే హేయమైన చెడుజీవితాని కుంటుంది. ఆ జీవితం జీవిస్తున్న వాని చైత్య పురుషుడు ఉన్నత చేతనా లోతులలోనికి నిష్క్రమిస్తాడు. కొన్ని సమయాల్లో దేహంతో దానికుండే సమస్త సంబంధాన్ని త్రుంచి వేసుకోవడం కూడా జరుగుతుంది. అప్పుడు ఒక ఆసురిక లేక రాక్షసిక జీవి ఆ దేహాన్ని పూనుతుంది.

స్వతహాగా చైత్యపురుషుడు పతనానికి సంబంధించిన సకల సంభావ్యతకు పైన వుంటాడు.

CWM 16:246-47

*

"నిరంతరంగా నిజాయితీ గల ఆకాంక్ష, దివ్యత్వం వైపుకు తిరిగే సంకల్పం మాత్రమే చైత్యపురుషుని ముందుకు తీసుకు రావడానికి ఉత్తమ మాధ్యమాలు." ప్రతి రోజూ మీరెప్పుడు ఖాళీగా ఆటంకాలు లేకుండా ఉండగలుగుతారో ఆ సమయాన్ని స్థిరం జేయండి, సౌకర్యవంతంగా కూర్చుని, మీ చైత్యపురుషుని సంపర్కం లోనికి ప్రవేశించాలన్న ఆకాంక్షతో వుండండి, వెంటనే సాధించలేకపోతే నిరుత్సాహ పడవద్దు, ఒక రోజున తప్పక విజయం సాధిస్తారు. మీరే సమయా న్నెంచుకున్నది నన్ను తెలుసుకోనీయమని మాత్రమే అడుగుతున్నాను. ఆ విధంగా ఎక్కువ సచేతనంగా సహాయపడగలను.

CWM 17:363 అమ్మ

అహం కేంద్రంగా ఉండడ మెప్పుడు బాగా తగ్గిపోతుందో అప్పుడూ, అమ్మ పట్ల గాఢమయిన భక్తి ఉన్నప్పుడు గూడా చైత్యకేంద్రం సూటిగా తెరుచుకోవడం సులభమవుతుంది. ఆధ్యాత్మిక నమ్రత, విధేయత నామీద ఆధారపడడం అవసరం.

CWSA 17:363

తాను అంతరాత్మికాన్ని ఎంత ఎక్కువ అభివృద్ధి చేసుకుంటే అంత ఎక్కువగా అతనిపై కృప పనిజేయడం సంభవమవుతుంది.

CWSA 32:163 శ్రీఅరవిందులు

ఎప్పుడు చైత్యపురుషుడు విముక్తమయి, ముసుగులో నుండి ముందుకు తీసుకు రాబడతాడో అది సమగ్ర యోగ నిర్ణయాత్మకమయిన క్షణాలలో ఒకటి; అది మనిషి మనసు, ప్రాణం, దేహాల మీద దాని దివ్యత్వాల, దృష్టుల, అంతఃప్రేరణల వరద నంతటినీ గ్రుమ్మరించ గలదు, పృధ్వీ ప్రకృతి దివ్యత్వ నిర్మాణానికి తయారు గావడం ఆరంభమవుతుంది.

CWSA 23:150 శ్రీఅరవిందులు

అనువాదం: జి. అరుణా మోహన్

చైత్యపురుష ఉన్మీలన

సాధన రెండు పునాదులు

ఈ సాధన పునాదులుగా ముందు రెండు విషయాలని స్థాపించాలి. మొదటిది చైత్య పురుష ఉన్మీలన, రెండవది పైన ఆత్మావిష్కరణ. చైత్యపురుషోన్మీలనకోసం శ్రీమాత మీద మనసు లగ్నం చేస్తూ, ఆమెకే ఆత్మ సమర్పణ చేసుకోవడం అత్యంత సుల భమైన, సరళమైన మార్గం. నీలో భక్తి పెంపొందడమే నీలో చైత్య వికాసం కలుగుతోంది అనడానికి మొదటి చిహ్నం. శ్రీమాత సన్నిధి, లేక శక్తి లేదా స్మృతి నిన్ను నిరంతరం బలపరుస్తూ, నీకు బాసటగా నిలుస్తున్నట్లు అనుభవం కావడం రెండవ చిహ్నం. క్రమేపీ నీలోని ఆత్మ ఆకాంక్షగా, అంతరాత్మికదృష్టిగా వ్యక్తం అవుతూ నీ మనస్సుని సరైన ఆలోచనలవద్దకి, నీ ప్రాణ జీవిని సరైన ప్రాణిక చలనాలవద్దకి, తలంపుల వద్దకి తీసుకుపోతూ, ఏరివేయ వలసిన దానంతటినీ వెల్లడిస్తూ వెళ్ళగొడుతూ, అంతర్యాన్ని, అంతర్యంలోని చలనాలని మొత్తంగా, అనన్యంగా దైవం దిక్కుగా తిప్పుతుంది. ఇక ఆత్మసిద్ధి కలగాలంటే, మానసిక శాంతి, నిశ్శబ్దాలు మొదటి నియమాలు అవు తాయి. క్రమంగా మనం విముక్తిని, స్వేచ్ఛని, విశాలతని, అనుభూతి చెందటం మొదలెడతాము. నీరవమైనది, శాంతమైనది, దేని చేతను కళంకితం కానిది, సర్వత్ర వ్యాపించినది, అన్నిట్లో ఉన్నది, దైవంతో ఒకటై వున్నది అయిన అంతరాత్మలో

జీవించడం మొదలెడతాము. మార్గమధ్యంలో మరిన్ని అనుభవాలు ప్రాప్తించవచ్చు. ఉదాహరణకు అంతరదృష్టి విప్పారడం, లోన శక్తి పని చేస్తున్న అనుభూతి కలగడం, శక్తి వివిధ చలనాలు గాని ప్రభావాలుగాని, అనుభవం కావడం మొదలైనవి. చైతన్యపు ఆరోహణలుగాని, పైనుండి శక్తి, శాంతి, ఆనంద, ప్రకాశాలు అవతరిస్తున్నట్లుగాని స్పృహ కలుగవచ్చు.

CWSA 30:320

మనఃపూర్వకమైన ఆత్మసమర్పణ

శ్రీమాతకు సాధకుడు సరళంగా, మనఃపూర్వకంగా ఆత్మసమర్పణ గావించుకోగలిగినపుడే, సాధనలో ప్రాణిక దురుద్దేశాల మిశ్రమాన్ని వదిలించుకున్నప్పుడే, చైత్యపురుష పూర్తిగా విప్పారగలుగుతుంది. అహంకారధోరణి ఉన్నా, ఉద్దేశ్యంలో కపటత్వం ఉన్నా, ప్రాణిక వాంఛల ఒత్తిడిలో యోగం చేస్తున్నా, ఏదో ఆధ్యాత్మిక అత్యాశని పూర్తిగా గాని, పాక్షికంగా గాని తీర్చుకోవాలనుకున్నా, గర్వం కాని, దర్పం కాని ఉన్నా, పదవికోసం, ఇతరుల మీద ఆధిపత్యం కోసం తాపత్రయపడినా, యోగశక్తిని ఉపయోగించి మరే ఇతర ప్రాణిక వాంఛనైనా తీర్చుకోవాలని అనుకున్నా చైత్యపురుష విప్పారలేదు. విప్పారినా పాక్షికంగానో, తాత్కాలికంగానో తెరచుకొని మళ్ళీ మూసుకుపోతుంది. ఎందుకంటే అది ప్రాణిక చర్యల చేత కప్పబడిపోతుంది. ప్రాణిక పొగలో ఊపిరాడక అణగారి పోతుంది. ఆత్మని నేపథ్యంలో వదిలేస్తూ, మనస్సు ముందుండి యోగాన్ని నడిపిస్తుంటే, సాధనలోని భక్తి, మొదలైన చలనాలు అంతరాత్మిక చలనాలు కాకుండా ప్రాణిక చలనాలు అయితే, అదే విధమైన అశక్తత ఏర్పడుతుంది. అంతరాత్మిక నిర్మలత, సరళమైన నిజాయితీ, నిష్కపటంగా, నిష్కామంగా జరిగే నిరహంకారమైన, అమిశ్రితమైన ఆత్మ సమర్పణే చైత్యపురుష పూర్తిగా విప్పారడానికి అవసరమైన ప్రథమ నియమం.

చైత్యపురుషను ముందుకు తేవడానికి అనన్యమైన సాధికారమైన విధానం అంటూ ఏదీ లేదు. అది ఆకాంక్షమీద, శ్రద్ధాభక్తుల సంవృద్ధి మీద ఆధారపడుతుంది. మానసిక, ప్రాణిక, అహంకారపూరిత చలనాలప్టటువదలడంమీద ఆధారపడుతుంది. ఈ వికాస క్రమంలో ఒక దశలో చైత్యపురుషుని తక్కిన ప్రకృతితో వేరు చేసే తెర

సన్నగిల్లి రాలిపోతుంది. చైత్యపురుష మరింత ప్రస్ఫుటమై, సక్రియమై సాధన పగ్గాలు అందుకొంటుంది.

CWSA 30:349-360

నిస్వార్థమైన, అవ్యాజమైన చలనం

ప్రపంచంలో అంతరాత్మిక చేతన రూపాలలో అతి సుందరమైన ఒక చలనం నిస్వార్థ, అవ్యాజ చలనం. మానసిక చర్యలలో ఎంత ఎత్తుకు వెళితే అది అంత అరుదుగా కనిపిస్తుంది. ఎందుకంటే ప్రతిభతోపాటు నేర్పరితనం పెరుగుతుంది. తెలివితేటలు పెరుగుతాయి. దానితోనే అవినీతి పెరుగుతుంది. భేషజాలు మొదలవుతాయి. ఉదాహరణకు రోజా పూవు వికసించినప్పుడు సహజంగా అప్రయత్నంగా వికసిస్తుంది. అందంలో, సుగంధంలో ఉండే ఆనందం కోసం వికసిస్తుంది. జీవనానంద సారాన్ని వ్యక్తం చేయడంకోసం వికసిస్తుంది.అలా చెయ్యడంవల్ల దానికి ఒరిగేదేమిటి అని లెక్కలు వేసుకోదు. అది అప్రయత్నంగా చేస్తుంది. ఉండడంలో జీవించడంలోని ఆనందంకోసం వికసిస్తుంది. ఇక మనిషిని తీసుకోండి. ఎక్కడో కొన్ని మినహాయింపులు తప్ప, మనస్సు చురుకుగా ఉన్నప్పుడు తన అందాన్ని, తెలివితేటలని ఉపయోగించుకొని ఏదో లబ్ధి పొందాలని చూస్తాడు. ఆ గుణాలవల్ల తనకి ఏదో దక్కాలని అనుకుంటాడు. కొన్ని సార్లు అంతకన్నా హేయమైన విషయాలని కోరుకొంటాడు. కాబట్టి అంతరాత్మిక దృష్టితో చూచినప్పుడు మనుషులకన్నా రోజా పూవే నయం.

CWSA 5:240

కోర్కెని త్రోసి పుచ్చినప్పుడు, ఆలోచనపైన, తలంపుపైన, చర్యపైన కోర్కె ప్రభావం సన్నగిల్లినప్పుడు, స్థిరమైన ఆకాంక్షతో సంపూర్ణమైన ఆత్మ సమర్పణ జరిగినప్పుడు అనతికాలంలోనే చైత్య పురుష తనంతట తానే మేలుకొంటాడు.

CWSA 30:349 శ్రీఅరవిందొ

భూమిమీద దైవకార్యం కోసం అభివ్యక్తం అయినప్పుడు ఆయన మనుషులు లాగానే ప్రవర్తిస్తున్నట్లు కనిపించవచ్చు. కాని అది నిజంకాదు. అలాంటి పైపై ప్రమాణాలని ఉపయోగించి దైవాన్ని వెలకట్టడం సాధ్యంకాదు. కాని మనుషులకి తమ అధమత్వం పట్ల అపారమైన అపేక్ష ఉంటుంది. కాబట్టి మరింత ఉన్నతమైన యధార్థానికి ఒడంబడి జీవించడానికి ఒప్పుకోరు. మనలోనే ఏదో అది ఉన్నత యథార్థం అని ఒక పక్క చెప్తున్నా కూడా, దాన్ని తప్పు బట్టాలనే కోరిక, దాన్ని విమర్శించి సందేహించాలనే కుటిలమైన ఉబలాటం మానవ స్థితిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. ఎక్కడైనా సరే సత్యమైనది, సుందరమైనది సమున్నతమైనది, అయిన దానిపట్ల సహజమైన ఆరాధనాభావం కలిగినప్పుడు అక్కడ దైవం వ్యక్తమవుతున్నట్లే. ఆ సందర్భంలో నీ భౌతిక చేతన నీలోని ఆత్మతో, సంపర్కం చెందుతోంది. ఆ ఆరాధనా భావంలో నీ హృదయం ఉప్పొంగుతుంది. నీవు చైత్యపురుషతో ఆరాధిస్తున్న దాని మూలంలో దివ్యత్వం ఉందన్న స్ఫురణ కలుగుతుంది.

నీలో అలాంటి స్ఫురణ కలిగించిన దాని ముందు నీవు నిలుచున్నప్పుడు నీలో ఆనందాశ్రువులు తన్నుకొస్తాయి. ఆసందర్భంలో కుటిల స్వభావుడే ఇలా ఆలోచిస్తాడు. నిజమే ఇది చాలా ఉన్నతమైనదే. కాని అది నాదైతే ఆ గుణం నా సొంతం అయితే, ఆ ఉన్నతమైన అభివ్యక్తీకరణకి నేనే ఉకరణాన్ని అయితే, అప్పుడే దాన్ని నేను ఆరాధిస్తాను. దైవం తాను ఎక్కడ కావాలంటే అక్కడ ఎలా కావాలంటే అలా అభివ్యక్తం అవుతాడు. దాన్ని గుర్తించడం మీదే మన మనస్సులగ్నమై ఉండాలిగాని ఆ సందర్భంలో అహంకారాన్ని గురించి ఎందుకు పట్టించుకోవాలి? అది వ్యక్తమైతే చాలు సార్థకత చెందినట్లేనని నువ్వు అనుకోవాలి. నీ సంకుచితమైన వ్యక్తిత్వానికి చెందిన ఇరుకైన బంధాలని తెంచుకోవాలి. అమలిన ఆనంద లహరిలో ఆకాశానికి ఎగయాలి. నీ ఆత్మ మేలుకుంది అనడానికి, సత్యం స్ఫురితమైంది. అనడానికి ఆ ఆనందమే చక్కని చిహ్నం. అప్పుడే నీవు అవతరిస్తున్న సత్యానికి విప్పారి దాని ప్రభావం చేత మలచబడతావు. చిన్నపిల్లలు, పసిపిల్లలు కూడా ఎంత అందంగా, అమాయకంగా, దివ్యంగా చేసే చేష్టలు చూసి నేను కన్నీటి పర్యంతం అయిన సందర్భాలు ఎన్నో గుర్తు. ఆ ఆనందాన్ని నీవు అనుభూతి చెందగలిగితే,

నీ సమక్షంలో ఉన్న దైవం వల్ల ఎంతో మేలు పొందగలుగుతావు.

CWM 3:158-59

బాధకి అతీతం కావడం

మానవ చైతన్య ఒక ప్రత్యేక స్థితిలో (అది అతిమానస స్థితి కాదు. కాని నిజంగా మానవీయమైన స్థితి) ఆ రెండూ ఏకకాలంలో ఉండడం సాధ్యమే. కష్టాలు వచ్చినా వాటి అనుభూతి కలగక పోవచ్చు. బాధలు కలిగినా లేనట్లే కావచ్చు. మరోలా చెప్పాలంటే, దురదృష్టం, లేక 'శిక్షా దండం' కేవలం బాహ్యాచైతన్యాన్ని అంటే భౌతిక, మానసిక, ప్రాణిక చైతన్యాలని మాత్రమే తాకవచ్చు. గాని చైత్యపురుషుని తాకకపోవచ్చు — నిజానికి చైత్యపురుష బాధకి అతీతుడు. ఒక చిన్న ఉదాహరణనే తీసుకుందాం. వ్యాధినే తీసుకుందాం. భౌతిక రుగ్మత వల్ల బాధ కలుగుతుంది. కొన్ని సార్లు ఆ బాధ విపరీతంగా ఉంటుంది. కాని కొందరు మనుషులు ఎటువంటి చైతన్య స్థితిలో ఉంటారంటే ఆ స్థితిలో బాధ ఉన్నా లేనట్టే. వారి దృష్టిలో అవి నిజం కావు. ఎడబాటు విషయంలో కూడా అదే జరుగుతుంది. నీవు ఎవరినైనా ప్రేమించినప్పుడు, ఆ మనిషికి, నీకు మధ్య ఎడబాటు ఏర్పడినప్పుడు మరి బాధ కలుగుతుంది. అది సర్వసామాన్యంగా కలిగే బాధ, బంధాలు తెగినప్పుడు కలిగే బాధ. కాని ఒక ప్రత్యేక చైతన్య స్థితిలో ఇద్దరు జీవుల మధ్య ఉండే నిజమైన బంధం తెగడమనేది ఉండదు. ఎందుకంటే అది తెగే వస్తువులు ఉండే సీమకి అందనిది. కాబట్టి ఏం జరిగినా అందుకు అతీతంగానే ఉండగలుగుతారు.

CWM 4;45-46

చైత్య పురుషుడు జీవితాన్ని నడిపించడం

చైత్యపురుషుడు మన జీవితాన్ని ముందుండి నడిపిస్తోందో లేదో ఎలా తెలుస్తుంది? ఎవరికీ మీకా? ఏమీ అనిపించడం లేదా? దాని ప్రభావం మీకు ఏమీ అనిపించడం లేదా? నేను పిల్లల సంగతి చెప్పడం లేదు. పిల్లలకి ఆత్మనిగ్రహం ఉండదు. పరిశీలనా శక్తి ఉండదు. వాళ్లకి పరిశీలించే సామర్థ్యం ఉండదు. కాని శైశవ స్థితి నుండి ఎంతో ఎదిగాక కూడా ఏమీ తెలియడం లేదా? అసలేమీ తేడాయే ఉండదా?... (అవును అన్నట్లు ఆ పాప తల ఆడిస్తుంది)... ఆంతర్యంలో పరిస్థితి తేలిగ్గా అనిపిస్తున్నప్పుడు,

ఆంతర్యంలో తేజం, ఆకాంక్ష, ఆశాభావం, సద్భావన, దయ, లోకం పట్ల కరుణ నిండి వున్నప్పుడు, జీవితం ఒక కర్మరంగంలా, ప్రగతికి క్షేత్రంలా, సిద్ధికి వేదికలా కనిపిస్తున్నప్పుడు, చైత్యపురుష ప్రస్ఫుటంగా ఉన్నప్పుడు కూడా ఏమీ తెలియడం లేదని అంటే మాత్రం నేను ససేమిరా ఊరుకోను. కొన్ని కొన్ని రోజుల్లో దేని పట్ల ఆసక్తి లేకుండా, సణుగుతూ, విసుక్కుంటూ, అన్నీ అసహ్యంగా, అహితంగా కనిపిస్తున్న ప్పుడు, ఎవరినీ ప్రేమించలేక, అన్నింటి పట్ల ద్వేషంతో, కోపంతో ఉడికిపోతున్నప్పుడు, వేసటతో, నిస్సత్తువతో, ఆనందరాహిత్యాన్ని అనుభవిస్తున్న తరుణంలో తేడా లే దని ఎలా అనగలరు? తేడా నిశ్చయంగా ఉంది కదూ?

CWM 6:6 అనువాదం: డాక్టర్. వి. శ్రీనివాస చక్రవర్తి (9500069322)

చైత్యపురుష వెనుతిరిగి పోతుందా?

ఒకసారి అంతరాత్మ ముందుకు వచ్చిన తరువాత మళ్ళీ తిరిగి వెనుకకు వెళ్ళిపోతుందా?

అవును. మొదట సాధారణంగా అంతరాత్మతో మమేకమయిన చాలా తీవ్రమయిన అనుభవాల పరంపర కలగవచ్చు కానీ క్రమంగా అది తగ్గుముఖం పట్టవచ్చు. ఒక రోజు పూర్తిగా అని కనుమరుగయి పోయాయని మీరు తెలుసుకుంటారు. అయినప్పటికీ మీరు కలత చెందకూడదు. ఎందుకంటే యిది చాలా సామాన్యమయిన విషయం. కానీ, తరువాత. రెండవసారి మీకు చాలా సులభంగా సంస్పర్శ కలుగు తుంది. ఎంతో దూరం కాని ఒక సమయం వస్తుంది, వ్యక్తి కేంద్రీకృతమై, ఆకాంక్షించ గానే సంస్పర్శను పొంద గలుగుతాడు. దానిని ఎల్లవేళలా నిలుపుకొనే శక్తి ఉండక

ఈ మార్గంలో అతిమానస సత్యసిద్ధి కలిగేంత వరకు మన మనోభావం నిజంగా ఎలా ఉండాలి?

అంతరాత్మిక ధర్మాన్ని అనుసరించి ఉండాలి. జగజ్జనని పట్ల ఋజు భావంతో, భక్తిభావం కలిగి ఉండాలి.

CWM 6:120 అనువాదం: డాక్టర్. వి. శ్రీనివాస చక్రవర్తి

పోవచ్చు కాని కావాలను కున్నప్పుడు అనుసంధానం కాగలుగుతాడు. ఆ క్షణం నుండీ విషయాలు సులభతరం అవుతాయి. ఏదైనా కష్టం వచ్చినప్పుడు లేదా ఏ దైనా సమస్యను పరిష్కరించవలసి వచ్చినప్పుడు. ఒక వ్యక్తి ప్రగతి చెందాలను కున్నప్పుడు, లేదా క్రుంగుబాటును జయించాలనుకున్నప్పుడు, ఆటంకాలను అధిగమించా లనుకున్నప్పుడు, లేదా కేవలం మమేకం కావటంలోని ఆనందం కో సం, (ఎందుకంటే ఆ అనుభవం చాలా సుస్థిరమైన ఆనందాన్నిస్తుంది, మమేకమయిన ఆ క్షణంలో చాలా మహత్తరమయిన ఆనందం కలుగుతుంది) తరువాత ఏ క్షణం లోనైనా, ఆగి, ఏకాగ్రమై, ఆకాంక్షించినపుడు, చాలా సహజంగా ఆ అనుబంధం నెలకొని, పరిష్కరింప బడవలసిన సమస్యలన్నీ పరిష్కరించ బడతాయి. కేవలం మనస్సును ఏకాగ్రపరచి, స్థిరాసీనుడై, కేంద్రీకరించి ఈ విధంగా ఆకాంక్షించినపుడు, తక్షణమే ఆ అనుబంధం ఏర్పడుతుంది.

నేను చెప్పినట్టుగా, ఒక సమయం వస్తుంది అంటే ఎప్పుడు అది మిమ్మల్ని విడిచిపెట్టదో, ఈ అనుబంధం మీ చైతన్యపు లోతులలో ఉండి, మీరు చేసే దాని కంతటికీ ఆధారమై నిలిచి ఉంటుందో ఆ సమయం వస్తుంది. మీరెప్పుడూ ఆ అను బంధాన్ని కోల్పోరు. అప్పుడు చాలా విషయాలు అంతర్థాన మౌతాయి. ఉదాహరణకి క్రుంగుబాటు అనేది వాటిలో ఒకటి. అసంతృప్తి, తిరుగుబాటు, నిస్త్రాణ, ఇటువంటి యిబ్బందులన్నీ వెనుకకు అడుగు వేయటం అనే అలవాటు చోటు చేసుకుంటుంది. మీ చేతనలో మీ చైత్యపురుష తెరపై చూసుకో గలిగితే — అన్ని పరిస్థితులను, అన్ని సంఘటనలను, అన్ని ఆలోచనలనూ, మీ జ్ఞానా న్నంతటినీ, అన్నిటినీ, ఆ క్షణంలో మీరు చేసే అన్నిటికీ ఖచ్చితమయిన మార్గదర్శిని చూస్తారు. కానీ అందుకు చాలా దీర్ఘమయిన సమయం పడుతుంది.

CWM 6;33-34

ఒక వ్యక్తి అయోమయ స్థితిలో ఉన్నప్పుడు, ఏదైనా ఒక నిర్ణయం తీసుకోవలసి వచ్చినప్పుడు, ఆచరించదగినదేదో తెలియనపుడు, ఒక వ్యక్తి ఒకటి, రెండు, మూడు, నాలుగు, విషయాల మధ్య నిర్ణయం చేసుకోవలసి వచ్చినప్పుడు, ఏది సరైనదో తెలియనపుడు, ఆ వ్యక్తి వీలయినంతగా తన అంతరాత్మతో, దైవ సాన్నిధ్యంతో సంస్పర్శను పొందటానికి ప్రయత్నించాలి. సమస్యను అంతరాత్మకు నివేదించి, సత్యమైన వెలుగు, దైవ సంకల్పానికి అనువైన సరియైన నిర్ణయం కోసం ప్రార్థించి,

స్ఫూర్తిని అందుకోవటానికి, వినటానికి ప్రయత్నించాలి.

ప్రతి సందర్భంలోనూ, అది సరియైన దృక్పథమని మీరు గుర్తిస్తారు.

CWM 6:340-41

అంతరాత్మ ఆనందం

సుఖమనేది చాలా అస్థిరమైనది. కానీ మీరు ఆనందం గురించి మాట్లాడుతూ ఉంటే అది పూర్తిగా భిన్న విషయం. హృదయంలో అదో వెచ్చదనం, పరమానంద కరమైన వెలుగు. మనసులో కూడా సంతోషానుభూతి పొందవచ్చు. కాని అదొక రకమైన వెచ్చదనం, పరమానందకర వెలుగు మరెక్కడి నుండో వస్తూ ఉంటాయి. అది యింకా పూర్తిగా వృద్ధిచెందని లక్షణం. ఒక వ్యక్తి అరుదుగా దానికి అవసరమైన మానసిక స్థితిని కలిగి ఉండడు. అందుకే అది అస్థిరమైనది. లేకపోయినట్లైతే ఆనందం నిరంతరం వ్యక్తి సత్యంలో, నిజతత్వంలో, మీ నిజ స్వరూపంలో, మీ ఆత్మలో, మీ చైత్యపురుషలో ఉంటుంది.

దానికి సుఖసంతోషాలతో పని లేదు. అదొక రకమయిన ఆంతరంగికమయిన ఆనందం.

ప్రధానంగా అంతరాత్మకు యిటువంటి ఆంతర సంకల్పం లేనప్పుడు, మానవులు ఘోరమైన, స్థబ్దమైన జంతుసమాన జీవితాన్ని గడుపుతారు. ప్రతి ఆకాంక్ష మెరుపు అంతరాత్మ ప్రభావ అభివ్యక్తి మాత్రమే అంతరాత్మ సన్నిధి అంతారత్మ ప్రభావం లేకుండా ఎటువంటి ప్రగతి భావన లేదా ప్రగతి చెందాలనే సంకల్పం ఉండవు.

చైత్యపురుష ప్రపంచ పదార్థం ఆ ప్రపంచానికే స్వంతమయిన చైత్యపురుష లక్షణాలకు సంబంధించినదై వుంది, అమరత్వం, దైవ ప్రభావాన్ని సంపూర్ణంగా స్వీకరించ గలగటం, ఆ ప్రభావంతో పూర్తిగా గర్భితమై సర్వ సమర్పణ గావించుకొనటం.

CWM 4:165, 228 శ్రీమాత

కానీ అరుదుగా మాత్రమే చైత్యపురుష ఎరుక పూర్తిగా కలిగినప్పుడు మాత్రమే. వ్యక్తులు దానిని అనుభూతిచెందే స్థితిలో ఉంటారు.

CWM 8:191

అంతరాత్మ ఆకాంక్ష

చైత్యపురుష చేతన ఆకాంక్షతో ఏకమైన వెంటనే ఆ తీవ్రత ఒక అవ్యక్తమయిన ఆనందపు సారంతో నిండినట్లుగా ఒక విభిన్నమయిన లక్షణాన్ని పొందుతుంది. ఆ ఆనందం అన్నింటిలోనూ ప్రపూర్ణ మయినట్లు గోచరిస్తుంది. ఆకాంక్ష బాహ్యరూప మేదైనప్పటికీ, ఎన్ని కష్టాలు, ఆటంకాలు ఎదుర్కొన్నప్పటికీ అన్నిటినీ పూరించినట్లుగా ఈ ఆనందం అక్కడ ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ అది మిమ్మల్ని ముందుకు తీసుకు వెళుతుంది.

అదే అంతరాత్మ సన్నిధికి ఖచ్చితమైన చిహ్నం అంటే మీకు మీ చైత్యపురుష చేతనతో ఎంతో కొంత పూర్తిగా నిరంతరమైన సంస్పర్శ ఏర్పడిందని చెప్పవచ్చు. కానీ ఆ క్షణంలో అంతరాత్మ, అంతరాత్మ చేతన మీ ఆకాంక్షను ప్రపూర్ణం చేసి దానికి నిజమైన అస్తిత్వాన్ని కలుగచేసి ఉంటుంది. అదే ఆనందంగా అనువదించ బడుతుంది.

అది లేనప్పుడు ఆకాంక్ష, వ్యక్తి వివిధ భాగాల నుండి వస్తుంది. ముఖ్యంగా మనసు నుండి లేదా ప్రాణికం నుండి లేదా భౌతికం నుండి రావచ్చు లేదా మూడింటి నుండి కలిసి కూడా రావచ్చు. అన్ని రకాల కలయికలతో రావచ్చు. కానీ సాధారణంగా తీవ్రత ఉండాలి అంటే ప్రాణికం ఉండాలి. ప్రాణికమే ఆ తీవ్రత నివ్వగలదు. కానీ, అదే సమయంలో ప్రాణికమే అనేక కష్టాలకి, ఆటంకాలకి, వైషమ్యాలకి ఆధారం కావటం వలన ఆకాంక్ష తీవ్రత ఈ కష్టాల తీవ్రత మధ్య కలిగే ఘర్షణ వేదనకి కారణమౌతుంది.

CWM 8:249 *అనువాదం: సరోజా ప్రసాదు (9704198298)*

శిశువులలో ఆత్మవిశ్వాసం

మీరొక విషయం గుర్తుంచుకోవాలి. కష్టాలను మనం కాదనలేము. మీ మానసికం చురుకుగా వుండే ఏ కారణం లేకపోయినా మీకు ఆనందంగానే వుంటుంది. అది

కొంతకాలం అలాగే వుండి మనసు దానంతట అదే అంధకారంలోనికి జారుకుంటుంది. ఈ చక్రభ్రమణం ఇలా కొనసాగుతూనే వుంటుంది. వెలుగు ఉండే రోజులు ఎక్కువ కాలం కొనసాగినా, మళ్ళీ అంధకారం ఆవరిస్తుంది. కాని, ఒకదానికి, మరొకదానికి మధ్య అంతరం కూడా ఎక్కువగానే ఉండవచ్చు.

చీకటి రోజులు ఎక్కువ కాలం ఉండవు. వాటంతట అవే అదృశ్యమౌతాయి. సూర్యుడు మాయమై మళ్ళీ ఉదయిస్తాడు కదా! అలా అనుకొని మీరు సంయమనం వహించాలి. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. శిశువులో వుండే ఆత్మవిశ్వాసం మీలో కూడా ఉండాలి. మీ యోగక్షేమాలు చూచేవాడు ఎవరో ఒకరు ఉన్నారనీ, ఆయనపై పూర్తిగా ఆధారపడవచ్చనీ నమ్మాలి.

CWM 14:247

అంతరాత్మిక సద్గుణాలు

కరుణ, కృతజ్ఞతలు అంతరాత్మిక సద్గుణాలు. చైత్యపురుషుడు చురుకుగా ఉన్నప్పుడే అవి మీ చేతనలో ప్రతిఫలిస్తాయి.

ప్రాణిక శక్తులు, భౌతిక శక్తులు వాటిని బలహీనతలుగానే భావిస్తాయి. సద్గుణ సంపద వాటిని విశృంఖలంగా చెలరేగ నివ్వదు కదా! ఇవి శారీరక శక్తుల బలంపైనే ఆదారపడి వుంటాయి. కొంత అవిద్యపై ఆధారపడడం వలన ప్రాణిక చేతనతోనూ, శారీరక శక్తులతోనూ, మానసికం కూడా జట్టు కడుతుంది. బలీయమైన, పాక్షిక చేతనతో ఉండే వాటి అమరికను మానసిక చేతన పూర్తిగా అవగాహన చేసుకోలేదు. మొట్టమొదటి అభౌతిక మానసిక చలనం వలన మేధస్సు జాగృతమైనప్పుడు అజ్ఞానంతో అది దానిని వికృతం చేసి, 'కరుణ' ను 'దానగుణం' గానూ, 'కృతజ్ఞతను' ఋణంగానూ భావించేలా చేస్తుంది. ఇక వీటిని గుర్తించటం, గౌరవించటం క్రమంగా ప్రారంభం అవుతుంది.

అభౌతిక చేతన పూర్తి శక్తిని సంతరించుకుంటే కరుణ, దివ్యత్వం, ఏ రంగంలో అయినా, ఏ రూపంలో ఉన్నా అది స్పష్టంగా, ప్రకాశవంతంగా వెలుగొందుతుంది. అప్పుడు 'కరుణ' అంటే 'దయాగుణం' అని కానీ, 'కృతజ్ఞత' ను 'నమ్రత' అని కానీ అనుకోలేము.

CWM 15;277

అంతరాత్మిక దుఃఖం

శ్రీమాతకు వ్యతిరేకంగా ప్రపంచంలో ఎన్ని అవరోధాలైనా రానీ, అవి ఎంత శక్తిమంతమైనదైనా కానీ, అవి వచ్చినప్పుడు మాత్రం అంతరాత్మికమైన దానిలో సాధారణంగా ఆవేదన కలుగుతుంది.

*

శ్రీమాత కోసం తపించటం వలన చేతనలో అటువంటి అలౌకిక దుఃఖం వలన కన్నీరు వస్తే అవి మామూలు దుఃఖ బాష్పాలో, ఆనంద బాష్పాలో అనుకోకూడదు.

CWSA 30:374-75

ఇక హృదయం విషయానికి వస్తే, దివ్యత్వం కోసం ఆరాటపడటం, దాని వలన కలిగే దుఃఖానికి పరితపించటం, ఈ యోగానికి ముఖ్యమైనవి కావు.

తీవ్రమైన ఆకాంక్ష ఉండాల్సిందే! తీవ్రమైన వాంఛ ఉండాల్సిందే! ధృఢమైన ప్రేమ, కలుసుకోవాలనే ఇచ్ఛ, ఉండాల్సిందే! ఇది దుఃఖానికి కాని, ఆందోళనకు కాని దారి తీయకూడదు.

నీ హృదయంలో ప్రశాంతత, నిశ్శబ్దత, పెరిగినకొద్దీ, ఊర్ధ్వచేతన నీలో ప్రవేశించటానికి వత్తిడి చేయటం వలననే అలా జరుగుతుంది. ఇది బాగా గ్రహించాలి. ఈ ప్రక్రియ నిరంతరం నీ హృదిలోనూ, మదిలోనూ జరుగుతూనే వుండి నీ ప్రశాంతతను పెంచి నీకు నిశ్శబ్దతలో ఉండే శాంతిని అందిస్తుంది. నిశ్శబ్దం హృదయంలో, మానసంలో, ఎప్పుడు ఉంటుందో అప్పుడు అసలైన వైఖరి కూడా ఉంటుంది. దీని వలన నీవు కూడా శ్రీమాత బిడ్డలలో ఒకడివే అనే భావన నీలో కలుగుతుంది. ఆమెపై విశ్వాసం ఏర్పడి ఆమెతో సాన్నిహిత్యాన్ని కోరుకుంటావు. ఇంతే కాదు. నీలో రాబోయే పరిస్థితుల గురించి ఆలోచిస్తూ, ఆకాంక్షిస్తూ నిశ్శబ్దంగా ఎదురు చూస్తుంటావు. నీకు ఆ స్థితి ఇప్పటికే వచ్చినట్లుంది. అంతా మంచే జరుగుతుంది.

CWM 30:377

అంతరాత్మిక బాష్పాలు

ఆంతరంగిక ఆత్మలో జనించే ఆవేదనే కన్నీరు. ఆత్మ పడే ఆరాటం, ప్రకృతిని నిరోధించాలనే ఒత్తిడి, ఆనందము, ప్రేమ, భక్తి మొదలైన వాటివలన ఇది సంభవించేది

కాదు. ఇది అంతరాత్మను వికసింపజేసి, దానిపై కప్పియున్న ముసుగును తొలగిస్తుంది. ఈ విధంగా వచ్చే దుఃఖం మీకు ఒత్తిడిని కలిగించదు. అది అంతరాంతరాళంలో ఉండే నిగూఢ ప్రశాంతత. దానివలన పరిశుద్ధత, స్వేచ్ఛ అనే భావాలు కలుగుతాయి.

ప్రాణిక శక్తుల వలన వచ్చే దుఃఖం ఈ విధంగా ఉండదు. ఎదురుదెబ్బలు తగలటం వలనగాని, అభిమానం దెబ్బతినటంవలన గాని నిరాశవలనగాని, నీవు పడే బాధ ఇటువంటిది కాదు.

అంతరాత్మిక భావావేశం:

తరచుగా నీలో అట్టి అంతరాత్మికమైన దాని వలన ఒక స్వచ్ఛమైన, స్పష్టమైన పరిస్థితి వచ్చి వుంటే, అటువంటి భావోద్రేకం నీకు కన్నీరు తెప్పిస్తుంది. దానర్థం నీవు దుఃఖపడుతున్నట్లు కాదు. అది ఆనందం వలన వచ్చిన కన్నీరు కాదు. ఈ రెండూ దానికి కారణాలు కావు. దీనికి ఇది, అది అని ప్రత్యేకంగా కారణం చెప్పలేము. అది నీ అంతరాత్మికం కలిగించే భావోద్రేకం. ఇది నీలో మాత్రమే ఉంటుందని అనుకోకు. ఇది తరచుగా ఇతరులలోనూ గోచరిస్తుంది.

నీకు ఎప్పుడైనా అంతరాత్మికానికి చెందిన కార్యక్రమాలతో కాని, వాటి కదలికలతోగాని, వాటి ఆవిర్భావంతో గాని సాన్నిహిత్యం ఏర్పడితే, ఉన్నట్టుండి కళ్ళు చెమరుస్తాయి. కన్నీరు పెల్లుబుకుతుంది. అది కేవలం భావోద్రేకమే అనుకుంటే దానికి ఒక కారణం ఉంటుందని భావించాలి. అసలు అది కూడా ఒక విధంగా భావోద్రేకమే. మన భౌతిక చేతనకు కూడా తెలియని ఏదో బలమైన అభౌతిక అంతరాత్మిక చేతనతో సంబంధం పెట్టుకోవాలని అనుకుంటున్నదన్నమాట. అట్టి సంబంధం కుదరకపోతే నీ చేతన నిస్పృహ నిరాశలలో కూరుకొని పోయి తన ఉనికిని కూడా తాను వదులుకున్నట్లు భావిస్తుంది. ఇటువంటి భావన నూటికో, కోటికో ఒక్కడికి మాత్రమే కలుగుతుంది. దీనిని గ్రహించగలిగిన వారిలో అంతరాత్మికంతో సంబంధం ఏర్పడలేదని భావించి ఏదో పోగొట్టుకున్నవారిలా ప్రవర్తిస్తారు. దేనిని పోగొట్టుకొన్నారో వారికి కూడా తెలియదు. కాని, వారిలోని లోపం మాత్రం తెలుస్తుంది. అందువలన ఏదో శూన్యంలో ఉన్నట్లు భావిస్తారు.

ఇటువంటిది తరచుగా జరుగుతూనే వుంటుంది. కాని ప్రజలకు అది ఏమిటో

తెలియదు. ఈ స్పృహ అభౌతిక మానసంగాని, ఆ శక్తుల స్పందనలుగాని అనుకో కుండా తారసపడినప్పుడు చాల బలంగా వుంటుంది. ఈ శరీరం దాన్ని ఇముడ్చుకో లేదు. అది చెప్పలేనంత ఆనందం వంటిది. నాలుగు దిక్కులా పొంగిపోతుంది. నీవు దాన్ని నిలుపుకోలేవు. దాచుకోలేవు. అంతే! అదొక జ్ఞానోదయం.

ఆ అనుభవం కొంత అస్పష్టంగాను, కొంత అచేతనంగాను ఉన్నట్లు తోస్తుంది. కాని అదే నాకు కూడా కావాల్సినది. దానిలో ఉండే అనేక భావాలు నీవు వర్ణించలేవు. ఆ శక్తి అంత గొప్పది. ఒక్క మాటలో చెప్పాలంటే ఇవి ప్రాణికం నుండి వెలువడే ఉద్రేకాలు కావు.

ప్రాణికోద్రేకాలు ఈ విధంగా ఉండనే ఉండవు. అవి స్పష్టంగాను, సూటిగానూ ఉంటాయి. ప్రత్యేకంగా వ్యక్తం చేయగలిగేలా వుంటాయి. ఉధృతంగా ఉండి, నీ లో తీవ్రత నింపుతాయి. నీలో అలజడి ప్రారంభమై, నీకు విశ్రాంతి లేకుండా పో తుంది. ఒక విధంగా అది సంతృప్తి కరమే!

అదే సమయంలో దానికి వ్యతిరేకమైన శక్తులు అదే ఉధృతితో ఎదురొస్తాయి. చాలామంది తాము ప్రేమను చవి చూస్తున్నామని ఆ సమయంలో భ్రమిస్తారు. కాని అది ప్రాణిక ప్రేమ మాత్రమే!

ప్రాణిక శక్తుల తీవ్రతలో అది వస్తుంది. ఆ తీవ్రత, ఆ నిబద్ధత, ఆ ఆకర్షణ, ఆ వెలుగు వర్ణనాతీతం. ఇలా లేకపోతే అది ప్రేమకానేకాదు అనిపిస్తుంది.

ఆ క్రమాల్లోనే ప్రేమ వికారంగా మారుతుంది. అప్పుడు అది ప్రేమ కానే కాదు. అది వ్యామోహం. మానవాళిలో అన్నిచోట్లా ఇది ఉంటుంది.

కొందరిలో అతిస్వచ్ఛమైన, మహోన్నితమైన, నిరపేక్షమైన, నిస్వార్థమైన అభౌతిక ప్రేమ మెండుగా ఉటుంది. కాని అది ఉన్నట్లు వారికే తెలియదు. తాము స్పందన లేక నిస్సారమైనామనీ, తమకు అసలు ప్రేమే తెలియదనే భ్రమలో ఉం టారు. వారి ప్రేమలో ప్రాణిక స్పందన లేకపోవటమే ఇందుకు కారణం. ప్రేమ అంటే ప్రాణిక స్పందన మాత్రమే అని వారు అనుకుంటారు. వారి అభిప్రాయంలో ఇదే మొదటిది, ఇదే చివరిది!

CWM 15:323-24

అంతరాత్మిక ప్రేమ

అంతరాత్మిక ప్రేమ ఒక వెచ్చదనమునూ, జ్వలించే ఒక ప్రకాశమునూ కలిగి ఉండగలదు. ప్రాణికం ఎంత తీవ్రతతో ఉంటుందో అది అంతగానూ, అంతకంటే ఎక్కువ తీవ్రతతోనూ ఉంటుంది. అది కేవల పరిశుద్ధాగ్ని స్వార్థాహంకార కోర్కె సంతృప్తి మీదను లేదా అది కౌగలించుకొని హరించివేసే ఇంధనం మీదను ఆధారపడి ఉండదు. అది ఒక ధవళ జ్వాల, ఎఱ్ఱని ఎరుపు కాదు అది శ్వేత ఉష్ణమే కాని తీక్షణతలో ఎరుపురకానికంటే తక్కువైనదికాదు. సర్వసాధారణంగా అంతరాత్మిక ప్రేమకు మానవ సంబంధాలల్లో, మానవ స్వభావంలో తనదైన సంపూర్ణ ప్రదర్శన సంప్రాప్తిస్తుందనేమాట నిజమే అయినా, అది దైవంవైపుకు ఉద్ధరించబడినప్పుడు తన తేజస్సు సంపూర్ణతను, పారవశ్యతను, ఎంతో తేలికగా పొందుతుంది. మానవ సంబంధాలలో అంతరాత్మిక ప్రేమ దానిని తక్షణమే వినియోగించుకొనటానికీ, ఆవరించి కప్పివేయటానికీ చూసే ఇతర మూలకాలతో కలగలసి పోతుంది. అది తన సొంత తీక్షణతలతో కూడిన వ్యక్తీకరణను కేవలం అరుదైన క్షణాలలో మాత్రమే పొందుతుంది. అన్యథా అది కేవలం ఒక మూలకంగా బయటకు వస్తుంది. అప్పుడు కూడా అది ప్రేమలోని ప్రబలమైన ప్రాణికానికి సంబంధించిన ఉన్నతోన్నత విషయాలకు మద్దతు నిస్తుంది. అన్ని శ్రేష్టతరమైన మాధుర్యాలను, మృదుత్వాలను, విశ్వస నీయతలను, ఆత్మ ఆత్మకు చేరడాలను, ఉదాత్తతలను ఆదర్శవంతం చేస్తూ మా నవ ప్రేమను దానిని మించి ఆవల అంతరాత్మికం నుంచి వచ్చే విధంగా ఉద్ధరించడం చేస్తుంది. అది గనుక ఇతర మూలకాలను మానసిక, ప్రాణిక, భౌతిక, మానవ ప్రేమను శాసించుతూ, పరిపాలించుతూ, రూపుమార్చగలిగితే, అప్పుడు పృథ్విపై మానవ ప్రేమ వాస్తవమైన దాని ఒక ప్రతిబింబంగా లేదా సంసిద్ధతగా, ద్వంద్వ జీవితంలో ఆత్మ దాని ఉపకరణాల సమగ్ర సంయోగంగా ఉంటుంది. కాని దానిదైన కొంత అపరిపూర్ణ దర్శనం కూడా అరుదైనదే.

CWSA 31:307-08

ఎటువంటి హక్కుతోనైనా అడగటమనేది లేకుండా లేక ఏ కోరికా లేకుండా, కేవలం

ప్రేమ, ఆత్మ-సమర్పణ మాత్రమే ఉండడం జరిగినప్పుడు అది అంతరాత్మిక ప్రేమ.

*

అంతరాత్మిక ప్రేమ పూర్తి సంతృప్తిని కలిగించేటటువంటిది. అది ప్రాణిక ప్రేమను కూడా ఏదో ఒక మహత్తరమైన, సుందరమైన దానిలోకి మార్పు చేయగలుగుతుంది.

*

అంతరాత్మిక ప్రేమ అనేది ఒకటుంది, అది పరిశుద్ధమైనది, దేనినీ హక్కుగా కోరనిది, ఆత్మ- సమర్పణలో చిత్తశుద్ధి కలిగినది., కాని మనుష్యులలో ఒకరికి మరొకరికి ఉండే ఆకర్షణలో అది సర్వసాధారణంగా పరిశుద్ధంగా ఉండటం జరుగదు. సాధన చేస్తున్నవారు తమకు అంతరాత్మిక ప్రేమ ఉందని చెప్పుకొనేటప్పుడు తప్పకుండా తగిన జాగ్రత్తలో కూడా ఉండాలి. కారణం ఒకరు ప్రాణిక ఆకర్షణకు లేదా మమకారానికి తల ఒగ్గటానికి అది తరచుగా ఒక వేషధారణ సమర్థన అవుతుంది.

విశ్వజనీన ప్రేమ ఆధ్యాత్మికం. అది ఏకత్వ భావన, దైవం సర్వత్రా ఉన్నాడు. వ్యక్తి మమకార, అజ్ఞానాలనుంచి విశాల విశ్వజనీన చైతన్యంలోకి స్వతంత్రంగా మార్పు చెందుతాడు అనే వాటిమీద స్థాపించ బడినది.

దివ్యప్రేమ రెండురకాలు. దివ్యప్రేమ సృష్టికోసం, తనలో భాగమైన ఆత్మల కోసం సాధకుడి ప్రేమ, దైవ, ప్రియతముడికోసమైన ప్రేమ. దానికి వ్యక్తిగత, వ్యక్తిత్వరహిత మూలకాలు రెండూ ఉన్నాయి. కాని వ్యక్తిగతమైనది ఇక్కడి అన్ని

నిజమైన ఆనందం జీవితంలోని బాహ్యపరిస్థితులమీద ఆధారపడి ఉండేది కాదు. కేవలం తన అంతరాత్మిక అస్తిత్వాన్ని కనుగొనటం ద్వారాను, దానితో ఐక్యమై ఉండటంతోను మాత్రమే నిరంతరం ఉంచుకోగలుగుతారు.

CWM 16: 289

అన్ని అంతరాత్మిక అస్తిత్వాల వలెనే, నీ అంతరాత్మిక అస్తిత్వమూ నన్ను ప్రేమిస్తుంది.

CWM 17: 106 శ్రీమాత

నిమ్నతరమూలకాల నుంచి లేదా ప్రాణిక, భౌతిక సహజ ప్రవృత్తుల బంధనాల నుంచి స్వతంత్రమైనది.

CWSA 29: 336-346

అంతరాత్మిక భావం

దివ్యసన్నిధి అనుభూతినే మొట్టమొదట ఒకరు తప్పకుండా పొందితీరాలని, కేవలం దాని తర్వాత మాత్రమే వారు తమకు తాము శ్రీమాత అనుభూతిని పొందగలరనేటటువంటి తప్పనిసరైన పూర్వనియమం అంటూ ఏదీ లేదు. చాలా తరచుగా అనుభూతులలో వృద్ధి దివ్యసన్నిధికి తెస్తుంది. కారణం అనుభూతి అంతరాత్మిక చేతననుంచి వస్తుంది. అంతరాత్మిక చేతనలోని వృద్ధియే చిట్టచివరకు నిరంతర దివ్య సన్నిధిని సుసాధ్యం చేస్తుంది. అనుభూతి అంతరాత్మికం నుంచి వస్తుంది. అదే అంతరంగ అస్తిత్వంలోనుంచి కూడా వస్తుంది. మొత్తంలో ఇంకా సుసంపన్నం అవకపోయినంతమాత్రాన అది ఊహించుకోవటం కిందికి రాదు. దానికి వ్యతిరేకంగా అది ఎంతగా వృద్ధి అవుతుంటే అంతగా ఈ సత్యంతో మొత్తం అస్తిత్వం నిండిపోవటం జరుగుతుంది. ఆంతరంగిక భావం బాహ్య చేతనను ఎక్కువెక్కువగా వశం చేసుకుంటూ, దానిని తిరిగి నూతనంగా పోతపోయటం జరుగుతుంది. ఆ విధంగా అక్కడకూడా దానిని యధార్థం చేస్తుంది. యోగవిధానంలోని పరివర్తనంలో జరిగే నిరంతర చర్యలోని ప్రధానసూత్రం — అంతరంగంలో ఏది సత్యమో అది బాహ్యంలోకి వచ్చి, మనో, ప్రాణ, ఇచ్ఛలను వశపరచుకుంటుంది. వాటిద్వారా బాహ్య అంగాల అజ్ఞానంమీద ప్రభావం చూపి అక్కడ కూడా అంతరంగ సత్యాన్ని బయటకు తీసుకువస్తుంది.

CWSA 32: 174

ఎల్లప్పుడూ శ్రీమాత సన్నిధి అనుభూతిని పొందటం

నీవు ఎక్కువెక్కువగా అంతరంగపు లోతులలోని అంతరాత్మిక చేతనలోకి వెడుతున్నావు. ఒకరు అంతరాత్మిక లోతులలో ఉన్నప్పుడు, ఎల్లప్పుడూ శ్రీమాత సన్నిధి తనతో ఉన్న అనుభూతిని పొందటం ప్రారంభిస్తారు. అంతరాత్మికం తన ఆధిపత్య శక్తిని అభివృద్ధి చేసుకోవడంతో ఇది ఎక్కువెక్కువగా పునరావృతమౌతూ

నిరంతరంగా, స్పష్టంగా వాస్తవంగా ఉంటుంది. ఈ సన్నిధిని విభిన్న సాధకులు విభిన్న రీతులలో అనుభూతి పొందటం జరుగుతుంటుంది. కాని ఇది సాధన నిజమైన అనుభవం. సాధకుడు ఎల్లప్పుడూ శ్రీమాత సన్నిధిని హృదయంలో లేక అతని అంతరంగంలో తప్పకుండా పొందటం జరగాలని మేము చెప్పేదాని అర్థం ఇదే. కారణం, వాస్తవంలో ఆమె ఎల్లప్పుడూ అక్కడ ఉన్నదే. కేవలం మనో, ప్రాణ, శరీరాల సర్వసాధారణగమనాలతో ఆమె సన్నిధి తెరవెనుక మరుగున పడిపోయినది. అయితే, ఇవి ప్రశాంతత నొందితే అంతరాత్మికమైనది తనకు తానుగా మరుగునుండి బయల్పడుతుంది. అప్పుడు ఒకరు అంతరంగంలో దైవసన్నిది అనుభూతిని పొందుతారు.

CWSA 32: 187

అంతరాత్మిక భక్తి

శ్రీమాతకోసం చాలా బలంగా నీవు అనుభూతి పొందే ప్రేమ మరియు నీతో నివసించే వారితో నీవు చూపించే ఇతర ధోరణులైన సామరస్యత, వాత్సల్యాలు రెండూ అంతరాత్మిక అస్తిత్వం నుంచే వస్తాయి. ఎప్పుడైతే అంతరాత్మికమైనది తన ప్రభావాన్ని తీవ్రం చేస్తుందో, శ్రీమాత యెడల ఉండే ఈ ప్రేమ బలం కలిగినదై స్వభావాన్ని ప్రధానవంగా కదిలించేదవుతుంది. అయితే, అక్కడ కూడా ఇతరుల యెడ సాహార్ద్రిత సామరస్యత కారుణ్యం లేక వాత్సల్యాల అనుభూతి ఉంటుంది. శ్రీమాత బిడ్డలైనటువంటి ఆత్మలన్నింటిలోను ఆత్మకుండే అత్యంత లోతైన సంబంధం మూలంగా అది కూడా పైకి ఉబికి వస్తుంది, ఎక్కువగా అది వ్యక్తిగతమైన దేమీ కాదు. ఈ అంతరాత్మికానుభూతితో ఎటువంటి చెరుపూ లేదు. దానికి వ్యతిరిక్తంగా ఇది సంతోష, సామరస్యతలను కల్పిస్తుంది. కేవలం వ్యక్తుల మధ్య ఉండే ప్రాణిక ప్రేమను మాత్రమే తిరస్కరించవలసి ఉంది. కారణం అది దైవం ఎడ ఉండే సంపూర్ణ సమర్పణను లాగేసుకుంటుంది. అయితే, ఇది శ్రీమాత చైతన్యంలోకి ఆత్మ వృద్ధికి సహాయం చేస్తుంది. పనికి సహాయం చేస్తుంది, ఆంతరంగజీవితం వృద్ధికి కూడా సహాయం చేస్తుంది.

CWSA 32: 463 *అనువాదం: డా. త్రిపురారిభట్ల ప్రసన్న కృష్ణ (9839106913)*

చైత్యపురుష జాగృతమైనప్పుడు నీ స్వీయ అంతరాత్మ గురించి నువ్వు చైతన్యవంతమౌతావు. నీ గురించి నీకు తెలుస్తుంది. కనుక ఎప్పటికీ నిన్ను నువ్వు మానసిక లేదా ప్రాణిక అస్తిత్వంతో గుర్తించుకోవు. వాటిని అంతరాత్మగా పొరపడవు. రెండవది జాగృతమైన చైత్యపురుష భగవంతుడిపట్ల, లేదా గురువుపట్ల గల నిజమైన భక్తిని తీసుకువస్తుంది. ఆ భక్తి మానసిక, ప్రాణిక భక్తికి పూర్తిగా భిన్నమైనది.

మనసులో ఒక మనిషి మేధ సంబంధ గొప్పతనంపైన, లేదంటే గురువు పైన అభిమానం గానీ, ప్రశంసగానీ వుండవచ్చు, కానీ అది పూర్తిగా మానసికం; అది విషయాన్ని అంతకన్నా ఎక్కువ దూరానికి తీసుకెళ్ళదు. ఒకవిధంగా అలా వుండటంకూడా హానికరం కాదు. కానీ అదితనకు తానుగా ఆంతరిక అస్తిత్వాన్ని ఉన్మీలనం గావించదు; ఒక మానసిక అనుబంధాన్ని మాత్రమే స్థాపిస్తుంది.

ప్రాణిక భక్తి ఇంకా ఇంకా కోరుకుంటూనే ఉంటుంది. అది తన స్వంత షరతులను విధిస్తుంది. అది తనను తాను భగవంతుడికి షరతులతో సమర్పించుకుంటుంది. అది దైవంతో "నీవు గొప్పవాడివి. నేను నిన్ను పూజిస్తాను.ఇప్పుడు నీవు నా ఈ కోరికను లేదంటే ఆ వాంఛను తృప్తిపరచు, నన్ను గొప్పవాడిగా చేయి, గొప్ప సాధకుడగా, ఒక గొప్ప యోగిగా మార్చు అంటుంది."

అప్రకాశిత మనసు కూడా పరమసత్యానికి సమర్పించు కుంటుంది. కానీ తన స్వంత షరతులను ఏర్పరచుకుంటుంది. అది పరమసత్యంతో అంటుంది. "నా నిర్ణయాన్ని నా అభిప్రాయాన్ని తృప్తిపరచు," మనస్సు స్వంతరూపాల్లో విడుదల కమ్మని అది పరమసత్యాన్ని కోరుతుంది.

ప్రాణిక అస్తిత్వం కూడా తనను తాను శక్తి స్వంత చలనములోకి చేరుకొమ్మని ఒత్తిడి చేస్తుంది ఉన్నతశక్తిని లాక్కొంటూ. అలా గురువు ప్రాణిక అస్తిత్వాన్ని లాక్కుంటుంది.

ఈ రెండూ (మానసికము, ప్రాణికము) తమ సమర్పణలో మానసికమైన దా నిని కొంత మినహాయించి సమర్పిస్తాయి.

కానీ చైత్యపురుష దాని భక్తి అటువంటివి కాదు. ఎందుకంటే ఇది వెనుకనున్న దివ్యత్వంతో ప్రత్యక్ష సంబంధం కలిగి వుంటుంది. నిజమైన భక్తికి సమర్థమై వుంటుంది.

అంతరాత్మిక భక్తి దేనిని ఆపేక్షించదు, ఎటువంటి హక్కును కోరదు. అది తన స్వీయ అస్తిత్వంతో తృప్తి చెందుతుంది. సరైన మార్గంలో పరమసత్యానికి ఎలా విధేయమై వుండాలో చైత్యపురుష కు తెలుసు. ఇది తనను తాను యధార్థంగా భగవంతుడికి లేదా గురువుకు ఇచ్చుకుంటుంది. సత్యంగా తనను తాను ఇచ్చు కుంటుంది. గనుక సత్యంగానే గ్రహిస్తుంది. మూడవఅంశం చైత్యపురుష ఉపరితలం మీదకు వచ్చినప్పుడు మానసిక లేదా ప్రాణిక తత్వం తనను ఒక మూర్ఖుడుగా చేసినపుడు దుఃఖాక్రాంతమవుతుంది. ఆ దుఃఖముతో స్వచ్ఛత పతనానికి లోనవు తుంది. మనసు తన స్వంత ఆటను, ఆడుతున్నా, లేదా ప్రాణికతత్వం తన స్వం త ప్రచోదనలతో కొనసాగుతున్నా, చైత్యపురుష ఇలా అంటుంది. "నేను ఈ విష యాలను కోరుకోవడంలేదు. నేను ఇక్కడ ఎందుకు వున్నాను? పరమసత్యంకోసం నేను ఇక్కడ వున్నాను. వీటికోసం నేనిక్కడవుండటం లేదు."

అంతరాత్మిక దుఃఖం మానసిక అసంతృప్తికి లేదా ప్రాణిక దుఃఖానికి, లేదా భౌతిక కృంగుబాటుకు భిన్న మైనది.

చైత్యపురుష బలంగా వుంటే మానసిక ప్రాణిక అస్తిత్వాలలో కూడా తనను తాను అనుభూతమయ్యేటట్లు చేసుకొంటుంది. వాటి పరివర్తనకు బలవంతపెడుతుంది. ఒత్తిడి చేస్తుంది. ఒకవేళ ఇది బలహీనంగా వుంటే ఇతర భాగాలు దీనితో లాభపడి అంతరాత్మ దుఃఖాన్ని తమ స్వలాభం కోసం వాడుకుంటాయి.

కొంతమంది విషయంలో చైత్యపురుష ఉపరితలం మీదకు వచ్చి మానసిక లేదా ప్రాణిక అస్తిత్వాన్ని తలక్రిందులు చేసి ప్రతిదానినీ చెల్లాచెదరు చేస్తుంది. ఒకవేళ మనసు లేదా ప్రాణిక అస్తిత్వం అంతరాత్మకన్నా బలంగా వుంటే అది కేవ లం అప్పుడప్పుడు తన ప్రభావాన్ని చూపిస్తూ క్రమంగా వెనుకకు విరమించు కుంటుంది. దానిది అరణ్య రోదన అవుతుంది. మానసిక, లేక ప్రాణిక అస్తిత్వము తన స్వంత భ్రమణంలో కొనసాగుతుంది.

చివరగా చైత్యపురుష ఆకారాలతో వంచింపబడటాన్ని తిరస్కరిస్తుంది. అసత్యం తో కొట్టుకుపోదు. అసత్యం కృంగుబాటుకు లోనవ్వడాన్ని నిరాకరిస్తుంది. సత్యాన్ని ప్రకోపింపజేయదు. ఉదాహరణకు తన చుట్టూ వున్నదంతా "భగవంతుడు లేడు" అని చెప్పినా చైత్యపురుష దాన్ని విశ్వసించడానికి నిరాకరిస్తుంది. అది అంటుంది.

"నాకు తెలుసు, నేను అనుభూతి చెందుతున్నాను గనుక నాకు తెలుసు" అంటుంది.

వెనుకనున్న విషయం దానికి తెలుసు గనుక బాహ్య ఆకారాల వంచనకు గురి కాదు. ప్రత్యక్షంగా క్రియాశక్తిని అనుభూతి చెందుతుంది. అలాగే చైత్యపురుష జాగృతమైనపుడు భావోద్వేగ అస్తిత్వంలోని మొత్తం చెత్తను ఊడ్చివేసి దానిని భావావేగ దౌర్భల్యం నుండి లేదా నిమ్న భావోద్వేగకేళి నుండి విడుదల చేస్తుంది.

కానీ ఇది తనలో మనసుకు చెందిన అనార్ద్రతను లేదా ప్రాణిక అనుభూతుల ప్రకోపాన్ని కొనసాగనీయదు. ప్రతి భావోద్వేగానికి తగిన మెరుగు నద్దుతుంది.

*

అంతరాత్మిక క్షణాలు

కేవలం శ్రీమాతను చూడటంతోనే పొందే ఆనందమనేది ఏ విధమైన అనుభూతి?

అది అంతరాత్మిక అనుభూతి.

శ్రీమాతను జ్ఞాపకం చేసుకొన్నంతమాత్రాన లభించే సంతృప్తి ఆనందాల అనుభూతి ఏ విధమైనది?

అంతరాత్మికమైనది.

ఏదైనా శ్రీమాతకు వ్యతిరేకంగా వున్నపుడు హృదయం గాయపడుతుంది. ఇది ఏ విధమైన అనుభూతి?

అంతరాత్మికం.

భౌతికంగా శ్రీమాతకు ఎంతో దూరంలో వున్నా హృదయంలో ఆమె ఉనికిని అనుభూతింపజేసేది ఎటువంటి చేతనావస్థ?

అంతరాత్మికమైనది.

నేను పూర్తిగా అంతరాత్మిక ప్రేమస్థితిలో వున్నానని ఎలా నిర్ణయించుకోగలను?

అహంకారరహితం కావడంద్వారా స్వచ్ఛమైన భక్తి ద్వారా దైవానికి ఆధీనం కావడం, సమర్పించుకోవడం ద్వారా .

*

శ్రీమాత పట్ల తీవ్రమైన ప్రేమ రెండురోజులపాటు వుంది, అస్తిత్వం మొత్తం ఈ ప్రేమతో వుంది. ఆ తర్వాత కేవలలం దాని పాక్షిక ప్రభావం మాత్రమే

వుంది. శ్రీమాతారవిందుల పట్ల ఒక లోతైన ఉన్నత పూజ్యభావంలో ఏ ఐహిక సుఖము ఇవ్వని సంతోషం వుంది.

అది ప్రస్ఫుటంగా అంతరాత్మికమైనదే.

దైవం మీద ఒక ఆంతరిక ప్రేమ పుట్టుకుని వచ్చినపుడు తరచుగా కన్నీరు ప్రవహించడం గుర్తించాను.

అవి భక్తి సంబంధ అంతరాత్మ కన్నీళ్ళు.

అంతరాత్మ ఉపగమ్యత

శ్రీమాత పట్ల స్వచ్ఛమైన భక్తిని ఎలా కలిగివుండగలను?

స్వచ్ఛమైన ఆరాధన, పూజించడం, ఎటువంటి ఆరోపణ, కోరిక లేకుండా దైవాన్ని ప్రేమించడం. ఇది శుద్ధభక్తిగా పిలవబడుతుంది.

అది ఏ భాగం నుండి అభివ్యక్తమవుతుంది ?

అంతరాత్మ నుండి

అంతరాత్మ భక్తి పరిపూర్ణ భక్తియేనా?

అది పరిపూర్ణ భక్తికి ఆధారం.

నేను అంతరాత్మభక్తిని ఎలా వృద్ధి చేసుకోగలను?

నిజాయితీ గల ఆకాంక్షతో.

శ్రీమాత పట్ల వుండే అంతరాత్మిక భక్తి, మానసికభక్తి, ప్రాణిక భక్తిల, స్వభావమేమిటి? వాటిని గుర్తించడం ఎలా?

అంతరాత్మ దేనినీ కోరుకోకుండా ప్రేమతో, స్వీయసమర్పణతో తయారయి వుంటుంది. తనను శ్రీమాత స్వాధీనం చేసుకోవాలని తాను ఆమెకు సేవచేయాలనీ అనుకొనేది ప్రాణిక భక్తి. అమ్మ చెప్పేదానిని, చేసే దానిని అసలు ఆమె యేమై వున్నదో, దానినంతా ప్రశ్నించకుండా సమ్మతించే విశ్వాసభక్తి, మానసికభక్తి వుంటాయి. అవి అలాగే చేస్తాయి. అయినప్పటికీ ఇవి బాహ్య సంకేతాలు మాత్రమే. ఇది ఆంతరిక స్వభావంలో పూర్తిగా గుర్తించబడుతుంది. గుర్తులు భేదాన్ని కలిగించే పదాలలో పెట్టలేము.

మానసిక ప్రాణిక భక్తికి ఈ యోగంలో స్థానం లేదా?

లేదని ఎవరన్నారు? అది నిజమైన భక్తి అయినంతకాలం భక్తి అంతటికీ ఒక స్థాన ముంటుంది.

CWSA 32:476-77 అనువాదం: సునీత శేఖర్ (9346235467)

అంతరాత్మిక రూపాంతరీకరణం

హృదయంమధ్య భాగంలో కేంద్రీకరింపబడిన శక్తి ఆ కేంద్రాన్ని తెరచి ఉంచడానికి నిర్దేశించబడింది. ఆకాంక్ష, ప్రేమ భక్తి, సమర్పణాభావం ద్వారా సమకూరే శక్తితో అంతరాత్మను మరుగు పరచిన ముసుగును తొలగించి అంతరాత్మను లేక చైత్య పురుషుని ముందుకు కొనివచ్చి మనో ప్రాణ శరీరాలను నడిపించుటకు గాను వాటిని దైవం దిశగా మళ్ళించి దైవానికి తెరచుకొనునట్లుగా చేస్తుంది. దీనికంతా అవరోధంగా నున్న దానినంతటిని నిర్మూలిస్తుంది.

ఈ పూర్ణయోగమార్గంలో దీనిని అంతరాత్మిక రూపాంతరీకరణం అంటారు.

CWSA 29: 307

అంతరాత్మిక ప్రభావంతో చేతనా కేంద్రాలు తెరచుకోవడం

దివ్యమైన ప్రశాంతత స్థిరపడినప్పుడు ఉన్నతతరమైన లేక దైవికమైన శక్తి పైనుండి దిగివచ్చి మనలో పనిచేస్తుంది. సాధారణంగా మొదట అది శిరస్సులోనికి దిగివచ్చి ఆంతరిక మనో కేంద్రాలకు స్వేచ్ఛను కలిగిస్తుంది. తరువాత హృదయ కేంద్రంలోకి దిగివచ్చి అంతరాత్మికానికి భావోద్వేగానికి సంబంధించిన అస్తిత్వానికి సంపూర్ణమైన స్వేచ్ఛను కలిగిస్తుంది. అటు తరువాత నాభీకేంద్రంలోనికి ఇతర ప్రాణిక కేంద్రాలలోనికి ప్రవేశించి అంతర్భూతమై ఉన్నటువంటి ప్రాణికానికి స్వేచ్ఛను కలిగిస్తుంది. అటుపిమ్మట మూలాధారంలోనికి దానికి దిగువగా ఉన్న భాగంలోకి దిగివచ్చి అంతర్గతంగా నున్న భౌతిక అస్తిత్వానికి స్వేచ్ఛను కలిగిస్తుంది. ఏక కాల పరిపూర్ణతతో పాటు విమోచనను సాధించటానికి కృషి సల్పుతుంది. స్వభావాన్ని మొత్తం ఒక్కో భాగంగా చేపట్టి ఏది విసర్జించబడాలో దానిని విసర్జించి ఏది శుద్ధ పరచబడాలో దానిని శుద్ధపరచి ఏది సృజించబడాలో దానిని సృజిస్తుంది. అది సమగ్ర పరుస్తుంది. సమరస పరుస్తుంది. స్వభావంలో ఒక నూతన లయ బద్ధమైన వర్తనను ఏర్పరుస్తుంది. అది ఉన్నతమైన, అంతకు మించిన ఉన్నతతరమైన

సమర్థతను స్తరాలను పైనుండి తీసుకు రాగలదు. ఎంతవరకనగా, సాధన లక్ష్యం అదే గనక అయినట్లైతే అధిమానసశక్తి దాని ఉనికిని క్రిందికి తేవడం సాధ్యపడేంతవరకు. కార్యమంతా హృదయ కేంద్రంలో చైత్యపురుషుడు నిర్వహించే కార్యక్రమం ద్వారా రూపొందించబడి సహాయం పొంది, ముందుకు కొనసాగించబడుతుంది. అది ఎంత ఎక్కువగా తెరచుకోగలిగి అగ్రభాగంలో నుండగలిగితే, క్రియాశీలం కాగలిగితే, దివ్యశక్తి పని తీరు అంత వేగవంతంగా, సురక్షితంగా, సులభంగా కొనసాగ గలదు. ప్రేమ, భక్తి, సమర్పణాభావం హృదయంలో ఎంత ఎక్కువగా పెరిగితే సాధన సాఫల్యత అంత శీఘ్రంగా పరిపూర్ణంగా సాధన పరిణామం తయారవుతుంది. ఎందుకనగా అదే సమయంలో అవరోహణ, రూపాంతరీకరణ దైవంతో అనుబంధం ఐక్యత అధికం గావడాన్ని సూచనగా తెలుపుతుంది. అదే సాధనకున్న ప్రాతిపదిక, మూలకారణం. ఇక్కడ రెండు ముఖ్యమైన విషయాలు వ్యక్తపడతాయి. ఏమిటనగా హృదయ కేంద్రం తెరచుకోవడం మానసిక కేంద్రాలు వెనుక, పైగానున్నవాటికన్నింటికీ తెరచుకోవడం. కారణం హృదయమేమో చైత్యపురుషకు తెరచుకుంటుంది. మానసిక కేంద్రాలు ఉన్నతతర చేతనకు తెరచుకుంటాయి. ఇక చైత్యపురుషకు ఉన్నతతర చేతనకు మధ్యగల బంధమే పరమార్థసిద్ధికి ప్రధాన సాధనం. మొదటి ఉన్మీలనం హృదయంలో కేంద్రీకరించడంతోను, మనలో ప్రకటితంకావాలని మనస్సు ద్వారా మొత్తం స్వభావాన్ని చేపట్టి నడిపించమని దైవానికి పిలుపు నీయడంతోను సాధ్య పడుతుంది. ఆకాంక్ష, ఆరాధన, భక్తి, ప్రేమ, సమర్పణాభావం, సాధనలోని, ఈ భాగానికి ముఖ్యమైన ఆధారాలు. వీటితోపాటు మనమాకాంక్షించే దానికి అవరోధంగా నిలిచే దాని నంతటి నిర్మూలనను కూడా జోడించాలి. ఇక రెండవ ఉన్మీలనం చేతనను శిరస్సులో కేంద్రీకరించడం (తరువాత దానికి పైగా)తోనూ దివ్యప్రశాంతస్థితి, దివ్యశక్తి, దివ్యకాంతి, దివ్యజ్ఞానం, దివ్యానందం, అస్తిత్వంలోకి దిగిరావాలని ఆకాంక్షించడం తోను, పిలుపునీయడంతోను సుస్థిర సంకల్పంతోనూ ముందుగా దివ్యప్రశాంత స్థితిని లేదా ప్రశాంత స్థితితోపాటు దివ్యశక్తిని జోడించి పిలుపు నీయ ఎడంతోను సాధ్యపడుతుంది.

CWSA 32: 204-05

క్రియాశీలమైన ఆనందంతోపాటు స్వయంసిద్ధమైన ఆనందం కూడా అంతరాత్మ లోనే ఉన్నది.

CWSA 30: 374

అంతరాత్మీకీకరణం అనగా నిమ్న ప్రకృతిలో మార్పు సంభవించడం, మనస్సులోకి సద్దర్శన సంభావ్యతను ప్రాణికంలోకి ఉచితమైన భావోద్వేగాన్ని అనుభూతిని భౌతి కంలోకి సదాచారాన్ని సవ్యమైన వైఖరిని — ప్రేమ, ఆరాధన, భక్తిపై ఆధారపడునట్లు చేసే దైవం దిశగా మళ్లడం — చివరిగా అంతటా అందరిలోనేగాక, హృదయాంతరా ళంలో సైతం శ్రీమాతను దర్శిస్తూ, ఆమెను గురించిన భావనను ఆమె అస్తిత్వంలో చేసే పని తీరును, ఆమెపై విశ్వాసాన్ని సమర్పణా భావాన్ని శరణాగతిని కలిగించడం.

ఆధ్యాత్మిక పరివర్తన అనగా ప్రశస్తమైన విధంగా పైనుండి సంభవించే ప్రశాంత స్థితి, వెలుగు, జ్ఞానం శక్తి పరమానందం గురించి ఆత్మను దైవాన్ని గురించి ఉన్న త తరమైన విషయ చైతన్యం గురించి ఎరుక పొందటంతోపాటు చేతనను యావత్తు తదనుగుణమైన రీతిగా మార్చడం.

CWM 30: 80

చైత్యపురుష శక్తి ముందుకు వస్తున్న దనడానికి సంకేతాలు

కేంద్రీకృతమైన ప్రేమ, భక్తి, సమర్పణా భావం సర్వస్వాన్ని అర్పించడం ఆధ్యాత్మిక దృష్టిలో ఏది ఉచితమో, ఏది అనుచితమో అంతర్ దృష్టితో స్పష్టంగా గ్రహించి నిర్ద్వంద్వంగా అనుచితమైనదాన్ని తిరస్కరించగలగటం ఇదంతా ఒక ఉద్యమం స్ఫూర్తితో మనో ప్రాణ భౌతిక శరీరాలను సంపూర్ణంగా అంకిత భావంతో కలిసికట్టుగా శ్రీమాతకు సమర్పించే కార్యక్రమం.

*

అది చైత్యపురుష అనుభవంలో ఒక భాగం. వేరొక సంపూర్ణమైన ఆత్మ నివేదన, నిరపేక్షత చైత్యపురుష ప్రత్యేకతను సంతరించుకోవడంతో ఏది అసత్యమైనదో అనుచితమైనదో, అహంకారయుతమైనదో పరమసత్యానికి దైవసంకల్పానికి, పవిత్రతకు దివ్యకాంతికి వ్యతిరిక్తమైనదిగా కనిపిస్తుందో అదంతా ఛిన్నాభిన్న మయిపోతుంది.

స్వభావంలో కొనసాగలేవు. దీనంతటి కారణంగా శ్రీమాత నుండి సంక్రమించేవి, ఆమె చెంతకు చేర్చే ఉన్నత లక్షణాలైన చైత్యపురుష ప్రభావం కృతజ్ఞతా భావన, విధేయత, నిస్వార్థత, సత్యస్ఫూర్తి, వాస్తవమైన మానసిక ప్రేరణ వృద్ధి చెందుతాయి. ఈ భాగంలో పెరుగుదల కలిగినప్పుడు, ఇతరములైన దైవంయొక్క ఉనికి, దివ్యప్రేమ, దివ్యానందం, దివ్యసౌందర్యం వృద్ధి చెందలవు. శాశ్వతంగా నిలువగలవు.
CWSA 32:356,338,39

చైత్యపురుష అతి మానస అస్తిత్వంగా రూపొందుతుంది

నాకు ఆసక్తికరమనిపించిన అనుభవమొకటి కలిగింది. ఎందుకనగా అలాంటిది సంభవించటం అదే మొదటిసారి. నిన్ననో లేక మొన్ననో (నాకు జ్ఞాపకం లేదు) "ఆరో" ఇక్కడకు వచ్చింది. నా ముందరనుండింది. మోకరిల్లి ఉండింది. నే నామె మానసిక అస్తిత్వాన్ని చూసాను. అది ఇంత ఎత్తుగా నుండింది. ఆమె భౌతిక శరీరం కురచగా నుండేది. కాని మానసిక రూపం పొడవుగా నుండింది. ఈ విధంగా ఇక అది లింగభేదం లేనిదని నేననుకున్నాను. (ఎప్పుడూ అలాగే ఉండేదేమో నాకు తెలియదు, కానీ ఆ సమయాల్లో దానిని సుస్పష్టంగా గమనించాను) "కానీ అతిమానస అస్తిత్వంగా ప్రకటితమయ్యేది చైత్యపురుష సత్తాయే కదా!"అని.

నేను దానిని చూచాను. అది ఆ విధంగా నుండి భేదం తెలిపే గుణాత్మకమైన అవయవ అమరికలున్నాయి. కానీ అవి అంత స్పష్టంగా కనిపించలేదు. అది పురుషుడు గానీ, స్త్రీగాని కాదనేది సుస్పష్టం. అది రెండింటి లక్షణాల మేళవింపుగా నుండింది. అది ఆమెకన్నా ఎత్తుగా నుండింది. ఆమె శరీరం అన్ని ప్రక్కలకు ఎంతగా పెరిగి ఉన్నదంటే, ఇంత మేరకు (భౌతిక దేహాన్ని మించి ఎనిమిది అంగుళాల మేరకు అని సూచించే సంజ్ఞ) ఆమె ఇక్కడ ఉండింది, ఈ విధంగా (అభినయం) దాని రంగు..... ఇదో అదో చాలా భౌతికంగా పరిణమించినట్లయితే ఆరోవిల్ రంగుగా నుంటుంది. (నారింజపండురంగు) అది అతి తేలికైన రంగు, ఒకతెరచాటున ఉన్నట్లుగా వుంది. స్పష్టమైనది కాదు. కాని అది ఈ రంగు. ఇంకా దానికి వెంట్రుకలున్నాయి. కాని .... అదేదో వేరైనది....

చిరకాలం జీవించి ఉండేది కచ్చితంగా చైత్యపురుషకు సంబంధించినదే. కాబట్టి అది వాస్తవంగా రూపుదిద్దుకున్నట్లయితే దాని అర్థం మృత్యువును రద్దు చేయడం.

కానీ 'రద్దు చేయడం' అనగా రద్దు చేయబడేది కేవలం పరమసత్యానికి అనుగుణంగా లేనిది మాత్రమే, వెడలిపోయేది అదే. చైత్యపురుషకు ప్రతిరూపంగా పరివర్తన చెందించ సాధ్యపడనిదంతా, చైత్యపురుషలో భాగం కాలేనిదంతా.

శ్రీమాత శిష్యనితో సంభాషణ, జూలై 1, 1970

అనువాదం: అందుగులపాటి కైలాసపతి (04024240669)

జీవాత్మ కొన్ని సూత్రాలు

ప్రశ్న: చైత్యపురుష ఎలా తెరుచుకుంటుంది? ఆధారమందున్న చైత్యపురుషకు చెందిన అస్తిత్వాలను, ప్రాణిక అస్తిత్వాలను అర్థం చేసుకోవడం ఎలా?

సమా: బలీయమైన అభిలాషతో, శ్రీమాత కృపాకటాక్షంతో

చైత్యపురుషుడు: నీ నిజ అస్తిత్వం, హృదయాంతరాళంలోని అస్తిత్వం, అదే శ్రీమాత స్వీయ చేతన అగ్ని కణం.

ప్రాణికం: నాభీ కేంద్ర పరిసరాలను భౌతిక ఆధారంగా చేసుకొని, కోరికలు, ఆకలిలాంటి తీవ్రవాంఛలకు క్రియాశీల కార్యక్రమాలకు ఉత్పత్తి స్థానమై వాటిని కొనసాగించే శరీర భాగం.

CWM 14: 39

ఆత్మ నివేదన: దీనితో అస్తిత్వమంతా ఒక క్రమ పద్ధతితో చైత్యపురుష సత్తా

అంతరాత్మికమైనది దైవోన్ముఖంగా తెరచుకోవడంపై ప్రేమ, భక్తి, భావనలు ఆధారపడి ఉంటాయి. అందుకని కోరికలను పారద్రోలడం ఆవశ్యకమవుతుంది. శ్రీమాతపట్ల అనేకులు అంతరాత్మికమైన ప్రేమను చూపడానికి బదులు ప్రాణికమైన ప్రేమను చూపిస్తారు. అది అన్నింటికన్నా అధికంగా ప్రశాంతతను భంగపరుస్తుంది. ఎందుకనగా అది కోరికతో జతగూడి ఉంటుంది కాబట్టి.

CWSA 32: 475 *అనువాదం: అందుగులపాటి కైలాసపతి*

కేంద్రంచుట్టూ ఏకీకృతమవుతుంది. నిన్ను నీవు అర్పించుకోవాలి. నిన్ను నీవు తెలుసుకొనడానికి అది ఉత్తమమైన మార్గం.

*

నీకుగా నీవు నీవైన సర్వస్వాన్ని నీవు నిర్వహించే సమస్త కార్యక్రమాల్ని చిత్తశుద్ధితో భగవదర్పణ గావించడం ధ్యానానికన్నా అధికంగా ఉపకరిస్తుంది.

*

నిజమైన ప్రేమ, భగవదర్పణ, కఠోరమైన తపస్సుకన్నా అధికవేగంగా దైవందరికి దారితీస్తాయి.

CWM 14: 100

భౌతికమైన విషయాలను ఒక చురుకైన ఉల్లాస భరితమైన సరసమైన శైలిలో మాట్లాడాలి.

ప్రాణికమైన విషయాలను వాగ్ధాటితో అనర్గళంగా మాట్లాడాలి.

మానసికమైన విషయాలను గురించి మాట్లాడే శైలి స్పష్టమైనదిగా, వాస్తవికతను వ్యక్తపరిచేదిగా నిక్కచ్చిగా నుండాలి.

చైత్యపురుషకు సంబంధించిన విషయాలను గురించి మాట్లాడేప్పుడు శైలి, ఆలోచనను లేక అనుభూతిని రేకెత్తించేదిగా నుండాలి.

*

ఆధ్యాత్మిక ప్రసంగం: సాధారణంగా, సరళంగా, వుంటే సర్వశక్తివంతంగా వుంటుంది.

శ్రీమాత

CWM 14: 204 *అనువాదం: అందుగులపాటి కైలాసపతి (04024240669)*